CP 04 N 146 c

தீர்க்கமாய்

சிந்தியுங்கள்

1936

920
V41

Location
KANDUKURI

Blank Page

I CP 84 N 144

"పడుచువాడికి లోకంలో అందరూ కన్యను యిస్తారు. అది వక ఫలంలోది కాదు. ముసలివాడికి పిల్లను యివ్వడమే యివ్వడము. ఫదివేలు పుచ్చుకుని అయినా వక్క పెద్ద బ్రాహ్మడి యిల్లు నిలవబెడితే వల్ల కోటికన్యాప్రదానాలు చేసిన ఫలం చులాగ్గా లభిస్తుంది. ఎలా సే—"

—బ్రాహ్మవివాహము.

"మేము మంత్రులు కావడం మొదలయినదంతా నాటకమయితే, రాజు కావడం మాత్రం నాటకం కాదా? నాటకంలో వక వేషం యితే, వక వేషం మాత్రం నిజమవుతుందా?"

—మహారణ్యపురాధిపత్యము.

వాఙ్మయంలో వ్యంగ్య విమర్శాత్మకమైన ప్రసిద్ధ హాస్యరచ సంఘ సంస్కరణోద్యమానికి అమోఘమైన ఆయుధాలుగా రించగలవని వీరేశలింగం పంతులుగారికి తోచటంతో ఆయన ఆ రచనా విధానం అనుసరించారు. ఈ ప్రహసనాలకు సంస్కృత దశరూపకంలోని ప్రహసన లక్షణాలన్నీ పట్టకపోవటం చేత కాబోలు పంతులుగారు వీటిని "ఆక్షేపగర్భ సంభాషణము" లనీ, "ఆక్షేపగర్భ నాటకము"లనీ తమ స్వీయచరిత్రలో పేర్కొన్నారు. ఇవి ఆనాటి సాంఘిక దురాచారాలను ఖండించే ఆక్షేపగర్భ రచనలు, ప్రబోధాత్మకములు.

II

POCKET BOOKS
EMESCO

104

కంప్యూటరీకరణ



యం. కేషవులు అండ్ కో
మచిలీపట్నం. మద్రాసు. సికింద్రాబాదు

(౧౧౧)

స్వీయ చరిత్రము.

ప్రథమ భాగము.

ఇది

రావుబహదూర్ కందుకూరి - వీరేశలింగము గారిచే

రచియింపఁ బడినది.

రాజమండ్రి

రాజా ఎలెక్ట్రిక్ ప్రెస్‌లో

ముద్రింప బడినది.

1936

కాపీహక్కు రిజస్టరుచేయఁబడినది] [వెల రు. 1—8—0

Blank Page

ద్వితీయముద్రణపీఠిక.

—0—

సంస్కృత వాఙ్మయమునందుఁ గాని యాంధ్ర సారస్వతము నందుఁ గాని చరిత్రములు లే వనుట సత్యమునకు దూరము గాదు. స్వీయచరిత్రములమాట చెప్పనక్కఱలే దయే లేదు. గీర్వాణభాషలో హర్షచరిత్రము, కాదంబరి యను రెండు మహోవచనకావ్యములు వ్రాసి 'బాణోచ్ఛిష్టమ్‌జగత్సర్వమ్' అని ప్రఖ్యాతి గాంచిన బాణమహా కవి తన ప్రభువైన హర్షచక్రవర్తి చరిత్రము రచియించి యందు మొదట తన చరిత్రము కొంత లిఖియించెను. అది పేరునకు మా త్రమే స్వీయచరిత్రము గాని నిజముగా నట్టిది గాదు. ఏల యన నది మహాద్భుత మహిమలతోడను, నసాధారణవర్ణనములతోడను, నతిశ యోక్తులతోడను నిండియున్నది. బిల్హణమహాకవి తాను విరచించిన 'విక్రమాంకదేవచరిత్రము' అను పద్యకావ్యమునఁ దుట్టతుదను దన చరిత్రము కొంత లిఖియించెను. అదియు నాత్మకథ యని వచియిం చుటకు వీలు లేనట్లే యున్నది. ఆంధ్రమహాకవులు కూడ స్వీయచరి త్రములు వ్రాసుకొనలేదు. ఆంధ్రసారస్వతలక్ష్మికి నుపన్యాసములు, నాటకములు, ప్రహసనములు, జీవచరిత్రములు, ప్రకృతిశాస్త్రములు, నవలలు, మొదలగు నసేక నూతనాలంకారముల సమర్పించి తెనుఁగు నాడునకు నవీనయుగకర్త యని ప్రసిద్ధి వడసిన రావుబహదూరు కందుకూరి వీరేశలింగమహాకవి యాంధ్రవాఙ్మయదేవికి స్వీయచరిత్ర మను సువర్ణమయాభరణమును గూడఁ దెచ్చిపెట్టి యీవెలితి దీరి ధన్యుఁడయ్యెను. ఈస్వీయచరిత్రమునందు వీరేశలింగ మహాశయ జీవితకథయే గాక యాకాలమందలి యాచారములు, కట్టుబా న్యాయస్థానముల వ్యవహారములు, దేశస్థితి మొదలయిన వెన్నో

తెల్లముగఁ దెలియును. అందుచేత నిది యాంధ్రదేశము యొక్క సాంఘికచరిత్ర మని చెప్పవచ్చును. మహావీరుఁడు, కార్యశూరుఁడు, ఆస్తికమతావలంబకుఁడు, సంఘసంస్కర్త, వచనరచనాపితామహుఁడు, శతాధిక గ్రంథకర్త, మహాదాత, మహాకవి యైన వీరేశలింగ మహామహుని చరిత్రమును, నాంధ్రదేశమందు జనించిన ప్రతిపురుషుఁడు, ప్రతి స్త్రీయుఁ, జదివి యందుఁగల వందలకొలఁది నీతిపాఠముల నేర్చుకొని ధన్యు లగుదురు గాక! పరిబంధములకన్న, నవలలకన్న, నాటకములకన్న, దేశములను, సంఘములను నుద్ధరించి మహితకార్యములకు మార్గదర్శకులైన మహామహుల యుత్తమచరిత్రములే దేశమునకు, జాతికి, మహోపకారము జేయునన్న మాట, పాఠకలోకము మరువకుండుఁ గాక! ఈధన్యచరిత్రుఁడు చూపినదారిని నేఁటికవులు సంస్కర్తలు, మహాపురుషులు, నడచి, యుపయోగకరములైన తమ జీవితచరిత్రములను వ్రాసి, దేశమిత్రు లై తాము తరించి తోడి మానవులను తరింపఁ జేయుదురు గాక!

ఈ స్వీయచరిత్రము మొట్టమొదట విజ్ఞానచంద్రికామండలి వారు ముద్రించి ప్రకటించిరి. ఆప్రతు లన్నియు విక్రయింపఁ బడిపోవుటచేతను, జను లీగ్రంథము కావలయునని పలుమాఱు వ్రాయుచుండుటచేతను వీరేశలింగము పంతులుగారిచే నెలకొల్పఁబడిన హితకారిణీసమాజ మారెండవ ముద్రణమును జేయించి ప్రకటింపఁ గలిగినది. ఈ గ్రంథమందలి మొదటిభాగమును ఆంధ్ర విశ్వవిద్యాపీఠమువారు బి. ఏ. తరగతికిఁ బఠనీయగ్రంథముగా నిర్ణయించినందుకు హితకారిణీసమాజమువారు విశ్వవిద్యాపీఠమువారికిఁ గృతజ్ఞు లైయున్నారు.

మంద్రి,
4—37.

చిలకమర్తి లక్ష్మీనరసింహము,
వీరేశలింగ మహాశయుని శిష్యపరమాణువు.

విషయసూచిక.

ప్రకరణము. పుట.

మొదటిభాగము.

౧. మొదటిపరిచ్ఛేదము—బాల్యదశ ౭

౨. రెండవపరిచ్ఛేదము—విద్యార్థిదశ ౨౯

౩. మూడవపరిచ్ఛేదము—ఉపాధ్యాయత్వ పత్రికావిలేఖకత్వ పరిభ్రమదశ ౭౨

౪. నాలుగవపరిచ్ఛేదము—స్త్రీపునర్వివాహ సంస్కార పర్యాసదశ ౧౪౬

రెండవభాగము.

౧. మొదటిప్రకరణము—పురమందిరాదిక నిర్మాణదశ ... ౧

౨. రెండవప్రకరణము—గ్రంథకర్తృత్వదశ ... ౧౩౮

౩. మూడవప్రకరణము—విశ్రాంతిదశ ... ౨౬౭

౪. నాలుగవప్రకరణము—అసహాయదశ ... ౪౦౭

Blank Page

సంపాదకీయసూచన.

ఈస్వీయ చరిత్రము రెండు భాగములుగాఁ బ్రికటింపఁబడును; అందు నిది ప్రథమభాగము.

జగత్ప్రసిద్ధిఁగాంచిన రావుబహదూరు కందుకూరి వీరేశలింగము పంతులుగారే దీని గ్రంథకర్తలయి యుండఁగా నీగ్రంథరచననుగూర్చి మేము వేఱుగ వ్రాయనక్కఱలేదు.

శ్రీపంతులవారు తమ స్వీయచరిత్రమును ఈ గ్రంథమాలలోఁ బ్రికటింప నంగీకరించి మాసమండలివారిని గౌరవించినందులకు మేము వారికెంతయు కృతజ్ఞులము.

ఇట్లు,

సంపాదకుఁడు.

Blank Page

అవతారిక

—:o:—

పనిచేసి చూపవలయునన్న చింతయే కాని ననుఁగూర్చి నేను చెప్పుకోవలయునన్న యభిలాషము మొదటినుండియు నాకంతగా లేకుండెను. 1888-వ సంవత్సరమున వేసవికాలపు సెలవులకు ముందు నాపాణమిత్రులయి యుండిన బసవరాజు గవరాజుగా రొకనాఁడు నాయొద్దకువచ్చి యింగ్లీషుభాషలో నాజీవితమును తాను వారియ సుద్దేశించుకొన్నట్టు చెప్పి దానికిఁ గావలసిన సాధన సముదాయమును తన కియ్యవలసినదని నన్నడిగిరి. నేనాయన యుద్యమమును బోగొట్టా హపఱుపక శ్వాసకాసాది రోగపీడలచే దుర్బల శరీరుఁడయి యున్న నేను చిరకాలము జీవింపననియు, దృఢగాత్రులయి యున్న మీరు చిర కాలము జీవింతురు గనుక నా మరణానంతరమున నాజీవితచరిత్రము వ్రాయఁదగినదిగా తోఁచినపక్షమున నప్పుడు వ్రాయవచ్చుననియు, చెప్పి, నామిత్రుని నప్పటి ప్రయత్నమునుండి మరలించితిని. ఈశ్వర చిత్త మెవ్వరికిని దురవగాహమైనది. ఏమి మాయమోకాని వ్యాధి బాధితమగుచున్న దుర్బలకాయముగల నేనిప్పటికి నీప్రకారముగానే యుండఁగా, దృఢకాయముగల యాతఁడే యల్పకాలములో నాకస్మిక ముగా నకాలమరణము పాలగుటచే నాతని జీవచరిత్రమును నేనే వ్రాయవలసిన యవస్థ నాలుగుమాసముల లోపలనే తటస్థమయ్యెను. తరువాత కొన్ని సంవత్సరములకు మా ముద్రాశాలలో కార్యనిర్వా హకుఁడుగా నుండిన తోలేటి వేంకటసుబ్బారావుగారు నాకు తెలుప కయే నాచరిత్రము నొకదానిని వ్రాసి వేసవికాలపు సెలవులలో నేను చెన్నపురికిఁబోయి యుండినప్పుడు 1894-వ సంవత్సరమునందు మాము ద్రాశాలలోనే దానిని ముద్రింపించెను. అటుతరువాత కొన్నిసంవత్సర ములకు నేను చెన్నపురి నివాసముగా నేర్పఱుచుకొని యచ్చటనున్న

కాలములో నామిత్రు లనేకులు స్వీయచరిత్రమును వ్రాయవలసినదని నన్ను నిర్బంధపఱుపఁ జొచ్చిరి. వారి నిర్బంధమును మానుపుకోఁజాలక నాకంతగా నిష్టములేకపోయినను 1903-వ సంవత్సరమునందు స్వీయచరిత్రమును వ్రాయ నారంభించి వ్రాసినదాని నెప్పటికప్పుడే 112 పుటలు మా చింతామణి ముద్రా యంత్రములోనే ముద్రింపించితిని. ఇంతలో నన్ను ప్రోత్సాహపఱుచుచు నిర్బంధపఱుచుచు వచ్చిన వారిలో ముఖ్యులయిన నామిత్రులు సీ. వై. చింతామణిశాస్త్రిగారు చెన్నపురిని విడుచుట తటస్థించినందున వారిపోకతోనే నేనును నాపూనిన పనినప్పటికి విడిచితిని. అయినను ముద్రితమయిన పుస్తకభాగమును నామిత్రులనేకులు చూచుట తటస్థించెను. వారు గ్రంథమును ముగింపవలసినదని పలుమాఱు నన్ను కోరుచు వచ్చిరికాని యప్పటికాలాగుననేయని వారితోచెప్పి తప్పించుకొనుచు వచ్చినను పనికిమాత్రము పూనక స్వాభావిక మాంద్యముచేత నశ్రద్ధచేయుచు వచ్చితిని. ఇట్లుండఁగా నాస్వీయచరిత్ర భాగమును చదివినమిత్రులలో నొక్కరగు కే. వి. లక్ష్మణరావుగారు నాస్వీయచరిత్రమును తమవిజ్ఞానచంద్రికా గ్రంథమాలలో ప్రచురముచేసికొనుట కనుజ్ఞయియ్యవలసినదని నన్నడిగిరి. ఆలాగుననే చేసికొనవచ్చు నని నేను నాసమ్మతిని దెలిపితిని. అంతట వారు వెంటనే తాముప్రచురింపఁబోయెడు పుస్తకముల పట్టికలో నీపుస్తకమునుగూడఁజేర్చి ప్రకటించిరి. అదిచూచి యిట్లేల త్వరపడి ప్రకటించితి రని నేను వారినడుగఁగా నిట్లుచేసి తొందర పెట్టినంగాని మీరు పుస్తకమును వ్రాయఁబూనరని యట్లు ప్రకటించితి మని వారు సమాధానము చెప్పిరి. అందుచేత నిప్పుడు ప్రకటింపఁబడినదానిలో విశేషభాగమును కడచిన వేసవికాలములో నేను బెంగుళూరిలో వ్రాయవలసిన వాఁడనైతిని. కొంతవఱకువ్రాసి విడిచిన పుస్తకమును నాచేత మరల వ్రాయించుటకు కారకులయినందున వారియెడల నేనెం


విలపింపఁజొచ్చిరి; సాయంకాలమగునప్పటికిఁగాని పడవ ధవళేశ్వరము చేరునట్లు కనఁబడలేదు. ఇట్టిస్థితిలోఁ బడవవాండ్రును బతిమాలుకోఁగా వాండ్రుగ్రామములోనికిఁ బోయి భోజనముచేసి వచ్చువఱకును పడవ నక్కడ కట్టిపెట్టి యుంచుట కొప్పుకొనిరి. మావారు నన్ను గారాబ ముతోఁ బెంచి మొదటినుండియు పని చేయనీయకుండుటచే వ్యర్థుఁడ నైనవాఁడ నగుటచేత వంట చేసికొనుట యైనను నాకుఁ జేతకాకుం డెను. భోజనము పెట్టినచోఁ దాను వంట చేసిపెట్టెదనని పడవలోని బ్రాహ్మణుఁ డొకఁడు నాతోఁజెప్పెను. నే నాబ్రాహ్మణుని వెంటఁ బెట్టుకొని నిప్పులు గురియుచున్న యాయెండలో పావుక్రోసుదూరము లోనున్న యాయూరికి నడచి కరణముయొక్క యిల్లుచేరితిని. ఆయూరి వేరిప్పుడు నాకు జ్ఞప్తికి రాలేదు. ఆయూర నొక్కకరణముయొక్క యిల్లుదక్క వేఱు బ్రాహ్మణగృహము లేదఁట. ఆయెండలో నెట్లో యాగృహమునకు దేహములు చేరవైచి, రామాయణపారాయణము చేయుచున్న గృహపతిని జూచి భోజనార్థమై వచ్చితిమని చెప్పితిమి. వారియింట నింకను భోజనములు కాకపోయినను తాము డబ్బు పుచ్చు కొని యన్నము పెట్టువారము కామనియు, ఊరక పెట్టుటకు వలను పడదనియు, ధనముగైకొని భోజనముపెట్టు పూటకూటియిల్లు తమ గ్రామమున లేదనియు, చెప్పి శిష్ట్రముగా నింకొకయూరికిఁ బొండని మాకాయన హితోపదేశము చేసెను. కోమటియింటికిఁ బోయి బియ్యము మొదలయినవి కొని తెచ్చుకొనెద మనియు, కొంచెము తావుచూపి పాకముచేసికొనుటకు పాత్రిసామగ్రియైన నియ్యవలసిన దనియు, మేమాగృహస్థుని వేఁడుకొంటిమి. అతఁడు వలసినచో మృణ్మ యపాత్రిములను దెచ్చుకొని యొకపంచను వంట చేసికొనవచ్చునని యనుజ్ఞ యిచ్చెను. అప్పుడేమిచేయుటకును తోఁచక యాలోచించు చున్ననన్నుఁ జూచి, కుండలములు వేసికొని యొకపీటమీఁదఁ గూరు

చుండి వాల్మీకి రామాయణమున కథము చెప్పుచున్న యొక వృద్ధ బ్రాహ్మణుఁడు "మీ యింటి పేరేమి?" అనియడిగెను. "కందుకూరివారు" అని నేను బదులు చెప్పితిని. "మీ పేరెవరు?" అని యాయన మరలప్రశ్న వేసెను. నా పేరు చెప్పితిని. అప్పుడాయన మా తాతగారి పేరు చెప్పి "మీ కాయన బంధువులా?" అనియడిగెను. "ఆయన మా తాతగారే" యని చుట్టరికమును దెలిపితిని. ఆమాట వినఁగానే యాయన పీట మీఁదనుండి లేచి నాకు పీట వేసి, యంతవఱకును నిలువఁబడియున్న నన్నుఁ గూర్చుండ వేఁడికొని, గౌరవము చూపి, మా తాతగారిని బహువిధముల శ్లాఘించి తనకాయన మాన్యమిచ్చి సత్కరించినవార్తను కరణముగారితోఁ జెప్పెను. ఆయన తాను పారాయణము చేయుచుండిన రామాయణమును పీటపైఁ బెట్టి తత్క్షణమే లోపలికిఁ బోయి యేమేమో యేర్పాటుచేసి యయిదాఱు నిమిషములలో మరలవచ్చి, నాయెడల నతిమాత్రాదరమును జూపుచుఁ దానెఱుఁగక చేసిన యవజ్ఞను క్షమింపుమని నన్ను వేఁడుకొనెను. ఈ సంభాషణమునకు ఫలముగా మాకు గంటలోపలనె కమ్మని యావునేతితోను గట్టి పెరుగుతోను రెండుకూరలతోను పిండివంటతోను సుఖభోజనము లభించెను. భోజనానంతరమున నేనా గృహపతికిని ముసలిబ్రాహ్మణునకును నమస్కారములుచేసి నాకృతజ్ఞతను దెలిపి సెలవు గైకొనిపోయి పడవ యెక్కి సాయంకాలమునకు ధవళేశ్వరము చేరి గృహము ప్రవేసించితిని. నేను పుట్టుట కొక్క సంవత్సరము పూర్వమే లోకాంతరగతులగుటచేత నా తాతగారిని నే నెఱుఁగకపోయినను, అటువంటి పితామహునకుఁ బౌత్రుఁడ నన్నగర్వ మీవృత్తాంతము స్మరణకు వచ్చినప్పు డెల్ల నిప్పటికిని నామనస్సులోఁ గలుగుచుండును.

నావివాహము మొదలైన శుభకార్యములకు ముందెల్లను నా పెనతండ్రిగారు నాజన్మపత్రమును జ్యోతిష్కులకెల్లఁ జూపుచు నుము

హూ ర్తములు పెట్టించుచు వచ్చినను, జ్యోతిశ్శాస్త్రములోని ముహూ ర్తజాతకభాగముల యందలి నమ్మకము నాకు చిరకాలము క్రింద టనే చెడినందున నేను స్వతంత్రించి నయినతరువాత నాజన్మ పత్రమును జూచుటకైనను నేనెన్నడును ప్రయత్నముచేసి యుండలేదు. నాయొద్దనున్నదనికూడ నేనెఱుగకుంటిని. కొన్నిసంవత్సరముల క్రింద టనొకపనికయి మాయింటనున్న పాతకాగితములను వెదకుచుండగా నాపెదతండ్రిగారి మామగారయిన బుద్ధిరాజు కనకరాజుగారిచేత వ్రాయబడిన నాజన్మపత్రికయొకటి యాకస్మికముగా నాకంటబడెను. దానిఫలవిషయమయి నాకెంతమాత్రమును విశ్వాసము లేకపోయినను సత్యాన్వేషుల విమర్శకయి యుపయోగపడ వచ్చునని నాజాతకచక్రము నిందుబొందుపఱుచుచున్నాను—

నేనారంభదశలో జ్యోతిశ్శాస్త్రమునం దత్యంతవిశ్వాసము కలవాడ నైయైనను, జన్మపత్రికలలో దీర్ఘాయుష్మంతులగుదురని చెప్పబడిన



వారనేకు లల్పాయుష్కులగుచుండుటయు, మహాధనాఢ్యులగుదురని చెప్పబడిన వారనేకులు దరిద్రులగుచుండుటయు, సంతానవంతులగుమ రన్న వారనేకులు సంతానహీను లగుచుండుటయు, చిరకాలసువా సిను లగుదురన్న కొంతలు పలువురు బాలవితంతువు లగుచుండుటయు, మహూర్తములు పెట్టుకొనిచేసిన కార్యములు పెక్కులు భగ్నము

లగుచుండుటయు, చూచుచు వచ్చినకొలఁదిని నా కీజ్యోతిషవిషయ
మయి యంతకంతకు నమ్మకము తగ్గి లోకానుభవ మధికమయినతరు
వాత పూర్ణముగా నశించెను. నా నమ్మకము చెడుటకుఁగల కారణ
ములను వివరించుట కిది సమయము కాదు. స్థూలముగా నొక్కాయం
శమును విచారింపుఁడు. మనదేశములో వివాహములకు మంచి
ముహూర్తములు పెట్టుకొనని వారెవ్వరుందురు? వధూవరులజాతకము
లను బరీక్షించి చూచుకొనక లగ్ననిశ్చయము చేయువారెవ్వరుం
దురు? సుముహూర్తములను బెట్టుకొని జన్మపత్రములనుబట్టి దీర్ఘాయు
ష్మంతులయినవరుల నేర్పఱుచుకొని వివాహకార్యములు నడపునప్పుడు
వివాహితలలో లక్షలకొలఁది బాలవితంతువులేల కావలెను? అట్టిచోట్ల
నెల్ల జాతకబల మేమగును? ముహూర్తబలమేమగును? జ్యోతిశ్శాస్త్ర
విశ్వాసము లేని పశ్చిమఖండ వాసులలోని వివాహములకంటె
జ్యోతిశ్శాస్త్రమర్యాద నతిక్రమింపక చేయఁబడు మనలోని వివా
హము లేవిషయమున నధికసుఖప్రదములుగా నున్నవి? జన్మపత్రము
లలో వ్రాయఁబడిన ఫలములలోఁ గొన్ని కాకతాళీయములుగాఁ
గలుగుట తటస్థించినను, గొన్నియైనను దప్పిపోవుచుండుటచేత నట్టి
శాస్త్రము విశ్వాసయోగ్యమైనది కాదని నాదృఢనిశ్చయము.

పూర్వోదాహృతమయిన మత్పితామహుని నామధేయమును
బట్టియు నాపేరునుబట్టియు మూపూర్వులు శైవులై నట్టూహింపఁ దగి
యున్నదిగదా? అస్మత్పితామహునివఱకును మూపూర్వులందఱు
లింగధారులయి వీరశైవులయియే యుండిరి. కేవలవీరశైవులగుటయే
కాక మూపూర్వులలోనిశైవమతోన్మాదు లయినవారు కొంద అధి
కారప్రాబల్యమునుబట్టి స్మార్తుల కనేకులకు బలవంతముగా లింగములు
గట్టి వారిని శైవమతప్రవిష్టులనుజేసిరి. మూపూర్వులు శైవబ్రాహ్మణు
లలోని యాఱువేల నియోగిశాఖలోఁ జేరినవారు. అందుచేత వారు

స్మార్తులయిన నియోగులతో సంబంధ బాంధవ్యములను జేసికొనుచుం
డిరి. నాముత్తాతగారయిన చంద్రమౌళిగారికిస్మార్తులలోని శ్రీచూర్ణ
ధారుల (నిలువుబొట్టువారి) కన్య నిచ్చుట తటస్థమైనది. ఆదంపతుల
కుదయించిన మత్పితామహులగు వీరేశలింగముగారు వైష్ణవమతాభి
మానులైన మేనమామల ప్రోత్సాహముచేతనో మఱి యే హేతువు
చేతనో తాము లింగధారణమును మానివేసి సంస్కారమునకు మొ
దట దారి తీసిరి. పితామహాగత మగుటచేతఁగాఁబోలును వారి పేరింటి
వాఁడ నగు నాకును బాల్యమునుండియుఁ దత్సంస్కారవాసన యిం
చుక సోఁకినది. మాతాతగారి జన్మభూమి యేలూరు. అక్కడనే
వారికిఁ బూర్వార్జితములయిన భూములును గృహములును నుండెను.
మాయిటిపేరునుబట్టి మాపూర్వులాదియందు నెల్లూరుమండలము
లోని కందుకూరుపురనివాసులయి యుండినట్లును, అటుతరువాత మహ
మ్మదీయుల కాలములో నుద్యోగధర్మమునుబట్టి యేలూరునకు వచ్చిన
ట్లును, దెలియవచ్చుచున్నది. మహమ్మదీయప్రభుత్వముయొక్క క్షీణ
దశతోనే మాపూర్వులయధికారప్రాబల్యము సహితము క్షీణించినది.
తరువాతఁ బ్రభుత్వమునకు వచ్చిన యింగ్లీషుదొరతనమువారు మహ
మ్మదీయుల కాలములో సంపాదించి మా పూర్వులనుభవించుచుండిన
చిన్న జాగీరులను గైకొని వారికిఁ గొన్ని తరములవరకును నుపకారవే
తనములనిచ్చుచు వచ్చిరి. ఇట్లుపకారవేతనము లనుభవించినవారిలోని
కడపటియతఁడు నేను పెద్దవాఁడ నయినతరువాతనే కాలధర్మము నొం
దెను. మావారిలోఁ గొందఱిప్పటికిని గొన్ని గ్రామములను గలవారయి
యున్నారుగాని యప్పులపాలయి యుండుటచేత వారి ప్రస్తుతస్థితి
యంతబాగుండలేదు. మా సన్నిహితజ్ఞాతులింకొకరు గంజాముమండల
ములో సంస్థానాధిపతులుగ నున్నారుగాని యా సంస్థానము వంశపరం
పరాగత మయినదిగాక యిటీవల సంపాదింపఁబడినదని వినుచున్నాను.

ఆకాలమునందు కాలువలయాధారము లేనందున మాన్యశ్రే త్రియులు వానలనుకూలముగా కురిసినసంవత్సరము పండవలసినవిగాను, కురియని సంవత్సర మెండవలసినవిగాను ఉండెను. ఆకాలమునందు భూములపైని దొరతనమువారికిఁ గట్టవలసిన పన్నులు చెల్లు టయే దుర్ఘటముగా నుండుచు వచ్చెను. అందుచేత భూముల యాదాయమును నమ్మికొని స్వస్థలమునందే యుండుట కవకాశము లేక మాతాతగారు రాజాశ్రయమును బొంది స్వగ్రామమును విడిచి రాజమహేంద్రవరమునకు వచ్చి కొంతకాలమున కక్కడ మిక్కిలి ప్రబలులయి విశేషధనార్జనము చేసి రాజభవన మనఁదగినంత మహా సౌధమును గట్టి యచ్చటనే స్థిరనివాస మేర్పఱుచుకొనిరి. ఆయిల్లు వ్యాపించినంత మేరలో దాని కెదుటి శ్రేణిలో నుత్తరదిక్కున నాఱిం ట్లును దూర్పువైపున నైదింట్లును గలిగియుండుట తద్గృహవైశాల్యాధి క్యమును దెలుపును. ఆయిల్లేఁబండు సుఖవాసము చేయుటకయినను జాలినదైనను మాతాతగా రత్యుచ్చదశలో నున్నప్పుడది చాలక యింకను వృద్ధిచేయవలెనని కలపఁదెప్పించినిలువఁ జేసిరఁట! బెల్లమున్న చోట నీఁగలు ముసురునట్లు మతవాఁడొకఁడు మంచిదశలో నున్నప్పు డెక్కడెక్కడివోతరములనాటి బంధుత్వములు తెలుపుకొనుచు వచ్చి బంధువులాతని నాశ్రయింతురు. అట్టి చుట్టములతో మాతాత గారియిల్లు సదా నిండియుండెడిదఁట! ఇట్లు మహోన్నతదశలో నున్న కాలమునం దాయన పూర్వార్జితములయిన భూములను జ్ఞాతులకుఁ గొన్నిటిని విడిచిపెట్టి తక్కినవానిని విద్వాంసులకు దానము చేసెను. ఎల్లకాలమును దినము లేకరీతిగా నుండవుఁ. వెన్నెలదినము లయినతరు వాత చీఁకటిదినములు రాకుండునా? ఆకాలమునందు రాజకీయనియో గులలోఁ బరోత్కర్షాసహిష్ణుత సర్వసామాన్యమయి యుండెను. చూచువారికన్నులు కుట్టునట్లుగా నంత గొప్పయిల్లు కట్టుట చూచి

యోర్వలేక యసూయాపరులగు తోడినియుక్తులు కొందఱు కుతంత్రములు పన్ని కొండెములు చెప్పి తమ కపటప్రయోగనైపుణిచేత మాతాతగారిని పనినుండి తొలగించునట్లు చేసిరఁట! అప్పుడాయన యాశ్రితభరణమును స్వకుటుంబభరణమును పూర్వార్జితవిత్తముతోనే చేయవలసివచ్చెను. ఆయన తానార్జించిన ధనమును విశేషముగా నిలువచేసికొనలేదు. బంధుపోషణము నిమిత్తమును దానధర్మములనిమిత్తమును సంపాదించిన విత్తములో విశేష భాగము నెప్పటిదప్పుడే యాయన వెచ్చపెట్టుచుండెను. అంతేకాక తన పెద్దకొమారుని ప్రథమవివాహమును మహావైభవముతో నడపి యన్నప్రదానములు,భూరిదానములు మొదలయినవానికయి ధనవ్యయమత్యధికముగాఁ జేసెను. రొక్కమధికముగాఁ జేర్పఁగలుగుట కాయన మొదటినుండియు నిద్దపనులనే చేసినవాఁడు కాఁడు. చిన్నపనితోనే యారంభించి స్వసామర్థ్యముచేతఁ గ్రమక్రమముగా వృద్ధినొంది కడపట గొప్పపనికి వచ్చెను. ఆకాలమునందలి యల్పసంస్థానాధిపతులయొద్ద నున్న గొప్పయధికారులకు నూఱురూపాయల జీతమిచ్చుట యిప్పుడు పదివేలిచ్చుటకంటెను గొప్ప. అదియట్లుండఁగా వారు ధనకాములుగాక కీర్తికాములయి పండితుల నాదరించియు దానధర్మములు చేసియు విశేషయశోధనమును సంపాదించినవారు. ఆయనయొద్దఁ బురాణముచెప్పెడు శాస్త్రులయొద్దనే నేను గాళిదాసత్రయమును జదివినాఁడను. ఆయన యాంధ్రభాషాభిమానము గలవారయి యింట భోజనముపెట్టి జీతమిచ్చి సమర్థులయినవారిని నిలిపి వారిచేత భారతభాగవతరామాయణములను గొన్ని పురాణములను, గొన్ని ప్రబంధములను వ్రాయించిరి. ఆతాటాకులపుస్తకములు కొన్ని నాకాలములోనే శిథిలమయినవి; అచ్చుపడినతరువాతఁ గొన్నిటిని నేనే యితరులకు దానము చేసితిని. ఆపదలు రానారంభించినప్పుడొక్కదానితోఁ బరిసమాప్తి

కాదు. ఆయన పని పోయి యార్జనము లేక యున్న కాలములోనే పూర్వమంత వైభవముతో వివాహముచేసిన పృథమకుమారునికి కళత్రవియోగము తటస్థించెను. కుమారునకు మరల వివాహము చేయవలెనన్న ప్రయత్నములో నుండగానే యొకనాటిరాత్రి భోజనముచేసి శయనించినతరువాత గుండెలలో నొప్పి వచ్చి తెల్లవారునప్పటికి మాతాతగారు రాకస్మికముగా స్వర్గస్థు లయిరి. మరణకాలమునందాయనకు జననియైన యక్కమ్మగారును, భార్యయైన కామమ్మగారును, జ్యేష్ఠపుత్రుడు వేంకటరత్నముగారును, ద్వితీయ పుత్రుడు సుబ్బారాయుడుగారును ఉండిరి. నేను ద్వితీయ పుత్రుని పుత్రుడను. నాపెదతండ్రిగారికి వయస్సప్పుడిరువదియై దేండ్లు. తమ్ముడన్నగారికంటె మూడునాలుగు సంవత్సరములు చిన్న వాడు. సిరి చచ్చినను చిన్నెలు చావవన్న లోకోక్తి యున్న దేకదా! విత్త మంతగా లేకపోయినను సాధారణముగా గొప్పయింటబుట్టిన వారికుండెడు గర్వమును మేము పనినిమిత్తమితరుల నాశ్రయించుమా యన్న దురభిమానమును మాత్రము మాతండ్రులను విడిచినవికావు. మాపెదతండ్రిగారి ద్వితీయవివాహముతో మున్నున్న విత్తముకొంతయు నంతరించినది. తరువాత గృహవ్యయములనిమిత్తమయి మాతండ్రులు మొట్టమొదట మాతాతగారిల్లు పెంపు చేయుటకొఱకు నిలువయుంచిన కలపను విక్రయించివేసిరి; పిమ్మట దొడ్డిగోపడమటివైపుది కొంత భాగ మమ్మివేసిరి; అటుపైని వెండిబంగారపువస్తువులను విక్రయము చేయసాగిరి. ధనదేవత పలాయనమయిన తరువాత దానిని విడిచి గర్వ మొంటిగా చిరకాలము నిలిచియుండనేరదు. గర్వము తమ్ము విడిచి తొలగగగానే తాము దురభిమానమును విడిచి మాతండ్రులుద్యోగ ములనిమిత్తము కృషిచేయ నారంభించిరి. అన్నదమ్ములిరువురును సంస్కృతమునఁ బంచకావ్యములను ముగించిరి; తెలుగునందు మించి

సాహిత్యము కలవారయి యొకవిషయమునుగూర్చి చక్కగా వ్రాయుట కును చిక్కువ్రాతనైన ననర్గళముగా చదువుటకును సమర్థులయి యుండిరి; ఇంగ్లీషుభాషయందును గొంతజ్ఞానము కలవారయి చదువు టకును వ్రాయుటకును మాటాడుటకును నేర్చియుండిరి. వారుభయు లలో మా పెదతండ్రిగారు కోపస్వభావము గలవారు; మా తండ్రి గారు శాంతస్వభావము గలవారు. మొట్టమొదట మాతండ్రిగారికి కాకి నాడలోని మండలకరగ్రాహికార్యస్థానమునందు పితాపురసంస్థానసంబం ధమున స్థిరమైన లేఖకోద్యోగము దొరకినది. మా పెదతండ్రిగారి కప్పు డప్పుడు పత్రికావహన కార్యస్థానమునందును యంత్రికారశాఖ యందును నల్పకాలికములయిన పనులగుచుండెను.

చిన్నతనములోనే మాతండ్రిగారికి మేనత్తకొమారిత నిచ్చి వివాహము చేసిరి. మాతాతగారిచెల్లెలు స్త్రీ శిశువును గని కాలము చేసినందున, పున్నమ్మ యనెడి యాచిన్నదానిని ముత్తవ యగు నక్కమ్మగారును మేనమామ యగు మాతాతగారును పెంచి పెద్దదానినిఁ జేసిరి. ఈడు తగదనియు నెదురు మేనతికము కూడదనియు కొందఱు కొన్నియాక్షేపణలు చేసినను పాటింపక పెంచినప్రేమచేత విడిచి యుండ లేకయు జననియొక్క యాజ్ఞను దోసివేయలేకయు వయస్సునం దొక్కయేఁడుమాత్రమే చిన్నదయినను మాతాతగారా చిన్నదానిని తమద్వితీయపుత్రుఁడయిన మాతండ్రిగారికే యిచ్చి పెండ్లిచేసిరి.

ఈదంపతులే నాకు జననీజనకులు; ఆకాలమునం దెల్లవారికిని దయ్యములయందలి విశ్వాస మత్యధికము. స్త్రీలలో నొకప్పుడును దయ్యముపట్టనివా రెక్కడనో కాని లేకయుండిరి. ఎవ్వరికేవ్యాధి వచ్చి నను వైద్యునియింటికి మాఱుగా ముందుగా భూతవైద్యుని యింటికో సిందెచెప్పువాని యింటికో పరుగెత్తుచుండిరి ఏయింట నేపురుషుఁడు

మరణము నొందినను, ఏతరుణి మరణము నొందినను, దయ్యమయి తిరుగుచుండు నని స్త్రీపురుషసామాన్యముగా నెల్లవారును నమ్ముచుండిరి. అంచులోను మాతల్లి కిట్టిపిచ్చినమ్మక మమితమయినందునఁ దఱుచుగా నామె తన్నేదో దయ్య మావహించి పీడించుచున్నదని భ్రాంతినొంది నిద్రాహారములు సరిగాలేక శుష్కించి బాధపడుచుండెనఁట! మాతాతగా రెందఱెందఱనో భూతవైద్యులను మంత్రశాస్త్రవేత్తలను రప్పించి చికిత్స లెన్ని చేయించినను మారణహోమము లెన్ని చేయించినను ప్రేతభూతము విడువఁగానే కొత్తభూత మొకటి యావేశించుచు వచ్చుటచేత నామె కృశించుచునే యుండెను. కాని భూతము లామె నెప్పుడును బూర్ణముగా విడిచిపోలేదఁట! ఇటువంటి దుర్బలయువతిగర్భమున జనించినవాఁడనగుటచేత శిశుదశలోసహితము నేను దుర్బలుఁడనుగానే యుంటినఁట! అట్టి నాస్వాభావికదేహదార్ఢ్యమునకుఁ దోడు పురిటిలోనే దగ్గొకటి పట్టుకొని యప్పటినుండి యిప్పటివఱకును నన్ను విడువక బాధించుచున్నది. పురిటి దినములలోఁ దాను జేసిన యపథ్యదోషము నాదగ్గునకుఁ గారణమని నాతల్లి నాతో నెన్ని యోసారులు చెప్పి నేను కాసబాధచే శ్రమపడుచున్నప్పుడు నన్నుఁగూర్చి పరితపించుచుండెను. ఈ దగ్గిట్లుండఁగా నాఱు నెలల ప్రాయమప్పుడు నాకు స్ఫోటకము వచ్చినది. ఏఁబదిసంవత్సరములకు మునుపు వచ్చినస్ఫోటకపుమచ్చలు కొన్ని యిప్పటికిని స్పష్టముగా నాముఖముమీఁదఁ గనఁబడుచున్నవి. అప్పుడా పాటెంత యుగ్రమయి సదిగా నుండెనో చెప్పనక్కఱలేకయే దీనినిబట్టి యెల్లవారికిని విశదము కావచ్చును. అప్పు డెల్లవారును నాజీవితము దెస నిరాశ చేసికొనిరఁట! కన్నులు మూఁతపడఁగా నొకదినమెల్ల నేను కాలుచేయిసహితము మూడింపక నిర్జీవప్రతిమవలె నుంటినఁట! చచ్చితి ననుకొన్న నే నెల్లుమరల బ్రతుకఁ గలిగితినో తనకే యాశ్చర్యము కలిగించెనని పలు

కుచు నాజనని తానప్పుడు నానిమిత్తమయి పడిన మనోవేదనయు మొరికుక్కొన్న రొమొక్కులును మసూరిరోగము వచ్చినవారిని గూర్చిన పరిసంగము వచ్చినప్పుడు తోడివారితో జెప్పి నన్ను వారికి జూపుచు వచ్చెను. ఇటువంటి పనికిమాలిన దుర్బలమానవునిచేత గూడ గొంత పని చేయింపవచ్చునని చూపుటకు గాబోలును బరమకృపాళు డైన పరమేశ్వరు డామెపార్థనల నాలకించి నన్ను భూమిమీద నిలుప ననుగ్రహించెను. నాలుగైదుసంవత్సరముల ప్రాయము వచ్చువఱకును నన్ను గూర్చి చెప్పుకోవలసిన దేదియు నాకు స్ఫురణకు రాలేదు. అన్నమెంత యొక్కువగా దిన్న నంతబలియుమరన్న నమ్మకము కలదయి యజ్ఞానముచేత నాపిరియమాత నన్ను శిష్యరిముగా బలిపింపవలె నన్న యుత్కంఠతోను సచ్చింతతోను నాకన్నమెక్కువగా బెట్టి నోటిలోనిముద్దను మిరిగకున్నప్పుడు మిరెపుకాయలగుండ నానాలుకకు రాచుచుండుటయు నోటిలోనిముద్ద మిరింగి కారముచే నే నేడ్చినప్పుడు నెత్తిమీద మొట్టుచుండుటయు నెందుచేతనోకాని నేడు జరిగినట్టుగా నామనస్సున దృఢముగా నాటుకొని యిప్పటికిని మఱపునకు రాకున్నవి. బిడ్డలయందలి యతిప్రేముచేత దల్లు లెప్పుడు నిట్టియవివేక కార్యములను జేయకుండుదురు గాక!

నాకు నాలుగేండ్లప్రాయమప్పుడు మాతండ్రిగారు రపాయస్థలము నందు కురుపువేసి కాకినాడలో పరమపదించుట సంభవించినది. అప్పుడు నాకు మరణమనగా నేమో తెలియదు. మాతండ్రిగారి శవమును గాని శవమును ప్రేతభూమికి గొనిపోవుటగాని నన్ను చూడనియ్యక స్మశానవాటికనుండి మాపెదతండ్రిగారు మఱల వచ్చువఱకును మావారు నన్ను మఱియొకరియింటికి బంపివేసిరి. నే నింటికి వచ్చినప్పుడు నన్నుజూచి మాయింట నున్నవారేడ్వదొడగుటచూచి యొగము చిన్నచేసికొని వారితో నేనును నేడ్చితినే వారేలకాని

యేడ్చెదరో నేనేల యేడ్వవలయునో నే నప్పుడేమియు నెఱుఁగను. ఏడుపు చాలించినతరువాత నేల యేడ్చితిరని మావారి నడిగి వారిని మరల నేడిపించుటయేకాని వారివలన నాపశ్నమున కుత్తరమును గానక యీవలకు వచ్చి మావారేల యేడ్చెదరని యచ్చట నున్న వారి నడిగితిని. మీనాన్నగారు పోయినారని యొకరు చెప్పఁగా "ఎక్క డకుఁబోయినారు? మరల నెప్పుడువత్తురు?" అని నేనెఱుఁగని ప్రశ్నలు వేయఁ దొడఁగితిని. మాతండ్రిగారిని "నాన్న" యనియు, పెదతండ్రి గారిని "బాబాయి" యనియు పిలుచుట నాకు వాడుక. నాకు నాతండ్రి గారికంటె పెదతండ్రిగారివద్దనే చన వెక్కువ. అందుచేత నాకప్పుడు పితృవియోగ దుఃఖము మనస్సున నాటలేదు. నాపెదతండ్రిగారు నన్నెప్పుడును క్రింద దింపక యెత్తుకొని తా నెక్కడకుఁ బోయినను వెంటఁ గొనిపోవుచు, అంగళ్ళవాడకుఁ గొనిపోయి నాకు చిఱుతిండి కొనిపెట్టుచుండెడివారు. ఆయన యొక్కదినము కంటఁబడకపోయిన పక్షమున నేను బెంగపెట్టుకొని యీయననిమిత్త మేడ్చుచుండెడివాడను. మాతండ్రిగారి యుత్తరక్రియలయినతరువాత మేమందఱమును కాకినాడ విడిచి వచ్చి రాజమహేంద్రవరము చేరితిమి.

ఆకాలమునందు గోదావరికాలువలు క్రొత్తగా త్రవ్వుచుండిరి. అప్పుడు కాలువలపనిపై నధికారము వహించియుండిన యొకదొరవద్ద నాపెదతండ్రిగారికి లేఖకోద్యోగము దొరకినది. ఆయన మొట్టమొదట నొంటిగాఁ బోయి కొన్నిమాసము లున్నమీఁదట కుటుంబమును దన యొద్దకు రప్పించుకొనుటకయి మనుష్యులను బంపెను. మాతాతగారి తల్లి నట్టింటఁ బడి కాలు విఱుఁగఁగొట్టుకొన్నందున, ఆమెయుపచా రారముగా కోడలామెవద్ద నుండవలసినదయ్యెను. అందుచేత మాతాత తల్లిని మాతండ్రితల్లిని గృహమున నట్టెయుంచి, మానిమిత్తము వచ్చిన మనుష్యులవెంట బయలుదేఱి యయిదేండ్లవాఁడ నయిన నేనును

నాతల్లియు పెదతల్లియు నొకపల్లకిలోఁ గూరుచుండి పోవుచుంటిమి. మాతల్లులు తమయిరువురి నడుమను నన్నుఁ బరుండఁబెట్టుకొనిరి. ఇట్లు కొంతదూరము ప్రయాణము సాగినతరువాత మార్గమధ్యమునం దొక కాలువ దాఁటవలసి వచ్చెను. అప్పుడా కాలువలో నొమ్ములలోఁతు నీరు బాఱుచుండెను. లోపలివారికి నీరు సోఁకకుండునట్లుగా బోయలు పల్లకిని చేతులపై నెత్తుకొని నీటిలో దిగి నడచుచుండిరి. ఆసమయము నం దెట్లో నేను నాతల్లిపైనుండి దాఁటి కాలువలోఁబడి ప్రవాహవేగ మునఁ గొట్టుకొనిపోవుచుంటిని. పల్లకిలో నున్నవారు నేను నీటిలోఁ బడుట కనిపెట్టనే లేదు. పల్లకిని మోయుచున్న బోయవాఁ డొకఁడు చూచి పల్లకిని విడిచి పరుగెత్తి, యొక్కమునుకవేసి కొంచెము నీరు త్రాగియున్న నన్నుఁ బట్టుకొని పైకిఁదీసి పల్లకిలోని నాతల్లులకొప్పగిం చెను. మృత్యుముఖమునఁ బడి వెలువడినది యీజలగండముతో నిది మూఁడవసారి. ఇట్లిన్నిసారులు పరమేశ్వరుఁడు తనని ర్హేతుకదాయ మాన కటాక్షముచేత నన్ను కాలమృత్యువునుండి రక్షింప ననుగ్రహిం చుటను నేను బొత్తిగా వ్యర్థము చేయలేదని దీనిం జదువువారు భావింపఁ గలిగెడుపక్షమున నన్ను నేను ధన్యతమునిగాఁ బరిగణించుకొనెదను.

కొంతకాలము నా పెదతండ్రిగారగు వేంకటరత్నముగారు రాజ మహేంద్రవరములోనే పనిలోనుండిరి. అక్కడాభ్యాసమైన తరువాత నేను మొట్టమొదట మాయింటికిన్నాఁ బుగజముల దూరములోనున్న గోపాలస్వామి యాలయములో నుండిన యొక చదువులబడికిఁ బంపఁ బడితిని. ఆబడిపంతులయిన పులిపాక అమ్మిరాజుగారు తొట్రినోటివాఁడ గుటచేత నాతఁడు ముక్కుతో మాటాడెడివాఁడు. ఆయనయొద్ద నేమి నేర్చుకొంటినో నే నిప్పుడు చెప్పలేనుగాని గురుఁడొట్టివాఁడో శిష్యుఁడట్టివాఁడగునన్న న్యాయముచేత గురువుగారి ముక్కుమా టలు నేర్చుకొన్నాననిమాత్రము నేను నిశ్చయముగాఁ జెప్పఁగలను.

ఆయనమాటలను జూచి వెక్కిరించుచు వచ్చుటచేత నా కట్టి దురభ్యా
సము పట్టుపడియుండును. ముక్కుతో మాటాడుట మానివేయవలసిన
దని తరువాత నా పెదతండ్రిగా రనేకపర్యాయములు నాముక్కు నలు
పుచు వచ్చుట నాకెప్పటికిని మఱపునకు రాదు. చిన్ననాటి
యీముక్కు మాటలు నాకు మఱికొన్నిసంవత్సరములకుగాని పూర్ణ
ముగా బోలేదు. ఏదురభ్యాస మయినను మొదట వచ్చుట సులభము
గాని తరువాతఁ బోవుట యంత సులభముకాదు ఆలోచనలేని బాల్య
దశయందు దురభ్యాసము లవలీలగా నలవడును. కాఁబట్టి బాలురు
తామేదురభ్యాసములను జేసికొనక మిగుల జాగరూకులయి యుండవ
లెను. ఆరంభదశలో నత్యల్పమయిన దనుకొన్న దురభ్యాసమే కాలక్ర
మమున బలపడి కొంతకాలమునకు స్వభావమయి కడపట మారు
కొనుట కెంతో కష్టసాధ్యమగును. బాలురు తోడివారేమి చేయు
దురో దానిని దామును జేయఁ జూతురు. పొడుమును, పొగచుట్టయు
నలవాటగుట యీవిధముగానే. ఈయనబడిలో నే నక్షరములును,
గుణితమును, ఎక్కములును నేర్చుకొని పుస్తకము పట్టియుందును.
అల్పకాలములోనే యీ యయ్యవా రిహలోకయాత్రను విడిచినందున
తదనంతరము మాయింటికిసమీపమున తిరుమెళ్లివారిలోపల నున్న
సోమరాజుగారి బడికి మావారు నన్నుఁ బంపిరి. గూనివాఁడగుటచేత
నీయనను గూడ సోమరాజుగారని సాధారణముగాఁ బిలిచెడివారు.
ఈయన మొదటిపంతులవలెఁ గాక తెలుఁగునందుఁ గొంత పాండి
త్యము గలవాఁడయి పిల్లలచేత పెద్దపుస్తకము (పురాణము)ను గూడఁ
జదివించి యర్థము చెప్పుచు వచ్చెను. నాచేతఁ బ్రథమమున నక్షసహి
తముగా బాలరామాయణమును నమరనిఘంటువును చదివించిరిగాని
యీ సంస్కృత గ్రంథపఠనమువలన నాకప్పుడంతగా లాభము కలుగ
లేదు. అటుతరువాత వాచకమును వ్రాఁతయుఁ గాక రుక్మిణీకల్యా

ణమును, సుమతీశతకమును, కృష్ణశతకమును, ఆంధ్రనామసంగ్రహమును, నాచేత రోఁకటిపాటగా వల్లెవేయించిరి. నేను వీధిబడులలో నేర్చుకొన్న దంతయు నింతే. ఇంతటితో దెలుఁగు చదువు పూర్తియైనదని మా వారు నన్ను బడి మానిపించి రాజకీయోద్యోగమునకుఁ గావలసిన పనిని నేర్చుకొనుటకయి తాలూకా కచేరీలో గుమాస్తాగా నున్న మాబంధువులగు పోతరాజు రఘురామయ్య గారియొద్ద ననొప్పగించిరి. నేను ప్రతిదినమును మధ్యాహ్నమున మావీధి చివరనే యున్న తాలూకా కచేరికిఁ బోయి యాయన చెప్పిన పని చేయుచుంటిని. ఈ ప్రకారముగా సంవత్సరమో రెండుసంవత్సరములో వ్యర్థము లయినవి. ఈకాలములో దూరి సోమయాజులుగారు ప్రాతఃకాలమునందు మాయింటికివచ్చి నాకు రఘువంశమును జెప్పుచుండిరి; సాయంకాలమునందు మా పెదతండ్రిగారే నాకింగ్లీషుతరము లను, గుణితమును, మాటలను నేర్పుచుండిరి. ఆకాలమునందుఁ బరీక్షలు లేనందున, దొరతనమువారికొలువు నపేక్షించువారు రాజకీయ కార్యస్థానములకుఁ బోయి పని నేర్చుకొనుచు నధికారుల ననుసరించి తిరుగుచుండెడివారు. ఇంతలో హిందూదేశ రాజ్యనిర్వహణభారమును తూర్పిండియా సంఘమువారినుండి తప్పించి శ్రీమహారాజ్ఞిగారే స్వయముగా వహించినతరువాత దేశభాషలలోను ఇంగ్లీషుభాషలోను సామాన్యపరీక్షలును విశేషపరీక్షలును గొన్ని యేర్పఱుపఁబడినవి. అటుతరువాత నల్పకాలములోనే 1860-వ సంవత్సరమున మావారు నన్ను దొరతనమువారి మండల పాఠశాల కింగ్లీషు నేర్చుకొనుటకయి పంపిరి.

నే నింగ్లీషుపాఠశాలలోఁ బ్రవేశించునప్పటి కయినను దేహము దృఢపడి కండపుష్టిఁ గలవాఁడనై యుండక పెద్దగాలివేసిన నెగిరిపోవు సట్లు సన్నముగా పూచికిపుడకవలె నుండెడివాఁడను. ఇట్లుండుటకుఁ

గొంతవఱకు మూవారికి నాపయిఁ గల యతిప్రేమయే కారణమని చెప్పవచ్చును. అతిదయచేతనే నాతల్లియుఁ బెదతండ్రియు నాకన్న మును చిఱుతిండియు నధికముగాఁ బెట్టి నాజీర్ణాశయమును గొంతవ ఱకు దుర్బలపఱచినారు; అతిదయచేతనే నా పితామహియు ప్రపితా మహియు నన్ను గడప దాఁటనీయక చదువువిషయమున నా తల్లి యొకతిట్టు తిట్టినను నాపెదతండ్రి యొక దెబ్బకొట్టినను జగడమాడి యెత్తుకొనిమోచి నాశరీరమును దుర్బలపరచినారు. అందుచేత నాకప్పు డజీర్ణవ్యాధిచిహ్నములు పొడచూపుటయేకాక పీనసరోగ మొకటి క్రొత్తగా ననాశ్రయించినది. పడిసెముచేత దినమునకు వేయి తుమ్ములు తుమ్ముచుండెడివాఁడను. ఈపీనసపిశాచి ప్రియతముఁడనై న నన్నీవార్థకదశయందును విడిచి పోఁజాలకున్నది. మొత్తముమీఁద మూవాఁదఱును స్వభావదుర్బలమగు నాశరీర మెండ సోఁకినఁ గంది పోవు ననియు, ఆటలాడిన నలశిపోవుననియు, పనిచేసిన బడలి చిక్కి పోవుననియుఁ దలఁచి, దేహపరిశ్రమమున కవకాశ మియ్యక యాటల కయినను విడువక సదా యిల్లు కదలనీయక యేదో వ్రాయుమని యో చదువుమనియో పనిచెప్పి యొకచోట ననుఁ గూరుచుండఁ బెట్టుచు వచ్చిరి. నిర్బంధించి చేయించుపనియం దెప్పుడునూ శ్రద్ధాను రాగము లుండవు గనుకను, విరామములేక సదా యొక్కపనినే చేయు చుండుట విసుఁగుచు బుట్టించుచు గనుకను, నాకు నియమింపఁబడిన పని యందు నేను శ్రద్ధాళువుగాక యుపేక్షాపరుఁడనై యుత్సాహ శూన్యుఁడనై సర్వదా పనిచేయుచున్నట్లే నటించుచు నెట్లో ముగించెడి వాఁడను. చదువ నియమించిన పాఠము రెండుమూఁడుసారులు చదువు నప్పటికే వచ్చినను, వ్రాయ నియమించినకాగితములు గంటలోనే ముగింపఁ గలిగినను, దినమంతయు చదువుచున్నట్టును వ్రాయుచున్న ట్టును నటించుచు, చేతిలోపుస్తకమునో తొడమీఁద కాగితములనో

పెట్టుకొని మాటల కారంభించెడివాఁడను. నాతో మాటాడువారెవ్వ రందురేమో వినుఁడు, యథేచ్ఛముగా మాటాడుకొనుటకు బాలురకు బాలురేకావలసియుందురుకదా? మాయింట నితరబాలురులేరు. అందు చేతఁ బ్రథమబాల్యావస్థలోనున్న నేను వార్ధక్యమనెడు ద్వితీయబాల్యా వస్థలోనున్న నాప్రపితామహి పరుండు గదిగుమ్మునువద్దఁజేరి మెల్లఁగా నామెతో నేవో మాటలు వేయుచుండెడివాఁడను. కాలువిఱిగి సదా మంచమునిమీఁదనే పరుండియుండెడి యామెయు కాలముజరగక నాతో నేదో పుక్కిటిపురాణము వేసి ప్రొద్దు పుచ్చుకొనుచుండెడిది. ఈప్రసంగ మధ్యమున మాయమ్మ యక్కడకువచ్చి మేము కథలుచెప్పుకొనుచుం డఁగాఁ జూచినపక్షమున, పాఠము సుపేక్షించుచున్నందునకు నన్నుఁదిట్టి మాటలుపెట్టినందునకు ముత్తవమీఁద కోపపడి, పోవుచుండును. ఆమె దాఁటిపోఁగానే మరల మేము మాలోకాభిరామాయణమును మొదలు పెట్టెడివారము. నే నింగ్లీషు నారంభించుటకు ముందే సంభవించిన యామె కైలాసప్రాప్తితో మాబాలవృద్ధకథాకాలక్షేపములు పరిస మాప్తి నొందినవి. బ్రాహ్మణాచారానుసారముగా గర్భాష్టమునం దనఁగా నేడవయేటనే నాకుపనయనము జరగినది. నేను బ్రహ్మోపదే శమును బొందినది మొదలుకొని త్రికాలములయందును యుక్తసమ యమునందు సంధ్యావందనము చేయుచు గాయత్రి నెంతోశ్రద్ధతో శతవారములు ప్రతిదినమును జపించుచుంటిని. సహస్రగాయత్రి చేసిన దినములును గొన్ని కలవు. అప్పుడప్పుడు సాయంకాలముల గోదావరికిఁ బోయి యస్తమించుచున్నసమయములో సూర్యున కర్ఘ్యప్రదానము చేసి సంధ్యవార్చి ప్రదోషకాలమున మార్కండేయస్వామి యాలయ మునకును వెనుక వేణుగోపాలస్వామియాలయమునకును బోయి వచ్చు చుందును. త్రిరేఖలుదీర్చి దట్టముగా ముఖముమీఁదను బొమ్మలమీఁ

దను భుజములమీఁదను విభూతిపెండెకట్లు ప్రసరించి, శుద్ధశ్రోత్రియుని వలె బిళ్ళగోచి పెట్టి బట్ట గట్టుచుండును. ఒక్కప్రొద్దులును నుపవాసములును నుండలేకపోయిననను, ఏకాదశినాఁటిరాత్రి ప్రొద్దుపోయినదాఁక మేలుకొనుటయేకాక యొకసంవత్సరము శివరాత్రినాఁడు జాగారము సహితము చేసితిని. ఏవానకాలపు చదువో యింట రఘువంశములో నైదుసర్గములు చదివియుండుటచేతను గూని సోమరాజుగారి బడిలో నాంధ్రనామసంగ్రహమును జదివి పురాణముల యర్థమును వినుచు వచ్చుటచేతను గొంచె మర్థజ్ఞానము కలవాఁడనయి, మాయింట నున్న ప్రాఁతతాటాకుల పుస్తకములను దీసి చదువ నారంభించితిని. ఆకాలము నందు యుద్ధములను గూర్చియు తపస్సులను గూర్చియు చదువుట నా కెక్కువ యిష్టముగానుండెను. ఋషులయొక్క మహిమలనుగూర్చి చదువునప్పుడు వారివలెఁ దపస్సు చేసి మహిమలు సంపాదింపవలెనని పలుమాఱు నాకు బుద్ధి పుట్టుచుండును. భారతములో నా కత్యంత ప్రియములగు భాగములు విరాటపర్వములోని యుత్తరగోగ్రహణమును భీష్మద్రోణకర్ణ శల్యపర్వములును, శ్రీమద్భాగవతములోని సప్తమస్కంధమును దశమస్కంధమును నాకు ప్రియతమములయినవి. మాపెదతండ్రిగారికి మునసబుకోర్టులో స్థిరమయినపనియయి యాయన గ్రామాంతరములయందుండుచు వచ్చుటచేత నింట నొంటిగా నున్న నాకీగ్రంథపఠనాదుల కవకాశము కలిగినది. కాఁబట్టి నే నింగ్లీషారం భించుటకుముందే నాకు ఛాందసవృత్తి బలియ నారంభించినది. నేను భక్తుఁడ నగుచున్నాఁడనని సంతోషించి నాతల్లి మొదలయినవారు నన్ను నిష్ఠాపరత్వమునుండి మరల్పఁజూడక ప్రోత్సాహపఱుచుచు వచ్చిరి. ఎవ్వనికైన నొకవిషయమున నొకన్యూనత యున్నపక్షమున నింకొకవిషయమున నాధిక్యమును గలిగించి యీశ్వరుఁ డాలోపమును

పూరించునని విద్వాంసులు చెప్పుదురు. ఈసత్యమును నాదృష్టాంతము చేఁ గొంతవఱకు స్థాపింపవచ్చును. ఆకాలమునందు నాకు దేహబల మెంత తక్కువగానుండెనో బుద్ధిబల మంత యెక్కువగా నుండెనని చెప్పవచ్చును. నాకా పిన్నవయస్సునఁ గల గ్రహణధారణశక్తు లసాధారణములయినవి. అయినను నాకు వానినలన విశేషలాభము కలుగుటకు మాఱుగాఁ గొంతవఱకు నష్టియే కలిగినదని చెప్పవచ్చును.

రెండవ ప్రకరణము — విద్యార్థిదశ.

క్రీస్తుశకము 1860 మొదలుకొని 1870 వ సంవత్సరమువఱకు.

వేసవికాలపు సెలవులయిన తరువాత రెండవ యర్థసంవత్సరము నందే పాఠశాలలో నేను బ్రివేశించినను సంవత్సరాంతమునఁ బరీక్ష జరుగునప్పటికి తోడిబాలుర నందఱిని మించి చక్కఁగాఁ బరీక్షయందుఁ దేఱి మాతరగతిలో మొదటిబహుమానమును బొందితిని. ఆసంవత్సర మాకస్మికముగా మాపాఠశాలామందిరము పరశురామప్రీతి యయిపోయినందున నాయగ్రబహుమానపు స్తకము సహిత మగ్నిహోత్రినకే యర్పితమయిపోయినది. అప్పటినుండి కడవఱకును పాఠశాలలో నేను బహుమతి పొందని తరగతి లేదు. పాఠశాల కాలిపోయినతరువాత నూతనభవనము నిర్మింపఁబడువఱకును గొంతకాలము పాఠశాల చిత్రవస్తుప్రదర్శనశాలలోఁ బెట్టఁబడినది. అక్కడ నేను రెండవ తరగతిలోఁ జదువఁ జొచ్చితిని. అప్పటికే నాకుఁ దెలుఁగు పుస్తకములయం దభిలాష హెచ్చినది. అందుచేతఁ బాఠశాలకుఁ బోయియుండిన కాలమునందుఁ దప్ప మిగిలిన కాలమునందంతటను మాయింటఁ గల తాటాకుపుస్తకములనే చదువుచుండసాఁగితిని. ఇట్లు తాటాకులపుస్తకములను మరఁగి యింగ్లీషుపుస్తకముల నుపేక్షించుచుండుటచూచి పెక్కుతడవలు నాతల్లియు ముత్తవతల్లియు నన్ను నయమున భయమున మందలించి కార్యముగానక మాయింటికి సమీపమునందే వాసము చేయుచుండిన కానుకొలను రామచంద్రుఁడుగారను వేరుగల మాయుపాధ్యాయునియొద్దకుఁ బోయి నే నింట నింగ్లీషు పుస్తకములను ముట్టుచుండుటయే లేదనియు నన్ను శిక్షింపవలసినదని

యు నొకనాఁ డాయనను వేఁడుకొనిరి. నే నింగ్లీషుపాఠ మెప్పగింపని దిన మొక్కటియు లేదనియు, నేను నాతరగతిలోఁ బ్రతిపాఠమునందు ను మొదటివాఁడనుగానో రెండవవాఁడనుగానో యుందు ననియు, చక్కఁగాఁ జదువుచు నల్లరి యెట్టిదో యెఱుఁగనివాని నెట్లుదండింతు ననియు, అయినను మీవానిమీఁద నీకముందొక కన్ను వేసి చూచు చుండెదననియు చెప్పి యాయన వారిని బంపివేసెను. ఆయన చెప్పి నట్లు నే నల్లరిచేయుక, అయోగ్యముగాఁ బ్రవర్తింపక, పాఠశాలలో నుపాధ్యాయులకెల్లఁ బరమవిధేయుఁడ నయియే యుండెడివాఁడను. అది పోనిండు. పయియట్లుభయులలో నెవ్వరు చెప్పినదియు ననసత్యము కాదు. నే నింటికడ సింగ్లీషుపాఠములను జదువకుండుటయు సత్యమే; పాఠశాలలోఁ బాఠములఁ జక్కఁగా నొప్పగించుచుండుటయు సత్యమే; ఏకసంధాద్విసంధాగ్రహణములకుండు బుద్ధివిశేషము కొంత కలవాఁడ నగుటచేత నే నింటినుండి పాఠశాలకుఁ బోవుచు నొకసారియో రెండుసారులో దారిలోఁ బాఠమును జూచినంతమాత్రమునచే నాకది ముఖస్థమయి యప్పటికి తప్పులులేక యప్పగింప శక్తుఁడ నగుచుంటిని. ఇట్లు నాప్రతిభావిశేషమే నా కశ్రద్ధను, సోమరితనమును నేర్పి, యీ వఱకు సూచించినట్లు కొంతవఱకుఁ ననున్నఁ జెఱచినది. నే నప్పుడు చదివిన పాఠము నప్పటి కప్పగింపశక్తుఁడ నగుచుండినను, చదివిన చదువు దృఢముగా మనసునఁ బట్టక కొన్నిదినము లగునప్పటికిఁ జదు వనట్టే యుండి మరల మొదటికి వచ్చుచుండెడివాఁడను. ఏకరీతిని స్థిర ముగాఁ బాటుపడక సోమరిగానుండు సూక్ష్మబుద్ధికంటె నిరంతరము నేకరీతిని బాటుపడుచు, అనలసుఁడుగా నుండు మందబుద్ధియే లోక మునకును దనకును నెక్కువమేలును జేయఁగలవాఁడగును. లోకమునకు మహోపకర్తలయి ప్రసిద్ధికెక్కిన మహాపురుషులందఱును నిరంతరకర్మ

శూరులయిన సామాన్యధీశాలులుగాని కేవల ప్రతిభామాత్రమాన్యులయినవారుగారు. బుద్ధిసూక్ష్మత కుద్యోగశీలత తోడుపడినపక్షమున నత్యధిక ప్రయోజకరము కావచ్చును. నేను గొన్ని సమయములయందు దారి నడచునప్పుడు పాఠములు చదువలేకపోయినను, నావంతు మొట్ట మొదటనే రాక యొకరిద్దఱొప్పగించిన తరువాత వచ్చినపక్షమునఁ బాఠము నిర్దుష్టముగా నొప్పగింపఁ గలిగెడివాఁడను. చదువనినాఁ డెప్పుడైన నుపాధ్యాయుఁడు మొదటనే నన్నప్పగింపు మనినయెడల నేను వెంటనే పుస్తకము చేతఁబుచ్చుకొని దిగువకుఁ బోయి చదివి యైదునిమిషములలోపలఁ దప్పులులేక యొప్పగింపఁ గలిగెడివాఁడను.

ఈకాలములో నాకుఁ బురాణములు చదువు పిచ్చి యంతకంతకు ముదురఁ జొచ్చినది. విశ్వామిత్రుఁడు బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టి చేసినట్టును, అగస్త్యుఁడు సముద్ర మాపోశనము గొన్నట్టును, కపిలుఁడు దృష్టిమాత్రన సగరపుత్రుల నఱువదివేవుర భస్మరాసులఁ జేసినట్టును, తపోమహత్వములనుగూర్చి చదువుచున్నప్పు డెల్లను నాకుఁ జిత్తోద్రేకము గలిగి నే నెప్పుడు తపస్సునకుఁ బూనుదునా యొప్పుడామహిమలను మించినమహిమలను బొందుదునా యని తహతహపడుచుందును. చెట్టులేని దేశములో నాముదపుచెట్టు మహావృక్షమనఁ బరఁగినట్టు మూఢులయిన నా యీడుబాలురలో నేనేమో తెలిసిన వాఁడ నయినట్టు పరిగణింపఁబడుచుంటిని. అందుచేత నావెట్టియూహలఁ గొన్నిటి నితరబాలుర తలలకుసహిత మెక్కింపఁ గలిగితిని. పిన్నలలోను పెద్దలలోనుగూడ నేవెట్టికిఁ దగిన యూవెట్టివా రేకాలమునందును నుండకమానరు. ఈ తపోవర్ణన లన్నియు దివాస్వప్నము లనుకోక సత్యములని నమ్మి నేను భ్రమపడి యితరులను నాభ్రమలలోఁ బడవేయఁ దొడఁగితిని. నాభ్రమలో ననాయాసముగాఁ బడినవాఁ

నాసహాపాఠులయిన రాచర్ల వెంకటరామయ్యగారును కనపర్తి లక్ష్మయ్యగారును హోతా వీరభద్రయ్యగారును. వారు ముగ్గురును వయస్సుచేత నాకంటె బెద్దవారు. తపోమహిమయొక్క ప్రాశస్త్యమును వారికి బోధించి, హిమవత్పర్వతమునకుఁ దపస్సు చేయునట్లు పథకమేర్పఱిచి, వారిని ముగ్గురిని బ్రయాణము చేసితిని. వీరిలోఁ గడపటి యతఁడు హిమగిరియందలి సంజీవనౌషధములను సువర్ణకరణమూలికలను సహితము సంపాదింపవలయునని యుపదేశించెను. మానసక్షేత్రములయందు నేను నాటిన భ్రాంతిబీజము లంకురించి తీఁగలు సాగియల్లుకొని తలకెక్కి వెఱ్ఱులను జేయఁగా, వారల్పకాలములోనే యుత్సాహమునందు నన్ను మించినవారయి యచిరతపోమహిమాఢ్యులు నాఁగోరి, ప్రయాణ మెప్పుడెప్పుడని కాలవిలంబాసహిష్ణులయి నన్నే త్వరపెట్ట మొదలుపెట్టిరి. దేహదార్బల్యమునుబట్టి దూరదేశయాత్రకు సాహసము చేయలేక హృదయ మిట్టట్టు లూఁగ నే నిదిగో నదిగో యని జాగు చేయసాగితిని. ఒకనాఁటి సాయంకాలమున వారిలో నిరువురు నాయొద్దకు వచ్చి రేపే ప్రయాణమని చెప్పిరి. నేను వారివెంట రాఁజాలనంటిని. అంతట వారు నాతో మరల మాటాడక, యింటి వద్దఁ బాఠశాలకుఁ బోయెదమని చెప్పి భోజనములు చేసి పుస్తకములు పట్టుకొని పాఠశాలదారినే తపోగమనప్రారంభులయి యుత్తరాభిముఖముగా వెడలిరి. సాయంకాలము వేళకు వారిండ్లకు రాకపోఁగా బంధువులు వెదక నారంభించి మూడవయతనిని పితాపురమువద్దనే పట్టుకొని యింటికిఁ గొనివచ్చిరి. విజయనగరము వఱకును బోయినతరువాత రెండవయతఁడు మొదటియాతనితోఁ దగవులాడి మురుగు లమ్ముకొని వెనుకకుమరలెను. మొదటియతఁడు కొంతదృఢమనస్కుఁడయి ముందుకుసాగి దారిబత్తెమునకయి వెండిమొలత్రాడమ్ముకొని జగన్నాథము

వఱకును బోయి యాత్రచేసికొని పోయినదారినే మరలి వచ్చెను. ఈ పరికారముగా నామానసికయాత్రతోను మిత్రుల దేహయాత్ర తోను మా తపోయాత్రావృత్త ముద్యాపన మయినది. అంతటితో నాకుఁ దపశ్శక్తియందలి విశ్వాసము చెడలేదు గాని తపోవనగమ నోత్సాహము మాత్రము భగ్నమయినది.

నా కావఱకే వినాహమునకుఁ గన్యనిచ్చెదమని వచ్చి పలువురు గృహస్థులు తిరిగిపోవ నారంభించిరి. అనేకకన్యలను జూచి తుదకు నాతల్లియు పెదతండ్రిగారును గలిసి యాలోచించి మాపట్టణమునకు రెండుమైళ్ళదూరములో నున్న కాతేరను గ్రామమునందున్న యద్దంకి వారి పడుచును నాకు వివాహము చేయుటకయి యేర్పాటుచేసిరి. వరుఁడు వధువును, వధువు వరునిఁ జూచి తమయిష్టము వచ్చినవారి నేర్పఱుచుకొనక తమయావజ్జీవసుఖదుఃఖములతో సంబంధించిన పెండ్లి యేర్పాటును పూర్ణముగా నితరులకేల విడువవలయునని హిందూ దేశ బ్రాహ్మణాచారప్రభావ మెఱుఁగనివారికి సందేహము తోఁచ వచ్చును. ఏమీ! స్వయంవరణభాగ్యమా! అట్టి మహాభాగ్యము హిందూదేశములోని బ్రాహ్మణులకు స్వప్నావస్థయందును లేదు. ఒక వేళ ముందెన్నడైనఁ గలుగవచ్చునేమో కాని యిప్పటికి లేదు. మా లోని విద్యావిభూషితులగు మహానుభావులు వివేకదీపమువంకనైనఁ జూడ నొల్లక కన్నులు మూసికొని పూర్వాచారమహాభూతమునకే సేవ చేయుచు వచ్చుచున్నంతవఱకు మనదేశమున కట్టిపుణ్యము ముం దును గలుగదు. పండితపామరభేదము లేక మావారెల్లరును నాచార మునకు దాసులు. ఆచారపిశాచ మావేశించిన-చో వారికి దయయు ధర్మమును సత్యమును సత్కర్మమును సర్వమును పరిత్యాజ్యములు. పూర్వ లాదియందు బాల్యవివాహమన్న పేరే యుఱిగియుండగు.

వేదములయం దతిబాల్యవివాహమన్న మాటయే మృగ్యము. అస్వా
భావికమైన యీ యతిబాల్యవివాహపీడ యాచారపిశాచావేశబలము
చేత వచ్చినదే కాని విధివిహితమయినది కాదు. మావారు వివాహ
నిశ్చయము చేయునప్పటికిఁ బండ్రెండేండ్లవాఁడనైన నాకు వివాహో
ద్దేశమే తిన్నఁగాఁ దెలియదు. నాకంటెను నాలుగేండ్లు చిన్నదయిన
నాభార్యకు మొదలే తెలిసియుండదని వేఱుగఁ జెప్పవలయునా?
నాకుఁ బదుమూఁడవయేటను నాసహధర్మచారిణికిఁ దొమ్మిదవ
యేటను బొమ్మలపెండ్లివలె మావివాహమహోత్సవమునడచినది. పిండి
వంటలు తినుటయు వాద్యములు వినుటయు వేశ్యలనృత్యమును గను
టయు మాకప్పు డాహ్లాదకరములుగానే యుండియుండును. సర్వానర్థ
మూలకమయిన బాల్యవివాహమువలన మాకుమాత్ర మనర్థము
లంతగాఁ గలుగక యీశ్వరానుగ్రహమువలన మాదాంపత్యము సం
తోషదాయకమే యయినది. వివాహమయిన సంవత్సరములోపలనే
నాభార్యకు స్ఫోటకము వచ్చెనుగాని యాచెడురోగమువలన నంగవై
కల్యముగాని తిరుగంటి కులి యూడించినట్లు మొగమునిండ గుంటలు
పడుటగాని కలుగలేదు; వివాహమయిన రెండుసంవత్సరములకే నాకును
బ్రాణము పోవలసినంతవ్యాధి వచ్చెనుగాని ప్రాణాపాయము కలుగ
లేదు. మా యిరువురకు నిట్టియాపదలు తప్పుట భగవత్కటాక్షము
వలనఁగాని బాల్యవివాహాఖ్యమహాశక్తియొక్క శుభవీక్షణముచేతఁ
గాదు. నాపెండ్లిలో మావా రేవ్యయములను తగ్గించినను భోగము
మేళమున కగు వ్యర్థవ్యయమును మాత్రము చేయక మానినవారు
కారు. వేశ్యలులేకున్న వివాహమునకు శోభయే లేదఁట! గృహస్థుల
గౌరవమునకు భంగము కలుగునఁట! నలుగురిలో తలవంపులఁట!
వాహ్యజన్యములయిన యిట్టివిపరీతాభిప్రాయములకు మేరయెక్కడిది?

వి త్తమిచ్చి వేడుకకయి వేశ్యలను గొనివచ్చి పవిత్రములయిన యట్టి శుభకార్యములను కులటాసాంగత్యముచే నపవిత్రముచేసెడి యీదురా చారము రూపుమాసెడు భాగ్యము భరతఖండమున కెప్పుడు కలుగునో! సంతతసత్ఫలదాయకమయిన పాతివ్రత్యకల్పతరుప్రవృద్ధికి మూలమయిన వివాహబంధ మెక్కడ? పాతివ్రత్యదివ్యపాదపమూలచ్ఛేదమునకు వేరు పురుగు లనఁదగిన వేశ్యాంగనలసంబంధ మెక్కడ? నాపెండ్లి కొక్కటి కాదు. మావా రొకటియు మాయత్తవారొకటియు రెండు బోగము మేళములను బెట్టిరి. నాభార్య యద్దంకి పట్టాభిరామయ్యగారి కొమా రిత. తల్లి చిన్నతనములోనే కాలముచేసినందున మేనమామయు కాతేరికరణమును నగు వెన్నేటి వెంకటరత్నముగారే యాచిన్నదానిని బెంచి నాకిచ్చి వివాహముచేసిరి. సంతానము లేనివారయినందునఁ దమ మేనకోడలియుం దాయనయు భార్యయుఁ దమ కడపునఁ బుట్టిన సంతానమునం దుండుదానికంటెను నెక్కువప్రేమ గలవారయి పెంచిన మోహముచేత పెట్టుపోఁతలయం దేలోపమును గలుగనీయక దయ చూపుచుండిరి. ఆచిన్నది పల్లెలలోనే పుట్టిపెరిఁగినదయినను మేన మామగారు బడికిఁ బంపుచుండుటచేతఁ బెండ్లినాటికే తెలుఁగు కొంత చదివినది. వివాహదినములలో వేడుకకయి మాయిరువుర నొక్క చోటఁ గూరుచుండఁబెట్టి మాచేత రుక్మిణీకళ్యాణములోని పద్యము లను జదివించుట నాకిప్పటికిని స్మరణకు వచ్చుచున్నది. వివాహము నిమిత్తమయి క్రొత్తనగలు కొన్ని చేయించినను నాతల్లి నాలుగైదు వందల రూపాయలు వెలగల తన నగలను కోడలికిఁబెట్టినది. నాభార్యకు జననీజనకులు పెట్టిన పేరు బాపమ్మ యయినను వివాహమయిన తరువాత మాతల్లి యాపేరుమార్చి రాజ్యలక్ష్మియని తనతల్లిపేరు పెట్టినది. ఈప్రకారముగా ద్వాదశవర్షపూర్తి యయినతరువాత నేను

బ్రహ్మచర్యాశ్రమమును విడిచి 1861 వ సంవత్సరమునందు గృహస్థాశ్రమమునందుఁ బ్రవేశించితిని.

నా పెండ్లి యయినతరువాత నాపెదతండ్రిగారి భార్యకును నాతల్లికిని తగవులాట లారంభమయినవి. ఇరువురకును మనస్తాపము లావఱకే యుండినను నావివాహానంతరమునఁగాని యవి రగులుకొని ప్రజ్వరిల్లి ప్రకాశము కాలేదు. ఒకయిఁట నూఱు జుట్టిముడునుగాని రెండుకొప్పు లిముడవన్న సామెత యందఱు నెఱిఁగినదేకదా. ఇద్దఱాడువా రొక్కచోటఁ జేరినచోఁ బనిలేనిపాటగా నేదోయొకవిషయమున శుష్కకలహాములు పొడచూపక మానవు. ఇప్పటి మనదేశపు స్త్రీలలోఁ గానఁబడుచున్న యీకలహప్రియత్వమునకుఁ బ్రధానకారణము స్వప్రయోజనపరత్వముచేత దూరాలోచన మట్టుబడినవారు తమ తరుణీమణులను విద్యాగంధవిహీనురాండ్రనుగాఁ జేయుటవలన వారి నాశ్రయించియున్న మూఢ్యభూతావేశదోషమేకాని సహజకోమలమైన స్త్రీస్వభావము కాదు. స్త్రీలహృదయము లజ్ఞానాంధకారబంధురములయి మూఢ్య మహారాక్షసమునుష్పరిపాలనమునకు లోఁబడి యున్నంతవఱకు నానావగుణపిశాచము లచ్చటనుండి తొలఁగిపోవు. గృహము మహారణ్యసదృశము గాక భూతలస్వర్గమువలె నుండఁగోరినయెడల పురుషులు గృహిణులను విద్యావతులనుగాఁజేసి జ్ఞానదీపప్రభావముచేత నజ్ఞానతిమిరము తొలఁగించి దుర్గుణదురాచార సర్పశార్దూలసంచారము లకు వారిహృదయకుహరములయందుఁ జోటులేకుండఁ జేయవలెను.

ఈగృహచ్ఛిద్రములకు మూలకారణ మెవ్వరని యడిగినచో వీరేయని నిర్ధారణము చేయుట సుసాధ్యము కాకపోయినను మొత్తము మీఁద నాతల్లిదే యెక్కువ తప్పిదమని చెప్పవచ్చును. గడనలేని వారిని వారిబిడ్డలను తమభర్తలు పోషించుచున్నప్పుడు వారియెడల

భర్తలెంత యనురాగము గలవారయినను భార్యలు కొంత యసూయ గలవారయి యట్టి యనుపోష్యులయెడ ననాదరము చూపుటయు వారినిజూచి విసుగుకొనుటయు నెంత మంచివారిలోనైనఁ గొంతవఱకు సహజముగా నుండును. నాపెద్దతల్లి యిట్టియసహనచిహ్నముల నేమాత్రము కనఁబఱిచినను నాతల్లి యోర్చుకొని యూరకుండునదికాకుండెను. తనకుమారుఁడు పెద్దవాఁడయి విద్యాబుద్ధులఁ బడసి సంపాదించి పెట్టశక్తుఁడగువఱకును కష్టములు కోర్చుకొని యడఁగియుండి నెమ్మదిగా కాలము గడపుకోవలెనన్న దూరాలోచనయు శాంతస్వభావమును లేనిదయి మత్సరమే ప్రధానముగాఁ గైకొని నాతల్లి యితరులు తన్నొక్కమాట యన్నతోడనే తా నితరులను పదిమాటలని కలహమును బెంచుచు స్వతంత్రప్రకృతిని జూపునదిగా నుండెను. నాతల్లి కోప స్వభావమును స్వతంత్రబుద్ధియు వాక్పారుష్యమును గలదయినను, దయార్ద్రహృదయమును పరోపకారచింతయు నత్యశీలతయు ధైర్యశాలిత్వమును పూనిన కార్యమునందలి స్థిరపరివృత్తియయి నామె కలంకారములుగా నుండెను. అందుచేత నామె దీర్ఘక్రోధము కలదిగాక యొకవేళ నెవ్వరిమీఁదనైనను దురాగ్రహపడి తిట్టినను, అచిరకాలములోనే యాకోపమును మఱచి వారిని పలుకరించి వారితో మరల మంచిమాట లాడుచుండును; తనకు విరోధులుగా నుండినవారికైనను కష్టము వచ్చినయెడల పిలువకయే పోయి తోడుపడుచుండెను; తనకడుపు కట్టుకొనియైనను తనకున్నదానిలోనే యన్నాతురులయి వచ్చిన బీదలకుఁ బెట్టుచుండెను. తల్లిగుణములు బిడ్డలకు వచ్చునని పెద్దలు చెప్పిన మాట యసత్యము కాదుగదా. ఆమె గుణములలోఁ గొన్ని నాకును బట్టుపడినవి. ప్రకృతిచేత నేనును కోపస్వభావము గలవాడనే; సాధారణముగా నేనెంత శాంతచిత్తుఁడనుగాఁ గానఁబడినను నాకు కోప శ్రుతి

శీఘ్రముగా వచ్చును; ఒరులు చెడుపని చేసినప్పుడు నాకు కోప మాగదు; నే నప్పుడు పరుషభాషణములు సహితము పలుకుదును. నే నెన్ని యోసారులు పశ్చాత్తాపపడి యీదుర్గుణమును మాన్పువని యీశ్వరుని ప్రార్థించినను మానవలెనని ప్రయత్నించినను నన్నీ యవగుణము నేటికిని విడిచిపెట్టకున్నది. వయస్సెంత వచ్చినను బుద్ధి యెంత హెచ్చినను స్వభావము మాఅదు కాబోలును! కాబట్టియే బాహ్యశత్రువులను వేవురనైనను నిరాయాసముగా జయింపవచ్చును గాని యొక్కయంతశ్శత్రువును నిర్జించుట యతిప్రయాసముమీదఁ గాని శక్యము కాదని బుద్ధిమంతు లనేకులు చెప్పియున్నారు.

నీవు కార్యార్థినివిగాన మాటకు మాఱుమాటాడక మానము వహించి కలహామును జంపివేయవలసినదని యెవ్వ రెన్నివిధముల హితము చెప్పినను నాజనని హితులమాటలు చెవిని బెట్టక తన పట్టిన పట్టును విడువక "కుటుంబధర్మ్యములో నర్థభాగమునకు కర్తయైన కొమారుఁడు నాకుండఁగా నొరులచేత రోఁతమాటలు పడుచు వారికి దోసిలియొగ్గి దైన్యము వహించి యస్వాత్రంతజీవనము చేయవలసినగతి నాకేమిపట్టినది?" అని వీరాలాపములు పలుకుచు ఖడ్గవాదిని యయి పోరాటమునకు వెనుకంజ వేయకుండెను. ఆహా! మూర్ఖతాపిశాచా వేశపరవశులయి యుండువారికి వివేకముండదుగదా? ఇట్లు కొంతకాలము వఱకు నా పెదతండ్రిగారు తమయుద్యోగకార్యనిర్వహణానంతరము సాయంకాల మింటికి రాఁగానే యాయన చెవిని బడునవి తఱచుగా మనస్తాపకరములైన గృహకలహావార్తలు తప్ప మఱి యేవియు లేకుం డెను. ఆయన కారణములేని యీశుష్కకలహములను వారించుట కయి నయమున భయమున సర్వవిధములఁ బ్రయత్నముచేసి చూచెను గాని దేనివలనను కార్యము లేకపోయెను. భార్యపైని కోపపడిన

భార్యకు కోపము; మఱదలిపైని కోపపడిన మఱదలికి కోపము. ఈ యుభయకోపములకు నడుమ నాయనకు మనస్తాపము. ఇటువంటి విషమసంధిలో కార్యనిర్వాహకులైన గృహాయజమానులకుఁ గలుగు మనోవైకల్య మింతయంతయని చెప్ప శక్యముకాదు. తగవులాడెడి యిరువురును తమదే న్యాయపక్షమనియు తప్పిదమంతయు నెదుటి వారిదే యనియు భావింతురు. అందుచేత వారెవ్వ రెంతచెప్పినను వినక పురుషుఁ డింట నున్నంతవఱకును లోలోపల రాఁజుచున్న క్రోధాగ్నిని పైకి వెడలనీయక మిగింగి పునఃకలహకరణోపాయము నాలోచించుచు నిశ్శబ్దముగా నున్నను, పురుషుఁడిల్లు వెడలఁగానే వెడ లఁగ్రక్కి యేదో కారణాభావమును కల్పించుకొని వెనుకటి కలహ కథలనెల్ల మరలఁ ద్రవ్వుకొని ద్విగుణముగా వాక్కలహమునకు డీకొని నోరు నొప్పియెత్తువఱకును పోరాడి యలసి రాత్రి గృహాయజమాను నకు నివేదింపవలసిన క్రమమును యోచించుచు నప్పటికూరకుందురు. ఇట్టి గృహాచ్ఛిద్రములు నిత్యకృత్యములయి గృహారణ్యసదృశమయి నప్పుడు గృహపతికి మనశ్శాంతి యెక్కడిది? గాఢనిద్ర యెక్కడిది? సుఖ మెక్కడిది? నా పెదతండ్రిగారికి నాయందుఁగల ప్రేమమునకు పరిమితిలేదు. అందుచేత నన్ను వేఱుపెట్టి యసహాయస్థితిలో నుంచుట కాయన కణుమాత్రము నిష్టములేకుండెను. ఆయన నన్నుఁజూచి యెన్ని యోసారులు కన్నుల నీరుపెట్టుకొని దుఃఖింపఁ జొచ్చెను. ఎంత దుఃఖించిన నేమికార్యము? కుటుంబకలహమును మాన్పి నెమ్మదిని గలిగించుటకు చరస్థిరరూపమైన ద్రవ్యమును విభజించి యిచ్చి నన్ను వేఱుపెట్టుటకంటె నుపాయాంతర మేదియు నాయన మనస్సునకు గోచరము కాలేదు. నాజనకుడు సొత్తు పంచియిచ్చి తమ్ముని వేఱు పెట్టవలసినదనియే కోరుచుండెను. అదియే యప్పటికాయనకును ఆ క్ష

మని తోఁచెను. నాపెదతండ్రిగారు రొకసారి భాగములు పంచుటకు వస్తువులపట్టికను వ్రాయవలెనని కూరుచుండి, చేతులాడక కంట తడి పెట్టుకొనుచు కాగితమును కలమును క్రిందఁ బడవైచి గదిలోనికిఁ బోయి మంచమువిూఁదఁ బరుండి దుఃఖింపఁ దొడఁగెను. ఈదుఃఖపా టంతయు నాయనకు నావిూఁదఁగల యవ్యాజానురాగముచేతనేకాని స్వాధీనమయియున్న సొమ్మ్ము పంచియియ్యవలసివచ్చునన్న విచారము చేత లేశమును గాదు, సొత్తు పంచియియ్యక కలహాము లడఁగుజాడ కనఁబడలేదు. అందుచేత మరలఁ గొన్నిదినముల కాయన 1862 వ సంవత్సరము ఆగష్టునెలలో నొకనాఁడు నాభార్య మేనమామను మఱి యొక బంధువునుమాత్రిము పిలిపించి వారి నొద్దనుంచుకొని భాగముల పట్టికను వ్రాసి నా సగపాలు నాకిచ్చివేసెను. నావంతుకు మేడగల పెద్దయిల్లొకటియు, మున్నూఱురూపాయల వెలగలపాత్రసామగ్రియు, నాలుగైదువందల రూపాయల వెండిబంగారఘ్నగలును, ఏఁబదియైదు రూపాయల ఋణమును వచ్చెను. అటుతరువాత నాపాలికి వచ్చిన గృహాములోనే నాజనని నాకు వేఱుగ వంటచేసిపెట్ట నారంభించెను. ఇట్లు పృథగ్భాండాశనము చేయుచున్నను, నాపెదతండ్రిగారు మాకు సర్వవిధముల సాయము చేయుచునేయుండిరి. ఎట్లు చేయకుండఁ గలు గుదురు? కన్నప్రేమకంటె పెంచినప్రేమ యెక్కువగదా! మేము వేఱుపడినట్లు సహిత మితరులకు తెలియకుండవలెననియే యాయన యభిమతము. గృహకలహాములచేత తల్లిని, బిడ్డను గొంతకాలము వేఱుగ నుంచవలసి వచ్చినదని యాయన యడిగినవారితోఁ జెప్పుచు వచ్చెను. ఒక కాగితమువిూఁద వస్తువులపట్టికనువ్రాసి సంతకములు చేయించుటయేకాని దానిని ముద్రకాగితమువిూఁద వ్రాయనేలేదు. దాయవిభాగమున కావశ్యకమైన విభాగపత్రమును వ్రాయలేదు. ఆ పట్టికను నాపెదతండ్రిగారు తనయొద్దనే యుంచుకొనిరి. ఈవిభాగము

లయినతరువాత;కొలఁదికాలములోనే నాపెదతండ్రిగారు తమ యుద్యోగ ధర్మమునుబట్టి గ్రామాంతరమునకుఁ బోవలసినవారయిరి. అంతటితో తోఁటి కుటుంబకలహము లన్నియు నంతరించినవి; కుటుంబయజమానునకును తదితరకుటుంబస్థులకును గూడ మనశ్శాంతియు నైసర్గిక ప్రేమానుబంధదృఢత్వమును మరల దినదినక్రమమున వర్ధిల్లఁజొచ్చినవి. అవిభక్తకుటుంబములలో నంతఃకలహము లుద్భవిల్లి యైకమత్యము చెడి సుఖభంగము గలిగినప్పుడు కుటుంబస్నేహమును మరల నెలకొల్పుటకు వేఱుపడుటయే యుత్తమసాధనము. వేఱువేఱుగా దూరమున నుండుటచేత నొండొరులతోడ తగవులాడుట కవకాశముండదు. తగవులాట లెప్పుడుండవో యప్పుడే యీవలకు శోషిల్లి ప్రాణావశిష్టమయి యుండిన స్వాభావికస్నేహలత నిర్మూలముగాక పునరుజ్జీవనము నొంది యల్పకాలములోనే తలయెత్తి కాలక్రమమున కొనలుసాగి వర్ధిల్లి ఫలప్రదమగును. కలిసియుండినప్పు డైకమత్యమును బరస్పరానురాగమును లేనివా రనేకులు విభక్తులయినతరువాత బహుకుటుంబములలో మరల ననోన్యమైత్రిని బడసినవారయి పరస్పరసహాయులయి సుఖించుచున్నారు. నాభాగమునకు వచ్చినయిల్లు చెన్నపురివంటి స్థలములో నుండెనేని నెలకు నలువది యేఁబది రూపాయలయ్యెడి రాఁదగినదైనను, రాజమహేంద్రవరములోసహిత మిప్పు డాయింటిమీఁద మాసమునకు పదునేనురూపాయలు వచ్చుచున్నను, ఆకాలమందు నాలుగు రూపాయలుమాత్రమే వచ్చుచుండెను. అప్పుడు నాలుగు రూపాయలతోనే బీదకుటుంబములు సుఖజీవనము చేయవచ్చును. ఆకాలమునందు భోజనపదార్థము లన్నియు మిక్కిలి చౌక; ఒక్క రూపాయ యిచ్చిన నిప్పుడు వచ్చువానికంటె నాలుగురెట్లెక్కువగా వచ్చుచుండెను. నాపాలికివచ్చిన యక్కఱకుమాలిన వస్తువు లేవేవో

యమ్మివేసి నాతల్లి మాయప్పుల నప్పుడే తీర్చివేసెను. ఆమె యటు తరువాతసహితము పదియుపాయలైనను ఋణమెప్పుడును జేయలేదు. ఆమె గృహకృత్యనిర్వహణమునందు మిక్కిలి సమర్థురాలు; ఒక్క రాగికాసైనను వ్యర్థముగా నెప్పుడును వ్యయపెట్టలేదు; సమస్తవిషయ ములలోను సుఖలోపము కలుగకుండ మితవ్యయము చేయుచుండెను. తన కడుపుకట్టుకొనియైనను నాకేలోపమును గలుగకుండ నన్నవస్త్రాదు లకు జరపుచుండెను. నాతల్లి మిక్కిలి యభిమానవంతురా లగుటచేత సాయముచేయుఁడని యెప్పుడు నెవ్వరి నడుగ నొల్లకుండెను. మాయం దత్యంతప్రేమముగలిగి మేనమామకుమారుఁడైన తనభావగారినిసహా ¿ము తోడుపడుమని యీమె యడుగలేదు. అయినను మాపెదతండ్రి గారు తమవంతు గృహాముమీఁద వచ్చిన యద్దెనుగూడ పుస్తకముల నిమిత్తమును విద్యనిమిత్తమును నాకే యిచ్చుచుండిరి; ఇదిగాక యప్పు డప్పుడు మాకు కొంత ధనసాహాయ్యమును సహితము చేయుచువచ్చిరి.

ఈకాలమునందు నేను జేసిన యకార్యమొకటి కలదు. అది నామనస్సు నెంతోకాలము బాధించుచుండెను; నాతల్లిని మోసపుచ్చి నేనుజేసిన నాచిన్నప్పటి మోసకార్యమునకై నేను పలుమా ఱనుతాప పడితిని. దీనిని జదువుబాలురు నాదుశ్చేష్టవలన బుద్ధితెచ్చుకొని తా మట్టివంచనము నెప్పుడును జేయక జాగరూకులయియుండ నేర్చుకొనుట కనుకూలపడునన్న తలంపుతో దాని నిక్కడ వ్రాయుచున్నాను. నా కాంధ్రభాషాకావ్యపఠనమునం దత్యాసక్తి కలిగియుండెనని యీవఱకే చెప్పియున్నాను. బ్రహ్మశ్రీ ఓగిరాల జగన్నాథముగా రప్పుడు నూత నముగా రచించిన సుమనోమనోరంజన పరిబంధము నంతను మూఁడవ తరగతిలోఁ జదువుకొనుచుండినప్పుడే కాగితములమీఁద వ్రాసికొంటి నని నాచదువరులు విన్నప్పుడు నాకుఁ దెలుఁగునందుఁ గల యభి లాషాధిక్యమును వేఱుగఁ జెప్పనక్కఱలేకయే తెలిసికోఁగలరు. ఆంధ్ర

కావ్యములలో నెల్లను వసుచరిత్ర ముత్తమమైనదని పలువురు చెప్పుచు వచ్చిరి. అందుచేత దాని నేలాగునైనఁ జదువవలెనని నామనస్సువ్వి ళ్ళూరఁ జొచ్చెను. మాయింటఁ గల తాటాకుల పుస్తకములన్నిటను విప్పిచూచితినిగాని వసుచరిత్ర మందుఁ గానరాలేదు. అప్పుడేమి చేయుటకును తోఁచనివాఁడనయి, నాతల్లి నడుగుదునా మానుదునా యన్నసందేహముచే డోలాందోళనమానసుఁడనయి కొన్నిదినములు నాలో నేను తలపోసి, తుదకు సాహసముచేసి యొకనాఁడు మెల్లగా నామెను డాయఁబోయి వసుచరిత్రమును కొనిపెట్టుమని దీనముగా వేఁడితిని. అది నాపాఠపుస్తకము కాదని యెఱిఁగినదయి యామె నా కోరికను చెల్లింపక నిరాకరించెను. ఇట్లాశాభంగము నొందినవాఁడ నైనను, అంతటితో నిరాశచెంది యూరకుండక యేలాగుననైనను వసుచరిత్రమును గొని చదువవలెనని నిశ్చయించుకొంటిని. ఎట్లు కొనఁగలుగుదును? అప్పు డాపుస్తకము వెల నాలుగురూపాయల యెనిమిదణాలు; నాచేత నెనిమిదణాలకంటె నెక్కువగాలేవు; నాతల్లి నడిగిన నేమియు నిచ్చుజాడ కనఁబడలేదు; న్యాయమార్గమున నంతవిత్తము నార్జించుటకును నాకప్పు డాధారము కనఁబడలేదు. అందుచేత నా యొద్దనున్న యెనిమిదణాలును తోడనే పుస్తకవిక్రేతచేతిలోఁబెట్టి, తరువాత నెలకెనిమిదేసియణాలచొప్పున ప్రతిమాసము నిచ్చుచుండుపద్ధతి మీఁద పుస్తకమునుకొని చదువవలెనని నాకప్పుడొక్క దురాలోచన తోఁచినది. నెలనెలకు నెనిమిదేసి యణాలచొప్పున నిచ్చుచుండుటకు సహితము నా కప్పుడు శక్తిలేదు. కాఁబట్టి ప్రతిదినమును వేళకు భోజనము చేసి పాఠశాలకుఁ బోవుచున్నట్లు నటించుచు నెక్కడనో కూరుచుండి సాయంకాల మింటికి వచ్చుచుండుటకును, పాఠశాలజీతము నిమిత్తమిచ్చెడి యెనిమిదణాలును పుస్తకము నిమిత్తము వ్యయపెట్టుచుండుటకును నిశ్చయించితిని. ఇట్లుచేయుట పాపకార్యమని నాయంత

రాత్మ నన్ను దూషింపఁజొచ్చెను గాని పుస్తకపఠనాశ్రమభూత మింతలో నడ్డపడి నాకు సహాయమయి యుద్రేకించి, తనసమ్మోహన శక్తిచేత నప్పటికి దాని నోరడఁచి నిద్రపుచ్చి నాదుర్బుద్ధిని ప్రోత్సాహ పఱిచినది. పుస్తకపఠనాభిలాషము నన్నవివేకిని జేయఁగా నేను వెంటనే పుస్తకవిక్రేతయగు పందిరి మహాదేవుఁడను వైశ్యునికడకుఁ బోయి, నావాంఛను దెలిపితిని. నా యతిలాలసత్వమును జూచి కనికరించి, పుస్తకము వెల పూర్ణముగా తీఱువఱకును తన పుస్తకవిక్రయశాల లోనే నేను కూరుచుండి దానిని చదువుకొనుచుండునట్లు సమయ మీర్పఱచి, ఆయాపణికుఁడు నాప్రార్థన మంగీకరించెను. ఆవఱకు నాయొద్ద నున్న యెనిమిదణాలును నాకప్పుడు నెలజీతముకొఱకిచ్చిన యెనిమిదణాలును జేర్చి యొకరూపాయ పుస్తకవిక్రయికున కిచ్చి యాతని యంగడిలోనే కూరుచుండి యతికుతూహలముతో పుస్తకమును జదువ నారంభించితిని. నేను పాఠశాలకుఁ బోకుండుట రెండవనెలలోనే నా సహాపాఠులవలన నాతల్లికిఁ దెలిసినది. వంచనము బయలఁబడక చిర కాల మెప్పుడును దాఁగియుండ నేరదు. అప్పా డామె నన్ను మంద లించి, అడిగినతోడనే సత్యము చెప్పినందునకును జీతమును గొనిపోయి మధురాహారములకయి వెచ్చపెట్టక పుస్తకక్రియమునకు వ్యయపెట్టి నందునకును గొంత సంతోషించి, మిగత సొమ్మిచ్చి నా కాపుస్తక ముసు గొనిపెట్టి, నన్ను మరలఁ బాఠశాలకుఁ బంపెను. దుర్బుద్ధి పొడమినప్పుడు వేగిరపడి యిటువంటి దురాచరణములయందుఁ బ్రవే శింపకుండ వారించుటకయి బాలుర కీది యొక మహోపదేశ మగును గాక! ఈ యపరాధమునకయి నాప్రియజనని పుత్రీవాత్సల్యముచేత నన్ను మన్నించి యూరకున్నను, కొంతకాలము నిద్రించియుండి మరల మేలుకొన్న నాయంతరాత్మమాత్ర మట్లుచేయక నిర్దయమయి నన్ను నిందింపఁజొచ్చెను.

నాయంతరాత్మవలనిబాధచేతనే యని చెప్పలేనుగాని యే హేతువుచేతనో యీపని జరిగిన శీఘ్రికాలములోనే చేసిన నేరమునకు దండనమో యనునట్లు నాకు వ్యాధి యారంభమయినది. ఒక్కసారి భగవన్నామస్మరణము చేసినమాత్రమునన యీజన్మమున జేసినవే గాక బహుజన్మసంచితములయిన సమస్తపాపములును నిర్మూలము లగునన్న యప్పటి నావిశ్వాసమువలన నిత్యమును దేవతాసందర్శన సంస్మరణములు చేయుచుండెడి నాకా యల్పదుష్కృతదోష మప్పుడే పోయెననియే నమ్మకము కలిగెను. అందుచేత నంతరాత్మ నన్ను బాధించుట మానివేసినది. అయినను నా వ్యాధిమాత్రము తగ్గక యంతకంతకు వృద్ధినొంద సాగినది. నాకు శైశవమునుండియు నుండి దగ్గునకు తోడుగా నజీర్ణాతిసారరోగములుకూడ నన్నాశ్రయించినవి. ఇంగ్లీషువైద్యులును తెలుగువైద్యులునుకూడ బహుమాసములు నా కనేకౌషధము లిచ్చిరిగాని యెవరిమందువలనను రోగ మించుకయు నివారణముకాలేదు. శరీరములోని రక్తమాంసములు హరించిపోయి శల్యావశిష్టుడనై నేను పూచికపుడకవలె నయితిని. వ్యాధి యసాధ్య మైనదని భావించి, నాజీవితాశలేనినారయి తామే మాట దక్కించు కొనుట కిష్టములేక చికిత్స మానుకొని యొకరితరువాత నొకరుగా వైద్యులందఱు నన్ను చేయివిడిచిరి. నాబంధువులు మొదలగు నెల్ల వారును నాబ్రతుకునందు నిస్పృహులయి యిక మనుష్యప్రయత్నము వలన గార్యము లేదని దైవపరులయి యుండిరి. ఈప్రకారముగా 1863వ సంవత్సరాంతమునుండి 1864వ సంవత్సరాంతమువఱకును నేను మరణజీవితములమధ్య నూగులాడుచుంటిని. ప్రతినిమిషమును మృత్యుదేవత నన్ను నోరవేసికొనిపోవ జూచుచుండియు నేనొక్క కబళమునకై నను జాలనని యేమో విడిచిపెట్టుచుండెను. నేనప్పుడు మృత్యుముఖమునుండి వెలువడి మరల భూమిపై నడుగుపెట్టఁ గలు

గుట నిర్హేతుకజాయమానమైన యీశ్వరానుగ్రహవిశేషము వలననే కాని యౌషధప్రభావముచేత గాదని చెప్పవచ్చును. ఘనవైద్యులు నన్ను విడిచిపెట్టినతరువాత మాయింటి సమీపముననే వాసముచేయు చుండినట్టియు మొదటినుండియు నాకు మందు లిచ్చుచుండినట్టియు గండ్రాపు వెంకన్నగారనెడు వైద్యశిఖామణి నాకు కూరగాయవైద్య ము చేయుచువచ్చెను. ఏదైననేమి? వ్యాధిని కుదిర్చినదే దివ్యౌష ధము. తుద కాయనవైద్యమువలననే దేహస్వాస్థ్యము కలిగినది. నే నప్పుడు జీవించుట యతిమానుషమైన పరమాద్భుతకర్మమని యాయన యే పలుమాఱు నాతో ననుచు వచ్చెను. 1865 వ సంవత్సరారంభ మున నాకు వ్యాధి నిమ్నళించినను, తరువాత గొన్ని నెలలకుగాని నవసత్త్వములు గలిగి పాఠశాలకు బోవ శక్తుడను గాకుంటిని. ఆసం వత్సరము వేసవికాలపుసెలవు లయినతరువాత దొరతనమువారి మండల పాఠశాలయం దావటికు విడిపెట్టిన మూఁడవతరగతిలోనే నేను మరలఁ బ్రవేశించితిని. నా కప్పుడు గల మేధావిశేషమునుగూర్చి యీవఱకే సూచన చేసియున్నాను. నే నాఱుమాసములే యాతర గతిలోఁ జదివిననుసంవత్సరాంతమునందు జరిగినపరీక్షలో నేనే మొదటి వాఁడ నైతిని. సంవత్సరపరీక్షలో నాకు వచ్చినసంఖ్య నాతరువాతి వానికి వచ్చినదానికంటె నూఱు హెచ్చుగానుండెను. ఇందులకుఁ గారణము పాఠపుస్తకమును నే నొక్కసారి చదువఁగానే యందలి విషయములన్నియు నాకు ముఖస్థములయి తత్కాలమునకు స్ఫురణకు వచ్చుచుండుటయే. సంవత్సరపరీక్షయం దాతరగతి కేర్పఱుపఁ బడిన పరమసంఖ్య 360. ఈ సంఖ్యలో మూడవవంతుకు తక్కువ కానిసంఖ్యను దెచ్చుకొన్న విద్యార్థుల నందఱిని పరీక్షోత్తీర్ణులనుగా పరిగణించి పైతరగతికిఁ బంపి, బొలురు తెచ్చుకోవలసినదానిలో నల్పసంఖ్యయైన మూడవవంతును (120) తెచ్చుకోనివారి నందఱిని

మరల బూర్వపుతరగతిలోనే యుంచుచుండెడువారు. ప్రతిబాలునకును తనతరగతిలో సంవత్సరముపొడుగునను వచ్చెడిసంఖ్యనంతను మొత్తము చేసి, అందటిలో నధికసంఖ్యను దెచ్చుకొన్న బాలుని సంఖ్యను సంవత్సరపరీక్షాపరమసంఖ్యతో (360) సమానముగా జేసి, తక్కిన వారి సంఖ్యలను యథాభాగములుగా తగ్గించుచుందురు. ఇట్లు చేసినప్పుడు నావి యాఱునెలల సంఖ్యలే యగుటచేతను తక్కినవారివి సంవత్సరసంఖ్య లగుటచేతను నేను నాతరగతిలో తొమ్మిదవవాడ నైతిని. ఈసంవత్సరార్జితసంఖ్యయు సంవత్సరాంతపరీక్షాసంఖ్యయు నొకటిగా జేర్చి యెక్కువసంఖ్య వచ్చిన మొదటి ముగ్గురికిని బహుమానము లిచ్చుచుండిరి. ఇట్లుచేర్చిన సంఖ్యనుబట్టి యీసంవత్సరము నాతరగతిలో నేనే ప్రథముఁడనైతిని. అందుచేత నాకోరికపరిహారముగా పయిసంవత్సరమంతయు నాకు జీతములేకుండ విద్య చెప్పునట్లు ర్పాటు చేసిరి. పుస్తకరూపబహుమానము కావలెనో విద్యావేతన రాహిత్యరూప బహుమానము కావలెనో కోరుకొనెడి స్వాతంత్ర్యము ప్రథముఁడుగాఁగృతార్థుఁడయినవానికుండెను. ఆసంవత్సరము మొదలు కొని పాఠశాలలోఁ జదువుకొన్నంతకాలమును నేను చదువుసిమిత్తము జీత మియ్యవలసిన యీవశ్యకమే లేకపోయెను.

నాల్గవతరగతిలోఁ జదువుకొనుచున్నకాలములో ననున్నుఁగూర్చి నేను విశేషముగాఁ జెప్పుకొనవలసినదేదియు లేదు. తెలివిగలవాఁడ ననియు, పాపభీతియు దైవభక్తియుఁ గలవాఁడననియు, ఆడినమాట తప్పనివాఁడననియు, సాధువర్తనముగలవాఁడననియు, సత్యము పలుకు వాఁడననియు, భావించి పాఠశాలయందలి బాలురందఱు నాయందతి మాత్రగౌరవము కలవారయి యుండిరి. తోడిబాలురకు నాయెడలఁగల యవ్యాజసౌహార్దమునకు నిదర్శనముగా నొకవృత్తాంతము నిందుఁ బొందుపఱుచుచున్నాను. ఒకనాఁడు మధ్యాహ్నకాలమున మ్రు

మండలన్యాయాధిపతియైన హెన్రీ మారీసుదొరగారు పాఠశాలను
జూచుటకయి యాకస్మికముగావచ్చిరి. ప్రధానోపాధ్యాయుఁడాయనను
వెంటఁ బెట్టుకొనిపోయి యన్నితరగతులనుజూపి వచ్చినతరువాత దొర
గారు పాఠశాలలోని బాలురలో నెల్ల సత్ప్రవర్తనముగలవా రెవ్వరో
వారిపేరు వ్రాయవలసినదని విద్యార్థుల కందఱికిని కాగితపుముక్కల
నిప్పించిరి. ఎవ్వరిపేరు వ్రాయుదమని యితరులతో నాలోచించుటకు
వారి కప్పు డవకాశములేదు. అందుచేత బాలురందఱును నెవరికిఁ
దోఁచినపేరులు వారు వ్రాసియియ్యఁగా, ఆకాగితపుముక్కలనన్నిటిని
పోగుచేసి యందువ్రాయఁబడిన నామధేయములను జదివినప్పు డధిక
సంఖ్యాగలబాలురు నాపేరు వ్రాసినట్లేర్పడెను. ఎవ్వరి పేరై నను వ్రాయు
మని కోరినప్పుడు బాలురు సాధారణముగా నున్నతవర్గములోని వారిపే
రొకటి వ్రాయుట స్వాభావికము. అట్టిస్థితిలో పై తరగతిలోని వారి
నందఱిని విడిచిపెట్టి విద్యార్థులు దిగువ తరగతిలోనున్న నన్నుపేర్కొ
నుట వారికి నాయెడలఁగల సదభిప్రాయమును సూచించుచున్నది.
సత్ప్రవర్తనముకొఱకై యొక బహుమానము నియ్యఁ దలఁచుకొని
దొరగారు రిట్లు పేరులువ్రాయించిరి. ఆబహుమానము నాకేవచ్చినదని
చెప్పనక్కఱలేయుండదు. అప్రయత్నముగా వచ్చినదగుటచేతను సత్ప్ర
వర్తనమును గూర్చినదగుటచేతను నాకాబహుమాన మిప్పటికిని నధిక
ప్రీతికరమై యున్నది. ఆదొరగారు పదిరూపాయల విలువగల పుస్త
కములు నన్నుఁ గోరుకొమ్మన్నప్పుడు పైతరగతికిఁ గావలసిన పుస్తక
ములను, నిఘంటువు నొకదానిని నేను గోరుకొంటిని. ఆనిఘంటువుపై
దొరగారు స్వహస్తముతో వ్రాసిన వ్రాఁతను జూచుకొన్నప్పుడెల్లను
నాకు సంతోషము కలుగుచుండును. అందుచేతనే నాకు బహుమాన
ములుగా వచ్చిన యితర పుస్తకముల నన్నిటిని బోఁగొట్టుకొన్నను
సత్ప్రవర్తనము నిమిత్తమయి బహుమానముగా నియ్యఁబడిన యా

నిఘంటువునుమాత్ర మిప్పటికిని పదిలముగా భద్రపఱిచియున్నాను. ఈ దొరగా రింగ్లండుదేశచరిత్రమును, హిందూదేశచరిత్రమును రచియించి ఉపకారవేతనమునొంది యింగ్లండునకుఁ బోయినతరువాత హిందూ దేశమునందుండిన ఘనులవృత్తాంతములు మొదలైనవి వ్రాసియిప్పటి కిని సజీవులయియున్న ప్రసిద్ధపురుషులు. ఈ దొరగారు మా గోదా వరీమండలములో న్యాయాధిపతులుగా నుండినంతకాలమును సద్వర్తన మునకై ప్రతిసంవత్సరమును విద్యార్థులకు బహుమానము లిచ్చుచు వచ్చిరి. కాని తరువాతతరువాత ధనికులుగాను ప్రబలులుగాను నుండిన యనర్హులు సహితము విద్యార్థులను ప్రార్థించియు పీడించుయు తము పేరులు వ్రాయించుకొనుచు వచ్చుటచేత నట్టిబహుమానములయందలి గౌరవ మంతకంతకు తగ్గిపోవుచువచ్చినది. విద్యార్థులు నాయందిట్లు నదభిప్రాయముగలవారై యుండినను ఆకాలమునందు నేనసత్యము నెన్నఁడును బలుకలేదని చెప్పఁజాలను. అప్పుడు నేనాడిన యొక యస త్యమునుగూర్చి యిందు వ్రాయక విడుచుట న్యాయముకాదు. ఆకా లమునం దిరువదిరూపాయలకు మించిన దొరతనమువారి యుద్యోగ ముల కర్హులనుగాఁ జేసెడిది సామాన్యపరీక్ష యని యొకటియుండెను. అది యింగ్లీషును, తెలుఁగును, రెండు వేఱువేఱుశాఖలు కలదిగానుం డెను. విద్యార్థి లింగ్లీషులోఁగానిఁ దేశభాషలోఁగాని, ఉభయభాష లలోనుగాని పరీక్షకుఁ బోవచ్చును. ఈపరీక్షయందుఁగాని సర్వకలా శాలాప్రవేశపరీక్షయందుఁగాని కృతార్థులైనంగాని యెవ్వరును విశేష పరీక్షలకు పోఁగూడదు. సామాన్య పరీక్షాప్రశ్నపత్రములను జూచి నప్పుడు నాకవి సులభములుగా కనఁబడినందున నాకాపరీక్షకుఁ బోవలె నని యత్యంతకుతూహలము కలిగెను. అయినను నాయుద్యమమున కొక్క ప్రతిబంధ మప్పు డనివార్యమై యడ్డుపడెను. పదునెనిమిది సంవ త్సరములు దాఁటినవారుగాని యాపరీక్షకు పోఁగూడదు. నాకప్పటికి

పదునెనిమిది సంవత్సరములు నిండలేదు. అప్పుడు నాకు నాజన్మసంవత్సర మేదో తెలియకపోయినను, నాజన్మపత్రమును నే నెన్నఁడును జూచియుండకపోయినను, నాకు పదునెనిమిదేండ్లు దాఁటలేదని మాత్రము నే నెఱుఁగనివాఁడను గాను. అయినను శీఘ్రముగాఁ బరీక్షా సిద్ధుఁడను గావలెనన్న బాల్యచాపల్యముచేత నేను పరీక్షకు పోవుట మానక నావయస్సు పందొమ్మిది సంవత్సరములని కాఁబోలును ప్రార్థనాపత్రమునందు వ్రాసి పంపితిని. ఇంగ్లీషువైద్యుఁడు సహితము నేను స్ఫోటకపడితి ననియు నావయస్సు పందొమ్మిది సంవత్సరము లనియు నిర్ణయపత్ర మిచ్చెనుగాని యంతమాత్రముచేత నేను దోషినిగాక పోను. ఆసంవత్సరమే నే నుభయభాషలలోను పరీక్షాసిద్ధుఁడనై, ఉత్తర సర్కారులలో కృతార్థులైనవారిలో రెండవవాఁడనై నిలిచితిని. ఇట్లు పరీక్షయందు చరితార్థత నొందుటగాని వైద్యపట్టము నందిన రాజకీయోద్యోగి పరీక్షించి పందొమ్మిది సంవత్సరములని నిర్ణయించుటగాని నన్ననృతదోషమునుండి రక్షింపనేరదు. ఆకాలమునందు బుద్ధిపూర్వకముగా నాడిన యసత్య మిదియొక్కటియేయని నానమ్మకము. ఈ యసత్య దోషమునకై నే నిటీవల పెక్కుతడవలు పశ్చాత్తాపపడితిని. ఇప్పటివలెఁ గాక కొన్ని విషయములలో నబద్ధమాడవచ్చుననియు, అనృతదురితము గాయత్రీమంత్రజపాదులవలనఁ బోవుననియు, బహువారపురాణపఠనదూషితమై యుండిన నాహృదయమున కప్పుడు సిద్ధాంతమై యుండెను. ఇట్టి దురాచరణములు పెద్దలవే యయినను పిన్నవారు వానిని ఆత్మానందవినాశకములైన మహావిషయములనువలెఁ బరిత్యజించి, యసత్యము నెప్పుడును జిహ్వాగ్రమునకు రానీయక, సత్యమునే ప్రాణాధికముగా గ్రహించి, సదా సత్యాదరముగలవారై మెలఁగవలయును. "నానృతాత్పాతకంపర" మని పెద్దలు ఘోషించియున్నారుగదా!

నాయందు మంచియభిప్రాయము గలవారు నాసహపాఠులైన విద్యార్థులు మాత్రమే కారు; ఉపాధ్యాయులకును నాయందట్టి సదభిప్రాయమే. ఉపాధ్యాయులలో గొందఱు నాయం దతిదయయు పక్షపాతమును గలవారై యుండిరి. మామండలపాఠశాలలోని యప్పటి తెలుఁగు పండితులైన పులిపాక గురుమూర్తిశాస్త్రిగారి రాంధ్రమునం దంతపాండిత్యము గలిగినవారుకారు. ఆయనకంటె నాకే తెలుఁగునం దెక్కువజ్ఞానము కలదని యప్పటిబాలుర యభిప్రాయము. ఆయాం ధ్రోపాధ్యాయుఁడు మా తరగతిలోని బాలురకు పాఠములు నాచేతనే చెప్పించి యెప్పుడును నన్నగ్రస్థానమునందుఁ గూర్చుండఁబెట్టెడి వాఁడు. ఎప్పుడేని బడికి పోక మానినప్పు డామఱునాఁడు నేనధమస్థాన మునందుఁ గూర్చుండవలసినవాఁడ నై నన్ను, ఏదోపరిశ్నవేసి యాయు పాధ్యాయుఁ డొక్కసారిగా నన్ను కడనుండి మొదటికిఁ బంపుచుండెడి వాఁడు; ఒకవేళ నడుమనుండిన బాలురలో నెవ్వఁడైన సరియైన యుత్తరము చెప్పినను వినిపించుకోక యతఁడట్లేచేసెడివాఁడు; అటు వంటిసమయములలో నేను లేచి యాబాలుఁడు సరియైన యుత్తరము చెప్పి యుండుటచే నాస్థానమున కతఁడే యర్హుఁడని చెప్పినను మా శాస్త్రిగారియొద్దఁ గార్యము లేకుండెను. మా పాఠశాలాపరిధానో పాధ్యాయులకును నా నడతను బట్టియు తెలివిని బట్టియు నాయం దపరిమితాదరము కలిగియుండెను. మాకుఁ గొంతకాలము వైయ్యూపురి మొదల్యారుగారు ప్రధానోపాధ్యాయులుగానుండిరి; ఆయ నకు గణితశాస్త్రపరిజ్ఞానము విశేషముగా నుండినను భాషాజ్ఞానము మాత్ర మల్పమై యుండెను; ఇంగ్లీషుపద్యకావ్యములయం దాయన కర్థముకాని భాగములకుఁ గొన్నిసమయములయందు నేను సరియైన యర్థము చేయుచుండఁ గలుగుట చూచి యింగ్లీషునందు నేను గట్టి వాఁడనని యాయన యెల్లరతోను జెప్పుచుండెడివాఁడు. ఆయన తరు

వాత మాకు శీరి చెంగల్వ కుప్పుస్వామిశాస్త్రిలవారు పరిధానోపాధ్యాయులుగా వచ్చిరి; వారి కింగ్లీషునందు మంచిపాండిత్య మున్నను గణితశాస్త్రపాండిత్య మల్పమైయుండెను; ఆయన చేయలేని లెక్కలను నేను జేయఁగలుగుచుండుట చూచి గణితశాస్త్రమునందు నేను గట్టివాఁడనని యాయన యెల్లరతోను జెప్పి నన్ను మెచ్చుకొనుచుండెడివారు. నిజముచేత నేను తెలుఁగునందుఁగాని యింగ్లీషునందుగాని లెక్కలయందుఁగాని భూగోళశాస్త్ర దేశచరితాదులయందుఁగాని దేనియందును న్యూనత లేనివాఁడనయి యుంటిని. దేశపటములను వ్రాయుటయందు తక్కినబాలురకంటె నా కెక్కువ నైపుణి కలిగియుండెను. నాకప్పుడు గ్రహణధారణశక్తులును బుద్ధిసూక్ష్మతయు నసాధారణములుగా నుండినను వానివలన ఫలములేకుండఁ జేయుటకై యలసభావమును నిరంతరకృషిరాహిత్యమునుగూడ ననాశ్రయించి పీడించుచుండెను. అప్పటి నాధారణాశక్తి కొక్కదృష్టాంతమును వినుఁడు. నేను రెండవతరగతిలోనో మూడవతరగతిలోనో చదువుకొనుచుండినకాలములో నాపెదతండ్రిగారును ములుకుట్ల గంగన్నగారును గలిసి మాయింట రాత్రులు పాఠ్యవాక (డిక్టేటు మునసబు) పరీక్షకుఁ జదువుకొనుచుండెడివారు. నేను పరుండెడు మంచము వారు చదువుకొనెడు స్థలమునకు సమీపమునసే వేయఁబడియుండెను. అందు చేత వారు చదివెడిది నేను పరుండి వినుచుండెడివాఁడను. వారు మఱునాఁడు చదువుట కారంభించినప్పుడు పుస్తకమును క్రిందఁబెట్టి ముందుగా గతదినము చదివినదాని చింతనము చేయుచుండెడివారు. అటుచేయునప్పుడు రాజశాసనప్రకరణభాగములలో నేదియైనను వారికి స్మరణకు రాకపోయెనేని నే నందుకొని మంచమునిమీఁదనుండి చెప్పుచుండెడివాఁడను. నా ధారణాశక్తికి వా రాశ్చర్యపడుచుండెడివారు. ఆసంవత్సరమునసే వారిరువురును తత్పరీక్షాసిద్ధులైరి. ఈపరీక్షలో

ధన్యతఁ బడసినతరువాత నాపెదతండ్రిగారికి ప్రొద్వీకాకసభలో ప్రధానవిలేఖికోద్యోగ మైనది. అందుచేత రాజమహేంద్రివరమును విడిచి కొంతకాల మాయన పెద్దాపురములోను, అమలాపురములోను, ఏలూరిలోను, ఉండుచు వచ్చిరి. ఆకాలమునందు నేనును నాతల్లియు వేసవికాలపు సెలవులలోను, శీతకాలపు శెలవులలోను బోయి వారి యొద్దనే యుండుచుండెడివారము. అప్పుడు నా పెదతల్లియు తల్లియు నొండొరులతో మాటాడుచు లోపల మనస్సర్థ యొకవేళ నడఁగి యున్నను పైకి మైత్రి కలిగియే యుండెడివారు. అందుచేత మే మవి భక్తకుటుంబమువలెనే యుండెడివారముగాని విభక్తకుటుంబమువలె నుండుచుండలేదు. నాలవతరగతిలోను సంవత్సరాంతపరీక్షలో నేనే మొదటివాఁడనై తిని. పరీక్షావర్గిశ్నముల కేర్పఱుపఁబడిన పరమసంఖ్య 480 లో నాకు వచ్చినసంఖ్య 420. అప్పటి పాఠశాలాపరీక్షకులైన బవర్సుదొరగారు నా తెలివి కద్భుతపడి నన్ను ప్రత్యేకముగా తమ గదిలోనికిఁ బిలిపించి చేరువను గూర్చుండఁబెట్టుకొని, ఆదరముతో నా వీపువిూఁద తట్టి, యిచ్చటఁ బ్రవేశపరీక్షం దేఱినతరువాత చెన్నపురికిఁ బోయి పట్టపరీక్షవఱకును తప్పక చదువవలసినదని హితబోధచేసిరి. పరీక్షయందు వరుసగా రెండునంవత్సరములు ప్రథముఁడుగాఁ దేఱిన వానికి పుస్తకబహుమాన మిచ్చుటయే కాక సంవత్సరకాలము జీతము లేకుండ చదువుకొన నిచ్చుచుండిరి. ఆసంవత్సర బహుమానసమయ మునందు నద్వ్యర్థనము నిమిత్తమయి యిచ్చిన పుస్తకములును పరీక్ష యం దగ్రపదమును బడసినందున కిచ్చిన పుస్తకములును గలిపి నేను మోయలేనన్ని యాయెను. ప్రవేశపరీక్షతరగతిలోఁ జదువునప్పుడు నేను పాఠశాలలో జీత మియ్యవలసినపని లేకపోయెను.

1867 వ సంవత్సరమునందు నే నయిదవతరగతిలో ననఁగా ప్రవేశపరీక్షతరగతియందు చదువుచుండినను నాకా సంవత్సరము

చదువు సాగనేలేదు. మాపెదతండ్రిగారు రోగపడి యేలూరునుండి యౌషధసేవనిమిత్తమయి రాజమహేంద్రివరమునకు వచ్చి కొన్ని మాసములు వ్యాధిబాధితులయియుండి లోకాంతరగతు లయిరి. ఆయన రోగపీడితులయి యున్న కాలములోమందులకొఱకునువె ద్యులకొఱకును తిరుగుచుండుటచేతను, ఆయనవ్యాధివలన నాకుఁ గలిగిన మనోవ్యాధి చేతను, నేను పాఠశాలకు సరిగా పోవుచుంటయు పాఠములు చదువుటయు తటస్థింపలేదు. నాపిత్రవ్య మరణానంతరమున పాఠశాలను విడిచి పనిలోఁ బ్రవేశింపుమని మాబంధువు లనేకులు నన్ను ప్రేరేపించిరి; వారావిధముగా నాతల్లితోఁజెప్పి యామెచేతను నాకుఁ జెప్పించిరి. నాకు చదువు మానుటయం దెంతమాత్రము నిష్టము లేక పోయినను నాతల్లియొక్కయు బంధువులయొక్కయు ప్రేరణమువలన నావూనికను విడిచి పనిలోఁ బ్రవేశించుట కొడఁబడి నాకు బహుమాన మిచ్చి నాయం దాదరము చూపుచుండిన మండలన్యాయాధిపతి యగు మారీసుదొరగారిని పనినిమిత్తమయి పోయి చూచితిని. నేను సామాన్య పరీక్షయందుఁ దేటియున్నవాఁడ నగుటచేత రాజకీయోద్యోగమునకు యోగ్యుఁడ నయియే యుంటిని. ఆకాలమునం దాపరీక్షయందుఁ గృతార్థు లయినవారు దొరకుటయు దుర్లభముగానే యుండెను. మారీసుదొరగారు నాకు బహుమాన మిచ్చినప్పటినుండియు నప్పుడప్పుడు పోయి యాయనను జూచుచుండెడివాఁడను. ఆయనయు నా విద్యాక్షేమములనుగూర్చి యడిగి నన్నాదరించుచుండెడివాఁడు. మా పెదతండ్రిగారు లోకాంతరగతులయిన తరువాత నేను బోయి దర్శనము చేసినప్పుడు దొరగారు రాయనమృతికి విచారించి మంచిమాటలతో ననూన్నఱడించి, ఆయేర్పాటులో కడపటిదానిని నాకిచ్చెదనని వాగ్దానము చేసిరి. అప్పుడు మండలన్యాయసభలో సిరస్తాదారుగా నుండిన నెప్పల్లె లక్ష్మీనారాయణప్పగారు మాశాఖవాఁడును మాకుటుంబము

నకువరమాప్తుఁడునునయియుండెను. ఆయనయాపనితప్పకనాకేయిప్పిం చెదనని చెప్పెను. ఇట్లుండఁగా రెండుమూడు దినములకాపని పరీక్షా సిద్ధుఁడు కాని మఱియొకని కియ్యఁబడినట్టు నాకుఁ దెలిసినది. ఇది యెట్లయ్యెనా యని విచారింపఁగా సిరస్తాదారుగారు నూఱు రూపాయలు పారితోషికముగా స్వీకరించి యాపని యాతనికి వేయించినట్టు తెలియవచ్చినది. రూపాయలగాలి సోఁకినప్పుడు వానిముందర బంధు త్వమును మిత్రత్వమును సమస్తమును తృణకణములవలె నెగిరిపో వలసినవే గదా! నేను మకలఁ బోయి దొరగారిని జూచినప్పుడు నీకింత చిన్నతనములోఁ బని యేల యనియు, చదివి గొప్పపరీక్ష లిచ్చిన తరువాతఁ దామే గొప్పపని నిచ్చెద మనియు, చెప్పి నన్నుఁ బంపి వేసిరి. ఆపనియే నా కప్పుడయియుండినయెడల నెలకు పదిరూపాయల చొప్పున సద్యఃఫలము లభించియుండును. ఆపని నాకుఁ గాకుండుట యీశ్వరుఁడు నామంచికొఱకే చేసెననవచ్చును. ఆపనిలోనే యుండుట తటస్థించెనేని, శ్లేష్మములోఁబడిన యీఁగవలె రేయింబగళ్లు బండ పనిలో మునిఁగి కొట్టుకొనుచు నిరంతర శరీరక్లేశపీడితుఁడనై పరోపకార చింత లేక నే నెట్టిదురవస్థలో నుండియుందునో! ఈశ్వరు డీలోకములో సర్వమును మనమేలుకొఱకే చేయును. అట్లాశాభంగము గలుగుట కలుక పొడమినవాఁడనయి, ముందెప్పుడును న్యాయసభలో లేఖకో ద్యోగమునందుఁ బ్రవేశింపకుండునట్లు శపథముచేసికొని, మరలఁ బాఠ శాలకుఁ బోవ నారంభించితిని. ఇది యిట్లుండఁగా నడుమ మఱియొక విచిత్రకథ సంభవించి నావిద్యకు వేఱువిఘ్నము నాపాదించెను. అప్పు డున్న ప్రధానోపాధ్యాయుఁడైన వైయాపురి మొదల్యారిగా రింగ్లీషు భాషయందు విశేషసాహిత్యము లేనివారగుటచేత, పరీక్షకు నిర్ణీత మైన యింగ్లీషుపద్యకావ్యమును చక్కఁగా బోధించుటకు సమర్థులు గాక యుండిరి. అట్టియసమర్థుఁడాయున్నతపదమునం దుండుట

క్రమముకాదని నాకు తోఁచెను. ఎక్కడ నేయక్రిమము కనఁబడి నను నాది సహించి యూరకుండెడి స్వభావము కాదు; ఆయక్రమమునకుఁ బ్రతికియను జూచువఱకును నామనస్సున కూఱట కలుగదు. అందుచేత విద్యార్థులలాభము నిమిత్త మాయన నక్కడ నుండి పంపివేసి సమర్థుఁడైన మఱియొకరిని నాయనస్థానమునకు రప్పించుట కర్తవ్యమని నాకు నిశ్చితాభిప్రాయము కలిగినది. నాసహపాఠులైన యితరబాలురతో నాలోచింపఁగా వారును నాయభిప్రాయముతో నేకీభవించిరి. నాకొక యభిప్రాయము పుట్టుటకును దానిని నెఱవేర్ప బూనుటకును నడుమతడవు విశేషముగా నుండదు. అందుచేత తోడనే విద్యా విచారణాధికారి గారికిఁ బంపు నిమిత్త మింగ్లీషున నొక సంఘ విజ్ఞాపనము వ్రాసి దానిపైని మాతరగతిలోనివారిచేత వ్రాళ్ళుచేయించి; తక్కిన తరగతిలోని బాలురచేత వ్రాళ్లుచేయించుటకై నాబాల్య సఖుఁడును మాకింది తరగతిలో చదువుకొనుచున్న వాఁడును హిమవత్పర్వతముమీఁది తపశ్చరణఘునకై వెడలిన మువ్వూరిలో నొకఁడునైన కనపర్తి లక్ష్మయ్యగారిచేతికిచ్చి యొక భానువారమునాఁడా విజ్ఞాపనపత్రమును బంపితిని. ఈలోపల నేలాగు ననో యీ విజ్ఞాపనపత్రవార్త మాప్రధానోపాధ్యాయునికిఁ దెలిసి, ఏదో మిషచేత దానిని తెచ్చి తనకిమ్మని మాతరగతిలోనే చదువుకొనుచుండిన మొంగ్రేటి రామచంద్రుఁడను నాతనిని బ్రతిమాలి యొడఁబఱిచెను. అతఁడు తానందు వ్రాలుచేసి తెచ్చునట్లు నటించి, నామిత్రుని చేతిలోనుండి విజ్ఞాపనపత్రమును గైకొని తనయింటిలోనికిఁ దీసికొనిపోయి, దొడ్డిదారిని తిన్నఁగా నడిచి దానిని మాప్రధానోపాధ్యాయునకిచ్చెను. ఇట్లు మోసపోయి నామిత్రుఁడు దీనవదనముతో మాయింటికివచ్చి జరిగిన కథను నాకు దెలిపెను. నే నంతటితో నిరుత్సాహుఁడనుగాక నామిత్రుని నేమియు ననక, నాయొద్దనున్న మాతృకను

జూచి మటియొక పత్రిని వ్రాసి సంతకములు చేయించి పంపవచ్చునని చెప్పి యాతని నింటికిఁ బంపివేసితిని. ఆ మఱునాఁడు యథా ప్రకారముగా పాఠశాలకుఁ బోయినప్పుడు మా ప్రధానోపాధ్యాయుఁడు చేత బెత్తము పట్టుకొని నాల్గవ తరగతిలోనికిఁ బోయి నామిత్రుని గొడ్డును బాఁదినట్లు బాఁదెను. అది చూచినప్పుడునామనస్సునకు సహించరాని నిర్వేదము కలిగెను. నా కెంతబాధ కలిగినను నే నోర్చుకొనియుండఁ గలుగుదునుగాని యితరులకు నిష్కారణముగా బాధ కలిగినప్పుడు సహించియుండఁజాలను. అందులోను నానిమిత్త మొరులకు బాధకలిగినప్పుడు నామనస్సెట్లు పరితపించునో వివరించుటకు భాష చాలదు. స్వవిషయమున నేనెట్లు బాధ కోర్చుకొనఁగలుగుదునో తెలుపుటకై నాచిన్ననాఁడు నడచిన యొకసంగతి నిచట సంక్షేపముగాఁ జెప్పెదను.

పది పండ్రెండేండ్లప్రాయమునం దొకప్రాతఃకాలమున మాదొడ్డిలోని పాదున చిక్కుడుకాయలు కనఁబడఁగా వానిని గోయఁ జూచితినిగాని కిందినుండి నాకవి యందలేదు. కాఁబట్టి నేను కాయలకయి పందిరిగుంజపయి కెక్కితిని. ప్రాఁతదగుటచేత నడిమికి విఱిగిపోయి యాగుంజ నేలవ్రాలఁగా దానితో పయినుండి నేనును నేలఁ గూలితిని. అప్పుడా గుంజయొక్క విఱిగినవాఁడియయినభాగము నా యఱకాలిలోగుచ్చుకొని లోఁతుగాదిగి కాలినుండి నెత్తురుప్రవాహము కట్ట నారంభించినది. నేను వెంటనే లేచి కూరుచుండి యేడువక యెవ్వరిని బిలువక ధైర్యమవలంబించి నాపై బట్టతీసి గట్టిగా కాలికి చుట్టఁ బెట్టి, మెల్లగా మామేడమీఁదికిఁబోయితలుపులోపల వేసికొని కట్టువిప్పి, గాయములో విఱిగియున్న కట్టుముక్కలను దీసివేసి, మరల కట్టుకట్టుకొని తలుపుతీసి యొక గదిలో మూలఁ బరుంటిని. నేను వేళకు భోజనమునకు రాకపోవుటచేత మావాండ్రు నన్ను వెదకి యొక్కడను

గానక కడపట మేడమీదికివచ్చి నేను కట్టు విప్పినచోటను కాఱి యున్న రక్తమునుజూచి భయపడి, నన్ను పిలిచియు బదులుగానక నేనున్న గదిలోనికి వచ్చి యొకమూల నొదిగిపరుండియున్న నన్నుఁ జూచి, కారణమును దెలిసి చికిత్సచేయించిరి. అప్పటి గాయపుమచ్చ యిప్పటికిని నా యెడమపాదమున నంగుళము వెడల్పునఁ గనఁబడు చున్నది.

ప్రధానోపాధ్యాయుఁ డట్లు నామిత్రుని గొట్టినప్పుడు దీనికిఁ బ్రతివిధాన మేమిచేయవలెనా యని యాలోచించుచు నేను పరధ్యా నముతో నుండఁగా అతఁడు మాతరగతిలోనికి వచ్చి కోప మాపుకొన లేక నన్ను "బుద్ధిహీనుఁడా" యని తిట్టెను. ఆమాట యనఁగానే చివాలున లేచి నేను తరగతినివిడిచి యావలికిఁబోయితిని. నావెంబడినే నాతరగతిలోని బాలురందఱును తమ స్థలమును విడిచి వెలుపలికివచ్చి నాతోఁ గలిసి యిండ్లకుఁబోయిరి. ఆ ప్రధానోపాధ్యాయుఁ డాదినము వఱకును నన్నెప్పుడును చిన్నమెత్తుమాట యనక యెంతో గౌరవ ముతోఁ జూచుచుండెడివాఁడు. తెలివిగలవాఁడనని మాత్రమేకాక శాంతచిత్తుఁడ ననియు వినయపరుడ ననియు సాధువర్తనుఁడ ననియుఁ గూడ నాయం దాయనకు విశేషప్రేమము. ఆసంఘవిజ్ఞాపనములో నావారిలు మొట్టమొదటఁ జూచువఱకును తన ప్రియశిష్యుఁడనైన నే నింతపని చేయుదునని యాతఁడు స్వప్నావస్థయందును దలఁచియుండ లేదు. నేను సాధారణముగా శాంతస్వభావము గలవాఁడనే యయినను, న్యాయవిషయమున నాగ్రహకారణము కలిగినప్పుడు నాయుద్రేకము నకును పట్టుదలకును పరిమితియుండదు. అప్పుడు నేను గురువనియు బంధువనియు స్నేహితుఁడనియు బలయుతుఁడనియుఁ జూడక ప్రాప్తమైన కార్యమునందు దీక్షవహించి కడవఱకును పనిచేయుదును. సంత కము లయిన విజ్ఞాపనపత్రిము పోవుట, మిత్రునకు దండనము కలు

గుట, నాకు నాతరగతిలోని వారి ముందఱ నవమానము కలుగుట మొదలైన విఘ్నము లనేకములు పరిధమపరియత్నములలోనే కలిగినను నేను లేశమాత్రమును జంకక, ఆపరిధానోపాధ్యాయుని నక్కడనుండి పంపివేయువఱకును నిశ్శంకముగా పనిచేయవలయు నని నిశ్చయించుకొంటిని. నామాటలను వినునపుడు నాసహా పాఠులకును సఖులకును గూడ వీరావేశము కలుగుచుండును. ఈ విషయమున మాపాఠశాలలోని సహాయోపాధ్యాయులు కూడఁ గొందఱు మమ్మ ప్రోత్సాహపఱిచిరి. మేము కట్టుకట్టి మఱునాటి నుండి పాఠశాలకుఁబోవ మానితిని. మఱునటినాఁడు ప్రధానోపాధ్యా యుఁడు పాఠశాలకుఁ బోవునప్పటికి వట్టిబల్లలేకాని పిల్లలు లేకుండిరి. అతఁ డది చూచి లోపలభయపడినను పయికి లేనిగాంభీర్యము వూని వెంటనే పాఠశాలకు రానివారి పేరులు తీసివేసెదననియు, రెండు దినములలోపల రానివారి నందఱిని కొట్టెదననియు, మొదట బెద రించి చూచెను; తరువాత మంచిమాటలాడుచు తోడనే వచ్చినవారిని తుమించి బహుమానము లిచ్చెదనని వర్తమానము పంపెను; అటు పిమ్మట బొలురను వేఁడుకొనియు వారిని మందలించి పంపుఁడని సంర క్షకులకు ప్రాసియు మరల బొలురను పాఠశాలకు రప్పించుటకయి బహుప్రయత్నములు చేసెను. ఎంత చేసినను చేసినప్రయత్నము లన్నియు భగ్నములయి భస్మములోని యాహుతు లయ్యెను. అంతట నతఁడు విఫలమనోరథుఁడయి తొందరపడి చేసినపనికి సావకాశముగా పరితాపపడుచుండెను. మేము మఱునాఁడే సంఘవిజ్ఞాపనపత్రములను మరల సిద్ధముచేసి వానిమీఁద ప్రధానోపాధ్యాయునకును సంరక్షకు లకును భయపడి కొందఱు ప్రాళ్ళు చేయకపోయినను, అధికసంఖ్యాకుల చేత ప్రాళ్ళు చేయించి యొకప్రతిని విద్యావిచారణకర్తకు చెన్నపురి కిని, ఇంకొకప్రతిని పాఠశాలాపరీక్షకునకు విశాఖపట్టణమునకును, ఒక

పితిమి. అంతేకాక యాదినమునసే విద్యావిచారణకర్తయగు కర్నల్ మడ్డానల్డుదొరగారికిని, పాఠశాలాపరీక్షకులగు గ్రిగ్గుదొరగారికిని, తంత్రీ వార్తలనుగూడఁ బంపితిమి. వెంటనే రాజమహేంద్రవరమునకుఁ బోయి విచారణచేయవలసినదని విద్యావిచారణకర్తగారు పాఠశాలా పరీక్షకునకు వ్రాసి, మావిజ్ఞాపనపత్రిమును వారికిఁ బంపిరి. గ్రిగ్గుదొర గారు కొన్నిదినములలో రాజమహేంద్రవరమునకు వచ్చి మమ్మందఱిని పిలిపించి విచారణ చేసి, వైయాపురి మొదల్యారి గారిని వేఱొకచోటికిఁ బంపివేయవలసినదని పయికి వ్రాసిరి. అందుచేత విద్యావిచారణాధికారిగారు వైయాపురి మొదల్యారిగారిని నరసాపురమునకుఁ బంపి, అక్కడనుండి చెంగల్వ కుప్పుస్వామి శాస్త్రులవారిని రాజమహేంద్రివర మండల పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిఁగాఁ బంపిరి. అటుతరువాత మే మందఱమును మరల పాఠశాలకుఁ బోయి చేరితిమి. మొదటి విజ్ఞాపనపత్రిము నెత్తుకొని పోయి ప్రధానోపాధ్యాయున కిచ్చిన విద్యార్థి యితర విద్యార్థులఱాటికి తాళలేక రాజమహేంద్రివరములో నుండి చదువుట యసాధ్యమయినందున మాపాఠశాలను విడిచి విశాఖ పట్టణమునకుఁ బోయి యచ్చటి ప్రభుత్వమువారి బోధనాభ్యసన పాఠశాలలోఁ జేరెను.

1868 వ సంవత్సరములో నేను మరలఁ బాఠశాలలోఁ జేరిననున్, నాకాసంవత్సరమునను చదువు జరగలేదు. మా పెత్తండ్రిగారి మరణానంతరమున చరమోపమైన సొత్తంతయు పట్టుకొని యాయనభార్య తన పుట్టినింటికిఁ బోయెను. అప్పు డామెకు సంతానము లేదు. మరణకాలమునకు మాపెదతండ్రిగారికి ఋణము లేమియు లేకపోవుటయే కాక కొంత రొక్కముకూడ నుండెను. మాపెదతండ్రిగారి వంతునకు వచ్చినగృహభాగము మిక్కిలి విశాలమయి పట్టణమధ్యమునం దుండెను. అందుచేత దాని నెట్లయిన నపహరింపవలెనని ప్రముఖులనేకులు

దానిమీఁద కన్ను వేసియుండిరి. ఆయిల్లు మాపెత్తల్లియనంతరమున నాకు రావలసినదిగా నుండెను. ఆయింటి నపహరింపవలెనని కన్ను వేసియున్న వారిలో నొక రిద్ద ఱది విక్రయింపుమని నాపెదతల్లిని ప్రోత్సాహపఱిచిరి. ఆమె దానిని విక్రయించి చేరిన రొక్కమును దీసికొనిపోవలెనని ప్రయత్నించెను గాని బితంతువిక్రయమగుటచేతను, దాని కనంతరకర్తనైన నేను జీవించియుంటచేతను, క్రయము చెల్ల నేరదని శంకించి యెవ్వరును తగినవెల యిచ్చి కొనసాహసింపకుండిరి. అందుచేత నామె యెంతతక్కువ మొత్తమునకైనను విక్రయించి రొక్కము చేసికోవలెనని చూచుచుండఁగా, పాపభీతిలేని యొక గొప్ప గృహస్థుఁడా యిల్లామెవద్ద నతిహీనక్రియమునను వ్రాయించుకొని, ఆయల్పధనమునైన నప్పుడామె కియ్యక భర్తయొక్క యుత్తర క్రియలనిమిత్తము ఋణములు చేసినట్లుగా నెవ్వరికిని దెలియకుండ నిష్టులైనవారిపేర దొంగపత్రములు వ్రాయించి, వారిచేత నామె పుట్టినింటివారి గ్రామమునకు చేరువనుండిన న్యాయస్థానములో వ్యాజ్యములు వేయించి తీర్పులను బడసెను. ఈసంగతి నాతల్లికిఁ దెలిసి ననున్నుఁదీసికొని వృద్ధుఁడును బంధుఁడునైన యొకన్యాయవాదికడకుఁ బోయి, తదనంతరస్వామ్యమునిమిత్తము వ్యాజ్యము తెచ్చి గృహ విక్రయము నాపింపవలసినదని యాయనను వేఁడెను. మాగృహారహా స్యములను బూర్ణముగాఁ దెలిసినవాఁడైన యాన్యాయవాది కొంచెము సేపాలోచించి, యీవఱకు జరిగినవిభాగము క్రమమయినది కాదనియు, విభాగపత్రము పుట్టకపోవుటచేత నది చెల్లఁదగినదిగాక ధర్మశాస్త్ర ప్రకారము జరగనట్లే భావింపఁబడవలసినదనియు, ఏమేమో హేతు వులు చెప్పి యభియోగపత్రమును వ్రాసి దానిపైని నాచేత వ్రాలు చేయించి, అనుగతన్యాయసభలో వ్యాజ్యము వేసెను. అప్పుడు నాకు వ్యవహారమేమో ధర్మశాస్త్రమేమో తెలియనే తెలియదు. మ

యింటితీర్పంతయు నా తల్లియే చక్కఁబెట్టుచుండెను. న్యాయాధిపతి విచారణచేసి యావఱకు జరిగినది క్రమమయిన విభాగమే యనియు, అభియోగము తేవలసినక్రమమది కాదనియు, ప్రతివాది యనంతరమున గృహస్వామ్యమునిమిత్తము వ్యాజ్యము తెచ్చుకోవలసినదనియు, అక్రమముగా నామె తనపైని చేయించుకొన్న తీర్పులను రద్దు పఱుచుటకయి వేఱుగ వ్యాజ్యములు తెచ్చుకోవలసినదనియు, వాసి మూ వ్యాజ్యమును కొట్టివేసెను. అంతటితోనైన నూరకుండక యూన్యాయవాదియే మండలన్యాయసభలో దానిపై నుపర్యభియోగము చేయించెను. మండలన్యాయాధిపతి దానిని సహితము కొట్టివేసి రెండు న్యాయసభలలోను ప్రతివాదికైన కర్చు లిచ్చుకోవలసినదని తీర్పు చెప్పెను. ప్రతివాది కిచ్చుకోవలసిన కర్చులకిందను న్యాయవాది కిచ్చినవియు ముద్రికాగితముల కైనవియు నైన వ్యయములకిందను నాభార్యకుండిన నాలుగైదువందల రూపాయల నగలను వికియించ వలసి వచ్చినది. తదనంతరకర్తృత్వము నిమిత్తమును, అన్యాయముగా పొందిన తీర్పులను రద్దుపఱుచుకొను నిమిత్తమును, వ్యాజ్యములు తెమ్మని న్యాయవాదులుమాత్రమే కాక యితరులును నన్ను ప్రేరణ చేసిరి. అప్పటికి నేను స్వతంత్రుఁడనయి సంపాదింప నారంభించి యుండుటచేతను, వ్యవహారములకెక్కి వ్యర్థముగా ధనవ్యయము చేయుట నా కిష్టము లేకపోవుటచేతను, నాపక్షమే తీర్పువుట్టినను నా నాజీవితకాలములో నాకాసొత్తు వచ్చుట సందేహమగుటచేతను, నేను మరల వ్యాజ్యములలో దిగలేదు. స్థిరద్రవ్యము విషయమయి యక్రమముగా పొందిన తీర్పులను రద్దుచేసికొనుట కప్పటి న్యాయ శాసనమునుబట్టి పండ్రెండేండ్లు గడువుండినందున, ఈలోపల నే నెప్పుడు వ్యాజ్యము తెత్తునోయను భీతిచేత నిల్లు తనపేర వ్రాయించుకొన్నతడు పూనితోఁ జేరినస్థలములో నిండ్లు కట్టింపకయే మృతుఁడయ్యెను.

పండ్రెండేండ్లు గడచినతరువాత నాతనిభార్య యందులో గృహములు కట్టించి యిప్పు డద్దెల కిచ్చినది. నాపెదతండ్రిగారిభార్య యిప్పటికిని సజీవురాలయి నాకంటె నెక్కువదార్ఢ్యము కలదయి యున్నది.

ఈకాలమునకే నేను తెలుఁగున కవిత్వము చెప్పుట కారంభించితిని. మతమునకు నీతిప్రధానమనియు, నీతిమాలినవాఁడు నిజమైన భగవద్భక్తుఁడు కాఁజాలఁడనియు, చిత్తశుద్ధిగలిగి యీశ్వరానుగ్రహమును బడయుటకు నీతిపరుఁడై యుండుట యావశ్యకమనియు, నేను మొదటినుండియు నమ్మినవాఁడనైనను, నే నేకేశ్వరోపాసకుఁడను గాక యప్పటివఱకు విగ్రహారాధకుఁడనై యే యుంటిని. అప్పుడు నాకుపవాసములును వ్రతములును భగవత్ప్రీతికరములనియే నమ్మకముండెను. ప్రత్యేకాదశినాఁడును గోపాలస్వామి యాలయములోని భజనకుఁ బోయి రాత్రులు ప్రొద్దు పోయినదాఁక మేలుకొనియుండి యింటికి వచ్చుచుండెడివాఁడను; శివరాత్రినాఁడు ప్రాతఃకాలమున కోటిలింగక్షేత్రమునకుఁ బోయి స్నానముచేసివచ్చి నిరాహారుఁడనై ప్రదోషసమయము మొదలుకొని రాత్రి యెంతో ప్రొద్దుపోయిన దాఁక మార్కండేయస్వామి యాలయములో కాలక్షేపముచేసి వచ్చెడి వాఁడను; ఒక శివరాత్రినాఁడు జాగారము సహితము చేసితిని. కవిత్వము చెప్పుట కారంభింపఁగానే మొట్టమొదట గోపాలస్వామిమీఁద నొకటియు, మార్కండేయస్వామిమీఁద నొకటియు, రెండు కంద పద్యశతకములను జెప్పితిని. ఆ రెండుశతకములును చిరకాలము క్రిందటనే యెట్లో నశించినవి. అవి యిప్పుడున్నను పరిశ్రమముగా నుండి యుండవు గాని చిన్నప్పటికవిత్వ మెట్లుండెనో తెలిసికొనుటకుమాత్ర మాధారములై యుండును. వీనిలో మొదటిది మార్కండేయశతకము; దానిలోఁ బ్రతిపద్యాంతమునందును "మార్కండేయా" యని యుండును. రెండవది గోపాలశతకము; దానిలోఁ బ్రతిపద్యాంతపాదమును

"శ్రీరాజమహేంద్రివరపురీ గోపాల" యని యుండును. ఈకడపటిశత కములోని యీకింది పద్య మొకటిమాత్ర మభాగ్యోపాఖ్యానములో మొదట వేయుటచేత నిప్పటికి నిలిచియున్నది.—

క. శ్రీరమణీహృల్లోలా, కారుణ్యలతాలవాల కాంచనచేలా
ఘోరాహవజయశీలా, శ్రీరాజమహేంద్రివరపురీ గోపాలా.

ఈశతకములు బాగుగలేవనియు, ఛందోవ్యాకరణదోష భూయిష్ఠము లనియు, నే నుపేక్షించి యొకమూలఁ బాఱవేయుటచేతనే నశించిపో యినవి. నే నప్పుడు శైవ వైష్ణవ మతములలో దేనియందును విశేష పక్షపాతము లేనివాఁడనై, శివకేశవులు సమానులన్న విశ్వాసముతో నుభయుల నారాధించుచు, వేదాంతమునం దెక్కువ యభిరుచిగల వాఁడనై యుండెడివాఁడను. మంత్రిప్రభావమునందును బరమవిశ్వా సముగలవాఁడనై వేలకొలఁది గాయత్రీజపము చేయుచు నుండుటయే కాక యాంజనేయమంత్రిమును రామమంత్రిమును ఉపదేశమునొంది బహువారములు పునశ్చరణముచేసితిని. మంత్రిమహిమవలన దయ్యా ములు వదలిపోవునని నమ్మి వానిని బ్రత్యక్షముగాఁ జూడవలెనన్న యభిలాషముతో దయ్యములు పట్టినవన్న వారియిండ్లకెల్లను బోవుచు భూతవైద్యులు చేయు మంత్రతంత్రములనెల్లఁ జూచుచు మంత్రి వేత్తల నాశ్రయించుచుండెడివాఁడను. భూతవైద్యుల నెందఱినో యను సరించి యొక్కభూతమునై నను జూపువాఁడని యెన్నివిధముల వేఁడినను నా కొక్కరును జూపినవారుకారు. ఒక భూతవైద్యుఁడు మాత్రిము నాకు దయ్యమును జూపెదనని చెప్పి, ఒకనాటిరాత్రి నన్ను దూర ముగా నూరివెలుపలి కొకమట్టిచెట్టువద్దకుఁ గొనిపోయి, చూపక "చూపినచో నీవు జడిసికొందువు" అని చెప్పి తప్పించుకొనఁజూచెను. నేనెంతమాత్రిము జంకక "నేను జడిసికోను. నాయం దనుగ్రహించి

తప్పక చూపుము" అని వేఁడి ధైర్యముతో నిలువఁబడితిని. అంతట నతఁడు " నీవు భయపడకపోయినను ప్రభుత్వమువారివలన నాకు చిక్కు వచ్చును. నేను చూపను" అని చెప్పి నాకాశాభంగము కలిగించి వెడలిపోయెను. దయ్యములు స్మశానవాటికలయం దర్ధరాత్రిసమయ మున సంచారము చేయుచుండునని యెల్లవారును జెప్పుచుండుటచేత వానిని జూడవలెనన్న యుత్కంఠతో ననేకపర్యాయములు నిశా సమయమున పడకనుండిలేచి యెవ్వరితోను జెప్పక మాపట్టణములో 'నెట్టిరాళ్ళ' సమీపముననున్న స్మశానభూమి కొంటిగాఁ బోయితిని. పాముకఱుచునో, తేలుకుట్టునో, దొంగలు కొట్టుదురో, అను భయము తక్కు పిశాచభయ మెంతమాత్రమును లేక విపులమనోరథుఁడనై తిరిగి వచ్చుచుండెడివాఁడను. ఈ సంగతి యితరులతోఁ జెప్పఁగా వారు పిశాచగణములలోఁ బుట్టినవాఁకిఁగాని దయ్యములు కనఁబడవని నాకు సమాధానము చెప్పెడివారు. ఇప్పటివలెఁ గాక నాచిన్నతనము నందు దయ్యములయందలి విశ్వాస మెల్లవారికి నత్యధికముగా నుండెను. అప్పుడు దయ్యములేనియిల్లు లేనేలేదని చెప్పవచ్చును. ఎవ్వరు కొత్తగాచచ్చినను వారు దయ్యములయి తిరుగుచుండిరని యెల్లవారును జెప్పుకొనుచుండిరి. దయ్యములను పాఱద్రోలు మంత్రిగాండ్ర సంఖ్య యు నిప్పటికంటె నప్పుడు శతగుణాధికముగా నుండెను. ఏదియైన వింతసంగతిని విన్నచో శోధించి దానినిజమును గనుఁగొనవలెననియు, విన్నదాని నెల్ల విశ్వసింపఁగూడదనియు, విశ్వసించినదాని ననుసరించి ప్రవర్తింపవలెననియు, నాకు మొదటినుండియు నైసర్గికాభిరతియై యుండెనుగాని యాలోచన లేక యెవరులు చెప్పినట్లెల్లను నడుచు స్వభావ మెప్పుడును లేదు. అందుచేత నేను గొన్నిసమయములయం దహంభావమును స్వచ్ఛందచారిత్వమును గలవాఁడనయి యితరులయభి ప్రాయములయందు గౌరవముంచకుండెడివాఁడను. నాకా కాలము

నందు విద్యార్థులుమాత్రమేకాక కొందఉపాధ్యాయులును మిత్రులుగా నుండిరి. ఒకనాడు సాయంకాలము నేనును నామిత్రులగు కొంద ఉపాధ్యాయులును, విద్యార్థులును గలిసి యూరిబైటికి సంచారార్థము పోయితిమి. అట్లు క్రోశదూరము పోయి సూర్యాస్తమయసమయమున వెనుక మరలి మేము నడచెడుమార్గ్య రెండు శాఖ లయినచోటికి వచ్చి నిలిచితిమి. అందొకదారి యంగళ్ళవాడ నుండి పట్టణమునకుఁ బోవును; ఇంకొకదారి గోదావరియొడ్డునుండి పట్టణమునకుఁ బోవును. ఇందేదారిని బోవుదమని మాలోమాకు ప్రశ్న వచ్చినది. నే నొక్కఁడను నదీతీరవీధినుండి పోవుదమంటిని; తక్కిన వారందఱును విపణివీధినుండి పోవుదమనిరి. అప్పుడు నాతోడివారు విపణిమార్గమునుబట్టి, నేను వెంటవత్తునేమోయని తిరిగితిరిగి చూచుచు మెల్లఁగా నడవసాగిరి; నేను వారిమార్గము ననుసరింపక తిన్నఁగా గోదావరియొడ్డునుండి పోయి యిల్లుచేరితిని. వాడుకప్రకారము మఱు నాఁడును మే మావైపునకే సంచారార్థము పోయి మరలివచ్చునప్పు డేశాఖామార్గమున పట్టణమునకుఁ బోవలెనని మే మాస్థలమునఁనే మగుడ శంకించుకొంటిమి. గతదినమునందువలెనే నాఁడును మా కభి ప్రాయభేదము కలుగఁగా నేనొక్కఁడను గోదావరి దారిని నడవఁ దొడఁగితిని. నామిత్రు లంతట తమపట్టు విడిచి నాకు లోఁబడినవారయ్యు, నే నితరులు చెప్పినట్టు విననివాఁడనని పలుకుచు నామార్గము ననుస రించిరి. ఇట్టి పట్టుదలను ధర్మాచరణముతో సంబంధించిన ముఖ్యాంశ ములలోఁ జూపుట యావశ్యకమును కర్తవ్యమునే యైనను, ధర్మభం గము లేని యిటువంటి యల్పాంశములలోఁ జూపుట యనాదరణీయ మును మూర్ఖత్వమును నగును. నీతికిని సత్యమునకును ధర్మమునకును భంగము కలుగని విషయములలో నెల్లను బహుజనవాక్యమును మాననీయముగా భావించి తదనుసారముగా పెద్దలకు లోఁబడి

నడచుట కర్తవ్యమని తెలుపుటకే దీని నిందుఁ జెప్పితిని గాని నేను జేసినపని మంచిదని చెప్పుటకయికాదు. దీనివలన సాధారణముగా బాల్యమునుండియు నాది పట్టినపట్టు విడుచు స్వభావము కాదని తేటపడును. ఈకాలమునందే నాకు నాపూర్వవిశ్వాసములు కొన్ని మాఱుట కారంభించుటయు సంభవించెను. నామిత్రులగు చల్లపల్లి రంగయ్య పంతుల వారియొద్దనుండియో మరి యెవ్వరియొద్ద నుండియో కేశవచంద్రసేనులనారి యుపన్యాసములు కొన్ని పుచ్చు కొని చదివితిని. ఆయుపన్యాసములు చదువుటవలన నేనావఱకు సత్యములని నమ్మిచుండిన కొన్నివిషయములను గూర్చి సందేహము కలిగెను. ఆసమయమునం దాత్మారి లక్ష్మీనరసింహముగారు బందరు నుండి మామండల పాఠశాలకు ద్వితీయోపాధ్యాయులుగా వచ్చిరి. వారు బ్రహ్మసమాజమతమునం దప్పుడభినివేశము గలవారు. అందు చేత వారామతసిద్ధాంతములను విద్యార్థుల కప్పుడప్పుడు బోధించుచుండెడివారు. ఆయన ప్రోత్సాహమువలన మాలో మేముపయుక్తములయిన విషయములనుగూర్చి వారమునకొకసారి కూడి చర్చించుటకయి విద్యార్థులలో నొక సమాజము నేర్పరచుకొంటిమి. నేనుగాక నామిత్రులగు కనపర్తి లక్ష్మయ్యగారును మఱియిద్దరు ముగ్గురును మాత్ర మాసమాజమునకు వచ్చుచుండిరి. మే మయిదాఱుగురమును లక్ష్మీనరసింహముగారి యింటివద్దఁగాని మాయింటివద్దఁగాని సమావేశమగుచుంటిమి. ఆకాలమునందు నలుగురొకచోటఁ గూడి సభ చేయుటయే గొప్ప తప్పిదముగా నుండెను. మేము వీధిలోనుండి పోవునప్పుడు మమ్మ వేక్షితోఁ జూపి "మీటింగువాళ్ళు వీళ్ళేనర్రో" యని మూఢులు తమలోఁ దాము చెప్పుకొనుచు వచ్చిరి. అందుచేత మేము మాలోపలతలుపులు వేసికొని కూరుచుండియే సభ చేసికొనెడివారము. ఆయేడును సంవత్సరాంత పరీక్షలో నాకు పుస్తకబహుమానము

వచ్చెను. నేనా సంవత్సరము సర్వకళాశాలా ప్రవేశపరీక్షకుఁ బోయితిని గాని కృతార్థుఁడను గాలేదు.

1869 వ సంవత్సరమునందు ననున్న మరల రోగమాశ్రయించుట దగ్గును దౌర్బల్యమును హెచ్చయ్యెను. అందుచేత నేను చదువులకుఁ గాని పనిచేయుటకుఁగాని యశక్తుఁడ నయి యుంటిని. నేనప్పుడు మంచ మెక్కలేదుగాని కొన్నిదినములలో రోగపీడితుఁడనయి యుంటనే యుండుచు దేహము కొంచెము స్వస్థపడినప్పుడు పద్యములు చెప్పుచు నుంటిని. చిన్నప్పటినుండియు నాయూహ లెప్పుడును శక్యాశక్య విచారము లేక యున్నతపదమునకయి పాఱుచుండెడివి. పురాణములు చదువు నప్పుడం దభివర్ణింపఁబడిన మహర్షులవలె ఘోరతపస్సుచేసి తపోమహి మను బడయవలెనని వాంఛించుచుంటిని. కావ్యములు చదువునప్పుడు మహాకవినయి యుత్తమకావ్యములను రచింపవలెనని కోరుచుంటిని. ఐనను నామనస్సైశ్వర్యాధికారముల నిమిత్త మెప్పుడును ప్రాకులాడు చుండెడిది కాదు. అచ్చతెనుఁగు కావ్యముల నొకరిద్దఱే రచియించిరని యెఱిఁగి యుంటిని; నిరోష్ఠ్యకావ్యము నొక్కకవియే రచియించెనని వినియుంటిని; నిర్వచన కావ్యము నొక్కకవియే రచియించియుండెనని తెలిసికొనియుంటిని. అందుచేత సామాన్య కవులు పోయిన మార్గమునఁ బోవక యీమూఁడు లక్షణములు నొక్కకావ్యమునందే కూర్చి యసాధ్యమైన క్రొత్తత్రోవను తొక్కవలెనని నాకప్పుడు సంకల్పము జనియించెను. సాధారణముగా నాకు సంకల్ప ముదయించుటకును తదనుసారముగా కార్యారంభమున కుద్యమించుటకును చిరకాల మంతర ముండదు. ఇట్లు సంకల్పోదయము కాఁగానే లోకానుభవశూన్యుఁడను పాండిత్యవిరహితుఁడను నగు నేనెక్కడ లోకానుభవశాలులైన విద్వాంసులకును దుస్సాధ్యమగు మహాకావ్యరచన యెక్కడనని శంకింపక, బాల్యచాపలముచే సాహసము చేసి "శుద్ధాంధ్రనిరోష్ఠ్య నిర్వచన

నైషధ'' మను పేర నలచరిత్రమును జేయఁబూనితిని. ఇది ప్రౌఢ కావ్యము కాకపోయినను నావూనినపరిజ్ఞ నెట్లో నిర్వహించి కృతకృత్యుఁడను కాఁగలిగితిని. ఈకాలమునందే ''రసికజనమనోరంజన'' మను పేర నొక మిశ్రప్రబంధమును గూడఁ జేయనారంభించితిని.

ఆకాలమున చిత్రపు కామరాజుగారు మండలన్యాయసభలో దొరతనమువారి న్యాయవాదిగా నుండిరి. ఇతరవిషయములందు సమర్థులైనను, ఆయన యింగ్లీషు రానివారగుటచేత మండలకరగ్రాహితోను తదితరహూణాధికారులతోను నింగ్లీషున నుత్తర ప్రత్యుత్తరములను జరపుటకు సమర్థుఁడైన యొకలేఖకుఁ డాయనకుఁ గావలసి యుండెను. నెల కిరువదిరూపాయల జీత మిచ్చెదననియు, ప్రాతఃకాలమున మాత్రము మూడుగంటలసేపు తనయింటివద్ద పనిచేయవలసినదనియు ఆయన నన్ను కోరెను. నే నంగీకరించి యాపనిలోఁ బ్రవేశించితిని. ఆయన వేశ్యల నుంచుకొనుట గౌరవావహమని భావించెడు పూర్వనాగరికకోటిలోనివాఁడు; నేను క్రొత్తక్రొత్తగా మాఱుచు వేశ్యావిషయమున భిన్నాభిప్రాయము చెందిన నవనాగరిక బృందములోనివాఁడను. అదిగాక ఛాందసుఁడనుగానున్న కాలములో సహితము దుర్నీతిపయి నాకు సహజద్వేషము; అప్పుడు సహితము దుర్నీతిపరులను చూచినప్పుడు నాతల కంటగించుచుండెను. నే నాయనయింటివద్ద పనిచూచుచున్న కాలములో సహితము కొన్ని సమయములయం దాయన యుంచుకొన్న వేశ్య నిశ్శంకముగా వచ్చి నరసను గూర్చుండి యాయనతో సరససల్లాపములాడుచు వచ్చెను. అది సరిపడక నామనస్సు నన్ను బాధించుచు వచ్చెను. అందుచేత మొకటి నెల జీతము పుచ్చుకోఁగానే నే నాపని మానివేసితిని. వేశ్యాసంగమదోషము మాట యెట్లున్నను, కామరాజుగారు నావిషయమున సర్వవిధముల దయతోను గౌరవముతోను మెలఁగుచు వచ్చిరనియు నాకెప్పుడును గోపకార

ణము నణుమాత్రమును గలిగింపలేదనియు నే నిచ్చట జెప్పవలసి యున్నది. అటుతరువాత రాజమహేంద్రవరమండల పాఠశాలకు ప్రధానోపాధ్యాయులైన బారోదొరగారివద్దను, కారాగృహములపై నధికారియైన కెప్బెల్ హోల్లెట్టు దొరగారివద్దను, తెలుఁగుచెప్పుటకయి పనికుదిరితిని. వారిరువురివలనను నాకు నెలకు ముప్పదియైదురూపాయలు వచ్చెడివి. 1869-వ సంవత్సరమున నేను పరీక్షకుపోలేదు. 1870-వ సంవత్సరమునందు బారోదొరవారు ప్రకటించుచుండిన 'గోదావరీ విద్యా ప్రబోధిని' (Godavary Educationist) అను మాసపత్రికకు నేను తెలుఁగున వ్రాయుచుంటిని. నాశుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనైషధ మాపత్రిక యందే మొదట కొంచెముభాగము ప్రకటింపఁబడినది. నేను పాఠశాలలో చదువకయే 1870-వ సంవత్సరమున సర్వకలాశాలాప్రవేశ పరీక్షకుఁ బోయి కృతార్థుఁడ నయితిని.

ఈపర్యికరణమును ముగింపకముందు దీని జదివెడు యువజనులకు మిత్రసంగ్రహమునుగూర్చి కొంచెము హెచ్చరిక చేయవలసియున్నది. పదునాఱుసంవత్సరములు మొదలుకొని యిరువదిసంవత్సరములవఱకును మనకు సుగుణములుగాని దుర్గుణములుగాని పట్టుపడనారంభించి తరువాత నవి స్థిరపడిపోవును. స్థిరపడినతరువాత వానిని మార్చుకొనుట బహుతరప్రయాససాధ్యముగాని సుసాధ్యము కాదు. సామాన్యముగా సుగుణదుర్గుణములు మన సహవాసములైన మిత్రులనుబట్టి యలవడును. కాఁబట్టి యీకాలమునందు మిగుల జాగరూకులమయి శక్యమయినంతవఱకుసన్మిత్రసంపాదనమునకయిప్రయత్నింపవలయును. ఈవిషయమయి స్వానుభవము నొక్కింత చెప్పెదను. మా బంధువులే యొకరు మాయింట కాపుర ముండెడివారు. ఆకుటుంబయజమానున కించుమించుగా నాయీడే గల యొకకుమారుఁడుండెను. ఇరువురమును పదునెనిమిదేండ్లప్రాయముగలవార మగుట

చేతను, ఏకగృహమునసే నర్వదా యుండెడివారమగుట చేతను, బంధుత్వ సంబంధము గలవార మగుటచేతను మే మొండొరులతో మైత్రి గలవారమయి యుంటిమి. వినోదమునకయి యప్పుడప్పుడు మే మిరు వురమును చీట్లాడుచుండెడివారము. శైశవమునుండియు నేను దుర్బల శరీరుఁడ నగుటచేత దేహాయాసకరములయిన యాటలపొంతఁ బోవక, చీట్లు, దశావతారి, చదరంగము, మొదలయిన కాయకష్ట మక్కఱలేని యాటలతో విరామముగల యప్పుడు పొద్దుపుచ్చుచుండెడివాఁడను. ఆయాటలయం దప్పుడు నేను గొంత నేర్పరి నయియు నుంటిని. నా మిత్రుఁడును నేనును మొట్టమొదట పందెము లేకయే చీట్లాడుచుండి నను, తరువాత ప్రప్రథమమున చింతగింజలును తదనంతరమున గవ్వ లును బెట్టి యాడఁ జొచ్చితిమి. అప్పుడు పదునాఱుగవ్వలవెల యొక దమ్మిడీకి సమానముగా నుండెను; గవ్వలిచ్చి యప్పు డుంగడిలో నే వస్తువునై నను గొనవచ్చును. ఏదుర్వ్యత్తియైన నారంభము కాకయే యుండవలెనుగాని కొంచె మారంభమైనతరువాత ముందుకు సాగక యారంభించినచోటనే నిలువదు. నామిత్రుని ప్రోత్సాహముచేత గవ్వలు దమ్మిడీలయినవి; దమ్మిడీలు డబ్బులయినవి. నేను సాధారణ ముగా నోడిపోయెడివాఁడను గాకపోయినను, వేడుకకొఱకే యారంభ మయిన మాచీట్లాట కడపట జూదముక్రింద పరిణమించినది. ఈయాటల వలన నేను రెండుమూడురూపాయలను గెలిచితిని. ఈ యాటకయి యతఁ డొకసారి నన్ను మాయింటినుండి తనమిత్రుని యింటికిఁ గొని పోయెను. ఆతనిమిత్రు లాతనివలెనే విద్యాగంధములేని దుర్వ్యవ హారులు. ఈ సోమరిబృందముతోఁ గలిసి నేను పెక్కుమాఱులు డబ్బు పెట్టి జూద మాడితిని. నామిత్రుఁడును, మిత్రుని మిత్రులును గలిసి చీట్లాటకు మంచిస్థలము చూపెదము రమ్మని యొకభోగమువాని యిం టికి నన్నుఁ దీసికొనిపోయిరి. ఆదినమున నొకముసలిజూదరిమాత్రమే

మాత్రో చీట్లాడెనుగాని మఱుసటిదినమునందు వాఁడు తనకూఁతు రయిన పడవుపడఁతినిగూడఁ గొనివచ్చి యాటకుఁ గూర్చుండఁబెట్టెను. ఇంకను గొంతకాల మీదారినే యనుసరించి యుండినయెడల నేను నీతిమాలిన నిర్భాగ్యుఁడనయిచెడియుందునుగాని యీశ్వరానుగ్రహము వలన నింతలోఁ దెలివి తెచ్చుకొని, కడచినదాని కనుతాపపడివెంటనే నాదుర్వ్యాపారమునుండి మరలుకొని నామిత్రునితోడి సాంగత్యమును విడిచిపెట్టితిని. పయిదానివలన సత్ప్రవర్తనమునకు సజ్జనసాంగత్యమావశ్యకమని ఫలితార్థము తేలుచున్నది. స్వభావముచేత నెంత మంచివాఁడయినను దుర్జనసాంగత్యములోఁ బడిపోయి దుర్వ్యసనములలోఁ దగులుకొన్నపక్షమునఁ దనవివేకమును గోలుపోయి తాను పూనిన వ్యాపారమే మంచిదనుకొనునంతటి దుస్థితిలోనికి వచ్చి మానహీనుఁడయిన దుష్టుఁడగును. ఇది మనస్సునందుంచి బాగు పడఁ గోరువారు దుస్సంగదూరు లగుటకు సర్వవిధములఁ బాటు పడవలయును.

72

మూడవ ప్రకరణము.

ఉపాధ్యాయత్వ పత్రికావిలేఖకత్వప్రథమదశ.

క్రీస్తుశకము 1870 మొదలుకొని 1880 వ సంవత్సరమువఱకు.

బారోదొరగారు రోగపడి 1870 వ సంవత్సరాంతమున రాజమహేంద్రవరమునుండి తమ ప్రధానోపాధ్యాయత్వమును కల్లికోటయందలి రాజకీయపాఠశాలకు మార్చుకొని వెడలిపోయిరి. 1871 వ సంవత్సరారంభమున ప్రథమశాస్త్రపరీక్షతరగతి పెట్టఁబడినందున నేనందుఁజేరి నాలుగైదుదినములుంటిని గాని యింతలో బారోదొరగారికి బదులుగా కల్లికోటనుండి వచ్చుచుండిన దొరగారు దారిలో స్వర్గస్థులగుటచేత రాజమహేంద్రవరమునఁ బ్రథమశాస్త్రపరీక్షతరగతి యెత్తివేయఁబడెను. పరీక్షయందుఁ గృతార్థుఁడనైన కొన్ని నెలలలోనే 1871 వ సంవత్సరము చైత్రమాసములో కాఁబోలును నేను రాజమహేంద్రవరమునందలి దొరతనమువారి మండలపాఠశాలలో నప్పటి ప్రధానోపాధ్యాయులయిన కుప్పుస్వామి శాస్త్రులవారి సాయమువలన నెల కిరువదియైదురూపాయల జీతముమీఁద సహాయోపాధ్యాయుఁడనుగా నియమింపఁబడితిని. అల్పకాలికమైన యీపని సంవత్సరకాలముండి నిలిచిపోయినది. పనిలోనున్న కాలములో నేను గొన్నితరగతుల కెంగ్లీషును లెక్కలును హిందూదేశచరిత్రమును చెప్పుచుండెడివాఁడను. ఆకాలమునందు సహితము నాయెడల విద్యార్థులకు భయభక్తులును సహోపాధ్యాయులకు గౌరవము నుండెను. నేను బాలురను నీతివర్తనమునందు ప్రోత్సాహపఱుచుచు, ఎవ్వరివిషయమునను పక్షపాతము చూపక, సమబుద్ధితో వర్తించుచుండెడివాఁడను. ఏలూరి లక్ష్మీనరసింహముగారు, దురిసేటి శేషగిరిరావు పంతులుగారు, వేవా

కృష్ణమూర్తి పంతులుగారు మొదలయినవారప్పుడు నాలవతరగతిలో నావద్ద చదువుకొనుచుండెడివారు. ఇందలి కడపటివారి యన్నగారైన వేపా రామమూర్తిపంతులుగారా కాలములో మాపాఠశాలలో ద్వితీయోపాధ్యాయులుగానుండిరి. అందుచేత తక్కినయుపాధ్యాయులాయన తమ్ముఁడొకవేళ తమతరగతిలో నల్లరిచేసినను చూచిచూడనట్లుండుటం చియూరకుండెడివారు. ఒకనాఁడు కృష్ణమూర్తిపంతులుగారు నాలవతర గతి నాయొద్దనున్నప్పుడేదో కొంచెమవిధేయతను గనఁబఱుపఁగా, నేనించుకయు సందేహింపక తత్క్షణమే యాయనను బల్లపై నెక్కించి నిలువఁబెట్టితిని. నాలుగైదు నిమిషములైన తరువాత నాతోడి యుపాధ్యాయుఁడొకఁడు నావద్దకు వచ్చి, రహస్యమని చెప్పి నన్నావలికిఁ గొనిపోయి "యాచిన్నవాఁడు రామమూర్తి పంతులుగారి తమ్ముఁ"డని చెప్పెను. "అవును. నేనెఱుఁగుదును" అని చెప్పి యచట నిలువక నాతరగతిలోనికి వచ్చితిని. నామిత్రుఁడూహించినట్లుగా రామమూర్తి పంతులుగారు నాపైని కోపపడక, సాయంకాల మైదుగంటలకు పాఠశాల విడిచిపెట్టఁగానే నాయొద్దకువచ్చి, తమతమ్ముఁడని మోమోట పడక స్వకృత్యమును నిర్వహించిసందులకు నన్నభినందించి తమకృతజ్ఞతను దెలిపిరి. శిక్షితులైన కృష్ణమూర్తిపంతులుగారు సహితము నాపైని గినుకపూనక యాదరమునే కలిగియుండిరనుటకు 1876వ సంవత్సరమునందు చెన్నపురి రాజకీయ శాస్త్రపాఠశాల (ప్రెసిడెన్సీకాలేజి) లో ప్రథమశాస్త్రపరీక్షతరగతిలో చదువుకొనుచు చిరకాలమునకు తమంత నాపేరవ్రాసిన లేఖలో "భగవత్కృపచేత మీ దర్శనభాగ్యము వేసిన యల్పజ్ఞానమువలననే నే నీసంవత్సరము ప్రథమశాస్త్రపరీక్షలోఁ దేఱవచ్చును. నాజీవితకాలములో మిమ్మెప్పుడును గౌరవింపకుండఁ

జాలను*1 అనునర్థము వచ్చునట్లు వ్రాయుటయే సాక్ష్యముగానున్నది. ఈవఱకుఁ జెప్పినట్లు న్యాయసభలలో కొలువు కుదురఁగూడదని నేను శపథము చేసికొన్నతరువాత, సేవకవృత్తిలేక స్వతంత్రుఁడనుగా నుండ వచ్చునన్న యాశతో నాకు న్యాయవాదివృత్తి పనిచేయవలెనని కోరిక యుండెడిది. అందుచేత నేను దానికిఁ గావలసిన పరీక్షలకుఁ జదువ యత్నించితిని. మండలపాఠశాలలో నాతో సహోపాధ్యాయుఁడును బాల్యములో నాసహాధ్యాయియు మా బంధువును నగు చల్లపల్లి బాపయ్యపంతులుగారు నాకు పరమమిత్రుఁడుగా నుండెను. పాఠశాలలో నుపాధ్యాయులుగానున్న కాలములో మే మిరువురమును గలిసి విశేషపరీక్షలకుఁ జదువ నారంభించితిమి. 1871వ సంవత్సరము శ్రావణ మాసములో జరగిన దండశాసనోన్నతపదపరీక్ష (Criminal Higher Grade) కు మే మిరువురమును బోయితిమి. మే మాపరీక్షలో లబ్ధి విజయములమైనట్లు మఱునటి సంవత్సరమునం దనఁగా 1872 వ సంవత్సరమున రాజకీయ వ్యవహారపత్రికయందుఁ బ్రకటింపఁబడినది.

ఈకాలమునాటికి నాపూర్వవిశ్వాసములు కొన్ని మార్పుచెందుచుండినట్లు చెప్పియుంటినిగదా. దయ్యములు పట్టినవన్న వారియిండ్లకుఁ దటుచుగాఁ బోయి వారిచేష్టలను నటనలను లక్షణములను పరీక్షించుచుండుటచేతను మంత్రివేత్తల మనువారు చేయు కుతంత్రములను, మాయలను శోధించుచుండుటచేతను భూతావేశమునందు నాకు నమ్మకము పోయినది. ఈకాలమునందు జ్యోతిశ్శాస్త్రములోని ముహూర్తజాతక భాగములయందును, శకునములు మొదలైనవానియందును గూడ నాకు విశ్వాసము పూర్ణముగా చెడినది. నమ్మకములేనివానిని పామ

---

† "I am doing well in the College and may, by God's grace, expect to Pass F.A. this year with the little bit of knowledge I have, of which the foundation stone was laid by you whom I cannot but honour ever in my life."—

Letter dated 23rd June 1876, Madras.

రుల సంతుష్టికై నమ్మినట్లు నటించి యాచరించుచుండుట సాధారణముగా నాస్వభావమునకు సరిపడదు. విశ్వాసము లేని దానియందు విశ్వాసము లేనట్లు చెప్పుటయు, ఆ విశ్వాసరాహిత్యమును మాటలచేత నేగాక చేష్టలయందును జూపుటయు, నాకు స్వాభావికము. నా యవిశ్వాసమును లోకమునకుఁ జూపుటకును నాకవకాశము శీఘ్రముగానే మాదొడ్డిలోనున్న యరటిచెట్టొకటి యే హేతువుచేతనో కానుండి వేయక నడుమనుండి చీల్చుకొని పువ్వు పైకివచ్చి గెల వేసినది. ఇట్లు చెట్టుమధ్యనుండి గెల వేయుట యరిష్టసూచక మనియు, వెంటనే చెట్టు కొట్టివేయవలసిన దనియు, ఇరుగుపొరుగులవారును దైవజ్ఞులు బంధువులును గూడ నాతో బహువిధములఁ జెప్పిరి. ఎవ్వరెన్నివిధములఁ జెప్పినను వారిమాటలు చెవినిబెట్టక యేమిజరగునో చూతమని యాచెట్టట్టే యుంచితిని. ఆరంభదశలోఁ గొంతకాలము గుంపులుగుంపులుగావచ్చి జనులావింతను జూచి పోవుచువచ్చిరి. కొన్ని నెలలకు కాయలెదిగి కూరకక్కఱకువచ్చినతరువాత కాయలు కోసికొని దూటనిమిత్తము చెట్టు కొట్టివేయించితిని. ఆసమయమునందే మాయింటిదూలమునొక్క కొనను న్నతొట్టిలో తేనెపట్టు పట్టెను. ఇంట తేనెపట్టుపట్టఁగూడదనియు, అట్లుపట్టుట యశుభసూచకమనియు, దానిని తీసివేయించి దోషపరిహారార్థముగా బ్రాహ్మణులచేత శాంతి కర్మ చేయింపవలసినదనియు, ఎల్లవారును పైయెత్తులేచెప్పిరి పైయెత్తు మొండొడ్డి యెల్లవారిహితబోధలను నిరాకరించి చలింపక చట్టువలె నిలిచితిని. నాతల్లియు ముత్తవయుఁగూడ నాతోఁ జెప్పిచూచిరి. గాని యీబండవానితోఁ జెప్పినకార్యము లేదని తుదకు విసిగియూరకుండిరి. మండలపాఠశాలలోని పని నిలిచిపోయినతరువాత నాకు 1872వ సంవత్సరము జ్యేష్ఠమాసములో కోరంగియను గ్రామమునందుఁగల యింగ్లీషు పాఠశాలలో నెలకు ముప్పదిరూపాయల జీతముగల ప్రధానోపాధ్యా

యత్వము లభించినది. ఆపనికిఁ బోవునప్పుడు మంచిదినముచూచి మంచి ముహూర్తము పెట్టుకొని పొమ్మని యితరులును మావారునుగూడ నన్ను బలాత్కారము చేసిరి. వారి నిర్బంధమును లక్ష్యము చేయక యమావాస్యనాఁడు బైలుదేఱిపోయి పనిలోఁ బ్రవేశించితిని. ఆపాత శాలకుఁ గార్యనిర్వాహకులుగానున్న యిరువురిలో నొకరు మాతాత గారియొద్ద కొలువులోనుండిన యాతనికుమారుఁడును చుట్టమును సముద్రశుల్కపర్యవేక్షకుఁడును (Sea Custom Superintendent) అగు బలిజేపల్లి నారాయణమూర్తిగారు పోఁగానే నేను వారియింటనే దిగితిని. అమావాస్యనాఁ డేల బైలుదేఱితివని నన్నాయన యడిగెను. ఈశ్వరుఁడుచేసిన దినములన్నియు సమానముగానే మంచివయినప్పు డేదినమునబైలుదేఱిన నేమని నేను బదులుచెప్పితిని. అందుపైని జ్యోత్శాస్త్రవిషయమున మా యిరువురకును వాదమయ్యెను. ఇట్లావిషయమునఁ గొన్నిదినములు వితర్కము జరగునప్పటి కాయన యేఁబదియేండ్లు దాఁటిన వృద్ధుడే యైనను, ఆయనకు సుముహూర్తాదులయందలి నమ్మకము ముక్కాలుముప్వీసము పోయినది.

1870వ సంవత్సరమునందే "గోదావరీవిద్యాప్రబోధిని" కి నేను వ్రాయుచుంటినని తెలిపియున్నాను. కోరంగికిఁ బోకపూర్వము నేను రాజమహేంద్రవరములో నుండినప్పుడే మచిలీబందరు నందలి పురుషార్థప్రదాయినికి గ్రంథములు వ్రాసి పంపనారంభించితిని. నాపద్య కావ్యముల ననేకులు శ్లాఘించి యాకాలమునందలి వార్తాపత్రికలలో వ్రాసియున్నారు. నే నప్పటికి శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచన నైషధమును, రసికజనమనోరంజనమును, ముగించి శుద్ధాంధ్రోత్తరరామాయణమును జేయ నారంభించియుంటిని. నాగ్రంథరచనను గూర్చి యింకొక ప్రకరణమునందు వ్రాయఁదలఁచుకొంటిని గాన దాని

నిందువిడిచిపెట్టెదను. కోరంగికిఁ బోయినతరువాతఁగూడఁ బురుషార్థప్ర
దాయినికి వ్రాయుచునే యుంటిని. నేను రచియింప మొదలుపెట్టిన
యచ్చతెలుఁగు సభాపర్వములోని కొంతభాగము బ్రహ్మశ్రీ
కొక్కొండ వేంకటరత్నముపంతులవారిచేఁ జెన్నపట్టణములోఁ ప్రకటింపఁ
బడుచుండిన యంధ్రభాషాసంజీవనిలోఁ బ్రచురింపఁబడినది. నేనక్కడ
నున్న కాలములో విశేషపరీక్షలలో నొకటియగు రెండవతరగతి
భాషాంతరీకరణపరీక్ష (Translation, Lower Grade) కు 1872వ సంవ
త్సరము ఆశ్వయుజమాసములో ఇంగ్లీషు తెలుఁగుభాషలయందుఁ
బోయి కృతార్థుఁడనైతిని. మొదటితరగతి భాషాంతరీకరణపరీక్షకుఁ
బోవువారు రెండుదేశభాషలను నేర్చియుండవలెను. ఒక్కయల్పాం
శము తక్క నే నచ్చటనున్నకాలములో విశేషముగాఁ జెప్పవలసిన
దేదియులేదు. నాతల్లికి పిశాచభ్రమ యుండుచువచ్చెనని మొదటిప్రక
రణమునఁ జెప్పితిని. ఆమె కాభ్రమము పూర్ణముగాఁ బోవక మరణ
కాలమువఱకు నప్పుడప్పుడు కలుగుచునే యుండెడిది. కాని నేను
దయ్యముల విషయమునఁ దఱచుగా సంభాషించుచు వచ్చుటచేత
1876వ సంవత్సరమునకుఁ దరువాత మాత్రము కలుగలేదు.
అట్టిభ్రమ కలిగినప్పుడు తన్నివారణార్థమై భూతవైద్యుఁ
డనువాని నెవ్వానినో పిలిపించి తత్కాలమున కేదో తంత్రము చేయిం
చుచు వచ్చినంగాని కార్యము లేకుండెను. కోరంగిలోనున్నకాలములో
సహితము నామాత కట్టిభ్రమము కలుగుచునే వచ్చెను. అక్కడివారు
గొప్పభూతవైద్యుఁడని నాయొద్ద కొకయోగిని గొనివచ్చిరి. ఆ
బ్రాహ్మణయోగి మిక్కిలి కండపుష్టి గలవాఁడు; పూటకు నేరు
బియ్యపు అన్నమునకు తక్కువ కాకుండ తినెడువాఁడు; గడ్డమును
గోళ్ళను బెంచినవాఁడు; కాలికి కట్టుపావలు తొడిగి, చేత బెత్తమును
బట్టి, కాషాయవస్త్రములనుగట్టి, నొసట గొప్ప కుంకుమబొట్టు పెట్టి,

చూచుటకు మహాభయంకరముగా నుండెడివాఁడు; గంజాయిత్రాగెడు వాఁడు; ముప్పదికిని నలువదికిని నడిమిపాీయముగల యాపురుషుని నావద్దకుఁ గొనివచ్చినప్పుడు నాకు మంత్రములయందుఁగాని దయ్య ములయందుఁగాని నమ్మకము లేకపోయినను, నే నాతని మాయింట నుంచుకొని భోజనము పెట్టెదననియు, నాతల్లిదేహము స్వస్థపడిన తరువాత మంచి బహుమానము చేసెదననియు చెప్పితిని. ఆతఁ డందున కొప్పుకొని మాయింటఁ బ్రవేశించెను. ప్రవేశించినది మొదలుకొని యతఁడు 'మే' మని స్వవిషయమున బహువచన ప్రయోగము చేసికొనుచు, 'నీ' వని యితరులవిషయమున నేకవచన ప్రయోగము చేయుచు, గర్వము చూపఁదొడఁగెను. నేను దాని కోర్చుకొని యాతఁ డడిగినదాని నెల్ల స్వల్పమగుటచేత నిచ్చుచు వచ్చితిని. అందుపై ని నేను దనకు లోఁబడితి ననుకొని యంతకంత కత్యాశాపరుఁడయి యతఁడు పెక్కు మిషలమీఁద నావద్దనుండి ధనము లాగఁజూచెను. నాతల్లిశరీరము స్వస్థపడినపిమ్మటఁ గాని నే నేమియు నియ్యనని నిరాకరించితిని. అప్పుడతఁడు కన్ను లెఱ్ఱచేసి నావంక క్రూరదృష్టితోఁ జూచెను. నేను భయపడక యాతని యవివే కమును తలఁచినప్పుడు నవ్వు రాఁగా పకపక నవ్వితిని. అందుమీఁద నతఁడు మఱింతరోషము వచ్చినవాఁడయి కాఁయిలు ప్రేల నారంభిం చెను. అప్పుడు నేనును పట్టరాని కోపము గలవాఁడనయి చేరువనున్న మాపాఠశాలభటునిచేత మెడపట్టించి యాయోగీశ్వరుని వీధిలోనికి గెంటించితిని. అతఁడు దండతాడితభుజంగమువలె రోఁజుచు, నన్ను శపించుచు, ఏమిచేసెదనో కేపీవేళకు చూడుమని బెదరించుచు, వేఱొక చోటికి బోయెను. అట్లు పోయి యతఁ డొకయింట నొకగది పుచ్చు కొని యలికి ముగ్గుపెట్టి యందేదో యంత్రము వేసి ప్రయోగముచేసి నన్ను చంపెదనని పలుకుచు స్నానముచేసి తలవిరియఁబోసికొని వచ్చి యుపవాసముతోఁ గూర్చుండి నిష్ఠాపరుఁడై యేదోమంత్ర

ుపము చేయనారంభించెను. అది చూచి నామిత్రులు భయపడి నా యొద్దకు వచ్చి, అట్టియభిచారవేత్తతో తగవులాడుట క్షేమకరము కా దనియు, తపుమాట విని యాతనిపాదములమీఁదఁ బడి వేఁడికొని చేసిన యపచారమునకై క్షమార్పణము చేయవలసినదనియు, నాకు హితము చెప్పిరి. వారెన్నివిధములఁ జెప్పినను వారిమాటలు వినక, ఆమూఢుఁడు నన్నేమి చేయఁగలఁడో చూతమని చెప్పి, వచ్చినవారిని వచ్చినట్లే పంపివేసితిని. ఆయోగి రాత్రివఱకును భోజనములేక కొబ్బరి కాయలనీళ్ళు త్రాగి యట్లే యుండి యొంటిగా చీఁకటిలో "హ్రీం" "హ్రీం" అని కేకలు వేయుచుండెను. అతఁడర్ధరాత్రముదాఁక నట్లే యుండి యాహారము లేకపోవుటచేతనో నారికేళజలము పైత్యము చేయుటచేతనో నిద్రమత్తుచేతనో గంజాయిమైకముచేతనో మఱి యే హేతువుచేతనో తూలి కిందఁ బడిపోయి, తన్నెవ్వరో త్రోచిపడవేసి నట్లు భ్రమించి జడిసికొనెను; భీతిచేత నాతనికి వెంటనే భయజ్వరము వచ్చెను. ఒకరిని జడిపింపఁబోయి తానే జడిసికొన్నట్లు మఱునాటి ప్రాతఃకాలమునఁ దన్నుఁ జూడవచ్చినవారితో నెల్లను నేను శరభ సాళ్వమును దనమీఁదఁ బ్రయోగము చేసితిననియు, ఆదేవత వచ్చి తాను బంపుచుండిన దేవతనెత్తి యడఁచి తన్నుఁ గ్రిందఁ బడవేసె ననియు, ఆదేవత తన్ను శీఘ్రముగానే చంపుననియు, ఆయోగి చెప్ప సాగెను. నాకు మంత్రమహిమయందలి విశ్వాసము పోయినతరువాతనే నాతల్లియొక్కభ్రమను నివారించునిమిత్తమయి నేను శరభసాళ్వ మంత్రము నుపదేశమయితిని. ఆసంగతి నంతకుఁబూర్వమే ఆయోగి వినియుండి యిట్లు భ్రమసియుండును. నేను రెండుదినము లుపేక్షించి యూరకుంటినిగాని యతఁడంతకంతకు బలహీనుఁడయి సంధి లో నన్నే పలవరించుచుండినట్లు విని జాలినొంది, ఆతనిభ్రమ పోఁ గొట్టుటకయి యాతనియొద్దకుఁ బోయి నే నేమియుఁ జేయలేదని నమ్మఁ బలికి ధైర్యము చెప్పి, ఆతనిని మాయింటికిఁ గొనివచ్చితిని. ఈ నాలుగు

దినములలోనే యేనుఁగువంటి వాఁడు పీనుఁగువంటివాఁడయి యా దయ్యాలపోతు బ్రాహ్మణుఁడు మాయింటికి వచ్చిననాఁ డరసోలెడు బియ్యపు అన్నమునై నను తినలేకపోయెను. క్రిమక్రిమముగా నన్న హితము కలిగి యతఁడు యథాస్థితికి వచ్చుటకు నెలదినములు పట్టినది. తమ మంత్రములయందు పటిమలేదని యెఱిఁగి ధనార్జనమునకయి మాయవేషములు వేసి పరులను మోసపుచ్చుచుండువారు సహిత మితరుల మంత్రములయందు పాటవము కలదని నమ్మఁజుండురు. అతఁడు పూర్ణముగా స్వస్థపడిన తరువాత నాతనికొక కొత్తబట్ట కట్టఁబెట్టి యొకరూపాయ రొక్కమిచ్చి పంపివేసితిని. శరభసాళ్వమంత్రము నెఱుఁగ నపేక్షించువారు నా రాజశేఖరచరిత్రమునందుఁ జూడ వచ్చును.

1874 వ సంవత్సరమునం దాషాఢమాసమున నేను కోరంగి లోని పనిని విడిచి, నా స్వస్థలమగు రాజమహేంద్రవరమునకు నాలుగు మైళ్ళదూరములోనున్న ధవళేశ్వరమునందలి యాంగ్లోదేశభాషాపాఠ శాలలో నెలకు రు. 44—0—0 ల జీతముగల ప్రధానోపాధ్యా యత్వమునందుఁ బ్రవేశించితిని. ఇక్కడనున్నకాలములో సహితము బ్రహ్మశ్రీ కొకొండ వేంకటరత్నము పంతులువారును వారిపక్షము వారును స్త్రీవిద్యానిషేధవాదులయి, స్త్రీల విద్యకుఁ బ్రతికూలముగా నాంధ్రభాషాసంజీవనిలో వ్రాయుచుండఁగా, నేను వారికిఁ బ్రతిపక్ష మును బూని స్త్రీవిద్యావిధాయకవాది నయి వారివాదమును ఖండిం చుచు స్త్రీలవిద్య కనుకూలముగాఁ బురుషార్థప్రదాయినికి వ్రాయు చుంటిని. ఈ వాదప్రతివాదములలో నాయుత్తరములను గొన్నిటిని పద్యరూపమున సహితము వ్రాసితిని. అప్పటి నాపద్యము లెట్లుండునో తెలియుటకయి యొక లేఖనుండి కొన్నిపద్యముల నిందుదాహరించు చున్నాను—

శా. శ్రీమార్తాండమరీచిరోచి యనఁ గాఁ జెన్నైనదివాంధావళిం
బ్రామక్ గాల్పురుషార్థదాయినిపతీ ! పద్మాళి సంజీవనిన్
శ్యామాలోకము కెల్ల విద్య వలదం చప్టావధానాహ్వయుల్
తా మీమాసము వెల్లడించుటలు మోదం బొప్పవీక్షించితే?

♦ ♦ ♦ ♦

చ. మునుపటివారు చెప్పినది మొక్కలపున్మది వూని సర్వముం
గొనఁ జనదంచు నామతముకూడ లవంబును గాదు, గాని యెం
దును మనబుద్ధికూడఁ గడుఁ దూరిచి యూరయుచుంట ముఖ్యమై
చనును హితాహితంబులపసల్ గని దుష్కృత ముజ్జగింపఁగన్.

♦ ♦ ♦ ♦

మ. అయినన్ ముద్దియవిద్దియంగుటచి యెండైనం దగం దొంటియా
నయవేదుల్ తగదంచు వాదములు వూనం గంటిమే మీవలెన్?
దయ మీఱంగను జెప్పుఁడయ్య యలసిద్ధాంతంబు లెండైన మీ
నయనానందము చేసెనేమొ వినఁగన్ గౌతూహలం బయ్యెడున్.

♦ ♦ ♦ ♦

ఉ. వింతగ వాద మేల యవివేకులపోలిక ? స్త్రీలవిద్య సి
ద్ధాంతమె చేసినారు మనతద్జ్ఞులు పూర్వులు; వేద మొక్కటే
యింతులు చూడఁగూడదని రింతె; పురాణచయంబు స్త్రీలకై
యెంతయుఁ జేయుటల్ స్మృతులు నెల్లపురాణము లొత్తి చెప్పవే.

మనవారు సాధారణముగా యుక్తియుక్తముగాను సప్రమాణముగాను వాద ప్రతివాదములుచేయుట మాని నడుమ వక్తవ్యాంశమును విడిచి యన్యోన్యదూషణములనకు దిగుదురు. స్త్రీవిద్యానిషేధవాదులు స్వవాద దౌర్బల్యమునుబట్టికాఁబోలును ముందుగాఁ బ్రతివాదిదూషణమున కారంభించిరి. అప్పుడు నేనును సైరణ వహింపక స్వాభావికా

గ్రహమునుబట్టియు యూహనాహంకారమునుబట్టియు విజిగీషాదురభి
శయమునుబట్టియు ద్విగుణముగా దూషణమునకుఁ బ్రతిదూషణము
చేయఁ గడఁగితిని. పంతులవారు ప్రయోగించిన వాక్ప్రహరణము
మృదుత్వము కలదిగాక మోటయి పైని బండదెబ్బకొట్టునదిగా నుండె
డిది; నాది కొంతమార్దవము కలదగుటచేత వాఁడియయి లోఁతుగాఁ
దూటి మనస్సున కెక్కువ నొప్పి కలిగించునదిగా నుండెడిది. ఆయన
కృతివిమర్శనీ సమాజమని పేరుపెట్టి తామే యుద్ధరచితగ్రంథదోషా
న్వేషణమునకు దిగఁగా, నేను గుణాగుణపరిదర్శనీ సమాజమని పేరు
పెట్టి తద్విరచితగ్రంథదోషాన్వేషణములకుఁ గడఁగితిని. అప్పుడు
క్రొత్తగా మిత్రులుగా నేర్పడిన బయపునేడి వేంకటజోగయ్యగారు
మొదలయినవారు కొందఱు నాకీవాదమునందు సహాయులయి యు
డిరి. ఈవాగ్యుద్ధమునందు సహిత్రము నేనే జయమొందితినని యప్పటి
వారనేకు లభిప్రాయపడినను, అప్పటి నా వ్రాఁతలు చూచిన నిప్పుడు
నాకే సిగ్గగుచున్నది. నన్నెంద ఱెన్నిదూషణములు చేసినను, ఎన్ని
పరిహాసములుచేసినను, ఈ కాలమునం దట్టివ్రాఁతలు వ్రాసియుండను.
ఇరువురు తగవులాడుచుండఁగాఁ జూచుట పయివానికి వేడుకగానుండును
గాన, శుష్కకలహమును జంపివేయఁ జూడక యేదో పక్షముచేరి
వివాదము పెంచుటకే పలువురు ప్రయత్నించుచువచ్చిరి. ఇట్లు పత్రికా
ముఖమున ఘోరవాక్కలహము నడచుచున్నను, పంతులవారును
నేనును మనస్సులలోపల ద్వేషము లేనివారమయి పరస్పరసుహృ
ద్భావముతో నుత్తరప్రత్యుత్తరములను జరుపుకొనుచునే యుండెడి
వారము.

1875-వ సంవత్సరమునందు నేను సంక్షేపలేఖన(Precis writing)
పరీక్షయం దింగ్లీషునఁ గృతార్థుఁడ నైతిని. ఈపరీక్షనిమిత్తము నేను
రాజమహేంద్రివరమునకుఁ బోయియుండినప్పుడే నా కచ్చటి రాజ

కయ శాస్త్రపాఠశాలాధ్యక్షులగు మెట్కాపుదొరగారితోడి పరిచయము కలిగినది. ఆకాలమునం దాయన తెలుఁగభ్యసించుచుండిరి. అప్పుడు వారికేదో వాక్యార్థవిషయమున సందేహము కలుగఁగా, ఎవ్వరి నడిగినను తృప్తికరముగా తీర్పలేకపోయిరఁట. నే నాసందేహమును తీర్పఁగలనని యూవఅకు కుప్పూస్వామి శాస్త్రులవారు చెప్పియుండుటచేత, పాఠశాలాభవనములో నేను పరీక్షాప్రశ్నముల కుత్తరములు వ్రాయుచుండఁగా వారిరువురును గలిసి నాయొద్దకువచ్చిరి. దొరగారు తమసందేహమును దెలిపినప్పుడు నాకు తోఁచినసమాధానము చెప్పఁగా, వారత్యంతసంతుష్టులయి వెడలిపోయిరి. వారి కప్పుడే నాయందు మంచియభిప్రాయము కలిగెను. సంక్షేపలేఖనపరీక్షయందుఁ గృతార్థుఁడనగుటచేత నే ననుగతదండధాయి (Sub-Magistrate) పదమున కర్హుఁడనైతిని. రైవిన్యూసోన్నతపదపరీక్ష (Revenue Higher Grade) కుఁ బోయి జయమొందినయెడల సహాయకరగ్రాహి (Deputy Collector) పదమున కర్హుఁడనయి యుందును. ఆపరీక్షకప్పుడు రెండే పుస్తకములై నను నే నాశాఖయందుఁ బ్రవేశింపఁదలఁచుకోనందున, ఆపరీక్షకుఁ బోలేదు. వ్యావహారికోన్నతపదపరీక్ష (Civil, Higher Grade) యందుఁ కృతార్థుఁడ నైనయెడల, మొదటితరగతి న్యాయవాదిత్వమునకును అనుగతన్యాయాధిపతి (Sub-Judge) పదమునకునుగూడ నర్హుఁడనయి యుందును. న్యాయవాదిని గావలెనని తలఁపు గొని యున్నప్పు డాపరీక్ష కొకసారి పోయినను, తరువాత నామిత్రులైన న్యాయవాదులు కొందఱు తమపనిలోను నిజమైన స్వతంత్రత లేదనియు, అందు న్యాయముగాఁ బ్రవర్తించి ధనార్జనము చేయుట యసాధ్యమనియు, తాము స్వయముగా సాక్షుల కసత్యము బోధింపక పోయినను సత్యము కానట్టు తెలిసియు సత్యమయినట్టు వాదింపవలసి యుండుననియు, చెప్పినందున న్యాయవాదిపదమునందును రోఁత పుట్టి

రెండవసారి యీపరీక్షకుఁ బోవమానుకొంటిని. ఏపనియు లేక స్వతంత్ర జీవనము నైనను చేయవలెను. లేదా పాపకార్యముల కంతగా నవకాశము లేని యుపాధ్యాయత్వమునంటైనను ఉండవలెను. అని నే నప్పుడు నిశ్చయము చేసికొంటిని.

మొట్టమొదట స్త్రీ విద్యామండనవాదము నన్యపత్రికాముఖము ననే జరపుచు వచ్చినను, నాయూహాలను లోకమునకు వెల్లడించుటకయి స్వకీయమైన వృత్తాంతపత్రిక యొకటి యుండుట యుక్తమని భావించి, 1874 వ సంవత్సరము ఆశ్వయుజమాసమునుండి "వివేకవర్ధని" అనునామముతో నాలుగు పెద్దపుటలు గల యొక చిన్నమాసపత్రికను తెలుగునఁ బ్రకటింప నారంభించితిని. ఆకాలమునందు మాగోదావరిమండలములో దొరతనమువారిది తక్కు వేఱు ముద్రాయంత్రము లేకపోవుటచేత నా పత్రిక నప్పుడు చెన్నపురిలో బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులువారి సంజీవనీ ముద్రాక్షరశాలయందు ముద్రింపింప నారంభించి, అక్కడ యుక్తకాలమునందు పత్రిక వెలువడకపోవుటచేత మూడుమాసములైన తరువాత శ్రీధర ముద్రాక్షరశాలకు మార్చి పత్రికను ద్విగుణముచేసి 17 పుటలు గల పుస్తకరూపమునఁ బ్రకటింప మొదలుపెట్టితిని. మాపత్రికాముఖమునకు తిలకముగాను పత్రికా నిర్వాహణమునందు మాకు మార్గపదర్శకముగాను ఉండుటకయి,

క. ఒరు లేయవి యొనరించిన,
నరవర యప్రియము తనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయకునికి,
పరాయణము పరమధర్మపదముల కెల్లన్.

అను భారతనీతివాక్యరత్నమును మేము మాకు మూలసూత్రమునుగాఁ గైకొంటిమి. మాపత్రికయొక్క నామధేయమువలనను మేము

నైకొన్న పురస్కృతవాక్యమువలనను మా పత్రికోశద్దే మెల్లరకుఁ దెల్లము కాఁదగియున్నను, చతుర్థమాస పత్రికాదియందు ననున్నుఁ గూర్చియు నాపత్రికనుగూర్చియుఁ బ్రకటించుకొన్న పద్యమువలన మఱింత స్పష్టమగునని దాని నిందు ప్రకిందఁ బొందుపఱుచుచున్నాను.

సీ. బ్రాహ్మణుండను హూణభాష నేరిచి యందు
నేఁ బ్రవేశపరీక్ష నిచ్చినాఁడ,
నాంధ్రమున నొకింత యభిరుచిగలవాఁడ
దేశాభివృద్ధికై లేశమైనఁ,
బ్రాలుమాలక పాటుపడ నిచ్ఛఁగలవాఁడఁ
గవితాపటిమఁ గొంత గలుగువాఁడ,
నోపిక సర్వజనోపయుక్తములైన
విషయమ్ములును నీతివిషయములును,
సులభశైలి నందఱకును దెలియునట్లు
కఠినసంధులు లోనుగాఁ గలవి విడిచి,
వ్రాయుదు నొకప్పు డన్యదేశీయములును
లోనుగాఁ గలవానినిఁ బూనికూర్తు.

ఈపత్రికాప్రకటనమునందు నాయుద్దేశములు భాషాభివృద్ధియు దేశాభివృద్ధియు ముఖ్యముగా రెండు. నే నేర్పఱుచుకొన్న భాషాభివృద్ధిమార్గము తెలుఁగుభాషలో మృదువైన సులభశైలిని సలక్షణమైన వచనరచన చేయుట; దేశాభివృద్ధిమార్గము జనులలోఁ గల దురాచారదుర్వర్తనములఁ బాపియు వృద్ధిపద్ధతులను జూపియు వారి నధిక నీతిమంతులనుగాఁజేసి దేశము నున్నతస్థితికిఁ దెచ్చుటకయి శక్తి వంచన లేక పాటుపడుట. దేశాభివృద్ధి కలుగుటకయి విద్యావిషయమునను, వ్యవహారవిషయమునను, కులాచారవిషయమునను, నీతివిషయమునను, మతవిషయమునను నానాముఖములఁ గృషిచేయవలయు

ననియేకాని యొక్క రాజ్యాంగవిషయములయందే పనిచేయుట నా
యుద్దేశము కాదు. మానవదేహములోని కరచరణాది సమస్తావయవ
ములును యథా ప్రమాణముగా పెరుగుటయే వృద్ధికాని యొక్క
తలయో కాలో యత్యధికముగా పెరుగుట వృద్ధికాక రోగమయినట్లే
దేశవిషయములో గూడ జనులు నీతిమతకులాచారాదులైన సమస్తాం
గములయందును సమానముగా నభ్యున్నతి నొందుటయే వృద్ధిగాని
యితరాంగములకు భంగము కలుగునట్లుగా నొక్క రాజ్యాంగముల
యందేగాని యొక్క బుద్ధిప్రచారమునందేగాని యుత్కర్షమునొందుట
క్షేమకరమైన దేశాభివృద్ధికాదని నాయభిప్రాయము. రాజ్యాంగవిష
యమున నెక్కడనో దూరమున నున్న పరిపాలకులను వారిశాసనము
లను దూషించుటకంటె సమీపమునుండి రాజశాసనములను
నడుపువారి దోషములను వెల్లడిచేయుట యధికప్రయోజనకరమని
నానమ్మకము. దొరతనమువారికిఁ జెల్లింపవలసిన నేలపన్నుల మొత్త
మునకంటె నీరిచ్చెడు రాజపురుషుల కియ్యవలసిన లంచముల మొత్త
మెక్కువయినప్పుడు నేలపన్ను గొంచెము తగ్గింపఁబడిన మాత్రమునఁ
గాపుల కేమి మేలిమి కలుగఁబోవును? వ్యాజ్యపుమొత్తమునకంటె
న్యాయాధిపతికి సమర్పింపవలసిన యుపాయనమే యధికమయినప్పుడు
వాది యభియోగపత్రమునకుఁ బెట్టవలసిన ముద్రకాగితముల మూల్య
పరిమితి తగ్గింపఁబడిన మాత్రమునఁనే గెలుపొందియు నతఁడేమి లాభ
మనుభవింపఁగలుగును? చేసిన యపరాధమునకయి శిక్షాస్మృతినిబట్టి
కట్టవలసిన ధనదండనమునకంటె దోషిని దండింపక విడుచుటకును
నిర్దోషిని దండించుటకును దండవిధాయి స్వీకరించెడు ముడుపే యొక్క
వయినప్పుడు దండశాసనములయందు మంచిమార్పులు కలిగింపఁబడిన
మాత్రమునఁనే మానప్రాణరక్షణము కలవారయి పరిజనులెట్లు సుఖ
మనుభవింపఁ గలుగుదురు? ఆకాలమునందు రాజకీయోద్యోగుల
లంచములు పుచ్చుకొనుట సర్వసాధారణము; పుచ్చుకొనకుండుట

మృగ్యము. లంచము తప్పుగాక యుద్యోగధర్మమనియె యెల్లవారి నమ్మకము. కాఁబట్టి రాజకీయోద్యోగులలోని యీ యుక్రిమమును మాన్పఁ బూనుట మా పత్రికోద్దేశములలో నొకటి. లంచములిచ్చెడు ప్రజలలోను పుచ్చుకొనెడి యధికారులలోను నీతిగౌరవము వర్ధిల్లక లంచము లడఁగవు. కాఁబట్టి జనులలో నీతిమానమును వృద్ధిచేయుట యింకొక యుద్దేశము. వేశ్యాగమనాదులు దురాచారములని కులము లో భావింపఁబడకుండునంతవఱకు నీతి యెట్లు తలయెత్తి వర్ధిల్లఁ గలు గును? కాఁబట్టి కులాచారములను చక్కఁబఱుపఁ బూనుట మఱియొక యుద్దేశము. తులసీ రుద్రాక్షమాలాది బాహ్య చిహ్నధారణమున కంటె సత్ప్రవర్తనము మతమున కధికావశ్యకమని జనులలో విశ్వా సము కుదురువఱకును మతము పరిశుద్ధమయి దురాచారనివారకము కానేరదు. కాఁబట్టి పరిశుద్ధమతసిద్ధాంతములను బోధించుట వేఱొక యుద్దేశము. ఇట్టి సదుద్దేశములతో మా వివేకవర్ధని మొదట వెలువడి నది. ఆస్తిక్యము, వివేకము, సత్యము, అహింస, మొదలైనవియే మొదటిపత్రికలయందు వెలువడిన యుపన్యాసములు. నే నప్పటికే బహుదేవతారాధనమును విడిచి యేకేశ్వరోపాసనమును బూనిన వాఁడనై యుంటిని. వివేకవర్ధని మొదటి మూడుపత్రికలనుండియు వరుసగా నొక్కొక్కటిచొప్పునఁ గైకొనఁబడిన యీకింది పద్యముల వలన నా పరిశుద్ధాస్తికభావము తేటపడవచ్చును—

సీ. అక్ష్యాదిబాహ్యేంద్రియాగోచరుండయి
యాత్మస్వరూపుఁడై యలరువాఁడు,
సచరాచరంబైన సర్వసృష్టికి నాది
కారణుండయి చాలఁ గ్రాలువాఁడు,
దుష్టశిక్షణమును శిష్టరక్షణమును
నాత్మకృత్యములుగ నమరువాఁడు,

సర్వజ్ఞుఁడయియుండి జనులెందుఁ గావించు
నుకృతదుష్కృతములఁ జూచువాఁడు,
నిత్యుఁడీశ్వరుఁడభవుండు నిర్మలుండు
నాదు పత్రికారత్నంబు నాదరమునఁ,
బ్రిబలఁగాఁ జేసి యెల్లెడ వాసి కెక్కఁ
నించు కంతదయ ననుగ్రహించుఁ గాత!

సీ. ఎవ్వనియిచ్చమై నెల్లజగమ్ములుఁ
గలుగుచు వెలయుచుఁ బొలియుచుండు,
నెవ్వనికట్టడి నేపొద్దు విడువక
విన్నున టొక్కలు ద్రేలుచుండు,
నెవ్వనిగొనముల నెంతవలంతులుఁ
గడముట్టఁ దెలియంగఁ గానకుందు,
రెవ్వనియానతి నించుకై నను మేర
మీఱక సంద్రముల్ మించి నిలుచు,

నెవ్వఁ డాకసంబున నేల నెల్లనీళ్ళ
మెలఁగు పులుఁగుల మెగముల మీలగములఁ
దగినయో రెంబుఁ గలిగించి నెగడఁ జేయు
నట్టి దేవర మమ్మ్రోఁ జేపట్టుఁ గాత!

సీ. తనకృపారసవృష్టి దాసుల తాపంబు
లణఁగించి నెగడించు ఘనుఁడెవండు
తన దివ్యతేజంబునను భక్తజనత మో
ని చయంబు మాయించు నినుఁడెవండు
తనశీతలాలోకమునఁ గువలయమును
వెలయించు చల్లని వేలుపెవఁడు

తనజగద్వ్యాపకత్వంబుమై లోకాళిఁ
బాలించు నలజగత్ప్రాణుఁ డెవఁడు

అట్టి పరమేశ్వరుండు దయాసముద్రుఁ
డాదరాయత్తచిత్తుఁడై హర్ష మెసఁగ
మాదు విన్నప మాలించి మఱచిపోక
మమ్మ ననిశమ్మ్మును భృశమ్ము మనుచుఁ గాత! ॥

లంచములు తగవన్న, రాజకీయోద్యోగులకుఁ గోపము; వేశ్యాం గనాసంగము నీతి గాదన్న, శృంగారనాయకులకుఁ గోపము; పూర్వా చారమును మార్చుకోవలెనన్న, పామరజనులకు గోపము; నీతిమాలిన గ్రాహ్యవేషములు మతవిరుద్ధములన్న, ఆచార్యపురుషులకుఁ గోపము. మాపత్రికోద్దేశమును నిశ్శంకముగా నిర్వహింపవలసినచో నిన్ని కోప ములను సరకు చేయకుండవలెను. తనమీఁదఁ బడిన యీభారమును మావివేకవర్ధని కొంతవఱకయినను నిర్వహింపఁ గలిగినదో లేదో ముందుముందు చెప్పఁబోయెడు దానినిబట్టి మా చదువరులే తమకుఁ దోచినయభిప్రాయముల నేర్పరచుకొందురు గాక!

స్త్రీవిద్యనుగూర్చి యాంధ్రభాషాసంజీవనిలోను పురుషార్థప్రదా యిని లోను వాదప్రతివాదములు నడచుచుండినట్లు ముందే చెప్పఁ బడెనుగదా. స్త్రీ విద్యా విషయక ఖండనవాద మాంధ్రభాషాసంజీవనిని విడిచిపెట్టక యందే నెగడుచున్నను మండనవాదము మాత్రము పురు షార్థప్రదాయిని నుండి తరలివచ్చి వివేకవర్ధనిని జేరినది. ప్రతికాముఖ మున నిట్లు మాటలపోరాటము జరుగుచుండఁగా దానివాసన ధవళేశ్వ రమునందలి మహాజనులనుగూడ సోఁకి శీఘ్రముగానే యావాదమును ఫలోన్ముఖమునకుఁ దెచ్చినది. నేను ధవళేశ్వరమునందు సభలుచేసి బాలికావిద్యాభ్యసనమువలని లాభములనుగూర్చి పలుమాఱు ప్రసం

గించుచు రాఁగా, మొదట వృద్ధఘటములలోఁ గొంత ప్రతికూల్యము పొడచూపినను క్రమక్రమముగా నడుగంటిపోయి కడకక్కడి ప్రముఖుల కనేకులకు బాలికలకు విద్య యావశ్యక మన్న నిశ్చయము కలిగెను. కర్తవ్యతావిషయమున దృఢనిశ్చయము కలిగినతరువాత కార్యారంభమునకు తడవుపట్టదుకదా. అందుచేత నక్కడి ప్రముఖులందఱును తమలోఁదాము చందాలు వేసికొని, 1874వ సంవత్సరము సెప్టెంబరు నెలలో నొక బాలికాపాఠశాలను స్థాపించి దానికి బ్రహ్మశ్రీ మల్లాది అచ్చన్న శాస్త్రుల వారిని ప్రధానోపాధ్యాయులనుగా నేర్పఱిచిరి. మహారాజశ్రీ దాసరి రామన్న నాయఁడుగారు నెలకు నాలుగు రూపాయల చొప్పునను, దోర్ణాలురాజు కృష్ణయ్యగారు రెండురూపాయల చొప్పునను, గాదిరాజు ప్రకాశరావుగారు మొదలయినవారు రూపాయలచొప్పునను చందాలువేసిరి. అప్పుడట్లు చందాలతో స్థాపింపబడిన యీబాలికాపాఠశాల తరువాత స్థానికసంఘమువారి సంరక్షణమునకుఁ బాత్రమయి యిప్పటికిని నవిచ్ఛిన్నముగా జరుగుచున్నది. పురుషులలో సహితము విద్య యత్యల్పముగా నుండిన యాకాలములో నొక చిన్నగ్రామములోనివారు చందాలువేసికొని బాఠశాలను స్థాపించి రనుట కొంత వింతగానే తోఁచవచ్చును గాని సత్కృత్య ప్రభావమును దలఁచినప్పు డసాధ్య మేదియు లేదు.

స్త్రీవిద్యయొక్క యావశ్యకమును గూర్చియు బాలికాపాఠశాలా స్థాపనమును గూర్చియు మొదట సమకూర్పఁబడిన యాసభలే తరువాత మతవిషయములును నీతివిషయములును దేశక్షేమాభివృద్ధులకు వలయు నితరవిషయములును మాటాడుచుండుటకై యొక స్థిరమయిన సమాజముగా నేర్పడి నే నక్కడ నున్నంతకాలమును ప్రతిభానువారమునాఁడును సభలు జరుగుచు వచ్చినవి.

నేనప్పుడు పద్యములను వచనమువలెనే యాశుధారగాఁ జెప్పఁ
గలిగెడివాఁడను. అందుచేత ధవళేశ్వరములోని నామిత్రులు కొందఱు
నన్నష్టావధానము చేయవలసినదని కోరిరి. వారికోరిక నంగీకరించి
నేను కాపురమున్న వీణమువారిలోపల నొకదినమున కతిపయమిత్ర
బృందసమక్షమున అష్టావధానము చేసితిని. నా కది ప్రథమప్రయ
త్నమే యైనను, చూచినమిత్రుల నద్భుతప్రమోదములపాలు చేసినది.
అష్టావధానవార్త నాఁడే గ్రామమునం దంతట వ్యాపింపఁగా, ఆయూర
నున్న యుద్యోగస్థులు మొదలయినవారందఱు తమకుఁ దెలియ
నందునఁ జామూదినమునఁ జూడఁ దటస్థింప లేదనియు నింకొకసారి
యష్టావధానమును బహిరంగస్థలములోఁ జేసి చూపవలసినదనియు,
నన్నుఁ బ్రార్థించిరి. వారివాట తీసివేయలేక పయివారమున మాపాఠ
శాలామందిరమునఁజేసెదనని చెప్పితిని. ఆసంగతి యెట్లో రాజమహేం
ద్రవరమువఱకును వ్యాపించి యప్పుడు (1874-వ సంవత్సరమున)
నామిత్రులగు బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవశాస్త్రిగారిచేత నిట్టిపత్ర
రము వ్రాయించినది.—

"గీ. రాజమాన్యులు మఱి రాజపూజితగుణు
లాంధ్రగీర్వాణకవితావిహార కందు
కూరి వీరేశలింగముగారి కడకు
లీల ధవళేశ్వరంబున నూఁటలోన.
క. అష్టావధాన మేమో
తుష్టిని మీ రందుఁ జేయుదురటంచును నా
యిష్టసఖునిచే వింటిని
స్పష్టముగాఁ దెలియఁజేయవలయుం జుండీ."

నేను సంస్కృతమునందుఁగూడ ననుష్టుప్శ్లోకములు చేయ నారంభించి
తిని గాని నాకా భాషయందలి పాండిత్య మత్యల్పమయినదని

భావించి తరువాత మానివేసితిని. మొదట మూయిరువురకును పద్య రూపమునసే యుత్తరప్రత్యుత్తరములు నడచెడికాలములో నే నాయనకు వ్రాసిన యొక యుత్తరమునందు రెండుసంస్కృతశ్లోకములు చేసి వేసినందున పయిపద్యములోని భగిమ యాయనకుఁ గలిగినది. నేను జేసిన సంస్కృతశ్లోకములు కొన్ని మద్విరచితబ్రాహ్మవివాహమునం దున్నవి. చేసిన వాగ్దానప్రకారముగా నిర్ణయింపఁబడిన దినమున మాపాఠశాలామందిరమునం దష్టావధానమును మొదటిసారికంపెఁ గొంచెము హెచ్చుగాఁ జేసితిని. అప్పుడు చేసిన యవధానములివి — 1. కవిత్వము, 2. వ్యస్తాక్షరి, 3. నిషేధాక్షరి, 4. సమస్యాపూరణము, 5. చతురంగవినోదము, 6. చిట్లాట, 7. సంభాషణము, 8. పుష్పపరిగణనము. కవిత్వము పదిమందికి వారువారు కోరినపద్యములో కోరిన విషయమునుగూర్చి యొక్కొక్కయక్షరము చొప్పున విడిచినయక్షరమును మరల నడుగకుండఁ జెప్పితిని. ఆంధ్రగీర్వాణభాషలలో ముప్పది రెండేసి యక్షరములకు మించని పద్యభాగమును శ్లోకమును విడికాగితములమీఁద వ్రాయించి, అక్షరములపైని వరుసయంకెలు వేయించి, కత్తిరించిన ముక్కలను కలిపివేసి కవిత్వము చెప్పునప్పుడు నడుమ నడుమ నేదో యొకముక్క నిచ్చుచురాగా కడపట నన్నిటిని జేర్చి మనసులో వరుసగా కూర్చుకొని వారిచ్చిన వాక్యములను జదివి రెండు భాషలలో వ్యస్తాక్షరి చెప్పితిని. చరణమొకటికి రెండేసిపావులలో వారు నిషేధించిన యక్షరములు విడువుచు వచ్చి యొక్కొక్కయక్షరము చొప్పునఁ జెప్పి పద్యమును పూరించితిని. వారు సమస్యగా నిచ్చిన పద్యపాదమున కనుగుణముగా నర్థము వచ్చునట్లాలోచించి యష్టావధానమధ్యమున నొక్కొక్కచరణము చొప్పునఁ బద్యము చేసి సమస్యాపూరణము గావించితిని. ఈనడుమనే యింకొకమిత్రునితో చతురంగ మాడుచుంటిని; నడుమనడుమ బంటునో మంత్రినో గుఱ్ఱమునో యేనుఁగునో రాజునో శకటమునో త్రోయుచు నేదో యెత్తు

వయుచుండుటతప్ప చతురంగక్రీడయందు నా కేదియు కష్ట మగపడ లేదు. చీట్లాటయు నిట్టిదేగాని వచ్చినపట్లలోనిసంఖ్య లెక్క పెట్టుటలో నించుక కష్టమున్నది. నే నొక్కయాటలోను లెక్క తప్పబెట్ట లేదు గాని నాయెదుటిపక్షువారు వినోదముచూచుసందడిలో లెక్క మఱచి పోవుచువచ్చిరి. మధ్యమధ్య జరిగిన సంభాషణములో నెదుటివా రడిగినప్రశ్నలకు నేను సముత్తరము లిచ్చుచు వచ్చితిని. ఈపను లన్ని యుఁ జేయుచుండిన కాలములోనే నావెనుక నొకరు కూరుచుండి నా వీఁపుమీఁద నప్పుడప్పు డొకపువ్వు వేయుచురాఁగా, ఆపుష్పముల సంఖ్యయు సరిగానే చెప్పితిని. ఈపనియంతయు ముగియుటకు రెండు గంటలకాలము పట్టినది. అష్టావధానము చేయఁగలుగుట ధారణాశక్తి వలన ననుకోక సామాన్యజనులు మంత్రశక్తియని భ్రమించి, కాదని నామిత్రులు చెప్పినను నమ్మక, నా కుచ్ఛిష్టగణపతియుపాసన యున్న దని నేను గోఁచి పెట్టుకొంటినో లేదో యని నావెనుకకువచ్చి కొందఱు చూడసాగిరి. ఇది జరిగినతరువాత రాజమహేంద్రవరములోని మిత్రు లకడ్డఁగూడఁ జేయవలసినదని నన్నడిగిరి. అందుచేత నేనొక భాను వారమునాఁడు రాజమహేంద్రవరమున విశాలమయిన మూయింటి చావడిలోనే యష్టావధానము చేసితిని. నే నష్టావధానము చేయుము నన్న వృత్తాంతము పట్టణములోఁ దెలిసి జనులు గుంపులుగుంపులుగా వచ్చి మూఁగఁ జొచ్చిరి. అప్పుడు తావు చాలక మూవీధితలుపులు మూసివేయవలసివచ్చినది. అష్టావధానము ముగిసినతరువాత తలనొప్పి వచ్చి యారాత్రి నేనెంతో బాధపడితిని. ఊరక పామరుల వేడుక కొఱకుఁ దక్క దీనివలన లోకమునకుగాని నాకుఁగాని నిజమైన ప్రయోజనము లేదని భావించి, తరువాత నెంద రెన్నివిధములఁ బ్రార్థించినను మేదస్సునకు వేదనాకరమైన యష్టావధానమును జేయ మానితిని.

మా వివేకవర్ధని తన కాఱుమాసములు వచ్చినది మొదలు గొప్పవారిలోని దుర్నీతిని మాన్పుటకయి పర్యటింపనారంభించినది. అప్పుడు మా మండలన్యాయసభలోన్యాయవాదిగా నుండినవా రొక రొకవేశ్యకు కన్నెటికము చేయఁగా, వివేకవర్ధని దానిని ప్రకాశపఱిచి యాఫనుని సిగ్గుపడునట్లు చేసినది. ఆ రసికపురుషుఁ డప్పటి కేమియు జేయలేకపోయినను తన్నవమానపఱిచినందునకు మనస్సులో ద్వేషము వహించి పగ తీర్చుకొనుటకయి సమయముకొఱకు వేచియుండెను. అట్లు ప్రతీక్షించుచుండిన సమయము సహిత మూపయినెలలోనే తటస్థించెను. యోగినిగాను భక్తురాలుగాను నుండి యొక సంపన్నగృహస్థునిచేత పూజింపఁబడుచుండిన యొకయామె తా నొక యేకాదశినాఁడు బొండెత్తో స్వర్గమునకుఁ బోయెదనని చెప్పి యానాటిరాత్రి యెవ్వరును జూడకుండఁ బోయి గోదావరిలోఁ బడఁబోయెను. మహాను భావులని పేరు పడయుటకయి కొంద ఱాత్మహత్యకయిన సాహసింతురు గదా. గోదావరియొడ్డున పడవమీఁదఁ గూర్చున్నయత్తఁ డొకఁడు చూచి యామెను బట్టుకొని లోఁతునీటిలోనుండి దరి కీడ్చుకొని వచ్చి యింటికడఁ జేర్చెను. ఈసంగతి నుపవిలేఖకుఁ డొకఁడు వివేకవర్ధనికి వ్రాసెను. ఆలేఖ ప్రకటింపఁబడఁగానే కన్నెటికముచేఁ బ్రసిద్ధికెక్కిన మా న్యాయవాదిగా రాయోగినియందు భక్తితాత్పర్యములుగల పూర్వోక్తసంపన్నగృహస్థునిపక్షమున తమకాయుపవిలేఖకుని పేరు వెం టనే తెలుపవలసిన దనియు లేనియెడల మానష్టమునకయి యభియో గము తేఁబడుననియు నాపేర వ్రాసిరి. ఉపవిలేఖకుని పేరు తెలుపుటకు వలనుపడదని బదులు వ్రాసి, అభియోగము తెచ్చెడుపక్షమున స్వీయం రక్షణార్థమయి యావ్యవహారమును బుజువు పఱుచుటకు వలయుసాక్ష్య మును సమకూర్చితిని. వ్యవహారమునకు దిగినయెడల సత్యము బయలఁ బడునని భయపడి ప్రతిపక్షు లభియోగము తేక యూరకుండిరిగాని

తన్మూలమున ధవళేశ్వరముంలో నున్న యాసంపన్నగృహస్థుని మిత్రులకును నాకును వైమనస్యము సంభవించెను.

నేను ధవళేశ్వరములో నున్న కాలమునం దనఁగా 1875వ సంవత్సరము జూలయి నెలలో బసవరాజు గవర్నరుగారు రాజమహేంద్రవరమునుండి నాయొద్దకు వచ్చి తాము నూతనముగా స్థాపింపఁబోవుచున్న "రాజమహేంద్రవర దేశాపాఠశాలాసమాజ" (Rajahmundry Provincial School Club) ప్రారంభదినమున నన్నక్కడకు రమ్మని యాహ్వానముచేసిరి. ఆయన రాజమహేంద్రవరములో మూవీధినే నివసించువారయినను, మూయిరువురపెద్దలకును మైత్రియు బాంధవము గలిగియున్నను, వీధిలో నొండొరులను జూచుచుండుటయే కాని మా కింతగా పరిచితిలేదు. ఆవర్ధమానసందర్శనదినము మొదలు కొని మూయిరువురకును మైత్రి యారంభమై దినదినాభివృద్ధి నొందుచు రాఁగా, ఆయన యావజ్జీవనమును నాతోడి బద్ధసఖ్యము గలవారయి నేనుబూనిన సమస్తకార్యములయందును నాకు సహాయులయి నాకుడిభుజమువలె నుండెడివారు. ఆయన యప్పటికి ప్రథమశాస్త్రపరీక్షయందుఁ గృతార్థులయి యానూతనసమాజమునకు కార్యదర్శిత్వము వహించిరి. ఆసామాజికులయొక్క ముఖ్యోద్దేశములు నీతివిషయములనుగూర్చి ప్రసంగించుటయు నుపన్యసించుటయు తామూపకారముగా నడుచుకొనుటయు నితరుల నారీతిని నడిపించుటయు నయి యున్నవి. నే నాసమాజములో నొక సామాజికుఁడనుగాఁజేరి, 1875-వ సంవత్సరము ఆగష్టునెల 15-వతేదిని "ఐకమత్యము" నుగూర్చి యుపన్యసించితిని. నాఁడు మొదలుకొని తప్పక ప్రతిభానువారము నాఁడును మధ్యాహ్నము మూఁడుగంటలకు ధవళేశ్వరమునుండి నాలుగుమైళ్లు రాజమహేంద్రవరమునకు నడచిపోయి సాయంకాల మూఁటిగంటలకు సభ ముగిసినతరువాత మరల నొంటిగా ధవళేశ్వరము

నకు నడచిపోవుచుండెడివాఁడను. జనోపయుక్తములైన సభలన్నీ నాకప్పుడంత యుత్సాహజనకములుగా నుండెడివి.

లౌక్యాధికారధూర్వహులయి యున్న వారిదుష్ప్రవర్తనములను వెల్లడి చేయుచు వచ్చుటచేత నాకు విరోధు లంతకంత కెక్కువ కాఁ బొచ్చిరి. ఆకాలమునందు వేశ్యాప్రియులసంఖ్య మేర మీఱి యుండెను. ఆవిషయమయి నేను పత్రికలో మొట్టమొదట పరుషము కాకుండ వ్రాసినదానిలోని కొన్నిపంక్తుల నిట నుదాహరించెదను చూడుఁడు— "ఈకాలమునలో జారిణీసంభోగమే సత్కృత్యమని కొనియాడఁబడు చున్నది. కట్టుకొన్నయాలిని దుఃఖపెట్టి, పరాంగనలఁ గవియువారు గర్హ్యణీయులుగా నెన్నఁబడకున్నారు; మఱి లంజెలు లేనివారు పెద్ద మనుష్యులే కారని గణింపఁ బడుచున్నారు; మీఁదుమిక్కిలి యేక భార్యావ్రతస్థులు పురుషులే కారనియు, నపుంసకులనియుఁ బరిహసింపఁ బడుచున్నారు. ఎల్లరచే గొప్పవారని గౌరవింపఁబడుచున్న ధనికు లయిన యధికారస్థులే వేశ్యల కింటిబంటులయి, వారికి వశవర్తులయి, యాబోగముచానల నాశ్రయించినవారినే గారవించుచుండుటచేత నా ధనికుల యనుగ్రహము నపేక్షించి వారివలన బాగుపడఁ దలఁచి యాశ్ర యించుచున్న వారందఱును అచిరపడఁతుకలయడుగులకు మడుగు లొత్తవలసినవారుగా నున్నారు"— ఈవ్రాఁత యిప్పుడు కొందఱి కతిశయోక్తిగా తోఁచవచ్చునేమోకాని యప్పుడది మహారాజమహేం ద్రవర విషయమున స్వభావోక్తి యనుట కణుమాత్రమును సందే హము లేదు. అప్పటి వేశ్యావలంబులగు మహాపురుషుల నిచ్చటఁ బేర్కొనుట యనావశ్యకము. అప్పుడు న్యాయాధిపత్యము మొదలగు మహోన్నతపదములయందున్న మనవారందఱు నించుమించుగా వేశ్యాదర పరాయణులయి యుండిరని చెప్పుటయే మనప్రస్తుతాంశమునకుఁ జాలియుండును. లౌక్యాధికారధురీణులయి యున్న వారితో పని

నివా రెవ్వరో కాని యుండరు. ఆయధికారులయిండ్లకు స్వకార్యార్థము పోయినప్పుడు వేశ్యల నుంచుకొన్నవారి కెక్కువ గౌరవము; ఉంచుకోనివారికి తక్కువ గౌరవము. న్యాయసభలలో సహితము వారకాంతావల్లభులైన న్యాయవాదులవాదమునం దాదరము; కేవల కులకాంతవల్లభులైన న్యాయవాదుల వాదమునం దనాదరము. అందుచేత ప్రభుసమ్మానముచే ధనార్జనముచేయ నపేక్షించిన న్యాయవాదు లనేకులు వేశ్యలను జేరదీయవలసినవారయిరి. కొన్ని సమయములయం దీయధికారులే శ్లాఘనపూర్వకముగా నొకొక్కవేశ్య నొకొక్కన్యాయవాది కనుగ్రహించుచు వచ్చిరి. అందుచేత మా రాజమహేంద్రవరములోనున్న వేశ్యలు చాలకపోగా, పడపుపడతులకయి ప్రసిద్ధి వహసిన రామచంద్రపురము మొదలైన గ్రామములనుండి కొత్త వేశ్యలు రప్పింపబడిరి. ఆకాలమునందు రాజమహేంద్రవరములో పాఠశాల యనగా వేశ్యల చదువుకూట మనియే యర్థము. వేశ్యల నృత్తగీతాదులకై పెట్టింపబడిన పాఠశాల లప్పు డాపురవరమునం దెన్నియో యుండెను. వేదపాఠశాలలకును శాస్త్రపాఠశాలలకును చిల్లిగవ్వ యియ్యనొల్లని శుద్ధశ్రోత్రియులు సహిత మధికారుల మెప్పునకయి యీవేశ్యలపాఠశాలలకు నెల కయిదులు పదులు రూపాయలు చందా లిచ్చుచుండిరి. ఈ భోగము మేళములు తమతమ పేరులతో వ్యవహరింపబడక -- నాయుడుగారిమేళము, పంతులుగారిమేళము, శాస్త్రిగారి మేళము అని పిలువఁ బడుచుండెను. ఎవ్వరియింట నైన శుభకార్యము వచ్చినపక్షమున, ఈ ప్రముఖులు తమ తమ మేళములను బెట్టవలసినదని సందేశములను బంపుచుండిరి. పత్రికావిలేఖిత్వము పైని బడినందున, ఇట్టి బలవంతుల కపియముగా నీదుర్వ్యాపారమును గూర్చి పలుమాఱు వ్రాయవలసివచ్చినది. కొన్నిసమయములయం దాప్రముఖులు దురాగ్రహావేశపరవశులయి

పత్రికను గొనవలదని చందాదారులతోఁ జెప్పియు, దూషణోక్తులఁ బలికియు, నన్నేమో చేసెదమనియు చేయించెదమనియు బెదరించియు నానావిధముల నన్ను నాపూనికనుండి మరలింపఁ జూచిరి గాని యీశ్వరానుగ్రహమువలన వారికోరికలు సఫలములయినవి కావు. ఒక్కటి తక్కఁ వేశ్యలపాఠశాలలన్నియు నల్పకాలములోనే తీసివేయఁబడినవి. దురభిమానముచేత నిలుపఁబడిన యాయొక్కపాఠశాలయు వేశ్యల మూలమునఁ దదభిమానికి సంభవించిన యాపదవలన నశించినది. పొరుగూళ్ళనుండి వచ్చినవేశ్యలు తమపరివాసక్లేశమును విడిచి మరల స్వగ్రామములకుఁ బోయి సుఖింపవలసినవారయిరి. ఇట్లు దుర్బలునిచేనవలంబింపబడినదయ్యు ధర్మమే కడపట జయమునొందినను, వేశ్యావలంబులకు నాపయిన గలిగిన కోపముమాత్రి మంతశీఘ్రముగా పోలేదు. అప్పుడు నా కెవ్వరికోపమును గణనచేయ నక్కఱలేని స్వతంత్రస్థితియండుండవలె నన్నచింత దృఢముగాఁ గలిగెను. ఉపాధ్యాయత్వము సాధారణముగా స్వతంత్రత కలదే యయినను, స్వదేశస్థులు పాఠశాలాకార్యనిర్వాహకులై యున్నప్పు డదియుఁ బరతంత్రమైన దనియె నాకభిప్రాయము కలిగెను. అందుచేత నుపాధ్యాయత్వమును సహితము విడిచి, పత్రికను నిర్వహించుచు గ్రంథకర్తనయి స్వతంత్రుఁడను గావలెనన్న బుద్ధి నాకప్పు డుదయించెను.

పత్రికాధిపత్యమువలన స్వతంత్రజీవనము చేయఁదగినంత ధనాగమము కలుగునని నా కెప్పుడును నమ్మకములేదు. నాగ్రంథములను పత్రికావిలేఖకులు మొదలైనవారు శ్లాఘించుచు వచ్చుటచేతను, నేను రచించిన పుస్తకములను బహుపాఠశాలలలో పాఠపుస్తకములనుగాఁ బెట్టుటచేతను, గ్రంథకర్తృత్వము వలన స్వతంత్రజీవనోపాయము కలుగు నన్న ధైర్యము కలిగినది. నావ్యాకరణమువలన రెండుమూడు మాసములలో నిన్నూఱు రూపాయలు వచ్చినవి; నా నీతిచంద్రిక

విగ్రహతంత్రిమువలన వేయిరూపాయలు వచ్చినవి. అయినను పత్రికను విడువవలెనన్న బుద్ధి నాకెప్పుడును పుట్టలేదు. పత్రికా ప్రకటనమున కును గ్రంథముద్రణమునకును వలయు ముద్రాయంత్రమును నెలకొల్ప వలయునన్నయభిలాషము నాకు విశేషముగా నుండెను. నామిత్రులై న చల్లపల్లి బాపయ్యపంతులుగారును నేనును గలిసి నూటేసి రూపాయల చొప్పున భాగము లేర్పఱిచి ముద్రాయంత్రమును దెప్పింపవలెనని ప్రయ త్నించి ప్రకటనపత్రికలను ముద్రింపించి ప్రచురించితిమికాని భాగస్థులు తగినంతమంది చేరలేదు. ధవళేశ్వరములో నుండఁగా మునూ్నటయేఁబ దేసి రూపాయలచొప్పున నాఱుభాగములు వేసికొని ముద్రాయంత్ర మును రాజమహేంద్రవరమునఁ బ్రతిష్ఠింపవలెనని మరలఁ బ్రియత్నిం చితిమి. ఈ ప్రియత్నము నామిత్రులైన చల్లపల్లి రంగయ్యపంతుల వారి ప్రోత్సాహమువలన నెఱవేఱినది. అందులో నేనొక భాగస్థుడ నయి నాసహపాఠియు మిత్రుఁడును లక్కవరపు సంస్థానాధిపతియునై న శ్రీరాజా మంత్రిప్రగడ దుర్గామల్లికార్జున ప్రసాదరావుబహాదరుగారి నొకభాగస్థునిగాఁ జేర్చితిని. రంగయ్యపంతులుగారు తమయన్నగారైన రామబ్రహ్మముగారిని, సరిపల్లె గోపాలకృష్ణమ్మగారిని, నాళము కామ రాజుగారిని, పందిరి మహాదేవుడుగారిని, భాగస్థులనుగాఁ జేర్చిరి. ఇట్లు భాగస్థులేర్పడిన తరువాత వేసవికాలపు సెలవులలో నేనొకసారి చెన్న పట్టణమునకుఁ బోయితిని. నేను నీతిచంద్రిక విగ్రహతంత్రిమును రచిం చుటచేత మిక్కిలి సంతుష్టులైన శ్రీమాన్ బహుజనపల్లి సీతారామా చార్యులవారు మొదలైన పండితులు నన్ను మిక్కిలి యాదరించి, నా కయిన వ్యయముల నన్నిటిని దామే భరించి, ఒకనాఁడు సభచేసి నా ఛాయాపత్రిమను దీయించి నాకొక వెండిపాత్రిమును బహుమానము చేసిరి. నే నిప్పుడు మంచినీరు త్రాగుట కుపయోగించునది యప్పుడు వారిచ్చిన రజతపాత్రమే. నేను చెన్నపురిలోనున్న కాలములో వారు

నాయుపచారము నిమిత్తమయి బ్రహ్మశ్రీ మన్నవ బుచ్చయ్య పంతులుగారిని నా కప్పగించిరి. అప్పటినుండి నాకాయనతోడి మైత్రి కలిగి నానాట వర్ధిల్లినది. పచ్చప్పగారి శాస్త్రపాఠశాలలో తెలుఁగు పండితులుగా నున్న మ-రా-శ్రీ, కార్మంచి సుబ్బరాయలు నాయఁడు గారు నాకుఁ జెన్నపురిలోఁ గావలసినవన్నియుఁ గొనిపంపుచుండు టకు వాగ్దానము చేసిరి. నేను మరల ధవళేశ్వరమునకు వచ్చినతరువాత ముద్రాయంత్రమును ముద్రాక్షరములను గొనుటలోను పనివాండ్రను కుదిర్చి పంపుటలోను నా కాయనే సర్వవిధములఁ దోడుపడెను. స్వతంత్రోడనుగా నుండవలెనన్న యభిలాషచేతను, పాఠశాలాకార్య నిర్వాహకసభ్యులలో నొకరికిని నాకును వైమనస్యము కలుగుటచేతను, మఱి కొన్ని కారణములచేతను, నేను ధవళేశ్వరములోని యుపాధ్యాయత్వమును మానుకొని 1876-వ సంవత్సరారంభమున స్వస్థలమగు రాజమహేంద్రవరమునఁ బ్రవేశించితిని.

నేను రాజమహేంద్రవరమునకు రాకమునుపే ముద్రాయంత్రము వచ్చియున్నను, అక్షరములు మొదలగునవి నేను వచ్చిన కొలఁదికాలమునకుఁగాని రాలేదు. అక్షరములు రాఁగానే యేప్రిల్ నెల మధ్యనుండి పని మొదలుపెట్టి మాయింటనే నెలకొల్పఁబడిన స్వీయముద్రాయంత్రమునందే వివేకవర్ధనిని ముద్రింపింప నారంభించితిమి. మాభాగస్వాము లొక్కొకరిచ్చిన మున్నూటయేఁబదేసి రూపాయలును చాలకపోయినందున, ముద్రాయంత్రపరికరములు కొనుటకయి నేనియ్యవలసినదానికంటె నూఱురూపాయలను మొదటనే హెచ్చుగా నిచ్చితిని. ముద్రాయంత్రకార్యనిర్వాహకత్వమును నేను వహించి పని చేయుటకును, నేను పడిన శ్రమనిమిత్తమయి వచ్చిన యాయములో నెనిమిదవపాలు నేనుపుచ్చుకొనుటకును, వచ్చెడు చందాధనము వివేకవర్ధనీ పత్రికావ్యయములకు చాలకపోయెడుపక్షమున శేషమును

ముద్రాయంత్రాదాయము నుండి పెట్టుటకును, పనివాండ్రజీతములు మొదలై నవ్యయములు పోఁగా మిగిలినలాభమును భాగస్థులాఱుగురును సమముగా పంచుకొనుటకును, మొట్టమొదట మాలో మే మేర్పాటు చేసికొంటిమి. అయినను మే మనుకొన్నట్టుగా ముద్రాయంత్రమువలన లాభము రాలేదు. వచ్చిన యాయమును వివేకవర్ధనికి వచ్చినచందాల మొత్తమును గలిపినను పనివాండ్రజీతములకే చాలిచాలక యుండెను. ఒకొక్కనెలలో మాచేతిసొమ్ము సహాత మిచ్చుకోవలసి వచ్చుచుండెను. అప్పుడు స్థలనిధిసంఘముల వారియొక్కయు పురపారిశుద్ధ్య విచారణసంఘములవారి యొక్కయు అచ్చుపను లన్నియు దొరతనమువారి ముద్రాయంత్రములోనే జరుగవలసియుండుటచేత మాకాపని యేదియు రాలేదు. ఇతరులును వివాహాదులయందు శుభలేఖలు వేయించుకొనుట తప్ప మాకు వేఱుపని యేదియు నియ్యలేదు. అయినను వివేకవర్ధనిని ముద్రించుకొనుట కానుకూల్య మధికముగాఁ గలిగినందున నాకదియే లాభముగానుండెను. ఆరంభదశలో భాగస్థులందఱునుగూడి రెండు సారులు లెక్కలు చూచుకొనిరిగాని లాభము లేక చేతిసొమ్మే తగులు చున్నట్టు కనఁబడినందునఁ దామేమైన మరల నిచ్చుకోవలసివచ్చునని తరువాత వారుపేక్షించి యూరకుండుచు వచ్చిరి. నేను వివేకవర్ధనిని బ్రకటింపఁజొచ్చినపిమ్మట నరసాపురములో నామిత్రులగు మిార్షుజాయ తల్లీఖాన్ సాహేబుగారు 'విద్వన్మనోహారిణి' యను తెలుఁగుమాసపత్రికను బ్రికటింప నారంభించిరి. మాయిరువురకు 1874-వ సంవత్సరాంతమునుండి మైత్రియారంభమై యంతకంతకు వృద్ధినొందెను. శ్రీవివేకవర్ధని నొకసంవత్సరము నడపినతరువాత విద్వన్మనోహారిణిని దానితోఁ గలిపివేసి, వివేకవర్ధనిలో నింగ్లీషుకూడఁజేర్చి యింగ్లీషుభాగ మాయన బ్రాయుచుండుటకును తెలుఁగుభాగము నేను బ్రాయుచుండుటకును ఏర్పాటు చేసికొంటిమి.

1876-వ సంవత్సరమధ్యము [జూలయినెల] నుండి వివేకవర్ధనిని పక్షపత్రికనుజేసినడపఁజొచ్చితిని. ఆనెలలోనే "హాస్యసంజీవని"యను పేర హాస్యరసప్రధానమైన యొకమాసపత్రికనుగూడ వివేకవర్ధని కనుబంధముగాఁ బ్రచురింప నారంభించితిని. బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులువారికిని నాకును వాగ్వాదము ముదిరి యన్యోన్యదూషణము కింద దిగెనని యీవఱకే చెప్పితినిగదా. ఆయన పూర్వనాగరికుఁడును, నేనునవనాగరికుఁడను అగుటతప్ప మాయిరువురకును వివాదకారణము వేఱేదియులేదు. వివేకవర్ధనియంతకంతకువృద్ధియై దేశాభివృద్ధికి భంగకరము లైనపూర్వాచారములనుపూర్వపక్షముచేయుచు, దేశాభివృద్ధికరము లైన నూతనాచారములను సిద్ధాంతముచేయఁగడఁగినది. ఆపని పూర్వాచారపరాయణులైనవారి కెవ్వరికిని దుస్సహముగా నుండకపోదు. అట్లయినప్పుడు పూర్వాచారస్థాపనదీక్షాదక్షులలోనెల్ల నగ్రగణ్యులై యపూర్వపత్రికానిశితాసిపుత్రికను చేత ధరించియున్న పంతుల వారికి నాపత్రికను రూపుమాపఁ దలంపు గలుగుట వింతకాదు. మా పట్టణములోని పెద్దలు ప్రయత్నించి విడిచిపెట్టిన యాపనిని పంతులవారు దూరమునుండి నిర్వహింపఁ బూని వివేకవర్ధనిని పరిహసించి తలకొట్లు కలిగించుటకై 'హాస్యవర్ధని' యను నామధేయముతో నొక మాసపత్రికను సంజీవని కనుబంధముగా 1875 వ సంవత్సరాంతమున వెలువఱిచి పంపిరి. ఆపత్రికాముఖపత్రముపైని దంతిముఖుఁడై విఘ్నేశ్వరుఁ డిరుపార్శ్వములయందును మూషకములు తన్ను సేవింప నిలుచుండి తొండవమూడుచుండెను. మా వివేకవర్ధని వారిసంజీవని కంటె వయస్సున చిన్నదగుటచేత బాల్యచాపల్యమును బూని సాహసముచేసి చలింపక తానును పౌరుషముచూప నుపక్రమించెను. అందు చేత 'హాస్యవర్ధని'తోఁ బ్రతిఘటించి పోరాడుటకొరకయి యాంధ్రభాషాసంజీవనికి విరోధముగా నప్పు డుదయించిన పత్రికావుత్రికయే

యీహాస్యసంజీవని. హాస్యసంజీవనిలో "కోదుభాషా సంజీవని" యను భాగమొకటికూడ నుండెను. కోదులనఁగా కొండలయందు వసించెడు భిల్లులవంటి యనాగరికులైన యొకజాతి కొండవాండ్రు. ఈపత్రికా ముఖపత్రముపైని సింహాముఖుఁడై విఘ్నేశ్వరుఁ డిరుపార్శ్వములయందును మార్జాలములు తన్ను సేవింప నిలుచుండి తాండవమాడుచుండెను. ఆవిగ్రహమునకింద ఁ గూర్పఁబడిన శ్లోక మిదిఁ—

"శ్లో. సింహవక్త్రం మహాకాయం, విఘ్నేశ్వరవరాధిపమ్
పశ్య నంజీవనీనాథం, మార్జాలయుగళాశ్రితమ్."

నా బ్రాహ్మవివాహ మీపత్రికయందే ప్రథమమున వెలువడ నారంభించెను. అట్టి వ్రాత కదియే తెలుఁగుభాషయందు మొదలగుటచేత నాదినములయం దెక్కుడఁ జూచినను మూఁకలుగట్టి జనులు హాస్యసంజీవనిని ముఖ్యముగా నందులో బ్రాహ్మవివాహమును జదివి యానందించుచు వచ్చిరి. రెండేండ్లకుఁ దరువాత నే నొకసారి బందరు పురమునకుఁ బోయినప్పు డొకబ్రాహ్మణబాలిక బ్రాహ్మవివాహమును మొదటినుండి తుదవఱకును నప్పగించి నాకాశ్చర్యము కలిగించినది. తన రెండవయేట హాస్యవర్ధని యదృశ్యముకాఁగా మాహాస్యసంజీవనియు పుస్తకరూపమున నదృశ్యమై వివేకవర్ధనిలో నంతర్భాగముగాఁ బ్రవేశించి దురాచారదుర్నీతిభంజనమునం దెంతో పనిచేసినది. ఈయుపకారమునకు హేతుభూతులు శ్రీపంతులువారే యైనందున నేను వారికిఁ గృతజ్ఞతాపూర్వకములైన యభివందనశతము లర్పించుచున్నాను. ఆంధ్రభాషాసంజీవనిలోని పూర్వాచారపోషకవ్యాసముల హేతుదౌర్బల్యమును ప్రకాశముచేయుట కనఁగా "స్త్రీలకు విద్య కూడదు" అను నిట్టివ్యాసము లాపత్రికయందు పొడచూపఁగానే తోడనే తత్ఖండనముగా నందలియుక్తులనే గైకొని "పురుషులకు విద్య

కూడదు" అను నిట్టివ్యాసములను వ్రాసి మొదటిదానియందలి హేత్వాభాసములను లోకమునకుఁ బ్రకాశముచేయుట కోదుభాషా సంజీవనియొక్క పనిగా నుండెను. స్త్రీలకు విద్య కూడదన్నదానికి ప్రతిగాఁ బ్రకటింపఁబడిన యొక చిన్నవ్యాసమును చూడుఁడు.—

"పురుషులకు విద్యకూడదు— మాపూర్వ్వు లెప్పుడున్నూ విద్య చదువుకోలేదు. కాఁబట్టి విద్యాభ్యాసము పూర్వాచార విరుద్ధము. పూర్వాచారవిరుద్ధమైన పని యెన్నటికిన్ని చెయ్యరాదు. యుక్తిచేత చూచినా, విద్య నేర్చుకోవడంవల్ల చాలా నష్టాలు కనఁబడుతూవున్నవి. ఇప్పుడు కోర్టులోలపుట్టే తప్పుదస్తావేజులున్నూ దొంగపత్రములున్నూ చదువుమూలంగానేకదా పుట్టుతూవున్నవి. ఎవరూ చదువుకోని పక్షమున తప్పుదస్తావేజు లేలాగుపుట్టును? బుద్ధిమంతుల కందఱికీ తెలుసును. కాఁబట్టి మేము యీ విషయము లోఁ విస్తరించి వ్రాయవలసిన పనిలేదు. ఈవక్రదృష్టాంతమే పురుషులకు విద్య కూడదనుటకు చాలినంత పరిబలయుక్తిగానున్నది. విద్య చదువుకోవడంవల్ల ప్రయోజనమేమి? పూర్వకాలవువారందరూ విద్య చదువుకోకపోయినందుచేత చచ్చిపోయినారా? చదువుకోకపోతే జీవనం జరగదా? కాలుమీఁద కాలువేసుకొని కలిగిన మాత్రంలో సుఖంగా కాలక్షేపం చెయ్యలేక, తీరికూర్చుండి విద్యపేరు పెట్టుకొని వృథాగా శ్రమపడడం యెందుకు? దొరతనంవారు మనగ్రామాలలో బళ్లు పెట్టించి పిల్లవాళ్ళను పాడుచేస్తూయుండగా దేశాభిమానంగల వారందఱూ చూస్తూ వూరుకోవడం న్యాయమా? దొరతనంవారికి అందరూ చేరి మాకు విద్యవద్దని మహాజరు అర్జీలను పంపించుకోరాదా? పెద్దలందఱూ సభచేరి, మనశిష్టాచారానికి విరోధంగా చదువుకొనేవారిని వెలివేస్తామని గట్టిగా కట్టుదిట్టములు యేర్పఱిచి విద్యమాన్పరాదా? ఇంగ్లీషువారు చదువుకొని బాగుపడలేదా అంటారేమో, వారు తెల్లని

హారు; మనము నల్లనివాళ్ళము. మనకు విద్యయెందుకు? హిందువు లందరూ చదువుకోవడం లేదా అంటే, వారికీ మనకూ చాలా భేదం వున్నది. వారు గ్రామాలలో వుండేవారు; మనము కొండలలో వుండే వాళ్ళము. కాబట్టి మనకు చదువు పనికిరాదు. పూర్వపువాళ్ళు యీ మాత్రం యెరగకనే విద్యమానివేసినారా? వారికంటె యిప్పటివాళ్లు మహాబుద్ధిమంతులా? ఇటువంటివిపరీతబుద్ధులు పుట్టుచున్నవిగనుకనే యీ కాలపువాళ్ళందరూ అల్పాయుష్మంతులుగా వుంటూవున్నారు."

నేను ధవళేశ్వరమును విడిచి వచ్చినతరువాత మరలా బనిలోకి ప్రవేశింపవలెనన్న యుద్దేశము లేకపోయినను, 1876-వ సంవత్సరము నవంబరు నెల మొదటితేదిని రాజమహేంద్రవరమునందలి రాజకీయ స్త్రీపాఠశాలలో నెలకిరువదియైదు రూపాయల జీతముగల యాంధ్ర ద్వితీయోపాధ్యాయపదమునందు గుదురవలసినవాడ నైతిని. మొట్ట మొదట నాకీపనిని దయచేసెద మని మెట్కాఫుదొరగారు మహా రాజశ్రీ, పారసీ శ్రీనివాసరావు పంతులుగారిచేత వర్తమానము పంపి నప్పుడు నాకక్కఱ లేదని నిరాకరించితిని. ఈసంగతి తెలిసి నాబంధువు లును మిత్రులును నన్ను చీవాట్లుపెట్టి, స్వస్థలములోనున్న యాపని కొప్పుకొమ్మని బలవంత పెట్టిరి. తరువాత వారిహితబోధ యుక్తమయి నదని భావించి, పనియిచ్చెదమన్నప్పుడు వలదని నిరాకరించిన నేనే మరలఁబోయి యాపనిని నాకియ్యవలసినదని ప్రార్థించితిని. నాప్రార్థన యంగీకరింపఁబడినది. అప్పు డా పాఠశాలలో ప్రథమశాస్త్రపరీక్షితర గతి మాత్రమేయుండెను. నేను పనిలోఁ బ్రవేశించిన తరువాత రెండు మాసములకు 1877-వ సంవత్సరారంభమునందు మాపాఠశాలలో పట్టపరీక్షితరగతికూడ పెట్టఁబడెను. నాయుపాధ్యాయత్వమునుగూర్చి నేఁ జెప్పవలసిన దేదియులేదు. నాకప్పుడు పలువురు క్రొత్తమిత్రు లయిరి. ఈవఱకున్న వారు గాక పత్రికా నిర్వాహణాదికమునందు నాకు

నూతనముగా మిత్రులైన బుర్ర రాజలింగముశాస్త్రిగారును, తోడు పడఁ దొడఁగిరి. నాబాల్యసఖులైన చల్లపల్లి బాపయ్యపంతులుగారును, ధవళేశ్వరములో నున్న కాలములో మిత్రులైన బసవరాజు గవర్రాజు గారును ధవళేశ్వరములోనున్నప్పుడు నాయొద్దకుఁ దఱచుగా వచ్చుచు నాతో మైత్రివాటించిన యేలూరి లక్ష్మీనరసింహముగారును, నాకాప్తులును పత్రికా నిర్వాహణమునందు సహాయులు నగుచుండిరి. విశాఖపట్టణమండలమునుండి క్రొత్తగావచ్చి మామండల న్యాయసభలో న్యాయవాదులైన చిర్రావూరి యజ్ఞన్నశాస్త్రిగారును నాకు మిత్రులయి పత్రిక కెప్పుడైన వ్రాయుచుండెడివారు. నాకు మిత్రులనేకులున్నను, ఒక్కపాఠశాలలో నుండుటచేత నేనును బసవరాజు గవర్రాజుగారును, బుర్ర రాజలింగముశాస్త్రిగారును ఏలూరి లక్ష్మీనరసింహముగారును సదా కలసిమెలసియుండి యత్యంత మైత్రిగలవారమయి పత్రికలో వ్రాయు విషయములను గూర్చియు మాన్పవలసిన దురాచారములను గూర్చియు నాలోచించుకొనుచుండెడివారము. ఈ నలుగురిలోను నేను నాయకుఁడను. వారిలో నిరువురు కొంతకాలము పాధ్యాయులుగా నుండినను, అప్పుడు తక్కిన ముగ్గురును విద్యార్థులుగాను నే నొక్కఁడనే యుపాధ్యాయుఁడనుగాను ఉంటివిు. పత్రికలో మేము వ్రాసిన దానివలన మనసు నొచ్చినవా రందఱును మమ్మ్ము దుష్టచతుష్టయమని పిలుచుచువచ్చిరి. ఆకాలమునందు మావివేకవర్ధని చేసినపనుల నన్నిటని వివరింపఁ బూనినచో బుస్తకములు నిండవలసియుండును. కాఁబట్టి వానినన్నిటిని విడిచిపెట్టి వానిలోని రెండుమూఁడు ముఖ్యాంశములను మాత్రమిం దుదాహరించెదను.

వసూళ్ళు వేయుట యనఁగా వివాహాదిశుభకార్యములయం దాహూతులయి చూడవచ్చిన పెద్దమనుష్యులందఱును భోగమువేళ మునకు భూపాయకు తక్కువకాకుండ నొసఁగు లొసఁగెడియాచార

మాకాలమునందు మాపార్శ్వములలో సర్వసాధారణమై యుండెను. ఎవ్వరయినను తాంబూలములకు వచ్చినవారు వేశ్యల కొసఁగులు వేయకుండుట యెంతో యవమానకరముగా నుండుచుండెను. కాఁబట్టి పెద్దకుటుంబమును భరింపవలసినవాఁడయి రిక్తుఁడుగా నున్నవాఁడు సహిత మెంత తక్కువ జీతములోనున్నను చెంబో ముంతో తాకట్టు పెట్టి యప్పుచేసి తెచ్చియైనను రూపాయకు తక్కువకాకుండ బోగము మేళమునకు తప్పక ముడుపుచెల్లించి రావలెను. కొంద ఱొకానొక ప్పుడు వేశ్యలకొసఁగులు సమర్పింపశక్తులుగాక యేమో సాకులుపెట్టి మిత్రబాంధుబృందముల మందిరములకు శుభకార్యములకుఁ బోవక తప్పించుకోఁగలిగినను, అట్టివారు సహితము తప్పించుకో శక్తులుగాక యధికారపిశాచావేశమత్తు లయినవారియిండ్లకు తప్పకపోయి వేశ్యలకు కట్నములను సమర్పించిరావలసినవారుగా నుండిరి. పిలిచినప్పు డధి కారులయిండ్లకుఁ బోనిపక్షమున సన్నగాండ్రి కాబలవంతులముందఱి గ్రామములో కాపురముచేయుటయే దుర్ఘటముగా నుండెను. అది యెట్లందురేమో వినుఁడు. ఆకాలమునందు మాపట్టణమునందే యొక దండవిధాయి యుండెను. అతఁడేవేవోమిషలు కల్పించి నెలకు రెండు సారులైనను తనయింట బోగము మేళములు పెట్టి గానవినోదము ననుభ వించుటకై యూరనున్నవారి నందఱి నాహ్వానము చేయకుండెడివాఁడు కాఁడు. ఆసభల కెవ్వరైనను పోకయుండిరా మరునాఁడు వారియింటి ముందఱ పెంటయున్నదనియో ముఱికినీరు వీధిలోనికి వచ్చినదనియో యామందభాగ్యు లేదో యభియోగముపైని సభలకీడ్వఁబడి కొన్నాళ్లు పనిచెడి తిరిగినమీఁదట వేశ్యల కియ్యవలసిన యొక్కరూపాయకు బదులుగా నాలుగురూపాయలు ధనదండన మిచ్చికోవలసినవా రగు చుండిరి. ఇటువంటి యధికారులు కొందరు తమయింట వచ్చెడు వసూ ళ్ళలో సగముమాత్రమే వేశ్యల కిచ్చుటకును తక్కిన సగమును తామే

గైకొనుటకును వేశ్యలతో నేర్పాటుచేసికొని యీవిధముగా నెల కిన్నూఱో మున్నూఱో గడించుచుండిరి. పదిరూపాయలపనిలోనున్న వారు కొన్నిసమయములయం దొక్కనెలలో నాలుగోయైదో రూపాయ లధికారులయిండ్లలో వేశ్యలనిమిత్త మపాత్రనిర్బంధదానములుచేసి యీనెలలో భార్యాపుత్రాదులతో నింట నర్థభోజనముతో దృప్తి నొందనవలసినవా రగుచుండిరి. ఈదురాచారమును నివారించుటకయి సభలు చేయించి మావివేకవర్ధని యెంతో పనిచేసినది. ఆసభలలో కడపటిదానినిగూర్చి 1878 వ సంవత్సరము జనవరిపత్రికలో బ్రికటింపఁబడిన పర్యవసానము నిందుఁ బొందుపఱుప ననుజ్ఞ వేఁడు చున్నాను.—

"కడపట నీకమునందు వివాహాదులయందుఁ దాంబూలములు పచ్చువారు వసూళ్ళు వేయు దురాచారమును మాన్పించుట ముఖ్య కార్యమని నిశ్చయింపఁబడినది. అప్పు డానభకువచ్చిన పెద్దమనుష్యు లందరును తా మీకమున దెక్కడకు తాంబూలమునకు వెళ్ళినను వసూళ్ళు వేయమనియు, తమయిండ్లలో శుభకార్యములు జరిగినయెడల నితరులు వసూళ్ళు వేయకుండు ప్రయత్నము జేయుదుమనియు, ఎవ్వరైనను వేసినయెడల వారిని తమయిండ్లకు తాంబూలము లకుఁ బిలువఁగూడదనియు వారి యిండ్లకు తాము తాంబూ లములకు వెళ్ళఁగూడదనియు, ఎవ్వరైనను వెళ్ళినపక్షమునను పిలిచిన పక్షమునను ఆ వెళ్ళిన పిలిచినవారివిషయములోఁగూడ నా ప్రకారమే జరిగించవలసినదనియు, అట్టివారిలో నెవ్వరైనఁ బశ్చాత్త ప్తులయి మరల నీసమాజములోఁ జేర నిచ్చించినయెడల సామాజికు లలోఁ బదిమందికి తక్కువ కాకుండఁ జేరినసభలో క్షమార్పణము చెప్పుకొనుదురేని మొదటిపర్యాయము సమాజములో మరలఁ జేర్చ్ప బోఁబడవచ్చుననియు నిబంధనలను వ్రాసికొని దానికిందఁ దమచే

పూర్ణిళ్ళను జేసి, ఈపద్ధతులను గ్రామముగా నడిపించువిషయమైన శ్రద్ధను పుచ్చుకొనుటకును ఆయాసమయములయందు విశేషసభలు కూడవల సినయెడల సభికులకు యుక్తకాలమున దెలిపి వారిని రప్పించుటకును, ఈపత్రికాధిపతినే కార్యదర్శిగా నియమించిరి."

మనవారిలో ననేకులు వాగ్దానము నెంతశీఘ్రముగా జేయుదురో యంతశీఘ్రముగానే దాని నతిక్రమింతురు. వసూళ్ళవిషయమున మే మొడంబడిక చేసికొన్న కొన్ని దినములలోనే మాయూర నొక గొప్పగృహస్థునియింట నుపనయనమహోత్సవము నడచినది. మానమాఖ్యలో సంతకము చేసినవారే యొకరాయుత్సవమునకుఁ బోయి యచ్చట బోగముమేళమునకు వనూలు చదివించి వచ్చిరి. నా పాఠసంగతి మాపాఠశాలలోని విద్యార్థులవలనఁ దెలిసినది. నేను సాయం కాల మైదుగంటల కింటికి రాఁగానే యాగృహస్థునకు నేను విన్న వార్తను దెలుపుచు, నేను విన్నదే నిజమైనయెడల మన యొడంబడిక లోని దండననిబంధనలను పరివృత్తికిఁదీసికొని రావలసియుండునని వ్రాసి పంపి సాయంతనవిహారమునకుఁ బోయితిని. మాకట్టుపాటును మాఱిన యతఁడు దైవికముగా నగరపారిశుద్ధ్యవిచారణసంఘసభ్యులలో నొకరగు బెజగము సోమయ్యగారను పెద్దకోమటి యగుట తటస్థించినందున, నాపకటన పత్రికవలనఁ గలుగవలసినసత్ఫలము తోడనే కలిగినది. నాపత్రికను జూడఁగానే యతఁడు భయపడి, నేను రాత్రి యేడుగంటల కింటికి మరల వచ్చునప్పటికి మావీధియరుగుమీఁదఁ గూరుచుండి యుండెను. ననున్నఁ జూడఁగానే యతఁడరుఁగు దిగి నిలుచుండి దండము పెట్టి, తా నొడంబడికను బుద్ధిపూర్వకముగా నతిక్రమింపలేదనియు, అందలి నిబంధన లెప్పటినుండి వ్యవహారములోనికి రావలయునో కాల నిర్ణయ మేర్పఱుపఁబడి యుండక పోవుటచేత నట్టియేర్పాటు జరిగిన దినమునుండి వసువులొసఁగుట మానవలెననుకొంటిననియు, సమాధా

నము చెప్పి తీర్మింప వేఁడుకొనెను. ఆరంభదశలో నెక్కువ తీవ్రత్వ మగఁబడిచినయెడల నున్న బెట్టుకూడఁ జెడునని మనస్సులో నెంచుకొని ఆతఁడు చెప్పిన సమాధానమును తీర్మానమును కాగితముమీఁద వ్రాయించి పుచ్చుకొని, జరిగిన వృత్తాంతమంతయుఁ దరువాత సమావేశమైనసభలో సభవారికి నివేదించితిని. మీఁదినయెడలఁ దమవిషయమునఁ గూడ నిట్లే జరగునన్న భయముచేత మాయొడంబడికలో వ్రాలు చేసినవారెవ్వరును తరువాత నొసఁగు లియ్యలేదు. మాప్రతిపక్షులైన వేశ్యాప్రియులు వసూళ్లుండ వలసిన యావశ్యకమునుగూర్చి మాసభలలో పరిసంగించుటయేకాక యందు విఫలమనోరథులైన తరువాత్ఁ దమలోఁ దాము వేఱుగ సభచేసి, మేముచెప్పిన యుక్తులనాక్షేపించుచు నొకపత్రికను వ్రాసి, వసూళ్ళు వేయుట కర్తవ్యమని సిద్ధాంతముచేసి, దానియందు సంతకములు చేయుటకయి తగుమనుష్యులకుఁ బంపిరి. ఈపనిలో మావివేకవర్ధనికి హాస్యసంజీవని తోడయి ప్రతివాదుల యుక్తాభాసములను బరిహసించి, మాప్రతిపక్షులైన వేశ్యాజనాభిమాన మాననీయులను సిగ్గుపడునట్లు చేసెను. పలువురు వసూళ్లు మాని ధనలాభము నొందుచున్నప్పుడు కొందఱుమాత్రము వసూళ్ళు వేయుట గౌరవముగాఁ గాక కేవలవ్యర్థవ్యయముగాఁ గనబడినందున, క్రమక్రమముగా మొదట మాలోఁ జేరనివారు సహితము సభలో వేశ్యాలకు వసువు లొసంగుట మానివేసిరి. ప్రతిపక్షుల యుక్తిరత్నములును మాహాస్యసంజీవని పరిత్యక్తులును గొందఱికుఁ గొంతవినోదకరముగా నుండ వచ్చునని మామండలన్యాయసభలోని యొక మొదటి తరగతి న్యాయవాదిగారు చేసినవర్ణనలోని కొంతభాగము గల హాస్యసంజీవనీ వ్యాసము నొకదాని నిందుఁ జూపుచున్నాను—

సదాచారప్రతిష్ఠాపనము

ఈమధ్య వసూళ్ళువేయుపద్ధతి పోయినందున వేశ్యలకు కలిగిన నష్టమునుబట్టి జగత్ప్రళయము సంభవించునని భయపడి, లోకోపకారార్థము దయార్ద్రహృదయులయిన వేశ్యాభిమానులగు పూజ్యులు కొందఱు పూర్వాచారమును మరల నుద్ధరించి శాశ్వతకీర్తిని సంపాదింపవలెనని, స్వవాదోపబలార్థముగా నేడు పుటలగ్రంథమును వ్రాసి దానిక్రింద తమపక్షమువారిచేత సంతకములు చేయించుచున్నారు. ప్రశ్నోత్తర రూపముగా వారు వ్రాసినగ్రంథము మహాసముద్రముంబోలె నున్నందున హాస్యసంజీవని సమగ్రముగా దాని నెల్లరకును జూపలేకపోయినను, దానియందలి హేతురత్నములఁ గొన్నిటి నేరి వారలంకరించిన మృదువచోభూషణములతోనే యెల్లవారల చూడ్కులను మిఱుమిట్లు గొలుప నెంచినది. ధీరులారా! జడిసికొనకుఁడు—

పంచరత్నములు.

"బ్రాహ్మడికి గాని పండితులకుగాని యి స్తేఫలంగాని భోగం వాళ్ళకు యివ్వడం వుణ్యమా పురుషార్థ మా అగత్యంవుంటే రహశ్యంగా యివ్వ కూడదా"

"బ్రాంహ్మణులు వగయిరాలకు శుభాశుభ కార్యములకు యేవయినా ఫలం దొరుకుతుంది. యీభోగంవాళ్ళకు శుభకార్యంకు మాత్రమే దొరుకుతుంది. యితర వర్ణములువార్కి సహా ధర్మంచేస్తూ యిచ్చేవార్నికూడా భోగంవాళ్లకు వద్దు అనడం న్యాయంకాదు. గొప్ప ఘరానా గల మనిష్యి రహస్యంగా యివ్వడం యట్లా తటస్థ మవుతుందిగా కాదు"

"యీప్రకారం కొన్ని గ్రామాదులలో యట్లారద్దు అయినది"

"యేగ్రామం పద్ధతి ఆగ్రామంకు జర్గవలశ్నిది. వకరు జబ్బుపనిచేస్తే రెండోవారుకూడా జబ్బుపని శాయవలశినదా. యిదిగాక వారుయే హేతువచ్చానయినా రద్దుపర్చినయెడల అందుకు తగిన ప్రతిఫలం కనపర్చె వుందురు."

"బోగంవాళ్ళు లేక పోతె కార్యములు కావా"

"భజింత్రీలులేకపోయినా అవుతవి. బోగంవాళ్లు లేకపోతె సంసార్లు చెడిపోతారు. గుడిశేటివాళ్లు విస్తరిస్తారు. రేపు కెజులు యడల్ ట్రేకెజ్లు విస్తరించుతవి"

"బోగంవాళ్లయందు యింత్త అభిమానం యెందుకు వుండవల శ్నిది. వక బ్రాహ్మడి యందు వుండకూడ దా. వీళ్ళ కులవృత్తి వల్ల విశేషంగా సంపాదించడముకు అవకాశం కల్గివుండగా వస్గులు యందుకు యివ్వవలశినది."

"వీళ్ళ కులవృత్తివల్ల వీళ్ళకు జీవనం జర్గదు. మనలో సహా వక గ్రహస్తుకు యీనాంలున్ను నవుఖరిన్ని వ్యవహారమున్ను వున్నప్పటికీ సాలు గకి రు 3-శ చొ॥ యిటువంటి వస్గులు యివ్వడముకే యిబ్బంది అని ఆలోచిస్తూ వున్నాము. ఇటువంటి సంగతిలో బోగంవాళ్ళకు అడో వృత్తి అనగా యీవస్గులవల్ల జర్గే ఆధారం పోతే యట్లా వాళ్లు జీవిస్తారు. వాళ్ళ కుటుంబాలు యట్లా వృద్ధి అవుతవి. ఇదిగాక వాళ్ళ కులవృత్తివల్ల వచ్చే ఖాయిలాలకె అటువంటి సొమ్ము చాలదు. పూర్వపు మామూలుకు వ్యతిరేకం వస్తుందేమో అనిగాని వాళ్లు యందు భక్తివుండికాదు. యిదిగాక వుత్సవములు పడిపోకుండా వుండడముకున్న కారణం"

"బోగంవాళ్లు లేకపోతె యేమినష్టం."

"అనేక ఖర్చులుచేసె వక గొప్పగ్రహస్తు సాలుగకి వస్గులకింద రు. 3-శ ఖర్చు చేస్తే యేమినష్టం. అట్లానష్టంలేదు సరేకదా బంధువుల్కు విరోధములు వుండవు. క్షేమాపణలు వుండవు. బోగంవాళ్ళ విద్యలు వృద్ధిచేసినవారము అవుతాము. యిదిగా గుడిశేటివాళ్లు విస్తరించరు. గన్క బోగంవాళ్లు వృద్ధికాకపోతె అదే నష్టం."

ఈపయిని తీసికొన్న హేతువులే మంచివని మేమిందు గ్రహిం పలేదు. వారు వ్రాసిన యిరువదినాలుగు హేతువులను ఒకదాని నొకటి మించియే యున్నవి. కాబట్టి వానిలో నేవిగైకొనవలెనో తోచక, అన్నిటిని గైకొన స్థలముచాలక ఈయయిదింటినిమాత్ర మిందు పొందుపరచినాము.—హాస్యసంజీవని 1878-వ సం॥ మార్చి.

వాలేస్‌దొరగారు మాకప్పుడు మండలన్యాయాధిపతిగా నుండిరి. ఆరంభదశలో నొకరిద్దఱు ప్రొడ్వీవాకులు తమ్మాశ్రయించియున్న వారికిఁ గొందఱికి న్యాయవాది పట్టాలనిమ్మని వ్రాసిరికాని పరీక్షాసిద్ధులుకారన్న కారణముచేత మామండలన్యాయాధిపతిగారు వారికి పట్టాల నియ్యలేదు. అయినను మామండలన్యాయాధిపతిగా రటుతరువాత పరీక్షా సిద్ధులు కానివారికి కొందఱికి పట్టాల ననుగ్రహించిరిగాని యొక ప్రొడ్వీవాకుఁడు వ్రాసినమీఁదట నిచ్చినపట్టాలను మరల లాగుకొనిరి. అంతట నొక కొత్తసిరస్తాదారు వచ్చెను. ఈయన మంత్రిత్వకాలములో న్యాయవాదిపట్టా లెల్లవారికిని కొల్లలుగా నీయఁబడఁజొచ్చెను. మొట్టమొదట న్యాయవాదులయొద్ద లేఖకులకుమాత్రమే పట్టాలియ్యఁబడెను; తరువాత న్యాయవాదులయొద్దనుండి యోగ్యతాపత్రికలను దెచ్చుకొన్నవారి కందఱికిని పట్టాలియ్యఁబడెను. ఇట్లు కొన్నిమాసములలో దాదాపుగా నెనుబదిమందికి పట్టాలను బడయుభాగ్యము లభించెను. వీరిలో నొక్కరును పరీక్ష నిచ్చినపాపమునఁ బోయినవారు లేరు; పెక్కండ్ర కింగ్లీషుభాషావాసన యైనను లేదు ఇట్లు పదిమందికి మండలన్యాయసభలోను, డెబ్బదిమందికి ప్రొడ్వీవాకన్యాయసభలలోను పట్టాలు లభించినవి. ఎక్కడనో యెవ్వరోకాని లోకములో సాధారణముగా లాభములేనిపనిలోఁ బ్రవేశించువారుండరు. అందుచేత మామండలన్యాయసభలోని న్యాయవాదులు కొందఱు తా మావఱకంతఁ ధనార్జనము చేయఁగలిగినవారు కాకపోయినను యోగ్యతాపత్రికా ప్రదానమూలనమున ధనసంపాదనము చేయఁగలవారైరి.

దేవుఁడు వర మిచ్చినను పూజారి వర మియ్యఁడన్న సామెత సుపరిసిద్ధమే కదా! పైయట్లు చౌకగా యోగ్యతాపత్రికలను సంపాదించుకొనినవారికి సహితము కొందఱకు పట్టాలు రాకుండెను. వారివిన్నపములు దొరగారిని జేరుటకయి మధ్య నింకొకముడుపు చెల్లింపవలసి యుండెను. ఈ రెండవ ముడుపును చెల్లింపనివారి పేరులు మండలన్యాయాధిపతిగారి సమక్షమునకుఁ బోనే పోవు. ఈ యుక్తిమమును సహింపక మా వివేకవర్ధని పరీక్షోత్తీర్ణులు కానివారికి పట్టాల నిచ్చుట యన్యాయమని ఘోషింప నారంభించెను. దాని మొఱ్ఱను విని 1878 వ సంవత్సరాంతమున నున్నతన్యాయసభవారట్లు పట్టాలేల యియ్యఁబడినవో తెలుపవలసినదని మా మండలన్యాయాధిపతిగారి నడిగిరి. న్యాయవాదిపట్టాలవిషయమునఁ గొన్ని ముఖ్యాంశములను దెలుపుటకయి 1879 వ సంవత్సరము జనవరినెల 21 వ తేది మధ్యాహ్నము మూడుగంటలకు తమన్యాయసభకు రావలసినదని మా మండలన్యాయాధిపతిగారు గతదినము మధ్యాహ్నమున నా కాజ్ఞాపత్రమును బంపిరి. పట్టాలవిషయమున నేమో చెప్పవలసియుండుమనని నా కాయాజ్ఞాపత్రికవలన బోధపడినను, ఉన్నతన్యాయసభవారావిషయమున మండలన్యాయాధిపతిగారి నడిగినవార్తగాని నేను జెప్పవలసినవిషయ మేమో యదిగాని నాకుఁ దెలియలేదు. అందుచేత నే నేమిచెప్పవలెనో యేమి చేయవలెనో నాకేమియుతోఁచలేదు. ఇంగ్లీషుభాగమునకు ముఖ్యముగా వ్రాయుచు నాకుఁ బ్రాణమిత్రులుగా నుండిన గవర్నరాజుగారైనను నాకాలోచనచెప్పుటకప్పుడు పట్టణములో లేక పట్టపరీక్ష నిచ్చునిమిత్తమయి చెన్నపట్టణమునకుఁ బోయియుండిరి. గవర్నరాజుగారు గాక యింగ్లీషుభాగమున కేలూరి లక్ష్మీనరసింహముగారును, అప్పుడప్పుడు చిర్రావూరి యజ్ఞన్న శాస్త్రులుగారును వ్రాయుచుండిరి. నాకాజ్ఞాపత్రిక వచ్చినఁగతి యూరనంతటను ప్రకటనముకాఁగా ననుఁజూచుటకయి నామిత్ర

లైన కన్నముదొడ్డి పార్థసారథినాయఁడుగారును ఏలూరి లక్ష్మీనరసిం హాముగారును మాయింటికి వచ్చిరి. మేము ముగ్గురమును గలసి యప్పుడు చిరాగ్గిరూరి యజ్ఞన్నశాస్త్రిగారి యింటికిఁ బోయితిమి. ఆజ్ఞాపత్రికను జూచి యాయనయు విస్మయపడెనేకాని నా కేమియు తగిన యాలోచన చెప్పలేకపోయెను. అప్పటికి సాయంకాల మైనది. పోఁతగట్టుమీఁద గోదావరియొడ్డున నడవవలెనని మేము నలుగురమును బైలుదేఱితిమి. తాత్కాలికముగా మండలన్యాయసభలో సిరస్తా దారుగానుండిన కాజ రామకృష్ణారావుగారు దారిలో మా కెదురు పడిరి. ఆవఱ కాయన నాకు పరమమిత్రుఁడుగా నుండినందున, ఆయన వలన సర్వేమును దెలియునన్ననిమ్మకముతో నే నాయననుబలుకరించి తిని. ఆయన నామాటవినిపించుకోక యజ్ఞన్నశాస్త్రిగారివంకఁజూచి "నే నిప్పుడు మంత్రిస్థానమునందున్న యధికారినగుటచేత వీండ్రకడ నేమియుఁ బ్రచురము చేయఁగూడదు. ఇప్పుడు సర్వేమును అగ్నిహోత్ర ముఖమునఁబడి మండుచున్నది. వీండ్రిప్పుడు మీయాలోచనను గోర వలసినదే" అని పలుకుచు నిలువక గర్వముతో నడచిపోయెను. ఆమధ్యాహ్నమున నాకుఁ బంపఁబడిన యాజ్ఞాపత్రికవ్రాత యీయ నదే. నాఁడు సూర్యగ్రహణమగుటచే న్యాయసభకు సెలవు. అందుచేత నీయనయే యాజ్ఞా పత్రికను దొరగారియింటివద్ద స్వయముగావాసి సంతకము చేయించి నాకుఁ బంచివచ్చి యిట్లు సాయంకాలసంచారా ర్థము వెడలెను. ఈయన నాటిప్రాతఃకాలమువఱకు ప్రతిదినమును తప్పక మాయింటికి వచ్చుచు, నాకుఁ బరమాప్తునివలె నటించి యన్ని సంగతులను నావలనఁ దెలిసికొనుచు, నాతోఁ గలసిమెలసి తిరుగుచుం డెను. నేనే పత్రికాధిపతినని చెప్పి దొరగారికి కోపము తెప్పించి యాజ్ఞాపత్రికను వ్రాయించి పంచిన మహానుభావుఁడితఁడే. వివేకవర్ధ నికి భయపడి పైకి మిత్రులవలె నటించుచు లోపలద్వేషించుచు నము

యము వచ్చినప్పుడు నాకు చెఱుపు చేయఁగోరుచుండెడు కపటనాటకు లీయనవలెనే యనేకులుండెడివారు. నేనందఱిని నిజమయినమిత్రు లనియే నమ్మెడివాఁడను. దండవిధాయులు న్యాయాధిపతులు మొద లయినవారిమీఁద వ్రాసిన నూరక పోవునా, ఎప్పుడో యొకప్పుడు చిక్కక రాకుండునా, అని తమలోఁ దామనుకొనుచు నాకేదో యాపద వచ్చినట్లు భావించుచు నూర నెల్లవారును నాఁడును మఱునాఁడును ఈవిషయమునసే సంభాషించుచుండిరి. సమస్తమునకును న్యాయాధి పతులకెల్లను న్యాయాధిపతియైన యీశ్వరునియందే భారమువైచి నే నారాత్రి నిర్విచారముగా నిద్రపోయి, మఱునాఁడు భోజనముచేసి యథావూర్వముగాఁ బాఠశాలకుఁబోయి పనిచేసి, రెండుగంటలయిన తరువాత సెలవు పుచ్చుకొని యక్కడినుండియే తిన్నగా మండల న్యాయసభకు నడచిపోయితిని. సరిగా మూడుగంటలకు దొరగారును సభకువచ్చిరి. పత్రికాధిపతి వచ్చెనని సిరస్తాదారుగారు దొరగారితో మనవిచేయఁగా, ఆయన నాకు కుర్చీయిచ్చి కూర్చుండఁబెట్టి తమ పెట్టెలోనుండి వివేకవర్ధనీపత్రికను దీసి నాచేతి కిచ్చి, న్యాయవాది పట్టాలనుగూర్చిన వ్యాసమును జూపి, "ఇది మీరే వ్రాసితిరా?" అని యడిగెను. ఉన్నతన్యాయసభవారి ముద్రితో నున్న యాపత్రికను జూడఁగానే యందలిత త్త్వమంతయు నా కవగత మయ్యెను. న్యాయ సభాభవనమంతయు వేడుక చూడవచ్చిన పౌరులతోను క్రొత్తపట్టాల నొందిన న్యాయవాదులతోను నిండియుండెను. వెంటనే కర్తవ్యము నాలోచించి లేచి నేను "మీపత్రిక్ష కుత్తరము చెప్పుటకు ముందు నా కీయాజ్ఞాపత్రిక యేరాజశాసనాను సారముగాఁ బంపఁబడినదో యెఱుఁగ వేఁడెదను" అని బదులు చెప్పితిని. న్యాయాధిపతి యేమియు తోఁచనివానివలె నించుక యాలోచించి తా నడిగినపత్రిక్ష కును నే నిచ్చినయుత్తరమును కాగితముమీఁదవ్రాసి, "ఈపత్రికను మీరే

పరికటించెదరా?"అని మఱియొకపరిశ్న వేసెను. "నేనడిగినదాని కుత్త రము చెప్పవైతిరి. మీపరిశ్నల కుత్తరములు చెప్పుటకుఁ బూర్వము నేను బదులుచెప్పుటకు బద్ధుఁడనో కానో తెలియఁగోరెదను." అని నేను మరలఁ బలికితిని. "మే మడిగినదాని కుత్తరము చెప్పుట మీకిష్టములేదు కాఁబోలును,, అని దొరవారు నవ్వుచుఁ బలికిరి. "నే నుత్తరము చెప్పుటకు బద్ధుఁడనైనపక్షమునఁ జెప్పుట కిష్టమున్నది." అని నేనంటిని. "ఈదశలో మీరు బద్ధులెయున్నారని మేము చెప్పఁ జాలము. మీకిష్టమున్నచోఁ జెప్పవచ్చును." అని న్యాయాధిపతిగా రనిరి. "నేను బద్ధుఁడను గానిపక్షమున బదులు చెప్పుటకు నాకిష్టము లేదు." అని నేను తెలియఁబలికినితి. ఈప్రశ్నోత్తరముల నన్నిటిని గ్రహించుకొని "ఇఁక మిమ్మాజ్ఞాపించుట నాకిష్టములేదు" అని దొరవా రనిరి. "సంతోషము" అనిచెప్పి నే నీవలికి వెడలివచ్చితిని. ఈకథ యంతయు నైదు నిముషములలో ముగిసినది. రామకృష్ణారావుగారు లోపలికిఁ బోయి "న్యాయాధిపతి తెలివితక్కువవాఁడు గనుక సరిపో యినదిగాని యిటువంటి యవినయోక్తులు పలికినందున కింకొకడైన సభాతిరస్కారముకింద దండించి యుండఁడా?" అని తనకింది యుద్యోగస్థులవద్ద కేకలువేసెను. నా ధైర్యమునకు సంతోషించి, నాకావఱి కమిత్రుఁడుగా నుండిన యొక న్యాయవాది నాతో వెలుపలికివచ్చి ననాలింగనము చేసికొని, మరల మిత్రభావమును జూపెను. నేను మరలి యింటికిఁ బోవుచుండఁగా నే నాదినమున కారాగృహమునకుఁ బంపఁబడుదునని నమ్మి వింత చూచుటకయి గుంపులు గుంపులుగా న్యాయస్థానమునకుఁ బోవుచున్న మూఢ జనులు దారిపొడుగునను నాకెదురుపడి నావంక నివ్వెఱఁగంది చూడఁ జొచ్చిరి. నేను సభవిడిచి వచ్చినతరువాత నామీఁద మాన నష్టమున కయి యభియోగము తేవలసియున్నదని మా న్యాయాధిపతి

గారు దండవిధాయికి వ్రాయఁగా, అతఁడది వ్యావహారిక విషయ మయినందున ముందుగా దొరతనమువారి యంగీకారము పొంది యభి యోగము తేవలసియుండునని బదులు వ్రాసెను. అపరితిష్ట కలిగించి నందునకయి నాపయి నభియోగము తెచ్చుటకు సెలవియ్యవలసిన దని దొరగారు దొరతనమువారికి వ్రాసికొనిరి గాని వారంగీకరింపరైరి. ఈ లోపల నున్నత న్యాయసభవారును దొరతనమువారును ఇచ్చినపట్టాల నెల్ల మరల నూడఁదీసికోవలసినదని మామండల న్యాయాధిపతిగారి కుత్తరువు చేసిరి. ఆయన పై వారి యుత్తరువులను చెల్లింపఁగా, క్రొత్త గా నంగీలు కుట్టించుకొని నాలుగునెలలు భోగ మనుభవించిన నవీన న్యాయవాదులు తమధనమును పట్టాలునుగూడఁ గోలుపోయి కొంత కాలము నన్నును మావివేకవర్ధనిని శపించుచుండిరి.

ఆకాలమునందు వేశ్యానుంచుకోనివాఁ డరసికుఁడనియు హీనుఁడనియు పరిగణింపఁబడుచుండెను. అప్పుడు లంచములు స్వీకరింప నొల్లని ధర్మపరులయిన రాజకీయో ద్యోగులు సహిత మందందుఁ గొందఱుండుచు వచ్చిరిగాని యట్టివారి సంఖ్య యత్యల్పమయి యుండెను. లంచములు గైకొనుట యుద్యోగ ధర్మమని యెల్లవారును దలఁచియుండుటచేత నిచ్చువానుగాని పుచ్చు కొనువారుగాని దానిని తప్పుగాఁ దలఁపకుండిరి. రహస్యమన్నదిలేక బంటు మొదలుకొని మంత్రివఱకును రాజపురుషులందఱును బహిరంగము గానే యుత్కోచస్వీకరణము చేయుచుండిరి. దొరలవద్ద క్రిందియుద్యో గములలో నున్నంతకాలమును లంచములు పుచ్చుకొనుచుండినవారే యైనను, తాము స్వతంత్రులయి ప్రాడ్వివాకపదమునొంది న్యాయకర్త లయిన తరువాత ననేకులు లంచములు మానుచుండిరి. 1878-వ సంవ త్సరారంభమున పోలూరి శ్రీరాములుగా రనునతఁడు కొంతకాలము

రాజమహేంద్రివరమునకు ప్రొడ్వివాకుఁడు (డిస్ట్రిక్టు మునసబు) గా వచ్చెను. ఆయనచెల్లెలిని మామండల న్యాయసభలో దొరతనమువారి న్యాయవాదిగా నుండిన చిత్రపు కామరాజుగారి కుమారునకిచ్చి వివాహముచేసినందున వారిరువురు నా ప్రబంధులును పరమమిత్రులునయి యుండిరి. క్రొత్తగా ప్రొడ్వివాకపదమునకు వచ్చిన యాఘనుఁడు చిన్న తనమునుండియు చవిగొనఁచుండి లంచములు మరగియున్నవాఁ డగుట చేత నిప్పు డొక్కువయవకాశము కలుగఁగానే తా నచ్చటనున్న కాల ములోనే సాధ్యమైనంత యధికధనార్జనము చేయ నిశ్చయించుకొనెను కాఁబట్టి యతఁడు వాది, ప్రతివాది, దరిద్రుడు, ధనికుఁడు న్యాయము అన్యాయము, అని చూడక సర్వభక్షకుఁడైన యగ్నిహోత్రునివలెఁ దన్నుఁజేరినవారికడ నెల్లను ద్రవ్యభక్షణము చేయఁబూనఁగా, ధనం జయునకుతోడుపడునట్లుగా మహాబలుఁడైన చిత్రపు కామరాజుగా రాయనకు సహాయులయి నిలిచిరి. అందుచేత నాబ్రాహ్మణప్రభువు నిర్భయుఁడయి, ధర్మదేవతను గోవునుగా మనపూర్వులు వర్ణించియుం డుటచేత విపణివీధిలో గోవును విక్రయించునట్లే బహిరంగంగా న్యాయ సభలోనే ధర్మమును పాటపాడించి విక్రయింపఁ జొచ్చెను. కాఁబట్టి యీయనకాలములో న్యాయ మెక్కువపాట పాడినవారిసొమ్మేయగు చుండెను. అప్పుడీన్యాయవిక్రయమునకయివ్యావహారికపరిభాష యొకటి క్రొత్తగా నేర్పడవలసివచ్చెను. ఈ పారిభాషిక వ్యవహారశాసనమును బట్టి న్యాయవాదులకు వాదిప్రతివాదులపక్షమున యుక్తులుచెప్పి వాదింపవలసిన శ్రమము తప్పిపోయి పని సులభమయ్యెను. వారు వేఱు వాదములతో పనిలేక యీనూతనవ్యవహారశాసనముయొక్క ప్రకరణ సంఖ్యను పేరుకొనుటయే వారివాదమునకుఁ జాలియుండెను. న్యాయాధి పతిగారు వారుదాహరించిన ప్రకరణబలమును రహస్యమున విచారించి తామృత్తిపొందినపిమ్మట వ్యవహారము నేదో యొకపక్షమున తీర్చి

చుండిరి. ఆనూతనశాసనములో దశసంఖ్యలును తద్గుణితసంఖ్యలును గల ప్రకరణములేకాని వాని నడిమియంకెలుగల ప్రకరణము లేవియు లేవు. వాదిపక్షమున వచ్చిననాయ్యవాది "ఏలినవారు 100 వ పర్శిక రణమును చిత్తగించి న్యాయము దయచేయింపవలెను." అని వేడగా, పర్శివాదిపక్షమున వచ్చిననాయ్యవాది "ఆపర్శికరణము పనికిరాదు. ఏలినవారు 150 వ పర్శికరణమును చిత్తగించి న్యాయము దయచేయింప వలెను." అని మనవి చేసికొనును. ఆపయి నొకరితరువాత నొకరుగా 160, 170, 180, 190, 200 అని యుభయపక్షముల న్యాయవాదు లును నూతన న్యాయశాసనముయొక్క పర్శికరణముల నుదాహరించుచు రాగాగ గడపట నెక్కడనో యొకసంఖ్యకడ పాటు నాటికి నిలిచి పోవును. "మంచిది. ఆలోచించెదము. ఆపర్శికరణార్థము నీరాత్రి సావధానముగా చిత్తగించి రేపు సభలో తీర్పు చెప్పెదము." అని చెప్పి యాప్రకరణసంఖ్యను వ్రాసికొని యాగ్రంథము నప్పటి కంత టితో ముగించి, మునసబుగారు మఱియొకగ్రంథమునకు దిగి యా పర్శికారముగా దినమున కెన్నియోవ్యవహారములను విచారించి తీర్పు చుండిరి. పెద్దపర్శికరణమును జూపి యొక్కపపాట పాడినన్యాయవాది యారాత్రి యా న్యాయపరిపాలకునియింటికి బోయి యాపర్శికరణార్థ మును కన్నులకు గట్టినట్లుగా దీపమువెలుతురున విశదముగా జూపిన పక్షమున మఱునాడాపక్షమున మునసబుగారు న్యాయసభలో తీర్పు వినిపించుచుందురు. నూఱవపర్శికరణ మనగా నూఱురూపాయలనియు, నూటయేబదవ పర్శికరణమనగా నూటయేబదిరూపాయలనియు, ఆ నూతనశాసనముయొక్క పారిభాషికపర్శికరణము లన్నియు వాగూర్శప ములుగాక ధనరూపము లయినవని నాకు వివరింపవలసిన శ్రమ యియ్యక యీవఱకే బుద్ధిమంతులయిన మాచదువరులు తమంతనే గ్రహించియుందురు. ఇట్లధికారులకు లంచములిచ్చి తాములాభము

గొందుచుండుట కాకాలపు న్యాయవాదులలో ననేకు లలవాటుపడిన వారేయుయినను, ఈయపూర్వన్యాయాధికారియొక్కవ్యవహారనిర్ణయ ప్రకారము వారికిసహితము దుర్భరమయ్యెను. ఇప్పుడు న్యాయాధిపతియే బోసినోటిపులి యయి సర్వమును దానే గుటుక్కున మ్రింగు వాడయినందున, అధికారులపేరులు చెప్పి యెక్కవపుచ్చుకొని తక్కవ యిచ్చుచుండువారికి వీసమో పరకోగాని హెచ్చుమిగుల కుండెను. మామునసబుగారు గొప్పగొప్ప మొత్తములను స్వీకరింప వలెనన్న యత్యాశచేత వరుస తప్పించి పెద్దమొత్తములుగల వ్యాజ్యములను ముందుగా విమర్శించి తీర్పు నారంభించిరి; అంతేకాక తా మున్న యల్పకాలములోనే విశేషవిత్తము సంపాదింపవలెనన్న దురాశచేత నేకకాలమునందే రెండుమూడు వ్యాజ్యములలో సాక్ష్యుల విచారణ చేయుచు, తా మొక్కవ్యవహారములో సాక్ష్యులవిమర్శ చేయుచు నింకొకవ్యవహారములో సాక్ష్యులవిమర్శ చేయుటకు గుమస్తాల కప్పగించుచుండిరి; ఒక్కసారిగా నన్ని వ్యాజ్యముల గ్రంథమును సాక్షి వాగ్మూలములను ప్రతిదినమును జదివి తీర్పులు వ్రాయుట యొక్కరికి దుర్భరముగానఁ దాము కొన్నివ్యాజ్యముల గ్రంథమును జదివి స్వయముగా తీర్పులు వ్రాయుచు, మఱికొన్నిటిని తమచుట్టమైన చిత్రీపు కామరాజుగారి కప్పగించి యాయనచేత చిత్తుతీర్పులు వ్రాయించి తాము వానికి శుద్ధప్రతులను వ్రాసికొనుచు యథేచ్ఛముగా విహరింపఁజొచ్చిరి. ఇట్లాతఁడు విచ్చలవిడిగా లంచములు పుచ్చుకొని ప్రజలను దోఁచి యన్యాయము చేయుచుండినను, పైయధికారియైన మామండలన్యాయాధిపతిగా రాయన కేవలన్యామూర్తియనియే భావించుచుండిరి. న్యాయవాది పట్టాలసత్రీమును వేసిన వాలేసు దొంగారే మాకప్పుడు మండలన్యాయాధిపతిగా నుండిరి.

అప్పు డీయధికారియొక్క దుర్నయము నేలాగుననయిన దుదముట్టింపవలెనని నిశ్చయించుకొని మా వివేకవర్ధని ధర్మ స్థాపనదీక్ష వహించి కార్యసిద్ధి కయి సాక్ష్యాన్వేషణ పర్యత్నములో నుండెను. ఇంతలో బాధ నొందిన ప్రజలను వారి పక్షమున బనిచేయు న్యాయవాదులు కొందఱును ప్రాడ్వివాక శిఖామణియొక్క దౌర్జన్యములనుగూర్చి మొఱ్ఱపెట్టుకొన నారంభించిరి గాని వారిలో నొక్కరును తాము లంచము లిచ్చినట్టుగాని మునసబు లంచములు పుచ్చుకొనుచున్నట్టుగాని బహిరంగముగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధపడినవారు కనఁబడలేదు. రాజకీయశాసనములనుబట్టి లంచము లిచ్చినవారును పుచ్చుకొన్నవారునుగూడ సమానముగానే దోషులయి దండనమునకుఁ బాత్రులగుచుండుటచేత నెవ్వరును మేము లంచ మిచ్చితిమని పైకి వచ్చుటకు సాహసింపకుండిరి. లంచములనుగూర్చి నాతోఁ బలుమాఱు చెప్పుచు వచ్చిన కొందఱు న్యాయవాదులు మాత్రము తాము లంచములిచ్చినట్టు ప్రత్యక్షముగాఁ జెప్పకపోయినను సమయ మువచ్చినప్పుడు పయియధికారములు జరగుచున్నట్టు చెప్పి సాక్ష్య మిచ్చెదమని వాగ్దానముచేసిరి. నేను వెంటనే నామిత్రులైన చల్లపల్లి బొపయ్యపంతులుగారిని చిరాలివూరి యజ్ఞన్నశాస్త్రిగారిని మాయింటికి రప్పించి, పయిన్యాయవాదు లావఱకు నాతోఁ జెప్పినదాని నెల్లను మరల వారియెదుటఁ జెప్పించి, మేము మువ్వురమును గలిసి మునసబు లంచములు పుచ్చుకొనుచున్నాఁడన్నయర్థము సూచన యగునట్లుగా చైత్రిమాసపత్రిక కింగ్లీషున నొకవ్యాసమును వ్రాసితిమి. ఆవ్యాసము పత్రికలోఁ బ్రకటింపఁబడుటకుముందుగా లంచములు పుచ్చుకొను విషయమును మాత్రము విడిచి తక్కిన విషయముల నొకకాగితమువ్రాసి వ్రాళ్లుచేసి నాకిచ్చెద మని యూన్యాయవాదు లప్పుడొప్పుకొనిరి. ఆవ్రాఁతను బ్రచురపఱుపక నాయొద్దనే

ంచుకొనుటకును సమయము వచ్చినప్పు డాన్యాయవాదులు తద్వి రుద్ధముగా సాక్ష్యమిచ్చినప్పుడుమాత్రమే నేను దాని నుపయోగించుట కును నే నొప్పుకొంటిని. నాతోఁజెప్పిన న్యాయవాదులలోఁ గొంద అప్పుడచ్చట లేనందునఁ దరువాత నందఱును జేరివాసి చేవాళ్లు చేసినకాగితమును నాయొద్దకుఁ బంపెద మనిచెప్పి వచ్చిననాయవా దులు వెడలిపోయిరి. వాసినవ్యాస మచ్చుకూర్పఁబడి ప్రకటనము నకు సిద్ధమయ్యేనుగాని న్యాయవాదులు పంపెదమనివాగ్దానము చేసిన లేఖమాత్రము నాకు చేరలేదు. మఱునాఁడుపత్రిక ప్రకటింపఁబడు ననఁగా గతసాయంకాలము నే నా న్యాయవాదులకడకు వారిమిత్రుని నొక్కనిని లేఖనిమిత్తము పంపితిని. వారులేఖను మఱునటిదినమునఁ బంపెదమని నాకు బదులు పంపి, తా మీవ్యవహారములోఁ దగులు కొనఁగూడదనియు పత్రికావిలేఖకులు తగులుకొని చిక్కులు పడుచుం డఁగూడదాము పయిఁగండి వేముక చూడవచ్చుననియు తమలోఁ డామాలోచించు కొనిరఁట. ఆవార్తతెచ్చినయతఁడు మాటలధోరణిని వారిరహస్యమును నాకడ వెలిఁబుచ్చెను. జరగినమోసమునకు నేనాశ్చ ర్యవిషాదముల నొందియు నణుమాత్రమును నిరుత్సాహుఁడనుగాక మనో వికారమేమియు ముఖచిహ్నములవలనఁ గానరానీకశాంతభావముతో, వారు వేఱుగ వాసియియ్యవలసినయావశ్యకమే లేదనియు, పెద్ద మనుష్యులు యెదుటఁ జెప్పియుండుటచేత నాకాసంగతులను దెలిపిన వారిపేరులుకూడ బత్రికలోవేసి ప్రకటించెదననియు, అతనితోఁ జెప్పి నట్టుగాఁ జెప్పితిని. అతఁడప్పుడే నాయొద్దనుండి పోయి తనకాప్తుఁడయి నయొక న్యాయవాదితో నే నన్నమాటలు చెప్పెను. ఆతఁడుతమ పేరులు వెల్లడియగునని భయపడి తక్కిన న్యాయవాదులకడ కాలోచ నకుఁ బోయెను. రాత్రిభోజనములయినతరువాత వారు స్వగృహము లయందు దొరకరు, వారి నప్పుడు సందర్శింపవలె నన్నపక్షమున

వేశ్యాగృహములలోనె వెదకవలెను. తాము వేశ్యలయిండ్లనుండి శృం
గారవేషములతో వచ్చుచుండఁగా నాకంటఁబడుట నాకవమానకర
మని యెంచి, పగలు పదిగంటలకు నేను పాఠశాలకు నడచిపోవుచుండు
నప్పుడు నారాక వేచియుండి పాఁచిముఖములతో తాంబూలములు
నమలుచు బోగము దానియింటినుండి రావలె నని పూర్వము నాకెదు
రుపడుచుండు మహానుభావులును వారిలోనొకరిద్దఱుండిరి. నాఁటిరాత్రి
వారెట్లో నిశాసమయమున కందఱునొక్కచోట సమావేశమయిరి.
నడిరేయి రెండుజాములవేళనెవ్వరో మావీధితలుపులు గుద్దుచున్న
ట్టును నన్ను గట్టిగాఁ బిలుచుచున్నట్టును సందడివినఁబడఁగా, నేను
గాఢనిద్రలో నులికిపడి లేచి మేడదిగి వచ్చి తలుపు తీయునప్పటికి
మా న్యాయవాదు లందఱును నాకుఁబ్రత్యక్షమైరి. వారు
మహా సత్యసంధులవలెను, ధర్మమూర్తులవలెను నటించుచు ననుఁ
జూచి, నేనేమో తమవిషయమున నిష్కారణముగా సందేహపడినట్లు
తెలియవచ్చెననియు, పెద్దమనుష్యులనోటినుండి మాటవచ్చినతరువాత
ప్రపంచమట్టిట్టయినను తప్పిపోవుట యుండదనియు, ఏమేమో నీతివా
క్యములు పలికి తాము వాగ్దానము చేసినలేఖ నప్పుడు వ్రాసియిచ్చెద
మని చెప్పిరి. వారాపనికి వ్రాసియిచ్చెదమన్న విషయముల మాత్ర
మేకాక నాతో వారు జెప్పిన మఱికొన్నివిషయములను గూడ వారి
చేత నప్పుడు వ్రాయించి పుచ్చుకొని వారి నిండ్లకుఁ బంపివేసితిని.
మనలోని పెద్దమనుష్యులుసహితము సమయము వచ్చినప్పుడుబొంకుటకును
వంచించుటకును సంశయింపరని చూపుటకయి యింతకుఁ బూర్వము
నడచిన యొక చిన్నవృత్తాంతము నీసందర్భమునఁ దెలిపెదను.

రాజమహేంద్రివరమున మావీధికి రెండవవీధిలోఁ గొంతచూ
పరియు జవ్వనియు నయినయొకవైశ్యకాంత యుండెను. భర్త కురూ
పియు వృద్ధుఁడునయియుండుటచేత నాతరుణి కొంత పయియాటల

మరగినదయ్యెను. అందుచేత యువజను లనేకు లామెకు వశ్యులయి యుండిరి. ఆకోమటిజవరాళికిని పొరుగింటనే వసించియుండిన యొక బ్రాహ్మణయువతికిని జగడముతటస్థించినప్పు డాబ్రాహ్మణాంగన 'నిన్నేమి చేయించెదనో చూడు' మని యాబ్రాహ్మణాంగనను బెదరించెనఁట. ఆబ్రాహ్మణయువతి పదునాఱేండ్లపాయముగలది; అత్తవారియూరి నుండి నవరాత్రిములపండుగకు వితంతుమాత పిలుచుకొనిరాఁగా వుట్టి నింటికి వచ్చియుండినది. ఆతరుణు లిరువురును తగవులాడిన మఱునాఁడు రాత్రి పదునొకండుగంట లయినతరువాత ముగ్గు రారక్షకభటులా బ్రాహ్మణగృహాముకడకు వచ్చి తలుపుతట్టి కేకలువేసి యాచిన్న దానిని పేరుపెట్టి పిలిచిరి. నిద్రలో కేకలువిని యెవ్వరో తలుపువద్ద పిలుచుచున్నారని లేచివచ్చి తలుపుతీసిన యాపడుచును చేయిపట్టుకొని వాండ్రు వీధిలోనికి లాగి, 'నీవు ఆత్మహత్య చేసికొనఁబోవు చున్నావని మాకు సమాచారము తెలిసినది; ఆరక్షకస్థానమునకు నడువుము' అని బలాత్కారముగా నీడ్చుకొనిపోయి కొంతదూర మరిగినతరువాత దారిలో నొకయరుగుమీఁద నామెను గూర్చుండఁబెట్టి యామె నెందునకో నిర్బంధింపఁ జొచ్చిరఁట. అంతట నా చిన్నదాని భాగ్యము చేత నాత్రోవను బోవఁ దటస్థించిన యొకపెద్దమనుష్యుఁ డామెయేడ్పు పుని చేరరాఁగా భటులు భయపడి పడుచును విడిచి పాఱిపోయిరఁట. తచ్చాఖవాఁడైన యాబ్రాహ్మణగృహస్థుఁ డాయువతివలన జరగిన వృత్తాంత మంతయు విని యామెను వెంటఁబెట్టుకొని యింటికిఁ గొనిపోయి కొమార్తెనిమిత్త మేడ్చుచున్న తల్లి కప్పగించి పోయెను. అట్లు విడిపించి యా తరుణిమానమును కాపాడిన యాపెద్దమనుష్యుఁడు మఱునాఁడు ప్రాతఃకాలముననే నాయొద్దకువచ్చి గతరాత్రి జరగిన యారక్షకభటుల దౌర్జన్యమును నాతోఁజెప్పి పత్రికలోఁ బ్రకటింపు మని కోరెను. నేనా రెండుస్థలములకును బోయి విచారింపఁగా నేమ

విన్నదంతయు వాస్తవమయినట్లు స్పష్టపడెను. నేనా దుర్నయమును గూర్చి వివేకవర్ధనిలో వ్రాసి ప్రకటించితిని. ఆరక్షకమండలాధ్యక్షుఁడు పత్రికలో వ్రాయఁబడినవిషయమునుగూర్చివిచారణచేయనారంభింపగా, నేను విన్న కన్న సంగతులను సరిగాఁ జెప్పితిని; నాతోజెప్పిన పెద్దమనుష్యుఁడు తానావిషయమే యెఱుఁగననియు, నాతో నేమియుఁజెప్పనేలేదనియు, సాక్ష్యమిచ్చెను; ఆచిన్నదానితల్లి తమయింట నేమియు నల్లరిజరగలేదనియు, తనకూఁతురారాత్రి తెల్లవారినదాఁక తనయొద్దనే పరుండియుండెననియు, తెలియఁజేసెను; పరిభవపఱుపఁబడిన యాపడుచు తన్నెవ్వరును వీధిలోని కీడ్చుకొని పోలేదనియు, తానింటసుఖముగా నిద్రించుచుంటి ననియు, చెప్పెను. అయినను, ఆరక్షకభటాధ్యక్షుఁడు నామాటయందు విశ్వాసముకలవాఁడయ్యు, ఆభటులపేరులు తరువాత నావలనఁ దెలిసికొని వారి ననారోగ్యకరమైన మన్నెపు ప్రదేశమునకుఁ బంపి శిక్షించెను. పిమ్మట మొదట నాతోఁజెప్పిన పెద్దమనుష్యుఁడు మరల నాయొద్దకువచ్చి, నిజముచెప్పి నయెడల స్త్రీలు కార్యస్థానములవెంటఁ దిరుగవలసివచ్చునని తానట్లు కల్లలాడవలసివచ్చెననియు, స్త్రీలవిషమున బొంకిన ననృతదోషము లేదనియు, చెప్పి క్షమార్పణముచేసెను. లిఖితపూర్వకమైన సాక్ష్యము లేక పెద్దమనుష్యుల మాటలను నమ్మి పనిచేయఁ బూనుట యీదేశములో క్షేమకరముకాదని నాకప్పుడు మొట్టమొదట బోధపడినది.

ఇఁక మరల మనము మనమహానసబుగారి వ్యవహారమునకు వత్తము. నా ప్రాణమిత్రులైన బసవరాజు గవర్రాజుగారు పత్రికా నిర్వాహణాదులయందు నా కత్యంతసహాయులుగా నుండినను, ఆయన కామరాజుగారి తోడియల్లుఁడగుటచేత నేనే యీయన కీవ్యవహారములో నేమియు పని పెట్టకుంటిని. అయినను గవర్రాజుగారుమాత్రము బంధుత్వమునుబట్టి కామరాజుగారిపక్షమే చేరవలసినవా రయినను

న్యాయైకాపక్షావలంబముచేతను స్నేహభావముచేతను నాపక్షమునే వహించియుండి నేనొకవేళ కామరాజుగారికి విరోధముగా పనిచేయ నియమించినను చేయుటకు సంసిద్ధులయియే యుండిరి. మేమాకాలమునందు ప్రజాక్షేమమునిమిత్తమయి పనిచేయవలసివచ్చినప్పుడు స్వజాతివాడనియు బంధువనియు మిత్రుడనియుఁ జూచెడివారముకాము. నేనొకనాఁడు ప్రాడ్వివాకన్యాయస్థానమునకుఁ బోయి ప్రచ్ఛన్నముగా నొకమూలఁ గూరుచుండి యాఘనునివర్తనమంతయు సావకాశముగాఁ జూచి వచ్చితిని. నేను వచ్చితినని వినియు వివేకవర్ధనిలోఁ దనమీఁద వ్రాయఁబడినదానిని జదివియు మొదట నతఁడించుక సంచలించెనుగాని లంచములయం దాతఁడెంతైన ధైర్యశాలియగుటచేతను పట్టణములో నత్యంతప్రబలుఁడుగా నుండిన చిత్రపు కామరాజుగారు తనకు మంత్రియు సహాయుఁడయి యుండుటచేతను జంకక లంచములకుఁ గొంకక యెప్పటివలెనే వ్యవహారము నడపసాఁగెను. అంతేకాక వారిరువురును తత్పక్షమువారును జేరి నాకు చెఱుపుచేయ యత్నించుచుండిరి. ఉద్యోగస్థులందఱును వారిపట్లగుటచేత నాకప్పుడు సహాయులుగానుండువారు న్యాయసభలలో నెవ్వరును లేరు. బంటు మొదలుకొని ప్రభువువఱకు నెల్లరును ప్రతిపక్షులకే సహాయులుగానుండిరి. వివేకవర్ధనిని జదివియు మామండలన్యాయాధిపతిగా రెంతమాత్రమును విచారణచేయక యుపేక్షించి యూరకుండిరి. మంత్రాంగమును నడపెడి క్రిందియుద్యోగస్థులు ప్రాడ్వివాకులగు పోలూరి శ్రీరాములుగారు కేవలధర్మమూర్తులనియు వారిపైని దోషారోపణము చేయు మాబోటు లీర్ష్యాపరులగు నీతి మాలినదుష్టులనియు మా మండలన్యాయాధిపతిగారికి దృఢవిశ్వాసము కలుగునట్లుచేసిరి. మండలన్యాయసభలోని యప్పటి రాజసేవకులలో పదిరూపాయల జీతముగల లేఖకుఁడైన బయపునేడి వేంకటజోగయ్యగారొక్కరుమాత్రము నాకు మిత్రులయి నాపక్షమవలంబించియుండిరి.

ఆయనవలననే నాకప్పుడు న్యాయస్థానమునందు జరగు కుతంత్రములు కొన్ని యప్పుడప్పుడు తెలియుచుండెను. ఈవిధముగా నధికారబలమును మనుష్యబలమును మాప్రతిపక్షులపక్షమునసే యున్నను సత్యబలమును దైవబలమునుమాత్రమే మాకు సహాయములయి యుత్సాహజనకములుగా నుండెను. దుర్బలపక్షమైన మాకపజయము తప్పకకలుగునని యెల్లవారును బ్రతీక్షించుచుండిన యాకాలములో నీశ్వరుడు మా కొక్కయాధారమును గనబఱిచెను. చిత్రపు కామరాజుగారు మునసబుగారినిమిత్తము వ్రాసిన చిత్తుతీర్పు కాగితములను శుద్ధప్రతులు వ్రాయబడినతరువాత చించివేసి యాసుక్కలను చింపివేయబడిన యితరమైన కాగితపుముక్కలను గలిపి తమయింటి కెదురుగానుండిన పాడుదొడ్డిలోని పెంటకుప్పలలో బాఅవేయించుచుండిరి అందులో తీర్పుముక్క లున్నవని మాకప్పుడు తెలియకపోయినను వారియింటి కెదుటింటిలో గాపురమున్న యొకన్యాయవాది వచ్చివారేమో కాగితపుముక్కలు పాఅవేయుచున్నారని నాతో జెప్పెను. అవి యెందులకైనను బనికిరావచ్చునని తలంచి వీధులు తుడుచుదానికేమైననిచ్చి యాముక్క లెత్తించి తీసికొని రావలసినదని నే నాన్యాయవాదితో జెప్పితిని. అతడట్లుచేయించి రెండుబుట్టలతో ముక్కలను మాయింటికడ జేర్చెను. ఆముక్క లేమైన నతికి చదువదగియుండునేమోయని యొకదానితోనొకటిచేర్చి ప్రయాసపడి యతికింపజొచ్చితిని. శ్రమపడి యతికించినవానిలో గొన్ని కరగ్రాసిమొదలైనవారికి వ్రాయబడిన యుత్తరములయి యెందునకుం బనికిరానివయిపోయెను. ముక్కలు సంగ్రహించి తెచ్చిననాన్యాయవాది యతికించినవానిలో రెండుకాగితములుచేరి పూర్ణముగా నొకతీర్పయ్యెను. పడినప్రయాసము వ్యర్థమయిపోలేదని నా కప్పుడపరిమితసంతోషము కలిగినది. ఆవ్యాజ్యమును గోలుపోయినవాఁడొకమహమ్మదీయుఁడు,

నాసహపాఠియు రెండవతరగతి న్యాయవాదియునైన దామరాజు నాగ రాజుగారిచేత నామహమ్మదీయునిఁ బిలిపించి మాటాడఁగా, అతఁడు కామరాజుగారు లంచ మిమ్మని తన్నడిగినప్పుడు బీదవాఁడగుటచేతఁ దా నియ్యలేకపోయితిననియు ప్రతివాదియొద్ద లంచముపుచ్చుకొని మునసబు వానిపక్షమున తీర్పుచేసెననియు చెప్పెను. ఆసంగతులనే తెలుపుచు మహమ్మదీయుని సమ్మతితో మండలన్యాయాధిపతి పేర విన్నపమొకటి వ్రాయించి దానిలో వానిచేత వ్రాలుచేయించి, చిత్తు తీర్పుయొక్క సగముభాగము నందుతోఁ జేర్చికుట్టించి మండలన్యాయ సభలోఁ బెట్టించితిమి. నాగరాజుగారియొద్ద లేఖకుఁడుగానుండిన మిర్తిపాటి రామయ్యగా రావిన్నపములోఁ బేర్కొనఁబడిన సాక్షులలో నొకఁడు. ఈవిన్నపముసంగతి తెలియఁగానే మహాతాంత్రికుడైన కామరాజుగా రామహమ్మదీయుని రహస్యముగాఁ దమయింటికి రప్పించి, వానికి వ్యాజ్యపుమొత్తమునకు ద్విగుణముగా ధనమిచ్చి వానియొద్దనున్న తీర్పుముక్కల నపహరించెను. అన్నిరూపాయలొక్కసారిగా చేతఁబడఁగానే యామహమ్మదీయుఁడు పట్టరానిసంతోషముతోఁ దనమిత్రులకు విందుచేసెను. ఈవిందువలన ముక్కలుపోయినట్టు మాకుఁ దెలిసినది. ఈలోపల మఱిమూఁడునాలుగుతీర్పుల ముక్కలను గూడ మేమతికి పూర్తిచేసితిమి. ముక్కలు పోయినసంగతి తెలియఁగానే సాక్షియైన మిర్తిపాటి రామయ్యగారిచేత మహమ్మదీయుఁడు చిత్రపు కామరాజుగారివద్ద సొమ్మ్నుపుచ్చుకొని తిరిగిపోయి ముక్కలిచ్చివేసెననియు, కామరాజుగారు మునసబుగారికి లంచములు కుదుర్చుచున్నట్టును దీర్పులువ్రాసి యిచ్చుచున్నట్టును బుజువుచేయుటకు తనయొద్ద నాధారము లున్నవనియు, మహమ్మదీయుని తీర్పుయొక్క సగముముక్క తనయొద్దనున్నదనియు మండలన్యాయసభలో నొకవిన్నపము పెట్టించితిమి. ఇంతలో కామరాజుగా రామహమ్మదీయునిచేత తనవిన్నపములోని సంగతులేవియుఁ

దానెఱుఁగనని యు, ఒకన్యాయవాది (దామరాజు నాగరాజుగారు) మోసముచేసి తనచేత నందులో సంతకముచేయించెనని యు, తనవిన్నప ముసు విమర్శింపనక్కఅలేదని యు, మఱియొక విన్నపమును బెట్టించెను. అందుపైని మండలన్యాయాధిపతిగా రాన్యాయవాదిని మహమ్మదీ యునిని బిలిపించి వారు చెప్పినసంగతులను వ్రాసికొనిరిగాని పిమ్మట నేమియుఁజేయక యూరకుండిరి. మిర్తిపాటి రామయ్యగారిచ్చిన విన్నపముపైని మామండలన్యాయాధిపతిగారు మహమ్మదీయునితీర్పు యొక్క సగముముక్కను బుచ్చుకొని, సాక్షులపేరులను తక్కిన యాధారములను పరిదర్శింపవలసినదని యుత్తరు విచ్చిరి. నాయొద్ద నింకను తనవ్రాతతోనున్న ముక్కలున్నవని కనిపెట్టి నాయొద్దనున్న ముక్కలనన్నిటిని నిచ్చివేసినపక్షమున నైదువేలరూపాయల నిచ్చెద మని చిత్రపు రామరాజుగారు నాకు సందేశమును బంపిరి. ఆసందేశము నప్పుడు నేను తిరస్కారభావముతో నిరాకరించితిని. ఇప్పటి కైదు తీర్పులముక్కలను మేము పూర్ణముగా నతికింపఁ గలిగితిమి. అతికింపఁ బడినవానిలో నొక్కతీర్పునుమాత్రము నాయొద్ద నుంచుకొని తక్కిన నాలిగింటి ముక్కలను ఒక్కకాగితపుసంచిలోఁబెట్టి నాయుంగరముతోనే లక్కముద్రవేసి, మిర్తిపాటి రామయ్యగారిని నావెంట మండలన్యాయ సభకుఁ దీసికొనిపోయి, ఆముక్కలసంచిని విమర్శదినమువఱకును న్యాయాధిపతి సొంతపెట్టెలోనే యుంచుకొనునట్లు విన్నపమువ్రాయించి, వానిని దొరవారికిఁ బరిదర్శింపించితిని. ఇంకను మేము కొత్తతీర్పుల నతికించుటకయి పాటుపడుచునే యుంటిమి. పనికిమాలినవని తీసివేసిన ముక్కలు పోఁగా నింకను బుట్టెడుముక్కలు నాయొద్ద మిగిలియుండి నవి. వానిలో నేవైన సరిగా నతుకునేమో చూచుటయి యా బుట్టను నేను దామరాజు నాగరాజుగారియొద్ద నుంచితిని. ఆ మఱునాఁ డుదయమున జాము పొద్దెక్కిన తరువాత నొక

రెండవతరగతి న్యాయవాది నాగరాజుగారి యింటియొద్దనుండి మా యింటిదారిని బోవుచు వీధిలోనిలువఁబడియున్న నాతో మాటలాడు టలో మునసముగారును కామరాజుగారును నాగరాజుగారి యింటి కేదోపనిమీఁదఁ దన్నుఁ బంపినట్లు పొరపాటునఁ గొన్నిమాటలు జారవిడిచెను. నేనాయనను బంపివేసి వెంటనే నాగరాజుగారి యింటికిఁ బోయి యాముక్కలుబుట్టను దీసికొనివచ్చి నాపెట్టెలోఁబెట్టి తాళము వేసితిని. ముక్కలనిచ్చినచోఁ దనకేనూఱురూపాయ లిచ్చెదమని సందేశము పంపిరనియుఁ దాను నిరాకరించితిననియు నాగరాజుగారు తరువాత నాతోఁ జెప్పిరి. అటుపిమ్మట రెండుమూడుదినములలో నాకు మొదటముక్కలను దెచ్చియిచ్చిన న్యాయవాది మాయింటికివచ్చి తనకాదినమున న్యాయసభలో పనిలేదనియు బుట్టతీసికొనిపోయి తీర్పు లనతికించెద ననియుఁ జెప్పెను. నే నామాటనమ్మి ముక్కలబుట్ట నిచ్చివేసితిని. కామరాజుగారేదో మాయోపాయము పన్ని ముక్కల బుట్ట నపహరించిరని నాటిసాయంకాలమే పట్టణములో నొకపర్వా దము కలిగెను. కామరాజుగారు ధనకాములయినవారికి ధనమిచ్చియు స్త్రీకాములయినవారికి స్త్రీలను సంధించియు వివిధమాయోపాయ ములచేత స్వకార్యమును సాధించుకొనెడు పరమసామర్థ్యముగలవారు ముక్కలబుట్ట పరితిపత్తులను జేరినదన్నవార్త నాచెవిని బడఁగానే నేనాన్యాయవాదికడకుఁ బోయి యడుగఁగా నతఁడాబుట్టలో పనికి వచ్చు ముక్కలేవియు లేనందున వానిని కాల్చివేసితినని చెప్పెను. అంతటితోనన్ని ముక్కలును పోయినవని యెల్లవారును దలఁచియుండిరే కాని నాయొద్ద నింకొకతీర్పు మిగిలియున్నదని నామిత్రులు సహిత మెఱుఁగరు. కామరాజుగారు గూఢచారులనుబెట్టి నేనెక్కడెక్కడకుఁ బోవుచుందునో యెవ్వరెవ్వరితో మాటాడుచుందునో యేమేమి పనిచేయుచుందునో నావర్తనము సర్వమును గనిపెట్టుచుండెడివారు.

మిర్తిపాటి రామయ్యగారి విన్నపముపైని మండలన్యాయాధీ
పరుగారు విమర్శకు జూన్ నెల 26 వ తేది నిర్ణయించి, సాక్షులకాహ్వా
నములు పంపి, ఆయావ్యాజ్యేచుల గ్రంథములు పంపుమని ప్రాడ్వివా
కున కుత్తరవు చేసిరి. విమర్శనదినము రాకమునుపే యేలాగుననో
కాని మండల న్యాయాధిపరిగారి పెట్టెలోని తీర్పులముక్కలు సిరస్తా
దారుగారి చేతిలోనికి వెళ్ళినవి. అత్యంతసమర్థుడును పరమతాంత్రికుఁ
డును మాయోపాయవిశారదుఁడు నైన చిత్రిపు కామరాజుగారా
ముక్కల నేలాగునైన నపహరింపవలెనని సర్వవిధములఁ బ్రయత్నిం
చుచుండిరి. అప్పుడు మండలన్యాయసభలో సిరస్తాదారుగా నుండిన
రొజారియోదొరగారివద్ద లంచములవ్యవహారములలో దండశాఖాలేఖ్య
రక్షకుఁడైన (Criminal Record-Keeper) బొల్లాప్రగడ వెంకన్నగారు
మంత్రిగా నుండిరి. ఈమంత్రిమణిగారు నూఱురూపాయలు లంచము
మాటాడినప్పుడు పాతికరూపాయలతోనే సిరస్తాదారుని తృప్తిపరచి
తక్కినముప్పాతికరూపాయలను తనకష్టముకై తానే స్వీకరించుచుండెడి
శక్తియుక్తులు గలవాఁడని వాడుక. అనుదినమును సూర్యనమస్కా
ములు చేయుచు నిష్పాపరుడయి యుండెడి యీమంత్రిశిఖామణికి
మున్నూఱురూపాయ లిచ్చి చిత్రిపు కామరాజుగారు తీర్పులముక్క
లను తీసివేయించుట కేర్పాటుచేసిరఁట. ఈమొత్తములో నిరువదియైదు
రూపాయలును రెండుసారాబుడ్లును దక్క సిరస్తాదారుగారికి మఱే
మియు దక్కలేదఁట. న్యాయసభలో మండలన్యాయాధిపతిగారి సమ
క్షమునఁ బ్రదర్శింపఁబడినముక్కలను దీసివేయుటయెట్లా యని గొప్ప
విచారము పుట్టినది. ముక్కలను దొంగ లెత్తుకొనిపోయినట్లు కనఁబఱు
పవలెనని వారు మొట్టమొదట నాలోచించి సరి యనుకొనిరి. ఆయా
లోచననుబట్టి తెల్లవాఱి విమర్శ యారంభమగు ననఁగా 25 వ తేది
రాత్రి న్యాయసభాభవనము యొక్క గోదావరివైపుననున్న తలు

ళ్లాకటి తెఱువఁబడి, సిరస్తాదారుని యొక్కయు నొక లేఖకునియొక్కయు ప్రాఁతపెట్టెలు పగులఁగొట్టఁబడి, కాగితములు చిందరవందఁగా నేలమీఁద చిమ్మివేయఁబడినవి. సొమ్ముపెట్టె సమీపమునఁనే యున్నను దాని నెవ్వరును ముట్టుకోనేలేదు. కామరాజుగారి వ్యవహారముతో సంబంధించిన కాగితములను న్యాయసభాభవనములో దొంగలుపడి యెత్తుకొనిపోయిరని పట్టణమున గొప్ప ప్రవాదము పుట్టినది. నాఁడు విచారణాదిన మగుటచేత సాక్షులును పౌరులును పగలు పదిగంటలు కాకమునుపే సభాభవనమునకుఁ బోయి యుండిరి సాక్షినయి యుండుటచేత నేనును మిత్రులతోడ సభాపుందిరమునకు ముందు గానే పోయియుంటిని. అప్పటికి సభాభవనములో నొక వింత నడుచు చున్నది. ఆవఱకే సిరస్తాదారుగారును క్రిమినల్ రికార్డుకీపరుగారును వచ్చి యొకగదిలో తలుపులు వేసుకొని కూర్చుండి రహస్యముగా నేదో పని చేయుచుండిరి. నేనును నామిత్రులును తాళముచెవి పెట్టు తలుపుసందులోనుండి యొక రొకరుగా లోపలఁ జూచితిమి. సిరస్తా దారుగారును బొల్లాప్రగడ వెంకన్నగారును ఒకచోటఁ గూరుచుండి కాగితపుముక్కల నొకకాగితపుసంచిలో వేయుచుండిరి. వారిపార్శ్వ మున దీపము వెలుఁగుచుండెను. ముద్రవేయుటకుఁ గాఁబోలును లక్క కణిక వెంకన్నగారిచేతిలో నుండెను. ఇంతలో న్యాయాధిపతిగారును సభకు విజయంచేసిరి. ఆయన స్వపీఠము నధిష్ఠింపఁగానే మిర్తిపాటి రామయ్యగారు వచ్చి తనచేత నర్పింపఁబడిన ముక్కలు మార్పఁబడు చున్న వనియు, వెంటనే తనముక్కలను దనకుఁ జూపవలసినదనియు, న్యాయాధిపతిగారి ముందఱ మొఱ్ఱపెట్టుకొనెను. కొంచెము సేపటికి సిరస్తా దారు వచ్చి యతికించి యుండనిముక్కలను గొన్నిటినిదెచ్చి న్యాయాధి పతిగారి బల్లమీఁదఁబెట్టెను. శోధించి చూచి యవితాను కాగితపు సం చిలోఁ బెట్టియిచ్చిన ముక్కలు కావనియు, సిరస్తాదారు ముక్కలను

మార్చుచుండఁగా చూచినసాక్షులున్నారనియు వెంటనే విమర్శ చేఁ
వలసినదనియు, మిర్తిపాటి రామయ్యగారు బహువిధముల న్యాయాధి
పతిగారిని బ్రార్థించెను. ముక్కలు పోయినందుకుఁ దాముచేయవలసిన
పని లేదని న్యాయాధిపతిగారు సెలవిచ్చిరి. అంతేకాక మామండల
న్యాయాధిపతిగారు మిర్తిపాటి రామయ్యగారినిపిలిచి, నీవపకారము
నొందిన వాదిప్రతివాదులలోఁ జేరినవాఁడవు కావు, గావున నీవిన్నప
మును విమర్శింప వలనుపడదని చెప్పి పంపివేసిరి. మండల న్యాయసభ
లోని న్యాయవిచారణ నాటి కీవిధముగా ముగిసినది. ఆవఱకు కామ
రాజుగారును తత్పక్షావలంబులును నయమున భయమున బుజ్జగించియు
బెదరించియు మిర్తిపాటి రామయ్యగారినే వశ్యుని జేసికొని తమపక్షము
నకుఁ ద్రిప్పుకోవలెనని కృషి చేసిరికాని సఫలమనోరథులు కాలేక
పోయిరి. "బలవంతులతో నేల విరోధపడియెదవు? ఈపనివలన నీకు
వచ్చెడులాభమేమి!" అని యడిగెడివారితో నెల్ల నతఁడు తా నావ
ఱకుఁ బొందిన యుపదేశానుసారముగా ప్రజాక్షేమము (Public good)
కొఱకని చెప్పుచు వచ్చెను. అందుచేత జను లతతిని గొంతకాలము
"పబ్లిక్ గుడ్డుగాఁ" డను వినోదనామముతో కోడిగములకుఁ బిలుచు
చుండిరి. ముక్కలు దొంగలెత్తుకొనిపోయిరని చెప్పుటకయి మొట్ట
మొదట రాత్రివేళ తలుపుతెఱచి కాగితములను తాఱుమాఱుగా
పాఱవైచినను, కాగితములనిమిత్తమే దొంగలు పడిరన్నచో నేరము
చిత్రపు కామరాజుగారిమీఁదనో మునసబుగారిమీఁదనో సిరస్తాదారు
గారిమీఁదనో మోపఁబడునని భయపడి వారు తరువాత ముక్కలు
పోలేదని పలుకుచు చిత్రపు కామరాజుగారి వాకిటలో నున్న పనికి
మాలినముక్కలను దెప్పించి గదిలోఁ గూరుచుండి రహస్యముగా
వానిని పూర్వపుముక్కలకు మాఱుగా నొక కాగితపుసంచిలోవేసి
ముద్రవేసిరి. ముక్కలుపోలేదని సిరస్తాదారుగారు కడపట మండల

న్యాయాధిపతిగారిముందు పెట్టి చూపినవి యాక్రొత్తముక్కలే. ఈపని కారముగా ముక్కలుపోయినను వ్యవహార మంతటితో పోలేదు.

రాజమహేంద్రపురారక్షక పర్యవేక్షకుడు (Police Inspector) ఈయన్యాయమునువిని విచారపడి నన్ను మండలారక్షకాధ్యక్షుని (District Police Superintendent) కడకుఁగొనిపోయి మాటాడెను. ఆరక్షకాధ్యక్షుఁడు జరిగినదంతయువిని మనసు కరఁగినవాఁడయి యీవ్యవహారములో తనచేత్తైన పనియంతయుఁ జేసెదనని చెప్పి, న్యాయసభలో జరిగిన చౌర్యవిషయమయి విచారణ జరపుటకు సెలవియ్యవలసినదనియు, పోయినముక్కల విషయమయి సిరస్తాదారునియొక్కయాలోచనమీఁదనే యీపని జరగినట్లనుమానింపఁ దగియున్నదనియు మండల న్యాయాధిపతి కుత్తరము వ్రాసెను. అట్టి విచారణ యావశ్యకము లేదనియు, వస్తువులేవియు పోలేదనియు, ముక్కల దొంగతనమునుగూర్చి తనసిరస్తాదారువిషయమయి సందేహపడుట కవకాశము లేశము లేదనియు నతఁడు బదులువ్రాసెను. అందుపైని మండలారక్షకాధ్యక్షుఁడు జరగిన సంగతి యంతయు నాచేత వ్రాయించి పుచ్చుకొని నామిత్రుల నొక రిద్దరినిగూడ విచారించి తాను వెంటనే కాకినాడకుఁ బోయి మండలదండవిధాయితో నడచిన కథయంతయు విన్నవించి, సిరస్తాదారుని క్రిమినల్ రికార్డుకీపరును పట్టుకొనుటకయి యాయనయొద్దనుండి యధికారపత్రములను (Warrants) గొనివచ్చెను. ఆమఱునాఁడు రొజారియోదొరవారును బొల్లాప్రగడ వెంకన్నగారును భోజనముచేసి న్యాయస్థానమునకుఁ బోవు నిమిత్తము బట్టలు కట్టుకొనుచున్న సమయములో నారక్షకభటులు వారియిండ్లకు బోయి వారినిరువురను బట్టుకొని యా రక్షకస్థానమునకుఁ గొనిపోయి కొట్లలోఁ బెట్టిరి. ఈ సంగతి తెలియఁగానే యూరంతయు నల్లకల్లోలమయ్యెను. ఎల్లవారును పురమున నెక్కడఁజూచినను ఈవిషయము

ననే ముచ్చటించుచుండిరి. ప్రతిపక్షులపక్షమువారు తోడనే పరుగెత్తు
కొనిపోయి యా వైపరీత్యమును మండలన్యాయాధిపతిగారితో మనవి
చేసిరి. ఆయన యద్భుతపడి సిరస్తాదారుని వెంటనే విడిచిపెట్టవలసిన
దనియు, అతఁడు నిర్దోషియనియు, అతఁడు లేకపోవుటచేత న్యాయస్థాన
కార్యముల కడ్డంకి కలుగుచున్నదనియు, ఆ రక్షకాధ్యక్షునిపేర లేఖ
వ్రాసెను. ఆ రక్షకశాఖవారు దానిని మన్నింపక యా సాయంకా
లమే వారినిరువురను పడవ యెక్కించి కాకినాడ మండలదండవిధాయి
యొద్దకుఁ దీసికొనిపోయిరి. సాక్ష్యమిచ్చుటకు మేమును వారితోడనే
పోయితిమి. మండలదండవిధాయిగారు ప్రథమవిచారణచేసి మావలన
సాక్ష్యములను గైకొని, రాజమహేంద్రవరమునకు వచ్చి చౌర్యము
జరగినస్థలమును జూచి, మండలన్యాయాధిపతిగారివలన వాగ్దానము
మును గైకొని, బొల్లాప్రగడ వెంకన్నగారిని విడిచిపెట్టి సిరస్తాదారు
గారినిమాత్ర మంతిమవిచారణ నిమిత్తము మండలదండాధికారి కార్య
స్థానమునకుఁ బంపిరి. మామండల దండాధికారియు న్యాయాధిపతియు
నయిన వాలేసుదొరగారి వ్యవహారములో సాక్షియయి యుండినందున
చెన్నపురి యున్నతన్యాయసభవారు విచారణనిమిత్త మీ వ్యవహార
మును కృష్ణామండల దండాధికారి కార్యస్థానమునకుఁ బంపిరి. అక్టోబరు
నెలలో నక్కడ విచారణ జరిగెను. ఈ మూడుమాసములును మాసిర
స్తాదారుగారు కారాగృహమునందే యుండవలసినవా రయిరి. మా సిర
స్తాదారుగారి స్థితి మిక్కిలి శోచనీయమైనదిగా నుండెను. ఆయన
యీవ్యవహారములోఁ బొందినలాభ మత్యల్పము. ఆయన కెనమండు
గురో తొమ్మండుగురో బిడ్డలు. ఏనెలజీతమూ నెలలోనే యన్నపాన
ములక్రింద వ్యయపడుచుండుటచేత నింట పదిదినముల గ్రాసమునకై
నను నిలువలేదు. ఆయనస్థితిని విచారించినచో విచారణచేసిన మండల
దండాధికారిగారికిని ప్రతిపక్షులమై యున్న మాకునుగూడ పరితాపకర

ముగా నుండెను. విచారణ జరిగినమీఁదట కృష్ణామండల దండాధికారిగా రగు కెల్సాలుదొరగారు సరియైన ముక్కలు మండలన్యాయసభలో నర్పింపఁబడినందుకు లేశమైనను సందేహము లేదనియు, ఆముక్కలుపోయి వానిస్థానమున వేఱుముక్కలు వచ్చుట నిశ్చయమేయైనను సిరస్తాదారే వాని నపహరించినట్లు సాక్ష్యములేనందున నతఁడు నిర్దోషియనియు, వాగ్సి రొజారియో దొరగారిని విడుదల చేసిరి.

ఈలోపల మా వివేకవర్ధనిలో ప్రాయఁబడిన యంశమును జూచి చెన్నపురి దొరతనమువా రున్నతన్యాయసభవారికి ప్రాయఁగా, వారు విమర్శ చేసి పర్యవసానము తమకుఁ దెలుపవలసినదని మా మండల న్యాయాధిపతిగారి కుత్తరు విచ్చిరి. అప్పుడు మండల న్యాయాధిపతిగారు మేలుకొని ననున్ను మఱి కొందఱిని పిలిపించి విమర్శ కారంభించిరి. విచారణారంభదినమున మా ప్రతిపక్షులైన చిత్రపు కామరాజుగారు మొదలగువారు మహోల్లాసముతో సభకువచ్చి నవ్వుమొగములతో సావజ్ఞముగా నావంక సారెసారెకుఁ జూచుచు నాకెదురుగా కుర్చీల నలంకరించి కూరుచుండిరి. ఈవిచారణలో నేను తప్పక కారాగృహమునకుఁ బంపబడుదునని వారికిమాత్రమేకాక యెల్లవారికిని గట్టి నమ్మకము కలిగియుండెను. నాయొద్దనుండిన తీర్పులముక్కలన్నియు పరులపాలయి భగ్నములై పోయినవి; వాని ననాకాంక్షితము చేసిన సిరస్తాదారుగారు మండలసభలో నిర్దోషులుగా నెన్నఁబడి విముక్తులైరి; విచారణకుఁబూనిన మండలన్యాయాధిపతిగారు నాపైని సదభిప్రాయము లేనివారయి ప్రతిపక్షులపక్షము నవలంబించినవారుగా నుండిరి. ఇట్లు నిమిత్తములన్నియు పైకి నాకు ప్రతికూలములుగాఁ గనఁబడుచుండినను కడపట సత్యము జయింపకపోదని నాకుమాత్రము ధైర్యముండెను. నాయొద్ద నింకొకతీర్పుముక్క మిగిలియున్నదని నామిత్రులకుఁ గాని యమిత్రులకుఁగాని తెలియదు. అన్నిముక్కలట్లు విఫలములై

పోయినప్పు డీయొక్కముక్కమాత్రము సఫలమగునని యూహించుట కంత యవకాశము లేకపోయినను, ఇల్లు వెడలునప్పుడు నే నాతీర్పు-కాగితమును చొక్కాసంచిలో వేసికొనియే న్యాయసభకుఁ బోయితిని. మండలన్యాయాధిపతిగారు తమపక్కనే క్రింద నా కొక్కకుర్చీని వేయించి కూర్చుండ సెలవిచ్చిరి. విచారణ యారంభమగుటకు ముందుగా నేనొకకాగితముమీఁద నావద్ద కామరాజుగారి వ్రాతతోనున్న చిత్తుతీర్పింకొకటి యున్నదనియు ఆ వ్యాజ్యాపుగ్రంథమును వెంటనే తెప్పించెడిపక్షమున దానిసంఖ్యను దెలిపెదననియు, వ్రాసి న్యాయాధిపతిగారిచేతి కిచ్చితిని. సంఖ్య చెప్పవలసినదని నా వాక్యాంతకిందనే వ్రాసి యాయన యాకాగితమును నా చేతి కిచ్చెను. దానియడుగున సంఖ్యనువ్రాసి కాగితమును మరల నేను దొరగారి కిచ్చితిని. ఆయన తక్షణమే యొకయుత్తరపుకాగితము సందుకొని దానిపై నేమోవ్రాసి యాలేఖ నొక కాగితపుసంచిలోవేసి జిగురంటించి చెంతనున్న భటుని బిలిచి పరుగెత్తుకొనిపోయి నీ విది పాఱిడ్వొకేటసభలోనిచ్చి వారిచ్చినది గొనిరమ్మని యాజ్ఞాపించెను. నాకును దొరగారికిని నడచినయుత్తర ప్రత్యుత్తరము లేవో యితరుల కెవ్వరికిని దెలియలేదు. పాఱిడ్వొకేట సభ యా యావరణలోనే యుండినందున పోయినభటుఁ డరగంట లోపలనే యావ్యాజ్యాపుగ్రంథమును గొనివచ్చి దొరవారిచేతి కిచ్చెను. అప్పుడు నా జేబులోని కాగితమును పైకిఁదీసి దొరగారిచేతి కిచ్చితిని. దొరతనమువారి న్యాయవాది యగుటచేత కామరాజుగారివ్రాత యందఱికుఁ దెలిసినదిగా నుండెను. నే నిచ్చిన చిత్తుకాగితములో హంసపాదములు తుడుపులు ననేకము లున్నవి. వ్యాజ్యాపుగ్రంథము లోనితీర్పు సరిగా దానికి శుద్ధప్రతిగా నున్నది. ఆరెంటిని జూడఁగానే దొరగారికి మునుపున్న యభిప్రాయమంతయు నొక్కసారిగా మాఱిపోయినది. ఆయన యాచిత్తుతీర్పునుదీసి కామరాజుగారిచేతి కిచ్చి

ంది నీవాగ్రితయగునా కాదా యని యడిగెను. ఆకస్మికముగా జూపఁబడుటచే నాలోచించుకొనుట కవకాశములేకి చేతులు వడఁక గద్గదస్వరముతో "నాగ్రావాఁతవలెనే యున్నది" అని యాయన బదులు చెప్పెను. "ఇది తప్పక నీవాగ్రితయే. సత్యము నాకిప్పుడు బోధపడి నది. (నన్నుఁజూపి) ఇతఁడు న్యాయస్థుఁడు. సిరస్తాదారును మీరును గలిసి యీతనిపై నాకు దురభిపాగ్రియమును గలిగించితిరి. ఈవలకు పోయిన ముక్కలన్నియు నిజమైనవే. ఆముక్కలను సిరస్తాదారునకు లంచమిచ్చి మార్పించినవాఁడవునీవే. విమర్శనిమిత్తము రేపటిదినము నిన్ను దండవిధాయి యొద్దకుఁ బంపెదను అని కోపముతోఁ బలికి, మామండలన్యాయాధిపతిగారు కాగిత్రమును కలమును గైకొని సిరస్తాదారును క్రిమినల్ రికార్డు కీపరును పనిలోనుండి తొలఁగించినట్లువ్రాసి చదివి వినిపించెను. నాటికి సభముగిసినది. నవ్వుమొగముతో సభను పగ్రివేశించిన మాపగ్రితిపక్షులు తొంటియుత్సాహమును గోలుపోయి యేడుపుమొగములతో సభను విడిచిరి. సత్యము తెలిసినతరువాత సహితము తమ పూర్వాభిగ్రాయమును మార్చుకోనొల్లని మనవారిలో ననేకులవలెఁ గాక యూరపియనులు సాధారణముగా తాము పడిన యభిపాగ్రియము తప్పని తెలియఁగానే దానిని మార్చుకొందురు. కామరాజుగారు సభనుండి యింటికిఁబోయి తామవమానమునుండి తప్పించుకొనుట కికమార్గములేదని విచారించి తనసొత్తువిషయమై మరణశాసనమును వ్రాసి ముగించి యూరాత్రియే విషముత్రాగి యాత్మహత్య చేసికొనిరి. నాఁడు తెల్లవారుజామున నాలుగుగంటలకు గవర్రాజుగారు మాయింటికివచ్చి నన్ను లేపి తన్మరణవార్తను దెలిపినప్పుడు నాకతి విస్మయమును విచారమును గలిగినవి. మండలన్యాయాధిపతిగారు రొజారియోగారిని బొల్లాపగ్రిగడ వెంకన్నగారినికూడ పనిలోనుండి తొలఁగింపఁగా, వారున్నత న్యాయసభవారికిని దొరతనమువారికిని

విజ్ఞాపనపత్రములను బంపుకొనిరి గాని వానివలన గార్యము లేకపో
యెను. సిరస్తాదారుగా నుండిన రొజారియోగా రన్నవస్త్రములకు లేక
బిడ్డలతో బాధపడుచు యాచించుటకయి నాయొద్దకు సహితము
వచ్చుచుండెడి వాడు. అల్పకాలములోనే యతడు మతిచాంచల్యము
నొంది కడపట పిచ్చివాండ్ర వైద్యశాలలో దుర్మరణము నొందెను
ఉన్నతన్యాయసభవారు పోలూరి శ్రీరాములుగారినికూడ లంచములు
పుచ్చుకొన్నందుకు విమర్శ చేయవలసినదని మండలన్యాయాధిపతి
కుత్తరువియ్యగా, విమర్శమధ్యమునసే యాకస్మికముగా నతడును
దేహావియోగము నొంది యిహలోకదండనమును తప్పించుకొనెను.
ఆయన మరణమునకును గారణ మాత్మహత్యయే యని జను లప్పుడను
కొనుచు వచ్చిరి. ఆయన లంచములమూలమున సంపాదించిన ధన
మంతయు నీవ్యవహారములో వ్యయపడుటయేకాక మునుపున్నదికూడ
పోయెనట. ఈశ్వరబలము ముందఅను సత్యబలముముందఅను మను
ష్యబలమును ధనబలమును గవ్వకును కొఱగావు. ఈశ్వరబల మున్న
పక్షమున పూరిపుడకయు వజ్రాయుధ మగును; ఈశ్వరబలములేని-చో
వజ్రాయుధము సహితము పూరిపుడకయగును. ఈశ్వరబలమును సత్య
బలమును ధర్మబలమును గలిగియుండఁబట్టియేకదా యెందునకును బనికి
రానిదని పెంటలో పాఱవేయఁబడిన చింపిరికాగితపుముక్క లుత్తమ
సాధనములయి సాక్ష్యమిచ్చి యిందఱిప్రాణములను మానములను ధన
మును జీవనమును గాపాడఁగలిగినవి! లోకములో సత్యమును ధర్మబల
మునే బలములుగాని యవిలేని యధికారబలమును విత్తబలమును బల
ములు కావు.

ఆకాలమునందు శరీరప్రయాసముగాక నాకును గొన్నికష్టములు
వచ్చినవి. మూఢజనులు వానిని గొప్పవారితో వైరము పెట్టుకొన్న

న్యాయవివేకమున కారోపింపఁ దొడఁగిరి. నే నవలంబించినపక్షము న్యాయపక్ష మనియు నీశ్వరప్రీతికర మనియు నాదృఢనిశ్చయ మయి నందున నామనశ్శాంతి కెప్పుడును భంగము కలుగలేదు. ఇట్టిచిక్కులలోఁ జిక్కుకొని యున్నకాలములోనే సెప్టెంబరు నెల 8-వ తేదీని మేము మొట్టమొదట రాజమహేంద్రివరమున సంఘసంస్కారసమాజమును స్థాపించి పనిచేయ నారంభించితిమి. ఆసమాజములో మొదట నుపన్యాసము లియ్యవలసినభారము నామీఁదనేపడెను. పరిథమోపన్యాససమయమునకు నా ప్రియమాతకు వ్యాధి ప్రబలి ప్రాణము మీఁదికి వచ్చినందున నే నాయుపన్యాసమును కడవరకును వ్రాయలేక కొంత వ్రాగ్రూపమునసే చెప్పవలసినవాఁడ నైతిని. 1878-వ సంవత్సరము సెప్టెంబరు నెల 22-వ తేదీని నాపాలనే పడిన రెండవయుపన్యాసము లియ్యవలసినవంతు వచ్చినప్పటికి నన్నుఁ బెంచి పెద్దవానిని జేసి విద్యాబుద్ధులు చెప్పించి సమస్తవిధములఁ బ్రాణపదముగాఁ గాపాడిన ప్రాణాధికురాలయిన నాప్రియజనని నన్ను విడనాడి లోకాంతరగతురాలయి నన్ను దుఃఖసముద్రములో ముంచిపోయినది. ఆమెయుత్తరక్రియలు ముగిసినతోడనే యాదుఃఖములోనే నేను రొజారియోగారి వ్యవహారములో సాక్ష్యమిచ్చుటకు బందరుపురమునకుఁ బోవలసినవాఁడ నైతిని. దుర్నయపరుల దుర్వ్యాపారములను మాన్పుటకయి ప్రయత్నించుటచే నా కెందఱితోనో వైరములు సంభవించెను. గాని యా యల్పాంశము లన్నియు నిచ్చట వివరింపవలసినవి కావు. 1878-వ సంవత్సరాంతమునఁ బ్రకటింపఁబడిన వివేకవర్ధనిలో నిట్లు వ్రాయఁగలిగితిని. "మే మీపనిని (పత్రికాప్రకటనమును) వ్రాను కొనుట దేశమునొక్కయు ప్రజలయొక్కయు క్షేమలాభములకొఱకే కాని ధనలాభమున కాశపడి కాదు. లౌక్యాధికారధుర్వహు లయి యున్న కొందఱి దుశ్చేష్టలను వెల్లడిచేయుటవలన, అట్టివారు మాకు

శత్రువులుగా నేర్పడిరి. అయినను ఒకరి యనుగ్రహమున కపేక్షపడిగాని ఒకరినిగ్రహమునకు వెఱచిగాని పత్రికావిలేఖకత్వము ననుసరించి మాకు విధిగా నేర్పడిన కృత్యమునుండి తొలఁగకుండుట మా పూనిక గాన, కొందఱితో విరోధపడియైనను జనసంఘమునకు మేలుచేయఁ గలిగితిమిగదా యని యానందించుచున్నాము."...దూరమున నున్న రాజధానీపరిపాలకులను రాజప్రతినిధిని హిందూదేశరాజ్యకార్యదర్శినిని తుదకు మహారాజచక్రవర్తిని తప్పు లెన్ని దూషించుట నిరపాయకర మయినపనిగాని తాను వసించుతావుననుండు ననుగతదండవిధాయిపైని గానియారక్షకభటునిపై తప్పెన్ని వ్రాయుటయనపాయకరమైనపనికాదు. అయినను తప్పుచేసినప్పు డనుగతదండవిధాయినిగాని మండలదండ విధాయినిగాని యా రక్షకభటాధ్యక్షునిగాని ధర్మాధికారినిగాని మఱి యేయధికారినిగాని ఖండింపక మా వివేకవర్ధని విడిచిపెట్టి యూరకుండలేదు. వివేకవర్ధనియొక్క యాక్షేపములకుఁ బాత్రులైన యధికారులనేకు లనేకవిధముల దానిని రూపుమాపుటకయి ప్రారంభదశలోఁ బ్రయత్నములు చేసిరిగాని వారికృషి సఫలము కాలేదు. చిత్రపు కామరాజుగారి వ్యవహారమువంటి వ్యవహారములలో మహాపరిబలులయిన యధికారులే పరాభవము నొందవలసినవా రయినమీఁదట వివేకవర్ధనిపేరే భయంకరమయి దుష్టాధికారులకు గర్భనిర్భేదకమయ్యెను. అటుతరువాత దండవిధిచేత వివేకవర్ధనిని భంజింప విజృంభించినవారు కానరాలేదు. దండోపాయముచేత వివేకవర్ధనిని నిగ్రహించుట యసాధ్యమని తోఁచినతరువాత కొందఱుబుద్ధిమంతులు సామోపాయముచేత దానిని సాధింపఁ జూచిరి. నా కప్పుడు రాజమహేంద్రవర రాజకీయశాస్త్రపాఠశాలలో నెల కిరువదియైదు రూపాయల జీతము. ఆరంభములోనే నెలకిరువదియైదురూపాయల పనినికరగ్రాహి కార్యస్థానములో నిచ్చునట్లు నేను కోరకయే నాకొకవార్తాసము

వచ్చును. విమోహకరమైనయాపని నప్పు డంగీకరించియుండినయెడల నే నొకవేళ గొప్పలౌక్యాధికారిపదము నొందియుందునేమోకాని నాస్వతం త్రభావమును పారమార్థికచింతను మనశ్శాంతిని తప్పక కోలుపోయి యుందును. నా కప్పు డుపకారము చేయఁబూనినవారు సచ్చింతతోనే చేసియుండవచ్చునుగాని వారు వివేకవర్ధని నడఁచివేయవలెనను తలం పుతోనే నాయం దట్టిస్నేహపుక్రేమను బూనిరని యెందుచేతనో నా కప్పు డొకదురూహ తోఁచెను. ఆపని నంగీకరించినపక్షమున నేనెట్టి వారికిందఁ కొలువుచేయవలెనో నేనెఱుఁగుదును. మా పాఠశాల యందుఁ బరీక్షాసిద్ధులయి నూనూగుమీసములతోను శృంగారతిలక ములతోను జాఱుగోఁచులు గల చలువవలువలతోను స్వేచ్ఛందవృత్తిని విహరింపమరగినవిద్యార్థి లట్టికొలువులలోఁ బ్రవేశించినయల్పకాలము లోనే మీసములు గొఱిగించుకొని ముఖమున విభూతిరేఖలు దీర్చి బిళ్ళగోచులుపెట్టి నీరుకావిదోవతులు కట్టుకొని యూనవాలు పట్టరాని మాఱువేషములతో చరించుచుండుట నేను దినదినమును జూచుచుం డెడివాఁడను. ధనాశచే నట్టిపని కొడఁబడినయెడల వారి యవస్థయే నాకును బట్టునని భయపడి నాహితుఁ డెప్పినబుద్ధి వినక యాపని నిరాకరించితిని. అప్పుడు కృష్ణామండలములో నుండిన చల్లపల్లి రంగయ్య పంతులుగారును గంజాంమండలములో నుండిన దివాణ్ బహదూర్ వల్లూరి జగన్నాధరావు పంతులుగారునుకూడ నిర్వ్యాజ మైన సద్భుద్ధేశముతోడనే నాకాశాఖలో మంచిపనులు చెప్పించి నన్నున్నతదశకుఁ దేఁజూచిరి గాని నేను మొదటినుండియు నధికారము నందును ధనార్జనమునందును విశేషకాంక్ష గలవాఁడను గాకపోవుట చేత నే నావిషయమున నంతగా నాదరమును జూపలేదు.

ఆకాలమునందు జరిగిన యొక ముఖ్యాంశమునుమాత్రము సం క్షేపించి చెప్పి యీప్రకరణమును ముగించుచున్నాను. నేనును నా

మిత్రులు కొందఱును గూడి యప్పుడప్పుడు భగవత్ప్రార్థనలు చేసి కొనుచుండెడివారముగాని యీవఱకు రాజమహేంద్రివరములో వార వారమును మానసికముగా నీశ్వరోపాసనముచేయు సమాజము లేకుం డెను. అట్టిసమాజము నొకదానిని స్థాపింపవలసినదని నామిత్రులయిన బుర్రా రాజలింగముగారు నన్నడిగిరి. ముఖ్యముగా ఆయన ప్రార్థనము మీఁదనే ప్రార్థనసమాజమును 1878 వ సంవత్సరములో మొదట మా గృహమునస్థాపించితిమి. అప్పుడు నేనును, బుర్రా రాజలింగముగారును, బసవరాజు గవరాజుగారును, ఏలూరి లక్ష్మీనరసింహముగారును, బయపునేడి వేంకటజోగయ్యగారును, కన్నమురెడ్డి పార్థసారథి నాయఁడు గారును, సమాజముగాఁ జేరితిమి. సమాజముపేరు విని పెద్దమనుష్యులు సహితము పరిహసించువారగుటచేత మేము ప్రతివారమును పాఠశాల కాలమున మామేడపైని తలుపులు వేసికొని కూరుచుండియే ప్రార్థనలు చేసికొనుచుండెడివారము. అప్పుడు పార్థసారథి నాయఁడుగారు కీర్తనలు పాడుచుండెడివారు; నేను చిన్న ధర్మోపదేశము వ్రాసి చదివెడివాఁడను. నేనప్పుడు చేసినధర్మోపదేశములు 1879—వ సం॥ రపు వివేకవర్ధనిలోఁ బ్రికటింపఁబడినవి. కొన్ని నెలలైన తరువాత మామిత్రులను గొందఱును ప్రార్థనా సమయములయందు రానిచ్చెడివారము. సంవత్సరమైనతరువాత సమాజమును బహిరంగముగా విజయనగరము మహారాజుగారి బాలికాపాఠశాలకుఁ గొనిపోయితిమి. ఇప్పుడీప్రార్థన సమాజమునకు స్వకీయమైన మందిరమే యేర్పడియున్నది. ఈప్రార్థన సమాజమెన్నియో సత్కార్యములకును, ఎందఱోవర్తనమునో చక్కఁబఱుచుటకును, కారణమైనదని నిస్సందేహముగాఁ జెప్పవచ్చును. దీని వలన బాగుపడినవారిలో నొక్కరి నిందుఁ బేర్కొనెదను. మాపట్టణమున నండూరి జగ్గరాజుగారని నియోగిబ్రాహ్మణుఁ డొకఁ డుండెడివాఁడు. ఆయనకు విధవలతో సంబంధముండెననియు, తన్మూలమున

ధనార్జనము చేయుచుండెననియు, చెడ్డపేరుండెను. ఆయన యొకనాఁ డొకమిత్రునితోఁగూడి ప్రార్థనసమాజమునకు వచ్చి మాప్రార్థనలను ధర్మోపన్యాసమును విని నాటినుండి క్రమముగా ప్రార్థనలకు వచ్చు చుండెను; తన వెనుకటి దుర్వర్తనమును విడిచి సన్మార్గము నవలంబిం చెను. అదిచూచి విగ్రహారాధకు లాతనితల్లియొద్దకుఁ బోయి మున్న హవాసముచేత సమాజమునకుఁబోయి నీకొడుకు చెడిపోవుచున్నాఁడని చెప్పిరి. సమాజమునకుఁ బోవలదని తల్లి యతనికి బుద్ధిచెప్పఁ జొచ్చెను. అతఁ డొకనాఁడు తనతల్లిని రహస్యముగా బాలికాపాఠశా లకుఁ గొనివచ్చి నేను ధర్మోపదేశముచేయు స్థానమునకు వెనుక తలుపుచాటునఁ గూర్చుండఁబెట్టెను. ఆమె నాటియుపాసనమును జూచి యానందించి ప్రతివారమును తన్నక్కడకుఁ గొనిపొమ్మని కొడుకును బతిమాలఁ దొడఁగెను. ప్రార్థనాసమయమునందు వందలకొలఁది జనులు వచ్చి ప్రతివారమును ప్రార్థనలు విని యానందించి పోవుచుండెడివారు. కొందఱు కోమటులు సహితము తమయంగళ్ళను కట్టిపెట్టి వచ్చి యాసక్తితో ప్రార్థనలను వినుచుండెడివారు. ఈ సమాజమువలననే పూర్వాచారపరాయణులకు సహితము గుడ్డివాండ్రకుంటివాండ్రు మొదలైన వికలాంగులకుఁ జేసినదే యుత్తమదాన మనఁజ్ఞానము కలిగినది. ఈసమాజమూలమునసే బీదలకు రాత్రిపాఠశాలలు మొదలైనవి మొదట స్థాపింపఁబడినవి.

నాలుగవ ప్రకరణము.

స్త్రీపునర్వివాహ సంస్కారప్రయాసదశ.

(క్రీస్తుశకము 1880 వ సంవత్సరము మొదలుకొని 1890 వ సంవత్సరమువరకు.)

మావివేకవర్ధని సంఘసంస్కారకరణము నిమిత్తము మొదటినుండియు పాటుపడుచుండినట్లు మాచదువరులకు తెలిసి యుండవచ్చును. అతిబాల్యవివాహములు, అతివృద్ధవివాహములు కన్యాశుల్కము మొదలయినవానివలని యనర్థములను బోధించుటకయి బాహ్మవివాహము ప్రకటింపబడినది. అది చదువుకొనువారి యొక్కవేడుక కొఱకు మాత్రమే యుపయోగపడెను గాని యంతకంటె నెక్కువ ప్రయోజనము దానివలన గలుగలేదు. ఒకరు తానుపదేశించినదాని ననుష్ఠించి చూపినంగాని కేవలశుష్కోపన్యాసములవలనను పుస్తకప్రకటనములవలనను కార్యముండదు. సంస్కారకరణముసందత్యంతాభినివేశముగల మేమిద్దఱుముగ్గురము మొట్టమొదట చిన్న చిన్న సంస్కారములు నారంభించి పనిచేసి చూపవలెనని యుద్దేశించుకొంటిమి కాని దానికి మాకు మార్గము కనబడలేదు. బాల్యవివాహములను మాన్పవలెనందుమా మేము పనిచేసి చూపుటయెట్లు? మాలోగొమార్తెలున్నవా రొకవేళ దమకొమార్తెలకు పదిపండ్రెండేండ్లప్రాయమువఱకును పెండ్లిచేయక యట్టెయుంచినను, అది సంస్కారమెట్లగును? రెండుమూడు నాలుగేండ్లపిల్లలకు వివాహములు మాన్పుటకది మార్గదర్శకమెట్లగును? కన్యావిక్రయపరాయణులనేకులెక్కువధనము వచ్చునని తమకూఁతులను పదమూడు పదునాలుగేండ్లు వచ్చు

వలకు నుంచుచుండలేదా? రెండుమూడేండ్లు బాలికలకు వివాహము చేసినవారిని, శుల్కమును గ్రహించి తమకొమారితలను వృద్ధులకును వికలాంగులకును కట్టిపెట్టినవారిని, బహిష్కరించెదమని కులమువారు పనిపూనినంగాని నిజమయిన సంస్కారముజరగదు. కులమువారికిగాని జగద్గురులమనియు ధర్మస్థాపన కర్తలమనియుఁ జెప్పుకొనెడు పీఠాధిపతులకుఁగాని యంతటిమగతనము లేదు. రజస్వలలయిన తరువాతనే బాలికలకు వివాహములు చేయుట నిజమయిన సంస్కారమును పరులకు మార్గప్రదర్శకము నగును. అప్పుడది చిన్నసంస్కారము గాక పెద్దసంస్కారమేయగును. నాపుత్రికకు రజస్వల యయినతరువాతనే వివాహము చేయుచున్నానని చెప్పి చేయువానిని సహించి యూరకుండక కులమువారు కులమునుండి వెలివేయుదురు. నామిత్రులైన బసవరాజు గవర్నరుగారు తమకూఁతునకు పదునాలేండ్లు నిండుటకుముందు పరిణయము చేయనని పలుకుచుండెడువారు గాని తమప్రతిజ్ఞను నెఱపియితరులకు దారిచూపుటకు వారి కాయువు లేకపోయినది. ఆయనయే తగినంతకాలము జీవించియుండుట తటస్థించియుండినపక్షమున, చెప్పినంతపనియు తప్పకచేసి తీరెడువాఁడు. జాతినుండి బహిష్కారముండదుగనుక, శాఖాభేదములేక యొకొక్కవర్ణములోనివారొండొరులతో వివాహసంబంధములు చేసికొనునట్లు చేయుదమన్నను, మూకదియు నసాధ్యముగానే కనఁబడెను. అట్లు చేయుట కర్తవ్యమని యెల్లవారును జెప్పువారేకాని చేయ సాహసించువారు కానరాలేదు. చేసెదమనువారున్నప్పుడు చేసికొనెడువారు దొరకలేదు; చేసికొనెదమనువారున్నప్పుడు చేసెడివారు దొరకలేదు; ఉభయులును దొరకినప్పుడు కార్యము కాలేదు. నామిత్రుఁడును నియోగియునైన యొకసంస్కారప్రియుఁడు తనకొమారితలలో నొకతెను పాఠశాలలో విద్యాభ్యాసము చేయుచున్న యొకవైదికబాలున కిచ్చెదనని చెప్పెను. చదువునందు

తెలివిగలవాఁడును బుద్ధిమంతుఁడు నైన యాబాలునితండ్రియు తా
నా చిన్నదానిని తనకుమారునకు చేసికొనెదనని చెప్పెను. ఇట్లు మాట
లలో కొంతకాలము గడచినతరువాత నామిత్రుఁడు స్వశాఖబాలున
కిచ్చియే యాచిన్నదానికి వివాహము చేసెను. ఇది యేమని యడు
గఁగా నతఁడన్యశాఖవరున కిచ్చుట తన కిష్టమే యైనను తనభార్య
కిష్టము లేకపోవుటచేత స్వశాఖవానికే యియ్యవలసి వచ్చిన
దనియు, బీదవారిలో నెవ్వరయిన నొకశాఖవారితో నింకొక
శాఖవారు వియ్యమందెడుపక్షమున తాను ధన సాహాయ్యమును జేసె
దననియు, చెప్పెను. ఈపరికారముగానే వివాహాదులయందు భూరిసం
భావనలు మొదలయిన దుర్వ్యయముల నొకానొకఁడు సంస్కారపరి
యత్నము చేతనే మానివేసినను జను లాతనిని లోభియనియే భావించి
గేలి చేయుదురుగాని సంస్కారపరియుఁడనియెంచి శ్లాఘనచేయరు.
ఆకాలమునందు రాజమహేంద్రవరమునను తత్పార్శ్వములయందును
వివాహాది శుభకార్యములయందు బంధుమిత్రాదులను భోజనములకుఁ
బిలుచునప్పు డందఱిని యజమానుఁడు స్వయముగాఁ బోయి పిలిచి
రావలెను. ఒక్కఁడు పరిగృహమునకును బోవుట మిక్కిలికష్టముగా
నుండుచువచ్చెను. స్వయముగాఁ బోయి పిలువక యెవ్వరినైనను బంపి
పిలిపించినపక్షమున నెవ్వరును భోజనములకు రారు. ఈకష్టమును వారిం
చుటకయి మేము రెండుసభలుచేసి, భోజనములకుఁ బిలుచుటకయి
స్వయముగాఁ బోవుటకుమాఱుగా నాహ్వానపత్రికలను బంచుట యుచి
తమనియు తన్మూలమున కాలహరణమును, కష్టమును తొలఁగుటయే
కాక యనేకవిధముల సౌలభ్యము కలుగుననియు బోధించితిమి, గాని
అట్లు పూర్వాచారవిరుద్ధమైనపని చేసి చాకలివానిచేతను మంగలివాని
చేతను చీట్లుపంచి దొరలవలె భోజనములకు పిలిపించినయెడల బ్రాహ్మణ
జాతి గౌరవమే పోవునని పూర్వనాగరికులు వాదించి మాపరియ

త్నేము సాగనీయక పోయిరి. ఇఁక నట్టివారితో వాదముచేసి యుక్తి బలముచేత వారి నొప్పించుట యసాధ్యమని యెంచి యీనూతనపద్ధతి కనుకూలముగా నున్నవాఅమందఅమును జేరి మాలోమేము పత్రికల మూలమునసే భోజనములకు పిలుచుకొనుట కేర్పాటు చేసికొని యట్లు చేయఁ జొచ్చితిమి.

మనదేశములో శవములను స్మశానములకుఁ గొనిపోయెడు విధమును, శవములను ఖననముచేసెడువిధమును, నాగరికులచే గర్హింపఁ దగినవిగానున్నవి. ఎంతగౌరవము కలవారినైనను, ఎంతధనముగల వారినైనను, మరణము కలుగఁగానే రెండు వెదురుకఱ్ఱలమీఁద వేసి కట్టి పిల్లలును స్త్రీలును జడిసికొనునట్లుగా వీధులలోనుండి తల లల్లల నాడుచుండఁగాఁ గొనిపోవుటయు, మరణ సమయములయందు బంధువులు తోడుపడి శవములను మోయక ప్రేతపత్నుల నగలఁ దెగనమ్మించి యైన డబ్బిచ్చి పనికిమాలిన యపవిత్రులచేత మోయించుటయు, దహనముగాక ఖననముచేయువారిని తరువాత నక్కలును కుక్కలును పైకీడ్చునట్లుగా గొంచెము లోఁతునఁ బాతి పైని మన్ను వేసి యూరకుండుటయు, బ్రాహ్మణులలోని యవశ్యసంస్కరణీయము లైన దురాచారములు. పట్టణములో నెవ్వరియింటనైన మరణాపద తటస్థించినప్పుడు లౌక్యులు వైదికులు నన్న భేదములేక యెల్లవారును వెంటఁబోవుటకును ప్రేతమును రుద్రభూమికిఁ గొనిపోయి తోడ్పడుటకును నియమము చేసికొనుటకయి కొన్నిసభలు చేసితిమి. మొదట సభకు విజయంచేసిన లౌక్యులలోఁ గొందఱు తమ కది గౌరవావహమయినపని కాదని కొంతయూహించి వ్యాఘాతము కలిగింపఁజూచిరి గాని మా వాదము సావధానముగా విన్నమీఁదట ప్రతికూల్యమును మానియట్లుచేయుట కర్తవ్యమని సిద్ధాంతమొనర్చిరి. ఈపని నాచరణమునకుఁ దెచ్చి కొంతమార్పు చేసియుందుము గాని యింతలో మేము

వేఱొక గొప్పసంస్కారములోఁ దిగియుండుటచేత దీనిని సాధారణ ముగా వ్యవహారమునకుఁ దెచ్చుట కవకాశము కలుగలేదు. ఈవిషయ మయి 1888-వ సంవత్సరములో గవరాజుగారి మరణానంతరమున నేను సభలోఁ జెప్పిన యొకచిన్నయంశము నిందుదాహరించుచున్నాను.

"మనలో శవములను రుదభూమికిఁ దీసికొనిపోవు విధమును గూర్చియు, పూడ్చెడు విధమునుగూర్చియు, మాలో మే మనేకపర్యా యములు చర్చించి యీ విషయములో నేదైన మంచిమార్పు కలుగఁ జేయుట కర్తవ్యమని మే మిద్దఱమును నిశ్చయించుకొన్నాము. ఇట్లు జరగిన కొంతకాలమున కనఁగా 1881వ సంవత్సరము నవంబరునెలలో, ఆయనకు పఱిథమమునఁ బుట్టిన పురుషశిశువు మూడుమాసములు పెరిగి పోవుట సంభవించెను. అప్పు డందఱును మృతశిశువును వ్యాకుల పఱికారముగా పీనుఁగులను మోచు బాఱిహ్మణునిచేతికిచ్చి పంచి గోదావరియొడ్డున నిసుకలో పాతిపెట్టింపఁ దలఁచిరి. కాని యట్లు పాతి పెట్టఁబడిన శిశువులను కుక్కలును నక్కలును పెల్లగించి పయికీడ్చి తినుచుండఁగా సాధారణముగా చూచుచుండుటచేతను, శవవహనాదుల విషయమయిన యీచారమును మార్చుట యుచితమని యీవఱకే తలఁచియుండుటచేతను, ఆశిశువువిషయమునసే కొఱత్తమాఱ్పును జేయవలెనని నిశ్చయించుకొని శిశువు పట్టఁదగిన కొయ్యపెట్టెను చేయించి శిశుకళేబరము నందుంచి మాఁతకు మేకులు బిగించి దానిని తీసికొనిపోవునిమిత్తమయి బండికొఱకు పాఠశాలలో సహోపాధ్యా యుఁడుగా నున్న యొకమిత్రునకు చీటివాఱియఁగా నతఁడు తనబండి నిచ్చుటకు వలనుపడదని రాత్రి చీఁకటిపడినతరువాత పఱిత్యుత్తరము పంపెను. అప్పు డద్దెబండి నొకదానిని కుదుర్చుకొని, రాత్రివేళ గవ రాజుగారును నేనును మఱియిద్దఱు మిత్రులును గలిసి యీపెట్టెను బండిలో పెట్టుకొనిపోయి వారితోటలోనే యొకచోటఁ బూడ్చివచ్చి

లు. ఆపనిని చేసినందున కాయన నప్పుడు బంధువులెందఱో యెన్ని విధములనో దూషించిరి; మిత్రులనఁబడువారు సహితము కొందఱు పరిహసించిరి; బంధుకోటిలోఁ జేరిన యొక తగుమనుష్యుఁడు స్మశాన వాటికగా నేర్పఱిచిన స్థలమును దప్పించి మఱియొక చోట శవమును పూడ్చినందునకయి పారిశుద్ధ్యశాసనము ననుసరించి మన పుర పారిశుద్ధ్య విచారణసంఘము వారియుద్యోగస్థులచేత దండవిధాయకునియొద్ద నభియోగమును తెప్పించుటకు సహితము పాటుపడెను. తాము కన్న శిశువును కాకులును గ్రద్దలును నక్కలును కుక్కలును పీకుచుండఁగా చూడలేక వానికి స్వాధీనము కాకుండునట్లు పాతిపెట్టించుకొన్నప్పుడు లోకు లింత ద్వేషమును వహించుటకు వారిదేమి పడిపోయినదో విచారింపుఁడు."

ఈప్రకారముగా చిన్న చిన్న మార్పులను జేయఁ బ్రయత్నించుచుఁ గ్రమక్రమముగా వితంతువివాహము మొదలైన గొప్పసంస్కారములకుఁ బూనవలెనని యే నే నుద్దేశించియుంటిని గాని యింతలో నొకమిత్రుని ప్రోత్సాహమువలన ముందుగానే యత్యంతదుఃఖనివారకము నవశ్యాచరణీయమునైన వితంతువివాహసంస్కారభారమును పైని వేసికొనవలసినవాఁడ నైతిని. 1874 వ సంవత్సరమునందు చెన్నపురిలోని ప్రముఖులు స్త్రీపునర్వివాహమును బోధించి ప్రోత్సాహపఱుచుటకయి సమాజ మొకటి స్థాపించి పనిచేయ నారంభించి యన్నిమండలముల కును బ్రకటనపత్రికలను బంపిరి. ఆసమాజమునకు శ్రీపల్లె చెంచల రావు పంతులుగారు కార్యదర్శి. నే నప్పుడు నలువదినాలుగు రూపాయల జీతముగల యుపాధ్యాయుఁడనయి యనామకుఁడనై యుండుట చేత వారి ప్రకటనపత్రికలు నావఱకును జేరలేదు. ఆసమాజము రెండుసంవత్సరముల కాలము కోలాహలముచేసి విశ్రమించినతరువాత మఱల దానిపేరే వినఁబడలేదు. అది సందడి చేయుచుండినకాలములో

విశాఖపట్టణములోని ప్రముఖుల ప్రార్థన ననుసరించి శ్రీమహామహో పాధ్యాయ పరవస్తు వేంకటరంగాచార్యులవారు పునర్వివాహసంగ్రహ మను పేరుతో స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమని 1875 వ సంవత్సరమునందొక చిన్నపుస్తకమును వ్రాసి ప్రకటించిరి. ఆపుస్తకము ప్రకటింపఁబడినప్పుడు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులు వారు నాపేర నిట్లు వ్రాసిరి.—

"విశాఖపట్టణములో నుండెడు శ్రీపరవస్తు వేంకటరంగాచార్యులయ్యవారలుంగారు నవనాగరికాధీనులై వితంతువివాహము కర్తవ్యమని యొక చిన్నపొత్తము బ్రకటించిరిగదా. తద్విషయమున మనము మిన్నకుండవచ్చునా? తమకుఁ దోఁచినట్లు ఖండన వ్రాసి పంపుఁడీ, నేను నిందస్మృత్యనుభావములతోఁ దత్ఖండనపరాయణుండనై యున్నాఁడను. నాస్తికతాహార్ష్యసోపాన నివిష్టపరులైనవారు దుష్టులు గాక శిష్టు లగుదురా. మనవారి స్వాచారానాదరమును దురాచార నిషేధకరణోపేక్షయు నిట్టిదశకుఁ దెచ్చె. మనము నిట్టియెడ మౌన మూనుట మానుగాదు. నవనాగరికులకున్న స్వాతంత్ర్యము మనకును గలదు. జంకనేల? తోఁచినధర్మము నిక్కముగా వక్కాణించుట కెల్లరును స్వతంత్రులు కాఁబట్టి తాము దురాచార మర్దనమునకు నడుగిడఁడు. దైవము మనకుఁ దోడ్పడుఁగాక. మనము కించిజ్ఞులమని శంకింపం బనిలేదు. సర్వజ్ఞుఁడు భగవంతుఁ డొక్కఁడే. కానఁ బ్రాచీనాచారదూషకులగు నవనాగరికులు మనకు జయ్యములుగాఁ దగుదురు. ఎందువల్లననఁగా వారు స్వోక్తి యుక్తి ప్రమాణవాదులు. మనమో ప్రాచీనమహానుభావనివిష్ట కార్య భారులము. కావున మన మన్యులచేతను జయ్యులమైనను, పరాజయము మనకేనాఁడును గలుగనేరదు. ఒకనేల మనకంటె విధవావివాహవాదులు బలవంతులైనను మనము భీష్మానుయాయుల మగుదుము

ాక. మనప్రతిపక్షులు భార్గవప్రతిభ లగుదురుగాక. ధర్మమే జయము. చింతయేల? మన మందఱము గూడుకొన్నఁ బ్రతివాదులు విత్తమత్తు లైనను మత్తగజంబులు శృంఖలాబద్ధంబులై కందికుందు చందంబున నగుట సిద్ధము. "శ్లో. బహూనా మల్పసారాణాం సమవాయోదురత్యయః। తృణైర్వారచ్యతే రజ్జు ర్బధ్యంతే తేన దంతినః." అని యుండుట జగత్ప్రసిద్ధము గద. తమసదు త్తరము ప్రతిక్షణము ప్రతీక్ష్యమాణంబు."

ఈ విషయమున నటుతరువాత చెన్నపట్టణములో సద్దడఁగినను, బందరులోఁ బ్రకటింపఁబడెడు పురుషార్థప్రదాయినీ పత్రికలో నెవ్వరో యప్పుడప్పుడు ప్రాయుచుండెడివారు. పురుషార్థ ప్రదాయినిలో సౌఖ్యార్థి యను నామముతో నెవ్వరో వితంతూద్వాహమునుగూర్చి ప్రాసినదానిని నేను ప్రాసినట్లు భ్రమపడి చిత్రనళీయాది బహునాటక కర్తలగు బ్రహ్మశ్రీ ధర్మవరపు రామకృష్ణమాచార్యులవారు యువ నామసంవత్సరములో బళ్లారినుండి నా కిట్లు వ్రాసిరి—

"మఱియొకటి విన్నవించెద. డిసెంబరు మాసపు పురుషార్థప్రదాయినిలో నుండఁబోలు, "సౌఖ్యార్థి" యనువేర విధవోద్వాహము సమంచిత కార్యమని వ్రాసినది మీరేయైయుందురని యూహించుచున్నాను. ఆ విధవోద్వాహము గుణవంతమెయైనను కాకున్నను, ఇప్పటికిని బహుజనులచే ననాదృతమై యున్నది. మీ రట్టిపని గుణవంతమని వాదింపఁ బూనుకొందురేని క్రియాసాధన మేమియు లేకున్నను కొందఱచేనేని నిందింపఁబడుట యొకటి ప్రాప్తించు. జ్ఞానహీనులగువారు నిందించిన నేకొఱంతయు పాటిల్లదుగావున నేను వారి నిందనమును నకుఁగొన నందురేమో మీరు, పోనిండు. అట్టినిందనేనిం బొంది మీరు సాధించు నర్థమేమి? వలదు. "దేశాభివృద్ధికై లేశమయినఁ బ్రాలుమాలక పాటుపడ నిచ్ఛఁగలవాఁడ" ననియున్నారు గాన

దానివలన మఱేమియు సాధించునది లేకున్నను మనము చేయున్న
యేమో చేయక మానఁగూడదందురా? "జనసామాన్యము" సమా
ధానముం బొందియేకదా మీరు దేశాభివృద్ధికిఁ బాటుపడుట. అది
లేకున్న నది పాటులోన గణనచేయఁదగినదియే కాదు. మీరిట్టి వాద
మునకుం బూనుకొనుటవలన నందఱకుఁ గాకున్నఁ గొందఱకేని యని
ష్టమయి యుండునని మున్నె విన్నవించితిఁగదా. అట్లు కొందఱచే
నైనను నిందింపఁబడి ఫలసిద్ధిం బొందలేని కార్యమున కేల పూనవల
యునో యెఱుంగ. అవధరింపుఁడు. కొన్నాళ్ళకుముందు చెన్నపురి
నుండి యెల్లెడలకు జాబులువచ్చి విధవోద్వాహమున కనుకూలురగు
వారెవ్వరో వారినందఱినిఁ జేర్చి యొక సమాజమువలె నేర్పడఁజేసి
నది మీరెఱుఁగుదురు కదా? దానిలోఁ జేరినవారి నందఱిం గాంచి
తిరా? కొందఱినిమాత్రము విడిచిన మిగిలినయందఱును ధనికులును
మహాధికారసమున్నతులును నగుదురు. అట్టిసమాజ మేర్పడి దాదా
పున రెండేండ్లగుచు వచ్చెఁగదా. ఏదీ యొందఱు బాలవిధవలు వారిచే
వివాహితలైరి? ఈ హిందువు లెట్టివారో కాని ఎట్టినూతనాచారమున
కును నెడమీయరు. కావున నిప్పటి మీవాద ముజ్జగించుట సమంచిత
కార్యమని యెన్నుచున్నారు. మంచిది. స్త్రీవిద్యయు నిట్టిదేకదా.
ఆస్త్రీవిద్యకు వ్యతిరిక్తముగ వాదించినను గొందఱు దూరెదరుగదా,
అట్టిదానికేల నీవు పూనుకొనియుంటివని యనియెదరేమో నన్ను
మీరు? స్త్రీవిద్యకును విధవావివాహమునకును నెంత యంతరముండు
టయు, అవి రెండింటిని నేయేవిధమున జనసామాన్య మెన్నుటయు
నెఱింగిన మీకు విశేషము విన్నవింపలేను."

వ్యభిచారభ్రూణహత్యాదుల కవకాశములేక బాలవితంతువులుతమ
ద్వితీయవల్లభులతో నిరంతరసౌఖ్యమనుభవించుచుండగా గన్నులఁబండు
వగాఁ గనుగొనఁగలిగెడు భాగ్య మెప్పుడు లభించునాయని హృదయము

్ నేనెంత యభిలషించుచుండినను, స్త్రీపునర్వివాహములు వ్యాపిం చుటకుఁ దగినకాల మింకను రాలేదని తలఁచి యుండుటచేత నింతటి గొప్పమార్పునకయి కృషి చేయుటకు నాకు సాహసము పుట్టలేదు. ఇట్లు కొంతకాలము నడవఁగా నొకనాఁడు నాసహపాఠియు దేశాభి మానియు నాప్రియమిత్రుఁడు నైన చల్లపల్లి బాపయ్య పంతులుగారు మనము స్త్రీపునర్వివాహము విషయము కృషిచేయవలెనని నాతో నత్యంతాసక్తితోఁ జెప్పెను. నాయశక్తతను విచారించి నావంటివాఁడిట్టి మహాకార్యము తలపెట్టిన ప్రయోజనము లేదని యధైర్యముతోఁచి, నేనాయన నంతగాఁ బ్రోత్సాహపఱుపక చూతమని చెప్పి యుపేక్షింప జొచ్చితిని. ఆయన రెండుమూఁడు తడవలు మరలమరల నాతో నీవిషయ మయి మాటాడి, ఒకసారి వైదికులను గొందఱను దనవెంటఁ గొని వచ్చి యీకార్యమునిమిత్తము ప్రయత్నము చేయదగిన కాలము వచ్చినదని వారిచేతఁ జెప్పించి, ప్రోత్సాహకరములయినమాటలు చెప్పి నన్నుఁ బురికొల్పుచుండెను. ఇట్లు రెండుసారులు ప్రస్తావము జరిగిన మీఁదట మూడవసారి నామిత్రునివంకఁ జూచి "నిన్ను మీయన్నలు విడిచిపెట్టినను బంధువులు బాధపెట్టినను నన్ను విడువక కడవఱకును నాతోనుండి పనిచేసెదవా?" అని ధీరవృత్తితో నడిగితిని. అతఁడణు మాత్రమును సంశయింపక "ఎన్నికష్టములువచ్చినను తొలఁగక నిలిచి పనిచేసెదను" అని తక్షణమే యుత్తరము చెప్పెను. అప్పుడిది యీశ్వర ప్రేరితమైన యాజ్ఞయని నామనస్సునకు పొడకట్టఁగా, ఇఁక నేను వేఱుమాటాడక "సభాహ్వాన పత్రికను వ్రాసితెమ్ము. నేను వ్రాలుచేసి ప్రకటించెదను" అని చెప్పిపంపితిని. అతఁడాహ్వానపత్రికను వ్రాసి తీసి కొనిరాఁగానే దానిమీఁద సంతకముచేసి పట్టణములోనివారి కందఱికిని బంపితిని. విశేషపాండిత్యమును విత్తమును లౌకికాధికారమును లేని వాఁడను దుర్బలశరీరుఁడను నగు నేనీమహాకార్యమును నిర్వహింపఁ

గలుగుదుననని నేనింపులో నడుగిడలేదు. ఇది యీశ్వర ప్రేరితము ను నీశ్వరప్రీతికరమును నందుచే నాకుఁ బరమధర్మమును నన్నదృఢవిశ్వా సముతోనే సాధ్యాసాధ్యవిచారమును తలపెట్టక నే సీపనిలోఁ బ్రవేశించితిని. తనకు ధర్మమయినపనిలో శక్తివంచన లేక కృషిచేయుట యొక్కటియే మనుష్యుని పని; దాని ఫలాఫలముల నియ్యవలసినవాఁడీశ్వరుఁడుగాన తద్విచారము మనుష్యునిది కాదు. ఈశ్వర ప్రీతికరమయిన సత్కార్యమునందు యథాశక్తిని గృషిచేతను ఫలము గలుగకపోయిన పక్షమున మనుష్యుని లోపమేది యులేదు. మనుష్యుఁడు చేయవలసినపనిని జేసినవాఁడగుటచేత నంతవఱకే యతఁడు శ్లాఘార్హుఁడు. నాయూహ్వానపత్రిక వెలువడఁగానే మాపట్టణములోని వైదిక వృత్తిలో నున్న పండితులందఱును నామీఁద ధ్వజమెత్తి కత్తులు నూఱుట కారంభించిరి; పూర్వాచార పరాయణులయిన లౌకికశిఖామణులును వైదికోత్తములును వారికి సహాయులయి నామీఁద దాడి వెడలిరి. అప్పుడు విధవావివాహమన్న శబ్దమే కర్ణకఠోరమై దుస్సహమై యెల్లవారికిని హృదయశూలముగా నుండెను. అప్పుడు నాకు స్త్రీ పునర్వివాహవిషయమయి యేమేమి గ్రంథము లున్నవో తెలియవు. ఈశ్వరచంద్ర విద్యాసాగరులవారి గ్రంథమున్నట్టు తెలియును గాని నా కప్పుడది లభించినదికాదు. మనుస్మృతియు, యాజ్ఞవల్క్యస్మృతియు, పరాశరస్మృతియుమాత్రము నాయొద్దనున్నవి. ఈవిషయమయి తత్త్వబోధినిలోఁ బ్రకటింపఁబడిన యుపన్యాస మొకటియు, పురుషార్థప్రదాయినిలోఁ బ్రకటింపఁబడిన యుపన్యాస మొకటియు, నాకు లభ్యములయినవి. ఈగ్రంథసాహాయ్యములతో నాబుద్ధికిఁ దోచిన యుక్తులను శాస్త్రపరిమాణములను గూర్చి, యుపన్యాసము నిమిత్తమేర్పఱుపఁబడిన దినము నాఁటికి నాశక్తికొలఁది నొక యుపన్యాసము వ్రాసి, శ్రీవిజయనగరపు మహారాజుగారి బాలికాపాఠశాలాస్థాయిం

గమున జరగిన మహాసభలో 1879-వ సంవత్సరము అగష్టునెల 3-వ తేదిని మొట్టమొదటఁ జదివితిని. బాలవితంతువుల దురవస్థనుగూర్చి జాలిపుట్టునట్టుగా వ్రాయబడిన నాయుపన్యాసభాగము బహుజనుల మనస్సులను కరఁగింపఁ గలిగినను, చిరకాలాచారబలముచేత శిలాకఠిన హృదయులైన పండితులకోపాగ్ని కది యాజ్యధార యయి వారిని మఱింత మండిపడునట్లు చేసినది. ఆదినమున వాదమెట్లు జరగునో వినవలెననియు, పండితుల విజయమును చూడవలెననియు, బాలవితంతువుల దుర్దశానివారణమునకు గతి యేమైన నేర్పడెడి యాశ కలుగునేమో కనవలెననియు, వివిధాభిప్రాయములతో గుంపులుగుంపులుగా వేడుకచూడవచ్చిన జనులతో నిండి యయిదాఱు వందల జనులు పట్టఁదగిన సభాభవన మంతయు కిక్కిఱిసిపోయినది. నాయుపన్యాసము ముగియఁగానే వృషభమీఁదికిఁ గుప్పించు వ్యాఘ్రములవలె నామహాసభలోనుండి పండితు లనేకులు లేచి భయంకరారావములతో నన్నుఁగవిసిరి. వారిలో శ్రీశంకరాచార్యస్వాములవారియొద్ద పండితులుగాఁ గొంతకాలముండిన యద్దేపల్లి కృష్ణశాస్త్రిలుగారు మొదలయినవారు తమ పాండిత్య ప్రభావమును గనఁబఱచి నన్ను బహువిధముల దూషించి, నష్టేమృతేత్యాదిపరాశర స్మృతి వచనమున కనేక విపరీతార్థములు కల్పించి నాయర్థమును పరిహసించి, ప్రత్యుత్తరము చెప్పుటకు నాకవకాశ మియ్యక, పయివారము నాయుపన్యాసముమీఁద ఖండనోపన్యాసములువ్రాసిచదివెదమనిచెప్పి, నాటికి సభనుండివెడలిపోయిరి. ఆదినము మొదలుకొని పట్టణములోనిప్రతిగృహమునందును స్త్రీపునర్వివాహవిషయమైన చర్చలే జరగనారంభించినవి; జనులేవీధిని జూచినను స్త్రీపునర్వివాహవిషయక ప్రసంగములనే చేయఁజొచ్చిరి. ఆవఱి కితరవిషయములయందు భూషించువారును నన్నీ విషయమునందు దూషింప నారంభించిరి; నామిత్రులు సహితము నన్ను నిరుత్సాహపఱుపసాగిరి; వాదము నిమిత్తమయి నేనే

గ్రంథము నడిగినను పండితులు నాకొక్కసారి యెరవియ్యక పోవుటచే కాక గ్రంథ నామములయినను నాకు తెలుపక మఱుగుపఱుచుచు వచ్చిరి. నాపట్టమునఁ గొందఱు మిత్రులున్నను వారప్పుడు నాకుఁ జేయఁగలిగినసాయ మత్యల్పమయియుండెను. మొదటినుండియు నాకత్యంత పోత్సాహకులుగా నుండి నన్నీ కార్యమునందుఁ బ్రవేశపెట్టి పురికొల్పుచున్న బాపయ్యపంతులుగారు మాత్రము సంస్కృతమునఁ గొంతపాండిత్యము గలవారగుటచేత నాకు బహువిధముల తోడు పాటుగా నుండిరి. నాకింతలో కాశీ పట్టణమునుండియు కాళీఘట్టము నుండియు బొంబయినుండియు కావలసిన పుస్తకములన్నియు వచ్చినవి. నేనప్పుడు ముప్పదిస్మృతులకంటె నెక్కువగాఁ గొని తెప్పించినాఁడను. అవియన్నియు పూర్ణముగా చదువుటకు నా కప్పుడవకాశము లేక పోయినను, ఈశ్వరుఁడుమాత్రము నాకు సహాయుఁడయియుండుటచేత నే నక్కడక్కడఁ జూచిన భాగములలోనే నావాదమున కనుకూలము లైన ప్రమాణవచనము లనేకము లప్రయత్నముగా నాకు దొరకెను. ఈప్రకారముగా సత్యబలమును దైవబలమును నాపట్టమందుండినట్లు కనఁబడుటచేత ధైర్యము హెచ్చి నే నుత్సాహముతోఁ బనిచేయఁగా, పండితు లుపన్యాసములుచేసిన సభనాఁడు నా ప్రతివాదమును విన్న మీఁదట వివేకులకందఱికిని పండితులవాద మసారమైనదనియు స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమనియు నభిప్రాయము కలిగెను. పండితులు నన్ను బహిరంగముగా సభలయం దోడింపలేక బహువిధ మాయోపాయములు ప్రయోగింపఁ జొచ్చిరి. కొందఱింటింటికిని వీధి వీధికిని దిరిగి శాస్త్రజ్ఞానము లేని పెద్దమనుష్యులయొద్దను మూఢ జనుల యొద్దను నేను జేసిన వపార్థములనియు శాస్త్రము స్త్రీపునర్వివాహ మంగీకరింపదనియు, "కలౌపంచసహాసాణిజాయంతే వర్ణసంకరాః" అన్న యార్యోక్తినిబట్టి వర్ణసాంకర్యము కలిగి లోకము చెడిపోవు

నియు, చాట మొదలు పెట్టిరి. కొందఱు మంచిమాటలు చెప్పియు బహుజనద్వేష మశుభదాయకమని భయపెట్టియు నయమున భయ ముల నన్ను మరలింపఁజూచిరి. కొందఱు నన్నకస్మాత్తుగాఁ బిలిపించి వాదములలో నోడించి శాస్త్రవిషయమున జనులలోఁ గలుగుచున్న యభిప్రాయమును జెడఁగొట్టఁ బ్రయత్నించిరి. అక్కడ పండితులు తాము వాదమునందు నిర్వహింపలేక యితరస్థలములనుండి పండితులను బిలిపించుటకయి ప్రయత్నించి, ఆవిషయమునను లబ్ధమనోరథులు గాక విశాఖపట్టణ మండలము నుండి దంతులూరి నారాయణ గజపతిరాజుగారి చేత నొక ఖండన గ్రంథమును వ్రాయించి తెప్పించి పండితులందఱును దానియందు తమకు తోఁచిన విషయములనుగూడఁ జెప్పించి పుస్తకములోని సంగతులు మాపటిమువారి కెవ్వరికిని దెలియకుండ రహస్యముగానుంచి, కాశ్యాది ప్రదేశములయందు చిరకాలము వాసముచేసి మంత్రశాస్త్రప్రవీణుఁడని ప్రసిద్ధినొంది మహాతంత్రజ్ఞుఁడైన జోస్యుల వేరిచయనులగారిలోపల నొకసభ చేసి, ఆసభకు స్త్రీపునర్వివాహప్రతిపక్షులనుమాత్రమే యాహ్వానము చేసి యందఱునువచ్చి కూర్చున్నతరువాత నన్నచటి కాకస్మికముగా నొకపెద్దమనుష్యునిఁ బంపి పిలుచుకొనిపోయి, పైగ్రంథమును జదివి యందలియంశముల కారణముననే యుత్తరముచెప్పవలయునని యడిగి నన్ను పరాజితునిఁ జేయఁజూచిరిగాని యీశ్వరానుగ్రహమువలన నేను సమయోచితములైన ప్రత్యుత్తరములను జెప్ప నారంభింపఁగా ప్రజ లకు తమమాటలయందు విశ్వాసము చెడునని భావించి యాపండితులు నాయుత్తరములను వినక కడుపునొప్పియని యొకఁడును కాలునొప్పి యని యొకఁడును లేచిపోవఁదొడఁగిరి. అప్పుడా సభామధ్యమునను౦డి యొక వైష్ణవుఁడు లేచి ముందుకువచ్చి తాను వ్యూర్వాచారపరాయ ణుఁడయ్యును దమపక్షమువారు చేయుచుండిన యన్యాయమునుజూచి

సహింపలేనివాఁడయి "మీపక్షివాదమును వినియెదమని పక్షిపక్షి బిలిపించి చెప్పనారంభింపఁగానే వినక కడుపునొప్పియని కాలునొప్పి యని సాకులుచెప్పి తొలఁగఁజూచుట యేమిన్యాయము? ఇది యేమి సభ?" యని యఱచుచు సభనుండి వెడలిపోయెను. సభ్యులందఱు నంతర్ధానము నొందినతరువాత పరమశాంతిస్వరూపుఁడైన యాచయనులు గారు ననొన్నంటిగాఁ బిలిచి నన్నును నాపూర్వులను స్తుతిపాఠములతో శ్లాఘించి పూనినకార్యమునుండి నన్ను మరలింపఁ జూచెనుగాని యా పండితసత్తముని కోరిక సఫలముగాక, విధవావివాహవృక్షమును మూల చ్ఛేదము చేయుటకయి దీక్షవహించినసభ కాలయమయి బ్రాహ్మణ శ్రేణిలో శుద్ధశ్రోత్రియుల యిండ్లనడుమనున్న యీగృహమే తరువాత నైవికముగా విధవావివాహప్రవర్తకసమాజమువారి యధీనమయి పున ర్వివాహములు చేసికొన్న నూతనదంపతుల కాపురము కాలయమయి యిప్పటికి నట్లేయున్నది. నేను మొట్టమొదట నిచ్చినయుపన్యాసము ప్రకటింపఁబడఁగానే తెలుఁగుదేశమునం దంతటను స్త్రీపునర్వివాహ విషయమైన వాదములే పర్వబలి మండనవాదులు నాపుస్తకము నాధార పఱుచుకొని శాస్త్రమును యుక్తులనుజెప్పఁబూనుటయుఖండనవాదులు బహువిధములఁ బూర్వపక్షములు చేయఁబూనుటయు నొంతకాలము జరిగెను. గుంటూరునుండి భువనగిరి పరదేశి సోమయాజులుగారును, బందరునుండి శ్రౌతము కోటీశ్వరశాస్త్రులుగారును, చెన్నపురినుండి కొక్కొండ వేంకటరత్నముపంతులుగారును వర్తమాన రత్నాకరవిలే ఖకులును, కాకినాడనుండి మందారమంజరీపత్రికాధిపతియైన యోగి రాల జగన్నాథముగారును, రాజమహేంద్రివరమునుండి వేదము వేంకటరాయశాస్త్రులుగారును, విశాఖపట్టణమునుండి దంతులూరి నారాయణగజపతిరావుగారును, అల్లూరినుండి దాసు శ్రీరాములు పంతులుగారును, ఇంకను ననేకులును నా పక్షమోపన్యాసముమీఁద

ండనగ్రంథములకు వ్రాసిరి. ఈఖండన గ్రంథములయందలి ముఖ్యాంశములకును రాజమహేంద్రివరమునందలి పండితులు చెప్పిన యంశములకును సమాధానముగా శ్రీవిజయనగరమహారాజుగారి బాలికాపాఠశాలలో అక్టోబరునెల 12 వ తేదిని జరిగిన మహాసభలో నేను నాద్వితీయ విజ్ఞాపనము నుపన్యసించి పరికటించితిని. ఇదిగాక బహుస్థలములయం దీవిషయమయి వాదియుచువచ్చిన ప్రతివాదులవాదముల కెల్ల ను త్తరము లను వివేకవర్ధనిలో ప్రకటించుచు వచ్చితిని. తీఱిక యున్నప్పు డితర స్థలములకు బోయి యుపన్యాసము లిచ్చుటకును బ్రియత్నించుచు వచ్చితిని. నేను మొట్టమొదట గాకినాడ కొకభానువారమునాడు పోయి స్త్రీపునర్వివాహము శాస్త్రసమ్మతమని హిందూశాస్త్ర పాఠశాలాభవనములో నొక యుపన్యాసము చేసితిని. నాటిసభకు వందలకొలది జనులు వచ్చి విని యానందించిరి. విధవావివాహమునకు ప్రతిపక్షులుగా నున్న తత్ప్రవాసులగు పండితులు మొదలగువారు తమకు వారముదినములు గడువిచ్చిన పక్షమునకు దామా పయిభానువారమునాడు ఖండ నోపన్యాసము నిచ్చెదమని తెలిపిచ్చిరి. వారుచేసెడు పూర్వపక్షము లనువిని నాకు తోచిన సమాధానములను జెప్పుటకయి యాయాదిత్య వారమునాడు రాజమహేంద్రివరమునుండి నేనక్కడకు బోయి తిని. ఆహ్వానపత్రికల ననుసరించి స్త్రీపునర్వివాహ విధాయకపక్ష వాదులు యుక్తసమయమునకే పాఠశాలామందిరమునకు బోయి యుం డిరను, పండితులు మొదలగువారు తామక్కడకు రామనియు దేవా లయములో సభచేసెడు పక్షమున వర్తమానియు వర్తమానము పంపి నందున వారి యిష్టానుసారముగా నేనును నాసహాయులును విష్ణ్వాలయ మునకు బోయితిమి. ఆహ్వానపత్రిక ననుసరించి పలువుర పాఠశాలా మందిరమునకు బోయిరికాని యచ్చట సభలేనందున వారిలో గొం దఱుమాత్రమే యచ్చటనుండి మరల దేవాలయమునకు రాగలిగిరి.

అటుతరువాత మిక్కిలి యాలస్యముగా సభ యారంభింపఁబడఁగా, విధవావివాహనిషేధవాదులు నేనుజేసిన యుపన్యాసమునకు ఖండన మని నాచేఁ జెప్పఁబడనివియుఁ జెప్పఁబడినవియునైన కొన్నివిషయము లకుఁ బ్రత్యుత్తరముగా నొకగ్రంథమును జదువ నారంభించిరి. వేదార్థ విచారము ముగియునప్పటికే పొద్దుగుంకినందున స్మృతిభాగమును మఱునాఁడు పూర్వాహ్ణకాలమునఁ జదువవచ్చునని నాఁటికి సభచాలింపఁ బడినది. మఱునాటియుదయమునఁగూడ వారు మిక్కిలియాలస్యముగానే వచ్చినందున స్మృతిభాగముయొక్క యర్థమునుగూర్చి వారు గ్రంథ మును ముగించునప్పటికి పదిగడియల పొద్దెక్కినది. నిషేధవాదము ముగిసినతరువాత విధాయకవాదుల యుత్తరమును వినవలెనని మొద టనే నిశ్చయింపఁబడినను, విధవావివాహనిషేధవాదులు తమ ఖండన గ్రంథముమీఁద విధాయకవాదులేమియుఁ జెప్పఁగూడదని వాదింప మొదలుపెట్టిరి. అప్పుడు సభలో వారిమాట చెల్లనందున తాము మధ్యాహ్నమున జరుగఁబోవు సభకు రామని వారందఱును వెడలి పోయిరి. వారు మధ్యాహ్నము సభకు రామని నిరాకరించుటచేతనే వారివాదము దుర్బలమయినదని యచ్చటనున్నవా రనేకు లభిప్రాయ పడిరి. మరల మధ్యాహ్నము సభకూడినపిమ్మట స్త్రీపునర్వివాహ విధాయకవాదులు తమపక్షమును స్థాపించుకొనుటకయి యుపన్యసింపఁ బోవుచుండఁగా బ్రహ్మశ్రీ మల్లాది అచ్చన్నశాస్త్రిగారను మహా పురుషు లక్కడకు విజయంచేసి, తమన్యాయైకదృష్టి వెల్లడియగునట్లుగా సభాధ్యక్షులతో కొంత ధర్మోపన్యాసము చేసి, మధ్యవర్తిలేక వాద ప్రతివాదములయొక్క బలాబలములు తేలి సిద్ధాంత మేర్పడదనియు నుభయపక్షములతోను జేరక భగవన్ముఖమునుజూచి నిష్పక్షపాత ముగా న్యాయమును దెలుపుటకు సమర్థులయిన తాము మాధ్యస్థ్యము చేయుట కంగీకరించెదమనియు సభలో నున్నవారి కందఱికిని భ్రమ

పుట్లునట్లు కొన్ని తేనెమాటలను జెప్పిరి. నిషేధవాదులవాదము నీవ
ఱకే వినియున్నారు. గనుక విధాయకవాదులు చెప్పఁబోయెడి యుత్త
రముకూడ విని మీకు తోఁచిన యభిప్రాయము నియ్యవచ్చునని సభా
సదులు పలుకఁగా, పూర్వోక్త మహాపండితులవారు ప్రతిపక్షులు
లేకుండ తగవు చెప్పుట యుచితము కాదనియు వారినిగూడ పిలిపింప
వలయుననియు పట్టుదలతో నెలవిచ్చిరి. వారు సభకురామని నాటి
ప్రాతఃకాలమున స్పష్టముగాఁ జెప్పిపోయిరని సభాధ్యక్షులు శాస్త్రుల
వారితో మనవిచేయఁగా, వారిని పిలిపించుభారమును దామువహించెద
మనిచెప్పి శాస్త్రులవారు తమశిష్యుని నొక్కనిఁ బంచిరి. ఆశిష్యుఁడు
వారందఱును బైలుదేఱివచ్చుచున్నారని పదినిమిషములలోనే తిరిగి
వచ్చి వర్తమానముచేసినను, ప్రతిపక్షులు మాత్రము గంటకులోపల
రాలేదు. ఈలోపుగా విధాయకవాదుల యుపన్యాసమును వినవలెనని
పలువురు తొందరపడుచు వచ్చిరి. ప్రతిషేధవాదులకు వర్తమాన
మంపి వారు వచ్చెదమని ప్రత్యుత్తరము పంపినమీఁదట వారి రాక
కయి నిరీక్షింపక తొందరపడి యుపన్యసింపఁ బూనుట యుచితము
కాదని యచ్చన్న శాస్త్రులవారు బహుదూరము నొక్కిచెప్పి వారు
వచ్చువఱకును నాయుపన్యాసము నాపిరి. వారు వచ్చినమీఁదట నేను
శ్రుతిభాగముయొక్క యర్థవివరణము చేయఁగానే శాస్త్రులవారు
నిష్పాక్షికమైన తమ యభిప్రాయము నిచ్చుటకయి వచ్చు
నప్పు డింటికడ వ్రాసి తెచ్చుకొన్న తమ యభిప్రాయము జదువుట
కయి రొండిని బెట్టుకొని తెచ్చిన కాగితమును బయికిఁదీసి మడత విప్పి
నిషేధవాదుల కనుకూలముగా తమ యాశయమును జదువ నారం
భించిరి. అంతట సభ్యుల కామధ్యస్థునియొక్క న్యాయపక్షావలంబమును
సత్యశీలతయు యోగ్యతయుఁ దెలిసి యిఁక నభిప్రాయము నీయవలదని
వారించిరి. మనలో పండితు లనఁబడువారే నీతిమాలి యెంతటి మోస

ములకును నన్యాయములకును లోఁబడుదురో! అప్పుడు ప్రతిపక్షుల తా మేమో చెప్పరాఁగా నుపన్యాసము ముగియువఱకును జెప్పఁగూడ దని సభాధ్యక్షులు వారిని వారించిరి. అప్పుడు కప్పగంతుల రామ శాస్త్రిగారు తాను సభలోనుండి వినని లేచిపోయెను; ఆయనవెంట నోగిరాల జగన్నాథముగారును మఱి యిద్దఱుముగ్గురును లేచివెళ్ళిరి. తాను జేసిన మోసముచేత సభలో నుండలేక యచ్చన్నశాస్త్రిగా రును సంధ్యాసమయమయినదని మిషపెట్టి లేచిపోయెను. అంతటఁ బ్రతి పక్షులైన బ్రాహ్మణులు కొందఱల్లరిచేయఁబూనిరన్న యుద్దేశముతో దేవాలయద్వారముకడ తోపులాట కారంభింపఁగా, కావలియున్న యారక్షకభటులు వారిని వారించిరి. ఇంతలోఁ జీఁకటిపడినందున మఱికొందఱు లోపలఁ బ్రవేశించి యల్లరిచేయ నారంభించిరి. రాజ మహేంద్రవరమునుండి కొందఱు విద్యార్థులు నాకంగరక్షకులుగా వచ్చి యుండిరి. ప్రతిపక్షులు రాళ్ళురువ్వుట కారంభించి నన్ను మర్దింప యత్నించుచుండఁగా, నాతోడవచ్చిన విద్యార్థులు దొమ్మ్మిలాటకయి వచ్చిన యల్లరిమూఁకతోఁ దలపడి వారికి నాయకుఁడై యుండిన బ్రాహ్మణుని దిట్టముగాఁ గొట్టుటచేతను తత్పట్టణారక్షక భటాధి కారియు నామిత్రుఁడునైన గుమ్మడిదల మనోహరము పంతులుగారు వచ్చి యాయల్లరిమూఁకను కొట్టులోఁ బెట్టింపఁజూచుటచేతను వేగము గానే యాదుండగపుబొవనగుంపు చెదరి పలాయనమయ్యెను. ఈయల్లరి చేత నాటికుపన్యాసము ముగియకుండనే సభ చాలింపఁబడినది. ఎదుటి వాదము వినకుండ నల్లరిచేసినందువలన వారిదౌష్ట్యము వెల్లడియగుట తప్ప వారిపక్షమునకు వేఱులాభము కలుగలేదు. ఇట్లు దౌర్జన్యము చూపి ప్రతిపక్షులు నన్ను మర్దింప యత్నించుట యొక్కకాకినాడ లోనే కాదు. నా స్వస్థలమయిన రాజమహేంద్రవరములో సహిత మట్టిప్రయత్న మొకసారి జరిగినది. చెన్నపట్టణమువంటి రాజధానీ

సరములోనే స్త్రీపునర్వివాహమునుగూర్చి చాకలిపేటలో నే నుప
న్యాసమిచ్చుచున్న సమయమునం దచ్చటి వైష్ణవబ్రాహ్మణులు
దొమ్మిచేసి నాపయిని బడబోగా రావుబహద్దూరు శ్రీపనప్పా
కము అనంతాచార్యులవారు నన్ను తప్పించి తమబండిలో నెక్కించు
కొని తీసికొనిరావలసివచ్చినప్పుడు చిన్నపట్టణములలో మూఢు లిట్టి
దౌర్జన్యమునకుఁ గడఁగుట యొకవింత గాదు.

మొట్టమొదట స్త్రీపునర్వివాహసమాజమని పేరు పెట్టుకొని
పనిచేయ నారంభించినవారము నేను నామిత్రులగు చల్లపల్లి బాపయ్య
పంతులుగారును బసవరాజు గవరాజుగారును ఏలూరి లక్ష్మీనరసిం
హముగారును బయపునేడి వేంకటజోగయ్యగారును కన్నము రెడ్డి పార్థ
సారథినాయఁడుగారును, చిరాజివూరి యజ్ఞన్న శాస్త్రిగారు కాజ రామ
కృష్ణరావుగారు కొమ్మి రామలింగశాస్త్రిగారు మొదలైనవారుకూడఁ
గొందఱు మాలో నటుతరువాత జేరిరి. ఈవిషయమయి తఱుచుగా
వాదప్రతివాదములు జరగుచు వచ్చుటచేత విధవావివాహమన్న శబ్ద
మూరంభదశయందువలె శ్రుతికటువుగానుండక కొంతకాలములో
జనుల కది పరిచితపదమయి సహ్యమయినది. అనేకులకు విధవావివా
హములు శాస్త్రసమ్మతము లనియు, అవశ్యాచరణీయములనియు,
అభిప్రాయము కలుగసాగెను. బాలవితంతువులసంరక్షకు లనేకులు తమ
వితంతుకన్యలకు పునర్వివాహములు చేయ నుద్దేశించుకొన మొదలు
పెట్టిరి. వితంతుకన్యలు దొరికినపక్షమున తాము వివాహమాడెద
మని మాశాస్త్రిపాఠశాలలోని విద్యార్థులనేకులు బైలుదేఱిరి. నేనును
నామిత్రులగు బాపయ్యపంతులుగారును బోయి యింటింటికిని దిరిగి
యడుగఁగా లౌక్యులయిన బ్రాహ్మణగృహస్థులు ముప్పదిమందికంటె
నెక్కువసంఖ్యగలవారు వివాహసమయమునందు తాము భోజ
నములకు వచ్చెదమని వాగ్దానములు చేసి సమాఖ్యాపత్రము

మోద ప్రాళ్ళు చేసిరి. ఇట్లు కాలక్రమమున శుభసూచకము లనే
ములు కానవచ్చినను, మే మీపని కారంభించినప్పుడు మాయొద్ద
నొక కానును నిధిగా లేదు; ఎవరైన పెద్దమొత్తమిత్తురన్న యాశయు
మాకపుడులేదు. ఐనను గొన్ని వారముల లోపలనే నాకు పరిచితు
లయిన శ్రీ బారు రాజారావుపంతులుగారు శ్రీ పైడా రామకృష్ణయ్య
గారు రాజమహేంద్రివరమునకు వచ్చినప్పుడు నాకు వారితోడ మైత్రిని
గలిగింపఁగా, వారప్పుడీపని నిమిత్తమయి ముప్పదివేలరూపాయల
నిచ్చెదమని వాగ్దానము చేసిరి. ఈవాగ్దానమువలన మాకు మఱింత
యుత్సాహము గలిగి ద్విగుణధైర్యముతోఁ బనికి పూనినను, రెండు
సంవత్సరములకు పిమ్మట ప్రథమ వితంతువివాహమగువఱకును పట్టిన
సమస్త వ్యయములను నేనే వహించినాఁడను. "నేను చేసిన యుపన్యా
సములను ముద్రింపించి కొన్నిప్రతులను విక్రయించినను విశేషభాగ
మూరక పంచిపెట్టినాను; వాదమునిమిత్తమయి ముప్పదినలువది సృ
తులను, ఇతరపుస్తకములను గొని కృషిచేసినాను; బహు స్థలములయం
దున్నవారితో సుత్తరపత్యుత్తరములను జరపుచు, వలసినప్పు డితర
స్థలములకుఁ గూడఁబోయి యుపన్యసించుచు వచ్చినాను; వివాహములు
చేసికొనెదమని వాగ్దానములు చేసిన విద్యార్థులకుఁ గొందఱకు పాఠ
శాల జీతములను సాహాయ్యము చేయుచు వచ్చినాను; బాలవితంతువు
లున్న స్థలములను విచారించి సమాచారములు చెప్పుటకును కృషి
చేయుటకును మనుష్యులకు సొమ్మిచ్చుచు వచ్చినాను; బాలవితంతు
వుల సంరక్షకులతో మాటలాడుటకయి, అమలాపురము, మండపేట,
తాళ్ళపూడి, కాకినాడ, దొడ్డిపట్ల, విఘ్నేశ్వరము, రామచంద్రిపురము,
పాలకొల్లు మొదలైన స్థలములకు మనుష్యులను పంపుటయే కాక
వీనిలో నొకటిరెండు స్థలములకు నేనును బోవుచు వచ్చినాను; ఈ
ప్రయాణములో నొకసారి యొకపల్లెలో శీతకాలపురాత్రియం దొక

మిత్రుఁడును నేనును పశువులపాకలోని పశువులతోఁ గలసి రొచ్చు కంపులో పరుండి నిద్రింపవలసి వచ్చినది. ఈకృషిలో నాకిక్కడి రాజ కీయపాఠశాలలోని విద్యార్థులు మొదటినుండియు ముఖ్యసహాయులుగా నుండిరని చెప్పవలసి యున్నది. ఇప్పుడు వివాహములు చేసికొన్న వారిలో పులవర్తి శేషయ్యగారును నల్లగొండకోదండరామయ్యగారును పైనిజెప్పిన గ్రామములలోఁ గొన్నిటికిఁబోయి కృషి చేసినందునకై నాకృతజ్ఞత నిక్కడఁ దెలుపుచున్నాను.*

మహారాజులు సహితము వూని నిర్వహింపలేకపోయిన యీ మహాకార్యభారమును ధనవిద్యాధికారబలము లేని పిన్నవాండ్రిము నలుగురై దుగురము పైనివేసికొని శ్రమపడుచుండఁగా, ఇంతలో లోకానుభవమును విద్యాధికారములను నెక్కువగాఁ గలవారయి యీ విషయమున నత్యంతాదరము గలవారు సాయపడి మాకు చేయూతయయి నిలిచిరి. రాజమహేంద్రివరమునకుఁ గ్రొత్తగా న్యాయవాదిగా వచ్చిన న్యాపతి సుబ్బారావుపంతులుగారు మాలోఁ జేరిరి. కాకినాడకు సబుజడ్జిగా వచ్చిన శ్రీ కంచి కృష్ణస్వామిరావు పంతులుగారు వాక్సహాయమును జూపి మాకత్యంత ప్రోత్సాహము కలిగింపఁ జొచ్చిరి; మొదటివివాహ మైదారుమాసములకు జరగుననఁగా ఆత్మూరి లక్ష్మీనరసింహముగారు రాజమహేంద్రివరమునకు డిస్ట్రిక్టుమునసబుగావచ్చి మాకనేకవిధముల తోడుపడఁదొడఁగిరి; చెన్నపట్టణమునకు చదువు నిమిత్తమై పోయియుండిన సోమంచి భీమశంకరముగారు మరలవచ్చి మమ్మఁ జేరిరి. ఈపరికారముగా మేము కొంతబలపడి రెండుసంవత్స రములు వాదపరివాద రూపమైన వాగ్యుద్ధమును నడపినతరువాత ఫలియలేని నిరర్థకవాదములవలనఁ బ్రయోజనము లేదని తెలిసికొని, కష్టపడి యేలాగుననైనఁ గొన్ని వివాహములను జరపవలెనని నిశ్చ

---

* స్త్రీ పునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమాన స్థితులు జనేవరి 1887

యించుకొని, ఆత్మూరి లక్ష్మీనరసింహముగారును న్యాపతి సుబ్బారాపంతులుగారును కొమ్మ్ర రామలింగశాస్త్రిగారును బసవరాజు గవర్రాజుగారును నేనును జేరి యైదుగుర మొక యాంతరంగికసమాజముగా నేర్పడి, మాపర్యత్నముల నితరులతో మాప్రాణమిత్రులతో నైనను జెప్పకుండునట్లు మాలో మేము పరిమాణములు చేసికొని, రహస్యముగా కార్యాలోచనము చేయుట కారంభించితిమి. మేమీ ప్రకారముగా కార్యములు జరపుటకు కృతనిశ్చయులమయి గూఢముగా పనిచేయుచుండుటయు, వివాహసమయమున భోజనముల కెవ్వారు వచ్చెదరో తాంబూలముల కెవ్వరు వచ్చెదరో ప్రతిపక్షము పూనక సహాయులుగా నెవ్వరుందురో తెలిసికొనుటకు లక్ష్మీనరసింహాయిగారిలోపల రెండు సభలు చేయుటయు, తెలిసికొని స్త్రీపునర్వివాహని షేధపక్షమువారు భయపడి, మాప్రయత్నములు మాటలతోబోక కార్యములకు వచ్చునట్లున్నవని సంచలించి తొందరపడి తమ మాంద్యమును విడిచి చుఱుకుదనము వహించి తామును సభలుచేసి మాపర్యత్నములకు విఘ్నములు కలుగజేయుటకయి యుపాయములు నాలోచింప మొదలుపెట్టిరి. ఒకదినమున బూర్వాచారపరాయణులయిన లౌక్యులును వైదికులును మార్కండేయస్వామి యాలయములో సభచేరి నన్ను వర్ణమునుండి బహిష్కారముచేయుటకును విధవావివాహాముల కేవిధమయిన తోడ్పాటు చూపెదమన్నను వారి నందటిని వెలివేసెదమని వెఱపించుటకును ముందే నిశ్చయించుకొని వచ్చి, తగుమనుష్యుని నొక్కనిఁ బంపి నన్నా దేవాలయమునకు రప్పించిరి. ఆసభానాయకుల యనుమతితో మూర్ఖులైన యాపక్షపు బ్రాహ్మణులు కొందఱు సభావసానమునఁ బోవునప్పుడు సందడిలో నన్నుఁ గొట్టవలెనని యుద్దేశించుకొని వచ్చిరఁట! ఈవార్త యెట్లో విద్యార్థులలో నొకరిద్వారా చెవిసోఁకగానే సభ యారంభమయిన యరగంట

గోపల దేవాలయమంతయు రెండువందల విద్యార్థులతో నిండిపోయి నది. వారిలో ననేకులచేతులలో కట్టలుండినవి. కొందఱు విద్యార్థులు ముందుకు తోసికొనివచ్చి పెద్దమనుష్యుల నీవలావలలకుఁ దోసి నడు మను నాచుట్టును గూర్చుండిరి. ప్రతిపక్షుల దురాలోచన నాకప్పుడు తెలిసియుండక పోవుటచేత విద్యార్థులపరివర్తనము నాకప్పుడవినయ ముగా తోఁచినది. నావిషయమయి దౌర్జన్యము జరగింపఁ దలఁచు కొని వచ్చిన యాదుష్టవిప్రులు విద్యార్థుల సంఖ్యనుజూచి భయపడి తమకేమి పరాభవము వచ్చునోయని ప్రొద్దుగ్రుంకకముందే మెల్లఁగా నావలికి జాఱిరి. సభవారును మొదట నుద్దేశించుకొని వచ్చినపనిని జరపనేరక తమ యిండ్లకుఁ బోవలసినవారయిరి. దేవాలయమున కెదు రుగానుండిన పత్రికా వహానకార్యస్థానములో నుద్యోగములో నుండిన వారును నామిత్రులును నగు కొచ్చెర్లకోట సుందరరామయ్యగారు మేడమీఁద నిలుచుండి దేవాలయములో నడచుచున్నదంతయుఁ జూచు చుండి, నేను వీధిలోనికి రాఁగానే మేడదిగి వచ్చి నన్నుఁ గలిసికొని బ్రాహ్మణులు నావిషయమయి చేయఁదలఁచుకొన్న దుష్టపరియ త్నము తనకుఁ దెలియరాఁగా సమయము వచ్చినప్పుడు పంపి వారిని మర్దింపించుటకయి టపాలు మోచువారిని పదుగురను సిద్ధముగా నుంచి యుంటినని నాతోఁ జెప్పిరి. ఆదినము మొదలుకొని పట్టణములో సం క్షోభమును కక్షావేశములును మఱింత పరిబలసాగెను.

1880, 1881-వ సంవత్సరములలో మావివేకవర్ధనియు ప్రార్థనా సమాజమును విద్యార్థుల సంఘసంస్కరణసమాజమునుగూడ మహో త్సాహముతో మిక్కిలి చురుకుగాఁ బనిచేయుచుండెను. విరూపాక్ష పీఠస్థులైన మాశంకరాచార్యస్వాములవారు విజయనగరమునుండి బైలు దేఱి దారిపొడుగునను భిక్షలును పాదపూజలును గైకొనుచు మాగో దావరీమండలమునకు వచ్చుచుండిరి. ఇట్టి యాచార్యస్వాములవారు

భిక్షులని పాదపూజలని పేరులు చెప్పి ధనాకర్షణము చేయుచుండుటచే కాని సాధారణముగా శిష్యులకు మతబోధ చేయవలెనన్న చింతయే వారికుండదు. వారిలోఁ గొందఱికి మతగ్రంథముల పేరులకంటె భక్ష్యముల పేరులే యెక్కువగాఁ దెలియును. ఇందునుగూర్చిన పూర్వకథ యొకటిగలదు. ఒక స్వాములవారొక గృహస్థునింటికి భిక్షకు దయచేసిరఁట. భిక్షానంతరమున స్వాములవారు వేదాంతగ్రంథపారాయణము చేసికొందురేమో యని తలఁచి యాయింటిగృహిణి యతీశ్వరునికడకు వచ్చి "స్వామీ! భగవద్గీతలు తెత్తునా?" యనియడిగెనఁట! ఆపేరాస్వాములవారెన్నఁడును విన్నది కాకపోవుటచేఁ గొంతసే పాలోచించి యదియు నేమో భక్ష్యవిశేషమనిభావించి "అమ్మా! ఇప్పుడు కడుపు నిండుగానున్నది. మఱి రెండుగడియలసేపు తాళి తీసికొనిరమ్మ్మ." అని యుత్తరము చెప్పెనఁట! యతీశ్వరులలో ననేకులకు మతవిషయకజ్ఞాన మిూరీతిగా నుండును. రాజమహేంద్రివరమున జరగుచున్న విద్వాంవాహపరిషత్తునుగూర్చి తునియొద్దనున్నప్పుడే మాస్వాములవారు విని తా మచ్చటకు విజయంచేసినప్పు డాపనిలోఁ బ్రవేశించినవారి నందఱిని వెలివేసెదమని యానతిచ్చిరఁట! పీఠాధిపతుల యర్హాకృత్యములనుగూర్చియు, వారు విత్తాపహరణమునిమిత్తము చేయుచున్న యకృత్యములనుగూర్చియు, వారిని స్వకృత్యమునకు మరల్చుటకు శిష్యులు చేయవలసిన కర్తవ్యమునుగూర్చియు, మా వివేకవర్ధని బహువిధములఁ వాసి ప్రజలకన్నులు తెఱపుట కారంభించినది. ఈస్వాముల వారు మగనినివిడచి లేచిపోయి బహిరంగముగా జగన్నాధపురములో వ్యభిచరించుచుండిన యొక బ్రాహ్మణకులట వలన ధనస్వీకారమును జేసి యా యిల్లాలివలన భిక్షగైకొని భార్యను విడిచిపెట్టినంచునకయి దానిమగనికి బహిష్కారపత్రికను బంపి యాతనికి శుద్ధపత్రిక నిచ్చుటకై యధికవిత్తమును లాగఁజూచిరి; రాజమహేంద్రివరమునఁ

నుండలన్యాయసభలో క్రిమినల్ రికార్డుకీపరుగానుండి యుద్యోగమును బోగొట్టుకొని యేబదియేండ్లు దాటియున్న బొల్లాప్రగడ వెంకన్న గారను వృద్ధగృహస్థుడు చిరకాలమునుకిందటనే ముట్లుడిగిన యేబది యేండ్ల వృద్ధాంగనతో వ్యభిచరించినట్లు నేరము మోపి యాయనకు బహిష్కారపత్రికను బంపి విశేషవిత్తము నాకర్షించుటకయి ప్రియ త్నించిరి. చిరకాలమునుకిందటనే కులమువిడిచి లేచిపోయి తురకపేటలో గాపురముండి బిడ్డలనుగన్న యొక బ్రాహ్మణకులటయొక్క పుత్రుని తమపీఠమువద్ద శిష్యునిగా స్వీకరించిరి. ఇవి యన్నియు వివేకవర్ధని వెల్లడించుటచేత రాజమహేంద్రిపురవాసులు స్వాములవారియెడ గౌర వము లేనివారయి మాపురమునకు వచ్చినప్పుడు వారికి భిక్షలు చేయ కుండిరి. ఈప్రకారముగా నెవ్వరెవ్వరినో వెలివేసెదమని వేంచేసిన స్వాములవారు మాపురమున భిక్షలుగానక తామే వెలిపడవలసినవా రయిరి. నేనే మధ్యవర్తినిగానున్నసభలో జరపఁబడిన యేర్పాటును బట్టి స్వాములవారు కులటాపుత్రుఁడైన తమశిష్యునిఁ బీఠమునుండి పంపివేసినతరువాతనే పట్టణములో వారికి భిక్షలు జరగినవి. స్త్రీపున ర్వివాహవిషయమైన శాస్త్రమునుగూర్చి సిద్ధాంతనిర్ణయము చేయ వలసినదని నేనును న్యాయపతి సుబ్బారావు పంతులుగారును కాజ రామ కృష్ణారావుగారును వ్రాళ్ళుచేసి స్త్రీపునర్వివాహ ప్రవర్తకసమాజము వారి పక్షమునఁ బంపిన విజ్ఞాపనపత్రము ననుసరించి జరగినసభలో స్వాములవారిపక్షమున వచ్చినప్రతినిధి యయిన యద్దేపల్లి కృష్ణ శాస్త్రిలవారు "స్వాములవారు బహుజనుల యిష్టానుసారముగా నడవ వలసినవారుగనుక బహుజనులు చేరి స్త్రీపునర్వివాహము తమకిష్టమని సంఘవిజ్ఞాపనమును వ్రాసికొన్నచో వారాలోచింతురనియు, శాస్త్ర మెట్లున్నను పూర్వకాలములయందు సహితము దేశకాలానుగుణముగా నిబంధనముల నేర్పఱుచుకొనుచుండుట గలదనియు, బహుజనాభిప్రాయ

మునుబట్టియు దేశమునఁ గలుగుచున్న నష్టములనుబట్టియు నాలో చించి పరిస్థుతకాలమునకుఁ దగినట్లుగా నిప్పుడు క్రొత్తనిబంధనముల నేర్పఱుచుకొనుట కేయాక్షేపమును లేదనియు," చెప్పి యప్పటికి తప్పించుకొనవలసినవా రయిరి.

1880, 1881 వ సంవత్సరములలో మాబ్రార్థనసమాజమునకూడ మహోచ్ఛదశయం దుండినది. నేనే దానికి నియతధర్మోపన్యాసకుఁ డనుగా నుండెడివాఁడను. నాధర్మోపదేశములను వినుటకు వందల కొలఁది జనులు వచ్చెడువారు. ఇతరసామాజికులును మహోత్సాహ ముతోఁ బనిచేసెడువారు. ఏలూరి లక్ష్మీనరసింహముగారు మాయం దటికంటెను నప్పు డధికోత్సాహమును శ్రద్ధాళుత్వమును భక్తియుఁ గనఁబఱచెడివారు. అప్పటి యాయన వ్యగ్రతనుజూచి యాయనవలన దేశమున కెంతో మేలుకలుగునని నే ననుకొనెడివాఁడను. పరిశుద్ధాస్తిక మతవ్యాపనమునిమిత్తమై యాయన యాస్తికపాఠశాల యనుపేరుతో నొకపాఠశాలను స్థాపించెను. పాఠశాలాస్థాపనమునందు మేమందఱము నేకీభవించియే పనిచేసితిమికాని దానిని నడపువిషయమై మాలో నభి ప్రాయభేదము కలిగినది. ఆస్తికపాఠశాలయని పేరుపెట్టినప్పుడు సామ్య నిమిత్తము చూడక ప్రథమోద్దేశానుసారముగా దానిలో మొదటి నుండియు పరిశుద్ధాస్తికమతసిద్ధాంతములను బాలురకు నేర్పవలయునని నాయభిప్రాయము. మొదటనే యట్టిపనికిఁ బూనినయెడల పాఠశాలకు బాలురంతగా రారుగనుక పాఠశాల బలపడినతరువాత క్రమక్రమముగా పరిశుద్ధాస్తికమతసిద్ధాంతముల నందుఁ జొప్పింపవలయునని లక్ష్మీనర సింహముగారి యభిప్రాయము. కొందఱు నాయభిప్రాయముతోను కొంద ఱాయనయభిప్రాయముతోను నేకీభవించిరి. ఆపాఠశాలాభవన ములోనే విద్యార్థులకును తదితరులకును నుపయోగపడుటకై యాస్తిక మతపుస్తకములను జదివి బోధించుటకయి యొకతరగతి పెట్టఁబడినచు

మరి యితండు వితంతూద్వాహసమాజమును ప్రార్థనాసమాజమును ప్రబలుచుం డుట చూచి పూర్వాచారపరాయణులయిన బాలికాపాఠశాలాకార్య నిర్వాహకులు మానభలకు బాలికాపాఠశాలామందిరము నియ్యక పోవుటచేత ప్రార్థనాసమాజము నాయాస్థికపాఠశాలలోనే పెట్టితిమి. 1881 వ సంవత్సరము మార్చినెలలో పండిత శివనాథశాస్త్రిగారు రాజమహేంద్రవరమునకు వచ్చి హృదయోత్తేజకములయిన యుప న్యాసముల నిచ్చిపోయిరి. ఆయుపన్యాసములవలన నింగ్లీషు చదువు కొన్న వారిలోను విద్యార్థులలోను సత్కార్యోత్సాహము హెచ్చినది. విద్యార్థులు తమలోఁ దాము ప్రత్యేకముగా ప్రార్థనాసమాజముల నేర్పఱుచుకొని యేకేశ్వరారాధనము చేయసాగిరి. విద్యార్థులు బీదల యుపయోగమునిమిత్తమయి రాత్రిపాఠశాలలను స్థాపించి వంతులు వేసికొని రాత్రులు పోయి పనివాండ్రకు పాఠములు చెప్పుచు వచ్చిరి. ఈ పాఠశాలలవిషయమయి రబ్బాప్రగడ పాపయ్యగారు తాయి సూర్యప్రకాశరావుగారు, పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు మొదలయిన విద్యార్థు లనేకులు మహోత్సాహముతో పనిచేయుచుండిరి. రాత్రి పాఠశాలవిషయమై విద్యార్థులకును మఱికొందఱు పెద్దమనుష్యులకును గొన్ని తగవులువచ్చి విద్యార్థులు తాము క్రొత్తగా వేఱొకపాఠశాలను స్థాపింపవలసివచ్చినను, తుదకు విద్యార్థుల పాఠశాలయొక్కటియే యిప్ప టికిని నిలిచి నగరపారిశుధ్య విచారణసంఘమువారి పరిపాలనములో నున్నది. తమ మరణమువఱకును బసవరాజు గవర్రాజుగా రారాత్రి పాఠశాలకు కార్యనిర్వాహకులుగా నుండి యెంతో శ్రద్ధతోఁ బని చేయుచుండెడివారు. నేనును నామిత్రులును విద్యార్థుల నిట్టి సత్కా ర్యములకు పురికొల్పి ప్రోత్సాహపఱుచుచుండెడివారము. రబ్బాప్రగడ పాపయ్యగారు, పెద్దిభట్ల వెంకటప్పయ్యగారు మొదలయిన విద్యార్థులు ప్రార్థనాసమాజకార్యములోను శ్రద్ధాభక్తులు కనఁబఱచి బీదల

కన్నదానముచేయుట మొదలగు సమస్తసత్కార్యములలోను మిక్కిరి శ్రమపడుచుండెడివారు. ఆస్తికపాఠశాలనుబట్టి ప్రార్థనాసమాజము రెండుశాఖ లయినదిగాని యాక్రొత్తశాఖ యప్పుడే యంతరించి మూ సమాజముమాత్రమే నేటికిని నిలిచియున్నది. ఆస్తికపాఠశాల స్థాపింపఁబడిన యుద్దేశ మటుతరువాత సహిత మెప్పుడును నెఱ వేఱనేలేదు.

మా శాస్త్రిపాఠశాలలోనివిద్యార్థులుఇన్నిసుపేటలోనొకబాలి కాపాఠశాలనుసహితముస్థాపింపనుద్దేశించిరి. అట్లుద్దేసించినవారిలో పెద్ది భట్ల వేంకటప్పయ్యగారు మొదలయినవారుముఖ్యులు. విద్యార్థులుపగలు బాలికాపాఠశాలలో పనిచేయుటకు వలనుపడనందునను, ధనవ్యయము చేయుటకు శక్తులు కానందుననను, వారిపక్షమున నేనాపనికిఁ బూని మిత్రులచేత చందాలు వేయించి యిన్నిసుపేటలో 1881 వ సంవత్సర మున నొకబాలికాపాఠశాలను స్థాపించితిని. మా శాస్త్రిపాఠశాలా ధ్యక్షులయిన మెట్కాపుదొరగారు వ్రాయుటచేతఁ గొంతకాలము శ్రీ పిఠాపురపురాజుగా రాబాలికాపాఠశాల నుంచుటకయి తమసత్రము నిచ్చిరి. నేను దానికిఁ గార్యనిర్వాహకుఁడ నయియుండి నేను నగర పారిశుద్ధ్యవిచారణసంఘములో సభ్యుఁడ నగుటచేత మొదటిసంవత్స రము నెలకు పదేసిరూపాయలచొప్పునను, రెండవ సంవత్సరము పదు నైదేసి రూపాయలచొప్పునను, మూడవసంవత్సరము మిరువదేసిరూపా యలచొప్పునను, సహాయద్రవ్యము నిప్పించుచు వచ్చితిని. దొరతనము వారును వేఱుగ దానికి సహాయధనము నిచ్చుచుండిరి. దానికి విఘా తము కలిగించుటకయి యోర్వలేనివారు కొందఱు పర్యత్నము చేసి నను వారికృషి సఫలముగాక తరువాత నది దొరతనమువారిచేఁ గైకొ నఁబడి స్థిరపడి బాలికా విద్యాభ్యాసమున కత్యంతోపయుక్తమై యున్నది.

కులాచారవిషయములలోను రాజకీయవ్యవహారములలోను గల యనేక దురాచారములను వినోదకరముగా సంభాషణరూపమున వెల్లడిచేసి తన్మూలమున దురాచారములను మాన్పుటకయి వివేక వర్ధని కంతర్భాగముగా హాస్యసంజీవని ప్రకటింపఁబడు చుండెను. ఇందుఁ బ్రకటింపఁబడినవానిలో నొకటియగు వ్యవహారధర్మబోధినిని నామిత్రులు కొందఱును విద్యార్థులు కొందఱును జేరి 1880-వ సంవత్సరమున శ్రీ విజయనగరము మహారాజాగారి బాలికాపాఠశాలలో మొదటఁ బ్రియోగించిరి. అందు న్యాయాధికారుల యొక్కయు న్యాయవాదులయొక్కయు దుశ్చర్యలు పరిహాసరూపమునఁ బ్రకటింపఁబడినవి. వానిని ప్రబదర్శించుటవలన నందభివర్ణింపఁబడిన దోషములు గలవారి మనస్సులకుఁ గొంత నొప్పి గలిగినను, ఇటువంటిరూపకములను బ్రదర్శించుట కదియే మొదలయినందున నూఱులకొలఁది జనులు వచ్చి చూచి యానందించిరి. ఇట్టి నాటకప్రదర్శనములవలన జనులకు వినోదము కలుగుటయేకాక యక్రమములు చేయువారు సిగ్గుపడి తమప్రవర్తనమును దిద్దుకొనుటయు నందువలన నీతివర్ధిల్లుటయుఁ గలుగునుగానఁ గ్రొత్తనాటకములను జేసి నాటకసమాజము నొకదానిని స్థాపింపవలసినదని నామిత్రు లనేకులు నన్నుఁ గోరిరి. వారికోరిక ననుసరించి 1881 వ సంవత్సరములో కడపటి భాగమున నొకనాటక సమాజమును స్థాపించి, ధార్వాడనాటకులు వచ్చి నాటకములాడి విడిచిపోయిన పాకలోనే "చమత్కారరత్నావళి" యను రెండు నాటకములుచేసి యాడించితిని. అట్టినాటకము లాడుట కదియే ప్రథమ ప్రయత్నమైనను, మొత్తముమీఁద నవి జయప్రదముగానే జరగినవని యెల్లవారు నభిప్రాయపడిరి. ఈనాటకప్రయోగమువలన సహితము పట్టణములో సంక్షోభము కలుగకపోలేదు. ఆనాటకములయందలి పాత్రములు విస్తారముగా పాఠశాలలోని విద్యార్థులు. నాటకములలో

వేషములు వేయుట గౌరవహానికరమని యనేకుల అభిప్రాయమగ
చేత విద్యార్థుల సంరక్షకులు తమ బాలురచేత వేషములు వేయించి
నందునకయి నామీఁద నభియోగము తెచ్చెదమని నన్ను బెదరించిరి.
నాటకపర్యనమువలన విశేషలాభము కలుగుననియు నీతి వృద్ధియగు
ననియు నేను దలఁచి యుండినను, విద్యార్థులు నాటకము లాడుట
యందలి యుత్సాహముచేతఁ దమపాఠములయందశ్రద్ధను జూపునట్లు
కనఁబడినందున నాటకసమాజములయుం దటుతతరువా నేనంతగా
నాదరము చూపుచు రాలేదు.

1881-వ సంవత్సరమునందు మావిద్యార్థుల సంఘసంస్కరణ
సమాజము సహితము మిక్కిలి యుత్సాహముతోఁ బని చేయుచుం
డెను. నేను విద్యార్థిని గాకపోయినను సామాజికులలో నొకఁడనుగాఁ
జేరి వారు చేసెడి పత్రికసభకుఁ బోయి ప్రోత్సాహపఱుచుచుండెడివాఁ
డను. ఈసమాజమునకుఁ గార్యదర్శి పెద్దిభట్ల వెంకటప్పయ్యగారు.
ఆయన యప్పుడు పట్టపరీక్ష తరగతిలోఁ జదువుకొనుచుండెడివారు.
ఆసమాజములోఁ జేరినవారు తాము చుట్టలు త్రాగుట పొడుము
పీల్చుట మొదలయిన దురాచారములు మానుటకును బోగము మేళ
ముల యాటపాటలకుఁబోవ కుండుటకును సమస్తసంఘసంస్కరణముల
యందును తోడుపడుటకును ప్రతిజ్ఞలను గైకొనిరి. వారితో నేను
సహిత మాప్రతిజ్ఞలను గైకొంటిని. అప్పుడు విద్యార్థులుగానుండి ప్రతి
జ్ఞలు గైకొన్న పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు మొదలయినవారు క్రమ
క్రమముగా తామున్నత స్థితికివచ్చి లౌక్యాధికారధూర్వహులయిన
తరువాత సహితము బాల్యమునందుఁ జేకొన్నప్రతిజ్ఞల నతిక్రమింపక
మరణపర్యంతమును పాలించుచు వచ్చిరి. అట్లు ప్రతిజ్ఞాపాలనము
చేయుచున్న వారిలో నేనొక్కఁడను. నేను బాల్యమునుండియు ప్రబల
మైన దగ్గుచేత బాధపడుచున్నవాఁడను. చుట్టకాల్చుటవలన దగ్గుపోవు

వని యూహపెట్టి నామిత్రులును బంధువులును వైద్యులు కొందఱును నాచేత చుట్టలు కాల్పింపవలెనని బహువిధముల ప్రయత్నము చేసిరి కాని యీశ్వరానుగ్రహమువలనను స్వాభావికమైన నా దృఢనిశ్చయత్వము వలనను వారిహితబోధనలకు లోఁబడిన వాఁడనుగాను.*

మార్కండేయస్వామి యాలయములో సభజరిగినదినము మొదలుకొని మాపట్టణములోని పూర్వాచారపరాయణులలో నంక్షోభము హెచ్చుటకు మఱికొన్ని కారణములు కూడ తటస్థించెను. నాయుపన్యాసమువలనను బోధనలవలనను కలిగిన యుత్సాహముచేత విద్యార్థులనేకులు తాము వితంతుకన్యలను వివాహమాడి లోకమునకు దారిచూపెదమని నిశ్శంకముగా ఘోషింప మొదలుపెట్టిరి; వితంతు కన్యలు సహితముకొందఱు తమడెందములలో నంకురించిన సుఖాశా బీజములు మొలకలెత్తి పయికిలేచి యుత్సాహపఱుపఁగా సంతోష చిహ్నములను కనఁబఱుపసాగిరి. ఈ సంబంధమున రాజమహేంద్రివర మున నడచినయొక చిన్నవృత్తాంతము నిందుదాహరించెదను. జ్యోతిశ్శాస్త్రవిదుఁడయి వైదికమార్గోపజీవియయిన యొకశిష్టబ్రాహ్మణ గృహస్థుఁ డుండెను. పినతండ్రి కూఁతురగు పదునాఱేండ్ల ప్రాయము గల యనాథబాల వితంతు వొకతె యాయనయొద్దనుండెను. పిన్న వయస్సుగలదగుటచే నాబాలవితంతువు చీరలు కట్టుచు, రవికలు తొడుగుచు, నగలు ధరించుచు బొట్టులేకపోవుటచేఁ దక్క నితరవిషయముల యం దించుమించుగా సువాసినివలెనే యుండెను. అప్పటివితంతు వివాహప్రయత్నజనిత సంక్షోభభీతిచేత సంరక్షకులు బ్రహ్మచారి బాలురకు బలాత్కార వివాహమహోత్సవములు జరపవేగిరపడునట్లే బాల వితంతు బ్రహ్మచారిణులకు వస్త్రాలంకారములును తొలఁగించి కేశఖండన మహోత్సవములునడప త్వరపడుచుండిరి. ఈసందడిలో మనవైవజ్ఞ

* ఇంతవఱకును చెన్నపురిలో 1902 వ సంవత్సరమునందు వ్రాయబడెను.

శిఖామణి తనవిధవచెల్లెలికి చీరలుమాన్పి వితంతువులుకట్టెడి యంచ లేనిముతుకబట్ట కట్టింపనెంచి యంగళ్ళవాడకుఁబోయి యొకముతుక బట్ట కొనితెచ్చి "అమ్మాయీ! నీనిమిత్త మీబట్ట తెచ్చితి" నని చెల్లెలి చేతికీయఁ బోయెను. ఆవితంతుబాల దానిని గైకొనక "అన్నయ్యా! నా కిప్పుడు చీరలున్నవి. ఈ బట్టలు వదినెకిమ్ము,, అని బదులు చెప్పెను. ఆమాటల కతఁడు మండిపడి ,,ఇదేమి చేటుకాలమే? విధవలు కట్టుకోవలసిన యీబట్టను ముత్తయిదువ కిమ్మనెదవు?" అని మందలించెను. "అన్నయ్యా! కోపపడకు. నీభార్యవలెనే ముత్తయిదువను కాఁబోయెడు నాకుమాత్ర మీబట్టపనికివచ్చునా?" అని సంశయింపక యాగడుసరిపడుచు ప్రత్యుత్తరముచెప్పెను. ఆమాటల కతఁడు విస్మయపడి గుండెలు బాదుకొనుచు సభాపతులవద్దకు కొంపమునిఁగిపోయినట్లు పరుగెత్తిపోయి తనయింటనడచిన వైపరీత్యమును విన్నవించి యంగలార్చెను. వారాతని నూఱడించి తగిన ప్రతికృియ నాలోచించెదమని చెప్పి యప్పటి కింటికిఁ బంపివేసిరి. ఆచిన్నదానికి పుట్టువెంద్రుకలు తీయించఁబడెనో వివాహముచేయించఁబడెనో యేమిజరగెనో వినవలెనని దీనింజదువు వారికి కుతూహలము కలుగవచ్చును. ఈరెంటిలో నేపనియు జరగలేదు. ఆబాలవితంతువు బలవంతముగా శిరోజములు తీయించుటకు లోఁబడునది కాకుండెను. అందుచేత బంధుబృందమును శిష్టవర్గమును నాలోచించి నడిమిమార్గము నొకదానిని కనిపెట్టి తమకులగౌరవమును కాపాడుకొనిరి. మనవారు పూర్వాచార పరాయణులగుటచేత నీతిబాహ్యమైన గూఢ వ్యభిచారమునైననంగీకరింతురుగాని యాచారవిరుద్ధమైన ధర్మవివాహము నంగీకరింపరు. ఇంటనేయుండి వివాహముతోఁ బనిలేక నీమననువచ్చినవానితో స్వేచ్ఛముగా విహరింపవచ్చుననియు, నీస్త్రీనిఋణీవ్యవహారమున కెవ్వరును నడ్డురాఁగలవారు కారనియు, నమ్మఁబలికి కావలసినవా రాయనాధబాలను వివాహ

పరియత్నమునుండి విముఖురాలిని జేసిరి. అంకుసాగినపెండ్లి యక్కఱ లేదను సామెతను పరిమాణముగాఁ గైకొని యాయభాగ్యురాలిప్పటి కిని కులములోనేయుండి దుర్వృత్తియందు కాలముగడపుచు బహిష్కారబాధలేక కులమును పావనము చేయుచున్నది.

మా పరితిపక్షు లనాథబాలికాకేశఖండనాదులయందు పాటు పడుచుండఁగా మేము తదరిక్షణోపాయాన్వేషణమునందు నిరంతర కృషిచేయుచుంటిమి. ఇంచుకవిద్యాగంధముగల వితంతువులు కొందఱు తమ్ము నిరంతర వైధవ్య దుఃఖమునుండి తప్పించి గాపాడవలసినదని నాకుత్తరములు వ్రాసిరి. అప్పుడు నేనును •నాతోఁజేరినవారును స్త్రీ పునర్వివాహసంస్కారము యుక్తవయస్సురాని వితంతుకన్యల వివాహ ముతోనారంభించిన పక్షమున బహుజనరంజకముగా నుండి యత్యంత శీఘ్రకాలములో వ్యాప్తికాంచఁ గలుగునని భావించియుంటిమి. ఇట్టి వితంతుకన్యలకు వివాహములు చేసెదమని బైలుదేఱినవారు సహితము కొంద ఱేర్పడిరిగాని తా మిందులో ముందుగా నడుగిడుదు మనువారు మాత్రము కానఁబడలేదు. ఎల్లవారును ముందొక వివాహమైనయెడల తాము రెండవవారముగా నుందుమనెడువారేకాని తామే మొదటి వారముగా నుందుమను ధైర్యశాలులు బైలుదేఱలేదు. ముందుగా నెవ్వరైన సీకార్యమునందు ప్రవేశించుటచూచి వారికి కష్టములు వచ్చినపక్షమున తాము తప్పించుకొని దూరముగా తొలఁగుటకును వారికి కష్టములు రానిపక్షమున తామును ప్రవేశించి సుఖమనుభవించు టకును గోరుచుండుట లోకస్వభావముకదా! ఈసాహసిక కార్యము నందు ముందఁజెవేయుట కెవ్వరినైన నొక్కరిని సమ్మతిపఱుచుటకు స్వయముగామాటాడియు, మిత్రులచే మాటాడించియు, మనసుకరఁగు నట్లుగా రహస్యలేఖలను వ్రాసియు, నానాముఖముల కృషిచేయుచునే యుంటిమి. అప్పుడు విద్యార్థిగానుండి సర్వవిధముల మాకు సాయ

పడుచుండినట్టియు, తరువాత మా గోదావరీమండలములో మండల కరగార్హిా సిరస్తాదారు పదవియందుండి యిప్పుడు కీర్తిశేషులయినట్టి యు, పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు పట్టపరీక్షార్థము చెన్నపట్టణము నకుఁబోవుచు పొగయోడ నెక్కుటకయి కాకినాడకువెళ్ళి యచ్చటి నుండి 1881 వ సంll నవంబరునెల నాలవ తేదీని నాపేర వ్రాసినలేఖలో నుండి యొకభాగమును మా యప్పటికృపిని దెలుపుటకయి యిందుఁ బొందుపఱుచుచున్నాను.

"గౌరవనీయుఁడైన మిత్రుఁడా!..... నేను పెద్దిభట్ల యజ్ఞన్న గారితో మాటాడినాను. అతఁడు తన వితంతుసోదరిని స్వశాఖవాఁడయి వృద్ధికి రాఁదగినచిన్నవాని కెవ్వనికైననిచ్చి వివాహముచేయుటకు సంసిద్ధుఁడై యున్నాఁడు. నాలుగయిదు మిథునములనుమాత్రము గల దయినపక్షమున మొదటిగణములోనే చేరుటకు సహిత మతఁడు సంసిద్ధుఁడయి యున్నాఁడు. అతఁడు వెనుకతీయఁడని మీరు నమ్మియుండవచ్చును. ఆతని మేనమామలును తక్కిన పెద్దలును పయికిమాత్ర మసమ్మతిని కనఁబఱచునట్లుందురుగాని కడపట మనపక్షమువారుగానే యుందురని నాకు రహస్యసమాచారము తెలిసినది. ఈయుత్తరము చేరినక్షణమే మీవద్దకు రావలసినదని యజ్ఞన్నగారికి వ్రాయుఁడు. మీ యొద్దనుండి యుత్తరము వచ్చినతరువాత మిమ్ము పోయి కలిసికొని యావశ్యకములైన యేర్పాటు లన్నియు చేయుట కితఁడు వాగ్దానము చేసియున్నాఁడు.

నేనొకవ్యాపారి (మాధ్వ) మనుష్యుని భద్రపఱుచుటకుఁగూడ శక్తుఁడ నయినాను. అతఁడు వితంతువును వివాహమాడును. ఆతఁడు సుమారిరువదిరెండుసంవత్సరముల ప్రాయమువాఁడు; సామాన్యపరీక్ష యందు తేఱినవాఁడు; ఇప్పుడు ప్రాథమికపాఠశాలలో పదునేనురూపా యల జీతముగల యుపాధ్యాఁడుగానున్నాఁడు. మీరు వానిసెడుపక్ష మున, అతఁడుకూడ మీవద్దకువెళ్ళి యేనియమముల నతఁడు నెరవేర్చ

చలసియుండునో ప్రస్తావించును. అతడు బీదస్థితియం దున్నవాడని నే నెఱుఁగుదును.

నేటి యుదయకాలమున రామకృష్ణయ్యగారిని కలిసికొంటిని. మీతో చేసినవాగ్దానములనే యతడు చేసెను. దృఢముగానుండి పట్టుదలచూపుఁడని యతఁడు మనలఁ గోరుచున్నాఁడు. ఆయన విషయమయి యిక్కడ వ్యాపించియున్న వాడికనుబట్టి విచారింపఁగా, ఆయన మిక్కిలి యుత్సాహము కలవాఁడుగా నున్నాఁడు. ఈ స్థలములోని యాతని కులజనుల యొక్కయు నితరుల యొక్కయు ద్వేషయుక్తములైన దూషణలను సరకుగొనక యతఁడు తనపట్టును వదలకుండును. అప్పుడప్పుడొక ప్రోత్సాహకరమైన యుత్తరముతో నాతనిని తొఁకి పైకిలేపుచుండుఁడు.

ఇంచుమించుగా నొకగంటకాలములో మేము ధూమనొక నెక్కుదుము.*

---

* "Respected friend,.....

I have spoken to Peddibhotla Yeggenna Garu. He is prepared to give his widowed sister in marriage to any promising youth (of his sect of course). He is also prepared to join the first batch if only it consists of 4 or five matches. You may depend upon it he will not draw back. I have secret information to the effect that his uncles and other elders only put on the appearance of disapprobation but they will eventually be of our party. Please write immediately on the receipt of this to Mr. Yeggennah to go to you. He has promised to go and meet you and make all necessary arrangements after receiving a letter from you.

I have also been able to secure a వైష్ణవ (Madhwa) man. He will marry a widow. He is about 22 years of age, passed General test, is now a teacher in the Primary School on Rs. 15. If you write to him he will also go to you and propose what

మిత్రులలేఖ లిటువంటివి పెక్కులున్నను, ముందుపనికి రా దీనినిమాత్ర మిచట బ్రచురించుచున్నాను. ఇది యిట్లుండగా కృష్ణా మండలములోని తిరువూరు డిప్యూటీతహసీల్దారుగా నుండిన బ్రహ్మశ్రీ దర్భా బ్రహ్మానందముగారు తమతాలూకాలోని యొక గ్రామములో పండ్రెండేండ్లు యీడుగల యొకవితంతు బ్రాహ్మణ కన్య యున్నదనియు, తగుమనుష్యులను పంపగలిగినయెడల తల్లిని సమ్మతిపఱిచి యాచిన్నదానిని వారివెంట బంపునట్లు ప్రయత్నము చేసెదమనియు, నాకొకలేఖను వ్రాసిరి. ఈ విషయమయి కొంత యుత్తరప్రత్యుత్తరములు జరగినతరువాత నామిత్రుడు తిరువూరు నుండి 1881వ సంవత్సరము నవంబరునెల యైదవతేదిని నాకిట్లు వ్రాసెను.

"మీ యుత్తరములు యుక్తకాలములోనే నాకు చేరినవి. ఆబాలవితంతువుయొక్క తల్లి తన గ్రామమునువిడిచి బంధువులను చూచుటకయి పోయినందున ఆమెతోమాటాడి యింతకంటె ముందుగా మీకు ప్రత్యుత్తరము పంపలేకపోయితిని. ఆమెతో నేనిప్పుడే మాటాడితిని. అక్కడకుఁ దీసికొనిపోవుటకు మీ రిక్కడకు మీ మనుష్యులను బంపినతోడనే తన కొమార్తెను మీవద్దకుఁ బంపెదనని

---

conditions he needs to be fulfilled. I know his circumstances are narrow.

* * * * *

This moring I met Mr, Ramakristniah. He made the same promises that he made with you. He asks us to be steady and persevere. He is very zealous judging from the talk afloat about him here. He holds his ground in spite of the malicious reproaches of his caste people and others of this place. Please be touching him up with an encouraging letter now and then.

We shall take steamer in an hour or so."

(యామె వాగ్దానముచేసినది, ఆచిన్నదానిని వెంటఁబెట్టుకొనిపోవ్వుటకు నమ్మఁదగినవారును ఋజువర్తనులును దృఢచిత్తులునయిన మనుష్యులను బంపుఁడు. వారు విషయము నత్యంతరహస్యముగా నుంచవలెను. వారు కపటవేషధారులై నపక్షమున, వారుమనకార్యమునకు భంగము కలిగించుట నిశ్చయము. వారిని నిజముగా మనపక్షావలంబులనుగాఁ జూడుఁడు. వివాహము నిజముగా జరగువఱకును వారెందునిమిత్తము వచ్చిరో యీపని యిక్కడ నెవ్వరికిని దెలియకుండవలెను. ఈపని నిమిత్తమయి యిద్దఱికంటె నెక్కువమనుష్యులను పంపవలదని సీతమ్మ (బాలనితంతువు తల్లి) మిమ్ముంగోరుచున్నది. మనపర్యత్నములు కడపట మరల సంపూర్ణభగ్నతను పొందవచ్చునని యామె కూడ తలఁచుచున్నది. వివాహము నిమిత్తమయి తనలిఖితానుజ్ఞను మీకిచ్చుటకుకూడ నామె యొప్పుకొనియున్నది. మీ మనుష్యులు మీ యొద్దనుండి యుత్తరముతో మార్గస్థులవలె నిక్కడకు వచ్చి, యీ విషయమయినవాసన యిక్కడ నెవ్వరికి నెంతమాత్రమును సోఁకకుండ నన్ను కలిసికొననిండు. బాలికయొక్క గ్రామమైన రేవూడికి వారీస్థలమునుండి సహితము పోవచ్చును. మీ మనుష్యులువచ్చి యామెకూతును తీసికొనిపోవుపర్యంతమును గ్రామమునువిడిచి పోవలదని నేను సీతమ్మకు చెప్పితిని. మీ యచిరతమమైన యానుకూల్యము ననుసరించి మీ మనుష్యులను బంపుఁడు.*

*"Your letters have reached me in time. As the mother of the young widow has left her village and gone to see her relatives, I could not talk to her and send you a reply earlier than this. I have just now talked to her. She promised to send her daughter to you as soon as you send your people here to fetch her there. Please send trust-worthy, upright and firm-minded people to escort the girl there. They should keep the thing as a pro[illegible]ound secrecy. If they are hypocrites, they are sure to frustrate our object. Please see that they really uphold our cause.

పై యుత్తరము నా కాకొనెల యెనిమిదవ తేదిని చేరినది. మనుష్యు లను నాలుగైదుదినములలోఁ బంపుచున్నానని 10 వ తేదిని బ్రహ్మానందముగారికి లేఖవ్రాసి, సేనావిషయమైన కృషిలోనేయుంటిని, ఈ విషయమై విశేషశ్రద్ధనువహించి తాము రాజమహేంద్రివరమునకు వచ్చినప్పటినుండియు ఆత్మూరి లక్ష్మీనరసింహముగారు నాకు సర్వవిధ ముల సహాయులుగా నుండిరి. పంపవలసిన మనుష్యులవిషయమున నే నాయనతో నాలోచించి, ఆయన తన కార్యస్థానమునందు కొలువులో నుండి మిక్కిలి తెలివిగలవాఁడును పరమవిశ్వాసియు నయిన యొకభటు నికి సెలవిచ్చి నేను పంపఁదలఁచుకొన్న నామిత్రునికి తోడుగా వెళ్ళు టకయి యాభటుని దయాపూర్వకముగా నావశము చేయఁగా, ఈ కార్యములయం దత్యంతాదరముకలిగి ప్రథమశాస్త్రపరీక్షయందు కృతార్థుఁడయి మొదటినుండికూ మాతో పనిచేయుచుండిన సోమంచి భీమశంకరముగారిని నాలేఖతో బ్రహ్మానందముగారియొద్ద కానెల 15వ తేదీని బంపితిని, ఇటువంటికార్యములలో పేరు వెల్లడియైనచో కార్య భంగము కలుగును గనుక, ఆచిన్నది యేగ్రామమునం దుండెనో, ఆచిన్నదానితల్లి పేరేదో, మేము పంపినమిత్రునకు సహితము చెప్పక రహస్యముగానేయుంచి, బ్రహ్మానందముగారిని కలిసికొన్నతరువాత కర్తవ్యమును నస్తమును వారే చేసెదరనిమాత్ర మాయనతో

No body here should know the purpose for which they come here till the marriage actually takes place. Seetamma wants you to send not more than two people for the purpose. She also thinks that our efforts may, at the end, again prove a total failure. She has also agreed to give you her written permission for the marriage. Let your people come here as travellers with a note from you and meet me without giving the least smell of the matter to any body here. They can go to Repudi, the girl's village, even from this place. I told Sitamma not to leave her village till your men come and take her daughter away. Please send your people at your *earliest* convenience."

చెప్పితిని. నామిత్రుఁడు రాజమహేంద్రీవరమును విడిచిన రెండుదిన ములకు బ్రహ్మానందముగారు వ్రాసిన యుత్తరమొకటి నాకు చేరినది. ఆయన తిరువూరినుండి 14 వ తేదిని వ్రాయఁగా 17 వ తేదిని నాకం దిన యాలేఖలో నిట్లు వ్రాయఁబడియుండెను.—

"పదవతేదిగల మీయుత్తరలాభమును వందనములతో నంగీ కరించుటకు నేను మిక్కిలి యానందము నొందుచున్నాను. కాని, వెంటనేపోయి తహశీల్దారుగా వినుకొండతాలూకా నొప్పగించుకో వలసినదని యాజ్ఞాపించుచు నిన్నటిదిన మాకస్మికముగా నాకు త్త రువు వచ్చినదని మీకు చెప్పుటకు నేనెంతయు చింత నొందు చున్నాను. నేనక్కడ నలువదిదినము లుండవలసి యుండును. ఈ గడువుతరువాత నేనిక్కడకు మరల వచ్చుట సంభావ్యము కావచ్చును. నేను రేపటిదినము వినుకొండకుపోవుటకయి యీస్థలమును విడుచుచున్నాను. ఆశాభంగమునుపొందక రేపూడికివెళ్ళి బాలికతల్లితో మాటాడి యామెను తీసికొనిపోవలసినదని మీమనుష్యులతో చెప్పుఁడు.,,*

ఈయుత్తరము నాకు చేరుటకు రెండుదివసములుముందే మామను ష్యులు బైలుదేరిపోయి నడిదారిలోనుండిరి మామిత్రుఁడు పోవలసిన గ్రామము మాపట్టణమునకును నూఁటయేఁబది మైళ్ళదూరములో నున్నది. అక్కడ కయోమార్గములు లేవు; తంతిసమాచార మందదు.

---

*"I feel very glad to acknowledge with thanks the receipt of your letter of 11th instant. But I am very sorry to tell you that on a sudden I received an order yesterday directing me to take charge of Vinukonda Taluq forthwith as the Ag. Tasildar there. I shall have to stay there 40 days. Most likely I may return after this term. I shall leave this tomorrow for Vinukonda. Please tell your people not to be disappointed but to go to Repudi; talk to the mother of the girl and take her away."

అట్టిస్థితిలో నేను నామిత్రులతోడ నాలోచించి, ఆచిన్నది వానల్ల చేయుగార్యమును తల్లియింటి పేరును జరపవలసిన కృత్యమును వివరముగాఁదెలుపుచు మామిత్రుఁడైన కొకలేఖవ్రాసి, దానికి లక్ష్ముద్రలు వైచి, లక్ష్మీనరసింహముగారే పురలననుగ్రహించి యిచ్చిన విశ్వాసపాత్రుఁడైన మఱియొకభటునిచేతికిచ్చి పంపితిమి. ఈజాబు చేరులోపల మామిత్రుఁడు గమ్యస్థానముచేరి విచారింపఁగా, బ్రహ్మానందముగారావఱకే గ్రామమువిడిచి యుద్యోగాంతరముమీఁద దూరగ్రామము పోయినట్లు తెలియవచ్చినది. తాము పోవలసిన గ్రామమేదో, తీసికొనిరావలసిన చిన్నదెవరో, వారికితెలియదు; తాము వచ్చినకార్యమునైనను వేఱొకరితో చెప్పవల్లకాదు; తుదకు తామెవ్వరో తెలుపనయినను తెలుపవలనుపడదు. ఈస్థితియందేమి చేయుటకును ఆలోచనపాలుపోక బుద్ధిమంతుఁడును కార్యదక్షుఁడును నగుటచేత తొందరపడి గ్రామము విడిచిరాక మాయుత్తరము నపేక్షించి మామిత్రుఁడాగ్రామములోనే వేచియుండఁగా, మేము పంపిన మనుష్యుఁడు పోయికలిసికొని 22 వ తేదిని మాలేఖనిచ్చెను. తక్షణమే పోవలసినగ్రామమునకు వారు మువ్వురును బైలుదేఱిపోయిరి. ఆచిన్నదాని తల్లిదండ్రులు ధనికులయి గ్రామాధికారులయిన గొప్పవంశమువారు; ఈకార్యము తల్లికొక్కతెకుతప్ప బంధువర్గములో నెవ్వరికిని ఇష్టములేదు; ఆచుట్టుపట్టులనున్న గ్రామములన్నియు వారిబంధువులతో నిండియున్నవి; ఈ సమాచారము కొంచెము పైకిపొక్కినపక్షమున మోటుగ్రామములవా రెంత దౌర్జన్యమునకు తెగింతురో యెల్లవారు నెఱిఁగియుందురు; ఆచుట్టుపక్కల మామిత్రునకుసాయముసేయువా రొక్కరునులేరు. ఇటువంటి విషమస్థితిలో నామిత్రుఁడు కర్తవ్యమును చక్కఁగా నాలోచించి తామెక్కడకుఁ బోవుచున్నారో బండివాండ్రకు సహితము చెప్పక రాత్రి రెండుయామముల కాగ్రామముచేరి పర్యాసముమీఁద వారి

ండ్లు తెలిసికొని చిన్నదానితల్లిని లేపి రహస్యముగా తాముచ్చిన పనిని తెలుపఁగా, ఆమె బ్రహ్మానందముగారు రానిదే తాను పిల్లను పంపననిచెప్పెను. నామిత్రుఁడారాత్రి యామె నేలాగుననో బతిమాలి యేమేమోచెప్పియొప్పించి పిల్లదానిని తమవెంట నొంటిగా వచ్చు నట్లొడఁబఱిచి తెల్లవాఱకమునుపే యాచిన్నదానినితీసికొని బైలుదేఱి యాదిన మేగ్రామములోనొదిగి పంటచేసుకొని భోజనముచేయక యటు కులే తినియుండి, వెనుకగుండి యెవ్వరువచ్చి పట్టుకొందురోయను భీతి చేత శీఘ్రపర్యాణములుచేసి కొన్నిదినములలో తామా చిన్నదానిని సురక్షితముగా రాజమహేంద్రివరమునకుఁ గొనివచ్చి యిరువదియేడవ తేదీని మాయింటివద్ద చేర్చెను. ఆమఱునాఁడే యీవార్త యూరం తయు పొక్కి యాచిన్నదానిని చూచుటకయి జనులు తీర్థప్రజవలె మాయింటికి రాసాగిరి. అందుచేత కొన్నిదినములు మాయిల్లు తిరుమల వేంకటేశ్వరుని యాలయమువలె వచ్చెడివారితోను పోయెడివారి తోను సందడిగానుండెను. అప్పుడు మేము వరాన్వేషణమున కుపక్రమించితిమి. ఈవఱకు చెప్పినట్లు మేము వితంతు కన్యా నయప్రయత్న మారంభించినది మొదలుకొని తల్లిదండ్రులు భయపడి సమస్తప్రయత్నములునుచేసి బ్రహ్మచారులైన విద్యార్థులకు బలవంత పెట్టి వివాహములు చేయ నారంభించిరి. అందుచేత నావఱకు వివా హమాడ నిశ్చయించుకొన్న విద్యార్థులకు కొందఱికి వివాహము లయి పోయినవి. ఉన్నవారిలో కొంద ఱన్యశాఖవారగుటచేత పనికిరాక పోయిరి. మిగిలినవారిలోనుండి మంచివాని నొకఁ్కని నేర్పఱుచుట కాలోచించుచుండఁగా, ఆవఱకు బహు సంవత్సరములు మాయింటనే యుండి విద్యనేర్చుకొని సర్వకలాశాలా ప్రవేశ పరీక్షయందు తేఱి, అప్పుడు విశాఖపట్టణములో నా రక్షకశాఖయం దిరువదిరూపాయల పనిలోనున్న యిరువదిరెండు సంవత్సరముల ప్రాయముగల యొక

చిన్నవానిభార్య యాకస్మికముగా మరణమునొందుట తటస్థించెను. అతడు చిరకాలము నా శిక్షలోనుండి పెరిగినవాడగుటచేత వితంతు వివాహాములు మొదలైన క్రొత్తమార్పులయం దాసక్తియు నుత్సాహమును గలవాడు. నేనాతని కీవిషయమున జాబువ్రాయగా తానీ చిన్నదానిని వివాహమాడుట కంగీకరించెను. అతడు చిన్నవాడగుటచేతను విద్యగలవాడగుటచేతను వృద్ధి కాదగిన దొరతనమువారి కొలువునందున్నవాడగుటచేతను పలువురాతనికి కన్యనిచ్చెదమని తిరుగుచున్నను వారినందటిని నిరాకరించి వితంతువును వివాహముచేసి కొని బుద్ధిపూర్వకముగా ననేకకష్టములు పొందుటకు సాహసించిన యాతని ధైర్యమును పరోపకార చింతయు నత్యంత శ్లాఘ్యములు. వివాహదినము నిశ్చయింపబడినది. వివాహవ్యయముల నిమిత్తమయి పైడా రామకృష్ణయ్యగారు వేయిరూపాయలు మాకిమ్మని నాళము కామరాజుగారికి వ్రాయగా వారా మొత్తమును మాకిచ్చిరి. వివాహమునకు గావలసిన పరికరములన్నియు సమకూర్పబడినవి. అయినను విశాఖపుర మండలారాష్ట్రక శాఖాధ్యక్షుడు వరునకు సెలవీయుటకు నిరాకరించినందున వివాహమునకు విఘ్నము సంభవించునట్లు కానబడెను. కాని యనాథరక్షకుడైన యీశ్వరుడు మా పక్షమునందుండుటచేత కడపట సర్వమును సానుకూలమయి ముగిసెను. కొంతకాలము మా గోదావరీ మండలారక్షక శాఖాధ్యక్షుడయి నాయందు మంచియభిప్రాయము కలిగియుండిన కర్నల్ హోర్బిన్ దొర గారప్పుడు చెన్నపురిరాజధానిలోని యారక్షకశాఖ కంతకును నధికారి (Inspector General of Police) గా నుండుట తటస్థించెను. నేనాయనకు వ్రాయగా నా దొరగారు నాయందనుగ్రహించి వరునకు సెలవిచ్చి వెంటనే పంపవలసినదని విశాఖపట్టణ మండలారక్షక శాఖాధ్యక్షునకు తంతివార్తను బంపుటయేకాక గోదావరీ మండలారక్షక శాఖాధ్యక్షు

ఱకు (Police Superintendent) వివాహ సంబంధమున నేను గోరిన సర్వ సాహాయ్యములును జేయువలసినదని యాంతరంగికలేఖను సహితము వ్రాసిరి. విశాఖపట్టణ మండలారక్షక శాఖాప్రధానకార్యస్థానాధిపతి కుడు (Police Head Quarters' Inspector) ను నామిత్రుఁడును బ్రహ్మ నందముగారి తమ్ముఁడును వితంతువివాహవిషయమున వరుని ప్రోత్సాహపఱచినవాఁడును నయిన దర్భా వేంకటశాస్త్రిగారు వరుని వెంట బెట్టుకొనివచ్చి యుక్తకాలములో రాజమహేంద్రివరము చేరిరి. అంతవఱకును జనులు పరిపరిలాగుల నూహలుచేయుటయేకాని వరుఁడె వ్వరో నిశ్చయముగా తెలిసికోఁగలిగిన వారుకారు. వరుఁడు గోగుల పాటి శ్రీరాములుగారని తెలిసినతోడనే మాపట్టణములోని యాతని బంధువులు మొదలైనవారువచ్చి వివాహము చేసికోవలదని హితోపదేశములుచేసి కార్యము గానక మరలిపోవుచు వచ్చిరి. వివాహము జరగునని నిశ్చయముగా తెలిసినతరువాత మాపట్టణమునందు పుట్టిన సంక్షోభ మింతంతయని చెప్పుటకు శక్యముకాదు. ఆవఱకు నిశ్శబ్దముగానుండిన మాపట్టణమంతయును మహావాయువుచేత సంక్షోభమునొందిన మహాసముద్రమువలె కలఁగ నారంభించినది. ఎక్కడ జూచినను సభలే? ఎక్కడఁజూచినను వీధులలో గుంపులుగూడి గుజగుజలాడుచుండుటలే; ఎక్కడఁజూచినను కోపవాక్యములే; ఎక్కుడఁజూచినను బెదరింపులే.

ఈయాకస్మికసంక్షోభములో తొమంతకుముందు పేరులేక మూలఁబడియున్న యనామధేయులనేకులు సుప్రసిద్ధులయినారు; వివాహములలో తోరణములు క్రెంపి పెనఁగులాడి చేతులువిఱిచి సంభావనలు గొను మహాపురుషులు పెద్దసభాపతులయినారు; ఇచ్చకములాడి యింటింటఁదిరిగి బిచ్చమెత్తుకొను తుచ్ఛులు సందడిగా తిరిగి సమాచారములు తెచ్చుట కెంతో పెద్దలయినారు. వీరి యాటోప

మునుజూచి నామిత్రులు సహితము కొందఱు నాతో మాటాడుటకే భయపడిరి; స్త్రీపునర్వివాహ విషయమయి తమ ప్రాణములనయిన నిచ్చెదమని దంభములు పలికి యితరులకు లేఖలు వ్రాసినవారును, ఆంతరంగిక సమాజములో చేరియున్నవారును సహితము పెండ్లికి వచ్చుటమాట యటుండఁగా మావీధిని నడుచుటకే జంకుపడి కార్యస్థానాదులకుఁ బోవునప్పుడు చుట్టుతిరిగి వేరుదారులఁ బోవువారైరి. పామరులవలని భయముచేత మాయింట వంటచేయు బాపనపనికత్తె మమ్మావరకే విడిచిపెట్టెను; పురోహితుఁడు మాయింట శుభకర్మలు చేయించుటకయి రాక మానుకొనెను; బంధువు లందరును నన్ను బహువిధముల నిందించుచు జాతిభ్రష్టునివలె చూడసాగిరి; వివాహదినమున మాయింటమాత్రమేకాక మాయింటిచుట్టును మావీధిపొడుగునను రక్షకభటులు కావలి కావలసివచ్చినది. ఇటువంటి మహాసంక్షోభములో 1881 వ సంవత్సరము డిసెంబరునెల 11 వ తేదిని రాత్రి రాజమహేంద్రివరములో మొదటి స్త్రీపునర్వివాహము జరగినది.

ఆవివాహమునకు మొదటినుండియు నాతోనుండి పనిచేసి ప్రప్రథమమున నన్నీకార్యమునకుఁ బురికొల్పిన మిత్రుఁడు చల్లపల్లి బాపయ్యగారు రానేలేదు. ఆయన పామరజన దూషణమునకు భయపడిగాని యీకార్యమునం దాదరము తగ్గిగాని వివాహసమయమున వచ్చుటకు మానుకోలేదు. ఆయన యున్నలిద్దఱును నాటిరాత్రి యీయనను బలవంతముగా నొక గదిలోపెట్టి తాళమువేసి నిర్బంధించి యీవలకు రానీయకపోయిరి. పెద్దన్నగా రయిన రామబ్రహ్మముగారు పూర్వాచారపరాయణుఁడును వితంతువివాహవిపక్షుఁడు నయినను, రెండవ యన్నగారైన రంగయ్యపంతులుగారు నాకు చిరకాలమిత్రుఁడును సంస్కారపక్షానుకూలుఁడును నయినవాఁడే. అయినను బహు

ర్చ సంక్షోభసమయమునందు బంధుజనబహిష్కారమునకు భయపడ కుండుట సామాన్యులకు సాధ్యముకాదుగదా! బాపయ్యగారివలెనే నాకు పరమమిత్రుడును మా యాంతరంగిక సామాజికులలో నొక్కరును వితంతువివాహపక్షమునం దసమానాదరముగలవారును నయిన న్యాపతి సుబ్బారావు పంతులుగా రారాత్రి వివాహమునకు రావలె నని యెంతో ప్రయత్నము చేసిరికాని వారు కావురముండిన యింటి వారారాత్రి పెండ్లికిఁ బోయినయెడల మరల నింట నడుగిడనియ్యమని స్పష్టముగాఁ జెప్పినందున రాలేకపోయిరి. ఆయన కప్పుడు స్వగృహ ముండినయెడలఁ, ఉండిన యింటివారైన బంధువు లంత నిర్బంధ పఱుపకపోయినను, అప్పుడుండిన యుత్సాహమునఁబట్టి వారు తప్పక వివాహమునకు వచ్చియుందురు. కొంద ఱీప్రకారముగా ననివార్య ప్రతిబంధములచేతను, కొందఱు స్వాభావిక భీరుత్వముచేతను, రాలేక పోయినను, ధైర్యశాలులును దేశాభిమానులు నయిన నామిత్రు లనేకులు వివాహదినములలో తాంబూలములకు మాత్రమేకాక భోజనములకు సహితము వచ్చిరి. అట్టి యమూల్యసాహాయ్యముచేసి నాకు తోడుపడి పెక్కుకష్టములకు లోనైనవారియెడల నే నత్యంతకృతజ్ఞత గలవాఁడనయి యున్నాను. ఇట్టివారిలో నగ్రగణ్యులయిన యొక్కరిని గూర్చి నేను చెన్నపురిలో 1885 వ సంవత్సరమధ్యమున నేనిచ్చిన రాజమహేంద్రివర స్త్రీపునర్వివాహచరిత్రమునుగూర్చిన యుపన్యాస ములో నిట్లుచెప్పితిని.—

"వారిలో నాకు మొదటినుండియు పరమాప్తుఁడయి, ఒక్క యీకార్యమునందు మాత్రమేకాక దేశక్షేమము నిమిత్తమయి నేను చేయతలపెట్టిన మంచికార్యములలో నెల్లను నాకు కుడిభుజ మయియుండి, పయికి పేరు నాదియైనను చాటున నాకంటెను బహుగుణము లధికముగా పనిచేయుచు వచ్చుచున్న బసవరాజు

గవర్నరుగారి సాహసచరిత్రము నిచ్చట ముఖ్యముగా శ్లాఘింప వలసియున్నది. పదిమంది యొక్కసారిగా లోకాంతరగతులయి నప్పుడు పుట్టునంత సంక్షోభము ఈ వివాహాదినమున వారియింట పుట్టినది. భార్యవంకవారును తనవంకవారు నయిన బంధువ్రజ మొక్కసారిగా గొల్లున గోలపెట్టి మధ్యాహ్న సమయమున మృతుని నిమిత్తమయి యేడ్చునట్లేడ్చుచు శపించుచు లేచిపోయిరి. తల్లిదండ్రులు చిన్నతనములో పోయినప్పటినుండియు పెంచి పెద్దవానినిజేసిన పెద్ద తల్లి తన్నువిడిచిపోయినను వెనుకతీయక, లోకోపకారము నిమిత్తమయి యెన్నికష్టములు వచ్చినను సహించుకొనియుండి, భార్య దీర్ఘ వ్యాధిచేత బహుమానసములు మించమెక్కియుండి బంధువులురాక బహు బాధలు తటస్థించినను ప్రాయశ్చిత్తమన్న పేరునైనను తలపెట్టక ఈ దినమువఱకును పరోపకారకమయిన యీకార్యము నిమిత్తము వ్యయప్రయాసములను సంతోష పూర్వకముగా వహించుచున్న యీ నామిత్రుని నెట్లు శ్లాఘింపవలయునో నేనెఱుగకున్నాను."

1888-వ సంవత్సరము జూలయి నెలలో నిట్టి మిత్రరత్నమును గోలుపోయిన యభాగ్యము నాకు సంప్రాప్తమయినది. మరణపర్యంత మును ననున్ను నేపు పూనిన వితంతువివాహపట్టమును విడువక ప్రాయశ్చిత్తమునకు లోబడకయుండిన మహాపురుషుడీయనయొక్కడే. నాకింతటి సహాయుడయి యుండియు మాయిరువురి విషయమునను డాక్టరు సత్యనాథముగారు 1885-వ సంవత్సరాంతమున మెయిలు పత్రికకు వ్రాసినప్పుడు తనదినచర్యయందు విధేయత తేటపడునట్లుగా నిట్లు వ్రాసికొనిరి:—

"వితంతువివాహసంబంధమున నాపేరును వీరేశలింగముగారి పేరును ఉదాహరించుటచే మాయందాయనకెంతో దయకలదని భావించెదను. కాని యీగొప్పకులాచార సంస్కారకార్యమునందు

ాీరుచేసినపని యత్యల్పమయినదని సిగ్గుపడుచున్నాను. నాసరియైనస్థితి సత్యనాథముగారి కొకవేళ తెలియకుండవచ్చును. నేను చేసినదంతయు ఈపటమువారితో భోజనముచేయుటయు వీరేశలింగముగారిని ఇతర విధముగా ప్రోత్సాహపఱుచుటయును. నేను లేకుండ వీరేశలింగముగారింతపనియు తాము చేసియుందురనియు, ఆయన లేకుండ నాయంతట నేనేమియు చేయలేకుందుననియు, ఆయనతోఁ గలిసికూడ పయిని చెప్పినదానికంటె నధికముగా నిశ్చయముగా నేనేమియు చేసియుండ లేదనీయు, నామనోనిశ్చయము."

గవర్నరుగారివలెనే యీపక్షమునఁజేరి వివాహసమయమున భోజనములు చేసినవారందఱును కొంచెముగానో గొప్పగానో యీ విధమైన శ్రమల కోర్చినవారే. పలువురు మార్గాంతరములేక ప్రాయశ్చిత్తములు చేయించుకొని మమ్మ్ల విడువవలసిన వారైనను వారి మనస్సులు మాత్రము మాపక్షమునే యుండెను. ఒకరు రాజకార్యముమీఁది గుంటూరు వెళ్ళవలసినవారయి యక్కడ నీళ్ళబ్రాహ్మణులు దొరకకయు కాపురముండుట కిండ్లుదొరకకయు బహుబాధలు పొంది యిష్టములేకయే ప్రాయశ్చిత్తమునకు లోనుగావలసినవారిరి; ఆయన బావమఱఁది మఱియొక రారంభదశయందలి కష్టములకన్నిటికి తాళి కొంతకాలము మాలోనేయుండి యెదిగి యీడేటికాపురమునకు సిద్ధముగానుండిన తనతోడఁబుటినపడుచును అత్తవారు తీసికొనిపోనొల్లకుండినందున ప్రాయశ్చిత్త మంగీకరింపవలసిన వారయిరి; ఇంకొకరు పెద్దకుటుంబముగలవారగుటచేత తనకొడుకులకును కూమారితలకును సంబంధములు దొరకవన్న భీతిచేత ప్రాయశ్చిత్తము చేసికొనిరి; దూరదేశముపోయి కన్యను తీసికొనివచ్చిన నామిత్రుఁడు సహితము తనమేనమామ కాలముచేసినప్పుడు గత్యంతరములేక ప్రాయశ్చిత్తమున కొప్పుకొనవలసినవాఁడయ్యెను.

కొందఱు తొందరపడి భయభ్రాంతులై యారంభదశలోనే ప్రాయశ్చిత్తములు చేసికొన్నను, ఇటువంటి భయంకరసమయములో ధైర్యము నిలుపలేక పోయినందుకు నేను వారిని నిందింపను. వివాహములకు బహుసహస్రరూప్యములు గవ్వలవలె వ్యయముచేసి, వివాహము లాడిన దంపతుల కాపురముల కిండ్లిచ్చి మరణసమయమునందు పదివేల రూపాయలిచ్చిన శ్రీ పైడా రామకృష్ణయ్యగారి యంతటి ధైర్యౌదార్యశాలి సహిత మీసంక్షోభములో మనస్థైర్యము నిలుప లేక ప్రాయచిత్తము చేసికోవలసి వచ్చినప్పుడు, బలయమిత్రులును బంధుజనులును కులమువారును బహువిధముల దూషించి వెఱపించుచుండఁగా, ఇంటభార్యలును తల్లులును బహువిధముల విలపించుచు మనస్సు కలంచుచుండఁగా, మతగురువులు బహిష్కారపత్రికలు పంపి భీతికలుపుచుండఁగా, సామాన్యజనులు ధైర్యము నిలుపఁగలుగుదురా? ఇఁక మఱల మనవివాహకథకు వత్తము.

ఈ యనర్థమునకంతకును మూలమయిన నా ప్రాణములకు సహితము కొందఱు దుష్టులెగ్గుతలఁచిరికాని విద్యార్థులును రక్షకభటులును నా కంగరక్షకులుగా నుండుటచేతను, ప్రభువులకెల్లను ప్రభువయిన యీశ్వరుఁడే నన్ను కాపాడువాఁడయి యుండుటచేతను, దుష్టులవలన నాకేవిధమైన యపాయమును గలుగలేదు. ఈకార్యములయందు మాకారక్షక శాఖవారివలనఁ గలిగిన సాయమింతయంతయని చెప్పతరముకాదు. హిందువులయిన రక్షకభటులు సహితము మాకు ప్రతిపక్షులుగా నుందురని విన్నవింపఁగా, మా మండలారక్షక భటాధికారికరుణించి మాకు తోడుచూపుటకై పయిస్థలములనుండి మహమ్మదీయులను క్రైస్తవులను తగినంతమందిని తాత్కాలికముగా రాజమహేంద్రవరమునకుఁ బిలిపించెను; మాయింటిచుట్టును తగినంత మంది భటులను కావలియుంచెను; ఏదైన అల్లరి జరగినపక్షమున

నాయకులను పట్టుకొనెదమని ప్రతిపక్షుల నాయకులకు ప్రకటనపత్రికలను బంపెను. అందుచేత మా ప్రతిపక్షులు భయపడి శిక్షాస్మృతిని బట్టి నేరములగు దౌర్జన్యములు చేయుటకు సాహసింపలేక యితరవిధములచేత మా కార్యభంగముచేయ పాటుపడిరి. ఆవటుకు పనిలేక సోమరులుగా తిరుగు బ్రాహ్మణవేషధారుల కందటుకును మా మూలమున పుష్కలముగా చేతులనిండ కావలసినంత పనిదొరకినది. కొందఱు మేము కుదుర్చుకొన్న వంటబ్రాహ్మణుల యిండ్లకుఁబోయి వాండ్రిను బెదరించియు లంచములిచ్చియు రాకుండఁజేయుచు వచ్చిరి; కొందఱు వివాహతంత్రము నడుప నిర్ణయించుకొన్న పురోహితులను పట్టుకొని తిట్టియు భయపెట్టియు మొగము చాటువేయించుచువచ్చిరి; కొందఱు వీధులమూలలను మా యింటియెదుటను గూరుచుండి మా యింటికి వచ్చువారిని మాత్రమేకాక మా వీధిని నడచువారిని సహితము పేరులు వ్రాసికొని బహిష్కారపత్రికలు తెప్పించి వెలివేసెదమని బెదరించుచు వచ్చిరి. ఇటువంటి దుష్ప్రయత్నములలో విద్యావిహీనులయి వైదికవృత్తియందున్న పూర్వాచారావలంబకులు మాత్రమేకాక యింగ్లీషునందు పాండిత్యము కలిగి పట్టపరీక్షయందును ప్రథమశాస్త్రపరీక్షయందును కృతార్థులయి మావద్ద విధవావివాహముల కనుకూలముగా మాటాడుచు స్త్రీపునర్వివాహములను తామామోదించినట్లు చేవ్రాళ్ళుచేసిన మహానుభావులుకూడ కొందఱుకూడి తామే ప్రధాననాయకులయి తాము చదువుకొన్న విద్యకును పొందిన యున్నతస్థితికినిగూడ నగౌరవము తెచ్చినందున కెంతయు చింతిల్లువలసియున్నది. ఇట్టి మహానుభావులయిన మా పురములోని బ్రాహ్మణ ప్రభువుల యాలోచనచేత కొందఱు వివాహసమయమున కాగడాలువేయు చాకలివాండ్రను వాద్యములువాయించు మంగలివాండ్రను కూడ రాకుండఁజేయుటకయి బహువిధముల ప్రయాసపడిరి. వీరివారి నన

నేల? తుదకు పెండ్లిలో మేళమునకువచ్చిన వేశ్యలనుగూడ వెలిపింప వారియొద్ద నుండి ధనము తీసికొనిరి.

వేశ్యలనుగానే సంస్కారపరాయణులు చేసెడు వితంతు వివాహములకుగూడ బోగము మేళముల నుంచిరాయని సంస్కారప్రియులకు నందేహము కలుగవచ్చును. విధంతు వివాహపక్షము వారికి కార్యదర్శినయి వేశ్యలమేళములకు వెళ్ళనని ప్రతిజ్ఞను గైకొన్న నే నీవిషయమునఁ గొంచెము సమాధానము చెప్పవలసియున్నది. వివాహవ్యయముల నిమిత్తమయి రామకృష్ణయ్యగారు పంపిన వేయిరూపాయలు మాచేతిలో నున్నవి. తెలుఁగుదేశములో మొదటిదైన యీ వితంతు వివాహమును మహావైభవముతో జరపవలెనని మా పక్షము వారి యభిప్రాయము. బోగము మేళములేక వివాహమునకు శోభరాదని రామకృష్ణయ్యగారు మొదలయిన వా రందఱును తలచి యుండిరి. నేను గవర్నరుగారును మాత్రము భిన్నాభిప్రాయులమై యుంటిమి. అయినను మాపక్షము వారిలోని యెక్కువ సంఖ్యగలవారి యభిప్రాయమునుబట్టి బోగము మేళము పెట్టుటకు నిశ్చయింపఁబడి ముందుగా కొంతసొమ్మిమ్మాయఁబడినది. వివాహము జరగవలసినస్థలము మాయిల్లు; నృత్యగానములు సలుపుటకయి వేశ్యాంగనలను మాయింటిలోపలికడు గిడనియ్యనని నేను పట్టుపట్టితిని. మాయింటిలోపల నాదిసర్వాధికారము. అందుచేత మావా రూరేగింపుసమయమున బోగము మేళమును పెండ్లివల్లకిముందు పెట్టుటకు నిశ్చయించి యట్లుగావించిరి. అప్పుడు సహితము నేను పెద్దమనుష్యులకు ముందు వేశ్యలాడుచోటికిఁ బోక చూడవచ్చిన గుంపులోగలిసిఁ జనులాడుకొను మాటలువినుచు వేడుక ననుభవించుచుంటిని.

పత్రికాపత్రుల ప్రయత్నములను సరకుగొనక మేము చిచ్చుల విడిగా ధనవ్యయముచేసి వారికార్యములకు ప్రతిక్రియలు చేయుచుంటిమి.

వాద్యములు వాయించుటకై వచ్చుటకు కొందఱు మంగలివాండ్రు తమ కులమువారికి భయపడుచుండినట్లు కనఁబడఁగా ధనవ్యయమునకు వెనుకతీయక మా పట్టణములోని వాద్యములు వాయించు మంగలి వాండ్రినెల్ల మేము పెండ్లిలో మేళమునకు కుదిర్చితిమి. వీరినందఱిని వెలివేసి తమయిండ్లకు రాకుండఁజేసిన పట్టమున క్షురకర్మచేయువారు లేకయు శుభకార్యములయందు వాద్యములు వాయించువారు లేకయు మాకంటె తామే యెక్కువకష్టము పొందవలసివచ్చును గనుక మా పరితపక్షులు బుద్ధిమంతులయి యట్టిప్రయత్నమును మానుకొనిరి. పిచ్చుకపయి బ్రహ్మాస్త్రము తొడిగినట్లు మాయూరి పరిముఖులింతమంది యబలలయిన యనాథబాలలమీఁద ధ్వజమెత్తినను, ఈశ్వరుఁడు వారిపట్ల నుండుటచేత పరిబలులయిన మాయూరి శూరులయభిమత మీఁడేరినదికాదు. నూఱేసి రూపాయ లప్పిచ్చియు, భోజనములుగాక నెలకేడేసిరూపాయల చొప్పున జీతమిచ్చి సంవత్సరమువరకు పనిచేయించుకొనుట కొడంబడికలు వ్రాసియిచ్చియు, వివాహాదినములలో దినమునకు నాలుగేసిరూపాయలచొప్పున నియ్యనొప్పుకొనియు, మేము నలుగురు వంటబ్రాహ్మణులను నీళ్ళ బ్రాహ్మణులను సంపాదించుకోఁ గలిగినారము. ఎంతమంది యూజకులను బెదరుపెట్టి సాగనంపినను, కట్టకడపట ధైర్యముచేసి వారిమాటవినక వచ్చిన పురోహితునిభార్యను గోదావరిలో పడుట కయి పరుగెత్తించి, మరలించినను, నూఱురూపాయలిచ్చి యీవివాహములో మంత్రములుచెప్పుట కొకయూజకుని సంపాదింపఁ గలిగినారము. ఈవివాహ మహోత్సవమును జూచుటకయి యీరాత్రి మాపట్టణములోని యూరపియనులు సహిత మందఱును దయచేసిరి. అల్లరి జరగకుండించుటకయి మాయింటిచుట్టును రక్షకభటు లఱువదిమంది కావలి గాచుచుండిరి; మండలరక్షకభటశాఖా

ధ్యక్షుఁడే (District Police Superintendent) స్వయముగా నుండి తగిన యేర్పాటులు చేయుచుండెను; సంయుక్త దండవిధాయకుఁడే (Joint Magistrate) స్వయముగా రక్షణక్రమమును విచారించుచుండెను. అందుచేత నాటివివాహము జయప్రదముగా జరగెను. మూవంటబ్రాహ్మణులలో నొకఁడు మఱునాఁడు పాటిపోఁగా పోలీసువారతనిని పట్టితెచ్చి పెండ్లి నాలుగుదినములును వంటయు భోజనములును కాఁగానే వారిని తమయధీనములో నుంచుకొని మరల సాయంకాలము వంటవేళకు తీసికొని వచ్చుచు మూకెంతో తోడుపడిరి.

ఇట్లు ప్రథమ వివాహము నిర్విఘ్నముగా నడచుటయు, అనేకులు తాంబూలములకును భోజనములకును దక్షిణలకును వచ్చుటయు, వాయువేగ మనోవేగములతో మూమండలమంతయు వ్యాపింపఁగా తమ వితంతుబాలికలకు వివాహము చేయఁదలఁచుకొన్న వారనేకులు మూపట్టణమునకు రాసాగిరి. అందుచేత మొదటివివాహమయిన నాలవ దినమునసే రెండవవివాహముకూడ జరగినది. ఇంకను ననేకవివాహములు జరగునని యనేకులెదురుచూచుచుండిరి. వివాహమయిన మఱు నాటి యుదయమున వార్తాపత్రికలకును మిత్రులకును మేమీ శుభవార్తను దెలుపుచు బహుస్థలములకు తఁతీవార్తలను బంపితిమి. దంపతుల నాశీర్వదించుచు మమ్మభినందించుచు మఱునాటినుండియు నానాముఖముల తంత్రీవార్తలును లేఖలును రాఁదొడఁగినవి. చెన్నపురినుండివచ్చిన రెండు లేఖలలోని భాగములను మాత్రమీ సందర్భమున నిందుఁ బొందుపఱుచుచున్నాను:—

"తిరువల్లికేణి—13 వ డిసెంబరు 1881.

*మీ తంతిసమాచారము మమ్మందఱిని అత్యంత సంతోష-

---

* "Your telegram has made us all exceeding
God bless you and the couple ! It has at last

ఫలనుగా జేసినది. మిమ్ములను దంపతులను ఈశ్వరుఁడాశీర్వదించును గాక! మీయొక్క యవ్యాజమైనట్టియు నుత్సాహవంతమయినట్టియు ప్రయత్నములను సఫలముచేయుట కిప్పటికాయనకు దయవచ్చినది. రాజమహేంద్రివర మిప్పటినుండి జీవవంతమయిన దయినట్లు చెప్పఁ బడవచ్చును. మన రాజధానియొక్క చరిత్రములో డిసెంబరు 11-వ తేదిని మిక్కిలి ప్రసిద్ధిదినమునుగా మీరు చేసియున్నారు. మీరనివార్యముగా పొందిన వారయి యుండవలసిన సంతోషమును శ్రమను మీతోడఁ గూడ పంచుకొనుట కక్కడనుండనందుకు నేను మిక్కిలి చింతనొందు చున్నాను.....

శీఘ్రముగామనము మఱికొన్ని వివాహములను జరుపుదుమా? ఇప్పుడేఁడిలోమఱికొన్ని వివాహములు చేయఁబడిననేతప్ప, ఒకవివాహమువలన నెక్కువ మేలుకలుగఁబోదు. మీరీవిజయము ననుసరించి నాలుగైదు వివాహములను శీఘ్రముగా చేసినయెడల, కొందఱు నన్ను నమ్మింపఁజూచునట్లు. చెన్నపురి రాజమహేంద్రివరముయొక్క మేలఁ కువ ననుసరించును. ఈవారములోపు మఱినాలుగు వివాహములు జరగ నున్నట్టు అవధాని (వావిళ్ల వేంకట శివావధానిగారు) తన సోద

---

your earnest and ardent exertions with success. Rajahmundry may henceforth be said to *live*. You have made the 11th of December a very remarkable day in the history of our Presidency. I feel very sorry for not being on the spot to share with you the joy as well as the trouble you must necessarily have undergone.

* * * *

Are we to have any more marriages soon? Unless some more are done in the heat there will not be much good forthcoming from one marriage. If you follow up this success and perform four of five more soon, Madras, as some wish me to believe, will follow in the wake of Rajahmundry. I have heard that Avadhani has heard from his brother to say that there are to come off four more marriages this week. I offer my heartfelt prayers to God to make you to telegraph to me this news soon"

రునివలన విన్నట్టు నేను వినియున్నాను. ఈవర్తమానమును నాకు శీఘ్రముగా మీరు తంతీ్రముఖమున తెలుపునట్లు చేయుటకయి దేవునకు నేను హృదయపూర్వకములైన పా్రర్థనలను సమర్పించుచున్నాను—

"పెద్దిభట్ల వెంకటప్పయ్య."

" చెన్నపట్టణము—12-వ డిసెంబరు 1881.

కొన్ని నిమిషములకి్రందట నాకు చేరిన మీతంత్రీవార్తను చదివి నేను మిక్కిలి సంతోషించితిని. క్రొత్తవివాహదంపతులకు నామనఃపూర్వకములైన యాశీర్వచనములను మీవిరామములేని ప్రయత్నములవలన గలిగిన జయమునకయి మీకు నాయభినందనములను బంపుచున్నాను. మీతంతిసమాచారమును డేవిడ్సన్ దొరగారికిని మేష్టరు దొరగారికిని చూపఁగా వారీ విశేషమును విని యెంతో సంతోషించిరి. ఒకటి తరువాత నొకటి వేవేగముగా అధమపక్షం నూఱువివాహము లైనను జరగవలెనని నేను కోరుచున్నాను. ఈ యుద్రేకము చల్లారనియ్యకూడదు. ఇనుము వేఁడిగా నుండఁగానే సాగకొట్టివేగముగా ననేక వివాహములను చేయింపుఁడు. మీతంత్రివార్తనిచ్చటి స్వదేశపు పెద్దమనుష్యులలో తి్రప్పుచున్నాను. వివాహములకు విరోధమైనసమాజమొకటి యిచ్చట నిప్పుడే కాలూనుచున్నది. అది మీకేమియు హానిచేయఁజాలదు.—* వల్లూరి జగన్నాధరావు.

---

* " I was quite rejoiced to read your telegram which reached me a few minutes ago. I send my sincere blessings to the newly married couple and congratulations to you for the success your indefatigable exertions have brought about. I have shown the telegram to Messrs. Davidson and Master who are much pleased to hear the news. I only hope that at least half a dozan more marriges will take place in rapid succession. The excitement must not be allowed to cool down. Strike while the iron is hot and have a lot of marriages performed soon. I am circulating your telegram among the Native gentry here. An Anti-marriage association is just now on foot here. It can do you no harm."

వీనిలో మొదటియుత్తరము వ్రాసిన వేంకటప్పయ్యగారు వితంతు వివాహప్రయత్నములో మాకత్యంత సహాయుఁడయి, వివేక వర్ధనిలోని యింగ్లీషుభాగమును వ్రాయుటలో గవర్నరుగారివలెనే నాకు తోడుపడుచు, ప్రస్తుతము పట్టపరీక్షార్థము చెన్నపురికి పోయి యుండి, యెప్పుడువచ్చి మాతో చేరుదునాయని తహతహ పడుచుండినవాఁడు. ఆయన యనుకొన్నట్లు బహువివాహము లొకటి తరువాత నొకటిగా నగునని ప్రతీక్షించితిమిగాని మాప్రతిపక్షుల యుపద్రవము నకంతరంగములు సంచలింప ననేకులు ముందుకురాలేక వెనుకంజె వేయఁజూచుచుండిరి. రెండవవారయిన బ్రహ్మశ్రీ దివాన్‌బహద్దూర్ వల్లూరి జగన్నాథరావు పంతులుగారు వ్రాసినట్లు చెన్నపురిలోవలె మాపట్టణములో వితంతువివాహ నిషేధక సమాజము క్రొత్తగా నేర్పఱిచి పోయినను మునుపున్న సమాజమే ప్రతిపక్షులమయిన మావిజయమువలన కోపఘూర్ణితమయి యపజయావమానలజ్జాప్రేరితమయి యుద్రేకించి ద్విగుణోత్సాహముతో సంస్కారపక్ష నిర్మూలనదీక్ష వహించి పాటుపడఁ జొచ్చెను.

"మొదటి వివాహమయిన నాలవదినమున పండ్రెండేండ్ల పాఱియ మగల యొక బాలవితంతుపుత్రు వెంటఁబెట్టుకొనివచ్చి యామెత్తల్లి తనభర్త యాచిన్న దానిని వివాహము నిమిత్తము మాయొద్దకుఁ బంపెనని చెప్పెను. మేమామెమాటలు నమ్మి భోజనముచేసి సకలకలాశాలా ప్రవేశపరీక్షనిమిత్తమయి పరీక్షాస్థలమునకు పోఁబోవుచున్న యొకవిద్యార్థిని తత్క్షణమే రప్పించి వధువునుజూపి యాతఁ డొప్పుకొన్నమీఁదట వివాహము సిద్ధముచేసితిమి. పెండ్లికొమారుఁడు మంగళస్నానమునకుఁ గూరుచుండు వఱకును మాపురజను లీ వివాహము కానన్న సంగతియే యెవ్వరు నెఱుఁగరు. ప్రతిపక్షులవారు అతఁడు మంగళస్నానమునకుఁ గూరుచుండఁగా చూచి పరుగెత్తుకొనిపోయి

పిడుగువంటి యీవార్త నతనితండ్రితోఁ జెప్పిరి. అతఁడును రోదనము చేయుచు పెద్దపెట్టున కేకలువేయుచు వివాహసమయమున వధూవరులు పెండ్లిపీటలమీఁద కూరుచుండియున్నప్పుడు పరుగెత్తుకొనివచ్చి పెండ్లికుమారుని లేవఁదీసి లాగుకొనిపోవుటకయి ప్రయత్నించెను. కాని, మాలోనివారు కొందఱాయనను కౌగిటఁ బట్టుకొని యొకగదిలోనికి తీసికొనిపోయి కూరుచుండఁబెట్టి శతమానము ముడిపడువఱకును మంచి మాటలుచెప్పి యోదార్చుచు సమాధానపఱిచి తరువాత మెల్లఁగా నావలకు పంపివేసిరి. ఆమఱునాటిరాత్రి యీయిద్దఱు పెండ్లిదంపతులను మహావైభవముతో పెండ్లిపల్లకులలో నూరేగించితిమి. ఆరాత్రి జరిగిన యూరేగింపు మహోత్సవవైభవము సంస్థానాధిపతుల వివాహములయందుకూడ జరిగియుండదు. ఱువదిమంది పోలీసుభటులతో పోలీసు సూపరిండెంటే పల్లకులను జనులయెత్తుడునుండి సంరక్షించుచు పురవీధులలో వెంటనడిచెను. హిందువులలోని తగుమనుష్యులు మాత్రమేకాక మండలన్యాయాధిపతి (District Judge) సంయుక్తదండ విధాయకుఁడు (Joint magistrate) శాస్త్రపాఠశాలా ప్రధానోపాధ్యాయుడు (College principal) మొదలయిన యూరపియనులు సహితము మహోత్సాహముతో పల్లకులవెంట నడిచిరి. వేలకొలఁదిజను లావేడుకను చూడవచ్చుటచేత వీధు లొకకొనసనుండి రెండవ కొనవఱకును మనుష్యులతో నిండిపోయి యొకవీధివారింకొకవీధికి నడుచుట దుర్లభమాయెను. నేను పల్లకివెంట నడవక వచ్చినమాకలోఁజేరి వారేమి చెప్పుకొందురో వినుచుంటిని. చిరకాల దురాచారవాసనచేతను ద్వేషైకపక్షపాతులైన ఛాందస శిరోమణులవలన భీతిచేతను పల్లకులు వీధుల వెంటఁ బోవునప్పుడు కొందఱు తలుపులు మూసికొన్ననుఁ, ఆ వధూవరులను జూచిన సామాన్యజనులందఱును సంతోషించి యొక్కడఁజేరి మనము ఆకార్యములను శ్లాఘించుచునే వచ్చిరి.

రెండవ పెండ్లికొమార్తెను తండ్రి యనుమతిలేకయే తల్లి తీసి కొని వచ్చినదని మా పరితిపక్షు లేలాగునో తెలిసికొని, ఆతనిచేత మామీఁద దండవిధాయకునియొద్ద నేరము మోపించి మమ్మును శిక్షిం పఁజేయవలెనని ప్రయత్నముచేసిరి. కాని వారి దుష్ప్రయత్నములను మేము యుక్తసమయములోనే తెలిసికొని కష్టముమీఁద తల్లివలన సత్యమును గ్రహించి మెలఁకువపడి ముందుగా మేమే పెండ్లికొమారిత తల్లిని పినతల్లిని పంపి యామెభర్తను మాయొద్దకు రప్పించుకొని సభల కెక్కకుండ తప్పించుకొంటిమి. ఈవివాహమయిన మఱునాటినుండియు మూర్ఖజనులవలన బాధ లంతకంతకు ప్రబలసాగినవి. ఈ వివాహము లను చేయించినవారిని చేసికొన్నవారిని వారితోఁగలిసి భోజనములు చేసినవారినిమాత్రమే కాక వేడుక చూడఁబోయినవారిని సహితము పలువిధముల బాధపెట్ట నారంభించిరి; ఈ శుభకార్యములయందు కొంచెము సంబంధమున్న వారినందఱిని వారు కాపురమున్న యద్దె యిండ్లలోనుండి లేవఁగొట్టిరి; కాపురముండుట కెవ్వరు నిండ్లనియ్యకుం డిరి; నూతులలో నీళ్ళు తోడుకోనియ్యకపోయిరి; నీళ్ళు తెచ్చు బ్రాహ్మ ణులను తేకుండఁజేసిరి; శుభాశుభకార్యములకు పురోహితులను బ్రాహ్మ ణులను రాకుండఁజేసిరి; దేవాలయములకు పోనియ్యకపోయిరి; బంధు వులు మొదలైనవారిని వారియిండ్లకు పోకుండఁజేసిరి; కనఁబడినచోట్ల మొగముముందఱనే తిట్టసాగిరి; మఱియు నింక నెన్నివిధముల దుండ గములు చేయఁగలుగుదురో యెన్నివిధముల నాయాస పెట్టఁగలుగు దురో యన్నివిధములను వారు శ్రమకలుగఁ జేయసాగిరి. అంతేకాక తాము బాధించి యెదురు తమ్మే బాధించుచున్నారని యల్లరిచేసి దొం గయభియోగములు చేయసాగిరి. అల్లరిమూకమాట యటుండఁగా మం డలన్యాయసభలో న్యాయవాదిగానున్న యొక బ్రాహ్మణోత్తమునిచే యొకదినమున బొట్టుగోకివేసికొని భోజనముచేయనట్లు నటించుచు

తనవెంట కొంతబ్రాహ్మణుల మూకను జేర్చుకొని యొక విజ్ఞాపనప త్ర
కతో దండవిధాయకునియొద్దకుపోయి వితంతువివాహ విధాయక పక్ష
మువారి నాయకులు దేవాలయములు దూరి తమ కనేకవిధముల
తొందరలు కలుగఁజేయుచున్నారని యేడ్చుచు మొఱపెట్టుకొను నం
తటినైచ్యమునకు లోఁబడెను. ఈపక్షములో చేరినవారు రాజకీయో
ద్యోగములలో నున్నయెడల వారిమీఁద లేనిపోని దోషముల నారో
పించి వారిని పనినుండి తొలగింపవలయుననియు మఱియొక చోటికి
మార్పవలయుననియు పయియధికారుల కాకాశ రామన్న విన్నపము
లను పంప మొదలుపెట్టిరి. పాఠశాలలో నుపాధ్యాలుగా నున్నయెడల
వారినాకొలువునుండి తొలఁగింపవలయునని విశ్వప్రయత్నములు చేసిరి.

ఈ ప్రకారముగా పూర్వాచార పరాయణులలోని ధూర్తులు
చేయు దుండగములకును పెట్టు బాధలకును తాళఁజాలక పిక్కికిగుండె
కలవా రనేకులు ప్రాయశ్చిత్తములు చేసికొని పంక్తిపక్తులలోఁ జేరిరి.
కొంతధైర్యముకలిగి నిలచినవారిలో స్వగృహాములు గలవారికిని పరగృ
హాములనుండి వెడలఁగొట్టఁబడని బలవంతులకునుగాక మిగిలినవారికి
నేను మా గృహామునిచ్చితిని. కొటికలపూడి రామేశ్వరరావుగారికి
గవరాజుగారు తమ గృహామునిచ్చిరి. వివాహాములయిన పెండ్లికూ
మారితలును పెండ్లికొమార్లును రెండవ పెండ్లికొమారితయొక్క తల్లి
దండ్రులును తమ్ముఁడలిద్దఱును పినతల్లియు మాతామహుఁడును వంట
బ్రాహ్మణులు నలుగురును వివాహాములలో భోజనములకు వచ్చి
మాలోఁ జేరి ప్రాయశ్చిత్తములు చేసికోక నిలచిన ముంజులూరి
వెంకటాద్రిమయ్యగారును భార్యయు కుమారుఁడును తమ్ముఁ
డయిన గోపాలముగారును నల్లగొండ కోదండరామయ్యగారును
మాయింటనే యుండవలసినవారయిరి. ఈవివాహాములలో నిత
రుల మాట యటుండఁగా నాపితామహసహితము నన్నువిడిచి మా

మంటినుండిలేచి పొరుగింటికి కాఫురమునకువెళ్లెను. నేనామెకుఁగావల
సిన సమస్తమును సమకూర్చుచుంటిని. ఆరంభదశలో విధవావివాహా
మలకు బద్ధశత్రువుగానుండిన వృద్ధురాలయిన యీమె కొన్నిదినము
లలో కొంతమాటి నామీఁది స్వాభావికప్రేమచేత నేనుజేసినపని
మంచిదేయని నన్ను దూషించెడివారితో వాదింపమొదలుపెట్టెను;
తరువాత నొకగది ప్రత్యేకముగా నిచ్చినపక్షమున వేఱుగ వంట
చేసికొని భుజించెదనని వచ్చి మాయింటనే ప్రవేశించెను; కడపట
నాతోఁ గలిసి మాతోనే భోజనముచేయుచు 1884 వ సంవత్సరమున
మృతినొందువరకును వివాహము చేసికొన్నదంపతుల నత్యంతప్రేమతో
నాదరించుచు వచ్చెను. వివాహములయిన కొన్నిదినములలోనే
ముప్పదిమందికి శ్రీశంకరాచార్యస్వాములవారియొద్దనుండి బహిష్కార
పత్రికలుకూడ వచ్చినవి. మాయూరిసభాపతులు మొదలైనవా
రాపత్రికలనుజూచి పరమానందభరితులయి వానిని ప్రకటించుటకు
శ్రీవిజయనగరము మహారాజుగారి బాలికాపాఠశాలలో సభచేసిరి.
ఆసభలో నావఱి కిచ్చకములాడుచు చిత్తముచిత్తమని యనుగ్రహా
మునువేచి తిరుగుచుండిన యనామధేయులుకూడ పెద్దలయి తమకంటె
నెక్కువవారి పేరులను గౌరవసూచకమైన "గారి" నుమాటయైన
చేర్పకుండ నుచ్చరించి వారిని వెలివేసితిమనియు శుభాశుభకార్యముల
యందు వారియిండ్లకెవ్వరును పోఁగూడదనియు వారి నెవ్వరియిండ్ల
కును బిలువఁగూడదనియు వారిని దేవాలయములకు పోనియ్యఁగూడ
దనియు మహాజనమధ్యమున కేకలువేయుచు బల్లలమీఁద నెక్కి
గంతులువేసి యఱచిరి. ఈ కోలాహలమునకు జడిసి యీవరకు దృఢ
చిత్తులుకాక యిటునటు నూగులాడుచున్నవా రనేకులు ప్రాయశ్చిత్త
ములు చేయించుకొనిరి.

ఈబోధ లీక్కడ నిట్లుండఁగా నాకు బహుస్థలములనుండి

ప్రోత్సాహకరములైన యుత్తరములును నభినందన పత్రికలును రా
దొడగినవి. చెన్నపట్టణమునుండి యనేకమిత్రులు వెంటనే చెన్నపట్ట
ణము రావలపినదనియు వచ్చి యచ్చట నీవేడి చల్లారకమునుపే
కొన్ని యుపన్యాసములు చేసినపక్షమున తప్పక కొన్ని వివాహాము
లగుననియు ననాహ్వానముచేసిరి. వారికోరిక చెల్లించుట కర్తవ్య
మనియు తన్మూలమున వితంతువివాహపక్షము బలపడుననియు నాకు
తోచినందున, ఇక్కడ నెవ్వరికి నేవిధమైన యిబ్బందులును గలుగ
కుండ తగినయేర్పాటులుచేసి, యొకవంటబ్రాహ్మణుని వెంటగొని
చెన్నపట్టణమునకుఁ బోయి యక్కడ కొంతపనిచేసి శీతకాలపుసెలవుల
కడపట జనేవరు 16 వ-తేదిని పాఠశాల తెఱచులోపల మరల రాజ
మహేంద్రివరమునకు రానిశ్చయించుకొంటిని. అప్పుడు నల్లగొండ
కోదండరామయ్యగారు తానావరకు చెన్నపట్టణము చూచియుండక
పోవుటచేత చూడవలెనన్న యభిలాష తనకు విశేషముగాఁ గల
దనియు, వంటబ్రాహ్మణునకు బదులుగా తన్ను తీసికొనిపోయెడు
పక్షమున తానే నాకు వంటచేసిపెట్టెదననియు, నన్నడుగఁగా నేనది
యనుగ్రహముగా నెంచుకొని యాయనకోరిక సంగీకరించితిని. అప్పుడు
చెన్నపురికిఁబోవ నావిరిబండ్లును ఇనుపదారులునులేవు. పడవమీఁద
కాలువపయి నొక్కదినము ప్రయాణముచేసి కాకినాడచేరి, అక్కడ
నుండి వారమున కొక్కసారిపోయెడు పొగయోడలమీఁద సముద్రము
పైని రెండుదినములు ప్రయాణముచేసి చెన్నపురి చేరవలెను. కోదండ
రామయ్యగారిని వెంటఁబెట్టుకొని బయిలుదేఱి డిసెంబరు నెల 29 వ
తేదిని కాకినాడలోఁ బ్రవేశించితిని. పొగయోడ బయిలుదేఱెడు
30 వ తేదిని గాలివాన యారంభమయ్యెను. అటువంటి సమయమున
సముద్రముమీఁద పోవలదని పైడా రామకృష్ణయ్యగారు మొదలైన
వారు నన్ను బహువిధముల ప్రార్థించిరి. ఒక్కసారి నిశ్చయముచేసి

కొన్నతరువాత పట్టినపట్టును విడిచెడుస్వభావము కలవాడను కాక పోవుటచేత నామిత్రుల హితవాక్యములు వినక మూర్ఖత్వముతో నాటి మధ్యాహ్న మూగాలివానలోనే పడవయెక్కి నాసహచరునితోడఁ గూడ పొగయోడయొద్దకు పోవ బయలుదేఱితిని. అప్పుడు జంఝూ మారుతము ప్రచండముగా వీచుచు సంతతధారగా వర్షము కురియుచు సముద్రతరంగములు పర్వతోపమానములుగా నుండెను. అట్టి భయంకరస్థితిలోనే సముద్రమునం దైదుమైళ్ళు ప్రయాణ ముచేసి యెంతో కష్టముమీఁద పొగయోడ సమీపమునకుఁ బోఁగలిగినను, పడవ యోడను తారసించుట యపాయకరమని యెంచి భూమనోకాధికారి మమ్మెక్కించుకోక నిరాకరించినందున మేము భయములమును ఆశాభంగమునొందినవారమయి తడిసిముద్దయయి రాత్రి యెనిమిది తొమ్మిది గంటలకు తీరము చేరవలసిన వారమయితిమి. ఈ సమయమున జనేవరు నెల 8-వ తేదిని పెద్దిభట్ల వేంకటప్పయ్యగారు చెన్నపట్టణమునుండి వ్రాసిన యుత్తర మీ విషయమును గొంత సూచించును.

"వై. ఎల్. నరసింహముగారి యుత్తరమునుబట్టి 30-వ డిసెంబరు స్టీమరుమీఁద మీరిక్కడకు వత్తురని మే మెదురుచూచితిమి. సముద్రము తరంగాకులముగా నుండుటచేత మీరు మరల రాజమహేంద్రివరమునకు పోయినట్టు జయంతి రామయ్యగారి కిప్పుడే యుత్తరము వచ్చినది.

పూర్వాచారవరాయణ సంఘముయొక్క సభలనుగూర్చియు వారి చర్యలనుగూర్చియు ఆచార్యుని (శంకరాచార్యుని) యొద్దనుండి శాస్త్రపరిమాణావలంబక సంఘముయొక్క ప్రతినిధియైన పుణ్యాత్ముఁడగు నాగవరపు రామమూర్తిచేత తీసికొనిరాఁబడిన తరువాతి బహిష్కారపత్రికలను గూర్చియు సంపూర్ణసమాచారము నాకు వచ్చి

యున్నది. వివాహనమయమున నూరకవచ్చినవారిని సహితము చేర్చుకొని సుమారు 31 కుటుంబములు బహిష్కరింపఁబడినవని తెలిసికొనుటకు నాకానందము కలుగుచున్నది.....పరీక్ష యయిన తరువాత నేను తక్షణమే బైలుదేఱెదను.”*

చిత్రపు కామరాజుగారి వ్యవహారములో వేశ్యాంగనానంభోగ సౌఖ్యమున కాశపడి కాగితపుముక్కల నిచ్చివేసిన న్యాయవాది యిం దుదాహరింపఁబడిన నాగవరపు రామమూర్తి యను మహా పురుషుఁడే.

ఆపదలు వచ్చినప్పుడు మేము ధైర్యముతో నిలుతుమో పిఱికి పందలమై ధర్మపక్షమును విడిచి తొలఁగుదుమో శోధించుటకయి యీశ్వరుఁడు పంపిన శోధకులోయనునట్లుగా మమ్మున్నిపక్కలనుఁ కష్టములే యెదురొక్కన నారంభించెను. స్వాములవారు పంపిన బహిష్కారపత్రికలు పెద్దపులులవలె బెదరింపఁగా నావఱకు ముందంజ వేయు వారందఱును వెనుకంజవేసి మా ధైర్యవచనములను చెవిని బెట్టక మాకు విముఖులయి పూర్వాచారపరాయణుల మఱుఁగునకు పలాయితులు కాఁజొచ్చిరి. భయకంపితులయియున్న యిట్టివారి భయ ముడిపి వారికి మరల ధైర్యముపుట్టించి వారిని సుముఖులనుజేసి మరల

---

* “According to a letter from Mr. Y. L. Narasimham we expected you would come down here by the thirtieth December steamer. Mr. Jayanti Ramayya has just received a letter to say that you went back to Rajahmundry finding the sea rough.

I have received full information about the meetings of the orthodox community and their proceedings as also about the subsequent writ of excommunication brought from the Achari by the pious Nagavarapu Ramamurti, delegate of the orthodox community! I am delighted to learn that about 31 families are excommunicated including even those that attended the marriage simply .....I shall start immediately after examination.”

ననవంక కాకర్షించుటకుఁ దగినప్రతిక్రియను కార్యముమించకముండ
యాలోచించి ప్రయోగించుట కర్తవ్యమని మాలోనివారు నిశ్చ
యించి, శంకరాచార్యస్వాములవారిమీఁద మానభంగమున కభి
యోగము తెచ్చుటయే దానికి తగినమందని ననున్నాపనికి పురి
కొల్పిరి. మనుష్యమాత్రు లెవ్వ రెంతమంది శత్రువులయి యెన్ని
విఘాతములుచేయఁ బూనినను మనముపూనినకార్యము మంచిదియు
నీశ్వరప్రీతికరమైనదియు నయినపక్షమున ధర్మబలముచేతను దైవబలము
చేతను కడపట కార్యసాఫల్యము కాకమానదనియు, విరోధులయుపక్రమికి
ప్రత్యుపక్రమ మక్కరలేకయే విజయము నొందవచ్చుననియు, నమ్మిన
వాఁడనగుటచేత స్వాములవారిపై నభియోగము తెచ్చుటకు నేనొప్పు
కొనలేదు. ఆత్మారి లక్ష్మీనరసింహముగారు స్వాములవారిపై నభి
యోగము తెచ్చిరికాని యది కొట్టుబడిపోయినది. ఇది యిట్లుండఁగా
విశాఖపట్టణములో ప్రథమ వివాహముచేసికొన్న గోగులపాటి శ్రీరా
ములుగారి నీవిషయమున దూషించినారని కొందఱుప్రముఖులమీఁద
దర్భా వేంకటశాస్త్రిగారు మొదలైనవా రాయనచేత మానభంగమున
కభియోగము తెప్పించి యోడిపోయినందున గొప్పవారితో వైరము
సంపాదించుకొనుటతప్ప వేఱు ప్రయోజనము కలుగకపోయెను. సభల
కెక్కక యుపేక్షచేసి యూరకుండుటకు మాఱుగా సభలకెక్కి యోడి
పోవుట మాపక్షమున కధికానర్థదాయక మయినందున క్రొత్తగా
వచ్చిన యనర్థములవలన దుష్ఫలములను తొలఁగించు విషయమున
నేనును పనిచేసి యుపర్యభియోగాదుల విషయమయి పాటుపడవలసిన
వాఁడనైతిని. స్వాములవారిపై తేఁబడిన యభియోగము కొట్టుపడి
పోవుటచేత మాప్రతిపక్షులు విజయగర్వితులయి మాపక్షమువారిని
మటింతలోకువచేసి గేలిచేయసాగిరి. ఏవంకఁజూచినను కష్టమేఘము
లును విద్వేషాకాలవాయువులును చుట్టుకొని యంధకార బంధురము

లయి యాదినములు స్త్రీపునర్వివాహ విధాయకపక్షమువారికి దుర్దినములుగానుండెను. ఆవఱకు వితంతువివాహములు చేసెదమని ముందుకు వచ్చినవా రిప్పుడాపేరున్నైన తలపెట్టక పిలిచిననుపలుకక పలాయితులైరి. అభియోగము కొట్టుపడినతరువాత ఆత్మారి లక్ష్మీనరసింహము గారు వైష్ణవమతపరిష్టులయి ప్రాయశ్చిత్తము చేసికొనఁగా, వారు వితంతు వివాహపక్షమున పనిచేసినందుకే ప్రాయశ్చిత్తము చేసికొనిరని పరితిపక్షులును పామరులును పలుకఁజొచ్చిరి. వైష్ణవమతప్రవేశమున కావశ్యకమయినందుననే ప్రాయశ్చిత్తమును జేసికొంటిమికాని యదియిందుతో నెంతమాత్రమును సంబంధించినది కాదనియు తాము వెనుకటివలెనే వితంతువివాహముల విషయమున శ్రద్ధవహించెదమనియు, వారు వివేకవర్ధనికి లేఖవ్రాసిరికాని తరువాత వివాహములు జరగునప్పుడుమాత్ర మెప్పుడును రాలేదు. అయినను వివాహములతో సంబంధించిన సమస్త విషయములయందును యథాపూర్వముగా శ్రద్ధ వహించుచునే యుండిరి. వితంతువివాహాలత కవలంభస్తంభమని చెప్పఁదగిన పైడా రామకృష్ణయ్యగారే వితంతువివాహ పక్షమును విడిచిపెట్టి ప్రాయశ్చిత్తము చేయించుకొనఁబోవుచున్నారని యొక ప్రబలప్రవాద మెల్లయడలను వ్యాపించెను. అట్టివే పరీత్యము కలుగకుండుటకయి నేను సర్వవిధములఁ బ్రయత్నము చేసితిని. ఈవిషయమునుగూర్చి మాకత్యంతసహాయులయి కాకినాడ యనుగత న్యాయాధిపతి (Sub Judge)గా నుండిన కృష్ణస్వామిరావు పంతులుగారి వేరవ్రాయఁగా వారిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి—

"కాకినాడ—21-3-82.

మీయుత్తరము నాకంది నేను దానిని పై-రా-క్ష్యగారికి చూపితిని. ఆయన మీకు రు. 100 లు పంపినట్టును ఇంకను కొంత యొకటి

రెండు దినములలో పంపునట్టును చెప్పిరి. శ్రీరాములవిషయమై తగిన శ్రద్ధ పుచ్చుకొనఁ బడును.

పైడా రామకృష్ణయ్యగారు ఆచార్యునియొక్క యధికారము నకు లోఁబడుటకయి తనమనస్సును దృఢము చేసికొన్నాఁడు. విధింపఁ బడునట్టియు, నంగీకరింపఁబడినట్టియు షరతులు మీరు పైనివేసికొన్న యుత్తమకార్యమున కత్యంత హానికరములైనవిగా నున్నవి. వితంతు వివాహనిధికొఱకు జనులకు విన్నపము పంపుటకయి మీ కాలోచన చెప్పుచున్నాను. ఆవిన్నప మన్నిపత్రికలయందును ప్రకటింపఁబడ వలెను. మీచేవ్రాలు చేయఁబడిన విన్నపముయొక్క ప్రతినొకదానిని మీరు నాకు పంపినయెడల నేను దానిని హిందూపత్రికకు పంపి దానిని తనవ్రాతతో బలపఱుచుచు ప్రకటింపుమని పత్రికాధిపతిని గోరెదను. సొమ్ము పోగుచేయుటకయి ప్రయత్నము చేయవలసిన దనియు, పైడా రామకృష్ణయ్యగారింతవఱకును జేసినట్టుగా ముందంత సాహాయ్యమును చేయఁజాలరు గనుక లేకపోయిన యెడల కార్యమునకు భంగముకలుగుననియు, నేను చెంచలరావుగారికి వ్రాసియున్నాను. ఆయన కొంతపని చేయునని నమ్మచున్నాను. చెంచలరావుగారి ప్రకటనకు బదులుగావచ్చిన యుత్తరములను బట్టిచూడఁగా దేశమింకను ఈ సంస్కారమునకు సంసిద్ధముకానట్టు కనఁబడుచున్నది. రాజమహేంద్రివరమునుండి వచ్చిన యొక పెద్దమనుష్యుఁడు మీయారోగ్యము సరిగాలేదని నాతో చెప్పినాఁడు. దీని ప్రధానకారణము మీ యతిమనస్తాప మని నే ననుకొను చున్నాను. మీ దేహస్థితి చెడునట్లుగా మీమేదస్సున కతివిస్తారముగా పనిపెట్టఁగూడదు. మీది మిక్కిలి విలువగల యాత్మ. ఈసంస్కారము పూర్ణముగా మీయొక్కరి కృషిమీఁదనే నిలిచియున్నది. సర్వశక్తుఁడు మీజీవితమును దీర్ఘముగాఁజేసి, మీకు మీ కేర్పఱుచుకొన్న యుత్త

మకార్యములో జయమును ప్రసాదించి, అన్నికష్టములను శోధనలను పరిహరించుటకు మిమ్మును శక్తులనుగాఁ జేయునుగాక యని మిమ్మేమమును గోరెడు మిత్రుఁడైన కే. కృష్ణస్వామిరావుయొక్క పోత్సాహపార్థన యయియున్నది."*

పయియుత్తరములో విధింపఁబడి యంగీకరింపఁబడినట్లు చెప్పఁబడిన షరతులలో ప్రధానమైనది రామకృష్ణయ్యగారికముందు వితంతువివాహముల నిమిత్తమయి ధనసహాయము చేయకుండుట శ్రీ గాములను గూర్చి చెప్పఁబడినయంశము ముందు వివరింపఁబడును.

---

* "Cocanada. 21—3—82. My dear sir,

I received your letter and showed it to Mr. P. R. K. He told me that he had remitted to you Rs. 100 and that he would remit some money in a day or two. Streeramulu will be taken proper care of.

Mr. P. R. K. has made up his mind to submit to the authority of the Pontiff. The conditions imposed and accepted, are very injurious to the noble cause you have undertaken. I would advise you to appeal to the public for a widow marriage fund. Let the appeal be published in all the papers. If you send a copy of the appeal signed by you, to me, I will send it to the Hindu and ask the editor to support it by an editorial. I have written to Mr. Chenchal Rao that steps should be taken to raise funds, otherwise the cause will suffer for want of money as Mr P. R. K. could not hereafter render the same amount of assistance as he did up to this time. I hope he will do something. From the manner in which Chenchal Rao's circular was replied and other circumstances, I see that the country is not yet prepared to accept the reform. A gentleman from Rajahmundry told me that your health was indifferent. I believe the sole cause of it is your over anxiety. You must not over work your brains to the injury of your constitution. Yours is a most valuable soul. The reformation solely rests on your individual exertions. May the Almighty prolong your life, bless you with success in the noble task you have set to yourself and enable you to withstand all difficulties and trials, is the fervent prayer of your well wisher and friend K. Krishnaswami Rao."

శ్లేటువంటి కష్టకాలములయందు సహితము మమ్ము చేయివిడువక రహస్యముగా మాకు బహువిధముల తోడుపడినవారుసహితము కొందఱుండిరి. అట్టివారిలో ప్రధమగణ్యులయి న్యాపతి సుబ్బారావుపంతులుగారు మా కారంభదశనుండియు నాలోచనచెప్పుచు సర్వవిధముల సాయము చేయుచుండిరి. అట్టి సుబ్బారావు పంతులుగారు రామకృష్ణయ్యగారిని ప్రాయశ్చిత్త కర్మమునుండి మరలించు సందేశమును వహించి మాపక్షమున కాకినాడకుఁ బోయి వారితో మాటాడి మాకిట్లు వ్రాసిరి—

"రామకృష్ణయ్యగారీ రాత్రి బైలుదేఱుచున్నారు. రేపు పెద్దాపురములో నిలిచి మఱునాఁడు రాజమహేంద్రివరములో నుండెదనని యాయన చెప్పుచున్నాఁడు. ప్రాయశ్చిత్తము చేయించుకొనుటకుముందు మిమ్మిద్దఱిని చూడవలెనని నేనాయనయొద్దనుండి యొక్క వాగ్దానమును గైకొన్నాను. ఆయననునిరుత్సాహపఱుచుటకు నాయావచ్ఛక్తిని ప్రయత్నించినాను. (ఇక్కడ కొంతభాగము శిధిలమయినది.) ...మనశ్శాంతి లేకున్నాఁడు. ఆయన ప్రాయశ్చిత్తము చేసికొనవలెను; చేసికొనుట కిష్టములేదు. ఈకార్యమునుండి దేవుఁడాయనను రక్షించునుగాక! ఈశ్వరుని మార్గములు దుర్గ్రాహ్యములు. ఇవి వితంతువివాహపక్షపువారికి శోధనదినములు. ఈపక్షముయొక్క దృఢసహాయులు విడిపోవుచుండఁగా నేను చూచునప్పుడు, మిమ్ములనుండి నన్ను వేఱుగానుంచుచున్న యీ సన్నదారమును తెంపివేసి మీపక్షమునఁ జేరుటకు దేవుఁడు నన్ను మఱిమఱి పురికొల్పుచున్నాఁడు....."*

---

* "Mr. Ramakrishniah is starting to night. He says he will stay at Peddapur tomorrow and be at Rajahmundry the day after tomorrow. I have taken one promise from him that he should see you both before he takes penance. I have tried all my best to disuade him.....is so uneasy. He wants to do it and at the same time does not want to do it. God save him from the act.

పంతులుగారు వ్రాసినట్లుగా రామకృష్ణయ్యగారు ప్రాయశ్చిత్తము చేయించుకొనుటకయి రాజమహేంద్రవరమువచ్చి నన్ను చూచిరి. ప్రాయశ్చిత్తము చేసికొనకుండ మరలించుటకయి యాయనకు నేను చెప్పవలసినంత చెప్పితిని. ఆయన యేమిచేయుటకును తోచనివాడై చిత్తము డోలాందోళనమునొంద, ఇంకముందు వివాహములు జరగవనియు జరగెడుపక్షమున తాను వాగ్దానముచేసినట్లు సాహాయ్యము చేసెదననియు నాతో చెప్పెను. వివాహములు తప్పక జరగుననియు, అధమ మొక్కసంవత్సరకాలము వేచి చూడవలసినదనియు, అప్పటికి వివాహములయ్యెడు చిహ్నములు కనబడకపోయినయెడల ప్రాయశ్చిత్తము చేయించుకోవచ్చు ననియు, నేను చెప్పితిని. మోమోటము చేత నామముంచు ప్రాయశ్చిత్తమును నిలుపుచేసెదనని పలికి నన్ను వీడ్కొని వెడలిపోయెను. అటుతరువాత గంటనేపటికి కొందఱు విద్యార్థులు నావద్దకువచ్చి రామకృష్ణయ్యగారు ప్రాయశ్చిత్తము చేయించుకొనఁ బోవుచున్నారని చెప్పిరి. నేను వెంటనే వారియింటికిఁ బోయితిని. నేను పోవునప్పటికి ప్రాయశ్చిత్తమునకై యేర్పాటుచేసిన మా ప్రతిపక్షనాయకులును కొందఱు వైదికులును రామకృష్ణయ్యగారిని పరివేష్టించియుండిరి. రామకృష్ణయ్యగా రానాయకులతో మాటాడి పంపివేసి, నేను మాయింటికి వచ్చినతరువాత గోదావరి మీఁద పడవయెక్కిపోయి బొబ్బర్లంకలో ప్రాయశ్చిత్తము చేసికొని వచ్చి నాఁడే కాకినాడకు వెడలిపోయిరి. ప్రాయశ్చిత్తము చేసికొన్న తరువాత రామకృష్ణయ్యగారు మూసవ్యాయముల నిమిత్తము సొమ్ము పంప మానివేసిరి. నేనీసంగతి నెవ్వరికిని దెలియనీక వారు సొమ్ము

God's ways are mysterious. These are the days of trial for the widow marriage party. When I see the staunch advocates of the cause falling off, God is nerving me more and more to join the side, to break asunder that thin thread which is keeping me separate from you....."

ఏంపుచుండినప్పటివలెనే యథాపూర్వకముగా సేవకులజీతములు మొద
లైన విచ్చుచు పనులు జరపుచుంటిని.

ఇప్పుడు కృష్ణస్వామిరావు పంతులుగారి యుత్తరములో సూచిం
పఁబడిన గోగులపాటి శ్రీరాములుగారి వృత్తాంతమునకు వత్తము.
ఆయన వివాహచేసికొని మురల విశాఖపట్టణమునకు వెళ్ళిన యల్ప
కాలములోనే యాయనకు రక్తగ్రహణి పట్టుకొని యింతకింతకు
హెచ్చయ్యెను. జనేవరునెల మూడవవారములో నతఁడు ప్రాణసం
శయదశలో నున్నాఁడని మిత్రులు నాకుత్తరములువ్రాసి తంత్రీవార్తను
బంపిరి. ఆసమయములోనే మాలో చేరియున్న దర్భా వేంకట
శాస్త్రిగారక్కడలేక నెలవుమీఁద స్వస్థలమయినబందరు (Masulipatam)
కు వెళ్ళుట తటస్థించెను. అప్పుడు నాకు కలిగిన మనోవ్యాకుల
తకు పరిమితిలేదు. వివాహమైన నెలదినములలోనే మొదట వివా
హముచేసికొన్న పురుషున కేమైన తటస్థించినపక్షమున జనులు దాని
నీవివాహమున కారోపింతురు; అందుచేత ముందెవ్వరును వితఁతువు
లను వివాహముచేసికొన సాహసించుటకే సంశయింతురు. తన్మూలము
మున నేను పూనినసంస్కారమున కే విఘాతము కలుగవచ్చును. నాకు
తంతీవార్తయందఁగానే యాతని విషయమయి యధికశ్రద్ధ చేయ
వలసినదని మితులకనేకులకు లేఖలను వ్రాసి తంతివార్తలనుబంపి,
పథ్యపానము లమర్చుటకయి మాపురోహితుఁడైన శ్రీపాద రామ
సోమయాజులను ముందుగా కాకినాడమీఁదుగా పొగయోడమీఁద
బంపి, తరువాత నుపాధ్యాయపదమునందుండి మాలోఁజేరి మాయిం
టనే యున్న నల్లగొండ కోదండరామయ్యగారిని పయివారపు స్టీమరు
మీఁద విశాఖపట్టణమునకుఁ బంపితిని. నేను పంతిదినమును తంతీ
వార్తలనుబంపి యెప్పటి స్థితి యప్పుడు తెలిసికొనుచుంటిని. కోదండ
రామయ్యగారు జనేవరినెల 29-వ తేదిని విశాఖపట్టణముచేరునప్పటికే

యతని వ్యాధి యీశ్వరానుగ్రహమువలన మరలి యతఁడు స్వస్థతకు వచ్చుచుండెను. విశాఖపట్టణముచేరిన 1882-వ సంవత్సరము జనేవరు 29-వ తేదిని కోదండరామయ్యగారు నాకిట్లు వ్రాసిరి.

"సుమారు పదిగంటలకు నేటియుదయమున నేనిక్కడ సురక్షితముగా పరిపేశించితిని. మొన్నటిదినము తంతీవార్తవలన తెలిసికొనిన దానికంటె శ్రీరాములుగారిప్పుడు మిక్కిలి వాసిగానున్నట్లు నేను కనగొంటిని. ఆతని యారోగ్యవిషయమై మీకోవఱకే తంతి సమాచారము పంపఁబడినందున నారాకనుగూర్చి తంతియియ్యలేదు. రక్తగ్రహణి యించుమించుగా నివారణమైనది.....నిన్నటి మీతంతివార్త శ్రీరాములకు మిక్కిలి ధైర్యము కలిగించినది. అప్పటినుండి చాలమార్పుగలిగినదని నేను వినుచున్నాను."* శ్రీరాములు గారు కొంత స్వస్థపడినతరువాత జనేవరు 31-వ తేదిని బెలుదేటి ముందుగా రామసోమయాజులు వచ్చివేసెను; వేంకటశాస్త్రిగారు వచ్చువఱకును నుండి కోదండరామయ్యగారు తిరిగివచ్చిరి. ఆయారోగము మళ్లికుదురుముఖమునకు వచ్చుచున్నదను వఱకును నాగుండె కుదుటఁబడలేదు. మిత్రవిషయమయి యెంతో కష్టపడినందుకు కోదండరామయ్యగారికి నాకృతజ్ఞతను దెలుపుచున్నాను.

మాపరిపక్షులు మాకొత్తుడు కలుగఁజేయుటకును మాయుద్యమములకు విఘ్నములు కలిగించుటకును ఏయే సాధనములున్నవో వానినెల్ల మాయెడల ప్రయోగింపక విడువలేదు. ఆకాలమునందలి

---

*"I arrived here safe at about 10 o'clock this morning. I found Sriramula garu to be much better than he was by the telegram the day before yesterday. I did not telegraph to you about my arrival as you were already telegraphed about his health. Dysentery is almost cured.....Your yester-day's telegram gave Sriramulu much courage. There has been ever since, I hear much change....."

రాజకీయోద్యోగులలోని లంచములు మొదలైనయక్కృత్యముల నణచుటకును కలములోని దురాచారములను మాన్పుటకును సంఘసంస్కారములను దేశమునందంతటను వ్యాపింపఁజేయుటకును మాచేతిలో వివేకవర్ధనీపత్రిక యమూల్యాయుధముగా నుండెను. దానిని రూపు మాపినఁగాని మాపక్షము దుర్బలము కాదని మాపరితి పత్రులు తలఁచి, పత్రికా ప్రకటనమునకు మూలమయిన ముద్రాశాలభాగస్థులను పేరిచేచి ముద్రాయంత్రము పనిని నిలుపునట్లుచేసిరి. భాగస్థులలో నే నొకఁడను; రెండవవాఁడయిన నామిత్రుఁడు రాజా మంత్రి పెద్దగడ దుర్గామల్లికార్జున ప్రసాదరావు బహదూరుగారు కాలధర్మము నొందుట తటస్థించెను; తక్కిన నలుగురును సంస్కారవిషయమున నాపరితిపక్షకోటిలోనివారు; వారిలో సరిపల్లె గోపాలకృష్ణమ్మగారు వితంతు వివాహవిపక్షయోధులకు ప్రధాననాయకుఁడు. పూర్వాచార పరాయణుఁడైన చల్లపల్లి రామబ్రహ్మముగారు నాతోడఁగూడి పని చేసిన బొపయ్యగారి జ్యేష్ఠభ్రాత; నాళము కామరాజుగారును పందిరి మహాదేవుఁడుగారును రామబ్రహ్మముగారి చేతిలోనుండి యాయన నడిపించినట్లు నడుచువారు. ఈకడపటివారు నలుగురును జేరి పనిమానిపించిరి గాని ముద్రాశాలను నాయొద్దనుండి తొలఁగించుటకు శక్తులు కాకపోయిరి. వారు ముద్రాయంత్రమును విక్రయింపవలెనని తమ యభిప్రాయమును దెలుపఁగా రు 1250 లను వారికిచ్చి ముద్రాయంత్రమును నేనే కొని పని నెప్పటివలె సాగింప సాగితిని. నేను వితంతువివాహోద్యమములో మునిఁగియున్నప్పుడు సహితము మిత్రసాహాయ్యమున నిర్భయముగా నితరుల ప్రాపల్యములను వెల్లడించి ధర్మస్థాపనముచేయఁ బాటుపడుచునే యుంటిని. ఈవిషయమున శ్రీపైడా రామకృష్ణయ్యగారి లేఖలలోని కొన్ని వాక్యము లిందుదాహరించెదను.

1. "కాకినాడ. 1—10—81.

గొప్పవారికి విరోధముగ మీరుఁవాసిన వ్యాసములలో కొన్ని టిని చదివినప్పుడెల్లను నేనత్యంతకంపమును బొందుచున్నాను. ఈయం శములలో దేనిలోనైనను మీరు చిక్కులలో పడుదురేమోయని నేను భయపడుచున్నాను. మీకనేక శత్రువులున్నారు.....మీకడ పటిదానిలో జాక్సన్‌గారి విషయమునను పురపారిశుద్ధ్యసంఘము విష యమునను స్మిత్తుగారి విషయమునను మీవ్యాఖ్యానములను విచార ముతో చదివినాను. ఎవరైనను మేములక్ష్యము చేయమని మీరంటిరి. ఇది జాక్సన్‌గారి నుద్దేశింపఁబడినది. దండవిధాయులతోను దండ శాఖాధికారులతోను తగవు పెట్టుకొనవలదని నేను మీకు హితము చెప్పుచున్నాను.....దీని యంతవలనను నేను చెప్ప దలఁచుకొన్న దేమనఁగా—ఏదినమునైన మీరు శ్రమలోనికి వచ్చెడు పక్షమున, వితంతుపక్షములో నొక గొప్ప పోషకుని నేను పోగొట్టు కొనవలసివచ్చును. ఆవేఁడి మీతో పడిపోవును."*

ఇంచుమేరొక్కనఁబడిన దండవిధాయకులైన జాక్సన్ దొరగారే రెండుమాసముల తరువాతజరగిన వితంతువివాహసమయమున తాము స్వయముగావచ్చి యూరేగింపువేడుకను నడపి నాకెంతో సాయము

---

* "I get very nervous whenever I read some of the articles of your paper when you attack big men. I fear in any one of the occasions you will get into trouble. You have many enemies..... In your last I read with sorrow your remarks about Mr. Johnson, the Municipality and Mr. Schmidt. You said in it 'we do not care whoever it may be.' It is meant for Mr. Johnson. I do not advise you to get into row with Magistrates and criminal judges..... By all this I mean to say that one day if you get into trouble, I should lose a great patron in widows' cause. The warmth will fall with you."

చేసిరి; డాక్టర్ స్మిత్తు దొరగారిప్పటికిని నాకు మిత్రులయి రాజ మహేంద్రవరము వచ్చినప్పుడెల్లను నన్ను చూచి పోవకమానరు.

2. "కాకినాడ. 26—3— 84.

"మీ క్షేమమును గోరెడు మిత్రుడనుగాను, మీరు అశ రణ్యులై బాధింపబడు జాతికి గొప్పయనుగ్రహమును జేయుచున్న గొప్ప సంస్కర్తలయినందునను కెల్సాల్ గారి విషయమైన మీ వ్యాఖ్యానములు రుచ్యమైనవికావని మీకు వ్రాసి తెలుపగోరుచున్నాను. మీకు రహస్యమైనట్టికాని బహిరంగమైనట్టి కాని శత్రువు కావచ్చు నని నేను భయపడుచున్నాను.....మీరు ప్రజలకు మిక్కిలి విలువగలవారు. కాబట్టి యిటువంటి గొప్పవారును బలవం తులైన వారినిగూర్చి వ్రాయకుడు. మేము మిమ్ము పోగొట్టు కొన్న పక్షమున, మేము సమస్తమును పోగొట్టుకొందుము. నన్ను క్షమింపుడు.**

మండల న్యాయాధిపతియైన యీ కెల్సాల్ దొరగారు నాకు పరమమిత్రులయి రాజమహేంద్రవరములో నున్నప్పుడు మాయింటికి వచ్చుచుండుటయేకాక యుపకారవేతనమునుబడసి యింగ్లండునకు బోయిన తరువాత సహిత మప్పుడప్పుడిప్పటికిని నాపేరలేఖలు వ్రాయు చున్నారు.

ఈయంశము నిచ్చటవిడిచి మరల మనవెనుకటి కథకు పోవు దము. లక్ష్మీనరసింహాముగారు తెచ్చిన యభియోగము పోయినతరు

---

* " As a friend interested in you and as you are a great reformer confering a great boon to the defencelessly afflicted sex, I wish to write and tell you that your remarks about Mr. Kelsal &c.....are not palatable. I fear, you may find a secret or public enemy.....You are to the public a very valuable one. So don't write about great and powerful men like this. If we lose you, we lose everything. Excuse me."

వాత ప్రతిపక్షులు తమకు సంపూర్ణజయము కలిగినదని విజ్రుంభించి విధవావివాహపక్షము మరల నెప్పటికిని తలయెత్తలేకుండ స్థిరముగా చెడినదని పరమానంద హృదయార విందులయి మిన్నందియుండిరి. మాలోని మాహాధైర్యవంతులు సహితము మరల వివాహములు కావని యధైర్యపడి నిరుత్సాహులయిరి. ఈ సమయములో మాకు పాఠశాలలోని విద్యార్థులనేకులు పెట్టనికోటగానుండి చేతనయిన సర్వ విధముల తోడుపడినారు; కొందఱొక్కడకు పొమ్మన్నను పోయి చేయు మన్నపనిని రెండవవారెఱుగకుండ చేయుచువచ్చిరి. విద్యార్థులకు మాయందెంత యభిమానముండెనో, వారెంతటి ధైర్యోత్సాహము లును విశ్వాసమును కార్యనిర్వహణాసక్తియు లోకోపకార చింతయు కలవారయి యుండిరో, యీక్రింది సంగతివలనఁ గొంతతేట పడ వచ్చును—

లక్ష్మీనరసింహముగారి యభియోగము పోయినతరువాత శ్రీశం కరాచార్యులవారును వారిని పురస్కరించుకొనియున్న మాపురము వారును మహోచ్ఛ్రాయదశయందుండి విజయగర్వముచేత మిన్నును మన్నును గానకుండిరి. ఆయభియోగము పోయినమఱునాఁడు శంకరా చార్యస్వాములవారిని మహావైభవముతో మావీధిని మాగుమ్మము ముందటినుండి గొనిపోయి రాత్రి కరదీపికాసహస్రములతో రాజ మహేంద్రిపురవీధులలో నూరేగించిరి; కాని మాయింటిముందర నల్లరి యేమాత్రముచేయక నిశ్శబ్దముగా సాగిపోయిరి. నాఁడే యీవార్తను తంతీముఖమున కాకినాడకు పంపఁగా నాలేఖను కాకినాడ పురజనులు పల్లకిలోఁబెట్టి యారాత్రియే యూరేగించి గొప్పయుత్సవముచేసి పయిడా రామకృష్ణయ్యగారి యింటిముందునిలిచి యంతటిధనికుని చెల్లు బడి కలిగినవానిని సహితము లక్ష్యముచేయక, ఆయనగుమ్మమువద్ద చప్పటలుగొట్టి కేకలువేసి చేయగలిగినంత యల్లరిచేసిరి. ఈయల్లరియే

రామకృష్ణయ్యగారి ధైర్యమును చలింపఁజేసి యాయనను ప్రాయశ్చిత్తమునకు లోఁబడునట్లు చేసినది. ఇటువంటి సంతోషదినములలో స్వాములవారు రాజమహేంద్రవరమును విడువక మూపట్టుమువారికి మఱింత యవమానముకలుగుటకయి ప్రతిదినమును వాద్యములతో వీధులగుండ వూరేగుచు భిక్షలుచేయుచు కొన్ని మాసము లక్కడనే నిలిచియుండిరి. ఆకాలములో స్వాములవారు విధవావివాహముల నెంత నిషేధించుచు వచ్చినను ఘోటక బ్రహ్మచారులైన వారిశిష్యులు మాత్రము రండలతోడ రాత్రు లమంత్రకముులైన వివాహములను రహస్యముగా జరపుచునే వచ్చిరి. పాఠశాలలోని విద్యార్థులు కొందఱీ రహస్యమును కనిపెట్టి యొకనాటిరాత్రి కాచియుండి యొకబ్రాహ్మణ వితంతువుతో సంసారముచేయుచున్న బ్రహ్మచారిశిష్యుని పట్టుకొని, ఆయపూర్వ దంపతులను వీధిలోనికీడ్చుకొనివచ్చి యెల్లవారికినిజూపి యవమానపఱచిరి. అందుచేత స్వాములవారి శిష్యులకందఱికిని పాఠశాలలోని విద్యార్థులమీఁద విద్వేషముపుట్టి వారీ బాలురమీఁద నేలాగునైన పగతీర్చుకోవలెనని నిశ్చయము చేసికొనియుండిరి. ఇట్లుండఁగా వారికి సమయము సహితము వెంటనే దొరకినది. రెండుదినములయిన తరువాత పగలు పండ్రెండుగంటలవేళ స్వాములవారి శిష్యులు గోదావరిలో స్నానముచేయుచుండఁగా, పాఠశాల విడిచినతరువాత విద్యార్థులిద్ద ఱిక్కడకు స్నానమునకుపోయిరి. వారినిచూచి యాస్వాములవారి శిష్యులు పాఠశాలండదువుకొను విద్యార్థుల నందఱినికలిపి తిట్టఁగా, ఎవరు తప్పిదముచేసిరో వారినే తిట్టవలయునుగాని మొత్తముమీఁద తిట్టుట న్యాయముకాదని యొకవిద్యార్థి మందలించినందున వాక్ప్రవాహము ముదిరి పిండివంటలు నిత్యమును తిని బలిసియున్న యా శిష్యులాచిన్న వానిని పట్టుకొని నిష్కరుణులయి క్రూరముగా కొట్టిరి. అప్పుడక్కడనున్న రెండవ విద్యార్థి పాఱిపోయి యీ సమాచారమును

పట్టణములో చెప్పఁగా, పాఠశాలలోని విద్యార్థు లనేకులు కూడుకొని తమతోడిబాలకుని క్రూరముగా ప్రహరించి నందునకయి యాదుండగపు శిష్యులను దండింపవలయునని ప్రతిజ్ఞచేసికొని గుంపులుకూడి కోపముతో స్వాములవారున్న గృహాముముందు వీధిలో తిరుగసాగిరి. విద్యార్థుల యాగ్రహానునుజూచి భయపడి యాశిష్యులు వీధిలోనికి రాక యింటిలో నడఁగియుండుటయేకాక యిద్దఱా రక్షకభటులను సహాయులనుగా తెచ్చుకొని వాకిటిలో కావలియుంచుకొనిరి. విద్యార్థులాప్రకారముగా రాత్రిజాముపటుకును తిరిగి స్వాములవారి శిష్యు లిల్లువెడలివచ్చు జాడకానక విసిగి నాఁటి కిండ్లకుపోయిరి. శిష్యులటుతరువాత సహితము వీధిమెగము చూచుటకు సాహసింపలేక తమకు కావలసిన వస్తువులను గోడచాటుననుండి పోరుగువారిని బతిమాలుకొని తెప్పించుకొని, దాహశాంతికయి మంచినీరు కావలసిరాఁగా రాత్రి రెండుజాములవేళ నందటును కట్టలుపట్టుకొని గుంపుగా బైలుదేఱి యారక్షకభటులను వెంటనుంచుకొని గోదావరికిపోయి నీరు తెచ్చుకొనిరి. మఱునాఁటి యుదయమున యథాప్రకారముగా విద్యార్థులు పాఠశాలకు పోయిరి. ఆమధ్యాహ్నమున వీధులలో విద్యార్థుల సందడి యంతగా కానరాకపోయినంమున కొంత ధైర్యముతెచ్చుకొని యా శిష్యులు వీధిత్రొక్క సాహసించి యయిదాఱుగు రొక్కకూటముగా చేరి బహిర్భూమికి పోవునిమిత్తమయి రెండుమూఁడుగడియల ప్రొద్దుండగా గోదావరియొడ్డుననున్న యిసుకతిప్పకేసి నడిచిరి. ఈసంగతి యేలాగుననో యొకవిద్యార్థి కనిపెట్టి తక్కినవారికి సమాచారము పంపెను. ఆశిష్యులును బాహ్యభూమికిపోయి మరలివచ్చుచు గోదావరియొడ్డున నున్న ధాన్యపు పాకలను సమీపించునప్పటికి, వారియెదుట దండధరులవలె కొందఱు విద్యార్థులు కనఁబడిరి. వారు కంటఁబడఁగానే గుఁడెలు పగిలిపోయి బెదరి ముందునకునడువ కాళ్లురాక బెదరిబెదరి చూచుచు

నలుప్రక్కలను చూవుచుగిడింపఁగా నానాముఖముల విద్యార్థులు గుం
పులుగుంపులుగా వచ్చుచుండిరి. ఆ సంఖ్యను చూడఁగానే శిష్యులకు
మునుపున్న ధైర్యముకూడ మూలముట్టుగ నశింపఁగా నెదిరించుటకు
ప్రయత్నముచేయక పిక్కబలముచూపి పాఱిపోవుటకు కాళ్ళకు బుద్ధి
చెప్పిరి. విద్యార్థులు ముందుకువచ్చువారిని పట్టుకొని పాదరక్షప్రయోగ
ములచేత బుద్ధిచెప్పి దాసులమనిపించుకొని యాశిష్యులను విడిచిపెట్టిరి.
ముందుపరుగెత్తినవారి యవస్థనుజూచి వెనుకటివారు తాము వారి
దారి పట్టక ప్రాణరక్షణార్థమయి గోదావరిలోఁ దిగి కంఠములోఁతు
వఱకును పాఱిపోయిరి. విద్యార్థులు కొందఱు వారిని వెంబడించి పట్టు
కొని నీటిలోముంచి లేవనెత్తి కొన్నినిమిషములు వారి తలలను మద్ది
లలనుగాఁజేసి పినోదించి తమతోడి విద్యార్థి నన్యాయముగాగొట్టిన
ఋణమును వడ్డితోడఁగూడ తీర్చుకొనిరి. మొట్టమొదట దెబ్బలుతిని
తప్పించుకొనిపోయిన యిద్దఱుశిష్యులును వాయువేగమున పరుగెత్తి
స్వాములవారి సన్నిధానముచేరి కన్నీటితో పాదములు కడుగుచు
హూణవిద్యాశాలలోని బాలురవలన జగద్గురువుయొక్క శిష్యులకు
సంప్రాప్తమయిన కష్టపాటును విన్నవించుకొని, అక్కడనున్న రక్షకభ
టులతోడ కొన్నినిమిషములలో మరల యుద్ధభూమిని చేరిరి. రక్షక
భటులా శూరులతో రణరంగమును చేరునప్పటి కక్కడ నిన్నూఱు
గురు విద్యార్థులకంటె నధికముగా చేరియుండిరి. నీటిలోనున్న విద్యార్థు
లారక్షకభటులను జూచి శిష్యులను విడిచిపెట్టి తాము నీటిలోమునిఁగి
యాఁది మఱియొకచేవునతేలి యింటికిపోయిరి. చేతిలోని పాత్రలను
నీటిలో పోఁగొట్టుకొని యపాత్రులయియున్న యా శిష్యులను వెంటఁ
బెట్టుకొనిపోయి రక్షకభటులు వారిని స్వాములవారితోఁ జేర్చిరి. స్వాము
లవారు శిఖా యజ్ఞోపవీతములను విసర్జించినను రాగద్వేషాదులను
మాత్రము విసర్జింపనందున శిష్యులకు సంభవించిన దుర్దశ నిమిత్త

మయి కొంతసేపు విలపించి యా విద్యార్థులను శపించి యూరివాళ్ళ తమ్మ్నవచ్చి ప్రార్థించి యలుకతీర్చెదరేమోయని పీఠమునువిడిచి లేచి పోయెదమని వారికిని వీరికిని సమాచారములు పంపిరి. ఆరాత్రి బడి పిల్లలు స్వాములవారి శిష్యులను కొట్టి చంపిరనియే పట్టణములో ప్రవాదము పుట్టెను. అందుచేత విధవా వివాహములకు ప్రతిపక్షులుగానున్న వారు వీధులలో మొగము చూపుటకే తెగింపలేకపోయిరి. నేనా సమయమున చల్లగాలి ననుభవించుచు మారేపున గోదావరిలోని రేయొకపడవమీద గూరుచుండియుండుటచే ప్రొద్దుపోయి యింటికి పోవు వఱకును నాకీ వార్తయే తెలిసినదికాదు. పరీక్షనిచ్చి న్యాయవాదిగానుండి మొట్టమొదట మాలోఁ జేరియుండినను ఇప్పుడు స్త్రీపునర్వివాహ నిషేధవాదులకు నాయకుఁడుగానుండిన యొక ప్రబల గృహస్థాసమయమున చల్లగాలికై నేను కూరుచుండినతావున కనుదూరమునసే గోదావరియొడ్డున కూరుచుండియుండి యెవ్వరోవచ్చి యాశిష్యులవార్తను చెవిలో చెప్పఁగానే యధైర్యముపుట్టి తనసేవకుని చేతిలోని దీపము నాదిపించి తలనిండ ముసుఁగు వేసికొని రాజమార్గమున నడువక ప్రాణము లఱచేతిలో పెట్టుకొని సందులగుండపోయి యిల్లుచేరి తిరిగిచూచెను. అటువంటిస్థితిలో స్వాములవారికి ముఖ్యబలముగానున్నవారొక్కరును వారి నూరార్చుటకయిన ఆరాత్రి పీఠదర్శనమునకురాక, తత్క్షణ మూరువిడిచిపొండని దూరమునుండి లోకగురువులకు సందేశమును బంపిరి. వారియాలోచనపరికారముగా మఱునాటి యుదయమున విద్యార్థులు తమ విద్యాశాలనుండి రాక మునుపే స్వాములవారు తమ పీఠమును మాపట్టమునుండి తరలించి పొగయోడకుకట్టిన పడవలో శిష్యబృందముతో తాము నదినితరించి భిక్షలు చేయింపలేక శ్రమపడుచున్న మాపురమువారినికూడ తరింపఁ జేసిరి. స్వాములవారు మా పురములో నట్టేయుండినయెడల పెద్దా

ర్థులు వారిపీఠమును గొనిపోయి గోదావరిలో పడవేసెదరనికూడ నొక ప్రవాదము పుట్టెను. మొట్టమొదట దెబ్బలుపడిన విద్యార్థి స్వాముల వారి శిష్యులమీఁదను, స్వాములవారి శిష్యులు విద్యార్థులమీఁదను ధర్మసభలలో నభియోగములు తెచ్చిరికాని దండవిధాయకుఁడు జగద్గురుల శిష్యుల కై దేసిరూపాయలు ధనదండనము విధించి బుజువు లేనందున విద్యార్థులను విడిచిపెట్టెను. స్వాములవారికి సంభవించిన యీవిపత్తువలన మాప్రతిపక్షులకు కొంతగర్వభంగము కాఁగా కొంత కాలము వారు మమ్మధికముగా బాధింపకుండిరి.

ఇక్కడమేము మాపాట్లుపడుచుండఁగా, చెన్నపట్టణములోని మాస్నేహితు లూరకుండినవారుకారు. శ్రీపల్లె చెంచలరావుపంతులు గారును దివాన్ బహదూర్ రఘునాథరావుగారును మాపక్షమును బలపఱుపవలెనని యెవ్వరెవ్వరు మాతో భోజనములుచేసి యేవిధమున తోడుపడుదురో తెలిసికొనుటకయి పత్రికలలో ప్రకటనలు ప్రచురింపఁగా పేరుగలవారిరువదిముప్పదిమంది భోజనములు చేయుటకు సంసిద్ధులయియున్నట్టుత్తరములు వ్రాసిరి. హిందూపత్రికలో పత్రికదినము మూడునాలుగేసి యుత్తరములు ప్రకటింపఁబడుచు వచ్చినవి. ప్రకటింపఁబడిన యుత్తరములలో నధికసంఖ్యవి యంతగా ప్రోత్సాహకరములుగా నుండకపోయినను, పోత్సాహకరములుగా నున్నవే యప్పటి మాపనికి చాలియుండునట్లు కనఁబడెను. మాతో సహభోజనమున కేర్పాటుచేసి మాకు ప్రోత్సాహముకలిగించుటకయి చెంచలరావు పంతులుగారు మమ్మాచ్చటకురండని యాహ్వానముచేసిరి. నేనా యాహ్వానము నంగీకరించి యీస్టరు సెలవులలో కుటుంబసహితముగా నచటికిఁబోవ నిశ్చయించి నాయభిప్రాయమును వారికిఁదెలిపితిని. తమ యుత్తరమును జూచువఱకును బైలుదేఱవలదని తంతిసమాచారమును బంపఁ 12 వ మార్చితేదిని మైలాపురమునుండి వారు నాకిట్లు వ్రాసిరి.

"నా ప్రియమిత్రుడా!

మీ యుత్తరమునకు ప్రత్యుత్తరమైన నాతంత్రీవార్త మీకాశాభంగము కలిగింపదని నమ్మ్రచున్నాను. మనము వూనినపక్షమునందు గొప్పయాదరము వూనుచున్నట్లు మీరెఱిఁగిన రఘునాధరావు వారి సాహాయ్యమునుగోరుచు తనమిత్రులకందరికిని విజ్ఞాపనమును బంపియున్నాఁడు. కార్యములలో మనము తొందరపడినపక్షమున ఎవరి సాయము మనకుముఖ్యమో యటువంటి యనేకుల యొక్క సాహాయ్యము మనము పోఁగొట్టుకోవచ్చునని ఆయన తలఁచున్నాఁడు. అందు చేత నాతఁడు వచ్చెడు ఏప్రిల్ 30 వతేది వఱకును మీప్రయాణము నిలుపవలసినట్లు మిమ్మ్ము ప్రార్థింపుమని నన్నుకోరెను. మీవర్తమానము నన్యథాగ్రహించి, మీకు సహాయముచేయుటకు మేముచేసిన వాగ్దానమును కొంతవఱకు మరలించుకొంటగా మీరు భావింపరని నేను నమ్మ్రచున్నాను. అయినను మీరు వెంటనేరావలెనని నిశ్చయించుకొన్నపక్షమున, మీరట్లు చేయవచ్చును. నేనుమిమ్మ్ము మీయింటనైనను పెట్టుకొనెదను; లేదా మీనిమిత్తమయి ప్రత్యేకముగా నొక యిల్లయినను కుదిర్చెదను. ఎట్లయినను నేను మీతోభోజముచేసి మిమ్మ్ము బ్రాహ్మణునిగా నంగీకరించుటకు నాకాక్షేపణయుండదు."*

---

*"My dear friend,

I hope that my telegram in reply to your letter will not disappoint you. Raghoonadharao who, you know, takes great interest in the cause we have taken up, has issued a circular to all his friends inviting their co-operation.

He thinks that if we precipitate matters we may lose the support of many whose aid will be of importance to us. He therefore asked me to beg you to defer your journey till 30 th April next. I hope that you will not misconstrue our policy and regard it as a partial retraction of our promise to support you. If you however are resolved upon coming here at once, you may do so, and I will receive you either at my own house, or find a separate lodging for you. In either case, I shall have no objection to eat with you and recognize you as a Brahmin....."

మాకప్పుడు వేసవికాలపు సెలవ్రలారంభ మగును గనుకను, అప్పుడు పోయినయెడల మటీకొంతకాల మధికముగానుండి యుపన్యాసము లియ్యవచ్చును గనుకను, నేనును మెయినెలలో పోవుటయే మంచిదనియెంచి యానెల మొదట పరిథమవివాహ దంపతులతోడఁ గూడవచ్చెదనని వ్రాసితిని. దానికి మరల 1882-వ సంవత్సరము ఏప్రిల్ నెల 26-వ తేదిని పంతులుగారిట్లు బదులువ్రాసిరి—

"ప్రియమిత్రుఁడా!

రఘునాథరావుగారేదో యుపనయనము నిమిత్తము మెయి మూఁడవ తేదిని స్వగ్రామమునకు వెళ్ళి, ఆనెల 20వ తేదివఱకును తిరిగి రారు. మీ సెలవు లెప్పుడు ముగియునో నేనెఱుఁగను. ఆయన లేకుండ నేనేమియు చేయఁజాలనుగనుక, మీ రెట్లయినను మెయి 20-వ తేది తరువాత కొంతకాల మిక్కడ నుండునట్లేర్పాటు చేసికొనవలెను. అయినను మీ యానుకూల్యమునుబట్టి మీరిక్కడకు ముందుగానే రావచ్చును. రఘునాథరావుగారిక్కడ లేకపోవలసివచ్చినదని చింతిల్లుచున్నానుకాని యాయన స్థానాంతరగమన మనివార్యమయినట్లు కనఁబడుచున్నది."*

ఈ పట్టమునకు మిత్రుఁడయి విశాఖపట్టణములో మిక్కిలి ప్రబలుఁడుగానుండిన యొక సంపన్నగృహస్థునిమీఁద నొకమిత్రుని

MYLAPORE.

* 'My dear friend, 26—4—82.

Raghunadha Rao goes to his village for some upanayanam on 3rd May and will not return till the 20th of that month. I do not know when your vacation terminates. Any how you must arrange to stay here for some time after 20th May, as I can do nothing without him. You can come here however before hand according to your convenience. I am sorry that Raghundha Rao has to be absent, but his absence seems to be unavoidable."

ప్రేరణచేత గోగులపాటి శ్రీరాములుగా రనాలోచితముగాఁ దెచ్చిన యొక యభియోగములో సంధిచేయవలెనన్న తలంపుతో ముందుగానే నచ్చటికిపోయి మాటాడవలసినవారితో మాటాడి, తరువాత ప్రథమ వివాహ దంపతులను వెంటఁబెట్టుకొని భార్యాసహితముగా నొక వంట బ్రాహ్మణునితోడ బైలుదేఱి, ముందుగా మూరాకను తంతీర్మము ఖమున చెంచలరావు పంతులుగారికిఁ దెలిపి, విశాఖపురి రేవులో పొగయోడనెక్కి నాలవదినమున చెన్నపట్టణపు రేవుచేరితిని. చెంచల రావుపంతులుగా రోడమీఁదికే మనుష్యులనుబంపి, మమ్మ పడవ మీఁద ఒడ్డునకుఁగొనివచ్చి యక్కడినుండి బండ్లమీఁద తీసికొనిపోయి మైలాపురములో కచ్చపేశ్వరుని యాలయసమీపమున మాకయి యేర్పఱిచిన విశాలగృహమునందు ప్రవేశపెట్టిరి. మాకేవిధమైన లోపమును లేకుండ సమస్తమును సమకూర్చుచు పంతులుగారు మాయెడల నత్యంతాదరము చూపిరి. నేనును సుఖభోజనముచేయుచు పంతులు గారు పంపిన గుఱ్ఱపు బండ్లమీఁదపోయి యక్కడ నుపన్యాసము లిచ్చుచు రఘునాథరావుగారి రాకను ప్రతీక్షించుచుంటిని. నేనొక సారి చాకలిపేటలో వితంతు వివాహమునుగూర్చి యుపన్యసించు చుండఁగా మూర్ఖులయిన వైష్ణవబ్రాహ్మణులు చుట్టుముట్టినన్ను మర్దింపఁజూచిరిగాని నా మిత్రులైన పనప్పాకము ఆనందాచార్యులు గారు యుక్తసమయములో కనిపెట్టి నన్నక్కడనుండి తొలఁగించి తమ బండిలోనెక్కించుకొని దూరముగాఁగొనిపోవుటచేత వారిబారినుండి తప్పించుకొంటిని. ఇంకొక్కసారి నేను పెద్దినాయనిపేటలో (Blacktown) నుపన్యసించుచుండఁగా పండితు లనేకులుచేరి యుపన్యాసాంతమున ప్రశ్నలువేసి నన్ను పరాభవింపనెంచి, వితంతువు వివాహముచేసి కొన్నచో దానిపూర్వభర్తయొక్క శ్రాద్ధము లెవ్వరు పెట్టుదురనియు, ఆశౌచమెట్లు పట్టవలయుననియు, ఇట్టివే యనేక ప్రశ్నములు వేసిరి.

నేమ వానికన్నిటికిని శాస్త్రోక్తములయిన సమాధానములను చెప్పితిని. ఈ విధముగా ననోన్నడింపలేక భగ్నమనోరథులయి కడపట "మీకు శాస్త్రములయందు విశ్వాసమున్నదా?" యని ప్రశ్న వేసిరి. "లేదు. ఆత్మసంరక్షణార్థమును శాస్త్ర విశ్వాసముగలవారి నిమిత్తమును నేను శాస్త్ర ప్రమాణములను జూపుచున్నాను." అనిచెప్పి, పూర్వమొక గుర్రిడివాడు దీపము చేతఁబట్టుకొని దారిబోవుచు నీకదియేమి యుప యోగమని దారినిపోవువా రడిగినప్పుడు మీకు దారికనఁబడుచుటకును చీఁకటిలో కనఁబడక మీరు నామీఁదఁబడి యపాయము కలిగింప కుండ నన్ను కాపాడుకొనుటకును దీనిని వహించుచున్నానని యుత్తర ముచెప్పిన కథను దృష్టాంతము చూపితిని. ఇంకొకసారి తిరువళ్ళికేణిలో గంగనామంటపముమీఁద జరగిన పండితసభలో కంచి సుబ్బారావు పంతులుగారి పక్షమువారితో శాస్త్రార్థ విషయమయి వాదప్రతివాద ములు జరపితిని. కాని పర్యవసానమేమియు తేలక యీ పండితసభ పరిసమాప్తినొందినది. ఈ సభలకు పూర్వము ఆండర్సన్ హాలులో స్త్రీపునర్వివాహమును గూర్చి యుపన్యాసమిచ్చుట కేర్పాటు చేయఁ బడినది. శాస్త్రప్రమాణములను కాగితముమీఁద వ్రాసికొని, యుప న్యసింపవలసినరీతి మనస్సులో నేర్పఱుచుకొని, యుపన్యసించుటకు సంసిద్ధుఁడనయి చెంచలరావుపంతులుగారి బండిలో వారితోడఁగూడ బైలుదేఱితిని. అది మొదటి యుపన్యాసమగుటచేత నాయుపన్యాస మును వినకముందే వితంతువివాహవిషయమయి జనులకు దుర్భిప్రా యము కలిగింపవలెనన్న దురుద్దేశముతో పండితు లేమేమో వ్రాసి పెద్దకాగితములమీఁద నచ్చొత్తించి పట్టణమునందంతటను పంచిపెట్టిరి. ఉపన్యాసస్థలమునకు మేము బండిలోపోవుచుండఁగా మైలాపురములో నెవ్వఁడో యొకకాగితమును బండిలో గిరవాటువేసెను. నేనదిపుచ్చు కొని చదువ నారంభించితిని. ఆకాగితములో రండలు, ముండలు, అన్న

పదములును, దూషణవాక్యములును తప్ప సహేతుకములైన యుక్తులుగాని శాస్త్రపరిమాణములుగాని నాకేమియు కానరాలేదు. మైలాపురమునుండి క్రైస్తవ కళాశాలతోఁజేరిన యాండర్సన్ హాలుకు నాలుగుమైళ్ళున్నంతన గమ్యస్థానము చేరునప్పటికి నేనాకాగితమును పూర్ణముగాచదివి ముగింపఁగలిగితిని. అది చదివినకొలఁదిని కోపవ్యగ్రితచేత నాయెడలిలోని రక్తము వేఁడియెక్కి దేహముప్పొంగి నామనస్సునావశముగాక యుద్రేకింపఁ జొచ్చెను. ఇట్టిస్థితిలో నే నుపన్యాసపీఠమునెక్కి, మొదట యోచించుకొనివచ్చిన యుపన్యాసమును నన్నును మఱచి, రెండుగంటలసేపు నోటికివచ్చిన ట్లేమేమో చెప్పితిని. ఉపన్యాసమధ్యమున పలుమాఱు కరతాళధ్వనులతో సభాభవనమంతయు మాఱుమ్రోగియఁజొచ్చెను. ఆపత్రికారచనకు కర్తలయి సభకువేంచేసియుండిన ఘనులు సిగ్గుపడి తలలువంచుకొనిరి. నేచేసిన యుపన్యాసమునందు విద్వాంసులు మెచ్చఁదగిన శాస్త్రాంశములుగాని బుద్ధిమంతు లామోదింపఁదగిన యుక్తివిశేషములుగాని యేవియులేవు; పామరజనరంజకములైన పరిహాస వాక్యములే విశేషముగా నుండినవి. ఎందుచేతనోకాని నాకు హాస్యవచనరచనా నైపుణ్యమును ఈశ్వరుఁడధికముగా ప్రసాదించెను. స్వాభావికమైన యాశక్తిని నే నంతగా నుపయోగింపక కొంతవఱకడఁచుచుందును. అప్పుడు కోపోద్రేకముచేత నాచిత్తము నాకు వశముగాక హాస్యరసప్రవాహము వెల్లువగా పాఱెను. అందుపయోగింపఁబడిన నిందాగర్భితములైన వాక్యములు సువిచారస్థితియందు నేనుపయోగింపఁదగనివైయున్నవి. అయినను నాయుపన్యాసములను వినుచువచ్చినవారందఱు నిదియే యధిక హృదయాకర్షకమైనదని చెప్పిరి. తరువాత స్త్రీపునర్వివాహ శాస్త్రసంగ్రహము నుపన్యాసరూపమున ప్రాసి యొక సభలో చదివి దాని నచ్చటనే యచ్చొత్తించితిని.

ఈ ప్రకారముగా వివాదములతో మేము కాలముపుచ్చుచుండగా, దివాన్ బహదూరు రఘునాథరావుగారు చెన్నపట్టణమునకు విచ్చేసిరి. వారును చెంచలరావు పంతులుగారును గలిసి యావఱకు భోజనములుచేసెదమని శూరవాక్యములు లిఖించిన దేశాభిమానుల యిన సంస్కారప్రియులకందఱకును నిర్ణీతదినమున సంస్కారభోజనమునకు దయచేయవలసినదని బహుదినములకు ముందుగానే యాహ్వానపత్రికలను బంపిరి. వానికి బదులు వ్రాయుటకే కొందఱు సంస్కారప్రియులకు తీఱిక కాలేదు; పలువురు కార్యాంతర భారములచేత తాము రాలేకపోయినందుకు విచారములు తెలుపుచు క్షమార్పణలు చేసిరి; సబుజడ్జిగానుండిన గణపతయ్యరుగారొక్కరుమాత్రి మాహ్వానమంగీకరించి రాగలిగిరి. అప్పుడు రఘునాథరావుగారును మిత్రులును కర్తవ్యము నాలోచించి శ్రీపార్థసారథిస్వామివారి యాలయమునుండి ప్రసాదమును తెప్పించి మాతోడగూడ విందారగించిరి. ఆవిందుకు వచ్చినవారు వివాహదంపతులుగాకే రఘునాథరావుగారును చెంచలరావుపంతులుగారును గణపతయ్యగారును దంపూరి నరసయ్యగారును మన్నవ బుచ్చయ్యపంతులుగారును నేకమై గలిసి సాంఘిక సంస్కారాభిమాన షట్చక్రవర్తులు. ఈ యాఱుగురితోను విందు జయప్రదముగా ముగిసినతరువాత చెంచలరావుపంతులుగారు మా కందఱకును విలువబట్టలను కట్టనిచ్చి, ప్రయాణవ్యయములకయ్యె నూఱురూపాయలు రొక్కమిచ్చి, మమ్మ వీడ్కొల్పగా జూన్ నెల నడుమను సుఖముగా మరల రాజమహేంద్రవరము చేరితిమి. శ్రీరాములుగారికి గర్భాధానముచేసి యాయనను పత్నీసహితముగా విశాఖపట్టణమునకు మరలఁ బంపివేసితిని.

ఇట్లు మిత్రద్రవ్యముతో మూడుపక్షములు విందు లారగించి స్వేచ్ఛావిహారముచేసివచ్చి స్వస్థలముచేరి మాయెప్పటి వ్యవహార

ములో మరల మేము ప్రవేశించితిమి. పలుచోట్లనుండి వచ్చి బహు
ధాభిప్రాయములను గలిగినవారెక్కువమంది యొక్కచోట కూడిన
ప్పుడు వారిలో నైకమత్యముండుట యరుదుగదా! అట్టివారిలోఁ గొం
దఱిని వేఱుచేయవలసిన యావశ్యకము శిక్షాకాలములోనే సంభవిం
చెను. ఈపక్షములోఁ జేరినవారి కితరులు కాపురముండుట కిండ్లి
య్యరు. రామకృష్ణయ్యగారికడకు వచ్చినప్పుడీచిక్కు వారితోఁ చె
ప్పఁగా, వివాహము లాడినవారు తత్సంబంధులును కాపురము లుం
డుటకయి యిన్నీసుపేటలో వారొకగృహమును కొనియిచ్చిరి. నెల
కెనిమిదేసి రూపాయలు జీతము లేర్పఱచి ముందుగా రెండవపెండ్లికొ
మారిత పుట్టినింటివారిని తరువాత రెండవపెండ్లి దంపతులను, ఆయిం
టికిఁ బంపితిని. రామకృష్ణయ్యగారు ప్రాయశ్చిత్త మంగీకరి చిన తరు
వాత ముంజులూరి వెంకటాద్రియ్యగారు తనతమ్ముని మాయింటదిగ
విడిచి, ప్రాయచిత్తము చేయించుకొని భార్యతోను కుమారునితోను
మాయింటి కండి వెడలిపోయిరి. నల్లగొండ కోదండరామయ్యగారు
తమతల్లికి జబ్బుచేసినందున జూలయినెలకో ప్రాయశ్చిత్తము చేయిం
చుకొనిపోయి బంధుజనములోఁ గలిసిరి. వంటబ్రాహ్మణులలో నిద్దఱు
కూడ మాయిల్లు విడువవలసినవారయిరి. వారిరువురిలోనొకఁడు హస్త
లాఘవవిద్యయందు నిపుణుఁడు; అతనిశక్తిచేత మాయింట నేవస్తువును
పెట్టి కొంచెమేమఱియుండినను, ఆవస్తువు మిషములో నదృశ్యమగుచు
వచ్చెను; మొదటిపెండ్లిదినములలోనే మొదటివధువునకుపెట్టినబంగారు
పట్టెడ మాయమయినది; మాయింటఁగల చిన్నవస్తువులును నేమఱిం
చెడు వస్త్రములును పెక్కులు మాయింటనుండి తరలిపోవుచువచ్చినవి.
ఇంటిదొంగను పట్టుకొనుటకష్టముగదా! అనుమానపడి యేమయిన
నన్నపడుమున మేము బదులిచ్చిన నూఱురూపాలును పోవునేమో
యన్న భయమొకటి, వాఁడు పాటిపోయిన వంటబ్రాహ్మణుఁడు

దొంగకడన్న భయమొకటి, సంవత్సరము జీతమిచ్చెదమని వ్రాసియిచ్చి చేసినప్రతిజ్ఞను నడుమను మీఅకూడదన్న భయమొకటి, మమ్మును బాధింపగా ప్రత్యక్షమయిన రుజువు దొరకువఱకును చూడవలెనని మేమప్పటిస్థితినిబట్టి వానినుపేక్షించుచు వచ్చితిమి. ఆబ్రాహ్మణుడు మేము చెన్నపట్టణములో నున్నప్పుడు మాముద్రాక్షరశాలలో పనిలో నున్న మునిసామి యనువాని కత్తెర మొదలయినవానిని తస్కరింపగా అతడు గదిలోపెట్టి దిట్టముగా కొట్టినందున వంటబ్రాహ్మణుడు భయపడి మునిసామిని తనవెంట తానుంచుకొన్న ముండయింటికి తీసి కొనిపోయి యాతని వస్తువుల నిచ్చివేసెను. ఆవస్తువులతోడిపాటుగా పోయినవస్తువులు మావిసహితము కొన్నిదొరకినవి. మునిసామికిజడిసి యాబ్రాహ్మణుడు మమ్మువిడిచి పాటిపోయెను. వివాహములు చేయించి విశాఖపట్టణమువెళ్ళిన పురోహితుడును ప్రాయశ్చిత్తము చేయించుకొని స్వజనమునుచేరెను. ఈ ప్రకారముగా మాయింటనున్న పైజనమంతకంతకు తగ్గిపోయి పలుచబడినది; నేను చెన్నపట్టణము వెళ్ళుదలచుకొన్నప్పుడు ఏప్రిల్ నెలలో ప్రయాణవ్యయముల నిమిత్తము రామకృష్ణయ్యగారు నాకిచ్చిన నూఱురూపాయలను ఆమాస వ్యయములకింద కర్చుచేసితిని. ఆమాసమునకయిన వ్యయముల నిందు కిందజూపుచున్నాను—

రామచంద్రరావు (రెండవపెండ్లికొడుకు) నకు					
భోజనము నిమిత్తము			రు.	7	0 0
రామచంద్రరావుకు పుస్తకము	...	...	...	2	0 0
,, స్కూలుఫీజు	...	...	...	6	1 0
,, జంపుఖానా	...	...	...	1	10 0
,, కట్టుబట్టలు	...	...	...	5	1 6

రామచంద్రరావుకు గర్భాధానపుకర్చు	5	0	0
,, గర్భాధానమునకు బట్టలు... ...	8	10	0
వంటబ్రాహ్మణుడు శేషయ్యజీతము	7	0	0
,, శీతయ్యకు	4	0	0
,, విస్సయ్యకు	4	0	0
,, శీతయ్యతల్లి తద్దినమునకు	1	0	0
పెమ్మరాజువారి (రెండవ పెండ్లికొమార్తె పుట్టినింటివారి) కి నెలజీతము	8	0	0
,, బట్టలు, జాకినెట్టు తాను	3	0	0
రామచంద్రరావుమామగారి కాయిలానిమిత్తము, పెమ్మరాజువారికి	5	0	0
పెమ్మరాజువారినిమిత్తము వైద్యునికి(4 విజిట్లకు రూ. 2-0-0, ఔషధములకు రు. 9-0-0)	11	0	0
రామచంద్రరావు మామగారి దహనవ్యయము ...	11	0	0
వైద్యునికి నాలుగుసార్లు బండికూలి	1	6	0
నారాయణమూర్తి నెలజీతము	6	0	0
శూద్రినాకరు లక్ష్మయ్యకు	1	0	0
అప్పారావు (రెండవపెండ్లికొమార్తె తమ్ముఁడు) స్కూలుజీతము	0	6	0
	98	2	6

ఇప్పటికి మా సమాజమునకు నిధిగా ధనమేదియులేదు; నెల చందాలు లేవు; మాసవ్యయములకయినను రామకృష్ణయ్యగారిత్తురో లేదోసందేహము. ఈస్థితినంతను శ్రీకంచి కృష్ణస్వామిరావు పంతులుగారితో మొఱ్ఱపెట్టుకోఁగా వారు పరమదయాళురయి తమ యావచ్ఛక్తిని ధారపోసి రామకృష్ణయ్యగారిని ప్రోత్సాహపఱిచి దివాన్‌బహా

దుఃఖ రఘునాథ రావుగారిని పల్లె చెంచల రావు పంతులుగారిని ట్రస్టీలనుగా నేర్పాటుపించి జూన్ నెల కడపట పదివేల రూపాయలను చెన్న పట్టణమునకుఁ బంపునట్లుచేసిరి. ఈయేర్పాటువలన పైడా రాము కృష్ణయ్యగారి రెండుప్రతిజ్ఞలును నెఱవేఱినవి. ప్రాయశ్చిత్త కాలము నందు తానీకముంచు రాజమహేంద్రివర వితంతు వివాహసమాజము వారికిసొమ్ము పంపననిచేసిన రెండవ ప్రతిజ్ఞయు చెల్లినది.— ఎట్లనఁగా మాకుచెన్న పట్టణము వారు పంపుదురుగాని రామకృష్ణయ్య గారు స్వయముగా సొమ్మియ్యరు; వితంతు వివాహముల నిమిత్తము సొమ్మిచ్చెదనన్న మొదటిప్రతిజ్ఞయుచెల్లినది.— ఎట్లనఁగాసొమ్మును మాకుచెన్నపురివారే పంపినను సొమ్ము రామకృష్ణయ్యగారిచ్చినదే. ఈవిషయములో మాకు కృష్ణస్వామిరావుపంతులుగారు చేసిన మహోపకారమును మేమెప్పుడును మఱవఁజాలము. ఈపదివేలరూపా యలును పంపినకాలములో మరల వివాహములు జరుగుననన్ననమ్మ కము రామకృష్ణయ్యగారి కెంతమాత్రమును లేదు. సొమ్మును చెన్న పట్టణము పంపినప్పుడు రామకృష్ణయ్యగారు చెంచలరావు పంతులు గారిపేరను రఘునాథరావుగారిపేరను వ్రాసిన యుత్తరములో రెండు సంవత్సరములలోపల వివాహములు జరగనిపక్షమున తమసొమ్ము తమకు మరల పంపివేయునట్లును, వివాహములయ్యెడు పక్షమున చెన్న పట్టణపు సమాజమువారు రెండువివాహములకు రెండువేలరూపాయ లను వ్యయపఱచుకొనునట్లును వ్రాసి, వివాహములు జరగెడిపక్షమున వివాహమొక్కింటికి వేయేసిరూపాయలచొప్పున నాయొద్దకుపంపుచుం డవలసిన దనియు వ్యయములకింద జూన్ నెల మొదలుకొని నెలకు నెబ్బదియైదు రూపాయచొప్పున నాకుఁ బంపుచుండవలసినదనియు వ్రాసిరి.

ఏపక్కమునుజూచినను కష్టములే కనఁబడుచు, మరల వితంతు

వివాహము లగు నన్నయాశ కవకాశములేక, పూనినకార్య మాకాల నాశనము నొందునట్లుగపడుచున్న యాకాలములో ఏలాగునన్నైన కొన్నివివాహములుచేసి యిటువంటి సత్కార్యవృద్ధిము మనుష్యకుటి లప్రియత్నములవలన నిర్మూలము కానేరదని లోకమునకు చూపవలె నని మేము మఱింత ధైర్యోత్సాహములతో బహుప్రియాసముల కోర్చి పనిచేయసాగితిమికాని మొట్టమొదట మాకృషిసఫలమగునట్లు కనఁబడలేదు. ఆవఱకు తమవితంతు కన్యలకు వరులను విచారించి వివాహముచేయుఁడని మమ్మ బతిమాలుకొన్నవారి కడకు పోయి మేమే బతిమాలుకోఁగా మాతో మనసిచ్చి మాటాడక పోవుటయేకాక మామీఁద కోపపడి యట్టియనుచిత ప్రసంగమును చేసినందుకు మమ్మ తిట్టసాగిరి; మఱికొందఱు మమ్మ తమయిండ్లలోనికే రానీ యకపోయిరి. వేంకటప్పయ్యగారు చెన్నపట్టణమునకు పోవుచు కాకినాడనుండి వ్రాసినయుత్తరములో నుదాహరింపఁబడిన పెద్దిభట్ల యజ్ఞన్నగారును ప్రాథమికపాఠశాలలో నుపాధ్యాయుఁడైన తాడూరి రామారావుగారును నేను వ్రాసినమీఁదట రాజమహేంద్రివరము వచ్చి నాతోమాటాడి మొదటివారు తమచెల్లెలిని స్వశాఖవాఁడయిన వైదికవరునకిచ్చి వివాహము చేయుటకును, రెండవవారు స్వశాఖది యైన మాధ్వవితంతువును వివాహమాడుటకును, అంగీకరించిరి. కాఁబట్టి యిప్పుడొక వైదికవరుఁడును, ఒకమాధ్వవధువును గావలసియుం డిరి. వైదికవరుఁడు మాపాఠశాలలోని విద్యార్థులలో నొకఁడు సంసిద్ధుఁ డయియే యుండెను; మాధ్వవధువు సహితము లభించినట్లేయుండెను. ఉమ్మెత్తాల వేంకటపతిరావను మాధ్వగృహస్థుఁ డొకఁడు నాతో నావఱకు పలుమాఱుమాటాడి 1882-వ సంవత్సరము జూలై నెల 24-వ తేది నాకీక్రిందియుత్తరము వ్రాసియిచ్చెను.

"మీరు యిదివరలో వితంతువివాహములు చేయించినారని

యిట్టి శాస్త్రోక్తమయ్న లోకోపకారం జరిగించినందుకు చాలాసంతో షంగా వున్నది. నాకుమార్తె అయిన శేనగవరపు లక్ష్మీబాయమ్మకు భర్తచనిపోయినాడు. దానికి సుమారు 16 సంవత్సరములు వయస్సు కలిగియున్నది. తిర్గీవివాహంచేతామని ఆలోచిస్తే నాకు డ్రివ్యోపపత్తి లేదు. నీరసుణ్ని. దానికిముఖ్యంగా వివాహం చేసుకోవలెనని వుద్దేశం వున్నది. మామతస్తుడయ్న చిన్నవాడు యెవరైనా మీకుకనిపించి యిందుకు అంగీకరించిన పక్షముకు అతనికి సదరు లక్ష్మీబాయమ్మను వివాహంచేసి మీరు నాకు కర్చులేకుండా జరిగించినపక్షమున నేను చాలాసంతోషిస్తున్నాను గనుక విశదం నిఖ వ్రాశినాను. చిత్తగించవ లెను. ది 9వ జూన్ ఆంగ్లశ సం॥ వుమ్మెత్తాల వెంకటపతిరావు."

సరిగా కార్యముకావలసి వచ్చుసప్పటికి బంధువులకు తెలియు టచేత వేంకటపతిరావుగారును, యజ్ఞన్నగారును, కూడ భయపడి యిద్దఱును వెనుకతీసిరి. వేంకటపతిరావుగారి కూఁతురును, యజ్ఞన్న గారి చెల్లెలును, ఇద్దఱును చదువుకొన్నవారయి నాకావఱకే యుత్తర ములు వ్రాసియుండిరి. అందుచేత సంరక్షకులను విడిచిపెట్టి యిఁకస్వ యముగా నాబాలవితంతువులతోనే యుత్తర ప్రత్యుత్తరములను జరపి కార్యమును సాధింపవలెనని నేను నిశ్చయించుకొంటిని. ఇద్దఱిలో నొకచిన్నది పెద్దాపురములో నున్నది; ఇంకొకచిన్నది కాకినాడలో నున్నది. నేను వారిపేరనే యుత్తరములు వ్రాసెడుపక్షమున, రహ స్యము వెల్లడియయి కార్యభంగము కాకమానదు. వితంతువివాహ సంస్కారవ్యాపనమునం దవ్యాజాదరము గలనారయి నిపుణులై కార్య దక్షులయిన యిద్దఱు మిత్రులవిషయమున గూఢముగా పనిచేయుట కయి పెద్దాపురమునందొకరును కాకినాడయందొకరును గావలసియుం డిది. ఆకాలమునందు గాజమహేంద్రవరనివాసులయి కార్యదక్షులయి వితంతువివాహ పక్షావలంబులయి మాకత్యంతాప్తులయిన గుమ్మడిదల

మనోహరము పంతులుగారు పెద్దాపురమునందు పోలీసు ఇన్‌స్పెక్టరుగా నుండిరి; మూపతీమున శ్రద్ధాళువులయి పనిచేయుచుండిన పెండెకల్ల లచ్చిరాజుగారు కాకినాడ జగన్నాధపురములో నుండిరిగాని పనిచేయు వలసిన స్థలమునకు వారియిల్లెంతో దూరముననుండెను. అయినను ఆయుభయమిత్రులవలనను కార్యము సాధింపవలెనని నేను నిశ్చయించుకొంటిని. ఇంతలో మూపతీమునం దభిమానముగలవాడయి మేము కృషిచేయవలసిన చిన్నదాని యింటియెదుటనే కాపురముండిన తంజావూరి వేంకటచలపతిరావుగారు లభింపగా కాకినాడలో ఆయనపలన కార్యసాఫల్యమును బడయుట కేర్పఱుచుకొంటిని. స్టేట్యూటరీ సివిల్ సర్వీస్ సంబంధమున గవర్నరుజుగారు చెన్నపురికి పోవలసిన యావశ్యకము తటస్థింపగా, ఈ విషయమయి కాకినాడలో పనిచేయుటకును, కొట్టుపడిపోయిన లక్ష్మీనరసింహముగారి యభియోగ సంబంధమైన యుపర్యభియోగ విషయమయి చెన్నపట్టణములో పనిచేయుటకును, వితంతువివాహపక్షమున నేనాయనను నియమించితిని. ఆయున చెన్నపురికి పోవుచు దారిలో కాకినాడనుండి 1882 సం॥ ఆగస్టు 24 వ తేదిని నాకిట్లు వ్రాసిరి:—

"నా ప్రియగౌరవనీయ మిత్రుడా!

"ఎల్లోరా పొగయోడ నేడిక్కడ పరీక్షింపబడుచున్నది. అందుచే నేను వెళ్ళిపోవుచున్నాను. పై-రా-గారిని, జడ్జినిచూచితిని. నేను డర్హామ్‌గారినికూడ దర్శించితిని. పై-రా-గారిని కార్మైకల్, చెంచలరావు మొదలైనవారికి తంత్రీవార్తలు పంపునట్లు చేసితిని. సబుజడ్జి అప్పీలులేదని తలచుచున్నాడు. ముందుముందు మనము సివిల్ వ్యాజ్యము తీసికొనిరావచ్చును. డర్హామ్‌గారును సబుజడ్జియు నాకావిషయమున దీర్ఘోపన్యాసములుచేసిరి. లచ్చిరాజుగారు. రామారావు మొదలయినవారిని చూచితిని. తన్ను స్వీకారివాని కెవ్వని

క్రై వివాహము చేయుమని కోరుచు స్వహస్తముతో ఆచిన్నది మీ పేర వ్రాసిన యుత్తర మొకటి వారియొద్దనున్నది. వివాహమీ నెలలో జరుపఁబడవచ్చునని నేను తలఁచుచున్నాను. రేపుగాని పయిశని వారమునాఁడుగాని మీయొద్దకు పోవలసినదని నేను పెండ్లికుమారునితోఁ జెప్పితిని. ఆచిన్నది యొక్కపర్యాయము తల్లిదండ్రుల యొద్దనుండి తొలఁగింపఁబడిన పక్షమున అప్పుడు తల్లిదండ్రులవద్దకు మరల పోవలెనన్న మోహమునంతసు ఆమె మరల్చుకోఁగలదు. ఈ వివాహమును గూర్చి నేను సబుజడ్జితో మాటాడలేకపోయినందుకు విచారించుచున్నాను. మరల నొక్కవివాహము జరగింపఁబడిన పక్షమున, అప్పుడు మతి కొన్ని జరిగించుట కాశయున్నది. ఈసంగతులు నాతో చెప్పఁబడినవి.

మంచిది. ఈ పర్యాణమువలనఁ గలిగిన ధనకాలనష్టము లటుండఁగాను, శ్రీమ యటుండఁగాను, ఒక్క విషయమయి నేను రాజమహేంద్రివరమును విడిచినందుకు చింతనొందు చున్నాను. మిక్కిలి విలువగలవని నేను తలంపవలసినవి యిప్పుడు రాజమహేంద్రివరములో రెండు ఆత్మలున్నవి. అతి శ్రీమపడుచున్నారు గనక, మీయారోగ్య విషయమయి నేను ముఖ్యముగా భయపడుచున్నాను. మీకోసమును, నాకోసమును, మనదేశముకోసమును, దేవునికోసమును, దయచేసి మీమేదస్సునకు భారము పెట్టకుఁడు. ఈపుస్తకమును ఆపుస్తకమును భాషాంతరీకరింపవలెనన్న తలంపును అధమము కొంతకాలమువఱకైనను కట్టిపెట్టుఁడు. మతియెవ్వరైనను వివేకవర్ధనిని జరపనిండు. రాతిశాల విషయమైన యల్పవివాదము లలో తగులుకొనకుఁడు. అతఁడు మంచి దారికి రానేరనివాఁడైన, పోనిండు.

సంబంధములను కుదిర్చి యావశ్యకమైన పనిచేయుటకు సర్వపుర వెంకన్నగారిని మనము పనిలో పెట్టవలెనని తలంచుచున్నాను. దీనిని గూర్చి నేను పై-రా గారితో మాటాడినాను. ఆయనకు మీరుకూడ వ్రాయుఁడు. మీరుచెప్పిన యింకొక మనుష్యుని కనుఁగొనుటకు నేను శక్తుఁడను కాలేదు. లచ్చిరాజుగారి కాతని పేరిచ్చినాను."*

---

*"Cocanada, 24th Angust 82.

My dear and respected Friend,

The S. S. Ellora is expected here today. So I shall be off. I saw Mr. P. R. and 'Judge'. I also visited Mr. Durham. I caused Mr. P. R. to send telegrams to Mr. Carmicheal, Chenchla-rao &c. The Sub Judge thinks that no appeal may be filed. We must bring a civil suit by and bye. Mr. Durham and Sub Judge gave me rather long lectures on the subject.

I saw Mr. Lachiraju, Ramarow &c. They have got a letter in the girl's own writing to you asking you to marry her to some one of her caste. I think the marriage may be performed this month. I told the bridegroom to go to you tomorrow or next Saturday. If the girl is once removed from her parents, then she can resist the temptation to go back to her parents. I am sorry I have not been able to speak to the subjudge about this marriage. If one marriage is celebrated again, then there is hope for more being performed. I have been of course told these things.

Well, apart from the loss of money and time caused by this trip, apart from the trouble, I am sorry to have left Rajahmundry on one account. There are two souls in Rajahmundry whom I should consider most precious. I am particularly afraid of your health, because you overwork yourself. Please don't burden your brain for your sake, for my sake, for our country's sake and for God's sake. Give up for a time at least all idea of translating this and that book. Let some other person conduct the V—. Please do not involve yourself in those shabby quarrels regarding the Night School. If we find him incorrigible never mind.

పయి యుత్తరములో పేర్కొనఁబడిన చిన్నది పెద్దాపురపు చిన్నది. మాఁపయత్నముచేత దొరతనమువారు కొట్టుపడిపోయిన లక్ష్మీనరసింహాముగారి యభియోగముపైని ఉన్నత న్యాయసభలో ఉపర్యభియోగమును పెట్టించిరి. ఆయుపర్యభియోగములో న్యాయ మూర్తి ముత్తుసామయ్యగారు శిష్యులకు బహిష్కారపత్రికలను పంపుటకు శంకరాచార్య స్వాములవారి కధికారమున్నదనియు, ఆయన తనశిష్యులకుమాత్రమేకాక యితరులకుకూడ తెలియునట్లుగా బహిష్కార పత్రికలను పోస్టుకార్డులమీఁదవ్రాసి పంపుట తప్పిదమనియు, నిర్ధారణముచేసి యాయపరాధమునకయి జగద్గురువులయిన యాచార్య స్వాములవారి కేనూఱు రూపాయలు ధనదండనమును విధించిరి. నా మిత్రుఁడు వ్రాసినట్లు నే ననారోగ్యదశలో నుండుటయు నతికష్టపడు చుండుటయు సత్యమేకాని నాకప్పుడుండిన కార్యోత్సాహమే నాచేత ననేక కార్యములను చేయింపఁగలిగినది. వితంతువివాహ ప్రయత్న మటుండఁగా, నేను కొత్తగ్రంథములను రచించుచుంటిని; వివేకవర్ధని యను వారపత్రికను నడుపుచుంటిని. శాస్త్రపాఠశాలలోని విద్యార్థులు చందాలువేసికొని పుస్తములను పలకలనుగొని, పగలెల్ల పాటుపడి వచ్చెడు బీదవాండ్ర విద్యాభివృద్ధి నిమిత్తమయి యొకవిద్యాశాలలో రాత్రిపాఠశాలనుపెట్టి పాటుపడుచుండఁగా ఆవిద్యాశాలాధికారి రాత్రిపాఠశాల తనదేయని పుస్తకములు మొదలయినవానిని స్వాధీ

I think we must employ సంపర వెంకన్నగారు to engage parties and do the needful. I have spoken about it to Mr. P. R. Please also write to him yourself.

I have not been able to find the other man you spoke of. I gave his name to Mr. Lachiraju.

I am yours

hastily

B. GAVARRAJU.

నము చేసికొనెను. గవర్నరుగారు వ్రాసినమీఁదట పోయినపుస్తకమ్ములను మరల రాఁబట్టెదము ప్రయత్నమునుమాని, నామిత్రులు మొదలైనవారిచేత చందాలువేయించి పుస్తకాది పరికరములను కొనియిచ్చి, విద్యార్థులు మఱియొకచోట రాత్రిపాఠశాలను సాగించెడి యేర్పాటును చేసితిని. గవర్నరుగారు తమయుత్తరములో వ్రాసిన సంపర వెంకన్న గారిని వెంటనే పిలిపించి, నాసొంతమునుండి నెలకెనిమిదిరూపాయలు జీతమిచ్చునట్లేర్పఱిచి, గ్రామములవెంట తిరిగిపనిచేయ నియమించితిని. పట్టపరీక్షయందును ఇతర పరీక్షలయందును కృతార్థుఁడయి, మండల న్యాయసభ (District court) యందు సిరస్తాదారు పదమునొంది, కడపట న్యాయవాధియయి, మరణపర్యంతము నన్నువిడువకుండిన దీ గవర్నరుగారొక్కరే.

పెద్దాపురమునందు నామిత్రులయిన మనోహరము పంతులుగారుండిరని చెప్పియుంటినిగదా? వితంతు వివాహపక్షమునం దత్యంతాభిమానము కలిగి యుత్సాహముతో పనిచేయుచుండిన యాయన తమ్ముఁడైన గుమ్మడిదల సాంబశివరావుగారు రాజమహేంద్రివరమునుండి యాచిన్నదాని నిమిత్తము పనిచేయుటకు తఱచుగా నన్నగారియొద్దకు వెళ్లుచు, నాయుత్తరముల నాచిన్నదాని కందఁజేయుచు, ఆచిన్నదాని యుత్తరములు నాకుచేరునట్లుచేయుచు, నాకెంతో సహాయుఁడుగానుండెను. ఈయనయే యొకసారి యాచిన్నదానిని చామర్లకోటలో పడవ నెక్కించి తీసికొనివచ్చు నట్లేర్పాటుచేసి పడవనంతను కుదిర్చి యుంచితిమికాని యాప్రయత్నము కొనసాగినదికాదు. ఆచిన్నదానియింట పనిచేసెడి యొకకుఱ్ఱది యాచిన్నది వ్రాసిన యుత్తరములను నాకు పంపుటకయి రహస్యముగా మనోహరము పంతులుగారి యింటనిచ్చుచు నేనువ్రాసి మనోహరము పంతులుగారి యొద్దకు పంపినయుత్తరములను గొనిపోయి రెండవ కంటివారెఱుఁగకుండ నా చిన్నదాని కందిచ్చుచు,

ండెను. లేతవయస్సులోనున్న జవ్వనులకు నిరంతర వైధవ్యదుఃఖమున
కంటె మరణమే మేలుగా నగపడునుగనుక, తా నేలాగునైన దుస్సహా
వైధవ్య బాధనుండి బయలఁబడి, సుఖింపఁగోరి యాచిన్నదే తన్నుఁ
గొనిపోవుటకుఁగల వివిధమార్గములను మాకుపదేశించినది. ఆమె చెప్పిన
యుపాయము ననుసరించి తగినంతమందిని పల్లకి మోచువారిని నియ
మించి, లక్ష్మీనరసింహముగారు దయాపూర్వకముగా నిచ్చిన యిద్దఱు
భటులను తోడిచ్చి మామిత్రులయిన నల్లకొండ కోదండరామయ్య
గారిని మనోహరము పంతులుగారికి వ్రాసియిచ్చిన యుత్తరముతో
పెద్దాపురము పల్లకిలోపంపి, ఆచిన్నదానిని రాత్రివేళ సంకేతస్థల
ములో కలిసికొని పల్లకిలో నెక్కించుకొని తెల్లవారునప్పటికి రాజ
మహేంద్రవరము తీసికొనివచ్చి మాయింటవిడుచునట్లు తగిన మేర్పాటు
లన్నియు చేసితిమి. వివాహమగునన్న నిశ్చయముతో నేనావఱకే
చెన్నపట్టణమునుండి వేయిరూపాయలను తెప్పించి యాతూర్మారి లక్ష్మీ
నరసింహముగారియొద్ద నుంచితిని. ఈసందేశమునకయిన వ్యయములను
వారే యాసొమ్ములోనుండి చేసి నాకు లెక్కఁ బ్రాసియిచ్చిరి. కొందఱు
వెళ్ళినచోట నేర్పుతో కార్యములను సాధించుకొనివత్తురు; కొందఱు
బుద్ధిమంతులయ్యును నుపాయప్రయోగ నైపుణ్యముచాలక కార్యసాధ
ల్యమును బొందరు. ఈ సంగతి యేలాగుననో కొంచెము పొక్కఁ
ఆచిన్నదానిబంధువులకు ముందుగా తెలియఁగా వారు జాగరూకులయి
యుండుటచేతను, అక్కడకుపోయిన మామనుష్యుల తెలివి తక్కువ
చేతను, ఆయేర్పాటులేవియు సరిగా జరగక వ్యయప్రయాసములకు
లోనయి మావారుపోయినదారినే వట్టిచేతులతో మరలి రావలసినవా
రయిరి. నాయుత్తరమునకు బదులుగా మనోహరము పంతులుగా
రిట్లువ్రాసిరి.

" My dear friend,

మీరువ్రాయించిన వుత్తరం అంది అందులసంగతులు విశద పర్చుకున్నాను. యీసారి అయినా మనము తలుచుకున్న కార్యం సఫలంకానందున మిక్కిలి విచారించుచున్నాను. యీకాకపోవ్రుట ముఖ్యముగా మీరుపంపిన మనుష్యుల తెలివితక్కువ నడవడికచేతనే అయినట్లు నేను స్పష్టముగా చెప్పగలను. వాళ్ళనడవడిక మీనోటీసు లోనికి తీసుకొనిరావడపు వుద్దేశ్య మేమునఁగా యిటుమీదట యెప్పటికీ యిట్టివాళ్ళను వుపయోగపర్చుకుందురని తలస్తాను. రాత్రి 10 గంటల వరకు కోదండ్రామయ్య వగయిరాలను మాయింట్లో వుంచుకుని పిమ్మట సవారీబోయీలను వూరిబైట సిద్ధంగావుంచి ఒకరుమాత్రం చిన్నదాని అరుగుమీద పరుండవలసినదనిన్నీ ఒకరాత్రివేళ ఆచిన్నదే వచ్చి లేపుతున్నదనిన్నీ చెప్పివున్నందుకు ఆప్రకారంచేయక యిద్దరు మనుష్యులు వాళ్ళగుమ్మంవద్దకు వెళ్ళి వాళ్ళగుమ్మంయెదుట యిటూ అటూ టలాయిస్తూ తలుపుకొట్టినారు. యెక్కడిదుంచో తమరు తీసుకునివచ్చిన రెండువుత్తరాలు వాళ్ళగుమ్మంలో పారవేశినారు. యీసంగతులు అన్నీ ఆగుమ్మం యెదుటవున్న వెంకటనరసన్న వగయిరాలు చూచి యెవళ్ళో యీలాగునచేసినట్లు నాతో చెప్పినారు. అందుపై వాళ్ళు మేలుకుని వెలుపలికివచ్చి వీళ్ళవెంట మనుష్యులను పంపినారు, అదివరకే అనగా ఆదివారంనాటికే మనవుద్దేశం కాకినాడలో తెలిసినది. ఒకదుర్మార్గుడు ఆదివారం రాత్రి మేము చిన్నదాన్ని రాజమండ్రి తీసుకునివెళ్ళుతాము జాగ్రతగా వుండవలసినదని చిన్నదాని తండ్రిపేర వుత్తరం వ్రాసినారు. ఆలాగున వ్రాసినా చిన్నది యేలాగునైనా ఒకరాత్రివేళ వస్తాననిన్ని ఒక మనిషిమాత్రం అరుగుమీద పరుండబెట్టవలసినదనిన్నీ చెప్పినది. ఆప్రకారం జరగలేదు. కాకినాడనుంచి వచ్చిన వుత్తరంప్రకారం మనుష్యులు వచ్చినందున

ంటివాళ్ళు తెల్లవార్లు నిదర్రిపోలేదు. పైగా ఆరాత్రి యిక్కడికి వచ్చిన బంటోర్రితులు తాగివున్నట్టు కనబడుతున్నది. ఈపై నవ్రాసిన సంగతులకు నిదర్శనంగా చిన్నదివార్రిసిన వుత్తరాలు జతపర్చినాను. యేలాగునన్నై తేనేమి యీపని మేముచేయించినట్టు యింటివాళ్ళు అనుకోకుండా వాళ్ళకు విరోధిగా వున్నటువంటిన్నీ కాకినాడనుంచి వుత్తరం వ్రాసినటువంటిన్నీ మనుష్యుడు తనవుత్తరపుసంగతులు నిజంగా వున్నట్టు యేర్పడేనిమిత్తం ఆదివారంనాటిరాత్రి యెవరో మనుష్యుల చేత అల్లరిచేయించినట్టు అనుకునేలాగున చేయడమైనది. మేము మాత్రిము యెవరివల్లనున్ను యిదివర్కూ అనుమానింపబడలేదు. చిన్నదానికి మాకు వుత్తరపర్రిత్యుత్తరములు జరుగుతూ వున్నవి. చీకటిరాత్రిళ్ళుగాచూచి ఒక మాసంరోజులు పోయినపిమ్మట ముహూర్తం యేర్పర్చి ఒకమనిషిని మీరు నాయెద్దకు పంపినయెడల చిన్నదాన్ని పంపగలనని తోచుచున్నది. నాకు వీల్లైనప్పుడు పంపినపట్టున ముహూర్తం కుదిరేవరకూ చిన్నదాన్ని దాచగలరా? ఒకవేళ పట్టుపడినయెడల యుక్తమయిన వయస్సు వచ్చినట్టు స్థిరపరచగలుగుదురా? వార్రియించవలెను. కోదండార్రామయ్య వగయిరాలను చీవాట్లు పెట్టకోరుతాను. ఆచిన్నదానికి యివ్వవలసిన వుత్తరములు యేమైనా వున్నయెడల ఆసంగతి నాతో చెపితే నేను medium ద్వారా అంద చేతును. వీళ్ళు గుమ్మంలో పారవేసినవుత్తరములు చిన్నదానికిచిక్కినవి. ఆవుత్తరములు 1-2 రోజులలోనే సంగర్రిహించి తమ తావుకు పంపించుచున్నాను. యీచిన్నదిగాక 4 గురు చిన్నవాళ్ళు వున్నారు. వాళ్ళు కూడా నింపాదివిూద సందర్భించగలరని తోచుచున్నది....."

ఈప్రయాణమునకు లక్ష్మీనరసింహముగారి పరిజనుఁడు పట్టాభిరామస్వామిగారిచ్చిన యీకిర్రింది లెక్క-పర్రికారము ముప్పదిమూడు రూపాయల ఆఱణాలయినవి.

జనం 1కి రు. 1.12. చొ॥ 13 బోయీలకు రు.	22	12	0
బంట్రోతులకు	4	0	0
కోదండరామయ్యగారికి...	5	0	0
కాగడా	0	8	0
చమురు	1	2	0

అందుమీఁద మేము చేసినప్రయత్నమును చిన్నదాని పేరును సమస్తజనులకును వెల్లడి యయిపోయినవి. ఎల్లవారును ఈవివాహము నకు విఘ్నము కలుగఁజేయుటకై చేయవలసిన ప్రయత్నముల నన్ని టిని జేసిరి. అయినను మాయుత్తర ప్రత్యుత్తరముల సంగతిమాత్ర మెవ్వరికిని తెలియక రహస్యముగానే యుండినది. అందుచేత మేము మఱియొక యుపాయము నాలోచించి మావర్తన మెవ్వరికిని భేదఁగు కాకుండునట్లు గోప్యముగా నిర్వహించి పరమ నిపుణుఁడును మాకు పరమవిశ్వాసియునయి మాముద్రాశాలలో పనిలోనుండిన మునిసామిని పెద్దాపురమునకుఁ బంపితిమి. ఆతఁడెవ్వరికిని ననుమానము కలుగకుండ మార్గస్థునివలె నటించి రాత్రి వారి వీధియరుగుమీఁదనే పరుండి తన సందేశము నాచిన్నదానికి తెలిపి నేర్పుతో పనిచేసెను. అమావాస్య నాఁడు రాత్రి రెండుజాములవేళ మబ్బుపట్టి చినుకులు పడుచుండఁగా తనతండ్రికి తలనొప్పి వచ్చుటచేత నుపచారములు చేయుచున్న తల్లి మొదలైనవారి నేమఱించి లఘుశంకకుపోవు మిషమీఁద వీధిలోనికి వచ్చి యాచిన్నది మామనుష్యునితో తాను వచ్చుటకు సిద్ధముగా నున్న సంగతిని తెలిపెను. అతఁడు వెంటనే యాచిన్నదానిని వెంటఁ గొని బైలుదేఱి, కొంతదూరము పోయినతరువాత తానావఱకు తీసి కొనిపోయిన బట్ట లాచిన్నదానికి కట్టి పురుషవేషమువేసి, పగలు చూచుకొనివచ్చిన మాఱు మూలదారిని గాడాంధకారములో వానలో తడియుచు పరుగెత్తి, కొంతదూర మాచిన్నదానిని నడిపించియు కొంత

దారి మెత్తుకొని మోచియు తెల్లవాఱునప్పటికి రెండామడలు నడచి, అక్కడ బండిచేసికొని మఱునాడు పగలు రెండుజాములవేళ నామెను మాయింటికిఁ జేర్చెను.

ఆచిన్నది యిల్లుదాటిన నాలుగైదునిమిషములకెల్లను తల్లి మొదలైన వారామెతరలిన సంగతి కనిపెట్టి చుట్టుపట్లవెదక నారంభించిరి. ఆమె యిందు నిమిత్తమే పోయినదని వారు గ్రహించి బంధువులతోడను పొరుగువారితోడను పరుగెత్తి యన్నిదారులను వెదకి యెందునుగానక తిరిగివచ్చిరి. అప్పుడు వారందఱును న్యాయవాదులతో నాలోచించి తమ నగలెత్తుకొని పాఱిపోయినదని దొంగతనపు నేరము నారోపించి యుచిన్నదానిమీఁద పోలీసువారివద్ద ఫిర్యాదుచేసి యామెను పట్టుకొనుటకయి యీరాత్రియే వారంటు పుట్టించిరి. ఆవారంటు నిచ్చినది మామిత్రుఁడైన గుమ్మడిదల మనోహరముపంతులుగారే. ఆయన వారంటు పట్టుకొనిపోయెడుభటునితో ముందుగా కాకినాడకుపోయి నాలుగైదుదినము లక్కడనుండి రామకృష్ణయ్యగారి యిండ్లలో దేనిలోనైన నాచిన్నది దాచఁబడినదేమో విచారించి యక్కడలేదని రూఢిగా తెలిసినపిమ్మటనే రాజమహేంద్రవరమునకు పోవలసినదనిచెప్పి, రహస్యముగా నాకాదినమునఁ దెలియునట్లు మనుష్యునిఁబంపెను. నాకీవర్తమానము పాఠశాలలో నుండఁగా మఱునాటి మధ్యాహ్నము తెలియవచ్చినది. ఆసమాచారము తెలియరాఁగానే నేను సెలవుగైకొని వారంటు తప్పించుటకయి పోలీసు సూపరింటెండుగారి కార్యస్థానమునకు పోఁగా, ఆయన కాకినాడకు పోయినట్లు తెలిసినది. అప్పుడింటికివచ్చి చిన్నదానిని భద్రపఱిచి, పోలీసిన్స్పెక్టరును గనిసికొని నేను మరల వచ్చుపర్యంతమును చిన్నదానిని వారంటుమీఁద పట్టుకొనకుండునట్లు దిట్టపఱిచి, వెంటనే బండిమీఁద ధవళేశ్వరము పోయి పడవయెక్కి మఱునాటి మధ్యాహ్నమునకు కాకినాడచేరితిని.

అక్కడ విచారింపగా సూ్యపరింటెండెంటు ఉప్పుకొటారులను పరీక్షిం చుటకయి పెనుగుదురు గ్రామమునకుపోయినట్లు తెలిసినది. అప్పుడు చింతమఱింత యెక్కువయయి భోజనములేని విచారమును మఱచి పెనుగుదురు పోవుటకయి ప్రయత్నించుచుండగా, పోలీసు సూ్యపరిం టెండెం టంతకుముందే మరలవచ్చి కాలువలోని తమ పడవలోనున్న ట్టును గంటసేపటిలో చామర్లకోటకు పోవనున్నట్టును, వర్తమానము తెలిసినందున, ఆయెండలో పరుగెత్తుకొనిపోయి సాయంకాలము నాలుగు గంటలవేళ కాలువమీదిపడవలో దొరగారిని సందర్శించి నంగతి విన్న వించితిని. అతడాచిన్నదానిని పట్టుకొనకుండ పోలీసుద్యోగస్థుల కుత్త రువు పంపెదనని చెప్పి నన్నుపంపివేసెను. ఇక పెండ్లికొమారుని తీసికొని పోవలసినపని యొకటి మిగిలియున్నది. అందుచేత నే నాయనవద్దనుండి తిన్నగా హిందూపాఠశాలకుపోయి యక్కడ నుపాధ్యాయుడుగానున్న యాతనిని కలిసికొని నావెంట రమ్మని పిలువగా అతడీయభియోగ వార్తను వినుటవలనను జనులవలని భీతివలనను కొంతజడిసి నావెంట రాకుండుటకయి కొన్ని సాకులుచెప్ప మొదలుపెట్టెను. కాని, నేనన్ని టికిని తగిన పరిహారములు చెప్పి, పాఠశాలనుండియే తిన్నగా నే నాతనిని పడవవద్దకు బలవంతముగా తీసికొనిపోయి నాగదిలో కూరు చుండబెట్టుకొనగా, తన్నప్పుడు విడిచిపెట్టవలసినదని నతడనేకవిధ ముల ప్రార్థించియు నేను పూనికను విడువనంచున నామాట తీసివేయ లేక నాతోవచ్చి మఱునాడు తెల్లవారినతరువాత తాను తొడుగు కొన్న యంగీయు తలగుడ్డయు నుత్తరీయమును నాగదిలోనేయుంచి గురుశంకకు పోయివచ్చెదనని నాతోచెప్పి మేడపాడుదగ్గర పడవదిగి వెనుకకు పారిపోయెను. నేనుమాత్రము నాడు మధ్యాహ్నమ రెండుగంటలకు రాజమహేంద్రివరముచేరి, ముందుగా తంతివృత్తాంత కార్యస్థానమునకుపోయి పెండ్లికొమారుని చర్యను కాకినాడలోని

లచ్చిరాజుగారు మొదలైన మిత్రులకు తంత్రీసుఖమునఁ దెలిపి యింటికిఁబోయి మూడవనాఁడు అపరాహ్ణమైనతరువాత మూడుగంటలకు భోజనముచేసి, అప్పుడే రామకృష్ణయ్యగారు మొదలైన మిత్రులకందరికిని వరుని మరలఁ బంపుటనుగూర్చి యుత్తరములు వ్రాసితిని. పెండ్లికుమార్తెమీఁది యభియోగ మామె వివాహము చేసికొనఁబోవుచున్నదన్న ద్వేషముచేత తెచ్చినదయినట్టు కనఁబడుచున్నందున, ఆమెను పట్టుకొనవలదని పోలీసువారికి స్యూపరింటెండెంటు వద్దనుండి వెంటనే యుత్తరువువచ్చెను. తరువాత కాకినాడకు మనుష్యులనుబంపి పెండ్లిజరగకుండఁ జేయుటకయి వివిధమాయోపాయములను పన్నిచున్న విరోధుల ప్రయత్నముల కన్నిటికిని ప్రతిక్రియలుచేసి యిదే సమయమని పెండ్లికొమారుని బాధింపనెంచిన ఋణప్రదాతల చేతుల నుండి యాతని విముక్తునిఁజేసి పెండికొమారితను జూచి మాటాడిపోవుటకయి తుదకాతనిని రాజమహేంద్రవరమునకు మరల రప్పించితిమి. ఈతనిని ఋణవిముక్తునిఁ జేయుటకయి యప్పుడిచ్చిన యిన్నూరురూపాయలు. పెండ్లికొమార్తె యిల్లువిడిచిన మఱునాఁడు పెద్దాపురములోనివారు మేము యుక్తవయస్సు రానిపిల్లను సంరక్షకుల వశములోదొంగిలించుకొనిపోతిమని నేరము మోపి యనుగతదండవిధాయకుని యొద్ద మూమీఁద నభియోగము తెచ్చిరి. ఆదండవిధాయి యీయభియోగము విచారణకువివాహ సంబంధమున వచ్చినట్లు కనఁబడుచున్నదని మండల దండవిధాయకునకుఁ దెలుపఁగా నతఁడాయభియోగమును తనయొద్దకు రప్పించుకొని విమర్శకయి సంయుక్తదండవిధాయకుని యొద్దకు రాజమహేంద్రవరము వంపెను. నేను రాజకీయవైద్యుని (Doctor) మాయింటికి పిలిపించి యీయనచేత వధువును పరీక్షింపించి యీయనవలన వధువు పదునారేండ్లు దాటినదని నిర్ణయపత్రమును (Certificate) పుచ్చుకొంటిని. పెండ్లికుమార్తెతల్లి మొదలగు బంధు

వులు మాయింటికివచ్చి యేడ్చియు కేకలువేసియు బెదరించియు బ్రతి
మాలియు బుద్ధులుచెప్పియు వాగ్దానములుచేసియు వధువును మరలఁ
దీసికొనిపోవుటకయి నానావిధముల పాటుపడిరిగాని వారి ప్రయత్నము
లన్నియు విఫలము లైనందున వారు నిరాశులయి వెనుక మరలవల
సినవారయిరి.

ఈసమయమునందు మాకు సహాయులయి యుండిన లక్ష్మీ
నరసింహాముగారు సెలవుమీఁద బందరులో నుండిరి; గవర్నరు
గారు చెన్నపురమునుండి వచ్చి విశాఖపట్టణమునకు మా పని
మీఁదనే పోవలసినవా రయిరి. లోకములో కష్టములమీఁదనే
కష్టములు సంప్రాప్తము లగును. ప్రథమవివాహముచేసికొన్న గోగుల
పాటి శ్రీరాములుగారికిని భార్యకును సరిపడలేదనియు, తల్లి యా
చిన్నదానిని తనతోడఁ దీసికొనిపోవ సిద్ధముగా నున్నదనియు, ఆపు
టకయి వెంటనే సాధనము లాలోచింపవలసినదనియు, పెద్దాపురపువధు
వును తీసికొనివచ్చుటకయి మేము చేసినకృషి విఫలమయిన కాల
ములో విశాఖపట్టణములోని మిత్రులయొద్దనుండి నాకుత్తరములును
తంత్రీవార్తలును వచ్చినవి. వరుఁడు మొదటినుండియు పట్టణములో
నుండి నాచేత శిక్షితుఁడయి యింగ్లీషు విద్యాభ్యాసముచేసిన నవనాగ
రికుఁడు; వధువు మొదటినుండియు పల్లెలలో గ్రామ్యజనులలో నుండి
విద్యాగంధములేక మోటుదేశములో పెరిగిన మృగప్రాయురాలు.
ఇట్టి యీయుభయులకును ప్రతివిషయములోను భిన్నాభిప్రాయము
కలిగి యైకమత్యము లేకపోవుచుండఁగా నింతలో తల్లి కూతురివద్దకు
వెళ్లి యాపెపక్షమయి యల్లుని దమకు దానునిగాఁ జేసికొనవలెనని
వివాదములాడుటచేత తగవు లంతకంతకు హెచ్చి కాపురము చెడిపోవు
నంతటి దుస్థితికివచ్చెను. విద్యాధికుఁడైన వరునకిచ్చి వివాహము
చేయుటవలన నీప్రథమదంపతు లెంతో సుఖవంతులగుదురని నేను
భావించితిని. తానొకటి తలఁచిన దైవమొకటి తలఁచును. నేను

ముట్టమొదటనే యీచిన్న దానిని వివాహము నిమిత్తమయి నావద్దకు వచ్చుచుండిన యొక మోటు వానికిచ్చి వివాహముచేసియుండినపక్షమున, ఆదాంపత్యము నిజముగానే సుఖవంతమయి యుండియుండును. విశాఖపట్టణమునుండి తంత్రీవార్తలు వచ్చిన సమయమునందే చెన్న పట్టణమునుండి తొమ్మిదిలు దేఱుచున్నామని గవర్రాజుగారు నాకు తంత్రీవార్తను బంపిరి. నేను వెంటనే కాకినాడకుఁబోయి యీయన యోడదిగెడు దినమున వంతెనవద్ద వేచియుంటిని. ఆదినమున పొగ యోడ కాకినాడచేరుటకు మిక్కిలి యాలస్యమయినది. మధ్యాహ్నము రెండుగంటల కాయన యోడదిగి పడవలో తీరముచేరునప్పటికి, నేనొ డ్డుననుండి యీయనను కలిసికొని విశాఖపట్టణమునుండి వచ్చిన లేఖ లను తంత్రీవార్తలనుఁజూపి శ్రీరాములుగారికిని భార్యకును పొందుపఱు చుటకయి విశాఖపట్టణము వెళ్ళవలసియున్నదని చెప్పితిని. చిరకాలము భార్య మొదలయినవారిని విడిచియుండి యిల్లెప్పుడుచూచి బంధు మిత్రాదులతో నెప్పుడు సల్లాపసౌఖ్యము ననుభవింపఁగలుగుదునా యను నాత్రిముతోనుండియు, ఆవఱకు రెండుదినములనుండిభోజనము లేకయు ధార్తుఁడై యుండియు, నామాటకు మాఱుపలుకక తానుతెచ్చి నవస్తువులను నాకప్పగించి, మరల పడవనెక్కి యోడదగ్గఱ కైదు మైళ్ళు సముద్రముమీఁదపోయి వచ్చినయోడలోనే విశాఖపట్టణమున కాయనవెళ్ళెను. పరార్థమయి స్వసుఖత్యాగమిట్లుగదా చేయవల యును! విశాఖపట్టణముచేరి దంపతులను సమాధాన పఱిచుటకయి తామక్కడనుండి యెప్పటి సమాచారములప్పుడు నాకు తెలుపుచుండిరి.

ఇచ్చట పెండ్లికొమారుఁడు మామీఁద వచ్చియున్న వ్యవ హారముయొక్క పర్యవసానము తేలువఱకును వివాహమును నిలుప వలసినదని నన్నుకోరుచుండెను. అంతట వరునియొక్క యన్నగారు రాజమహేంద్రవరమువచ్చి మంచిమాటలచేత నాతనిని తీసికొని పోవ

లెనని యెన్నో యుపాయములు చేసెనుగాని నాముందటి నాతనియూహా యములు నఫలములయినవికావు. అటుతరువాత వివాహమగువఱకును మరల పాఠిపోకుండ పెండ్లికుమారునిని కంటికి రెప్పవలె నొకరు విడిచి యొకరముకాచి, 1882-వ సంవత్సరము అక్టోబరునెల 22-వ తేదిని బహు కష్టముమీఁద మూడవ వితంతు వివాహముచేసి యీశ్వరానుగ్రహముచేత నిర్వహింపఁగలిగితిమి. ఈవివాహమునకు మాకు మొదటి వివాహమునకంటెను పదిరెట్లు ప్రయాస మెక్కువయయినది. మొదటివలెనే యిప్పుడును రక్షక భటులు మాయిల్లు కావలికాయవలసి వచ్చెను. విశేషవ్యయముచేసి యీ వివాహమును మొదటి దానికంటెను నధికవైభవముతో జరపితిమి. అంతధనవ్యయచేసినను, ఇంత మంది రక్షక భటులు కావలికాచినను, ఊరేగింపు ఉత్సవసమయమున దాయుధపాణులయి యారక్షక భటులు పల్లకిచుట్టును నిండియున్నను దుష్టులు కొందఱు పెండ్లిపల్లకిమీఁద రాళ్ళువిసరిరి. పిమ్మట మాప్రతిపక్షులు తెచ్చిన యభియోగము విమర్శమీఁద డిసెంబరునెలలో కొట్టుపడిపోయినది. విమర్శసమయమునందు పెండ్లికొమారితతండ్రి మాకావఱకు వ్రాసియిచ్చిన యుత్తరమును జూపఁగా, తన్ను గదిలోపెట్టి కొట్టెదమని బెదరించి యాయుత్తరమును బలవంతముగా వ్రాయించి పుచ్చుకొంటిమని చెప్పెను. అభియోగము కొట్టుపడిపోయిన తరువాత నతఁడు మాయింటికివచ్చి క్షమార్పణముచేసి, యీవ్యవహారము నిమిత్తమయి రాజమహేంద్రవరములో నుండవలసి వచ్చుటచేత తనకు పదిరూపాయ లప్పయ్యెనని చెప్పఁగా నేనాపది రూపాయలు నిచ్చివేసితిని. వివాహనిర్వర్తన విషయమయిన యేర్పాటులుచేసిన మిత్రులు మొదటి వివాహమునకు వలెనే భోగముమేళమును కుదిర్చి నాకు తెలియకుండ ముందుగా రెండురూపాయ లిచ్చిరికాని యీవివాహకార్యనిర్వహణమంతయు పూర్ణముగా నాచేతిలోనే

యున్నందున ఊరేగింపు సమయమునందు సహితము బోగము మేళము లేకుండఁజేసితిని. ఈ వివాహముతోనే ప్రతిపక్షులగర్వము సగమడఁగెను గాని తరువాత జరిగిన నాల్గవ వివాహముతో వారికి పూర్ణముగా గర్వభంగమయినది. ఈవివాహావార్తను మిత్రులకును పత్రికలకును తంతీర్ముఖమునఁ దెలుపుట కయి నేను పెండ్లినాటిరాత్రి 15 రూపాయలు వ్యయపెట్టితిని. ఈసుభవార్త తెలియఁగానే 24-వ తేదిని గవర్నరుగారు విశాఖపట్టణము నుండి నాకిట్లు వ్రాసిరి—

"ప్రియమిత్రుఁడా!

ప్రార్థించుచున్నాను. నాహృదయపూర్వకములైన సన్నిహాభినందనముల నంగీకరింపుఁడు. చక్కగా చేయఁబడినది. ఈశ్వరునకు వందనములు. నాసంతోషమనిర్వాచ్యమైనదిగానున్నది. ఓర్పు సమస్త కష్టములను గట్టెక్కించునుగదా! కొందఱు మిత్రులు నిరాశనుపొందిరి. వారు మఱివివాహములు జరగవని తలఁచిరి. వారికముందు వివాహములు జరగుట యసాధ్యమని భావించిరి. వారికందఱికిని మీరిప్పుడాశాభంగము ననుకూలముగా కలిగించినారు. సంస్కారప్రియులని చెప్పఁబడువారియొక్క నిష్పాక్షపట్యమును పరీక్షించుటకయి మఱియొక శోధనవచ్చినది. ఈయవకాశమువలన లాభమును పొందుటకయి మీరు తప్పిపోరని కోరుచున్నాను. అథమ మందఱిని తాంబూలములకైనను పిలువుఁడు. వారిని మీరీవరకే పిలిచియుండనిపక్షమున, వివాహానంతర మునైనను చేయవేఁడుచున్నాను. పయియాదివారమున నిర్ణయింపుఁడు. మనబలమును మరల కుదురుపఱుచుటకు మనశక్తిలో నున్న సమస్త సాధనములను మనము ప్రయోగించి చూడవలెను. మనము సంగీతసభను పెట్టవలెను. ఆదివారమునాఁడుగాని యంతకుముందుగాని యీశ్వరేచ్ఛ యున్నయెడల నేను మీతోనుండెదను. పయి బుధవారమునాఁడికక్కడి కొక పొగయోడ వచ్చునని నే ననుకొనెదను.

ఆదినమున కాకపోయినను గురువారము నాఁడది యిక్కడనుండును. సర్వదయాళుఁడైన యీశ్వరుఁడు మీపర్యత్నములకు జయముకలిగించునుగాక! ఏదివ్యతిరేకముగానున్నను, ఈపక్షమీశ్వరునిచేత నంగీకరింపఁబడిన పక్షమున విజయమునొందునని మనము దృఢముగా నమ్మియుండవచ్చును.''*

ఈవివాహమయినతరువాత అక్టోబరు 24-వ తేదిని కలకత్తానుండి యీశ్వరచంద్రవిద్యాసాగరులవారిట్లువ్రాసిరి

"దేశముయొక్క మీభాగములో మూడవ బ్రాహ్మణ వితంతువుయొక్క వివాహనిర్వహణమును గూర్చిన సమాచారమునకై నేను మీకెంతయు నుపకార స్మృతి కలవాఁడనై యున్నాను. ఇక్కడి వితంతు వివాహవిహితులు ఈశుభవర్తమానమువలన మిక్కిలి సంతోషమునుపొందియున్నారు. అదృష్టహీనలైన దుఃఖభాగినుల పక్షమున

---

* "Vizagapatam, 23rd October 1882.

Dear Friend,

Pray, accept my most sincere and warm congratulations. Well done! Thank God! My joy is inexpressable. You see patience surmounts all difficulties. Some friends dispaired. They thought no more marriages would take place. They thought it was impossible to perform any more marriages. Now you have agreeably disappointed all those. Here is another trial to test the sincerety of the so-called sympathisers. I hope you will not fail to make the most of this opportunity. Invite all for betalnut at least. If you *have not invited them already* pray do so after the marriage. Let next Sunday be the day. You see we must try all the means in our power to recruit our strength. You must have a singing party. On or before next Sunday I shall be with you God willing. A steamer is due here next Wednesday I suppose. If not she will be here on Thursday. May the All-Merciful God crown your efforts with success! We may rest assured in spite of anything that if the cause is approved by God, it will succeed."

వీరేశలింగముయొక్క పరోపకార ప్రయత్నములకు నిరంతరవిజయము కలుగును గాక యనుట.

మీసుహృదుడ్డైన యీశ్వర చంద్రశర్మయొక్క సమాహిత ప్రార్థన.** కలకత్తానుండి యీశ్వర చంద్ర విద్యాసాగరులవారును, బొంబాయినుండి మహాదేవగోవింద రానెడిగారును, నాతోడనప్పుడప్పు డుత్తరప్రత్యుత్తరములను జరపుచు శాస్త్రవిచార విషయమున నాసం దేహమ్ములను దీర్చుచు నాకెంతోసాయము చేయుచుండెడివారు.

ఈవఱకు జరగిన వివాహములు మూఁడును లౌక్యులుగా నుండు నియోగిబ్రాహ్మణులలోను మాధ్వబ్రాహ్మణులలోను జరగినవి. వైదికులలో మాత్ర మింతవఱకు జరగనందున వారది గొప్ప ప్రతిష్ఠగాఁ జెప్పుకొనుచు తమవారిలో నట్టి వివాహములు చేయించుట సాధ్యమని దంభములు పలుకుచువచ్చిరి, కాకినాడలో నుత్తమవైదికకుటుంబమునందు జననమొంది చదువుకున్న యొకబాలవితంతువుండెను. వెంకటప్పయ్యగారు వెనుకమాటాడినది యీచిన్నదాని యన్నగారితోనే. ఈచిన్నది వివాహములు జరగుచుండుట విని తాను గూడ వివాహముచేసికోవలెనని మనస్సులో నెంతో యభిలాషపడుచుండెను. ఆచిన్నదాని యింటియొకటి నున్నయింటిలో తంజావూరి చెలపతిరావుగారను నొక పెద్దమనుష్యుఁడు కాపురముండెను. ఆయ

---

* "Calcutta, 24th October, 82.

My dear sir, I am very much obliged to you for the information respecting the celebration of marriage of the third Brahmana widow in your part of the country. The friends of the marriage of Hindu widows here have been exceedingly delighted by this happy news.

May uniform success attend your benevolent exertions on behalf of the unhappy sufferers is the earnest prayer of

K. VIRESALINGAM ESQ.,
Rajahmundry.

Yours sincerely,
ISWARA CHANDRA SARMA.

నకు మండలకర్గ్రాహికార్యస్థానములో లేఖకోద్యోగము. ఆయన వితంతు వివాహములయందు విశేషాభిమానముకలవాఁడగుటచే జాలి పడి యాచిన్నది యొంటిగా తమయింటికివచ్చినప్పుడు వివాహవిషయమైన ప్రసంగము తీసికొనిరాఁగా నామె తనయభీష్టమును దెలియఁబఱిచెను. ఆచిన్నదాని విషయమై పనిచేయవలెనని యీయననే మేమును గోరితిమి. ఆయన యీవఱకే తాను పనిచేయుచున్నట్లు చెప్పి మాప్రార్థన నంగీకరించెను. ఆచిన్నదియొకనాటి ప్రాతఃకాలము నందొంటిగా నున్నప్పుడాయనని కలిసికొని, ఆరాత్రిపెండ్లివారు తమవీధినుండి యూరేగునప్పుడు తనకీపలకు వచ్చుట కవకాశముకలుగుననియు, అప్పుడు తన్ను తీసికొనిపోవునట్లేర్పాటు చేసినపక్షమున రాజమహేంద్రివరము వెళ్లుదుననియు, చెప్పెను. ఆయన యట్లే చేసెదననిచెప్పి యప్పుడే మూడవ వివాహముచేసికొన్న మామిత్రునితో గలిసికొని పల్లకినిబోయీలను సిద్ధముచేసి, చీఁకటిపడ్డ తరువాత పల్లకినొక సంకేతస్థలమునందుంచునట్లేర్పాచేసి, చిన్నదానిని పల్లకివద్దకు తీసికొని పోవనియమించిన మనుష్యుని ముందుగా నాచిన్నదానికి చూపెను. ఆరాత్రి తొమ్మిదిగంటల కొకచోట నద్భుతమైన గారడి విద్య (Magic) చూపఁబడునని ప్రకటనపత్రికలురాఁగా, చెలపతి రావుగారు దానిని పొగడి ప్రోత్సాహపఱిచి యాచిన్నదానియన్నను మేనమామలను దానినిపోయి చూచుట కొడఁబఱిచెను. ఆయన తాను ముందుగా భోజనముచేసి వారియింటికిఁ బోయి తొందర పెట్టి యెనిమిదిగంటలకే భోజనముచేయించి వారిని తనవెంటఁ గొని గారిడీవిద్య ప్రదర్శించు స్థలమునకుఁబోయెను. నాటివివాహము శ్రీపైడా రామకృష్ణయ్యగారి యింటనే. సుమారు రాత్రి పదిగంటల వేళ పెండ్లియూరేగింపు వారియింటిముందునుండి సాగెను. నియమింపఁబడిన మనుష్యుఁడును పెండ్లిపల్లకితో నూరేగింపునకు ముందే నడచు

పండెను. పల్లకియు సంకేతస్థలమున సిద్ధముగా నుంచఁబడెను. పెండ్లి పల్లకి తమయింటిముందుకు రాఁగానే లోపలివారు గుమ్మముముందట నిలుచుండి వేశ్యలనృత్యగానములను చూచుచుండఁగా, ఆచిన్నది సందడిలో వెలుపలికివచ్చి తనరాకకయి యెదురుచూచుచుండిన మనుష్యుని వెంట నడిచి పల్లకిలోఁగూరుచుండెను. తత్క్షణమే పల్లకిమోచువా రా చిన్నదానినిగొని బైలుదేఱిరి. తెల్లవారునప్పటి కాకస్మికముగా పల్లకి వచ్చి మాగుమ్మములోదిగఁగా మేమాచిన్నదానిని లోపలికి తీసికొని పోయి భద్రముగా నుంచితిమి. చిన్నది కాకినాడ విడువఁగానే తృతీయ వివాహవరుఁడైన రామారావుగారు నాకు తంత్రీవార్తను పంపిరి. పెండ్లి పల్లకి తమ గుమ్మముదాటి దూరముగా పోయినతరువాత నాచిన్నదాని తల్లి మొదలయినవారు లోపలికిఁబోయి చిన్నది కనఁబడకపోఁగా వేరు పట్టిపిలిచి యిందునందువెదకి తొందర పడసాగిరి. కొంతసేపటికి మగ వారు గారడీవిద్యనుచూచి యింటికివచ్చి స్త్రీలవలన జరిగినసంగతివిని యూచిన్నది రాజమహేంద్రివరమే పోయినదని నిశ్చయించిరి. ఆచిన్న దాని యన్నగారును మేనమామలును కొందఱుబంధువులును లౌక్యో ద్యోగములలోనుండి పరిబలులుగానున్నవారు; పినతండ్రులు మొదలైన వారుకొందఱు యజ్ఞాదికృతువులుచేసి పండితులనిపించుకొనుచున్న శిష్టసంపరిదాయములోని వారుగానున్నారు. ఆచిన్నదాని మేనమామ లారాత్రియే రాజమహేంద్రివరములో తహశీల్దారుగానున్న తమ బంధువైన తణికెళ్ళ జగన్నాధముగారికిని పోలీసువారికిని తంత్రీవార్తలు పంపిరికాని వారెవ్వరును జోక్యము కలిగించుకొనక యూరకుండిరి. మఱునాఁడు పడవమీఁద బైలుదేఱి చిన్నదానియన్నయు తల్లియు మేనమామలలో నొకరును రాజమహేంద్రివరమునకు వచ్చి బంధువుల యింటదిగి మూడవనాటి మధ్యాహ్నము మాయింటికివచ్చిరి. చిన్న దానితల్లి కొంతసేపు రోదనముచేసి కొమార్తెను తమవెంటరమ్మని

బహువిధముల బతిమాలుకొనెనుగాని చిన్నది వారికోరిక చెల్లింపక స్థిరచిత్తురాలయి నిరాకరించెను. అన్నగారేమియు మాటాడక తలవంచుకొని నిలుచుండెను. మేనమామ నన్ను చాటునకుపిలిచి మంచివరుని విచారించి వివాహము చేయవలసినదని చెప్పి, అంతమూర్ఖముగా నిరాకరించుచున్నదానితో సిగ్గులేక యేలమాటాడెదవని యప్పగారిపైని కేకలువేసి యప్పను మేనల్లునిని వెంటఁగొని మాయిల్లు వెడలిపోయెను. ఈ చిన్నదానికి వివాహముచేయ నుద్దేశించి యీమె యన్నగారావలకు నాతో ననేకపర్యాయములు మాటాడి యుత్తరములువ్రాసినవాఁడేయైనను, బహిష్కారపత్రికలు వచ్చినతరువాత జడిసి వెనుగతీసి తాను కార్యముచేయుటకు సాహసింప లేకపోయెను. పులవర్తి శేషయ్యయను నొకవైదిక విద్యార్థియుండెను. అతఁడా సంవత్సరము సర్వకలాశాలాప్రవేశపరీక్షకు పోయియుండెనుగాని ఫలితమింకను తెలియలేదు. అతఁడు పరీక్షానంతరమున నన్నగారియొద్దకు గ్రామాంతరము పోయియుండఁగా మనుష్యునిబంపి యాతనిని పిలిపించి యీచిన్నదాని నాతనికి 1883-వ సంవత్సరము జనవరినెల 3-వ తేదిని వివాహముచేసితిమి. ఈ వివాహమునాటికి లక్ష్మీనరసింహముగారు బందరునుండి తిరిగి వచ్చినవారయి సహాయులయిరి. ఈవరుఁడు శుద్ధశ్రోతియవంశమునందు పుట్టి వైదికవృత్తియందున్నయన్నలకు తండ్రినికలవాఁడు. దేశాభిమానముకలవారయి యిట్టి ప్రజాక్షేమకరములైనకార్యములయం దుత్సాహముకలిగి సర్వవిధముల నాకు సహాయులుగానుండిన విద్యార్థులలో నితఁడొకఁడు; తరువాత పదవితంతువివాహముచేసుకొన్న నల్లకొండ కోదండరామయ్యగారింకొకఁడు. ఇటువంటివిద్యార్థుల కనేకులకు పాఠశాల జీతములు మొదలయినవిచ్చి యనేకవిధముల సాయము చేయుచుండెడివాఁడను. ఈయిరువురును తల్లిదండ్రులు స్వజాతికన్యలను కుదిర్చి వివాహములుచేయఁ బ్రియత్నించినప్పుడు చేసికోక నిరాకరించిన ధైర్య

శాలులు. ఇట్టివారనేకులుండిరి కాని వారిలో నెవ్వరును తరువాత వితంతు వివాహములను చేసికొన్నవారు కాకపోవుటచేత వారినామము లిందుదాహరించుట యనావశ్యకము. ఆకాలమునందు విద్యార్థులు మాకు చేసినసాయమును నేనెన్నటికి మఱువఁజాలను. ఈవిద్యార్థులలో కొందఱు లోకోపకార కార్యార్థమయి యగ్నిహోత్రికులో దూకుమన్నను దూకుటకు వెనుకతీయని వారుండిరి; వా రేయర్థరాత్రికున నెంత దూరమునన్నను యేగామునకుఁబోయి యెవ్వరితోమాటాడి యేకార్యమును చేసికొని రమ్మన్నను మాఱుమాటాడక చెప్పినట్లు చేసికొనివచ్చుచుండిరి. ఇటువంటివారి తోడ్పాటువలననే మేమనేక కార్యములు నిర్విఘ్నముగా నిర్వహింపఁగలిగితిమి. ఇట్లుకష్టముమీఁద నిర్వహింపఁబడిన యీ రెండువివాహములకు నత్యాశ్చర్యపడి పైడా రామకృష్ణయ్యగారు మొదలైనమిత్రులు మాకనేకాభినందన పత్రిక లనుబంపిరి. రామకృష్ణయ్యగారి యభినందనలేఖలలో నొకదానినుండి కొన్నిపంక్తులిచ్చట నుదాహరించుచున్నాను.—"ఈయభినందనపంక్తి లనుమీకు రాత్రి 11 గంటలకు వ్రాయుచున్నాను.....
(చిన్నమనుష్యులైన) మీరును గవరాజుగారును మనయమ్మత సాహసికమిత్రుఁడైన బి. యే. బి. యల్. లక్ష్మీనరసింహముగారి సాహాయ్యమను డాలుతో పరివాహమునకు విరోధముగా పోరాడుచు బ్రహ్మాండమైన పనిలో విజయమొందినారు. దేవునకు వందనములు. దేవుఁడు మీకందఱకు తోడుపడును. నావృదయవాంఛలకొన్నిటితో మీకొఱకీలేఖవ్రాసితిని. ఓవీరేశలింగముగారూ! మీపేరును స్థాపించి యీపరిపంచములో ముందుకు దానిని శాశ్వతము చేసియున్నారు. దేవుఁడు మీకు మంచి యారోగ్యమునియ్య ప్రార్థించుచున్నాను.**

** I am writing you these congratulating lines at 11 O,clock in the *Night*. * * *

You and Gavarrazu Garu (the *little* men) have succeeded a monstrous thing fighting against the current with the aid of the

ఈనాలవవివాహమయిన పిమ్మట ప్రతిపక్షులు తమప్రయత్నములవలన కార్యము లేదని తెలిసికొని నిరుత్సాహులయి ప్రత్యక్షముగా బాధించుటకును కార్యవిఘాతముచేయ పాటుపడుటకును మానుకొని యుపాపరులు కాసాగిరి. ఆవలకు వీరు నాప్రాణములకు సహిత మెగ్గతలఁచిరి. పిండిబొమ్మలు చేసి వానికోళ్ళలో ముళ్లుగ్రుచ్చి పసుపుతోను పిండితోను మ్రిగ్గులుపెట్టి రాత్రులు మావీధిగుమ్మములుందు పెట్టుచుండిరి. వీధిలో చేసిన యీప్రయోగముల వలన ప్రయోజనము కలుగకపోఁగా రాత్రులు నిచ్చెనలువేసికొని మాదొడ్డిలోనికే దుమికివచ్చి దొడ్డిలోనున్న దానిమ్మచెట్టునకే యీపిండిబొమ్మలను కొబ్బరికాయ ముక్కలను కట్టఁదొడఁగిరి. తెల్లవాఱినతరువాత మాముదాయింతి ములోని పనివాండ్రు కొబ్బరిముక్కలను తినుచువచ్చిరి. శత్రువు లెన్ని మారణ కర్మలుచేసినను భగవదనుగ్రహమువలన నేను సిగపువ్వువాడక యథాప్రకారముగానే తిరుగుచుంటిని. నాకును గవర్రాజుగారికిని బాల్య మిత్రుఁడయిన గాడేపల్లి సుబ్బయ్యగారు కొన్నిమాసములక్రిందట నన్ను చూచుటకయి మాతోటకు వచ్చినప్పుడు వెనుకటి సంగతులు ముచ్చటించుచు పగలు సహితము నేనొంటిగా వీధిలోనికిపోయి యసలినప్పుడు నేను తిరిగి యింటికివచ్చువఱకును నాకేమియపాయము సంభవించెనోయని భయపడు చుండెడివారమని చెప్పిరి.

బాలవితంతువులతోను వితంతువుల సంరక్షకులతోను మాటాడి వారిని ప్రోత్సాహపఱిచి సంస్కార వ్యాపనముచేయ నిమిత్తమయి నెల కెనిమిదిరూపాయలు జీతమేర్పఱిచి సంపర వెంకన్నగారిని నియ

---

shield of our admirably bold friend B.A. B.L. A. Lakshminarasimham Garu. Thank God. God will help you all. With a few of my heart's wishes, I wrote this note for you, You Veerasalingam Garu, you have established your name and immortalized it in this world to come. *Pray* God give you good health."

ించితినని చెప్పితినిగదా! ఆయన యీవితంతువుతో మాటాడితి ననియు, ఆవితంతువుతో మాటాడితిననియు, ఈ సంరక్షకుని పోత్సాహ పఱిచి యొప్పించితిననియు, ఆసంరక్షకుని పోత్సాహపఱిచి యొప్పించి తిననియు, చెప్పుచు అక్టోబరు నెలనుండి నావద్ద మూడునెలలుజీ తము పుచ్చుకొనెను. ఆవితంతువుమాట యీవితంతువుమాట యటుండగా పదునెనిమిదేండ్ల ప్రాయముగల యీయనకూతు రైన తనయింటి వితంతువే నాలవ నెలలో మాయింటికి పరుగెత్తుకొని వచ్చి తనకు పతిభిక్షపెట్టుమని నన్ను వేడుకొనెను. తండ్రియైన సంపర వేంకన్నగారు కొమారిత వెంటనే మాయింటికి పరుగెత్తుకొనివచ్చి విల పించుచు, మరల తన కొమారితను తనవెంట బంపివేయవలసినదనియు తనకు వంటచేసిపెట్టుటకు వేఱు దిక్కులేదనియు నన్ను వేడుకొనెను. వంటచేసి పెట్టుటకు వేఱొక పనికత్తైనను కుదుర్చుకోవలసినదనియు లేకపోయినయెడల నుద్యోగములో నున్న కొడుకువద్దను కోడలివద్దను నుండవలసినదనియు హితముచెప్పి పనినుండి తొలగించి కొమారితను మాయింటనే యుంచుకొని యీయన నొక్కనిని మాత్రమే పంపివేసి తిని. ముంజులూరి వెంకట్రామయ్యగారు ప్రాయశ్చిత్తము చేసికొని కుటుంబసహితముగా వెడలిపోవునప్పు డిరువదియేండ్లవయస్సుగల తనతమ్ముని మాయింట దిగవిడిచిపోయిరి. నేనాతనిని మాముద్రాక్షర శాలలో నక్షరములుకూర్చుపనిలోపెట్టి నెలకాఱురూపాయ లిచ్చుచుం టిని. గోపాలమను పేరుగలయీతఁడు తనకు వివాహము చేయవలసినదని పలుమాఱు నన్ను తొందర పెట్టుచుండెను. అతని కెనిమిదిరూపాయలు జీతముచేసి, నాలుగవవివాహమయిన యిరువదియేడు దినములకనఁగా 1883-వ సంవత్సరము జనేవరి నెల 30-వ తేదిని కొత్తగావచ్చిన వితం తువు నాతనికి పెండ్లిచేసితిని. ఆసంవత్సరము గోదావరి పుష్కరసంవత్స రము. ఆవఱకు తలవెంట్రుకలున్న బాలవితంతువులను సంరక్షకులు రాజ

మహేంద్రవరము తీసికొనివచ్చి గోదావరీ తీరమున శిరోజమును తీయించి విహాపిణులులను చేయుదురు. ఆయాచారమును బట్టి పదు నేడేండ్లు యీడుగల యొకవైదిక వితంతువును తల్లియు నన్నగారును రాజమహేంద్రిపరమునకు తీసికొనివచ్చి గోదావరియొడ్డుననున్న సత్రి ములోదిగి యుండిరి. ఇంక తెల్లవాతీన శిరోజములు తీయింతురనంగా నారాత్రియెట్లో యూచిన్నది తనవారి నేమఱించి తప్పించుకొనివచ్చి నన్ను శరణుజొచ్చెను. పూర్వభర్త యుపాధ్యాయోద్యోగములో నుండినవాడే యయినను. తన ప్రస్తుతావస్థనుబట్టి తానెంత బీదవాడుగా నుండిన వానినైనను వివాహము చేసికొన సంసిద్ధురాలనయి యున్న దాననని యూచిన్నది నన్ను దీనముగా వేడుకొనెను. మా ప్రాతపురో హితుడైన రామసోమయాజులు ప్రాయశ్చిత్తము చేయించుకొని పాతిపోగా, విధురుడైన చెలుకూరి నారాయణమూర్తియను నతని పురోహితునిగా నేర్పఱుచుకొంటిమి. అతడు తిన్నగా మంత్రిములు వచ్చినవాడు కాకపోయినను మేమతనితోడనే గడుపుకొనుచుంటిమి. ఆదినమున 23 సంవత్సరముల ప్రాయముగల యూతనిమేనల్లుడొకడు అమలాపురమునుండి రాజమహేంద్రవరము మీదుగా కాకినాడకు పోవుచు మేనమామను చూడబోయెను. మేనమామ మేనల్లుని వితంతు వివాహముచేసికొమ్మని ప్రోత్సాహపఱుపగా నతడందునకంగీకరించెను. క్రొత్తగా నొకవితంతువు వచ్చినదని విని మాపురోహితుడామెను తానైనను వివాహముచేసికోవచ్చుననియు, తనకు సహాయుడుగా నుండునుగాన మేనల్లునికైనను వివాహము చేయవచ్చుననియు, ఆలోచించి తన మేనల్లుని వెంటబెట్టుకొని మధ్యాహ్నము నావద్దకువచ్చి తన యభిమతమును దెలుపగా, నేనాచిన్నదానికే వారి నిరువురను జూపి, యితడు పురోహితుడు రెండవ యతడు వంటబ్రాహ్మణుడు వీరిలో నెవ్వరినైన పెండ్లిచేసికొనుట కిష్టమున్నదాయని యడిగితిని.

డుచు వాడైనందున రెండవ యతనినే వివాహము చేసికొనెదనని యామెచెప్పెను. నేనువెంటనే శతమానములుచేయించి యారాత్రియే వారికి వివాహముచేసితిని. వివాహమూడిన యతనిపేరు చేబోలు వెంకయ్య. ఆఅవదియైన యీవివాహము 1883-వ సంవత్సరము మార్చి నెల 16-వ తేదిని నడచినది. వరుడావఱకు అమలాపురములో న్యాయ వాదిగానున్న పేరి విస్సయ్యగారివద్ద వంటబ్రాహ్మణుడుగా నుండెను. ఆన్యాయవాది స్థలనిధిసంఘములో సభికుడుగానుండి రెండుదినములలో కాకినాడలో జరగబోయెడు సభకు తాను వెళ్లునప్పటికి వంటచేసి సిద్ధముగా నుంచుటకయి యొకదినము ముందుగా తనబ్రాహ్మణునిబంపెను. ఆబ్రాహ్మణుడు నాటియుదయమున పగలు పదిగంటలకు రాజమహేంద్రవరములో పడవదిగి మేనమామను చూచి సాయంకాలము కాకినాడపడవకు పోవలెననితలచుకొని వచ్చెనుగాని యింతలో కళ్యాణముతోసికొని వచ్చినందున గోదావరీక్షేత్ర మహిమబట్టి బ్రహ్మచారిగా వచ్చినవాడు గృహస్థుడుగా మాఱుట తటస్థించెను. విస్సయ్యగారు కాకినాడ మఱునాడుచేరి యింట వంటప్రయత్నము లేకపోగా మా వంటబ్రాహ్మణుడు రాలేదాయని యచ్చటివారిని విచారించెను. వారు గతరాత్రియే రాజమహేంద్రవరములో మీబ్రాహ్మణుని పెండ్లియైనదని చెప్పగానద్భుతపడి, సభముగిసిస్వగ్రామమునకుబోవునప్పుడు మాయింటికివచ్చి నన్నుచూచి వధూవరుల నాశీర్వదించిపోయెను. అయిదవ వివాహమునకు వంటబ్రాహ్మణుడు లేచిపోగా నాభార్యయే గోదావరిగుండి నీళ్ళు మోచుకొనివచ్చి వంట మొదలైన పనులెల్లను స్వయముగాచేసి యెంతోకష్టపడవలసినదయ్యెను. ఈకార్యములయందు నావలెనే నాభార్యయు బద్ధాదరముకలదయి సర్వకష్టములను సంతోషపూర్వకముగా సహించి నన్నునుసరించుచు సహధర్మచారిణి యన్నపేరన్వర్థము చేయుచుండెను. నాభార్యయొక్కయానుకూల్యమే లేక యుం

డిన యెడల నేనిన్ని కార్యములను నిరంతరాయముగా నిర్వహింప లేక
యుందునేమో! ఈవివాహము వంటలు మొదలైనవి చేయఁగలిగిన
శ్రోత్రియబ్రాహ్మణునకే చేసి వంటబ్రాహ్మణులవలని బెదరింపులను
తప్పించుకోఁగలిగితిమి. బ్రాహ్మణులలో వివాహములు తఱచుగా జర
గుచుండుటవిని యొక వైశ్యవిధంతువు తనకొమార్తయైన పదేండ్ల
యీడుగల బాలవితంతువును దీసికొనివచ్చి పరిణయము చేయవలసినదని
నాపాదములమీఁదఁ బడవైచెను. వివాహము చేసికొనెదనని యీవ
ఱకే నావద్దతిరుగుచున్న యిరువదియేండ్ల యీడుగల బోడా శ్రీరాము
లనుకోమటిచిన్న వానికిచ్చి యీచిన్నదానిని 1883-వ సంవత్సరము
ఏప్రిల్ నెల 11-వ తేదిని వివాహముచేసితిని. ఏడవదియైన యిదియే
మొదటినైశ్య విధంతువివాహము. మూడవదియైనమాధ్వ వివాహము
జరగినప్పుడు పల్లకిచుట్టును రక్షకభటులు గావలియున్నను రాళ్ళురువ్విన
కాలము పోయి, ఏడవదియైన యీకోమటి వివాహము జరుగునప్పటికి
ఒక్కవిద్యార్థులయొక్క సాయముతక్క రక్షకభటులయొక్కసాహాయ్య
మక్కఱలేకయే దంపతులను రాత్రివేళ వీధులగుండ నిర్భయముగా
నూరేగింపఁగలిగిన కాలమువచ్చినది.

ఈ ప్రకారముగా నెలకును రెండేసి నెలలకును రాజమహేంద్ర
వరములో వెంబడి వెంబడిగా వివాహములు జరుగుచుండుటచూచి, చెన్న
పురములోనిమామిత్రులు పల్లె చెంచలరావుపంతులుగారును దివాక
బహద్దూరు రఘునాథరావుగారును వివాహము లెల్ల రాజధానిలో
నొకమూల నున్న రాజమహేంద్రవరములో జరగుటకంటె కొన్ని
యైనను రాజధానిలోనే జరగుట యధికాభ్యర్థనీయమగుటచేత నొకటి
రెండు వివాహములను చెన్నపట్టణములో జరప వలసినదని నన్నుసి
రామకృష్ణయ్యగారిని కోరిరి. నేను వారి యాజ్ఞనుశిరసావహించి వారి
యభీష్టమును చెల్లించుటకు కృతనిశ్చయుఁడనై సాధ్యమైనయెడల నొక

ిద్దఱు వధూవరులను సమకూర్చి చెన్నపట్టణములో వివాహము చేయు టకు ప్రయత్నించెదనని వారిపేర ప్రాసితిని. రాజమహేంద్రవరము లోని బ్రాహ్మణవిద్యార్థి యొకడు క్రొత్తగా పెండ్లి చేసికొని కాల ధర్మము నొందెను. ఆతని యప్పగారు మాయింటి సమీపముననే కాపురముండి యప్పుడప్పుడు మాయింటికి వచ్చుచుండెను. ఆమె నొక సారి మృతమ్మునిభార్య యెక్కడనున్నదని యడుగగాగా గుంటూరు మండలములోని యొకపల్లె యందున్నదనిచెప్పి, తనమఱదలుమాతృమే కాక మఱదలి చెల్లెలుసహితము విధవయయ్యెనని చెప్పెను. వారికి వివాహముచేయింపరాదా యని నేనడుగగా తనకు ప్రయాణ వ్యయములను కొంత బహుమానమును ఇచ్చెడు పక్షమున పిల్లలతల్లితో మాడాడి యామె నిచ్చటికి తీసికొనివచ్చెదనని చెప్పెను. నేనందున కంగీకరించి దారిబత్తెమున కియ్యగా నామె నాతోచెప్పినట్లు తల్లిని గొనివచ్చెను. తల్లితో మాటాడి యామె యంగీకారమును బడసియామెను మరల గుంటూరు సమీపముననున్న వల్లూరికి పంపి యిద్దఱువితంతు కన్యలను బిలిపించితిని. రెండు సారులు వెళ్ళినందుకును తల్లి వారిని వెంటఁబెట్టుకొనివచ్చి నందు నకును నలువదిరూపాయలయినవి. వితంతువులను తీసికొనివచ్చుట కయి ప్రయాసపడిన యామెకు దారిబత్తెముతోడ కూడ నలువది రూపాయలనిచ్చితిని. తనకు చలపతిరావను నతఁడొకఁడును, బేతవూడి పరికాశరావను నతఁడొకఁడును ఇద్దఱు వరులావఱకే మాయింటనుండిరి. ఈబాలవితంతువులలో పెద్ద చిన్నదాని వయస్సు పండ్రెండేండ్లు; ఆమె చెల్లెలి వయస్సుపదేండ్లు. ఈ వధువుల నిద్దఱిని గాయెద్దనున్న వరులకిచ్చి చెన్నపట్టణములో వివాహముచేయ నిశ్చ యించి అక్కడి మామిత్రద్వయమునకు నీశుభవార్తను దెలిపి, యిద్దఱు వరులు వధువులు పురోహితుఁడు వంటబ్రాహ్మణుఁడు మొదలైన

వారిని వెంటఁబెట్టుకొని భార్యా సహితముగా పొగయోడ నెక్కుటకు నేను కాకినాడకు వెళ్ళితిని. రఘునాథరావుగా రావఱకే తమ స్వశాఖ వారు వంటచేసినఁగాని తాను భోజనముచేయనని నాపేరఁ వ్రాసిరి. అందు చేత వంటచేయుటకయి నేను కాకినాడలో నున్న మాధ్వదంపతులను గూడఁ బ్రియాణముచేసితిని. నాయుత్తరమందగానే చెంచలరావు పంతులుగారు రఘునాథరావుగారియుత్తర మందు వఱకును రావలదని కాకినాడకు తంతీవార్తను బంపిరి. అందుచేత మేము నాటి పొగ యోడను విడిచిపెట్టి వారముదినములు కాకినాడలో నిలువవలసి వచ్చినది. రఘునాథరావుగారి యొద్దనుండి వచ్చిన యుత్తరమిది—

"మైలాపురము, 28-వ మెయి 1883. నాప్రియమైన అయ్యా!

మీ యుత్తరములందిన మీఁదట సమాజ సభ్యులయొక్క విశేష సభను మేము సమకూర్చితిమి. సభకువచ్చిన 30 సభ్యులలో 18 బ్రాహ్మణులుగా నుండిరి. వారందఱును వివాహమునకువచ్చి తాంబూలములు పుచ్చుకొనుట కిష్టముగా నున్నారు. భోజన విషయమయి నిశ్చయముగా శూద్రసభ్యుల కాక్షేపణ లేదుగాని, అది మనకంత యుపయోగముగాదు. బ్రాహ్మణ సభ్యులలో నెఱవేర్పఁ సులభము గాని పరశురాములమీఁద తప్ప భోజనముచేయుట కిష్టులుగా నున్నవారత్యల్పసంఖ్యాకులు. ఈసంగతులనుబట్టి మదాసులో వివాహము జరపుట అవివేకమయినట్లు మాకు కనఁబడుచున్నది. అయినప్పటికిని కొంచెముమంది వచ్చుటతో పనిలేదని మీరు తలఁచెదు పక్షమున, మీరురావచ్చును. మేమిల్లుసులభముగా కుదర్పఁగలము."*

---

* " Mylapore, 28th May 1883.

My dear sir,

On the receipt of your letters, we convened an extra-ordinary meeting of the members of the Association. 30 members attended of whom 18 were brahmins. They are all willing to

ఈ యుత్తరము రాగానే నేనీ వివాహములను చెన్నపట్టణము లోనే చేయ నిశ్చయించుకొనియున్నాను గనుక వెంటనే యిల్లు కుదుర్చ వలసినదని ప్రత్యుత్తరము వ్రాసి, జూన్ నెల 2-వ తేదిని "పదుముగ్గు రము నేటి భూమ నాకలో బైలుదేఱుచున్నాము. ఇల్లుకుదుర్చుడు" అనితంత్రీవార్తనంపి, మేము పదుముగ్గురమును నాటిసాయంకాలమున పోయెడి పొగయోడలోనే చెన్నపట్టణమునకు బైలుదేఱితిమి. దారిలో గాలివానవచ్చుటవలనను, ప్రతికూలవాయువులవలనను, 4-వ తేది ప్రాతఃకాలమున నాఱేడు గంటలకు చెన్నపురి రేవు చేరవలసిన భూమనాక మధ్యాహ్నము రెండు గంటలకు చేరెను. మాకొఱకోడలోని కెవ్వరును రాలేదు; మేమే పడవ మాటాడుకొని యొడ్డున దిగితిమికాని యక్కడ సహితము మానిమిత్త మెవ్వరును వేచియుండలేదు. ఇల్లు కుతుర్చిరోలేదో, మేమేమి చేయవలెనో, ఎక్కడకు పోవలెనో, తెలిసినదికాదు. అందుచేత మావారినందఱిని అక్కడనే నిలిపి నేనొకడను దాని సమీపముననే యున్న చెంచలరావుపంతులుగారి కార్యస్థానమునకుపోయి మాయవస్థను దెలిపితిని. ఆయన యద్భుతపడి రఘునాథరావుగారు తీరమున మీ నిమిత్తము మనుష్యుల నుంచలేదాయని యడిగి, జరగినపనికి మిక్కిలి నొచ్చుకొని, క్షమార్పణము చేసి, రఘునాథరావుగారి యింటిప్రక్కనే యిల్లు కుదుర్చబడెనని

---

attend the marriage and take betel-nut. As regards dining, of course, Sudra members have no objection which is not of much use to us. Of the Brahmin members very few are willing to dine but on conditions which it is not easy to secure. Under these circumstances, it seems to us that it would be unwise to celebrate the marrige at Madras. If you, however, think that the scanty attendance is of no consequence, you are welcome and we can easily arrange for a house.

Yours truly,

R. RAGOONATH ROW.

చెప్పి, ఆయింటికి మమ్మ్మఁ గొనిపోవుటకయి యొక భటుని నిచ్చెన. మేను గుఱ్ఱపుబండ్లు మాటాడుకొని మైలాపురము చేరితిమికాని యిల్లు చేరునప్పటికి కాయింటికి బైట తాళము వేయఁబడి యుండినది. పంతులుగారు పంపిన భటుఁడుపోయి బీగము తీసికొనివచ్చి వీధితలుపు తెఱిచెను. ఆయిల్లు విశాలమైనదేకాని యింటివారిలో నెవ్వరో చెడ్డ నక్షత్రమందు మృతినొందుటనుబట్టి కొన్ని నెలలనుండి పాడుపఱుపఁబడియుండిన దగుటచేత గబ్బిలములపెంటతోను ఎలుకలు త్రిప్పినమంటి రాసులతోను వాసన్నాముకాకుండెను. మేమంగడికి పంపి వస్తుసామగ్రిని తెప్పించుకొని యిల్లు బాగుచేసికొని వంటచేసికొని భోజనములు చేయునప్పటికి రాత్రియెనిమిదిగంటలయినది. చెంచలరావుపంతులుగారు తమ కార్యస్థానమునుండి తిన్నగా మాయింటికివచ్చి మాతో మసమాచారము విచారించి యరగంటసేపునాతో మాటాడుచుఁ గూరుచుండి తమయింటికిఁబోయిరి. నారాకవిని మఱునాటినుండి నన్ను చూచుటకయి మిత్రులు మొదలైనవారు రాఁదొడఁగిరి. వారు వివాహమెప్పుడని యాత్రముతో నడుగుచు రాఁగా నెనిమిదవతేదిని జరగవచ్చునని చెప్పుచు వచ్చితిని. వచ్చిననాఁడు రఘునాథరావుగారి దర్శనము కాలేదు. మఱునాటి పొద్దున వారి దర్శనము చేయుటకయి పోయితినిగాని వాకిటనున్న భటులు సమయముకాదని చెప్పినందున వెనుకే మరలవలసిననాఁడనయితిని. రెండవనాఁడు మరల చూడఁబోయినప్పుడు వారి భటులు రాయలవారు జపములో నున్నారనియు చూచుటకు సమయముకాదనియు నన్ను లోపలికిపోకుండ వారించినందున నాఁడును వచ్చినదారినే మరల మా యింటికిఁబోయితిని. ఇట్లు రెండుదినములు వృథాకాలహరణమయ్యెను. మూఁడవనాటి ప్రాతఃకాలమున నసఁగా 7-వ తేదిని నేనెప్పటియట్ల వారిదర్శనార్థమరుగఁగా కావలిభటులు వెనుకటి సాకులనే చెప్పిరికాని యీసారి తప్పక చూచి

నాటాడి మఱిరావలెనని నిశ్చయించుకొని వచ్చితిని. గనుక వారి మాటలను గణనచేయక తిన్నగా లోపలికిపోయి మేడయెక్కి వారు కూరుచుండు స్థలముచేరితిని. వారు నన్నుచూచి తమ పీఠమునుండిలేచి యెదురుగావచ్చి నన్నుఁగొనిపోయి యుచితాసనమునందుఁ గూరు చుండఁబెట్టి నాక్షేమము విచారించి గౌరవించిరి. వారు నారాకను తామువింటిమనియు తొందరపనులుచేత మూడు దినములనుండియు నన్ను చూడలేకపోయినందుకు చింతిల్లుచుంటిమనియు నుపచార వాక్యములు పలికి క్షమార్పణముచేసిరి. నేనామాటలయందు దృష్టి యుంచక వచ్చిన కార్యవిషయమునందుకొని రేపటిదినము వివాహము జరపుటకు నేను నిశ్చయించుకొంటిననియు ఆహ్వానపత్రికలను వారి పేరఁబంపుట కిష్టపడనియెడల నాపేరనే పంపెదననియు, స్పష్టముగాఁ జెప్పితిని. వారించుకసేపాలోచించి కాగితమును కలమును గైకొని యాహ్వానపత్రికను వ్రాసి క్రింద తమచేవ్రాలుచేసి నాకుచూపి నేనుండఁగానే దానిని ముంద్రింపించుటకయి పొరుగున నున్న తమ ముద్రాయంత్రమునకుఁ బంపిరి. పోయినపని యగుటచేత నేను వారిని వీడ్కొని యింటికి వచ్చితిని. చెంచలరావు పంతులుగారు మాయింటికి మైలుదూరములోనుండినను ప్రతిదినమును మాయింటికివచ్చి నాతో మాటాడిపోవుచునే వచ్చిరి. రఘునాథరావుగారు ముద్రింపఁబడిన యాహ్వానపత్రికలను గొన్నిటిని నాయొద్దకుఁబంపిరి. వానిని చూడఁగా క్రింద వారిపేరు కానఁబడలేదు; ఆపత్రిక వివాహమునకు విజయం చేయు టకు సమాజమువారిచే నెల్లవారును గోరఁబడుచున్నారని పేరులేకుండఁ బ్రకటింపఁబడినది. పట్టణములోని వృత్తాంతపత్రికలకును మిత్రులకును గుమనుష్యులకును వారే యాహ్వానపత్రికలకును బంపిరి. పందిళ్లు వేయించుట, కదళీస్తంభములను తోరణములను కట్టించుట, పెండ్లికి గావలసిన సమస్తసంభారములను సమకూర్చుట, మొదలైనవాని నన్ని

టిని రఘునాథరావుగారే తమ మనుష్యులచేత చేయించిరి; వంటకు గావలసిన పాత్రసామగ్రిని భోజన పదార్థములను పుష్కలముగా సమకూర్పించిరి. చెన్నపురి చేరినతరువాత పెండ్లికూఁతుల తల్లి తన రెండవ కొమారితను పరికాశరావుగారికిచ్చి పెండ్లిచేయుట కంగీకరింపనందున నొక్క వివాహము మాత్రమే చెన్నపట్టణములో జరగినది. వితంతు వివాహము జరగుటకు చెన్నపట్టణములో నిదియే ప్రథమమగుటచేతను, ముందుగానే వార్తాపత్రికలలో నెల్లఁ బ్రకటింపఁబడి యుండుటచేతను, ఈవివాహమునకు జను లపరిమితముగా వేడుక చూడవచ్చిరి. పట్టణములోని పెద్దమనుష్యులు సహిత మెవ్వరు నెఱుఁగనంత విశేషముగా దయచేసి, యమితోత్సాహమును గనఁబఱిచిరి; అనేకులు వధూవరులకు కట్నములు చదివించిరి. లగ్నసమయమున కట్నములక్రింద వచ్చినవి పదునేడుబట్టలు. నాటిరాత్రి జయప్రదముగాను పోత్సాహకరముగాను లగ్నము నడచినందునకు సంతోషించి రఘునాథరావు గారు వృద్ధులయినను మరల యౌవనము పొడచూపిన వారివలె నపరిమితోత్సాహముతో సందడించుచు నాలుగుదినములును శుభకార్యము నత్యంత జయప్రదముగా జరపించిరి. మహా వైభవముతో దంపతుల నొక రాత్రి యూరేగించిరి; ఒక దినము వధూవరులను కచ్చాలేశ్వరుని యాలయమునకుఁ గొనిపోయి వారిచేత నభిషేకముచేయించిరి. కావలసిన యేర్పాటులన్నియు దివ్యముగా చేయఁబడినందున కెల్ల వారును నానందభరితులైరి. భోజనములకు సహాత్తము విద్యార్థులనేకులును సంస్కార పక్షావలంబులైన యితరులు కొందఱు వచ్చిరికాని రఘునాథరావుగారు మొదలైన పరిముఖులెవ్వరును రాలేదు. వంట చేయుటకయి మాధ్వదంపతులనే తీసికొనివచ్చితిని గాన భోజనమునకు రావచ్చునని రఘునాథరావుగారితో విన్నవించితినిగాని వారు తాము తమబంధువుల యిండ్లసహాత్తము భోజనములు చేయుచుండలేదనియు

ోజనములు చేసినంతమాత్రముచేత కలిగెడు ప్రయోజన మేదియు లేదనియు సెలవిచ్చి నాప్రార్థనను మన్నింపవైరి. దీనిని పత్రికలలోఁ బ్రకటింపవలసినదని యుత్సాహవంతులైన సంస్కారోత్సక తరుణ వయోవంతులు నన్ను బలవంతపెట్టిరిగాని వారికోరికకు నేనంగీకరింప లేదు. ఈవివాహమునకు చెన్నపురిలోనైన 850 రూపాయలును గాక వేయింటిలో మిగిలిన 150 రూపాయలును రఘునాథరావుగారు నాకిచ్చిరి. ఈప్రకారముగా 1883-వ సంవత్సరము జూన్ నెల 8-వ తేది నారంభింపఁబడిన యీవివాహమహోత్సవము పండ్రెండవ తేదితో సంతోషకరముగా సమాప్తమయినది. వివాహమునకు దయచేసిన రావు బహద్దరు ఆర్కాటు నారాయణస్వామి మొదల్యారిగారు బెంగుళూరుకు రావలసినదని. నన్నాహ్వానము చేయఁగా నేనొక్కఁడనువెళ్ళి యుండులో నుపాధ్యాయులుగానున్న గోపాలస్వామయ్యగారింట దిగి దండులో నొకటియు పట్టణములోనొకటియు వితంతువివాహమునుగూర్చి రెండుపన్యాసములు చేసితిని. అప్పుడు బెంగుళూరిలో నుండిన యాఱు వేల నియోగులందఱును నొకచోటఁగూడి నన్నుఁబిలుచుకొనిపోయి చందన తాంబూల పుష్ప మాలాదులతో నన్ను సత్కరించిరి. నేనక్కడ రెండుదినములుండి మిత్రులను వీడ్కొని మరల చెన్నపట్టణమునకువచ్చి మావారల నందఱిని వెంటఁబెట్టుకొని ధూమనౌకమీఁదపోయి స్వస్థానమును సురక్షితముగాఁ జేరితిని. ఈవఱకు జరగిన వివాహము లన్నిటిలో దీనికే యధిక వ్యయమయినది. చెన్నపట్టణములో వ్యయపడిన రు 850 లు గాక రాకపోకలకు ప్రయాణముకింద రు 331 లయినవి; తరువాత పెండ్లికొమారితకు మూన్యము విడిపించియిచ్చుట కినుమాలు రూపాయలయినవి; గుంటూరికావలనున్న వల్లూరునకు వెళ్ళి యీసంబంధమును కుదిర్చిన యామెకు రు 40 లిచ్చితిమి; పెండ్లికొమారిత తల్లి రెండుసారులు వల్లూరు వెళ్ళి వచ్చినందునకు పెండ్లికూఁతులను

తెచ్చినందునకును రు 40 లయినవి; పెండ్లికొమారితకు పెట్టినన గ్గి
కిన్నాఱు రూపాయలయినవి. అన్నియుఁగలిసి యీ వివాహమునకు
మొత్తముమీఁద 1671 లు కర్చుపడినవి.

మేము రాజమహేంద్రవరములో చేరిన రెండు మాసములలో
పల ననఁగా 1883-వ సం॥ ఆగష్టు నెల 13-వ తేదిని రెండవకోమటి
వివాహము జరగినది. ఈవివాహము చేసికొన్నయత్తఁడు లక్ష్మీనరశిం
హముగారి కాశ్రితుఁడయి యీయన సభ (Court) లో బత్తెపు
బంట్రౌతు (Batta Peon) గా నుండుటచేత, ఆయనకోరిక ననుసరించియే
యీతనికీవివాహము చేయఁబడినది. ఇది తొమ్మిదవ వివాహము. మఱి
నాలుగునెలలలోపల ననఁగా 1884-వ సంవత్సరము జనేవరు నెల 5-వ
తేదిని నల్లగొండ కోదండరామయ్యగారి దయిన పదవ వివాహము
చేసికొన్న పులవర్తి శేషయ్యగారును, దేశాభిమానమును ధైర్యో
త్సాహములను పరోపకారచింతయుఁ గలవారయి నాకు తోడుపడిన
విద్యార్థులలోనివారని నేను వీరినొక్క-సారికంటె నెక్కు-వగా శ్లాఘించి
యుంటినిగాదా! పులవర్తి శేషయ్యగారు వివాహమయిన సంవత్సరము
నందే ప్రవేశపరీక్షయందు తేఱుటచేత నేఁతనికి నెలకు పండ్రెండేసి
రూపాయలచొప్పున జీతమిచ్చుచు బట్టలు పుస్తకములు మొదలైనవి
వేఱుగా నిచ్చుచు నిప్పటికి సంవత్సరమునుండి ప్రథమశాస్త్ర పరీక్షకు
చదివించుచుంటిని. 1883-వ సంవత్సరము డిసెంబరునెలయందొక
వృద్ధవైదిక వితంతువు నావద్దకు వచ్చి తనసంరక్షణములో పదుమూ
డేండ్ల ప్రాయముగల వితంతువైన మనుమరాలున్నదనియు, తల్లిదం
డ్రిలు లేని యాచిన్నదానికి వివాహముచేయుటకయి తనకభిలాషయు
న్నదనియు, వివాహానంతరమున తానుగూడ మనుమరాలియొద్దనే
యుండెదననియు, నాతోఁజెప్పెను. నేను పులవర్తి శేషయ్యగారిని
వెంటనిచ్చి ప్రయాణవ్యయములకు కొంత సొమ్మిచ్చి యామెతోఁ

పాడ తాటిపాకకు పంపితిని. పిల్లను ముత్తవతల్లిని రాత్రివేళ నొరులె ఱుగకుండ తీసికొని రావలసి వచ్చినందునను ఇతరులకు వెల్లడికాకుండ వారివస్తువులను మోసికొనివచ్చుటకై యాకుగ్రామములో కూలి వానిని సంపాదించుట కష్టమైనందునను, లేశమైనను సంశయింపక దురభిమానమును విడిచి కార్యసాధనమే ముఖ్య ప్రయోజనముగా చూచుకొని తానే కావడిని కొన్ని కోసులదూరము మోచుకొని వచ్చి యీశేషయ్యగారే వారిని మాయింటికిఁదెచ్చి యొప్పగించెను. ఇప్పుడు కోదండరామయ్యగారికిచ్చి వివాహము చేయఁబడినది యీ చిన్నది. వరుఁడైన కోదండరామయ్య ప్రథమశాఖవాఁడు; వధువు వైదికశాఖాసంభవ. శాఖాభేదము విచారింపకచేసిన వివాహములలో నిదియే మొదటిది. ఇంతవఱకును జరగినవివాహములన్నియు నియోగులలో నియోగులకును, మాధ్వులలో మాధ్వులకును, వైదికులలో వైదికులకును, కోమట్లలో కోమట్లకును, శాఖాభేద మతిక్రమింపక జరుపఁబడుచు వచ్చినవి ప్రథమవివాహము చేసికొన్న దంపతుల కొక్కరికిఁ దక్కఁ తక్కినవారికందఱికి కాపురములుండుటకు గృహము లీయఁబడుచు వచ్చినవి. మొట్టమొదట నిన్నీసుపేటలో కొనఁబడిన యింటిలో దక్షిణభాగము రెండవ వివాహముచేసికొన్న రాచర్ల రామచంద్రరావుగారికిని, ఉత్తరభాగము నాలవవివాహము చేసికొన్న పులవర్తి శేషయ్యగారికిని, ఇయ్యఁబడినవి. మూఁడవ వివాహముచేసి కొన్న తాడూరి రామారావుగారికి సూర్యరావుపేటలో నొక గృహ ముకట్టించి రామకృష్ణయ్యగా రిచ్చిరి. అయిదవవివాహము చేసికొన్న ముంజులూరి గోపాలకృష్ణయ్యగారికి శేషయ్యగారి యింటిపక్కను కొత్తగా కట్టింపఁబడిన యిల్లియ్యఁబడినది. ఇన్నీసుపేటలో ముంజు లూరి వారివద్ద స్థలముకొని కట్టించిన యింటిలోని దక్షిణభాగ మెనిమి దవ వివాహముచేసికొన్న తణుకు చెలపతిరావుగారి కియ్యఁబడినది;

ఉత్తరభాగ మాతని మఱదలికి వివాహమైనప్పుడిచ్చుటకు నిలువయుం చబడినది. మాయింటి సమీపమున కొనఁబడిన పేరి చయినులుగారి యింటిలోని యుత్తరభాగ మాఱువ వివాహముచేసికొన్న చేబోలు వెంకయ్యగారికిని, దక్షిణభాగము పదవ వివాహము చేసికొన్న నల్లగొండి కోదండరామయ్యగారికిని, ఇయ్యఁ బడినవి. ఏడవ వివాహము చేసికొన్న బోడా శ్రీరాములుగారికి రామకృష్ణయ్యగారు కాకినాడలోని తమయిండ్లలో నొకదానినిచ్చిరి. తొమ్మిదవ వివాహము చేసికొన్న సలాది రామయ్యగారికి రామకృష్ణయ్యగారు కాకినాడలో నొకతాటాకుల యిల్లిచ్చిరి. కోదండరామయ్యగారప్పు డిరువదిరూపా యల జీతముగల యుపాధ్యాయ పదమునందుండి నందున సమాజము నుండి ధనసాహాయ్యమును కోరనక్కఱలేని స్థితిలోనుండెను. అయినను వివాహమయిన నెలదినముల కాయన కిందితరగతిలో చదువుకొను చున్న తనపెద్దతమ్ముని నావద్దకుఁ దీసికొనివచ్చి విద్యనిమిత్తము సాయము చేయవలెనని కోరెను. నేను ఫిబ్రవరు నెలలో నాలుగు రూపాయ లిచ్చితిని. అతఁడు మరల మార్చినెలలో వచ్చి యడుగఁగా వెనుకటివలెనే నాలుగురూపాయ లిచ్చితిని; మూడవనెలలోవచ్చి నాలుగురూపాయలు చాలుచుండలేదనియు నెక్కువ యియ్యవలసిన దనియుఁ గోరెను. అప్పుడు నేనేప్రిల్ నెల కయిదురూపాయలిచ్చి, యాయనయెదుటనే నాపుస్తకములో పద్దువ్రాసితిని. అదిచూచి యాతఁడు నాతమ్మునికిచ్చినట్లు వ్రాయుక నాకిచ్చుచున్నట్లు వ్రాయు చున్నాఁ రేమని యడిగెను. మీచేతికిచ్చుచున్నాను గనుక నేనట్లు వ్రాయు చున్నాను. మీతమ్ముని కెందునకనియిచ్చినట్లు వ్రాయను? అని యడిగి తిని. మీరు వివాహముచేసికొనివారికి వారి కియ్యలేదా వీరి కియ్యలేదా యని కొన్ని పేరులుచెప్పెను. అప్పుడు వివాహనిధిలేదుగనుక నాస్తాం తములోనుండి యిచ్చుచుంటిని. ఇప్పుడట్లిచ్చుటకు వీలులేదని బదులు

చెప్పితిని. అట్లయిన నిప్పుడు మంగళగిరి కృష్ణమూర్తికేల యిచ్చు చున్నారని యాయన యడిగెను. చెలపతిరావు మఱిదలిని వివాహము చేసికొనుట కత డొప్పుకొన్నందునను, ప్రవేశపరీక్షితరగతిలో చదువు కొనుచున్నందునను, అతనికిచ్చుచున్నానని బదులుచెప్పితిని. మీ యిష్టము వచ్చినవారికిచ్చి మీ యిష్టమువచ్చినట్లు చెప్పుడురని యాయన గొణుగుకొనుచు వెడలి పోయెను.

అతికష్టపడుచుండుట వలనను, స్వాభావిక శరీరదౌర్బల్యము వలనను, నాదేహస్థితి కొంతచెడి యప్పుడు విశ్రాంతిని కోరునదిగా నుండెను. అందుచేత నేను నరసాపురమునకుఁ బోవఁదలఁచుకొని యక్కడి డిస్ట్రిక్టు మునసబుగానుండిన కొమ్మ్ర రామలింగశాస్త్రిగారికి యిల్లొ టి యద్దెకుపుచ్చుకొని, మాషాఢశాల కేప్రిల్ నెల 20-వ తేదినుండి వేసవికాలపు సెలవు లియ్యఁగానే యియ్యవలసిన వారికందజేకని మెయి నెల జీతములు సహితము ముందుగానే యిచ్చివేసి నాభార్యతోను మేము పెంచుచుండిన శ్రీరాములుగారి శిశువుతోను బైలుదేఱి నరసా పురము వెళ్ళితిని. గోగులపాటి శ్రీరాములుగారు వితంతు వివాహము చేసికొనినప్పటికి ప్రథమకళత్రమువలన నాలుగుమాసముల పురుషశిశు వుండెను. నాయఁదలిగౌరవముచేత తండ్రి యాబాలునకు నాపేరే పెట్టెను. ఆశిశువును మాయొద్దనుంచుకొని పెంచి పట్టపరీక్షయందు కృతార్థుఁడగువఱకును నేనే విద్య చెప్పితిని. నాదెప్పుడును పనిలేక యూరకకూరుచుండెడు స్వభావము గాదు కనుక నరసాపురములో నున్న ప్పుడు సహితము వితంతువివాహపక్షమున పనిచేయుచు నక్కడి సెం ట్రల్ హైస్కూలులో వితంతు వివాహమునుగూర్చి యొక యుప న్యాసమువార్సి మెయి నెల 28 వ తేదిని చదివితిని. నేను నరసాపురము వెళ్ళఁగానే బందరునుండి రాజమహేంద్రవరము వెళ్ళి తిరిగివచ్చిన యీకీర్తింది యుత్తరము నాకందెను—

"అంతరంగికము. మచిలీపట్టణము.

16-వ ఏప్రిల్ 84.

నాప్రియమైన అయ్యా!

ఏవిషయమునుగూర్చియైనను మీ పేర వ్రాయుటకు నేను కలము పట్టినదిదియే మొదటిసారియైనను మనయసహాయులైన వితంతువులను దుఃఖమోచనము చేయుటకయి మీరు పూనినపదమునం దాదరము కలవాడనన్న చిన్న హేతువుచేత మిమ్ము "ప్రియమైన" యను విశేషణముతో సంబోధించెడు స్వాతంత్ర్యమును వహించుచున్నాను.

నాయాదరము నింతకుముందే తెలుపనందుకు మీరు నన్ను క్షమింతురని కోరుచున్నాను. ఈపట్టణములో నేడైనవితంతువివాహము జరపఁబడెడుపక్షమున, వివాహము చేసికొన్న వారికి ఘనమైన ధనసాహాయ్యముతో తోడుపడెడు స్థితియందు మీరున్నారా? ఉన్నపక్షమున నెంతవఱకు? పయిప్రశ్న కుత్తరమును నాకు తెలిపినయెడల, ఈప్రశ్నను నేను మిమ్మేల యడుగవలసెనో యందును గూర్చిన యధికవివరములను మీకుఁ దెలిపెదను. నేనీమండలములోని మండలన్యాయసభ న్యాయవాదిని.

నాపేరు—

చెరువు—సుబ్రహ్మణ్యశాస్త్రి,

డిస్ట్రిక్టుకోర్టు వకీలు, మచిలీపట్టణము.

నాయొద్దనుండి ముందుగా నంగీకారమును బడయువఱకును దయచేసి మీరీలేఖలోని సంగతుల నెవ్వరికిని దెలుపకుఁడు. మీరు నాస్థితి నెఱుఁగ కోరెదు పక్షమున రాజమండ్రి డిస్ట్రిక్టుమునసబు అక్కడ వకీలుగానున్న శిష్టు జగన్నాధశాస్త్రిగారిని అంతకంటె నధిక ముగాక నేనెవరో తెలిసికొనుటకు మాత్ర మడుగవచ్చును. ఈ యుత్త

రములోని సంగతు లితరులకు తెలియఁజేయకుండ నాపరిచితుఁడని మీఁరు తలఁచిన యేమనుష్యునివలననై నను నన్నుగూర్చి యేవృత్తాం తమునైనను మీరు పోగుచేయుటకు నాకాక్షేపములేదు. ఇప్పుడు పడవల సంచారముండి యుండినపక్షమున, స్వయముగా మాటలాడు టకు నేను మీవద్దకు వచ్చియుందును. అది లేకపోయినందున, నేను మీతో లేఖాముఖముగను త్తరములు జరుపవలసినవాఁడనయినాను.”*

వివాహవ్యయములను భరించి వధువున కినూనూఱురూపాయలు నగలు పెట్టెదమనియు, దంపతులు కాపుర ముండుటకయి మునూనూఱు

---

* My Dear, Sir, Masula, 16th April 1884.

I take the liberty of addressing you by the epithet ‘Dear’, tho’ this is the first time that I took my pen to write you on any subject, on the simple ground that I sympathise with you for the step you took for relieving our helpless widows.

You will excuse me. I hope, for my not expressing my sympathy earlier. If any widow marriage were to be performed in the town, are you in a position to help the party with any substantial pecuniary aid. If so, to what extent? If you let me know the answer to the above question I shall let you know further particulars, why I came now to ask of you this question. I am a District Court Vakil of this District.

My Name. Charuvu Subrahmanya Sastri,

District Court Vakil, Masulipatam.

Please don’t disclose the contents of this letter to any body there before you take my previous permission. If you wish to know my status you my ask the District Moonsiff of Rajahmundry and Sistu Jagannadha Sastri Garu, a Vakil there, simply to know who am I and no further. Without letting others know of the contents of this letter, I have no objection for you collecting any information regarding me from any person whom you think that he is my acquaintance.

Had there been canal communication, I would have gone up to you to speak in person. As that is now wanting I am obliged to keep letter correspondence with you.

రూపాయల వెలచేసెడి యింటినిగాని యారొక్కమునుగాని యిచ్చెద
మనియు నేను వ్రాసితిని. ఈప్రకారముగా కొన్ని యుత్తరప్రత్యుత్తర
ములు జరగినమీఁదట తాను వితంతువివాహమును చేసికొనుటకు
సంసిద్ధుఁడనయి యున్నాఁడ ననియు తన బంధువురాలయి ధనికు
రాలయి యున్న యొక తరుణవితంతువును వివాహ మాడుటకు
తామేర్పాటు చేసికొంటిమనియు, తనకు ధనసహాయ్య మక్కఱ
లేదనియు, వివాహముచేసికొనుటకు సంసిద్ధులయియున్న మఱి
యొకవధూవరులకు ధనసాహాయ్యము కావలసియున్నదనియు, ఆయన
వ్రాసెను. అందుమీఁదట మచిలీపట్టణములో నొకటిరెండు వివాహ
ములు జరగు సూచనలు కానఁబడుచున్నవనియు, అక్కడివారు నన్నా
హ్వానముచేసిరనియు, నేనచ్చటికి వెళ్ళవలసినదని మీయభిప్రాయమే మో
తెలుపవలసినదనియు, ఆలోచన యడుగుచు నేను పైడా రామ
కృష్ణయ్యగారికి వ్రాసితిని. ఆయన నాలేఖకు ప్రత్యుత్తరముగా
1884-వ సం॥ మే నెల 20-వ తేదిని కాకినాడనుండి నాకిట్లు వ్రాసిరి.

" కాకినాడ, 20_5_84.

నాప్రియమిత్రుఁడా!

ఆరోగ్యము నిమిత్తము మీరు వెళ్ళియుండిన నరసాపురము
నుండి వ్రాయఁబడిన మీ యుత్తరము నందుకొంటిని. మీరు కొంత
మేలుగా నున్నారని నమ్ముచున్నాను. ఒకటి రెండు వివాహముల
నిమిత్తము మీరు కోరఁబడి నందునమీరు మచిలీపట్టణమునకు వెళ్ళవచ్చు
నేమో యాలోచన చెప్పవలసినదని మీరు నన్నడిగియున్నారు.
అక్కడ పటుద్వేషము విస్తారముగా నున్నందున, అక్కడి పరార్థ
పరులు కష్టములపాలు చేయఁబడుదురని భయపడుచున్నాను.
సొమ్ముతో సహితము తగినంత సాయము చేయువారు మీ కక్కడ
నెవ్వరును లేరు. ఇటువంటి స్థితులనుబట్టి మీయారోగ్యము వచ్చుట

కనుకూలముగా లేదని మీరు వారికి వ్రాసి తెలుపవలెను. వారు తమకు చేతనైనది శక్తికొలఁదిని తామే చేసికొందురు. నేఁడి భయంకరముగానుండి నాకు చెఱుపుచేయుచున్నది. నేను నిర్వేదపడుచున్నట్టున్నాను. కడచిన రెండుమూడు దినములనుండి యది 110 డిగ్రీలున్నది. కాఁబట్టి యేమి చేయవలసినది మీరెఱుఁగుదురు. నామట్టుకు నేను మీ యారోగ్యమునుబట్టి మీరు వెళ్ళవలసినది కాదని తలఁచుచున్నాను, మీచర్య యేమో దయచేసి నాకు తెలుపుఁడు. మీహితుఁడు—పీ. రామకృష్ణయ్య.*

ఈప్రకారముగా మిత్రులుపోవలదని హితబోధచేయుచుండినను, వ్యాధి బాధచేత దుర్బల శరీరుఁడనై యుండియున్నను, ఎండలు దుస్సహములయి యతితీక్ష్ణముగా నుండినను, సంస్కారబీజము నితరస్థలములయందునాటుట కవకాశము కలిగినప్పుడు కృతవ్యవసాయుఁడనయి ఫలము పొంద నపేక్షింపకయుపేక్షించుట ధర్మముకాదని భావించి, రాజమహేంద్రివరమువ్రాసి పురోహితుని రప్పించి, వచ్చుచున్నానని సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి వ్రాసి, బందరుపురమునందలి మిత్రబృందసాహాయ్యముచేత నేను వసించుట కనుకూలమైన యిల్లు

---

* " Cocanada. 20-5-84. My Dear Friend,

I had duly received your letter from Narsapur to which you went for health. I hope you are better. You have asked me to advise you if you can go Masula as you are invited for a marriage or 2. There is such a party feeling there, I fear the philonthrophers there will be put to difficulties; there are none to support in funds even sufficiently; in all such circumstances you should write and tell them that your health does not permit you. They will do their best for themselves. The weather has been fearful and it is acting upon me. I feel quite dejected. The last 2 or 3 days it is 110 degrees. So you know what to do. As for my part I don't think you should go on account of your health. Please let me know what is your procedure. Yours truly P. Ramakistiah,"

కుదుర్చుకొని, మండువేసవికాలములో నిసుకదారిని మోటుబండ్లమీద కుటుంబ సహితముగా బైలుదేఱి జూన్ నెల ప్రారంభమున బందరునకు ప్రయాణమైతిని. త్రోవపొడుగునను జనులు నాయెడల నేనసుకొన్నట్లు ద్వేషము చూపక యనుకూలురుగానే కనబడుచు వచ్చిరి. మేము నరసాపురము బైలుదేఱి మధ్యాహ్నమొక యూరి సత్రము చేరునప్పటికి మాకంటె ముందుగా బండ్లుదిగి వంటచేసికొన్న బ్రాహ్మణకుటుంబమువారు మాచిన్నవాని నన్నము పెట్టుటకయి తీసికొనబోవవచ్చిరి. నేను మాస్థితిని దెలుపగోరి మేమెవ్వరమో యెఱుగుదురాయని యడిగితిని. "ఎఱిగియే పిలువవచ్చితిమి; మేమును మీకంటె కొంచెము ముందుగా బైలుదేఱి నరసాపురమునుండియే వచ్చుచున్నాము" అని వారు బదులుచెప్పిరి. ఆరాత్రి మేము గొల్ల పాలెము చేరగా పలువురు నన్ను చూడవచ్చుటయేకాక యొక పెండ్లి వారు మమ్ము వంటచేసికోనియ్యక మాకు పిండివంటలతో సమస్త భోజనపదార్థములను బ్రాహ్మణులచేత పల్లెములతో బంపిరి. త్రోవలో నెల్లుండినను బందరుపురము మేము చేరునప్పటికి నారాకయంతకు ముందే తెలియుటచేత మహావాయువుచేత కలత నొందబడిన మహా సముద్రమువలె పౌరజనవారధి యంతయు కలగి యల్లకల్లోలముగా నుండెను. తనపట్టణములో గతభర్తృకాపాణిగ్రహణమునకు తాను ప్రథముడనుగా నుండెదనని నావేరవ్రాసిన బ్రాహ్మణధీరడాసంఘో భమునకు సంత్రస్తుడయి బాలవితంతుపరిణయమునాట యటుండగా నేను వెదకుకొనుచు తమయింటికిబోయినప్పుడీవిషయమయి నాతో బహిరంగముగా మాటాడుటకే భయపడి ననొ్నంటిగా చాటునకు గొనిపోయి తా నప్పుడు రోగపీడితుడయి యుండుటచేత వివాహ ప్రయత్న మప్పటికి విడిచితిననియు తాను స్వస్థపడి పునఃప్రయత్నము చేసినప్పుడు నావేర వ్రాసెదననియు జెప్పెను. నేనటితో నిరుత్సా

గూడనయి యాశాభంగము చెందక పట్టణమునకు వచ్చినందుకు కొంత పనిచేసి పోవలెనని వివాహ విషయమునఁ గొన్ని యుపన్యాస ముల నిచ్చుటకు నిశ్చయించితిని. నామొదటి యుపన్యాసమును నేను బసచేసిన శ్రీవల్లూరు జమీందారుగారి విశాలసభాభవనమునందే చేసి తిని. అది యచ్చటి నాప్రథమోపన్యాస మగుటచేత దానిని వినవలె ననన్న కుతూహలముచేతను, నామొగమెట్లుండునో చూడవలెనన్న యభిలాషచేతను, మఱికొన్ని హేతువులచేతను, ఉపన్యాస సమయము నకు ముందే వందలకొలఁది జనులు వచ్చుటచేత సభాభవనమంతయు మనుష్యులతో కిక్కిఱిసిపోయినది. సభాపతులైన నిష్ఠల నరసయ్యగారు మొదలైన బ్రాహ్మణులలోని ప్రసిద్ధపురుషులు కొందఱు తమ శిష్య బృందముతోఁ గూడ వేంచేసి, నాయున్యాసమును సాగనీయక చప్ప టలుగొట్టి యల్లరిచేయ నిశ్చయించుకొనివచ్చి యున్నారని నామిత్రులు కొందఱు నాకామహాపురుషులను జూపిరి. అటువంటిసభలో శాస్త్ర ప్రసంగమును చేయఁబూనుట యవివేకమనియెంచి నేనట్టిపనికి పూనక క్రొత్తగా నరసాపురములో నుపన్యసించి వచ్చుటచేత నందలియుంశము లనే విశేషముగాఁగొని నిర్బంధవైధవ్యమువలనఁ గలుగుచున్న వివిధా నర్థములనుగూర్చియు తత్సాంకర్యనివారణ సాధనములనుగూర్చియు వారు కనియు వినియు నున్న దృష్టాంతములతో తలవంచుకొని నాస్వ భావధోరణిని రెండు గంటలసేపుపన్యసించి వారి హృదయములకు తాఁకునట్లుగా ననన్యగతికలైన యనాథకాంతాపనపుణ్యకార్యము నందు దీక్ష వహింపవలసినదని ప్రార్థించితిని. మొదట నూహించి నట్లెవ్వరును నల్లరిచేయక యెల్లవారును కడవఱకును నాయుపన్యా సమును నిశ్శబ్దముగా వినిరి. జనసమ్మర్దముచేతను, ఆతపతాపముచేతను, నాదేహమంతయు చెమర్చి యాయాసము కలుగఁగా క్రొత్తగాలిలో తిరిగి బడలిక తీర్చుకొనుటకయి నేను మేడమీఁదికెక్కి వీధివైపున

వచారు చేయుచుంటిని. అల్లరిచేయఁ దలఁచుకొనివచ్చినారన్న బ్రహ్మ
ణోత్తములు తమలో తామొవిషయమయియే మాటాడుకొనుచు నడచి
పోవుచు నాకంటఁబడిరి. వారిలోనొకరు లోపలికుండి వీధిలోనికి మెల్లు
దిగుచు "ఈయుపన్యాస మెట్లున్నదిరా?" అని రెండవవారినడిగెను.
"ఇటువంటిపాడు సభలకు మనము రాకూడదు. ఇటువంటిమాటలు
వినుచు వచ్చినయెడల మనబుద్ధికూడ చెడిపోవును" అని యాయన
బదులుచెప్పెను. నాఁడు భగవదనుగ్రహమువలన పామరులవలని ప
రాభవమునుండి తప్పించుకొని బయలఁబడఁ గాంచితిని.

డిప్యూటీకలెక్టరుపని చేసి యుపకారవేతనమునొంది కర్మిష్టు
లయి యుండిన వడ్లమన్నాటి వేంకటాచలము పంతులుగా రాపట్టణ
ములో వితంతువివాహ ప్రతిపక్షులకు ప్రధాననాయకులు. వారు బ్ర
దావనపురములో మిక్కిలి పేరుపొంది యెల్లరచే గౌరవింపఁబడుచుండిన
యొక గొప్ప పండితునిచేత నావితంతు వివాహవిషయక విజ్ఞాపనముల
మీఁద నొక ఖండన గ్రంథమును వ్రాయించిరి. ఆఖండనగ్రంథము
లోని యుక్తులకు ప్రతియుక్తులు చెప్పుటగాని, చూపినప్రమాణములను
ఖండించుటగాని, చేసినసిద్ధాంతములను పూర్వపక్షముచేయుటగాని,
సాధ్యముకాదని వారు నమ్మియుండిరి. నేను వేంకటాచలముపంతులు
గారి దర్శనార్థమయి యొకనాటి ప్రాతఃకాలమున వారి యింటికి వెళ్ళి
నప్పుడు వారు లోపల జపము చేసికొనుచుండి నన్ను లోపలికి రప్పిం
చుకొని తమ సరసను పీటమీఁద కూర్చుండఁబెట్టి నాతో చాలసేపు
మాటాడిరి. ఆసంభాషణలో వారు శాస్త్రప్రమాణరహితములైన
పొడిమాటలతో ప్రయోజనము లేదనియు, శాస్త్రప్రమాణ బద్ధులైన
హిందువులకు శాస్త్రార్థ విచారమావశ్యకమనియు, ఆవిషయమయి
యొక పండిత సభ జరగుట కర్తవ్య మనియు, సెలవిచ్చిరి. నేనును
వారితో నేకీభవించి, పామరజన బహుళమైన సభలో శాస్త్ర చర్చ

నేయుట నిష్ప్రయోజనమనియు, పండితులును గుణగ్రహణ పారీణులైన పెద్దమనుష్యులును మాత్రము చేరిన చిన్న సభలో శాస్త్రవిషయకవాద ప్రతివాదములు జరపుటయే లాభకరమనియుఁ, జెప్పితిని. వా రందున కొప్పుకొని మఱునాటి మధ్యాహ్నమున తమ చావడిలోనే సభ జరపుట కేర్పఱిచి, ఉభయపక్షములలోను జేరిన పెద్దమనుష్యులకుఁ గొందఱికిని విద్వాంసులకుఁ గొందఱికిని, ఆహ్వానములు పంపిరి. నేనును యుక్తసమయమునఁబోయి సభలోఁ గూరుచుంటిని; నాగ్రంథముపై ఖండన గ్రంథముచేసిన శాస్త్రులవారు పండితపక్షమున తత్ప్రతినిధిగా నాతో వాదము చేయుటకయి నాయెదుటను గూరుచుండిరి. ధర్మార్థ విచారమునకు ప్రమాణగ్రంథములేవో, వాని గౌరవ తారతమ్య మెట్టిదో, అర్థనిర్ణయమెట్లు చేయవలెనో, అటువంటి ప్రాథమిక నిబంధనములనుగూర్చి శాస్త్రులవారును నేనును నేకాభిప్రాయమునకు వచ్చినపిమ్మట మేము శాస్త్రచర్చకుపక్రమించితిమి. కలియుగమునకు పరాశరస్మృతి యొక్కటియే పరమప్రమాణమయి నందున తద్విరుద్ధ స్మృతులన్నియు నప్రమాణములనియు, పరాశర సంహితలోని "నష్టేమృతే" యను శ్లోకమునొక్క యర్థనిర్ణయ మొక్కటియే ప్రథమకర్తవ్యమనియు, నేను చెప్పఁగా శాస్త్రులవారును నాతో నేకీభవించి ఆశ్లోకమునకర్థము చెప్ప నారంభించిరి. వారు చెప్పఁబూనిన యర్థము పక్షమునఁ జేసికొన్న నియమములకు విరుద్ధమనియు, తన స్మృతిలో పరాశరుఁడు చెప్పిన నిర్వచన మీయర్థమును బాధించుననియు, నేను వారు చేసెడి యర్థములను పూర్వపక్షముచేయ నారంభించితిని. ఇట్లు పావుగంటసేపు శాస్త్రార్థవిచారము నడచినపిమ్మట శాస్త్రులవారు క్షణకాల మూరకుండి సభవారివంకఁ దిరిగి, "అయ్యా! వీరు తమ జీవితము నిందులో ధారపోసి యీవిషయము విశేషకృషి చేసినారు. నాకు కొంతకాలము గడువిచ్చినఁగాని

వీరితో వాదము చేయఁజాలను," అని యూరకుండిరి. ఆకాలమున్న దనేకపండితులతో ననేకస్థలములయం దీవిషయమయి నేను వాదములు చేసితినిగాని తామయుక్తి చెప్పలేకపోయినప్పుడు తమయశక్తి నొప్పు కొని సత్యమునందాదరము చూపినవారిని వీరి నొక్కరిని దక్క మఱి యెవ్వరిని నేను చూడలేదు. సాధారణముగా పండితులు వాదములో తాము పరాజయమునొందినను తమయోటమి నొప్పుకొనక "శేషం కోపేన పూరయేత్" అను న్యాయము నవలంబించి క్రిందఁబడినను తామే గెలిచితిమని కేకలువేయుదురు. ఈశాస్త్రిగారి పేరిప్పుడు నాకు స్మరణకు రాలేదు. సూర్యనారాయణశాస్త్రిగారు కాఁబోలును! ఈసభానంతరమున వేంకటాచలము పంతులుగారు తాంబూలాది సత్కారముచేసి నన్ను వీడుకొల్పిరి. అక్కడి పరిముఖులవద్ద సెలవు గైకొని సకుటుంబముగా నేను రాజమహేంద్రివరమునకుఁ బోయితిని.

స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులను గూర్చి 1887-వ సంవత్సరము జనేవరి నెలలో సమాజముయొక్క సంవత్సర సభ యందు నేను చదివినదానిలో "1884-వ సంవత్సరము మెయి నెలలో నేను నరసాపురము వెళ్ళియుండినప్పుడు నేనెప్పుడు నెదురుచూడని తావునుండి నాకొకయుత్తరమువచ్చి నాకాశ్చర్యము పుట్టించినది. నేనీపనిమీఁద నరసాపురమునుండి బందరుపోయి తిరిగి రాఁగానే జూన్ నెలలో సభచేసి యిప్పుడున్నరీతి సమాజమేర్పఱుచుటకుఁ బ్రయత్నించినాను. ఇప్పుడున్నరీతిగా మన యీసమాజ మప్పుడేర్పడినదే." అని చెప్పితిని. ఇందుఁ జెప్పఁబడిన యుత్తరము వ్రాసినతఁడు పులవర్తి శేషయ్యగారు నాకాశ్చర్యము పుట్టించుటకు కారణము నేను నరసాపురమునకు బైలుదేఱు దినమువఱకును నా యెడల వినయభయభక్తులు కనఁబఱుచుచు నాకుపరమభృత్యుఁడుగానుండి యా దినమున సహితమువచ్చి పయినెల జీతమును పాఠశాల జీతమును

చ్చుకొని ననూ్నరికి సాగనంపినతఁడు నేను లేనిసమయములో నాకాస్మికముగా మాటి నేను మొదటపెక్కు సామాజికులతో నిండి యుండిన వితంతువివాహ సమాజములో నాసామర్థ్యమువలన సామాజికులు లేకుండఁజేసితిననియుఁ నేనేదారిని బోవుచున్నానో యెవ్వరికిని దెలియకుండ పాటుపడుచుంటిననియు, మిథ్యాదోషా రోపణములు చేయుచు నుత్తరమువ్రాయుట. ఆయుత్తరములోని కడపటి ప్రార్థనము తమకు నిరంకుశప్రభుత్వముగాక ప్రతినిధిప్రభుత్వము కావలెననుట. అతఁడు బుద్ధిహీఁడయి దుష్టులప్రోత్సాహముచేత ననాలోచితముగా నిట్లువ్రాసినందుకు చింతనొందుచున్నాననియు, నేనుజేసినపని యెల్ల రకును తెల్లమేగాన నిఁకముందేర్పడు సమాజములోఁ జేరి మీరు నాకంటె నెక్కువ పనిచేయుచుండఁగా చూచి సంతోషించెదననియు, నేను రాజమహేంద్రవరమునకు తిరిగి రాఁగానే సమాజము నేర్పఱిచి వివాహవ్యవహారము వారి కొప్పగించెదననియు, బదులువ్రాసి బంద రుకుపోతిని. బందరునుండి నేను మరలిరాఁగానే న్యాయపతి సుబ్బారావు పంతులుగారు ఆత్మూరి లక్ష్మీనరసింహముగారు మొదలైన మిత్రు లతో నాలోచించి, సభాహ్వానపత్రికను బంపి స్త్రీపునర్వివాహ పక్షాభి మానులయిన నామిత్రులను వారిమిత్రులను సమకూర్చి 1884-వ సం వత్సరము జూన్ నెల 22-వ తేదిని క్రొత్తసమాజము నొకదాని నేర్పాటుచేసితిని. ఈ నూతనసమాజము రామకృష్ణయ్యగారును నేనును గవర్రాజుగారును ఆత్మూరి లక్ష్మీనరసింహముగారును న్యాయపతి సుబ్బారావు పంతులు గారునుజేరి పదునాఱుగురు సామాన్యసామా జికులతో నారంభమయినది. ఇది పూర్వసమాజముయొక్క యను బంధమే యయినట్టును సమాజమువారి యాదరణక్రింద వివాహము చేసికొన్నవారందఱును నిందు సామాజికులయినట్టు పరిగణింపఁబడు నట్టును నేర్పఱుపఁబడినది. సమాజములో నేడుగురు కార్యనిర్వాహక

సంఘముగానుండుటకును, వారిలో నాఱుగురు సామాజికులచేత ను ఒకరు వివాహములుచేసికొన్న వారిచేతను ఏకీటు ఎన్నుకొనఁబడుటకును, నిర్ణయముజరిగి, శ్రీపైడా రామకృష్ణయ్యగారును నేనును బసవరాజు గవరాజుగారును ఆత్మూరి లక్ష్మీనరసింహము గారును న్యాపతి సుబ్బారావు పంతులుగారును ఆచంట లింగరాజు గారును సామాన్య సామాజికులచేతను సోమంచి భీమశంకరముగారు పెండ్లి కుమారులచేతను ప్రథమకార్య నిర్వాహక సంఘముగా కోరుకొనఁబడితిమి. మొదటినుండియు నున్నట్లు నన్ను సమాజ కార్యదర్శినిగాను, లక్ష్మీనరసింహముగారిని కోశాధిపతినిగాను, గవరాజుగారిని గణకుని గాను, సుబ్బారావు పంతులుగారిని కార్యనిర్వాహక సంఘ కార్య దర్శినిగాను, భీమశంకరముగారిని సహాయ కార్యదర్శినిగాను, ఏర్పఱచి చిరి. సమాజమేర్పడిన యాదినమునసే సకుటుంబముగా ఒక సేవకుని తోను సమాజపురోహితునితోను వివాహపత్ర వ్యాపనముచేయుట కయి చుట్టుపట్ల మండలములలో సంచారముచేయుమని నన్ను కోరు టకును, ఒక నిర్ణయము చేయఁబడినది.

ఈవిఱ కిదియంతయు సరిగానేయున్నదిగాని దీనిని నిర్వహించు టకు ధనము కావలెను. 1882-వ సం॥ జూన్ నెలలో శ్రీపైడా రామ కృష్ణయ్యగా రనుగ్రహించి పదివేల రూపాయలిచ్చిరి. ఆయిచ్చినప్పుడు మరల వివాహములగునన్న నమ్మక మాయనకు లేకపోవుటచేత రెండు సంవత్సరముల లోపల వివాహములు జరగనియెడల తమసొమ్ము తమకు మరల పంపివేయవలసినదనియు, జరిగెడు పక్షమున వివాహమొకటికి వేయేసి రూపాయలను మూసవ్యయములకు నెలకు డెబ్బదియై దేసి రూపాయలును నాకు పంపుచుండ వలసినదనియు, ఆయన యేర్పాటు చేసిరి. మితిపెట్టిన రెండు సంవత్సరములలోపలనే నేనెనిమిది వివాహ ములు చేయఁగలిగితిని. ఆయనయిచ్చిన యధికారపత్రికారము నేను

వ్యయము చేసి యుండిన యెడల, జరగిన యెనిమిది వివాహములకు నెని మిదివేల రూపాయలును, 1882-వ సంవత్సరము ఏప్రిల్ నెల మొదలు కొని మాసమునకు డెబ్బదియై దేసి రూపాయల చొప్పున 27 మాసము లకును రెండు వేలపదునేను రూపాయలును, మొత్తము పది వేల పదునేను రూపాయలు కర్చుపెట్టి యీసమాజమువారికి నేను పదునేనురూపా యల ఋణము చూపియుండును. అట్లుచేయక నేను మితముగావాడి చెన్నపట్టణపు వివాహమున కొక్కదానికే 1671 రూపాయలు కర్చు పెట్టినను మొత్తముమీఁద నెనిమిది వివాహములకును 5668 రూపా యలు మాత్రమే వ్యయముచేసి మాసవ్యయములకు 1768 రూపా యలుమాత్రమే కర్చుపెట్టి, గృహములు కొనులకయి వ్యయపఱిచిన 1166 రూపాయలును పాత్రిసామానులు వైద్యపుఖర్చులు మొదలైన వాని కిందనయిన 320 రూపాయలును కలుపుకొని యించుమించుగా 8921 రూపాయలు మాత్రమే కర్చుపెట్టి వేయి రూపాయలకంటె నెక్కువగా నిలువచూపితిని. సమాజము కొత్తదగుటను బట్టి చందాలు మొదలైనవి యేర్పడక పోవుటచేత కొన్ని మాసములవఱకు యథా పూర్వకముగా నేనే మాసవ్యయాదులు జరపుచుంటిని. నరసాపురము నుండి నేనువాఱిసిన యుత్తరమువలన రోషము వచ్చినవాఁడయి సంవ త్సరమునర పరీక్ష శాస్త్రపరీక్ష తరగతిలో చదివిన తరువాత పాఠ శాలకు పోవుట మానుకొని పులవర్తి శేషయ్యగారు మండల న్యాయ సభలో లేఖకోద్యోగమునందు ప్రవేశించెను.

రఘునాథరావుగారును చెంచలరావుగారును పెండ్లిలోభోజన ములు చేయకపోయినను కులమువారయిన మాధ్వులు చెన్నపురిలోని యెనిమిదవ వివాహానంతరమున వారిని కొంతబాధింప నారంభించిరి. వారి యాచార్యుఁడైన యుత్తరాది మఠస్వామి చెన్నపురికివచ్చి కొంత కాలమచ్చట వాసమేర్పఱుచుకొనిరి. వృద్ధురాలైన తల్లియొక్క దీనా

లాపములచేతను..... రావుగారి పోత్సాహముచేతను తామ్రోక దుర్బల నిమిషములో పాయశ్చిత్తమునకు లోనుగావలసివచ్చినదనియు తాము యథాపూర్వముగానే వితంతూద్వాహ పక్షమునకు సాయము చేయుచుండెదమనియు, నాపేర చెంచలరావుపంతులుగారు తమ నిర్వేదమును దెలుపుచు లేఖవ్రాసిరి. ఈవిషయమయి నేను రఘునాథరావు గారిపేర వ్రాసితిగాని వారు పత్యుత్తరమియ్యక ననుగ్రహించిన వారు కారు. ఆసంవత్సరాంతమున శీతకాలపు సెలవులలో నేనీపనిమీద మరల చెన్నపట్టణమునకుపోయి రఘునాథరావుగారి దర్శనము చేసితిని. వారు నన్నుచూచి "నేను పాయశ్చిత్తము చేసికొంటినని మీకు వ్రాసిన బుద్ధిహీనుడెవ్వడు?" అనిపలికి, వీరావేశముకలిగినట్లు దేహముపెంచి తలయూడించి సోత్సాహమైన గంభీరోచ్చైస్వనముతో "మాస్వామి యిప్పుడిక్కడనే యున్నాడు. ఈసమయమునందొక పెండ్లివారుకుదిరిరా, వాని యింటియెదుటనే పెండ్లిచేసి వానికి బుద్ధి వచ్చునట్లు చేసియుందును" అని పండ్లుగీటుచు పిడుగులు పడుచున్నట్లు వీరాలాపములు పలికిరి. శూరత్వము మూర్తీభవించినట్లున్న వారి యాకారమునుజూచి వారి వాక్కారము వినునప్పుడు నాహృదయములో నొకవిధమైన వికారము పొడమి మేను గగురుపొడువ వీరికున్న యుత్సాహములో నాకు నాలవవంతుండినపక్షమున నే నెంతోపనిచేసి యుండవచ్చునుగదా యని నాలో నాకే లజ్జపొడమఁ దొడఁగెను. ఈసంభాషణము ముగిసిన తరువాతనే నాయనను వీడ్కొని నాలోనే నీవిషయమునే యాలోచించికొనుచు చెంచలరావు పంతులుగారి యింటికి వెళ్ళి వారిదర్శనముచేసి రఘునాథరావుగారి యింటనడచిన సంభాషణ మును విన్నవించితిని. ఆయన యనాదరము సూచించు ముఖభాగముతో "ఆయనమాటలకేమి లెండి?" అనిపలికి, నాతో నితరవిషయములనుగూర్చి కొంతసేపు ముచ్చటించిరి. ఆయనవద్ద సెలవుగైకొని

నింటికి వచ్చునప్పటికి కొందఱు విద్యార్థులు నన్ను చూడవచ్చి, మీరు పట్టణము వచ్చెదరని విని యొక వృద్ధ బ్రాహ్మణుఁడు నాలుగైదుదిన ములనుండి మీకొఱకు తిరుగుచున్నాఁడని చెప్పిరి. ఆయనను నావద్దకు తీసికొనిరండని నేను వారితోఁ జెప్పితిని. మఱునాటియుదయమున వారా వృద్ధుని నాయొద్దకుఁగొనివచ్చిరి. నామిత్తమయి విచారించుచున్న కార్యమేమని నేనాయన నడిగితిని. చిత్తూరుజిల్లాలో నొక గ్రామమున నిద్దఱు బాలవితంతువులుగలరనియు, వారికి వివాహముచేయుటకు తల్లి దండ్రులొప్పుకొని యున్నారనియు, ఆయన నాతో చెప్పెను. వారిని వివాహము చేసికొనుటకు వరులున్నారాయని యడిగితిని. వరులును సంసిద్ధులయియే యున్నారని యతఁడు పలికెను. "అట్లయినచో నీఁక నాలస్యమెందుకు? చెంచలరావుగారివద్దకును రఘునాథరావుగారియొద్ద కును పోయి వివాహముచేయింపరాదా?" అని నేనంటిని. "వారు మాటలవారేకాని కార్యములవారుకారు" అని యాయననుడివెను. ఇందులో మీకింత శ్రద్ధయెందుకు? వితంతుకన్యలు మీకేమైన చుట్ట ములా? అని మరల నడిగితిని. "వారిదుస్థితిచూచి జాలినొంది మీరు చేయుచున్నది మంచికార్యమనియెంచి లోకోపకారముగా వాక్సహా యము చేయవచ్చితిని" అని యాయన పరోపకార చింతఁగలవానివలె పలికెను. "అట్లయినచో మీకు నావలన కావలసిన పనియేమున్నది"? అని నేనడుగఁగా, అయోమార్గవ్యయముల నిమిత్త మిరువదియైదు రూపాయలిచ్చిన పక్షమున తానుపోయి యిద్దఱు పెండ్లికూఁతులను వారి తల్లిదండ్రులను వరుల నిరుప్రదను గొనివచ్చెదననియు తరువాత వారికి వివాహములు చేయవచ్చుననియుఁ జెప్పెను. ఆతనిమాటల ఘోరణిని ముఖచిహ్నములును చూడఁగా నతఁడు మోసగాఁడు కానట్లు కనఁబడఁగా, మంచిది రమ్మని యాయనను నాబండిలో నెక్కించుకొని చెంచలరావు పంతులుగారియింటికి తీసికొనిపోయి జరగిన కథను జెప్పి

యిరువయ్యైనురూపాయ లిమ్మని కోరితిని. ఇట్టివాండ్రి మోసము చేసి సొమ్మపహరింతురని యాయన చెప్పెనుగాని సొమ్మపహరించిన యెడల ఆనష్టమును నేను భరించెదనని పలికి సొమ్మిప్పించి యావృద్ధ బ్రాహ్మణు నక్కడి నుండియే పంపివేసితిని. చెంచలరావు పంతులు గారితో కొంతసేపు సంభాషించినతరువాత నాయనను వీడ్కొని బైలు దేతి, తిన్నగా రఘునాథరావుగారి యింటికిబోయి యాయనను సందర్శించి "మీరు నన్నిటిదినమున వధూవరులు దొరకినపక్షమున స్వాములవారి యింటియెదుటనే వివాహము జరపించెదమని సెలవిచ్చితిరి. ఈశ్వరుడు మీరాయభీష్టమును శీఘ్రముగానే సిద్ధింపజేయునట్లున్నాడు. వధూవరులను గొనివచ్చుటకయి పర్యాణవ్యయములకిచ్చి యొక మనుష్యుని నేనిప్పుడేపంపించితిని." అని చెప్పితిని. ఈ కడపటి వాక్యమును ముగించునప్పటి కాయన ముఖము కళావిహీనమయి వైవ ర్ణ్యమును నొందెను. ఆయనచేతులు జోడించి నాకు నమస్కారముచేసి, "ఈపక్షమున పనిచేసినందుకు నేనీవఱకే బహుబాధలు పొందితిని. నేనిక దీనిలో సంబంధము కలిగించుకొనఁజాలను. క్షమింపుఁడు" అని స్పష్టముగాఁబలికిరి. నేనప్పటికాయనను వీడ్కొని బండిలో నింటికిఁ బోయితిని. నాతోఁ జెప్పినట్లా ముసలాయన నాలుగైదు దినములలో వధువులనిద్దఱిని వారి జనసీజనకులను వరులనిద్దఱును తీసికొనివచ్చి నాకప్పగించి తనదారినిపోయెను. ఆయన మరల నాకంటఁబడలేదు. తరువాత విచారింపఁగా నావృద్ధవిప్రుఁడు వధువుల మాతామహుఁడయినట్లు తెలియవచ్చెను. వెనుకటివలె నంతవిజృంభణముగా చేయక మాచేతనున్న వేయిరూపాయలనుమాత్రి మీరెండు వివాహములకును వ్యయపెట్ట నిశ్చయించుకొని ఆవధూవరుల కుటుంబమును బ్రాహ్మ సమాజ మందిరమునందుంచి, నామిత్రుని కావిషయమును దెలిపితిని. చెంచలరావు పంతులుగారును రఘునాథరావుగారును నావద్దకువచ్చి

యీవివాహములనుబ చెన్నపట్టణములో జరపవలదనియు, తాము రాక పోయినయెడల తమ పేరుచెడుటయేకాని వివాహపక్షమున కేమియు లాభముకలుగదనియు, అంతేకాక తామీపక్షమును విడనాడినట్లు జనులకు తెలిసినపక్షమున ముఖ్యులు విడిచిరని యీపక్షమునకునష్టమేకలుగునని యు, అందుచేత తమగుట్టు బైలఁబడకుండ వివాహములను స్థలాంతరమునఁజేసి తమ్మావమానమునుండి కాపాడవలసినదనియు, పర్యాణ వ్యయములను తాము వహించెదమనియు ననున్ను బహువిధములఁ బ్రార్థించిరి. నాకప్పటికి వారికోరిక చెల్లించి వివాహపక్షము నపవాదము నుండి తప్పించుటయే యుచితమని తోఁచినది. ఈయాలోచనలలో బహుదినములు గడచిపోయినవి. సెలవు లంతము కావచ్చుచున్నందున నేను పోవలసిన దినములు సమీపించుచుండెను వివాహము లొక్క స్థలములోనే జరపుచుండుటకంటె వేఱువేఱు తావులలో జరపించుట యధికలాభకరము గనుక మీస్థలములో జరపబూనుకొనెదరాయని మేము స్త్రీపునర్వివాహ పక్షాభిమానుల కనేకులకు వ్రాసితిమి. వారిలో బళ్ళారినుండి రావుబహద్దరు సభాపతి ముదల్యారిగారు సమస్తవ్యయములను వహించి తమ పట్టణములో వివాహములను తాము చేయఁబూనుకొనెదమని వ్రాసిరి, నాసెలవులయి పోవచ్చినందున బళ్ళారికివెళ్ళి వివాహములుచేయించి తిరిగి రాజమహేంద్రివరమువచ్చుట కవకాశము చాలక, వధూవరులు మొదలైనవారిని బళ్ళారికిఁ గొనిపోయి వివాహములు జరపివచ్చుటకు నామిత్రులయిన మన్నవ బుచ్చయ్యపంతులు గారి కొప్పగించి, వేయిరూపాయలను బుచ్చయ్యపంతులుగారి చేతికిచ్చినట్లు చెంచలరావు పంతులుగారితో మాటాడి యేర్పాటుచేసి, నేను మరలివచ్చితిని. ఈప్రయాణమువలన మాకొత్తసమాజమునకు ధనముకూర్చి చెన్నపట్టణమునుండి పట్టుకొనిపోవుటకు బదులుగా చెన్న పట్టణములో నున్న వేయి రూపాయలనుకూడ వ్యయముచేసి వట్టిచేతు

లతో మాయూరుచేరితిని. 1885-వ సంవత్సరము పిబ్రవరి నెల 6-వ తేదిని బుచ్చయ్యాపంతులుగారు పెండ్లివారితో బళ్లారికివెళ్ళినట్టు శ్రీరఘుపతి వేంకటరత్నమునాయఁడుగారు నాకు తంతివర్తమానమును బంపిరి.* ఆనెల 12-వ తేదిని 15 ఏండ్లు ప్రాయముగల పెద్దవధువును చిత్తూరి సుబ్బారావుగారును, 12 ఏండ్లు ప్రాయముగల చిన్నవధువును జటప్రోలు రామారావుగారును బళ్లారిలో వివాహమాడిరి. ఇవి రామకృష్ణయ్యగారి ధనముతో మాచే జరగింపఁబడిన పదునొకండవ పండ్రెండవ వితంతు వివాహములు.

ఇప్పుడు వివాహములుచేయుటకు మాత్రమే కాక పునర్వివాహమును చేయవలసిన వ్యయములకు సహితము సొమ్ము కావలసియున్నది. న్యాయపతి సుబ్బారావు పంతులుగారును, సీ. నాగోజీరావుగారును, ఆత్మూరి లక్ష్మీనరసింహముచెట్టిగారును, ఇతర సామాజికులును చందాలనొసఁగి సాయము చేయుచున్నను, మావ్యయములకు వారౌదార్యముతో నిచ్చెడు ధనము చాలకుండెను. అందుచేత చందాలు దయచేయుటకయి మహాజనుల వేఁడుట యావశ్యకమయినందున, మాసమాజమువారు ధనసాహాయ్యార్థమైన తమ విజ్ఞాపనపత్రిముతో నన్ను చెన్నపురి మొదలైన పరిదేశములకుఁ బంప నిశ్చయించిరి. మాపాఠశాలకు వేసవికాలపు సెలవులియ్యఁబడిన పిమ్మట మాసమాజమువారిచే సమకూర్పఁబడిన యీకింది విజ్ఞాపన పత్రిముతో చందాలువేయించుటకయి నేను సకుటుంబముగా చెన్నపురికి ప్రయాణమయిపోయితిని—

"స్త్రీ పునర్వివాహము.

ఈకింద చేవ్రాలుచేసిన మేము రాజమహేంద్రివర వితంతు వివాహ సమాజపక్షమున మావేఁడికోలు వ్యర్థముకాదన్న సంపూర్ణ విశ్వాసముతో ధనసాహాయ్య నిమిత్తమైన యీప్రార్థనను హిందూ

---

*Marriage Party Pantulu gone for celebration Bellary to. day.

దేశముయొక్క జ్ఞానసంపన్నులయిన మహాజనుల ముందుంచుట కనుజ్ఞ వేఁడుచున్నాము.

హిందువులలో నిర్బంధ వైధవ్యమువలని యనర్థములు చెన్న పురిరాజధానియందును హిందూదేశముయొక్క యితర పరిదేశముల యందును గూడ సర్వపక్షములను అత్యంతోత్సాహముతోను సమర్థతతోను ఈ నడుమనే విమర్శింపఁబడినందున వానినిక్కడ మరల ననువదించుట మాకనావశ్యకము. హిందూసుందరులయొక్క పునర్వివాహమును శాస్త్ర మంగీకరించుచున్నదని మహాజనులకు విశ్వాసము కలిగించుటకయి మాచేతనైన దంత్రయు చేసియున్నాము. ఈశ్వరాశీర్వాదమువలన మేము కడచిన మూఁడు సంవత్సరములలోపల బాలవితంతువులయొక్క పండ్రెండు వివాహములను చేయునంత కార్యసాఫల్యము నింతవఱకు పొందియున్నాము; సాంఘికక్రౌర్యమునకు తాళుటకయి శక్తులనుగాఁ జేయుటకొఱకు కొంత ధనసాహాయ్యము చేయఁబడెడు పక్షమున, వివాహములు చేసికొనుట కనేక బాలవితంతువులును యౌవనపురుషులును నున్నారని చెప్పుటకు మేము సంతసించుచున్నాము. హిందూస్త్రీల పునర్వివాహమును పోత్సాహపఱుచుటకయి లంచము లిచ్చుపద్ధతిని దేనిని అవలంబించుటకు మేము ప్రతికూలురముగా నున్నాము కాని సంఘము యొక్క ప్రస్తుతస్థితినిబట్టి కొంత ధనసాహాయ్య మత్యంతావశ్యకమయినట్లు కనఁబడుచున్నది. ఈ కార్యములకు విరోధముగా దురాగ్రహము బలముగా నున్నందున, ఈ వివాహములు చేసికొన్నవారు సర్వవిధములైన బాధలకును లోఁబఱుపఁబడుచున్నారు. వారు తల్లిదండ్రుల యిండ్లనుండి వెడలఁగొట్టఁబడుచున్నారు; బంధువుల చేత విడిచిపెట్టఁబడుచున్నారు; సేవకులు వారిని విడిచి పోవుచున్నారు; జనులవద్ద పనిలోనుండుట తటస్థించినపక్షమున, వారు పనులలోనుండి

తీసివేయఁబడుచున్నారు. కాఁబట్టి యట్టివారిని మరల సంసారయాత్రి యందు నిలువఁబెట్టుటకయి కొంత ధనసాహాయ్య మావశ్యకముగా నున్నది. మేము కొన్నిసమయములయందు వారికి కాపురములుండుట కయి యిండ్లియ్యవలెను; రోగసమయములయందు సాయము చేయవ లెను; విద్య చెప్పింపవలెను; స్వయముగా సంపాదించుకొనుటకు శక్తి లగువఱకును వారి జీవనమున కాధారములు కల్పింపవలెను. ఇవిగాక, మేము వివాహవ్యయములను భరింపవలెను; అపరిమితమయిన జీతము లిచ్చి సేవకులను పెట్టవలెను; పెండ్లి తంతును నడుపుటకయి పురోహి తునికియ్యవలెను. ఇంతవఱకు మేమీవ్యయముల నన్నిటిని అత్యంత దేశాభిమానియు పరోపకారబుద్ధియు కాకినాడ నివాసియు నయిన పైడా రామకృష్ణయ్య సెట్టిగారు మాఁవశములోనుంచిన ధనము (సు మారు రు. 10000 లు) నుండియు, ఇతరోదారపురుషులిచ్చిన సహాయ ధనమునుండియు, భరింపఁ గలిగినారము. మాయధీనములోనుంచఁబడిన ధనమంతయు నించుమించుగా వ్యయపడిపోయినది. ఇఁక మాపురోవృ ద్ధియంతయు మహాజనులవలన మేము పొందెడు ధనసాహాయ్యము మీఁద పూర్ణముగా నాధారపడి యుండును. రాజాసర్. టి. మాధవ రావుగారు మాకు దయాపూర్వకముగా రు. 500 లిచ్చి, యింకను సాయము చేయుటకయి వాగ్దానము చేసియున్నారు. ఈసంకటసమయ మునందు మాకు తమ యుదారహస్తమునొసఁగి మేము వ్రాసియున్న కార్యమును సాగించుటకయి మమ్మొ శక్తులనుగాఁ జేయుటకొఱకు దేశ క్షేమమునుగోరువారి నందఱిని మేము వినయముతో వేఁడుచున్నాము.

చందాలును దానధనములును ఆర్బత్‌నట్ కంపెనీవారిచేతఁ గాని, ఈక్రింద చేర్వాళ్లుచేసిన యెవ్వరిచేతనైనను గాని స్వీకరింపఁబడి

ఒకవత్సరమున కొక్కపర్యాయము చందాదారులకు పూర్ణమైన లెక్క చూపఁబడును.*

వితంతువివాహ సమాజము, రాజమహేంద్రవరము మేయి 1895.

సీ. నాగోజీరావు, బి. యే.
కే. వీరేశలింగము.
ఏ. యల్. నరసింహాము బి. యే, బి. యల్.,
యస్. సుబ్బారావు, బి. యే., బి. యల్.,

RE-MARRIAGE OF HINDU WOMEN

*We, the undersigned on behalf of the Widow Marriage Association of Rajahmundry, beg leave to lay before the enlightened Public of India the following appeal for pecuniary aid with the full confidence that we shall not be making it in vain.

The evils of enforced widowhood among Hindus have been of late so warmly and so ably discussed from all points of view both in Madras and other parts of India that it is hardly necessary for use to recapitulate them here. We have done our best to convince the public that the remarriage of Hindu Women is sanctioned by the Sastras, and have, with God's bleseing, so far succeeded that within the last three years 12 marriages of young widows have been performed, and we are glad to say that there are several young widows and young men who are willing to marry if some pecuniary help is given them to enable them to withstand social tyranny. We are averse to adopting any system of bribery for encouraging the remarriage of Hindu women, but some pecuniary help seems to be absolutely necessary in the present state of society. The prejudice against the movement is so strong that persons contracting such marriage are subjected to all sorts of annoyance. They are driven out of the house, of their parents, are abondened by their relations, and deserted by their servants; and if they happen to be in private service, their services are dispensed with. It is, therefore, necessary that some pecuniary help should be given to them to start them in life again. We have some times to provide them with houses to live in, help them in case of illness, educate them, and provide them with the means of livelihood till they can earn it for themselves. Besides, we have also to incur the Marriage expenses, hire servants at

నేను చెన్నపురి చేరినతరువాత చందాల నిమిత్తము గొప్పవా
యిండ్లకు బండ్లమీఁద తిరుగుచు వచ్చుటయేకాక 1885-వ సంవత్సరము
జూన్ నెల 29-వ తేదిని బాబుగారి బాలికాపాఠశాలలో సభచేసి
రాజమహేంద్రివర స్త్రీ పునర్వివాహ చరిత్రమునుగూర్చి యుపన్యా
సించి యుపన్యాసావసానమున చందాలు వేయించుటకై పర్యత్నం
చిరి. ఇది చందాల సభయగుటచే పెద్దమనుష్యులనేకులా సభకు రా
లేదు. వచ్చి నా యుపన్యాసమును విన్నవారు నూఱులకొఁది యున్న
ను చందాల పుస్తకమును పయికి తీయఁగానే యొక్కరొక్కరే యాప
లికి దాటి నూఱులకొలఁది నున్నవారు పదులకొలఁది యయిరి. ఆయు
న్నవారిలో కొందఱు కొన్ని చందాలను వేసిరి. నేను చదువుకొన్న యుపా
ధ్యాయుల కందఱికిని నాయందత్యంతప్రేమ కలిగియుండెను. నేను ప్రవే
శపరీక్ష తరగతిలో చదువుకొనుచుండినప్పుడు ప్రధానోపాధ్యాయుఁడు

---

exhorbitant rates and pay the Priest for the performance of the ritual. All these expenses we have hitherto been able to bear from the funds (about 10,000 Rs.) placed at our disposal by that most patriotic and benevolent gentleman, Paida Rama Krishnaiya Chetty Garu of Coconada and from the contributions of other liberal gentlemen. But the funds placed at our disposal have becn nearly exhausted. and our further progress depends entirely upon the pecuniary aid we can secure from the public, Rajah Sir T. Madhava Rao, has kindly contributed Rs. 500, has promised more help, and we beseech all the well wishers of the country to give us their helping hand at this juncture and enable us to further the movement we have undertaken.

Subscriptions and donations will be received by Messrs. Arbuthnot & Co., or by any one of the undersigned and full account thereof rendcred to the subscribers once a year.

Widow Marriage Association,
Rajahmundry,
May 1885.

C NAGOJIRAO, B.A.
K. VEERESALINGAM;
A. L. NARASIMHAM, B.A., B.L.
N. SUBBARAO, B.A., B.L.

గానుండిన శ్రీ చెంగల్వ కుప్పుస్వామిశాస్త్రిగా రుపకారవేతనమునొంది యప్పుడు చెన్నపట్టణములోనుండి, నేను పట్టణమునకు వచ్చుట విని నన్ను చూడ నభిలషించి నేనెక్కడనుంటినో తెలియక నాటిదినమున నేనుపన్యసింపఁ బోవుచున్నానని పత్రికాముఖమున నెఱిఁగి యువ న్యాసభవనమునకు నన్ను వెదకుకొనుచు వచ్చిచూచి యాలింగనము చేసికొని ప్రియశిష్యునితోడి సుఖసల్లాపమునందు కొంచెము సేపుగడపి, అయిదు రూపాయలు చందానిచ్చిపోయిరి. నేనీపర్వకరణము నందు వ్రాసిన దానిలో విశేషభాగ మీదినమునఁ జేసిన యుపన్యాసమునుండి కైకొనఁ బడినదే. అప్పు డీయుపన్యాసమునందు పైడా రామకృష్ణయ్యగారిని గూర్చి యిట్లు చెప్పితిని—

"ఈ వ్యయములన్నియు శ్రీపైడా రామకృష్ణయ్యగారు మహా దార్యముతో మాసమాజమునకు దయచేసిన పదివేలరూపాయలతోనే జరపఁబడినవి. ఈయన సాహాయ్యమే లేక యుండినయెడల మేమిం దులో నొక్క వివాహమునైనను జేయుటకు సమర్థులమై యుండము. కాఁబట్టి యీవివాహములకంతకును మూలాధార మీ మహాపురుషుఁ డేయని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈయన కీమధ్య లక్షయే బదివేల రూపాయలు నష్టము వచ్చినను, ఇప్పటికిని బహువిధముల నీమహాకార్యమునకు తోడుపడుచునే యున్నాఁడు. ఈ పదివేల రూపా యలునుగాక మొదటి రెండు వివాహములకు నయిన సమస్తవ్యయము లను వహించుటయేకాక, ఈయనయే కొన్ని గృహములను సహితము పునర్వివాహదంపతులు కాపురముండుటకయి సమాజము వారివశమున నుంచి యున్నాఁడు. పరోపకారశీలుఁడైన యీదయాశాలి యొక్క యీ యోగ్యదానమును నేను వర్ణింపవలసిన పనిలేదు. ఈయిచ్చిన ధనముపోయినను, తనువులుపోయినను, మఱియేమిపోయినను, ఈయన కీర్తి యీ భూమండలములో స్థిరముగా నుండకపోదు. నావంటివారు

కొందఱు పనిముట్లవలె కొంత యుపయోగపడినను, ఈకార్యవ్యాప్తమున కీఘనుఁడే ముఖ్యకారణుఁడు."

ఈ యుత్తమపురుషుని దృష్టాంతమునుజూపి సభవారిని సత్కార్యమునకుఁ బురికొల్పి "ఎవ్వరికిని భారముగానుండని యీయుత్తమ కార్యమునకు మీరు తోడుపడెదు పక్షమున, ఇంతవఱకును కాయ కష్టపడి శ్రీపైడా రామకృష్ణయ్యగారి ధనముతో చేసినపనినే నేఁటి నుండి మీధనముతోఁచేసి చేతనయినంత కృషిచేసి మీధనము సార్థక పడునట్లు సాధ్యమయినన్ని వివాహములను జేయింపఁ బ్రయత్నించెదను." అని వాగ్దానము చేసితిని. తరువాత బండ్లు చేసికొనిపోయి చందాల నిమిత్తము గొప్పవారి గృహములకు తిరుగ నారంభించితిని. శ్రీపిఠాపురపు రాజుగారి దత్తపుత్రు లిన్నూఱు రూపాయలిచ్చిరి. చెంచలరావు పంతులుగారును రఘునాథరావుగారును చెఱి నూఱేసి రూపాయలును చందాలువేసిరిగాని తరువాత వారియ్య ననుగ్రహింపలేదు. సాంబయ్యశెట్టిగారును, రాజరత్నము మొదలియారుగారును, రంగయ్యశెట్టిగారును, నంబెరుమాళ్ళశెట్టిగారును, ఒకరొకరు ఇరువది యైదేసి రూపాయలు చందాలువేసిరి. ఇరువది, పదునేను, పదిరూపాయలు ముగ్గురిచ్చిరి. బండి చేసికొని యొక గొప్పగృహస్థునియింటికి చందా నిమిత్తము పోయితిని. మహాధనికుఁడై వితంతు వివాహములయం దత్యంతాదరము చూపుచు నేను పోయినప్పుడెల్ల పరిత్యక్తస్థానము చేసి నన్నధిక గౌరవముతోఁ జూచుచుండెడి యాగృహస్థుఁడు చందా నిమిత్తము నేను పోయిన యాదినమునందు నాపేరుగలచీటి లోపలికి పోయిన యరగంటసేపునకు వెలుపలికివచ్చి తాను తొందర పనిమీఁద నున్నట్లు నిలుచుండియే రెండుమాటలుచెప్పి మరల లోపలికిఁబోయెను. ఆయనకు నిజముగా తొందరపనియే యుండి యుండవచ్చునుగాని నేను మాత్రమది గొప్పయవమానముగా భావించుకొని కోపముతో వెనుక

పరిచితిని. బాల్యమునుండియు నాది శీఘ్ర కోపోద్రేకమునొందెడు స్వభావము. కార్యార్థమయి యెరుల వేడు వారికుండవలసిన యోర్పు గాని వారిననుసరించి తిరుగవలసిన యడంకువ గాని నాయొద్ద లేదు. మొదటి నుండియు నేను శాసించుట కేకాని యాచించుట కలవాటుపడిన వాడను గాను. ఏ హేతువుచేతనో కాని యీశ్వరుడు నన్ను కార్యవాదినిగా గాక ఖడ్గవాదినిగా సృజియించియున్నాడు. ఈయవమానము యాచింప బోయినందువలన గలిగినఫలముగదా యని మనస్సులో పరితాపము నొంది, యిఁకముందెవ్వరిని యాచింపఁబోఁగూడదని నిశ్చయము చేసి కొని, మఱియెవ్వరియింటికినిబోక యోడనెక్కి రాజమహేంద్రివరమున కాయింటికేపోయితిని. ఈసారియైన ప్రయాణవ్యయములను మాత్రము నుపయోగుచేసిన చందా సొమ్ములోనుండి పుచ్చుకొని, శేషమును సమా జమువారి కిచ్చితిని. రాజమహేంద్రివరములోని మాసామాజికులు నెల చందాల నిచ్చుచుండుటయేకాక వారిలో ననేకులు పెద్దమొత్త ములను సహితము దయచేసిరి. న్యాయపతి సుబ్బారావుపంతులుగారు మునూఱు రూపాయలిచ్చిరి; వాడ్రేవు చలమయ్యగారినూఱు రూపాయలిచ్చిరి; కంచి కృష్ణస్వామిరావుపంతులుగారును, సీ. నాగోజీ రావు పంతులుగారును, ఆతూఱ్ఱి లక్ష్మీనరసింహము సెట్టిగారును, నూఱేసి రూపాయలిచ్చిరి. ఏఁబదిరూపాయలిచ్చిన వారొక్కరును, ఇరువదియైదేసి రూపాయ లిచ్చినవారు ముగ్గురును, పదునైదేసి రూపాయలిచ్చినవారిద్దఱును, పదేసి రూపాయలిచ్చిన వారునలుగురును, ఉండిరి. మావిజ్ఞాపనపత్రికను జదివి సహాయులైన వారిలో బెంగుళూరు లోని యున్నత న్యాయసభలోని న్యాయాధిపతి (Judge) యైన పి. రామచంద్రి అయ్యరుగారు వివాహమొకటికి నూఱేసి రూపా యలు పంపుచుండుటయేకాక, ఆఱేసి నెలలకు నూఱురూపాయలు చందానిచ్చుచుండిరి; ఇటీవల రాబహాదూరు ఏ. సభాపతి ముద

ల్యారిగారు వివాహ మొకటికి నూఱేసిరూపాయలచొప్పున బళ్ళారి నుండి పంపుచుండిరి. ఇట్లు నేకరించిన ధనముతో సమాజమువారు నెలజీతము లియ్యవలసినవారికిచ్చుచు, వివాహములు చేసికొన్నవారికి కావలసిన సహాయముచేయుచు, మిగిలినదానితో వివాహములు చేయుచుండిరి. ఈ సంవత్సరము డిసెంబరునెల 20-వ తేదిని జరగిన 13-వ వివాహమునకయిన మున్నూఱు రూపాయలును రామకృష్ణయ్యగారు రహస్యముగా నాయొద్దకుఁబంపిరి. ఈవివాహమునందు వరుఁడు పటానేని వెంకయ్యగారు; ఇతఁడు మొదట చిన్న యుపాధ్యాయుఁడుగా నుండి పిదప కరణమయ్యెను.

వివాహమునిమిత్తము చెన్నపురికేఁగొనిపోఁబడి వివాహము జరగక మరల తీసికొని రాఁబడిన తణుకు చలపతిరావుగారి మఱొకతె యింకను వివాహముకాక నిలిచియుండెను. ఆచిన్నదానినిచ్చి వివాహముచేయుటకయి మంగళగిరి కృష్ణమూర్తియను మాధ్వబ్రాహ్మణబాలుని విద్యచెప్పించుచు నేను సంసిద్ధుని చేసియుంచితిని. అతఁడు మాయింటనేయుండి ప్రవేశపరీక్షతరగతిలో చదువుచుండఁగా, ఆఱునెలలకు పదుమూడేసి రూపాయల చొప్పున రెండుసారులు పాఠశాలజీతమిచ్చి, బట్టలు పుస్తకములు మొదలైనవిచ్చి, స్కోటకము వచ్చినప్పు డిరువది రూపాయలు కర్చుపెట్టి, వివాహమున కేర్పాటు చేసినప్పుడు చిన్నదానితల్లి స్మార్తురాలయిన తన కొమారితను మాధ్వునకియ్యనని యీసంబంధమును నిరాకరించెను. తరువాత నాచిన్నవాఁడు ప్రవేశపరీక్షలో మొదటి తరగతియందు కృతార్థుడయి, పిలిచి పిల్లనిచ్చిన స్వజాతి కన్యను పరిణయమయ్యెను.

చిన్నదానితల్లి తన కొమారితకు వరునిగా కొమ్మరాజు గోపాలమును పేరుగల స్వశాఖవాఁడైన యొక నియోగిబ్రాహ్మణబాలునిఁ నావద్దకు తీసికొనివచ్చి వివాహముచేయుమని యడిగినది. అతఁడు

చదువుకొన్న వాడు కాడు; అల్లరిగాతిరిగి తల్లిదండ్రుల మాటవినక లేచివచ్చినవాడు. ఈ హేతువులను బట్టి నేనాతనికి వివాహముచేయ నని నిరాకరించితిని. అందుపైనామె ఆత్మారి లక్ష్మీనరసింహముగారి యొద్దకు వెళ్ళి, ఆయన యొద్దనుండి శ్రీపైడా రామకృష్ణయ్యగారి కుత్తరము పుచ్చుకొని వరునితోడగూడ కాకినాడకు వెళ్ళెను. అప్పుడు రామకృష్ణయ్యగారు నాకిట్లువ్రాసిరి.—

"చిన్నపిల్లతల్లి నాయొద్దకువచ్చెను. వివాహము జరుపుటకు నేనుకూడ నొప్పుకొన్నాను. ఇందునిమిత్తమయి మిక్కిలి ఆవశ్యకము గాను అనివార్యమముగా కావలసిన సాధ్యమైనంత తక్కువసొమ్మును కయచేసి నాకు తెలుపుడు. ఇది అయినతరువాత మనముప్రస్తుతము వాహములు చేయుట నిలుపవలెను..... .....

మనమిత్రుడు బి. ఏ., బి. యల్. నాకు వ్రాసిన యుత్తర మీమె తెచ్చినది. ఈపెండ్లి మశూలీలో చేయుట కాయనచెప్పెను. మనమాలాగున చేసినయెడల మనకు విస్తారము సొమ్ము కావలెను. ఒక వేళ అక్కడ తిరిగి చిక్కులుండును. ఇది రాజమహేంద్రవరములోనే చేయవలెనని నేనాలోచన చెప్పుచున్నాను. పిల్లవాడును అత్తగారును కలిసి మాటాడిరి; ఇద్దఱు ఒప్పుకొన్నారు. మీరెప్పుడు ముహూర్త మేర్పఱిచినను వెళ్ళుటకతడు సిద్ధముగానున్నాడు. మెట్రిక్యులేషన్ వఱకుగాని మిడిల్ స్కూలు పరీక్షవరకుగాని చదువుటకు మనమీ కుటుంబమును సంరక్షింపవలెను. అతడీవఱకే కొంచెము చదివినవాడగుటచేత కడపటిదాని కొక్క సంవత్సరము చాలును.....

ఈ వ్యయములకు నేనిచ్చుచున్నానని మీరనివేకవర్ధనిలో వ్రాయకుడు. దయచేసి నాపేరు రహస్యముగా నుంచుడు."*

---

* "The mother of the little girl came to me. I also agree to perform the marriage ceremony. Please let me know the lowest

ఆయన యుత్తరమునకు బదులుగా మున్నూఱు రూపాయలు కావలసి యుండునని నేను వ్రాసితిని. అందుమీఁద 24-వ ఫిబ్రవరి 1886-వ సం॥ కాకినాడనుండి వారు నాకిట్లు వ్రాసిరి.—

"వివాహ విషయమైన మీ యుత్తరము నాకందినది. నేను రు. 300 లు మీకు పంపెదను. కాఁబట్టి వివాహ మారంభించి నాకు తంతివార్త పంపుఁడు. నేను సొమ్ము పంపెదను."*

ఈనడుమను పెండ్లిచేసికొన్న కొందతీవలన కలిగిన కొన్ని చిక్కులనుబట్టి యీ కొత్తపెండ్లికొడుకు పిలిపించి, సంవత్సరకాలము చదువుచిమిత్తమయి నెల కెనిమిదేసి రూపాయల చొప్పున నిచ్చెడిదితప్ప మీవలనధనము గాని యిండ్లు గాని నగలుకాని మఱియేదికాని యడిగింపఁగూడదని స్పష్టముగా చెప్పి, యతఁడందున కొప్పుకొన్నమీఁదట నతనిచేత నుత్తరమువ్రాయించి పుచ్చుకొని, మార్చినెల మూడవతేది రాత్రి వివాహమేర్పఱిచి, మండల న్యాయాధిపతి మొదలైన వారి

---

amount of money which is most urgently and unavoidably wanting for this. After this we must stop performing marriages more for the present.....Our friend B.A., B.L., wrote me which letter this woman brought he said to perform this at Masuly. If we do so we want much money and perhaps there are troubles again. I propose to solemnise it at Rajahmundry only.

The boy and mother spoke together; they both agreed; he is ready to go over whenever you fix for it. As the boy is young we must support the family for the study up to matriculation or middle school examination for the latter one year is sufficient as he already studied some thing.....Do not write in your వివేకవర్ధని that I have been paying these expenses. Please let my name be secret."

*'Cocanada, 24th February 1886. My dear friend,

I have received your letter about the marriage. I shall send you Rs. 300, so please commence the marriage and telegraph me, I shall despatch the money."

కందఱికి నాహ్వానములు పంపితిని. వారందఱును వచ్చి వేచియుండిరి. కాని పెండ్లికొమారుఁడు రాకపోవుటచేత పెండ్లి నిలిచిపోయినది. ఈసంగతులను దెలుపుచు నేను వ్రాసినలేఖ కుత్తరముగా మార్చినెల 5-వ తేదిని రామకృష్ణయ్యగారు నాకిట్లువ్రాసిరి—

"పెండ్లికి లిస్టరుదొరగారు మొదలైనవారిని పిలిచితినిగాని పెండ్లికొడుకు రానందున పెండ్లి జరగలేదని తెలుపుచు మీరువ్రాసిన యుత్తర మందినది. అటువంటి యాశాభంగములు కలుగునని నేనెఱుఁగుదును. ఇల్లు కోరఁగలవాఁడను కానన్న షరతుతో నతని వద్దినుండి మీరుత్తరము పుచ్చుకొన్నట్లు మీయుత్తరములో చెప్పితిరి. మన మిల్లీకుక పోయినయెడల, వారెక్కడనుందురు? మనమతనికేదో యిల్లియ్యలేనుగాని, మనకువా రవిధేయులుగా నున్నపక్షమున వారు దాని హక్కును కలిగియుండరు, అటువంటి షరతుమీఁద నియ్యవలెను. నాయుద్దేశమిది. అట్లు చేయుఁడు. అతనిని మరలపిలిపించి వివాహమున కేర్పాటుచేయుఁడు. ఈపెండ్లికూఁతురు కొఱకును తల్లికొఱకును మనము విశేషవ్యయము చేసితిమి. ఇది మనముచేసినయెడల ముందు వివాహాముల నిమిత్తమయి మనముశ్రీమపడ నక్కఱలేదు. ఇష్టమున్న యెడల మనము మానివేయవచ్చును. ఇందునుబట్టి యీవిషయమై పెండ్లికొమారుని ఉత్తరమిమ్మని యడుగుటకూడ ఆవశ్యకముకాదు. అయినను మీరీనఱకే యట్లుచేసితిరికావ పోనిండు."*

---

* "Cocanada, 5th March 1886. My dear friend,

I have received your letter stating that you have invited Mr. Lister etc., to the marriage, but as the bridegroom disappointed, the marriage did not take place. I know such disappointments will happen. You stated in your letter that you have taken a letter from the man on the condition of not claiming for a house. If we wo'nt give a house, where will they be? We must give him

సిద్ధమయిన వివాహమునకు భంగముకలుగుట కిదియే ప్రథమము కాదు. చెన్నపట్టణమున నొకసారి నేను వెళ్ళియుండినప్పు డక్కడ కూడ నొక వివాహమున కీలాగుననే భంగముకలిగెను. చెంచలరావు పంతులుగారి ముద్రాపత్ర కార్యస్థానము (Stamp office) లో నొకవైష్ణవు డుద్యోగములో నుండెను; ఆయనకు పురుషసంతానము లేక యొక్క తెయే కూతురుండెను; ఆయొక్క కూతురును పతివిహీనమయ్యెను. ఆతనియొద్ద నిరువదివేల రూపాయల సొత్తుండెను. చెంచలరావుపంతుల వారి ప్రోత్సాహముచేత ఆవైష్ణవుడు బాలవితంతువైన తనకొమార్తకు పునర్వివాహము చేయుట కంగీకరించెను. ఇక తగిన వరుడు కావలసియుండెను. నావద్దకు వచ్చుచుండెడువిద్యార్థులతో నే నీవిషయము ముచ్చటింపగా వారిద్దఱు వైష్ణవవిద్యార్థుల నన్నదమ్ములు నాయొద్దకుఁ గొనివచ్చిరి. వారిలో పెద్దవాఁడు పట్టపరీక్షతరగతిలోను, రెండవవాఁడు ప్రథమశాస్త్రపరీక్ష తరగతిలోను, క్రైస్తవ కళాశాలలో చదువుచుండిరి. వారిలో పెద్దాతనికి వివాహమయ్యెనుగాని చిన్నతఁడు బహ్మచారిగానే యుండెను. అతఁడన్నగారియనుమతి మీఁద నాబాలవితంతువును వివాహ మాడుట కంగీకరించెను. నేనాతనినిగొనిపోయి చెంచలరావు పంతులుగారికిచూపి వధువుతండ్రిని పిలిపించి యాతనికికూడ చూపినపిమ్మట నతఁడు తనకొమార్తనాచిన్న వానికిచ్చుట కొప్పుకొనెను. కొన్ని దినములలోనే ముహూర్త నిశ్చ

---

some house, but they will not have possession of it if they be disobedient to us. We must give on such condition. This is my object. Please do so. Please get the man again and arrange for marriage. We have spent much for this bride and her mother.— If we do this, we need not take trouble in future for marriages. We can cease if we wish. Owing to this understanding it is not necessary to ask even the bridegroom to give a letter on the subject. However as you had done it, it is no matter.

Yours truly, P. Ramakistiah"

యము చేయఁబడినందున నాటిసాయంకాలము నేను చెంచలరావు పంతులుగారును వధువుగృహమునకు పోయి, వివాహసన్నాహమంతయు చేసి, మంత్రిములు చెప్పుటకు యాజకుని నొప్పగించి, వరునావఱకే వారిగృహమునఁబెట్టి, వివాహమగునన్న నిశ్చయముతో మేమిరువురమును మాగృహములకుఁ బోయితిమి. నేను పరుండి నిద్రిపోవుచుండఁగా రాత్రి పదిగంటలు దాటినతరువాత నొకమనుష్యుఁడు మాయింటికివచ్చి కేకలువేసి నన్ను లేపి చెంచలరావు పంతులుగారు పంపినయుత్తరము నాచేతికిచ్చెను. ఈవివాహవార్తను దెలిసికొని ముందుగా నెవ్వరో కుంభకోణములో నున్నవరుని మేనమామలకు తంతీవార్త పంపిరనియు వారాచిన్న వానిమీఁద నేదో యభియోగము తెచ్చి పోలీసువారినివెంటఁగొనివచ్చి పెండ్లి పీటమీఁద గూరుచుండియున్న వరుని బలవంతముగా నెడ్చుకొనిపోయిరనియు, తెల్లవాఱుజామున వారువెళ్ళెడు పొగబండిలోనేయెక్కి కుంభకోణమునకుపోయి గోపాలరావుగారు మొదలైన వారితో మాటాడి వరునివిడిపించి తీసికొని రావలసినదనియు, ఆయుత్తరములోనుండెను. నేనప్పుడు మన్నవ బుచ్చయ్యపంతులుగారియింట బసచేసియుంటిని. కుంభకోణముపోయి యచ్చటివారితో మాటాడి కార్యసాఫల్యము చేసికొనివచ్చుటకు నాకాదేశభాషయైన యభివము తెలియదు. అందుచేత బుచ్చయ్య పంతులుగారిని ప్రియాణముచేసి, గోపాలరావుగారిపేర నుత్తరము వ్రాసియిచ్చి, ఆయన నారాత్రియే కుంభకోణమునకు, బంపితిని. ఆయన రెండు దినములలో పెండ్లికుమారుని విడిపించి తనవెంటఁ దీసికొని వచ్చెను. ఇంతకష్టపడి తీసికొని వచ్చినతరువాత వధువుతండ్రి తనకొమారితకు పెండ్లియోగము లేదనియు, ఉండినపక్షమున నాఁటి రాత్రిసిద్ధమైన పెండ్లిపీటలమీఁది వివాహము తప్పిపోయియుండదనియు, చెప్పి, నేను చెంచలరావుపంతులుగారును ఎంతచెప్పినను మామాటవినక వివాహమ్ము మానివేసెను,

ఈచెన్నపట్టణపు వివాహమువలె పూర్తిగాచెడిపోక మూరా మహేంద్రివర వివాహము తరువాత జరగినను రామకృష్ణయ్యగారి జీవితకాలములో జరగలేదు. మార్చినెల 17-వ తేదిని కొంత యింగ్లీ తోను కొంత తెలుఁగుతోను రామకృష్ణయ్యగారు నాకీయుత్తర మును వ్రాసిరి.—

" Cocanada, 17th March 1886.

My dear friend,

I am suffering by a boil on the neck for the last 15 days. I have seen our A. L. Narasimham Gar and spoke to him every thing. Please see him Dont lose Ravi Guruvavadhany's money. I got a letter from him. This correspondence made through Peri Vissayya Gar, pleader at Amulapur—the contents of which are a request to grant time to pay the money for the bond h executed. Please get a copy of the document and send me, please send to Peri Vissayya Gar to complain.

(కడచిన 15 దినములనుండి మెడమీఁద కురుపుచేత నేను బాధపడుచున్నాను. నేను మన ఏ. ఎల్. నరసింహముగారిని చూచి సమస్తము ఆయనతోమాటాడినాను. దయచేసిఆయనను చూడుఁడు. రావు గురుహావధాని సొమ్ము పోఁగొట్టకుఁడు. అతనివద్దనుండి నాకుత్తరమువచ్చినది. ఈ యుత్తర ప్రత్యుత్తరములు అమలాపుర ముమోప్లీకరైన పేరి విస్సయ్యగారిద్వారమున జరిగినవి — దానిలోని సంగతులు వ్రాసియిచ్చిన పత్రిపుసొమ్ము చెల్లించుటకు గమువిమ్మని ప్రార్థన. పత్రిమునకు నకలు వ్రాయించి నాకుపంపుఁడు, లేదా వ్యాజ్యము వేయుటకు పేరి విస్సయ్యగారికి పంపుఁడు —ఇక్కడినుండి తెలుఁగు.)

యీవ్యవహారం విషయమయి విస్సయ్యగారు గురువావధానులు గారిని పిలిపించి కూకలువేశినందున్న గురువావధానులుగారు నావద్దకు వచ్చి కొంచంవాయిదా యివ్వవలశ్నది రూపాయలు యిస్తానని కోరి

యీహాంశములే గురువావధానులుగారు ఉత్తరంవ్రాసి నాకు యిచ్చినారు. అది కావలశియుంటే మీకుపంపుతాను. దస్తావేజుకు కాపీ తయారుచేయించి విస్సయ్యగారివద్దకు పంపి కంప్లయింటు చేయవలెను.

గవర్రాజుగారు నాకు రు ౧౦౦ లు నూరురూపాయలు యివ్వవలశియున్నది. ఆరూపాయలు ఆయనకు వీలు అయినప్పుడు W. M. Association కు యిమ్మని చెప్పుకోరుతాను. సుబ్బారావు పంతులుగార్కి గవర్రాజుగారికీ నా Complements చెప్పుకోరుతాను. ఆయనకు తొందరయిచ్చి పుచ్చుకోవద్దు. యెప్పుడు యిష్టంవచ్చియిస్తే అప్పుడు పుచ్చుకొండి.

Yours truly P. Ramakistiah."

ఈ యుత్తరము వచ్చువఱకును రామకృష్ణయ్యగారికి కురుపు వేసినట్టే నాకు తెలియదు. రావి గురువావధానుల పత్రిముయొక్క నకలు వ్యాజ్యము వేయించు నిమిత్తము తనకు పంపవలసినదని కోరుటచేత, ఈయుత్తరమందిన తరువాత సహితము కురుపపాయకర మైనదని నేను భావింపలేదు. తమ బంధువులను చూచుటకయి యానామువెళ్ళి తిరిగి వచ్చునప్పుడు మూడుదినములుండి, ఆస్థాన్మారి లక్ష్మీనరసింహముగారు కాకినాడలో రామకృష్ణయ్యగారిని చూచుట తటస్థించెను. లక్ష్మీనరసింహముగారితో మాటాడితినన్నవిషయము నాతో నాఫలకు పదివేల రూపాయలనిచ్చుటను గూర్చి మాటాడిన విషయమే ఈ విషయమయి మఱునాడాయన మరణశాసనమే వ్రాసి యిచ్చెను. ఈ విషయమునుగూర్చి 1887-వ సంవత్సరారంభమున నేను సమాజసాంవత్సరిక సభయందు "స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితు" లను గుఱించి వ్రాసిచదివిదానిలో నిట్లుచెప్పితిని.

"అటుపిమ్మట రామకృష్ణయ్యగారికడకు వచ్చినప్పుడు తాము తరువాత నిచ్చిన పదివేల రూపాయలును మొదటి రెండు

వివాహములకు ప్రత్యేకముగా చేసిన వ్యయములును కట్టించిన యిండ్లును స్త్రీ పునర్వివాహాభివృద్ధి నిమిత్తమయిచేసిన యితర వ్యయములును కలుపుకొని యిరువదివేల రూపాయలయ్యెనని యు, మొట్ట మొదట వాగ్దానముచేసిన మొత్తములో అపిపోఁగా మిగిలిన పదివేల రూపాయలును వేగిరమిచ్చెదననియుఁ జెప్పి మూలధనము వ్యయపడక వృద్ధివలన సమాజమునకు తోడుపడునట్లుగాఁ జేయుటకై యేమి చేయుట యుచితముగా నుండునని నన్నాలోచన యడిగిరి. అప్పుడు నేనొకసారి నాగోజీరావు పంతులవారియొద్దకును, ఇంకొకసారి ఆచంట లింగరాజుగారి యొద్దకును వారితోఁగలిసిపోయి యాలోచించితిమిగాని యప్పుడెట్లుచేయుటకును నిశ్చయింపలేదు. దేశమునొక్క యభాగ్యము చేత నింతలో వారి కవసానదశ సంప్రాప్తమయినందున, ఉద్దేశించిన పదివేల రూపాయలును మరణశాసనమూలమున నిచ్చి, చేసిన వాగ్దానమును చెల్లించుకొన్నారు."

రామకృష్ణయ్యగారు ప్రాసినయుత్తరము నాకందిన రెండు మూడు దినములలోనే యాయన కాలధర్మమునొందుట తటస్థించినది. వారు నాకుప్రాసిన యుత్తరములలో నిదియే కడపటిది. ఈయుత్తరము నందుదాహరింపఁబడిన రావి గురువావధానులకథ నిచ్చట కొంత తెలుపవలసియున్నది. ఆ కాలమునందు వితంతు కన్యలను తెచ్చెదమనియు, దారిబత్తెములకుఁ గావలయుననియు చెప్పి, యనేకులు నావద్ద రెండును మూఁడును రూపాయలు పుచ్చుకొని మోసము చేయుచుండెడివారు. ఈ రావి గురువావధానులు నాయొద్దకువచ్చి, అమలాపురము తాలూకాలోని యొకగ్రామములో అక్కచెల్లెండ్రిద్దఱు బాల వితంతువులు గలరనియు నూఱు రూపాయలు బదులిచ్చినపక్షమున వారితండ్రి ఋణవిముక్తుఁడయి యాపిల్లలను తనవెంట నాయొద్దకుఁ బంపుననియు నమ్మకము పుట్టచెప్పెను. అప్పుడు నేను కోరిన నూఱు

పాపాయలను నాలవవివాహముచేసికొన్న పులవర్తి శేషయ్యగారిచేతి కిచ్చి, ఈయన వెంటకోననీయములోని యా గ్రామమునకువెళ్లి యీనూఱు రూపాయలును తండ్రి పిల్లలను తీసికొనివచ్చి యొప్పగించిన తరువాత నిచ్చి యీ బ్రాహ్మణుని తోడఁగూడ నిరువురు బాలవితంతులను తీసికొని రావలసినదని చెప్పిపంపితిని. గురువావధానులు శేషయ్యగారిని చెప్పిన గ్రామమునకుఁ గొనిపోయి చెఱువుగట్టుమీఁద కూరుచుండఁ బెట్టి, మీరు గ్రామములోనికి వచ్చిన జనులనుమానపడుదురనియు, అందువలన కార్యవిఘాతము కలుగుననియు, రూపాయలు తనచేతి కిచ్చినపట్టున తండ్రికిచ్చి యరగంటలోపల పిల్లలతోవచ్చి కలిసికొనెదననియు, చెప్పినమ్మించి తొంబదిరూపాయలుపుచ్చుకొని గ్రామమువంక నడిచి యదృశ్యుఁడయ్యెను. నామిత్రుఁడాచెఱువుగట్టుమీఁద గంటల తరబడి వేచియుండి యాతని రాకకానక, గ్రామములోనికిపోయి విచారించి యచ్చట సహిత మతనిజాడ తెలియక, నిరాశచేసికొని యొక్కఁడును మరలి నా యొద్దకువచ్చెను. తరువాత గురువావధానులను పిలిపించి బెదరించి యా మొత్తమున కాతనివలన పత్రము వ్రాయించి పుచ్చుకొంటిమికాని యతఁడు సొత్తేమియులేనినిర్ధనుఁడగుటవలన రామకృష్ణయ్యగారు వ్రాసినట్టు వ్యాజ్యమునకు సొమ్మ్మదండగపెట్టక యసలుసొమ్మ్మను వదలుకొని యూరకుంటిమి. ఒక్క యీ గురువావధానులు మాత్రమేకాక యితరులుకూడ మమ్మ్మ మోసము చేసినవారును మోసముచేయఁ బ్రయత్నించినవారును పలుపురుండిరి, "విశాఖపట్టణమునుండి యొక బ్రాహ్మణుఁడు వితంతు కన్యలను తీసికొని వచ్చెదననిచెప్పి మునిస్వామిని విశాఖపట్టణ మండలమునందు పెక్కు దినములుతిప్పి తుదకు కొంత సొమ్మ్మొత్తు కొని పాఱిపోవుట మొదలైనవార్తలను పలుపురెఱిఁగియుందురు." అని నాయుపన్యాసములో వ్రాసియుంటిని. అట్టివార్తల నటుండనిచ్చి

చదువుకొన్నవారు నన్ను మోసపుచ్చి ధన మపహరింపఁజూచిన యొక వింతయైన ప్రయత్నమును గూర్చి మాత్రము కొన్ని పంక్తులు వ్రాసెదను. 1887-వ సంవత్సరము అక్టోబరునెల 31-వ తేదిని కలకత్తా నుండి నాకొకింది తంతీవార్త వచ్చినది—

"To From

Kandukuri Viresalingam Pantulu Garu, Rajahmundry.

L. Shanmukaram, Barabazar.

Got widow × Widower arranged × starting × spent 100 × send 235 by wire 46 Burtola × Particulars posted'

(వితంతువున్నది × విధురుఁడేర్పఁబడెను × బయలుదేరుచున్నాము × 100 కర్చుపడినవి × తంతీమూలమున 46 బర్టోలాకు 235 పంపుఁడు × వివరములు టపాలో వేయఁబడినవి)

ఇందు పేర్కొనఁబడిన లాలా షణ్ముఖరాముగారు విశాఖపట్టణ మందలి క్రైస్తవోన్నత పాఠశాలయం దుపాధ్యాయుఁడుగానున్న క్రైస్తవుఁడు. నాకును ప్రథమవివాహము చేసికొన్న గోగులపాటి శ్రీరాములుగారికిని మిత్రుఁడు. ఈయన కలకత్తా యెందుకువెళ్ళెనా యని సందేహముకలిగి,

"From To

Kandukuri Veeresalingam Rajahmundry.

Gogulapati Sriramulu Garu, Police Head Quarters, Vizagapatam.

Wire where Shanmukharam is × Is he in Calcutta?

Reply prepaid 8 As."

(షణ్ముఖరాముగా రెక్కడనున్నారో తంతియిమ్ము. ఆయన కలకత్తాలోనున్నాఁడా? ప్రత్యుత్తరమున కెసిమిదణాలు కట్టఁబడినవి.)

అని విశాఖపట్టణమునకు నవంబరు మొదటితేదిని గోగులపాటి శ్రీరాములుగారికి తంతీవార్తనంపి, ఆదినముననే కలకత్తాకుకూడా నొకింది తంతీవార్తను బంపితిని.—

From

K. Veerasalingam,
Rajahmundry.

To

L Shanmukharam Garu,
46 Burtola, Barabazar,
Calcutta

Wire the caste and country of the couple.

(వధూవరుల కులమును దేశమును తంతీ)ముఖమున తెలుపును)

విశాఖపట్టణము గోగులపాటి శ్రీరాములుగారికి పంపిన తంత్రీ వార్తకు రెండవ తేది నిట్లు బదులువచ్చెను—

To

Viresalingam Garu,
Govt College, Rajahmundry.

From

Gogulapati Sriramulu
Vizagapatam.

Your Telegram just to hand × Shanmukharam at Vizagapatam."

(మీ తంతివార్త యిప్పుడేయందినది. షణ్ముఖరాము విశాఖపట్టణములో నున్నాడు.)

ఆదినమునసే కలకత్తానుండియు తంతీముఖమున నిట్లు ప్రత్యుత్తరము వచ్చినది.

"To

K Veeresalingam Pantulu Garu,
Rajahmundry.

Frm

L. Shanmukharam,
Calcutta.

Vidikas × Kristnapuram Vizagapatam District × preferable send urgently × Address 48 Burtola, Reply ordinary.

[వైదికులు × విశాఖపట్టణ మండలములోని కృష్ణపురము × ముఖ్యముగా శీఘ్రముగా పంపుడు × నావిలాసము 48 బర్టోలా × సామాన్య ప్రత్యుత్తరమిండు]

ఇప్పుడు మోసము స్పష్టయగా తెలిసినది. అయిదవతేదిని సొమ్ము పంపుచున్నానని మోసగానికి తంతీవార్తపంపి, ఈలోపల కలకత్తాలోని మిత్రులకును పోలీసువారికిని తంతీవార్తలుపంపి, యీవంచకుని పట్టించి దండింపఁ జేయవలెనని మొదట నాలోచించితినిగాని ముందు

వ్యయప్రయాసములకు కారణమగునని తలంచి యాపత్నమును మాని వేసితిని.

"పదిమంది చేరినతరువాత కొన్నిమనస్తాపములును చిక్కులును కలుగక మానవుగాని చేసిన మహాకార్యమును తలంచుకోగా, అవి యెంతమాత్రమును గణనకు తేదగినవిగానుండవు. కొందఱు ధనాశా పరులుగానుండి పలుమిషలమీఁద తొందరలు కలుగఁజేయవచ్చును; కొంద ఱవివేకముచేతను కొందఱు దుస్స్వభావముచేతను తగవులాడ వచ్చును."

అని 1885-వ సంవత్సర మధ్యమున స్త్రీపునర్వివాహచరిత్రను గూర్చి నేనిచ్చిన యుపన్యాసములో వ్రాసియుంటిని. అవివేకముచేత చేయఁబడినవి క్షమింపఁ దగినవిగానుండును; దుస్స్వభావముచేత చేయఁ బడినవియు కొంతవఱకు క్షమింపఁదగినవిగా నుండవచ్చును. కాని లోకోపకారధురీణులమనియు స్వార్థత్యాగులమనియు చెప్పుకొనుచు ధనాశాపరత్వముచేత పలుమిషలమీఁద బుద్ధిపూర్వకముగా చేసెడి వారి యకార్యములు మాత్రము క్షంతవ్యములుగావు.

1887-వ సంవత్సరారంభమున సమాజమువారిముందు స్త్రీ పునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమాన స్థితులనుగూర్చి చదివిన యుపన్యాసములో నిట్లు వ్రాసితిని—

"1884-వ సంవత్సరము జనేవరు నెలలో నల్లగొండ కోదండ రామయ్యగారి వివాహమగువఱకును సామాజికులకును వివాహములు చేసికొన్న వారికిని ఐకమత్యమున కేమియు కొఱఁతరాలేదు. కోదండ రామయ్యగారి వివాహము నిమిత్తమయి కన్యను తీసికొని రావలసిన దని నేను పులవర్తి శేషయ్యగారిని పంపినప్పు డాయన సంకోచింపక పెండ్లికూఁతురువారి వస్తువులను సహితము కొంతదూరము సంతోష పూర్వకముగా మోచుకొనివచ్చుట యాయైకమత్యమున కొకనిదర్శన

వఁగా చెప్పవచ్చును.....

కోదండ రామయ్యగారి వివాహమయిన రెండుమూడు మాసములలో కొన్ని కలహకారణములు గలిగినవి. లోకములో వైరమునకును నేరములకును ఏవికారణములుగానుండునో దెలిసినవారికివైరమునకుఁ గల కారణమును తెలుపవలసిన పనియుండదు.”

ఈకారణము ధనాశయని నాయాశయము. ఈవిత్తంతువివాహ ప్రయత్నమునకు నేను పూనినప్పుడు పామరులును పూర్వాచారపరాయణులు నయిన వివక్షులవలనిదూషణములకును బాధలకును నేను సంసిద్ధుఁడ నయితినిగాని స్వపక్షములోనివారు నాకు తొందరలిచ్చి నన్ను బాధింతురని స్వప్నావస్థయందును దలఁపలేదు. అందులోను ముఖ్యముగా నావలన బహులాభములనుపొంది లోకోపకారార్థమే తాము సర్వకష్టములకును లోనుగా నున్నట్టు పలుమాఱు పలుకుచుండువారు నా కాయాసము కలిగింతురని నేను బొతిగానే తలఁపలేదు. అన్నియు మనము తలఁచుకొన్నట్టు జరగవు. మనుష్యుఁడు తానొకటి తలఁచిన దైవమింకొకటి తలఁచును. నేను నరసాపురము వెళ్ళియుండినప్పుడు 1884-వ సంవత్సరము మెయినెల 6-వ తేదిని పులవర్తి శేషయ్యగారు నాకు వ్రాసిన యుత్తరమునకు 8-వ తేదిని నేనిచ్చినప్రత్యుత్తరములో నతఁడు వ్రాసిన యుత్తరము స్వబుద్ధిచేతఁగాక పరుల ప్రోత్సాహము చేత వ్రాయఁబడినదని నేను గ్రహించితిని. (అతని యుత్తరమును నాప్రత్యుత్తరమును ఏలూరి లక్ష్మీనరసింహముగారు నామీఁద తెచ్చిన మానన్టపు వ్యాజ్యములో దాఖలుచేయఁబడి నాయొద్దకు మరల రాలేదు.) అతని నాయుత్తరము వ్రాయునట్లు ప్రోత్సాహపఱచినవారు కోదండరామయ్యగారని నేను నమ్మితిని. అయినను నేనది మనస్సులో నుంచుకొని నే నాయనకపకారము చేయుటకుఁగాని సమయమువచ్చినప్పుడు చేతనైన సాయము చేయకుండుటకుఁగాని

యెప్పుడును తలఁచుకోలేదు. ఇది జరగిన రెండుమూఁడు మాసమ్ములోనే కొత్తసమాజమును స్థాపించిన యిరువది దినములలోపల నీయన కప్పుడుండిన (యిరువది రూపాయల జీతముగల) యుపాధ్యాయపదము పిల్లలతో నెప్పుడు నఱచుచు విశేషవాగ్వ్యాయము చేయవలసినదగుట చేత నీయన శ్వాసకోశములకు సరిపడలేదన్నప్పుడు నే నీయనకు మాముద్రాశాలలో కార్యనిర్వాహకోద్యోగ మియ్యవలెనని సహిత మెంచితిని. 1884-వ సంవత్సరము జూలయినెల 11-వ తేదిని కోదండ రామయ్యగారు నాకిట్లువ్రాసిరి.—

"ఈనడుమ మీరు నన్నుముద్రాశాల కార్యనిర్వాహకునిగా నియమింప నుద్దేశించినట్లు యఁ-సుబ్బారావుగారు నాతో చెప్పుచున్నారు. రేపటి మధ్యాహ్నమునుండి నాసేవ నర్పించుటకు నాకాక్షేపణలేదు. ఉద్యోగమునిచ్చి, పనిచేయవలసిన గంటలను జీత మును నిర్ణయింప దయచేయుదురని కోరుచున్నాను. (Mr. N. Subba rao tells me that you the other day proposed to employ me as the manager of the Press. I have no objection to offer my services from tomorrow after noon. I hope you will be good enough to make the appointment and fix the working hours and pay.")

ఈయన కీయవలసిన జీతముకాని, పనిచేసెడు గంటలుకాని, మాపని కనుకూలపడనందున నేనీయన కీయుద్యోగమియ్యలేదు. మావీథినినున్న చయనులుగారి యిల్లు కొన్నప్పుడు నేనందు మూడు కుటుంబముల నుంచఁదలఁచి ముందుగా నీయన కోరకొన్న భాగము ననఁగా వంటయిల్లును భోజనముల యిల్లును పడకగదియు నున్న భాగము నీయనకిచ్చి, యొక భాగములో తణుకు చెలపతిరావుగారి కుటుంబమును, చావడి భాగములో చేబోలు వెంకయ్యగారి కుటుంబ మును, కాపురముంచితిని. కోదండరామయ్యగారు తానున్న యిల్లు

భాగుచేయించుటకయి కావలెనని కోరుచు రాఁగా మార్చినెలలో 6 రూపాయలును, క్రొత్తసమాజము స్థాపింపఁబడిన తరువాత జూలయి రు. 5-5-0 లును, సెప్టెంబరు నెలలో రు. 25-0 లును, అక్టోబరునెలలో రు. 15-0-0 లును, మొత్తము రు. 51-5-0 లిచ్చితిని. ఈయనయొక్క యింటికిత్తక్క సరిపఱుచుకొనుటకయి మఱియెవ్వరి యింటికిని నేనేమియు నియ్యలేదు. బీదవాఁడయ్యును చేబోలు వెంకయ్య తనకిచ్చినచావడి భాగమును తానును భార్యయు కష్టపడి భాగుచేసి కొని గదు లేర్పఱుచుకొని స్వయముగానే వాసార్హముగా చేసికొనెను. ఇట్లయ్యును నల్లగొండ కోదండరామయ్యగారు దీనినంతను మఱిచి పోయి, 1886-వ సంవత్సరమునందును 1887-వ సంవత్సరమునందును గోదావరి వఱదలు విశేషముగావచ్చి ప్రవాహము వీధులలో ప్రవేశించి యిండ్లకు కొంత నష్టము కలుగఁజేసినప్పుడు యుక్తసమయములో కొంచెము భాగుచేసికొనకపోవుటచేత కోదండరామయ్యగా రున్న యింటివీధిగోడ కొంతకూలఁగా తాను సమాజముయొక్క కార్య నిర్వాహక సంఘమునకు సహాయకార్యదర్శిగా వచ్చినతరువాత నేను తనయండుఁగల ద్వేషముచేత తనయిల్లు భాగుచేయింపక పోవుటను బట్టి యది చెడెనని నామీఁద దోషారోపణము చేయుచు నన్ను దూషించుచు 1888-వ సంవత్సరము ఫిబ్రవరునెల 15-వ తేదిని కార్య నిర్వాహక సంఘమున కొక విజ్ఞాపనము పంపెను. ఆవిన్నపమా నెల 26 తేదిని విచారణకు వచ్చినప్పుడు నేనాయనయింటి మరమ్మతు నిమిత్తమయి యిచ్చినసొమ్ము లెక్కలను, సొమ్ముచేకొన్నందున కాయన నాకిచ్చిన స్వీకారపత్రములను సభవారి ముందు పెట్టఁగా వారీక్రింది నిర్ణయమునుచేసిరి.—

"Read Mr. Kothandaramiah's letter of 15th February 1888. The managing committee records its regret at the tone of his letter. Mr. Kothandaramiah has been heard and it is resolved

that he has not proved that Mr. Viresalingam neglected to repair his house." (1888.వ సంవత్సరము ఫిబ్రవరినెల 15వ తేది గల కోదండ రామయ్యగారి లేఖచదువఁబడినది. కార్యనిర్వాహకసంఘ మాయనలేఖ యొక్కభాషనుగూర్చి తనచింతను తెలుపుచున్నది. కోదండరామయ్య గారు చెప్పినది విని, తనయింటిని మరమ్మతు చేయుటకు వీరేశలింగము గారశ్రద్ధ చేసినట్టాయన ఋజువు చేయలేదని నిర్ధారణము చేయఁబడు చున్నది)

P. Srinivasa Rao, (పి. శ్రీనివాసరావు) Chairman.
K. Viresalingam, (కె. వీరేశలింగము)
N. Kothandaramiah, (ఎన్. కోదండరామయ్య)
B. V. Jogayya. (బీ. వీ. జోగయ్య)
B. Gavarraju, (బీ. గవర్రాజు)

చేసిన నిర్ధారణముల కింద నప్పుడున్న కార్యనిర్వాహక సంఘమువా రందఱును ప్రాళ్ళు చేయుచుండుట యాచారమగుటబట్టి యీనిర్ధారణములో కోదండరామయ్యగారు సహితము వాళ్లుచేసిరి. ఈగృహావిషయమైన కోదండరామయ్యగారి చర్యముందు కొంతచూపఁ బడును. ఆరెండు సంవత్సరములలోను గోదావరి ప్రవాహము వెనుక నున్న కోదండరామయ్యగారి యింటిలోనికి వచ్చినట్లే ముందువైపున నున్న చేబోలు వెంకయ్యగారి యింటిలోపలికి వచ్చెను. వెంకయ్య యుక్తసమయములలో తగిన బాగుచేసికొనుచు వచ్చినందున నాతని యింటికంత యపాయము కలుగలేదు. ఇన్నీసుపేటలో నేనుకొన్న స్థలము నం దిల్లుకట్టఁబడిన తరువాత తణుకు చెలపతిరావుగారి కుటుంబము నచ్చటికి పంపివేసి, యానడిమియింటిలో పదుమూఁడవ వివాహము చేసికొన్న పటానేని వెంకయ్యగారి కుటుంబము నుంచితిని. రామకృష్ణ య్యగా రొకసారి రాజమహేంద్రివరమునకు వచ్చినప్పుడు కోదండ

గామయ్యగారు తనకా యిల్లుచాలదని యాయనతో మొఱ్ఱపెట్టుకోగా రామకృష్ణయ్యగారును నేనును గలిసిపోయి చూచినప్పు డాయిల్లిద్దఱికే యిచ్చిన పక్షమున విశాలముగా నుండునని యాయన నాతోఁ జెప్పిరి. మంగళవారపుపేటలో కొన్ని స్థలములో నిల్లుకట్టిన తరువాత పటానేని వెంకయ్యగారి నచ్చటికి పంపివేసి యాయిల్లిద్దఱికే యిచ్చెదనని నేను చెప్పితిని.

విద్యలేని మూఢులు పలువురుచేరి చేయుదానికంటె విద్యాధికుఁడొక్కఁడు చేయుపని శతగుణము లధికముగానుండును. మనదేశములో యాచ్ఞావృత్తి హేయముగా నెంచఁబడకుండుటయు పాటుపడక కూరుచుండుట గొప్పయని తలఁపఁబడు చుండుటయు, చిరకాలాగతాచారము లగుటచేత కాయకష్టపడక నిరుద్యోగముగా కూరుచుండి స్వోదరపోషణార్థి మితరులనువేఁడి ధనార్జనముచేయుట లాఘవమని యెవ్వరును భావింపకున్నారు. అందుచేత నెల్లవారును ధనాకర్షణమునకు వెరవున్నపక్షమున నేయుపాయముచేతనైనను సాధ్యమైనంత డబ్బు లాగవలయుననియే యత్నించుచుందురు. వికలాంగులుగాక యవయవపటుత్వముగల వారందఱును పాటుపడవలసిన వారే యనియు పాటుపడ నొల్లనివారికి ధనదానముచేసి సోమరితనమును ప్రోత్సాహపఱుచుట పాపమనియు నామతము. నేను పాటుపడెడివాఁడను; ఇతరులు పాటుపడవలసిన వారని తలఁచెడివాఁడను. కాయకష్టమువలని గౌరవము నెఱుఁగని మంజులూరి గోపాలముగారు (పంచమ వివాహవరుఁడు) జూన్ నెల జీతము పుచ్చుకొన్నతరువాత తాను ముద్రాశాలలో పని చేయుననియు, (ద్వితీయ వివాహవరుఁడు) రామచంద్రావునకునుఁ (చతుర్థవివాహవరుఁడు) శేషయ్యకును ఇచ్చుచున్నట్లే తనకును నెల కెనిమిదేసి రూపాయలచొప్పున నియ్యవలెననియు నన్నడిగెను. వారి

రువురును చదువుకొనుచున్నారు గనుక నిచ్చుచున్నానియు, చదువు లేక దృఢకాయుఁడవై యుండియు కష్టపడనొల్లని నీకూరక యియ్యనియు నేను దృఢముగాఁ జెప్పితిని. ఎట్లియ్యరో చూతమని యతఁడును బండతనముచేసెను; దేవుఁడిచ్చిన యవయవముల నుపయోగింప నొల్లక యెడలు దాఁచుకొనుఁదలఁచినవాఁడు తత్ఫలమనుభవింపవలసిన వాఁడే యని నేనును సొమ్మియ్యకుంటిని. తాను పుచ్చుకొన్న జీతపు సొమ్మయిపోయిన తరువాత తిండికి లేక రామకృష్ణయ్యగారి యొద్దకు కాకినాడకు పోయి యతఁడు తన యవస్థను చెప్పుకొనెను. ఆయనయతనికి కొన్ని రూపాయలిచ్చి పంపివేసి, తరువాత నన్ను రాజమహేంద్రవరములో కలిసికొన్నప్పుడు మనలోచేరినవారు చెప్పినమాట వినని వారయినను కష్టపడుచున్న యెడల సాయముచేయుచుండ వలెనని చెప్పెను. కాయకష్టపడఁగల దృఢశరీరులుద్యోగము చెప్పినను చేయక సోమరితనమున కొలము గడప నిశ్చయించుకొన్నప్పు డట్టివారికి ధనదానముచేత సంతుష్టి కలిగింప జూచుట నానియమములకు విరోధమయినందున మీరు చెప్పినను మీధనములోనుండియైనను నేనియ్యనని మోమోటము లేక ఖండితముగాఁ జెప్పితిని. ఈవిషయమున 1883-వ సంవత్సరము సెప్టెంబరు నెల 9-వ తేదిని ఆయన నాకిట్లు వ్రాసిరి.—

(ఆముంజులూరి చిన్నవాఁడు మీరు కోరినట్లు యత్నముగా నడుచుకోకపోయినయెడల, నెమ్మదిగా మీ రతఁడు దానిని చేయునట్లు చేయవలెను. అతఁడు విధేయుఁడయి మిమ్మ్రీతునిఁజేయవలయును. అప్పుడు మీ శక్తిలో నున్నదంతయు నతనికి మీరే చేయుదురనుటకంటె ఎక్కువగా నేదియు నేనువాగ్దానము చేయలేదు. వారు మిమ్మెట్లు బాధించుచుందురో నేనెఱుఁగుదును. వారికి మీరు

నాచేతనైనంత చేయుదునని యు మీస్థితిని పిత్రుచిత్తమైన దానినిగాచేసి కొంటిరనియు నేనెఱుఁగుదును. నేను సంబంధము కలిగించుకోను).*

ఇట్లు వ్రాసినను రామకృష్ణయ్యగా రతనికి రహస్యముగా సొమ్మిచ్చుచుండిరి. వారు వ్రాసినట్లనేకులప్పుడప్పుడు సొమ్మునుగూర్చి నాకు తొందరకలుగఁజేయుచుండుట వాస్తవమే. అడిగినదెల్ల నిచ్చుటకు నేను రామకృష్ణయ్యగారివలె ధనికుఁడను గాను; ఒకవేళ నేనియ్యఁగలిగినను వారికోరిక యనుచితమని నేననుకొన్నప్పు డిచ్చెడు వాఁడనుగాను. నాదగ్గఱ నొక్కగొప్ప లోపముగూడఁగలదు. ఇతరులడుగునది న్యాయమైనదికాదని నేను భావించినప్పుడు నెమ్మదితో వారిని సమాధానపఱుపఁజూడక పెద్దగొంతుకతో వారు దురాశాపరులనియు వా రడిగినది యనుచితమైనదనియు నా మనసులో నున్న దానిని మొగమోటలేక మొగముమీఁదనే స్పష్టముగా ననివేయుట. నేనీ ప్రకారము నిర్దాక్షిణ్యముతో పలుకువాఁడనైనను, ఎవ్వరికైనను నిజమైన కష్టము వచ్చినప్పుడు వా రడుగకయే వారికి నాచేతనైన సాయమంతయుఁ జేసెడివాఁడను. కొన్నిమాసములైన తరువాత ఈగోపాలముగారి భార్యకే మసూరి (స్ఫోటకము) రోగమువచ్చెను. అప్పుడతని యసహాయస్థితిని కనిపెట్టి వెంటనే యతనియింటికిపోయి, పథ్యపానములుచేసి పెట్టుటకు నాలుగు రూపాయలిచ్చి యొక బ్రాహ్మణస్త్రీని నియమించి, అయిదురూపాయలిచ్చి రాత్రింబవళ్లు రోగియొద్ద కనిపెట్టుకొనియుండుటకయి యొకశూద్రస్త్రీనిపెట్టి, కావలసిన పదార్థములు కొనియిచ్చి, ఆరోగ్యస్నానముచేయువఱకును నేను ప్రతి

---

* "If that Moonjoolury boy does not act decently as you wish, you must make him do it quietly. I did not promise any thing more than he should obey and please you and then you will do for him your best. I know how they will be bothering yo . I know you will do your best for them and you have made your position a parental one. I shall not interfere"

దినమునుపోయి చూచుచుంటిని. గోపాలము వర్తించిన విధము కేవల మూఢత్వముచేతనే కలిగినదగుచేత నాతనిదిక్కుమింపఁదగినవాడే. రాజమహేంద్రవరములో నున్నవారు నాకు తొందర కలుఁజేయుచు వచ్చినట్లే కాకినాడలో నున్నవారు రామకృష్ణయ్యగారికి తొందర కలుగఁజేయుచువచ్చిరి. నామీఁదనేరములు చెప్పుటకయి యిచ్చటివారు రామకృష్ణయ్యగారి యొద్దకు వెళ్ళునట్లే, రామకృష్ణయ్యగారిమీఁద నేరములు చెప్పుటకయి యచ్చటివారు నాయొద్దకు వచ్చుచుండిరి. నేను సొమ్మియ్యక వారిని తృప్తిపొందింపలేదు; ఆయన సొమ్మిచ్చియు వారిని తృప్తిపొందింపలేదు. ఏడవవితంతువివాహము చేసికొని కాకినాడలోనున్న బోడా శ్రీరాములు రామకృష్ణయ్యగారు తానుకోరిన విత్తమియ్యక పోవుటచేత భార్య నక్కడవిడిచి నాయొద్దకు పరుగెత్తుకొనివచ్చి రామకృష్ణయ్యగారి మీఁదనేమేమో చెప్పెను. నేనితని విషయమయి యాయనకు వ్రాయగా 1885-వ సంవత్సరము జూలయి నెల 2-వ తేదిని వారు నాకిట్లు వ్రాసిరి.—

"I have got your letter about Sreeramulu. What he said is all lie. So you must tell him to go to Cocanada back & there is no use of threatening by running away like this and also tell him to come to me and ask me." (శ్రీరాములనుగూర్చి మీయుత్తరము చేరినది. ఆతఁడు చెప్పినదంతయు అబద్ధము. కాఁబట్టి కాకినాడకు తిరిగి వెళ్ళవలసినదనియు, ఈలాగున పాతిపోవుటవలన బెదరించిన ప్రయోజనములేదనియు మీరతనితో చెప్పవలెను. నావద్దకు వచ్చి నన్నడుగుమనికూడ చెప్పుఁడు.) రామకృష్ణయ్యగారిని బెదరించినప్పుడాయన మంచిమాటలతో వారి నాదరించి ధనమిచ్చెడువాఁడు; నన్ను బెదరించినప్పుడు నేను కోపవాక్యములుపలికి యనాదరము చూపియేమియు నియ్యకుండెడివాఁడను. మా యిరువుర స్వభావములలోను గల భేదమిది.

చదువంతగాలేని మూఢులవలన ధనవిషయమయి మాకు చిక్కులు కలుగుచువచ్చినను వారియాశ లత్యధికములయినవి కానివి గాను, అవి యత్యల్పముతోనే తృప్తినొందునవిగాను, ఉన్నవనియెప్పు కొనవలసియున్నది. ఇంకవిద్యనేర్చినవారిలోనో యివి విపరీతములుగా నుండినవి. వారియాశలకు పరిమితిలేదు; సామాన్యలాభముచేత వారికి తృప్తిలేదు. వారిలో కొందఱు స్వప్రయోజనపరత్వమును సహితము పరోపకారార్థమే యయినట్లు చూపఁగల శక్తిమంతులు. రామకృష్ణయ్యగారి వలనను సమాజము వారివలనను ధనస్వీకారమధికముగా చేసినవారును చేయ ప్రయత్నించినవారును చదువులేక సంపాదించుకోశక్తిలేనివారిలోకంటె చదువుకలిగి సంపాదించుకోశక్తిగల వారిలోనే యధికముగానుండిరి. ఇటువంటి విషయములనుగూర్చి చెప్పుట నాకును వినుట యితరులకును హృద్యముకాకపోయినను కొందఱు మహానుభావులిప్పటికిని విషయములను విపరీతముగా పత్రికలలో తెలుపుచుండుటవలన సత్యము లోకమునకు తెలియుటకయి యొకటిరెండు సంగతులు నిచ్చటఁ బేర్కొనవలసివచ్చినందుకు చింతిల్లుచున్నాను. మూడవ వివాహముచేసికొన్న రామారావుగారికి మున్నూఱురూపాయల యిల్లిచ్చెదనని నేను వాగ్దానముచేసితినిగాని తెప్పించిన సొమ్మంతయు వివాహమునకే వ్యయపడినందున చెప్పినట్లు చేయలేకపోతిని. నేను రామారావుగారి యెదుటనే నా యశక్తతను రామకృష్ణయ్యగారికి తెలుపఁగా నిల్లుతామిచ్చెదమనిచెప్పిరి. 1885-వ సంవత్సరము సెప్టెంబరునెలలో రామారావుగారు మీరు వాగ్దానము చేసి దాదాపుగా మూఁడు సంవత్సరములయినను రామకృష్ణయ్యగారికిప్పటికిని చేసిన వాగ్దానము చెల్లింపలేదనియు, ఆయనకు వ్రాసివెంటనే యిల్లిప్పింపవలసినదననియు, నాకు వ్రాసిరి. నేనా నెల 13-వ తేదిని ఇతరవిషయములతోడిపాటుగా నీవిషయమునుగూర్చి రామ

కృష్ణయ్యగారికి వ్రాసితిని. ఆయన నాకు పంపిన ప్రత్యుత్తరము చూడుడు.—

"Cocanada, 16th September 1885

My Dear Sir,

Yours of 13th Inst. was duly to hand; I now reply for the present about T. Rama Row's subject. Though the human creation is alike in this world, yet there is individually ample selfishness; that appetite is much in him. I have done him good & gave him good many things and many times much money than you and I said we would give him. There is nothing due to him in any shape and he was many times overpaid; all that he wishes to ask is not at all due to him; or can it be even met from mercy or charitable side. However, to be asked by one, if possible, to get is not unnatural for any one; So, he does. Here I will state a few of my deeds to him,

	Rs. A. P.
1. He with his morher owed me before his marriage as I remember about	100–0–0
2. After his marriage, according to his request, gave him a house situated on a large piece of ground, fit for building 2 houses more at least; this house is exchanged with another house of mine which cost me above	500–0–0
3. On his request and with that of his mother in-law, I paid her	350–0–0
4. I paid him for his sundry debts nearly ...	30–0–0
5. I think, I paid him several times some sundry moneys and some sundry things ...	50–0–0
6. I lent him a carriage and a pony costing ...	125–0–0
7. I gave his mother on his request once may be more than	300–0–0
8. I paid him and his mother for some ceremonies	50–0–0
Rs.	1505–0–0

I never promised him another house again. I thought we must give a house, whether it may be you promisd or I thought of giving. So I built a house here which cost me nearly Rs, 2,000 and it has a large piece of ground at the time of building this house. I told him the portion I am building to suit for 2 familes and I told him I would give him a portion of it & the other portion. I will make it available for any other W. M. Couples and in the yard I will build or houses will be built for these married couples. So I am willing and will be willing to give him the portion, but cannot give him the whole house. If he does not like it, as you say you promised him Rs. 300, I will give him this sum and he can buy another house and we should only give him that money, when he actually buys the house with the usual conditions—that the house purchased for the family and with the condition that it cannot be mortgaged or sold. I hope you will see now, we have done very much kindness and he is in every way better off by God's favour than any one else. Please tell him now he must be satisfied for the present and reconcile him with laws of contentment and in every way all the promises are fulfilled and above promises much is done to him and yor have not to give him money or a house except as I said abve the sum of Rs. 300 for a house, if he buys one separately without wishing to take the portion of the house we offer. We have done our best and more than our best is done to him. I have built this house so conveniety with a wish for the accommodation of the members of this association, because no houses are available here for the members when they come here and go to Madras and and other places or come here from other places to go through this. In such a case, how can I sacrifice my big wish and give this large property to one family alone. I cannot give away things like that. With best wishes.

Yours truly.

P. RAMAKISTIAH."

(మీ 13-వ తేది యుత్తరము సరిగా నాచేతికందినది. నేనిప్పుడు పరిస్తుతము టీ. రామారావు గ్రంథమునుగూర్చి బదులిచ్చుచున్నాను. ఈప్రపంచములో మనుష్యసృష్టి యేకవిధముగానే యున్నను,

ఒక్కొక్క మనుష్యునకు విస్తారము స్వార్థపరత్వమున్నది; ఆయాకే యితనియం దధికముగా నున్నది. నేనతనికి మంచిచేసియున్నాను; అనేక వస్తువులను, నేను మీరును ఇచ్చెదమన్న దానికంటె పెక్కు రెట్లెక్కువసొమ్మును, అతని కిచ్చితిని. ఏరూపమునను అతనికి బాకి యున్న దేదియులేదు; అతనికిబహుగుణము లధికముగా నియ్యఁబడెను. అతఁడడుగ కోరునది యంతయు ఎంతమాత్రము అతనికి బాకియున్నది కాదు; దయ, లేక, దానపక్షముచేత సహితము అది యియ్యఁబడతగినదికాదు. అయినను, పొందుట సాధ్యమైనయెడల ఎవరిచేతనైనను అడుగఁబడుట యెవ్వరికిని అస్వాభావికముకాదు; ఆలాగుననే యతఁడు చేయుచున్నాఁడు. అతనికి నేనుచేసిన కార్యములను కొన్నిటి నిక్కడ చెప్పుచున్నాను.

రు. అ. పై.

1.	అతని పెండ్లికిముందు నా జ్ఞాపకమునఁబట్టి ఆతఁడును తల్లియు బాకియున్నది సుమారు	100–0–0
2.	పెండ్లితరువాత అతని కోరికపరికారము అధమము మఱి రెండిండ్లు కట్టతగిన పెద్దస్థలములోనున్న ఒక యింటి నతనికిచ్చితిని; ఈ స్థలము ఈ మొత్తమునకంటె నాకెక్కువగా తగులుబడియైన మఱియొక యింటితో మార్చుకొనబడినది.	500–0–0
3.	అతని యొక్కయు అత్తగారి యొక్కయు కోరికపైని నేనతని యత్తగారికిచ్చినది.	350–0–0
4.	ఆయనచిల్లరఅప్పులకై నేనిచ్చినవిదాదాపుగా	20–0–0
5.	కొంత చిల్లరసొమ్ము చిల్లరవస్తువులు పెక్కుమారులు నేనిచ్చుచు వచ్చినవి.	50–0–0

	రు.	అ.	పై.
6. నేనెరువిచ్చిన బండి గుఱ్ఱము వెల.	125	0	0
7. అతని కోరికమీఁద తల్లికొకపర్యాయమిచ్చినది (ఎక్కఁ వేకావచ్చును.)	300	0	0
8. కొన్ని కర్మలనిమిత్తమయి అతనికిని అతని తల్లికిని ఇచ్చినవి.	50	0	0
	1505	0	0.

అతనికి మఱియొక యిల్లిచ్చెదనని నే నెప్పుడును వాగ్దానము చేయలేదు. మీరు వాగ్దానముచేసినట్లైన నేమి నేనియ్యఁదలఁచుకొన్నట్లైన నేమి మనమొక్క యిల్లియ్యవలెనని నేను తలఁచితిని. అందుచేత రు. 2,000 లు నాకు తగులుబడియైన యిల్లు నేనిక్కడ కట్టితిని. ఈయిల్లు కట్టు సమయమునందు దీనితోచేరి పెద్ద స్థలమున్నది. నేను కట్టుచున్న యీభాగములు రెండుకుటుంబములకు తగియుండునని నేను చెప్పియుంటిని. దానిలో నొక భాగమీయన కిచ్చెదననియు, రెండవ భాగము నెవరైన వేఱొక వితంతువివాహ దంపతుల కుపయోగపడునట్లు చేసెదననియు, ఈవివాహ దంపతుల నిమిత్తము దొడ్డిలో నేను కట్టెదను లేక యిండ్లు కట్టఁబడుననియు, నేనీయనకు చెప్పితిని. అందుచేత ఈభాగము నీయనకిచ్చుటకు నేనిష్టపడుచున్నాను. ముందును ఇష్టపడియెదను. కాని యిల్లంతయు నేనీయన కియ్యజాలను. ఈయన కది యిష్టములేనిపక్షమున, మీరు రు. 300 లిచ్చుటకు వాగ్దానము చేసినట్టు చెప్పుచున్నారు గనుక, ఆసొమ్ము నేనీయనకిచ్చెదను; ఆయన వేఱేయిల్లు కొనుక్కోవచ్చును. మామూలు షరతులతోననఁగా—తాకట్టు పెట్టుకొనుటకుఁగాని అమ్ముకొనుటకుఁగాని హక్కులేకుండ కుటుంబనిమిత్తమే యుపయోగపడునట్లు—ఈయన సరిగా యిల్లు కొన్నప్పుడు మాత్రమే మనమీసొమ్మీయన కియ్యవలెను. మనము

మిక్కిలి యెక్కువ యుపకారముచేసి యున్నామనియు, ఈశ్వరానుగ్రహమువలన ఈయన ప్రతివిధముచేతను ఇతరులందటికంటెను మంచి స్థితిలో నున్నాడనియు, మీరిప్పుడు చూతురని నేను కోరుచున్నాను. ఇప్పటిదానితో ఈయన తృప్తినొంది యుండవలెననియు, సంతుష్టి ధర్మములతో సమాధాన పడవలెననియు, ప్రతివిధముచేతను వాగ్దాన మూలన్నియు నెఱవేర్పఁబడినవనియు, వాగ్దానములకంటె నధికముగా సీతానికి చేయఁబడెననియు మన మిచ్చెదమన్న యింటిభాగమును పుచ్చు కొనుట కిష్టములేక వేఱుగా నొక యిల్లు కొనెడు పట్టీమున నేను పైని చెప్పినట్లుగా నింటికొఱకు రు 300 రూపాయలు తప్ప సొమ్మ్నగాని యిల్లుగాని మీరియ్యవలసిన పనిలేదనియు, దయచేసి మీరీయనతో చెప్పుఁడు. మనచేతనైనదంతయు చేసియున్నాము, మనచేత దానికంటె నెక్కువగా నీయనకు చేయఁబడినది. వారిక్కడకువచ్చి చెన్నపట్టణమునకును ఇతర స్థలములకును పోవునప్పుడుగాని యితర స్థలములనుండి దీనిగుండపోవుట కిచ్చటికి వచ్చునప్పుడుగాని సామాజికుల కిక్కడ వేఱుగృహములు లభ్యములుకావు. గనుక ఈసంఘముయొక్క సామాజికులకు వసతిపడవలెనను కోరికతో నే నీయింటి నెంతో యనుకూలముగా కట్టించియున్నాను. అట్లయియుండఁగా, ఈ పెద్ద సొత్తు నొక్క కుటుంబమునకు మాత్రమే యిచ్చి నా పెద్ద కోరిక నెట్లు నేను బలిపెట్టఁగలను? ఈప్రకారముగా నేను వస్తువుల నిచ్చివేయఁజాలను."

ఈ యుత్తరము వచ్చువఱకును రామకృష్ణయ్యగారింత సొమ్మీయననిమిత్తము వ్యయపెట్టిరని నాకు తెలియదు ఇక్కడ రాజమహేంద్రవరములో నొక్కొక్కరుని విషయమున నింతింతసొమ్ము వ్యయపెట్టుటకు సమాజము వారియొద్ద ధనమునులేదు; ఉన్నను ధనమును విచ్చలవిడిగా వ్యయముచేయను చేయరు. సమాజస్థాపనమయిన 1884-వ సంవత్సరమునందిచ్చిన యిరువదిరూపాయలునుగాక, 1885-

సంవత్సరమునందు సమాజమువారు కోదండరామయ్యగారికి భార్య నగల నిమిత్తము రు. 80—0—0 లును, భార్య ప్రసవము నిమిత్తము రు 10—0—0 లును, ఏప్రిల్ మేయి నెలలకు నెల కాజేసి రూపాయల చొప్పున రు. 12—0—0 లును, సెలవుమీఁదనున్న ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలకు నెలకు పదేసి రూపాయల చొప్పున రు. 40—0—0లును, మొత్తము నూటనలువది రెండు రూపాయలు. (142—0—0) సమాజమువారిచ్చిరి. ఈయన వివాహనిమిత్తము వ్యయపడిన రు. 454 లలో రు. 110 లపయి చిల్లర నగలుమాత్రమే యీయనభార్య కప్పుడు పెట్టఁబడినవి. ఇన్నూఱు రూపాయల ప్రాప్తికి రావలసిన మిగత మొత్తము నగలనిమిత్తమియ్యఁబడినదిగాన యీయన నగలు చేయించి పెట్టినట్టు కనఁబడదు. భార్యయొక్క ప్రసవము నిమిత్తముపోయి కాకినాడలోనుండినకాలములో నచ్చటి వ్యయములను రామకృష్ణయ్యగారు భరించిరి. కోదండరామయ్యగారి కాలములో నిరువదిరూపాయలు జీతముగల యుపాధ్యాయపదమునం దుండిరి. ఈవఱకు నేను జెప్పినట్లు కొంచెము వైరకారణము కలుగఁగానే నాకు విరోధులుగా నున్న పెద్దమనుష్యులు కొందఱు తమయొద్ద కాలోచనకుపోయిన యొకరిద్దఱు వరుల సాహాయ్యముతో తక్కిన వగులను తమయొద్దకు బిలిపించుకొని నాపయిని దోషారోపణములు చేయుచు సమాజమువారికి విన్నపములు పంపునట్లు వారిని పురికొల్పఁజొచ్చిరి. రాజమహేంద్రివరములోనున్న వారిలో నొకరిద్దఱు మాత్రము బాల్యమగుటచే యుక్తాయుక్తవివేకము లేక వారిదురోభ్రధనలకు లోఁబడి వారు వ్రాయించియిచ్చిన యుత్తరములను సమాజమువారికిఁ బంపిరి. వారిలో నొక్కఁడైన తనకు చెలపతిరావుగారు తన వివాహములో నియ్యఁబడిన కట్నమును తనకియ్యలేదు. గనుక నాయొద్దనున్న బట్టలను తనకిప్పింపుమని

సమాజమున కొక విన్నపమును బంపెను. సమాజమువా రావిన్నపి
మును నెంటనే నిరాకరించిరిగాని యటుతరువాత నతఁడు తన్ను
ప్రోత్సాహపఱిచి విన్నప మిప్పించిన వారిపేరులుచెప్పి క్షమార్పణము
చేసిన మీఁదట నాయొద్ద నిలువయున్న నాలుగు బట్టలను ఆతనికిచ్చి
వేసితిని. ఆతని వివాహమునకు చెన్నపట్టణములో 17 బట్టలు
కట్నములు చదివింపఁబడినవి. వధూవరులకు మధుపర్కములూ
మొదలయినవానికి పెండ్లిలో కావలసిన వస్త్రముల నన్నిటిని
మేమే యక్కడకొనియిచ్చితిమి. కట్నములిచ్చిన 17 బట్టలలో కొన్ని
చీరలు; కొన్నపంచెలు; కొన్ని యెక్కువ వెలగలవి; కొన్ని
తక్కువ వెలగలవి. వీనిలో మంచిబట్టలను రెంటిని చెన్నపట్టణ
ములో వధూవరుల కిచ్చితిని; ఒకచీర వరుని మఱదలికిచ్చితిని;
ఒకచీర నాభార్యకిచ్చితిని; రెండు వస్త్రములను వివాహమునకు
వచ్చిన రామారావుగారికిని ఆయన భార్యకును (మూడవ వివాహదం
పతులు) ఇచ్చితిని; సామాన్యపు బట్టలు రెండు మావెంటవచ్చిన
మునిసామికిని అతనిభార్యకును ఇచ్చితిని; ఒకబట్టను చెలపతిరావు
మఱదలిని పెండ్లియాడు తలంపున మాతోవచ్చిన ప్రకాశరావుగారి
కిచ్చితిని; రెండుబట్టలు కాకినాడ వచ్చినపిమ్మట బోడా శ్రీరాముల
కును అతని భార్యకును (ఏడవ వివాహదంపతులు) ఇచ్చితిని; రెండు
మంచి వస్త్రములను రాజమహేంద్రివరము వచ్చినతరువాత గర్భా
ధానసమయమున వధూవరుల కిచ్చితిని. ఇవిపోఁగా మిగిలియున్న నాలు
గుబట్టలను సమయము వచ్చినప్పుడు వధూవరుల కిచ్చుటకయి నాయొద్ద
నిలువయుంచితిని. ఈకట్నములలోని బట్ట యొకటియైనను నేనుమా
త్రము పుచ్చుకొనలేదు. ఈతనిని పేర్కొనిన పెద్దమనుష్యులపేరు
లిచ్చిట పేర్కొనుట యనావశ్యకము. నాకు రెండువిధములుగా శత్రు
వులనేకులేర్పడి నాకు కీడు వేఁడుచుండెడివారు. అందొక తెగవా

ఎతంతు వివాహ ప్రతిపక్షులుగానుండి నన్ను ద్వేషించువారు; ఇంకొక తెగవారు వివేకవర్ధనిలో నేను తమకార్యములను బయలఁబెట్టుచు వచ్చుటచేత నంతస్తాపమునొంది వేగిటుపడ్డ పాములవలె పగతీర్చుకొను టకు సమయము ప్రతీక్షించుచుండెడివారు. ఈకడపటి తెగవారు మాసామాజికులలో సహిత మొకరిద్దరుండిరి. వీరి చర్యలను సూచిం చుచు నా స్త్రీపునర్వివాహ భూతవర్తమాన స్థితులనుగూర్చిన యుప న్యాసములో నిట్లు వ్రాసితిని.—

"ఉన్న యైకమత్యమును చెడఁగొట్టట యెట్టివారికిని సులభ ముకాని చెడినదానిని మరల కూర్చుట సాధారణముగా సాధ్యము కాదు. అట్లు నాటఁబడిన వైరవిషబీజము మెల్లమెల్లఁగా నంకురించి వివాహము చేసికొన్న వారికే కాక సామాజికులలో నొకరిద్దఱికిఁగూడ తన విషవాయువును బఱపి యీ మహాకార్యమునకు భంగకరమయిన దుష్ఫలములను కొంతవఱకుఁ గలుఁగజేసినందునకయి యెంతయు చిం తిల్లుచున్నాను. ఒక సత్కార్యమునకు విఘ్నము కలుగఁజేసెడి యవ కాశము కొంచెము లభింపఁగానే డానిని సందుచేసికొని గోరంతలు కొండంతలుచేసి ద్వేషాగ్నిని ప్రజ్వలింపఁజేసి కార్యవిఘాతమయినప్పు డుచూచి సంతోషింపవలెనని కనిపెట్టుకొనియుండు మహానుభావులు లోకములో ననేకులుందురు. అట్టివారి దురోభధలు విని చెడిపోక బీటలువాఱుచున్న యైకమత్య దుర్గమును స్వలాభముకొఱ కెల్లవా రును శాంతిసుధతో నతికింపఁ జూతురని నమ్మచున్నాను. యుక్తకా లములో నట్లుచేయకపోయినయెడల కార్యము మించినతరువాత పశ్చా త్తాపపడిన ప్రయోజనములేక స్వయంకృతదోషఫలము ననుభవింపవ లసివచ్చును."

వివాహములయినవారిలో విద్యాధికులుగాని వారు తమకు కష్టములు కలుగుచున్నవని యితరులతో నంతగా చెప్పుకొనుచుండక

పోయినను విద్యార్థికులలో కొందరు తమకు కలిగిన యల్పకష్టములను కోటిగుణితముగా చాటుకొచును వీరివారియొద్దకు పోయి సదా మొఱ్ఱి పెట్టుకొనుచుండెడివారు. వారుపడ్డ కష్టములు వారు ఘోషించుకొను చుండినంత విశేషమైనవి కావని నేను చెప్పఁగలను. వారి కేవిధమ యిన కష్టములును కలుగకుండఁజేయుటకయి నేనును నామిత్రులును మా చేతనైనదంతయుఁ జేయుచుంటిమి. ఈవివాహములు చేసికొన్న వారిలో నావఱకెవ్వరికిని సొంతయిండ్లులేవు. అట్టివారికందఱికిని కాపు రముండుట కిండ్లియఁబడినవి; అందుచేత మాయిండ్లలోనుండి లేచిపొం డని వీరికి తొందర యిచ్చువా రెవ్వరునులేరు; పనిచేయుటకయి నేవకు లియ్యబడిరి; వారు పర్వతిదినమును మంచినీళ్ళిచ్చుచుండుటయేకాక కావలసినప్పుడు వంటసహితముచేసి పెట్టుచుండిరి. భోజన వ్యయముఁ మాత్రమే కాక చదువుకొనువారికి పాఠశాలల జీతములును పుస్త కములును బట్టలును వేఱుగా నీయఁబడుచువచ్చినవి. వ్యాధులు వచ్చి నప్పుడు వైద్యపుఖర్చులను, శుభాశుభకార్యవ్యయములను, సమాజ ములవారే భరించుచుండిరి. ఎవ్వరికైనఁ గొంచెము కష్టము వచ్చిన పక్షమున నేనును గవర్నరుజుగారును బోయి విచారించుచు కావలసిన సాయమునంతఁ జేయుచుంటిమి. అప్పుడు మాతో మాటాడనివారొక రిద్దఱుండినను వారికి కష్టమువచ్చినప్పుడు సహితము మేముపోయి తోడుపడకుండలేదు. ఆకాలమునందు పులవర్తి శేషయ్యగారు మా యింటికిరాక నాతో నంతగా మాటాడకుండిరి. నేనొకదినమున పని మీఁద నెక్కడికోపోయి పగలు పదునొకండు గంటలకు భోజనము నిమిత్తము నడిచి యింటికిఁ బోవుచుంటిని. బజాఱులో నన్ను దూర మునుండి చూచి యతఁడు తానెక్కివచ్చుచుండిన బండిలోనుండి దిగి వచ్చి నాపాదములఁబడి యేడువఁజొచ్చెను. నేనతనిని లేవఁదీసి యేల యేడ్చెదవని యడుగఁగా కొంచెముకాలము క్రిందట ప్రసవమయిన

అనభార్యకు సూతిక కనఁబడి జబ్బుగా నున్నదనియు తాను వైద్యుని నిమిత్తము వెళ్ళుచున్నాననియు, నతఁడు చెప్పెను. వైద్యుని నేను తీసికొనివచ్చెదననిచెప్పి, భార్యవద్ద నుండుటకయి వచ్చిన బండిలోనే యతనిని మరల నింటికిఁ బంపివేసి, నేను మిక్కిలి బడలియున్నను వెనుక తిరిగి వైద్యునియింటికి నడిచిపోయి, యాయనను వెంటఁగొని తిన్నగా నిన్నీసుపేటకు-శేషయ్యగారి యింటికిఁబోయి తగిన చికిత్సలు చేయించి, పిమ్మట నింటికి భోజనమునకుఁ బోయితిని. నేను భోజనము చేయఁగానే గవర్రాజుగారి యింటికిఁబోయి యాయననుగూడఁ దీసికొని మరల నిన్నీసుపేటకుఁబోయితిని. మేమిరుపురమును రాత్రి యెని మిదిగంటలవఱకును శేషయ్యగారి యింటియొద్ద నున్నపిమ్మట గవర్రాజుగారు నన్ను మాయింటికి తీసికొనివచ్చి, నాది దుర్బలశరీమగుటచేత జబ్బుచేయునని భయపడి నన్ను రాత్రి మరల రాకుండునట్లు వేఁడుకొని యొప్పించి, తానింటికిఁబోయి భోజనముచేసి తిరిగి యిన్నీసుపేటకుఁ బోయెను. విధివశముచేత శేషయ్యభార్య కాలవశము నొందెను. అప్పుడు పుట్టిన యాపురుషశిశువును బహుసంవత్సరములకు తరువాత నాతఁడు తాను కాలధర్మము నొందినప్పుడు నాకొప్పగించెను. నేనాపిల్ల వానిని నాయొద్ద నుంచుకొని పెంచి విద్యచెప్పించిదిని. ఆతఁడిప్పుడు వివాహముచేసికొని తనకు కలిగిన పురుషశిశువుతో సుఖముగా మా తోటలోనే యున్నాఁడు.

మిత్ర సాహాయ్యముతో కృషిచేసి నేను రాజమహేంద్రివర సుక్షేత్రమున వి స్తరమునేసి మొలిపించిన విశ్వస్తావివాహనవలతాంకు రమునకు పట్టు కొమ్మయయి నానాముఖముల తీగలు సాగించిన శ్రీ పైడా రామకృష్ణయ్యగారు బాలవితంతువుల యభాగ్యముచేత 1886-వ సంవత్సరము మార్చినెల 28-వ తేదిని ప్రాతఃకాలమున స్వర్గస్థులగుట తటస్థించెను. ఈయన మరణమునుగూర్చి నేను 1887-వ

సంవత్సరారంభమున చెప్పినమాటలనే నిచ్చట మరలఁ జెప్పుచున్నాను. "స్త్రీపునర్వివాహ ప్రయత్నమునకెల్లను రామకృష్ణయ్యగారు ప్రాణముగా నుండెడివారు. అటువంటివారు లోకాంతరగతులగుటచేత మన సమాజము ప్రాణములేని బొందెవంటిదైనది." ఆయన తనమరణమునకు ముందు కొంచెముకాలముకిందట రాజమహేంద్రివరమునకు వచ్చినప్పుడు మొదటి రెండువివాహములకును ప్రత్యేకముగా చేసిన వ్యయములుతరువాత నిచ్చిన పదివేలరూపాయలను కట్టించిన యిండ్లును స్త్రీపునర్వివాహాభివృద్ధినిమిత్తము చేసిన యితర వ్యయములును కలుపుకొని యిరువదివేలరూపాయలయ్యెననియు, మొట్టమొదట నిచ్చెదనని వాగ్దానముచేసిన ముప్పదివేలరూపాయలలో నీయిరువది వేలరూపాయలును పోఁగా మిగిలిన పదివేలరూపాయలును వేగిరమే యిచ్చెదననియు, చెప్పినప్రకారముగా మరణమునకు నాలుగుదినములు ముందు తమ సమ్ముఖముననుండ తటస్థించిన యాతూర్తరి లక్ష్మీనరసింహముగారిని సమాజపక్షమున ధర్మకర్తను (Trustee) గా నేర్పఱిచి యుద్దేశించుకొన్న పదివేలరూపాయలను మరణశాసన మూలమున సమాజమున కిచ్చివేసినవాగ్దానమును పూర్ణముగా చెల్లించుకొనిరి. ఆయన వ్రాసిన మరణశాసనములు రెండును నిందుకిందపొందుపఱుపఁబడుచున్నవిः—

I

'I, Pyda Ramakrishaiah of Cocanada, son of Pyda Chelamayya do hereby entrust you with .two Hundies executed by Rajah Venkatadri Apparow Bahadur Garu on the 3rd March 1886 to the value of Rs. 10,000 (Rupees ten thousand only) and request you to act as trustee for Widow Marriage Association so that you may use the interest to be realised from the above sum in the support of remarried widows and their husbands and their children and for bringing about widow marriages; but not a single pie should be spent from the principal. I further request that you should do this business to the best of your ability and discretion for the

improvement of the widow marriage cause and that you should make such arrangements that the object might be carried on in perpetuity even after your demise.

18th March 1886,
Cocanada. } P. RAMAKRISHNAYYA.

(కాకినాడ నివాసియు పైడా చలమయ్య కుమారుడైన పైడా రామకృష్ణయ్య అనెడి నేను 1886-వ సంవత్సరము మార్చినెల 18-వ తేదిని రాజా వెంకటాద్రి అప్పారావు బహద్దరుగారివలన రు. 10,000 (పదివేలరూపాయలు మాత్రము)లకు వ్రాయఁబడిన రెండు హుండీలను మీఆవశముచేసి పయి మొత్తములవలన వచ్చెడు వడ్డిని వివాహముచేసికొన్న వితంతువులయొక్కయు వారి భర్తలయొక్కయు వారి బిడ్డలయొక్కయు పోషణము నిమిత్తమును వితంతువివాహములను జరపు నిమిత్తమును మీరుపయోగించుటకయి వితంతు వివాహ సమాజమునకు ధర్మకర్త (Trustee) గా పనిచేయుటకు మిమ్మును వేఁడుచున్నాను; కాని అసలులోనుండి యొక్క దమ్మిడికూడ కర్చు చేయఁబడకూడదు. అంతేకాక వితంతువివాహపక్షాభివృద్ధినిమిత్తమయి మీయాధీనమందున్న బుద్ధిని వినియోగించి యీపనిచేయవలెననియు మీమరణానంతరము సహితము శాశ్వతముగా నాయుద్దేశము జరుగుట కయితగినయేర్పాటులు చేయవలసినదనియు మిమ్మును వేడుచున్నాను.)

ఈమరణశాసనములో వితంతువివాహసమాజ మన్నచోట రాజమహేంద్రవరమనికాని, ధర్మకర్త యన్నచోట ఆత్మూరి లక్ష్మీనరసింహముగారనికాని, వ్రాయఁబడలేదు. వితంతు వివాహసమాజ మొక్కటియే యుండుటచేత వేరుగ రాజమహేంద్రవర మనుట యనావశ్యకము; తమపేరు చేర్చవలసినదని లక్ష్మీనరసింహముగారు రామకృష్ణయ్యగారికి వ్రాసిరికాని లేఖ చేరులోపలనే యాయన మరణమునొందుట తటస్థించెను.

II

"Pyda Ramakristniah, son of Chalamayya Garu, residing at Cocanada Godavary District, do hereby make a will as regards the property herein below described in the following way.

As I have various properties, I am obliged to make various wills but the wills will not contradict one another and each will have its force.

The houses together with sites herein after mentioned and situate at Cocanada and Rajahmundry will be given to the persons named herein in perpetuity to be enjoyed by them from generation to generation without the power of alienation either by sale, mortgage or otherwise and further that the occupants should be liable to be ejected if they behave improperly. The houses that are in my name, the houses and sites that are in the name of Kandukuri Veerasalingam Pantulu Garu, Kotikalapudi Rameswara Row Garu and any other, for the sake of the Widow Marriage Association will be transferred by the Widow Marriage Association to the several persons mentioned below with the conditions above stated.

18th March, 1886. P. RAMAKRISTNIAH."

(చెలమయ్యగారి కుమారుఁడనై గోదావరి మండలములోని కాకినాడలో నివసించుచున్న పైడా రామకృష్ణయ్య అను నేను ఈక్రింద వివరింపఁ బడిన సొత్తు విషయమయి యీక్రిందిరీతిగా నిందువలన మరణశాసనము చేయుచున్నాను.

"నాకు వేఱు వేఱు సొత్తులున్నందున, వేఱు వేఱు మరణశాసనములను చేయవలసిన వాఁడనగుచున్నాను, కాని మరణశాసనము లొకదాని నొకటి బాధింపక దేని కది తన బలమును కలదయి యుండును.

ఈక్రింద పేర్కొనబడినట్టియు కాకినాడలోను రాజమహేంద్ర వరములోను ఉన్నట్టి గృహములు స్థలములతోఁగూడ ఈక్రింద పేర్కొనఁబడిన వారికి విక్రయమువలనఁగాని తాకట్టువలనఁగాని యితర

పధముగాఁ గాని యన్యా క్రాంతముచేయుట కధికారము లేకుండ ఒక తరమునుండి యొక తరమునకు శాశ్వతముగా వారసుభ వించుటకు ఇయ్యఁబడును; అంతేకాక వారయోగ్యముగా ప్రవర్తించినయెడల వానియందున్న వారు వెడలఁగొట్టఁబడుటకు తగినవారుగా నుండవలెను. వితంతువివాహ సమాజమువారికొఱకు నాపేరిటనున్న యిండ్లను, కందుకూరి వీరేశలింగము పంతులుగారు కొటికలపూడి రామేశ్వరరావు గారు మొదలైనవారి పేరిటనున్న యిండ్లను స్థలములును వితంతు వివాహ సమాజమువారిచేత ఈక్రింద చెప్పఁబడిన వేఱు వేఱు మనుష్యులకు పయిని చెప్పఁబడిన షరతులతో సంక్రమింపచేయఁబడును.)

ఈ మరణశాసనముతో జత పఱుపఁబడిన 19-వ తేదిగల పట్టిక్లో నిక్కడ నున్నవారిలో మొదటి వివాహమును కడపటివివాహమును చేసికొన్నవారిపేరులు తప్ప తక్కిన వివాహములు చేసికొన్న దంపతుల పేరు లుదాహరింపఁబడి వారివారి వశములోనున్న యిండ్లు వారికియ్యఁబడునట్లు వ్రాయఁబడెను. నల్లగొండ కోదండరామయ్య గారును చేబోలు వెంకయ్యగారును కాపురమున్న యిల్లు మూఁడు భాగములుగా భాగింపఁబడి దక్షిణభాగము కోదండరామయ్యగారి యధీనములోను, ఉత్తరభాగము వెంకయ్యగారి యధీనములోను, నడిమిభాగము పటానేని వెంకయ్యగారి యధీనములోను, ఉండినవి. వారివారి కియ్యవలసిన భాగములను వివరించునప్పుడు రామకృష్ణయ్యగారు తమ మరణశాసనాను బంధపట్టికలో" 7 Nallagonda Kodanda Ramiah Garu and his wife Subbamma Garu (నల్లగొండ కోదండరామయ్య గారు ఆయనభార్య సుబ్బమ్మగారు) నాసొమ్మ్నితో కొటికలపూడి రామేశ్వరరావుగారి పేరిటకొన్న చెయిసులుగారి సత్రములో దక్షిణ వైపు భాగము దానికింద స్థలము అనగా యీ కోదండరామయ్య గారి భుక్తంలోవున్న యిల్లు స్థలము" "8, Chebolu Venkiah Garu

and his wife Venkamma Garu (చేబోలు వెంకయ్యగారు ఆయన భార్య వెంకమ్మగారు) సదరు లోగిటిలో వుత్తరంవైపుభాగము స్థలము అనఁగా యీ వెంకయ్యగారిస్వాధీనములోవున్న ఇల్లు స్థలము. "అని వ్రాసి, దానికిందఁ "7, 8 Remarks ఈయిల్లు యావత్తూ రెండు సమ భాగములువేసి వకభాగము కోదండరామయ్యగారికిన్ని, రెండవభాగము చేబోలు వెంకయ్యగారికిన్ని యివ్వవలసినది." అని యొక యను శాసనమును లిఖించిరి. ఇందువలన నిప్పుడు పదుమూడవ వివాహము చేసికొన్న పటానేని వెంకయ్యగారికిని ఆయన భార్య సుబ్బమ్మగారికిని కాపురముండుట కిల్లు లేకుండపోయినది. ఈ పటానేని వెంకయ్యగారు ప్రాథమిక పరీక్ష (Primary Examination) యందు కృతార్థుఁడయి యెనిమిదిరూపాయల జీతముగల యుపాధ్యాయు పదము నందుండెఁ.

పూర్వోక్తానుబంధ పట్టికలో రామకృష్ణయ్యగారు తాడూరి రామారావుగారి యింటినిగూర్చి "3 Taduri Ramarow Puntulu Garu and his wife Seetamma Garu (తాడూరి రామారావుపంతులుగారు ఆయన భార్య సీతమ్మగారు) శ్రీ పిఠాపురపు రాజాగారివద్ద సూర్యారావు పేటలో నేను కొన్నలోగిలి స్థలము అనగా యీ రామారావుగారి స్వాధీనభుక్తంలోవున్న ఇల్లుస్థలంలో కొంతభాగం—యిందును గురించి రిమార్కుచూచేది" అని వ్రాసి దానికిందఁ "సూర్యారావు పేటలో మేఁరోడ్డున చేరివున్న పెంకుటియిల్లు విడోమారేజిస్ కుటుంబములవారు కాపురములు వుండడమునకు రెండు భాగములుగ విభజించడమైనది. ఁ వుత్తరం వయిపువాటా వకభాగం. ఁ దక్షిణవయిపువాటా వకభాగం. ఁ యీరెండు భాగములలో తాడూరి రామారావుగారికి ఆయనకు యిష్టమయిన వకభాగమున్ను, నడవానున్ను ఆయన కిందను యేర్పర్చడమైనది. ఇదివరలో ఆయనకు రు. రం౦-౦-౦ కిమ్మత్తుగల యిల్లు యిస్తానని వాగ్దత్తంచేసి వుండడమైనది. యెక్కు

మిమ్మాతుగలదిన్ని నడవ కలుపుకుని యెక్కువభాగము అయినప్పటి
కిన్ని రామారావుగారికి వుండడముకు యేర్పర్చడమయినది.....

ఇ పయిన వ్రాసినవ్యాకారం వకభాగము రామారావుగారు
వుచ్చుకోవడముకు యిష్టము లేనియెడల నున్ను ఆయన వేరే యిల్లు
కొనుక్కుంటానని కోరినయెడల నున్ను ఆయనయందు నాకువుండే
దయచేత ఆయన వేరే యిల్లు కొనుక్కోవడపు తరుణంతట స్తమయి
నప్పుడు నాకుమూళ్లు ఆయనకు రు. ౫౦౦-౦ అయిదువందల రూపా
యాలు నగదుయిచ్చి ఆయనకు యిస్తానన్న భాగముకూడా నాకు చూళ్ళ
వళంలో వుండగలందులకు యేర్పర్చడమైనది." అని మరుశాసనమును
చేర్చిరి.

రామకృష్ణయ్యగారి మరణానంతరమున వారు వితంతువివాహ
సమాజమువారి పక్షమున వ్రాసియిచ్చిన మరణశాసనములను రెంటిని
ఆత్మూరి లక్ష్మీనరసింహముగారు తీసికొనివచ్చి సమాజమునకిచ్చిరి.
ఆయన సమాజమువారి కోశాధ్యక్షుడయినందున తెచ్చిన మరణ
శాసనములు రెండును లక్ష్మీనరసింహముగారి యొద్దనే యుంచబడెను.
1886-వ సంవత్సరము ఏప్రిల్ నెల 3-వ తేదిని జరగిన సమాజము
యొక్క కార్యనిర్వాహక సంఘమువారి సభలో నీ క్రిందినిర్ధారణము
చేయబడినది.

"5. That the will executed by late Ramakrishniah Garu in favour of the Association be registered." (సమాజమున కనుకూల ముగా గతించిన రామకృష్ణయ్యగారిచే చేయబడిన మరణశాసనములు లేఖ్యారూఢములు చేయబడవలెను.)

ఈ నిర్ధారణముక్రింద నగ్రాసనాసీనుడుగానుండిన మాకర్ల సుబ్బారావునాయుడు బి. ఏ, బి. ఎల్., గారిచేతను, ఆత్మూరి లక్ష్మీ నరసింహముగారిచేతను, బసవరాజు గవర్రాజుగారిచేతను, నాచేతను,

న్యాపతి సుబ్బా గావుపంతులుగారిచేతను, వాగ్ధ్యచేయఁబడెను. నాఁడు జరగిన యీకార్యనిర్వాహక సంఘసభలో పయిన వాగ్ధ్యచేసినవారు మాత్రమేకాక సోమంచి భీమశంకరముగారును ఆచంట లింగరాజు గారునుకూడ నుండిరి.

మఱియీయిరుదినముల కనఁగా 1886-వ సంవత్సరము ఏప్రిల్ 9-వ తేదిని లక్ష్మీనరసింహముగా రధ్యక్షసనాసీనులుగానుండి జరపిన కార్యనిర్వాహక సంఘ సభయం దీక్రింది నిర్ధారణములు చేయఁబడినవి.

"3. That as soon as funds permit a house be built in the vacant site bought at Innespeta at a cost of between two and three hundred rupees for provision for the residence of Pataneni Venkiah at Rajahmundry.' (తగినంతసొమ్ము చేతికిరాఁగానే పటానినే వెంకయ్య నివాసముకొఱకు రాజమహేంద్రివరములో ఇన్నీసుపేటలో కొన్న కాలీస్థలములో ఇనుప్పాఱురూపాయలకును మునుప్పాఱు రూపాయలకును మధ్యగానున్న వ్యయముతో ఇల్లు కట్టించవలెను.)

"5. That Mr. B. Gavarraju be authorised to execute a rent deed on behalf of the Association to N. Kodandaramayya at a rent of 6 Rs. a year for his half share of the house in Old Taluq cutcherry street with a condition that the house should be under the control of the *Assn.* for one year at the least and the engagement should thereafter be terminated by two months' notice on either side."

(ఇల్లు అధమ మొక సంవత్సరమువఱకును సమాజమువారి స్వాధీనములోనుండి తరువాత నీయెడంబడిక యుభయపక్షములలో నెవరిచేతనైనను రెండుమాసముల నివేదన పత్రికతో నంతమయ్యెడు షరతుతో పాతతాలూకాకచేరి వీధిలోనున్న యింటిలోని యాతని యర్ధభాగమునకు సంవత్సరమున కాఱురూపాయలిచ్చునట్లు ఎక్క కోదండరామయ్యగారికి సమాజమువారి పక్షమున అగ్రిమచీటివ్రాసి యిచ్చుటకు బి. గవర్రాజుగారి కధికారమియ్యఁబడినది.)

"6. That after the execution of the rent deed, Mr. A. L. Narasimham be authorised to divide the above house according to the will of P. Ramakrishnayya."

(అద్దె చీటివ్రాసిన తరువాత పి. రామకృష్ణయ్యగారి మరణ శాసన పరికారముగా పయియింటిని భాగించుటకు ఏ. ఎల్. నరసింహ ముగారి కధికార మియ్యఁబడినది.)

రామకృష్ణయ్యగారి మరణశాసనాను సారముగా నిల్లు రెండు భాగములుచేసి యిద్దఱికే యిచ్చినతరువాత వారు పటానేని వెంకయ్య గారి కాపురమున కియ్యనిపక్షమున నతఁడిల్లు లేక చిక్కులుపడవలసివచ్చు ననియు, ఇప్పుడే యిల్లద్దెకియ్య మనెడు పక్షమున మూడవ నిర్ధారణ ప్రకారముగా నతనికిల్లు కట్టించి యిచ్చువఱకును యథాప్రకారముగా నతనిని నడిమిభాగములోనే యుంచి గృహవిభాగము తరువాత చేయ వచ్చు ననియు, ఇల్లిచ్చెదమనెడుపక్షమున సంవత్సరకాల మద్దెకు పుచ్చుకొని యతని నందులో కాపురముపెట్టి యీసంవత్సరములోపల నిల్లుకట్టించి యియ్యవచ్చుననియు, ఉద్దేశించి యీ కడపటి యయి దాఱు నిర్ధారణములు రెండును చేయఁబడినవి. వితంతునివాహపక్షము నం దభిమానముగలవాఁడును పెద్దాపురములో ప్రిడ్వివాకుఁడు (Dt. Munsiff) గా నున్న వాఁడును అయినమల్లారిరావుపంతులుగారు కోదండ రామయ్యగారికి తన కార్యస్థానములో రు. 15-లు జీతముగల లేఖకో ద్యోగము నిచ్చినందున ఆయన యక్కడకు పోవునప్పుడు పూర్వోక్త నిర్ధారణానుకూలముగా నిల్లద్దె కిచ్చుట కంగీకరింపఁగా నద్దెచీటి వ్రాసిపుచ్చుకొని యథాపూర్వకముగా పటానేని వెంకయ్యగారికుటుం బము నందుంచితిమి. పిమ్మట లక్ష్మీనరసింహముగా రిల్లు రెండుభాగ ములుచేసి కోదండరామయ్యగారి కర్ధభాగమిచ్చిరి.

ఏప్రిల్ నెల 3-వ తేదిని చేయఁబడిన నిర్ధారణ ప్రకారముగా మరణశాసనములను రెంటిని గొనిపోయి లేఖ్యారూఢము చేయించుట

కయి సమాజ సహాయకార్యదర్శియైన సోమంచి భీమశంకరముగారు లక్ష్మీనరసింహముగారి యొద్దకుపోయి యడుగఁగా, పదివేలరూపాయల మరణశాసనమును తనయొద్దనే యుంచుకొని మిగిలిన మరణశాసనము నొక్క దానినే నరసింహముగారిచ్చినందున భీమశంకరముగారొక్క మరణశాసనమును మాత్రమే 1885-వ సంవత్సరము మేయి నెల 6-వ తేదిని సహాయలేఖ్యారూఢాధికారి (Sub Registrar) యెదుట బెట్టవలసినవాఁడయ్యెను. లక్ష్మీనరసింహముగారు జూన్ నెల 26-వ తేదిని సహాయలేఖ్యారూఢాధికారి కార్యస్థానమునకుపోయి మరణశాసనము రామకృష్ణయ్యగారు వ్రాసి యిచ్చినట్లు సాక్ష్యమిచ్చెను. ఆమజునాఁడనఁగా 1886-వ సంవత్సరము జూన్ నెల 27-వ తేదిని జరగిన సమాజకార్యనిర్వాహకసంఘమువారి సభలో—

"4. That the secretary, N. Subbarau Pantulu, be authorized to present the will of P. Ramakrishniah Garu before the Sub Registrar of Rajahmundry." (పీ. రామకృష్ణయ్యగారి మరణశాసనమును రాజమహేంద్రివర సహాయ లేఖ్యారూఢాధికారి ముందర్పించుటకు కార్యదర్శియైన ఎన్. సుబ్బారావు పంతులుగారి కధికారమియ్యబడినది.)

అని మిగిలియున్న రెండవ మరణశాసనమును లేఖ్యారూఢము చేయించుటకై నిర్ధారణము చేయఁబడినది. ఈ నిర్ధారణముకింద న్యాపతి సుబ్బారావు పంతులుగారును, ఆత్మూరి లక్ష్మీనరసింహముగారును, నేనును, సోమంచి భీమశంకరముగారును, బసవరాజు గవరాజుగారును, మాంకర్ల వెంకటసుబ్బారావు నాయఁడుగారును, వ్రాళ్లు చేసితిమి. ఈసభలోనే పెద్దాపురముపోవుటకు ప్రయాణవ్యయముల నిమిత్తము కోదండరామయ్యగారు చేసిన విన్నపము నిరాకరింపఁబడెను. ఆత్మూరి లక్ష్మీనరసింహముగారు రామకృష్ణయ్యగారి పదివేల

ోపాయల మరణశాసనమును లేఖ్యారూఢార్థ మియ్యకపోవుటకును, ఇయ్యక పోవలెనని నిశ్చయించుకొన్నను పైకిచెప్పక లేఖ్యారూఢము చేయింపవలసినదని కార్యనిర్వాహక సంఘమువారు చేసిన నిర్ధారణము కింద వ్యాలుచేయుటకును గల కారణము కొంత వివరింపవలసియున్నది. సత్యప్రకటనార్థమయి నే నీవివరములు చెప్పవలసివచ్చినందున కెంతయు చింతిల్లుచున్నాడను. నేను నాలవ తరగతియందు చదువుకొనుచుండినప్పుడు రాజమహేంద్రివరమున దొరతనమువారి మండల పాఠశాలలో ద్వితీయోపాధ్యాయుడుగా నుండిన యాయనయొద్ద మా పాఠములు కొన్ని జరుగుచుండుటచేత నాకాయన గురువు, ప్రియ శిష్యుడనగుటచేత నా కాయన బ్రహ్మసమాజ సిద్ధాంతములను బోధించుచు, నేను మా యింట చేసెడి విద్యార్థుల సభలకు వచ్చుచు, వన్ను ప్రోత్సాహ పరుచుచుండెడివారు. నాయం దాయన కప్పుడుండిన నదభిప్రాయము తేటపడుటకయి నేనుకొత్తగా నారంభించిన వివేకవర్ధనికి చందాను పంపుచు 1875-వ సంవత్సరము నవంబరు 14-వ తేదిని బరంపురమునండి వ్రాసిన లేఖలోని మొదటి రెండు వాక్యములు నుదాహరించుచున్నాను.

"I am very glad that the sparks of Public spirit which were found in you when I was at Rajahmundry have now taken a flame. Every one that looks to public interest must assist you to the best of his ability in the successful carrying out of your laudable object."

(నేను రాజమహేంద్రివరములో నుండినప్పుడు మీయందు కనబడిన జనహితబుద్ధిజ్వలనకణము లిప్పుడు జ్వాలగా నయినందుకు నేనెంతయు సంతసించుచున్నాను. ప్రజాక్షేమమును గోరెడు ప్రతి మానవుడును మీ శ్లాఘ్యమయిన యుద్దేశమును జయప్రదముగా కొనసాగించుటకితన యావచ్ఛక్తిని మీకు తోడుపడవలయును.)

ఎప్పటివో చిన్నతనమునాటి కథల నటుండ నిచ్చినను, ఈయన్ నాయందు బాల్యమునందుండిన వాత్సల్యమునే కనఁబఱుచుచు మరల తాను రాజమహేంద్రివరము వచ్చిన తరువాతకూడ నేను పూనిన స్త్రీ పునర్వివాహ దీక్షయందు నాకెన్ని విధములనో సాయపడుచుండెను. అయినను నాకు నెయ్యమునకంటె న్యాయము ప్రియతరమైనది. న్యాయమునకు గురువుతో గుద్దులాడవలెనన్న న్యాయము ననుసరించి యిప్పుడాయనతో నేను ప్రతి ఘటింపవలసివచ్చినది. నేనాకాలములో వితంతు వివాహ విషయమున విశేషముగా పాటుపడుచుండినను, పుర పారిశుద్ధ్య విచారణసంఘకార్యములలోను, పత్రికా నిర్వహణములోను, గ్రంథరచనలోను, దౌర్జన్య నివారణ ప్రయత్నములలోను, ఉపన్యాస కరణములలోను, పూర్వగ్రంథ ప్రకటనముతోను, కూడ సమానవు గానే పాటుపడుచుండెడివాఁడను. నేను ప్రకటించుచుండిన వివేకవర్ధని పత్రిక దుష్టవర్తనముగల వాటికందటికిని గర్భనిర్భేదకముగా నుండెను. నేను చెన్నపురికి చందాలు పోగుచేయుటకై వెళ్ళియుండినప్పుడు నామిత్రులైన బసవరాజు గవర్రాజుగారు నరసాపురమునుండి 1883-వ సంవత్సరము మెయినెల 28-వ తేదిని వివేకవర్ధనినిగూర్చి నాకిట్లు వ్రాసిరి.

"I am doing my best for V. I am afraid we must employ a clerk to keep accounts & carry on correspondance. Without a clerk it is imposible for you or any body else to do this petty work. I think with a little system both the paper and the Press may be made to pay themselves at least. The paper is not very regular. But in course of time with another press it is quite possible to make the paper more regular."

(వివేకవర్ధనినిగూర్చి) నాచేతనైనంత చేయుచున్నాను. లెక్క లుంచుటకును ఉత్తర ప్రత్యుత్తరములను జరపుటకును మనమొక లేఖకుని పెట్టవలెనని నేను భయపడుచున్నాను. లేఖకుఁడు లేక యీచిన్న

నిని చేయుట మీకుఁగాని మఱియే యితరునికిఁగాని సాధ్యముకాదు. కొంచెము క్రమపద్ధతితో పత్రికయు ముద్రాయంత్రమునుకూడ అధమము తమంత పొట్టపోసి కొనునట్లు చేయవచ్చునని నేను తలఁచుచున్నాను. పత్రిక యంతక్రమముగాలేదు, కాని కొంతకాలములో నింకొక ముద్రాయంత్రముతో పత్రిక నిప్పటికంటె నెక్కువ క్రమముగా చేయుట మిక్కిలి సుసాధ్యమే."

ఇతర విషయములకయి ధనము కావలసి యుండుటచేత మిత వ్యయము నపేక్షించి రాజమహేంద్రివరములో నున్నప్పుడు లెక్కల పనిని ఉత్తర ప్రత్యుత్తరముల పనినికూడ నేనే చేయుచుండెడివాఁడను. ఇంకొక ముద్రాయంత్రము కావలెనని యాయన వ్రాయఁగానే వెంటనే తగిన యేర్పాటుచేసి కొత్తముద్రాయంత్రము నొకదానినికూడ నప్పుడే (1885-వ సం॥) తెప్పించితిని. మూవివేకవర్ధని పేరు చెప్పిన లంచములు పుచ్చుకొనువారును, అక్రమములు చేయువారును, భయ కంపితు లగుచుండిరి. ఉన్నత న్యాయసభ వారొకసారి యితర మండలములలో లంచములు పుచ్చుకొనుట కలవాటుపడి యాఱితేతిన యొక పాఠ్యపుస్తకమును మా రాజమహేంద్రివరమునకుఁ బంపిరి. ఈయన లంచములు పుచ్చుకొనెడిరీతి పూర్వము పోలూరి శ్రీరాములుగారు పుచ్చుకొనుచుండిన దానికంటె భిన్నమైనదిగా నుండెను. ఈయన సాక్ష్యము మొదలైనవానిని క్రమముగా పుచ్చుకొని, తీర్పు చెప్పఁబోవు సమయమున నుభయపక్షములవారినుండియు వారియ్యదగినంత మొత్తమును లంచముగా తెప్పించి తనయొద్ద నుంచుకొని, గ్రంథమునంతను న్యాయదృష్టితో చదివి, ఏదినాయ్యపక్షమో కనుఁగొని యాపక్షమువాఁడు పదిరూపాయల నిచ్చినను దానితోనే తృప్తి నొంది వానిపక్షమే తీర్పుచెప్పి, యన్యాయపక్షము వాఁడినూఱు రూపాయలిచ్చినను ఆ మొత్తమును తిరిగి యిచ్చివేసెడివాఁడు. అందు

చేత నాతని తీర్పును చూచినవాఁడెవ్వడును న్యాయముతప్పిన తీర్పని చెప్పఁజాలఁడు. అటువంటి పొగిడుని లంచములకు మాన్పవలెనని మావివేకవర్ధని పనిచేయఁ బూనెను. ఇతనివిషయమయి వ్రాయఁబడిన హాస్య సంజీవనిలోని సంభాషణలు చదివి కొన్నాళ్ళు లంచములు మానివేసి యాఱునెలలు సెలవుపుచ్చుకొని తనపని మఱియొకచోటికి మార్చుకొనఁ బ్రయత్నించెనుగాని యున్నత న్యాయసభవారాతని ప్రార్థన నంగీకరింపనందున మరల మాపట్టణమునకే రావలసినవాఁడ య్యెను. రెండవసారి వచ్చినపిమ్మట నల్పకాలము శుద్ధవర్తనుఁడయి యుండి తనయింటి కెవ్వరిని రాకుండఁ జేయుటకయి భటులను కావలి యుంచెను. అయినను లంచముల మరిగి ధనార్జనమున కలవాటుపడిన హస్తము చిరకాలము రిక్తదశలో నుండఁజాలదు గనుక శీఘ్రకాలము లోనే యతఁడు రహస్యముగా నధర్మధన స్వీకారమునకు చేయి చాఁ నారంభించెను. వెంటనే మా వివేకవర్ధని విజృంభించి తనలేఖినీకృపా ణోపేతమైన చేతినిచాచి యన్యాపదేశముగా వ్రాయుచు లంచముల కయి చాచెడి యాతనిచేతిని ముడిపింప పోరాడఁదొడఁగెను. వివేకవర్ధి నిఘాటికి తాళఁజాలక యతఁడు మరల సెలవుగైకొనిపోయి యేమేమో ప్రయత్నములుచేసి మరల మాయూరికి రాకుండ తప్పించుకొనిపో యెను. ఇట్టి వివేకవర్ధని తొంటిలోకహిత కార్యశూరత్వమును దాష్ట్య నివారణ దీక్షాపరత్వమును విడిచి శాంతమయి స్వపక్షరక్షణ పరాయ ణత్వమునకు మాత్రమే కడఁగుచున్నదని యిటీవల నపవాద మొకటి కొంచెము తలయెత్త నారంభించినది. వివేకవర్ధని స్వపక్షము వారి యక్ర మములను వెల్లడింపక పక్షపాతము వహించుచున్నదని కొందఱు మిత్రులు నాతోనే యనిరి. మాపత్రిక స్వపక్షము వారన్న హేతువు చేత వారి దుష్కృత్యములను కప్పిపుచ్చుటకయి బుద్ధిపూర్వకముగా నెప్పుడును ప్రయత్నింపలేదుగాని బహుజనానర్థదాయకములుకాని

చిల్లదోషముల నుపేక్షించుచు వచ్చెను. ఒకానొకప్పుడు కొందఱి యకార్యములను వెల్లడింపకపోవుట తటస్థించినను, ఆలోప మజ్ఞానము చేత నైనదేకాని మనఃపూర్వకమైనదికాదు. అల్పదోషముల నుపే క్షించుచు వచ్చుటచేత నొకానొకరు నిర్భయులయి కొంతవఱకు యథేచ్ఛముగా సంచరించుచు వచ్చుటయుఁగలదు. అయినను భ్రమ ప్రమాదాదులు మనుష్య సామాన్యములగుటచేత మావివేకవర్థని మాత్రము సర్వసామాన్యములైన మానుష దౌర్బల్యములు లేదని చెప్ప నెవ్వరు సాహసింపఁగలరు? ఉండనిండు. దాని తాత్కాలిక విషమావస్థను దలఁచి యుదారచిత్తులగువారు తదపరాధములను క్షమింతురుగాక!

ఆత్మారి లక్ష్మీనరసింహముగారు లంచములుపుచ్చుకొను వారు కాకపోయినను, తమన్యాయసభలో పనియున్నవారి యొద్దనుండి న్యాయమైన వెలలకంటె మిక్కిలి తక్కువవెలలకు ధాన్యము మొద లైన తమకుఁ గావలసిన పదార్థములను గైకొనుచుండిరి; తాము పూనినకార్యముల నిమిత్తమయి చందాలువేయించి కష్టీదారులవలన ధనస్వీకారము చేయుచుండిరి; తమ యింట పనిచేయు సేవకు లకు తమ కార్యస్థానములో పని లిచ్చి వారి న్యాయమయిన పని నితరులచేత చేయించు చుండిరి; తాము బంధుమిత్రాదులను చూడ గ్రామాంతరము పోవలసివచ్చినప్పుడు దారిలోఁగాని తత్సమీపమునఁ గాని యేదైన స్థలవివాదముగల వ్యాజ్యమున్నదేమో విచారించి దానిని స్వయముగా చూడవలెనని చెప్పి తమకును తమ కుటుంబము నకును పల్లకులమోద రాకపోకల కయ్యెడు కర్చులను వ్యాజ్యదారుల వలన పుచ్చుకొనుచుండిరి. ఆయన మిత్రిపక్షానురక్తియు, సత్కార్య సాహాయ్యకరణాసక్తియు, కార్యతంత్ర ప్రయోగశక్తియు, విశేష ముగాఁ గలవాఁడే యయినను దాంభిక వర్తనాపేక్షయు సర్వజన ప్రియా

చరణకాంక్షయు నాయనయందు ముఖ్యలోపములుగానుండెను. 1886 వ సంవత్సరము మార్చినెల 31-వ తేదిని ప్రకటింపఁబడిన వివేకవర్ధనిలో దంభాచార్య విలసనమను ప్రహసనముయొక్క ప్రథమ భాగము ప్రచురింపఁబడినది. దానిలోని ముఖ్యపాత్రములు దంభాచార్యులును, మిత్రుఁడు జంబుకేశ్వరశాస్త్రియు, స్వామిశాస్త్రియు. అందు వర్ణింపఁబడిన లక్షణముల వంటివి రెండు గూఁడీయనయందుండినవి. అంలిద రెండు మూడుభాగముల నిందుఁ జూపుచున్నాను—

"స్వామి—ధాన్యము నాలుగురోజులలో వస్తవి. యిప్పుడు కొత్తధాన్యము పుట్టి యిరవై రెండు రూపాయల కమ్ముతూవుంటే నేను పుట్టి పదహారు రూపాయలుచొప్పున పదిగరిశెల ధాన్యమునకు జట్టీ యిచ్చినాను. వాళ్ళకు మన ఆఫీసులో వ్యవహారము వుండబట్టి ఆధరకు యిచ్చినారు కానండి లేకపోతే యిరవై రెండురూపాయలకు చిల్లిగవ్వ తక్కువ యివ్వరు. మన ధాన్యం చేరేవరకూ మీరు వాళ్ళవ్యవహారం ఫరిష్కరించకూడదు. వాళ్ళజుట్టు మనచేతిలోనుంచి తప్పిపోతే మళ్ళీ ధాన్యంరాదు. ధాన్యంవచ్చేదాకా మీరు పోస్టుపోనుచేసి తిప్పుతూ వుండవలెను. మీకన్ని ధాన్యము అక్కరలేకపోతే మనం బజారులో యిరవయిరెండు రూపాయలకాడికి యెవరికైనా అమ్మివేయవచ్చును.

జంబు—స్వామిశాస్త్రిలుగారు సప్లయిలు మహా బాగా చేయిస్తారు. మాకుకూడా యీధరకు రెండుగరిశెల ధాన్యము యిప్పిస్తురూ.

దంభా—మాధాన్యములో మీరు కోరిన రెండు గరిశెలూ కొన్న ధరకు నేను యిప్పిస్తాను లెండి. మాస్వంతవాడుకకు అన్ని ధాన్యం అక్కరలేదు. ఈస్వామి శాస్త్రుల్లుగారు మనకన్ని వస్తువులూ యీప్రకారం చవకగా యిప్పిస్తారు. మనం డబ్బుయిచ్చి కొంటాము గాని లంచాలు పుచ్చుకోము.

♦ ♦ ♦ ♦ ♦

దంభా—యేమీపనిలేదండి మేమిప్పుడు వేదాలనుగురించి మాట్లాడుతూ వున్నాము. మన వేదాలు దైవదత్తాలను దానికి సందేహములేదు. ఆదరించే ప్రభువులులేకను కిరస్తానీ విద్యచేతనూ వేద శాస్త్రాలు నశిస్తూవున్నవి. భీమరాజుగారూ! మనంవేదం వ్యాపించే ప్రయత్నం చేయవలెనండీ. మన వేదాలలో చెప్పిన వర్ణాశ్రమాచారాలు యేలాగునయినా నిలువపెట్టవలెను.

భీమ—చిత్తము ఆలాగేచేతాము. నావంతు చందా నేను యాభయిరూపాయలు యిస్తాను. అధికారులు మీరు తలపెడితే నాలుగు ఘడియలలో వెయ్యి రూపాయలు పోగవుతవి.

♦ ♦ ♦ ♦ ♦

దంభా—(లేచి) రాఘవాచార్యులుగారూ! దయచెయ్యండీ. అడియేందాసున్ని—అయ్యా! మేము కొంచెము రహస్యము మాటాడుకోవలెను. లోపలికి వెళ్ళుదుమా?—ఆచార్యులుగారూ! లోపలికి దయచేస్తారా?

రాఘు—అక్కరలేదండి. తమరుచెప్పిన కార్యం మీరన్న ప్రకారం జాగ్రత పెట్టించినాను. ఈకాలములో పరమభాగవతాగ్రేసరులు అధికారంలో వున్నవారిలో మీరొక్కరు కనపడుతూ వున్నారు. మీదాదశోర్ధ్వ పుండ్రాలు చూచినా తులసితావళాలు చూచినా నాకు బహు సంతోష మవుతున్నది. మీరు తిరుమణి మహాత్మ్యము విన్నారు కాదండీ?

♦ ♦ ♦ ♦ ♦

దంభా—ఆవచ్చే ఆయస రివరెండుకారు దొరగారు. స్వాముల వద్ద నేను యేలాగు ప్రవర్తిస్తానో తమరే చిత్తగిస్తారు—హూణుడు వస్తూవున్నాడు. తమరంతా దయచెయ్యవచ్చును.....(తనలో)

ఈముండాకొడుకుకూడానామాలుకడిగివేయక మునుపేవచ్చినాడే. వీళ్ళనందరినీ సాగనంపి వీడివద్ద యేదో మాయోపాయం పన్నితాను.

కారు—(ప్రవేశించి) తహశ్శీల్దార్! వీరిని యెవరినీ పంపించవద్దు. వీరికి సత్యమతం కొంచెం బోధింతాము. మీవేదాలు సత్యమైనవి కావనిన్నీ బైబిలు వక్కటే సత్యవేదమనిన్నీ, కృష్ణుడు జారత్వమూ చోరత్వమూ చేసిన పాపి అనిన్నీ, రక్షకుడయిన యేసుక్రీస్తును కొలిస్తేనేకాని ముక్తిలేదనిన్నీ, జాతిబేధాలు పనికిమాలినవనిన్నీ నిన్న మీరు మాయింట్లో చెప్పిన మాటలు వీరితో యెప్పుడయినా చెప్పినారా?"

ఆయన దీనిని చదివినతరువాతగూడ యథాప్రకారముగానే నాతో మాటాడుచుండిరి. రామకృష్ణయ్యగారి మరణశాసనములను నాకాయన చూపినప్పుడు మఱి యిద్దఱు ముగ్గురు ట్రిస్టీలనుకూడ తమతో చేర్చుకొని పనిచేయుఁడని నేను చెప్పిన హితవచనముల కాయనయా మోదించినట్లే మాటాడిరి. రామకృష్ణయ్యగారి మరణమునుగూర్చి యేప్రిల్ నెల 7-వ తేది ప్రకటింపఁబడిన వివేకవర్ధనిలోని వ్యాసములో నే నాయనతో మాటాడిన మాటల యర్థమిచ్చెడు వాక్యములే యుండినవి. ఇవి ఇట్లుండఁగా మేయినెల మొదటివారము తుదను సత్యకామియను పేరుతో నొకరు వివేకవర్ధని కిట్లువ్రాసిరి.—

"మహారాజశ్రీ వివేకవర్ధనీ యెడిటరుగారికి,

అయ్యా, పైడా రామకృష్ణయ్యగారి చావునుగురించి వ్రాసిన వివేకవర్ధనిలో ఆయన క్రొత్తగాయిచ్చిన పదివేలరూపాయలనుగురించి యీ మాటలు కనబడుతూ వున్నవి.

"అంతేకాక కార్యాంతరముమీద మూడిస్ట్రిక్టు మునసబుగార యిన ఆతూర్మారి లక్ష్మీనరసింహము గారక్కడకుపోయి యుండఁగా పది

వేరుపాయల ప్రోమెస్సరీ నోట్లను వారిచేతికిచ్చి, ఆసొమ్మ్ము వ్యయ పెట్టక దానిమీది వడ్డిని పునర్వివాహాముల నిమిత్తమయి వినియోగ పఱుచుచుండ వలసినదని యేర్పఱిచినారు. అంత సొమ్మొక్కరి వశ మున నుండుట క్షేమకరము కాదుగనుక లక్ష్మీనరసింహాముగారు తగు మనుష్యులను మఱిముగ్గురు నలుగురినికూడ ట్రస్టీలుగా తమతో చేర్చుకొని యాధనము స్థిరముగా దాతయుద్దేశపరికారముగా వినియో గపడుటకు తగినమార్గమును సమాజమువారితో గలిసి యాలోచించి యేర్పఱుతురని నమ్మ్మచున్నాము. అట్లుచేయుట సమాజమువారికి మాత్రమే కాక లక్ష్మీనరశింహాముగారికిని మిగుల క్షేమకరము. ఒక్కరెంతమంచి యుద్దేశముతో ధనవృద్ధినిమిత్తమయి పనిచేసినను దైవవిపరీత్యమువలన నష్టము సంభవించినయెడల దాతయొక్క మనో రథము విఫలమగుటయేకాక యాపనిచేసినవారికి నిందయు వచ్చును. తాము మంచి యుద్దేశముకలవారయినను తనుపుత్రులు మొదలైన వారట్టి సచ్చింతగలవారు కాకపోవచ్చును. కాబట్టి నిక్షేపధారులు పలువురయి యుండుట యుభయ పక్షములవారికి సర్వవిధముల శ్రేయ స్కరము. విశేషధన మొక్కరి చిత్తవృత్తి ననుసరించి యుండుటకంటె పలువుర యాలోచనకు లోబడియుండుట క్షేమకరము కాకపోవునా? కాబట్టి బుద్ధిమంతులగు లక్ష్మీనరసింహాముగారు మఱియొక విధముగా నాలోచింతురని మేము భావింపము."

అయితే యీపూళ్ళోవున్న వకపెద్దమనిషి వీరేశలింగంగారు ఆసొమ్ము తమకు కావలెనంటూవున్నారని వాడుక చేస్తూవున్నాడు. ఆమాటలలో యేమయినా నిజం వున్న దేమో మీపత్రిక ద్వారా తెలియచెయ్యి కోరుతాను. చిత్తగించవలెను.

మీవిధేయుడు, సత్యకామి.

ఈయుత్తరమును నేను దీనికిచ్చిన యీకింది ప్రత్యుత్తరమును మేయి 19-వ తేది వివేకవర్ధనిలో ప్రకటింపఁబడిసవి.—

"సత్యకామిగారు చెప్పినమాటలను వాడుకచేయుచున్న పెద్దమ నుష్యుఁడు కేవలస్వప్రయోజనపరుడయి యేదోదురుద్దేశముతోపయిప్రవా దమును వేయుచున్నాఁడేకాని, ఆపెద్దమనుష్యునిమాట లెంతమాత్ర మును సత్యములుకావు. వివేకవర్ధనిలో ప్రకటింపఁబడిన అర్థమువచ్చెడు మాటలనే నేనొకసారి మహారాజశ్రీ ఆత్మూరి లక్ష్మీనరసింహము గారితో ఆయన క్షేమమును సమాజముయొక్క వృద్ధియు కోరి చెప్పి యున్నాను. ఆయేర్పాటిచెడు ట్రస్టీలలో నాపేరక్కఅలేదని కూడనేనప్పు డాయనతో చెప్పియున్నాను. ఈవిషయమయి యెవ్వరికయిన సందే హము కలిగియున్నపక్షమున, ఆలక్ష్మీనరసింహముగారినే అడిగి సత్య మును తెలిసికోవచ్చును. ఆయన యీవిషయమయి అసత్యమాడఁ బోరుగనుక, సద్యమందటికిని వెల్లడికాక మానదు. ఈ విషయమయి నాయుద్దేశమేమో మాసమాజముయొక్క కార్యనిర్వాహక సభికుల కందటికిని తెలిసియున్నది. ఈధనము తనవశమునందుండవలెనని కోరుట వలన దానిని కాపాడుట మొదలయినదానియందు కష్టములును ఉత్తర వాదిత్వమును కలుగుటయేకాని యెవ్వరికి నేవిధమయిన లాభమును కలు గదు. ఎవ్వరయినను దాతయుద్దేశ ప్రకారము మూలధనమును ముట్టు కొనక భద్రముగా కాపాడి దానివృద్ధిని సమాజమువారి కొప్పగింప వలసిన వారేకాని మనసు వచ్చినట్లు వినియోగ పఱుపవలసినవారు కారు. ఇంతకంటె నేనిప్పుడధికముగా తెలుపవలసినదిలేదు.

కందుకూరి - వీరేశలింగము."

పయి యుత్తరము వచ్చినతరువాతను, అది నాయభిప్రాయ ముతో పత్రికలో ప్రచురింపఁబడు లోపలను, 1886-వ సంవత్సరము మెయినెల 9-వ తేదిని ఒక చిత్రికథ నడచినది. లక్ష్మీనరసింహము

గాఁ మిత్రుఁడు సభకుపోయినప్పుడెల్ల తోడినాయవాదులు మొద
లైన వారాయనను "జంబుక శాస్త్రిగారు దయచేసినారా? జంబుక
శాస్త్రిగారూ! విశేషములేమి?" అని పిలిచి హేళనముచేయు నారంభిం
చిరఁట! ఆయనయు కలహప్రియులైన కొందఱు పెద్దమనుష్యులను
లక్ష్మీనరసింహముగారి యొద్దకుపోయి దంభాచార్యవిలసనము మిమ్మ్ము
ద్వేషించియే వ్రాయఁబడినదనియు, చేతకానివారివలె మీరూరకుండుట
పౌరుషము కాదనియు, ఆయనను పురికొల్పి ప్రోత్సాహపఱిచిరఁట!
వారి మాటలపైని కోపావేశము గలవాఁడయి నెలపైనెనిమిది దినము
లూరకున్న తరువాత నాకస్మికముగా దంభాచార్యవిలసనమును కలిగి
యుండిన వివేకవర్ధనిని బుద్ధిమంతు లందఱును చేరి యాలోచించిన
యమ్మత విధమున లక్ష్మీనరసింహముగారు దగ్ధము చేయించిరి. రెండవ
వాఁడు నేను మాపత్రిక ప్రకటనకర్తచేత వ్రాయించిన లేఖనుబట్టి
యాయద్భుతవిధము దీనిం జదువువారికి తేట పడవచ్చును—

" మహారాజశ్రీ ఆత్మూరి లక్ష్మీనరసింహం చెట్టియార్ గారికి.
వివేకవర్ధని పత్రిక ప్రింటర్ అండు పబ్లిషరు కూరెళ్ళ రామయ్య విన్న
పములు.

యీనెల ది 9 తేదిని సాయంత్రము వివేకవర్ధని పత్రికను
గడకుకట్టి దానికి పాతచెప్పును చీపురును కట్టి వివేకవర్ధనిలో ప్రచు
రంచేయించిన వాడినిన్ని చేసినవాడినిన్ని వివేకవర్ధనిన్ని బంగారయ్య
మేడ అనే స్థలమందు తగులపెడుతామనిన్ని యిష్టం వున్నవారు వచ్చి
చూడవలసినదనిన్ని మీకోర్టు ప్లెస్సాఫీసుల నవుకర్లు కొందరున్ను
మీయిలాకా మనుష్యులున్నూ అనేకవిధములైన దూషణమాటలు
ఉపయోగిస్తూ పత్రికకున్ను పబ్లిషరునున్ను పత్రికాధికారికిన్ని అవ
మానము (insult) పరువునష్టము (defame) న్ను, చేయడపు ఉద్దేశ్య
ముతో యీబస్తీలో వీధులవెంట టముకు వేయిస్తూ ఆపనిమీవుత్త

రువు పరిహారము జరిగిస్తూవున్నట్టు పరిచురంచేసినారు. యిండియా గురించి నేను న్యాయశాస్త్రపరిహారము చర్య జరగించతలచినాను గనుక యీవిషయములో మీకు యెంతవరకు యిలా కావున్నదిన్ని (నాలుగు) 4 రోజులలోగా తెలియ చేయగోరుతాను. చిత్తగించవలెను.

ది 11 మెయి 1886 సం. } కూరెళ్ళ రామయ్య,
రా జ మం ది } ప్రింటర్ అండు పబ్లిషరు."

దానికి లక్ష్మీనరసింహాముగా రింగ్లీషున నీకింది ప్రత్యుత్తరమును బంపిరి—.

"Sir,

In reply to your registered letter dated 11th Inst. and which reached me on the 12th inst. I have to say that on enquiring I find that what is stated in the letter is not true.

I have further to inform you that the letter under reply contains libellous and defamatory statement and learn that yourself and one or two of your men have been making such disparaging statement, and that unless sufficient apology is made within a fortnight from this day, I shall be compelled to proceed against you and your men according to law.

Rajahmundry, } I have &c.,
16th May 1886. } A. L. NARASIMHAM."

(అయ్యా! 11-వ తేదిగలట్టియు 12-వ తేదిని నాకు చేరినట్టియు మీరిజిష్టరు ఉత్తరమునకు బదులుగా ఆయుత్తరములో చెప్పబడినది నిజముకాదని నేను విచారణమీద కనుగొన్నట్టు నేనుచెప్పవలసి యున్నది. అంతేకాక నేను బదులిచ్చుచున్న (మీ) యుత్తర మపవాద గర్భితమయినట్టియు మానహాని కరమయినట్టియు వచనమును కలిగియున్నదని నేనుమీకు తెలుపవలసి యున్నది. మీరును మీమిత్రుడు షుయ్యలు లొకరిద్దఱును అట్టి బరిభవకరమైన మాటలను చెప్పుచున్నారని నేను వినుచున్నాను. ఈదినము మొదలుకొని పక్షములోపల చాలి

ాత తిరుమార్పణము చేయించవలయును, మీ మీాదను మీ మనుష్యుల మీాదను న్యాయశాస్త్రప్రకారము నేను చర్య జరపవలసినవాడ నగుదును. రాజమహేంద్రివరము. 16.వ మెయి 1886.

ఏ. ఎల్. నరసింహాము.

పైదాని కింగ్లీషునకే యీాకింది ప్రత్యుత్తరము పంపబడినది.

"To

M. R. Ry. A. L. NARASIMHAM GARU,

Rajahmundry.

Sir,

In reply to your answer of the 16th instant I beg to inform you that I fail to see that my letter contains any 'libellous and defamatory statement' and that I am not aware, of any 'such 'isparaging statements' whatever it may mean and that the expression 'one or two of your men' conveys no idea to my mind and that I am not consequently prepared to make an apology and that you may 'proceed according to law' against whomsoever you may please.

I remain Sir,
Yours etc,
K. RAMAYYA.'

20th May 1886.

(అయ్యా, మీ 16-వ తేది ప్రత్యుత్తరమునకు బదులుగా నాయుత్తరములో 'అపవాదగర్భితమైనట్టియు మానహానికరమయినట్టియు వచనము ఏదియు నాకు కనబడలేదనియు, దాని యర్థమేమయినను 'అట్టి పరిభవకరమైనమాట' లేవియు నాకు తెలియ రాకున్నవనియు, 'మీామనుష్యులొాకరిద్ద' అన్న వచనమునకు నామనస్సున కర్థమగుచుండలేదనియు, మీా కిష్టము వచ్చిన యెవరిమీాద నైనను మీారు 'న్యాయశాస్త్ర ప్రకారము చర్యజరప' వచ్చుననియు, నేను మీాకు తెలుపగోరుచున్నాను.

20-వ మెయి 1886. కే. రామయ్య.)

మా పత్రికా ప్రకటనకర్త వివేకవర్ధనీదహాన విషయమయి లక్ష్మీనరసింహాముగారి కుత్తరము ప్రాసిన మఱునాఁడు వెలువడిన 12-వ మెయి 1886-వ సంవత్సరపు వివేకవర్ధనిలో దంభాచార్య విలసనము యొక్క ద్వితీయభాగమును, ఆయన యుద్భుతచర్య నొకదానిని తెలుపుచు ప్రాయఁబడినయొక చిన్న వ్యాసమును, ప్రకటింపఁబడినవి. ఆవ్యాసములోని మొదటిభాగము నిందుఁ బొందుపఱచుచున్నాను—

"మాడిస్ట్రిక్టు మునసపుగారి అద్భుత చర్య—రాజమహేంద్రి వరపు డిస్ట్రిక్టు మునసఫుగారైన మహారాజశ్రీ ఆత్మూరి లక్ష్మీనరసింహాముగారు తమ యింట పనిచేయుచున్న గోలకొండ-అమ్మన్నయనెడు చాకలివానికి వెనుక తమ కోర్టులో బంటోతు పనియిచ్చినారు. వాఁడువారియింట పనిపాటులు చేయుచుండి, గతసంవత్సరము మారి నెలలో ఒకనాఁడు లక్ష్మీనరసింహాముగారి పడకగదిలో మంచము మీఁదనున్న వెండిమట్టెలజతను ఎత్తుకొనిపోయినాఁడు. అందుమీఁద లక్ష్మీనరసింహాముగారు తమబంట్రోతయిన బొలిసెట్టి వెంకన్నచేత వానిమీఁద ఫిర్యాదుచేయింపఁగా ఏప్రిల్ నెలలో రాజమహేంద్ర వరము రెండవక్లాసు మేజస్ట్రీటుగారు వానికి నెలదినములు ఖయిదు శిక్షను విధించినారు. ఆమఱునాఁడే మునసఫుగారు వానినిపనినుండి తొలఁగించి బరతరపుచేసినారు. అటుతరువాత వాఁడు స్వగ్రామమయిన బందరుకువెళ్ళి కొన్ని మాసములుండి మరలి వచ్చి లక్ష్మీనరసింహాము గారి ననుసరించుచు మరలవారియింట పనిపాటులుచేయు చుండెను. ఈప్రకారముండఁగా లక్ష్మీనరసింహాముగారు వానికి పూర్వపు నామధేయమునుతీసివేసి వీరన్న యను నూతననామకరణముచేసి, ఈకొత్త పేరుతో బరతరఫయిన అమ్మన్నకే యేప్రిల్ నెల మధ్యను ఆక్టింగుగా బంట్రోతుపనిని మరలనిచ్చినారు. ఆబదిలీపని యామాసారంభముతో నయిపోయినందున వానికి మరల నొకబదిలీబంట్రోతుపని నిచ్చినారు.

నొంగతనము చేసినందునకయి తానే శిక్ష వేయించి పనితీసివేసి పయి యధికారులకు తెలియఁజేయకుండ మరల పనినిచ్చుటయే కాక, ప్రజల కన్నులుగప్పుటకును పయియధికారులను భ్రమింపఁ జేయుటకును మును పున్న పేరునుగూడ వీరన్నయని మార్చివేసినారు. గొప్ప పరీక్షలయందు గృతార్థులయి దేశోపకారము నిమిత్తము పనిచేయుచున్నట్లంగటికిని తోచునట్లు ప్రవర్తించెడి యిటువంటివారే యిట్టియక్రమములు చేయు చుండఁగా తగినంతవిద్యలేక రాజకీయాధికారములను జేయువారెట్టి యక్రమములకు లోఁబడరు?.....”

పయిదానితోఁ బ్రకటింపఁబడిన రెండవదంభాచార్య విలసన ములోనుండికూడ రెండుభాగము లిందుఁబొందుపఱుపఁ బడుచున్నవి.

“జంబు—... .....మొన్న మీాయింటిలో జరిగి గిన వివాహానికి బోగంవాళ్ళకు యిరువైలూ ముప్పయిలూ వసూళ్ళు వెయ్యమని నిర్బంధపెట్టివేయించి, ఆసొమ్ములో పాయికారీని మీరు పుచ్చుకున్నారని కన్నెఱగావున్నది గనుక బెంచిమేజస్ట్రీట్లువాళ్ళు నేరస్థులని చెప్పరు.

దంభా—వసూళ్ళు వేయించినానుగాని నేనులంచాలు పుచ్చుకోలేదు-బంధువులయింటికి వెళుతూ యేదోస్థలంచూస్తానని మిష పెట్టి తనకు వకసవారీ తనపెళ్ళానికివకసవారీ తనవెంటసహాయంగా వచ్చే బంధువుడికి వకసవారీపెట్టి రానూ పోనూ వందేసిరూపాయలు ప్రయివేటుగా పుచ్చుకుంటూవున్న మునసఫులను యేమిచేసినారు? వాళ్లుస్థలం చూడడమనేనంకలు పెట్టి ప్యాక్టీలవద్ద బోలెడేసిరూపాయలు సహాస్యంగా పుచ్చుకుంటూవుంటే చూస్తూవూరుకున్నారు కాని నేను బోగంవాళ్ళకు వసూళ్ళు వేయించినానని నామీద కక్షకడుతారా?”

♦ ♦ ♦ ♦ ♦

దంభా—శాస్తుర్లుగారూ! నామనస్సులో వక్కసంశయం బాధిస్తూ వున్నది. ఇంతాచేసినా ఆవైష్ణవులునన్ను ప్రాయశ్చిత్తము అనే పేరులేకుండా తమలో చేర్చుకుంటారో లేదో!

జంబు—మహారాజులాగు చేర్చుకుంటారు. రాఘవాచార్యులకు మనకచేరీలో పనివున్నదిగదా? ఆతనివ్యవహారం ఫరిష్కరించకుండా తొక్కిపెడుతూ వుందురూ. తరువాత నేను మాటాడుతాను.

దంభా—రాఘవాచార్యులు మహాచెడ్డవాడు. ముందుగా తనకార్యం చేయించుకుని తరువాత వైష్ణవులు కలిసి రాలేదని చెప్పేటట్టుగా వున్నాడు. మనంకార్యం చెయ్యకపోతే దొరకుఅర్జీయిస్తాడేమో! మనం ఆనెస్టుమ్యానులము కామనిదొరకు వకవేళ సందేహం కలుగవచ్చును.

జంబు—మీరు హానెస్టుమ్యానులుకాక లంచాలు పుచ్చుకుంటారా యేమిటి? కట్టిదార్లవద్దపశువులకు గడ్డి కూరలూ పాలనిమిత్తం ఆవులు వంటచెరుకూ ధాన్యాలూ అపరదినుసుబూ యీలాగంటివి తెప్పించుకోవడం లంచంకాదుగదా? రొక్కింగాపుచ్చుకోవడం లంచంగాని వాడుకనిమిత్తం రెండుమంచాలు పుచ్చుకున్నా పెట్టెలు పుచ్చుకున్నలంచంకాదు."

ఈప్రకారముగా మా వ్యవహారమంతకంతకు ముదురచొచ్చినది. లక్ష్మీనరసింహముగారావఅకు బ్రహ్మసమాజసిద్ధాంతములయందు సంపూర్ణవిశ్వాసము కలదనిచెప్పుచు మా ప్రార్థనాసమాజమున కప్పుడప్పుడు వచ్చుచుండెడివారు. శంకరాచార్య స్వాములవారిమీద తాము తెచ్చిన యభియోగముకొట్టుపడిపోయిన తరువాత స్వాములు తమయింటికి కర్మలుచేయించుటకు రాకపోగా వైష్ణవులకు చేరదీసి ప్రాయశ్చిత్తము చేయించుకొని తప్తముద్రాధారణమునొంది మధ్వవైష్ణవునకు నామములు మొండన్నట్లు ద్వాదశోర్ధ్వపుండ్రములను తుడిచి

వ్యాసల తావళములను గండభేరుండంచుబట్టలను ధరింపఁజొచ్చెను; ఈనడుమనే జాతిభేదమువలని యనర్థములను దెలుపుచు క్రైస్తవాచార్యప్రేరణమున నొక యుపన్యాసమిచ్చెను; స్మార్తులనుకూడకూడఁగట్టుకొనివచ్చుటకయి యాకస్మికముగా వేదములయందపరిమిత విశ్వాసమునొంది వేదపాఠశాలపెట్టి వితంతువివాహప్రతిపక్ష నాయకుల వేదపాఠశాలతో దానిచేర్చిరి. వైదికముద్రాయంత్రమును వైదిక పుస్తకభాండాగారమును స్థాపించుటకయి చందాలు సమకూర్చినవిధమును వివరింపక నీతిపరులుమెచ్చఁదగినది కాదనిమాత్రమిచ్చట చెప్పుటచాలును. దంభాచార్యవిలసనములో నిందుఁబేర్కొనఁబడిన దానిలో విశేషభాగము వాస్తవముగా జరిగినసంగతులే. ఉన్నమాట యన్నమునులకు వేసికొని వచ్చునన్న సామెతనందఱు నెఱుఁగుదురు గదా! వివేకవర్ధనీదహన సంస్కార విషయమయి జరిగించినపని కభియోగము తెప్పించి తుదముట్టగ్రంథమునడపుటకు నేను సిద్ధపఱచుకొనిదానికిఁగావలసిన సాక్ష్యమునంతను సేకరించి సాధనసామగ్రితో సంసిద్ధుఁడనయియుంటిని. ఇంతలో నాయుభయుల మిత్రులును స్వల్ప విషయములను గూర్చి మిత్రులుగానుండినవారు రచ్చకెక్కితగవులాడుట ధర్మముకాదనియు, ఈయంతఃకలహమువలన ప్రతిపక్షులకు మఱింతలోకువగుననియు, మేమువ్యూహనమహాకార్యమునకు నష్టము కలుగుననియు, అనేకవిధములమాకు హితబోధచేసిమమ్మొ సమాధాన పఱుపపాటుపడిరి. తానుతొందరపడి చేసినపకిటమార్పణముచేయుట కాయనయెప్పుకొనెను, మిత్రులందఱును నొకచోటసమావేశమయి మిత్రసమక్షమున లక్ష్మీనరసింహముగారిచేత వివేక వర్ధనీ దహన విషయమయి జరిగినదానికి చింతిల్లుచున్నాననియు దాని నిమిత్తము టీమార్పణము వేఁడుచున్నాననియు చెప్పించెదమనియు జరిగినదానిని ఒఱచిపోయి దానినంగీకరించి మఱల యథాపూర్వముగా మిత్ర

భావముకలిగి యుండవలసినదనియు మధ్యవర్తులయిన స్నేహితులు నాతోఁజెప్పిరి. నేను మొదటినుండియు పట్టినపట్టువిడువని మూర్ఖస్వభావముకలవాఁడనగుటచే లిఖితపూర్వకమైన క్షమార్పణముచేసినఁగాని సంధిపొసఁగనేరదని నేను స్పష్టముగాఁ జెప్పితిని. ఇట్లు మమ్ములనుభయులను సమాధానపఱచి సంధిచేయపూనుకొనిన వారిలో ముఖ్యులు మహారాజశ్రీ న్యాయపతి సుబ్బారావుపంతులుగారు. కొంతకాల మీ విధముగా రాయబారములు జరగినపిమ్మట కడపట లక్ష్మీనరసింహముగారు 1886-వ సంవత్సరము 6-వ ఆగష్టు తేదిని ఈ క్రింది క్షమార్పణలేఖలు బంపిరి.—

"మహారాజశ్రీ శ్రీవివేకవర్ధని పత్రికాధిపతిగారికి.

అయ్యా!

మార్చినెల 11 తారీఖుగల వివేక వర్ధనిలోని హాస్యసంజీవని యందునుండు సంగతులు ఒక్కరివిషయమయి ఉద్దేశించి వ్రాయబడినట్లు నా స్నేహితులు కొందఱునాతోఁ జెప్పినమీఁదట ఆగ్రహముపుచ్చి మెయినెల 5 తారీఖున సదరు వివేకవర్ధని దగ్ధవిషయమయి జరిగించిన పనికి విచారిస్తూవున్నాను. మరిన్ని అప్పుడునానవుకర్లుకొందరు మిమ్మున దూషించినట్లు మీరు తెలియచేసినారు. అట్లాచేయడం యంతమాత్రమూ నాఉద్దేశముకాదు. వారినిమందలించడమైనది. వారుకాని మరియితరులు కాని అసమయమునందున మిమ్ముగాని మీపత్రికనుగాని దూషించిన యెడల అందుకు అపాలజీ చేయుచున్నాను. మీవివేకవర్ధనిలో ఆదరి మిలా ప్రచురింపఁబడిన హాస్యసంజీవినివలె సర్వసామాన్యముగా అందరికి వర్తించునటుల ఉన్నయడలయవరికి బాధకరముగానుండదు గనుక ఆప్రకారముగా ముందునుండునని తలుస్తూవున్నాను.

6 ఆగష్టు 1886-వ సం॥ తమ విధేయుడు

ఆ. ల. నరసింహము."

దంభాచార్యవిలసనములోని రెండవభాగమునందుండిన విషయము లెంతసర్వసామాన్యముగా నుండినవో మొదటిభాగమునందలి వియునంత సర్వసామాన్యముగానే యుండినవి. రెండుభాగములలోను దంభాచార్యుఁడు ముసబుగాఁగాక తహశ్శీలుదారుగాఁ జెప్పఁబడెను. మొదటి భాగములోని వన్నియు తహశ్శీలుదారుఁడు చేసినట్లే చెప్పఁబడినవి; రెండవదానిలో కొన్ని యెవ్వరో డిస్ట్రిక్టు మునసబుచేసినట్లు తహశ్శీలుదారునినోట పలికింపఁబడినవి. ఈరెంటికిని గల వ్యత్యాసమింతే. ఈరెంటిలోను విషయము లట్టిలోపములు గలవారు తమ్ముదేశించియే వ్రాయఁబడినవని భావింపవచ్చును. ఇఁకచేసిన క్షమార్పణను వివేకవర్ధని యంగీకరించి యీవిషయమయి తాను వ్రాయఁదలఁచుకొన్నదానిని వ్రాయవలసియున్నది. వివేకవర్ధని మరల తీవ్రముగా వ్రాయక సౌమ్యముగా వ్రాయవలసిన చిత్తును న్యాపతి సుబ్బారావు పంతులుగారే వ్రాసి దానిని లక్ష్మీనరసింహముగారికి చూపి యీయన సరియన్న మీఁదట మరలఁదెచ్చి నాకిచ్చిరి. ఇది యంతయు జరగుటకు గొంతకాల మాలస్యమయి నందున 1886-వ సంవత్సరము సెప్టెంబరు నెల 8-వ తేదివఱకును క్షమార్పణ పత్రము స్వవ్యాఖ్యానముతో వివేకవర్ధనియందు ప్రకటింపఁబడలేదు. అందుచేత నీరోపల సెప్టెంబరు నెల 6-వ తేదిని జరగిన స్త్రీపునర్వివాహ సమాజముయొక్క కార్యనిర్వాహక సంఘమువారి సభయందు చేయఁబడిన యీక్రింది నిర్ధారణముల కేమియు నాక్షేపణచెప్పక యీమోదించి లక్ష్మీనరసింహము గారు వానిక్రింద తమ చేవ్రాలుచేసి సమాజమువారి యధికారము నొప్పుకొనిరి.

"2. That Mr. Pida Ramakrishnayya's allowance of Rs. 2 a month to Prabala Mahalakshmi be continued to her out of his funds by Mr. A. L. Narasimham. (ప్రభల మహాలక్ష్మికి నెలకు 2 రూపాయలచొప్పున పైడా రామకృష్ణయ్యగారు రిచ్చుచుండిన జీత

మాయన నిధిలోనుండి యీమెకు ఏ. ఎల్. నరసింహముగారిచే నియ్యఁ బడుచుండ వలెను.)

3. That an additional allowance of Rs. 4 a month as well as Medical charges be paid to Saladi Ramayya for August and September out of Pida Ramakrishnayya's funds. (నెలకు 4 రూపాయల చొప్పున నెక్కువ జీతమును వైద్యపు కర్చులను పైడా రామకృష్ణయ్యగారి నిధిలోనుండి శ్రావణ భాద్రపదమాసములకు సలాది రామయ్యకియ్యఁ బడవలెను.)

5. That a grant of Rs. 15 be paid to S. Ramiah in lieu of certain jewels (girdle and vessel) due to him and other matters out of Pida Ramakrishnayya's funds. (అతనికియ్యవలసిన కొన్ని నగలకు (ఒడ్డాణము, పాత్ర)ను ఇతర వస్తువులకును బదులుగా పైడా రామకృష్ణయ్యగారి నిధిలోనుండి రు. 15 ల. సహాయధనము సలాది రామయ్యకియ్యఁ బడవలెను.)

6. That a grant not exceeding Rs. 200 be made to S. Ramayya for building a tiled house at Cocauada on the site given by Pida Ramakrishnayya out of his funds. (పైడా రామకృష్ణయ్య గారిచే కాకినాడలో నియ్యఁబడిన స్థలమునందు పెంకుటిల్లు కట్టించుకొనుట కాయననిధిలోనుండి సలాది రామయ్యకు రు. 200 లకు మించకుండ సహాయద్రవ్య మియ్యఁబడవలెను.)"

పయి నిర్ధారణములనెల్ల నంగీకరించి క్రిందవ్రాలు చేయుటయే కాక లక్ష్మీనరసింహముగారు వీనినెల్లను జరపిరి. తరువాత 1886.వ సంవత్సరము సెప్టెంబరునెల 8.వ తేదిని లక్ష్మీనరసింహముగారి తీమార్పణ పత్రమును వివేకవర్ధని యీక్రింది తన వ్యాఖ్యానముతోను మొదటినుండియు జరగిన యుత్తర ప్రత్యుత్తరములతోను ప్రకటించినది.—

Page missing

Page missing

"మార్చి 31-వ తేదిని మెయినెల 12.వ తేదిని వివేకవర్ధని యందుఁ బ్రకటింపఁబడిన దంభాచార్యవిలసనము వలన కొందఱికి మనస్సునొచ్చినదని విని చాల విచారించుచున్నాము. హాస్య సంజీవని యుద్దేశమును పలుమాఱు మాపత్రికయందు వెల్లడించియున్నాము. హాస్యసంజీవనిలోనుండు పురుషులు కల్పితులు; అందులో నొక్కరియం దారోపింపఁబడియుండు విషయములు కొందఱివి కొన్నిగాను, మఱి కొన్ని మఱికొందఱివిగాను, కొన్ని కేవల కల్పితములుగాను, ఉండును. దానియొక్క యుద్దేశ మెవరియందైన నట్టి లోపము లున్నపక్షమున, అట్టివానిని వారువారు దిద్దుకొనుటకేకాని మఱియొకనికిఁ గాదు. కాఁబట్టి యెవ్వరును అందులో వ్రాయఁబడినవన్నియు తమ కొక్కరికే నందునని కాని, తమరి నొక్కరినే యుద్దేశించి వ్రాయఁబడినవని కాని, యెంచకుందురని నమ్మించున్నాము. ఆప్రకారముగానే మార్చి 31-వ తేదిని మెయి 12.వ తేదిని దంభాచార్యవిలసనమను పేరిట ప్రకటింపఁ బడిన హాస్య సంజీవనిలో నొకొక్కపురుషునియం దారోపింపఁబడిన విషయములన్నియు నాయొక్క పురుషునకే చెందునని యెంచుటయు న్యాయముకాదు. అట్లవి యన్నియు తమయొక్కరి విషయమే యుద్దే శింపఁబడినవని యెవ్వరును తలఁపకుందురని నమ్మించున్నాము."

ఈ ప్రకారముగా బహుమానములనుండి రాజుచున్న వివా దాగ్నిపూర్ణముగా చల్లారిపోయినందున లక్ష్మీనరసింహముగారిఁక నిర్భ యముగా తమ మనసు వచ్చినట్టు వ్యవహారము నడపవచ్చును. తమ తమ దౌర్జన్యములను వివేకవర్ధనిలో వెల్లడించుచు వచ్చుటచేత నాకు శత్రువులయిన వారందఱును లక్ష్మీనరసింహముగారి కాలోచనచెప్పుట కిప్పుడు మంత్రులయిరి. ఈయభినవ మిత్రులు కొందఱు వివేకవర్ధనీ దహనవిషయమయి మొట్టమొదట నేమియు నెఱిఁగనని చెప్పి తరు వాత నొప్పుకొని క్షమార్పణము వేఁడుకొనుట యవమానకరమని

యాయనను పరిహాసముచేసి, పగతీర్చుకోవలెనని పురికొల్పఁ జొచ్చిరి. రామకృష్ణయ్యగారిచ్చిన పదివేల రూపాయలలోనే భాగమును వివాహములకుపయోగపడకుండఁ జేసినపక్షమున ముందు వితంతు వివాహములు జరగవనియు, అట్లు చేయుటయే పగతీర్చుకొని నన్ను సాధించుట యనియు, లక్ష్మీనరసింహ ప్రభృతు లావఱకే యాలోచించిరి! ఆహా! ఇదియేమి యజ్ఞానము! వివాహములు నిజముగానే జరగక పోయినయెడల నాకేమి యవమానము? పగతీర్చుకోఁదలఁచినయెడల నా కపకారము చేయఁజూడవలెనుగాని నేను పూని పనిచేయుచున్నా నన్న హేతువుచేత లోకోపకారక మయిన యనాథరక్షణ కార్యము నకు హాని కలుగఁజేయఁ జూచుట యేమిన్యాయము? ఇది యవివేక విలసనమయినను స్వపరియోజన పరత్వముచేత వితంతు వివాహములు చేసికొన్న వారు కొంద ఱీయనాలోచిత వ్యవహారమునకు సహాయులయిరి. కర్తవ్యనిశ్చయము వివేకవర్ధనీ దహనకాలమునకు ముందే చేయఁబడినను తదనంతర వ్యవహారభీతిచేత నింతకాలము కార్యారంభము విలంబము చేయఁబడెను. పదివేలరూపాయలవలన వచ్చెడివడ్డీ నంతను మీకే పంచిపెట్టుచుండెదనని యాశపెట్టి లక్ష్మీనరసింహము గారు రాజమహేంద్రవరములోనున్న వితంతు వివాహవరులను తనలోఁ జేర్చుకొని, వారిని గుమిగూర్చి, రామకృష్ణయ్యగారు వ్రాసియిచ్చిన మరణశాసనములో "వివాహములు చేసికొన్న వితంతువులయొక్కయు వారి భర్తలయొక్కయు వారిబిడ్డలయొక్కయు పోషణము నిమిత్త" మన్నదాని కేవలకు వివాహములుచేసికొన్న వారికి మాత్రమేయని యొక నూతనార్థము కల్పించి, ఆవలకు వివాహములు చేసికొన్న వారిలోఁగూడ దూరమునం దుండుటచేత బళ్ళారిలోనున్నవారి నిరువురను విడిచిపెట్టి, ఆవలకు వివాహముకాని వారినికూడ నొకరి నిందులో చేర్చుకొని, "వితంతు వివాహములను జరుపు నిమిత్త" మని

వ్రాసినకథనే బొత్తిగా నెత్తుకోక, ఈవఱకు వివాహముచేసికొన్న వారి పోషణమునకును చిల్లర వ్యయములకును మాత్రమే వడ్డీని ముఖ్యముగా వ్యయముచేయవలసినదని తనతో రామకృష్ణయ్యగారు రహస్యముగాచెప్పిరన్న నవసృష్టి నొకదానిని బైలుదేఱదీసి, వారి చేత కొన్ని నిర్ధారణములు చేయించి, వానిని 5-వ అక్టోబరు తేదిగల తమ ప్రకటన పత్రముతో నితర స్థలముల యందుండిన వరులకు తరువాతఁ బంపిరి. ఈ కూటమిలో నాకు ప్రతిపక్షులయిన కోదండ రామయ్యగారును పులవర్తి శేషయ్యగారును చేరుట వింతకాదుగదా! లక్ష్మీనరసింహముగారి చేతిక్రింద పనిలో నుండిన వారగుటచే రాచర్ల రామచంద్రరావుగారును తణుకు వెంకటచలపతిరావుగారును తప్పక చేరవలసినవారే. బీదలగుటచే ధనాశచేత చేబోలు వెంకయ్యగారును పటూనేని వెంకయ్యగారును చేరిరి. ఒక్క మంజులూరి గోపాలకృష్ణయ్యగారందు చేరకపోయినికాని దానికి కారణము రామకృష్ణయ్యగారు రూపాయలిచ్చుచుండఁగా నది తగ్గిపోవుననియే, కాని పారమార్థిక చింతకాదు. ఈకాగితములను మొదటి వివాహమూడిన గోగులపాటి శ్రీరాములుగారికి పంపినప్పు డాయన వ్రాసిన యుత్తరముతోడఁగూడ నిందు ప్రకటించుచున్నాను.

NOTICE.

To

The ex-officio members of the Widow Marriage Association, Rajahmundry.

Late Mr. Pyda Ramakrishniah at the time of this death appointing me as Trustee for Rs. 10,000 which he left at the time for the benefit of the people married under the auspices of Widow Marriage Association at Rajahmundry clearly expressed in

his words to me that the interest alone of the said sum should be spent primarily for the support and contingencies of the already existing families. In order to carry out the original intention of the Testator, I now desire you all to give your opinion on the subject.

5th October, 1886,
Rajahmundry.

A. L. NARASIMHAM
Trustee to Mr. P. Ramakrishnayya,
W. M. Fund.

To

Gogulapati Sreeramulu Garu

మహారాజశ్రీ లేటు పైడా రామకృష్ణయ్యగారు తాను చని పోవుసమయమున రాజమహేంద్రవరం స్త్రీపునర్వివాహ సమాజములో చేరి వివాహములు చేసికున్నవారికి ఆత్మారి లక్ష్మీనరసింహముగారిని ట్రస్టీగా యేర్పర్చియిచ్చిన పదివేలరూపాయలకు వచ్చేవడ్డీ కర్చు పెట్టుటకు ముఖ్యమయినవిధులు.

(1) పదివేలరూపాయాల వడ్డీ మాత్రము యిదివరలో వున్న పండ్రెండు కుటుంబములవారికి సమానముగా పంచి యియ్యవలసినది.

(2) ఆయా కుటుంబమువారికి వంశపరంపరా యియ్యవలసినది.

(3) ప్రతి సంవత్సరముగాని అర్థ సంవత్సరముకు వకసారిగాని యియ్యవలసినది.

(4) యీ కుటుంబములలో యేకుటుంబముగాని వకటి నిస్సంతు అయ్యేపక్షముకు ఆ కుటుంబము వంతుకు వచ్చేవడ్డిధనము యీ పండ్రెండు కుటుంబముల వారిలో తక్కినవారు సమానముగా పంచుకోవలసినది గాని నిస్సంతు అయినకుటుంబము యొక్క వారసులకు చెందకూడదు.

(5) చెరుకూరి నారాయణమూర్తి పురోహిత్యము జరుపుతూ మతవిషయమైన కర్మలు క్రమముగా అన్ని కుటుంబములవారికీ జరుపుతూ వున్నంతకాలము ఆయన జీవితకాలము యావత్తూ మేనేజింగుకమిటీవారు వారి ఫండులోనుంచిసహాయము చెయ్యనికాలము సంభవించినయెడల ఆకాలములో నెల 1.కి ఆరు రూపాయీలచొప్పున సదరుపండ్రెండు కుటుంబములవారిమీద సమానముగా యేర్పర్చి సదరు ఆరు రూపాయీలు యియ్యవలశినది.

(6) 1886-వ సంవత్సరంకు వచ్చేవడ్డి ధనములో సలాది రామయ్యకు యిల్లు కట్టుకునేనిమిత్తం రెండువందల రూపాయీలున్ను దేవాలయపు హక్కు నిమిత్తం తణుకు వెంకటచలపతి తెచ్చిన అసలు వ్యాజ్యపు కర్చులకు మాత్రము అయిన ధనమున్ను మినహాయించి తక్కిన ధనము సమముగా పండ్రెండుభాగములుచేసి సదరు కుటుంబములలో యెవరికి అయినా కొంత సొమ్ము యీవరకు కర్చుపడినయెడల సదరు సొమ్ము వారి భాగములో మినహాయించి తక్కినసొమ్ము యియ్యవలసినది. సదరు వ్యాజ్యము గెలిచినయెడల వచ్చేపరిహారము పండ్రెండు కుటుంబములవారు సమానముగా పంచుకోవలయును.

(7) సదరు పండ్రెండు కుటుంబముల యజమానుల పేరులు

1. గోగులపాటి శ్రీరాములు, 2. రాచర్ల రామచంద్రరావు, 3. తాడూరి రామారావుపంతులు, 4. పులవర్తి శేషయ్య, 5. ముంజులూరి గోపాలకృష్ణయ్య, 6. సలాది రామయ్య, 7. బోడా శ్రీరాములు, 8. చేబోలు వెంకయ్య, 9. తణుకు వెంకటచలపతి, 10. నల్లగొండ కోదండ రామయ్య, 11. పకా

నేని వెంకయ్య, 12. వల్లూరి ముత్తమ్మగారికొమార్తె పున్న
మ్మకు కాగల పెనిమిటి.

(8) యీదిగువ వ్రాళ్ళుచేసినవారు పైవిధులకు సమ్మతించినారు

1. రాచర్ల రామచంద్రరావు.
2. పులవర్తి శేషయ్య.
3. తణుకు వెంకటచలపతిరావు.
4. పున్నమ్మ సంరక్షకురాలు వల్లూరి ముత్తమ్మ.
5. చేబోలు వెంకయ్య.
6. నల్లగొండ కోదండ రామయ్య.
7. పశానేని వెంకయ్య.

—o—

20—10—1886

To VIZAGAPATAM,

A. L. Narasimham Chetty Garu,

Trustee to the Widow Marriage Fund of Mr.

Pyda Ramakrishnayya Garu who is now dead.

Sir,

It is with many thanks I received your notice and the Telugu enclosure yesterday at about 4 p. m. desiring my opinion as to the distribution of the interest that may arise from the principal of Rs. 10,000 left by the above mentioned revered well-wisher of the Widow Marriage movement of Rajahmundry at the time of his death, among the already existing married couples equally, in accordance with the original intention of the Testator.

From your notice it appears that there is no evidence between you and the testator when he clearly expressed his words to you to the above effect. It is also quite evident from the notice he has left no will in writing in order to carry out his intention.

you conscientiously say that this intention was such at his death and if you mean to do justice to his intentions bearing in your mind that the Almighty alone is a searcher of your heart and He is a sole witness between you and the testator, I see no reason why you have undertaken the task of collecting opinions from the ex-officio members of the Widow Marriage Association Rajahmundry. If the intention of the testator was such as you honestly feel to be you should have carried out his intention whether the ex-officio members agree or not. Now that you have begun to collect the opinions and the conditions laid down in the Telugu enclosure regarding the equal distribution of interest among the 12 families seem to have been subsequently formed after mature consideration on the basis of pure selfishness, I doubt if the intention of the testator as you or the conditions say, was true. The conditions say that the portion remaining unclaimed by reason of the extinction of issue in any one of the twelve families must be distributed equally among the rest. For instance if half a dozen families are distitute of issue at any time which God in His boundless mercy may forbid, to claim the distribution of the ownerless portions among the rest is *a pure selfishness* in my opinion. What is it then if you do not call it selfishness? Granting that the opinion of the testator at his death was true, we as well-wishers of the movement are bound to consider whether he formed that opinion in a state of mental peace or agony. It is quite plain he formed the same just before his death when he was in great agony. If we formed that opinion in that painful state, can we give effect to his intention in such away that the movement should suffer? We should also take into consideration how anxious he was in a state of good health for the welfare and progress of the movement. I hope I will not be contradicted if I say that there is not one at least at present so enthusiastic as he in the list of the so many members. As it is quite evident that he was a sincere well-wisher of the movement (of course including the already married couples), we will have to consider whether the movement will suffer or not by carrying out his intention at his death. If the interest should be distributed only among the existing twelve families, can we celebrate any more marriages in future? I say decidedly no. Because in the first place we have got no funds at the disposal of the Associa-

tion to perform the marriages. Supposing we get funds after a good deal of difficulty only for the celebration of the marriages don't we naturally expect that the future married couples would also raise questions as to the means supplied to the already married couples. If we say there are no such means for them how can we expect that they will embrace the movement in the face of so many social sufferings and in the absence of the so many facilities that are being enjoyed by the already married couples. You know that the country is not so far enlightened that the people will take up reform voluntarily. Therefore some means should be provided to all the married couples either before or in future in accordance with the requirements, so far as may be within the power of the association till the movement becomes a general one. Otherwise there is a chance of restricting the cause. The well-wishers of the cause should not depend on the present strength of the members alone. Ultimately these members may become extinct one by one. Therefore we should make our movement a living one and not a dead one.

In conclusion I say that the principal should be lodged in a safe bank in the name of more persons than one, that the interest should be added yearly or half yearly to the principal, that expenditure if necessary should be incurred from the interest and never from the principal. If necessary due help must be given from the interest alone to the married couples reasonably supposed to have been helpless. If there is sufficient interest accumulated due proportion after proper deduction of expenditure may be spent for marriages.

If extra fund may be secured for the purpose of the association from the outside of the enlightened public by means of subscriptions and donations, it may be safely added to the accumulated principal of the late Mr. Pyda Ramakrishnayya Garu whose name will be borne in the minds of the future widows relieved from the misery of widowhood with great respect and love. If such a noble object as this were to be realised the movement will be kept continually moving on whether we all have the fortune of seeing the progress of the movement or not. Let our minds engage in the relief of so many helpless widows whose sufferings I cannot even imagine and let God make us all as

u_elfish as the late Mr. P. Ramakrishnayya who spent away more than Rs. 30,000 for the cause. By this distribution as you propose in accordance with the opinion of the testator as you say, I am sure laziness will be fostered in the married couple. By deprivation of this, they should look up to their own exertion and support. Of course if they reasonably fail due help must be given in time from the fund. I hope you or any one of the agreed members will not take offence for my sincere opinion as a well wisher of the movement. Let us all forget all difference of opinion if sprung up in our minds through our own fault and strive to do our best for the furtherance of the cause. I know how valuable services you and the signatories have rendered to the cause hitherto. Please push on the movement with the same spirit and drive away cheerfully selfishness and malice.

Yours truly,

G. SREERAMULU

గోగులపాటి శ్రీరాములుగారింగ్లీషులో వ్రాసినదానినంతను తెలుఁగులో భాషాంతరము చేయుటకంటె నందలి సారాంశమును మాత్రము సంక్షేపముగా చెప్పుట మన యిప్పటి కథకు చాలియుండు నని యెంచి యట్లు చేయుచున్నాను—

'దాతయొక్క పరిధమోద్దేశ పరికారముగా పదివేలరూపా యలమీఁది వడ్డిని ఈవఱకు వివాహముచేసికొన్న వారిలో సమాన ముగా పంచిపెట్టుటనుగూర్చి నాయభిప్రాయ మడుగుచు పరికటన పంపినందు కనేక వందనములు చేయుచున్నాను. మీ ప్రకటనమనుబట్టి దాత మీతో నెప్పుడట్లు స్పష్టముగా చెప్పెనో సాక్ష్యముకనఁబడదు. మరణకాలమునం దాయన యుద్దేశమదియే యని మీరు మనఃపూర్తిగాచెప్పి సర్వసాక్షియైన యీశ్వరుఁడు సాక్షిగా మీరాయుద్దేశమును నెఱవేర్పఁ దలచుకొన్నపక్షమున, మీరిప్పుడు వివాహములు చేసికొన్న వారి యభిప్రాయములను పోగుచేయుటకేల పూనుకొన్నారో నాకు కారణము కానరాకున్నది. దాతయొక్క యుద్దేశమదియని

మీరాత్మ సాక్షికముగా నమ్మినయెడల, వివాహములు చేసికొన్న వారొప్పుకొన్నను ఒప్పుకొనకున్నను కూడ మీ రాయన యుద్దేశమును నెఱవేర్చి యుండవలెను. వడ్డిని పండ్రెండు కుటుంబములలో సమానముగా పంచుకొనుటను గూర్చి నిబంధనలుగల తెలుఁగు లేఖ ననుసరించి మీరిప్పు డభిప్రాయములను పోగుచేయ నారంభించుటను బట్టి యది స్వప్రయోజనపరత్వము నాధారము చేసికొని దీర్ఘాలోచన మీఁద తరువాత నేర్పఱుచుకొన్నదైనట్టు కనఁబడుచున్నది; దాత యొక్క యుద్దేశ మదియగునా కాదాయని నాకు సందేహము కలుగుచున్నది. ఈ పండ్రెండు కుటుంబములలో నేదైన నొకటి నష్టపడిన యెడల దాని వంతుకూడ తక్కినవారు సమముగా పంచుకోవలెనని విధులు చెప్పుచున్నవి. ఎప్పుడైనను ఆఱు కుటుంబములు నష్టమగుట తటస్థించిన పక్షమున (సర్వదయాపరమూర్తియైన యీశ్వరుఁడట్టి వైపరీత్యము పుట్టకుండఁ జేయుగాక!), వారి భాగములన్నియు మిగిలిన వారికి రావలెననుట నాయభిప్రాయములో శుద్ధ స్వప్రయోజన పరత్వము.

వడ్డిని పండ్రెండు కుటుంబములలో మాత్రమే పంచిపెట్టుచు వచ్చిన పక్షమున ముందు మనము వివాహములు చేయఁ గలుగుదుమా? వివాహములు చేయుటకు మాత్రము సొమ్ము పోగుచేయఁ గలిగిన యెడల, కొత్తగా వివాహములు చేసికొన్న వారు వెనుకటివారికున్న సదుపాయములు తమకు కావలెనని కోరరా? మీకుమాత్రము లేవ నెడుపక్షమున, కష్టములకోర్చి సాయమేమియు లేకుండ వారు మనపక్ష మవలంబింతు రని యెట్లు ప్రతీక్షింపవచ్చును? ముందు పెండ్లిచేసి కొన్నను, వెనుక పెండ్లిచేసికొన్నను తమశక్తిలో నున్నంత వఱకు సమాజము వారందఱికిని కష్టసమయమునందు సాయము చేయవలెను. ఈపక్షము యొక్క శ్రేయముగోరువారు దీని పురోవృద్ధిని చూడవలెను

ాని యిప్పటి సంఖ్యనుమాత్రమే చూడఁగూడదు. ఇప్పుడున్న వారొకరితరువాత నొకరుగా నశించి పోవచ్చును. కాఁబట్టి మనమీ యుద్యమముజీవించునట్లుచేయవలెనుగానిచచ్చిపోవునట్లుచేయఁగూడదు.

సొమ్మ నొక్కరికంటె నెక్కువమంది పేరిట సురక్షితమైన ధనాగారములోనుంచి, వచ్చినవడ్డి నాఱునెలలకో సంవత్సరమునకో యొక్క పర్యాయమసలులో చేర్చుచు, ఆవశ్యకమయినప్పుడు నిజముగా రిక్తస్థితిలో నున్నవారికి మాత్రము వడ్డిలోనుండి కావలసిన సాయము చేయుచు, ఈవ్యయములు పోఁగా వడ్డిలో మిగిలినదానితో వివాహములు జరపుచుండ వలెనని నాయభిప్రాయము.

రామకృష్ణయ్యగారి యభిమతానుసారమని మీరు చెప్పెడు ప్రకారముగా వడ్డిని పంచిపెట్టుటవలన వివాహములు చేసికొన్నవారిలో సోమరి తనము పెంపుచేయఁబడును. వారు స్వకాయకష్టములను నమ్మికొనియుండవలెను. స్వయంకృషిచేసినను శక్తులు కానప్పుడు మాత్రమే వారికి సాయము చేయవలెను. స్వప్రయోజనపర్వతమును మాత్సర్యమును సంతోషపూర్వకముగా మనస్సులనుండి పాఱఁదోలి, దయచేసియీ యుద్యమమును వెనుకటి సచ్చింతతోనే ముందు నడిపింపుఁడు.'

ఈయనకును తరువాత యిచ్చటి మాపెండ్లికొడుకులకును గలతారతమ్యము పైదానివలన తేటపడ వచ్చును. తగిన యుద్యోగములలో నున్న కోదండరామయ్యగారు శేషయ్యగారు మొదలైనవారినూతనపథక మేర్పఱిచి వివాహములకు లేకుండ వడ్డినంతను తామే పంచుకొని మ్రింగవలెనని విధులేర్పఱుచుకొనుట తాము చదువుకొన్నవిద్యకును తాము ఘోషించుకొనుచుండిన స్వార్థపరిత్యాగకథనమునకును అవమానకరము. వివాహములు కాకుండఁజేసి నాకృషికంతరాయము కలిగింపవలెనన్న మహోదార చింతతోడనే యీపన్నుగడ

పన్నిన మహానుభావులకు పయికేతి హితవాక్యములు రుచించునా? ఇ
తకు సాహసించినవారు మఱియెంతకు సాహసింపరు? అటు తరువాత
లక్ష్మీనరసింహముగారు రామకృష్ణయ్యగారి మరణశాసనములో
వేరొకానఁబడిన వితంతువివాహ సమాజము రాజమహేంద్రివర సమా
జమే కాదని చెప్పునంతటి సాహసమునకు కడంగిరి. ఆమరణశాసనము
యొక్క మూలముమాట యటుండఁగా దాని ప్రతిలేఖ (నకలు) సహి
తము సామాజికులలో నెవ్వరియొద్దనులేదు. అందుచేత కార్యనిర్వా
హకసంఘము వారిచే లక్ష్మీనరసింహముగారు కూడ వచ్చి యుండిన
డిసెంబరు 19-వ తేది సభలో

'4. That printed copies of P. Ramakrishnayya's Rs. 10,000 instrument be circulated among the members of the managing committee.' పైడా రామకృష్ణయ్యగారి పదివేల రూపాయల లేఖ్యము
యొక్క యచ్చుప్రతులను కార్యనిర్వాహకసంఘముయొక్క సామాజికు
లలో చూపఁబడవలెను.)

అని నిర్ధారణము చేయఁబడెను. ఈనిర్ధారణానుసారముగా లక్ష్మీ
నరసింహముగా రామరణశాసనమును తమ వైదిక ముద్రాశాలలోనే
ముద్రింపించి సామాజికులకుఁ బంపిరి. ఆయనకూడ వచ్చియున్న
1887-వ సంవత్సరము జనేవరు 2-వ తేదిని జరగిన కార్యనిర్వాహక
సంఘమువారి సభలో నీక్రింది నిర్ధారణములు చేయఁబడినవి.

'4. That whether the W. M. Assn referred to in Mr. Pida Ramakrishnayya's wills the Widow Marriage Association whose head quarters is at Rajahmuydry be discussed at a special meeting of the managing committee. (వితంతువివాహ సమాజమని పైడా
రామకృష్ణయ్యగారి మరణశాసనములలో చెప్పఁబడినది రాజమహేం
ద్రివరము ప్రధానస్థానముగాఁగల వితంతువివాహ సమాజమగునా
యని కార్యనిర్వాహక సంఘముయొక్క విశేష సభయందు చర్చింపఁ
బడవలెను.)

5. That a special meeting of the managing committee be convened to discuss the question 'what is the best way of administering Mr. Pida Ramakrishnayya's Widow Marriage Fund. (పైడా రామకృష్ణయ్యగారి విధంతువివాహ నిధి నుపయోగించుట కేదియుత్త మమార్గమన్న ప్రశ్నను చర్చించుటకయి కార్యనిర్వాహక సంఘము యొక్క విశేష సభను సమకూర్పవలెను.)

6. That a special meeting of the managing committee to consider the above two questions be convened at 4 p. m. on the 9th instant at the Innespeta School house, and the members of the Assn. residing in this town be requested to attend this meeting.' 'Resolved, (పయిరెండు ప్రశ్నలను చర్చించుటకయి 9-వ తేది సాయం కాలము 4 గంటలకు ఇన్నీసుపేట పాఠశాలలో కార్యనిర్వాహక సంఘముయొక్క విశేషసభ సమకూర్పఁబడి, ఈపట్టణములో వాసము చేయుచున్న సమాజము యొక్క సభ్యులు పూర్వోక్త సభకు వచ్చునట్లు ప్రార్థింపఁ బడవలెను.)

పయి నిర్ధారణ ప్రకారముగా 9 తేదిని సభ సమకూర్పఁబడెనుగాని నాటిదినము లక్ష్మీనరసింహాముగారు రానందున సభ 13-వ తేదికి విలంబింపఁ బడెను. ఆ 13-వ తేదిని సహితము లక్ష్మీనరసింహాముగారు సభకు రాలేదు. నాఁడాయన లేకయే సభజరపఁబడెను. ఆసభకు కార్యనిర్వాహక సంఘమువారుగాక మఱి 19 గురుసామాజికులువచ్చిరి. అందఱి యభిప్రాయములను గైకొన్నమీఁదట నీకిందినిర్ధారణలు చేయఁబడినవి—

'Resolved,

1. that 'Widow Marriage Association' referred to in Mr. Pida Ramakrishnayya's will relating Rs. 10,000 fund is the Widow Marriage Association whose head quarters is at Rajahmundry. (పదివేల రూపాయల నిధినిగూర్చి పైడా రామకృష్ణయ్యగారి మరణ

శాసనములో చెప్పఁబడిన "విధంతు వివాహసమాజము" రాజమహేంద్రివరము పరిధానస్థానముగాఁగల విధంతు వివాహ సమాజమే.)

2. That such portion of the interest accruing on the said Fund be spent in affording the already married people, the present priest, Valluri Punnamma, her future husband and children such help as they may severally need and the balance in bringing about and defraying cost of future marriages. (వారివారికి వేఱు వేఱు గాకావలసివచ్చెడు పూర్వోక్తనిధినుండి వచ్చెడి వడ్డియొక్క యటువంటి భాగమును ఈవఱకు వివాహములయినవారికిని, ఇప్పటి పురోహితునకును, వల్లూరిపున్నమ్మకును, ఆమెభావిభర్తకును, బిడ్డలకును, కర్చు పెట్టి మిగిలినదానిని ముందువివాహములునడపి వానివ్యయములకును కర్చుపెట్ట వలసినది.)

ఈ సభముగిసినతరువాత నాటిసాయంకాలమే మాపట్టణములోని విధంతువివాహ సమాజమిత్రులును క్షేమకాంక్షులును సభచేసి, దానికి నన్నుగాసనాసీనునిగాఁజేసి, పాఠశాలల పరీక్షకులైన (Inspector of Schools) సీ. నాగోజిరావు పంతులుగారు కర్తవ్యనిర్దేశముచేయఁగా రాజమహేంద్రివర శాస్త్రిపాఠశాల పరిధమోపన్యాసకులైన (First Lecturer, Rajahmundry College) సి. సుందరరావు పంతులుగారును మోదింపఁగా నైకకంఠ్యముతో పయినిర్ధారణల యర్థమిచ్చెడు నిర్ధారణలనేచేసిరి. ఆ సంవత్సరముజరిగిన విధంతు వివాహసమాజముయొక్క సామాన్యసభ యొక్కదినమునఁగాక 1887-వ సం॥ జనేవరు 15, 16, 22-వ తేదులను మూఁడు దినములుజరిగినది. సకల జనాకర్షకమైన విధంతు వివాహనిధి సంబంధవిషయ తర్కమున్నందున, ఆసభలకు పట్టణములోని పరిముఖులందఱును దయచేసిరి. మొదటి రెండు దినములయందును లక్ష్మీనరసింహముగారే యగారిసనాసీనులుగాఁ జేయఁబడిరి. ఆసభలలో స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూత

వర్తమానస్థితులనుగూర్చి నేనిచ్చిన యుపన్యాసమును, ఇతరులిచ్చిన యుపన్యాసములును, చదువఁబడినపిమ్మట కొత్తసామాజికులనుచేర్చు కొనుటయు, కార్యనిర్వాహకసంఘము నేర్పఱుచుటయు, కార్యదర్శి యొక్క సాంవత్సరిక వృత్తని వేదమును వినుటయు, సమాజవిధులను కొన్నిటిని మార్చుటయు, తప్ప విశేషవిషయము లేవియు చర్చింపఁ బడలేదు. మూఁడవనాటిసభ ముఖ్యమైనది. అందు లక్ష్మీనరశింహ ముగారితో సంబంధించిన యంశములు చర్చింపఁబడవలసియున్నందున దానికి పారసీ శ్రీనివాసరావు పంతులుగా రగ్రాసనాసీనులుగా చేయఁ బడిరి. ఆ సభయందీ క్రిందినిర్ధారణములు చేయఁబడినవి.—

Resolved,

'2. That the trustee Mr. A. L. Narasimham, be requested to associate with him two other trustees for the best administration of late Pida Ramakrishnayya's fund of Rs. 10,000 (కీ॥ శే॥ పైడా రామకృష్ణయ్యగారి పదివేలరూపాయల నిధియొక్క యుత్తమ కార్యనిర్వహణముకొఱకు తనతోఁగూడ మఱియిద్దఱు ధర్మకర్తలను జేర్చుకొనుటకుధర్మకర్తయైన లక్ష్మీనరసింహముగారు కోరఁబడవలెను.)

3. That of the two trustees that are to be associated with him, one be elected by the ex-officio members from among themselves and the other be selected by the present trustee from among the members of the Widow Marriage Association, Rajahmundry, whether ex-officio or not. (ఆయనతో చేర్చుకోఁబడవలసిన యిద్దఱు ధర్మకర్తలలో నొకరు వివాహములు చేసికొన్న వారిచేత తమలోనుండి కోరుకొనఁబడవలెను; రెండవవాఁడు వివాహము చేసికొన్నవాఁడయినను కాకపోయినను రాజమహేంద్రివర విత్తంతు వివాహసమాజ సామాజికులలోనుండి పర్యస్తధర్మకర్తచేత నేర్పఱుపఁబడవలెను.)

4. That the trustees be requested to communicate their proceedings quarterly to the Secretary, Widow Marriage Association,

Rajahmundry. (ధర్మకర్తలు తమ చర్యను మూడుమాసముల కొ పర్యాయము రాజమహేంద్రివర వితంతు వివాహ సమాజకార్యదర్శికి తెలుపుచుండ కోరబడవలెను.

5. That the phrase 'Widow Marriage Association' referred to in Mr. Pida Ramakrishnayya's will relating to Rs. 10,000 is the Widow Marriage Association whose Head Quarters is at Rajahmundry. (పదివేలరూపాయల నిధినిగూర్చి పైడా రామకృష్ణయ్యగారి మరణశాసనములో చెప్పబడిన వితంతు వివాహసమాజమన్న పదము రాజమహేంద్రివరము ప్రధానస్థానముగాగల వితంతు వివాహసమాజమే.)

6. That such portion of the interest accuring on the said fund as may be necessary in the opinion of the trustees be spe[illegible] in affording already married couples, the present priest. Valluri Punnamma, her future husband and children such help as that may severally need and the balance if any in bringing about and defraying cost of future marriages. (ధర్మకర్తల యభిప్రాయమును బట్టి యావశ్యకముగా కనబడిన పూర్వోక్తనిధినుండి వచ్చెడు వడ్డిలోని యంతభాగము ఈవఱకు వివాహమయినవారికిని, ప్రస్తుత పురోహితులకును, వల్లూరి పున్నమ్మకును, ఆమె భవిష్యద్భర్తకును, బిడ్డలకును వేరువేరుగా కావలసివచ్చెడు సాయమును చేయుటయందు కర్చుపెట్టి, ఏమైన సున్న యెడల మిగిలినదానిని ముందు వివాహము లను నడపి వాని వ్యయములకు కర్చుపెట్టవలెను.)

7. That the trustee or trustees be requested to take the advice of the Widow Marriage Association on all important matters in the disbursements they make out of the sums realized in the way of interest on Mr. Pida Ramakrishnayya's Fund.

(పైడా రామకృష్ణయ్యగారి నిధినుండి వడ్డి రూపమున వచ్చెడు సొమ్ములోనుండి వారు చేసెడు వ్యయములలో ముఖ్యమైనవాని విష

యము నండెల్లను వితంతువివాహ సమాజముయొక్క యాలోచన
గైకొనుచుండుటకు ధర్మకర్త గాని ధర్మకర్తలుగాని కోరఁబడవలెను.)

8. That the Association records its sense of gratitude for and appreciation of the valuable services rendered by Mr. A. L, Narasimham (now leaving Rajahmundry for Gooty) to promote the widow marriage cause. (ఇప్పుడు గుత్తికి వెళ్లుటకయి రాజమహేం ద్రివరమును విడుచుచున్న ఏ. ఎల్. నరసింహముగారు వితంతువివాహ పక్షాభివృద్ధికయి చేసిన విలువయిన సాహాయ్యమును గుర్తెఱిఁగి తన కృతజ్ఞతా భావమును సమాజము లిఖించుచున్నది.)

పైవానిలోని 1, 3, 4, 5, 6, 7, నిర్ధారణములకు తమయభిప్రాయము నియ్యక లక్ష్మీనరసింహముగారు గోపనముచేసికొనిరి. సభావసానమున లక్ష్మీనరసింముగారులేచి "సామాజికులారా! నేను మీయాలోచన నడుగుచుండెదను గాని దానిననుసరించినడుచుకొనుటకు నేనుబద్ధుఁడనుగాను." అని సెలవిచ్చిరి. ఆయన గుత్తికివెళ్ళినప్పుడు రాజమహేంద్రివర సాంగచతుర్వేదసభకని చందాలుచేర్చి కొన్నవైదిక ముద్రాయంత్రిమును వికియించి, రు-1500లు చందాలుపోగుచేసి తన్నిమిత్తమయి కొన్నవైదికపుస్తక భాండాగారమును పురజనులును చందాదారులును కొనిపోవలదని మొట్టిపెట్టుచున్నను వినక తమవెంటఁ గొనిపోయిరి. మాసమాజము మరల కొత్తగా నేర్పడిన తరువాత జరగిన మొదటి సంవత్సరసభయందే రామకృష్ణయ్య గారిని సమాజమునకు (President) అధ్యక్షునిగాను, నన్ను (Vice-President) ఉపాధ్యక్షునిగాను, యావజ్జీవమునేర్పఱిచి, ప్రతి సంవత్సరసభయందును తక్కిన కార్యనిర్వాహకసభ్యులను కోరుకొనునట్లు నన్ను వేఱుగకోరనక్కరలేకయే నేను శాశ్వతముగా కార్యనిర్వాహక సంఘసభ్యుఁడుగానుండునట్లు నిర్ధారణముచేసిరి. నాకట్టిశాశ్వతాధికారి

పదము లేకుండునట్లు చేయవలసినదని లక్ష్మీనరసింహాముగారు గుత్తకి పోవుటకు ముందు తామొకవిజ్ఞాపనమును సమాజమునకుఁబంపిపోయిరి కాని సమాజము వా రాయనకోరికను నిరాకరించిరి. 1887-వ సంవత్సరము నవంబరు నెల 22-వ తేదిని తాసుపులవర్తి శేషయ్యగారిని నల్లగొండ కోదండరామయ్యగారిని అధికధర్మకర్తలను (additional trustees) గా తనతోఁజేర్చుకొన్నట్లు తననిర్ణయపత్రిమునుబంపి, లక్ష్మీనరసింహాముగారు రామకృష్ణయ్యగారి నిధిధనమును సంవత్సరమునకు నూటికాఱురూపాయల వడ్డిచొప్పున నీలపల్లిగ్రామముమీఁద బదులిచ్చుటను గూర్చి సమాజమువారినాలోచన యడిగెను. కార్యనిర్వాహక సంఘమువారు 1888 వ సంవత్సరము జనేవరు నెల 19-వ తేదిని జరగిన తమసభలో క్రిందినిర్ధారణములుచేసిరి.

2. That the proceedings of Mr. A. L. Narasimham Garu trustee of Mr. P. R. W. M. Fund associating with him Messrs Seshiah and Kothanda Ramiah as additional trustees be approved. (శేషయ్యగారిని కోదండరామయ్యగారిని అధిక ధర్మకర్తలనుగా తనతోఁ జేర్చుకొనుచు పైడా రామకృష్ణయ్యగారి వితంతు వివాహనిధి ధర్మకర్తయైన ఏ. ఎల్. నరసింహాముగారు చేసినచర్య సమ్మతింపఁబడినది.)

3. That the committee think it is not desirable to invest P. R. W. M. Fund on Nilapalli at 6 p.c. they consider it safe i should remain in Govt. securities.' (నూటికి ఆఱువడ్డికి రామకృష్ణయ్యగారి వితంతు వివాహ నిధిని నీలపల్లిమీఁద పెట్టుట కరణీయముకాదని సంఘమువారు తలఁచుచున్నారు: దొరతనమువారి పత్రిములలో నుండుటయే క్షేమకరమని వారెంచుచున్నారు.)

కొన్ని మాసములయిన తరువాత లక్ష్మీనరసింహాముగారు నీలపల్లిమీఁద ఋణమిచ్చుటవలన లాభములను దెలుపుచు సమాజము

వారికి మరల వ్రాసిరి. కార్య నిర్వాహక సంఘము వారావిషయమున 1888-వ సంవత్సరము జూన్ నెల 10-వ తేదిని జరగిన తమ సభలో మరల నీకిందినిర్ధారణముచేసి యీయనకుఁ బంపిరి.

'1. Read Mr. A. L. Narasimham Chettiar's proposal to invest the late Pida Ramakrishnayya's fund on Nilapalli at 6 p.c. —The committee re-affirm the resolution No. 3 passed in their meeting of the 29th January last. The committee do not consider it expedient to invest P. R. W. M. fund on immoveable property in preference to Govt.securities.' (నూటి కాఱు రూపాయలవడ్డికి గతించిన పైడా రామకృష్ణయ్యగారి నిధిని నీలపల్లిమీఁద బెట్టుటకయి ఏ. ఎల్. నరసింహాముగారు చేసిన కర్తవ్య నిర్దేశము చదువఁబడి సంఘమువారు కడచిన జనెవరు 29-వ తేదిని తమసభయందు చేసిన మూఁడవ నిర్ధారణమును మరల దృఢీకరించుచున్నారు. పైడా రామకృష్ణయ్యగారి నిధిని దొరతనమువారి పత్రములనుండి తీసి స్థిర ద్రవ్యముమీఁదపెట్టుట యుచితమని సంఘమువారుభావింపరు.)

లక్ష్మీనరసింహాముగారు నీలపల్లిమీఁద నప్పిచ్చు ప్రయత్నము నందుమీఁదమానివేసిరిగాని 1890-వ సంవత్సరము ఫిబ్రవరి 5-వ తేదిని తద్ధనమును సభాపతి పత్తి యంత్రములలో పెట్టుటను గూర్చి మరల వ్రాసిరి. దానిపైని కార్యనిర్వాహక సంఘమువారు 1890-వ సంవత్సరము ఫిబ్రవరి 19-వ తేదిని జరగిన సభలో నిట్లు నిర్ధారణముచేసిరి.—

Read Mr. A. L. Narasimhahm Garu's letter dated 5th Feb. about investing P. R's fund of Rs. 10,000 in Mills &c., This committee in its resolutions dated 29th January and 10th June 1888 did not approve of the then proposal of Mr. A. L. Narasimham to invest Mr. Pyda Ramakrishniah's fund of Rs. 10,000 on the mortgage of Nilapalli Estate. The committee is of opinion that the present proposal of

A. L. Narasimham to invest it in Mr. Sabhapathi Mooda-liar's mills on his personal guarantee is less saf ethan the former and resolves that the investiment should remain in government securities as at present.

The committee notes with regret the form in which Mr. A. L. Narasimham, trustee on behalf of the association and no other, seeks its advice. The committee wishes to be informed why Mr. A. L. Narasimham has chosen the mope of treating it in the face of the resolutions passed at the general meeting on the 22nd January 1887 at which he himself was present.'

(పై డా రామకృష్ణయ్యగారి పదివేలరూపాయల నిధిని యంత్రముల మీఁద పెట్టుటనుగూర్చిన 1890-వ సం॥ ఫిబ్రవరి 5-వ తేదిగల ఏ.ఎల్. నరసింహాముగారి యుత్తరము చదువఁబడినది.

ఈ సభవారు 1888-వ సం॥ జనేవరు 29-వ తేదియు జూన్ 10-వ తేదియుఁగల తమనిర్ధారణములో రామకృష్ణయ్యగారి రు.10000ల నిధిని నీలపల్లిసొత్తుయొక్క ఆధి (తనఖా) మీఁద బదులిచ్చెడి యప్పటి లక్ష్మీనరసింహాముగారి కర్తవ్యనిర్దేశమునే సంఘము వారనుమతింపక పోయిరి. దానిని సభాపతి మొదల్యారిగారి స్వీయపాక్షికభావ్యముమీఁద నాతని యంత్రములలోఁ బెట్టుటనుగూర్చిన లక్ష్మీనరసింహాముగారి యిప్పటి కర్తవ్య నిర్దేశము పూర్వపుదానికంటెను తక్కువ క్షేమకర మని సంఘము వారభిప్రాయపడుచు, అనిధి ప్రస్తుతమున్నట్టుగా దొర తనమువారి పత్రములలోనే యుండవలెనని నిశ్చయించు చున్నారు.

సమాజ పక్షమున ధర్మకర్తయయి యంతకంటె భిన్నుఁడుకాని ఏ. ఎల్. లక్ష్మీనరసింహాముగా రాలోచన యడిగినరీతిని సంఘమువారు చింతతో నిరూపించుచున్నారు. తానుగూడ స్వయముగా నుండఁగా 1887-వ సం॥ 22-వ జనేవరున జరగిన సామాన్య సభయందు చేయఁ

బడిన నిర్ధారణముల ననాదరించి లక్ష్మీనరసింహముగారు సమాజము పట్ల నిట్లు వ్యవహరించెడి పద్ధతి నేల చేసికొన్నారో సంఘమువారు తెలిసికొనఁ గోరుచున్నాను.)

ఇది యిట్లుండఁగా కార్యనిర్వాహక సంఘమువారొక కోమటి వివాహము జరగ నున్నప్పుడు 1889-వ సంవత్సరము ఫిబ్రవరి 3-వ తేదిని జరగిన సభలోఁ జేయఁబడిన యీక్రింది నిర్ధారణమును,

'2. That the trustees of Mr. Pida Ramakrishnayya's fund be requested to contribute Rs. 50 for the celebration of the proposed Banya Marriage.' (ఉద్దేశింపఁబడిన కోమటి వివాహమును జరుపుటకు రు. 50 లు సాయముచేయుటకయి పైడా రామకృష్ణయ్యగారి నిధిధర్మకర్తలు ప్రార్థింపఁబడుచున్నారు.)

ఆ సంవత్సరమే మెయినెల 25-వ తేదిని జరగిన తమసభలో చేయబడిన యీ క్రిందినిర్ధారణమును,

'5. That the trustees of the P. R. W. M. Fund be requested to pay from the first July the salaries of the priest and cook out of the interest of the said fund as the association cannot find means to pay them.' (వారిజీతము లిచ్చుటకు సమాజమువారు ధనమును బడయఁజాలకున్నారుగనుక, పురోహితుని యొక్కయు వంటబ్రాహ్మణుని యొక్కయు జీతములనుపూర్వోక్తనిధియొక్క వడ్డిలోనుండి జూలయినెల మొదటితేదినుండి యిచ్చుటకు పైడా రామకృష్ణయ్య వితంతువివాహ నిధి ధర్మకర్తలు కోరఁబడుచున్నారు.)

ఇటువంటి వంటివే మఱికొన్ని నిర్ధారణములను. లక్ష్మీనరసింహము గారికి పంపిరిగాని యాయన దేనిని సమాదరింపలేదు. రామకృష్ణయ్య గారు తన మరణశాసనములో తామిచ్చిన ధనముయొక్క వడ్డిని వివాహముల నిమిత్తమయి కూడ వినియోగింపవలసినదని స్పష్టముగ విధిం

చినను, ధర్మకర్తగారు నాలుగుసంవత్సరములనుండి వడ్డి నవ్యవస్థ ముగా కలవారికిని లేనివారికిని పంచిపెట్టుచున్నను దానిలోనుండి యొక్క కాసునైనను వివాహములనిమిత్తము వ్యయపెట్ట నొల్లక పోయిరి. వివాహములు చేసికొన్నవారు తమ సమాఖ్య పత్రిములో సమాజమువారియ్యనప్పుడు పురోహితుని జీతమును తమ భాగముల లోనుండి యిచ్చుకొనునట్లొడంబడిక వ్రాసికొన్నను దానిని సహితము ధర్మకర్తలియ్య నొల్లకుండిరి. సమాజమువారియొక్క ప్రార్థనలన్నెల్ల లక్ష్మీనరసింహముగారట్లు గణనకు తేకపోవుచురాగా, 1891-వ సంవత్సరము జనేవరు 25-వ తేదిని జరగిన తమ సాంవత్సరిక సామాన్య సభయందు సమాజమువారీ క్రింది నిర్ధారణములను చేసిరి.—

'That this meeting records its regret that the resolutions Nos. 4, 5, 6, 7 of the General Committee at its annual meeting held on the 22nd January 1887 have not been respected and carried out by the trustee Mr. A. L. Narasimham Chettiar and regrets to find that he contidues to distribute the interest of Pida Ramakrishnayya's widow marriage fund *equally* among the remarried couples *in spite of* the above resolutions and that he has not contributed *anything* towards the celebration of marriages after the death of Mr. P. Ramakrishnayya or towards the pay of the priest and cook. (1887-వ సంవత్సరము జనవరు 22-వ తేదిని జరగిన సామాన్యసంఘముయొక్క 4, 5, 6, 7 సంఖ్యల నిర్ధారణములు ధర్మమైన లక్ష్మీనరసింహముగారిచేత గౌరవింపబడి జరపబడనందుకు ఈ సభవారు తమ విచారమును తెలుపుచున్నారు; పైడా రామకృష్ణయ్య వితంతువివాహనిధియొక్క వడ్డిని పయినిర్ధారణలకు విరోధముగా ఆయన యింకను పునర్వివాహ దంపతులకు సమానముగా పంచిపెట్టుచునే వచ్చుచున్నట్టును రామకృష్ణయ్యగారి మరణానంతరమునవి

వాహనములు జరపునిమిత్తముగానిపురోహితునియొక్కయువంట బాహ్మణుని యొక్కయు జీతమునిమిత్తముగాని యేమియుసాయము చేయకున్నట్టును కనుఁగొనుటకు చింతిల్లుచున్నారు.)

'5. That Mr. A. L. Narasimham Chettiar be addressed on the subject for the last time and further action in the matter be left to the decision of the managing committee.' (ఈవిషయమయి కడపటిసారి లక్ష్మీనరసింహాముగారికి వ్రాసి, యీవిషయమునుగూర్చి ముందుజరిగింపవలసినచర్య కార్యనిర్వాహక సంఘమువారి నిర్ణయమునకు విడిచిపెట్టఁబడుచున్నది.)

ఈ కడపటి నిర్ధారణపరిశోధనముగా కార్యనిర్వాహక సంఘమువారు న్యాయసభలకుఁబోయి యేదోయొక విధముగా వ్యవహారనిర్ణయమును పొందియుందురుగాని ధనాభావముచేత నట్టిపని జరగలేదు. సమాజము దుర్బలస్థితి యందుండుటను గనిపెట్టి లక్ష్మీనరసింహాముగారు స్వతంత్రించి యాధిని దొరతనమువారి పత్రికులనుండి తొలఁగించి, ముందుగా వాణిజ్యధనాగారమునఁ (Commercial Bank) బెట్టి, తరువాత నాధనమునకడనుండి తీసి దానితో చిత్తూరుమండలము నందొక గ్రామముగొని, 'రాజా' యను బిరుదునామముతో తన్నుఁబిలుచుకొనుచు తనమరణ పర్యంతమును పదికుటుంబములకు సంవత్సరమునకు మున్నూఱు రూపాయలు పంపుచుండిరి. ప్రథమవివాహము చేసికొన్న గోగులపాటి శ్రీరాములుగారికి మొదటినుండియు భాగమునియ్యమానివేసిరి; పులవర్తి శేషయ్యగారు కాలముచేసిన తరువాత నాతని వంతియ్య మానివేసిరి. శేషయ్యగారి కుమారుని నేను చేరఁదీసి విద్య చెప్పించి పెంచుచుండుటను బట్టి యతనిభాగమియ్యనక్కఱ లేకపోయినది ఒకవేళ లక్ష్మీనరసింహాముగారా చిన్నవానిభాగమని నెలకు రు. 2-8-0 లు పంపుచుండియుందురనుకొన్నను, అంత చిన్న మొత్త

ముతో నెవ్వరాయేడేండ్లు శిశువునకన్న వస్త్రములిచ్చిపెంచి విద్య చెప్పింప బూనుకొందురు? మరణకాలమునందు తామునుద్దేశముతో నిచ్చిన పదివేలరూపాయల ధనము వివాహకార్యములకుగాని తల్లిదండ్రులను గోలుపోయి యగతికులయిన శిశువుల పోషణమునకుగాని యుపయోగపడక గడించుభర్తను పోగొట్టుకొని దుఃఖపడు రాచర్ల రత్తమ్మకువలెనే రాజమహేంద్రవర పురహరిశుద్ధ్యవిచారణసంఘ కార్య నిర్వాహకుండయి నెలకు నలువది రూపాయలుగడించు, నల్లకొండ కోదండరామయ్యగారికిని నెలకు రు 2_8_0 ల చొప్పున భరణము కిందనుపయోగపడునని రామకృష్ణయ్యగారు స్వప్నావస్థయందైనను దలఁచియుండురా? వివాహములకయి కాసయిన నియ్యకవచ్చిన వడ్డి నంతను దురాశచే తామే యనుభవింపవలెననుకొన్న పుణ్య పురుషులు రు 2_8_0 ల చొప్పున ననుభవించు భాగ్యము సహితము చిరకాల ముండినదికాదు. లక్ష్మీనరసింహముగారి లోకాంతరగతితోనే వడ్డి మాత్రమేకాక యానిధియంతయు సమూలముగా నంతరించి; యీనడు మను నష్టమయిన రెండుకుటుంబముల యంశములనుగూడ పాళ్ళువేసి పంచుకొను శ్రీమకూడ వారికి తప్పిపోయినది.

ఇఁక మన సమాజవృత్తాంతమునకు వత్తము. 1886, 1887 సంవత్సరములలో సమాజము వారొక్క వివాహమునైనను చేయఁగలిగిన వారుకారు. 1887-వ సంవత్సరాంతమున కార్యనిర్వాహక సంఘము వారికార్యదర్శి శ్రీ న్యాపతి సుబ్బారావుపంతులుగారు తమ కార్యనివేదన పత్రికలోని యాదాయవ్యయ పట్టికలోఁ జూపిన ప్రకారముగా నేను తిరిగి పోగుచేసికొని వచ్చిన రు 742_12_4 లును, సమాజము వారు నెల చందాలమూలమునను దాన ధనరూపమునను పోగుచేసిన రు 1585_4_0 లును, (మొత్తము 2328_0_4) నెల జీతములిందను వివాహ దంపతులకిచ్చిన ధనదానములకిందను (1888 సం॥ 1-వ

జీవరున నిలువయుండిన రు 212.13-4లు గాక) వ్యయపడినవి. రామ కృష్ణయ్యగారు మరణము నొందునప్పటి కాయన మరణశాసనాను సారముగా నిద్దఱిద్దఱికి పంచిపెట్టవలసినవి రాజమహేంద్రవరములో రెండిండ్లుండినవి. ఆయిండ్లను పంచిపెట్టులకు కార్యనిర్వాహక సంఘము వారు ఆత్మూరి లక్ష్మీనరసింహముగారిని నియమించిరి. ఆవఱకే రెండు భాగములుగానున్న పులవర్తి శేషయ్యగారుండిన యిల్లు పంచిపెట్టవలసి వచ్చినప్పుడు చావడి యరుగు తనభాగములోనిదని రాచర్ల రామచం ద్రిరావుగారును, తన భాగములోనిదని శేషయ్యగారును, తగవు పెట్టఁగా సమాజమువారే బదిరూపాయలు రామచంద్రిరావుగారికిచ్చి యరుగు శేషయ్యగారికిప్పించిరి. ఆవఱకు మూడుభాగములుగానుండిన కోదండరామయ్యగారుండిన యిల్లు కోదండరామయ్యగారును చేబోలు వెంకయ్యగారును కాపురముండిన భాగము లాప్రకారముగానే యుం చఁబడి నడిమిభాగము రెండుగా విభాగింపఁబడి కోదండరామయ్య్ గారి యింటితోఁగలిసిన దక్షిణభాగము కోదండరామయ్యగారికిని, వెంకయ్యగారి యింటితోఁగలిసిన యుత్తరభాగము వెంకయ్యగారికిని, పంచియియ్యఁబడినవి.

ఈలోపల సమాజమునకు కొన్ని విపత్తులు సంభవించినవి. 1888-వ సంవత్సరము ఏప్రిల్ నెల 19-వ తేదిని ద్వితీయ వివాహావరుఁ డైన రామచంద్రిరావు లోకాంతరగతుఁడయ్యెను; ఆనెల 23-వ తేదిని చతుర్థవివాహావరుఁడైన శేషయ్య భార్య శేషమ్మ పరలోకగతు రాలయ్యెను; ఆమాసమునందే పృథమ వివాహావరుఁడైన గోగులపాటి శ్రీరాములు క్రైస్తవమత ప్రవిష్టుఁడయ్యెను. శ్రీరాములుగారికిని భార్యకును పడక పోయినట్లును తన్నిమిత్తమయి 1882-వ సంవత్సరము సెప్టెంబనెలలో గవర్నరుగారిని విశాఖపట్టణము పంపినట్టును వెను కనే చెప్పఁబడెను గదా! అప్పుడాయనచేసిన సంధికొన్ని మాసములే

నిలిచినది. శ్రీరాములుగారి భార్యను తీసికొని యామెతల్లి 1883-వ సంవత్సరము జనేవరు నెలలో తనయూరికి కొనిపోవలెనని రాజమహేం ద్రివరమునకు వచ్చెను. నేను తల్లిని కూకలువేసి యామెను స్వగ్రా మమునకుఁ బంపివేసి కూఁతును నాయొద్దనే యుంచుకొని శ్రీరాము లకు వ్రాసి సమాధానపఱిచి యాచిన్నదానిని మరల గవర్రాజు గారి వెంట భర్తవద్దకు విశాఖపట్టణము పంపితిని. ఆయన కొంతకాల మక్కడనుండి వధూవరు లిద్దఱును అనుకూలముగా నున్నట్టు కనఁబడిన పిమ్మట తిరిగి రాజమహేంద్రివరమునకు వచ్చెను. ఆతనిభార్య యావత్సరాంతమున భర్తనువిడిచి మరల రాజమహేంద్రివరమునకు వచ్చెను. నే నామెను కొంతకాలము నాయొద్దనుంచుకొని బుద్ధులు చెప్పి యొప్పించి 1884-వ సంవత్సరము జనేవరి నెలలో మరల భర్త వద్దకు పంపితిని. ఇట్లెన్నివిధముల ప్రయత్నముచేసినను తుదకీదాం పత్యము పొసఁగుపాటునకు రాలేదు. భార్యాభర్తల కిరువురకును శీఘ్రికాలములోనే మరల స్థిరవియోగము తటస్థించెను. భార్య కడ సారి పుట్టినింటికిఁబోయి మరల రాకున్న తరువాత నాతఁడు విశాఖ పట్టణములో నొంటిగానుండి వంటచేసికొని భుజించుచు వేళకు కార్య స్థానమునకుఁబోయి పనిచేసి వచ్చుచుండెను. భార్య జీవించి యున్న వానిఁ మరల వివాహముచేయనని నాపత్రిజ్ఞ యగుటచేత నే నాతనికి పునర్వివాహ ప్రయత్నము చేయలేదు. విశాఖపట్టణములో వితంతు వివాహము చేసికొన్న వాఁడితఁడొక్కఁడేకాని సాయము చేయుటకు వేరు కుటుంబము లేదు. ఈతఁడీ ప్రకారముగా బహు సంవత్సరము లొంటిగా కష్టపడి కడపట 1888-వ సంవత్సరముసందు క్రైస్తవమత ప్రవిష్టుఁడయ్యెను.

1888-వ సంవత్సరము జూలయినెల 6-వ తేదిని కొమ్మరాజు గోపాలముగారి వివాహము జరగినది. ఈతనికియ్యఁబడిన వధువు

389 to 390

Page missing

389 60 390

Page missing

ఓను నేనాయనకయి చూచుచున్నాను. నాకిందులో లాభములేదని మీరెఱుగుదురు. న్యాయమపేక్షించుదానిని నేను చేయవలెను. కాని మీరు నాచేతులను కట్టిపెట్టియున్నారు. నాసహకారులు చేయుమని చెప్పినదానిని మాత్రమే నేనుచేయగలను. మాలోని విభాగ మనావశ్యకమయిన యప్రియమునకు కారణమగును. శేషయ్యను కోదండ రామయ్యను పిలిపించి మీరేదైన నేర్పాటు చేయలేరా? వారితో శాంతముగా మాటాడుడు; మీయేకాగ్రతను కనబఱుపుడు. అప్పుడు మీరేదైన నేర్పాటునకు వచ్చినపక్షమున, మూలధనమును ముట్టునది కాదేని నేను దాని సంతోషపూర్వకముగా నంగీకరించెదను. కార్యనిర్వహణ విషయముగాని వడ్డిని వ్యయపెట్టు విషయముగాని నేను మీ ముగ్గురికి విడిచిపెట్టెదను. ఉత్తమమైన యేర్పాటు నాలోచింపుడు, నేను దానిని సంతోషముతో ననుసరించెదను. మీరుచేసిన సూచన విషయమయి నేను కొన్ని వ్యాఖ్యానములను చేయవలసియున్నది.

'మీ యంతరాత్మ కేకాగ్రమయిన విన్నపముచేసి, అది యావ్యకము లేనట్టియు నెలకు పదునేను రూపాయలో యెంతో సంపాదించుకొనునట్టియు వారికి ప్రతిమాసమును మూడు నాలుగురూపాయలిచ్చుచుండుమని చెప్పునో నిజముగా సాయము కావలసినవారికి మాత్రమే తోడుచూపి మనము సహాయహస్తము నియ్యకపోయిన యెడల నెవ్వరి జీవితములు నిరంతర దుఃఖభాజనములుగా చేయఁబడునో యటువంటి యగతికులను సాధ్యమైనంతవఱకు దుఃఖవిముక్తులనుగాఁ జేయుటకై మిమ్మెందుకు చూచునో చూచుఁ' డని మీరు చెప్పుచున్నారు.

ఇది నామనస్సును మిక్కిలి విస్తారముగా తొఁకుచున్నది. కాని, యీయనర్థమునకు ప్రతిక్రియ చేయుటయెట్లు? నెలకు నాలుగురూపాయ

లిచ్చుట యొక్కరామయ్యకు మాత్రమే. అతఁడు దాని కర్హుఁడను తలఁచుచున్నాను. ఇప్పుడు తక్కినవారికి నెలకు రు. 2-8-0 లచొప్పున నియ్యబడుచున్నది. ఇది యెవ్వరికియ్యఁబడవలెనో యెవ్వరికి ముందియ్యఁబడ నక్కఱలేదో మీరొకగీతను గీయఁగలరా? ఈపఱిశ్నము యొక్క రెండవవైపు పుచ్చుకొనుఁడు. నిస్సంశయముగా కొందఱికి సాయమక్కఱలేక పోవచ్చును. కాని పఱితిపురుషుఁడును సాయము కావలెనని కోరుచున్నాఁడు. వెంటనే సాయముకావలెనని కాకినాడలోని శ్రీరాములు తంతీవార్త పంపుచున్నాఁడు. అవిలంబ్యమైన యవశ్యకతకొఱ కతఁడుత్తరము పంపుచున్నాఁడు. మనమెట్లు నిర్ణయింపవలెను? నిర్ణయించువారెవరు? తంత్రీముఖమున నతఁడేబదిరూపాయలు కావలెననెను. "నీకు రాఁగలిగిన 15 కంటె నెక్కువరాదు!" అని నేనిప్పుడు సులభముగా చెప్పఁగలిగితినిగదా! తన భార్యయొక్క వైద్యసాహాయ్యకొఱకు చెలపతిరావెనో్న లేఖలు వ్రాయుచున్నాఁడు. అతఁడులేని స్థితిలో నున్నాఁడనియు మఱియొక లాగైనచో నతఁడు మిక్కిలి బాధపడుననియు నతని యుత్తరములు చూపుట మీరు కను గొన వచ్చును. విధిగాని పద్ధతిగాని లేనిపక్షమున నేనేమి యుత్తర మియ్యఁ గలుగుదును? "15 రూపాయలకంటె నెక్కువలేదు. సరిపఱుచుకో" అని నే నిప్పుడు చెప్పఁగలను. తన బిడ్డ నిమిత్తము సొమ్ము కావలెను పంపుమని వెంకయ్య వ్రాయుచున్నాఁడు. 'నా యిల్లు వాసయోగ్యము కాకున్నది. నూఱురూపాయలు పంపనియెడల, అది పడిపోయి యపరితికారమైన నష్టమును కలిగించును' అని కోదండరామయ్య వ్రాయుచున్నాఁడు. పరియమిత్రుఁడా! ఎట్లు పరిత్యుత్తరమియ్యవలెను? ఆస్థితియందు మీరుండి మీరేమి ప్రత్యుత్తరము లియ్యఁగలుగుదురో చూడుఁడు. మీరు కోరినయెడల సంవత్సరకాలము నాయధికారములను మీకిచ్చెదను. మీరింతకంటె మంచి యేర్పాటు

చేసుఁ గెలుగుదురేమో చూడుఁడు. వారి వివిధ ప్రార్థనలతో బాధింపఁబడుట నాకిష్టములేదు. నాయభిప్రాయమైన యవధానమును వేదమున కియ్యఁ గోరెదను.)

లక్ష్మీనరసింహముగారు కోపమువచ్చినప్పుడు తొందరపడి యనాలోచితముగా పనిచేయువారయినను, స్వభావముచేత శాంత సమయమునందు న్యాయముచేయుటయందే దృష్టిగలవారు. ఇప్పుడాయన యెటుచేయుటకును పాలుపోని విషమావస్థయందు తగులుకొని యుండిరి. సమాజమువారి నిర్ధారణాను సారముగా తనతోఁజేర్చుకొన్న ధర్మకర్తలకు వ్యతిరిక్తముగా న్యాయమార్గమునకు మరలు నంతటి ధైర్యము కలవారు కాకుండిరి. ఈ యధిక ధర్మకర్తలన్ననో సామాన్య లాభము నిమిత్తము స్వలాభమును వదలుకొను నంతటి యనివేకులు కానందున వారు సూచింపఁబడిన యేర్పాటునకు వచ్చుట యసాధ్యము.

1888-వ సంవత్సరము అక్టోబరునెల 17-వ తేదిని కోదండ రామయ్య గారి ద్వితీయ వివాహము జరగినది. కొత్తగానియ్య నక్కఅలేక యీయన కిల్లీవఱకే యుండెను; నగలును ప్రథమభార్యవే యుండినవి. ఈయన సమాజముతోడి సంబంధములేక తనవివాహమును తాను స్వతంత్రముగా చేసికొనెదనని చెప్పినను, కార్యదర్శియొద్ద బదులని పుచ్చుకొని మరల తీర్పని రు 75 ల సమాజ ధనముతోనే వివాహ వ్యయములు నడచినవి; సమాజమువారి వంటబ్రాహ్మణుఁడును పురోహితుఁడును వంటను వివాహతంత్రమును నడపిరి. తన వివాహమును తానే స్వతంత్రముగా చేసికొంటినని వ్రాసి లక్ష్మీనరసింహము గారి ద్వారమున సభాపతి మొదల్యారిగారు పెండ్లియొకటికి సమాజమున కిచ్చెదమని వాగ్దానముచేసిన నూఱుపాయలును కోదండరామయ్యగారే తెప్పించుకొనెను; రామచంద్రయ్య గారిచ్చెడు నూఱు

రూపాయలును తనకే పంపుమని వ్రాసెనుగాని యాయన తన సహాయ ధనమును సమాజమునకే యిచ్చెను.

తన యింటిలోని యొక భాగమునకు గోదావరివరదచేత కొంత చెరుపు కలిగిన తరువాత రామకృష్ణయ్యగారి మరణశాసనానుసారము గా మూడు భాగములుగానుండిన యింటిని రెండు భాగములుగా ఆత్మారి లక్ష్మీనరసింహముగారు పంచియిచ్చినను పంచి యియ్యనే లేదనియు, గోదావరివరదలవలన తన యింటిభాగమునకు నష్టము కలు గుటయు వెంకయ్య తన భాగమును వృద్ధిచేసికొనుటయు చూచి కోదండరామయ్యగారి రిల్లు క్రొత్తగా పంచిపెట్టుడని కోరెనేకాని ఇట్లు పంచియియ్యలేదనుట వాస్తవము కాదని కార్యనిర్వాహక సంఘము వారు నిర్ధారణము చేసినపిమ్మట తన వ్యవహారమును సామాన్యసంఘ మువారి ముందు పెట్టవలసినదని దూషణోక్తులతో నుత్తరము వ్రాసి యు, సామాన్యసంఘమువారు కార్యనిర్వాహక సంఘమువారి తీర్పునే స్థిరపరిచిన తరువాత న్యాయసభలకుఁ బోయెదనని బెదరించియు, తాను బదులుపుచ్చుకొన్న సొమ్ము తీర్పనక్కరలేదని కారణము చెప్ప కయే తగవుపెట్టియు, తనకు ధన మియ్యకపోయినయెడల పునర్వివాహ పక్షమును విడిచి ప్రాయశ్చిత్తము చేయించుకొనెదనని భయపెట్టియు, ఉన్న సమాజమునకు విరోధముగా నత్యల్పకాలములోనే నశించిన యింకొకసమాజమును స్థాపించియు, తనకు ధనసాహాయ్యము చేయని వారిని తన పక్షమున మాటాడనివారిని దూషించుటకయి వార్తాపత్రి క నొకదానిని బైలుదేరఁదీసియు, కోదండరామయ్యగారును, ప్రతి పక్షుల ప్రేరణముచేత నల్పాశయములనుబట్టి మరియొకరిద్దరును అవిచార మూలకములయిన తొందరపనులుచేసి నాకును సమాజమువారికిని కొంత శ్రమ కలుగఁజేయుచు వచ్చిరికాని యట్టివానినెల్ల నిచ్చట వివ రించుట యనావశ్యకము. అంతేకాక యవి సువిచారపూర్వకములు

కొని బాలవిచేష్టితము లగుటచే నుపేక్ష్యములును క్షంతవ్యములునయి
యున్నవి. కొందరు ధనాశచేతనే లబ్ధమనోరథులుకాక యిట్టి తొందర
లను చూపుచువచ్చిరి. అట్టివారు తామే స్వార్థపరిత్యాగు లయిన
పరార్థపరులయినట్లు నటించుచు తా మడిగినంత యియ్యకపోవ్రుటచేత
తమ నిమిత్తమయి చందాలిచ్చి పాటుపడుచుండిన పుణ్యపురుషులను
సహానుభూతిలేనివారని నిందింపఁ దొడఁగిరి. ఇక్కడి యీవితంతువివాహ
సమాజములో రాజమహేంద్రివరములో పరిముఖులుగా నుండిన
వారు ముక్కాలు ముప్వీసను చేరియుండిరి. ఈ యైదు సంవత్సరము
లలో సామాజికులుగా నుండినవారిలో 27 గురు పట్టపరీక్ష (బి. యే.)
యందు కృతార్థులయిన వారుండిరి; ఇరువురు శాస్త్రిపాధ్యాయ
(ఎమ్. ఏ.) పట్టము నొందినవారు. సామాజికులలో న్యాయవాదులు,
రాజకీయోద్యోగులు, వర్తకులు మొదలయినవారుండిరి. ఇంతమంది
ఘనులుండినను పూర్వోక్తములైన రెండునుగాక యైదుసంవత్సరముల
కాలములో క్రొత్త వివాహమొక్కటియే జరిగినది. వెనుకటివానికి
వలెనే దీనికిని రామకృష్ణయ్య గారిచ్చిన యిల్లే శరణమయినది. 1889
వ సంవత్సరము మార్చినెల 29 వ తేదిని జరిగిన యీ కోమటివివాహ
దంపతులకు కాకినాడలోని (తాడూరి రామారావుగారి యింటితోఁ
జేరిన) రామకృష్ణయ్యగారిచ్చిన యిల్లియ్య నిశ్చయింపఁగా బ్రాహ్మణు
లున్నయింటిలో కోమటులుండుట యననుకూలమని తాడూరి రామా
రావుపంతులుగారు మొట్టమొదట సమాజమువారి యనుమతితో నూత
నదంపతుల కాపురమునకయి యిల్లుకట్టించుకొనుటకు మున్నూఱు
రూపాయలిచ్చి యీయింటి భాగమును తాను స్వాధీనము చేసికొనెను.
ఇఁకముందు నూతనదంపతుల కిచ్చుటకు సమాజమువారివద్ద నిండ్లు
లేవు; ఇండ్లు కట్టించియిచ్చుటకయి ధనములేదు మాసమాజమునకు
చందాలిచ్చి కూర్చినధనమును సేవకుల నెలజీతములకును వివాహము

లాడినవారికిని నిచ్చుచుండుటవలన ఫల మతృప్తియు దూషణముకును తప్ప వేఱులేదని కొందఱి మనస్సులకు తోచినందున వారు చందా లిచ్చుట మానుకొనిరి. అందుచేత సంవత్సరమున కాఱు రూపాయ లిచ్చుట భారముగానుండునని సామాజికు లియ్యవలసిన చందాధన మాఱురూపాలనుండి మూడు రూపాయలకు తగింపబడినది. ఆమూ డురూపాయ లిచ్చుట సహితము కష్టముగా కనబడినందున మూడొ క్కటిగా చేయబడినది. ఆయొక్కరూపాయ సహిత మనేకులు క్రిమ ముగా నియ్యకుండిరి. అందుచేత సేవకుల నెలజీతము లిచ్చుటయే సమాజమువారికి దుర్భరమయినందున, వారు పురోహితుని వంటబ్రా హ్మణుని తొలగించి వారిదారి వారిని చూచుకొండనిరి. దీనినిబట్టి సమాజమువారికి లెక్కలుంచవలసిన భారమును తగవులు తీర్పవలసిన భారమును తప్పిపోయినందున, 1892వ సంవత్సరము మొదలుకొని సమాజమువారు సంవత్సరమున కొక్కపర్యాయము దేశీయసంఘ సంస్కరణ సభకు ప్రతినిధుల నేర్పరుచుటకయి చేయు సభలుతప్ప వేఱు సభలు లేక విశ్రాంతి సుఖము ననుభవింప జొచ్చిరి. వివాహ ములను నా సొంతసొమ్ముతో నామనసువచ్చినట్లు నేనే సమాజము వారి యాదరణముకింద చేయజొచ్చితిని. 1892-వ సంవత్సరములో రెండు వివాహములును 1893-వ సంవత్సరములో రెండు వివాహము లును, ఈప్రకారముగా 1907-వ సంవత్సరమున నేను చెన్నపట్టణము నకు వెళ్ళునప్పటికి పది వివాహములు చేసితిని. ఈవివాహదంపతుల కిండ్లిచ్చు పద్ధతినిగాని నగలుపెట్టు పద్ధతినిగాని నేను పెట్టుకోలేదు. మట్టెలు, మంగళసూత్రములు, నూతనవస్త్రములు, తాంబూ లాదులు, వాద్యములు, భోజనములు మొదలయినవానికింద నూఱు రూపాయలకు మించకుండ వ్యయముచేయ నిశ్చయించుకొని యాప్రకా రముగా చేయుచుంటిని. నాకు ధనము కావలసి వచ్చినప్పుడెల్లను

నాయుతుల్‌లయిన న్యాయపతి సుబ్బారావు పంతులుగారు ప్రీతిపూర్వక ముగా నాకు బదులిచ్చి నేనిచ్చినప్పుడు వడ్డి గైకొనక యసలు మాత్రము పుచ్చుకొనుచుండెడివారు. ఇరువదియేడవ వివాహముచేసి నేనిక్కడనుండి చెన్నపురికిఁబోయితిని. అక్కడ ముప్పదియైదవ వివాహము జరగుచుండఁగా ఆత్మూరి లక్ష్మీనరసింహము సోమయాజులు గారు నన్నుచూడవచ్చిరి. అప్పుడు నే నాయనతో ప్రసంగవశమున ధనము లేకపోవుటచేత సత్కార్యములు సాగక నిలిచిపోవనియు, అప్పటికి రామకృష్ణయ్యగారి ధనముతో చేయఁబడినవానికంటె ద్విగుణముగా వారి ధనసహాయ్యము లేకయే చేయఁబడినవనియు, ప్రస్తావించితిని. ఆయన వధూవరులకు కట్నము చదివించి సంతోషించిపోయెను. తేగా ధనము వచ్చునన్న యాశ లేకపోవుటచేత నిప్పటివరుల తృప్తిపఱిచితిని. ధనార్థముగా నాకు వారివలన పీడలేదు. రాఁగారాఁగా వివాహవ్యయమును నూటినుండి యేఁబదికిని, ఏఁబదినుండి యిరువదింటికిని, దింపినాను. ఇప్పుడు చేయుచున్న కొన్ని వివాహములకు వ్యయములను వరులు తామే భరించుచున్నారు.

ప్రయాసదశ యని చెప్పఁబడిన 1881 కిని 1890 కిని నడుమనుండిన యీ పదిసంవత్సరములలోను నే నితరవిషయములందును చులుకుగా పనిచేయుచునే యుండెడివాఁడను. ప్రతిదినమును పగలు పదిగంటలకు పాఠశాలకుఁ బోయి సాయంకాల మైదుగంటలవరకును పని చేసి వచ్చుచుండెడివాఁడను. నేను తీవ్రమైన యుబ్బసపు దగ్గుచేత బాధపడుచుండినను పాఠశాలకుపోయి బొలురకు బోధింపని దినము లత్యల్పముగా నుండెను. విద్యార్థుల సంఘములకుఁ బోయి యుపన్యసము లిచ్చి వారిని సత్కార్యములకు పురికొల్పుచుండెడి వాఁడను. ఇనీనుపేట పాఠశాలయొక్కయు పట్టణ పాఠశాలయొక్కయు కార్య నిర్వాహక సంఘములలో నొక్కఁడనుగానుండి పనిచేయుచుండెడివాఁ

డను. మహమ్మదీయ విద్యాసంఘమునకు సహితము మహమ్మదీయు ప్రార్థనమీఁద నేనే కార్యదర్శిగానుండి వారి విద్యార్థుల భోజనగృహ మును నడపుచుండెడివాఁడను. పురపారిశుద్ధ్య విచారణ సంఘములోను (Municipal Council) తాలూకా స్థలనిధి సంఘము (Taluq Board) లోను, మండల స్థలనిధి సంఘము (District Local Fund Board)లోను సభ్యుఁడనుగా నుండి పనిచేయుచుండెడి వాఁడను. పురపారిశుద్ధ్యసంఘ సభ్యుఁడనుగానుండి యీకాలమునం దాసంఘములోనుండిన యుత్కోచ గ్రహణాదిదౌష్ట్యముల నడఁచివేయుటకయి సర్వవిధముల ప్రయ త్నము చేసితిని. సభ్యులలో లంచములు పుచ్చుకొనువారి నామముల వుటూటీరము లనేపాత్రముల పేరుల మొదటపెట్టి పారిశుద్ధ్య సంఘ ప్రహసనమును వ్రాసి వివేకవర్ధనిలో బహు పత్రికలయందు ప్రక టించితిని. అప్పటి పారిశుద్ధ్య సంఘసభ్యులలో కొందరు వేరు జీవనా ధారము లేనివారయి లంచములవలననే సుఖజీవనము చేయుచుండిరి. ఆకాలములో పౌరులయొక్క ప్రతివిజ్ఞాపన పత్రమునకును సభ్యుడ కియ్యవలసినది యింత, కార్యస్థాన కార్యనిర్వాహకుడ కియ్యవలసినది యింత, ఆరోగ్య పరీక్షకుడ కియ్యవలసినది యింత, తుద కుత్తరువు దెచ్చెడి భటుడ కియ్యవలసినది యింత, అని మూల్యప్రమాణములే యేర్పడియుండెను. సభ్యులు దీపస్తంభముల నుపయుక్తస్థలముల యందుఁ గాక తమ యిండ్లముందరనే వేయించుకొనుచుండిరి; దీప ముల గుత్తదారుఁడు వీధులలోని దీపములలోనుండి తగ్గించి చమురు సభ్యుల కొందఱి యిండ్లలోని దీపములకు పోయవలసివచ్చుచుండెను. బాటలు బాగుచేయుటకయి యేటేట నియ్యఁబడు ప్రజల సొమ్ములలో విశేషభాగ మీదుష్టుల సంచులలోనికే పోవుచుండెను. ప్రబలులైన ప్రజలు నిర్భయముగా తమ వీధియరుగులను పెంచియు, ఇండ్లను ముం దుకు జరపికట్టియు, స్థలము నాక్రమించుకొని వీధు లంతకంతకు సన్న

మనవట్లు చేయుచుండిరి. పారిశుద్ధ్యశాసనవిధు లొక్క బీదలను మాత్రమే బాధించుచుండెనుగాని ధనికులు శాసన విధులనే బాధించుచుండిరి. పారిశుద్ధ్యవిచార సంఘమువారి యధికారములోనున్న ధర్మవైద్యశాలలో ధనము కావలసినంత వ్యయపడుచుండినను రోగులకు పథ్యపానములు తిన్నగా జరగక యాధనములో సగపాలు వైద్యశాలాసహాయులనబడెడి యల్పోద్యోగీయుల పాలగుచుండెను. ఈ యకృత్యముల నన్నిటిని సాధ్యమైనంతవరకు మాన్పుటకయి పాటుపడఁ జొచ్చితిని. ఈవిషయములలో జరగిన రెండుమూఁడు కార్యములను మాత్రమిం దుదాహరించెదను.

రోగుల కెట్లు పథ్యపానములు పెట్టుచుండిరో పరీక్షించుటకయి యాసమయమునందు నేనొకదినమున ధర్మవైద్యశాలకు పోయితిని. అప్పుడు రోగులకు లెక్కలలో చూపఁబడినట్లు పాలును రొట్టెయుఁగాక గంజియు మెతుకులును పెట్టఁబడుచుండెను. నేను పరీక్షించి రోగులను ప్రశ్నించుచుండుటచూచి యొక సేవకుఁడు పరుగెత్తుకొనిపోయి వైద్యశాలాప్రధానసహాయుఁడైన రంగయ్యనాయనిని దీసికొని వచ్చెను. అతఁడు వచ్చి తనగుట్టు బయలఁబడునని తలుపులు లోపల వేయించి నన్ను లోపలకు రాక వెలుపల నుండవలసినదని నిషేధించెను. నేను వైద్యశాలను విడిచిపోయి యాతని చర్యను పురపారిశుద్ధ్య సంఘమువారికి తెలియఁబఱిచితిని. అందుచేత నతఁడు నాపైని ద్వేషముపూని యొకనాటిరాత్రి యొక పెద్దమనుష్యునియింట జరగిన సభలో నావంక కన్ను లెఱ్ఱచేసి చూచుచు నేదో దౌర్జన్యము జరగించుటకుద్యుక్తుఁడయి యుండినట్లు కనఁబడెను. ఆసంగతిని కనిపెట్టి మమ్మొకొంబూలనులకు పిలిచిన గృహస్థుని మనుష్యులాతనిని పట్టుకొని బలవంతముగా వెలుపలకు లాగుకొనిపోయిరి. అతఁడారాత్రి మద్యపానముపలని మత్తులోనుండినట్లు నాకు కనఁబడినది. నాటిరాత్రి జరగిన

వృత్తమును సహితము నేను పారిశుద్ధ్యసంఘమువారికి తెలియఁజేసితిని. అందుమీఁద వారా వైద్యశాలా సహాయుని మఁడలించి మఱియొక చోటికి మార్పవలసినదని చెన్నపట్టణము వైద్యశాలా ముఖ్యాధికారికి వ్రాసిరి. మావైద్యశాలాధికారి (Civil Surgeon) తన కింది యుద్యోగస్థునికి తోడుపడి యతఁడు నన్ను లోపలికి రాకుండఁజేయుట యయుక్తముకాదని యతనివర్తనమును పోషించెను. అప్పుడు సీ. నాగోజీరావు పంతులుగారు పురపారిశుద్ధ్య సంఘమున కధ్యక్షుఁడుగా నుండెను. నేను చెన్నపట్టణమునకు వితంతువివాహ సమాజపక్షమున చందాలు పోగుచేయుటకయి పోయియుండినప్పుడు నాగోజీరావు పంతులుగారు 1885-వ సంవత్సరము మెయినెల 19-వ తేదిని నాకిట్లు వ్రాసిరి.-

'19th May 1885.
RAJAHMUNDRY.

My Dear Viresalingam Garu,

I am in receipt of your letter from Madras and I am glad to hear that you are all right now. I hope you will succeed in raising money in Madras for the Remarriage Association here with or without the help of big wigs in Madras.....

Rangiah Naidu has tendered an unqualified apology now and though some were anxious that this apology should be accepted at once and that the Surgeon General should be requested not to transfer him from here, it was resolved at my instance that the matter should be postponed till the apology was referred to you. A mahajarnama signed by about four hundred people was also presented to me requesting that Rangiah should be retained here. If you are willing to accept the apology tendered now, I shall not insist on his transfer as the man begs very hard to be saved. In reply to the Civil Surgeon's letter, the Surgeon General says you had every right to go and that Rangiah Naidu had no business to interfere with you in any way.' (మీరు చెన్నపట్టణమునుండి వ్రాసిన యుత్తరము నాకందినది. మీరారోగ్యము కలిగియున్నారని విని సంతోషించుచున్నాను. చెన్నపట్టణములోని గొప్పవారియొక్క

సాహాయ్యముతోగాని సాహాయ్యము లేకకాని యిక్కడి పునర్వివాహ సమాజమునకొఱకు సొమ్మ్ము సమకూర్చుటలో మీరు లబ్ధమనోరథులగుదురని నేను కోరుచున్నాను.....

రంగయ్యనాయఁడిప్పుడు నిర్ణయమయిన క్షమార్పణమును చేసియున్నాఁడు; ఆతని క్షమార్పణము వెంటనే యంగీకరింపఁ బడవలసిన దనియు ఇక్కడినుండి యతనిని మార్పకుండునట్లు సర్జనుజనరల్ ప్రార్థింపఁబడవలెననియు కొంద ఱుత్కంఠులయియుండిరను, నాకోరిక పైని క్షమార్పణమున మీకు తెలిపెడు వఱకును ఈవిషయము నిలుపుచేయఁబడవలసినదని నిర్ధారణ చేయఁబడినది. రంగయ్య నిచ్చట నుంచవలసినదని కోరుచు సుమారు ననూఱుగురు వ్రాళ్లుచేసిన సంక్షు విజ్ఞాపన మొకటికూడ నాకు పంపఁబడినది. ఇప్పుడు చేయఁబడిన క్షమార్పణము నంగీకరించుటకు మీరిష్టపడినపక్షమున, ఆతఁడు రక్షింపవలసినదని మిక్కిలి దీనముగా వేఁడుచున్నందున నేనతనిని మార్చు విషయమయి పట్టుపట్టను. సివిల్ సర్జనుయొక్క యుత్తరమునకు బదులుగా సర్జ్ జనరల్ వెళ్లుటకు మీకధికారము కలదనియు మిమ్మాటంక పెట్టుట కేవిధముచేతను రంగయ్యనాయనికి పనిలేదనియు చెప్పుచున్నాఁడు.)

ఈ రంగయ్యనాయఁడు రాజమహేంద్రవరములో నిల్లు కట్టుకొని కుటుంబముతో వాసముచేయుచుండెను. అతనినక్కడనుండిమార్చినయెడల కొత్తగా కట్టుకొన్న యిల్లువిడిచి కొత్త స్థలమునకు పోవలెను. నేనాతని క్షమార్పణము నంగీకరించి యాతనిని రాజమహేంద్రవరములోనే యుంచవచ్చునని వ్రాసితినిగాని రాజధానీ వైద్యశాలాధికారి యాతని నన్యస్థలమునకు పంపివేసెను.

ఒకదినమున నేను భోజనముచేసి పగలుపదిగంటలవేళ పాఠశాలకు పోవు చుండఁగా పట్నాల వీరేశలింగమను స్వర్ణకారుఁడొకఁడు

నాలుగయిదడుగులు రాజవీధిలోని స్థలమాక్రమించుకొని పునాదులు (అస్థిభారము) ముందుకు జరపి గోడ లేవఁదీయుచుండెను. పాతగోడ యీనవాళ్ళింకను స్పష్టముగా కనఁబడుచుండెను. నేనదిచూచి యక్కడ నిలిచి లోపలనున్న గృహపతిని పిలిపించి యిట్లక్రమముగా స్థలము నాక్రమింపఁ గూడదనియు, పని నిప్పుడు నిలుపుచేసి స్థలము నిమిత్తము పారిశుద్ధ్య విచారణ సంఘమువారికి విజ్ఞాపనపత్రిక పంపుకొని వారిచ్చినపట్టుమున నిప్పుడు కట్టుచున్న రీతిగాను ఇయ్యని పట్టుమున మును పున్నరీతిగాను కొట్టుకొనవలసినదనియు, చెప్పితిని. అతఁడు నామాట కొప్పుకొని పనిమానిపి పనివాండ్రినింటికి పంపివేసెను. నేను పాఠశాలలో పనిచేసి సాయంకాల మయిదుగంటలకు మరల నాదారినే యింటికి పోవుచుండు నప్పటి కాయింటిపని మరల నారంభింపఁ బడియుండి. ఇది యేమనియడుగఁగా నతఁడు తానుపోయి యావిభాగపు పారిశుద్ధ్య సంఘసభ్యుల నడుగఁగా నిది మీవిభాగములోనిది కానందున దీని నాపుటకు మీకధికారము లేదనియు తమ విభాగములోని దగుటచేత మనసు వచ్చినట్లు చేయుటకు తమకే స్వాతంత్ర్య మున్నందున పెట్టు కోవచ్చునని సెలవిచ్చిరనియు చెప్పెను. నేనీవిషయమయి మఱునాఁడు సభవారికి జ్ఞాపిక పంపితిని. ఈజ్ఞాపిక సభలో విచారణకువచ్చుటకు లోపలనే యిల్లు కట్టించి పూర్వపుగుఱుతు లేవియు లేకుండఁజేసిరి. పరిధానరధ్యలోనే యీవిధముగా నాక్రమణము జరగుటనుగూర్చి నేను సభలో మాటాడునప్పు డాస్వర్ణకారుని కాలోచనచెప్పిన యా విభాగసభ్యులు మాటాడక మౌనముధరించి తామేమియు నెఱుఁగ నట్టూరకుండిరి. ఆసభ్యులిరువురిలో నొక్కరు మండలసభలో న్యాయవాది. ఆక్రమణము తీసి వేయించుటకు సభలో నిర్ధారణము చేయఁబడినది. ఆనిర్ధారణాను సారముగా సభవారి పట్టుమున నేనుపోయి మనుష్యులచేత నాక్రమించుకొన్న పెణకను రంపముతో కోయించివేసి, వీధి

యఁపగులను ఒక యరుగుమీఁదనున్న గదిని గడ్డపాఅలతో త్రవ్వించి వేసితిని. స్థలము పోయినదానికంటెను ధననష్టికంటెను నెక్కువగా క్రొత్తగా కట్టించుకొన్న యింట గృహాపవేశోత్సవము నడపఁబోవు చున్నప్పుడు కట్టినయింటిని పడఁగొట్టించుట యశుభసూచకమని విల పించి, యితఁడానభ్యులను తిట్టి మొదటనే నాహితబోధ వినసందుకు పశ్చాత్తాపపడెను. ఆసభ్యులకు తానుముందుగా నిరువదిరూపాయ లిచ్చితిననియు, నేనాటంక పెట్టినమీఁదట వారు మరల డెబ్బదిరూపాయలు కైకొనిరనియు, అతఁడప్పుడు నాతో చెప్పుకొని దుఃఖిం చెను. ఆర్తుల దుఃఖ నివారణచేయు విషయమున సాధారణముగా నాది జాలిగుండెయేయుయినను, వారు దుర్నీతి పరులయినప్పుడు కఠినమయి దయమాలినదగును. అతని విలాపమును గృహాముయొక్క దుస్థితియు చూచినప్పుడు మనస్సులో నాకు నిజముగానే విచారము కలిగెను. ఇప్పుడు త్రవ్వి పడఁగొట్టుటచే నెగుడుదిగుడైన భాగమును తిన్నగా సమనూతత్రిముగా కట్టించుకొనుటకయి పారిశుద్ధ్య సంఘమువారికి విజ్ఞా పన పత్రిమును పెట్టుకొమ్మని యతనితోఁ జెప్పితిని. అతఁడు పంపు కొన్న విజ్ఞాపత్రమునైని వారాతని కోరిక నంగీకరించిరి.

ఆకాలమునందు పండా మాపయ్యయని రాజమహేంద్రవర ములో నొక పరిసిద్ధపురుషుఁడుండెను. అతఁడు పదుచుతనములో నెటు వంటి సాహసిక కార్యములకును వెనుకతీయక యెల్లవారల మనస్సు లకును భీతి కొలుపువాఁడయి యుండెనుగాని యిప్పుడు కాలముమాఱి నందునను గతవయస్కుఁడయి నందునను తొంటి దుముకుతనమును మాని సాధువర్తనుఁడయి ముసలి వులివలె నుండెను. అతనికి చంగళ్ళవాడయైన పరిధానరధ్యయందొక యిల్లును కొట్లును నుండెను. అతఁడు తనయింటి యరుగులను పెంచికట్టెను. అదియెఱింగియు కొందఱాతనికి వెఱచి యూరకుండిరి. ఆయింటి సమీపముననే వాసము

చేయువారును పారిశుద్ధ్య సంఘములో సభ్యులునయిన నాళము కవి రాజుగా రాయాకమణమును నాకుఁ జూపఁగానే నాయాకమణమును తీసివేయించుటకయి జ్ఞాపకపెట్టితిని. మా పట్టణములోని యొక గృహస్థుఁ డాయాకమణమును తీసివేయింపవలదని సభ్యులతో ననేకులతో చెప్పినందున వారాకమణమే జరగలేదని చెప్పదొడగిరి. ఈవిషయ మొకనాటి పాఠశాలమున జరిగిన సభలో విచారణకు వచ్చెను. నేనా దినమున సభకు కొంచె మాలస్యముగాపోవుట తటస్థించెను. నాఁడధ్యక్షుపతినిధి (Vice President) సభకు రానందున సభ్యులలో నొక్కరైన మెట్కాఫుదొర (శాస్త్రపాఠశాలా పఠానోపాధ్యాయులు)గా రగాసీనత్వమును వహించిరి. నేను సభకుపోవునప్పటికేవిషయమే విచారింపఁబడి నిర్ధారణమునకు సిద్ధముగానుండెను. నేనుపోవుచునే యప్పుడు చర్చింపఁబడుచున్న విషయమేమని యడుగఁగా, పండా మాష్టయ్య యరుగువిషయమునియు సభ్యులలో నధిక సంఖ్యాకులాకమణము లేదనుచున్నారనియు దొరగారు చెప్పిరి. నేను లేచి 'యీసభ్యులలో నాకమణము లేదన్నవారెవ్వరు?' అని బిగ్గరగా నడిగితిని. సభ్యులెవ్వరును మాటాడక మూకీభావమును వహించిరి. "ఇది యాకమణమయినందుకు సందేహములేదు. నేను స్పష్టముగా నెఱుఁగుదును. మీరేమనిచెప్పెదరు?" అని ఆవఱకాకమణము లేదన్నవారి నడిగితిని. వారిలో కొందఱాకమణమున్న యెడల తీసివేయింపవచ్చుననిరి; కొందఱేమియు పలుకక మౌనము దర్శించిరి. అంతట నరుగులు తీయించివేయవలసినదన్న నిర్ధారణమును వ్రాసి చదివి, నీతిలేక యన్యాయపక్షము వహించెడు సభ్యులను గర్హించుచు మెట్కాఫుగారు మాటాడిరి; ఆకమణమున్నట్టాయన యావఱకే నిశ్చయముగా నెఱుఁగును. వితంతు వివాహాదివిషయములలో కొందఱు నాతో నేకీభవింపకపోయినను, లంచములు పుచ్చుకోక న్యాయపక్షావలంబులయిన సభ్యులందఱును నన్ను నాయ

405 60 408

Page missing

405 to 408

Page missing

కొప్పుకొని సభ్యుల యనుమతితో తన యధికారముల నన్నిటిని నాకు సంక్రమింపఁజేసెను. నేను యథాశక్తిని పనిచేసి ముఖ్యవిషయములలో నెల్ల దొరగారితో నాలోచించి యాయన యంగీకారమును బడయుచు లంచములు మానుటకును కార్యస్థాన వ్యవహారము లవి లంబముగాను యథాక్రమముగాను జరుపుటకు పన్నులవిషయమున మార్పులుచేసి యాదాయమును వృద్ధిపఱుచుటకును పాటుపడితిని. అంతకుపూర్వ మిండ్లపన్ను లెక్కువగా నుండవలసినవారికి తక్కువగాను తక్కువగా నుండవలసినవారి కెక్కువగాను కట్టఁబడి యుండెను. నేను ప్రతిగృహమును తిరిగిచూచి తక్కువపన్ను లున్న కొందఱు ధనికుల యిండ్లకు హెచ్చుచేసి యెక్కువపన్ను లున్న కొందఱు బీదలయిండ్లకు తగ్గించి యంగడివీధినున్న కొట్లపైని న్యాయమైన పన్నులు విధించి మొత్తముమీఁద పారిశుద్ధ్య సంఘమునకు ధనాగమ మెంతోహెచ్చు నట్లు చేసితిని. సరిగా నెలకు పదేసిరూపాయలును అంతకంటె నెక్కువ గాను అద్దెలు వచ్చుచుండిన కొట్ల కావఱకు నెల కెనిమిదణాలద్దె రాఁ దగినట్లు నిర్ణయించి కట్టిన పన్నులను పెంపుచేయుటచేత ముఖ్యముగా నీధనాగమము హెచ్చినది. ఈ పన్నుల విషయమయిన మార్పుచేసిన తరువాత వితంతు వివాహవిషయమున నాకు ప్రతిపక్షులుగా నుండిన వైదికులు తమకు పన్నులు హెచ్చుచేయఁబడునని భయపడితిమనియు నట్లు జరగక కొన్ని విషయములలో తగ్గింపఁబడి న్యాయము జరిగె ననియు తమతోఁచెప్పి నన్ను శ్లాఘించిరని చల్లపల్లి రంగయ్య పంతులు గారు నాతోఁ జెప్పిరి. హామ్మెన్టు దొరగా రిచ్చటనుండి మార్పఁబడి వెళ్ళనున్న సమయమునందు 1883 వ సంవత్సరము 17 వ సెప్టెంబరున నాకిట్లు వ్రాసిరి.—

'I must tender you my sincere thanks for the assistance you have given me and the untiring energy you have displayed in connection with the Municipality during the last few months. I am convinced that you are the best man to fill the post of

Chairman, but you see a system of free election by ballot does not always result in the best men being returned.' (కడచిన కొన్ని మాసములలోను పారిశుద్ధ్య విచారణసంఘ సంబంధనమున మీరు నాకుచేసిన సాహాయ్యమునకును మీరు కనఁబఱిచిన విరామములేని శక్తికిని నాహృదయపూర్వకములైన వందనములను మీకు సమర్పింప వలసియున్నది. అధ్యక్షపదమును పొందఁటకు మీరు ప్రశస్తములని నేను జాతనిశ్చయుఁడనయి యున్నాను కాని గుళికాపాతముచేత స్వతంత్రవరణము చేయుపద్ధతి యెల్లప్పుడు నుత్తమపురుషులే నియోగింప బడుటలో పర్యవసింపదని మీరు కనుఁగొనుచున్నారు.)

ఈప్రకారముగా దొరగారి శ్లాఘనను పడసినంతమాత్రముచేత నెల్లవిషయములందును నే నాయన యిష్టానుసారముగా వర్తించుచుండి నట్లు మీరు తలఁపఁగూడదు. కొన్నిసమయములం దాయన చెప్పినదానికి ప్రత్యక్షవిరుద్ధముగాచేసి, మీరు చెప్పినది తప్పని నిర్భయముగా మొగముమీఁదనే యనెడివాఁడను. నావర్తనమువలన ముందుఁగఁగల ఫలములు లేశమును విచారింప స్వదేశీయుఁడైనను విదేశీయుఁడైనను హిందువైనను యూరపియనైనను లక్ష్యముచేయక నేను మంచిదను కొన్నదానిని మొగముముండఱ ననివేయునట్టియు నిర్భయముగా చేయునట్టియు తొందరస్వభావము నాకుఁగల లోపములలో నొకటి. ఈవేగిరపాటువలన మనవారిలో కొందఱు నాకప్పుడప్పుడు ద్వేషులగుటయు సంభవించుచు వచ్చెను. అధ్యక్షులను కోరుకొను స్వాతంత్ర్యమియ్యఁబడుటకు పూర్వము పురపారిశుద్ధ్య విచారణ సంఘములకు మండల కరగ్రాహులు లధ్యక్షులుగాను, ఉపకరగ్రాహులు మొదలైనవారధ్యక్షప్రతినిధులుగాను, ఉండుచువచ్చిరి. రాజమహేంద్రిపుర పరిపాలక సంఘమున కుపకరగ్రాహి యధ్యక్ష ప్రతినిధిగానుండిన కాలములో జరగిన యొక సభలో విచారణీయములైన ముఖ్యాంశము లనేకము లుం

డిను. కొన్ని యంశములు చర్చింపఁబడి నిర్ధారణములు చేయఁబడిన తరువాత నప్పటికే కాలాతీతమయి నందున దొరగారు నిర్ధారణముల పుస్తకములో వ్రాలుచేసి సభనువిడిచి వెడలిపోయిరి. అప్పుడు మిగిలి యున్న కొన్ని యంశములను గూడ నీసభలోనే చర్చించి నిర్ధారణ ములుచేసి మఱి యిండ్లకు పోదమని నేను సభ్యులతోఁ జెప్పితిని. కార్య స్థాన కార్య నిర్వాహకుఁడన్ని నిర్ధారణములను దొరగారుచేసియే పోయిరని చెప్పెను. మాయభిప్రాయములను గైకొనక తమ మనసు వచ్చినట్లు నిర్ధారణములు వ్రాసిపోవుటకు దొరగారికేమియధికారము కలదని నేను పలికితిని. సభ్యులందఱును నేనన్నది న్యాయమని తలఁచి నను దొరగారు చేసిన దానిని మార్చుట కెవ్వరికిని చొరవలేకుండెను. సభవారి యనుమతితో నేను సాహసించి యగ్రాసనా సీనత్వము వహించి, దొరగారు కోపపడుదురని కార్యనిర్వాహకుఁడు మొఱ్ఱిపెట్టు చున్నను వినక మార్పవలసిన నిర్ధానణములనుమార్చి వానికిందఁ వ్రాతలు చేసితిని. సభ ముగియఁగానే కార్యనిర్వాహకుఁడు నిర్ధారణ ముల పుస్తకమును తీసికొనిపోయి నేనుచేసిన దుండగమును దొరగారికి విన్నవించి పుస్తకమును జూపెను. దొరగా రామార్పులనుజూచి మంచి దనిపలికి పుస్తకమును మరల నిచ్చివేసెను. ఆయన కాలవిలంబమున కోర్వక యావఱకున్న యూచాగమునుబట్టి తమకు తోఁచిన నిర్ధారణ ములను వ్రాసిపోయిరే కాని యట్లు చేయుటలో వారికి లాభమేదియు లేదు. సభ్యులలో ననేకులు దొరగారి యభిప్రాయ మేదో మాయభి ప్రాయమదేయని తలయూఁచువారే కాని తమ స్వతంత్రతను చూపు వారు కాకుండిరి. సభ్యులే యాలోచించి తమ స్వతంత్రాభిప్రాయము నిచ్చువారయికేని, అధికారులు వారిసాయమును సంతోష పూర్వక ముగా పొందుచుండెడివారే. స్వతంత్రించి నిర్భయముగా నధికారుల యభిప్రాయమునకు వ్యతిరేఖముగా తమ యభిప్రాయమును తెలుప

లేని లోపము మనవారియందే విశేషముగానున్నది. దీనికి నిదర్శనముగా నొక్క సంగతిని చూపెదను.

నాదేహ మస్వస్థముగా నున్నందున రాజమహేంద్రివరములోనే జరగిన యొక తాలూకా సంఘ (Taluq Board) సభకు నేను పోలేక పోయితిని. సభ ముగిసినతరువాత కొందఱు సభ్యులు నన్ను చూడవచ్చిరి. ఏమేమి విశేషములు జరగినవని నేనడగినమీఁదట వారిలోని విద్యాధికులే యొకరు దొరగారు మమ్మడిగి మాయభిప్రాయములను గైకొన్నారా యేమేమి నిర్ధారణములు చేసిరో మాకు తెలియ నిచ్చిరా యని నాకుత్తరమిచ్చెను. అట్లు జరగనిచ్చుట మీదేతప్పిద మనిపలికి నేకూరకుంటిని. ఆపయినెలలో జరగిన సభలోవారు మొట్ట మొదట పెట్టిన మోబర్లీ దొరగారే యగ్రాసనాసీనులయియుండిరి. ఒక విషయమున దొరగారికిని నాకును నభిప్రాయభేదము కలిగి కొంత వివాదము నడచెను. దొరగారు తమ యభిప్రాయమును సభ్యులకు తెలుఁగులో వివరించి తెలుపవలసినదని సభలోనున్న తహశీల్దారులద్వారా చెప్పిరి. వారట్లుచేసిన పిమ్మట దొరగారి యభిప్రాయముపైఁ గల యాక్షేపణలను తెలుఁగులో నేను సభ్యులకు తెలిపితిని. దొరగారు నేను చెప్పిన దాని కుత్తరముచెప్పిరి; దానికి నేను ప్రత్యుత్తరము చెప్పితిని. ఈప్రకారముగా కొన్ని నిమిషములునడచిన తరువాత దొరగారు తమపట్టువిడిచి నాయభిప్రాయప్రకారముగానే నిర్ధారణముచేసిరి. అటుతరువాత సభ్యులయొక్కయు ముఖ్యముగానాయొక్కయు నభిప్రాయమును గైకొనకుండ నొక్క నిర్ధారణమునైనను దొరగారు చేయలేదు. ఒక్క పురపారిశుద్ధ్యవిచారణసంఘవ్యవహారములలోనే కాక తాలూకా సంఘ (Taluq Borad) వ్యవహారములలోను మండల సంఘ (District Board) వ్యవహారములలోను కూడతగినంత శక్తిద్వేయుచునే యుండెడివాఁడను. సభాధ్యక్షుఁడుగాని యధ్యక్షప్రతినిధిగాని రానప్పుడు నేనగ్రాసనాసీనత్వము వహించుట

యుఁగలదు. 1888-వ సంవత్సరము మెయినెల 29-వ తేదిని జరగిన గోదావరీ మండల సంఘ (District Board, Godavari) సభలో 15గురు సభ్యులుండి వారిలో నిరువురు తహశీల్దారు లుండినను, అగ్రాసనాధిపత్యమునకు నన్ను నియమించిరి.

ఈసమయమునందు నేను రెండు పాఠశాలలకు కార్యనిర్వాహక సంఘ సభ్యుఁడనుగా నుండుటయేకాక యిన్నిసుపేట బాలికా పాఠశాలకు కార్యనిర్వాహకుడనుగా నుంటిని. బాలకుల పాఠశాలలోవలె బాలికలపాఠశాలలో బాలికలు జీతము లియ్యకపోవుట చేత దానిని భరించుట యెక్కువ కష్టముగానుండెను. ఈపాఠశాలను నేను చందాలుమూలమునను పుర పారిశుద్ధ్యసంఘము వారునుదారతనము వారును వేఱువేఱుగానిచ్చు సహాయద్రవ్యము వలనను భరించుచుంటిని. ఇట్లుండఁగా 1885-వ సంవత్సరము మార్చినెల 2-వ తేదిని రాజమహేంద్రవర పురపరిపాలకాధ్యక్షుని యొద్దనుండి నాకో క్రింది యుత్తరము వచ్చినది.—

'In their order No. 292 dated 19th February 1885 reviewing the budget of the Rajahmundry Municipality for the year 1885—86, the Govt. have disallowed the payment of salary grant to your school for next year from the Municipal funds and said that salary grant to Girls' School will, under G. O. No. 206 dated 31st January 1885, be paid in future from Provincial funds. I have therefore the honour to inform you that no salary grants will be paid to your schol from the commencement of the next official year out of the Municipal funds.' (1885-86, సంవత్సరమునకు రాజమహేంద్రిపుర పరిపాలక సంఘముయొక్కయాదాయవ్యయ గణన పట్టికను విమర్శించుచు 1885-వ సంవత్సరము 12-వ ఫిబ్రవరి 292-వ సంఖ్యగల తమ యుత్తరువులో దొరతనమువారు మీపాఠశాలకు నగర పారిశుద్ధ్య విచారణసంఘము వారి ధనములోనుండి జీతముల సహాయద్రవ్యమునిచ్చుటను నిషేధించి, బాలికాపాఠశాలలకు జీతముల సహా

యధనము 1885-వ సంవత్సరము జనవరు 31-వ తేది 206 సంఖ్యగల దొరతనమువారి యుత్తరువునుబట్టి యీకమువదు రాష్ట్రీయ ధనములో నుండి యియ్యఁబడునని చెప్పియున్నారు. కాఁబట్టి పయి వ్యావహారిక సంవత్సరారంభమునుండి పురపరిపాలకసంఘ ధనములలోనుండి మాపాఠశాలకు జీతముల సహాయద్రవ్యమియ్యఁబడదని నేను మీకు తెలియఁజేయుచున్నాను.)

ఈయుత్తరము వచ్చిన శీఘ్రికాలములోనే చెన్నపురి రాజధానీ విద్యావిచారణకర్తగాను రాజమహేంద్రివరమునకు వచ్చుట తటస్థింపఁగా, నేనాయనను కలిసికొని మాపాఠశాలవిషయమై మాటాడి యాయనచేత బలముగా మాబాలికాపాఠశాల కనుకూలముగా వ్రాయించిన మీఁదట దొరతనమువారు విశేషవిషయముగా మాపురపరిపాలక సంఘ ధనములోనుండి యథాపూర్వముగా సహాయ ధన మిచ్చునట్లుత్తరువుచేసిరి. నాకు మొదటినుండియు స్త్రీవిద్యయం దధికాభిమానము. స్త్రీలస్థితి బాగుపడినఁగాని దేశము బాగుపడదని నానమ్మకము, ఇట్లు బాలికాపాఠశాల స్థిరపడిన పిమ్మట వారవార మును ప్రకటింపఁబడు వివేకవర్ధని తోడిపాటుగా సతీహితబోధినియను స్త్రీల కుపయోగించు మాసపత్రిక నొకదానిని మూడుసంవత్సరములు నడపి స్త్రీలనిమిత్తమయి సత్యవతీచరిత్రము, చంద్రమతీ చరిత్రము, సత్యసంజీవని, పతీహిత సూచని, దేహారోగ్య ధర్మబోధిని మొదలగు పుస్తకములను రచించితిని. ఈసమయము నందు మాయూరి ప్రార్థనసమాజమునందు వారవారమును జరగెడు సభలలో నేను తఱుచుగా ధర్మోపన్యాసములు చేయుచుం డెడివాఁడను. 1881-90 సంవత్సరములకు నడుమను పైనిజెప్పిన పుస్తకములనుగాక చమత్కార రత్నావళి, రాగమంజరి నాటకముల నిం గ్లీషునుండియు రత్నావళీ మాళవికాగ్నిమిత్రినాటకములను సంస్కృ

తమునుండియు తెలిఁగించి, ప్రహ్లాదనాటకము దక్షిణగోగ్రహణము, సత్యహరిశ్చంద్రనాటకము అను రూపకములను, కొన్ని నాటక కథలను, ప్రహసనములను, ఆంధ్రకవుల చరిత్రమును రచించితిని. ఇవిగాక వితంతువివాహవిషయమునను, ఇతర విషయమునను, పెక్కు పన్యాసములు వ్రాసి ప్రచురించితిని; పూర్వకవిప్రణీత గ్రంథములను కొన్నిటిని సంస్కరించి ప్రకటించితిని.

ఆకాలమునందు మాపట్టణములో బాలురవిద్య యత్యధమ స్థితియం దుండెను. సునిర్మితములయిన సభలయొక్క పాలనము క్రిందనుండి చక్కగా నడపఁబడుచుండిన రెండుపాఠశాలలకును పోటీగా ధనార్జనాభిలాషచేతను కీర్తికామిత్వముచేతను కొందఱు బుద్ధిమంతులు నీతిమతధర్మబోధన మొనర్చెదమనియు సద్విద్య గఱపెదమనియు సులభ జ్ఞానదానముచే బీదల కుపకారము చేసెదమనియు పలు మిషలుపెట్టి యాస్తికపాఠశాల యనియు మహారాష్ట్రపాఠశాల యనియు స్వదేశాభిమాని పాఠశాలయనియు పెద్దపెద్ద వేరు లుపెట్టి కొత్తకొత్త పాఠశాలలనుపెట్ట మొదలుపెట్టిరి. ఇట్టి పాఠ శాలలకెల్ల మొట్టమొదట దారి చూపినది నేతిబీరకాయవలె సార్థక నామము వహించిన యాస్తికపాఠశాల. ఈనూతన పాఠశాలలపోషణ మునకయి నిధిలేదు, చందాలులేవు, దానధనములేదు. ఉపాధ్యాయుల జీతనులకు విద్యార్థి లిచ్చెడు నెలజీతములే యాధారము. ఇతర సుస్థిర పాఠశాలలనుండి విద్యార్థులను సాధ్యమైనంత యెక్కువమందిని తమ పాఠశాలలకాకర్షించుటకయి పన్నిన యుపాయములు విద్యార్థులవలన తక్కువజీతములనుగ్రహించుట, తోడిబాలుర నెక్కువమందిని తెచ్చిన వారివలన జీతములు గైకొనకుండుట, బాలురను తగని తరగతులలో చేర్చుకొనుట, మొదలైనవి. బాలురవలన గ్రహించెడివి క్రమముగా గైకొనవలసినవానిలో నర్ధాంశమును చతుర్థాంశమునుఅష్టమాంశమును షోడశాంశమును మాత్రమేయుండిననుప్రకటితములగులెక్కలలోనిండు

మొత్తములను, గుప్తములగు లెక్కలలో నిజమైన మొత్తములను, వేసి కొని, వచ్చినసొమ్మలో కార్యనిర్వాహకుని భాగముపోగా మిగిలిన దాని నుపాధ్యాయులు వంతులవరుసను బంచుకొనుచుండిరి; ఉపాధ్యా యులకు ముష్టెడు మాసవేతనము లెనిమిదులును పదులును పదునై దు లును మాత్రమే యయినను, ఇరువదులును ముప్పదులును నలువదు లును ఏబదులును నైనట్టు లెక్కలలో చూపబడి వారివలన నాపెద్ద మొత్తములకాదానికలు గైకొనబడుచుండెను; ఈ పెద్దపెద్ద జీతముల నిచ్చుటకయి కార్యనిర్వాహకులు తమచేతి సొమ్మును వ్యయపెట్టుచు న్నట్టు చూపి దొరతనమువారివలన సహాయద్రవ్యముగా విశేషవి త్తము గైకొనబడుచుండెను. ఇట్టి యనుచిత కార్యములచేత నుపా ధ్యాయులే నీతిమాలిన వారయినప్పుడు వారి శిష్యులైన విద్యార్థు లేమి నీతిమంతు లగుదురు? ఇట్టి కుతంత్ర ప్రయోగమువలన నీతిని మాత్రమే కాక విద్యను సహితము విద్యార్థులు కోలుపోవుచుండిరి. ఇవి యన్నియు సర్వజన విదితములైన బహిరంగ రహస్యములే యైన ను వానిని స్థాపించుట మాత్రము దుర్ఘటము. ఈ విధమున విద్యకును నీతికిని నీళ్ళు విడుచుచున్న విద్యార్థులకంటె వారి సంరక్షకులలో నధిక సంఖ్యాకు లెక్కువ వివేకులు కాకుండిరి. వారు తమ బాలురను క్రమ శిక్షగల పాఠశాలలకుఁ బంపక యెక్కడ తక్కువ జీతములు చేకొనఁ బడునో యెక్కడ బాలు రెక్కువ తరగతులలో చేర్చుకొనఁ బడుదురో యక్కడికే తమ సంరక్ష్యులను బంపుచుండిరి. అందుచేత నప్పుడు మా పట్టణముతోని విద్యయొక్కయు విద్యార్థులయొక్కయు స్థితి దుస్థితికి వచ్చి శోచనీయమైనదిగా నుండెను. కాబట్టి విద్యాభివృద్ధిని గోరువా రికిని దేశాభిమానముగలవారికిని బాలుర నీతిపరులఁ గావింప కాంక్షిం చువారికిని విద్యమానదుస్థితిని తొలఁగించి సుస్థితిని నెలకొల్పఁబూనుట యనివార్య ధర్మమయియుండెను. అప్పటి విద్యావిషయకవిధు లిప్పటి

కునిగా నంగీకరించిరి. ఆకర్షణము తీసివేయవలసినదని నిర్ధారణము జరగినను, ఆ యాకర్షణమును తీసివేయించుట గొప్ప కష్టముగా నుండెను. ఆరోగ్యపరీక్షకుడు (Sanitary Inspector) మొదలైన పారిశుద్ధ్యసంఘమువారి సేవకులు తామా యాకర్షణమును తీయించి వేయ లేమనియు తామా యరుగు మట్టుకొన్నపక్షమున తల బద్దలు కొట్టెదనని మామయ్య దుడ్డుకట్ట చేతఁబట్టుకొని యరుగుమీఁద కూరుచుండి దరిచేరనీయక పోయెననియు సభవారికి విన్నపము పంపు కొనిరి. దానిపైని సభవారా యాకర్షణమును తమ సేవకుల సాహాయ్యమున తీసి వేయించుటకు నన్ను నియమించిరి. నేను కొందఱి సేవకులతో గడ్డపాఱలు పాఱలు పట్టించుకొనిపోయి నే నెదుట నిలు చుండి యరుగు త్రిప్వించుట కారంభించితిని. మామయ్య లోపలినుండి వెలుపలికివచ్చి నన్నుచూచి "యధికారులే యిట్లు నిలుచుండి యిల్లు త్రిప్వించుచుండఁగా బక్కవాండ్రము మేమేమిచేయఁగలము?" అని పలికి మరల లోపలికిపోయెను. నే నరుగు త్రిప్వించివేసి యింటికి పోయితిని.

ఈప్రథానరథ్యలోనే పడఁగొట్టఁబడిన యగసాలియింటి కెదుట వైపున కొంచెము దూరములో నొక స్థలమునుగొని దానిలో నిల్లు కట్టించుకొనుటకయి దానికిముందు రథ్యప్రక్కనున్న యేడడుగుల స్థలము తనకిమ్మని గుడిసేవ వెంకటరత్నముగారు పారిశుద్ధ్యసంఘము వారికి విన్నపము పరిపిరి. ఆయన ధనవంతుఁడు చెల్లుబడి గలవాఁడును నగుటచేత నాయన విన్నపము విచారణకువచ్చినప్పుడు సభ్యులలో ననేకు లాస్థలము నియ్యఁదలఁచి యెంత స్థలమియ్యవచ్చునో తెలుపు టకు నన్నును మఱియిద్దఱు సభ్యులను ఉపసంఘముగా నేర్పఱిచిరి. నేనా సభనుండియే వారి నిరువురను వెంటఁగొని యాస్థలమునకువచ్చి చూచి, స్థలము వంకరగానున్నందున వంకర తీరునట్లు దాని కొననుండి

సమకేఖగీచినచో రెండవకొన నేర్పడెడి యడుగున్నర స్థలమును మాత్రమే యియ్య వచ్చుననియు, రధ్యల పక్కలవిశాలముగా స్థలముండుట యావశ్యకమనియు, ఈనడుమనే కొంచెము తావు కలుపుకొనెనన్న హేతువుచేత బీదవాడైన కంసాలియిల్లు కోయించి యరుగులు త్రివ్వించిన మనము ధనికుడయిన యాయనకే న్యాయ మునుబట్టి యిప్పు డధికస్థలము కలుపుకొననానుజ్ఞ యియ్య వచ్చు ననియు, చెప్పగా నాతోడిసభ్యులు నాతో నేభవించి నేను వ్రాసిన నివేదనపత్రముమీద వ్రాళ్ళుచేసిరి. అప్పుడు కీచెంతనున్న వెంకటరత్నమునాయడుగారు తాను ముందున్న స్థలము కలుపు కొని రధ్యపక్కను మేడ కట్టుటకయి యేర్పాటుచేసికొని తద నుసారముగా నిల్లుకట్ట నారంభించితిననియు, ఆస్థల మిమ్ముకపోయిన యెడల వేయబడిన పథకమంతయు చెడిపోయి విశేష నష్టము కలుగు ననియు, ఏలాగునైన ననుగ్రహించి యాస్థలమిప్పింప వలసిదదనియు ప్రార్థించిరి. ఆయనవేడికోలునకు మొగమోటపడి నాతోడివా రిరువు రును కొంచెము మెత్తపడిరిగాని నేనుమాత్రము దృఢముగానుండి స్థల మియ్యక వలనుపడదనియు, మీస్థలములోనే మేడకట్టుకొనుట కేర్పా టుచేసికోక పైస్థలము నపేక్షించినందువలన గలిగెడు నష్టమును మీరు భరింపవలసినదేయనియు, మొగమోటపడక చెప్పివేసితిని. అందుమీద నాయడుగారు పారిశుద్ధ్య సభాధ్యక్షులయిన నాగోజీ రావు పంతులుగారి యొద్దకుపోయి జరగిన సంగతి విన్నవించిరి. ఆయన సభనుండి యింటికిపోవుచుండగా మార్గమధ్యమున నెక్కిన బండి యొక్క చక్రము విఱిగిపోయినందున, ఇంటికాయన నాయడుగారి బండిలోనే యెక్కి పోవలసినవారైరి. నాయడుగారి విన్నపమును విన్న మీదట దాక్షిణ్యపడి నాగోజీరావు పంతులుగారు నాటి సభవారి యుద్దేశ మాస్థలము నాయడుగారి కియ్యవలయుటయేయనియు మీ

వలె కఠికములుగాక యవ్యవస్థితములై యుండినందున విగత ధార్మిక విద్యాలయములను లయము నొందించుట ఋజుమార్గవర్తనులకు శక్యముకాకుండెను. అందుచేత పాఠశాలా కార్యనిర్వాహక సంఘమున కధ్యక్షులయిన మెట్కాఫు దొరగారును సంఘసభ్యులయిన యస్మదాదులును ఏనిధముచేత నైనను పాఠశాలల నన్నిటి నొక్కటిగాఁ జేర్చి యొక్క కార్యనిర్వాహక సంఘముయొక్క యధికారము క్రిందికి, దెచ్చి విద్యను బాగుచేయ వలెనని నిశ్చయించుకొని, ప్రతిపక్ష పాఠశాలలవారు కోరిన నియమములనే యంగీకరించి, వారు చెప్పిన జీతములమీఁద వారి పాఠశాలలలోని యుపాధ్యాయులఁ దీసి కొనుట కొప్పుకొని, వారి పాఠశాలాధికారి యైన యేలూరి లక్ష్మీనరసింహముగారినే ప్రథానోపాధ్యాయ పదమునందు నిలిపి, పాఠశాలలు నన్నిటి నొక్కటిగాఁ గలిపి యొక్క సభవారి కార్యనిర్వాహకత్వము నకు లోఁబఱుపఁ గలిగితిమి.

ఇట్లు కలుపఁబడిన యీ నూతనోన్నత పాఠశాలనిమిత్తము మందిరము కట్టుటకై పట్టణమధ్యమునం దొక విశాల స్థలమును బేర మాడి క్రయనిర్ణయము చేసికొనుటకు సంసిద్ధులమయి యుంటిమి. ఇటువంటి మంచిస్థలము సులభక్రియమునకు పోవుచున్నదని తెలిసి కొని, దానిని తాను సంపాదింపవలెనని నిశ్చయించుకొని, మాసీనుకు తహశ్శీలుదారుఁడుగా నున్న బుద్ధిమంతుఁడు తక్షణమే యాక్షేత్రస్వామిని తనయొద్దకు పిలిపించుకొని, ఆభూమిని తనవారిపేర వ్రాయించుకొనెను. ఆయన శక్తిసామర్థ్యాదుల నెఱిఁగిన మావారందఱును చేతఁజిక్కిన స్థలము పోయినదని విచారించుచు నిరాశులయి, యటువంటి పరిబుద్ధుని హస్తగతమైన భూమియొక్క పునరావాప్తి యసాధ్యమని భావించి, ఉత్తరకర్తవ్యమును నాకు విడిచిపెట్టి యూరకుండిరి. పోయిన భూమిని మరల రాఁబట్టుటకయి యుపాయము నాలోచించి

నే నుపకరగాహిగారి యొద్దకుపోయి మాటాడి యాయనచేత నొత్తుడు కలిగించి పులినోటఁ బడ్డ గోవును విడిపించి తెచ్చిన ట్లానేలను మరల పాఠశాలా కార్యనిర్వాహక సంఘమువారి యధీనమగునట్లు చేసితిని. ఇప్పుడు బోధనకళాశాలా భవనము కట్టబడియున్న స్థల మిదియే.

దుర్బలశరీరుఁడనయ్యు వ్యాధిబాధితుఁడనయ్యు నప్పుడిన్ని విధ ముల పాటుపడఁగలిగిన నేనిప్పుడు తొంటి జవసత్త్వములను గోలుపోయి కోరిక లెప్పటివలెనే యున్నను కార్యములకు సమర్థము గాకయున్న నాప్రస్తుతావస్థను దలఁచుకోఁగా, పూర్వపు వీరేశలింగముగాక తచ్ఛా యావిగ్రహము మాత్రమే నిలిచియున్నదేమో యన్నట్టు తోఁచు చున్నది. తొల్లిటి క్రియాశక్తిలో కొంతయయినను నాకీశ్వరుఁడు మరల ప్రసాదించునుగాక!

ఇన్ని విషయములలోనే నత్యంతోత్సాహముతో పని చేయు చుండిన కాలములో నా యుత్సాహమునకు భంగకరమైన వైపరీత్య మొకటి తటస్థించెను. మిత్రభావముతోనే కాక గురుభావముతో నేను చెప్పినదాని నెల్ల శిరసావహించి చేయుచు, నాకు కుడిభుజమైయుండి నేను పూనిన సమస్త సత్కార్యములలోను తోడుపడుచు, స్వభావ దుర్బలుఁడనైన నన్ను శ్రమపడకుండ సదా కంటిని రెప్పవలెఁ గాచు చు వాగ్దానములుచేసినవారును ప్రతిజ్ఞలు పలికినవారును అందఱును విడిచినను తానుమాత్రము నన్ను విడువకుండిన బసవరాజు గవర్రాజు గారాకస్మికముగా 1888 వ సంవత్సరము జూలయినెల 16 వ తేదీని లోకాంతరగతు లయిరి. అటువంటి సుగుణవిధియైన మిత్రరత్నము యొక్క మరణముతో నాకావఱకున్న కార్యోత్సాహము సగము తగ్గి పోయినది. సదా రోగపీడితుఁడనగుచుండిన నేను చిరకాలము జీవింప ననియు, నేను పూనిన మహాకార్యమును నాయనంతరమునం దాయన ధైర్యోత్సాహములతో నిర్వహించుననియు, నేను దృఢముగా నమ్మి

ముంటికి అట్టి నాయాశ యకాలవినాశము నొందఁగా నేను విరక్తుఁడ
ను, పురపరిపాలకసంఘములోను స్థానికనిధిసంఘములలోను నాసభ్య
పులకు పరిత్యాగ పత్రికలను బంపి తదధ్యక్షులు నన్ను విడువనొల్ల
ఁగ్నను వలదని యాపనులనెల్ల నొక్కమాఱుగా మానుకొంటిని. గవ
ర్నరుజారు తనమరణమునకు నాలుగయిదు మాసములకు ముందొక
నాఁడు నాయొద్దకువచ్చి నాజీవచరిత్రమును వ్రాయుటకయి సాధనముల
నిమ్మని నన్నడిగెను; నేనాయనను నిరుత్సాహపఱచి యిప్పుడాప్రయత్న
మును మాని నామరణానంతరమున నేమైన వ్రాయఁదగియుండినచో వ్రా
యవచ్చునని చెప్పితిని. ఈసంభాషణము జరిగిన కొన్నిమాసములలోనే
నాజీవచరిత్రమును వ్రాయనెంచిన మిత్రుని జీవచరిత్రమును నేనే
యాయ్తున స్మృతిని శాశ్వతపఱుచుటకయి చేయఁబడిన పురమహాజనుల
సభలోవ్రాసి చదువవలసినవాఁడనైతిని. నేను వ్రాసిన సంక్షేప చరి
త్రమువలన నీమహాపురుషుని గుణసంపద కొంతవఱకు తేటపడవచ్చును.
ఈయనస్మృ స్థిరీకరణార్థమయి దాదాపుగా మున్నూఱురూపాయలు
చందాలు చేయఁబడినవి; వేసినవారిలో కొందఱు తక్కు మిగిలిన వారం
దఱును తాము వేసిన చందాలను సంతోష పూర్వకముగా నిచ్చిరి.
వచ్చిన సొమ్ములతో నాది కొంతచేర్చి మున్నూట యేబదిరూపాయలకు
నిజరూపపరిమాణముగల చిత్రాకృతిని వ్రాయించి రాజమహేంద్రపుర
మందిరమునందుఁ బెట్టించితిని. ఎవరివలన మదుద్దిష్ట కార్యనిరంతర
వ్యాప్తియు లోకోపకారమును కలుగునని నేనాశపడియుంటినో యట్టి
వారిలో నకాలమరణము నొందుట కీయన ప్రథములు; ఈయనయనం
తరము నాతరువాత నిరంతరాయముగా నత్యంతోత్సాహముతో
లోకోపకారకార్యమును నడుపుదురని నేను ప్రతీక్షించిన రెండవవార
మున సత్తి రాజు మృత్యుంజయరావుగారును వీరివలెనే యకాలమరణము
నంది నాయాశకు భంగము కలిగించిరి; ఆరంభింపఁబడిన సత్కార్యము

నవిచ్ఛిన్నముగా జరపి లోకమునకు మేలు చేయుదురని నేనాపడిన కడపటివారయిన దేశిరాజు పెదబాపయ్యగారును పయి యిరువు వలెనే యకాలమృత్యుదేవతవాతం బడిరి. వీరు మువ్వురును పట్టుపరీక్ష సిద్ధులు; దేశాభిమాన మాననీయులు; సత్కార్యానుష్ఠాన దీక్షా పరులు; స్వార్థపరిత్యాగులు; పరోపకారరతులు; తాము సత్యము లని నమ్మినవాని నాచరణమునకుఁ దెచ్చుటయం దుత్సాహమును ధైర్య సాహసములును కలిగిన కార్యశూరులు. వీరు మువ్వురును యౌవన మధ్యమున స్వాకృత్యాచరణారంభదశలోనే స్వర్గస్థులయిరి. ఈలోక ములో మంచిపదార్థములు చిరకాలముండవు కాఁబోలును ! ఆహా ! ఈశ్వరేచ్ఛా విచిత్ర ప్రభావముల నెవ్వరు గ్రహింపఁగలరు!

రాజా ఎలక్ట్రిక్ ప్రెస్, రాజమండ్రి.

స్వీయచరిత్రము

రెండవభాగము

మొదటి ప్రకరణము

పురమందిరాదిక నిర్మాణదశ. (1890 మొదలు 1900 వఱకు)

1879 వ సంవత్సరమునందు వితంతువివాహవిషయమున నే నియ్యఁదలఁచుకొన్న కొన్ని యువన్యాసములకు తావొకపట్టున లభింపకపోయినప్పటినుండియు సర్వజనులకు నుపయోగపడెడి యుపన్యాస సభాభవన మొకటి పట్టణమున నుండిన బాగుండునుగదాయన్న సంకల్పముతో తత్సిద్ధి యెట్లు కలుగునా యని యాలోచించుచుంటినిఁ. మా యుత్తరమండలములలో కొంతకాలము పాఠశాలా పరీక్షకులుగా నుండినట్టియు, తెలుఁగుదేశముపయి నధికాభిమానము కలవారయి యుత్తరమండలమునుండి పట్టపరీక్షయఁదును తదభావమున ప్రథమ శాస్త్ర పరీక్షయందును కృతార్థతను బొందినవారిలో నగ్రస్థానమును బడసినవారి కేఁటేఁట బంగారు పతకము నిచ్చుట కేర్పాటుచేసినట్టియు, తరువాత చెన్నపురి రాజధానిలోని పాఠశాలల కెల్ల విద్యావిచారణకర్తయయి యుపకారవేతనమును బడయనున్నట్టియు కర్నల్ మక్డొనల్డుగారిపేర రాజమహేంద్రివరములో పట్టణమందిరమును కట్టింపవలెనని 1880 వ సంవత్సరములో ప్రయత్నించితిని. ఆ సంవత్సర మాగష్టునెల 15 వ తేదిని జరగిన పురజనుల సభలో మక్డొనల్డు దొరగారిపేర పురమందిరము కట్టింప నిశ్చయింపఁబడి, చందాలు పోగుచేయుటకయి యేర్పఱుపఁబడిన సభకు నేను కార్యదర్శిగా నియమింపఁబడితిని. కాగితముమీఁద నేనూఱు రూపాయిలవరకును చందాలుపడినను చాలినంత ధనము వచ్చుజాడ కానరానందున నప్పటి కా కృషి సఫల

మయినదికాదు. అయినను నేను నా యుద్యమము నంతటితో నిచి పెట్టక పట్టణమందిరనిర్మాణమునకయి పురమధ్యమున ధర్మవైద్యా లయవీధియం దొకస్థలమును దామరాజు నాగరాజుగారిపేర కొని యుంచి, శ్రీవిక్టోరియా మహారాజ్ఞిగారి జ్యూబిలీ మహోత్సవ సందర్భ మున 1887 వ సంవత్సరమున చందాలుచేర్చి పురమందిరమును కట్టింప వలెనని మరల ప్రయత్నముచేసి యొకసభకూర్చితిని. పురమందిర నిర్మాణార్థమయి శ్రీపిఠాపురరాజుగారు వేయిరూపాయలను దయ చేసిరి; చందాలమూలమున నయిదారునూరులు పోగయినవి. మందిర నిర్మితికయి పలుమాఱు సభలు చేయఁబడుచు వచ్చినవి. ఈసభల లో పట్టుమని పదిరూపాయ లియ్యి సాహసింపని యుదారపురుషులు నేను కష్టపడి తిరిగి వార్యించితెచ్చిన భవనాకృతిలో లోపము లెంచు చు లక్షరూపాయలు వ్యయపెట్టి దివ్యభవనము కట్టింపవలెనని కొంద ఱును, నేను కొన్నస్థలము బాగులేదని దోషములెన్నుచు జనోద్యాన ముగా నుపయోగింపఁదగిన సుందర విశాలస్థలమును పురమధ్యమున సంపాదింపవలెనని కొందఱును, ఆచరణసాధ్యములు కాని చిత్రవిచిత్రా భిప్రాయముల నియ్యఁజొచ్చిరి. ఈప్రకారముగా రెండుసంవత్సరములు సభలు జరగినపిమ్మట వృథాకాలహరణమగుట తప్ప నిట్టి సభలవలన కార్యము కలుగఁబోదని నేను తలఁచి, ఒకనాఁటి పురమహాజనుల సభలో నాయభిప్రాయమును వెల్లడించి 1889 వ సంవత్సరము మార్చి నెల 26 వ తేదిని ముద్రితమైన యీ కిందిలేఖను చందాదారులకుఁ బంపితిని.—

"Sir, I beg to inform you that, from my experience of the last ten years during which I have been working to secure a public hall for our town, I have had ample reasons to believe that there are no chances of our Town Hall ever coming into existence by means of public subscriptions and that I have therefore made up my mind to have the Hall built at my own expense

(independantly of public subscriptions) in the site opposite to the Town School by the Hospital Road which I already purchased with my own money for the purpose. I am now prepared to devote the sale proceeds of my books and any remunerations that I may get in case of my being made an examiner in connection with University or other examinations, to the construction of the Town Hall for the speedy completion of which I intend raising loans. After completion of the building and discharge of all the debts contracted for this purpose, I will hand over the building for use of the Rajahmundry public to committee of respectable townsmen, reserving to myself the right of using the Hall for my lectures and weekly, fortnightly or monthly meetings organized by me in preference to those of others who may wish to have their lectures and meeting on the same day and at the same time. But I now promise that I will gladly place the Hall at the disposal of the Rajahmundry public without claiming any right whatever for myself, if any gentlemen come forward to pay me all the moneys I spend and the debts I contract for the construction of the Hall on the condition of placing the Hall in charge of a committee consisting of at least half a dozen respectable townsmen for the use of the Rajahmnndry public without distinction of caste or creed. I gave out my intentions to the audience of a public meeting held on Sunday last in the Vizianagaram Maharajah's Girl's School to the same effect.

ఇదివరకు పదిసంవత్సరాలనుంచి చేస్తూవున్న ప్రయత్నములను బట్టి చూడగా చందాలమూలంగా శీఘ్రకాలంలో టవున్ హాలు కట్టించడం సాధ్యమయ్యేటట్టు నాకు కనపడడంలేదు. అందుచేత యేవిధమైన కమిటీలతోటిన్నీ చందాలతోటిన్నీ సంబంధం లేకుండా నేనే స్వయంగా ఆపనికి పూనుకోవడానికి నిశ్చయించుకొన్నాను. ఆసుపత్రి వీధిని టవున్ సూ్కలు కెదురుగా నాళమువారి స్థలముకు పక్కను నేను దామరాజు నాగరాజుగారివద్ద టవునుహాలు నిమిత్తం నాస్వంత సొమ్ముతో కొన్నస్థలంలో కొంతసొమ్ము బదులుచేసిన్నీ, నావు స్తకాల అమ్మకమువల్లనున్నూ నేను యెప్పుడైనా యేవరీతులోనైనా యజ్ఞా

మినరు కావడం తటస్థించేపక్షమున దానివల్లనున్ను వచ్చేసొమ్ముల పెట్టినీన్ని టవునుహాలు కట్టించి, నే నప్పుడప్పుడు ఇచ్చే వుపన్యాసముల కున్ను వారానికి వకసారిగాని పక్షానిక్కైనా నెలక్కైనా ఒకసారిగాని నేను యేర్పరచబోయే సభలకున్ను అడ్డము రాకుండావుండే పద్ధతి మీద దానిమీదవుండే బాకీలన్నీ తీరినతరువాత తగిన కట్టుదిట్టముల తో వకకమిటీని యేర్పరిచి యీపురమహాజనుల వుపయోగము నిమి త్తమై హాలును వారి అధీనముచెయ్యనుద్దేశించుకొన్నాను. యీలో వుగా యెవరైనా తగు మనుష్యులు టవునుహాలు నిమిత్తమై నేను చేసిన ఋణములనున్ను నేను ఖర్చుపెట్టిన సొమ్మునున్ను నాకు ఇచ్చి వేసి, యీ మందిరమును జాతిమతభేదము లేకుండా పురజనుల కంద రికీ వుపయోగపడేలాగున అధమం ఆరుగురు పెద్దమనుష్యులకు తక్కువ కాకుండా వుండే కమిటీవారి వశంలో వుంచడానికి పూచీపడేయెడల, యేవిధమైన స్వాతంత్ర్యములనున్ను నేను కోరకుండా యీ హాలున్ను స్థలమున్ను నేను వారి స్వాధీనం చెయ్యగలవాడను. కాబట్టి యీసంగ తులను మీకు విశదపరిచినాను. ఈ సంగతులనే మొన్న ఆదివారం నాడు విజయనగరం మహారాజులంగారి బాలికాపాఠశాలలో జరగిన పబ్లీకు మీటింగులో సభికులకు విన్నవించి యున్నాను.

I beg to remain, Sir,
Yours faithfully,
K. VEERASALINGAM."

Rajahmundry,
26th March 1889, Tuesday

ఈప్రకారముగా సభతోడి సంబంధమును వదల్చుకొని రెండు మూడు వేల రూపాయలతో నొక చిన్నమందిరమును కట్టింపవలెనని పని కారంభించితిని. ఇంతకు ముందును మిత్రభావముతో నాకు కావ లసినప్పుడెల్లను వడ్డిలేక బదులిచ్చుచుండినట్లే యీపురమందిరముకొ కును న్యాపతి సుబ్బారావు పంతులుగారు నా కేనూఱు రూపాయలు బదు లిచ్చిరి; నా శిష్యుడైన యింకొక మిత్రుడు డజ్జరపు వీరయ్య

రు రెండు సంవత్సరములలో తీర్చు పద్ధతిమీాద ననూ్నఱు రూపాయలను వడ్డి లేకుండ బదు లిచ్చిరి. ఈ రు. 900 ల తోను నావద్దనున్న రూపాయలతోను ఇటుకలు కట్టలు మొదలయినవి సాధ్యమైనంత చౌకగాకొనుచు పనివాండ్రినుబెట్టి నేనే యొద్దనుండి పనిచేయించు చుంటిని. ఈ విషయములో నా కీశ్వరసాహాయ్యము ముఖ్యముగా ననుగ్రహింపఁబడినది. క్రిందటి సంవత్సర మేనూఱు రూపాయల పుస్తకములే నావి యమ్ముడు పోయినను పనికిఁబూనిన యీ సంవత్సరమునందు పుస్తకవిక్రయమువలన వేయి రూపాయల కంటె నధికముగా వచ్చినవి; నేను కోరకయే యీ సంవత్సరమున నన్ను సర్వకలాశాలవారు పరీక్షకునిగా నియమించిరి; చెన్న రాజధానీ విద్యాప్రచారణకర్తగారు నన్ను మధ్యమపాఠశాలా పరీక్షకునిగా నేర్ప ఱిచిరి. ఈశ్వర ప్రేరణముచేతఁగాక యివియన్నియు నయాచితముగా చేకూరుట యెట్లు సంభవించును? మంచికార్యములకెల్లను దేవుఁడు తోడుపడు ననుటకు లేశమును సందేహములేదు. ఈ ప్రకారముగా నే నెదురుచూడని ధన ప్రాప్తికలుగఁగా, మూడువేలతో ముగింపవలె ననుకొన్న మందిరమును పెంచి పెద్దదానినిజేసి యేడువేల రూపాయలు దాని నిమిత్తమయి వ్యయపెట్టితిని. ఈ పురమందిర నిర్మాణములో నాకు సాయముచేసిన పయి యిరువురు మిత్రులకును ఇతర మిత్రుల కును నా కృతజ్ఞతను దెలుపవలసి యున్నది. నాళము కామరాజుగారు పురమందిరము యొక్క తూర్పుభాగమున కట్టఁబడిన పరనమందిరము నిమిత్తమయి తమ స్థలములోనుండి ముప్పదినలువది గజముల స్థలము నుచిత్తముగా నిచ్చిరి; ఖాజా అహమదల్లాఖాక్ సాహేబుగారు కట్టలు కోయించుకొనుట మొదలయిన పనుల కుపయోగించుకొను నిమిత్త మయి తమ స్థలములో తావిచ్చిరి; మామిడి రామస్వామిగారును జూపూడి రామానుజముగారును తాము విశేషలాభము నపేక్షింపక

యితరుల కమ్మెడుదానికంటె తక్కువవెలకు నాకు కొన్ని ఇప్పించి దొమ్మ్మగూడెపు కలపవర్తకులైన జాకపీటర్సనుగారును కోట్ల పోతన్న గారును జోగా చిన వెంకటస్వామిగారును నాయొద్ద మూల్యము గైకొనక యొక్కరొక్కరై దేసి కట్టల నిచ్చిరి; పురమందిరము నిమిత్తమయి కావలెనన్న నెక్కువవెల యడుగుదురన్న హేతువుచేత దామరాజు నాగరాజుగారిపేర కొన్నస్థలమును తనకే యుంచుకొని దానిలో కొట్లు కట్టింపవలసినదని బంధువులును తమ కమ్మినపట్టీమున కొన్నదాని కంటె నైదురెట్ల ధన మిచ్చెదమని మిత్రులును ప్రోత్సాహపఱిచినను వినక యాయన నాపేర వ్రాసియిచ్చిరి; నేను కొన్నస్థలమునకు వెనుక నున్నస్థలమును పురమందిరము నిమిత్తమయి తన పేరఁగొని బసవరాజు గవర్రాజుగారింతలో కాలధర్మము నొందఁగా గవర్రాజుగారిభార్య లక్ష్మీదేవమ్మగారు కొన్న నూటయేఁబదిమూడు రూపాయలకే నాకా స్థలము నిచ్చెను. ఈ ప్రకారముగా నప్పుడప్పుడు కొనుచువచ్చిన స్థల ములకయి వ్యయపడినది రు 655-8-0లు; మందిర నిర్మాణమునకు వ్యయపడినది రు 5149-15-3లు; తరువాత పఠనమందిరమును బిల్లి యర్డుగదిని దానితోఁజేర్చి కట్టుటకయి వ్యయపడినది రు1269-0-0లు; మొత్తముమీఁద నేను పురమందిర నిర్మాణార్థము కర్చుపెట్టిన మొత్తమంతయు రు 7072-7-3 లు. ఇందు నిమిత్తము నే నితరులవ లన నేమియుఁ గైకొనకుండునట్లేర్పఱుచుకొన్నను దొమ్మ్మగూడెపు కలప వర్తకులవలన మున్నూఱు రూపాయలు వెలచేయు పదునేను కట్టలు ధర్మార్థముగా పుచ్చుకొనవలసి వచ్చినది. పటలబంధనముల (Trusses) నిమిత్తమయి కావలసిన పొడుగయిన టేకుకట్టలు రాజమ. హేంద్రవరములో దొరకకపోయెను. అవి కట్టలకు జన్మస్థానమయిన బస్తరులోను దొమ్మ్మగూడెములోను దొరకునని తెలియవచ్చినందున అట్టి కట్టలనుకొని పంపవలసినదని నా శిష్యులును భద్రాచలము తహ

దువజీరుద్దీన్ సాహేబుగారిపేర ప్రాసితిని.
త్తర ప్రత్యుత్తరములు నడచిన యనంతరము
ు తాలూకాలోని కూనూరునుండి 1889సం॥
సిన యుత్తరములోని కొన్ని వాక్యముల నిందు

.he Buster Tahsildar Mr. Chintaman Rama-
.r best to buy same timber at Dommugudem and
on to you. There are some logs at Dommugudem now
, say the timber cannot now be taken down the river ow-
, to the difficiency of water in the river. I herewith send you
.ree letters to the addresses of

1. Nalam Kamaraja Garu
2. Alapati Bhaskarramiah Garu and
3. Joga Venkataswami

at Rajahmundry, given by the following Shaukars. *viz.*,

1. John Paterson
2. Kotla Potanna and
3. Joga China Venkataswami.

These Shaukars have some timber of their own for sale at Rajahmundry with their agents at Rajahmundry named above. I hope you will get the fifteen logs of the description you mentioned in your letter soon after you send these letters to the addressess. You can select the best logs from the lots. Myself and Mr. Ramachender asked the Dommugudem Shaukars to take from you the reasonable price for the logs, but your good reputation is such that the Shaukers refuse to take money from you and they say they contribute this timber towards the charitable purpose you have undertaken. I can say I have used no infiuence at all in this affair and I have thought it would be a great discourtesy to refuse the subscription they willingly offer for the construction of the Town Hall which is but a building for the use of the general public."

(నేనును బస్తరు తహశ్శీలుదా రయిన చింతామణి రామచం
దర్ గారును దొమ్ముగూడెములో కట్టిలుకొని మీకు పంపుటకు సాధ్య

మైనంత ప్రయత్నము చేసితిమి. ఇప్పుడు దొ
కట్టలున్నవిగాని, నదిలో నీరు తక్కువగా న
నుండి యిప్పుడు కట్టలు తీసికొనిపోవుటకు వీ
రాజమహేంద్రవరమునం దున్న 1. నాళము క
పాటి భాస్కరరామయ్యగారు, 2. జోగా వెంక
మునకు ఈక్రింది సాహుకార్లనఁగా జాన్‌పీటర్స్
జోగా చినవెంకటస్వామి యిచ్చిన మూడుత్తరములను
పంపుచున్నాను. పైని చెప్పఁబడిన రాజమహేంద్రవరములోని
యేజెంట్లవద్ద అమ్మకము నిమిత్తము ఈ సాహుకార్లు తమ కలపనుంచి
యున్నారు. మీయుత్తరములో మీరు వివరించినరీతి 15 కట్టలును
మీ రీ యుత్తరములను చిఱునామాదారులకు పంపినతోడనే మీకు
లభించునని నమ్ముచున్నాను. రాశిలోనుండి మీరు మంచికట్టల నేరుకో
వచ్చును. కట్టలకు న్యాయమైన వెలలను మీయొద్దనుండి వుచ్చుకో
వలసినదని నేనును రామచందర్‌గారును దొమ్మ్మగూడెపు సాహు
కారుల నడిగితిమికాని మీ మంచిపేరు ఎక్కువదై నందున సాహు
కారులు మీవద్దనుండి సొమ్ము వుచ్చుకొనుట కంగీకరింపలేదు. మీరు
వూనిన ధర్మకార్యము నిమిత్తమయి తా మీ కలప నిచ్చెదమని వారు
చెప్పుచున్నారు. ఈ వ్యవహారములో నేనెంతమాత్రమును నాయధి
కారము నుపయోగింపలేదని నేను చెప్పఁగలను. మహాజనోపయోగార్థ
మయి కట్టఁబడుచున్న పురమందిరము నిమిత్తమయి వారు హృదయ
పూర్వకముగా నియ్యవూనిన సాయమును నిరాకరించుట గొప్పయ
మర్యాదగా నుండునని నేను తలఁచియున్నాను.)

మాకు కావలసినరీతి కట్టలు వేఱొకచోట దొరకనందున నేనా
కట్టల నంగీకరింపవలసిన వాఁడ నయితిని. తన యధికారము నెంత

మాత్రము నుపయోగింపలేదని నామిత్రుడు చెప్పుచున్నను, ఆకలప వర్తకులు తమ తహశ్శీలుదారుని జూచి యిచ్చియుందురుగాని యాకట్టి లను నన్నుచూచి యిచ్చియుండరు. ఇట్లు సాయముచూపిన నానెయ్యూడైన సయ్యదు వజీరుద్దీన్ సాహేబుగారియెడల నేనెంతయు కృతజ్ఞుడనయి యుండవలెను. 1890 వ సం॥ అక్టోబరు నెలలో దానినితెలిచి గృహప్రవేశోత్సవ సమయమునందు ప్రస్తుతము చెన్నపురిరాజధానీ రాజకీయశాస్త్ర పాఠశాలలో సంస్కృతోపన్యాసకులుగా నున్న రావుబహద్దరు రంగాచార్యులు (ఎమ్-ఏ.) గారు నన్నుగూర్చి యింగ్లీషున 23 వ తేది నొక యుపన్యాస మిచ్చిరి. అటు తరువాత కలకత్తాలోని సాధారణ బ్రహ్మసమాజ ప్రధానబోధకులైన పండిత శివనాథ శాస్త్రి (ఎమ్. ఏ.) గారు రాజమహేంద్రివరమునకువచ్చి నవంబరు నెల 15 వ తేదిని నన్నుగూర్చి కొంతచెప్పి, పురమందిరములో రాజమహేంద్రిపురవాసు లప్పటినుండి నిరాటంకముగా సభలు మొదలయినవి చేసికోవచ్చునని ఘోషించిరి. తరువాత శాస్త్రిగా రాదినముననే యొకటియు మఱునాడొకటియు పురమందిరములో రెండుపన్యాసములుచేసి పోయిరి. పయి యిరువురు నన్నుగూర్చి చెప్పినదానిలో నాస్తోత్రిపాఠములు తప్ప విశేషాంశము లేవియు నుండవు గనుక వాని నిచ్చట వివరించుట యనావశ్యకము. 1896 వ సంవత్సరాంతముతో పట్టణమందిర నిర్మాణవిషయమున నేను చేసిన ఋణములన్నియు పూర్ణముగా తీఱిపోయినవి. మందిరమునకు నాపేరు పెట్టవలసినదని కొందఱును, నేనుకూడ ధర్మకర్తగానుండుట యావశ్యకమని కొందఱును, నాతోడ జెప్పిరికాని వారి మాటవినక నేను చెన్నపురికి పోవుటకుముందు 1897 వ సంవత్సరము డిసెంబరు నెలలో నే నీకిందిప్రకారపత్రిక (Trust Deed)ను వ్రాసి లేఖ్యారూఢము చేయించి ప్రకారము ధర్మకర్తల కొప్పగించి పోయితిని.

"Rajahmundry Town Hall Trust Deed.

బ్రాహ్మణుఁడను, లేటు కందుకూరి సుబ్బారాయఁడుగారి కుమారుఁడను, ప్రస్తుతము రాజమహేంద్రివరము కాలేజిలో ప్రథమ పండితుఁడను, అయిన కందుకూరి వీరేశలింగ మనునేను

1. శ్రీరాజా కొచ్చెర్లకోట రామచంద్ర వేంకట కృష్ణరావు గారు.
2. ది ఆనరేబిల్ న్యాపతి సుబ్బారావు పంతులుగారు, బి. ఎ., బి. యల్.
3. నేతి వేంకట సోమయాజులుగారు.
4. చిత్రివు వేంకటాచలముగారు, బి. ఎ., బి. యల్.
5. గోపిసెట్టి నారాయణస్వామి నాయుఁడుగారు, బి. ఏ.
6. నాళము పద్మనాభముగారు, బి. ఏ.
7. ఖాజా అహమ్మదుల్లాఖాన్ సాహేబుగారు.
8. మంతపూడి కామేశ్వరరావుగారు, బి. ఏ.
9. కొటికలపూడి రామేశ్వరరావుగారు.
10. రెబ్బాప్రగడ పాపయ్యగారు.
11. శ్రీరాజా కంచుమర్తి వేంకటసీతారామచంద్రరావుగారు
12. అమెరికన్ లూథరన్ మిషన్ సీనియర్ మిషనేరీ.
13. జ్యూబిలీపబ్లిక్ లైబ్రేరీ రీడింగురూము సెక్రటరీ.

అను మిమ్మ్ల ట్రస్టీలనుగా నియమించి, ఆనుపత్రిరోడ్డున దక్షిణ పార్శ్వమునందు నేను స్థలముకొని నాసొంతసొమ్ముతో కట్టించిన టౌన్‌హాలును, దానితోఁ జేరిన స్థలమును, ౧౮౯౭ వ సంవత్సరము డిసెంబరునెల ౧ వ తేదికి సరియైన హేవిళంబ నామసంవత్సర మార్గ శుద్ధ ౮ బుధవారమునాఁడు దిగువ నుడాహరింపఁబడిన షరతులఁ

రముగా మీ యావజ్జీవమును వ్యవహారము జరుపుచుండుటకయి మీ కధికారమిచ్చి యీహద్దులమధ్యస్థమైన స్థలమును దానిలోఁ గట్టింపఁ బడిన పురమందిరమును మీస్వాధీనము చేయుచున్నాను.

హద్దులు.

మొదటి పరితి - (కౌఁహాలున్న భాగము.)

ఉత్తరము—ఆసుపత్రిరోడ్డు.

తూర్పు—నాళము కామరాజుగారిచ్చిన స్థలములోఁ గట్టఁబడిన బిల్లియర్డు లైబ్రేరీ రూములు.

దక్షిణము—బసవరాజు గవర్రాజుగారు నానిమిత్తము రహిమాఁ బేగువద్ద కొన్న స్థలము.

పడమట—పూర్వము రహిమాఁ బేగు క్రిందనుండిన దారి కుపయోగించు స్థలము. దామరాజు నాగరాజుగారివద్ద నేను కొన్న యీ ప్రతి తూర్పు పడమరలు 27 గజములు, ఉత్తరదక్షిణములు 18 గజములు, వెరసి 486 చదరపు గజములు.

రెండవ ప్రతి.

ఉత్తరము—కౌఁహాలుస్థలము

తూర్పు—నాళము వారియొక్కయు ముత్తంగి వారియొక్కయు కాలీస్థలము.

దక్షిణము—రహిమాఁ బేగువద్ద నేనుకొన్న కాలీస్థలము.

పడమట—దారికిందఁ వదలిపెట్టఁబడిన స్థలము.

లేటు బసవరాజు గవర్రాజుగారు నాతరపున కౌఁహాలు నిమిత్తము తమపేర కొన్నట్టియు, ఆయనభార్య తరువాత నాపేర వ్రాసియిచ్చినట్టియు, ఈ పరితి తూర్పు పడమరలు 27 గజములు, ఉత్తర దక్షిణములు 14 గజములు, వెరసి 378 చదరపు గజములు.

మూడవ ప్రతి.

ఉత్తరము—బసవరాజు గవర్రాజుగారు నానిమిత్తము కొన్న స్థలము.

తూర్పు—ముత్తంగి వారిస్థలము.

దక్షిణము—ముత్తంగి వారియొక్కయు చాకలివాండ్ర యొక్కయు స్థలము.

పడమట—ఖాజీ దాదాసాహేబుగారు మొదలైనవారి కాలీ స్థలము.

18 గజములపొడవు సర్వస్వతంత్రములతోను, 13 గజముల పొడవు కొన్ని షరతులతోను, రహీమాబీగువద్ద నేను కొన్న యీప్రతి తూర్పు పడమరలు 31 గజములు, ఉత్తరదక్షిణములు 18 గజములు, వెరసి 558 చదరపు గజములు.

నాలవ ప్రతి.

ఉత్తరము—ఆసుపత్రిరోడ్డు.

తూర్పు—నాళమువారి స్థలము.

దక్షిణము—ముత్తంగివారి స్థలము.

పడమట—బౌఖాలును స్థలమును.

నాళము కామరాజుగారు బౌఖాలున కిచ్చినట్టియు, ఇప్పుడు బిల్లియర్డు లైబ్రేరీరూములు కట్టబడినట్టియు, ఈప్రతి తూర్పు పడమరలు 8 గజములు, ఉత్తరదక్షిణములు 20 గజములు, వెరసి 160 చదరపు గజములు.

అయిదవ ప్రతి.

ఉత్తరము—ఆసుపత్రి వీధి.

తూర్పు—ప్రార్థనసమాజమందిరమును గవర్రాజుగారు కొన్న స్థలమును.

పడమట—ఖాజీదాదా సాహేబుగారు మొదలైనవారి కాలీ స్థలము.

మార్గముక్రింద నుపయోగపడెడి యీప్రతి తూర్పుపడమరలు 4 గజములు. ఉత్తరదక్షిణములు 32 గజములు, వెరసి 128 చదరపు గజములు.

1. ఈ స్థలములలో మొదటిప్రతిలోను నాలవప్రతిలోను నా సొంత సొమ్ముతో కట్టించబడిన హాలును బిలిడుర్డు లైబ్రీరీకూము లును కలిసి రాజమహేంద్రపురమందిరము (Rajahmundry Town Hall) అని పిలువబడ వలెను.

2. హాలుకు పడమటివైపున నున్న మెట్లదారియు, దానితో జేరి గ్యాలరీలకు వెళుక నున్నగదియు, ఆగదితో జేరిన (మేడమెట్లున్న) వసారాయును, ఔనుహాలునకు ప్రార్థనసమాజ మందిరమునకును ఉమ్మ డిగానుండి రెంటికిందను వాడుకలో నుండవలెను.

3. ప్రార్థనసమాజ మెప్పుడయినను లేకపోవుట తటస్థించిన పక్ష మున, పార్థనసమాజమునిమిత్తము కట్టబడి దానియుపయోగములో నున్న పడమటిభాగమందలి హాలును దానిపైనున్న మేడయును ఔన హాలులో భాగముగానెంచబడి దాని యుపయోగము క్రిందనుంచ బడవలెను. అప్పుడు ప్రార్థనసమాజమందిరపు ట్రస్టీలలోని పెద్దాడ సాంబశివరావు బి. ఏ., బి. యల్. గారును, గోపేటి కనకరాజు బి. ఏ. గారును, ఆ ఔన హాలు అడిషనల్ ట్రస్టీరీలుగా జేర్చుకొనబడవలెను. ఒకసారి పోయిన తరువాత మరల నెప్పుడయినను పార్థనసమాజ మను పేరితోగాని బ్రహ్మసమాజ మనుపేరితోగాని (యవతారాదుల యర్చ నయు విగ్రహారాధనమునులేని) యేకేశ్వరమానసికోపాసనముగల పరి శుద్ధాస్తిక సమాజమేర్పడిన పక్షమున, ఆభాగము మరల దానికింద నుపయోగ పడుచుండవలెను.

4. సమస్తవిషయములలోను జ్ఞానాభివృద్ధి కలుగుటకును నీతి మతకులాచారముల యందలి మూఢవిశ్వాసములు తొలఁగుటకును నీతి పెంపొందుటకును దుర్నీతి దురాచారములు తొలఁగుటకును నీతి మతశాస్త్ర రాజ్యాంగవిషయములలో గుణదోషవిచారము చేయుటకును అనుకూలములైన యుపన్యాసములు పరిసంగములు వాదములు మొదలైనవానికొఱకును, మహనీయులను సత్కరించుట కొఱకును, దేశాభివృద్ధికిని తోడ్పడు కృషికొఱకును, జనులసంతోషమునకును, వినోదమునకును, జరగెడి యాటపాటల కొఱకును, జనోపయుక్తములైన సమస్తేతరకార్యముల కొఱకును, హిందువు, యూరపియను క్రైస్తవుఁడు, మహమ్మదీయుఁడు, బ్రాహ్మణుఁడు, శూద్రుఁడు అను నిట్టి భేదభావములేక యెల్లజాతులవారును, సర్వమతములవారును సభలు మొదలైనవి చేసికొనుటకే మందిరము ఉపయోగపడవలెను.

5. దుర్నీతిని పోత్సాహపఱచునట్టికాని జాతిమతద్వేషములను పురికొల్పునట్టికాని రాజభక్తిని పోఁగొట్టునట్టికాని పరితపత్తులను వారిగౌరవాస్పదులను దూషించుట కేర్పడినట్టికాని సంఘసంస్కారాదుల నిమిత్తము పాటుపడువారిని బహిష్కరించుటకొఱకుద్దేశింపఁబడునట్టికాని సభ లిందు జరగఁగూడదు.

6. అవయవాదులతో సంబంధించిన యుత్సవములు, భజనలు, విగ్రహపూజలు, వేశ్యల యాటపాటలు, జారిణులువేషములు వేయు నాటకాదులు, సురాపానాదులుగల విందులు, ఇందు జరపఁగూడదు.

7. ఈ హాలునందు సత్కార్యములను జేసినవారియొక్కయు సద్వర్తనముగలవారియొక్కయు పటముల నుంచవచ్చును. మతముతో సంబంధించినట్టి కాని వేఱువిధమైనట్టికాని బూతుబొమ్మలను దిగంబర రూపములను నిందు పెట్టఁగూడదు.

8. ఇక్కడ సంగీతము మొదలైన కళలను విద్యలను ప్రోత్సాహపఱుచుటకు సభలుచేయవచ్చును. అయినను స్వలాభమునిమిత్త మాడునాటకాదుల కీ హాలు నియ్యఁగూడదు.

9. ఇక్కడకువచ్చి చదువుకొను వారి కంగఱకు నుపయోగపడుచు జ్యూబిలీలై బ్రేరీ రీడింగురూము స్థిరముగా ఔఁహాలులో నుంచఁబడుటకు వెనుక నేర్పఱిచిన షరతులను ట్రస్టీలు చెల్లింపవలెను.

10. ప్రార్థన సమాజమందిర మే హేతువుచేతనైన ననుకూల పడకయు మఱియొక స్థలముదొరకకయు నిక్కడనేచేయవలెనని కోరినప్పుడు వితంతు వివాహములను జరపుకొనుటకు వివాహదినమున నీహాలునియ్యవలెను.

11. ప్రార్థన సమాజమని కాని బ్రహ్మసమాజమని కాని వ్యవహరింపఁబడు పరిశుద్ధాస్తిక మతవిశ్వాసముగల (ప్రార్థనమందిరములో నుండు) సమాజము వారుచేయు విశేష సభలకును సంవత్సరోత్సవమునకును హాలునిచ్చుచుండ వలెను. ఆ దినములలో వేఱు సభల నిమిత్తమయి యితరులు కోరినపక్షమున హాలు నియ్యఁగూడదు.

12. బిల్లియర్డు టేబిలు ఔనుహాలులోనే యుంచఁబడి దాని నిమిత్త మయి కట్టఁబడినగది టేబిలున్నంతవఱకు దానికొఱకే యుపయోగించఁబడవలెను.

13. ప్రజల యుపయోగార్థముగా రెండుమాసముల కొకసారి యైనను తప్పక యిందొక యుపన్యాసము జరగుచుండునట్లు ట్రస్టీలేర్పాటు చేయవలెను.

14. వీధివైపుననున్న యాఱుకొట్లమీఁదను వచ్చెడియద్దెలో నాలవ వంతుకు మించకుండ మరమ్మతునిమిత్త మవసరమువచ్చినప్పుడు ప్రార్థన సమాజ మందిరపు ట్రస్టీల కిచ్చి తక్కిన మూఁడువంతులును

కౌఁసిళ్ళు మరమ్మతు నిమిత్తము ట్రస్టీ లుపయోగ పఱుచుచుండ వలెను.

15. ఈ మందిరమునుగాని కొట్లనుగాని దొడ్డినిగాని దీనితోఁ జేరిన మఱి యేభాగమునుగాని ట్రస్టీలెప్పుడును విక్రయింపఁగూడదు; తాకట్టుపెట్టఁగూడదు? మఱి యేవిధముగాను అన్యాక్రాంతము చేయఁగూడదు. ట్రస్టీలు మందిరము నంతనుగాని కొంతభాగమునుగాని తమ సొంతపనుల కుపయోగించుకోఁగూడదు; అట్టి సొంతయుపయోగము నిమిత్త మద్దెకుఁగాని వేఱువిధముగాఁగాని యితరుల కియ్యఁగూడదు. ఆవశ్యకములైన మార్పులను అభివృద్ధులను జేయవచ్చును.

16. ట్రస్టీలలో నొక క్రైస్తవుఁడును, ఒక మహామ్మదీయుఁడును, ఒక వైశ్యుఁడును, ఒక శూద్రుఁడును, ఎల్లప్పుడు నుండవలెను.

17. ట్రస్టీలలో నెవ్వరైనను, ఎప్పుడైనను, ట్రస్టీగానుండుట కిష్టములేనియెడల మానుకోవచ్చును. మరణమువల్లఁగాని మానుకొనుటవల్లఁగాని మఱియొక విధముగాఁగాని ట్రస్టీలలో కాలీలువచ్చినప్పుడు ప్రార్థనసమాజమందిరపు ట్రస్టీలలోని గ్రాడ్యూయేట్లలోనుండి యొకరిని, కౌనుహాలులోనుండు జ్యూబిలీ రీడింగురూము మెంబర్లలోని గ్రాడ్యూయేట్లలోనుండి యొకరిని, ఈప్రకారముగా వంతువరుసను (Alternately) మార్చి మిగిలిన ట్రస్టీలు బ్యాలెట్టు మూలమున కాలీలు పూర్తిచేయుచుండవలెను. కాలీలు వచ్చినప్పుడెప్పుడయిన కౌనుహాలు ట్రస్టీలలో మహామ్మదీయుఁడైనను క్రైస్తవుఁడైనను వైశ్యుఁడైనను శూద్రుఁడైనను లేకపోవుట తటస్థించినపక్షమున, ఆ యాత్తరగతిలో గ్రాడ్యూయేట్లు దొరకనియెడల నేతరగతిలో కాలీవచ్చునో యాత్తరగతిలోని తగుమనుష్యుని ప్రార్థనసమాజ మందిరపు ట్రస్టీలలోనుండియు వారిలో లేని యెడల జ్యూబిలీ రీడింగురూము మెంబర్లలో నుండియు వారిలోను లేనియెడల నితరులలోనుండియు గ్రాడ్యూయేట్లు కాని వాని

నైనను ట్రస్టీగా బ్యాలెట్టుమూలమున తక్కిన ట్రస్టీలేర్పాటుచేయ వలెను. దేశాభిమానమును పరోపకారచింతయు స్వకృత్యనిర్వాహణము నందు శ్రద్ధయుఁ గలవాఁడన్న విశేషహేతువుచేత గ్రాడ్యూయేట్ కానివాఁ డైవ్యఁడైన ట్రస్టీగా నుండుట కర్హుఁడనియు, అట్టివానిని ట్రస్టీగా నియమించుట గ్రాడ్యూయేట్లు నేర్పఱుచుటకంటె నెక్కువ లాభకరముగా నుండుననియు, ట్రస్టీ లభిప్రాయపడెడు పక్షమున అతఁడు ప్రార్థనమందిరపు ట్రస్టీగాని జ్యూబిలీరీడింగురూము మెంబరు గానియైనను కాకపోయినను కాలీ వచ్చినప్పు డట్టి వానిపేరు నాకుఁ దెలియఁజేసి ట్రస్టీలు నా యనుమతిమీఁద నా జీవితకాలములోమాత్ర మట్టివానిని ట్రస్టీగా వేసికొనవచ్చును. కాలీలు పూర్తిచేయుటకొఱకు జరగెడి మీటింగులో గ్రామములో నుండని ట్రస్టీలుప్రతినిధి (Proxy) మూలమున తమవోటు (Vote) నియ్యవచ్చును. ఈ ట్రస్టుదస్తావేజు రిజిస్టరయిన మూడుమాసముల లోపల నిందలి షరతులకు భిన్నములు గాకుండునట్లుగా తమపనిని నెరవేర్చుట కావశ్యకములైన నిబంధన లను ట్రస్టీలు చెయ్యవలెను. ట్రస్టీలు సభచేసి కార్యదర్శి (Secretary) నేర్పఱుచుకొను నంతవఱకును చిత్రపు వేంకటాచలముగారిని కార్యద ర్శిగా నేర్పఱుచుచున్నాను.

18. ఎప్పుడైనను వరుసగా (Continuously) రెండుసంవత్సర ములవఱకును దాముచేయవలసిన పనులను వేనిని చేయకయు, ఇందలి షరతులకు విరుద్ధముగా ప్రవర్తించియు, ఆవశ్యకమైనప్పుడు మరమ్మ తులు చేయింపకయు, ఉపేక్షచేసిన పక్షమున ట్రస్టీలను తొలఁగించి మందిరమును దమస్వాధీనముచేసికొని పూర్వోక్తములయిన షరతులను చెల్లించుచు పురజనుల యుపయోగము నిమిత్తము ట్రస్టీలుగానుండి వ్యవహరించుట కయి లోకల్ ఫండు బోర్డువారికిఁగాని రాజమండ్రీ మ్యూనిసిపాలిటీ వారికిఁగాని తమ కుచితమని తోఁచిన యితరసంఘము

నేర్పాటుచేసి దానికిఁగాని హాలును ఒప్పగింత పెట్టుటకయి గవర్న మెం టువారి కిందుమూలమున నధికారమిచ్చుచున్నాను.

ఈ పయిని వివరింపఁబడిన షరతులకు లోఁబడి యిందులోఁ జెప్పఁబడిన హద్దులమధ్యస్థమయి యేడువేల రూపాయల వెలచేయు నించుమించుగా 1720 చదరపు గజములుగల స్థలమును దానిలోఁగట్ట బడిన హాలును బిల్లియర్డురూమును లైబ్రేరీరూమును కొట్లను మార్గము లను ఫలవృక్షములను సమస్తమును మీస్వాధీనముచేసి, వీనితో సంబం ధించిన దస్తావేజులను మీకిచ్చివేసి, నాకుఁగల హక్కును బాధ్యతను సంబంధమును ట్రస్టీలయిన మీకిందుమూలమున సంక్రమింపఁ జేయు చున్నాను.

రాజమహేంద్రవరము,
2వ డిసెంబరు 1897 సం॥

కందుకూరి వీరేశలింగము."

పురజనుల యుపయోగార్థము పురమందిరమును నేను కట్టించి యియ్యఁదలఁచి నప్పుడు సంతోషించి పురజనులందఱును నాకు తోడు వడి యుందురని మీరనుకోవచ్చును. మాపట్టణ మట్టిపాపము కట్టుకో లేదు. నేను పురమందిరమును కట్టించుటకు ముందే యాస్థల విషయ మయి నాలుగు వ్యాజ్యములు వేయఁబడికొట్టుపడిపోయినవి. నేను నాగ రాజుగారిపేర స్థలమునుకొన్న సంవత్సరమునందే నాకు ప్రతిపక్షియయి వితంతువివాహ విషయమున ఖండనవ్యాసములు వ్రాయుచువచ్చిన నూరి వేంకటకృష్ణశాస్త్రిగారు మాకుస్థల మమ్మిన మహమ్మదీయుని జ్ఞాతి నొకనిని జేరఁదీసి వానిచేత తనకు స్థలములో భాగ మున్నదని 1884 వ సం॥ 407 నెంబరున సంక్షిప్తాభియోగము (Summary Suit) తెప్పించెను; అది కొట్టుపడి పోయినతరువాత 1885 వ సం॥ 241 వ సంఖ్యగల కర్రిమమైన వ్యాజ్యమును (Regular Suit) మాకు స్థలమిచ్చిన

వానిని జేర్చి తాను పెట్టుబడిపెట్టి వేయించెను. అదియు కొట్టుపడిపోఁగా వ్యాజ్యమునకయిన కర్చులను వేంకటకృష్ణ శాస్త్రులవారే యిచ్చుకోవలసిన వా రయిరి. నేను పురమందిరమును కట్టుట కారంభించిన తరువాత స్థలము తనకాధి (Mortgage) లో నున్నదని వేంకటకృష్ణ శాస్త్రి గారే తనపేరట 1889 వ సం॥ 181 వ సంఖ్యను అసలు వ్యాజ్యము తెచ్చెను. అది 1891 వ సంవత్సరము సెప్టెంబరు ౬ వ తేదిని పురమందిర నిర్మాణమయిన తరువాత కొట్టి వేయఁబడినది. దానిపైని 1891 వ సంవత్సరము అక్టోబరునెల 28వ తేదిని ఉపర్యభియోగమును దెచ్చెను గాని దానికిని పూర్వపు వ్యాజ్యములకు మూటికిని పట్టిన దురవస్థయే పట్టెను. ఇవి యిట్లుండఁగా 1889వ సంవత్సరము సెప్టెంబరు నెలలో ఖాజా అహమ్మదల్లాఖాన్ సాహేబుగారు కట్టలు వేసికొనుటకయి యిచ్చిన స్థలములో మేము అంపపుకోఁతకయి గోయిపెట్టి కట్టలు కోయించుచుండఁగా, ఒక పెద్దమనుష్యుఁడు ఖాజాసాహేబుగారి దూర జ్ఞాతియైన యొకబీద తురకవానిని పిలిపించి వాని పటిమున నొక బ్యారిష్టరునుబెట్టి వానిచేత నేను తనతాత సమాధిని త్రవ్వించి వేసినట్లు నాపయి నభియోగము నొకదాని సంయుక్తదండ విధాయకుఁడైన మోబర్లీ దొరగారియొద్ద తెప్పించెను. 1889 వ సంవత్సరము సెప్టెంబరు నెల 30 వ తేదిని తేఁబడిన యాయభియోగము నాదొరగారు విమర్శ చేసి తమకు తెలియఁజేయ వలసిన దని 16 వ అక్టోబరున పోలీసువారికి పంపిరి. అంపపుగోతిలోనుండి యేఱిన తన తాత యెముకలని బుట్టలో వేసి తెచ్చిన యెముకలబుట్టతో నాబీద తురకవానిని పోలీసువారు రాజకీయవైద్యునికడకుఁ గొనిపోయి పరీక్షింపించి, వాని తాత యెముక లన్నియు మేక యెముక లని డాక్టరు నిర్ణయపత్రమిచ్చిన తరువాత నితరులనుగూడ విచారించి, ఏలూరి లక్ష్మీనరసింహముగారి ప్రేరణము చేత తేఁబడినదిగాని యిది నిజమైన యభియోగముకాదని 1889వ సం॥

నవంబరునెల 13 వ తేదిని దండవిధాయకునికిఁ దెలియుఁజేసిరి. దొర గారు (దండవిధాయి) సాహేబువద్ద దండశాసనానుసారముగా వాగ్మూలమునైన పుచ్చుకొనక తాము నన్ను స్వయముగా నెఱుఁగుదుమనియు నేనట్టిపని చేయువాఁడను కాననియు వ్రాసి యీ యభియోగమును నవంబరు 10 తేదిని కొట్టివేసిరి. దానిలో నప్పుడే పునర్విమర్శకు విన్నపము పెట్టించియుండురుగాని దొరగా రా మహమ్మదీయుని ప్రేరేపించిన పెద్దమనుష్యు నసత్యాభియోగము తెప్పించి నందున కయి విమర్శించి దండింతురేమోయని భయపడి యీ దొరగారు మామండలమును విడిచిపోవువఱకు నూరకుండిరి. మోబర్లీ దొరగారు మామండలము విడిచి వెళ్ళినతరువాత నాతని తీర్పుపై నాలుగు మాసములకు 1890 వ సంవత్సరము మార్చి 31 వ తేదిని మా మండల న్యాయాధిపతియొద్ద పునర్విమర్శకు విజ్ఞాపనమును బెట్టించిరి. ఆవిన్నపమును మండల దండన్యాయాధికారిగారు 1890 వ సం॥ జూలయి 26 వ తేదిని కొట్టివేసిరి.

నాకు బాల్యమిత్రుఁడయి యుండిన యేలూరి లక్ష్మీనరసింహము గారు నాపై నిట్టి తప్పుటభియోగము నేల తెప్పింతురని కొంద ఱడుగ వచ్చును. ఆస్థికపాఠశాలా స్థాపనమునకు తరువాత స్వల్పకాలము వఱకును మే మిరువురమును కలిసి పనిచేయుచువచ్చినను, ఆపాఠశాలా విషయమున నాతఁ డనుసరించుచు వచ్చిన మార్గమును, రాత్రి పాఠశాలా విషయమున నాతఁడు త్రొక్కిన తోవయు, ఇతర విషయములయం దతఁడవలంబించిన పద్ధతులును, నింద్యములుగా నాకు కనఁబడినందున పూర్వ మిత్రభావమునుబట్టి నే నప్పుడప్పుడాయనను మందలించుచుండుటయు వివేకవర్ధనిలో వ్రాయుచుండుటయు తటస్థించుచు వచ్చెను. అతఁడును తాను పరిచురించెడు గోదావరీ వృత్తాంత (Godavary News) మను పత్రికలో నాకు వ్యతిరిక్తముగ

వ్రాయఁదొడఁగెను. ఇది యిట్లుండఁగా నతఁడు రాజమహేంద్రి వరోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుఁడును, రాజమహేంద్రి పుర పారిశుద్ధ్యవిచారణ సంఘమున కధ్యక్షుఁడును, అగుట తటస్థించెను. ఈకాలములో రాజమహేంద్రివరములో నున్న నెప్పల్లెరామబ్రహ్మ మను నొక గృహస్థుని యింటిమీఁద రాళ్ళు పడుచుండెను. రామ బ్రహ్మముగారి వదినె గా రయిన శంకరమ్మ యనునామె తమ యింటి మీఁద రాళ్ళుపడుచున్న విషయమయి యిరుగుపొరుగుల వారితోను చుట్టుపట్టులనున్న పెద్దమనుష్యులతోను మొఱ్ఱపెట్టుకొనుచు వచ్చెను గాని యెవ్వరును దానిని నివారించుట కయి ప్రయత్నము చేయరైరి. ఇట్లు రాళ్ళుపడుటకు ముఖ్యకారణము రామబ్రహ్మముగారి మూడవ యల్లుఁడు. అతఁడు పదునెనిమిదేండ్లు ప్రాయముకల తల్లిదండ్రులులేని దుండగీఁడు; అతనిభార్య పదునేనేండ్లు ప్రాయముగలది. అతఁడు డేలూరి లక్ష్మీనరసింహముగారి సన్నిధానవర్తిగా తిరుగుచుండెడివాఁడు. అతఁడు తన భార్యను తనవెంటఁ బంపవలసిన దనియు, తాను వేఱుచోట కాపుర ముండెదననియు, అత్తవారి నడిగి నిర్బంధపఱుచుచు రాఁగా కాపుర ముండుట కిల్లు లేకుండుటను బట్టియు నిరుద్యోగియగుటచే భార్యను పోషింప శక్తిలేని వాఁడగుటను బట్టియు నాతనివెంట నాచిన్న దానిని పంపకపోయిరి. అంతేకాక యెవ్వరో దుర్మార్గులేనో దురుద్దేశ ముతో నా చిన్నదానిని తీసికొని రమ్మని యతనిని ప్రేరేపించుచున్నా రనియు వారి కనుమానము కలిగెను. ఈ కారణములచేత భార్యను తన వెంటఁ బంపకభోఁగా నా పిల్లవాఁడత్తవారి యింటినుండి లేచిపోయి పూర్ణముగా లక్ష్మీనరసింహముగారి సంరక్షణములో చేరెను. ఆయన పురపరిపాలక సంఘమువారి యధికారములో నున్న కంభమువారి సత్రములో నతనికి భోజనవసతి యేర్పఱిచి, మరణ కాలమునందు గండ్రి యిచ్చిపోయిన యేనూఱు రూపాయలుగల రక్షణనిధి పుస్తక

మును (Savings Bank Book) తన యధీనములో నుంచుకొనెను. అత్త డిల్లు వెడలిపోయినది మొదలుకొని యీ రాళ్లుపడుట నెలలకొలది నడ చెను. ఎవ్వరో చాటున బలవంతులు తోడుపడు వా రుండక యిటు వంటి పనిని నెలలకొలది జరుపుట యిల్లువాకిలిలేని యొక్క నిరాధార బాలునికి సాధ్యముకాదు. ఎవ్వరితో జెప్పుకొన్నను పాలనములేక పట్ట పగలు రాళ్ళింటిమీద నానాముఖముల వర్షపాతమువలె పడుచుం డుట కోర్వలేక యొక దినము మట్టమధ్యాహ్నమున మాయింటి కేడ్చుచువచ్చి యొక మిత్రునితో మాటాడుచు మేడమీదనున్న నాతో లక్ష్మీనరసింహాముగారు బుద్ధిహీనుడైన తమ యల్లుని స్వాధీ నము చేసికొని తమ చిన్నదాని విషయమైన పాపచింతతో తమ యింటి మీద రాళ్ళు వేయించుచున్నాడని శంకరమ్మచెప్పి యేలాగుననైన తమ బాధనుమాన్పి రక్షింపుమని నన్ను దీనముగా వేడుకొనెను. లక్ష్మీ నరసింహాముగారికిని నాకునుగల వైమనస్యమునుబట్టి యీ వ్యవహా రములో సంబంధము కలుగజేసికొన నిష్టములేనివాడ నయి పోయి పోలీసువారితో చెప్పుకొమ్మని చెప్పితిని. ఎవ్వరితో జెప్పుకొన్నను కార్యము లేకపోయె నని యీమె పెద్దపెట్టున నేడ్చుచు దీనాలాపములు పలుకజొచ్చినందున మనసు కరగినవాడ నయి యీర్ష్యలకు చేతనైన సాయముచేయ కుండుట ధర్మముకాదని భావించి లేచి మిత్రునిబంపి వేసి నేనామెవెంట వారియింటికి పోయితిని. ఆమె తమయింటిమీదను ముంగిటను పడియున్న యిటుక ముక్కలనుజూపి యవి దుగ్గిరాలవారి దొడ్డిలోనుండి వేయబడినవని చెప్పెను. ఆ యిటుక ముక్కలను పరీ క్షించి చూడగా అవి చిరకాలమునుండియుండి వానకు తడిసి పాకుడు పట్టినవిగా కనబడెను. పిమ్మట నేను దుగ్గిరాలవారి దొడ్డిలోనికిపోయి చూడగా నక్కడ పాకుడుపట్టియున్న యిటుకముక్కలకుప్పలు పెక్కు లుండెను. ఆయింటిమీదపడుచుండిన యిటుకముక్కలును, ఈ దొడ్డిలో

నుండిన యిటుకముక్కలును, ఏకరీతి వయి యుండినందున దుగ్గిరాల వారి యింటి దొడ్డిలోనుండి రాళ్ళు వేయఁబడు చుండుట స్పష్టమయినది. దుగ్గిరాలవారి యింటిలో లక్ష్మీనరసింహముగారి కాప్తులును వారిపాఠశాలలోనుపాధ్యాయులు నైన యిద్దఱు బ్రహ్మచారి బ్రాహ్మణులు వెంకటప్పయ్య తిరుపతిరాజు అనువారు వాసము చేయుచుండిరి. ఈ పని వారి తోడుపాటుచేత జరుగుచున్నదని భావించి యింటిలోనికి పోయి గృహయజమానుఁ డయిన దుగ్గిరాల ప్రకాశరావుగారిని కలిసికొని యాబ్రహ్మచారులను తమయింటినుండి పంపివేయుటనుగూర్చి మాటాడి యాయననుఁ వెంటఁగొని మరల రామబ్రహ్మముగారి యింటికి వచ్చితిని. మే మక్కడనిలుచుండి యుండఁగానే దొడ్డిప్రక్కనుండి గాక వీధిప్రక్కనుండి వచ్చియొకరాయి యింటిమీఁద పడి దానికప్పునుండి జాఱి మేమున్నచోట పడెను. అది యిటుకబొంతగాక నల్లరాతి ముక్కయయి యుండెను. అది చిన్నస్వామిగారి మేడమీఁదినుండి వేయఁబడినదనియు తత్క్షణముపోయి చూచినయెడల తమయల్లుఁ డామేడమీఁద కనఁబడుననియు శంకరమ్మ కేకలు వేసెను. నేను నామిత్రునితోఁగలసి వెంటనే యామేడ మీఁదికిపోయిచూడఁగా నక్కడ నాబాలుఁడు కనఁబడలేదుగాని యింటిమీఁద పడిన రాతిముక్కలవంటి రాతిముక్కలు రెండు కనఁబడెను. ఈరాతిముక్కలేల యక్కడనున్నవని నే నడుగఁగా చిన్నస్వామిగారి పడవల గుమాస్తా బంగారము చితుకకొట్టుటకయి తేఁబడినవని చెప్పెను. ఆతఁడిచ్చిన యుత్తరము విశ్వాసార్హమయినదికా నందున రామబ్రహ్మముగారి యింటిపైని రువ్వుటకే యీ రాళ్ళు తేఁబడెనని నిశ్చయించి, యిట్టి యనుచితకార్యమును చేయించుట మంచిదికాదని చెంతనున్న చిన్నస్వామిగారి రెండవ కుమారుని మందలింపఁగా నతఁడు లక్ష్మీనరసింహముగారి చాఁకలివాఁడే పట్టపగలు రాళ్ళువేయుచుండఁగా వాని నేమియుచేయకమ్మే

లనిందించెదరని యడిగెను. అందుచేత నీ రాళ్ళువేయుటలో లక్ష్మీనర సింహముగారి సంబంధము తప్పక యున్నదని నిశ్చయించి, ఆయనతో మాటాడుటకయి పోయితినిగాని యాయన గ్రామాంతరము పోయినం దున నేను మా యింటికి పోయితిని. ఇది యంతయు 1889 వ సం॥ జూలయి నెల 28 వ తేదిని జరగినది. లక్ష్మీనరసింహముగా రూరినుండి రాఁగానే 30 వ తేదిని నేనాయన పాఠశాలకు పోయి యాయన ప్రాణ మిత్రు లయిన నిడమర్తి దుర్గాప్రసాద రాయఁడుగారును సహాయో పాధ్యాయుఁ డైన దామరాజు బసవరాజుగారును దగ్గఱనుండఁగానే రామబ్రహ్మముగారి యల్లుని జేరఁదీసి వారి యింటివిూఁద మీరు రాళ్ళువేయించు చున్నారని చెప్పుచున్నా రెంతవఱకు నిజమని యడిగి తిని. ఆయన తానేమియు నెఱుఁగననియు గిట్టని వారట్టిప్రవాదములు వేయుచున్నా రనియు చెప్పఁగా నేను మరలి మాయింటికిఁబోయితిని. నేను మాటాడిపోయిన తరువాత లక్ష్మీనరసింహముగారు శిలాపాత విషయమున నేమైనపని జరుగునేమోయని భయపడి మఱునాఁడు (31 వ తేది) తెల్లవాఱు నప్పటికి తనమిత్రుఁడైన మాదిరెడ్డి వీరా స్వామినాయఁడుగారి యింటికిపోయి యాయనతోనేమో మాటాడఁగా నాయఁడుగారు ననొక్క పద్యాయము దర్శన మిచ్చిపోవలసిన దని వర్తమానము పంపిరి. ఆయన జరిగిన దేమని యడుగఁగా 28వ తేదిని జరగిన సర్వవృత్తాంతమును జెప్పి రాళ్ళువేయుచున్నా రన్న చాకలి వాఁడు మొదలయినవారి పేరులెల్లఁ జెప్పితిని. అక్కడ కందతిని పిలు చుకొనివచ్చుటకయి మనుష్యులను బంపిరికాని, వారిలో నొందఱు రాలేదు. వెంకటప్పయ్యను తిరుపతిరాజును దుగ్గిరాలవారి యింటినుండి పంపివేయుటకు నిశ్చయింపఁబడినది. నేను విచారించిన దానిని బట్టిచూ డఁగా రాళ్ళవ్యవహారములో తప్పక యీ లక్ష్మీనరసింహముగారి సం బంధ మున్నట్టు స్పష్టమగుచున్న దని చెప్పఁగా, ఆయన బదులుపలు

కక యూరకుండెను. అప్పు డక్కడనున్న దామరాజు నాగరాజుగారు తాసీ విషయమయి లక్ష్మీనరసింహముగారి మీఁద ఫిర్యాదు దాఖలు చేసెద ననిచెప్పెను. సామాన్యులకును గొప్పవారికిని తగవువచ్చిన ప్పుడు సామాన్యముగా దండవిధాయులవద్దను ముఖ్యముగా స్వదేశీయ దండవిధాయుల వద్దను న్యాయము దొరకుట దుర్లభ మని యెఱిఁగిన వాఁడనయి తొందరపడి పనిచేయవలదని నాగరాజుగారితో చెప్పితిని గాని యాయన నామాట వినక యుపదండవిధాయకునియొద్ద లక్ష్మీన రసింహముగారిపయి నభియోగము తెచ్చి నన్నును వీరాస్వామినాయఁ డుగారు మొదలైనవారిని సాక్షులనుగా కోరెను. త్రిప్పిత్రిప్పి కడకు దండవిధాయి యా యభియోగమును కొట్టివేసెను. నన్ను విమర్శించు కాలములో లక్ష్మీనరసింహముగారి న్యాయవాదియు మిత్రుఁడు నైన ద్రుగ్గాపర్తిసాదరాయఁడుగారు ముందేదో నాపయి నభియోగము తెప్పిం పవలెనని మనస్సులో నుంచుకొని యప్పటి వ్యవహారముతో సంబంధిం పని ప్రశ్నలు నన్నడిగి నావలన నుత్తరములను బడసెను. ఈ పగను తీర్చుకోవలెనన్న యుద్దేశముతోనే లక్ష్మీనరసింహముగారు సమాధిని తప్పివ్వించితి నని నామీఁద మిథ్యాభియోగమును తెప్పించెను. వీరా స్వామినాయఁడుగారి యింట సమావేశము జరిగిన రెండు దినములకు (ఆగష్టు 2 వ తేదిని) ప్రాతఃకాలమునసే రామబ్రహ్మముగారు నా యొద్దకువచ్చి తము యింటిమీఁద మరల రాళ్లు పడుచున్నవనియు తాముకు తమయింట కాపురము లున్నవారును దొడ్డిలోనికి వచ్చుట యేకష్టముగా నున్నదనియు నేలాగునైన రాళ్ళువేయుట మాన్పించి తమ్మాపాయమునుండి రక్షింపవలసినదనియు నన్ను వేఁడుకొనెను. వచ్చి విచారించెద నని చెప్పి యాయననింటికి పంపివేసి, పోలీసిన్స్పెక్టరును వెంటఁబెట్టుకొనిపోయి యా స్థలమును జూపి యా ఘోరకృత్యమును మాన్పవలసినదని యాయనను కోరితిని. భటులను కావలియుంచి

రాళ్ళు వేయువారిని పట్టుకొనుటకయి ప్రయత్నము చేసెదనని చెప్పి యాయన వెడలిపోయెను. నేను దుగ్గిరాలవారి దొడ్డిలోనుండి యావలకు వచ్చుచుండగా తమ లోపలినుండి రెండవతరగతి న్యాయవాది యైన వేలూరి వేంకటాద్రిమయ్యగారు వెలుపలికివచ్చి నెప్పల్లెవారి విషయమయి జరగుచున్న దౌర్జన్యమును గూర్చి నాతో మాటాడ మొదలుపెట్టెను. ఆయన తాను విన్నకన్నవిషయములను నాతోచెప్ప నారంభింపగా నింతలో చుట్టుపట్టులవారును నెప్పల్లెవారి యింటిలో కాపురమున్నవారును వచ్చి తామెఱిగినది చెప్పజొచ్చిరి. మేమందఱమును వేంకటాద్రిమయ్యగారి వీధియరుగుమీఁద కూరుచుండి వారు వారు చెప్పినది వినుచుండగా లక్ష్మీనరసింహాముగారి మిత్రుఁడైన బయవునేడి వేంకటజోగయ్యగా రచ్చటకు వచ్చి యాసభ యేమని యడిగెను. ఆయనతో జరగిన కథ నంతను జెప్పగా, లక్ష్మీనరసింహాముగారి సమక్షమున నీ వ్యవహారము నడచుట మంచిదని చెప్పి తాను పోయి యేమో మాటాడి యాయన నక్కడకు తీసికొనివచ్చెను. మిత్రబలముచేత లక్ష్మీనరసింహాముగారు కొంత నిర్భయతపూని యాయల్లరియంతయు నేనుచేయుచున్నానుగాని నామీఁద నెవ్వరును సందేహ పడుచుండలేదని చెప్పెను. ఆపయి నెవ్వరికితోఁచిన మాటలు వారనఁదొడఁగిరి. అందఱు చెప్పినమాటలను విన్న పిమ్మట మిత్రుఁడైన వేంకట జోగయ్యగారు సహిత మింతమంది మీకు వ్యతిరేకముగా చెప్పుచున్నప్పుడు మీరు మీ నడతను శుద్ధపఱుచుకోవలసినదని లక్ష్మీనరసింహాముగారితో చెప్పవలసినవారయిరి. ఈదినము మొదలుకొని రామబ్రహ్మముగారి యింటిమీఁద రాళ్లుపడుట నిలిచిపోయి నా కృషివలన వారి యాపద నివారణ మయినందుకు నేను సంతోషించితిని.

ఈ వ్యవహారము నడచిన తరువాత దాదాపుగా సంవత్సరకాలమునకు మిత్రులతో నాలోచించి యాలోచించి లక్ష్మీనరసింహాము గారు నేను తన్నిండ్లమీఁద దొళ్లుపేయించినట్టును తన నడతమంచిది కానట్టును పెద్దమనుష్యుల యెదుట దూషించినందునకయి మూడువేల రూపాయలు మానన్టష్ట మిప్పింపఁగోరి 1890 వ సం॥ జూలయి నెల 15 వ తేదిని మండల న్యాయసభలో నామీఁద వ్యాజ్యము తెచ్చెను. నేను దీని కెంతమాత్రమును జడియక యీ వ్యవహార విషయమై నాతో మాటాడిన వారితో నతఁడు దొళ్ళు పేయించినట్టును అతని నడత మంచిదికానట్టును నేను ఋజువు చేసెదనని స్పష్టముగాఁ జెప్పితిని. అందు మీఁద నాతని మిత్రులును న్యాయవాది యైన దుర్గాప్రసాదరాయఁడుగారును ఆలోచించి, దండవిధి (Criminal) వ్యవహారములో నతనినడతయు వాడుకయు విచారణీయములు కాకపోవుటచేనట్టి యభియోగమును దెచ్చి యిది తమ కనుకూలముగా తీర్పఁబడిన యెడల నీవ్యాజ్యమును తీసివేసికోవలెనన్న యుద్దేశముతో 1890 వ సంవత్సరము జూలై నెల 29 వ తేదిని పయిని జెప్పఁబడిన దూషణము కొఱకే నామీఁద సంయుక్త దండ విధాయకునియొద్ద నభియోగము తెచ్చిరి. ఈ విషయమయి మండల న్యాయాధిపతి తన తీర్పులో నిట్లు వ్రాసెను.

"There is no doubt whatever in my mind on the very strong testimony for the defence, that at the time when the imputation and insinuation under the 5th and 7th issues were made plaintiff's reputation was distinctly *bad*; and I cannot help thinking that it was his own consciousness of this fact (and there is the evidence of the plaintiff's 6th and defendant's 34th witnesses to support this conclusion) that prompted him after launching this suit, to proceed criminally against defendant in the Joint Magistrate's Court where his own character and reputation could not be gone into so that

if he succeeded there he would be in a position to withdraw this suit without any exposure.''

(ప్రతివాది పక్షమున వచ్చిన మిక్కిలి బలమైన సాక్ష్యమును బట్టి 5, 7 సారాంశముల క్రింద యూరోపణమును వ్యాజ్యోక్తియు చేయఁబడిన కాలములో వాదియొక్క పేరు స్పష్టముగా చెడ్డదిగా నున్నందుకు నామనస్సులో సందేహ మెంత మాత్రమును లేదు; ఈ తత్త్వమును గూర్చిన తన యెఱుకయే (ఈ సిద్ధాంతమును పోషించుటకు వాదియొక్క 6 వ సాక్షియొక్కయు ప్రతివాదియొక్క 14 వ సాక్షియొక్కయు సాక్ష్యముగలదు. అందు తన నడతయు పేరునూ విచారింపబడనేరవు గావున తా నక్కడ జయము నొందిన పక్షమున దోషప్రాచుర్యమేమియు లేకుండ ఈ వ్యాజ్యమును తీసివేసికొను స్థితిలోనుందునని యీ వ్యాజ్యము వేసిన తరువాత సంయుక్తదండ విధాయకుని సభలో ప్రతివాది మీఁద దండవిధి వ్యవహారమును నడపుట కతనిని త్వర పెట్టిన దని నేను తలఁపకుండఁజాలను.)

ఈ యభియోగముతోడనే మహారణ్య పురాధిపత్య మున్న పర్సనసనము తన్నుద్దేశించి ప్రకటింపఁబడిన దనియు తత్ప్రకటనమున కయి నన్ను శిక్షింపవలయు ననియు లఫ్టినరసింహాముగారు నాపై నింకొక యభియోగమును కూడఁదెచ్చిరి. ఈ వ్యవహారములను నడుపుట కయి తఱుచుగా న్యాయసభలకు పోవలసి వచ్చుచుండు నని నేను సంవత్సరకాలము సెలవు పుచ్చుకొని పాఠశాలకు పోవుట మాని నిలిచితిని. వాది పక్షమున న్యాయవాది యైన దుర్గాప్రసాదరాయఁడుగారు నన్నేలాగున నైన శిక్షింపఁజేయవలె నని యెంతో పట్టుదలతో పని చేయఁదొడఁగిరి; నా పక్షమున న్యాయవాదియైన న్యాపతి సుబ్బారావు పంతులుగారును మిత్రపక్ష మవలంబించి నన్నేలాగునన్నైన శిక్షనుండి తప్పింపఁజేయవలె నని వాదియొక్క న్యాయవాది కంటెను పదిరెట్లెక్కువ పట్టుదలతో పనిచేయసాగిరి. మిత్రవిషయ మయి పంతులుగారు

పడిన శ్రమ యింతయని చెప్పుటకు శక్యముకాదు. ఈ పనిలో నాయన నిద్రాహారములను గణనచేయలేదు; తమ నిద్రను మానుకొని రాత్రి యెంతో ప్రొద్దుపోయిన దాక మేలుకొని యీవిషయమై గ్రంథమును చదువుట మొదలయిన పనిని చేయుచు వచ్చిరి; పగలు వేళకు భోజనమునకు సహితము పోవక యీవ్యవహార విషమయిన సాక్ష్యమును చూచుట మొదలయిన పనిలో నెంతోసేపు కాలము గడుపుచుండిరి. ఆయనకు భోజనము చేయునపుడును వెలుపలికి పోయినప్పుడును కూడ నీ విషయమైన చింతయేకాని కొంతకాలము వేఱు చింత లేకుండెను. ఆ సమయము నందు నా విషయమయి యీయనకుండిన మనోవ్యాకుల తలో పోడశాంశమైనను నాకు లేకుండెను. నేనన్నమాటలు నిజములన్న నమ్మకముచేత వ్యవహార మెట్లు ముగిసినను సంతోషమే యని నేను నిర్విచారముగా నుండెడివాఁడను. వ్యవహార మడుసులో పాతిన కంబమువంటి దగుటచేత నే వంక కొరుగు నో యన్న యాలోచనచేత కొన్ని సమయములయం దాయనకు రాత్రులు నిద్రసహితము తిన్నగా పట్టకుండెను. ఈవిషయమయిన గ్రంథమును చదువుటకు రాత్రు లప్పుడప్పుడు నన్నాయన తమ యింటికి రమ్మనుచుండెడి వారు. నేను సుఖముగా భోజనముచేసి పోయి యీయన కష్టపడి గ్రంథమును చదువుచుండఁగా నేను పరుండి హాయిగా నిద్రపోవుచుండెడి వాఁడను. ఇన్ని వ్యవహారములు ధర్మస్థానములలో పైని నిలుచుండఁగా నిట్లు నిద్రయెట్లు పట్టునని యాశ్చర్యపడి నన్నాయన లేపి మా యింటికి పంపుచుండెడివారు. మిత్రకార్య తత్పరత్వముచేత నావిషయమయి యీయనపడిన శ్రమకు కృతజ్ఞతా పూర్వకము లైన వందనములు సమర్పించుట తప్ప వేఱు ప్రతికృయు నేను చేయఁజాలను; లక్షరూపాయలిచ్చినను నాకు వారుచేసిన యుపకార ఋణము తీఱదు; లక్షరూపాయలిచ్చినను వారితరుల విషయమయి యింత శ్రద్ధవహించి పనిచేసి

యుండరు. ధనికుఁడనుగాని నే నాయన కిట్లు శ్రమపడి పనిచేసి నందున కొక్క చిల్లిగవ్వయియిచ్చిన పరితి ఫలముగా నియ్యలేదు; ఆయనయు మిత్రభావము చేతనేకాని ధనాపేక్షచేత పని చేయనులేదు. ఆయనయే నాకు కావలసి నప్పుడెల్లను ధనసాహాయ్యమును జేయుచుండెడి వారని యీవఱకే చెప్పియుంటినిగదా! ఆయన నాకు చేసిన యుపకారమును నాజన్మ మధ్యమున నే నెప్పుడును మఱవఁజాలను.

వ్యవహారము కొంతవఱకు నడచిన తరువాత నా పరితిపక్షులు సహిత మాచిక్కఁలో నుండి యేలాగునైన గౌరవముతో వెలువడి యీవలఁ బడవలె నని చింతింప మొదలు పెట్టిరి. ఉభయ పక్షము లకును సంధిచేయవలె నని పరిముఖు లనేకులు పరియత్నించిరిగాని నా మూర్ఖపుపట్టువలన వారి కృషి సఫల మయినదికాదు. మా శాస్త్ర పాఠశాలా పరిధానోపాధ్యాయు లైన మెట్కాఫుదొరగా రుభయపక్ష ముల గౌరవమును నిలుపఁగోరి, మీరు క్షమార్పణమును గాని విచార సూచనమును గాని చేయవలసిన పనిలే దనియు పూర్వ మాయన నడత మంచిదికా దని యభిపాయపడి యిప్పు డితరులు మంచిదే యని చెప్పుటచే నేనన్నమాటలు మరలించుకొనుచున్నానని చెప్పిన చాలు ననియు దాని కెవ్వరికి తోఁచిన వ్యాఖ్యానములు వారు చేసి కొందురుగాన నింతమాత్రమున కొడఁబడవలసిన దనియు బహు విధ ములనాతోఁ జెప్పిరికాని 'యిప్పుడు సహిత మత్తఁడు మంచివాఁడు కాఁడనియే నేను దృఢముగా నమ్ముచున్నందున నేనట్లు సందిగ్ధవచన ములు వాయుటకు సహిత మొడఁబడ నేర' నని యాయనకోరికను నిరాకరించితిని. సుబ్బారావు పంతులుగారు నన్ను సమాధానపడకుండఁ జేసిరని కొంద అభిపాయపడిరికాని వా రనుకొన్నది సరికాదు, ముందు పర్యవసాన మెట్లుతేలినను పరిస్తుత మీ యాయాసమును ధనవ్యయ మును మనస్తాపమును తప్పించుకొని నిశ్చింతముగా నుండుట కయినను

వారు కోరినదాని కొప్పుకొని సంధిచేసికోవలసినదని పంతులుగా రెంత చూరమో చెప్పిరిగాని నేనే నా పట్టును విడువకుంటిని. నేను నాకు తోచినట్టేకాని యితరులు చెప్పినట్టుచేసెడు స్వభావముగల వాడను కాను; ముందు కార్య మేవిధమున ముగియునో యని భయపడు స్వభావము కలవాడనుకాను. ఈ వ్యవహార మిట్లు జరగుచుండగా రాణిగారి (జ్యూబిలి) యుత్సవమున కయికర్చుపడగా మిగిలియున్నకొంచెము సొమ్ము నేజనోపయుక్త కార్యము నిమిత్తము వ్యయపెట్టవలెనో యాలోచించి నిశ్చయించుట కయి పురజనుల సభయొకటి జరగెను. ఆసభయందు రాజకీయ వైద్యుడు ధర్మవైద్య శాలకు చికిత్సనిమిత్త మయి వచ్చెడి నిరుపేదల యూచ్ఛాదన దానమున కయి దాని నుప యోగ పఱుపవలసిన దని కోరెను; విద్యాధికులును నా పక్షమున పక్షులుగా నుండినవారును కొందఱు బంతులాట కయి చిత్రివస్తు ప్రదర్శనశాలలో చత్వరమును (Tennis Court) వేయించుట కయి దాని నుప యోగపఱుపవలసిన దని కోరిరి. అప్పుడు నేను లేచి వ్యాధి బాధితు లైన నిరుపేదలకు వస్త్రదానము చేయుటకయి యున్న యల్పధన మును వ్యయపెట్టవలసిన దని యొకరు చెప్పుచుండగా ధనికులును విద్యాధికులు నయిన సంపన్న గృహస్థులు జనోపయుక్తమని చెప్పి తమ నిమిత్తమయి కందుకక్రీడా చత్వరమును దానితో వేయింపు మని కోరుట యవమానకరమును స్వప్రయోజనపరత్వము నని చెప్పితిని. నామాటలు విని నా పక్షపాతులు కరతాళధ్వనులు చేసి నన్నభినందించిరి. సభనుండి మేమిరువలకు రాగానే సుబ్బారావు పంతులుగారు నావద్దకు వచ్చి మీవ్యవహారము తుదముట్టు వఱకును మీరికమందు సభలకువచ్చి మాటాడకుండుడని నన్ను గడ్డము పట్టుకొని బతిమాలుకొనిరి. మావ్యవహారములో సాక్షుల విచారణ మారంభమయినది. నాపక్షపక్షమున వచ్చిన సాక్షులలో కొందఱు మిక్కిలిత్వరగా తత్పరత్వము

చేతనో ధారణా శక్తిలోపము చేతనో నేను తమత్రోసనని మాటలకు
గూడఁ గొన్నిటిని నే నన్నట్లు తమ సాక్ష్యములోఁ జెప్పిరి. అంద
చేత దండాధికారి వారి సాక్ష్యమును విశ్వసింపక పోవుట సహితము
తటస్థించెను. నేను బ్రాహ్మణుఁడను లక్ష్మీనరసింహముగారు బ్రాహ్మణే
తరుఁడు నగుటచేత మావివాదము మాలోమాకుఁగలిగిన విశేష వివాద
మే యయినను బ్రాహ్మణులకును బ్రాహ్మణేతరులకును సంభవించిన
సామాన్యవివాదముగాఁ గల్పించి నాప్రతిపక్షులును తన్మిత్రులు కొం
దఱును తపపక్షమును బలపఱుచుటకయి పాటుపడి కొంతవఱకు సఫల
మనోరథు లయిరికాని సంపూర్ణమనోరథసాఫల్యమును బొందఁజాల
రైరి. బంధువులయొక్కయు కులమువారియొక్కయు నిర్బంధమును
పరకుగొనక బ్రాహ్మణేతరులలో ననేకులు నాపక్షమున సాక్ష్యమిచ్చిరి.
విమర్శముగిసిన మీఁదట ముందుగా దండవిధాయకుఁడు 1891వ సం
జూలయి నెల 27 వ తేదిని తీర్పుచెప్పి నామీఁద తెచ్చిన యభియో
గములను రెంటిని కొట్టివేసెను. ఆదండవిధాయకుఁ డింటిమీఁద రాళ్లు
వేయించు విషయములోను నడత మంచిది కాదన్న విషయములోను
నేనన్న మాటలు సరియైన వనియే యభిప్రాయపడెను. నా ప్రతిపక్షి
యొక్క నడతను గూర్చి తీర్పులో వ్రాయఁబడినదానిలో కొన్ని భాగ
ముల నిందు క్రిందఁ బొందు పఱుచుచున్నాను.

13. With regard to the Deft's statement that complainant was not a man of good character, the Defendant states that in making this remark he had in his mind the general reputation of the complainant as a man of adulterous character, untruthful and given to misappropriating money. If the word "character" is taken to mean merely reputation the Defendant's statement that the complainant was not a man of good character is proved by the evidence to be perfectly true .....
.....

14. It is contended for the prosecution that the word character as used by the Defendant cannot be taken to mean merely reputation and that Defendant clearly expressed an opinion that complainant's conduct as well as his reputation was bad. The defence have produced a mass of evidence, to prove that complainant's conduct was as such as would lead any reasonable person to suppose that he was dishonest, unprincipled and of loose morals. It would have been sufficient to make out his case, if the Defendant had merely proved a few instances of complainant's bad conduct and I propose to touch only on a few incidents.....

15. One of the facts which the Defence has endeavoured to establish is that while the complainant was giving out to the public that he was working a number of schools as the Agent or Manager of the Theistic Society in the interests of religion and morality he was in reality working these schools as private proprietory schools of his own and misapplying if not misappropriating their funds. The facts proved are as follow:— In Ex. LXIII a letter written on 28—12—82 by the complainant to the President of the Educational Commission he describes the Theistic Society as "chiefly an educational body". In Ex. LXVI a letter written by the complainant on 19—3—83 he makes mention of the "Theistic Society's Schools." In Ex. IX a letter written by the complainant on the 14th March 1882 he refers to the resolutions of the Theistic Society and promises to send a copy of the same to the person he addresses. In Ex. VIII dated 31—10—83 the complainant writes "I am finishing the accounts of the Society for the last two years." In Ex. LXIV a letter writen by the secretary of the Theistic Society under the complainant's directions to the Director of Public Instruction, the writer alleges that the records of the Theistic Society have been field in court in a certain case. These documents in themselves, independantly of the oral evidence on the point clearly show that the complainant was giving out to the public that there was a regular organized society called the Theistic Society which recorded resolutions, kept accounts and started schools as an educational body and that he was Manager of those schools on behalf of the Society. What, however, was really the fact is clear from the complainant's own admissions in cross examination. He there says "I called myself, my teachers and sympathisers the Theistic Society,

* * The Society was to help me generally. * * It had no control over any of the schools It had no school of its own. * * The Society did not hold meetings or pass proceedings as a society. It had no rules and no funds. * * I never rendered any accounts. No one had a right to call for accounts;" and further on he says "I treated my schools as part of my property." Such is the wide difference between the reality and the representations made by the complainant to the public regarding that great educational body the Theistic Society and its schools, its resolutions and its accounts.

That the Defendant knew that the complainant was imposing on the public in this way there can be no reasonable doubt. The Defendant has been intimately associated with complainant for years and Defendant was for a long time the editor of a local newespaper to whom as a matter of course all local news of importance would find its way. Knowing then as he must have known the difference between what complainant professed to the public and what he did there is small wonder that he formed the opinion that he was not a man of good character so far as straightforwardness and truthfulness are concerned.

16. As regards the way in which complainant dealt with the funds of his schools we have his own admission viz. "I treated my schools as part of my property." That they were not part of his property and that he had no business to treat them as such is abundantly evident from the evidence and his own admissions in cross-examination. The Dowleswaram School it is proved was handed over to him as manager by a Committee with a surplus of over Rs. 500 in about August 1883. There is evidence to show that the Committee still continued to exist and take an interest in the school after the transfer. Complainant denies this, but even supposing the committee became extinct this did not make the school the complainant's private property. The school funds were clearly trust property which he was bound to account for and manage with the utmost care and prudence. Ex. LXXII the Educational Administration report for 1883—84 shows that the school was in a very flourishing condition during official year 1883—84. The whole of the expenditure was met from fees, subscriptions and Rs. 78 grants. Nothing was shown as drawn

out of the endowment fund (*viz*, Rs. 475 deposited in the Savings Bank which the committee had handed over to the complainant). As a matter of fact, however, the Savings Bank book shows that on the 21st March 1884 the complainant drew out of the Bank Rs. 300 on the 2nd April 1884 he drew out Rs. 170 and on the 26th May 1884 he drew out Rs. 8. The fact that the sum of Rs. 300 drawn in March 1884 is not shown in the financial statement. Ex. LXXII is almost conclusive proof that it was not drawn for expenditure on the school, and if not drawn for the purpose the inference is almost irresistable that it was drawn for the complainant's private purposes and was therefore misappropriated. This inference is corroborated by the complainant's subsequeut conduct in October 1884 when he handed back the management of the school to the committee, in debt and with the accumulated surplus he had received in August 1882 all spent (except about Rs. 18 in the Savings Bank). He at first distinctly promised to render accounts (Ex. LX). Subsequently the new Manager Mr. Vanstavern (the 20th Def. Witness) found he could get no accounts out of him and no replies to his letters asking for accounts. After sometime one of the masters sued complainant for arrears of pay due to him and an arbitrator was appointed to enquire into the matter. To that arbitrator the complainant rendered a partial account Ex. LXXXVI of the money he had drawn from the Savings Bank in which occur the following items.

Pay to Head Master from 9th May to 19th July 188 .	Rs.	106—14—6
Pay of the above for September 1884	,,	50— 0—0
Travelling allowance of the above	,,	6— 0—0
Mr. Muthuswami Iyer's pay for October 1884	,,	50— 0—0
Mr. Venkayya Sastry for April. May & June 1884.		30— 0—0
	Rs.	242—14—6

Some more items are given without dates, but the above items are sufficient to show that out of the Rs. 470 drawn by the complainant out of the Savings Bank in March and April 1884 he can only account for Rs. 242 odd by saying that he paid sums which did not fall due till after he drew the money out. His

pleader says that he sometimes paid advances to masters but there is no evidence to support this and it is most improbable that he was making advances of pay to masters when we find that at least two of the masters sued for arrears of pay after he handed over the management. More over Muthuswami Sastri to whom Rs. 50 is shown as paid was not employed in the school till October 1884 and no advance could have been paid to him in March or April 1884.

We have further evidence to show that complainant was in debt and at the same time celebrated his sister's marriage in 1884. An unprejudiced person in possession of these facts would certainly have had ample grounds for saying that the complainant had misapplied if he had not misappropriated trust money entrusted to his charge. It may not be that Deft. knew all the facts now before the court, but he had ample opportunities of getting information from other sources and as long as the court finds that there is evidence of complainant's bad conduct about which Deft. might have come to know it is not necessary for the Deft. to put forward how exactly he derived his information.

17. Another instance of the complainant's misuse of money to which he had no right is in the case of the Peddapur school. He claims to have been appointed Manager of the school, but this fact is negatived by the oral evidence and the documents on which complainant himself relies do not support this contention. Ex. H is a letter written to the complainant by the previous Manager Mr. Perraz. In this letter Perraz no doubt asks the complainant to accept the management of the school, but the evidence of M. Subba Rao (19th Def. Witness) and the subsequent correspondence between him and the complainant show clearly that the Complainant never assumed management of the school and that Perraz subsequently changed his mind and transfered the management to a commiteet (Vide Ex. XXXVIII, Ex. J, Ex. XLVIII, Ex. XLIX, Ex, Z, Ex. XLI).

The letter Ex. H asking complainant to become manager is dated 25—5—85. Immediately on receipt of this we find that the complainant wrote Ex. XXVIII dated 28—5—85 to the Secretary of the school asking him what funds he had got. On the 18th June 1885 he went down to Peddapur and although he did not assume management he took Rs. 80 from the Secretary under

the pretence of getting furniture for the school. For a space of three whole years after this the complainant would neither refund the Rs. 80 nor supply any furniture. This is clearly proved by the documentary evidence. At last after a suit was filed against him on the 18th June 1888 (vide Ex. XLV.) he paid up. His only explanation is that he took the money as manager, that Perraz had no business to subsequently transfer the management without his consent after putting him to the expense of going to Peddapur and that on this account he refused to recognize the School Committee and repay them the Rs. 80. Nothing can be more unsatisfactory than this explanation. Complainant's quarrel admittedly was with Perraz. If Perraz caused him any loss it was he whom he should have sued. There was not a shadow of justification for his refusing to part with the school money after he knew that the proposal made by Perraz to make him Manager was withdrawn and a committee was actually working the school. His retention of the Rs. 80 for these three years if not a misappropriation of money under the Penal Code is at any rate a most immoral and unjustifiable transaction for which he would well merit the epithet of a bad character.

18. I consider it unnecessary to touch on any more of the mass of evidence produced to prove the complainant's bad character. The above remarks are in my opinion sufficient to show that there were ample grounds for an unprejudiced person to describe him as a man who was not of good character.

(13. వాది మంచి నడతకలవాఁడు కాఁడని) ప్రతివాది చెప్పిన దానినిగూర్చి, తానీవిషయమును ముచ్చటించినప్పుడు వాది జారుఁడు, అసత్యవాది పరులసొమ్మపహరించువాఁడు, అన్న యాతని సామాన్య ఖ్యాతి తన మనస్సులో నున్నదని ప్రతివాఁది చెప్పుచున్నాఁడు 'నడత' అన్న పదమునకు 'ఖ్యాతి' అని మాత్ర మర్థముచేసెడు పక్షమున, వాది మంచి నడతకలవాఁడు కాఁడన్న సంగతి పూర్ణముగా సత్యమయినట్లు సాక్ష్యమువలన ఋజువుచేయఁబడినది.

14. ప్రతివాది చేత నుపయోగింపఁబడిన నడత యన్న పదము ఖ్యాతియని మాత్ర మర్థమయినట్లు గ్రహింపఁగూడదనియు, వాది

యొక్క ఖ్యాతియు వర్తనమునుగూడ చెడ్డవని ప్రతివాది స్పష్టముగా తనయభిప్రాయమును తెలిపియున్నాఁడనియు, వాదిపక్షమున వాదింప బడినది. వాది వర్తనము వివేకముగల మనుష్యుని నెవ్వానినైన వాది యన్యాయపరుఁడు నీతి మాలినవాఁడు వ్యభిచారి యని భావించునట్లు చేసెడు నట్టి దని బుజువుచేయుటకయి ప్రతివాది పక్షమున కావలసి నంత సాక్ష్యము తీసికొని రాఁబడినది. వాదియొక్క చెడు నడతను గూర్చి కొన్ని సంగతులను మాత్రమే ప్రతివాది బుజువుచేసినను, తన పక్షమును స్థాపించుట కయి చాలియుండును. నేను కొన్ని సంగతులను మాత్రమే చేకొనుట కుద్దేశించుచున్నాను..... .....

15. ప్రతివాది పక్షమున స్థాపింపఁబ్రయత్నముచేసిన సంగతులలో నొకటి మతమునొక్కయు నీతి యొక్కయు అభివృద్ధి నిమిత్తము ఆస్తికసమాజము యొక్క ప్రతినిధిగానో కార్యనిర్వాహకుఁడుగానో పెక్కు పాఠశాలలను తాను జరపుచున్నట్లు లోకమునకు వెల్లడించుచు వాది నిజమున కీపాఠశాలలను తన సొంత స్వామ్యము క్రింద తనపాఠశాలలుగా జరపుచు వాని మూలధనముల నపహరింపక పోయిన పక్షమున దుర్వినియోగము చేయుచుండెననుట. ఈ క్రిందివి బుజువు చేయఁబడిన సంగతులు—63 వ సంఖ్య నిదర్శనపత్రమయిన 28.12.82 తేదీని వాది విద్యాసంబంధ నియుక్తసభాధ్యక్షునకు వ్రాసిన యుత్తరములో ఆస్తిక సమాజమును "ముఖ్యముగా విద్యాసంబంధ సంఘముగా వివరించెను." 66 వ సంఖ్య నిదర్శన పత్రమయిన 19_3_83 వ తేదిని వాదిచే వ్రాయఁబడిన యుత్తరములో "ఆస్తిక సమాజముయొక్క పాఠశాలలు" అని చెప్పుచున్నాఁడు. 9-వ నిదర్శనపత్ర మయిన 1883-వ సం॥ 14-మార్చి తేదిని వాదిచే వ్రాయఁబడిన యుత్తరములో ఆస్తిక సమాజముయొక్క నిర్ధారణములను గూర్చి చెప్పుచు వానియొక్క నకలును తా నుత్తరము వ్రాసినవానికి పంపెద

చని వాగ్దానము చేయుచున్నాఁడు. 31_10_83వ తేదిగల 8-వ సంఖ్య నిదర్శన పత్రములో "వాది సమాజముయొక్క కడచిన రెండేండ్ల లెక్కలను నేను ముగించుచున్నాను" అని వ్రాయుచున్నాఁడు. 64-వ సంఖ్య నిదర్శన పత్రమయిన వాదియొక్క యుత్తరువు మీఁద ఆస్తిక సమాజ కార్యదర్శిచేత విద్యావిచారణాధికారికి వ్రాయఁబడిన యుత్తరములో ఆస్తికసమాజమువారి కాగితము లొకానొక వ్యవహారములో న్యాయసభలో సాక్ష్యము చేయఁబడినవని యతఁడు చెప్పుచున్నాఁడు. ఈ లిఖితములే వాగ్రూపమైన సాక్ష్య మక్కఱలేకుండ వాది ఆస్తిక సమాజ మను నామముతో కల్పితముగా నేర్పాటు చేయఁబడిన యొక సమాజ మున్నట్టును, అది నిర్ధారణములు చేసి లెక్కలుంచి విద్యాసంబంధ సంఘముగా పాఠశాలలను స్థాపించినట్టును, తాను దాని పక్షమున పాఠశాలల కార్యనిర్వాహకుఁడయినట్టును, లోకమునకు ప్రకటించుచున్నాఁడని స్పష్టముగా చూపుచున్నవి. అట్లు పరీక్షలో వాది చేసిన యెప్పుదలలను బట్టియే వాస్తవ మేమో స్పష్టమగుచున్నది. అందులో నతఁడు "నన్నును, నా యుపాధ్యాయులను, అభిమానులను, ఆస్తిక సమాజ మని పిలిచెడివాఁడను ..." ... "సమాజము సామాన్యముగానాకు సాయముచేయుటకే" ..... "ఆపాఠశాలలలో దేనిమీఁదను దాని కధికారము లేదు" ..." సమాజము సభలు చేయుటగాని సమాజముగా చర్యాజరపుట కాని లేదు. దానికి నిబంధనలు లేవు సొమ్ములేదు." ..." నే నెప్పుడును లెక్కలు చెప్పలేదు. నన్ను లెక్కలు చెప్పుమని యడుగుట కెవ్వరికిని అధికారము లేదు." అని చెప్పుచున్నాఁడు. అటు తరువాత నతఁడు "నా పాఠశాలలను నా సొత్తులోభాగముగా నే నెంచినాఁడను" అని చెప్పుచున్నాఁడు. గొప్ప విద్యాసంబంధి సంఘ మనియు దాని పాఠశాలల కార్యనిర్ధారణము లనియు లెక్క లనియు, ఆస్తిక సమాజమును

గూర్చి వాది లోకులకు చెప్పుచున్న దానికిని సత్యములకును ఇంత గొప్పవ్యత్యాసమున్నది.

ఈ విధముగా వాది జనులను వంచించుచున్నాఁడని ప్రతి వాది యెఱిఁగియుండె ననుటకు న్యాయమైన సందేహము లేదు. వాది ప్రతి వాదితో సంవత్సరముల కొలఁది ననోన్యముగా కలిసియుండుటయే కాక ముఖ్యమైన స్థానికవృత్తాంతము లన్నియు సాధారణముగా పంపఁ బడు చుండెడు స్థానికవృత్తాంత పత్రికకు చిరకాల మధిపతియయి యుండెను. తనకు తెలిసియుండవలసినట్లుగా వాది ప్రజలకు ప్రచురించు చున్న దానికిని తానుచేయుచుండిన దానికిని గల వ్యత్యాసము తెలి సిన వాఁడయి ప్రతివాది యతఁడు ఋజు వర్తనముతోను సత్య సంధతతోను సంబంధించి యున్నంత వఱకు మంచి నడత కలవాఁడు కాఁడని యభిప్రాయ మేర్పఱుచుకొని యుండుట వింతకాదు.

16. వాది తన పాఠశాలల సొమ్ము విషయమయి వ్యవహరించిన మార్గమునుగూర్చి " నా పాఠశాలలను నా సొత్తులో భాగముగా నేనెంచు కొన్నాను" అని యతఁడు చేసిన యొప్పుదల యే మన కున్నది. అవి తన సొత్తులో భాగము కావనియు వానినట్టి వానినిగా వ్యవహరించుట తప్పనియు సాక్ష్యము వలనను అడ్డుపరీక్షలో నతఁడు చేసిన సొంతయొప్పుదలల వలనను చక్కఁగా విశద మగుచున్నది. ధవ ళేశ్వరము పాఠశాల యేనూఱు రూపాయల కంటె నెక్కువగా గల నిలువ సొమ్ముతో సంఘము వారిచేత 1883-వ సం॥ ఆగష్టు నెల ప్రాంతము నందు కార్య నిర్వాహకుఁడుగా పని చేయుట కాతని వశము చేయఁబడినట్లు ఋజువు చేయఁబడినది. ఈ కార్య నిర్వాహకత్వ సంక్ర మణానంతరమున కూడ సంఘము నిలిచియుండి పాఠశాల విషయ మయి శ్రద్ధవహించుచుండినట్లు చూపుటకు సాక్ష్యమున్నది. వాది యిది లేదను చున్నాఁడు కాని సంఘము పోయిన దను కొన్నను అందు

వల్ల పాఠశాల వాది యొక్క సొంత సొత్తు కానేరదు. పాఠశాల సొమ్మస్పష్టముగా నిక్షేపద్రవ్య మగుటచేత దాని విషయమయి లెక్క చెప్పుటకును దాని నత్యంతశ్రద్ధతోను వివేకముతోను వ్యవహరించు టకును వాది బద్ధుడయి యున్నాడు. 72-వ నిదర్శన పత్రమయిన 1883-84 సంవత్సరపు విద్యాసంబంధ కార్యనిర్వాహణ విజ్ఞాపనము 1883-84 వ్యావహారిక సంవత్సరములో పాఠశాల మిక్కిలి వృద్ధిదశలో నున్నట్టు తెలుపుచున్నది. వ్యయమున కంతకును పాఠశాల జీతములును చందాలును 78 రూపాయల సహాయద్రవ్యమును సరిపోయెను. ఆధార నిధిలోనుండి (అనగా సంఘమువారు వాది వశముచేసి నప్పుడు రక్షణ నిధిలో నుంచబడిన 475 రూపాయలలో నుండి) యేమియు తీయబడి నట్టు చూపబడలేదు. అయినప్పటికిని వాది నిధిలో నుండి 1884-వ సంవత్సరము మార్చి 21-వ తేదిని రు. 300-0-0 లును, 1884-వ సంవత్సరము ఏప్రియల్ నెల 2 వ తేదిని 170-0-0, 1884 వ సంవత్సరము మెయి నెల 26-వ తేదిని రు 8-0-0 లును, తీసినట్టు రక్షణనిధి పుస్తకము స్పష్టముగా వాస్తవమును చూపుచున్నది. 1884-వ సంవత్సరము మార్చి నెలలో తీయబడిన మున్నూఱు రూపాయల మొత్తమును ఆయవ్యయ నివేదన పత్రిక యైన 72-వ సంఖ్య నిదర్శన పత్రములో చూపబడక పోవుట అది పాఠశాల వ్యయముల నిమిత్తము తీయబడ లేదనుట కించు మించుగా నిశ్చయమైన ఋజువయి యున్నది. అందు నిమిత్తము తీయబడక పోయిన పక్షమున, అది బొదియొక్క సొంత పనుల కయి తీయబడెనసియు నందుచే నకృత్రిమముగా వినియోగ పఱుపబడిన దనియు నూహించుట యించు మించుగా ననివార్య మయియున్నది. 1883-వ సంవత్సర ములో తాను పుచ్చుకొన్న నిలువ సొమ్మంతయు (రక్షణ నిధిలో నున్న రు 18-0-0 లు తప్ప) వ్యయముచేసి ఋణముతో 1884 వ సంవత్సరము అక్టోబరునెలలో తాను పాఠశాల యొక్క కార్య నిర్వాహ

కత్వమును మరల సంఘమువారి కప్పగించి నప్పటి వాది యొక్క తరు
వాత నడతచేత నీ యూహా దృఢ పఱుపఁబడుచున్నది. అతఁడు లెక్క
చెప్పుటకు మొట్టమొదట స్పష్టముగా వాగ్దానము చేసెను (60 నిద
ర్శన పత్రిము). తరువాత క్రొత్త కార్యనిర్వాహకుఁడైన వాఁ స్టావ
రఁ గారు (ప్రతివాదియొక్క .20 వ సాక్షి) ఆతని వద్దనుండి లెక్క
లను లెక్కల నిమిత్తమయి వ్రాసిన యుత్తరములకు ప్రత్యుత్తరములను
బడయలేనట్లు కనుఁగొనెను. కొంత కాల మయిన తరువాత నుపా
ధ్యాయులలో నొకఁడు తనకు బాకి పడియున్న వెయికటి జీతము నిమిత్త
మయి వాది మీఁద వ్యాజ్యము తేఁగా, ఆవిషయమయి విచారించుట
కయి యొక మధ్యవర్తి యేర్పఱుపఁబడెను. ఆ మధ్యవర్తికి వాది
తాను రక్షణ నిధిలో నుండి తీసిన సొమ్మున కయి యిచ్చిన యసం
పూర్ణమైన లెక్కలో (86 వ నిదర్శన పత్రము) ఈ క్రింది పద్దులు
కనఁబడుచున్నవి.

1884 వ సం॥ 9 వ మెయి మొదలు 19 వ జూలై వఱకు ప్రధానో పాధ్యాయుని జీతము	రు. 106-14-6
1884 వ సం॥ సెప్టెంబరుకు పై వారి జీతము	50.0-0
పై వారికి పర్యాణవ్యయములు	6.0-0
1884 వ సం॥ అక్టోబరు నెలకు ముత్తుస్వామి అయ్యరు (౬) గారి జీతము	50-0-0
1884 సం॥ ఏప్రిల్, మే, జూన్ నెలలకు వెంకయ్య శాస్త్రిగారి జీతము.	30-0 0
	రు. 242.14.6

తేదులు లేకుండ మఱికొన్ని పద్దులుకూడ చూపఁబడినవి కాని
1884 వ సం॥ మార్చి ఏప్రిల్ నెలలలో రక్షణ నిధిలో నుండి వాదిచేత

తీయఁబడిన రు 470-0-0 లలోను తాను సొమ్ముతీసిన యనంతరము వఱకును బాకీపడని మొత్తములను తానిచ్చినట్టు చెప్పుటవలన రు 242 ల పయి చిల్లరకు మాత్రమే లెక్కచెప్పఁగలిగెనని చూపుటకు పయి పద్దులే చాలియున్నవి. అతని న్యాయవాది యతఁడు కొన్ని సమయములం దుపాధ్యాయులకు ముందుగానిచ్చెనని చెప్పుచున్నాఁడు కాని దీని కాధారముగా సాక్ష్యములేదు; కార్యనిర్వాహకత్వము నొప్పగించి వేసిన తరువాత నధమ ముపాధ్యాయులలో నిద్దఱు తమ జీతముల ప్రాత బాకీ నిమిత్తము వ్యాజ్యములు వేసినట్టు మనము కనుఁగొనుచున్నప్పు డుపాధ్యాయుల కతఁడు జీతములు ముందుగానే యిచ్చుచుండెనఁట బొత్తిగా నమ్మఁదగినదికాదు. అంతేకాక యేఁబది రూపాయలు ముందుగా నియ్యఁబడ్డట్టు చూపఁబడిన ముత్తుస్వామి శాస్త్రి 1884 వ సం॥ ఆక్టోబరు వఱకును పనిలో నియమింపఁబడలేదు; కాఁబట్టి యతనికి 1884 వ సం॥ మార్చిలోఁగాని యేప్రిల్ లోఁగాని ముందుగా జీత మియ్యఁ బడి యుండ నేరదు.

వాది ఋణములో నున్నాఁ డనియు నప్పుడే 1884 సంవత్సరములో సోదరి పెండ్లి చేసెననియు చూపుటకు మన కింకను సాక్ష్యమున్నది. ఈసంగతులను తెలిసియున్న నిష్పక్షపాతియైనవాఁడు వాది తన కప్పగింపఁబడిన నిక్షేపధనమును తానపహరింపక పోయిన యెడల దుర్వినియోగము చేసెనని చెప్పుటకు నిశ్చయముగా కావలసిన న్నిహేతువులను కలిగి యుండును. ఇప్పుడు న్యాయాధికారి యెదుటనున్న సంగతుల నన్నిటిని ప్రతివాది యెఱిఁగి యుండక పోవచ్చునుగాని యతఁడితరమూర్ఖములచేత సరూచారము సంపాదించుటకు కావలసినన్ని యవకాశములను కలిగియుండెను; వాదియొక్క చెడు నడతను గూర్చి ప్రతివాదికి తెలిసియుండవచ్చు ననిసాక్ష్యమున్నట్లు న్యాయాధికారి కనుఁ

గొనుచున్నప్పుడు తానీ సమాచారము నెట్లు సరిగా తెలిసికొనెనో తెలియఁబఱుచుట ప్రతివాది కావశ్యకముకాదు.

17. తనకు స్వాతంత్ర్యము లేనిదే ధనమును వాది దుర్వినియోగముచేసినందున కింకొక యుదాహరణము పెద్దాపురపు పాఠశాల విషయములో అతఁడు తా నా పాఠశాలకు కార్యనిర్వాహకుఁడుగా నియమింపఁబడినట్లు చెప్పుచున్నాఁడుగాని యీమాట వాగ్రూపసాక్ష్యముపలన నిరసింపఁబడుచున్నది; వాదియే తన కాధారముగాఁ జేకొన్న లిఖితములు తన వాదమును పోషింపవు. ఎచ్ గుఱుతు నిదర్శనపత్రము పూర్వపు కార్యనిర్వాహకుఁడైన పేరాజుగారిచేత వాదికి వ్రాయఁబడిన యుత్తరము. ఈ యుత్తరములో పేరాజు పాఠశాలయొక్క కార్యనిర్వాహకత్వము నంగీకరింపవలసినదని వాదికి వ్రాసినందుకు సందేహము లేకుగాని యమ్. సుబ్బారావు (ప్రతివాది 19 వ సాక్షి) యొక్క సాక్ష్యమును తరువాత నాతనికిని వాదికిని మధ్యనడచిన యుత్తరప్రత్యుత్తరములును వాది యెప్పుడును పాఠశాల యొక్క కార్యనిర్వాహకత్వమును వహింపలేదనియు పేరాజు తరువాత తన మనస్సును మార్చుకొని కార్యనిర్వాహకత్వము నొక సభకు ఇచ్చివేసెననియు స్పష్టముగా చూపుచున్నవి. (నిదర్శన పత్రములు 31, జే, 48, 49, జడ్, 41 చూడుఁడు.)

వాదిని కార్యనిర్వాహకుఁడుగా నుండవలసినదని కోరుచు ఎచ్ గుఱుతు నిదర్శన పత్రమైన యుత్తరము 25-5-85 వ తేదిని ఆయుత్తరమందినతోడనే పాఠశాల కార్యదర్శికి నిధి యెంతయున్నదని యడుగుచు 28-5-85 తేదిని 28 వ సంఖ్య నిదర్శన పత్రమైన యుత్తరమును వాది వ్రాసినట్లు మనము కనుఁగొనుచున్నాము. 1885 వ సం॥ జూన్ 18 వ తేదిని వాది పెద్దాపురమునకు వెళ్ళి, కార్యనిర్వాహకత్వమును వహింపకపోయినను పాఠశాలకు బల్లలు మొదలయిన యుపకర

ణములు చేయించెద ననుమిషమీఁద కార్యదర్శివద్దనుండి రు. 80 ను పుచ్చుకొనెను. ఇది జరగిన తరువాత పూర్ణముగా మూడు సంవత్సరములవఱకును తాను పుచ్చుకొన్న రు 80_0_0లను తిరిగి యియ్యనులేదు. పాఠశాలోపకరణములను చేయించి పంపను లేదు. లిఖితసాక్ష్యము వలన ఇది స్పష్టముగా బుజువు పఱుపఁబడినది. కడపట 1888 వ సంవత్సరము జూన్ 18 వ తేదిని తనమీఁద వ్యాజ్యము వేయఁబడిన తరువాత (45 వ నిదర్శన పత్రము చూడుఁడు) అతఁడు సొమ్మిచ్చివేసెను. ఆతని యేక సమాధానము కార్యనిర్వాహక ధర్మమున తాను సొమ్ము పుచ్చుకొంటిననియు, తనకు పెద్దాపురమునకు పోవుటకయి వ్యయములకు తగిలించిన పిమ్మట తన యనుమతిని బడయక పేరాజు కార్యనిర్వాహకత్వమును మఱి యొకరి కియ్యవలసినపనిలేదనియు, అందుచేత తాను పాఠశాలా కార్యనిర్వాహక సంఘము నఁగీకరింప నిరాకరించి రు. 80_0_0 లును తిరిగి యియ్యలేదనియు, అయియున్నది. ఈ సమాధానమునకంటె నత్యపికర మైనది మఱియేదియునుండదు. వాదియొక్క కలహము నిస్సందేహముగా పేరాజుతోడిది. పేరాజు తన కేమయిన నప్పికలిగించియుండినయెడల, ఆతనిపైని వ్యాజ్యము వేయవలసియుండెను. తన్ను కార్యనిర్వాహకునిగాఁ జేయుటకయి పేరాజుచే చేయఁబడిన కర్తవ్య నిర్దేశము మరలించుకోఁబడి నంఘమువారు పాఠశాలా వ్యవహారములను ప్రత్యక్షముగా జరపుచున్నారని యెఱిఁగిన తరువాత పాఠశాల సొమ్మును విడువ నిరాకరించుటకు న్యాయ సమర్థన లేశమైనను లేదు. ఈ మూడు సంవత్సరములు రు 80-0-0 లను తానట్టెయుంచుకొనుట శిక్షాస్మృతినిబట్టి ధనాపహరణముకాకపోయిన పక్షమున, ఏవిధముచేతనైనను చెడునడత గలవాఁడన్నబిరుద నామమునకు తన్నత్యంతార్హునిచేయు మిక్కిలి నీచమైన యసమర్థనీయ వ్యవహార మయియున్నది.

18. వాదియొక్క చెడునడతను బుజువు చేయుటకయి తేబడిన సాక్ష్య రాశిలో నుండి మఱియే యితర విషయమును ముట్టుట యనావశ్యక మని నేను తలచుచున్నాను. నిష్పక్షపాతియగు వాడితనిని మంచినడత గల వాడుకాడని నిర్దేశించుటకు కావలసినన్ని హేతువులున్నవని చూపుటకు పయి నిరూపణములు నా యభిప్రాయమునందు చాలియున్నవి."

నేను లక్ష్మీ నరసింహముగారి నడతి మంచిదికా దన్నానను విషయమును గూర్చి దండవిధాయకుని తీర్పులోనుండి పయిభాగమును తెనిగించి వ్రాసియున్నాను. ఇంక నిండ్ల మీద రాళ్ళు వేయించుచున్నారని నేనన్న రెండవ విషయమునుగూర్చి వ్రాయవలసియున్నది. దానిని మండల న్యాయాధిపతియొక్క తీర్పులోనుండి యెత్తివ్రాయుట కనుజ్ఞవేడుచున్నాను. ఇది కొంతదీర్ఘముగా నుండునుగాన చదువరులు విసుగుకొనక నన్ను మన్నింతురని వినయపూర్వకముగా విన్నవించుచున్నాడను.

"14. ఉభయ పక్షముల వారును చెప్పెడి ప్రకారముగా రామబ్రహ్మము గృహముమీద రాళ్ళువేయుట మధ్యమధ్య కొంచె మవకాశముతో నెలల కొలది 1889 వ సం॥ ఆగస్టు వఱకును జరగుచువచ్చెను; వాది ప్రతివాదుల సాక్ష్యమువల్లను ప్రతివాది యొక్క 3, 4, 5, 17 సాక్షుల సాక్ష్యము వల్లను రామబ్రహ్మమును ఇంటికి పెద్దయైన యాతనివదినె శంకరమ్మయు తమ యల్లునిచేత రాళ్ళు వేయఁబడుచున్న వని తఱచుగా మొఱ్ఱిపెట్టిచుండిరనుట స్పష్టము; పిన్నవయసువాఁడైన యల్లుని విషయమయి వాది నిర్వివాదముగా విశేషశ్రద్ధను వహించుచుండెను; ఆబాలుఁడీ సారాంశముతో సంబంధించిన కాలమునందు రామబ్రహ్మముతోను శంకరమ్మతోను తగవులాడి భార్యయొక్క (రామబ్రహ్మముయొక్క) యిల్లు విడిచి తన నిమిత్తమయి వాదిచేసిన

యేర్పాటుల ననుసరించి యొక సత్రములో ప్రత్యేకముగా వాసము చేయుచుండెను; ఆతగవులలో వేఱుగా కాపుర ముండుటకు తన భార్యను తన వెంటఁబంపు మని యీ బాలుఁడు కోరినట్లు వాదియే యొప్పుకొనుచున్నాఁడు. రామబ్రహ్మము చచ్చిపోయెను. శంకరమ్మ విచారింపఁబడలేదు; కాని తనతో వేఱుగా కాపురము చేయుట కయి యీ పిల్లవాని భార్యను పంపక నిరాకరించి నందున వాది యీ బాలుని తమ యింటివిూఁద రాళ్ళు వేయుటకు పురికొల్పుచున్నాఁడని తనకుఁ గలిగిన యనుమానములను దాఁచక శంకరమ్మ యింటింటికిఁబోయి చెప్పుచున్న దని ప్రతివాది యొక్క పైని చెప్పఁబడిన సాక్షుల సాక్ష్యము పూర్ణ ముగా తెలుపుచేయుచున్నది: దీని సూచన తన సంరక్షణములోను స్వాధీనతలోను ఉన్న బాలునితో వేఱు స్థలమున కాపడుచును పంపు ట్లు చేయుట కయి ప్రయత్నించుటలో వాదికి దురుద్దేశ మున్నదనుట. ఆ సాక్షులయొక్కయు ప్రతివాదియొక్క యొకటి రెండు సాక్షుల యొక్కయు సాక్ష్యమువలన ఆమె పూర్వపు మొట్టల వేనివలనను కార్యము లేకపోయిన తరువాతను ప్రతివాది యొకసారి తా నిందులో సంబంధము కలుగఁజేసికోనని నిరాకరించి యధికారులతో చెప్పుకో వలసిన దని యీమెను పంపివేసిన తరువాతను శంకరమ్మ ప్రార్థనల వలన మనసు కరఁగినవాఁడయి ప్రతివాది 1889 వ సంవత్సరము జూలయి 28 వ తేదిని తన విచారణవల్ల నామెకు సాయముచేయఁ బూనుకొన్నట్లు తేట పడుచున్నది.

15. ఆదినమున శంకరమ్మ యేడ్చుచు తనవద్దకు వచ్చి రాళ్ళు పడుటను ప్రయత్నముచేసి మాన్పుట కయి యెవ్వరును తనకు సహా యము చేయలేదనియు, రాళ్ళప్పుడు సహితము పడుచున్నవనియు, రాళ్ళు దుగ్గిరాల వారి దొడ్డిలోనుండియు మరణశాసనాధిగారిగానున్న మృత్యుఁడైన చిన్నస్వామిగారి సొత్తయిన పడవల కార్యస్థానముగల

మేడమీఁది నుండియు వచ్చుచున్నవనియు, చెప్పి, వీవాది విషయ మయి తనకుఁగల నమ్మకముల నేకరువుపెట్టి, తనతో మొఱ పెట్టు కొనె నని ప్రతివాది చెప్పుచున్నాఁడు. అప్పుడు శంకరమ్మ రామ బ్రహ్మముయొక్క యల్లునితోఁగూడ తిరుపతిరాజు వెంకటస్వయ్య (వీరిలో మొదటివాఁడు వాదియొక్క పాఠశాలలో నుపాధ్యాయుఁడు) అనెడి యిద్దఱు బాలురనుగూడ కలిపిన దని ప్రతివాది చెప్పు చున్నాఁడు. ప్రతివాది దానినిగూర్చి విచారింప వలసినదని యామె చేసిన ప్రార్థనలకు లోఁబడిన వాఁడయి (ఈ పట్టణములో జనులు తమ దుఃఖములను కష్టములను చెప్పుకొని సహాయము నిమిత్తమును ఆలో చన నిమిత్తమును ప్రతివాది వద్దకు పోవుచుందు రనుటకు సందేహము లేదు.) ప్రతివాదియొక్క 17 వ సాక్షితోఁగలిసి పయి యిద్దఱు బాలు రును కాపురమున్న దుగ్గిరాల వారి దొడ్డితోఁ జేరియున్న యింటియజ మానుఁడైన దుగ్గిరాల సూర్యప్రకాశరావు (ప్రతివాది రెండవసాక్షి) వద్దకు మొదట వెళ్ళెను.

16. వాది క్రిందనున్న యున్నత పాఠశాలయొక్క పట్టణ శాఖకు ప్రధానోపాధ్యాయుఁడుగా నున్న ప్రతివాది మొదటిసాక్షి కె. రామేశ్వరరావు శంకరమ్మకును ప్రతివాదికిని జరిగిన సంభాషణ సమయమునందు కడవఱకును ఉండెను; అతఁడు వారి సంభాషణలోని వివరముల నన్నిటినిజ్ఞాపకముంచుకొన్నట్లు చెప్పకపోయినను, శంకరమ్మ చెప్పిన సంగతులవిషయమయి ప్రతివాది సాక్ష్యమును ముఖ్యముగా స్థిరపఱుచుచు, ఆమె కష్టము యొక్క యాథార్థ్యము తనమనస్సులో నాటుకొనఁగా తానుగూడ తనప్రధానోపాధ్యాయుఁడైన వాదిపై నామె చేసినదోషారోపణములను తత్క్షణము నమ్మితినని చెప్పుచున్నాఁడు.

17. ఆదినమున దుగ్గిరాలవారి దొడ్డిలోను రామబ్రహ్మము గృహాముపద్దను చిన్నస్వామి మేడమీఁదను ప్రతివాది చేసిన విచార

ణలో జరిగినదానివిషయమై ప్రతివాది రెండవసాక్షి ప్రతివాది చెప్పిన దానిని పూర్ణముగా స్థిరపరచుచున్నాడు. దొడ్డిలో వారొక యిటుకల కుప్పను చూచిరి; రామబ్రహ్మముయొక్క యింటికప్పుమీద నడేవిధమైన యిటుకముక్కలను జూచిరి. ఇది శంకరమ్మ మొట్టలను బలపటి చెడి యొక సంగతి. వారు రామబ్రహ్మముయొక్క యింటివద్ద నున్నప్పుడు దానిమీద కొన్ని తాళ్లుపడెను. తనతోవేటుగా నుండుటకయి భార్యను పంపకపోవుటచేత వాదియొక్క దురోద్ధచేత రామబ్రహ్మముయొక్క అల్లుడు రాళ్ళువేయుచున్నాడని యామె మరల చెప్పుట యేకాక, యేవై పునుండి రాళ్ళువచ్చుచున్నవో యాచిన్నస్వామి మేడమీద నాచిన్నవాడప్పుడుకూడకనబడునని చెప్పెను. చిన్నస్వామి మేడపైకి వెళ్ళినమీదట బాలుడక్కడ కనబడలేదు. గాని యింటిపై ఇతకుముందు పడినరీతి రాళ్ళు రెంటిని వారక్కడ గనుగొనిరి; గుమస్తా యొకడీ రాళ్ళుబంగారు నగలను సాగకొట్టుటకయి యక్కడ నుంచబడెనని చెప్పెను. ఈసమాధానము వారికి రుచింపలేదు; చిన్న స్వామి రెండవకుమారుడు(ప్రతివాదియొక్క 18వ సాక్షి) వాదియొక్క చాకలివాడు రాళ్ళువేసి వాడి యింటిలోనికి పరుగెత్తుచుండగా చూడబడెనని వారితోచెప్పెను. శంకరమ్మ మొట్టలను బలపరచుట కొక్కవసంగతులు. రామబ్రహ్మము గృహమునందు కాపురమున్న (ప్రతివాదియొక్క 54వ సాక్షి) వనపాలనోద్యోగి (The Forester) భార్యను బాలునితోగూడవేటుగా కాపురముండుటకయి పంపివేయు మని రామబ్రహ్మముతోచెప్పవలసినదని వాది తన్నడిగినట్లు ప్రతి వాదితో చెప్పెను; బాలునిభార్య నరసాపురమునకు పంపివేయబడి నప్పుడురాళ్లువేయుట యాకాలములో నిలిచిపోయినట్లు తానువిన్నానని ప్రతివాది రెండవసాక్షిప్రతివాదితోచెప్పెను. వనపాలనోద్యోగి (ప్రతి వాది 54వ సాక్షి) ప్రతివాదిమాట స్థిరపఱుచుచున్నాడు; ప్రతినాది

యొక్క రెండవసాక్షితము ముందప్పుడున్న సాధనములపైని రాళ్ళు వేయుటలో వాదికిసంబంధ మున్నదని తానుకూడ నభిప్రాయ మేర్పఱుచుకొని యాయభిప్రాయమును ప్రతివాదికి తెలిపి, దుగ్గిరాల వారియింటిని దొడ్డినివిడిచిపెట్టనైన వలయును లేదా సందేహింపఁబడిన బాలురైన తిరుపతిరాజును వెంకటప్పయ్యను వెడలగొట్టనైన వలయు నని ప్రతివాది 17వసాక్షికి ముందుగా హెచ్చరింత యిచ్చుటవలన తన యభిప్రాయమునుసార్థక పఱచితి ననిచెప్పుచున్నాఁడు. కొన్నిదినముల తరువాత వారందుండి వెడలఁ గొట్టబడిరి.

18. పైని చెప్పఁబడిన సాధనములుగాక యీసారాంశముక్రింద నష్టమిప్పింపవలెననుట కాస్పదము లయిన మాట లన్నకాలమునకు ప్రతివాది తనముం దెక్కువ సాధనసామగ్రిని గలిగి యుండెను.

19. జూలయి 28వ తేదిని వాది రాజమహేంద్రివరములోఁ లేఁడు; కాని యతఁడు తిరిగి రాఁగానే ప్రతివాది తిన్నగా నాతనియొద్దకుపోయి జూలయి 30వ తేదిని మొదటి సారాంశముకింద చెప్పఁబడిన సంభాషణము నాతనితో నున్నతపాఠశాలలో జరపెను. మఱునాఁడు న్యాయవాదియైన వీరాస్వామి నాయని (వాదియొక్క 11వ సాక్షి) యింటివద్ద నీపనికై సరియైన సభయే జరగెను; ఈసభకు వాది కోరిక మీఁదనే ప్రతివాది రప్పింపఁబడెను. ఈసభలో తానావఱకు చేసిన విచారణనుబట్టి వాది రాళ్ళు వేయుటకు పోత్సాహ పఱచినట్టు తన నమ్మకమని ప్రతివాది వాదితో తెలియఁబలికినప్పుడు వాది యూర కుండె నని యీ సాక్షి ప్రతివాది చెప్పినదానిని స్పష్టముగా బల పఱుచుచున్నాఁడు. ఈనడత శంకరమ్మచేసిన దోషారోపణములను బల పఱుచుటకు ప్రబలముగా తోఁచుపడునదిగా నున్నది. అడ్డు పరీక్షలో వాదియే యీ యంశమును ఒప్పుకొనెను; తిరుగు పరీక్షలో దానికి వ్యాఖ్యానము చేయుట కేమియు నడుగఁ బడలేదు; కాని యీ సాక్షి

11 వ సాక్షి యీ విషయమయి వేంకట్రామయ్య (ప్రతివాది 4 వ సాక్షి) యింటివద్ద వాదికిని ప్రతివాదికిని వేడిమాటలు నడచినందున నాతఁ డూరకుండె నని చెప్పుచున్నాఁడు. అయినను ఆగష్టు 2 వ తేది వఱకును వేంకటాద్రిమయ్య యింటివద్ద సమావేశమే నిశ్చయముగా జరగనందున ఈ సమాధాన మంగీకరింపఁబడఁ దగినదికాదు.

20. జూలయి 30 వ తేది సభలో వాదియొక్క 11 వ సాక్షి కుత్తరముగా ప్రతివాది తనకు సమాచార మిచ్చినవారి పేరులను చెప్పెను; అనుమానింపఁబడిన పిల్లవాండ్రతోకూడ వారందఱును పిలిపింపఁబడిరి; అక్కడజరగిన దానినిబట్టి వాదికి వ్యతిరిక్తమయిన తన నమ్మకము స్థిరపడె నని ప్రతివాది చెప్పుచున్నాఁడు; వాదియొక్క 11 వ సాక్షి సహితము సందేహింపఁబడిన ముగ్గురు బాలురను వఱపి వేయఁ బడవలసిన దన్న నిశ్చయమునకు వచ్చితినని చెప్పుచున్నాఁడు. సభయం దప్పుడున్న ప్రతివాదియొక్క 17 వ సాక్షి పిల్లవానిభార్య నతనితోనుండుటకు పంపవలసినదని వాదిచేసినప్రార్థనను తానంగీకరింపక నిరాకరించిన హేతువుచేత వాది యీ శిష్యులను రాళ్ళువేయ పురికొల్పినట్టు శంకరమ్మ తనతోనే మొఱ్ఱ పెట్టుకొన్న దని తా నప్పుడు వాది యెదుటనే చెప్పితినని ప్రమాణము చేయుచున్నాఁడు. రాళ్లవేత వ్యవహారములో శంకరమ్మ యొక్కయు రామబ్రహ్మము యొక్కయు న్యాయవాదియైన ప్రతివాదియొక్క ౬ వ సాక్షి కూడ ఆ సభలోనుండెను. అతఁడు తాను చేసిన విచారణయొక్క పర్యవసానమును ప్రతివాదితో చెప్పితిననియు, ఆసభలో తాను వాదిపై నభియోగము తేనున్నాఁడ నని చెప్పినప్పుడు వాది పలుకక యూరకుండె ననియు, చెప్పుచున్నాఁడు. అంతేకాక యీ సాక్షి తొందరపడి యభియోగము తీసికొని రావలదనియు సమాధానము చేయుటకయి మాటాడుచున్న

వాది యొక్క 11 వ సాక్షితో ముందుగా నీ విషయమును చర్చింప వలసిన దనియు, ప్రతివాది తన్ను బలవంత పెట్టెనని చెప్పుచున్నాఁడు.

21. రామబ్రహ్మముయొక్క యింటి మీఁద మరల రాళ్ళు పడుచున్నవని సమాచారము తెలిసిన మీఁదట ఆగష్టు 2 వ తేదిని ప్రతివాది ఆరక్షకావేక్షకునితో (ప్రతివాది 6 వ సాక్షి) అక్కడకు వెళ్లెను. ఆరక్షకభటాధికారి స్థలము చూచిన పిమ్మట వెళ్ళిపోయెను. తన నాలవ సాక్షియైన వెంకట్రామయ్యతో నాతని యింటి సమీప మున మాటాడుచుండఁగా రామబ్రహ్మముయొక్క యింటిలో కాపుర ముండిన టి. నాగరాజు నతఁడక్కడకు వచ్చి తిరుపతిరాజు (వూర్వో క్తవాది సహాయోపాధ్యాయుఁడు) రాళ్ళు వేయుచుండఁగా తాను చూచితి నని తమతో చెప్పినట్లు ప్రతివాది చెప్పుచున్నాఁడు. ప్రతి వాదియొక్క 4 వ సాక్షి తత్పూర్వము శంకరమ్మ తనతో మొఱ్ఱపెట్టు కొన్న మీఁదట తాను చేసిన విచారణలయొక్క ఫలితములను ప్రతి వారికి తెలియఁజేసినట్లు చెప్పుచున్నాఁడు.

22. ప్రతివాదికిని వెంకటాద్రిమయ్యకును ఈ సంభాషణము జరగుచుండఁగాను వాది మీఁద శంకరమ్మ చేసిన దోషారోపణమును ప్రతివాదినమ్మినట్లు చేయ ననుకూలమైనది యెంతోనడచిన తరు వాతను వాదియొక్క 4 వ సాక్షి బి వి. జోగయ్యవచ్చి యీ సంభా షణమేవిషయమని యడిగెను; వాది రాళ్లు వేయుటను పోత్సాహ పఱిచెనన్న తనమ్మకము ప్రతివాది యీసాక్షితో చెప్పినది యప్పుడు. అందుమీఁద వెళ్ళి వాదిని వెంకటాద్రిమయ్య (ప్రతివాది 4వ సాక్షి) యింటికి తీసికొని వచ్చినది యీసాక్షియే. వేడిమాటలు సంభవించి నట్లుగా నీవఱకే చెప్పఁబడిన సభ యిప్పుడు నడచెను.

23. అల్లుఁడు రాళ్ళు వేయుచున్నాఁ డనియు వాది వానిని ప్రోత్సాహ పఱుచుచున్నట్లు తా ననుమాన పడుచున్నా ననియు శంక

రమ్మ తనతో మొట్టమొదట్టుకున్నప్పుడు తాను (సాక్షి) వారితో నాకాల మందలి శంకరమ్మాయొక్క వాది మీాది సందేహాములను చెప్పితి నని ప్రతివాది 4వ సాక్షి చెప్పుచున్నాడు; ఆగష్టు 2వ తేదిని జరగిన సభలో తన మీాద నెవ్వారును ననుమాన పడలే దనియు ప్రతివాది మాత్రమే తన మీాద దోషారోపణము చేయుచున్నాడనియు వాది బహిరంగముగా చెప్పినప్పుడు శంకరమ్మా సందేహాములను తా నావఱకే తెలిపియుండిన సంగతిని వాదికి స్మరణకుఁ దెచ్చితినని యతఁడు రూఢిగా చెప్పుచున్నాఁడు. ఇది వాది లేదనుచున్నాఁడు; కాని యది యే నిశ్చిత మార్గమున చేయఁబడవలెనో స్పష్టము కాక పోయినప్పటికిని ఈసభలో జరగిన దాని యొక్క పర్యవసానము వాది 4వ సాక్షి యైన జోగయ్య చేత సహితము వాది తన నడతను శుద్ధపఱుచుకో వలెనన్న యభి ప్రాయము తెలుపుట యయినందుకు సందేహము లేదు. అట్లనుటలో తన యభిప్రాయ మంతయు ప్రతివాది గౌరవము గలవాఁడు గనుకను నేరము మోపుచున్నాఁడు గనుక ను వాది ప్రతివాది వద్దకుపోయి శాంత సమయమునందు సంగతులను వివరించిచెప్పి తన్ను శుద్ధపఱుచు కోవలె ననుటయే యని వాది 4వ సాక్షి చెప్పుచున్నాఁడు. అంత మంది మనుష్యు లతనికి వ్యతిరేకముగా చెప్పుచున్నప్పుడు వాది న్యాయ సభలో తన నడతను శుద్ధపఱుచుకోవలసినదని వాది 4వ సాక్షి యొక్క యభిప్రాయమయినట్టు తాను గ్రహించితి నని ప్రతి వాది 4వ సాక్షి చెప్పుచున్నాఁడు.

24. ఈ సభజరిగిన తరువాత మూడు వారములకు రాళ్ళవేఁత యభియోగము తాలూకా దండ విధాయకుని సభలో తేఁబడినది; తాను చేసిన విచారణల నన్నిటిని బట్టి వాది రాళ్ళువేయుటను ప్రోత్సాహపఱచినాఁడని యభియోక్తచేసిన దోషారోపణమునకు

మంచియాధార మున్నదని ప్రతివాది తన 27 వ సాక్షి యైన పి. శ్రీని వాసరావుతో చెప్పినది యింతకు గొంత కాలము ముందు.

25. రాళ్ళుపేయుట రామబ్రహ్మముయొక్క యింటిలో కాపురమున్న వాడియొక్క పనియనియు, దానికినిజమయిన కారణము స్త్రీలతో వనపాలనోద్యోగి (ప్రతివాది 54 వ సాక్షి) యొక్కయయుక్త సంబంధ మనియు, బాలుఁడు తన భార్యను వేఱుగా కాపుర ముండుట కయి యంపుమనికోరుట కిదియే కారణమనియు, తానుచేసిన విచారణ లలో ప్రతివాది సాధారణమైన జాగ్రత్త నుపయోగించియుండిన యెడల నీ పర్యవసానమునకు వచ్చియుండవలె ననియు, వాదియొక్క వాదము. ఆ బాలుఁడు వనపాలనోద్యోగిపై దోషారోపణము చేయుచు తనతో నొకకథ చెప్పెననియు, వనపాలనోద్యోగిని గూర్చిన కలహాముల మూల మున నిల్లు విడిచెననియు వాది చెప్పుచున్నాఁడు. అయినప్పటికిని తర్వాత నొకప్పుడు తాను వనపాలనోద్యోగితో మాటాడుచు నక్కడ కూరుచుండియుండఁగా నింటివిూఁద నొకరాయి ప్రత్యక్షముగా పడి నప్పుడు సహిత విూసంగతిని తా నెప్పుడును వనపాలనోద్యోగితో చెప్పలే దని యతఁ డొప్పుకొనుచున్నాఁడు. ఉన్నత పాఠశాలలోను వీరాస్వామి నాయని యొక్కయు వెంకట్రామయ్య యొక్కయు గృహ ములలో జరగిన సభలలోను ప్రతివాది తన ముఖముమీఁదనే తన్ను నిందించినప్పుడు వనపాలనోద్యోగివయి బాలుఁడు నిందమోపిన విషయ మయి తానెప్పుడు నొక్క మాటయినను పలుకలే దనియు రాళ్ళువేయుట యింట కాపురమున్న వారి పనియని చూపుటకు దారి తీసెడు సమాచారమును దేనిని తాననుగ్రహింపలే దనియుకూడ వాది యొప్పుకొను చున్నాఁడు. తన వాదమున కేమైన నాధారముండిన పక్షమున వాది స్వాభావికముగా తన ప్రస్తుత వాదము నుదాహరింప గోరుట కివి యన్నియు సమయములు; ఇటువంటి యవకాశములు తట స్థించినప్పుడు ప్రతివాది తనకు విరోధముగా తన నమ్మకమును వెల్లడి

చేయుచున్న సాధనములను మాత్రమే కలిగి యుండునట్లు ప్రతివాదిని
ిడిచి యూరకుండిన యెడల నతఁడు తన్ను మాత్రమే తాను నిందిం
చుకోనలెను.

26. ఒకసారి రామబ్రహ్మముయొక్క యింటిమీఁద రాళ్ళు
పడకుండ నిలుపుట కయి చిన్నస్వామి పడవమనుష్యులలో కొందఱిని
వాది యిచ్చెదనన్నట్టును, ఇంకొకసారి రామబ్రహ్మముయొక్క కొమా
రితలలో నొకతె రాళ్ళు వేయుచుండఁగా నొక కూలివాఁడు చూచెనని
తాను విన్నట్టును, వాది చెప్పినట్టు ప్రతివాది 4 వ సాక్షి చెప్పు
చున్నాఁడు; కాని యిది తాను నమ్మనందున ప్రతివాది కీవిషయము
తెలుపలే దని సాక్షి చెప్పుచున్నాఁడు. 1889 వ సం॥ ఆగష్టు నెల వఱ
కును తాను చాకలి వానిని పనిలోఁబెట్టుకోలేదని వాది చెప్పు
చున్నాఁడు గాని వీరాస్వామినాయని (11వ సాక్షి) యింటి వద్ద సభకు
ఆ సేవకుఁడు పిలిపింపఁబడి యక్కడ నుండినట్టు గౌరవార్హా లయిన
సాక్షుల యొక్క ప్రమాణము మీఁద చెప్పిన సాక్ష్యమున్నది; దానిని
సందేహించుటకు నాకు హేతువు కనబడదు. ఇంకను పట్టుదలతో
వాదింపఁబడినవి——చిన్నస్వామియొక్క పడవలకార్యస్థానమైన యటు
వంటి బహిరంగ స్థలమునుండి రాళ్లు వేయఁబడు నని ప్రతివాది నమ్మ
కూడ దనియు, అక్కడనుండి రాళ్లు వేయఁబడినను రాళ్ళువేయుటతో
వాది సంబంధమును స్థిరపఱుచుటకు సంగతు లతిదూర మైనవనియు,
ఇరుగు పొరుగులనున్న పెద్దమనుష్యులు (ప్రతివాదియొక్క 2, 3, 4
సాక్షుల వంటివారు) తమతో శంకరమ్మ యంతకు ముందు పెట్టుకొన్న
మొట్టలలో నామెకేల సాయము చేయకపోయిరో కనుఁగొనుట కయి
ప్రతివాది యేమయిన విచారణ చేసియుండిన యెడల రాళ్ళు వేయుట
యింటిలోని వారిచేత జరపఁబడుచున్న హేతువుచేతనే యని యత్నఁదు
కనిపెట్టియుండు ననియు,——అనునవి. అడ్డు పరీక్షలో నీ సాక్షులనుండి

యిటునంటి దేదియు వెడలఁదీయఁబడలేదు. ఇందుకు ప్రతికూలముగా ప్రతివాదియొక్క 1, 2, 3, 5, 17 సాక్షులు ప్రతివాదికంటె తక్కువ పరికరములతోను నిస్సందేహముగా సద్విశ్వాసముతో నడచుచును ప్రతివాదియొక్క నిర్ణయమున కేవచ్చి వాది రాళ్ళువేయించినాఁడని నమ్మటను మన మెఱిఁగియున్నాము.

27. తన యిటువంటి నమ్మకమునకుఁగల హేతువులలో నొకదానినిగా వాది మంచి నీతి వర్తనముగలవాఁడు కాఁడని (దీనిని ౬ వ సారాంశముకింద సత్యమని వాదించుచున్నాఁడు) తా నెఱిఁగినటును ప్రతివాది చెప్పియున్నాఁడు; అతఁడు తానును వాదియు 1881,82 వ సంవత్సరములనుండి స్నేహితులుగా నుండుట మానివేసిన ట్లొప్పుకొనుచున్నాఁడు. 1889 వ సంవత్సరములో వాదియీఁద తనకు ద్వేషమున్నట్లొప్పుకొనఁడుగాని సాంఘికమత విషయములలో వాది యభిప్రాయములను తాను ద్వేషించు చున్నాఁడ నని చెప్పుచున్నాఁడు. అయినను భిన్నపక్షముల వారిలోఁగల మనోధర్మస్థితిలో నిటు వంటి సూక్ష్మవిభేద వర్ణన మంగీకరింపఁబడ నేరదని చూపుటకు చాలినంత సాక్ష్యములో బయటఁదీయఁబడినది. ప్రతివాదియొక్క "వివేకవర్ధని" లో వాదియొక్క వ్యాసములను ప్రకటించుటనుగూర్చిన వివాదములు (ఏగురుతు నిదర్శన పత్రము), వాదియొక్క యూస్తికపాఠశాల విషయమయి ప్రతివాదియొక్క ప్రతికూలాభిప్రాయములు ప్రతివాదియొక్క పత్రికపయి క్రమ్మర వాదియొక్క ప్రతికూలాశయములు (౫, ఈ, నిదర్శన పత్రములు), రాత్రిపాఠశాలలోను ప్రార్థన సమాజములోను కలిగిన విదళనములలో రెంటిలోను వాది ప్రతివాదులు ప్రతిపక్షులగుట, వాదియొక్క యొక్క స్నేహితుని చేతను వాదియొక్క దుర్బోధచేత తాను ప్రతికూలలేఖ వ్రాసితినని ప్రతివాదితో చెప్పిన యింకొక స్నేహితుని చేతను విధవాపునర్వివాహసమాజ సంబంధమున వ్రాయఁబడిన

ప్రతివాదిమీఁది ప్రతికూలలేఖలు, వాది ప్రతివాది దానికి విపక్షప్రతికను బైలుదేఱఁ దీయుట, పారిశుద్ధ్య విచారణసంఘములోను దాని యుపసంఘములలోను వాదిప్రతివాదుల నిరంతర ప్రాతికూల్యము,— 1880 మొదలు 1889 వఱకును పరస్పర ఘర్షణము యొక్క వివిధ కారణములను గూర్చిన యశేషసాక్ష్యముయొక్క ఫలము. 1889 వ సంవత్సరము జూలయి నెలలో రాళ్లవేఁత వ్యవహారములో ప్రతివాది తనవిచారణల కారంభించినప్పు డుభయులమధ్య నిప్పుడున్న గర్భ శత్రుత్వమును సమీపించెడి దేదియు కాకపోయినను వాదిపయి స్పష్ట మయిన ప్రతికూలభావమును కలిగియుండె నని నామనస్సులో సందే హమును విడువకుండుట యయియున్నది.

28. కాని యీ సారాంశముకింద నిష్కృతిధన మడుగఁబ డిన ప్రతివాది వాక్యములు ద్వేషముచేత చెప్పఁబడిన వని యే విధ ముచేతను దీని ననుసరించి యేర్పడదు. ప్రతివాది వాక్యములు, సం బంధులచేత నంగీకరింపఁబడిన విచారణ సరణిలో తననుండి పైకి తీయఁబడినట్టియు నట్టిమనుష్యుల లాభమునకయి వారియెడలను లో కము నెడలను (ఏలయన రామబ్రహ్మముయొక్క యింటిమీఁద రా ళ్లువేయుటవంటి దీర్ఘనిరంతర దోషకర్మము లోకాపఖ్యాతికర మయి నందుకు సందేహములేదు) గల కర్తవ్యతాబుద్ధితో తనచేత చేయఁబడి నట్టియు వాది శిలాఫలకమును ప్రారంభోపరచుచున్నాఁడన్న పరిశు ద్ధవిశ్వాస నివేదనము లయిన పక్షమున, అప్పుడు ప్రతివాది చేసిన విచారణలు న్యాయముగను, సామాన్య నైపుణ్యముతోను, జాగరూ కతతోను చేయఁబడిన పక్షమునను తద్వాక్యములు విచారణతో సంబంధింపనివి కాకపోయిన పక్షమునను ఇతరవిషయములలో నతఁ డు వాదికి ప్రతికూలభావమును వహించియున్నాఁడన్న యేకసంగతి యూతనివాక్యముల కంటియుండు స్వతంత్రతను నశింపఁజేయుటకు

ప్రత్యేకముగా సమర్థమయి యుండదు. శంకరమ్మ తనతో మొట్ట మొదట మొఱ్ఱపెట్టుకొన్న కాలము మొదలుకొని యీ విషయము లో నాతని సమగ్రపర్యవర్తననుబట్టి యాతని గుణదోష నిర్ణయము చేయవలెను; ఈ విషయమయి పయిని చూపఁబడిన సాక్ష్యము సం దేహలేశము నైనను విడువ దని నేను తలఁచుచున్నాను.

29. ప్రతివాది ద్వేషముచేత ప్రేరితుఁడైన పక్షమున, శంక రమ్మ వాదిపైఁ గల తన యనుమానము చాటుచు తిరుగ నారంభించి నప్పుడే తనకుఁగలిగిన మొదటి యవకాశమునే యతఁడు నిశ్చయ ముగా చేకొని యుండును. స్థాపింపఁబడిన యాతని పర్యవర్తన మంత యు, శంకరమ్మ యెత్తుడుచేత విచారణలో ప్రవేశించెననియు, ఆమె యొక్కయు, రామబ్రహ్మముయొక్కయు స్పష్టమయిన నియోగము తోనే ప్రథమావకాశము కలుగఁగానే తిన్నగా వాదియొద్దకు పోయె ననియు, అభియోగము తెచ్చుచివిషయమున తొందరపాటును నివ ర్తనమా పఱిచె ననియు, కనఁబఱుచు చున్నది. అతఁడు నిజముగా నింటికి కావలియుంచుట మానివేసెను; (కావలి పెట్టినయెడల) తాను చేసిన దానికంటె నెక్కువ సూక్ష్మముగా నొకవేళ విషయమును గా లించి యుండనచ్చును; కాని యతఁడు సామాన్యమైన జాగరూకత లేకుండఁగాని యేమయిన నకృత్యమయినట్టియో, యనర్థమైనట్టియో విధమునఁగాని పర్యవర్తించెనని చూపుటకు సాక్ష్యములో నే నేమియు కనుకొనఁజాలను; ఆతఁడు సంబంధించిన మనుష్యులయొక్క మిక్కిలి స్పష్టమైన హితముకొఱకే పని చేయుచుండెను. రాళ్లు వేయుటలో వాది హస్తమును ముఖ్యముగా వాది యొక్కయే మానమును చూ పుచు ప్రతివాదిముం దేమియుండెనో సాక్ష్యము కనఁబఱుచుచున్నది; పక్షాంతరముగాని, సమాచారముగాని వాదిచేత నాతనికి చూపఁబడ లేదు. తనముందున్న సమస్త సంగతులనుబట్టి రాళ్ళుర్వుటను వాది

ప్రోత్సాహ పఱిచె నని ప్రతివాది నిష్కపటముగా నమ్మెననుటకు సందేహముండఁ జాలదని నేను తలఁచుచున్నాను. ఈ వాక్య మతఁడు సాధ్యమైనయెడల చిరకాలమునుండి జరుగుచున్న నేరమును నిలుపుట కై శంకరమ్మకును రామబ్రహ్మమునకును ప్రజలకును తన ధర్మమును వారిచేత నియ్యఁబడిన యధికారమునుబట్టి నిర్వహించుచున్న సమయములో బీ. వీ. జోగయ్యచేతను శ్రీనివాసరావుచేతను (వాది 4వ సాక్షి ప్రతివాది 27వ సాక్షి) ఆతనినుండి పైకి తీయఁబడిన దయి యుండెను; అతని వాక్యము విచారణముతో సంబంధింపనిది కాదనుట స్పష్టము. తాలూకాదండవిధాయకుఁడు తనముందున్న సాక్ష్యమంతటితోను (ప్రతివాదిది కలుపుకొని) వాది మీఁద తేఁబడిన యభియోగము నబద్ధమని కడపట కొట్టివేయుట నిజమే; కాని యీ నభవారు వాది నిశ్చయముగా ఈ నేరము ప్రోత్సాహపఱిచినాఁడా యని కాని న్యాయానుసారముగా పనిచేసెడి వాఁడు ప్రతివాదివలె నదే పర్యవసానమునకు వచ్చియుండునా యనికాని, వివేకియైనవాఁ డిటువంటి సంగతి సందర్భములలో నిట్లు చేసియుండునా యనియైనను కాని, చూడవలసిన పనిలేదు. ఈ సభవారు చూడవలసినది రాళ్లవేతను వాది ప్రోత్సాహ పఱిచినాఁడని ప్రతివాది వాస్తవముగా నిర్వ్యాజబుద్ధితో నమ్మెనా యనుట; దీనిని గుఱించి పూర్వోక్త సాక్ష్యమునుబట్టి నా కెంతమాత్రమును సందేహము లేదు.

30. పూర్వోక్తము లయిన హేతువు లన్నిటిమీఁదను బీ. వీ. జోగయ్యతోను, పీ. శ్రీనివాసరావుతోను ప్రతివాది పలికిన వాక్యములు రామబ్రహ్మముయొక్క యింటిమీఁద రాళ్ళువేయుటను వాది ప్రోత్సాహపఱిచెనన్న యాతని నమ్మకమును తెలిపెననియు, ఆవాక్యము లే సందర్భమున నవి చేయఁబడినవో యా సంగతులలో

విశేషాధికార విశిష్టము లనియు, ఈ సారాంశములో నేను నిర్ణయించుచున్నాను.

14. According to both sides, stone-pelting had been going on at intervals for some months up to August 1889, on Ramabrahmam's house; and from the evidence of plaintiff himself as well as that of defendant and the defendant's 3rd, 4th, 5th and 17th witnesses it is clear that Ramabrahmam and his sister-in-law Sankaramma who was the senior lady of the house, had repeatedly complained that the stones were being thrown by their son-in-law, a boy in whom plaintiff admittedly took a special interest, and who, at the time with which this issue is concerned, was living separately in a choultry under arrangements admittedly made for him by the plaintiff, having left his wife's (Ramabrahmam's) house because of disputes with Ramabrahmam and Sankaramma in the course of which, as plaintiff himself acknowledges, the boy had wanted his wife to be sent to live separately with him. Ramabrahmam is dead and Sankaramma has not been examined; but there is the testimony of the foregoing defence witnesses which sufficiently shows that Sankaramma had been going about making no secret of her suspicions that plaintiff was instigating the boy to pelt stones on their house because they had refused to send the boy's wife away to live separately with him, the suggestions being that plaintiff had an improper object in endeavouring to get the girl sent to live elsewhere with this boy, who was under his protection and influence. From the evidence of those witnesses and defendant's 1st and 2nd witnesses it is also plain that it was only after nothing had come of all her previous complaints and after defendant had once declined to interfere in the matter and had referred her to the authorities, that defendant was moved by Sankaramma's appeals on the 28th July 1889 to assist her by his enquiries.

15. Defendant says that, on that day, Sankaramma in tears came to him complaining that nobody had helped her to try and stop the stone-pelting which was going on even then, and re-iterated her convictions against plaintiff adding that the stones were coming from the Duggirala yard and the upstairs building in which the boat-office of late Chinnaswamy's esta-

of which plaintiff is admittedly an executor, was located. Sankaramma, defendant says, then implicated two lads Tirupatirazu and Venkatappayya (of whom the former was an assistant teacher in plaintiff's school) along with Ramabrahmam's son-in-law; and defendant, yielding to her entreaties to enquire into the matter (and defendant there is no doubt, is a man to whom people with grievances and difficulties in this town do resort for assistance and advice) went first to Duggirala Surya, prakasa Row (2nd defence witness) the owner of the house-attached to Duggirala yard, in which those two lads were living with the 17th defence witness.

16. The 1st defence witness K. Rameswara Row who is Head master of the town branch of the High school under plaintiff was present throughout that interview between Sankaramma and defendant; and though not professing to remember the whole details of their conversation, he substantially corroborates defendant's testimony as to Sankaramma's statements, adding that he himself was so impressed with the genuineness of her distress that he at once believed her accusations against his own head master the plaintiff.

17. The 2nd defence witness fully corroborates defendant as to what occurred in the course of defendant's enquiries that day at the Duggirala yard, at Ramabrahmam's house and at Chinnaswamy's upstairs. In the yard they found a heap of bricks, and on Ramabrahmam's roof they found pieces of brick of the same kind — one circumstance going to corroborate Sankaramma's complaints. While they were in Ramabrahmam's house, some stones fell on it. She repeated that Ramabrahmam's son-in-law was pelting them at plaintiff's instigation because his wife was not sent to live separately with him, and she added that the boy would then be found in Chinnaswamy's upstairs from which direction the stones were coming. On going to Chinaswamy's upstairs they did not find the boy there, but they found two stones similar to those which had just fallen on the house; some Goomastah said that these stones were kept there to beat out gold ornaments — an explanation not commending itself to their minds; and Chinaswamy's 2nd son (38th defence witness) told them that plaintiff's washerman-servant had been seen throwing stones and running to plaintiff's

house — more circumstances going to corroborate Sankaramma's accusations. The Forester (54th defence witness) who lodged in Ramabrahmam's house told defendant that plaintiff had asked him to speak to Ramabrahmam to send the boy's wife to live separately with him; and 2nd defence witness told defendant that he had heard the stone-throwing had ceased during a period when the boy's wife had been sent away to Narsapur. The Forester (54th defence witness) corroborates defendant; and the 2nd defence witness states that on the matarials then before them he himself formed the opinion that plaintiff had had a hand in the stone-pelting and communicated that opinion to defendant giving practical effect to it by warning the 17th defence witness to vacate the Duggirala house and yard or to send away the suspected lads, Tirupatirazu and Venkatappayya — which was done a few days afterwards.

18. But, besides the foregoing materials, defendant had more before him by the time that he made the statements on which damages are claimed under this issue.

19. Plaintiff was not in Rajahmundry on that 28th July; but on his return defendant went straight to him and had that interview with him in the High School on 30th July, which has been referred to under 1st issue. Next day, there was a regular meeting about the business at the house of pleader Veeraswamy Nayudu (plaintiff's 11th witness) to which defendant was summoned at plaintiff's own request. This witnesses distinctly corroborates defendant in stating that when defendant at that meeting, expressed to plaintiff his belief as the result of his enquiries that plaintiff had instigated the stone-pelting, plaintiff was silent—conduct strongly calculated to corroborate Sankaramma's accusations. Plaintiff himself practically admitted this fact in cross-examination and was not asked, in re-examination to explain it, but his 11th witness says that he kept quiet because there had been hot words between him and defendant at Venkatramayya's (4th defence witness's) house about the same matter. This explanation, however, cannot de accepted because it is certain that there was no meeting at Venkatramayya's house till the 2nd August.

20. In reply to plaintiff's 11th witness at the meeting on 30th July, defendant gave the names of his informants who,

with the suspected lads, were sent for, and in consequence of what passed, defendant says he was confirmed in his belief against plaintiff while plaintiff's 11th witness himself says he came to the conclusion that the three suspected lads should be sent away. The 17th defence witness who was present at that meeting, swears that he then mentioned in plaintiff's presence that Sankaramma had complained to himself that plaintiff had instigated these pupils to pelt the stones because she had refused to accede to plaintiff's request to send the boy's wife to live with him. The 5th defence witness, who was Sankaramma's and Ramabrahmam's pleader in the stone-pelting case, was also present at that meeting and says that he had told defendant the result of his own enquiries and that when, at the meeting, he intimated his intention of filing a charge against the plaintiff, plaintiff said nothing. This witness adds that defendant urged him not to be precipitate in filing the charge, but to discuss the matter first with plaintiff's 11th witness who was talking about a compromise.

21. On 2nd August, in consequence of information that stones had again been thrown on Ramabrahmam's house, defendant went there with the Acting Police Inspector (6th defence witness who after seeing the premises, went away and defendant says that he was talking with his 4th defence witness Venkatramayya near the latter's house, when one T. Nagaraju, an inmate of Ramabrahmam's house came up and informed them that he had seen Tirupatirazu (plaintiff's assistant aforesaid) throw stones. The 4th defence witness adds that he then communicated to defendant the results of his own enquiries on Sankaramma's previous complaints to himself.

22. It was while this conversation between defendant and Venkatramayya was going on, and after so much had passed calculated to make defendant believe Sankaramma's implication of plaintiff that plaintiff's 4th witness B. V. Jogayya came up and asked what the conversation was about; and it was then that defendant told this witness his belief that plaintiff had instigated the stone-pelting. It was this witness who thereupon went and fetched plaintiff to Venkatramayya's (4th defence witness's) house, and the meeting took place which has already been refereed to as that at which hot words ensued.

23. The 4th defence witness says that when Sankaramma complained to him of the son-in-law throwing stones and that she suspected plaintiff of instigating him, he (the witness) told plaintiff at the time of Sankaramma's suspicions against him; and he is positive that when plaintiff at the meeting of 2nd August declared that he was suspected by nobody and that defendant alone was implicating him he reminded plaintiff of having already told him Sankaramma's suspicions. This the plaintiff denies; but there is no doubt although it is not clear in what precise way it was to be done, that the upshot of what passed at this meeting was an expression of opinion, even by plaintiff's 4th witness Jogayya that plaintiff should clear his character. Plaintiff's 4th witness says all he meant was that, as defendant was a respectable man and was accusing him, plaintiff should go to defendant and clear himself by explaining matters to him in their calmer moments. The 4th defence witness says he understood plaintiff's 4th witness to mean that plaintiff should clear his character in Court when so many people were speaking against him.

24. Three weeks after that meeting the stone-pelting charge was filed in the Taluq Magistrate's Court; and it was at sometime before then that defendant told his 27th defence witness P. Srinivasa Row of his conviction. from all the enquiries he had made, that the complainant's accusation, that plaintiff had instigated the stone-pelting, was well founded.

25 Plaintiff's theory is that the stone-pelting was the work of inmates of Ramabrahmam's house, that the real cause of it was the Forester's (54th defence witness's) improper relations with the females that *that* is why the boy wanted his wife to be sent away to live separately with him, and that if defendant had exercised ordinary care in his enquiries he must have arrived at these conclusions. Plaintiff says that the boy told him a story implicating the Forester, and left the house in consequence of disputes about the Forester. Yet he admits that he never told the Forester this even when, on a subsequent occasion, a stone actually fell on the house while he was sitting there talking to the Forester. Plaintiff also admits that when defendant was accusing him to his very face at the High School and at the meeting at Viraswamy Naidu's and Venka-

ramayya's houses, he never mentioned a word about the boy's implication of the Forester or vouchsafed any information directed to show that stone-throwing was the work of inmates of the house. All these were occasions when plaintiff would naturally mention his present theory if he had any foundation for it; and he has only himself to blame if, with such opportunities, he left defendant possessed of only the meterials on which defendant was expressing his belief against him.

26. The 4th defence witness speaks to one occassion when plaintiff offered to lend some of Chinnaswamy's boatmen to Ramabrahmam to stop the stone-pelting and to another occasion on which he was told that a cooly had seen one of Ramabrahmam's own girls throwing stones; but the witness says he did not believe this and did not communicate these matters to defendant. Plaintiff says his washerman servant was not employed by him till August 1889 but there is the sworn testimony of respectable witnesses, which I see no reason to doubt, to that servant having been sent for and present at the meeting at Viraswamy Naidu's (11th witness's) house. What is further urged is that defendant could have believed that stones would be thrown from so public a place as Chinaswamy's boat office, that even if they were thrown from there the circumstances were too remote to justify the connection of plaintiff with the stone throwing and that if defendant had made any enquiry to find out why the respectable neighbours (the 2nd 3rd and 4th defence witnesses for instance) had not helped Sankaramma in her previous complaints to them, he would have discovered it was because the stone-throwing was being done by inmates of the house. Nothing of this sort was elicited from these witnesses in cross-examination. On the contrary we have the 1st, 2nd, 3rd, and 17th defence witnesses, though with *less* information than defendant and presumably acting *bona fide*, coming to the same conclusion as defendant and beliving the plaintiff did instigate the stone pelting.

27. Defendant has stated it as one of his reasons for his similar belief, that he knew plaintiff not to be a man of good moral character (which under the 5th issue he pleads to be true); and he admits that he and plaintiff had ceased to be on good terms since 1881 or 1882. He does not acknowledge

personal ill-feeling in 1889 towards plaintiff but says he disliked plaintiff's opinions on social and religious matters. Quite sufficient, however, has been elicited in evidence to show that this qualified description of the state of feeling between the parties cannot be accepted. The effect of the whole evidence as to various causes of friction from 1880 to 1889 disagreements about publishing plaintiff's articles in defendant's "Vivekavarthani" (see Exhibit A), defendant's attacks on plaintiff's Theistic School with plaintiff's counter-attacks on defendant's paper (see Exhibits VIII and E), a split in the night school followed by a split in the Prardhana Samaj in both of which the parties were opposed, attacks on defendant in connection with the Widow Re-marriage Association by one friend of plaintiff and by another who informed defendant he had written his attack at plaintiff's instigation, plaintiff starting a rival paper to defendant's and constant opposition between plaintiff and defendant in the Municipal Council and on Municipal sub-committess—the effect is to leave in my mind no doubt that when defendant entered upon his enquiries in the stone-throwing affair in July 1889 he had a distinct personal feeling against the plaintiff though nothing approaching the bitter enemity which now exists between them.

28. But by no means follows defendant's statements, on which damages are asked under this issue were maliciously made. If defendant's statements were expressions of this honest belief that plaintiff instigated the stone-pelting, elicited from him in the course of his enquiries authorised by the persons concerned, and made by him in the interest of those persons from a sense of duty to them and to the public (for a long continued offence such as that stone throwing on Ramabrahmam's house was undoubtedly a public scandal), then if defendant's enquiries were made fairly and with ordinary care and caution and his statements were not irrelevant to that enquiry, the single circumstance that he had a personal feeling against the plaintiff in other matters will not suffice by itself to destroy the privilege which would attach to his statements. He has to be judged by his whole conduct in the matter from the time of Sankaramma's first complaint to him; and as to this the evidence above set out can, I think, leave little doubt,

29. Had defendant been actuated by malice, he would surely have taken the earlier opportunity he had when Sankaramma was going about making no secret of her suspicions against plaintiff. His whole proved conduct shows that he entered upon his enquiries under pressure from Sankaramma and with the distinct authority of herself and Ramabrahmam that he went straight to plaintiff at the earliest opportunity and that he discouraged any precipitancy in filing the charge. No doubt he ommitted to have the premises watched and might perhaps have sifted the matter more minutely than he did, but I can find nothing in the evidence to show that he acted without ordinary care or in any unfair or undue manner and he was acting in the most obvious interests of the persons concerned. The evidence shows what defendant had before him pointing to plaintiff's hand in the stone-throwing especially plaintiff's own silence and no alternative theory or information was vouchsafed to him by plaintiff. And in all the circumstances before him, there can, I think, be little doubt that defendant did honestly believe that plaintiff instigated the stone pelting. That was his statement elicited from him by B. V. Jogayya and Srinivasarao (plaintiff's 4th witness and defendant's 27th witness) in the course of his duty to Sankaramma and Ramabrahmam and the public under the authority given him by those persons and to stop, if possible, a long continuing offence, and his statement was plainly not irrelevant to his enquiry. No doubt the Taluk Magistrate, with all evidence before him (including defendant's) ultimately dismissed the charge against plaintiff as false; but this Court has not to see whether plaintiff did in fact instigate the offence, or whether a person acting judicially would have come to the same conclusion as defendant, or even whether a reasonable man would, in the same ciscumstances, have done so. What the Court has to see is whether defendant did in fact honestly believe that plaintiff instigated the stone-throwing, and of this, on the foregoing evidence, I have no doubt whatever.

30. On all the foregoing grounds, I find under this issue that defendant's statements to B. V. Jogayya and P. Srinivasa-Row expressed his belief that plaintiff had instigated the stones-

throwing on Ramabrahmam's house and that those statement-were privileged in the circumstances in which they were made.

సంయుక్త దండవిధాయకునియొద్ద 1890 వ సంవత్సరము జూలయినెల 29వ తేదిని నామీఁద తేఁబడిన యభియోగములు రెండును సంవత్సరకాలము విమర్శనములో నున్నమీఁదట 1891 వ సంవత్సరము జూలయినెల 27 వ తేదిని కొట్టివేయఁబడెనని యీవఱకే తెలిపి యున్నానుగదా. 1890 వ సంవత్సరము జూలై నెల 15వ తేదిని మండలన్యాయసభలో మూడువేల రూపాయలు మానసష్టమున కయి యిప్పింప వలసిన దని నాపైని లక్ష్మీనరసింహాముఁగారు తెచ్చిన వ్యాజ్య మంత శీఘ్రముగా ముగియక దాదాపుగా (మూడుమాసములు తక్కువగా) మూడు సంవత్సరముల కాలము నడచిన పిమ్మట 1893వ సంవత్సరము మార్చినెల 10 వ తేదిని తీర్పఁబడెను. ఈతీర్పులో మండల న్యాయాధిపతి యించుమించుగా సారాంశముల నన్నిటిని నా కనుకూలముగానే నిర్ధారణము చేసినను, "ఇంట్లమీఁద రాళ్లు వేయించువారు పెద్దమనుష్యులుగా పరిగణింపఁ బడుచున్నారు" అని నేను వివేకవర్ధనిలో ప్రకటించిన దానిని గూర్చి నాకు ప్రతికూలముగా నిర్ణయము చేసి, "వాది యీ వ్యాజ్యమునే తీసికొని రాకుండ వలసినది" "సతిరస్కార నష్టమున కర్హమయిన వ్యవహార మెప్పుడైన, నుండిన యెడల ఇది యొకటి" అని వ్రాసి, నేనొక యణా వాదిపరువునష్టిక్రింద నిచ్చునట్లును ఎవరి వ్యయములు వారే భరించునట్లును తీర్పు చెప్పెను. ఈ వ్యవహారము లిట్లు తీర్పఁబడిన తరువాత సహితము లక్ష్మీనరసింహాముగారు నాయెడల మంచి యభిప్రాయమును విడువనివారయి, కనఁబడినచోట నెల్ల నాకు నమస్కారము చేయుచు, నాతో మాటాడుచు వచ్చిరి.

పురమందిర నిర్మాణమును గూర్చి యీవఱకే చెప్పఁబడినది. దానితోఁ జేర్చి కట్టఁబడిన ప్రార్థన మందిర ము గూర్చి కొంచెము

చెప్పనలసి యున్నది. పురమందిరమునకు వలె ప్రార్థనమందిర నిర్మాణమున కయిన వ్యయముల నన్నిటిని నే నొక్కఁడనే భరింపలేదు. వ్యయములలో విశేషభాగము చందాల మూలమున సమకూర్పఁబడినది. రాజమహేంద్రవర ప్రార్థనమందిరమును గూర్చి 1897 వ సంవత్సరము మెయి నెలలో "సత్యసంవర్ధని" యందు నేను ప్రాసినదాని నింపు క్రిందఁబొందు పఱుచుచున్నాను.—

"ఈ మండలములోని పెనుమంట్రలో డెల్టా సూపరింటెండెంటుగా నుండిన మ-రా-శ్రీ టీ. శేషాచలము నాయఁడుగారు మూఁడు సంవత్సరముల క్రిందటఁ దమ మరణశాసనములో నూఱు రూపాయలు రాజమహేంద్రవర ప్రార్థనసమాజమున కిచ్చునట్లు ప్రాసి లోకాంతరగతులు కాఁగా, తదనంతర మాయనయన్నగారు రగుమే-రా-శ్రీ రామదాసు నాయఁడుగారా నూఱురూపాయలును నాయొద్దకుఁ బంపిరి. అప్పు డా నూఱు రూపాయలను స్థిరమయిన యేదో యొకపని కుపయోగింపవలె నని యాలోచించుచుండఁగా నీశ్వరప్రేరణముచేత ప్రార్థనమందిరమును గట్టింపవలెనన్నబుద్ధి నాహృదయమునం దుదయించినది. అప్పుడు నా సంకల్పమును వెంటనే శ్రీరాజా గోడే నారాయణ గజపతిరావు బహుదూరు సీ-ఐ-ఈ గారికిఁ దెలిపి సహాయము వేఁడఁగా, వారు తమ సహజౌదార్యముతో మున్నూఱు రూపాయలను నాయొద్దకుఁ బంపిరి. ఆరూపాయలకు నావి యిన్నూఱు రూపాయలను జేర్చి మా సామాజికులకును మిత్రులకును దెలుపఁగా, మ-రా-శ్రీ న్యాపతి సుబ్బారావుపంతులుగారు నూఱు రూపాయలును, నాళము పద్మనాభముగారు నూఱు రూపాయలును, రెబ్బాప్రగడ పాపయ్యగా రేఁబది రూపాయలును, కనపర్తి శ్రీరాములుగా రేఁబది రూపాయలును, ఆర్-వేంకటరత్నము నాయఁడుగా రేఁబదిరూపాయలును, పెద్దిభట్ల వెంకటప్పయ్యగా రేఁబది రూపాయలును, రాయస

ము వెంకట శివుఁడుగా రేఁబది రూపాయలును, చందాలు వేసి యీ సత్కార్యమునకుఁదోడుపడిరి. ఈ చందాల విషయమున నిక్కడ నిం కొక యంశమును ముఖ్యముగాఁ జెప్పవలసియున్నది. మేము ప్రార్థన మందిరమును గట్టింపఁబోవుచున్నామని విని ముగ్గురుస్త్రీలు మే మడు గకయే హృదయపూర్వకమయిన భక్తితో నొకరు మూడు రూపా యలును, మఱియిద్ద ఱైదేసి రూపాయలును, మొత్తము మీఁద పదు మూఁడు రూపాయలను నావద్దకుఁ బంపిరి. వారి నామములను నే నిక్కడఁ గృతజ్ఞతాపూర్వకముగాఁ దెలిపియుందునుగాని వారి కోరిక ను బట్టి యిప్పుడు ప్రచురింప నశక్తుఁడ నయినందునకుఁ జింతిల్లుచున్నాను. ధనికులును ధనార్జనము చేయుచున్న వారు నైన పురుషులిచ్చిన నూఱు లు నిన్నూఱులు మున్నూఱుల కంటె నస్వతంత్రలయినయబలలు భక్తి పూర్వకముగా నిచ్చిన యీ మూళ్లును నైదులును భగవంతుని కధిక ప్రీతికరము లని నేను భావించెదను. పురుషులతోడ్పాటువలన స్త్రీలలో నిట్టి పరిశుద్ధాస్తికభక్తి యంతకంతకు వర్ధిల్లును గాక!"

ఈ మందిరములో నుపాసన కుద్దేశింపఁబడిన క్రిందికూటము మాత్రమే కాక పయిని మేడకూడ కట్టఁబడినది. మేడమీఁద విశాల మైన పెద్దగది యొకటి యున్నది. ఈమందిర నిర్మాణసమయము నందు దగ్గఱనుండి పనిచేయించుచు నాకు తోడ్పడినందున కయి రెబ్బాపర్తిగడ పాపయ్యగారికి వందనము లాచరించుచున్నాను. ఈమం దిర నిర్మాణమునకు దాదాపుగా రు 1500 లయినవి. నేను స్థలము నిచ్చుటయేకాక చందాల మూలమున వచ్చినదిగాక మిగిలిన దానిని కూడ నేనే భరింప వలసినవాఁడ నయితిని. సంవత్సరోత్సవ సమయ మునందు మ-రా-శ్రీ ఆర్-వేంకటరత్నమునాయఁడుగారు బందరు నుండి వచ్చి మందిరమును తెఱచి 1897 వ సంవత్సరము ఏప్రిల్ నెల 17 వ తేదిని గృహప్రవేశోత్సవమును నడపిరి.

1893 వ సంవత్సరారంభమున నూతన సంవత్సరపు బిరుదు లలో నిండియూ దొరతనమువాసు నాకు రావు బహాదూరు బిరుదము ననుగ్రహించిరి. ఈబిరుదాంకితమునకు నేనర్హుండ నగుదునో కానో కాని బహుస్థలములనుండి నేనెఱిగినవారును ఎఱిగనివారును కూడ న న్నభినందించుచు లేఖలు వ్రాసిరి. ఇట్లు నూటికంటె నెక్కు-వగా వచ్చిన లేఖలలో కొన్నిటిలోని కొన్ని భాగములను మాత్ర మిం దుదాహరించుచున్నాను.—

1. "Let me lose no time in congratulating you on your new honor. I have known of it for a long time but could not speak of it, as it was referred to me confidentially. As I said then and now say again there is no one within my knowledge that has better deserved it."—E. P. Metcalfe Esq., M. A., Principal, Rajahmundry College.

(మీయొక్క నూతనగౌరవమున కయి మి మ్మభినందించుట లో నేను కాలహరణము చేయకుందునుగాక ! దీనినిగూర్చి నేను చిర కాలమునుండి యెఱిగి యున్నానుగాని నా కాంతరంగికముగా నాలో చనకు పంపఁబడినందున దీనిని గూర్చి నేను మాటాడ లేకుంటిని. నే నప్పుడు చెప్పినట్లుగానే యిప్పుడును నే నెఱిగినంతవఱకు దీనికి మీ కంటె నెక్కు-వయర్హత గలవారు లేరని మరల చెప్పుచున్నాను.— మోటూ-పు దొరగారు.)

2 "How glad I was last night when 'The Hindu' put your name before my eyes and how rejoicing I am now when I am constantly thinking of the truly deserved honor conferred on your good self. In the long list of the recipients of honors, I cannot think of a more deserving recipient."..... S. Rangiah Chetty, B. A., Telugu Traslator to Govt,, Madras.

(గతరాత్రి హిందూపత్రిక మీ పేరును నాకన్నుల యెదుట బెట్టినప్పుడు నే నెంత సంతసించితిని! మీకియ్యఁబడిన నిజముగా సర్వో త్తమమైన గౌరవమునుగూర్చి తఱుచుగా తలఁచుకొనుచు నే నిప్పుడెంత

సంతోషమును పొందుచున్నాను! బిరుదులను పొందినవారి పెద్దపట్టిక లోబూకంబె నెక్కువపాత్రత గల వానిని నేనూహింపలేను.....

స. రంగయ్య చెట్టిగారు, చెన్నపట్టణము.)

3. "Although we are strangers to you we have much pleasure in conveying our sincere and cordial congratulations to you on the well deserved distinction conferred on you none too soon by the Government of India.

Our regret that we do not accept your theories in regard to social reforms concerning betrothal and marriage does not in the least mitigate against our admiring your single mindedness of purpose and perseverance in the paths of practical reform" .....N. Pattabhirama Rau, T. Varada Rao, Calicut.

(మేము మీకు క్రొత్తవార మయినప్పటికిని యుక్తకాలము లో నిండియా దొరతనమువారి చేత మీకు దయచేయఁ బడిన యత్యంతార్హమయిన ఘనతను గూర్చి మాహృదయ పూర్వకము లైన ససౌహార్దాభినందనములను మీకు తెలుపుటయం దానందము పొందుచున్నాము.

ప్రధానమును గూర్చియు వివాహమును గూర్చియు సంఘ సంస్కారవిషయములలో మీయూహలను మే మంగీకరింపమన్న విచారము, కార్యవిషయమైన మీ యేకాగ్రమనస్కతను ఆచరణీయసంస్కార మార్గములయందలి మీ పట్టుదలను ప్రశంసించుట నుండి మ మ్మణుమాత్రమును విముఖులను చేయను.....నెమలి పట్టాభిరామారావుగారు, తుమ్మలపల్లి వరదారావుగారు, కల్లికోట.)

4. "Though I have not known you in person, I have heard a great deal about you through the columns of the Press and through friends like Mr. M. Rangacharyar, M. A. and Mr. Venkata Sivavadhani &c. I am very glad to congratulate you on the well merited honor that was lately conferred on you by the Government of India, and it is no mean credit to you to say that your services in the cause of Social Reform have been

recognised by the learned world and the Govt.''..... M. B. Sreenivasaingar, Head master, High School, Kolar, Mysore.

(నేను మిమ్ము ప్రత్యక్షముగా నెఱిఁగియుండక పోయినను, వార్తాపత్రికలవలనను ఎమ్. రంగాచార్యులు ఎమ్. ఏ, వెంకటశివావధాని మొదలయినవారినలనను మిమ్మును గూర్చి విశేషముగా విని యున్నాను. ఈమధ్యను ఇండియా దొరతనమువారిచేత మీ కొసఁగఁబడిన యత్యుంతార్హమైన గౌరవమునుగూర్చి సంతోషపూర్వకము గా మిమ్మభినందించుచున్నాను. సంఘసంస్కార విషయమున మీపని పండిత ప్రపంచము చేతను ప్రభుత్వమువారి చేతను అంగీకరింపఁబడిన దని చెప్పుట మీకు తక్కువ ప్రతిష్ఠావహము కాదు. ..... ఎమ్. బీ. శ్రీనివాసయ్యంగారు, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుఁడు, కోలారు, మైసూరు.)

ఈనలుగురిలో మొదటివారిద్దరు నే నెఱిఁగినవారు; కడపటి వారిద్దరు నే నెఱిఁగనివారు. ఎఱిఁగనివారిద్దరిలో మొదటిలేఖ వ్రాసినవారు సంఘసంస్కార విషయమున నాయభిప్రాయములతో నేకీభవింపనివారు. నా కభినందన పత్రికలను బంపినవారిలో ననేకులు ఆంధ్రభాషాభివృద్ధి విషయమునను సంఘసంస్కార విషయమునను నేను చేసిన యల్పకార్యమును మహాకార్యముగా పొగడిరి. లేఖలు వ్రాసినవారు గాక యనేకులు నాకు తంత్రీముఖమున నభినందనముల నందించిరి. కొన్నిసమాజములవారు నన్నభినందించుచు నిర్ధారణము లు చేసి నాకుఁ బంపిరి. అట్టివానిలో నొక్కదాని నిందు క్రిందఁ బొందుపఱుచుచున్నాను.—

"We the members of the Literary Association, Cocanada, feel highly rejoiced that Government has been pleased to bestow on you the distinction of "Rao Bahadur," and, on offering you our hearty congratulations on this recognition of your invaluable services to the country, we feel proud to note with great satis-

faction that the choice could not have fallen upon a worthier person than one who distinguished from his early days for a taste for letters, for high conception of duty and for strong individuality of character, has so long devoted himself to the task of social and religious reforms to the improvement of Vernacular Literature, for diffusing useful knowledge among his country-men and women and to the improvment of the moral tone of society, and has made large and noble sacrifices in endeavouring to attain the objects he has set for himself without hoping for any rewards.

We pray to the Almighty to give you long life and enable you to continue your labours in the field of good work.

We have the honor to be
Dear Sir,

Your obedient Servants,
Duriseti Seshagiri Rao, Chairman &c".

(కాకినాడ సాహిత్యసమాజముయొక్క సభ్యులమయిన మేము దొరతనమువారు "రావుబహదూరు" అను గౌరవమును మీకొనఁగ ననుగ్రహించినందుకు అత్యంతానందభరితుల మగుచున్నాము. దేశమునకు మీరు చేసిన యమూల్యములైన సేవ లిట్లు బహిరంగాంగీకృతము లైనందున మీకు మాహృదయపూర్వకములైన యభినందనముల నందించుటలో, ఎవ్వరు తన తరుణవయసునుండియు విద్యాభిరుచి కొఱకును ఉన్నత కర్తవ్యతాభావనకొఱకును బలమైన ప్రవర్తనా ప్రత్యేకత్వముకొఱకును ప్రసిద్ధికెక్కి, సాంఘిక ధార్మిక సంస్కారకార్యమునకును తన దేశప్రభృతులలోను స్త్రీలలోను ఉపయుక్తజ్ఞానమును వ్యాపింపఁజేయుట కొఱకయి దేశభాషా వాఙ్మయాభివృద్ధికిని సంఘముయొక్క నీతిబలాభ్యుదయమునకును తన జీవితము నర్పించెనో యెవరు ప్రతిఫలాపేక్ష యేమియు లేక తానేర్పరచుకొన్న యుద్దేశముల నెఱవేర్చు ప్రయత్నములలో ఘనమైన యుత్తమ సుఖత్యాగములను చేసియున్నాఁడో యటువంటి వానికంటె యోగ్యతరు

ట్లైన పురుషుని మీఁద నీ యెన్నిక పడియుండఁజాలదు గదా యని కొంచెము తృప్తితో వ్యక్తీకరించుటకు గర్వపడుచున్నాము.

మీకు దీర్ఘాయుస్సు నిచ్చుటకును సత్కార్య క్షేత్రమునందు మీకృషి నింకను నడుపుచుండుటకు మిమ్ము శక్తునిగాఁ జేయుటకును సర్వశక్తుఁడైన దేవుని మేము ప్రార్థించుచున్నాము.)

చెన్నపురి రాజధానిలోను ఇతరస్థలములలోను ప్రకటింపఁబడిన యింగ్లీషు వార్తాపత్రికలలోను తెలుఁగు పత్రికలలోను నన్నభిసందించుచు వ్యాసములు వ్రాయఁబడినవి. వానిలో నొక్క యాంధ్ర ప్రకాశికలోనిదానిని మాత్ర మిందుదాహరించుచున్నాను.—

"రావు బహద్దర్ కందుకూరి వీరేశలింగము పంతులుగారు—రాజమహేంద్రవరము గవర్నమెంటు ఫస్టుగ్రేడు కాలేజీలో ప్రధాన పండితులగు మ. రా. రా. శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులు గారికి ఈ సంవత్సరారంభమున ఇండియా గవర్నమెంటువారు "రావు బహద్దర్" అను బిరుదు నొసంగిరి. ఇది సర్వజనులకును ఆహ్లాదకరముగదా! ప్రస్తుతము ఇంగ్లీషువిద్య నభ్యసించిన నాగరికు లందఱిలోను ఈయన మహనీయులు. ఈయనయొక్క అత్యద్భుతమగు నీతి పరివర్తనయును తెలుఁగు గ్రంథముల వ్యాప్తికిని అభివృద్ధికిని ఈయనపడిన ప్రయాసమును, సంఘసంస్కరణము కొరకు ఇరువది సంవత్సరములనుంచి ఈయన పడుచుండిన పాటును, ముఖ్యముగా స్త్రీపునర్వివాహమునకై తమధనమును కాలమును శక్తిని వినియోగపరచుటయును, సుగుణవంతులైనట్టియు దేశక్షేమమును కోరునట్టియు, బుద్ధిమంతులైనట్టియు సర్వజనులలోను ఆ మహనీయునకు మిగుల విఖ్యాతిని కలుగఁజేసినవి. ఆయన సర్వసత్కార్యములను కీర్తి నేమియు నపేక్షింపకయె భగవంతుని నమ్మికొని తాము విధిగా చేయవలసినను లనియే చేయుచుందురు. ఆయన సాధారణ కృత్యములం

స్వీయచరిత్రము

దును ఆకారమందును బహుసెమ్మదియు సాధుత్వమును కలిగియు
న్నను తాము చేయు సత్కార్యములందు అధికపట్టుదలయు సాహసి
మును కలిగి యుండుటయే కాక, సర్వవిధ పాపకార్యములయందును
డంబములయందును అసహ్యము కలిగి, సర్వజనోపయోగకరము లగు
పనులను సదా చేయుచుండును. అయనను క్రొత్తగా జూచువారంద
రును అయన డంబవేషాదులు లేక సాధువుగా నుండుటవలన 'ఈయ
నేనా వీరేశలింగము పంతులుగారు?' అని ఆశ్చర్యపడుచుందురు.
ఆయన తెలుఁగు భాషయందు వచనకావ్యములు, పద్యకావ్యములు,
నాటకములు, ఉపన్యాసములు, శాస్త్రములు మొదలగునవి సుమారు
ఎనుబదిగ్రంథములవరకును జేసిరి. ఈయనను తెలుగువచనకావ్యములకు
తండ్రియని చెప్పవచ్చును. కొందఱు మహాపండితులవలె పెటుకుఁజాలి
నిగాక ఈయన గ్రంథము లన్నియు మృదుమధుర సులభశైలిని వ్రా
యబడి, నీతి పూరితము లయి యుండుటయేగాక హిందూదురాచా
రరోగరసాయనములుగా నుండును. ఈమహానీయుఁడు పూర్ణనాగరిక
పరాయణులచేతను ఆయన ఘనకార్యములయందు ఈర్ష్యాగల మరి
కొందరిచేతను నసహ్యింపఁబడుచున్నను, సర్వదా, దుర్దశనుండి తొలఁ
గింపబడిన సువారు ఇరువదియువతుల యొక్కయు స్వదేశాభిమా
నులయొక్కయు ఆంధ్రవిద్యాభివృద్ధిని కోరు అనేకజనులయొక్కయు
సనాగరికులయొక్కయు దీవనలకు సత్పాత్రుఁడుగదా! ఈయన కో
బిరుదు నీయుటలో గవర్నమెంటువారు మిగుల ఘనకార్యమును జేసి
నను ఆయనమాత్రము ఈ బిరుదునకు విశేషలక్ష్యము చేయువారని
ఆయన దివ్యగుణముల నెరిగినవా రెవరును తలంచరు. ఆ బిరుదు ఈ
మహానీయుని నామమునకు చేర్పబడుటవలన దానికే యెక్కువ కాంతి
కలిగినది. ఆయనకు మాసమునకు సుమారు నలుబది యేబది రూ
ప్యములే వేతన మయినను సుమారు ఏడు ఎనిమిదివేల రూప్యములు

వ్యయపరిచి సర్వజనోపయోగము కొరకు పట్టణమందిరము నొక దానిని రాజమహేంద్రవరమునందు కట్టించిరి. ప్రస్తుతము స్త్రీపు నర్వివాహములకు ఎవరును ధన మిచ్చుటవలన నయినను తోడ్పడనందున ఆయన పట్టణమందిరము కట్టుటవలన కొంత ఋణగస్థులయి యున్నను స్వంతధనము వ్యయపరిచి నూతన వివాహములను జేయుచున్నారు. బిరుదులు కలవారును విశేష విద్యాధనమును కలవారును అనేకులు మన దేశమం దున్నను ఈయనవలె ధైర్యసాహసములతో అనేక కష్టములకు లోనయి దైవమును మాత్రము నమ్మి పనిజేయువారు మన దేశమందు బహు అరుదుగదా! దక్షిణ హిందూదేశ విద్యాసాగరునకు ప్రస్తుత మీ బిరుదు నొసంగుట కొందరు మహాశుంఠలకు కండ్లలో నిసుక వేసిన ట్లున్నను ఉండనిండు. సత్పురుషులయెడల నీర్ష్యకలవా రెప్పుడును ఏడ్చుచునే యుందురుగదా! వీరు ఇంకను చిరకాలము జీవించి పరోపకారము చేయుచుండునట్టుల సత్పురుష వాత్సల్యం డనుగ్రహించుఁగాత!" ఆంధ్రప్రకాశిక. 1893 వ సంవత్సరము జనవరినెల 14 వ తేది.

రాజమహేంద్రవర పురవాస్తవ్యులు రాజకీయ కళాశాల ప్రధానాధికారియైన మెట్కాఫు దొరగారి యాధిపత్యముక్రింద పురమందిరములో నొక సభచేసి నా కభినందనము చేసిరి. అటు తరువాత చెన్నపురి రాజధానీ విద్యా విచారణాధికారి డంకన్ దొరగారు రాజమహేంద్రవరము వచ్చినపుడు కళాశాలాభవనములో నొక సభచేసి యుపాధ్యాయుల యొక్కయు బాలుర యొక్కయు సమక్షమున దొరతనమువా రంపిన సనదును నాకు బహిరంగముగా దయచేసిరి.

వితంతు వివాహప్రయత్న ప్రారంభదశలో నాకు విశిష్టజనుల కంటె విద్యార్థిజనులే యెక్కువ సహాయులుగా నుండిరి. అట్లుండుటకు కారణ మేతద్విషయమయిన నాబోధనలు వారి మనస్సుల కెక్కు-

టయే. పిన్నవారికిని పెద్దవారికిని గూడ నేను సమానముగానే బోధిం చినను పెద్దవారి మనస్సులలో కంటె పిన్నవారి మనస్సులలో నామాట లెక్కువ దృఢముగా నాటుకొనుటకు కారణ మేమి? పెద్ద వారి హృదయములలో నావఱి కే యేవో యభిప్రాయములు కుదురు పడి యవి కాలిన కుండలవలె గట్టిపడి యుండుటచేత నూతనోపదేశ ములు తాత్కాలికముగా పయి పయినె కొంతకాలము నిలిచి లోతుగా దిగకుండెను. పిన్నవారి హృదయములలో నావఱి కేయభి ప్రాయములును స్థిరపడియుండక పచ్చికుండలవలె మెత్తనయి యుం డుటచేత నూతనోపదేశములు సులభముగ నాటుకొని లోతుగా దిగి తొలఁగకుండెను. సత్కార్య బీజములను హృదయ క్షేత్రములయందు నాటించి సఫలము లగునట్లు చేయుటకయి బాల్యావస్థయే యుత్తమ మైనది. అందుచేత బాలురకు భగవద్భక్తియు పరోపకారాసక్తియు బోధించెడు పాఠశాల యుండినయెడల శీఘ్రకాలములో దేశాభివృద్ధి కలుగునని మొదటినుండియు నా నమ్మకము. ఈ నమ్మకము చేతనే యేలూరి లక్ష్మీనరసింహముగా రాస్తికపాఠశాలను స్థాపింపఁ దలఁచి నప్పుడు నే నాయనను ప్రోత్సాహ పఱిచితిని. ఆపాఠశాల 1889 వ సంవత్సరము వఱకు నుండినను మొదటఁ దలఁచుకొన్న యుద్దేశము లేవియు దానివలన నెఱవేఱలేదు. పాఠశాల కాస్తికపాఠశాల యని పేరుపెట్టినమాత్రమున సదుద్దేశములు నెఱవేఱ నేరవు; ఆ సదుద్దే శములను బాలురహృదయములలోఁ బట్టించుటకుఁ దగిన శక్తిసామ ర్థ్యములును శ్రద్ధాభక్తులునుగల యుపాధ్యాయులుకూడ కావలెను. అట్టి యుపాధ్యాయులను సమకూర్చి యాస్తికమత పాఠశాలను స్థాపింపవలె నని నాయొద్ద చదువుకొని పట్టపరీక్షయందు కృతార్థు లయి యున్నవారిని పట్టపరీక్ష తరగతిలోను ప్రథమశాస్త్ర పరీక్షతర గతిలోను చదువుకొనుచున్న వారిని కొందఱిని దేశోపకారార్థ

ముగా నధ్యాపకులుగానుండి పనిచేయునట్లు ప్రురికొల్పి యొప్పించిరి. ఏఁబేఁట నిద్దఱిద్దఱి నుపాధ్యాయ పట్టమును బడయుట కయి సైదాపేట పంప నిశ్చయింపఁ బడినది. మొదటి సంవత్సరమునం దనఁగా 1893 వ సంవత్సరమునందు పట్టపరీక్షయందు కృతార్థులయి యుండిన రాయసము వేంకటశివుఁడు గారును సత్తిరాజు మృత్యుంజయ రావుగారును ఈ సదుద్దేశముతోనే ఎల్. టీ. పరీక్షకు చదువుట కయి సైదాపేటకు పోయిరి. పయి సంవత్సరము సైదాపేట బోధనాభ్యసన కళాశాలకుఁ బంపుట కయి మఱి యిద్దఱు పట్టపరీక్షా సిద్ధులను సంసిద్ధులనుగాఁ జేసి యుంచితిని. పనిచేయువారి తోడిపాటుగా పాఠశాలా భవనమునుగూడ సంపాదింపవలె నని నేను ప్రయత్న ముచేయ నారంభించితిని. ఇన్నిసుపేట మధ్యమునన్న విశాల మయిన తమ తోటను వాడ్రేవు శ్రీరాములుగారు రు. 1600-0-0 లకు విక్రయించుట కొప్పుకొనిరి. ఆ రూపాయలను న్యాపతి సుబ్బారావుపంతులుగా రిచ్చుట కొప్పుకొనిరి. కాకినాడ వాస్తవ్యులయిన గంజాము వెంకటరత్నముగారు వేయి రూపాయ లిచ్చునట్లు వాగ్దానము చేసి యాసామ్మ నాయొద్దకుఁ బంపిరి. మఱికొందఱు మిత్రులుకూడ సాయము చేయుటకుఁ బూనుకొనిరి. కాని రాజమహేంద్రవర రాజకీయ కళాశాలాధ్యక్షుని సాహాయ్యము కూడ నీపనిలో నత్యావశ్యకము. ఆయనయు నస్మదాదులును గలిసి యెంతో ప్రయత్నముచేసి బాలుర చెడిపోకుండుటకై పట్టణములో నున్న పాఠశాలల నన్నిటిని కొంచెము కాలముక్రిందటనే యొక్కటిగా కలిపి మాకార్య నిర్వహణము క్రిందనే యున్నతపాఠశాలను స్థాపించితిమి. దానిని దొరతనమువారు పుచ్చుకొని దాని శాఖలుగా పట్టణములో రెండు మూడు మధ్యమ పాఠశాలలఁ బెట్టించు ప్రయత్నము నడచుచున్నది. ఇంతలో నేనే మఱియొక పాఠశాలను పెట్టిన

యెడల తత్పీయత్నమునకు విభూతము కలిగించు నుద్దేశముతో స్థాపించిన ప్రతిపక్ష పాఠశాలయని దొరగారనుకోవచ్చును. అందుచేత నేను నూతన పాఠశాలోద్దేశమును దెలుపుచు మెట్కాఫు దొరగారికి వ్రాసి పాఠశాలాస్థాపనములో సాయము చేయవలసిన దనియు, ఏవిధముచేత నైనను పాఠశాలాస్థాపనము సాగకపోయినయెడల నైదాపేటలో బోధనాభ్యసనకళాశాలలో క్రమశిక్షను బడయుచున్న వేంకటశివుడుగారిని మృత్యుంజయరావుగారిని రాజమహేంద్రవరములో నుపాధ్యాయపదమునం దుంచుటకు ప్రయత్నింపవలసిన దనియు కోరితిని. మెట్కాఫు దొరగారు నా కిచ్చిన ప్రత్యుత్తరములోని ముఖ్యభాగము నిందుదాహరించుచున్నాను.—

" I have read your letter and assure you I deeply sympathise with you in all you say..... If Govt. cannot entertain Venkatasivudu and Mrityunjayarao in the enlarged staff which will be needed for the large middle department, another branch School will certainly be necessary and I see no reason why you or the Municipality should not carry it on.

Supposing Govt. do not provide for all the pupils at first it might be possible for you to continue one of the branches as you propose and allow it to be absorbed in Govt School afterwards. I have told Mr. Monro we must have *Telugu* L. Ts. and though I had to take some sort of a compromise and suggest two Southern men for our last appointments in the College, I have stated my preference for those two young men of ours Venkatasivudu and Mrityunjayarao undergoing Training. I reco. mmended the former to Mr. Kuder very strongly and I think he intends to take him. If not I will try my best to provide for both sooner or later. Assuring you of my high appreciation of your self denying life, I am &c. E. P. Metcalfe."

(నేను మీయుత్తరమును చదివియున్నాను. మీరు చెప్పుచున్నదానిలో నంతలోను నేను మీతో నత్యంత సానుభూతిని గలవాడనై యున్నానని మీకు నిశ్చయముగా చెప్పుచున్నాను.....

గొప్ప మధ్యమ నియోగమునకు కావలసివచ్చెడు పెద్దశిక్షక వర్గములో దొరతనమువారు వెంకటశివునకును మృత్యుంజయరావునకును పని యియ్యలేకపోయిన పక్షమున, ఇంకొక శాఖాపాఠశాల తప్పక యావశ్యకమగును. మీరు గాని పారిశుద్ధ్య విచారణసంఘము వారు గాని దానిని కొనసాగింపకూడనందుకు నాకు కారణము కనం బడుచుండలేదు. దొరతనమువారు మొట్టమొదటనే యందలివిద్యార్థులకును తగినయేర్పాటు చేయనిపక్షమున మీరు చెప్పినట్లుగా శాఖలలో నొకదానిని మీరు జరపుచు తరువాత దొరతనమువారి పాఠశాలలలో చేరనిచ్చుట మీకు సాధ్యము కావచ్చును. మాకు తెలుఁగు ఎల్. టీలు కావలెనని నేను మనోగ్రిగారితో చెప్పియున్నాను. కాలేజిలోని మనకడపటి రెండుపనులకును దాక్షిణాత్యుల నిద్దఱిని సూచించినే నొక విధమైనసమాధానము చేయవలసినవాఁడ నైనప్పటికిని క్రైమశిక్షను పొందుచున్న వేంకటశివుఁడు మృత్యుంజయరావు అను మన యిద్దఱు లేబార్యఫువారికిని నే నాధిక్య మిచ్చెద ననిచెప్పియున్నాను. వీరిలో మొదటివాని విషయమయి కూడరుగారితో మిక్కిలి బలముగా శ్లాఘించి చెప్పియున్నాను. ఆయన యతనిని తీసికొన నుద్దేశించుకొన్నాఁడని తలఁచుచున్నాను. కానియెడల శీఘ్రముగానో యాలస్యముగానో యిద్దఱికిని పని లిప్పించుటకు నేను చేయఁదగిన దంతయు చేసెదను.

మీ యాత్మ సుఖత్యాగజీవితమునొక్క నాయున్నత గుణ గ్రాహకత్వమునుగూర్చి మీకు దృఢీకరించుచు ..... ఇ- పీ- మెట్కా-ఫుగారు.)

ఈ యుత్తరమునకు తరువాత దొరగారితో నేను స్వాయముగా మాపాఠశాల విషయమయి మాటాడితిని. ఆయన యున్నత పాఠశాలను నేను పెట్టుట కొప్పుకొన లేదు కాని నేను మధ్యమ

పాఠశాలతో తృప్తి పొందిన పక్షమున, పూర్వము పురజనుల వలని చందాల మూలమున కట్టఁబడినట్టియు నిప్పుడు మ్యూనిసిపల్ వారి యధీనము చేయఁబడి యున్నట్టియు పురమందిరమున కెదురుగానున్న పాఠశాలాగృహమును కూడ మా కిప్పించెద నని చెప్పెను. మధ్యమ పాఠశాలలో పనిచేయుటకు వెంకటశివుఁడు గా రొప్పుకొనలేదు; ఉన్నత పాఠశాలను పెట్టుటకు దొరగా రొప్పుకొనలేదు. అందుచేత నేను విఫలమనోరథుఁడ నై నావద్దకువచ్చిన వేయిరూపాయలును గంజాము వేంకటరత్నముగారికి మరల నిచ్చివేసి యప్పటికి నా పర్యత్నమును విరమించవలసినవాఁడ నైతిని. సత్తి రాజు మృత్యుంజయరావు గారును గోటేటి కనకరాజుగారును తామెంత తక్కువ జీతమున కైనను మధ్యమ పాఠశాలలో నైనను, పరోపకారమున కయి పాటుపడెదమని నిలిచియుండిరి. ఇంతలో పరీక్షాపర్యవసానము తెలిసినది. ఎల్-టీ పరీక్షలో మృత్యుంజయరావుగా రొక్కరే కృతార్థులయిరి; వేంకట శివుఁడుగారు తప్పిపోయిరి. నాపూటను మన్నించి మెట్కాఫు దొరగారు మృత్యుంజయరావుగారికి రాజమహేంద్రవర రాజకీయ శాస్త్రపాఠశాలలో నొక్కసారిగా నూటురూపాయలపని నిప్పించిరి. కొంతకాలమయిన తరువాత తమ తొంటి నియమమును మానుకొని మధ్యమ పాఠశాలలోనే పనిచేసెదమని రాయసము వేంకట శివుఁడుగారును వల్లూరి నరసింహరాయుఁడుగారును తమ సమ్మతిని దెలిపిరి కాని వేంకట రత్నముగారు మొదలైనవారి కెవరిసొమ్మును వారికిఁ బంపివేసి నా యేర్పాటుల నన్నిటిని త్రిప్పివేసికొన్నందున నప్పటికే కార్యము మించిపోయెను. వేయిరూపాయలను వాగ్దానముచేసిన గంజాము వేంకటరత్నముగారు కాకినాడలో న్యాయవాదిగా నుండి విశేషవిత్తమార్జించి దేశాభిమాని యయి చెన్నపురి దొరతనమువారి శాసన నిర్మాణసభలో సభ్యులయి కీర్తిశేషులయిన యుదారపురుషులు.

ఈయన నాయందు గౌరవము కలవారయి యుండి 1896 వ సంవత్సరమునందు నాపేరిట కాకినాడ కాలేజీలో విద్యార్థివేతనము స్థాపించుట కుద్దేశించి తన రెండువేలరూపాయల భీమా పత్రమును పంపినట్లు కార్యదర్శిగారు నా పేరవ్రాసినప్పుడు నన్ను విడిచి నాకంటె నర్హతరు లయినవారి పేరిట స్థాపించవలసిన దని నేను కోరఁగా నా కిట్లు బదులు వ్రాసిరి—

" I came to the resolution you refer to after long deliberation. I do not know if I ever in all my life came to a sounder resolution than this one. I am sure you stand in need of no memorial of the kind, but you will not certainly grudge me the honour of being one of your humble, yet ardent, admirers. You cannot realize how much I used to admire you when I was quite a boy— though I never came under your direct influence —how far your example has influenced my public life and how admiration has grown as I saw more and more of you. It is only patriotic on the part of every educated man to try to hand down your noble life and example to posterity in the best way he thinks fit and I beg therefore you will kindly accede to my proposal and settle the terms of the Scholarship."

(మీ రుదాహరించిన నిశ్చయమునకు దీర్ఘాలోచనమీఁదనే నేను వచ్చితిని. దీనికంటె నెక్కువ మంచిదైన నిశ్చయమునకు నేను నా జీవితకాలములో నెప్పు డైన వచ్చితినేమో నే నెఱుఁగను. ఈవిధమైన స్మరణ చిహ్నము మీకు కావలసి యుండలే దని నేను నిశ్చయముగా నెఱుఁగుదును; కాని వినమ్రు లయ్యును సోత్సాహులైన మీసాశ్చర్యప్రశంసకులలో నొక్కఁడను గా నుండు నట్టిగౌరవమును నాను కలిగింప మీరు నిశ్చయముగా నిష్టపడ రని పోరు. నే నెప్పుడును మీప్రత్యక్ష ప్రాబల్యముక్రిందికి రాక పోయినను నేను కేవల బాలుఁడను గా నున్నప్పుడును మీవిష యమయి నేనెంత యద్భుతపడుచుండెడివాఁడనో మీదృష్టాంతము

నా బహిరంగ జీవితము నెంతవఱకు బలపఱచినదో మిమ్మును గూర్చి నే నెక్కువగా తెలిసికొనుచు వచ్చినకొలఁదిని నాశ్లాఘనపరత్వ మెట్లు హెచ్చుచు వచ్చినదో మీరు తెలిసికొనఁజాలరు. మీ మహానీయజీవితమును దృష్టాంతమును తాను యుక్తమని భావించిన యుత్తమమార్గమున పుత్రపౌత్ర పరంపరలో వ్యాప్తి కలుగఁ జేయుట కయి ప్రయత్నించుట విద్యాధికుఁడైనవాని కెవనికైనను దేశాభిమానమే యయి యుండును; కాఁబట్టి మీరు దయాపూర్వకముగా నాకర్తవ్య నిర్దేశము సంగీకరించి విద్యార్థివేతనమునుగూర్చిన యేర్పాటులను నిర్ణయపఱుతకు రని వేఁడుచున్నాను.")

ఈపయి ప్రశ్నోత్తరమునకు కారణమైన నాయుత్తరమునకు మూలకారణమైన కాకినాడ కాలేజి కార్యనిర్వాహక సభాకార్యదర్శి యైన (దివాన్ బహద్దర్) దురిశేటి శేషగిరిరావుగారి లేఖను గూడ నిందు ప్రచురించుట యుక్తమని భావించి యట్లుకావించుచున్నాను—

"Mr. Ganjam Venkataratnam has endowed the Pittapur Rajah's College with his policy for Rs. 2,000 interest on which when realized is to be utilized as a scholar-ship to some poor boy in the College in your name and has requested me to write to you regarding the terms of the scholarship. I therefore request you will be good enough to furnish me with your views on this question."

(దానిమీఁద వడ్డి వచ్చినప్పుడు మీ పేరను కాలేజిలోని యొక బీదబాలునికి విద్యార్థివేతన మిచ్చుట కుపయోగించు నిమిత్తమయి తన రెండువేలరూపాయల భీమాపత్రము పిఠాపురరాజాకాలేజి కిచ్చి గంజాము వెంకటరత్నముగారు విద్యార్థివేతనమునుయొక్క యేర్పాటు లనుగూర్చి మీకు వ్రాయవలసిన దని నన్ను కోరియున్నారు. కాఁబట్టి యీవిషయమయి మీ యభిప్రాయములను దయచేసి తెలియఁజేయఁగ గలందులకు మిమ్ము వేఁడుచున్నాను."— డి. శేషగిరిరావు, కార్యదర్శి.)

ఆస్థిక పాఠశాలలో పనిచేసెద ననియుత్సాహముతో ముం
దుకు వచ్చిన గోపేటి కనకరాజుగారు కొన్ని సంవత్సరముల క్రిందట
చెన్నపట్టణప్రభుత్వమువారి తెలుఁగు భాషాంతరీకర్త లయిరి.
శాస్త్రపాఠశాలలో నూఱుసూపాయల జీతముమీఁద సహాధ్యాప
కుఁడుగా నియమింపఁబడిన సత్తిరాజు మృత్యుంజయరావుగారు నిగర్వి
యునిష్కపటియు నయి లోకహిత కార్యకరణమునందు నిరుపమానో
త్సాహము కలవారు; కేవలవాక్శూరతతో తృప్తి నొందియుండక
క్రియాశూరత్వమునకు త్రోవతొక్కుచుండినవారు: నేను పూనిన
కార్యమును నాయనంతరమున కొనసాగింపఁగలవా రొక్కరు బైలు
దేఱుచున్నారని నమ్మి నేను గవరాజుగారి మరణదుఃఖమును కొంత
మఱచుచుండెడివాఁడను. తా నొకటి తలఁచిన దైవ మొకటి తలఁ
చునన్న సామెత మనలో నున్న దేకదా! నే నిశ్చింతో యాశపడియుం
డఁగా నాతని దేహములో వ్యాధిప్రవేశించి యంతకంతకు ప్రబలి
తుదకు క్షయలోనికి దిగి శీఘ్రకాలములోనే యాతని నీశ్వరసాన్నిధ్య
మును జేర్చెను. ఈశ్వరభక్తియు పార్థనసమాజ కార్యనిర్వాహణా
సక్తియు సత్కార్యాచరణానురక్తియుఁ గలవా రయి సత్యసంవర్ధనిని
నఘుపుచు వచ్చిన తరుణవయస్కులలో నితఁ డొక్కఁడు. ఇతఁ డాస్థిక
పాఠశాలాభ్యుదయమున కయి తన జీవితమును సమర్పింప నిశ్చ
యము చేసికొన్న నిష్కలంక హృదయుఁడు. ఈతఁడు యౌవనద
శారంభములోనే యకాలమృత్యుదేవతవాఁత బడినను, ఈతనివంటి
వారితో పనిచేయ నుద్యమించిన యాస్థిక పాఠశాలప్రయత్న మంత
టితో నంతరింపలేదు. చిరకాలమడఁగి యుండి పైకిరాకుండిన యాయు
ద్భటబీజము కొన్ని సంవత్సరములకిందట నంకురించి మరల తల
యెత్తి పాఠశాలాస్థాపనరూపమున సఫలత నొందిన దయి బ్రిటి
ష్పురష్కారాజుగారి యనుగ్రహమువలన దివ్యభవనమునుబడసి యాస్థిక

పాఠశాలానామమున వెలయుచున్నది. ఈ పాఠశాలనుగూర్చి ముందు యుక్తసమయమున వివరముగా వ్రాయఁబడును.

1898 వ సంవత్సరమునందు చెన్నపురి దొరతనమువారు నన్ను సర్వకళాశాలా సభ్యునిగా (Fellow of the Madras university) జేసిరి.

నా యారోగ్యహీనతనుబట్టి వివేకవర్ధని నిలుపుచేయఁ బడిన తరువాత 1891 వ సంవత్సరమునందు న్యాపతి సుబ్బారావుపంతులు గారు తెలుఁగులో చింతామణీ యను మాసపత్రికను స్థాపించి మా వివేకవర్ధనీముద్రాక్షరశాలలోనే దానిని ముద్రింపించుచు వచ్చిరి. దానికి నేనును వ్రాతలో సహాయుఁడ నయి వ్రాయుచుంటిని. దాని కయిన సమస్తవ్యయములను సుబ్బారావు పంతులుగారే భరించు చుండెడు వారు.

1897 వ సంవత్సరము జూన్ నెలలో గోదావరీ మండలసభ యేలూరు పట్టణమునందు జరిగినది. ఆ సంవత్సరము జూన్ నెల 9 వ తేదిని మండల సాంఘిక సభకూడ నక్కడనే జరిగినది. ఈ సభకు గౌరవనీయులైన న్యాపతి సుబ్బారావుపంతులుగా రధ్యక్షాధిపత్యము వహించుట కేర్పాటు చేయఁబడినను కార్యాంతరము చేత వా రాదినమున నక్కడకు రాలేక పోవుట యనివార్యమయినం దున వారిస్థానమున నన్నధ్యక్షాసీనునిగా నియమించిరి. మా మండ లములో సాంఘిక మండల సభలు జరుగుట కదియే యారంభము. వ్యావహారికసభ కెందఱు జనులు వచ్చిరో యంతమంది యీ సాంఘిక సభకును వచ్చినందున మా మండలములో జనులు సాంఘిక విషయములయందుకూడ శ్రద్ధవహించుట కారంభించి రనుట స్పష్ట మగుచున్నది. ఈ నెలలలోనే కృష్ణామండలసభ కూడ కూడెను గాని యీ మండలమునందు సాంఘికసభ జరగలేదు. ప్రత్యేకముగా

సాంఘిక సభలు జరగక పోయినను వ్యావహారిక సభలలోనే సంఘసం స్కారవిషయములు కొన్ని చర్చింపఁబడుచువచ్చుట యాచారమయి యుండెను. కాని వ్యావహారిక సంస్కార పక్షపువారి నాయకులు సాంఘిక సంస్కార పక్షాభిమానులు కాకపోవుటచేత నాసంవత్సర మున కృష్ణామండల సభలో నావఱకు చర్చించుట కేర్పఱుపఁ బడిన సాంఘిక విషయములు కొన్నియు కూడ కాలము చాలదన్నమిష మీఁద విడిచిపెట్టఁ బడినవి. వింజమూరి భావనాచార్యులుగారు మొదలయిన సాంఘిక సంస్కార పక్షావలంబుల సంఖ్య యత్యల్ప మయినందున వా రేమియు చేయలేక పోయిరి. ఏలూరులో జరగిన మామండల సాంఘికసభలో నింకొక విశేషముకూడ నడచినది. ఆవఱ కెప్పుడును స్త్రీలు పురుషులసభలకు వచ్చుట యాచా రములేదు. సాంఘికవిషయములు సాధారణముగా స్త్రీలతో సంబంధించిన వగుటచేత నట్టి విషయము లాలోచింపఁ బడు నప్పుడు స్త్రీ లుండుట యభ్యర్థనీయ మని నే నచ్చటి పెద్దమను ష్యులతో కొందఱితో ముచ్చటించితిని. నామాటలు విన్నప్పుడు కలిగిన యుత్సాహములో తమ భార్యలను వెంటపటి సభకుఁ దీసికొని వచ్చెద మని యనేకులు వాగ్దానము చేసిరి. అందు చేత స్త్రీలు కూర్చుండి వినుటకయి ప్రత్యేకముగా సభాస్థాలలో నేర్పాటు చేయఁబడినది. ఈ సంగతి పట్టణములో తెలియఁగానే పూర్వాచార విరుద్ధమయిన కార్యము జరగఁబోవుచున్నదని సంక్షో భము పుట్టినది. ఈ సంక్షోభమునకు భయపడి యుత్సాహముతో మొదట ముందుకు వచ్చిన వాకర్ములు కొందఱు సభకు తమభార్య లను తీసికొని రాలేకపోయినను ధైర్యశాలు లనేకులు తాముచేసిన వాగ్దానములను చెల్లించుకోఁ గలిగిరి. వారిలో నిద్దఱి నామముల నిందుఁ బేర్కొనుచున్నాను. అం దొకరు దాసు శ్రీరాములు పంతులు

గారు. ఆయన భార్య యాదినమున బహిష్ఠ యగుట తటస్థించెను. అయినను తాము మాట తప్పిరని నే ననుకొందునేమో యని యామెను స్నానముచేయించి సభకు వారు తీసికొనివచ్చిరి. రెండవ వారు సత్తిరాజు కామేశ్వరరావు గారు; ఈయన సత్తిరాజు మృత్యుంజయరావుగారి తమ్ముఁడు. భార్యను సభకు తీసికొని పోయిన పక్షమున, ఆయనతోడితమసంబంధమును వదలుకొనెద మని యన్నలు బెదరించినను లక్ష్యముచేయక యాయన నాఁటియుదయ మున భార్యను సభకు సాహసముచేసి తీసికొనివచ్చెను.

నేను కొన్నిసంవత్సరములనుండి చెన్నపట్టణమునకు పోవలె నని తలఁచుచుండినవాఁడనయి 1894 వ సంవత్సరమునందు వేసవి కాలపు సెలవులలో నక్కడకుఁ బోయినప్పుడు పరశువాకములో నాస్నేహితులైన మన్నవ బుచ్చయ్యపంతులుగారియింటి కెదురుగా నొక యిల్లు కొని, తరువాత నేను వాసముచేయుటకు యోగ్యముగా నుండునట్లు దానిని పడఁగొట్టించి మేడయిల్లు కట్టించితిని. జన్మస్థల మును బాల్యమిత్రులను విడిచి దూరస్థలములో క్రొత్తవారిలో నుండునట్లు నన్ను ముఖ్యముగా ప్రేరేచిన ప్రయోజనములు రెండు— అందొకటి నా పుస్తకములను చెన్నపట్టణములో సంపుటములనుగా ముద్రింపించుకొనవలె ననుట; రెండవది సంఘసంస్కార విషయమున రాజధానిలో పనిచేయవలె ననుట. నేనుచేసిన పుస్తకములసంఖ్య నానాఁటికి పెరుగుచున్నది. మంచి పనివాండ్రు దొరకకపోవుటచేత వానిని నేత్రాకర్షకముగా ముద్రింపించుట రాజమహేంద్రివరము వంటి చిన్నపట్టణములో నాకు సాధ్యము కాలేదు. ఒకవేళ మంచికా గితములమీఁద పుస్తకములను చక్కగా ముద్రింపించుట సాధ్యమై నను వాని కిచ్చట స్వర్ణాక్షరములతో మంచిగుడ్డయట్టలు కట్టించు నా కసాధ్యముగా కనఁబడెను. అందుచేత పుస్తకముల పనిని చెన్న

పట్టణమునకు పోయి చేయించుటకయి నిశ్చయించుకొంటిని. ఈపని నిశ్శేషవిత్తసాధ్యము; ఆయ మెంత వచ్చినను నాసా మ్మెప్పటి దప్పుడే యేదోయొక పనికి వ్యయపడుచుండుటయే కాని నాచేతిలో ధనము నిలువయుండుట యెప్పుడును తటస్థింపలేదు. నాపు స్తకముల నితరుల ముద్రాయంత్రములలో ముద్రింపవలెనన్నచో వేలకొలది రూప్యములు కావలసియుండును. అంత సొమ్ము నే నెక్కడనుండి తేగలుగుదును? అందుచేత సులభముగా పని జరప శక్తుడ నగుటకయి యొక నూతన ముద్రాయంత్రమును చెన్నపట్టణములో స్థాపించి దానిలో పని నడప నుద్దేశించుకొంటిని. అంత గాక పోయిన కొంత యైనను ఈ పనికి సహితము ధనము కావలసియున్నది. ఈ ధనమును సమకూర్చుట కయి నా వివేకవర్ధనీ ముద్రాక్షరశాలను చిత్రిస్తు నరసింహారావు గారి కమ్మివేయుటయే కాక నా మిత్రులయిన న్యాయపతి సుబ్బారావు పంతులవారియొద్ద వేయి రూపాయల ఋణము చేయవలసినవాడ నైతిని. నే నడిగినందునను నాతోడ్పాటు లేక చింతామణి పత్రికను రాజమహేంద్రివరములో నడపుట కష్టముగా కనబడినందునను సుబ్బారావు పంతులుగారు రాపత్రికను చెన్నపురిలో నడుపుటకు నా కిచ్చివేసిరి. నే నింగ్లండునకు వ్రాసి యావిరితో పని చేయుటకు తగిన మంచి ముద్రాయంత్రమును చెన్నపురికి తెప్పించి యుంచి దానికి చింతామణీ ముద్రాక్షరశాల యని పేరు పెట్టితిని.

ఆరంభములో నున్నతపాఠశాలకంటె నెక్కువపాఠశాల లేక పోవుటచేత విద్యావ్యాప్తి తక్కువగా నుండినట్టియు చిరకాల మయో మార్గసంబంధము సహితము లేకపోవుటనుబట్టి నవనాగరికతా సంప ర్కము కొఱవడి యుండినట్టి యు గోదావరీ పుణ్యానదీపాంతమగుట చేత ఛాందసబ్రాహ్మణమండలితో నిండియుండి కర్నరతులకు నివా సమయి నవాచార విద్వేషమునకు ప్రసిద్ధికెక్కినట్టియు! మూఁఉమూల

నున్న రాజమహేంద్రివరమునందు సంఘసంస్కారకార్యము నారంభించితిని. ఊషరక్షేత్రమునందు బీజావాసముచేసి పెంటకట్టి రేయింబగళ్ళు కష్టపడు కర్షకుని కృషివలె నాకృషి యిక్కడ నాకోరికకు తగినంత ఫలదాయకము కాకపోవుటచేత, చిరకాలమునుండి సర్వకళాశాలాది సమస్త విద్యాలయములకును నిలయమగుటచేత విశేష విద్యావ్యాప్తి కలిగి యుండినట్టియు నానా ముఖములనుండి వచ్చి సంధించెడి యత్నోపార్జములచేతను ఖండాంతరములనుండి సహితము వారవారమును వచ్చెడు భూమనోకలచేతను వివిధ సవనాగరిక జనతా సంసర్గము కలిగియుండినట్టియు వివిధ దేశాగత వివిధాచార వివిధ మత వివిధవ్యవహార సమ్మిశ్రి మగుటచేత పూర్వాచార పరాయణ శుద్ధశ్రోత్రియ జనసమాకీర్ణము కానట్టియు రాజ్యమధ్యస్థ మయి సముద్రతీరమున నున్న చెన్నపట్టణమందు నాకృషి సారవంతమైన దివ్య క్షేత్రమునందు విత్తనములు చల్లిన కృషీవలునికృషిపలె శీఘ్రకాలములో ననాయాసముగా విశేష ఫలప్రద మగు నని నమ్మి నేను చెన్నపురిలోనే స్థిరనివాస మేర్పరచుకొన నుద్దేశించితిని. ఈ యుద్దేశముతో ముందుగా జీతము ముట్టని పద్ధతిమీఁద రెండు సంవత్సరములు సెలవు పుచ్చుకొని తదనంతరము పనిమానుకొని యచ్చటనే నిలిచిపోవలె నన్న నిశ్చయముతో మనస్సులో వియోగచింతాక్లేశము లేనివాఁడను కాకపోయినను ముందధికోపయోగకర కార్యమును జేయఁగలుగుము నన్న యూఁఆటతో జన్మస్థలమును విడువ శంకింపకుంటిని.

నేను తమ నడుమనున్న కాలమున నెట్లున్నను, నేను తమ్ము విడిచిపోవ నున్నట్లు తెలియఁగానే తము తొంటిభేదభావమును మఱచి నా యభిప్రాయములతో నేకీభవింపనివారును కూడ నాకు గౌరవము చూపుటలో నొక్కటిగా చేరి రాజమహేంద్రిపురవాసులు నాతోడి

వియోగమును గూర్చి తమ విషాదమును దెలుపుచు సభలలో ప్రసంగములు చేసియు నాపైని పద్యములు వ్రాసియు నాకు విందులు చేసియు బహువిధముల నామోదనాదరమును జూపిరి. అనేక సనూజములవారు నన్ను నడుమఁగూర్చుండఁబెట్టుకొని ఛాయాప్రతిమలను దీయించిరి. నా స్తోత్రపాఠములను వార్తాపత్రికలకుఁ బంపిరి. ఇట్లు చేయఁబడిన కోలాహలములను వార్తాపత్రికలవలనఁ దెలిసికొని నామిత్రులయిన రంగయ్యశెట్టిగారు 1897 వ సంవత్సరము నవంబరు 13 వ తేదీనిచెన్నపట్టణమునుండి నా కిట్లు వ్రాసిరి.—

"I have with immense pleasure read reports of the grand entertainments given in your honor. At last Rajahmundry has shown, though unpardonably late, its gratitude to you for your untiring exertions in the cause of Telugu Literature and all-important social Reform. Surely it must be excruciating to one's feelings to think of leaving his birth-place after such a long course of successful career. But the very fair prospect before you in the adopted city may to some extent cheer you up. I ardently hope Madras will appreciate your disinterestedly voluntary services, Of course the social Reform party will muster strong around you, but, alas! will the influencial and educated gentlemen of position and fame extend their right hand to so worthy a person as thy good self? May God help them to do the needful for the cause and for themselves!"

(మీ గౌరవార్థముగా నియ్యఁబడిన గొప్పసత్కారములను గూర్చిన ప్రకటనలను నే నత్యంత సంతోషముతో చదివియున్నాను. క్షమింపఁగూడని యాలస్యముతో నైనప్పటికిని తుదకు రాజమహేంద్రవరము తెలుఁగు భాషాభివృద్ధిలోను సర్వప్రధానమైన సాంఘిక సంస్కారములలోను మీ యెడతెగని ప్రయత్నముల కయి మీ యెడల తనకృతజ్ఞతను జూపియున్నది. జయప్రదమయిన చర్యయొక్కయటువంటి దీర్ఘాచరణమునకు తరువాత తన జన్మస్థలమును విడువఁ దలఁచుట తన మనస్సునకు నిశ్చయముగా నెంతో సంతాపకరముగా

నుండవలెను. కాని మీ స్వీకృత పట్టణములో మీ ముందున్న మిక్కిలి యనుకూలమైన యుత్తరాపేక్ష కొంతవరకు మీ కుత్సాహమును కలిగింపవచ్చును. ఫలాపేక్షలేక మీ రయాచితముగా సర్పం చెడు సేవను చెన్నపట్టణము గ్రహించి మెచ్చుఁగలుగు నని నేను మనఃపూర్తిగా కోరుచున్నాను. సాంఘిక సంస్కారపక్షపువారు నిశ్చయముగా మీచుట్టును బలముగా చేరుదురు. కాని, అక్కటా! అధికారమును పరిసిద్ధియుఁగల పరిబలులైన విద్యాధురీణులు మీవంటి యర్హాపురుషుని కయి తమ కుడిహస్తమును చాపుదురా? కార్యముకొఱకును తమకొఱకును ఆవశ్యకమైనది చేయుటకయి దేవుఁడు వారికి తోడ్పడును గాక!)

ఈ పరికారముగా నన్నాదరించి వీడుకొల్పిన దొక్క రాజ మహేంద్రివర నివాసులు మాత్రమే కారు. కాకినాడ పురనివాసులును సభచేసి యీ పరికారముగానే నన్ను సత్కరించి వీడుకొలిచ్చిరి. ఇట్లు స్వదేశీయుల దీవనలను బడసి 1897 వ సంవత్సరాంతమునందు సకుటుంబముగా నేను చెన్నపురిఁ జేరితిని. నేను రాజమహేంద్రివరమును విడుచునప్పటి కొక్కఁడ నిరువదియేఁడు స్త్రీ పునర్వివాహములు జరిగినవి. వానినిగూర్చి చెప్పవలసిన విశేషము లంతగా లేవుగాని 1892 వ సంవత్సరము నవంబరు నెల 6 వ తేదీని జరిగిన 19 వది యైన మానూరి పురుషోత్తము పంతులుగారి వివాహమును గూర్చి మాత్రము కొంచెము చెప్పవలసి యున్నది.

అప్పుడు పదునాఱు సంవత్సరముల ప్రాయము గల యొక చక్కని మాధ్వ బాలవితంతువు కాకినాడలో నున్నదనియు, ఆ చిన్నదానికి వివాహము చేయవలె నని తండ్రి కిష్టమున్నను బంధువులకును స్నేహితులవారికిని భయపడి యతఁడు పైకి రాఁజాలకున్నాఁడనియు, తాయి సూర్యప్రకాశరావు నాయఁడుగారు మొదలైన

వారు నాకు కాకినాడనుండి వ్రాసిరి. ఆ కాలమునందు మాధ్వమఠస్వా
ములవారు మా మండలమునందు శిష్యసంచారము చేయుచుండిరి.
స్వాములవారు గురుదక్షిణ గైకొని శిష్యులకు తత్త్వముదాత్తికనము
చేయుచుండు; ఉద్యోగములలో నున్నవా రందఱును మూడేసి నెలల
జీతము గురుస్వాములవారికి సమర్పింపవలసి యుండును; స్వాములవా
రేమే గ్రామములకు విచ్చేయుచురో యాయా గ్రామములలోని
బాలవితంతువులకు కేశఖండన మహోత్సవము నడచుచుండును.
ఈ స్వాములవారి బారినుండి తప్పించుట కయి యా చిన్నదాని
తండ్రి స్వాములవారు రాజమహేంద్రివరములో నుండినంతకాల
మును తన కొమారితతో కాకినాడలో నుండెను. స్వాములవారు
రాజమహేంద్రివరమునుండి కాకినాడకు విజయము చేయఁగానే
యాయన కాకినాడ విడిచి కుటుంబ సహితముగా రాజమహేంద్రి
వరమునకు వచ్చి యిన్నీసుపేటలో నొకయింటిలో కాపురముండెను.
ఆ యింటిలోనే యా కాలమునందు పట్టపరీక్ష తరగతిలో చదువు
చున్న సత్తిరాజు మృత్యుంజయరావుగారును కుటుంబసహితముగాఁ
గాపురముండుట తటస్థించెను. ఆయన తమ్ముఁడైన కామేశ్వరరావు
గారు ప్రథమశాస్త్రపరీక్ష తరగతిలో చదువుకొనుచుండెను. ఆ బాల
వితంతువు తనకు వివాహము చేసికోవలెనన్న యిచ్ఛ గల దనియు,
తగిన వరుని కుదిర్చి తెలుపఁగానే బైలుదేఱి వచ్చెద ననియు,
మృత్యుంజయరావుగారి భార్యతో చెప్పెను. ఆమె యా సంగతిని
భర్తకు చెప్పఁగా నతఁడు నాకుఁ దెలిపెను. ఇఁక వరాన్వేషణము
చేయవలసి యున్నది. ప్రథమశాస్త్ర పరీక్ష తరగతిలో కొంతకాలము
నావద్ద చదువుకొని యప్పుడు తాళ్లపూడిలో తాలూకా హెడ్డు
గుమాస్తాగా నున్న మానూరి పురుషోత్తము పంతులవివాహితుఁ
డయి యుండెను. ఆయనకు వ్రాసి పిలిపించి విచారింపఁగా వితంతు

వును వివాహమాడుట కతఁ డంగీకరించెను. అంతట నాతనిని మృత్యుంజయరావుగారి యింటికిఁ బంపి, యచ్చటి కాయనభార్యచేఁ వధువును పిలిపించి, ఉభయులను మాటాడించితిమి. వధూవరు లిరువురును పరస్పరానురాగము గలవారయి వివాహమున కొప్పుకొన్న తరువాత రెండు మూఁడు సారులు వారిని మృత్యుంజయరావుగారి యింటనే మాటాడించి యొక భానువారమునాఁడు వివాహముహూర్తము నిర్ణయించి యా దినమున ప్రాతఃకాలముననే వచ్చి మా యింట నుండవలసిన దని వరున కుత్తరము వ్రాసితిని. ఆ దినమునన్నే మాయింటికి వచ్చుట కయి వధువుతోడఁగూడఁ దెలిపి యేర్పాటు చేసితిని. వధూవరు లిట్లు రహస్యముగా మాటాడుకొనుచున్న సంగతి తల్లిదండ్రులకుఁ గాని బంధువులకుఁ గాని యితరులకుఁ గాని తెలి యదు. చూచినవారు వరుఁడు తన మిత్రుఁడైన మృత్యుంజయరావు గారిని చూచి మాటాడి పోవుటకొఱకే యచ్చటికి పోవుచున్నాఁడనుకొనిరి గాని వధువుతో మాటాడుటకొఱకని యెవ్వరును భావింపలేదు. నాయుత్తర ప్రకారముగా ముహూర్తదినమున వరుఁడు వచ్చి మా యింటఁ బ్రవేశించెను. వధువురాకను బ్రతీక్షించుచు నేను సాయంకాలము నాలుగు గంటలవఱకును మాయింట వేచి యుంటిని గాని యప్పటికిని వధువు రానందున రాఁగానే సమాచారము పంపవలసిన దని నాభార్యతో చెప్పి నేను నామిత్రులయిన సుబ్బారావు పంతులుగారియింటికిఁ బోయి మాటాడు చుంటిని. ఇంతలో నొక భృత్యుఁడు వచ్చి యమ్మగారు రింటికి రమ్మన్నారని చెప్పెను. నేను సంగతి గ్రహించి వెంటనే మాయనవద్ద సెలవుగైకొని బైలుదేఱి వచ్చునప్పుడు తోవలో నా మిత్రులైన పోలీసు ఇన్‌స్పెక్టరు గుమ్మడిదల మనోహరము పంతులుగారిని కలిసికొని నేను వర్తమానము చేసినప్పుడు పంపుటకు రక్షకభటులను కొందఱిని సిద్ధ

ముగా నుంచుమని చెప్పి యింటికి వచ్చితిని. వధువుయొక్క బంధు వులు కొందఱు పట్టణములో ప్రముఖులుగా నున్నారని యెఱిగినవాఁడ నయి వా రేదో తొందరచేయక యూరకుండరని తెలిసికొని సాయం కాల మాఱుగంటలయిన తరువాత యింటికి రండని యావఱి కే విద్యా ర్థులకు చెప్పిపుచ్చితిని. వివాహమునకుఁ గావలసిన సమస్త సన్నా హములను నేను ముందుగానే చేసియుంటిని. తనంత వచ్చుటకు వధు వునకు మాయిల్లు తెలియదు; ఎవ్వరయినను తీసికొనివచ్చి యామెను మాయింట నప్పగింపవలెను; వచ్చినప్పుడు మావా రెవ్వరైన వెంట నుండినయెడల జను లనుమానపడి బంధువులకుఁ దెలిపినచో కార్య మునకు విఘ్నము కలుగును. కాఁబట్టి ముం దేఁబది గజముల దూరములో మృత్యుంజయరావుగారి తమ్ముఁడు కామేశ్వరరావుగారు పోతగట్టువిూఁద నడుచునట్లును, వెనుక దూరములో వధు వాయన ననుసరించి నడుచుచు నతఁ డొకవీధులలో తిరుగునో తానా వీధులలో తిరుగుచుండునట్లును, అతఁ డేయింటి వీధిగుమ్మము మె ట్లెక్కి దిగునో యది మా యిల్లని గ్రహించి యందు ప్రవేశించునట్లును, సంకేత మేర్పఱిచితిమి. ఆ సంకేత ప్రకారముగా వధువు సాయంకాలము తండ్రి యిల్లు విడిచి బైటికి పోయిన తరువాత తల్లిని అక్కగారిని ఏమఱించి కామేశ్వరరావుగారి వెనుక నడిచివచ్చి మాయిల్లు చొచ్చెను. నేను సుబ్బారావు పంతులుగారి యింటినుండి వచ్చినప్పటికి నన్ను చూచుట కయి వధువునకు సన్నిహితబంధువును పట్టణమునకు స్థిరదండవిధాయియు నైన తాడూరి లక్ష్మీనరసింహారావు పంతులు గారు వచ్చియుండిరి. ఆయనను మేడవిూఁదికి తీసికొనిపోయి కూరు చుండఁబెట్టి, కిందికి దిగివచ్చి తోరణములు మొదలయినవి కట్ట నియమించి, నే నాయనతో మాటాడి పంపివేయుటకు మరల నైకి పోయితిని. నే నెంత తొందరపడినను శీఘ్రముగా నన్నాయన విడిచి

పెట్టనందున సాగనంపుట కయి యాయనను వెంటఁగొని కిందికి దిగునప్పటికి దాదాపుగా నాఱుగంట లయినది. ఆయన వీధిద్వారమునకు తోరణములు కట్టియుండుట చూచి "నేఁడేదో శుభకార్యము లాగున నున్నది" అని నాతో ననెను. "ఆలాగుననే యున్నది" అని నేను బదులు పలికితిని. "వధూవరు లెవ్వరు?" అని యాయన నన్నడుగఁగా, "తెప్పు మీకు తెలియవచ్చు" నని చెప్పి యాయనను పంపివేసి వేర్పాటులు చేయుటకయి లోపలికి వచ్చితిని. ఇంతలో విద్యార్థులు సన్నద్ధులయి వచ్చినందున వారిని ప్రతిద్వారముకడను అయిదాఱుగురిని నిలిపి నేను లోపలికి రానిమ్మన్న వారిని దప్ప నితరుల నెవ్వరిని లోపలికి రానీయవలదని నియమించి, వధూవరులను పీటలమీఁద కూరుచుండఁబెట్టి పెండ్లితంతు నడుపుట కయి యుపక్రమించితిని. ఇంతలో నన్ను చూచుట కయి మాశాస్త్రిపాఠశాలలో నుపాధ్యాయుఁడుగా నున్న కోలాచలము అప్పయ్య దీక్షితులుగారు రాఁగా నే నాయనతో మాటాడుచు నిలుచుండియుండఁగానే సింహద్వారము వద్ద పెద్ద కలకలము వినఁబడెను. వధువుయొక్క బంధువులు గుంపుగా వచ్చి లోపల చొరఁబడఁబోఁగా విద్యార్థులు రానీక వారించినందున నాకలకలము కలిగెను. కోలాహలముయొక్క కారణమును విచారించుట కయి నేను సింహద్వారము వద్దకు పోఁగా, అక్కడ వధువు పినతండ్రి యైన తాడూరి అంతన్నపంతులుగారు మొదలయినవారియొక్క పెద్దగుంపుకనఁబడెను. అంతన్నపంతులుగారు రాజమహేంద్రివర పోషణకార్యస్థానాధ్యక్షులు. అంతన్నపంతులుగారు తమ్మ "మా సీతమ్మను చూచి మాటాడనియ్యవలసినది" అని నన్ను కోరిరి. వధువుపేరు సీతమ్మ. తండ్రి మాత్రము వచ్చి మాటాడవచ్చు నని నేను చెప్పితిని. అక్కగారిని తన్నును గూడ రానియ్యవలసిన దని యంతన్నపంతులుగా రడిగిరి. అల్లరి చేయక దూర

ముగా నిలుచుండి వధువుతో మాట్లాడిపోవుటకు వా రొప్పుకొన్న మీఁదట వారిని మువ్వురను లోపలికి రానిచ్చితిని. వారివెంట మఱి కొందఱు తోసికొనివచ్చి లోపలఁ బ్రవేశింపఁ బ్రయత్నించిరి కాని విద్యార్థులు జాగరూకులయి వారి నావలికి గెంటివేసిరి. వారు దొడ్డి దారిని లోపలఁ బ్రవేశింపఁ జూచిరికాని యక్కడ సహితము విద్యార్థులచేత బలవంతముగా వెడలఁగొట్టఁబడిరి. ఆవచ్చిన వారిలో విశేష భాగము వంటబ్రాహ్మణులును అంచెలు మోచుధావికులును అయి యున్నారు. పిండ్రసాహాయ్యముచేత వధువును బలవంతముగా నీడ్చు కొనిపోవ నిశ్చయించుకొని వచ్చిరి కాని పరమవిశ్వాసు లయిన విద్యార్థుల బలముచేత వారు లోపల నడుగు పెట్ట శక్తులు గాక విఫలమనోరథు లయిరి. ఇఁక లోపలికి వచ్చినవారిలో వధువు యొక్క యగ్రసోదరి పెండ్లిపీటమీఁద వరుని సరసను గూర్చున్న చొల్లెలిపయినిబడి కట్టుకొన్న పెండ్లిచీరను చింపి యీడ్చుకొని పోవఁ జూచెను గాని యింతలో నాయాజ్ఞమీఁద విద్యార్థు లడ్డపడి కా ళ్లొక్కరును చేతులొక్కరునుబట్టి యెత్తుకొనిపోయి యఱుచుచుండఁగా నామెను వీధిలో నిసుకలోఁ గూలవేసిరి. మగవారి నిరువురను నే నీవలకుఁ గొనివచ్చి మాట్లాడుచు, నక్షూవరులవద్దనున్న రబ్బి పగడ పావయ్యగారు మొదలైనవారితో మంత్రిములు చదివి వివాహము కానియ్యవలసినదని కేక వేసితిని. అంతట వారు విఫలప్రయత్నులయి మాయిల్లు వెడలి యక్కడనుండి తిన్నగా నారక్షకకార్యస్థానమునకుఁ బోయి యుక్తవయస్సు రాని పడుచును బలవంతముగా తండ్రిసంరక్షణమునుండి యెత్తికొని వచ్చినట్టు నామీఁద నారోపించే యభియోగమును దెచ్చిరి. ఆరక్షకశాఖవారి కోరికమీఁద మునునాఁడు రాజకీయ వైద్యుఁడు మాయింటికి వచ్చి వధువును పరీక్షించి యామెకు పసునాఁటేండ్లు దాఁటినవని నిర్ణయపత్రము నిచ్చెను;

అందుమీఁద నభియోగము తోర్పిసివేయఁబడెను. ఆ రాత్రి జరగిన చర్యను చెంతనుండి చూచుచుండిన యప్పయ్య దీక్షితులుగా రప్పుడు తన కాళ్లు సహితము వడఁక జొచ్చె నని చెప్పి నా ధైర్యమున కద్భుతపడుచున్నట్లు పలికెను. వరుఁడు సహితము తన కప్పుడు దేహమంతయు కంపమెత్తె ననియు, ఆ భయసమయములో నేమూల నుండియైన గోడ దూకి పాఱిపోయి ప్రాణములు దక్కించుకోవలె నన్న బుద్ధి పుట్టెనని యు, తరువాత నాతో ననెను. ఈవరుఁ డిప్పుడు కాకినాడ మండలకరగాహి కార్యస్థానములో నెల కఱువది రూపాయల జీతముగల పనిలో నున్నాఁడు. ఈ వివాహమువలనఁ గలిగిన ప్రథమ సంతానమైన కొమారితను పట్టపరీక్షా సిద్ధుఁ డయి బందరు నోబిలుకాలేజిలో నుపాధ్యాయుఁడుగ నున్న యొక ధీరుఁడు వివాహమాడి సంతానలాభమునొంది సుఖించు చున్నాఁడు. చీరచించి పెండ్లి పీటలమీఁద నున్నవధువు నంత యల్లరిచేసిన యక్కగారే నాలవ దినమున మరల మాయింటికి వచ్చి చెల్లెలి తల దువ్విపోవుటయే కాక తరువాత చెల్లెలి కెన్నియో పురుళ్లు పోసెను.

దీని తరువాత జరిగినవివాహ మనఁగా 20 వ వివాహమిప్పుడు పిఠాపుర సంస్థానమునం దుద్యోగములో నున్న యూది పూడి సోమనాధరావుగారిది. ఈయన వివాహమూడిన సీతమ్మ యను బాలవితంతువు గంజాము మండలములోని యూసికా గ్రామము నుండి రాజమహేంద్రవరము వచ్చినది. ఆకాలమునం దయో మార్గము లేదు; అక్కడనుండి రాఁ దలఁచిన వారు రాజమహేంద్రి వరమునకు మోటుబండ్లమీఁద రావలెను. ఈ చిన్నది రాజమహేంద్రివరములో వితంతువులకు వివాహము చేయుచున్నా రని యన్నగారు వృత్తాంత పత్రికలలో చదువఁగా విన్నదఁట! అంతేకాక యీమె యన్నగారు నాపు స్తకములను గొన్నిటిని తెప్పించి చదువు

చుండెనఁట! వితంతువివాహాములు జరుగుచున్నట్లు వినెడు బాలవితం
తువులకు తామునకూడ వివాహసౌఖ్య మనుభవింపవలె నన్న యభి
లాష పుట్టుట యస్వాభావికము కాదు కదా! అట్టివారు లోకనిం
దకు వెఱచి తమ యభిమతమును వెలిబుచ్చక సాధారణముగా మన
సులోనే యడఁచుకొనువా రయినను, ఈ చిన్నది మాటల ధోరణిని
మెల్లగా తనవదినెగారితో "రాజమహేంద్రవరములో బాలవితంతువు
లకు వివాహములు చేయుచున్నారఁట" అని నోరుజారవిడిచెనఁట! ఆ
మాట వినఁగానే వదినెగారు "ఆమాట అనఁగూడదు. తప్పు" అని
మఱఁదలిని మందలించెనఁట! ఆమె మనస్సెఱిఁగిన దయి యా చిన్నది
మఱి యెప్పుడును వివాహము పేరు తలపెట్టక తానును తవవలెనే
పసితనములోనే పతిని గోలుపోయిన మఱియొక బాలవితంతువును
గలిసి యాలోచించుకొని రాజమహేంద్రివరమునకు పోవ నిశ్చయిం
చుకొని యొకనాఁ డెవ్వరికిని దెలియకుండ గాపురము విడిచి బైలు
దేఱి విశాఖపట్టణ మండలములోని విజయనగరమువఱకును వచ్చు
నప్పటికి రెండవ చిన్నదాని ధైర్యముచెడి ముందుకు సాగ సాహ
సింపలేక యామె యక్కడనే నిలిచిపోయెనఁట! ఈ చిన్నది మాత్ర
ము వెనుకడుగు పెట్టక యొక్కతెయు బైలుదేఱి చేతిపట్టెలలోని
బంగారము సహిత మమ్ముకొని కొంతదూరము బండిచేసికొనియు
కొంతదూరము నడిచియు నెంతో కష్టపడి ముందు సుఖపడఁగల
నన్న యాశాపాశ మీఱ్చుకొనిరాఁగా నిరంతరపర్యాణములు చేసి
తుదకెట్లో శరీరమును రాజమహేంద్రవరమునకుఁ జేరిచి మాయింటఁ
బడి లబ్ధమనోరథ యయ్యెను. చిఱుతప్రాయముగల యొక యనాథ
కాంత యొంటిగా బైలుదేఱి మండలములు దాఁటి చేత సొమ్ములేక
పూఁబుల కొలఁదివైెళ్లు ప్రయాణము చేయఁగలుగుట శ్లాఘాపాత్రము
కాదా! ఈమెను సోమనాథరావుగారు 1893-వసంవత్సరము జూను నెల
28-వ తేదీని పరిణయ మయిరి.

నేను 1897-వ సంవత్సరము డిసెంబరు నెలలో చెన్నపట్టణము చేరి పరశువాకములోని స్వగృహమునందు ప్రవేశించి యందే చింతామణీ ముద్రాయంత్రమును స్థాపించి నా పుస్తక ముద్రణమున కారంభించి పనిచేయఁ జొచ్చితిని. నా పుస్తకములపని ముగియునప్పటికి రెండు సంవత్సరము లయినది. నా పుస్తకము లన్నియు పది పెద్ద సంపుటములలో ముద్రింపఁబడినవి. అచ్చుతప్పులు దిద్దుచుండెడు బండ పనిని నేనే స్వయముగా చేయవలసినవాఁడనగుటచేత దుర్బల మయిన నాశరీరము మఱింత దుర్బలపడినందున సంవత్సరకాలము నడపిన తరువాత చింతామణీపత్రికను నడపలేక నిలుపు చేయవలసినవాఁడ నైతిని. సంఘసంస్కరణ సమాజమునకును, దక్షిణహిందూస్థానబ్రహ్మ సమాజమునకును, నే సభ్యుఁడనుగాఁ జేయఁబడితిని. చెన్నపురి పాఠశాలాపుస్తక దేశభాషా సంఘమువారు తమ కార్యనిర్వాహక సభ్యులలో ననొకనిగాఁ జేసికొనిరి; దొరతనమువారు తమ పఠనీయ గ్రంథసభలో ననొక సభ్యునిగాఁ జేసిరి; సర్వకళాశాలవారు తమ ద్రవిడభాషాధ్యయనసభలో నన్ను సభ్యుని గావించిరి; కట్టకడపట ప్రభుత్వమువారుపకరగ్రాహులు మొదలైనవారినిజేయు తెలుఁగుపరీక్షలలో ననొకపరీక్షకునిగా నియమించిరి.

సంఘసంస్కరణ సమాజకార్యములందును, బ్రహ్మసమాజధర్మవ్యాప్తమునందును, నాకు విశేషాభిమానము. ఈవిషయములో సహితము కార్యశూరత నాకు ప్రియము; క్రియాశూన్యమైన కేవల వాక్శూరత నాకు అప్రియము. నేను చెన్నపురి పోవునప్పటికి వార్తాపత్రికలలో సంఘసంస్కరణసమాజమువారిచే నేర్పఱుపఁబడిన సంస్కారభోజనములు శ్లాఘింపఁబడుచు వచ్చినవి. జయప్రదముగా జరగుచున్న వని శ్లాఘింపఁబడుచు వచ్చినసంస్కారభోజనముల కాహూతుఁడ నయి యొకసారి నేను పోయితిని. భోజనమునకు పోవఁదలఁచినవా రియ్యది వ

లసిన యర్ధరూప్యమును నేను ముందుగానే చెల్లించితిని; రాకపోకలకు
రాకు బండికూలి యెనిమిదణాలయినది. ఈభోజనములు పురమందిర
ములోని యొకగదిలో నేర్పాటు చేయఁబడినవి. దాక్షిణాత్యబ్రాహ్మ
ణుఁ డొకఁడు వంటచేసి యొకగదిలో వడ్డన చేయఁగా నేడెనమంద్రు
కలిసి భోజనములు చేసిరి; అట్లు భోజనములు చేసినవారిలో నిద్దఱు
బ్రాహ్మణేతరులు సహితముండిరి. చేతిరూపాయి వదలినను దాక్షిణా
త్యభోజనము నాకు సరిపడనందున నింటి కాఁకలితోవచ్చి మరల
భోజనము చేయవలసినవాఁడ నైతిని. భోజనమయిన తరువాత సావ
కాశముగా కూరుచుండి సంస్కారభోజనముయొక్క శ్లాఘ్యతను
గూర్చి యాలోచింపఁగా దాని యాధిక్యముగాని యందలి విశేష
ముగాని నాకు బోధపడినదికాదు. ఇంకొకసారి యడిగి తెలిసికోవలె
ననని తలఁచియుండఁగా మరల సంస్కారభోజనదినము వచ్చినది. ఆ
సారియు వెనుకటివలెనే నేను భోజనమునకుఁబోయితిని గాని వెనుకటి
భోజనమును బట్టి యెక్కువ తెలివిగలవాఁడ నయి యీసారి యింట
భోజనముచేసి మఱి పోయితిని. తక్కినవారు భోజనమున కారంభించి
యాఁకలి తీర్చుకొనుచుండఁగా కడుపు నిండియుండినవాఁడ నగుటచేత
పూటల కారంభించి నేను నా సంశయములఁ దీర్చుకొంటిని. ఈ సం
స్కారభోజనములో విశేష మేమి యని మొదట నడిగితిని. ఇందు
బ్రాహ్మణులును బ్రాహ్మణేతరులును గలిసి సహపంక్తిని భోజనము
చేయుట యని యుత్తరము చెప్పిరి. ఈవచ్చినవారి పేరులునుభోజనము
చేసినవారి పేరులును వృత్తాంత పత్రికలలో ప్రచురింతురా యని మరల
నడిగితిని. పేరులు ప్రకటింపఁబడినయెడల నీ భోజనములే యుండ వని
యొకరు బదులు పలికిరి. మాయవేషములయందుస్వభావ ద్వేషముగల
నేను విని యూరకుండ జాలక పేరులితరులకు తెలియుట కిష్టములేనికా
ర్యధీరులు మహాశూరులవలె నేఁటి సంస్కారభోజనము బహు జయప్రద

ముగా జరిగిన దని వార్తాపత్రికలలో ప్రకటించి దూరభువారిని ప్రతా రించుట యేమి పౌరుష మని తూలనాడితిని. అటు తరువాత సంస్కార భోజనములు జరగుచు వచ్చినవో లేవో నాకు తెలియదు. కాని నన్నె ప్పుడును మరల సంస్కారభోజనములకు పిలువనులేదు; సంస్కారభోజ నప్రశంసను జేసిన ప్రకటనలను వార్తాపత్రికలలో నే నెప్పుడును చదు వనులేదు.

నేను చెన్నపురిచేరిన శిక్షకాలములోనే సంఘసంస్కరణ సభాసమావేశ మయినప్పుడు క్రియలేని పయిపయి వేషములతో ప్రయోజనము లేదనియు, స్థిరముగానుండెడు పనిని దేనినైనను చేయ వలయుననియు, సభలో జెప్పితిని. సభవారు నామాటల కామోదించి వితంతు శరణాలయము నొకదానిని స్థాపింత మని మహోత్సాహముతో నిశ్చయించిరి; దాని కిల్లు కావలసియున్నందున, ఇల్లుకొన టకై కావలసిన ధనమును తాను పెట్టుబడి పెట్టెద నని ఎ. కే. రామస్వామయ్యగా రుదారమనస్సుతో సభలో చెప్పిరి. సభవా రాయనకు వందనము లాచరించి చందాలు పోగుచేసి చందా ధన ములోనుండి యింటికయిన సొమ్మును వ్యయపెట్టవలయు ననియు, ఈలోపల రామస్వామయ్యగారివద్ద నూటికి నెలకు మూడుపావ లాల వడ్డికి కావలసినధనము బదులు పుచ్చుకొని యిల్లు కొనవలసిన దనియు, నిశ్చయముచేసి తగిన గృహమును విచారించి కొనుటకయి నా కధికారమిచ్చిరి. సమాజమువారు పూనుకొన్నందున తలపెట్టిన పని నిర్విఘ్నముగా నెఱవేఱునని నేనెంతో సంతోషించి, యాదినము మొదలుకొని మా యింటి సమీపమున నెక్కడనైన నొక యిల్లు సంపాదించుటకయి ప్రయత్నముచేయ నారంభించితిని. వెల్లాల వీధి లో నేనున్న యిల్లు 23-వ సంఖ్యగలది. ఆవీధిలోనే 20-వ సంఖ్యగల గృహ మమ్మకమునకు రాఁగా రు. 3800-0-0 లకు బేరము నిశ్చయ

పత్రిక యింటి స్వత్వపత్రికములను గైకొని నాయొద్ద నుంచుకొంటిని. శేరువాత నింటివారు కొన్నిదినములకు నావద్దకు వచ్చి వేఱొకరు తమయింటికి నాలుగువేల రూపాయ లిచ్చెదమని వచ్చినా రనియు, తమ పత్రికములను తమ కిచ్చివేయవలసిన దనియు కోరిరి. బేరము నిశ్చయమయినందున సొమ్మును మార్చమే యిత్తునుగాని పత్రికముల నియ్యనని నేను నిరాకరించితిని. ఋణము నిమిత్తమై రామస్వామయ్యగారి నడుగఁగా, ఆసొమ్ము ప్రత్యేకముగా తనదికాక యుక్తవయస్సురాని తనతమ్మునివంతుతోఁ జేరియున్నదనియు తగినంత ప్రాతిభావ్యము లేక తాను బదులియ్యఁజాలననియు చెప్పెను. ఇప్పుడు కొనఁబోయెడి యింటిని మార్చమే కాక యావిధినేయున్న నాయింటి నిగూఢ నాధార ముంచెదననియు, వడ్డితోఁగూడ ఋణము తీర్చుటకు నేను పూటపడెద ననియు, చెప్పితిని. నామాట లాయన తలకెక్కక యప్పటికిని నప్పియ్యఁజాల నని తెలియఁబలికెను. వితంతు శరణాలయము నిమిత్తమయి యాయన యప్పిచ్చెదనన్న సొమ్ములో విశేషభాగ మాయన సంఘసంస్కరణ సమాజకార్యదర్శిగారి కింటి తాకట్టుమీఁద బదులియ్యఁగా నాయి ల్లావఱకే యింకొకరికి కుదువ పెట్టఁబడి యుండినందున నష్టమైనదని విన్నాను. ఈలోపల నింటివారు నేను సొమ్మియ్య లేకపోయినందున పదునేను దినములలోపల న్యాయమున మియ్యక పోయినయెడల నింటినెలకును నష్టికిని న్యాయసభలో వ్యాజ్యెము తెచ్చెదమని న్యాయవాదిచేత నాకు నివేదన పత్రికమును ఒంపిరి. అప్పుడు సంఘసంస్కరణ సమాజమువారి సభ సమకూర్పించి యప్పటి నాస్థితిని సర్వమును వారికి నివేదింపఁగా, గృహస్వామిని వ్యాజ్యము వేసికో నియ్యవలసిన దనియు సంవత్సరము లోపల తీర్పుకాదనియు నప్పటిమాట చూచుకోవచ్చుననియు వారు సెలవిచ్చిరి. నిష్కారణముగా సభలకెక్కుట నా కిష్టములేదు. అందు చేత నేనింటివారి న్యాయవాదితో మాటాడి పత్రికత మేనూఱురూపా

యలిచ్చునట్లును తక్కినమొత్తము మూడునెలలలోపల నిచ్చి యిల్లు స్వాధీనము చేసికొనునట్లును సామ్మాలోపల నియ్యకలేపోయిన పక్షమున నప్పుడిచ్చిన యేనూఱు రూపాయలను వదలుకొనునట్లును ఒడంబడిక చేసికొని, సర్వకలాశాలా పరీక్షకుఁడను గా నుండుటచేత నాకు వచ్చిన మూల్యములోనుండి యేనూఱురూపాయలు సంచకరు విచ్చిరిని. మూడుమాసములలోపల మూడువేలమున్నూఱు రూపాయలను చెల్లింప వలసియున్నందున దానికొఱకు మిత్రుల నడిగియు వాసియు ప్రయత్నముచేయ నారంభించితిని. చెన్నపట్టణములో మన్నవ బుచ్చయ్యపంతులుగా రేనూఱు రూపాయలును డాక్టరు సి. బీ. రామారావుగారు ననూన్నూఱు రూపాయలును కాకినాడలో దుగ్గిరాల ప్రకాశరావుగా రేనూఱురూపాయలును రాజమహేంద్రి వరములో న్యాపతి సుబ్బారావు పంతులుగా రేనూఱురూపాయలును పోలవరము జమీందారు గారు వేయిరూపాయలును నూటికి కెనిమిదణాల వడ్డికి నాకు బమ్మిచ్చి సన్నాయాపదనుండి తొలఁగించిరి. వీరిలో దుగ్గిరాల ప్రకాశరావుగారు నావద్ద వడ్డిని పుచ్చుకొనలేదు; పోలవరము జమీందారుగా రసలే పుచ్చుకొనలేదు. ఈసాయము చేసినందునకయి నేను కృతజ్ఞుఁడ నయి వీరికి వందనముల సమర్పించుచున్నాను. తక్కినవారి ఋణములు తీర్చినపిమ్మట పోలవరము జమీందారుగారి యప్పును సావకాశముగాఁ దీర్పఁదలఁచితిని. నేను 1901వ సంవత్సరము మార్చి 12వ తేదిని వారి ఋణవిమోచన మున కయి యేనూఱు రూపాయలను మొదటఁ బంపినప్పుడు వారి కృతజ్ఞతాపూర్వకమైన యుత్తరమును వ్రాసి సొమ్మును తిరిగి పంపివేసిరి.—

"COSMOPOLIT AN CLUB

12—3—01.

Dear and respected Sir,

Your kind letter and the amount of Rs. 500 you sent per bearer are just to hand. Kindly accept this amount as dona-

tion for the Widows' Home and oblige. I return it with thanks and hope you will not be displeased with me for so doing. I am sorry I could not find time to see you again. I am going to-night and shall see you again in about two weeks.

With my best regards,

I am yours very sincerely and faithfully,

K. R. V. KRISHNA RAU."

(మీదయా పూర్వకమయిన లేఖయు మనుష్యునిచేత మీరు పంపిన రు. 500 లును ఇప్పుడే చేతికి చేరినవి. దయచేసి యీ మొత్తమును వితంతుశరణాలయమునకు నా దానముగా నంగీకరించి యనుగ్రహింపుఁడు. నేను దానిని వందనపూర్వకముగా తిరిగి పంపివేయుచున్నాను; ఇట్లు చేసినందుకు నా విషయమయి యతుష్టి పొందరని నమ్మచున్నాను. నేను మిమ్ము తిరిగి చూచుటకు సమయము చేసికోలేనందుకు చింతిల్లు చున్నాను. నే నీ రాత్రి పోవుచున్నాను. సుమారు రెండు వారములలో మిమ్ము మరలఁ జూచెదను. నా యుత్తమ ప్రేమతో..... కే. ఆర్. వీ. కృష్ణారావు.)

ఈయన నన్ను మరలఁ గలిసికొన్నప్పుడు తక్కిన యేనూఁటి రూపాయలను గూడ తనదానముగా స్వీకరించి వితంతు శరణాలయము నిమిత్త ముపయోగపఱుప వలసినదని చెప్పిరి. నేను వందన పూర్వకముగా వారిదానము నంగీకరించి, యాదృచ్ఛికమైన వారి యౌదార్యమునకు సంతోషించితిని. ఈయన పాఠశాలలో నాయెద్ద చదువుకొనునప్పటినుండియు వినయవిధేయతలను నాయెడల నాదర గౌరవములును గలవారయి యుండిరి. చమురు రంగులతో చేయఁబడిన నాచిత్రపటమును వేయిరూపాయల వెలగల దంతగోళక్రీడా ఫలకమును (Billiards table) రాజమహేంద్ర పురమందిరమునకు బహూపనము చేసిరి.

వితంతు శరణాలయమును చెన్నపురిలో స్థాపించెదమని సంఘ సంస్కరణ సమాజమువారు ప్రకటనపత్రికలను బంపినప్పుడు—

మిస్ (డాక్టరు) మేక్నెయిలు దొరసానిగారు రు 50-0-0లును, మిస్ మ్యానింగు దొరసానిగారు రు 20-0-0 లును, భాస్కరభట్ల లక్ష్మమ్మగారు రు. 1-0-0యు, కొటికలపూడి సీతమ్మగారు రు 5-0-0లును, రాచర్ల రత్నమ్మగారు రు. 4-0-0 లును, దామరాజు సుందరమ్మ గారు రు. 4-0-0 లును, సత్తిరాజు శేషమాణిక్యాంబగారు రు 2-0-0 లును, కందుకూరి రాజ్యలక్ష్మమ్మగారు రు. 5-0-0 లును, ఆదుర్తి రామారావుగారు రు. 25-0-0 లును, యస్. యఱ్. సుబ్రహ్మణ్య అయ్యరుగారు రు. 3-0-0 లును, శ్రీ రాజా రామచంద్రరాజుగారు రు. 15-0-0 లును, వినాయగతావరుగారు రు. 25-0-0 లును, మొత్తము ముమ్మీదట రు. 159-0-0 ల నా యొద్దకుఁ బంపిరి. ఈ సొమ్మెక్కనివశమున నుండుటకంటె సమాజమువద్ద నుండిన నెక్కువ సురక్షిత మని భావించి యీ మొత్తముతో నాసొమ్ము కొంతచేర్చి రు 375-0-0 లను వితంతుశరణాలయ మూలధననుకిందఁ సమాజనిధిలో నుంచుట కిచ్చితిని. ఏఁటేఁట సమాజపు లెక్కలలో పయి మొత్తము కనఁబఱుపఁబడుచు వచ్చెను కాని కార్యదర్శి యుద్యోగాంతరముమీఁద బొంబయికి వెళ్ళినప్పుడు నే నాతని యధీనములో నున్న సమాజపు సొత్తు నప్పగించుకోఁ బోఁగా పయి మొత్తను కాగితము మీఁదనే కాని పెట్టెలో కనఁబడలేదు. ఆ సొమ్మేమయిన దని నే నాయన నడుగఁగా సమాజమునొక్క యితర కార్యములకు కర్చయి పోయిన దని యాయన సమాధానము చెప్పెను. సమాజము నిజముగా ధన విషయమున బీదస్థితిలోనే యుండెను. 1900 వ సంవత్సరాంతములో నింటియద్దెకింద తొంబది రూపాయలు బాకి పడియుండెను. అది తీర్చుటకు సమాజమునకు శక్తి లేదు. ఈ ప్రకారముగా నప్పు

లతో సాగనిచ్చినయెడల కొంతకాలమునకు సమాజమే యుండదని నే ననుకొని సమాజము నిమిత్తమయి సొంత యింటి నొక దానిని కట్టించి యియ్యవలెనని యుద్దేశించి పరశువాకము గంగాధరేశ్వరుని కోవెల వీధిలో నొక స్థలము సంపాదించి 1900 వ సంవత్సరములో నొక యిల్లు కట్టించి 1902 వ సంవత్సరములో దానిపైని మేడ వేయించి యిచ్చితిని. దీనికంతకును నాకు రు. 1250-0-0 లు వ్యయ పడినవి. సమాజమును లేఖ్యారూఢము (Register) చేయింపవలసిన దనియు చేయింపఁగానే నేను దానిని సమాజము పేర వ్రాయించి యిచ్చెద ననియు చెప్పుచువచ్చితిని గాని నేను చెన్న పురిలో నున్న కాలములో వ్రాయట్లు చేయలేదు. ఆయిల్లు సమాజము యొక్క యనుభవములోనే యుండినది. ఇట్లుండఁగా రెండుమూడు సంవత్సరములకిందట సమాజకార్యదర్శి మాఱుమూల నుండుట చేత సామాజికుల కక్కడకుపోవుట కష్టముగా నున్నదనియు, దానిని రు 650 లకు విక్రయించి దానిని బీజధనముగా నుంచుకొని పట్టణ మధ్యమున సమాజమందిరమును కట్టించెదమనియు, నాకు వ్రాసెను. నే నామందిరమును జనోపయోగకరముగా నుండుటకొఱకే కట్టించి తినిగాని యెవ్వరికో తన కాఁపురమునిమిత్త మమ్మివేయుటకు కట్టిం పలేదనియు, అది లోకోపయోగకరమైన పనికొఱకే యెప్పుడు నుండ వలయు ననియు, నే నుత్తరము వ్రాసితిని. ఆ మందిరముయొక్క క్రింది భాగములో దక్షిణహిందూస్థాన బ్రహ్మసమాజమువారు తమ రాత్రి పాఠశాల నుంచుకొని నెలకు నాలుగు రూపాయ లద్దెయిచ్చుచుండిరి. వా రా యిల్లు రు 650 లకు తమకే విక్రయించునట్లు చేయవలసిన దని నాకు వ్రాసిరి. ఆ యింటి నెప్పుడును కాఁపురముకొఱకే కమ్మి వేయకుండునట్లును, జనోపయోగకరములైన పనులకే యుపయోగిం చుచుండునట్లును, నేను చెన్నపట్టణము వెళ్లినప్పుడు నన్నక్కడనుండ

నిచ్చునట్లును, వారొప్పుకొన్నమీఁదట సంస్కరణ సమాజమువారి చేత బ్రహ్మసమాజమున కాయింటిని రు 650-0-0 లకు అమ్మించి సొమ్మిప్పించితిని. ఈక్రయధనమును మహారాజా గజపతిరావుగారి ధర్మపత్ని బ్రహ్మసమాజమువారి కిచ్చెను. సంఘసంస్కరణ సమాజమువారు నాకప్పటి కియ్యవలసియుండిన యిన్నూఱురూపాయలును నేను క్రయధనములోనుండి తీసికొని వంటయింటిని మఱుగుదొడ్డిని నీటి గొట్టమును సమకూర్చుట కయి బ్రహ్మసమాజమువారి కిచ్చివేసితిని. ఆ యిల్లు తమ కిప్పించినయెడల వేయి రూపాయలును అంతకంటె నెక్కువయు నిచ్చెదమని కొందఱు గృహస్థులు నాయొద్దకు వచ్చిరి కాని కాపురములుండుట కయి నే నిప్పింప నని వారితోఁ జెప్పి పంపివేసితిని.

నేను వితంతు శరణాలయమును చెన్నపట్టణములో స్థాపించి మాయింటనే జరఫుచుంటిని. ఇద్దఱో ముగ్గురో నలుగురో వితంతువు లెప్పుడును మా యింట నుండుచునే వచ్చిరి. నేను వారిని విద్యా నిమిత్త ముపాధ్యాయినుల బోధనాభ్యసన పాఠశాలకుఁ బంపి జీతము లిచ్చి చదువు చెప్పించుచు, వారి కన్న వస్త్రాదులను పుస్తకములను ఇచ్చుచు, వ్యాధిసమయములయందు వైద్యము చేయించుచు, వితంతు శరణాలయమును నడుపుచు వచ్చితిని. ఈ శరణాలయమును రాజధాని యైన ద్రావిడదేశమునం దుంచినను, అందు చేరినవారిలో నిరువురు తప్ప తక్కినవారందఱును తెలుఁగుదేశమునుండి వచ్చినవారే యయి యుండిరి. ఆయిరువురిలో నొక్కతె మాత్రమే యఱవబాలవితంతువు; రెండవ యామె తిరునల్వేల్లినుండి తండ్రిచేత తీసికొని రాఁ బడిన తెలుఁగు బాలవితంతువు. ఈ కడపటి చిన్నదానిని సోమనాథరావుగారి తమ్ముఁడైన గోపాలశర్మగారికిచ్చి వివాహముచేసితిని. మొదటి చిన్నది మిక్కిలి తెలివిగల దయి పాఠశాలలో బహుమతు

లను బడసి సంవత్సరకాల ముండినమీఁదట తండ్రి వచ్చి వేసవి కాలపు సెలవులలో తనయొద్దనుంచుకొని మరలఁ బంపెదనని నాతో నమ్మఁబలికి రానని యేడ్చుచుండఁగా పిల్లదానిని బలవంతముగా తీసి కొనిపోయి బంధువులబాధచేత మరలఁ బంపకపోయెను. నే నక్కడ నున్న కాలములో మాయింట పది వితంతువివాహాములు జరగినవి. ఈ పదింటిలో మూడవదియు నేను చేసినదానిలో ముప్పదవదియు నైన యొక్క వివాహమును గూర్చి మాత్ర మిందు ముఖ్యముగా ముచ్చటింపవలసి యున్నది.

గోదావరి మండలములో నుపదండవిధాయియు నాతోడ సహాధ్యాయియు నయి యుండిన కనపర్తి సంజీవరాయఁడుగారి కోడ లును, కొంతకాలము సహాయకరగార్హిగా నుండిన కొమ్మూరి వేంక టాచలము పంతులుగారి కొమారితయునైన శ్రీమహాలక్ష్మమ్మ యను నామె కాకినాడనుండి వచ్చి రెండు సంవత్సరములు చెన్నపట్టణములో నాయొద్ద నుండెను. ఆమె కొంతరూపవతియు విద్యావతియు ధీమ తియు నయి యుండెను. ఆమె పూర్వచరిత్రమును గూర్చి కొన్ని పరివాదము లుండెనుగాని నాయొద్దనున్నప్పుడు సత్ప్రవర్తనము కలది గానే యుండెను. నా యొద్దకు వచ్చినవారిని సాధారణముగా నేను చెడునడత కవకాశము కలుగకుండునట్లు నిర్బంధములోనే యుంచు చుందును. ఆమె కప్పటికిరువది సంవత్సరములు దాఁటియుండవచ్చును. ఆమె తాను పట్టపరీక్షయందు కృతార్థురాఁడయియున్న వానినిగాని వివాహము చేసికోనని నియమము చేసికొనెను. ఆ నియమమున కను కూలముగా పట్టపరీక్షా సిద్ధుఁడయిన విధురుఁడొక్కఁడామెను కాం క్షించి పరిణయముచేసికొనుట కంగీకరించెను; ఆమెయు నాతనిని కామించి వివాహమాడుట కొప్పుకొనెను. నేనును సమ్మతించి రెండు మూడు సారులు మాయింట నాయెదుట నుభయులను మాటాడుకో

నిచ్చితిని. ఇట్లించుమించుగా కార్య నిశ్చయ మయిన తరువాత నాకు కొన్ని కొత్తసంగతులు తెలియవచ్చినవి. అవి విన్నపిమ్మట నే నాదాంపత్యము సుఖప్రదము కానేరదని భావించి యా సంబంధమును మాన్పింపఁ జూచితిని గాని యెంతో కష్టముమీఁదఁ గాని నా కది సాధ్యమైనదికాదు. ఈ లోపల రెండుమూ డుత్తర ప్రత్యుత్తరము లు నడచిన మీఁదట వరుఁడే యావఱకు జరగిన వాగ్దానము జరప నక్కఱలేదని నాకు వ్రాసెను. ఇట్లు కార్యభంగ మయిన తరువాత శేషుకాలములోనే నాకు పరమ మిత్రులయి యుండిన న్యాయపతి సుబ్బారావు పంతులుగారి తమ్ముఁడు నలువదేండ్లు దాఁటినవాఁడు పట్టపరీక్షా సిద్ధుఁడు గొప్ప రాజకీయోద్యోగి యయి యున్నవాఁడు విధురుఁడైన శేషగిరిరావు పంతులుగారు నావద్దకు వచ్చి తనకు వితంతువును వివాహ మాడవలెనని యిచ్ఛ గలదనియు నాయొద్దనున్న వారిలో తగినవారిని తెలుపవలె ననియు నన్ను కోరిరి. అప్పు డిద్దఱే నాయొద్దనుండిరి. ఆయిద్దఱిని గూర్చియు నాకు తెలిసినది చెప్పితిని. ఆయిరువురిలో నీమె నాతఁడు వరించెను. ఆయనకడ నే నేమియు మఱుఁగు వెట్టక నేను విన్నపరివాదములను చెడిపోయిన వివాహ వృత్తాంతమును సవిస్తరముగాఁ దెలిపి నాయొద్దనున్న యుత్తరముల నాతని కిచ్చితిని. వధూవరు లొకరి నొకరు చూచుకొని యొండొరు లతో మాటాడుకొని పరస్పరానురాగము గలవారయి వివాహమున కొప్పుకొనిరి. నేను కార్యనిశ్చయము చేసితినిగాని వివాహమునకు ముందీకార్య విషయము సుబ్బారావు పంతులుగారికి తప్పక తెలుప వలెనని చెప్పితిని. తెలుపఁగానే యాయన తప్పక యొప్పుకొందు రని నానమ్మకము. ఆయన దీనికి ప్రతికూలురుగా నుందురని నే నెప్పుడుఁ తలపఁలేదు. శేషగిరిరావు పంతులుగారు తా నొకసారి వితంతువివాహమునుగూర్చి సూచనగా నన్నగారితో ప్రస్తావింపఁగా, అందులో

కష్టము లున్నవని చెప్పుటయె కాక అట్టి వివాహము కర్త్రవ్యము కాదని నిరుత్సాహపఱచె ననియు, వివాహమునకుఁ బూర్వమాయనకుఁ దెలియనిచ్చుట యుక్తముకా దనియు, నాతోఁ జెప్పిరి. నేనా యాలోచన కంగీకరింపక పంతులుగారికి తెలియకుండ వివాహము జరగ నేర దనియు, తెలియఁజేసిన-చో నీ వివాహమున కాయన తప్పక సమ్మతించు ననియు, ఒక వేళ సమ్మతింపక పోయినను నేను వివాహమును జరిపెదననియు, ఈ వివాహనిశ్చయమునుగూర్చి నే నాయనకు వ్రాసెదననియు, శేషగిరిరావుగారితో చెప్పితిని. ఆయన కొంచెమునే పాలోచించి మీరు తెలుపుటకంటె నేనే తెలుపుట సముచితముగా నుండుననియు, తాను రాజమహేంద్రివరము పోయి యన్నగారితోఁ జెప్పి తానుత్తరము వ్రాసెదననియు, చెప్పి నన్నుత్తరము వ్రాయవలదని వేఁడెను. నే నందునకు సమ్మతించి వ్రాయక యూరకుంటిని. ఈయాక్షేపణమే లేకయుండిన పక్షమున వివాహము బహుదినములకిందటనే చెన్నపట్టణములో జరిగియుండును. ఇంతలో శేషగిరిరావుగారికి సెలవుదినము లయిపోవచ్చినవి; ఆయన బొబ్బిలికి పోయి పనిలో చేరవలెను. అందుచేత శేషగిరిరావు పంతులుగారు నావద్ద సెలవు పుచ్చుకొని, రాజమహేంద్రివరము నుండి యన్నగారితో మాట్లాడి యుత్తరము వ్రాసెదననియు, ఉత్తరమందగానే వధువును వెంటఁబెట్టుకొని వచ్చి వివాహము చేయించి పోవలసినదనియు, చెప్పి పోయెను. చెప్పినట్లు రాజమహేంద్రివరము నుండి యుత్తరము వ్రాయలేదుగాని, వధువును దీసికొనిరావలసినదని యాయన బొబ్బిలినుండి తంత్రీవార్తను బంపెను. ఆ తంతిసమాచార మందఁగానే తమ్ముఁడన్నగారితో చెప్పి యనుమతి పొందెదనని యూహించి, వధువును వెంటఁగొని భార్యాసహితముగా బైలుదేఱి యయోమార్గమున రాజమహేంద్రివరముమీఁదుగా పోయి

విజయనగరమును జేరితిని. శేషగిరిరావుగారి భటులు నన్ను విజయ నగరములో కలిసికొని, బండ్లమీఁద గజపతినగరమునకుఁ గొని పోయిరి. శేషగిరిరావుగా రావఱకే యచ్చటకు వచ్చియుండి వివా హమునకుఁ గావలసిన సన్నాహముల నన్నిటిఁ జేసియుంచిరి. నే నా యనను చూడఁగానే మొదట వేసిన ప్రశ్న "మీనాయన్నగారు చెప్పఁ గానే సమ్మతించిరా?" అని. తా నాయనతో చెప్పలే దనియు, వివా హానంతరమున వారియ వచ్చుననియు, చెప్పినప్పుడు నా మనసునకు కలిగిన విచార మింతంత యని చెప్ప నలవికాదు. అంతదూరము వచ్చిన తరువాత వివాహము జరపకుండ పోవుట యుచితము కాదని తలఁచి 1900-వ సంవత్సరము ఫిబ్రవరి నెల 26 వ తే దిని కార్యమును జరపి వధువును మగనివద్ద విడిచి నేనును నా భార్యయు రాజమహేంద్రవరమునకు వచ్చితిమి. వచ్చిన దినమునఁ బూ ర్ణాయాసము కొంచెము తీఱినతరువాత సాయంకాలమున పుర మందిరమునకుఁ బోయితిని. అక్కడ సుబ్బారావు పంతులుగారు మొదలైన మిత్రు లనేకు లుండిరి. సుబ్బారావు పంతులుగారితో మాటాడి నేను విజయనగరము వఱకును బోవుట యు, గతదినమునఁ గజపతి నగరములో నాయన తమ్ముని వివాహమును జరపి చెన్న పట్టణము పోవుటకయి తిరిగి వచ్చుచుండుటయు చెప్పి తమ్ముని వివాహ వార్తను నే నే ఆయనకు మొట్టమొదట నివేదించితిని. నే నా వార్త తెలిపినప్పు డాయనమొగమునందు కొంచెము వైవర్ణ్యము కనఁబడెను గాని కోపచిహ్నము లేవియుఁ గానరాలేదు. ఆయన యిఁక నచ్చట నుండక బండియెక్కి వెంటనే యింటికిఁ బోయిరి. నేను పురమందిరమునందు మఱి కొంతసే పుండి మిత్రులవ్వ సెలవుపుచ్చుకొని యింటికిఁ బోయితిని. మఱునాఁడు మిత్రో సందర్శనార్థమయి నేను సుబ్బారావు పంతులుగారి యింటికిఁ

బోయినప్పుడు మాయిరువురకును జరిగినసంభాషణము మిత్రసమావేశ సమయమున జరగఁదగినదిగా నుండలేదు. ఆయన నన్నేమియు పరుషభాషణము లాడకపోవుటయేకాక భూషణము చేయఁదొడఁగిన తల్లిని వారించినను నా విషయమై కోపమును ననాదరమును జూపెది. నేనచ్చట నిలువక వెంటనే సెలవు పుచ్చుకొని బైలుదేఱి యాయన యప్పటి కోపోద్రేకమును దలఁచుకొని, యాయనకు వివాహమునకు ముందు చెప్పకపోవుటయే మంచిదయ్యె ననియు, చెప్పి యుండిన యెడల తల్లియు నన్నగారును ముందు నిలిచి శోకించుచు కోపించుచు వలదని వారించుచున్నప్పుడు వారిని నిరాకరించి కార్యముచేసికొను నంతటి ధైర్యము శేషగిరిరావు పంతులుగారి కుండియుండ దనియు, తోఁపవచ్చెడుగునను నాలో నేననుకొనుచు మా యింటికి నడచితిని. మొదటి నుండియు వితంతు వివాహకార్యములయం దంత యభిమానము కలవారయి కార్య నిర్వహణ విషయమున నాకెన్నియో విధముల సహాయపడుచుండిన సుబ్బారావు పంతులుగారికి తమ్ముఁడు వితంతువును వివాహము చేసికొన్నంత మాత్రమునచేత నంత యాగ్రహ మేలకలుగవలెనో నే నప్పు డూహింప లేక యల్పకాలము లోనే యాకస్మికముగా నుదయించిన యా కోపాగ్ని చల్లారిన తరువాత మా యిరువురి స్నేహము యథాపూర్వముగానె యుండునని నేననుకొంటినిగాని నేననుకొన్నట్లు గాక యా పని జరగుటకు బహు సంవత్సరములు పట్టినది. మిత్రులుగా నుండి తనవలన నుపకారము పొందిన వారె యమిత్రులయి తన కపకారము చేసినారని మనస్సునకు దృఢముగా తోఁచినప్పు డాకస్మికముగాఁగలిగిన యాగ్రహావ్యగ్రతవలన తొంటి స్నేహవిశేషము ద్వేషముగా పరిణమించి యొకకొనసనుండి యింకొకకొనకుఁ బోవుట యనివార్యమైన మానుషస్వభావమే కదా! నేను మాత్రము మనస్సులో నిది యంతగా పెట్టు

కొనక మిత్రులందఱికంటెను పరమమిత్రుఁడయిన యీశ్వరుని యాజ్ఞను నిర్వహించినప్పు డేమి జరిగినను జరగ నిమ్మని యుదాసీనుఁడనయి యూరకుంటిని. ఇట్లాకస్మికముగా నాపయిని కలిగిన కోపముకొంతకాల మాయనను నన్ను ద్వేషించునట్లు మాత్రమే కాక నేను పూనిన సంఘసంస్కరణకార్యమును గూడ కొంత ద్వేషించునట్లు ఘరికొల్పినది. ఎంతగొప్పవారి నైనను మనుష్య ప్రయత్నము చేత భగవత్సమ్మత మయిన సత్కార్యమునశింప దని నాకు దృఢ విశ్వాసము. నాకును నా సంస్కరణ కార్యమునకును చెఱుపు చేయుట కయి పంతులవా రుద్దేశించినట్లు వారును వీరును నాతోఁ జెప్పసాగిరి. ఇటువంటి విషయములలో కొంత సత్య ముండవచ్చును గాని మధ్య వారి కల్పనలు విశేషముగా నుండును. సంస్కార కార్యమును వారె గాక మఱెవ్వరును నశింపఁ జేయఁజాలరని నా నమ్మకము; ఇఁక నావిషయముననో నేను బాకీయున్న యప్పు నిమిత్తమయి నామీఁద వ్యాజ్యము వేసి నాకు తొందరకలుగఁజేయుటకంటె నధిక మేమియుఁ జేయఁజాలరని నే ననుకొంటిని. వారట్టి పనినైనను వేగిరపడి చేయరని వారి స్వభావమునుబట్టి నే నెఱిఁగినవాఁడ నైనను, ముందుగానే మెలఁకువపడుట యెందునకైనను మంచిదని యెంచి, నాపుస్తకముల సంపుటముల పని పూర్తియయినందున పెద్ద ముద్రాయంత్రి ముతో పని లేకపోవుటను బట్టి చేతి యంత్రము నొక దానిని గొని దాని నమ్మివేసి యా సొమ్ముతో రాజమహేంద్రవరమునకు వచ్చితిని. రాఁగానే సుబ్బారావు పంతులుగారి కియ్యవలసిన యనలు మొత్తము రు. 1500 లను, అప్పటి కయిన వడ్డి యించుమించుగా నిన్నూఱురూపాయలను, కనపర్తి శ్రీరాములుగారిచేతి కిచ్చి పంతు వారికిఁ బంపితిని. ఆ వఱి కెప్పుడును నా వద్ద వడ్డిని పుచ్చుకొనకుండుటనుబట్టి వడ్డిని పుచ్చుకొనుటకు మొదట సంశయించి తుదకుఁ

గైకొని వారామొత్తములోనుండి నా సంపుటముల క్రియము క్రింద నిరువది రూపాయలను చెల్లుపెట్టి నా పత్రములను నాకు బంపిరి.

కాల మెప్పుడును నేకరీతిగా నుండదు. కాలమహిమచేత బాహ్య పదార్థములలోని మార్పులమాట యటుండఁగా నంతరంగ ములు సహిత మత్యంత కఠినము లయినవి క్రమక్రమముగా మృదువు లగును; దీర్ఘవైరములును ప్రణయములుగా మాఱును. సుబ్బారావు పంతులుగారును నేనును కొంతకాలము పరస్పర సంభాషణము లేనివార మయియుండినను చెన్నపురిలో సర్వకళాశాలాసభ్యుల సభ జరుగు చున్నప్పుడు పంతులుగారే నేను కూరుచున్నచోటికి వచ్చి నన్ను పలుకరించి యాదర పూర్వకముగా నా యోగక్షేమములను విచా రించిరి; నేనును సంతోషపూర్వకముగా వారి యారోగ్య సౌఖ్యము లడిగి తెలిసికొంటిని. అటుతరువాత మా యిరువురమైత్రియు క్రమ క్రమముగా వృద్ధినొంది మరల పూర్వరీతికి వచ్చెను. రాజమహేంద్రి వరము వచ్చినతరువాత కూడ వారు రెండు మూడు పర్యాయములు మాతోఁటకు వచ్చి నన్ను చూచిరి. వారి హిందూ సమాజము యొక్క యొక సభాదినమునందు న న్నాహ్వానముచేసి విధిలోని కెదు రుగావచ్చి లోపలికిఁ దీసికొనిపోయి యీ దినమున మన సభ కొక ప్రసిద్ధపురుషులు వచ్చినారని సభవారితోఁబలికి గౌరవముచేసి నన్ను వీడుకొల్పిరి. ఈ హిందూసభ యెప్పు డేలవచ్చిన దని తెలియనివా రడుగవచ్చును. పంతులువారికి నామీఁద కోపమువచ్చిన కాలములో నప్పటి సంఘసంస్కరణ సమాజమునకుఁ బ్రతిపక్షముగా హిందూ సమాజమును స్థాపించి, హైందవాభివృద్ధి (Indian Progress) యను నామమున నొక పత్రికను ప్రారంభించిరి. సంఘసంస్కార కార్యముల యందు చిరకాలము పనిచేసినవారి కొక్కపట్టున సంఘ సంస్కార కార్యములకు సంపూర్ణవిరోధముగా పనిచేయుట

సంభవింపదు గదా! ఈ హిందూసభోద్దేశము దేశీయపద్ధతుల మీఁదనే సంస్కారము మెల్లమెల్లఁగా జరపవలె ననుట. తల్లిదండ్రులను తిరస్కరించి లేచివచ్చిన వితంతు యువతులకు వివాహములుచేయక జననీజనకు లంగీకరించిన వారికే వివాహములు చేయవలె ననుట యీసభవారిలో కొందఱి యభిప్రాయము; వితంతువివాహము లసలే మాని వేయవలె నని మఱికొందఱి యభిప్రాయము; బాల్యవివాహములు లేనియెడల బాలవిధవ లుండుటయే తటస్థింపదు గాన వితంతు వివాహప్రయత్నమును విడిచి రజస్వలానంతర వివాహములను ప్రోత్సాహపఱుప వలయుననుట యందఱి యభిప్రాయము. ఈసభ రాజమహేంద్రవరమునుండి రాజధానియైన చెన్నపట్టణము వరకును ప్రాకి చెన్నపురీపౌరమందిరములో ఆనీబిసెంటు దొరసాని గారి యధ్యక్షతక్రింద చేయఁబడిన మహాసభలో మహాఘోషముచేసి యీయాసముచే నక్కడ విశ్రాంతినొందెను. ఆసభాకార్యదర్శి వితంతువివాహములతో పనియే లేకపోవును గావున రజస్వలా వివాహములను పరిచారమునకు దెచ్చుట విద్యాధికులకెల్లరకును ప్రధమకర్తవ్యమని ప్రసంగముచేయుచు నెనిమిదేండ్లు దాఁటని తన కొమార్తెకు పెండ్లి వివాహము చేయఁగానే జనుల కా సభవారి శుద్ధమనస్కతయందే సందేహము కలిగెను!

ఇప్పుడు పిఠాపుర సంస్థానమునందు రెండవ దివానుగానున్న కోకా వేంకటసుబ్బారావు నాయఁడుగారి వివాహము చెన్నపట్టణములోఁ జరగిన వానిలో నాఱవది. 1901 వ సంవత్సరము జనవరి నెల 31 వ తేదిని జరగిన యీ ముప్పదిమూఁడవ వివాహమే నాయఁడు శాఖవారిలో మొదటిది. ఈవివాహము వలననే చెన్నపురి సంఘసంస్కార సమాజములోని స్వశాఖవారి కొందఱి ధైర్యస్థైర్యములు వెల్లడియగుట తటస్థించినది. వివాహములో భోజనము చేసినందుకు

కులమువాళ సభచేసి బహిష్కరించెదమని బెదరించినప్పుడు నిజము చెప్పుటకు ధైర్యముచాలని మగతన మేమి మగతనము?

—— చెన్నపట్టణములో నే నుండుట బ్రహ్మ సమాజమునకు బొత్తిగా లాభకరముగా నుండకపోలేదు. విశాఖపట్టణములోని శ్రీమహారాజా గొడే గజపతిరాయనింగారు దక్షిణ హిందూస్థాన బ్రహ్మ సమాజమునకు రామమోహనరాయల రాత్రిపాఠశాల మొదలయిన వాని వ్యయముల నిమిత్తము సంవత్సరమున కేనూఱు రూపాయల నిచ్చుచుండెడివారు. అది యే హేతువుచేతనో కాని కొన్ని సంవత్సరములనుండి నిలిపివేసిరి. సమాజమువా రెన్నివిన్నపములు పంపు కొన్నను కార్యము లేకపోయెను. వేంకటరత్నము నాయఁడుగారు మొదలయినవారిని ప్రతినిధులనుగా నేర్పఱచి నియోగి గణమును విశాఖపట్టణమునకు పంపినను ఫలము కలుగలేదు. నేను చెన్నపట్టణము నివాసముగా చేసికొని బ్రహ్మసమాజమున కధ్యక్షుఁడ నయిన తరువాత సమాజమువారు నన్నివిషయమై శ్రీమహారాజా గొడే గజపతిరాయనింగారికి వ్రాయుఁడని ప్రార్థించిరి. నేను వ్రాసిన పిమ్మట మహారాజాగా రాసంవత్సర మేనూఱురూపాయలు నాయొద్దకుఁబంపి తరువాత నేఁటఁ నేనూఱేసిరూపాయలు నాయొద్దకే పంపుచుండిరి. ఇది యీయన యనంతరమునఁగూడ నవిచ్ఛిన్నముగా జరగుటకయి తగిన స్థిరమయిన యేర్పాటు చేయవలసినదని నేను కోరినమీఁదట శ్రీమహారాజాగారు తమ మరణశాసనములో నిదానము శాశ్వతముగా జరగుటకయి యేర్పాటుచేసిరి. శ్రీమహారాజా గజపతిరాయనింగారికి నాయం దత్యంత గౌరవముండెను. నేను రాజమహేంద్రివరములో నున్నప్పుడు కొత్తగా విశాఖపట్టణమున కయోమార్గము పోను కాలములో నే నొకసారి నవరాత్రములలో కుటుంబసహితముగా విశాఖపట్టణము వెళ్లుట తటస్థించెను. నేనప్పుడు వారి బంగా

శాలో వారి యతిథిగానుండి వారి సత్కారమును బొందవలసినవాఁడ నైతిని. వారు ప్రతిదినమును మాకు కావలసిన దానికంటె నధికముగా భోజన పదార్థములను బంపుచు, వంటచేయుటకు బ్రాహ్మణుల నిమించి,తమ రెండుగుఱ్ఱముల బండిని నా యధీనములోనుంచి,నాయెడల నెంతో యాదరముచూపిరి. విజయదశమినాఁడు నాకును నాభార్యకును బహుమానము చేయుటకయి మిక్కిలి విలువగలబట్టలు మొదలయిన వానిని తెప్పించిరి. నా కవి వలదని యెన్నివిధముల నేను ప్రార్థించినను వారు నామాట వినినందున, నే నవి పుచ్చుకోకుండవలెనని నిశ్చయించుకొని విజయదశమినాఁడు ప్రాతఃకాలమున వారివద్ద సెలవు గైకొనకయే యావిరిబండినెక్కి భార్యాసహితముగా రాజమహేంద్ర వరమునకు వచ్చితిని. నేను తమ బహుమానము స్వీకరింపనొల్లక రాజమహేంద్రివరమునకుఁ బోయితి ననితమనియోగిజనములవలన విని విచారపడి తమయుద్యోగస్థులచేతి కినూఱు రూపాయలిచ్చి మఱు నాటి యావిరిబండిలోనే యిద్దఱిని నాయొద్దకుఁ బంపిరి. వారు నే నాసాస్మంగీకరింపక పోయినపక్షమున శ్రీ మహారాజాగారు రది తమ కవమానముగాఁ జూతురని దానిని స్వీకరించుటకు బలవంతపెట్టఁగా, సాధనాంతరము లేక యినూఱు రూపాయలను పుచ్చుకొని, ఆ సొమ్మ్ము నాసొంతమున కంగీకరింపననియు ధర్మకార్యము నిమిత్తమైన పక్షమున నంగీకరించెద ననియు వారిపేర వ్రాసి వారిసమ్మతిని బడసి పురమందిర నిర్మాణమునకయి చేర్పఁబడిన చందాధనముతో దీనిని జేర్చి పుస్తకభాండాగార స్థాపనార్థమయి పురమందిరములోనున్న ప్రహర్షపఠనమందిరము (జ్యూబిలీ రీడింగురూము) వారి కిచ్చివేసితిని.

నేను జీతము ముట్టని పద్ధతివిూఁద రెండు సంవత్సరములు సెలవుపుచ్చుకొని రెండుద్దేశములతో చెన్నపట్టణమునకు వెళ్లినట్లుచెప్పి యుంటినిగదా! అందు మొదటి యుద్దేశమయిన పుస్తక ముద్రణము

రెండు సంవత్సరములలో తీఱిపోయినది. ఈ పుస్తకము లన్నియు పది సంపుటములుగా ముద్రింపఁబడినవి. ఇఁక రెండవదియైన సంస్కారకార్యము నా దేహములో ప్రాణమున్నంతవఱకు నుండునదియే కాని రెండు మూడు నాలుగు సంవత్సరములలో ముగియునది కాదు. రెండేండ్ల సెలవుకాల మయిన తరువాత పనిని మానుకొని వచ్చినంత యుపకారవేతనము నొంది చెన్నపట్టణములోనే నిలిచిపోయి జీవితాంతమువఱకును సంస్కృత సంస్కార విషయములలో పనిచేయు చుండవలెనని సంకల్పించుకొంటిని గాని యది తుదముట్టక కొన్ని సంవత్సరములలో దానికి వికల్పము సంభవించెను. అప్పటి విద్యావిచారణాధికారి యైన డంకను దొరగారు న్యాయం దధికాదరముగల వారయి, సర్వకళాశాలా సభాసమయములయందు తప్పక నావద్దకు వచ్చి నాక్షేమమును విచారించు చుండిరి. ఇట్లు కలిసికొన్నప్పు డొకసారి యాయన నీ కిక్కడ పనిలోనుండ నిష్టమున్నదాయని యడిగెను. పని యున్నను లేకపోయినను నేను మరల రాజమహేంద్రివరముపోవక యిక్కడనే నిలిచి పనిచేయఁ దలఁచుకొన్నానని బదులు చెప్పితిని. ఆవిషయ మంతటితో నిలిచిపోయినది. విద్యావిచారణాధికారిగారి స్వీయసహాయక పదమునం దుండిన శేషాద్రి ఆచారిగారును ననుబోటులు మఱి కొంతమందిని జేరి ద్రావిడభాషలయభివృద్ధికయి చెన్నపట్టణములో నొక సమాజము నేర్పఱచితిమి. ఆసంబంధమున న్యాయనయు నేనును తఱచుగా కలిసికొనుచుండెడి వారము. ఆయన నివాసగృహము పరశువాకములో మాయింటికి చేరువనే యున్నందున, ఆయన సాయంకాల మప్పుడప్పుడు మాయింటికి వచ్చి నన్ను తనబండిలో విహారమునకు తీసికొనిపోయి మరల మాయింటివద్ద విడిచిపోవుచుండెడివారు. ఇట్లు విహారార్థము వెడలినదినములలో నొకనాఁడాయన నవ్వుచు మీ కిక్కడనే పనియైన దని పలికెను. దానిపైని

నన్నేల పరిహసించెదరని నే నంటిని. "పరిహాసముకాదు నిజముగానే. నియోగాజ్ఞాపత్రిము వచ్చినతరువాత నైన మీరు నామాట నమ్మ దరా?' అని యాయన మరలఁ బలికెను. అప్పటికిని నే నాయన మాటలు నమ్మక, దొరతనమువారి పండితపద మొక్క- రాజధానీ పాఠశాలలోఁ దక్క- వేఱొకచోట లేకుండుటను బట్టియు చెన్నపురి లో నాపదమునందు కొక్కొండ వేంకటరత్నము పంతులుగా రుండి యుండుటను బట్టియు పండితుల నొకచోటినుండి యొకచోటికి మా ర్చుట యాచారము లేకుండుటను బట్టియు నే నాయన తప్పక పరిహా సార్థమే పలికెనని నమ్మి యా విషయమయి మఱి మాటాడక యూర కుంటిని. ఇట్లుండఁగా నొకనాఁ డుత్తరములు తెచ్చుభటుఁడు విద్యా విచారణాధికారి కార్యస్థానమునుండి వచ్చిన యొక యాచ్ఛాదన పత్రిమును తెచ్చి నాచేతిలోఁ బెట్టెను. అది విప్పిచూడఁగా నందు రాజమహేంద్రివరమునుండి నన్ను రాజధానీ కలాశాలకు మార్చి నట్లును నాస్థానమున కొక్కొండ వేంకటరత్నముపంతులుగారిని రాజ మహేంద్రివరమునకు వేసినట్లును నియోగాజ్ఞాపత్రి ముండెను. ఆ యుత్తరువులోనే యిష్టమున్న యెడల మిగిలియున్న సెలవును రద్దు చేసికొని వెంటనే పనిలోఁ జేర వచ్చుననియు వ్రాయఁబడి యున్నది. అది చూడఁగానే నా కాశ్చర్య సంతోషములు కలిగినవి. నా కిం కను సెలవుదినములు రెండు మాసము లుండినవి. సెలవుదినము లయిన తరువాత పనిలోఁ జేరవలెనని తలఁచుకొంటిని. అప్పటికి నాపుస్తకములపని యింకను పూర్తిగా తీఱలేదు. ఇంకఁ దొర వారు న న్నేలాగునన్నైన చెన్నపట్టణము రప్పింపవలెనని నిశ్చయించు కొని కొక్కొండ వేంకటరత్నము పంతులుగారి కింగ్లీషు రాదన్న మిషమీఁద న న్నక్కడకు వేసి యాయన నిక్కడకు వేసిరి. నేను పనిలోఁ జేరులోపల నొక్కసారి రాజధానీకలాశాలాధికారియైన

స్టూఆర్టు దొరగారిని చూచి నచ్చుట మంచిదని యెంచి యొక నాఁటి మధ్యాహ్న మాయనను చూడఁబోయితిని. ఆయన నన్ను తన గదిలో చెంతఁ గూరుచుండఁబెట్టుకొని యత్యాదరముతో మాటాడి పనిలో నెప్పుడు చేరెద వని యడిగెను. నా సెలవు దినము లయిన తరువాత చేరెద నని చెప్పితిని. కొక్కొండ వేంకట రత్నము పంతులుగారు తన్నిక్కడనే యుంచవలసిన దని విన్నపము పంపెననియు, తాను దానిని విద్యావిచారణాధికారిగారికి పంపఁదలఁచుకో లేదనియు, తత్క్షణమే పనిలోఁజేరవలసిన దనియు చెప్పి, భటునిచేత దేశభాషా పర్యవేక్షకు లైన శేషగిరి శాస్త్రిగారిని పిలిపించి, నన్నుఁదీసికొనిపోయి పని యొప్పగింపవలసినదని యుత్తరు విచ్చెను. ఆయన నన్ను వెంటఁగొని మేడమెట్లు దిగి యాంధ్రోపాధ్యాయుని గదివఱకును వచ్చి, లోపలికి నన్నుఁదీసికొని పోవుటకు సంశయించి, యక్కడనే నిలిచి యొక భటునిఁ బిలిచి యీయనకు పని యొప్పగింప వలసినదని వేంకటరత్నము పంతులుగారితో చెప్పుమని, తాను వెనుకకుఁ బోయెను. నేను గదిలోనికిఁ బోవునప్పటికి వేంకటరత్నము పంతులు గా రక్కడ లేరు. నేను వచ్చి దొరగారితో మాటాడుచున్నట్లు వినఁగానే యాయన తన గదిలో నిలువ నేరక విచారముతో లేచికుని గదిలోనికిఁ బోయి కూరుచుండి భటుఁడడిగినప్పుడు చెప్పి తాళము చెవి యాతనిచేతి కిచ్చి పంపి తా నక్కడనుండియే యింటికిఁబోయెను. నేను గదిలోనికిఁ బోవునప్పటికి వేంకటరత్నము పంతులు గా రక్కడ లేరు. నేను వచ్చి దొరగారితో మాటాడుచున్నట్లు వినఁగానే యాయన తన గదిలో నిలువ నేరక విచారముతో లేచికుని గదిలోనికిఁ బోయి కూరుచుండి భటుఁడడిగినప్పుడు చెప్పి తాళము చెవి యాతనిచేతి కిచ్చి పంపి తా నక్కడనుండియే యింటికిఁబోయెను. తన స్థానభ్రంశమునకు నేను కారకుఁడ నని భావించి పంతులవారు రాజమహేంద్రవరము చేరిన తరువాత మీ యనుగ్రహమువలన నాకు గోదావరీస్నాన పుణ్యఫలము లభించినదని నా కుత్తరము వ్రాసిరి. రాజధానీశాస్త్రపాఠశాలలో నేను పరీక్షాగ్రంథములను బోధించుటయే కాక యన్నితరగతులకును భాషాంతరీకరణము కూడ నేర్పనల సివాఁడ నగుటచేత నాకు పని యధిక మయ్యెను. మాయిల్లు

పాఠశాలకు మూడుమైళ్ళ దూరములో నుండుటచేత గుఱ్ఱపుబండిని పెట్టుకోవలసినవాఁడ నైనందున నాకు మాసవ్యయము సహిత మధిక మయ్యెను. నేను మొట్టమొదట నొక చిన్నగుఱ్ఱపుబండిని పెట్టుకొంటిని గాని తరువాత దాని నమ్మివేసి పెద్ద గుఱ్ఱమును పెద్దబండినికొని యుంచితిని. ఈ పెద్ద గుఱ్ఱమును తాము బొబ్బిలికి పోవునప్పుడు విక్రయించి వేయుట కయి శేషగిరిరావుగారు నా యొద్ద విడిచి పోయిరి. దానికి సుళ్లు మంచివి కాకపోవుటచే దాని నెవ్వరును కొన కుండిరి. అది నెలలకొలఁదిని నా యొద్ద నుండవలసి వచ్చెను. దానికి గుఱ్ఱపువాఁ డొకఁడును గడ్డితెచ్చువాఁ డొకఁడును ఉలవలు మొద లయినవియు కావలసినందున నెల కిరువది యైదు రూపాయలు కర్చగు చుండెను. తమ ప్రథమభార్యామరణమున కీగుఱ్ఱమే కారణ మని మనసులోఁ దలఁచియుండి నందున శేషగిరిరావు పంతులుగారు దానిని తమవెంటఁ దీసికొని పోవ నొల్లరైరి. నే నెన్నిసారులు దానిని ఏలమునకుఁ బంపుచు వచ్చినను సుళ్లు చూచి యేఁబది యయిదు రూపాయలకంటె నెక్కువ పాటపాడ కుండిరి. నే నొకసారి శనివార మునాఁడు స్వయముగా పోయి యేలములో నూఁబదిరూపాయలకు పాడఁగా పయిపాటు రానందున నాపాటమీఁద నేకొట్టుపడి పోయెను. దాని కావలసినకై న కర్చులకును క్రయధనమునకును సరిపోయెను. నేనొక దానికి మాఱుగా రెండు గుఱ్ఱములను భరింపవలసినవాఁడ నయినందున మొదటి చిన్నగుఱ్ఱమును బండిని తక్కువ వెల కమ్మివేసి యీ పెద్దగుఱ్ఱమునకు తగిన పెద్దబండినికొంటిని. సుళ్లు మంచివికాక పోవుటచేత దుష్కుల మేమి కలుగునో చూడవలెనన్న యభిలాషము చేత నే కొంతవఱకు నీగుఱ్ఱమును గొంటిని. నేను చెన్నపట్టణము విడిచి రాజమహేంద్రివరము వచ్చువఱకును ఈ గుఱ్ఱము నా యొద్ద నుండి నది; ఉన్నంతకాలము చక్కఁగా పని చేసినది; మిక్కిలి సాధువుగా

నుండినది. ఒకనాఁడు నేను నా భార్యతోఁగూడ రాత్రిప్రార్థన కయి యీ గుట్టిపుబండిలో నెక్కి యుపాసనా మందిరమునకుఁ బోయితిని. ఉపాసన ముగియునప్పటికి రాత్రి యొనిమిది గంట లయినది. మేము లోపలికి పోయినప్పుడు బండివాఁడు తప్పక్రాగి పోయి బండిలో మరల నెక్కు నప్పటికి స్మృతి యంతగా లేకుండెను. బండి నడుచు చుండుటఁ జూచి వాఁడు తోలుచున్నాఁడనుకొని నేనును నాభార్యయు బండిలో మాట్లాడుకొనుచుంటిమి. బండి వేఱు దారిని పోవుచుం డఁగాఁ జూచి యీదారి నేల తోలుచున్నా వని బండివాని నడిగితిని గాని వాఁడు చెప్పిన దేమో నాకు తెలియలేదు. అరగంట నేపటికి మూఁడు మైళ్ళు నడిచివచ్చి బండి మూగుమ్మము ముందు వీధిలో నిలి చెను. తలుపు తీయుటకయి బండివాఁడు దిగనందున తలుపు తీసికొని నేను దిగి బండివానిని పిలువఁ గా నీక పావుగంట నేపులో మనయిల్లు చేరుదుమని వాఁడు చెప్పెను. వాఁడు క్రాగి స్మృతితప్పి యున్నాఁ డన్న సంగతి నా కప్పుడు తెలియవచ్చెను. ఇటువంటి మంచిగుఱ్ఱము నమ్మివేయుట కష్టము లేనివాఁడ నయినను రాజమహేంద్రిపరము వచ్చునప్పుడు బండిని గుఱ్ఱమును గూడ సుళ్ళు మంచివి కాకపోవుట చేత తొంబదిరూపాయలకే యమ్మివేయవలసినవాఁడ నైతిని. ఈ గుఱ్ఱము నావద్ద నాలుగు సంవత్సరము లున్నను సుళ్ళేవియు నాకు కీడు చేయలేదు.

నేను చెన్నపట్టణము వెళ్లిన తరువాత హైందవ దేశీయ మహాసభ 1898 వ సంవత్సరమునం దక్కడ జరగెను. ఆ సభతోడి పాటుగా హైందవ దేశీయ సాంఘికమహాసభ కూడ జరగెను. ఆస భకు నన్నగ్రాసనాధిపత్యమును వహింప వలసినదని కోరిరి. అంతటి గౌరవమునకు నే నర్హుఁడను గాననియు, వ్యాధిబాధితుఁడ నయి యుండుటచేత నింకొకరిని గౌరవలసిన దనియుఁ జెప్పి యెన్నివిధములు

తప్పించుకోఁ జూచినను నన్ను విడిచిపెట్టక బలవంతముగా నన్నే యధ్యక్షునిగా నియమించిరి. ఆసభలో శ్రీమహాదేవ గోవిందరానడేగారు 'దక్షిణహిందూదేశ విద్యాసాగరుఁ'డని నాకు నూతన నామకరణము చేసిరి. నాది మొదలే పెద్దగొంతుక కాదు; ఆ మీఁద శ్వాసకాస రోగ పీడితుఁడ నయి యుండుటచేత మఱింత హీనస్వరముపడినది. ఈహీన స్వరముతోనే నాయధ్యక్షోపన్యాసమును గొంతవఱకు చదివి దగ్గు చేత చదువలేక పోఁగా శేషమును నాకు మాఱుగా నామిత్రులయిన న్యాయపతి సుబ్బారావుపంతులుగారు చదివిరి. అప్పుడు దయ చేసిన సభ్యులు వేయిమందికంటె నెక్కుడుగా నుండిరి. ప్రాసంగికు లెంత పెద్దగొంతుకతో మాటాడుచువచ్చినను 'బిగ్గరగా బిగ్గరగా' నని యఱపులు సభలోనుండి లేచుచువచ్చెను. చిన్నగొంతుకతో నేను నావ్యాసమును జదువ నారంభించినప్పుడు దగ్గర నున్న వారికిఁ గొంత వఱకితప్ప నేను చెప్పినది వినఁబడకుండెఁ ననుట స్పష్టము. అట్లయ్యును సభ్యులు నాయం దత్యంతగౌరవమును జూపి 'బిగ్గరగా' నన్నమాటయై నను బలుకక నిశ్శబ్దముగానుండి నామాటలను చెవులొగ్గి వినఁ బ్రయ త్నించిరి. ఇట్లు నన్ను గౌరవించుటకుఁ గారణము వారికి నాయెడలఁ గలిగిన యనుగ్రహము తప్ప వే ఱేదియులేదు. తరువాత 1902 సంవ త్సరము జూన్ 14వ తేది కాకినాడలో జరగిన చెన్నరాజధానీదేశీయ సాంఘికమహాసభకు నన్నధ్యక్షునిగాఁ జేసిరి. ఆసభలో జరగిన యుపన్యాసములను వినుటకయి వ్యావహారిక సభకు వచ్చినవారికంటెను నెక్కువమంది వచ్చి యెక్కువ యుత్సాహముతోఁ బనిచేసిరి. నే నప్పుడు చేసిన యుపన్యాసములోని భాగములను రివరెండు మద్దాకు దొరగారు తమ గ్రంథములలో నుదాహరించిరి. కాకినాడ పురవాసు లును నాయం దత్యంతాదరమును గనఁబఱిచిరి.

1903-వ సంవత్సరమునందు మెయినెలలో బెజవాడలో జరిగిన కృష్ణామండల సాంఘికసభకు నన్నధ్యక్షస్థానమునిగాఁ జేసి గౌరవించిరి.

1903-వ సంవత్సరమునందు చెన్నపట్టణములో హిందూదేశాభ్యుదయికమహాసభకును నేనధ్యక్షస్థానాధిపతిగాఁ జేయఁబడితిని. ఆసంవత్సరమునందుజరగిన హైందవదేశీయసాంఘికమహాసభకుపూర్వమునందుకొన్ని వివాదములు సంభవించినవి. హిందూసభ చెన్నపురియందు దప్పుడే తలచూపి విజృంభింప నారంభించినది. అందులో ప్రముఖులనేకులుచేరిరి. ఆ సభవారు సాంఘికసంస్కారమునకు విరోధులని చెప్పక సంస్కారమును దేశీయపద్ధతుల ననుసరించి జరపవలెనని చెప్పుదురు; ఆసభ్యులలోబహుసంఖ్యాకులు మనస్సులలో సంఘసంస్కారమునందే శ్లేషములేనివారు. ఈసమాజస్థాపకులేలాగున నైన నాసంవత్సరపు సాంఘిక మహాసభలో వితంతువివాహవిషయము నెత్తుకోకుండఁ జేయవలెనని విశ్వప్రయత్నములు చేసిరి. అందునిమిత్తమయి వారు ముందుగా తమలో నేర్పాటుచేసికొని వితంతూద్వాహమునకు విరోధులుగానున్నవారి పట్టిక నొకదానిని సిద్ధముచేసికొనివచ్చి యాండర్సను హాలులో నొక సభచేసి యాపట్టికలోనివారి నందఱిని సాంఘికమహాసభకు చెన్నపురివారి ప్రతినిధులనుగా నేర్పఱిచినట్లు నిర్ణయము చేయించిరి. అట్లుచేయుటయందలి వారి యుద్దేశము సభలో తామెక్కువసంఖ్యగలవారయి వితంతువివాహ విషయమును నిర్ధారణాంశములలోనుండి తొలఁగింపవలెనని. నేనును వారి యుపాయమునకు ప్రతిక్రియ నాలోచించి వితంతువివాహపక్షమువారి పట్టిక నొకదానిని వారిపట్టికకంటెను పెద్దదానిని సిద్ధముచేయించి చెన్నపురి హిందూ సంఘసంస్కరణ సమాజముపక్షమున అండర్సను హాలులోనే సభ సమకూర్పించి, యీ క్రొత్తపట్టికలోనివారి నందఱిని సాంఘికమహా

స్వీయచరిత్రము

సభకు ప్రతినిధులనుగా నేర్పఱిచినట్లు సభవారిచే నిర్ణయముచేయించి
తిని. ఈక్రొత్తప్రతినిధుల సంఖ్య హెచ్చుగా నుండుటచేత హిందూ
సమాజమువారు చేసినకృషి విఫలమగునట్లు కనఁబడెను. అది చూచి
వారు సమాధానమునకువచ్చి సంఘసంస్కారపక్షమువారిలో రెండు
విభాగములుండుట యుక్తముగాదనియు, ఉభయపక్షములవారును
నొక్కటిగాఁజేరి యీసంవత్సరపు సాంఘిక మహాసభను జయప్రదము
గాఁజేయుట ధర్మ మనియు, అందుచేత రెండవమాఱు జరిగినసభను
రద్దుచేసికొని మొదటిసభనే యుభయుల సభనుగా భావింపవలసిన
దనియు, వారు నాయొద్దకు రాయబారులను బంపిరి. మొదటిసభలో
నేర్పఱుపఁబడిన ప్రతినిధులలోను నావంటి సంస్కారప్రియులనామ
ములు కొన్ని యుండినవికాని యట్టివారిసంఖ్య యత్యల్ప మైనదిగా
నుండెను. ప్రతిపక్షులమాయోపాయములకు నేను లోఁబడక వారి
యీసంవత్సరమే యీపనినిమిత్త మేర్పఱుపఁబడిన దగుటచేత
నిజమైన సభయేకాదనియు, అందుచేత వారిచే నెన్నుకోఁబడిన
ప్రతినిధులు ప్రతినిధులే కారనియు, కలిసి పనిచేయ నిష్టమున్న
యెడల రెండుసభల వారిచేతను నెన్నుకొనఁబడిన ప్రతినిధుల
నట్లే యుంచి యుభయపక్షములవారును మఱియొక సభను
జేసి ఏ రెండటిని కోరుదురో వా రందటిని కోరి యీ క్రొత్త
సంఖ్యను పూర్వపు సంఖ్యకు చేర్పవచ్చుననియు, నేను జెప్పితిని.
సాంఘిక మహాసభకు చెన్నరాజధానీ కార్యదర్శిని నే నగుటచే
తను, చిరకాలమునుండి యుండియున్న హిందూ సంఘసంస్కార
సమాజమునకు నే నధ్యక్షుఁడనగుటచేతను, ఏవి నిజమయిన సంసస్కార
సభలో ఎవరు మహాసభలో మాటాడుట కర్హులయినప్రతినిధులో
నిర్ణయముచేసెడి యధికారము నాయం దుండినది. అంతేకాక యీ
సంవత్సరపు మహాసభా నిబంధనలలో స్థానిక కార్యదర్శిచేత క్రమ

మైన సంఘసంస్కార సమాజముచే నెన్నుకొనఁబడినవా రని యఁగీ
కరింపఁబడిన ప్రతినిధులనేకాని యితరులను మహాసభలో మాటాడ
నియ్యఁగూడదన్న యొకక్రొత్త నిబంధన చేర్పఁబడినది. ఈ నూతన
నిబంధనము తమ ప్రతినిధులను నిరాకరించు నుద్దేశముతో నాక్షేపణ
ముచేత చేయఁబడినదని హిందూసమాజమువారు భావించి, దానిని
మార్పవలసినదని సాంఘిక మహాసభా సామాన్యకార్యదర్శి యైన
న్యాయమూర్తి చంద్రావార్కరుగారిపేర బొంబయికి వ్రాసిరి కాని
వా రావిన్నపమును నిర్ణయము నిమిత్తము నాయొద్దకే పంపిరి. వా
రేవిధముచేతను లబ్ధమనోరథులుకాక కట్టుకట్టి తా మందఱును మహా
సభకు రాక నిలిచిపోయిరి. వారిలో దివాక బహుమూరు ఆదినా రా
యణయ్యగారు మొదలైన యేకపక్షావలంబులు కానివారు కొందఱు
మాత్రము సభకు వచ్చిరి. ఆసంవత్సరపు సాంఘిక మహాసభ మెనుకటి
సభలకంటెను నధికజయప్రదముగా జరిగెను. ఈ సభ జరగిన తరు
వాత హిందూసమాజమువారు పురమందిరములో ఆనీబిసెంటు దొర
సానిగారి యాధిపత్యముక్రింద నొక మహాసభను చేసిరి కాని యా
యొక్క సభతోనే యా సమాజమంతరించినది.

1902 వ సంవత్సరములో గుంటూరునందు ప్రథమ వితం
తూద్వాహము జరిగినది. ఆ వివాహమును జరిగించి పోవలసినదని
యక్కడి ప్రాడ్వివాకులైన విశ్వనాథశాస్త్రిగారు నన్ను కోరిరి. వారి
కోరిక నంగీకరించి నేను భార్యాసహితముగా అక్టోబరునెల 10 వ
తేదికి గుంటూరువెళ్లి విశ్వనాథశాస్త్రిగారిలోపలనే దిగితిని. నే నక్క
డికి పోఁగానే గుంటూరులో పెద్ద సంక్షోభ మారంభమయ్యెను.
విశ్వనాథశాస్త్రిగారి వంటబ్రాహ్మణుఁడు వారిని విడిచి లేచిపోయెను.
వివాహము తమయింట జరపవలదని యాయనభార్య పట్టుపట్టెను.
అంతఃపురమునుండి నన్ను పిలిపించిన తరువాత నా కాశాభంగము

కలిగించుట యుక్తముకాదని యాయన లోఁబడక ధృఢచిత్తుఁడయి నిలిచెను. 1902 వ సంవత్సరము అక్టోబరునెల 11 వ తేదిని గుంటూరులో ప్రథమ వితంతువివాహము వారియింటనే నడచినది. ఈ వివాహములో వరుఁడు బేతపూడి జోగీపర్తికాశీరావుగారు; వధువు రాజమహేంద్రవర నివాసినియైన శ్రీమతి వేంకటరమణమ్మ. ఉన్నవ లక్ష్మీనారాయణగారు. వీవివాహములో భోజనమునకు వచ్చి యీపక్షమునఁజేరిరి. తరువాత గుంటూరులోఁ జేయఁబడిన స్త్రీ పునర్వివాహము లన్నియు నీ లక్ష్మీనారాయణగారిచేతనే చేయఁబడినవి. మఱునాఁటిరాత్రి నాగౌరవార్థముగా గుంటూరు నాటక సమాజమువారు మద్విరచితమైన శాకుంతలనాటకమును బ్రదర్శించిరి. నే నారాత్రి నాటకమును జూచి మఱునాఁడు బైలుదేఱి యింకొక పునర్వివాహము చేయించుటకయి కుటుంబసహితముగా రాజమహేంద్రవరమునకుఁ బోయితిని. 1902 వ సంవత్సరము అక్టోబరు నెల 14 వ తేదిని రాజమహేంద్రవరములో నుద్దేశింపఁబడిన వితంతువివాహము జరిగినది. ఇందు వరుఁడు రాజమహేంద్రపురవాసియు చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి పాఠశాలలో సహాయోపాధ్యాయుఁడు నైన తిరుమెల్లి వేంకటసుబ్బారావుగారు; వధువు తిరువళ్లూరు సమీపములోనున్న యవిచ్చేరి గ్రామనివాసియైన తిరుమలాచార్యులుగారి పుత్రిక వేంకటలక్ష్మమ్మ. ఈ యాచార్యులుగా రావటకు రెండుసంవత్సరములనుండి కొమారితె వివాహనిమిత్తమయి నాయొద్దకు వచ్చుచుండెడువారు. ఆయన మొట్టమొదట వరుఁడు వైష్ణవుఁడే కానలె ననిపట్టుపట్టినందునను వైష్ణవులలో తగినవాఁడు దొరకనందునను వివాహమగుట కింతకాలమైనది. ఆయన తగిన వైష్ణవవరుఁడు దొరకనంటన నాహితోపదేశమునకు లోనయి తుదకు కన్యకను వైష్ణవేతరున కిచ్చుట కొప్పుకొనెను. వరునిగూర్చి చిలకమర్తి లక్ష్మీనరసింహము

గారు శ్లాఘించుచు వాయఁగా నాతని నక్కడకు రప్పించి కాఁబో యెడి మామగారికి చూపి యామోదన యొప్పుకొన్నమీఁదట కొమారి తను దీసికొని బైలుదేఱి బెజవాడవద్ద గుంటూరినుండి వచ్చునప్పుడు నన్ను కలిసికొనుట శ్లేర్పాటు చేసితిని. వారట్లు కలిసికొనఁగా వారిని వెంటఁబెట్టుకొని వచ్చి రాజమహేంద్రవరములో వివాహముచేసి నా భార్యతో నేను మరల చెన్నపట్టణమునకుఁ బోయితిని. ఈయూ చార్యులుగారు తమ వితంతు కుమారికయందు ప్రేమాతిశయముగల వారయి రు. 1,200 ల సొత్తు నామె కిచ్చుటకు వివాహమునకు ముందే యొప్పుకొనిరి.

రాజమహేంద్రవరములో పురమందిరమును, చెన్నపట్టణములో సంఘసంస్కార సమాజమందిరమును కట్టించి యిచ్చుటయే కాక నేను చెన్నపురిలో నున్న కాలములోనే సుమారు రు. 1,200-0-0లు కర్చుపెట్టి రాజమహేంద్రవరములో స్త్రీలకు ప్రార్థనమందిరమును కట్టించితిని. నేను 1907 వ సంవత్సరమునందు నా భార్యతోఁ గలిసి వేసవికాలములో బెంగుళూరికి పోయితిని. అప్పుడు బెంగుళూరిలోని యరుళ్వేటి బ్రాహ్మసామాజికులు నన్నును నాభార్యను తమ యుపాసనాసమయమందు రావలసిన దని యాహ్వానము చేయఁగా మేమక్కడకుఁ బోయితిమి. పగలెల్లను మగ్గములు వేసి నేత నేసిన యింటిలో మగ్గము లెత్తివెట్టి రాత్రి యుపాసనము జరపిరి. ఆ యింటినిండ్లె యెత్తులేని దయి యించుమించుగా నెత్తికి తగులు చున్నట్లుండెను. అక్కడ నుపాసన చేసిన సామాజికులు చదువుకొన్న వారును ధనవంతులును గాకపోయినను నిక్కమయినభక్తిపరులుగా పూకుఁ గనఁబడిరి. వారిలో కొందఱు నన్ను చూచుటకు చెన్నపట్టణము వచ్చినప్పుడు వారిమెడలలో పెద్దపెద్ద వెండిలింగకాయలుండెను. వారిప్పు డాలింగములను దీసివేసి యేకేశ్వరారాధనపరులయి యుం

డిరి. వారిభక్తికి సంతోషించి త్రోవలో నేనును నాభార్యయు వారి విషయమయి ముచ్చటించుచు వారి కొక చిన్నమందిరమును కట్టించి యిచ్చిన బాగుండునని యాలోచించితిమి. ఒకపనిని సంకల్పించుకొనఁగానే దానిని నెఱవేర్చువఱకును నామనస్సున కూఱట యుండదు. అందుచేత నే నాసామాజికులను బిలిపించి నేనుండిన చామరాజపేటలో నొకమందిరమును కట్టించి యిచ్చెదనని చెప్పితిని. రాత్రి యంతదూరము తాము రాలేమని చెప్పి పట్టణములోనే మందిరమును కట్టించి యిమ్మని వారు కోరిరి. అరుళపేటలోనే యిల్లు కొనుటకయి ప్రయత్నించితినిగాని నేనున్నకాలములో నేదియు దొరకలేదు. 1908-వ సంవత్సరమునం దొక యిల్లే నూఱు రూపాయల కమ్మకమునకు వచ్చిన దని వారు వ్రాయఁగా వెంటనే సొమ్ము పంపి యాయిల్లు కొనునట్లు చేసితిని. ఆప్రాఁతయిల్లు తరువాత పడఁగొట్టించి వేయి రూపాయల కొక మందిరమును ఆస్థలములో కట్టించి యిచ్చితిని. ఈమందిరనిర్మాణమునకు నాకు రు. 1,500-0-0 లు వ్యయపడినవి. కొన్ని సంవత్సరములనుండి యీమందిరములోనే ప్రతివారమును బ్రాహ్మసామాజికులు తమ యుపాసనమును జరపుకొనుచున్నారు.

వితంతుశరణాలయమునకయి నేను పడుచున్న శ్రమను చేయుచున్నవ్యయమును జూచి నామిత్రులయిన రంగయ్యశెట్టిగారు వితంతురక్షణార్థముగా నెలకు పదేసి రూపాయలు 1903-సంవత్సరమునుండి నాకు పంపుచు వచ్చిరి. బళ్ళారిపురవాస్తవ్యులైన కోఁగాచలము వేంకట్రావుపంతులుగారు నన్ను చూడ వచ్చినప్పుడు మాలోపలనున్న వితంతువులను జూచి సంతోషించి బళ్ళారి సభాపతి యంత్రములోనే మూఁడువేలరూపాయల తమ భాగములను 1901-వ సంవత్సరములో వితంతు సంరక్షణార్థమయి నాపేర వ్రాసియిచ్చిరి. పోలవరము జమీందారుగా రిచ్చిన వేయిరూపాయలును, చంద్రాలవల్లన

వచ్చిన నూటయేఁబదితొమ్మిది రూపాయలును, రంగయ్యసెట్టిగారు నెలనెలకిచ్చెడు పదేసిరూపాయలును, వెంకటాద్రివుగారిచ్చిన మూఁడు వేలరూపాయలభాగమువలన వచ్చినలాభమును తప్ప చెన్నపట్టణములో వితంతుశరణాలయ రక్షణార్థమయి నాచేతికి వచ్చిన దేదియు లేదు. చేసిన పదివివాహములకును వితంతువులయొక్క పోషణమునకును విద్యాదికమునకును చేతికివచ్చిన సొమ్మునకంటె నెక్కువసొమ్మే వ్యయపడినను వితంతు శరణాలయమున కేదైన కొంతనిధి చేర్చిపెట్టవలయు నన్నయుద్దేశముతో పోలవరము జమీందారుగారిచ్చిన వేయిరూపాయలను ఆర్బత్తునట్టుకంపెనీలో పెట్టితిని. నాచేతికి సొమ్ము వచ్చినప్పుడెల్లను కొంతకొంత చేర్చుచు వచ్చి దానిని రెండువేలయినూఱు రూపాయలవఱకును పెంచితిని.

చెన్నపట్టణములో మాయింట నుండుచువచ్చిన వితంతువులను విద్యాభ్యాసము నిమిత్తము ఎగ్మూరులోనున్న దొరతనమువారి స్త్రీబోధనాభ్యసన పాఠశాలకుఁ బంపుచుంటినని ముందే తెలిపియుంటినిగదా. అక్కడకుఁబోవు వితంతువులు కొందఱు సాయంకాలమింటి కాలస్యముగా వచ్చుచుండిరి. రాజధానీకళాశాలనుండి సాయంకాలము నేనింటికి వచ్చునప్పటికైన వారిల్లు చేరకుండుట చూచి యనుమానపడి "యేల యిట్లింటి కాలస్యముగా వచ్చుచున్నా"రని యడిగితిని. ఉపాధ్యాయిని పలకమీఁద లెక్కవేయఁగా దానిని పుస్తకములో నెక్కించుకొనుట కాలస్యమయిన దని యొకనాఁడును, త్రోవలోనున్న యుపాధ్యాయినియింటికి పాఠము చెప్పించుకొనుటకు పోవుట చేత నాలస్యమైనదని యొకనాఁడును, వారు సాకులు చెప్పుచు వచ్చిరి. నే నాయుపాధ్యాయిని యింటికిఁబోయి 'నిన్న సాయంకాలము వారు మీయింటికి వచ్చిరా' యని యడుగఁగా నామె రాలేదని చెప్పెను. ఈలోపల నాకు చిన్నది తనకు జ్వరము వచ్చుచున్న దని తిన్నగా

నన్నము తినక ముక్కు-చు మూలుగుచు నుండఁగా నై ద్యులచేత మందు లిప్పించితిని. నై ద్య లెన్నాళ్ళు మందిచ్చినను దేహ . మామెకు స్వస్థపడలేదు. అందుచేత నే నామెను నై ద్యురాలి (Lady doctor) యొద్ద కు త్తరము వ్రాసిపంపి, యామెను పరీక్షించి వ్యాధిస్వభావ మేమో తెలుపవలసినదని కోరితిని. ఆమె పరీక్షించి యీమె సుఖరో గములచేత బాధపడుచున్నదని నాకు వ్రాసెను. ఆయు త్తరమును చదు వఁగానే నామనస్సులో విషాదఖేదములు కలిగి, బాలవితంతువుల నా పాఠశాలకు పంపుట క్షేమకరము కాదని తలఁచితిని. ఆపాఠశాల లోని యుపాధ్యాయినులలో, సహవాసిను లైన తోడి విద్యార్థినులలో, యెవ్వరో యొక రీవితంతుయువతి కన్యాపురుష సంధానము చేసియుం దురు. మాయింటనే పాఠశాల యుంతమన్న నాకున్న రెండిండ్లలోను దేనిలోను పాఠశాలనుంచుటకు చాలినతావులేదు. అందుచేత వేఱొ క యింటినైనను కొనవలెను; విశాలమైన స్థలమునుగొని దానిలో పాఠశా లకును కారఫుమనకును దగినయింటినై ననుకట్టవలెను. మాయింటికి కొంచెముదూరమున కల్పాకములో నొకసరుగుడుతోట యమ్మకము నకు రాఁగారు 900-0-0 లకు దానిని నాభార్య పేరిట కొంటిని. అది సుమారెకరము నేల యుండును. దానిలోనున్న చవుకుచెట్లను కొట్టిం చివేసి, నడుమగా పాఠశాలకుఁ దగిన నాలుగు గదులుగల యిల్లొ కటి కట్టించి, దొడ్డిగోడకు చేర్చి వసారా దింపించి దానిలోవంటలు చేసికొనుటకు మూఁడు నాలుగు గదులనువేసితిని. శరణాలయములోని వితంతువు లీగదులలో వంటమాత్రము చేసికొని భోజనముచేసి,తక్కిన కాలమంతయు పాఠశాలలోనే గడపి రాత్రు లాపాఠశాలలోనే వారం దఱు నిద్రింపవలయునని నాయభిప్రాయము. తొందరపడి యిల్లు కట్టించితినిగాని కట్టించినతరువాత నాకొక పెద్దకష్టము కానఁబడెను. వితంతువుల నక్కడ పరివేశపెట్టినప్పుడు వారిని పయినుండి విచారించు

చుంపువారు కావలెను. సాంఘికసమాజ సభ్యులలో నెవ్వరి నడిగి
నను వారాపని త్రమచేతకాదనిది. నేనే వెళ్ళి యందు కాపురముండు
నన్నను, అది పాఠశాల కుపయోగించునట్లే కట్టఁబడినదిగాని కాపుర
ముండుట కనుకూలముగా కట్టఁబడలేదు. నే నందులోనికి నీటిగొట్ట
మును (pipe) తెప్పించి, దొడ్డిలో నంటుమామిడితోట వేయించి
నాలుగువేల రూపాయలు కర్చుపెట్టినను ప్రయోజనము కనఁబడలేదు.
అక్కడ కాపుర ముంపువారెవ్వరును లేకపోవుటచేత నింటికి చెదలు
పట్టియు, దొడ్డిలోను వసారాలోను కుక్కలును గాడిదలును నివాస
మేర్పఱుచుకొనియు, ఇల్లు పాడగునట్లు కనఁబడెను. అంతేకాక
రాత్రిలు దొంగలు తలుపులెత్తుకొనిపోవుదురేమో యని భయముఁ
తోఁచెను. అందుచేత మాయింటనున్న వితంతువులలో నలువదేండ్లు
దాటిన యిద్దఱి నక్కడకు కాపురమునకుఁ బంపి నేను ప్రతిదినమును
ప్రాతఃకాలమునను సాయంకాలమునను పోయి చూచుచుంటిని. నా
కక్కడ సాయముచేయువారు లేకపోయినను వితంతువుల నొంటిగా
నక్కడ నుంచితినని తప్పులు పట్టువారు మాత్రిముండిరి. ఈహేతువు
చేత నాకు చెన్నపట్టణ నివాస మెత్తివేయవలెనన్న బుద్ధి పుట్టినది.
రంగయ్యసెట్టిగారిచ్చెడు పదిరూపాయలును తప్పనాకక్కడ ధనసాహా
య్య మేమియు లేదు; మనుష్యసాహాయ్య మంతకు మునుపే లేదు.
వచ్చిన కొన్ని రూపాయలను సమాజము బ్రుంగివేసినది. మఱి యేస
హాయము లేకపోయినను మాటలకు కఱువులేదు గనుక సభలలోను
సంభాషణములలోను వాక్సహాయము కావలసినంత వచ్చుచున్నను
కార్యకారి గాక యది క్రియాశూన్యమయినది. రెండుమైళ్ళ దూర
ములో నొకరును మూఁడుమైళ్ళ దూరములో నొకరును నుండుటచేత
మిత్రసమావేశముసహితముతఱుచుగా లభింపకుండెను. కార్యములలో
నాకు తోడుపడెడు మిత్రులు బుచ్చయ్య పంతులుగారు స్వర్గస్థులైరి.

స్వీయచరిత్రము

వితంతు శరణాలయములోనికి వచ్చెడువారు సాధారణముగా దూరము నంచున్న గంజాము విశాఖపట్టము గోదావరీ కృష్ణామండలములు నుండి వచ్చు తెలుఁగువారే కాని చేరువనున్న యఱవదేశమునుండి వచ్చువా రొక్కరును కనఁబడలేదు. మిత్రులైన రంగయ్యశెట్టిగారు తామిచ్చెడు చందాధనమును నే నెక్కడనున్నను నిత్తురు. ఈహేతువు లన్నిటిచేతను నాకు చెన్నపురి విడిచి రాజమహేంద్రవరము మరలఁ జేరినచో నెక్కువపని జరగవచ్చునని తోఁచినది. వివాహములు చేసి కొన్నవారు పదుగురునుగాక శరణాలయములోనుండిన వితఁతువు లలో నిద్దఱు ప్రాథమిక పరీక్షలోను నొక్కరు మధ్యమ పరీక్షలోను కృతార్థురాండ్రయిరి. మఱి యిద్దఱు భోజనమునకుఁ దక్క మఱి యెందునకును బనికిరానివా రయిరి.

ఇతరదేశములో నెన్ని సౌఖ్యము లున్నను ఎంతగారవ మున్నను మనస్సెప్పుడును స్వదేశమువంకను జన్మస్థలమువంకను బాఱు చుండును. ఈ స్వాభావిక వాంఛకూడ పయిహేతువులతోడిపాటు నన్ను స్వస్థలగమనమునకుఁ బురికొల్పఁజొచ్చెను. అయినను నే నింట్లు కొని స్థిరనివాస మేర్పఱుచుకొనుట కన్నియేర్పాటులు చేసినప్పుడు చెన్నపట్టణము నెట్లు విడుతునాయనియు నాలోచించుచుంటిని. రాజ మహేంద్రివరమునకు వెళ్లినను వెళ్ళకపోయినను వచ్చినంత యుప కారవేతనము నొందిపనిచాలించుకొనుటకు నేను నిశ్చయించుకొంటిని. పనిలోనుండుటచేత నాకాల మంతయు దానిలోనే పోవుచుండెను. మూఁడుమైళ్ళదూరములో నున్న పాఠశాలకు పదిగంటలకు పోఁగలుగు ట కింటివద్ద నెనిమిది గంటలకే భోజనప్రయత్నములో నుండవలసివ చ్చెను; ఇఁక సాయంకాల మైదుగంటలకు పైని గాని యిల్లు చేరఁజే కుండుటచేత నటుపైని నేమియు చేయలేకుంటిని; నాలుగుతరగతులకు పరీక్షాగ్రంథములు గాక భాషాంతరీకరణము కూడ నేనే నేర్పవలసి

యుండులుచేత వారువ్రాసినదానినింటికిఁదీసికొనివచ్చి దిద్దవలసివచ్చెను. వ్యాధిపీడితమైన నాశరీరదౌర్బల్యమున కోపనులు తోడ్పడి నన్ను లోక మునకంతగా నుపయోగపడలేకుండఁజేసెను. అందుచేత నేఁబదియై దేం డ్లెప్పుడు నిండునా పనిలోనుండి యెప్పుడు విముక్తి నొందఁగలుగు దునా యని ప్రతీక్షించుచుంటిని. నా సేవాపుస్తకలేఖనమునుబట్టి 1904-వసంవత్సరము మార్చినెలతో నా కేఁబదియై దేండ్లు నిండును గాన నా కుపకారవేతనమునకు వ్రాసి యప్పటినుండి నన్ను పనినుండి విడుదల చేయవలసిన దని యధికారులకు విన్నపము పంపుకొంటిని. నా పయియధికారులకునన్నువిడిచిపెట్టుటయిష్టములేదు. నాతోచెప్పకయే మాపాఠశాల ముఖ్యాధికారి నేను పనిచేయుటకు శక్తుఁడనుగా నున్నా నని విద్యావిచారణాధికారికి వ్రాసెను. నా కెనుబదిరూపాయల పని యిప్పించెదనని చెప్పెను. నా కప్పు డఱువదిరూపాయల జీతమయినం దున నెనుబదిరూపాయలపని యిప్పించినను సంవత్సర మయినతరువాతఁ గాని రెండురూపాయ లెక్కువ రావు. నే నెదురు చూడనిచిక్కొ కొక్కటికూడ వచ్చెను. నేను మొదటపనిలో ప్రవేశించినప్పు డు రాజ కీయవైద్యుఁడు నన్ను పరీక్షించి నావయస్సు నిజమయిన దానికంటె నొక్కసంవత్సరము తక్కువ వేసెను. ఈహేతువుచేత నే నింకొక్క సంవత్సరము కొలువు చేయవలసియుండెను. అప్పు డు నా కుపకార వేతనము నాజీతములో సగము ముప్పదిరూపాయలు వచ్చియుండును. నేను కొలువు సాధ్యమయినంత శీఘ్రముగ వదలుకోఁ దలఁచుకొన్నం దునను, జాగుచేయుటచే శీతకాలము దాటిపోయినపక్షమున వైద్యుని నిర్ణయపత్రము దొరకుట నాకు సులభము కానందున, డాక్టరువద్ద కు త్వరముతో పోయి నేను కొలువునకు పనికిరా నన్న నిర్ణయపత్రము సంపాదించితిని. చిన్నప్పటినుండియు న న్నుబ్బసపువగ్గు బాధించు చుండెను; అది శీతకాలములో హెచ్చుగా నుండును గాన పనికి పనికి

రాసట్టునిర్ణయపత్రమును బడయుటకు శీతకాలమే మంచిసమయము. ఈయేర్పాటువలన నా కుపకారవేతనములో నాఱు రూపాయలు తక్కువయి నే నిరువదినాలుగు రూపాయలతోనే తృప్తిపొంద వలసినవాఁడనైతిని. నేను రాజమహేంద్రవరమునుండి బైలుదేఱి వచ్చునప్పు డిఱువదియారు రూపాయల యుపకారవేతనముతోనే తృప్తిపొంద నిశ్చయించుకొని వచ్చితిని. వైద్యనిర్ణయపత్రము రాఁగానే యధికారులు నన్నిఁక విడువకుండుట కవకాశము లేక యుపకారవేతనము కొఱకు వ్రాసి పనినుండి నన్ను విముక్తునిజేసిరి. విద్యార్థులు న న్నెప్పుడును ప్రేమించు వారగుటచేత నాలుగు తరగతులవారును తమ సభను నన్నుఁ గూర్చుండఁబెట్టుకొని ఛాయాపటముల నెత్తించిరి. ఉపకారవేతనముపొందుటకు ముందు నాసొంతయుపయోగము నిమిత్తము వేయి రూపాయలను నిలువచేసికోవలెనని మొదటినుండియు నాకోరిక. తదనుగుణముగా నేను పని చాలించుకొనుటకు పూర్వమే వేయి రూపాయలను కూడఁబెట్టి యా మొత్తమును పరభుఖాకములో నుండిన జనోపకారి ణీనిధియందు నిలువయుంచుకొని యుంటిని.

రాజమహేంద్రవరమునకంటె చెన్నపట్టణములో నా కెక్కువ గౌరవమును సౌఖ్యములును నుండిన వనుటకు సందేహము లేదు. నే నక్కడ గొప్పవారిలో నొక్కఁడనుగాఁ బరిగణింపఁబడి, సభలకెల్లను నాహ్వానము చేయఁబడి గౌరవము చేయఁబడుచుంటిని. విద్యార్థులు మొదలైనవారు నన్ను తమ సభలకధ్యాసనాధిపతినిగా గోరుకొని నన్ను ప్రశంసించి పూలదండలు మొదలయినవి వేయుచుండిరి. నేను పెద్దగు ఱ్ఱబండి నెక్కి భార్యాసహితముగా సముద్రతీరమునకును జనోద్యానమునకును, సైన్యవాదిత్ర శ్రవణార్థమును, విహారార్థమును ప్రతిసాయంకాలమును వెడలుచుంటిని. నీటి సౌలభ్యమును వస్తుసంపాదన సౌలభ్యమును ఇతరసౌఖ్యములును చెన్నపురిలో నధికముగా నుండెను.

ఇట్లుండినను నామనస్సు వీని నన్నిటిని విడిచి స్వస్థలమునకు ప్రయా
ణము కట్టుటకయి త్వరపెట్టసాగెను. ఉపకారవేతనమును బొందినత
రువాత దాదాపుగా సంవత్సరకాలము చెన్నపురిలోనేయుంటిని.
ఈలోపల రాజమహేంద్రివరమున కొక్కసారిపోయి రెండు మూడు
మాసము లక్కడనుండి మిత్రులతో నాలోచించి రాజమహేంద్రివర
ములో స్థిరముగా నుండుటకు నిశ్చయముచేసికొని మరల చెన్నపట్టణ
మునకు వచ్చి యిండ్లు మొదలయినవాని నన్నిటిని వచ్చిన వెలలకమ్మి
వేసితిని. వితంతు శరణాలయము నిమిత్తమయి నాలుగు వేలరూపాయలు
న్యాయముచేసి కట్టించిన యింటిని తోటను మూడువేల రూపాయలకే
యియ్యవలసినవాడనైతిని. నాపెద్దగుఱ్ఱమును బండిని తొంబదిరూపా
యలకమ్మివేసితిని. చింతామణి ముద్రాయంత్రమును, దాని పరికర
ములను, ముద్రాక్షరములను గూడ విక్రయింప నుద్దేశించుకొంటినిగాని
రాజమహేంద్రివరములోని మిత్రులు దానిని తెమ్మని కోరినందున
మునూఱురూపాయల లయోమూర్గభృతి నిచ్చి తీసికొనివచ్చితిని.
ఈ ప్రకారముగా చెన్నపురిలో నాకున్న వన్నియు నమ్మివేసి 1905-వ
సంవత్సరములో మరల స్వస్థలమయిన రాజమహేంద్రివరము చేరితిని.

ద్వితీయ ప్రకరణము.

గ్రంథకర్తృదశ

—o—

1870 వ సం॥ మొదలు 1900 వ సం॥ వఱకు.

—o—

నేను పాఠశాలలో నాలవ తరగతిలో చదువుకొనుచుండి నప్పటినుండియు తెలుఁగులో తెలివిగలవాఁడ నని యొకవాఁడుక యుండెను. అప్పటి మా యాంధ్రోపాధ్యాయులైన పులిపాక గురు మూర్తి శాస్త్రులుగారికిని నాపై నట్టి యభిప్రాయమే యుండి మా తరగతి తెలుఁగుపాఠములను నాచేతనే బాలురకు తఱచుగా చెప్పించుచుండెడివారు; మా పయితరగతిలోని విద్యార్థులును తమ పఠనీయ గ్రంథములను తెలియనిచోట్లు నాచేత చెప్పించుకొను చుండెడి వారు. మా తరగతికి భాషాంతరీకరణమును నేర్పెడి యుపాధ్యాయులు నేను చేసిన భాషాంతరమును జూచి మెచ్చుకొనుచుండెడివారు. అందుచేత "నిరస్తపాదపే దేశే హేరండోఽపి ద్రుమాయతే"♦ యన్నట్లు చదువులేనివారిలో నేనే పండితుఁడనయి నాయల్పపాండిత్యమును వెల్లడించుటకయి యేదైన ప్రాయవలెనని తలఁచితిని. ఆకాలమునందు పద్యములు చేసినవారికే కాని వచనము వ్రాసినవారికి గౌరవము లేదు. వినోదార్థము శతకములను కావ్యములను చదివినప్పుడా పరికారముగా నేనును పద్యములుచేసి గ్రంథములను రచియింప వలె

♦ చెట్టులేని దేశములో నాముదపుచెట్టు మహావృక్షము.

నన్నయాశ నాకు లోలోపల నుదయించుచుండెను. మనస్సులో నొక సంకల్పము పుట్టుగానే శక్యాశక్యవిచారము చేయక దానిని చేయ నారంభించెడు స్వభావము నాకు మొదటినుండియు నుండెను. నాస్వా భావిక చిత్తవృత్తిని మరలించుకోలేక ఛందస్సు నేర్చుకొని పెద్దపెద్ద మాటలతో పద్యముల నల్ల నారంభించితిని. అప్పటి నామూఢభక్తిని సరించి నేను చేసినవి మార్కండేయ శతకము గోపాల శతకమును. 'కందముచేసినవాడు కవి' యని యొకవాడుక యుండుటచేత నీరెండు శతకములను కందపద్యములతోనే చేసితిని. నే నప్పుడు మూఢభక్తి గల విగ్రహారాధకుడనే యైనను పక్షపాతము లేక నాభక్తి శివకేశ వులయందు సమానముగానే యుండెను. కఠినమైన పనికి వెనుకతీయ కుండుట నా కింకొక స్వభావము. మొదటిశతకములో నంత్యభాగ మును "మార్కండేయా" యని వేసికొని ప్రతిపద్య చతుర్థచరణ మును మకారముతోడ మైత్రిగల యక్షరముతో నారంభించెడు కష్టము నొకదానిని పెట్టుకొని శతకము నెట్లో పూర్తిచేసితిని. ఈ శతకము ముగిసిన తరువాత మఱికొంత ధైర్యము నవలంబించి రెండ వదియైన గోపాలశతకముయొక్క యవసానమును "శ్రీ రాజమహేం ద్రవరపురీ గోపాలా" యని వేసికొని ప్రతిపద్యమును రకారప్రాసము తో జేయవలసిన యెక్కువకష్టమును బెట్టుకొంటిని. ఈశతకమును సహితము మెట్లో ముగించితిని. చిన్నతనములో చేసిన ప్రథమ కవిత్వ మెట్లుండునో తెలిసికొనుటకైన నవకాశము లేకుండ చిరకాలము క్రిందటనే యీ రెండుశతకములు నశించెను గాని యవి తప్పక తప్పుల తడికలయి యుండును. అభాగ్యోపాఖ్యానములో వేసియుండుటచేత రెండవ శతకములోని యీకింది పద్య మొక్కటిమాత్ర మిప్పుడు నిలిచియున్నది.

క. శ్రీరమణీహృల్లోలా!
కారుణ్యలతాలవాల కాంచనచేలా!
ఘోరాహవజయశీలా!
శ్రీరాజమహేంద్రవరపురీగోపాలా!

రాజమహేంద్రవరములోనున్న శివునకు మార్కండేయస్వామి యనియు విష్ణునకు వేణుగోపాలస్వామియనియు నామధేయములు. ఈశతకములను జదివిన యప్పటి నామిత్రులు మాత్రము నాకవనమును మెచ్చుకొనిరి. అప్పటి నామిత్రులు నాకంటెను తక్కువ చదువుగల తోడి విద్యార్థులు. మెచ్చుకొన్న వా రెట్టివారయినను వారి శ్లాఘనలవలన కొంత యుత్సాహము గలవాడనయి మఱింత కఠినమైన కావ్యమును రచియించుట కున్ముఖుడనైతిని. మాపాఠశాలలో పలుమాఱు పఠించుచువచ్చిన మిశ్రకావ్యమయిన భారతములోని నల చరిత్రమును శుద్ధాంధ్ర చంపూకావ్యమునుగా జేయ నుపక్రమించితిని. అది కొంచెము చేసిన తరువాత నందులో విశేషమేదియు లేదనియు, ఈవఱకెవ్వరును తొక్కని కొత్తతోవ త్రొక్కవలెననియు, నామనస్సునకు తోచినది. అచ్చ తెలుఁగు గ్రంథములను పొన్నిగంటి తెలగనార్యుఁడును కూచిమంచి తిమ్మకవియు మాత్రమే రచియించిరి; నిర్వచన గ్రంథము నొక్కతిక్కన సోమయాజి రచియించెను; నిరోష్ఠ్య గ్రంథముల నిద్దఱు కవులు మాత్రమే చేసిరి. ఈ మూఁడు విధము లైన ప్రయాసములను సమీకరింపఁజేసి యేకగ్రంథమునం దిముప్పటి యెక్కువ ప్రశంసనీయ మని తలఁచి, మొదటచేసిన పద్యములను తీసివేసి శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధమను వేర గ్రంథ రచన కారంభించి ముగించితిని. ఇన్ని నిర్బంధములతో తుదముట్టించిన గ్రంథము, పడిన కష్టమునకు మాత్రము పొగడందగియుండును గాని, యర్థసారస్యాది యోగ్యతలచేత నెంతమాత్రమును పొగడఁ

దగినదిగా నుండనేరదు. అయినను సర్వకలాశాలవా రంగీకరించి దీనిని పట్టపరీక్షకు పఠనీయ గ్రంథముగా నిర్ణయించి యున్నారు. ఈ నియమములు పెట్టుకోక యథేచ్ఛముగా కవితా ప్రవాహమును సాగనిచ్చినచో నెక్కువ హృద్యముగా నుండియుండవచ్చును గాని యిన్ని నిర్బంధములతో నింతకంటె నెక్కువ రమ్యముగా రచించుట నావంటి యారంభకునకు సాధ్యముకాదు. ఇందలి కవిత్వరీతిని జూపుటకయి కొన్నిపద్యముల నిందుదాహరించుచున్నాను.

సీ. ఎల్లచో నారాక కెదురు చూచుచునుండు
నెలతుక యెద నెంత తలఁకె నొక్కొ!
యేకేయి న న్నొంటి నిలుదాఁటనీకుండు
కన్నతల్లి యదెంత కలఁగె నొక్కొ!
తోడునీడలలాగు తొలఁగనిచెలికాండ్రు
సోలి నన్గన కెంత తూలిరొక్కొ!
నేఁ జేరుట యెఱింగి నెనరునఁ జనుదెంచు
కొడుకులు తా రెంత కుంది రొక్కొ!
కూడి యెల్ల రిది తెలిసికొన్నయంతఁ
గటకటా! తాత! నీచేతఁ గడకు నేఁడు
చిక్కఁగాఁ జేసె నే నెద్ది చేయు దింక!
హళి నన్నేలుటేఁడ! నే ననద నైతి.

చ. చిలుకలకొల్కి యక్కరణిఁ జెన్నుగఁ జుట్టులయొద్ద నుండియుఁ
నలు నెదలోఁ దలంచుచు ననల్ తలఁదాల్చక నేల సైజ్ఞగా
నలయరచీరతో నొడలనంటి తొఱంగనిమూళితోఁ గనుం
గొలుకులనీటితో నెసఁగెఁ గూరుకు చెందని కన్నదోయితోన్.

ఈగ్రంథము నారంభించినప్పుడే మిశ్రప్రబంధము నొక్కదాని నారంభించి రసికజనమనోరంజనమనువేర చిత్రాంగదాపరిణయములో

రెండాశ్వాసములు రచియించితిని. దీనిని నాక్రింది తరగతిలో చదువు
కొనుచుండిన నామిత్రులయిన కనపర్తి యోగానందముగారు నామా
తృకనుజూచి శుద్ధప్రతిని వ్రాసిరి. అంతటకు చేసినతరువాత డెలుఁగు
మిశ్రప్రబంధములు నూఱులకొలఁది నున్నప్పు డిది వానిలో నొక్కటి
యగునుగాని దీని కాధిక్యమేమి కలుగఁబోవునను బుద్ధిపుట్టి దీని నచ్చ
తెలుఁగులోనికి మార్చినచో శ్లాఘ్యతరముగా నుండునని భావించి
సాధ్యమైనంతవఱ కాపద్యములను తెలిఁగించియు సాధ్యముకానిచోట్ల
క్రొత్తపద్యములను రచించియు నైదాశ్వాసముల శుద్ధాంధ్రప్రబంధ
మును జేసితిని. దీనిని జూచినవా రచ్చతెలుఁగులో నిటువంటి ప్రబం
ధము వేఱొకటిలేదని మెచ్చుకొనఁజొచ్చిరి. కడపటి యాశ్వాసమును
దక్క మిగిలినదానినంతను నేను సర్వకళాశాలాప్రవేశపరీక్షకు చదు
వుచుండిన కాలములోనే చేసితిని. తక్కిన శృంగార ప్రబంధము
యందు వలెనే దీనియందును శృంగారరస మతి విస్తారముగానున్నది.
ఆకాలమునందు నేను వసుచరిత్రము మొదలైన శృంగారప్రబంధముల
సమితముగా చదివియుండినందున పూర్వగ్రంథకర్తలు చూపినమార్గ
మునే నే ననుసరించి దీనిని జేసితిని. ఇందు నాక్రొత్తకల్పనలును విశే
షముగా నున్నవి. దీని నిప్పటికిని పండితులు మొదలైనవారు మెచ్చు
చున్నారు. సర్వకళాశాలవారు ప్రథమశాస్త్రపరీక్షకుం దీనిని పఠనీయ
గ్రంథముగాఁ జేసిరి. "అచ్చతెనుఁగు రామాయణము పాఠముకంటెఁ
దమ యచ్చతెనుఁగు గ్రంథముయొక్క పాకము మేలయిన దని నా
నిజమయిన యభిప్రాయము." అని శబ్దరత్నాకరనిఘంటువును జేసిన
బహుజనపల్లి సీతారామాచార్యులుగారును, ఇతరపండితు లనేకులును
దీనిపై సదభిప్రాయముల నిచ్చి యున్నారు. ఐనను నేనటువంటి శృం
గార ప్రబంధముల కామోదింపను. ఇప్పుడు పద్యకావ్యమును రచి
యింపవలసి యుండినయెడల నే నిట్టి శృంగారకావ్యమును రచియించి

యుండను. ఇప్పుడు కూర్పఁబడుచున్న నాసంపుటములలో నా చిన్న తనపు పద్యకావ్యములలోని మృదువు తప్పినవాక్యములను పద్యములను దీసివేయుచున్నాను. ఇది యచ్చ తెలుఁగుపుస్తక మయినను చెప్పకపోయినపక్షమునఁ జదివెడువారిఁ కిది యచ్చ తెనుఁగుగాఁ గనఁ బడక మిశ్రకావ్యమువలె భ్రాంతమగా నడుచును. అప్పటి శైలిని దెలియఁ జేయుటకయి యిందులోని పద్యములను గొన్నిటి నిందు క్రిందఁ బొందుపఱుచుచున్నాను.

చ. పఱుకులలాగు నెమ్మొగము బాగును మీసమునూగు నొక్కపై
యలరుట కోర్తి యబ్రపడి యప్పటిపాఱునిగా నెఱింగి నె
చ్చెలిగమిఁ జేరి చెప్పె మనచెంగట ముఁ బువ్వుదోఁట నేఁడిమిం
బలికిన యల్లబూటకపుమాటలమూట యితండె యంచటన్.

ఛ. మురుగులు జాఱఁ జెమ్మటలు ముద్దమొగంబునఁ గాఱ ముట్కపు
న్నరు లొకయోరఁ జేరఁ జిఱునవ్వులు మొల్కలు దేఱ నంటుజో
ల్లిరు దెసలంమఁ జెక్కులపయి న్వాడిఁ దూగుచు డాలువాఱ నా
దొర తలఁబ్రాలుపోసె నలతొయ్యలియూఁదలమీఁద దోయిటన్.

ఉ. గుట్టునఁ జేజె వీడఁదుగఁ గోరిక లీరికలెత్తి నోటికిం
దోఁటిన యంతఁ బంతమున దోసపు సిగ్గొక టడ్డువచ్చి నన్
గట్టిగ నోరునొక్కఁ దమి గన్పడనీయక కట్టిపెట్టి యా
పట్టున రాచసీటు కనుపట్టఁగ వట్టిమెఱుంగు పెట్టితిన్.

సీ. కప్పుకొప్పులనుండి కాఱుచుండెడునీరు
చిఱుతమబ్బులవానచినుకులట్లు
గబ్బిగుబ్బలనుండి కాఱుచుండెడునీరు
బలితంపుమలల పెన్వాకలట్లు
కమ్మమోమునుండి కాఱుచుండెడునీరు
సొగసుచందురు మంచుసోనలట్లు

కలికికన్నులనుండి కాఱుచుండెడునీరు
నెత్తమ్మిపూవుఁదేనియలయట్లు
గీ. వాతెఱులనుండి తగ జాలువాఱునీరు,
పలుచనగు దొండపండులపాలయట్లు,
వింతవింతలఁ దనరెఁ గన్విందుగాఁగ,
లేమ లట నీటిలో మున్గి లేచునప్పుడు.
గీ. పడఁతిమిన్నలు కొలఁకు వెల్వడెడునప్పు
డొడల నంటిన నీటిబొట్లొప్పు మిఱుఁ
నేవళంబుగఁ బెరుగు క్రొందీవగములు
మొగ్గతొడిగినకైవడి ముద్దు గులుక.
చ. ఒరులకుఁ జేర దవ్వగుచు నొజ్జలకొంపను దీసి తమ్ములం
గరము బడల్పఁడం బఱిపి కాంచినతండ్రికిఁ బోటు తెచ్చి వం
కరతన మల్ల చిన్నపుడె కాంచి కరంబును సీవు రేయ్రి
మ్మరివని పేరు పొంది యిఁక మన్ననఁ జూతువె యాఁడువారలన్.
ఉ. వీఁడుగదమ్మ నావలపు వీఱిఁడిచేసినవాఁడు, పొన్నపూ
వీఁడుగదమ్మ లోఁతయిన యీతని పొక్కిలి, కింక నావెతల్
వీఁడుఁ గదమ్మ నన్నపుడు వే యెదఁ జేర్చిన, నీతఁడున్న యా
వీఁడుగదమ్మ నేలఁగల వీఁడులలోపల మేటి బోటిరో!
ఉ. ఈ రిటుపల్కఁ గల్కియన నెవ్వఁతె? మేమన నెవ్వరయ్య? మీ
వారము గామె యందఱము? వారలవీరల నట్లు మన్ననల్
వేరుగఁ జేయ మీకుఁ దగునే? యిది యిట్లనుఁ బెల్ల మాఁదెస
గూరిమికల్గుకైవడియె? నూఱును మీకడ నింక నేటికిఁ?
ఉ. చానరొ! పోలు పొం దెఱుఁగఁజాలక యయ్యారకకుందనేల? 'యె
ద్దీనె ననంగఁ గొట్టమున నీవలిగుంజను గట్టు' మన్న నే

మైనను జెప్పఁగాఁ దరమె? యాతఁడు నాఁడటు మాటు పల్కఁ కే
వానిన దానికిం గతము మన్నన విన్నను గాక నా కిటన్.

శా. నేలం గల్గుపులుంగు లెల్ల నెపుడుఁ జెల్వారఁ బల్కంగ నే
నేలా పల్కఁగ నేరనైతి నని యెంతేఁ గెంపుకన్బల్గు తా
లోలోసం దలపోసి నేర్చె నవలాలోఁజేరి కాదంటిరే
నేలా కోయిలపల్కులంద్రు వినువా రెల్లం బువుంబోడికిన్?

ఈ పుస్తకమును శ్లాఘించినట్లే దీని తరువాత నేను జేయ నారంభించిన శుద్ధాంధ్రోత్తరరామాయణమును సహితము పత్రికాధిపతులును పండితులును పలువిధముల శ్లాఘించుచు వచ్చిరి. ఆకాలమున కృష్ణామండలములోని బృందావనపురమునందు ప్రకటింపఁబడు చుండిన పురుషార్థప్రదాయినీ పత్రిక నా శుద్ధాంధ్రోత్తరరామాయణములోని పద్యములను కొన్నిటిని ప్రకటించి వానికిందఁ 1872 వ సంవత్సరము మెయి నెలలో వ్రాసిన యభిప్రాయములోని కొన్ని పంక్తుల నిందుదాహరించుచున్నాను.

"ఈ పద్యములు అచ్చతెలుఁగుభాషయందు మధురమైన కదళీపాకమున నాకతికఠినముగా పదగుంభనయును యుక్తిచమత్కారములును గలిగి రసయుక్తముగునటుల బహుసరసముగ రచింపఁబడినవి. కవిత్వము బహు జాతీయముగాను, మృదువుగాను, సరసముగాను, ఉన్నదని యిచ్చటి గొప్ప పండితులును శాస్త్రజ్ఞులును కవీశ్వరులును వక్కాణించియున్నారు. నిశ్చయముగా నివి సరసమయిన పండితకవిత్వము."

"The above beautiful verses (from Andhra Uttara Ramayanam) composed with propriety and taste in pure Telugu Language, which emanated from the poetical genius of Kandukuri Viresalingam Garu (Who has also a fair knowledge of English) are worthy of praise from all who have any taste for poetry.

They are written sweetly in a superior kind of flowing and pleasing style, So consider our pundits here, and we add that if all the works (named above) of our young poet be published, they form an interesting and a very good addition to our refined sweet Telugu Literature. They also reflect much credit on their able author in these days when original Telugu works of standard merits (either in poetry or prose) or of so rare a production. When all the works of Viresalingam Garu only complete their publication we are sure that his name will be well remembered by all with reverence and be associated with the poets and worthies of the Telugu Literature."

—*Purushartha Prathaini*, May 1872.

1870-వ సంవత్సరమునందు రాజమహేంద్రవరములోని దొర తనమువారిపాఠశాలకు బారో దొరగారు ప్రధానోపాధ్యాయులుగా నుండి గోదావరీ విద్యాప్రబోధిని (The Godavary Educationist) యను మాసపత్రికను నడిపెదువారు. ఆ సంవత్సరమునందు నేను ప్రవేశపరీక్షకుఁ జదువుచు బారో దొరగారికిని మఱియొకదొర గారికిని తెలుఁగు చెప్పి నెల కిరువదియైదు రూపాయలు సంపాదించుచు, గోదావరీవిద్యాప్రబోధినిలోని తెలుఁగుభాగమునకు వ్రాయుచుండెడివాఁడను. ఆసంవత్సరమునందే నేను ప్రవేశపరీక్షయందుఁ గృతార్థుఁడ నయి, పాఠశాలయం దుపాధ్యాయపదమునందుఁ గుదిరియుండియు నేను పద్యగద్యములను వ్రాయుచుండుట మానలేదు. 1872-వసంవత్సరమునందు నేను కోరంగిలో నాంగ్లోదేశభాషాపాఠశాలకు ప్రధానోపాధ్యాయుఁడనుగానుండి శుద్ధాంధ్రోత్తరరామాయణమును రచియింప నారంభించి క్రొత్తగా బృందావనపురమునందు (Masulipatam) స్థాపింపఁబడిన పురుషార్థప్రదాయినికి పద్యములను బంపుచుంటిని. నాపద్యములను జదివి మెచ్చుకొని పలువురు నన్నభినవతిక్కన మొదలైన నామములతో లేనిపోని స్తోత్రములను జేయ నారంభించిరి. అప్పటికి నాకపరిచితులయి బందరులో ప్రథమస్తో

పరీక్షకుం జదువుచుండిన బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవశాస్త్రిగారు 1872-వ సంవత్సరము జూలయి నెలలో నాకు వ్రాసిన ప్రథమ లేఖిలో నీ క్రిందివాక్యములను వ్రాసియున్నారు.

"భవదీయ స్తవనీయకవితాధౌరంధర్యము ప్రతిమాసమునఁ బురుషార్థప్రదాయినీముఖంబునఁ జూచుచున్నాఁడ. తారు పాఠశాలాప్రధానోపాధ్యాయులరయి యుండియు, గొలంది తీటికచేసికొని నిజభాషాభివర్ధనాభిలషమూణు లై సౌజన్యపూర్ణు లైన యెల్లరచే మెప్పువడయుచున్నప్పుడు నాకొనియాట సంద్రఘుకాకిఱెట్టం బోల దెట్లు?.....ఇట నేను 73-వ F. A. కుఁ జదువుచున్నాఁడ. దీనుఁడ నగు నన్ను మీ స్నేహితకోటిలోఁ జేర్చుకోవలెను"

వా. వాసుదేవశాస్త్రి.

ఈ కోరంగిలోనున్న కాలములో నేను సంగ్రహవ్యాకరణ మును, పద్యరూపమున నీతిదీపికను, చేసి ముద్రింపించితిని. ఆవఱకు పాఠశాలలో బాలురకు సులభముగాఁ దెలిపెడు తెలుఁగు వ్యాక రణ మేదియు లేదు. ఉన్నవి సంజ్ఞాపరిచ్ఛేదము, సంధిపరిచ్ఛేదము, అజంతపరిచ్ఛేదము, హలంతపరిచ్ఛేదము, క్రియాపరిచ్ఛేదము, అని యైదుభాగములనుగల యీ కాలమునకుఁ గదని పురాతన పద్ధ తిని వ్రాయఁబడినవయి యున్నవి. సంజ్ఞాపరిచ్ఛేదములో ప్రథ మేతర విభక్తులు శత్రర్థక చువర్ణకము మొదలైనవి ద్రుతప్రకృతి కములని చెప్పఁబడినప్పుడు అజంతపరిచ్ఛేదము చదివినఁ గాని విభక్తు లేవో క్రియాపరిచ్ఛేదమును జదివినఁగాని శత్రర్థక మేదో బాలురకు బోధపడదు. కాని ముందుగానే యజంతపరిచ్ఛేదమునో క్రియాపరి చ్ఛేదమునో చెప్పరాదా యన్న, కువర్ణకము పరమగునప్పు డుకార ఋకారాంతములకు నగాగమంబగునని యజంతపరిచ్ఛేద మారంభిం చినచో సంధిపరిచ్ఛేదము ముందుగా చదివినఁగాని యాగమ మనఁగా

స్వీయచరిత్రము

నేమో తెలియదు. సంధిపరిచ్ఛేదమే ముం దారంభింతమన్నను క్త్వార్థక ఇకారమునకు సంధి లేదను-చో క్రియాపరిచ్ఛేదము చదివిన' గాని క్త్వార్థక మస నేదో తెలియదు. కటువంటిచిక్కు-లను వదలించి బాలురకు సుబోధ మగునట్లుగా వర్ణపరిచ్ఛేదము, పదపరిచ్ఛేదము, వాక్యపరిచ్ఛేదము, కావ్యపరిచ్ఛేదము, అని యింగ్లీషుపద్ధతి ననుస రించి నేను సంగ్రహవ్యాకరణము చేసితిని. క్రొత్తపద్ధతి పూర్వాచా రము ననుసరింప నలవాటుపడినవారికిని పండితులకును సరిపడదు. అప్పుడు పాఠశాలలో బెట్టుటకయి విద్యావిచారణాధికారి పుస్తక ముల నంగీకరింపవలసినపనిలేదు. పాఠశాలానిర్వాహకులు స్వతంత్రించి తమ మనసువచ్చిన పుస్తకములను తమ పాఠశాలలో పెట్టుకోవచ్చును గాని పెట్టుకొనుటకు పుస్తకములు లేవు. పాఠశాలా పరీక్షకులు పెట్ట మనిచెప్పిన పుస్తకములనే పాఠశాలా నిర్వాహకులు సాధారణముగా పెట్టుచుందురు. అప్పుడు బ్రౌడ్షాదొరగా రుత్తరమండలముల పా ఠశాలా పరీక్షకులు. ఆయన కోపస్వభావు లయి తనక్రింది యుద్యో గస్థులమీఁదను పాఠశాలల యుపాధ్యాయుల మీఁదను కేకలు వేయుచుండెడివారు. ఆయన నేను ప్రధానోపాధ్యాయుఁడ నైన కొంత కాలమునకే ధవళేశ్వరము పాఠశాలను పరీక్షించుటకు వచ్చిరి. ఆయన ద్వితీయోపాధ్యాయుఁడు క్షేత్రగణితము నేర్పుచున్న తరగతికిఁ బోయి యొకప్రతిజ్ఞనిచ్చి దానిని పలకలమీఁద చేసి చూపుఁడని విద్యా ర్థుల నడిగెను. వారదిచేయలేక తప్పిపోయిరి. నల్లబల్లమీఁద దానిని వేసి విద్యార్థులకు చూపుమని దొరగారు నన్నడిగిరి. ఆపాఠము ద్వితీ యోపాధ్యాయుఁడు పుచ్చుకొనునదిగాన చేసిచూపవలసినవాఁడతఁ డని నేను చెప్పితిని. 'కాదు నీవే చూపవలసిన' దని నన్నాయన నియ మించెను. నేను చూపనని నిర్భయముగా నిరాకరించితిని. ఈ సంగతి నాయన తనస్మరణ పుస్తకములో వ్రాసికొనెను. అంతకుముఁదే

యింకొక వ్యతిక్రమము జరగినది. పాఠశాలలో దొరగా రొక్కరు కూరుచుండుటయు, ఉపాధ్యాయులు మొదలయినవారు నిలుచుండు టయు, ఆచారము. నేనాప్రకారముగాచేయక పరిచారకునిచేత కుర్చీ తెప్పించి వేయించుకొని యాయన సరసనే కూరుచుంటిని. పాఠశాలా పరీక్ష యయినతరువాత దొరగారు నాతో కొంతసేపు మాటాడిరి. నావర్తనమునుబట్టి దొరగారికి నాయందుకొంత యనిష్టము కలిగినను నాస్వతంత్రస్వభావమునకు సంతోషించి నా వ్యాకరణమును పాఠ శాలలలో పెట్టుటకు కార్యనిర్వాహకుల కుత్తరువు చేసెను. అందు చేత నా వ్యాకరణముయొక్క మొదటికూర్పంతయు నల్పకాలము లోనే యముద్రితమయ్యెను. ఆపుస్తక మిప్పుడును మన దేశమునందలి పాఠశాలలలోమాత్రమే కాక నైజామురాజ్యమునందును వాడఁబడు చున్నది.

నీతిదీపిక యీ కాలమున కనుకూలమయిన నీతులను గలదయి క్రింది తరగతులలోని బాలురకొఱకు సులభమైన గీతపద్యములలో వ్రాయఁబడినది. ఇదియు బహుకాలము పాఠశాలలయం దుపయో గింపఁబడినది. అందులోని పద్యములు కొన్ని యిందు క్రింద నుదా హరింపఁ బడుచున్నవి.

గీ. అన్నవస్త్రాదులకు నైన నధికమైన
భోగభాగ్యంబులకు నైన భూమిమీఁద
నొరులనే నమ్మికొని యెప్పు నుండరాదు
తనదుచేతుల నమ్మంగఁజనునుగాని.

గీ. తాత ముత్తాత లెంతెంత ధనము కూడఁ
బెట్టి, పెట్టులునిండంగఁ బెట్టియున్నఁ
గష్టపడి, తాను న్యాయమార్గమునఁ బడయు
స్వార్జితం బొకగర్వాతో సమము గాదు.

ఆ. వె. పరులు నీకు నెట్లు వాంఛింతురో చేయఁ
బరుల కట్లు చేయవలయు నీవు;
సర్వశాస్త్రములను జర్చింపఁ దేలెడు
సారమైన ధర్మసరణి యిదియె.

నేను వచనమువలెనే పద్యములనుగూడ తడవుకోకుండ వ్రాసిన దానిని మరల శుద్ధముగా వ్రాయవలసిన యావశ్యకము లేకుండ నత్యంత శీఘ్రముగా వ్రాయఁగలిగెడు వాఁడను. స్త్రీవిద్యావిషయ మయి పురుషార్థప్రదాయినిలో జరిగిన వాదప్రతివాదములలో ప్రతి పక్షులు దినములకొలఁది నాలోచించి చేసిన పద్యములకు నే నొక్క-దినములో పద్యరూపమునఁ బ్రత్యుత్తరము వ్రాసి పంపఁగలిగెడివాఁడను. ఇట్లాశువుగాఁ జెప్పిన యాపద్యములలో నొకసారి బంధకవిత్వ మును గర్భకవిత్వమును గూడఁ జొప్పించితిని. పురుషార్థప్రదాయినిలోఁ బ్రకటింపఁబడిన యాపద్యములలోఁ గొన్నిటి నిందుకిందఁ నుదాహరించు చున్నాను.

మత్తేభవిక్రీడిత కందగర్భసీసము.

సీ. వినయమొప్పారఁగ విన్నవించెద నిదే
న్యాయంబుగాఁ జూచి మీయెడఁ గడు
సదయలీలం దగ సారసాననల వి
ద్యాసంవివాదంబులో సరళిగ
విజయ మెవ్వారికి వీఁకమైఁ గలిగెనో
సామాన్యధీమై సుధీమదేభ
నిచయము ల్మెచ్చుఁగ నీతితో నుడువుఁడీ
జాల్మాకులై సజ్జను ల్మాసంగ

గీ. వెలఁదులకు విద్య కూడదు కలుగు నఘము
దాన నిజముగా నని యనఁ దా రెలమిని

దలపడినను నార్యులు చెప్పుపలుకులనెవ
లయును గనఁబఱుప న్మాకు లక్ష్యములుగ.
(పయిపద్యములోని) గర్భమత్తేభము.

మ. నయమొప్పారఁగ విన్నవించెద నిదే న్యాయంబుగాఁ జూచి మీ
దయ లీలం దగసారసాననల విద్యాసంవివాదఁబులో
జయ మెవ్వారికి వీఁకమ్మై గలిగెనో సామాన్యధీమ్మై సుధీ
చయము ల్మెచ్చుఁగ నీతితో నుపుపుఁడీ జాల్మాకు లై సజ్జనుల్.

గర్భకందము.

క. వెలఁదులకు విద్య కూడదు
కలుగు నఘము దాన నిజముగా నని యనఁ దా
రెలమినిఁ దలపడినను నా
ర్యులు చెప్పు పలుకులనె వలయును గనఁ బఱుపన్.

♦ ♦ ♦

సుగంధి. వారు ము న్ను దాహరించి ప్రాసినట్టి శ్లోకమం
దార చూపినారు విద్యయన్పదంబు వింతగా
నారయంగ నేలయింక నట్లు సందియంబు పో
నేరు పొప్పఁ బూడియున్న నిగ్గు పెల్లగింపఁగాన్.

చిత్రపదము. కొమ్మలవిద్యకు స్వాతం
త్ర్యంబునకుం దగు సంబం
ధంబు త్రిదండికి సంసా
రంబునకుం గలనూడ్కిన్.

అచ్చతెలుఁగు.

సీ. ముద్దియవిద్దియ మున్నున్న దంటకుఁ
గబ్బము ల్పెక్కు తారాణ గాఁగఁ

జూపితిఁ గాదన నోపెదఁ జేసియుఁ
జేతనైనంతయుఁ జేయవలయుఁ
గాకది పోనాడి కన్నెలపాటలఁ
దప్పిదంబులు గొప్పకుప్ప లనుచు
నిప్పటివాదున కేమియుఁ బొసఁగని
చప్పిడిసుద్దులఁ జదువు లేల?
చదువకుండినయంతనె చాన లెల్ల
అంకుటాం ద్రొదురని మున్ను అంతు చేసి
యన్నవా రెవ్వారో వారి నడుగ వలయు
నేను విద్దెచే వెలిచవి మానుసంటి.

ఉ. ఏమిటిదో వృథాచలము లీవటి కన్నియు నయ్యో నింకఁ గా
లామృత మాదిగా మిగిలె నందును గాదననేల చూపెదం
గామిని కక్షరాభ్యసనకార్యముకల్గుట దానిఁ గాంచి తా
రీమతి పూర్వనాగరికు లేమనియందురో చూత మీపయిన్.

కందము గోమూత్రిక బంధము.

క. వారిఁగ వీరిఁగఁ గానిన
వారలు మతిగూయఁ దగదు వాదమపోలన్
గోరిన వీఁకఁగడు నిలను
గారవ మగుఁగూడ దసదుగాఁ దలపోయన్.

కూచిమంచి తిమ్మకవి తెలిఁగింపఁగా మిగిలిన రామాయణ
ములోని యుత్తరకాండమును శుద్ధాంధ్రోత్తర రామాయణమను
పేర తెనిఁగించి శుద్ధాంధ్రభారతమను పేరున మహాభారతమునంతను
నచ్చతెనుఁగున రచియింపవలె నని యెంచి సభాపర్వము నారంభిం
దానిలోఁ గొంతభాగము నాంధ్రభాషాసంజీవనిలోఁ బ్రకటించితిని.
ఈ బుద్ధి యీపరికారముగానే యుండియుండినయెడల మహాభారత

మంత్రగ్రంథమును పద్యములతో నింపియుండునేమో కాని యింతలో నాబుద్ధి మాఱి యింకొకవంకకు మరలినది. తెలుఁగులో వచనకావ్యములంతగాలేవు. వచనకావ్యమని చెప్పఁదగినది చిన్నయసూరిగారి నీతిచంద్రిక యొకటి యున్నది; అదియు పూర్తిగాక యగ్గమే యయి యున్నది. విక్రమార్కుని కథలు, పంచతంత్రము, కాశీమజిలీలు, అను గద్యగ్రంథములు కొన్ని యున్నను వానిని పామరులే కాని పండితులు చదువకుండిరి. ఈ స్థితిని విచారింపఁగాఁ దెనుఁగులో పద్యకావ్యములకంటె వచనకావ్యములను వ్రాయుట యెక్కువ యుపయోగకరమని నాకు తోఁచినది. ఈ యాలోచన మనస్సులో పుట్టఁగానే నాకాలమును వచనకావ్యరచనయం దుపయోగించవలె నని నిశ్చయించుకొని సగము సగము వ్రాసియున్న పద్యకావ్యము ను విడిచి నీతిచంద్రిక యుత్తరార్ధమును పూరించుట కుపక్రమించి విగ్రహమును వ్రాసి ముగించితిని. ఇంతలో బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు విగ్రహతంత్రమును వ్రాసి ప్రచురిం చిరని వార్తాపత్రికల వలనఁ దెలిసికొంటిని. నేను పడిన ప్రయాస మంతయు వృథాపోయెను గదాయని యప్పుడు నామనస్సున కెంతో సంతాపము కలిగెను. రచించిన పుస్తకమును ముద్రింపక మూలపడవే యవలెనని నేను మొదట చింతించినను పంతులువారి విగ్రహమును గొని యామూలాగ్రముగాఁ జదివినపిమ్మట కథాభాగములో కొంత తప్ప వారి పుస్తకమునకును నాగ్రంథమునకును సంబంధము లేదనియు వారిపుస్తకమున్నను నాపుస్తకము కూడ ముద్రింపఁదగిన దేయనియు; తోఁచినందున, దానిని చెన్నపురిలోని కళారత్నాకర ముద్రాక్షర శాలయందు 1874-వ సంవత్సరాంతమున ముద్రింపించి ప్రచురించి తిని. నాపుస్తకమును జూచినవారి కందఱికిని దానియందు మంచి యభిప్రాయమే కలుగ నారంభించినది. చెన్నపురి క్రైస్తవకళాశాలలో

గణితశాస్త్రోపన్యాసకుఁడును, దేశభాషాపర్యవేక్షకుఁడు నైన సమర్థి రంగయ్యశెట్టి బీ.యే.గారు నేను కోరకయే నాపుస్తకమును తమకళాశాలలో పాఠపుస్తకమునుగాఁ బెట్టిరి. అవలకు నా కాయసతోడి పరిచయములేదు. పుస్తకమును పాఠమునుగాఁ బెట్టించి నాకు ప్రోత్సాహము కలిగించినందుకు సంతోషించి నే నాయనకు కృతజ్ఞతాపూర్వక ములయిన వందనముల సర్పించుచు నా పరిథమలేఖను వ్రాసితిని. దానికుత్తరముగా శ్రీ రంగయ్యశెట్టిగారు 1875 వ సంవత్సరము ఫిబ్రవరి 8 వ తేదిని చెన్నపట్టణమునుండి నాకిట్లు వ్రాసిరి.

" My dear sir,

Kindly allow me to call you so. I have just received your letter of the 3rd instant. Therein you speak as if I had done you a bit of favour in introducing your book into my school. But you are mistaken. The truth is that you are under no obligation to me, for I introduced the book not out of any favour, but on its real merits. I have already glanced over a few pages and felt and still feel proud to have such a master-piece as your book in the Telugu Literature. Consequently I am much obliged to you for the liberal interpretation you kindly put on my introducing the book into my school. Let me assure, I will spare no pains to speak to my friends, particularly Mr. Seshayengar of the Presidency College anent your book. I can advise you to place a few copies under my disposal so that I may send them to my friends in the Mofussil asking them to introduce the same in the respective schools under their charge. I am very glad you possess a *very* fair knowledge of English to your High Proficiency in Telugu. You ask me to excuse you for mistakes you might have committed in your letter. I challenge my B-A boys to write as well as you have done. Can you not undertake the writing of an original Novel in Telugu ? More in my next. No time. Excuse.

I am yours faithfully,
S. RAGIAH CHETTY."

(నా ప్రియమిత్రా,

మిమ్మల్ను పిలుచుటకు దయచేసి యంగీకరింప్రుడు. 3-వ తేదిని మీరు వ్రాసినయుత్తరము నాకిప్పుడే యందినది. మీ పుస్తకమును నాపాఠశాలలో పెట్టించుటలో నే నేమో మీ కుపకారలేశమును చేసినట్లు దానిలో మీ రనుచున్నారు. ఏదో యనుగ్రహము చూపుట కుఁగాక దాని నిజమైన యోగ్యతల మీఁదనే పుస్తకమును నేను పెట్టితిని గాన మీరు నా కుపకారఋణముక్రింద నుండకపోవుట సత్యము. నే నీవఱకే కొన్నిపుటలు చదివియున్నాను; ఆంధ్రభాషా వాఙ్మయమందు మీ పుస్తకమువంటి నిరుపమానగ్రంథమును కలిగి యుండుటకు గర్వపడితిని. ఇప్పుడును పడుచున్నాను. కాఁబట్టి పుస్తకమును నాపాఠశాలలో పెట్టినందుకయి మీరు దయతో చేసిన యుదారార్థమునకయి నేను మీకు మిక్కిలి ఋణపడియున్నాను. మీ పుస్తకము విషయమయి నాస్నేహితులతోను ముఖ్యముగా ప్రెసిడెన్సీకాలేజిలోని శేషయ్యంగారితోను మాటాడుటలో నేను లేశమును ప్రాలుమాలనని నిశ్చయముగా చెప్పుచున్నాను. వారివారి క్రిందనున్న పాఠశాలలలో మీ పుస్తకమును పెట్టుఁడని కోరుచు పరస్థలములయందున్న నామిత్రులకు పంపుటకయి కొన్ని ప్రతులను నావశమునం దుంచుటకయి మీ కాలోచన చెప్పుచున్నాను. తెలుఁగులోని మీ యున్నతపాఁడిత్యమునకు తోడుగా మీ రింగ్లీషులోమిక్కిలి మంచిజ్ఞానము కలవారయినందుకు సంతోషించుచున్నాను. మీయుత్తరములో మీరు చేసియుండవచ్చినపొరబాటులకు మిమ్ము క్షమింప వలసినదని కోరుచున్నారు. మీరు వ్రాసినంత చక్కగా వ్రాయుటకయి రండని నాపట్టపరీక్షావిద్యార్థులను పోటీకి పిలుచుచున్నాను. ప్రేమఁగులో నొకస్వయంకల్పితమైన పచన ప్రబంధమును వ్రాయుటకు

నీవు పూనుకొనలేవా? ఇంకొకలేఖిలో సధికముగా వ్రాసెదను. కాలములేదు. క్షమింపుడు.—

ఎస్. రంగయ్యశెట్టి).

ఈ పుస్తకమునయిని తెలిసినవారనేకులు మంచియభిప్రాయ మునిచ్చిరి. పట్టపరీక్షాసిద్ధులును రాజమండ్రి కాలేజిలో సహాధ్యా పనాధ్యాసకులును తరువాత సర్వకళాశాలపరీక్షకులును నయిన బ్రహ్మశ్రీ వావిలాల వాసుదేవ శాస్త్రిగారీపుస్తకమును గూర్చి యిట్లు వ్రాసిరి—

క. మీపుస్తక మొకపఱి నే
— నేపారం జూడఁగానె యిట్టి దగునె? వ
హ్వా! పూర్వమాంధ్రభాష మ
హాపుణ్యముఁగాంచే బోలు ననిపించె మదిన్.

సీ. వాపుంబుగానిడ్డ తేటనూటులచేత
నొప్పుమీఱెడుపల్లె నొక్కచోట
సంస్కృతపదములు చాలఁగ్రాలఁగ నింపు
గ్రక్కుసోరణి మఱొక్కొక్కచోటఁ
గసరానికలయికకల రెండుభాషల
సూక్తులందగురీతి యొక్కచోటఁ
బొదరిల్లువిధమున మృదులతార్కీర్ణమై
యుపగుహక్కి వేఱొక్కచోటఁ

గీ. గాఁగ నాయాయిపట్టులఁ గరము వింత
గొలుపుచును సజ్జనార్థులకోర్కి లెల్ల
సఫలములుగాఁగ బొడమునోశంబు నాఁగ
వెలయు నీనీతిచంద్రికా విగ్రహంబు.

౬. ఎచ్చటఁ జూచిన శ్లేషలు
విచ్చలవిడిఁ గానఁబడెడు వింతగఁ దెలుఁగం
దిచ్చోచ్చపూన ద్వ్యర్థగతుల
నిచ్చోఁ గానంగఁగలమె యెన్నికఁజూడఁగ.

ఈపుస్తకరచననుజూచి సంతోషించియే చెన్నపురిలోని పండితులు గన్నచ్చటకు రప్పించి యాదరించి నానొక వెండిపాత్రికమును బహూమానము చేసి నా ఛాయాపటము నెత్తించి సత్కరించి పంపిరి. అప్పటి వార్తాపత్రికలు సహితము దీనిని బహువిధముల మెచ్చుకొన్నవి. ఆకాలమునందు చెన్నపురిలోఁ బ్రికటింపఁబడుచుండిన నేటివ్ పబ్లిక్ ఒపీనియన్ (స్వదేశీయ మహాజనాభిప్రాయము) అనెడి యింగ్లీషువారపత్రిక దీనిని గూర్చి యిట్లు వ్రాసినది—

Mr. Kandukury Viresalingam, already known for his beautiful Telugu Poems, has now written a prose work called the *Vigraha Tantra*. We have had the pleasure of going through the book once and we have no hesitation in pronouncing it good. The examples selected are suitable and the morals are well illustrated and made impressive. The style is easy and flowing and at the same time idiomatic and grammatical. The book may be made a Text book for the university Matriculation. We wish the author would persevere in his good endeavours.— THE NATIVE PUBLIC OPINION

(తన సుందరాంధ్ర పద్యకావ్యములకయి యీవలి కే ప్రసిద్ధి కెక్కియున్న కందుకూరి వీరేశలింగముగా రిప్పుడు విగ్రహతంత్రి మనెడిదొక వచనకావ్యమును రచియించియున్నారు. పుస్తకమును మొకసారి సాంతముగా చదివెడు సంతోషమును కలిగియున్నాము. ప్రారంభించిదని ఘోషించుటయందు మాకు సంశయము లేదు. చేకొనఁబడిన దృష్టాంతములర్థాములయినవి గానున్నవి; నీతులు చక్కని నిదర్శనములతో మనస్సునకు నాటుకొనునట్లు చెప్పఁబడినవి. శైలి సుల

భముగాను ప్రవాహతుల్యముగాను నుండుటచే కాక భాషీయము గాను వ్యాకరణయుక్తముగా నున్నది. పుస్తకము సర్వకలాశాలా ప్రవేశపరీక్షకు పఠనీయముగా చేయఁబడవచ్చును. గ్రంథకర్త తన మంచి ప్రయత్నములో పూనిక విడువక పనిచేయునని కోరు చున్నాము—స్వదేశమహా జనాభిప్రాయపత్రిక.)

సర్వకళాశాలవారి పుస్తకమును ప్రవేశపరీక్షకుఁ బఠనీయ మునుగా నిర్ణయించిరి. అందుమూలమున నాకాసంవత్సరము దీనివలన వేయి రూపాయలు చేతిలోఁ బడినవి. అన్ని రూపాయలొక్కసారిగా కన్నులఁ బడఁగానే ఉద్యోగమునకంటె గ్రంథకర్తృత్వమువలసనే యెక్కువ సంపాదింపఁ గలుగుదునన్న ధైర్యమును, సేవక వృత్తిని విడిచి స్వతంత్రజీవనము చేయవలెనన్న యభిలాషమును, నామనస్సు నం దంకురించెను.

తెనుఁగులో నొకవచనప్రబంధమును వ్రాయుటకు మీరు పూనుకొనలేరా యని రంగయ్యసెట్టిగారు తమ ప్రథమలేఖిలో వ్రాసి నప్పుడే యీపనికి పూనుకొనవలెనని నాకుద్దేశము కలిగినది. మొట్ట మొదట నొక చిన్న యింగ్లీషుప్రబంధమును దేనినైనను తెలిఁగించి శైలి కుదురుపఱుచుకొని తరువాత స్వకపోలకల్పితమైన వచనప్రబం ధమును వ్రాయఁబూనుకోవలెనని తలఁచి గోల్డుస్మిత్తనెడి యింగ్లీషు కవి చేసిన "వైకర్ ఆఫ్ వేక్‌ఫీల్డు" అను కథను తెనిఁగింపనారం భించి రెండు మూడు ప్రకరణములు వ్రాసితిని. విదేశకథయు దాని భాషాంతరమును మనవారి కింపుగా నుండవని తోఁచి చేసినభాగము నామనస్సునకే తృప్తికరముగా నుండనందున దానిని మానివేసి రాజ శేఖర చరిత్రమును వ్రాయ నారంభించితిని. ఇంగ్లీషు కథకును దీని కిని విశేష సంబంధములేదు. అదియొక యుద్దేశముతో చేయఁబడి నది; ఇది వేఱొక యుద్దేశముతో చేయఁబడినది. మనలోఁగల వ్యాధి

విశ్వాసములను పోఁగొట్టవలెనన్న ముఖ్యోద్దేశముతో నేను దీనిని వ్రాసితిని. ఇది యించుమించుగా స్వకపోలకల్పిత మనియే చెప్పవచ్చును. దీనిని మొట్టమొదట భాగభాగములుగా 1878-వ సంవత్సరమునందు వివేకవర్ధనిలోఁ బ్రచురించి తరువాత పుస్తకముగాఁ బ్రకటించి యప్పటి విద్యావిచారణాధికారియగు కర్నల్ మెడ్లా నల్లు దొరగారి కంకితము చేసితిని. మెడ్లానల్లుదొరగారు నాయందు మంచియభిప్రాయము గలవారయి, పెద్దాపురమున్సి కాలేజిలోని రెండవ పండితపదమును నాకిచ్చెదమని వ్రాసిరి కాని నే నంగీకరింపలేదు. వీరటుతరువాత శిష్టరికాలములోనే యుపకారవేతనమును పొంది స్వదేశమునకు విజయముచేసిరి. రాజశేఖర చరిత్రము పత్రికాధిపతులచేతను తదితరులచేతను బహువిధముల పొగడఁబడెను గాని సామాన్య జనులు దానిని గ్రహింపలేకపోయినందున దానివలన వట్టి పొగడ్తలేకాని రొక్కమేమియు నాకు కలుగలేదు. వేయిపర్యాయములుగల మొదటికూ ర్చమ్మాడు పోవుటకే బహు సంవత్సరములు పట్టినది. అందుచేత నిప్పుడు నవలలనఁబడెడు వచనపరిబంధములను వ్రాయు ప్రయత్నమును మానివేసితిని. అయినను చదివి తెలిసికొనఁగలిగిన వారు దీనిని మెచ్చుకొనఁజొచ్చిరి. అనేకులు దీని నితరభాషలలోనికి భాషాంతరీకరింపఁ బ్రయత్నించిరి. ఈ పుస్తకవిషయమయి యింగ్లండునుండి జనరల్ మెడ్లానల్లుదొరగారు 1881-వ సంవత్సరము డిసెంబరునెల 23 తేదిని నాకిట్లు వ్రాసిరి—

"80, OXFORD GARDENS, N. KENSINGTON.
23rd December 1881.

My dear Sir,

Miss Manning, Secretary of the National Indian Association, proposes publishing serially in the Journal, 'translations of good Indian fiction, in which the English reader will see

Indian Home life delineated and thus a very attractive feature will be added to the Magazine." I believe a Bengal story will be the first of the series, but I have suggested to Miss Manning that a translation of your Rajasekhara might perhaps be found suitable, and she seems much pleased with the idea.

I write therefore to ask whether you would like your novel to be published in the Journal and whether you would in that case send an English translation of it for publication, with permission to omit or abridge any passeges, which the Editor might deem suitable.

I wish I would add that the publication of your novel in this form would bring you some profit as well as reputation, but the contributors to the Journal are not paid for their articles.

Yours truly,

R. M. MACDONALD."

(దేశీయ హైందవ సమాజమువెుక్క కార్యదర్శిని హైెన మానింగుకన్యక పత్రికలో "ఇంగ్లీషు పాఠకుడు హైందవ గృహ జీవన వర్ణనమును గాంచునట్టియు నందు మూలమున పత్రిక కాకర్షక లక్షణము చేర్పఁబడునట్టియు మంచి హిందూదేశ కల్పితకథవెుక్క భాషాంతరము" వరుసక్రిమమున ప్రచురించుచుండవలెనని యుద్దేశించుచున్నది. ఈవరుసలో నొక బంగాళీ కథ మొదటిదిగా నుండునని నేను నమ్మించున్నాను గాని మీరాజశేఖరచరిత్రవెుక్క భాషాంతరము తగినదిగా నుండవచ్చునని నేను మానింగు కన్యకు సూచించి యున్నాను; ఈయభిప్రాయమున కామె మిక్కిలి సంతోషించినట్లు కనఁబడుచున్నది.

కాఁబట్టి మీవచన ప్రబంధము పత్రికలో ప్రచురింపఁబడుటకు మీకిష్టమున్నదో, ఉన్నయెడల తాను తగియుండవని తలఁచెడి వచనములను విడుచుటకుఁ గాని సంగ్రహపఱచుటకుఁగాని పత్రికాధిపతి కనుజ్ఞ యిచ్చుచు ప్రాచుర్యము నిమిత్తము దాని యింగ్లీషు

భాషాంతరమును పంపుటకు మీకిష్టమున్నదో, తెలిసికొనుటకు నేను ప్రార్థించుచున్నాను.

ఈ రూపమున మీ వచనప్రబంధ ప్రకటనము మీకు కొంత లాభమును ప్రసిద్ధిని తెచ్చునని నేను చేర్చి గోరుచున్నాను కాని యీ పత్రికకు విషయములను బంపువారిగ్రంథముల కేమియు నియ్యఁబడదు.....ఆర్. ఎమ్. మక్డొనెల్డు.

ఆ కాలమునందు నేను వితంతువివాహ కార్యభారములో మునిఁగియుండి యేయితర కార్యనిర్వహణమునకు నవకాశము లేని వాఁడనయి యుండుటచేత రాజశేఖర చరిత్రమున కింగ్లీషు భాషాంతరము చేయించుటకును ప్రకటనార్థమయి యింగ్లండులోని యీ పత్రికకు పంపుటకును ప్రయత్నము చేయలేదు. ఈ యుత్తరము వచ్చినప్పుడు నా మిత్రులైన బసవరాజు గవర్నరుగారు దానిని తా మింగ్లీషు చేసెదమని చెప్పిరికాని నేనాయనను నిరుత్సాహ పఱచితిని. తరువాత క్రైస్తవ మతాచార్యులు కొందఱు దీని నింగ్లీషునకు భాషాంతరీకరింప ననుజ్ఞ యిమ్మని నన్ను కోరిరి. శ్రీకాకుళమునం దుండిన యమెరికా క్రైస్తవమతాచార్యులైన రివరెండు హచ్చిన్సను గారు నాయనుమతిపైని దీని నింగ్లీషుచేసి చెన్నపురి క్రైస్తవ కళాశాలాపత్రికయందు మొదట 1886-వ సంవత్సరమున భాగములుగా ప్రకటించి, తరువాత 1887-వ సంవత్సరమునందు 'అదృష్ట చక్రము' (Fortune's Wheel) అను పేరితో పుస్తకరూపమున చిత్రపటముల తో లండనునగరమునందు ప్రకటించిరి. దీనికి జనరల్ మెక్డొనల్డు దొరగారు రుపోద్ఘాతమును వ్రాసిరి. దీనిని హిందూదేశములోని వార్తాపత్రికలు మాత్రమేకాక యింగ్లండులోని పత్రికలు సహితము శ్లాఘించెను. దీనిని దొమ్మగూడెములో నున్న యింగ్లీషు క్రైస్తవ మతాచార్యులు రివరెండు కెయిను దొరగారుకూడ విశేషభాగ

గతి స్వీయచరిత్రము

మింగ్లీషునకు భాషాంతరీకరించిరి గాని యింతలో మొదటిభాషాంత రము పర్యవరింపఁబడ నారంభించినందున ముగింపక విడిచిపెట్టిరి. 1887-వ సంవత్సరము సెప్టెంబరు 30 వ తేదిని ప్రకటింపఁబడిన లండన్ టైమ్సు (London Times) పత్రిక యీ పుస్తకమునుగూర్చి యిట్లు వ్రాసెను.

"Fortune's Wheel" (Elliot Stock) is an almost unique example of a Hindu novel. The author, Pandit K. Viresalingam, is described by the translator as an ardent reformer who having had some degree of English education, has adopted the form of a fictitious story to convey to his readers a knowledge of the inner life and thought of the Hindu race. This knowledge is to to be very defficult to be obtained by Europeans, owing to the seclusion which caste entails in India. The story itself is simple and from an European point of view, of no great interest ; but the pictures of Hindu domestic life, of religious ideas, modes of worship and superstitions, and the condition of women, with their denial of all rights of choice in marriage, are so well drawn aud illustrated that the book will have a charm for all readers who concur in the author's desire for an amelioration in the social status of the native race generally. The translator from the original Telugu is Mr. J. R. Hutchinson, and a preface is added by General Macdonald, late director of Instruction in the Madras Presidency, strongly recommending the work to the notice of the British public.— LONDON TIMES, 30TH SEPTEMBER 1887.

('అదృష్ట చక్రము'-రాజశేఖర చరిత్రము). ఇంచుమించుగా హిందూవచనప్రబంధమునొక్క యద్వితీయ మయిన దృష్టాంత ముగా నున్నది. గ్రంథకర్తయైన వీరేశలింగ పండితుఁడు కొంతవఱ కింగ్లీషువిద్యఁ గలవాఁడయి హిందూజాతియొక్క యంతర్జీవనమును మనోగతమునుగూర్చిన జ్ఞానమును తన చదువరులకు కలుగఁజేయుటకయి యొక కల్పితకథారూపమును స్వీకరించిన సాహసంస్కర్తయైనట్లు భాషాంతరీకర్తచేత వర్ణింపఁబడుచున్నాఁడు. హిందూ

దేశమునందు వర్ణభేదమువలన గలిగిన సంసర్గరాహిత్యమునుబట్టి యూరోపియనులకు లభించుట మిక్కిలి కష్టము. కథ మట్టుకు సరళమయినది; యూరోపియనుల దృష్టియందు విశేష మనోహరమయినది కాదు. కాని హిందూగృహజీవనముయొక్కయు, మతాభిప్రాయముల యొక్కయు, ఉపాసనాపద్ధతులయొక్కయు, మూఢవిశ్వాసములయొక్కయు, వివాహములో వరించు స్వాతంత్ర్యములన్నియు తొలగింపబడియున్న స్త్రీల యవస్థలయొక్కయు వర్ణనలు మిక్కిలి చక్కగాను నిదర్శన పూర్వకముగాను చేయబడినందున, సామాన్యముగా స్వీయ జాతివారియొక్క సాంఘిక స్థితిని బాగుచేయుటకయి గ్రంథకర్తయొక్క యభిలాషములో నేకీభవించు చదువరులకందఱికి నీపుస్తకము చిత్తాకర్షకముగా నుండును. మొదట తెలుగునుండి భాషాంతరీకరించిన యతడు జే. ఆర్. హచిన్సన్ అను నాయన; బ్రిటిషుమహాజనులయొక్క యవధానమునకై పుస్తకమును బలముగా బ్రశంసించుచు పూర్వము చెన్నపురి రాజధానికి విద్యావిచారణాధికారిగా నుండిన జనరల్ మక్డానాల్డుగారిచేత దీని కొక యుపోద్ఘాతము చేర్పబడినది.)

ఈపుస్తకమునుగూర్చి యీ దేశములోని వార్తాపత్రికలిచ్చిన యభిప్రాయములలో నొకదాని ననగా 1878-వ సంవత్సరమున నింగ్లీషుభాషయందు చెన్నపట్టణములో బ్రికటింపబడుచుండిన హిందూపత్రికాభిప్రాయములో కొంతభాగము నిందుకిందఁ బొందుపఱుచుచున్నాను.

"As yet the complaint has been that the Vernacular literature is barren of good and useful books and the few that it contains are unintelligible to the general reader, their style being too highly artificial and difficult to be of any interest to

students of ordinary attainments. This defect especially in the Telugu literature, of sacrificing ideas at the shrine of gingling words, is somewhat being remedied by the useful publications of the school book Society. But we are afraid that these works err in the opposite extreme. In aiming at simplicity they too often set at nought the first principles of Grammar and somtimes violate very genius of the languge. Though written by able Pundits who are obliged for earning their honorium to conform to the beau ideal style of the society, these works lack the force of originality and devoid of a vigorous style, they seem to the dull, inert and lifeless. We consider that golden mean is somewhere between the rigid and artificial style found in standard books and carried into the daily business of life by the Editor of the late *Andhra Bhasha Sanjivani*, and the loose, lifeless style of the various translations of the Vernacular Literature Society, which we are sorry, have found their way into the University curriculum, though they do not deserve to be ranked with the classical works in as much as they do not soar above common place style and diction. We are glad therefore, to find that Mr Kandukuri Viresalingam pantulu has struck on the happy mean between the two. His style is pleasant and idiomatic, neither cumbrous and defficult nor flagging and tame. There is a flow in his works which we seek in vain in the publications of theVernacular Literature Society. The author of Rajasekhara at home with his theme, and has the knack of adapting his surroundings to the subject. Though he professes to follow the Vicar of Wakefield as his model, he does not, like many of to aspiring Telugu writers, blindly think that there is an intrinsic vitrue in retaining English names and words. On other hand the author takes up the materials around him and works them up into harmony and shape. We did not think that the author of *Vigraham* which was intended to be a sequel to Chinnaya Soore's *Neethi-Chandrika* could altogether cast away his old associations and take to a totally different path in Telugu Literature. We must confess, therefore, we are agreably surprised by the appearance of the two books under review. We may well say that Rajasekhara marks an era in the annals of Telugu Literature. It is the first Telugu novel that has yet appeared, and as an attempt in a new direction, we must consider it a success. ∴ ∴

*We sincerely hope that Mr. Viresalingam will be long spared to his country and by his laudable efforts create an oasis in the barren desert of Telugu Literature.

We picture to oursalves a period in the history of *Telugu* literature when the country will look back with pride to the *man* who in the midst of an ignorant multitude and indifferent public, and during times when the study of the English language was at premium and Vernaculars at discount, stood alone from the English learning propensities of his countrymen, laid the foundation stone of Modern Literature and led the way in developing the latent powers of the language into harmony and perfection *The Hindu, Madras.*

(దేశ భాషా వాఙ్మయము మంచివియు నుపయుక్తములు నైన పుస్తకముల విషయమున వంధ్యముగా నున్నదనియు, ఉన్న కొన్ని పుస్తకములును సాధారణ సామర్థ్యముగల చదువరులకు నెంత పర్యాత్రిమును మనోహరముగా నుండనంత యతికృత్రిమ కఠినశైలియం దుండుటచేత పాఠకసామాన్యమునకు సుగ్రాహ్యములు కాకున్న వనియు, ఇంతవఱకు మొఱ్ఱయయియున్నది. ముఖ్యముగా తెలుఁగు భాషయందుఁ గనుపట్టు పటుపటాయమాన పదాటోప బలిష్ఠము ముందు భావములను బలి పెట్టెడి యీలోపము కొంతవఱకు పాఠశాలాపుస్తక సమాజ పర్యికటితపుస్తకములవలనఁ దొలఁగింపఁబడు చున్నది. కాని, యీ గ్రంథములు చేఱుకొనకుఁ దప్పు దారిని బడు చున్నవని భయపడుచున్నాము. సౌలభ్యముకొఱకు యత్నించుటలో తఱచుగా నవి వ్యాకరణమురయొక్క ప్రాథమికనియమములనే యుల్లం ఘించుచు కొన్ని సమయములందు భాషయొక్క స్వభావ ధర్మమునే యతిక్రమించుచున్నవి. పారిభాషికమును సంపాదించుకొనుటకయి సమాజమురయొక్క కృత్రిమకాల్పనికశైలి ననుసరింపవలసినవా రైన సమర్థులైన పండితులచేతనే వ్రాయఁబడినవైనను, ఈ గ్రంథములు నవకల్పనాసామర్థ్య విహీనములయి, బలమైన శైలి లేనివయి, నిస్తేజ

ములుగాను, నిస్సారములుగాను, ప్రాణము లేనివిగాను, గనుపట్టు చున్నవి. ఉత్తమమయిన మధ్యమంధ, ప్రామాణికగ్రంథములలో గానఁబడుచు గతించిన యాంధ్రభాషాసంజీవనీ విలేఖకునిచేత ననుదిన వ్యవహారమునకు సహితము తీసికొనిరాఁబడిన కఠినకృతకశైలికిని, దేశభాషాసాహిత్య సంఘమువారి వివిధభాషాంతరీకృత గ్రంథముల లోని నియమశూన్యమైన నిర్జీవశైలికిని నడుముగా, నెందేనియుండునని మేము భావించుచున్నాము; ఈకడపటివి శైలియందును, పాకమునందును, సామాన్యస్థితిని మించినవికానందున సత్కావ్యకోటిలోఁ బరిగణింపఁబడుట కర్హములయినవి కాకపోయినను సర్వకలాశాలా పఠనీయ పుస్తకావళిలో నడుగిడఁ బడసినందుకు మేము చింతిల్లుచున్నాము. కాఁబట్టి కందుకూరి వీరేశలింగము పంతులుగారి రెంటికిని నడిమి సమ్మోదప్రద మైనత్రోవ తొక్కియున్నారని కనుఁగొనుట మేము సంతోషించుచున్నాము. క్లేశపరిహారమును, కఠినమును గాక, సంస్కారహీనమును గార్హస్థ్యమును గాక, యీయనశైలి మనోహరముగాను జాతీయముగాను నున్నది. దేశభాషాసాహిత్యసమాజము వారి ప్రకటనములలో వెలకినను గానరాని ధార యీయన గ్రంథములయం దున్నది. రాజశేఖర గ్రంథకర్త తనవిషయముతోఁ బరిచితుఁడయి తనపరిసరములను విషయమునకుఁ దగినట్లుగా మార్చునట్టి నైపుణ్యమును గలవాఁడయి యున్నాఁడు. ఈయన వైకర్ ఆఫ్ వేక్ఫీల్డును (Vicar of Wakefield) తనయాదర్శముగా నుంచుకొన్నట్లు చెప్పుచున్నను, కీర్తికాములైన యనేకాంధ్రగ్రంథకర్తలవలె నింగ్లీషు పేరులను మాటలను అల్లే యుంచుటలో స్వాభావికయోగ్యతగలదని యంధప్రాయముగా తలచువాఁడుకాఁడు. అంతేకాక యీగ్రంథకర్త తనచుట్టును గల సాధనసామగ్రిని గైకొని వానికి పొందికయు రూపమును కలుగునట్లుగాఁ బనిచేయుచున్నాఁడు. చిన్నయసూరియొక్క

నీతిచంద్రిక కుత్తరభాగముగా నుద్దేశింపఁబడిన విగ్రహముయొక్క గ్రంథకర్త తనపూర్వసాహచర్యములను బూర్తిగా విడనాడి తెలుఁగు వాఙ్మయమునందు సంపూర్ణనూతనమార్గము నవలంబింపఁగలుగునని మేము తలఁచి యుండలేదు. కాఁబట్టి యిప్పుడు విమర్శనీయములయి యున్న రెండుపుస్తకములయొక్క యావిర్భావమువలన మే మనుకూలముగా నాశ్చర్యపడితిమని యెప్పుకొనవలసియున్నది. తెలుఁగు వాఙ్మయముయొక్క చరిత్రమునందు రాజశేఖరచరిత్రము నూతనశకము నేర్పఱిచుచున్నదని మేము చక్కఁగాఁ జెప్పవచ్చును. ఇది యీవఱకు బొడచూపిన తెలుఁగు నవలలలో మొదటిది. ఒక క్రొత్తమార్గము నందలి ప్రయత్నముగా నిది జయప్రదమయినదని మేము తలఁపవలసి యున్నది. * * * *

* వీరేశలింగముగారు చిరకాలము తమదేశముకొఱకు రక్షింపఁబడుదురనియు, తమసంస్తవనీయము లయిన ప్రయత్నములవలనఁ దెలుఁగువాఙ్మయమనెడి వంధ్యమైన యెడారియం దొక ఫలవంతమైన ప్రదేశమును నిర్మింతు రనియు మేము మనఃపూర్తిగాఁ గోరుచున్నాము.

ఎవ్వఁడు మూఢదశలోనున్న ప్రజాబాహుళ్యముయొక్కయు, ఉపేక్షాపరులైన మహాజనులయొక్కయు, మధ్యమునందు, ఇంగ్లీషు విద్యాభ్యాసము లాభకరముగాను, దేశభాషావిద్యాభ్యాస మలాభకరముగాను, ఉన్నకాలములో తనదేశమువారియొక్క యింగ్లీషు విద్యాభ్యాసశీలతనుండి వేఱుగా నిలిచి, యాధునికవాఙ్మయ నిర్మాణమునకు శంకు స్థాపనముచేసి, భాషయొక్క నిగూఢశక్తులను, పొందికకును, పరిపూర్ణతకును, వర్ధిల్లఁజేయుటలో మార్గదర్శకుఁడయ్యెనో, యాపురుషుని గర్వముతో వెనుకకుఁ జూచునప్పటికి

స్వీయచరిత్రము

తెనుఁగు వాఙ్మయముయొక్క చరిత్రమునందలి కాలమును మేము మా మనసున చిత్రించుకొనుచున్నాము.—హిందూపత్రిక.

రాజశేఖరచరిత్రము కన్నడభాషలోనికి భాషాంతరీకరింపఁబడి బెంగుళూరిలో ముద్రింపఁబడినది. అటవములోనికిని మళయాళములోనికిని భాషాంతరము చేయుటకయి కొందఱు నాకు వ్రాసి యనుజ్ఞ పుచ్చుకొనిరిని గాని యాభాషాంతరములు ప్రకటింపఁబడినట్లు కనఁబడదు.

రాజశేఖర చరిత్రమునకు ముంపు కౌపరనెడి యింగ్లీషు కవీశ్వరుఁడు రచియించిన జాక్ గిల్పినను పుస్తకమును, అభాగ్యోపాఖ్యానమనెడి చిన్నహాస్య ప్రబంధమును, పద్యములతోఁ జేసితిని. ఇంచుమించుగాఁదెలుఁగు భాషలోనున్న ప్రబంధము లన్నియు కామినీ కుచ కుచ సంభోగాదివర్ణనలతో నిండియుండి యేకరీతివిగా నుండుట చేతను, అట్టి ప్రబంధములను రచించినవారిలో నే నొక్కఁడనైనను నాకు వెనుకటి యభిప్రాయములు మాఱి శృంగారప్రబంధములు చేయు మేలుకంటె కీడెక్కువగా నుండునన్న సిద్ధాంతమునకు వచ్చిన వాఁడ నగుటచేతను, ప్రబంధప్రణేతృపంథను బరిహాసింపవలెనన్న యుద్దేశముతో నభాగ్యోపాఖ్యానముచేసితిని. ఈ యభాగ్య ప్రబంధ రచనయు నాకిప్పుడు సమ్మతముకాదు. 1875-వ సంవత్సరము వేసవి కాలములో నేను చెన్నపట్టణము వెళ్ళియుండినప్పుడు నామిత్రుని ప్రోత్సాహ వచనములచేతను కొల్లా గురుసామిశెట్టిగారి సాదర పూర్వకములైన ప్రియవచనములచేతను నేను వేగిరపడి భారతసంగ్రహమును వ్రాసి యిచ్చెదనని వాగ్దానము చేసితిని. తెలుఁగులో పద్యకావ్యములు వలసినన్ని యున్నందున పద్యకావ్య విరచనమును మానివేసి వచనకావ్యములు లేని కొఱఁతను దీర్చుటకయి తద్రచనమునందే నాకాలమును వినియోగింపఁ దలఁచి యున్నవాఁడ నగుటచేత నిష్ట

ములేకయు తీటిక లేకయు దేహాస్వాస్థ్యములేకయు భారతసంగ్రహా
మును వ్రాయక రెండు మూడు సంవత్సరములు గడపి తుదకు చెన్న
పట్టణమువారి తొందర యెక్కువగుచు వచ్చుటచేతను చేసిన వాగ్దాన
మును తప్పుట ధర్మము కాదని తలఁచుటచేతను రాజశేఖరచరిత్ర ర చ
నానంతరమున రెండుమాసములలో 1878-వ సంవత్సరాంతమున
శుద్ధాంధ్ర భారతసంగ్రహమును వ్రాసి ముగించి చెన్నపురికిఁ బంపితిని.
ఇది ముద్రింపఁబడి ప్రకటింపఁబడిన తరువాత సర్వకళాశాలవారు
దీనిని ప్రథమశాస్త్ర పరీక్షా పఠనీయగ్రంథమునుగా నిర్ణయించిరి. ఈ
పుస్తకమును, ఆరంభించి ముగింపక విడిచిపెట్టిన శుద్ధాంధ్రోత్తర
రామాయణమును, పలువురు ప్రశంసించియున్నారు. ఈ రెండు శుద్ధాం
ధ్రకావ్యములనుండియు కొన్ని పద్యముల నిందుదాహరించుచున్నాను.

భారతసంగ్రహము

ఉ. హత్తులఁ గత్తలానులను నందపురోవిరిబోండ్లఁ జాళువా
మొత్తముఁదెచ్చియిచ్చిసతమున్మదిమెచ్చుచుఁ గొల్చుచుండుదుర్
క్రొత్తగ నాల్గు సందర్శములకున్ నడుమం గల రాచసింగముల్
మొత్తములై యటంగొలువులోపల నొప్పెడు నేలదాలుపున్.

సీ. పలుమానికపుఁగోళ్ల పసిఁడిమంచమువీఁద
నంచపాన్పునఁ బవ్వళించునీవు!
కటకటా! యిటువంటికటికినేలఁ బరుండ
నోర్చితి వెట్లు దుర్యోధనుండ!
వేనవే లెప్పుడు వెనుకముందులఁ జేరి
కొలువుచేయుచునుండ నలరునీవు!
దాయ లుబ్బఁగ నక్కటా! యెంటిఁ బడియుండఁ
జాలితి వెట్లు దుశ్శాసనుండ!

తే. ఎండకన్నును వానక న్నెఱుఁగ కెపుడుఁ
గడమపడకుండ సుకములఁ గాంచుమీరు
వానకును నెండకును నెట్లు వరుస సైఁచి
కుంచకున్నారు? నాముద్దుకుట్టిలార!

సీ. దుస్సల నివ్మాడ్కి దొసఁగులపా ల్చేసి
చనితివే మముఁ బాసి సైంధవుండ!
నినునమ్మి దుర్యోధనునకుఁ గా నసురులు
తొఱఁగితే ద్రోణుండ! తోడు వచ్చి
రొజ్జలంచును నైన నొక్కింత మోమోట
మెన్నక కెడపితే నిన్నుఁ గృపుఁడ!
మఱిచెనొకో మేనమామనుమాటయు
శల్యుండ! నినుఁజంపు జమునిపట్టి
తండ్రిపోయినబిడ్డలఁ దగఁగఁ బెంచి,
చదువుసాములు చెప్పించి సాకినట్టి
నిన్నుఁ బడనేయఁ జేయూడెనె యకటకట!
పాండునికొమాళ్ల కోయి భీష్మ్రుండ యిట్లు!

సీ. మడిసినమగలపైఁబడి సొమ్మసిలి లేచి
యార్పులు మినుముట్ట నటచువారుఁ
బొలిసినచెలికాండ్రఁ దిలకించి కన్నియ
బుడమిమీఁదను బడి పొరలువారుఁ
గన్నబిడ్డలమేను కాకులు పొడవంగఁ
గనలేక యెద మోదుకొనెడువారుఁ
జాపకట్టుగఁబడ్డ సైదోడులను గాంచి
యెడఁద ప్రయ్యలువాఱ నేడ్చువారు

తే. నగుచు వగచెడుమగువల యడలుటులివు,
పుడమియును నాకసంబును ముంచుకొనియె
నేమి చెప్పుదు! నదిగన్న నెట్టిరాతి
గుండెవానికి వగ పుట్టకుండ దపుడు.

వీనిలో మొదటిపద్యము, భారత మంతయు నచ్చతెలుఁగునఁ జేయవలెనని యారంభించి కొంతవఱకు చేసిన సభాపర్వమునుండి యందుఁగైకొనఁబడిన పద్యములలో,

మ. మదమాతంగ తురంగ కాంచనలసన్మాణిక్యగాణిక్యసం
పద లోలిం గొనివచ్చి యిచ్చి ముదమొప్పం గాంచి సేవించి ర
య్యుదయాస్తాచలసేతు శీతనగమధ్యోర్వీపతు ల్సంతతా
భ్యుదయుం ధర్మజుఁ దత్సభాస్థితు జగత్పూర్ణప్రతాపోదయున్.

అనునన్నయభట్టారకునిపద్యమునకు సరియయిన తెలుఁగు.

ఉత్తరరామాయణము

సీ. చెలువంబుగానాడు వెలయాండ్రబంగారు
చిఱుగజ్జియలమ్రోఁత చెవులు దనుప
విరిబోడు లిరుక్రేవ వింజామరలు వ్రేయ
వెడలుచల్లనిగాలి విందుగొలుప
రహిమీఱఁ దాల్చిన రతనంపుపనిసొంపు
తొడవులతళతళ ల్కఁడలు నిండఁ
బగడాలకంబొలపజ్జ ముద్దినుసుల
కెంబట్టుపఱుపులు డంబు చూపఁ

తే. గొలువ నేతెంచుదొరలెల్ల గుములుకూడి
యద నొదవుదాఁక నందంద యొదిగి యుండి

యడుగుదోయికి బ్రమొక్కు-చు నవల నిలువఁ
బసిఁడిగద్దియఁ గొలువుండె బలియుఁ డతఁడు.

చ. అలరులకొమ్మలో మరునియమ్ములో బంగరుకీలుబొమ్మలో
వలపులదీవులో తొవలబావులో చక్కని గుజ్జుమావులో
తొలకరిమించులో యనఁగఁ దూకొని యచ్చరలేమ లచ్చట
బెళుకుఁ గనుంగవ ల్తళుకుఁ బెన్దోడలుం దగ సందడించుచున్.

సీ. ఒకచోట నునబాట లొకతేటగాఁ బాడు
దురు నల్లతా లెల్లఁ గరఁగి పాఱు
నొకమోర వగమీఱు మొకమోరగ నొనర్చు
రలమి దట్టంపు వెన్నెలలు గాయ
నొకచాయఁ గసుగాయలకు డాయవత్తు రొ
య్యారంపు నడకల హావుసునిండ
నొకదండ విరిదండ లొడినిండఁ గూర్చురు
కమ్మనితావులు గ్రమ్మికొనఁగఁ
బిలుతు రొకచక్కి నెచ్చెలిపిండు నిక్కి
కలికిపలుకులఁ జిలుకలు కలఁగి చూడ
నడుతు రొకక్రేవ సొలపుగా నడిమిత్రోవఁ
గదియ నేతెంచి యంచలు కాళ్ళఁ బెనఁగ.

చ. వడివడిఁ బాఱుతెంచి యొకప్రైదలి యూర్పులు పుచ్చి నవ్వినఁ
బడఁతుక యోర్చు 'చా లిపుడె నవ్వకు మంతయు తేపు గట్టిగాఁ
గొడుకులతల్లి వౌదు వొక కొంచెము నాటికి దాఁచుకొమ్ము' నా
నుడికె నెలంతయుం గడుపు లుబ్బఁగ నవ్వరి కొమ్మ లందఱున్.

నీతిచంద్రికలోని విగ్రహమును సంధిని చేసినతరువాత నాకొక యాలోచనము కలిగెను. సంధినికూడ నించుమించుగా విగ్రహతంత్రి

మున్నైలినే చేసి దానిని మా శాస్త్రపాఠశాలాధికారి యైన మెట్కా-ఫుదొరగారి కంకితముచేసితిని. దీనినిగూడ సర్వకలాశాల వారు విగ్రహమువలెనే పలుమాఱు పరీక్షలకు పఠనీయ గ్రంథముగా నిర్ణయించుచువచ్చిరి. భాషవలని ప్రయోజన మేమి? జనులు తమ యభిప్రాయముల నొండొరులకుఁ దెలుపుకొనుట. భాషలోని గ్రంథములవలని ప్రయోజనమేమి? తమ భావములను దూరమున నున్నవారికిని రాఁబోవు తరములవారికిని సులభముగా తెలుపుట. అట్టిసౌలభ్యము విగ్రహమువంటి పుస్తకములవలనఁ గలుగునా? కలుగదు. అందలి పదములయొక్కయు వాక్యములయొక్కయు నర్థమును దెలిసికొనుటకయి సామాన్యజ్ఞానముగలవారికి నిఘంటువుల యొక్కయు పండితులయొక్కయు సాయముకావలెను. ఇంత కష్టపడి పర్థము గ్రహింపఁ గలిగినను వారిందు కొత్తగా నేర్చుకొన్న దేమి? సులభవచనరూపమునన్నున్న పంచతంత్రములోనున్న దానికంటె విశేష మేదియులేను. అట్లయిన-చో గ్రంథములెట్లుండవలయును? అందఱికిఁ దెలియునట్లు సులభముగా నుండవలెను; అని నాలో నే నాలోచించు కొని ముందు వ్రాసెడు పుస్తకములను విగ్రహమువలెఁ గాక సుగమములుగా నుండునట్లు వ్రాయ నిశ్చయించుకొని నాయభిప్రాయమును నాలోపలనే యుంచుకొనక పత్రికాముఖమునఁ దెలిపితిని. పండితులు నాతో నేకీభవింపక యట్లు చేసిన-చో భాషయొక్క గౌరవమే పోవుననియు, బోసినోటివాఁడు బొక్కవలసిన పేలపిండివలె నిస్సారముగానుండుననియు, పేలవముగా నుండుటచేత రసికులయినవారి కట్టి వ్రాతలు రుచింపక చప్పిడిపాకమువలె నగ్రాహ్యముగా నుండునని యు, నిరసించుచు పరిహసించుచు నానావిధముల నెకసక్కెము లాడఁజొచ్చిరి. ఆంధ్రభాషాసంజీవన్యధిపతులు గ్రంథములు మాత్రమే కాక వార్తాపత్రికలు సహితము కఠినమైన గ్రాంథికశైలినే

యుండవలెనని వాదింపఁజొచ్చిరి. అందుపైని నేను నాపత్రికలో నీక్రింది సీసపద్యమును వ్రాసితిని—

సీ. భాషాభివృద్ధియే పత్రికఫల మని
చెన్నపురంబున నున్న తెలుఁగు
పత్రికాలేఖకుల్ ప్రకటించి, వచనకా
వ్యములట్లు పత్రికల్ వ్రాయుమనిరి
నాదుమతం బది కాదు భాషాజ్ఞాన
మలవర్చుకొంటకుఁ గలవు పెక్కు
పద్యకావ్యంబులు గద్యకావ్యంబులు
పత్రికల్ గ్రాంథికఫణితి నున్నఁ
బండితులు గానివారికిఁ బనికిరావు,
పత్రికోద్దేశమే కొఱవడును దానఁ,
గాన నెప్పుడు సర్వజనోపకార
మొదవఁ
బామరులకును దెలియంగ వ్రాయవలయు.

గ్రంథములను సాధారణముగా సలక్షణమైన సులభ శైలిని రచియింపవలెననియే నాయభిప్రాయ మైనను విషయానుగుణముగా తత్తదుచితరీతిని గ్రామ్యభాషయందు సహితము గ్రంథములను వ్రాయవచ్చునని కూడ నాయభిప్రాయము. పూర్వవ్యాకరణము లన్నియుఁ బద్యకావ్యరచనకొఱకే వచనకావ్యములు లేనికాలములో పుట్టిన వగుటచేత నందలి లక్షణము లనేకములు వచన కావ్యాభివృద్ధికి తగవనియు నిప్పటికాలమునకుఁ దగినట్లుగా వ్యాకరణమును మార్చుకోవలయు ననియు నే ననుకొని యీ కాలమునకును వచనరచనాభివృద్ధికిని తగినట్లుగా నొక నూతన వ్యాకరణమును వ్రాసి దానికి లక్ష్యముగా నొక వచనకావ్యమును జేయవలె

నని పలుమాఱు దలపోసితిని. అయినను వృద్ధుఁడను దుర్బలశరీరుఁడను నగుటచేత నట్టిపని నాకిప్పుడు సాధ్యముకాదేమో! కాదననేల? ఈశ్వరానుగ్రహ మున్నయెడల సాధ్యముకానువచ్చును.

ఏవిషయమునను నే నితరులుచూపిన దారినే పోవువాఁడను గాక మనసు తిరిగినప్పుడు నాదారినే నేను నడచువాఁడ నగుటచేత సులభవచనరచనావిషయ మయి యితరులమాటలను పాటి చేయక నా నూతనమార్గానుసారముగా సంభాషణరూపమున బ్రాహ్మవివాహమును వ్రాసి హాస్యసంజీవని మొదటి పత్రికలో కొంతభాగమును ప్రకటించితిని. ఆవఱకు సంభాషణరూపమున పుస్తకములు లేకపోవుట చేతనో, అందలి విషయనూతనత్వము చేతనో, పురుషులును, స్త్రీలును, పండితులును, పామరులును, బాలురును, వృద్ధులును ఎగబడి దాని నభ్యాసక్తితోఁ జదువఁజొచ్చిరి. పుస్తకము వెలువడిన కొన్నిదినముల వఱకును జనులు గుంపులు గుంపులుగాఁగూడి వీధి యరుగులమీఁదఁగూర్చుండి దానిని చదివి పక పక నవ్వుచుండిరి. మొదటి సంచిక ప్రకటింపఁబడిన తరువాత రెండవ సంచిక వెలువడులోపల వచ్చిన చందాదారుల సంఖ్య పేరుల నన్నిటిని ప్రకటించినచో నితరవిషయముల కవకాశములేక పత్రికయంతయు పేరులతోనే నిండిపోవునంత యధికమయినందునఁ బత్రికాను బంధముగా పేరులను వేఱొక కాగితముమీఁద ముద్రింపింప వలసిన వాఁడనైతిని. ఆకాలమున బ్రాహ్మ వివాహమును సాధారణముగా జనులు పెద్దయ్య గారి పెండ్లి పుస్తకమని వాడుచు వచ్చిరి. ఈగ్రంథమును నేను కేవల వినోదముకొఱకు మాత్రమేకాక యతిబాల్య వివాహము వృద్ధవివాహము కన్యాశుల్కము మొదలైన దురాచారములవలని యనర్థకము జూపి జనులను వానినుండి విముఖులనుజేయు తలంపుతోఁగూడ నేను రచించి ధర్మశాస్త్రములలోనివని కొన్ని పాత్రముల

నోటఁ బలికించిన ఈ గ్రంథములోని శ్లోకముల నెంటినిం దుదాహరించుచున్నాను—

శ్లో. వృద్ధాయ కన్యాం యో దత్వా, తద్భారద్విగుణం ధనం
నోహరే త్స పుమాఁ నింద్య స్తత్పితౄణా మధోగతిః.

శ్లో. వృద్ధవిప్రాయ యఃకన్యాం, దదాతి ధనకాంక్షయా
స కోటికన్యాదానస్య, లభతే హి ఫలం మహత్.

హాస్య సంజీవినిలో బ్రాహ్మవివాహము ముగిసినతరువాత వ్యవహార ధర్మబోధినియను పేర మఱియొక గ్రంథమును గ్రామ్య భాషలో వ్రాసి ప్రచురించితిని. బ్రాహ్మవివాహమునందువలెనే యందలి పాత్రము లనేకములు నిజమైనవి; ఇందలివిషయములనేకములు నిజముగా జరిగినవి. బ్రాహ్మవివాహమునువలె దీనినిగూడ జనులు విశేషముగా చదువుచు స్లీడరునాటక మని దీనిని పిలుచు వచ్చిరి. నే నొకసారి కాకినాడకు పడవమీఁద బోయినప్పుడు గాలికి తెరచాపయెత్తి పడవనడుపువాఁ డొక్కఁడు పయిని గూర్చుండి యీ పుస్తకమును జదువుచుండుటయు వానిచుట్టును జేరి విద్యా విహీనులయినవారు విని యానందించు చుండుటయుఁ జూచి యత్యాశ్చర్యపడితిని. వ్యవహారధర్మబోధిని మొట్టమొదట వినోదార్థముగా విజయనగరము మహారాజుగారి బాలికాపాఠశాలలోఁ బ్రదర్శింపబడినప్పుడు నూఱులకొలఁది జనులు చూడవచ్చుటయే కాక యందులో వర్ణింపఁబడిన న్యాయవాదులు సహితము కొందఱు చూడవచ్చిరి. ఒక న్యాయవాదియొక్క మేనల్లుఁడు ప్రథమశాస్త్రపరీక్షకు చదువు చుండినవిద్యార్థి యొక్కఁ డా న్యాయవాదియొక్క వస్త్రములనే ధరించివచ్చి కథ వినిపించుచుండఁగా జను లాన్యాయవాదివంకఁజూచి పకపక నవ్వఁజొచ్చిరి. ఆన్యాయవాది యప్పు డేమియు ననక యూరకొనలేనే తానును నాటకమును జూచి సంతోషించి యింటికి

నతరువాత తనబట్టలు వేసికొన్నందునకై మేనల్లుని మందలించెను. ఆకాలమునందు చెన్నపురిలో నున్న దివాన్ బహాదూర్ వల్లూరి జగన్నాధరాపు పంతులుగారు 1880-వ సంవత్సరము ఆగష్టునెల 3-వ తేదీని నాపేర వ్రాసిన యుత్తరములో వ్యవహారధర్మబోధినిని గూర్చి యిట్లు వ్రాసిరి—

"I see you are mercil ssly exposing the faults of the young Rajahmandrians. Harsh expositions will some times do more harm than good, while they lower the whole community in the estimation of foreign nations. As a Journalist you must perhaps take also into consideration the indirect evil influence which your assertions may some times exert on foreign mind. Think not that vernacular papers are left unnoticed by the authorities If you will pardon me, I will point out that some of the passages in your వ్యవహారధర్మబోధిని are too sweeping and condemnatory. You have over drawn the picture altogether. The plot and design are no doubt admirable."

(రాజమహేంద్రియువజనులయొక్క తప్పులను మీరు నిర్దయతో వెల్లడించుచున్నారని చూచుచున్నాను. అన్యదేశీయులగణనయందు ప్రజాసముదాయమునంతను లాఘవపఱుచుచు, కఠినమైన దోషప్రాచుర్యము కొన్ని సమయములయందు మేలుకంటె కీడు నెక్కువచేయును. మీ మాటలు కొన్ని సమయములయం దన్యదేశీయుల మనస్సులలో నప్రత్యక్షమైన దురభిప్రాయమును గలిగింపవచ్చు ననికూడ పత్రికావిలేఖకులైన మీరాలోచింపవలసి యుండునేమో! దేశభాషా పత్రిక లధికారులచేత నలక్ష్యముగా విడిచి పెట్టఁబడు చున్నవని మీరు తలఁపవలదు. మీరు నన్ను క్షమించెడు పక్షమున మీ వ్యవహార ధర్మబోధినియందలి వాక్యములలో కొన్ని యత్యంతముగా సముదాయమునకుఁ జెందునవిగాను నింద్యములుగాను నున్నవని నాకెఱిగింపుడు. మీరు ప్రతికూపమును కేవలాత్యధికముగా వ్రాసి

యున్నారు. నిస్సందేహముగా కథయు కల్పనయు శ్లాఘ్యమైనవిగా నున్నవి.)

ఈయభిప్రాయము నాకనుకూలముగా నున్నదని నేనిందుదాహరింపలేదు. లోకములో నభిప్రాయభేదము లెప్పుడు నుండును. అట్లుండుటయే దేశాభివృద్ధి కత్యంతావశ్యకము. మనతప్పులను కప్పిపుచ్చి మంచివారని యితరులకు తోచునట్లుచేయవలెననుట కొందఱి మతము. మనతప్పులను వెల్లడించి వానిని తొలఁగించి మనవారిని నిజముగానే మంచివారిని చేయవలెననుట మఱి కొందఱి మతము. నేనీ రెండవ తెగవారిలోఁ జేరినవాఁడను. పుఁడు పుట్టినప్పుడు దానిని కోసి చికిత్సచేసి మాన్పింపక పుండేలేనట్లు నటించుటలో భోపలకుళ్లు చుండఁగా పైపై నిరామయ స్థితిలోనున్నట్టు పొగడుచుండుటవలన లాభమెప్పుడును గలుగనేరదని నాయభిప్రాయము. కాఁబట్టి నేనువారి శ్రేయస్సునుగోరియే మనవారిలోఁగల దుర్నీతి రుజలను జూపియిటువంటి యప్రియ గ్రంథౌషధ ప్రయోగమువలన బాగుచేయఁ జూచితినిగాని వారియందలి ద్వేషభావముచేతఁ గాదు. ఇటువంటి నాచికిత్సలు కొన్ని సమయములయం దనిష్టములయి కార్యకారులు కాకపోయినను మొత్తముమీఁద విశేషప్రయోజనమును గలిగించిన వనియే నానమ్మకము. నామిత్రులు విషయమునుగూర్చి కాకపోయినను విరచనావిదగ్ధతనుగూర్చి యైనను మెచ్చుకొనిరి.

1880-వ సంవత్సరమునందు ధార్వాడనాటకసమాజమువారు మాపట్టణమునకు వచ్చి గొప్పపాక వేసి దానిలో తమ నాటకముల నాడిపోయిన తరువాత పాక తీసివేయకముందే యానాటకశాలలో నాడింపవలెన్న కుతూహలముతో శ్రీహర్ష దేవ విరచితమైన రత్నావళీనాటికను సంస్కృతమునుండి పద్యగద్యములతోను, ఇంగ్లీషుకలలో నగ్రగణ్యుఁడుగా పరిగణింపఁబడెడు షేక్స్పియరు

విరచితమైన కామడీ ఆఫ్ ఎట్రర్సు నాటకము నింగ్లీషునుండి గద్యాత్మకముగాను, అత్యంత శీఘ్రకాలములో తెలిఁగించి యారెంటిని తన్నాటకశాలలో జయప్రదముగా ప్రదర్శింపించితిని. దీనిలో రత్నావళీనాటిక తరువాత నొకసారి ప్రథమశాస్త్ర పరీక్షకు పఠనీయగ్రంథముగా నిర్ణయింపఁబడినది. 1880-వ సంవత్సరమున వివేకదీపిక యను పేరితో స్త్రీపునర్వివాహమును గూర్చిన నాటకములో మూడంకములను, షేక్స్పియరు మహాకవియొక్క నాటకములలో నొక్కటియైన మర్చెంట్ ఆఫ్ వినీస్ (Merchant of Venice) అను నాటకములోని ప్రథమద్వితీయాంకములను వినీసువర్తకచరిత్రమను పేర ద్విపదకావ్యముగాను చేసి ప్రకటించితినిగాని వానిని తరువాత ముగింపలేదు. ఈసంవత్సరములోనే స్త్రీ పునర్వివాహ నాటకము నొకదానిని పద్యకావ్యముగాఁ జేయ నారంభించితినిగాని దానిని సహితము ముగింపలేదు. ఈ కడపటి పుస్తకములోని పద్యములను గొన్నిటి నిం దుదాహరించుచున్నాను—

సీ. వినవయ్య చెప్పెద విస్పష్టముగనీకు !
మనదేశమందలి మగువలందు
వైధవ్యదశ నొందువారల దురవస్థఁ
గనుఁగొన్న నెంతటి కఠినునకును
హృదయందు నీరయి యెంతయు దుఃఖింబు
పుట్టును వారిలో ముఖ్యముగను
బాల్యకాలమునందు పతిహీన లైనట్టి
యబలలదుర్దశ లాత్మలోనఁ
దలఁచు మాత్రన దేహంబు జలదరించి
వారి యాపద వారింపవలయు ననెడు

బుద్ధి పుట్టకపోవదు భూమిలోన
మానవశరీర మెత్తినవానికెల్ల.

ఉ. బాలవితంతుసంతతి వివాహము లేక యధేష్టలీలలఁ
జాలఁగ సంచరించుటను సంభవమయ్యెడు కీడులైనఁ దా
మేల యెఱుంగలేరు? పతిహీనలబాధలఁ జూడ వారికిఁ
జాలియెయొకింత పుట్టదె? నిజంబుగ వారివి రాతిగుండెలే?

* * *

గీ. భర్తృహీనలకయి కుంద శలము గలదె?
దైవ మీరీతిఁ బతిలేని తరుణిమణుల
'దుఃఖపడుఁ' డని మూఁడు బంతులను వ్రాయ
డానిఁ దప్పింప నెవ్వరితరము చెప్పుమ?

* * *

గీ. అయ్యయో! సర్వకామణ్యఁ డైనయట్టి
యీశ్వరుఁడు స్త్రీల దుఃఖంబు నెనయుకొఱకె
యవనిమీఁదను సృజియించె నందు మేని
దైవదూషణ మగుఁ గాదె తప్పకుండ!

క. కరుణానిధి యగు దేవుఁడు
ధరణీస్థలి దేనినైనఁ దఱుఁగని వెతలఁ
బొరసెడుకొఱకు సృజించునె?
దురితంబగు సతినిమీఁద దోషము మోపన్.

ఈ క్రింది ద్విపదములు వినీసు వర్తకచరిత్రములోనివి—

ద్వి. సమబుద్ధిఁ జూడ నీక్ష్మాతలమండలంబు
రమణీయనాటకరంగంబు సుమ్ము;
ఎల్లవారును దమకేర్పడ్డ కథను
జెల్లును వినిపింపఁ జెడని వేషమున;

కలయ దుఃఖకరంపుఁ గథ వినిపింప
వలయువం తిష్పుడు పడియె నాపాల.

ద్వి. ఇతఁడు 'వినీసు'లో నెల్లరకంటె
నధికంబుగ నిరర్థకాలాపములను
వృథవచించుచునుండు; వివరించి చూడ
గంపెడుపొల్లులోఁ గలిసి లోపలను
నింపుగా వరిగింజ లెందేని రెండు
గలవూడ్చి- నితని వాక్యంబులలోనఁ
గలుగును యుక్తియుక్తము లైనవియును,
కనుఁగొన వానిని దినమెల్లఁ బట్టు;
కనుగల్గి శోధించి కనుఁగొంటిమేని,
పడినశ్రమమునకుఁ బ్రతిఫల మింత
పడయంగఁ జాలము వాస్తవముగను.

ద్వి. తనచేయు నుపదేశమునుబట్టి నడుచు
కొనువాఁడు దేవుఁడే యని చెప్పవచ్చు;
నేనుపదేశించు నీతులఁ గ్రమము
గా నాచరింపంగఁ గలవారిలోన
నొక్కఁ డై నయి యైన నుండుటకంటెఁ
జక్కనిసద్ధర్మ సమితిని నేను
గరమును సులభంబుగా నన్యజనుల
కిరువదిమందికి నెఱిఁగింపఁ గలను.

*　　*　　*　　*

స్వీయచరిత్రము

నన్నును నాగ్రాంథములను దూషించుటకయి వేంకటరత్నము పంతులవారు 'హాస్యవర్ధని'యని పేరుపెట్టి యొకపత్రికను బైలుదేఱదీయఁగా నేనును దానికి విరోధముగా హాస్యసంజీవని యని పేరుపెట్టి మఱియొక పత్రికను బైలుదేఱఁదీసితిని. ఇట్లు మూ యిరువురకును వాగ్యుద్ధము నడచుచున్నకాలములో పంతులవారు శివశంకర పాండ్యాగారి పేరుపెట్టి తమవిగ్రహతంత్రమునకు గ్రాసినటిప్పణములో శివశంకరపాండ్యాగా రింగ్లీషున పీఠిక గ్రాసి దానిలో ముద్రచితమయిన విగ్రహతంత్రము పంతులవారి విగ్రహము ననుసరించి యెడమచేతి గ్రాఁతగా గ్రాయఁబడినట్లు నుడివిరి. దానిపైని నేనును కినుక పొడమినవాఁడ నయి కొక్కొండ వేంకటరత్నకవికృత విగ్రహతంత్ర విమర్శనమును 'గుణాగుణ ప్రదర్శనీసమాజకు'డను పేరితో గ్రాసి ప్రకటింప నారంభించితిని. చూచినవా రెల్లరు నేనే గ్రాసితినని గ్రహింప దానిపైలి కచ్చెరుపడసాగిరి. మొదటఁ బత్రికలోఁ బ్రకటింపఁబడిన మొదటి యెనిమిది పుటలను జదివి రంగయ్యశెట్టిగారు 1876-వ సం॥ అక్టోబరు 27-వ తేదిని నాకిట్లు గ్రాసిరి—

"The article about the 'Pandya's Notes' in your journal has given me immense pleasure. I read and re-read it with great interest. It is an excellent criticism excellently expressed."

(పాండ్యాగారి టిప్పణమునుగూర్చిన మీపత్రికలోని వ్యాసము నా కత్యంత సంతోషమును గలిగించినది. నేను దానిని చదివి యత్యాసక్తితో మరల చదివితిని. అది దివ్యముగా తెలుపఁబడిన దివ్యమైన విమర్శనము).

నేను దీనిని పెద్ద పుస్తకముగా గ్రాసి ప్రకటించియుండును గాని పంతులవారు మొదటి యెనిమిదిపుటలను జదువఁగానే తన్ను యెఱుకలేకయే పాండ్యాగా రామాటలను వ్రాసిరి గాన క్షమించి విమర్శనమును మానవలసినదని నాపేర సుహృద్భావముతో గ్రాసి

నందున నేను మొదట నుద్దేశించుకొన్నట్లు వ్రాయ కక్కడక్కడ కొన్ని భాగములను మాత్రమే విమర్శించి సంక్షేపించి ముగించితిని. నావ్రాఁతయొక్కయు విమర్శనముయొక్కయు రీతిని జూపుట కయి యుపోద్ఘాతమును కథా విమర్శనములో నొకభాగమును మాత్ర మిందు బొందుపఱుచుచున్నాను—

"కొన్నిదినములక్రిందటఁ జెన్నపురిలో బ్రహ్మశ్రీ మహారాజశ్రీ రా. శివశంకర పాండ్యా, బీ. ఏ. గారి పేరిటఁ బ్రకటింపఁబడిన బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నముపంతులవారి విగ్రహతంత్ర టిప్పణ పుస్తక మొక్కటి నాలోచనగోచరంబయి, చేకొనిచూచునప్పు డది మన్ననంబు నద్భుత ప్రమోదంబులపాలుచేయుటయె కాక తన మీఁద విమర్శనమును వ్రాయఁబురికొల్పి, నాస్వాంతము నెంతయుఁ బీడింపఁజొచ్చినది. నేనును దాని నిర్బంధమును మానుపుకోఁజాల కెట్ట కేల కాపని కొకొంటిని. లోకములో నిష్పక్షపాతియగు విమర్శకునకు గుణబాహుళ్యముగల కృతుల విమర్శించుటయే మిగుల వ్యసనకర మైన పనిగానుండును. అట్టి మహాకావ్యముల విషయములోనే యట్లుం డుననఁగాఁ గుమ్మరావములో నిత్తడిముంతలకొఱకు వెదకునట్లు గుణలేశములనేనిం గనిపెట్ట బహుప్రయాసముతో వెదకఁదగిన యీ విగ్రహతంత్రమువంటి పుస్తకముల విమర్శకుం బూనుకొనుటకంటెఁ జింతాకరమయిన పని నాబోంట్లకు వేఱొక్కటి కనుపట్టకపోవుట వాస్తవమేయైనను, లోకప్రయోజనమును, న్యాయమును, పలువిధముల మాటిమాటికిఁ బ్రేరేప, విధిలేక యిట్టి పాడుపనికి నేను మొట్ట మొదటఁ జొరవలసివచ్చెఁగదాయని స్వాంతంబున నెంతయుఁ జింతిల్లు చున్నాఁడను. అయిన నిప్పుడు నాచేయు విమర్శనమునందు న్యాయ ముగాఁ బూర్వోక్త విమర్శనీయ గ్రంథము కోరునది యంతయు వ్రాయు నాకలమును సాగనీయక, న్యాయముయొక్క కాఠిన్యమును

గొంతవఱకు దయారసంబు పెంపున మార్దవపఱిచి, గ్రంథమునంతను మొదలంటఁగదలింపక స్థాళీపులాకన్యాయముగా నందందుఁ గొంచెము కొంచెముగాఁ బట్టి చూచుచు, మృదువుగ నా యభిప్రాయము నీయ నిశ్చయించినాఁడను. నిర్దాక్షిణ్యముతో గ్రంథమునంతను విమర్శించు నెడ నీతిచంద్రిక విగ్రహతంత్రములవంటి పొత్తము లయిదు నిండుట యనివార్యమే యయినను, కాలము చాలకయు మనసుగొలుపకయు నట్లు చేయనొల్లక కరము సంగ్రహ పఱుపనెఁచిన నా చాంచల్యము నకు గుణ గ్రహణపారీణులందఱు మన్నింతురని వినయముతోఁ బ్రార్థించుచున్నాను. మఱియు నీగ్రంథవిమర్శనమునకుంజొరకముండే వేంకట రత్నము పంతులుగారియందుఁ గాని తచ్ఛిష్యులగు శివశంకర పాండ్యగారియందుఁగాని నాకేవిధమైన ద్వేషమును లేదనియు విమర్శ నీయగ్రంథమునందు గుణములే వేనిఁ గానిపించినచో నట్టిగుణములు సహితము దీనికడపట లిఖియించెదననియుం గూడ విన్నవించు చున్నాను."

'ఆవలఁ గొంతదూరము సాగిన వెనుకఁ జిత్రవర్ణనిపాలనున్న కీరమొకఁడు దుర్జనునితోడఁగూడి పోఁగూడ'దని చూపుటకై తన స్వామితోఁ జెప్పిన కథను దెనిఁగించుచున్నా మనుకొని, పంతులవారు తలయుందోఁకయు లేకుండ వెట్టివ్రాఁతను వ్రాసిరి. దానివలనఁబంతుల వారికి సంస్కృతవాసనయేని లేదని తెలియవచ్చుటయే కాక వారికిం గల బుద్ధికౌశలముగూడ బట్టబయలగుచున్నది. ఆకథ యేదనఁగా:-

"దేవ వర్తకవార్తా మపి కథయామి ఏకదా సర్వపక్షిణో భగవతోగరుడస్య యాత్రాప్రసంగేన సముద్రతీరం చలితాః తత్ర కాకేన సహ సవర్తక శ్చలితః, అథగచ్ఛతోగోపస్య శిరస్థినతదధిభాండా ధివారంవారం తేన కాకేన ఖాద్యతే తతో యావదసౌ దధిభాండం భూమ్యానిధా యోర్ధ్వ మవలోకతే తావ త్తేన కాకవర్తకౌ దృష్ట్వా

తత స్తేనఖేదితః-కాకః పలాయితః- వర్తక స్స్వభావనిరపరాధో మంద గతి స్తేన ప్రాప్తో వ్యాపాదితః" అనునది.

సంస్కృతమున వర్తకశబ్దమునకు 'బేహారి' యనునర్థము మృగ్యమగుటయు, 'కోయష్టిక స్టిట్టిభకో వర్తకో వర్తికాదయః' అను నమర నిఘంటువునుబట్టి 'వెలిచెప్పిట్ట' యను నర్థము సుప్రసిద్ధ మగుటయు నటుండగా నీమహాపండితులవారు పయికథ నిందు క్రింద బొంసుపఱచినరీతిం దెనిఁగించి తమ యజ్ఞతను లోకమున కంతకు వెల్లడించుకొనిరి.

'మఱియు వర్తకునికథ వినుము వినుఁడు. తొల్లి పిట్టలెల్ల భగవంతుఁడగు గరుత్మంతుని యాత్రాకౌతుకంబునం బారావారతీరంబుఁ జేరఁబోతె. అప్పు డొక కాకముతోడఁగూడ నొక బేహారి బయలు వెడలె. పిమ్మట నామార్గమునఁ బల్లంతట గొల్లఁడొకఁడు గొంగళిఁ గప్పికొని తలమోఁదిచుట్టకుదురుపైఁ గుదిరిక గుదరఁ బెరుగుకుండఁ బదిలపఱిచికొని చనుచుండెను. ఆ భాండములోని దధి వేమా ఱా పలుగాకికాకి యుక్కున మెక్కసాగెను. అల్లన నాగొల్ల తనతల మోఁది పెరుగుకడవ దిగువదించి మోఁద వీక్షించి లక్షించి రాయి యువ్వ ధ్వాంక్షం బాఱాతితాఁకుడువడ కురువడి నూడనిఁబాడెను. అవ్వణిజుండు స్వభావనిరపరాధుండగుట నిర్భీకుండై సమాగతుండై యాబాలిశాభీరునిచేతఁ జిక్కి యుక్కటి చక్కాడంబడె.'

"తొల్లి పక్షులెల్ల గరుత్మంతునిఁ జూచుటకుఁ బోవునప్పుడు 'బేహారి' కూడ, బయలు వెడలనేల? బేహారి కాకముతోడఁ గూడ నేగుట యెట్లు పొసఁగును? ఆ త్రోవఁ బట్టుకొనిపోవుచున్న గొల్లవాఁ తలమోఁది పెరుగుకుండలోని దధిని కాకము భక్షింపఁగా వాఁడా త్రోవను జనుచున్న వణిజుని నిష్కారణముగా నేల చంపును? ఎందున కట్లు యీకథ యిచ్చటఁ జెప్పఁబడెనో యాయుద్దేశమును నెఱి వేఱి

లేదు. ఇచ్చుట దుర్మార్గునితో నెవ్వఁడును జనను లేదు. చనినందుచేత వచ్చిన హానియును లేదు. 'పృష్ఠతాడనా ద్దంతభంగ' యన్నట్లు తన పెరుగు కాకి తిన్నదను (పంతులవారి) హేతువును బట్టి గ్రహచారము చాలక యీదారిని నడవఁ బట్టస్థించిన నిరపరాధియగు వ్యర్థకునిఁ జంప నొడిగట్టినట్టి మహాపుణ్యాఁడు నిజముగాఁ గాకి పెరుగు భక్షిం పకున్నను నెవ్వని నైనఁ జంపవచ్చును. ఇంతకంటెఁ గాకిని గొట్టి విస రినరాయి తగిలి వ్యర్థకుఁడు మృతుఁ డయ్యెనన్నను యుక్తిసహిత ముగానుండును. పంతులవారి సంస్కృతజ్ఞానశూన్యత నొక్క యీ గ్రంథమే కాదు, శివశంకరపాండ్యగారు సహస్రముఖములఁ గొనియాడిన వారి పత్రికారత్నమును బ్రతిమాసముం దాను బయలువెడలి నపుడెల్లఁ దాటికాయలంతలేసి యక్కరములతో శక్తివంచన లేక లోకమునకెల్లఁ జాటి చెప్పుచున్నది. పత్రికాముఖమ్మున "శ్రీయాంధ్రభాషాసంజీవని" యని నిమ్మకాయలంతలేసి యక్కరములతో ముద్రింపఁబడియున్నది. అందు 'శ్రీ' యనునది విశేష్యమా? విశేషణమా? విశేష్యమైనయెడల నర్థమేమి? విశేషణమైనచో శుద్ధసంస్కృత సమాసమున 'శ్రీ+ఆంధ్ర = శ్రీయాంధ్ర' యని తెలుఁగు సంధి యెట్లు వచ్చినది?"

ఇట్లు కొంతదూరము వ్రాసి కడపట "పంతులవారి వచన గ్రంథములలో నిది మొదటిది కాఁబట్టియే దీనియందిట్టి పొరపాటులు మెండుగఁ బడియుండును. తరువాత వీరు వ్రాయుచువచ్చు సంజీవని శైలి యీ పుస్తకము శైలికంటెఁ బెక్కు మడుంగులు మిన్నగానున్నది. అందుచేత వీర లలవాటువలనఁ గ్రమక్రమముగా వృద్ధి నొందుచున్నట్లు తోఁచుచున్నది. కాఁబట్టి వీరింతటితోనే నిరుత్సాహులు గాక, మఱియుఁ దెలుఁగున వచనకావ్యములను వ్రాయఁబ్రయత్నింతురని వారి నత్యంతముఁ బ్రార్థించుచున్నాను. 'పండిన వృక్ష

మునకే 'ఆంధ్రకవితరంగిణి' లన్నట్లు, పుస్తకముల వ్రాయువారికే విమర్శనమును రాళ్లు తాకును. అయిన నవి మొదలఁ గొంత నోపి గలిగించియు గ్రంథకర్తను గాలక్రమమున గట్టివానిం గావించుటయే కాక యాతని మహోన్నతుఁ జేసి విమర్శనములగుచి కందనివానిగాఁ జేయును." అను నిట్టి వాక్యములతో విమర్శనమును ముగించితిని. తప్పులకేమి యెన్ని యైనను పట్టవచ్చును. లోకములో నెవ్వరును సర్వజ్ఞులు కాఁజాలరు. ఎంతటి విద్వాంసులు చేసిన పుస్తకములలోను తప్పులుండవచ్చును. వెనకి విమర్శించువా రున్నచో నా పుస్తకముల లోను తెలిసియు తెలియకయుఁ జేసిన తప్పులు కుప్పలుగా నుండవచ్చును. "తప్పు లెన్నువారు తండోపతండంబు, లుర్వి జనుల కెల్ల నుండుఁ దప్పు, తప్పు లెన్నువారు తమ తప్పు లెఱుఁగరు" అన్న వేమన యొక్క సత్యోక్తి యందఱు నెఱిఁగినదే కదా? కొందఱి కవిత్వము కఠినముగాను శ్రుతికటువుగాను నుండవచ్చును; కొందఱిది మృదువుగాను శ్రావ్యముగాను నుండవచ్చును. పంతులవా రిటీవలఁ జేసిన కావ్యములలో తమ స్వభావపదాన్వయ కాఠిన్యమును మానివేసి తొంటి యభిప్రాయము మాఱుటచేతఁ గాఁబోలును సాధ్యమైనంత వఱకు మృదుపదఘటితమయిన సులభశైలి ననుసరించుచు వచ్చిరి. వార్తాపత్రికలను గూడఁ గఠినమైన గ్రాంథికశైలినే వ్రాయవలెనని వాదించిన వీరే నేనొకసారి చెన్నపురి రాజకీయకళాశాలలోని యాంధ్రభాషాభివర్ధనీ సమాజముయొక్క సాంవత్సరికోత్సవ సమయమున నగ్రాసనాధిపత్యము వహింపఁ దటస్థించిన తఱిని తమ యుపన్యాసములో పుస్తకరచనము నాదానివలె సుగమముగా నుండవలె నిశ్లాఘించినప్పుడు నా కత్యంతాశ్చర్యము కలిగినది.

1875-వ సంవత్సరమునందు కాళిదాసుని యభిజ్ఞానశాకుంతల నాటకమును తెనిఁగింపవలెనని తలఁచి కలకత్తా బొంబాయి మొద

లైన బహుస్థలములనుండి ముద్రితపు స్తకములను రాజమహేంద్రవర
ములోని యొక పండితునియొద్ద లిఖితపు స్తకమును సంపాదించి చదు
వనారంభింపఁగా నొకదానిలో నున్నట్లొకదానిలో నుండక శ్లోకము
లలో పాఠభేదము లుండుటయేకాక కలకత్తాప్రతిలో తక్కినప్రతుల
లో లేని క్రొత్తశ్లోకములు సహితము కొన్ని కానఁబడెను. అన్ని
ప్రతులను దగ్గఱ నుంచుకొని చదువుచు, పాఠభేదము లున్నప్పుడు
దేనిలోని పాఠము సమంజసముగా నున్నదని నాబుద్ధికి తోఁచినదో
దాని ననుసరించుచు సరసముగా నున్నవని తోఁచిన క్రొత్తశ్లోకము
లను గైకొనుచు రెండంకములు తెలిఁగించి 1876-వ సంవత్సరము
నందు వివేకవర్ధనిలోఁ బ్రకటించితిని. విశాఖపట్టణములోని పరవస్తు
వేంకటరంగాచార్యులయ్యవారలంగారు శాకుంతలమునంతను దెనిఁగిం
చిరనియు, అది విశాఖపట్టణములోని సకల విద్యాభివర్ధనీపత్రికలోఁ
బ్రకటింపఁ బడుచున్నదనియు విని నే నాపత్రికను దెప్పించి చదువుచు
వారిది ముగిసిన తరువాత పూర్ణముగా చదివి యావశ్యక మైనచో
నాది పూర్తిచేయవలెనని నా భాషాంతరమును నిలిపివేసితిని. వారును
రెండంకములు మాత్రమే యందు ప్రకటించి నిలిపివేసిరి. వారి పుస్త
కమును సాంతముగాఁ జదివినపిమ్మట నా పుస్తకమును పూర్తి చేయ
వలెనని, నాటకశేషమును రచింపక నేను నిలిపివేసినట్లే నా పుస్తక
ము ప్రకటింపఁబడినపిమ్మట తమది ప్రకటింపవలెనని వారును నిలిపి
యుందురు. నే నెంతకాలము ప్రతీక్షించినను వారి పుస్తకము ప్రక
టింపఁబడుజాడ కానరాకపోయెను. ఇంతలో శాకుంతల నాటకము
తెలుఁగులిపిలో చెన్నపురిలో ముద్రింపఁబడినందున నేనా ప్రతిని
దెప్పించుకొంటిని. అంతట నేను విదేశపుపత్రికల నొకమూలఁ బడ్డవై
చెన్నపురిప్రతి ననుసరించియే మిగతభాగమును భాషాంతరీకరించి
1883-వ సంవత్సరమునందు పుస్తకరూపమునఁ బ్రకటించితిని.

"కావ్యేషునాటకం రమ్యం నాటకేషుశకుంతలా"యని మనపూర్వులు నాటకములలో నెల్ల శాకుంతలనాటక మత్యంత రమణీయమైన దని చెప్పియున్నారు. అంతటి రమణీయమైన నాటకరాజము నంత రసవంతముగాఁ దెలిఁగించుటకు నావంటి యల్పుఁడు సమర్థుఁడు కాఁజాలఁడని నే నెఱుఁగకుండినవాఁడను గాను. అట్లయ్యును తప్పిపోయినను కాళిదాసునివంటి మహాకవియొక్క యుత్తమ నాటకరచన యందే తప్పిపోవలయునన్న బుద్ధిచాపల్యమును మరలించుకోలేక దీని యాంధ్రీకరణమునకుఁ బూని నాచేత నైన ట్లైట్లో దీని నిర్వహింపఁగ లిగినాఁడను. నాపుస్తకమును జదివినవా రాకాలమున నా భాషాంతర ము మనోహరముగా నున్నదనియే చెప్పుచు వచ్చిరి. వా రట్లనుటకు నామీఁది యాదరణమే కారణ మయియుండ వచ్చును. ఇది యొక సారి ప్రథమశౌస్త్రపరీక్షకుఁ బఠనీయగ్రంథముగా సహితము నిర్ణ యింపఁబడెను. నాటకసమాజములవారు దీనిని బహుస్థలములయం దుఁ బ్రదర్శించిరి. నేను దీనిని రచించినతరువాత దాఁదాపుగాఁబదేం డ్లకు దీనికంటె నెక్కువమనోహరముగా నుండవలెనని క్రైస్తవ కళా శాలాపండితులగు రాయదుర్గము నరసయ్యశాస్త్రిగారు శాకుంతల మును మరలఁ దెలిఁగించిరి; ఈ రెంటికంటెను నధికరమ్యముగా నుండ వలెనని రెండుమూఁడేండ్ల తరువాత చెన్నపురి క్రైస్తవ కళాశాలా సంస్కృతపండితులగు వేదము వేంకటరాయశాస్త్రిగారు వెండియుఁ దెలిఁగించిరి; తరువాత మఱి రెండేండ్లు తాళి మూటికంటెను ముద్దుగా నుండవలెనని దాసు శ్రీరామ పండితులవా రింకొక భా షాంతరము చేసిరి; ఇవన్నియు నిట్లుండఁగా నన్నిటిని మించి యత్యం హృద్యముగా నుండవలెనని మఱి యెనిమిదేండ్లకనఁగా నేను భాషాం తరీకరించిన యిరువదేండ్లకు తరువాత వడ్డాది సుబ్బారాయుడుగారు వేరొకభాషాంతరము చేసిరి. నాభాషాంతరము గూఢపదములను

ప్రౌఢాన్వయములను లేనిదయి పామరులును గ్రహించునట్లుగా తేట తెల్లమయి యుండును. తక్కినవారి భాషాంతరములు కఠినపద భూయిష్ఠములయి ప్రౌఢతరాన్వయ విశిష్టములయి పండితజన గ్రాహ్యములు గా నుండును. అయినను సామాన్యజనులు మాత్రము నా పుస్తకమునే యెక్కువగా జదువుచు నిప్పటికిని సమాదరము చూపుచున్నారు. అందుచేత నా పుస్తకము పెక్కు తడవలు ముద్రింప బడవలసినదయ్యెను. నా భాషాంతరీకరణరీతిని జూపుటకు నా శాకుంతలములోని పద్యములను గొన్నిటి నిచ్చట నుదాహరించుచున్నాను.

ఉ. చల్లనివై శ్రమం బడఁపఁజాలిన తామరపాకు వీవనల్
మెల్లన గొంచు వీచుమనో మిక్కిలిశీతలమైనవాయువుల్?
సల్లలితారుణాబ్జసదృశంబగు నీచరణద్వయంబు నో
పల్లవపాణి! నాతొడలపై నిడి హాయిగఁ బట్టువాఁడనో?

చ. ఎవతె జలంబు మీకిడక యెన్నఁడుఁ ద్రాగదు తాను ముందుగా
నెవరితె ప్రేమచేఁ జదువ దీప్తితభూషణయయ్యు మీచిగు
ల్లైవతెకు మీరు తొల్తనన లెత్తుట కన్నులపండువగాఁగనుండు నా
ప్రవిమలగాత్రి యేగుఁ బతిపజ్జకు నంద ననుజ్ఞ యీయరే!

ఉ. కొందలమందె డెందము శకుంతల తానిపు డేగునం చయో!
క్రందుగ బాష్పరోధమునఁ గంఠమునుం జెడె దృష్టి మాంద్యముం
బొందె నొకింతపెంచినతపోధనులే యిటుకుంద నెంతగాఁ
గుందుదురో తమంతఁగనుకూఁతులఁ బాయుగృహస్థ లక్కటా!

ఉ. మమ్మల సత్తపోధనుల మాన్యభవత్కులమున్ స్వబంధులన్
సమ్మతివేఁడ మీమె యెటొ సల్పిన నీపయికూర్మి నెంచి మా
కొమ్మను నేలుకొమ్ము సరికొమ్మలతో సమగౌరవంబునన్
బిమ్మటిదెల్ల భాగ్యమగుఁ బేరొకనా దది యింతిబంధువుల్.

చ. గురులకు సేవఁజేయు మనుగుంగతిఁ జూడుము నీసపత్నులక్
వరుఁ డలుక న్వహించినను భర్తృనిరుద్ధవు గాకు మీసునక్
పరిజనులంపుఁ జూపుము కృపం గడుఁ బొందకు భాగ్యగర్వముక్
తిరిగిన నిట్లుకాంతురు సతీత్వము కాంతలు నింద్య లొండుచోన్.

శాకుంతలనాటకమును తెనిఁగించినతరువాత భవభూతి విరచితమైన యుత్తరరామచరిత్రమును తెలిఁగింపఁ దలఁచితిని గాని దానిని నామిత్రులైన వావిలాల వాసుదేవశాస్త్రిగారు తాము తెనిఁగించెద మని చెప్పినందున దానిని మానివేసితిని. నేను తరువాత తెనిఁగించిన సంస్కృతనాటకము కాళిదాసపరిణీతమైన మాళవికాగ్నిమిత్రము. ఇది రత్నావళివలెనే నాటిక యయి బహువిషయములయందు దానిని బోలియుండును. దీనిని 1885-వ సంవత్సరమునందు నేను ముద్రింపించి ప్రకటించి, కృష్ణమిశ్రవిరచితమైన ప్రబోధచంద్రోదయమును దెనిఁగింప నారంభించి పరిథమాంకమును వివేకవర్ధనిలోఁ బ్రచురించితిని. శైలిని జూపుటకయి మాళవికాగ్నిమిత్రములోనుండి రెండుమూఁడు పద్యముల నిం దుదాహరించి తరువాత ప్రబోధచంద్రోదయనాటకమునకు వచ్చెదను.

ఉ. కొందఱు విద్య నన్యులకుఁ గోవిదులయ్యును నేర్పలే రిలన్;
గొందఱు బోధచేయుమరు గొప్పఁగఁగొంచెమెతామునేర్చియున్;
బొందుగ రెండిటం దెలివిఁ బొంది వెలింగెడు బుద్ధిశాలులే
యెందును నగ్రగణ్యు లని యెన్నిక గాంతురు శిక్షకాళిలోన్.

చ. తరుణులు వేడ్కతోఁ బ్రథమదర్శనకాలమునందుఁ దద్దయుం
బురుషులరూపము ల్మనయనము ల్మనియంగను జూడఁగోరియున్
ధరఁ దరళాయతాక్షులు మనఃప్రియులం దిలకించుపట్టులన్
గరమును విప్పి కన్గొనరు గాఁ గనుదమ్ములనిండ నెప్పుడున్.

గీ. సర్వమును బ్రాంతదని యెందు సాదు గాదు;
క్రొత్తదనియె కావ్యమునకుఁ గొఱఁతరాదు;
యోగ్యులు గ్రహింతు రారసి యుత్తమంబు;
మూఢుఁ డన్యులనే నమ్మి బుద్ధి లేక.

1885-వ సంవత్సరమునం దారంభించి యప్పటికి నిలిపివేసిన ప్రబోధచంద్రోదయ నాటకమును మరల నందుకొని చింతామణి మాసపత్రికయందుఁ గొంత కొంతగాఁ బ్రకటించి 1891-వ సంవత్సరమునందు పుస్తకరూపమున ముద్రింపించితిని. ఇది యద్వైతమత సిద్ధాంతమును బ్రతిపాదించుటకయి చేయఁబడిన వేదాంతనాటకము. ఇందు వివేకునకును మహామోహునకును పోరాటము జరగి కడపట వివేకునకు జయము కలిగినట్లు వర్ణింపఁబడినది. ఇందలి పాత్రానుగుణముగా కొన్నిపద్యములు నా సామాన్య సులభశైలిని కాక యీ ప్రకరణపు చందమున కఠినశైలిని రచియింపఁబడినవి.

ఉ. ఈ నిశితోగ్రఖడ్గ వినికృత్తభవద్గళనాళికోచ్చల
త్ఫేనిల బుద్బుదౌఘయుత భీకర శోణిత భూరిధారలన్
నే నిడె తృప్తిచేసెద వినిశ్చలభక్తిని దుర్గకిప్డు శ్రీ
డానినదోల్లసద్డమరుధాంకరణాగత భూతవర్గకున్.

మ. ప్రచురోద్ధూత రజశ్ఛటానుమిత శుంభద్ధ్యాన ధావత్ఫురా
గ్రచమేష త్పరిచుంబితోర్వ్యపరిభాగంబుల్ మహావాహముల్
ప్రచలన్మందర మధ్యమాన జలధిధ్వానోగ్ర ఘోషంబుగా
నుచితప్రౌఢిని వ్యోమమార్గమున నోహో! తేరుగొంపోయెడున్.

శా. ధారాయంత్రపతజ్జలోదిత నితాంతధ్వాన సంయుక్తముల్
నీరేజారికరప్రభాధవళముల్ చెల్వొందు సౌధాగ్రముల్
భూరిప్రేక్ష్యము లై శరద్ధవళ జీమూతాంతరాజత్తటి
చ్ఛ్రీరమ్యంబు లవే పతాక లెసఁగుం జిత్రద్యుతి న్నేడలన్.

అందుచేత౦ గొంద ఱసూయాపరు లీపద్యములే నావికావనియు నంది మల్లయ్య, ఘంట సింగయ్యకవుల గ్రంథములోనుండి తీసికొన౦ బడిన వనియు పరివాదము వేసిరి. ఎఱు౦గనివారు నిజమేమో యని సం దేహపడ౦జొచ్చిరి. పయి యిరువురు కవులును ప్రిబోధచంద్రో దయ నాటకకథను గైకొని పద్యకావ్యము నొకదానిని రచియించి యుండిరి. నేను దానిని ముద్రించి ప్రికటించిన తరువాత నితరులు సత్యము నెఱిం గి యడుగుచు రా౦గా పూర్వ మపవాదములు వేసిన యసూయాగ్ర స్తపండితులు సిగ్గుపడి మౌనముధరించి యూరకుండిరి. నేను ప్రిబోధచందోదయ నాటకమును ప్రిచురించినతరువాత వడ్డాది సుబ్బారాయ౦డుగారు తమ ప్రిబోధచందోదయనాటకమును ప్రికటించిరి. ఇట్లు తమది ప్రికటింపక పూర్వమును నాపుస్తకము ప్రికటింప౦బడిన తరువాతను తాము చేసిన గీతపద్యము నొకదానిని దానికిసరియైన నాపద్యమును తమమిత్రులకు౦ బంపి తమదే మంచి దయినట్లు వారివలన నభిప్రియములను బడసి సుబ్బారాయ౦డుగారు వాని నొక పత్రికలో ప్రకటింపించిరి. అందుమీ౦ద వా్రి పుస్తకము బయల౦బడ౦గానే వివాదము లారంభమయినాపుస్తకమును దానితో౦ బోల్చుచు విమర్శనములు బైలుదేఱసాగినవి. ఒకరు వ్రాసినపద్యము ను జూచి మఱియొక రాపద్యమునకంటె రమ్యముగా మఱియొకపద్య మును వ్రాయవచ్చును. ఎవరిపుస్తకము వారి కితరులదానికంటె నధి కరమణీయముగ కన౦బడుటయు స్వాభావికమే. అయినను నాపుస్తక మునకే యధికవ్యాప్తి కలిగియున్న దని నే ననుకొను చున్నాను. నా ప్రబోధచంద్రోదయమునుండి మఱి మూడు పద్యముల నిందు౦ జూపుచున్నాను.

ఉ. సుందరమందిరంబులును సోయగపుంజివరాండ్రు షట్పదా
వృందరవోల్లసల్లతలు మల్లెలతావులనొప్పు గొడ్పులున్

జంపుఁరుతోడిరేలు నెట నాకు నమోఘబలంబులౌట గె
ల్పొందఁగ నవ్వివేకుఁ డెటులుండుఁ? బ్రబోధుఁడు నెట్లుపుట్టెడున్?
చ. కలదఁట యాత్మ యొక్కటి జగంబున దేహాముకంబె వేఱుగా!
ఫలమది మీఁదఁ గాంచునఁట భద్రముగాఁ బరలోకమం దహా!
వలవని యీదురాశయు నభస్తరరాజము పూచి స్వాదుస
త్ఫలముల నిచ్చునన్ భ్రమమువంటిది కాదె తలంచి చూడఁగన్!
ఉ. దారిని బాంధు లేటివఱుదం దరుకాండము లాకసంబునన్
వారిదముల్ సముద్రమున నావికులున్ వడిఁగూడి పాయున
ట్లార్యయుఁ దల్లిదండ్రులును నాత్మజులున్ సఖులున్ సహోదరుల్
చేరుచుఁ బాయుచుండు టిది సిద్ధము ప్రాజ్ఞుల కేడ శోకముల్?

ఈపుస్తకమునకుఁ బూర్వమునసే యొకనాటకసమాజమువారు తా మాడుటకయి ప్రహ్లాదునికథను నాటకముగా వ్రాసిపెట్టుమని నన్నడుగఁగా 1885-వసంవత్సరమునం దత్యల్పకాలమున ప్రహ్లాదనాటక కమును వ్రాసి ముద్రింపించితిని. సంఘదురాచార సంస్కరణమును పరిశుద్ధమతధర్మ ప్రకటీకరణమును నామనస్సు నెప్పుడును బాయ కుండును గాన నే నీపుస్తకము జేసినను దానిలో నవకాశ మున్నయెడల నే సందర్భమున నైనను వాని నించుక చొప్పించుచుందును. కాఁబట్టి యీపుస్తకమునందును వాని చిహ్నములు కానవచ్చును. ఇంపు నృసింహామూర్తి నోటఁ బలికించినమాటలను వినుఁడు.

సీ. శ్రీమహావిష్ణుండ సింహాముఖంబును
నరరూపమును దాల్చి కరుణతోడ
భక్తునిఁ గావంగ వచ్చితి నిచటకు
వినరయ్య జనులార! వీను లలర!
దుష్టనామము పెట్టి తులసిపేరులు దాల్చి
మ్లేచ్ఛమాత్రినె మీకు ముక్తి లేదు

నాపాదభక్తులై ననుఁ దృప్తిఁ జేయంగఁ
దలఁతు రేనియు మీరు తెలియ వినుఁడు
ముందుగా మీకలు భూతకోటులయందు
దయ గల్గి సత్యంబు తప్ప కెపుడు
కామాదుల జయించి కరుణాప్రపూర్ణులై
పరవంచనము లేక పరవనితల
తోడఁబుట్టువులట్లుఁ దోడిమానవులను
సోదరులట్లును జూచుకొనుచు
నీతిమార్గంబున నిత్యాదరముతోడ
మీరెల్ల నిరతంబు మెలఁగ వలయుఁ
జిత్తశుద్ధిలేని నేనచే నింతయు
ఫలము లేదు గాన భక్తితోడ
నన్నుఁ గొలుచుచుండి నాకుఁ దృప్తినొనర్చి
పనులు సలిపి ముక్తిపదవి గనుఁడు.

ఈ నాటకముతరువాతఁ జేయఁబడిన నాటకము రాగమంజరి. ఇది 'షెరిడన్' అను నింగ్లీషుకవిచే రచియింపఁబడిన "ష్యూయాన్నా" యనునాటకకథ ననుసరించి చేయఁబడినది. ఇందలి కథ మిక్కిలి రమ్యమయి యుండును. కథ యెంత మనోహరముగా నున్నను కొంచెము చిక్కుగా నుండుటచే సామాన్యజనులు దీనిని చక్కఁగా గ్రహించి పొందవలసినంత యానందమును బొందఁజాలరు. ఈ కిందిపద్యమును ద్విపదమును రాగమంజరిలోనివి.

ఉ. పుత్రిక లుబ్భవిల్లినను పోవును సౌఖ్యము కొంత తండ్రికిఁ
చిత్రము! శాంతి యుండ దిటుచిత్తములో క్షణకాల మేమియున్
ధాత్రిని నిర్వదేండ్లు కడఁదాఁటెడులోనను చెప్పుబుద్ధులఁ
బుత్రిక లిట్లు మీఱి కరము న్వోతగూర్తురు కన్నవారికిఁ.

ద్విపద. కాలమా! తొక్కలుగట్టుకొం చీవు
హేలాగతిని నిల్వ కెగసెద వంచు
నేకవి నినుఁ దొల్త నిలను వర్ణించె
నోకాని యాతఁ డీయుర్వీలోఁ దాను
బ్రియురాలి నెన్నఁడుఁ బెడఁబాయనట్టి
వయసువాఁ డయి యుండవచ్చు సత్యముగ.
దినమొక్కటేనియుఁ దిన్నగాఁ దాను
బెనుపొందువలపుతోఁ బ్రియురాలిఁ బాసి
విరహాగ్ని వేఁగినవెంగలి యెవఁడు
పరుగెత్తుదు వటంచుఁ బలుకును నిన్ను?

దీనిని రచించిన 1885-వ సంవత్సరమునందే భారత విరాట పర్వములోని దక్షిణగోగ్రహణకథను పద్యగద్యాత్మకముగా నైదంకముల నాటకముగా రచియించి ముద్రింపించినాఁడను. రాగ మంజరికథవలెఁ గాక యీకథకు మనవా రలవాటుపడి దీని నెక్కు-వయాదరముతో చదువుచు వచ్చిరి. దీనినుండి కొన్నిపద్యముల నిం దుదాహరించుచున్నాను.

మ. బక కిమ్మీర హిడింబముఖ్య దనుజవ్రాతంబు నెవ్వాఁడు మ
త్తకరీంద్రంబులఁద్రుంచుసింహముగతిన్ దాఁద్రుంచె, నెవ్వాఁడుయా
చకబంధూ భుజవీర్యసింధుని జరాసంధూ హతుం జేసె, నా
పకిటస్థేమునిఁ భీమునిం దలఁప నాపాణంబు భీతిల్లెడున్.

మ. లయ కాలాంతక భీషణాకృతిని లీల న్నీను సేనాటవిన్
రయమూరంగ శరార్చులం బొదివి తీవ్రపక్రియం గాల్చుచున్
భయదాస్త్రంబుల నవ్వీరాటుఁడు నినున్ దరోద్ధతిం దాక డ-
ద్దియుఁ బాణంబును మానమున్ రణమునం దక్కించుకోనేర్తువే?

చ. వనితరో! గ్రీష్మతాపమున వాడినపూసరమట్టులున్న యీ
తనువును దుఃఖవహ్ని నిటు తాపమునొందఁగఁ జేసెదేల? నె
మ్మనమునఁదాల్మిపూని యిఁకమానుము శోకము; నిన్నుఁజూచి నీ
తనయులు నేముఁ గుందెదము; ధైర్యమున న్మమునూఱడింపుమా!
ఉ. గోపకులార! చింతపడకుం డణుమాత్రము మీరు దీనికిన్;
తూఫు లవెన్ని మీయెడల దూఁతెనో వానికి నూఱురెట్లుగాఁ
దూఫులు వానిదేహమున దూర్చెదఁ, గార్చెద నెత్రుఁటేరులన్,
బాపెద మీపరాభవము, పంపెద నంతకుచెంతకు న్రిపున్.

రాజమహేంద్రవరమునందలి నాటకోజ్జీవక సమాజమువారు ప్రయోగించుటకయి హరిశ్చంద్రోపాఖ్యానమును నాటకరూపముగా కథను మార్పక వ్రాసియిండనికోరఁగా వారికోరిక ననుసరించి 1886-వ అవత్సరమునందు రెండుమూఁడు వారములలో నాలుగంకములు రచించితిని గాని వా రప్పుడు దానిని బ్రదర్శించుటకు వలనుపడనందున నంతటితో నిలిపితిని. తరువాత కాకినాడలోని యొకనాటక సమాజమువారు దానిని తా మాడుటకయి ప్రూ ర్తిచేసియిండని యడుగఁగా వారమునినములలోఁ బంచమాంకమునుగూడఁ జేసియిచ్చితిని. వారు దాని నాడినప్పుడు విశాలమైన నాటకశాలయంతయు చూడవచ్చిన జనులతోఁ గ్రిక్కిఱిసిపోయెను. చూచినవా రందఱును నాటకమును బహువిధముల శ్లాఘించిరి. ఈనాటకమును నేను మొదట వివేకవర్ధనిలోఁ బ్రకటించి 1889-వ సంవత్సరమునందు పుస్తకరూపమున ముద్రింపించితిని. ఈపుస్తకము వార్తాపత్రికలలోఁ బ్రశంసింపఁబడినది. హరిశ్చంద్రకథ సర్వజనప్రియమైనదిగానఁ బత్రికాధిపతులు గాక తది తరులును గొందఱు దీనివిషయమయి ప్రతికలకు వ్రాయఁ జొచ్చిరి. అట్టివారిలోఁ గొందఱు నాపుస్తకమును బ్రశంసించుటతోఁ దృప్తి నొందక, పోలికలకు దిగి నాపుస్తకమును శంకరకవిదానితోఁ బోల్చి,

నాదే శ్రేష్ఠమైనదని జోలికూనిన వాదములలోఁ బ్రవేశించిరి. ఒక పక్షమువారు చంద్రమతిని విక్రయింపఁజూపినప్పుడు శంకరకవిజెప్పిన

సీ. నిద్దంపు ననుమించుటద్దంబుఁ బ్రహసించు
ముఖమండలముగల మోహనాంగి
వెలిదమ్మితేకుల విభ్రమంబుల గెల్చు
కన్నులుగల కలకంఠకంఠిఁ
బూవుగుత్తులతోఁడఁ బోరాడనోపు
వక్షోజముల్గల మృగరాజమధ్యఁ
గొదమతుమ్మెదలకుఁ గొదఘటింపఁగఁజాలు
కుంతలంబులుగల గువనితంబఁ
బచ్చిపగడంపుదీఁగకు హెచ్చుఁజూపు
కెంపువాతెఱగల రాజకీరవాణిఁ
బ్రణుతిఁగాంచిన నాపాలిభాగ్యలక్ష్మి
విక్రయించెదఁ గొనరయ్య వేగ వచ్చి.

అనుపద్యమును, ఆసందర్భమున నేనుజెప్పిన

సీ. కలలోనన్నైన నవ్వులకైన నిసుమంత
బొంకియెఱుంగని పుణ్యశీల
తప్పుచేసినన్నైనఁ దన్నుదూతినన్నైనఁ
గోపించియెఱుఁగని గుణధురీణ
పెఱులను దనవారి నేఱుగాఁ జూడక
సమత నారయునట్టి సదయహృదయ
కానిమాటలు తన్నుఁ గలుషాత్ములాడినఁ
గలహింపనొల్లని గరితమిన్న
పరులసొమ్ము తృణంబుగ భావమందుఁ
దలఁచి యెప్పుడు వర్తించు ధన్యచరిత

{ చంద్రమతి నాదుభార్య నీసాధ్వీమణిని
విక్రయించెదఁ గొనరయ్య విబుధులార!

అను పద్యముతోడఁ బోల్చి, కులకాంతను విక్రయించున ప్పుడు వదన నయనములను కుచకచములను శంకరకవి వర్ణించుట సమ యోచితముగా నుండలే దనియు, సత్య శాంతాదిగుణములను నేను వర్ణించుట సమయోచితముగా నున్నదనియు వాదించిరి. రెండవ పక్షమువారు విక్రయమునకు తేఁబడినప్పుడు సౌందర్యవర్ణనమును జేయుటచేత కొనఁగోరువారి కధికాసక్తి గలుగును గాన శంకరకవి మార్గమే ప్రశస్తమయినదని వాదించిరి. ఇది యెవ్వరికిని ప్రయోజన కరముగాని శుష్కవాదము. నా కవిత్వ మెట్లున్నను, శంకరకవి కవి త్వము ప్రశస్తమయినదనుటకు సందేహము లేదు. నేనా పుస్తకమును గూడ దగ్గఱనుంచుకొనియే సత్యహరిశ్చంద్ర నాటకమును జేసితిని. నావి యిప్పటికాలపు టూహలౌటచేత శంకరకవియొక్క పూర్వకా లపు టూహలకంటెఁ గొన్ని విషయములలో భిన్నములుగా నుండుట యనివార్యము. నూతనకావ్య మెట్లున్నను బురాతన కావ్యమునం దెక్కువ యభిమాన ముండుట సర్వసాధారణము. ఈ విషయమయి కాళిదాసు తన మాళవికాగ్నిమిత్రమునందుఁ జెప్పినదానినే యీ క్రింది పద్యములో నేనీపుస్తకమునందుఁ జెప్పియున్నాను.

ఉ. పాఁతదియన్న కారణముఁ బట్టియె సర్వము మేల్మిఁజెందునే?
నూతనమన్న హేతువున న్యూనతఁజెందునె క్రొత్త వన్నియుఁ?
ఖ్యాతిగ నుత్తమ ల్గుణము నారసి మంచి గ్రహింతు రెప్పుడున్
బ్రౌఁతవె మంచివందు రవివర్మతఁ గేవల మూఢమానవుల్.

గుణ గ్రహణ పారీణులగు బుద్ధిమంతు లారసి గుణ మెందు న్నను గ్రహింతురుగాక! నా సత్యహరిశ్చంద్రనాటకమును సర్వకలాశా లవాసు ప్రథమశాస్త్రపరీక్షకుఁ బఠనీయగ్రంథముగా నిర్ణయించిరి.

పాఠశాలాపరీక్షకులు బోధనాభ్యసన పాఠశాలలు మొదలైనవానిలో బాఠము గాఁ బెట్టిరి; మహాజనులు తెలుఁగుదేశమునం దెల్లయెడలను మహాసక్తితోఁగొని చదువుచున్నారు. ఈ పుస్తక మీవఱి కాఱేడు తడవలు ముద్రింపఁబడినది. అందుచేత నేనీపుస్తకరచనయందు పడిన ప్రయాసము వ్యర్థముకాలేదని నమ్మినవాఁడ నయి యీ పుస్తకము నుండి గుణదోష నిర్ణయమునకుఁ దగినన్ని పద్యముల నిందుదాహరించుచున్నాను.

చ. పరసతులెల్లఁ దల్లులు స్వభావగుణంబులు ధర్మవర్తనల్
పరమ సుహృత్తు సూన్నృతము బంధుచయంబు జగజ్జనంబు స
త్కరుణ విభూషణంబు సముదంచిత శాంతత విత్త మట్టి యీ
నరపతి స్వప్నమందయిన నవ్వులకైనను కల్లలాడునే?

ఉ. రాజులు మున్ను వేఁటలకు రారె? మదించిన దుష్టజంతులన్
దేజముచూపి కానలను దీవ్రశరంబుల రూపుమాపరే?
యీ జననాథు లే యెడల నాశ్రిమభూములఁ జొచ్చి నీవలెఁ
నైజమదోద్ధతిఁ మునివనంబుల సాధుమృగాళిఁ గూల్చిరే?

చ. తడవుగఁ జిల్కలం బెనిచి దారుణలీలను గంధుఁబిల్లికిం
గడపట నప్పగించి చనుకైవడి, మమ్మిటు లింతకాలముఁ
గొడుకులకన్న నెక్కుడుగఁ గూరిమి నారసి మీర లిప్పు డీ
చెడుమునివాతఁదోర్చి చనఁజెల్లు నె నిర్దయవృత్తి నక్కటా!

సీ. తతహంస తూలికా తల్పంబుననుజేర్చు
మృదుతర దేహమీ యిది కుమార!
కమ్మసంపెఁగనూనె కడురాచిపెంచిన
ముంగురులా యివి ముద్దుకుట్టి!
నవరత్న మయభూషణంబులఁ బెనఁగొన్న
హస్తంబులా యివి యనుఁగుపట్టి!

చిటుగజ్జియలుమోగ జెలువొప్ప నడయాడు
చరణంబులా యివి వరకుమార!
నేలఁబొరలాడుచును బెనుధూళి బుసింగి
తాఁటిమాఁటుగఁ బడి చెల్వుతప్పి యున్న
నీదు కోమలాంగకము లీనేత్రిములను
గాంచి యె ట్లోర్తురా ననుగన్నతండ్రి!

చ. అకటకటా ! కుమార ! చతురబ్ధిపరీత మహీతలం బకం
టకముగ నేలినట్టి పరికటపరితిభుండగు చక్రివర్తిపు
త్రికునకు నీకుఁ బ్రేతవసుధాస్థలిలోపల మూఁడుమూళ్లనే
లకును ముహూర్తకాలము నలంతి స్వతంత్రిత లేకపోయెనే ?

ఉ. కానల నుంట నిష్ఫలముగాఁ జను నింద్రియ నిగ్రహంబు లే
దేని; మనుష్యుఁ డింట వసియించియు నిందియనిగ్రహం బొగిన్
దా నొసరించునేని, సతతంబును సత్ఫలమొందు; శాంతుఁడౌ
మానవుఁ డెందునున్న వినుమా యదె యాశ్రమరాజమాఁ జుమీ!

చ. ఒనరు గృహాది భోగములు యోగములే? వరితివృత్తి వేల్పు నిం
ధనములె యాధనంబులు? రణన్మణిభూషలు వేదఘోషలే ?
మొనసినపూవుఁదోఁటలు తపోధనవాటులె? రాజ్య మాజ్యమే ?
మునికి నివేల భూవిభవముల్ ? వెతపెట్టుఁగఁ గాక సాధ్యులఁ.

చ. తన కుపకారము ల్సలుపుదాతమెడం గరముం గృతఘ్నుఁడై
మని యతఁడొగ్గుచేసినను భూమిపయిం గడు డస్సి యాకట్ట
వనరుచుఁ జెట్టుచేరఁ జని బాగుగ నీడను విశ్రమించి పం
డ్లనుదిని యమ్మహీజ మొకటం బెగఁగొట్టుకిరాతుఁ బోలఁడే ?

చ. వినుము ధనంబు భీరులను వీరులఁగాఁగను దోఁపఁ జేసెడుఁ
ఘనతర బుద్ధిమంతులుగఁ గన్పడఁ జేయును బుద్ధిహీనులఁ

బనుపడఁ దోఁపఁజేయు గుణవంతులఁగా గుణహీనుల న్నదా
జనులను మోసపుచ్చి ధనసంపద చిత్తము మత్తుగొల్పెడున్.

ఉ. నీతికి హేమభూషణ మణిప్రికరంబుల వన్నెరా దిలన్
నీతికి వన్నెపోదు ధరణిన్ వెలమాలిన చింపిగుడ్డలన్
నీతికి గౌరవం బెపుడు నిల్చుఁ జుమీ సహజంబుగానె వి
ఖ్యాతిగ నీతివర్తనము నందఱు మానక యుండఁగా వలెన్.

1889-వ సంవత్సరమునందు నేను 'తిర్యగ్విద్వన్మహాసభ' 'మహారణ్యాపురాధిపత్యము' అను రెండు పుస్తకములను జేసితిని. వీనిలో మొదటిది నామిత్రులైన బసవరాజు గవర్రాజుగారు మరణమునొంది నప్పుడు వారిబంధువులను పురోహితులు మొదలయినవారు పెట్టిన బాధలను జూచినప్పుడు వారి దుశ్చర్యలను వెల్లడి చేయవలెనన్న యుద్దేశముతో చేయఁబడిన యాక్షేపగర్భసంభాషణము. ఈ చిన్న నాటకములోని పాత్రములన్నియు పశువులును పక్షులును. వానివాని సంభాషణములు మిక్కిలి మనోహరములుగా నుండును. ఇది భారతములోని గృధ్రజంబుకోపాఖ్యానము మూలాధారము గాఁ గొని చేయఁబడినది. ఇదియును మూషకాసుర విజయమును నొక్కటిగాఁ జేర్పఁబడి జంతుపాత్రములను దెలుపు చిత్రపటములతో ముద్రింపఁ బడినది. ఏలూరి లక్ష్మీనరసింహముగారు నామీఁదఁ దెచ్చిన యభి యోగములో కొందఱు విద్వాంసు లీచిన్నగ్రంథములోని యాయా పాత్రములు తమ్మితమ్మిద్దేశించి వ్రాయఁబడెనని తమసాక్ష్యములోఁ జెప్పిరి.

రెండవది యైన మహారణ్యాపురాధిపత్యమును పై దానియట్లు యాక్షేపగర్భనాటకమే. ఇందలి పాత్రములును తిర్యగ్జంతువులే. వక్క నీలికుండలోఁబడి తన శరీరమున కంటుకొన్న నీలిరంగునుబట్టి తన బంధువులను మోసపుచ్చి తన్ను రాత్రి దేవతలు స్వర్గమునకుఁ గొని

పోయి మృగరాజ్యమున కభిషిక్తుని జేసి నీలవర్ణము ప్రసాదించి పంపి రని బొంకి వాని సాహాయ్యమున మృగరాజయి కడపట సత్యము తేట పడఁగా నొక వ్యాఘ్రముచేతఁ జంపఁ బడెనన్న పంచతంత్రములోని కథ దీనికి మూలాధారము. ఇది సంఘములోఁ గల వివిధ దురాచర ణములను వెల్లడి పఱిచి వానిని మాన్పింపవలెనన్న ముఖ్యోద్దేశము తో వినోదకరముగా వ్రాయఁబడిన గ్రంథము. ఇది మొట్ట మొదట వివేకవర్ధనిలో భాగభాగములుగాఁ బ్రకటింపఁబడి తరువాత చిత్ర పటములతో పుస్తకరూపమున ముద్రింపఁబడినది. ఇది తమ్మున్నుద్దేశించి వ్రాయఁబడినదని యేలూరి లక్ష్మీనరసింహముగారు నాపైని న్యాయ సభలలో నభియోగములు తెచ్చిరి.

నాచేత రచియింపఁబడిన నాటకములలోఁ గడపటిది కళ్యాణ ల్పవల్లి యనునది. ఇది 'పెరిడాస్' అనెడి ఇంగ్లీషు కవిచేత 'దీ రైవల్స్' (The Rivals) అను పేరితో నత్యంతమనోహరముగా రచియింపఁ బడిన యైదంకముల నాటకమునకు తెలుఁగు. ఇందలి కథ రాగమం జరి యితివృత్తమునకంటెను సధిక హృదయాకర్షకముగా నుండును. అయినను మనవారి కా దేశస్థులయాచారవ్యవహారములు క్రొత్తవిగాను తమవానికి విరుద్ధములుగాను కనఁబడుటచేత నిట్టివాని నంతగా నాద రింపరు. దీనిని 1894-వ సంవత్సరమునందు ముద్రింపించి ప్రకటించితిని.

నాకు స్త్రీవిద్యయందును స్త్రీలయభివృద్ధియందును విశేషాభి మానము. స్త్రీల దురవస్థకుఁ బలుమాఱు పరితపించి వారి దుస్థితిని దొలఁగింపఁ బ్రయత్నింప వలయుననియు, స్త్రీలను ప్రస్తుతస్థితిలోనే యుంచి తాము పైకి లేచుట పురుషుల కెన్నఁడును సాధ్యము కాదని లో, తాము బాగుపడవలెనన్నచో వారిని గూడ విద్యావివేకాదుల యందు మంచిస్థితిలోనికిఁ దెచ్చి వారితోఁ గలిసి యున్నతపదవికి లేవ వలఁగునని యు, తాము మాత్రమే వృద్ధినొంది వారిని నిజమైన మైత్రి

కసర్వాఁమైన దాస్యమునం దే యుంచఁదలఁచిన పక్షమునఁ దెలియకయే, దినదినక్రమమునఁ దా మున్నతపదము నారోహించుచు వచ్చుటకు మాఱుగా నొక్కొక్కమెట్టు దిగుచు వచ్చి కడపటవారితోడఁ గూడ నడుగంటుట యనివార్యమనియు, నేను దలంచు చుండెడువాఁడను. వారు చదువుటకు తెలుఁగులో మంచిపుస్తకములు లేకుండుటఁ దల పోసి యాలోపమును నాచేతనైనంతవఱకు తొలఁగింపవలెనని 1883 వసంవత్సరమునందు స్త్రీలకొఱకు 'సతీహితబోధిని' యను పేరితో తెలుఁగున నొక మాసపత్రికను బ్రకటించుట కారంభించితిని. ఆ సం వత్సరమునందే స్త్రీల యుపయోగార్థముగా సత్యవతీ చరిత్ర మనెడి యొక చిన్నవచనప్రబంధమును జేసితిని. దానిని స్త్రీలు మాత్రమే కాక పురుషులు సహిత మత్యాసక్తితోఁ జదువసాగిరి. దానిని చదివి యానందించినవా రనేకులు తమకుఁ బుట్టిన స్త్రీశిశువుల కందరి కథానాయకురా లయిన సత్యవతి పేరు పెట్టిరి. ఈ పుస్తక మటువ ములోనికిని, కన్నడములోనికిని, ఇంగ్లీషులోనికిని భాషాంతరము చేయఁబడినది. ఇది యీనడుమ ప్రాడ్వివాకులు మొదలయినవారి పరీక్షలకుఁ గూడ పఠనీయగ్రంథముగా నిర్ణయింపఁ బడినది.

1884-వ సంవత్సరమున స్త్రీల నిమిత్తమయి చంద్రిమతీ చరిత్రమును జేసితిని. ఇందు హరిశ్చంద్రుని ధర్మపత్నియైన చంద్ర మతి తనబాల్యావస్థయందు గురువువద్ద నేర్చుకొన్నట్లుగా మతవిష యమునను నీతివిషయమునను ప్రాథమిక ధర్మములు తెలుపఁబడినవి. కడపటి భాగమునందు చంద్రిమతియొక్కయు హరిశ్చంద్రుని యొక్కయు కథ కొన్నిమార్పులతోఁ జెప్పఁబడినది.

1887-వ సంవత్సరమున స్త్రీలకొఱకు 'సత్యసంజీవిని' యను నీతిబోధకమయిన యొక పుస్తకమును జేసితిని. దీనిలోని కథను నే

నేదో యింగ్లీషు పుస్తకమునుండి గ్రహించితినిగాని యేపుస్తకము నుండి గ్రహించితినో నా కిప్పుడు స్మరణమునకు రాలేదు. ఈపుస్తక మునం దసత్యమాడుటవలని యనర్థములు నిదర్శన పూర్వకముగా మనస్సున నాటుకొనునట్లు చెప్పఁబడినవి. ఈపుస్తకమును జదివినప్పు డొక బాలిక తా నావఱికాడిన యసత్యము స్మరణకురాఁగా పుస్త కము క్రిందఁబెట్టి యేడువఁదొడఁగెను.

1891-వ సంవత్సరమునందు స్త్రీలవిషయమున మనవారు చేసిన యన్యాయములు తేటపడునట్లుగా వ్యాజరీతిని సత్యరాజ పూర్వదేశ యాత్రలయొక్క ప్రథమభాగమును రచించి ప్రకటించి తిని. నే నింగ్లీషును 'గల్లీవర్సు ట్రావెల్సు' (Gulliver's Travells) చది వినప్పుడు వ్యాజరూపమున మనలోని దురాచారములను మూఢ విశ్వాసములను పరోక్షముగాఁ బదర్శించుచు నట్టి పుస్తకమును నాలుగు భాగములుగాఁ జేయవలెనని బుద్ధిపుట్టి మొదట నీభాగ మును జేసితిని. దీనిని మనవా రత్యద్భుతపడి చదువఁదొడఁగిరి. మనలో నింగ్లీషురానివా రనేకులు కల్పితకథకును సత్యచరిత్రకును భేదము కనిపెట్టలేకున్నారు. ఈపుస్తకము ప్రకటింపఁబడినప్పుడు సత్యరా జనునతఁడు నిజముగానే యున్నాఁడనియు నిజముగానే యతఁడీ యాత్రలు చేసినాఁడనియు భ్రమపడి యాతనికి వ్రాసి తాము స్వయముగా నెక్కువ వివరములను దెలిసికోవలెనన్న యభిలాష ముతో నాతనికి వ్రాయవలసిన యుత్తరముయొక్క పైవిలాసమును దెలుపవలసినదని బహుస్థలములనుండి నాకు లేఖలువ్రాసిరి. ఈపుస్తక మింగ్లీషులోనికిని కన్నడములోనికిని భాషాంతరము చేయఁబడినది. ఈ భాగమును సాధారణముగా ఆడుమళయాళమని వాడుదురు. జ్యోతి శ్శాస్త్రములోని జాతకభాగముయొక్కయు ముహూర్తభాగము యొక్కయు నవిశ్వసనీయతను పరోక్షముగాఁ దెలుపుటకయి పయి

స్వీయచరిత్రము

యట్లు లంకాయాత్రయను రెండవభాగమునుగూడఁజేసి ప్రకటించితిని గాని మూఁడు నాలుగు భాగములను జేయలేదు. ఈ రెండవభాగము కూడ కన్నడములోనికి భాషాంతరీకరింపఁ బడినది.

1897-వ సంవత్సరమునందు స్త్రీలకొఱకు శ్రీవిక్టోరియా మహారాజ్ఞిగారి చరిత్రమును బటములతోఁ బ్రకటించితిని. ఈపుస్తకమును జేయునప్పటికి రాణిగారు సజీవులయి యుండుటచేత నామె యంత్యదశయందుఁ జెప్పఁబడలేదు.

1993-వ సంవత్సరమునందు నీతికథామంజరిని జిత్రపటములతో రెండుభాగములుగాఁ బ్రకటించితిని. ఈ పుస్తక మింగ్లీషులోనున్న యీసపుకథల ననుసరించి చేయఁబడినది. ఈ కథలు మిక్కిలి మనోహరముగాను నీతిబోధకములుగాను నుండును. ప్రతికథయొక్కయంతమునందును కథవలన నేర్చుకోవలసిన నీతిని దెలిపెడు పద్యమొకటి చేర్పఁబడియున్నది. అట్టి పద్యములలోఁ గొన్నిటి నిందు క్రింద నుదాహరించుచున్నాను—

గీ. ఇంట నూరక కూర్చుండి యెందరైనఁ
గానఁబడుదు రుపాయము ల్గఱపువారు;
కాని, కానరా రొక్కరుఁ గష్టమైన
పనిని బయివేసికొనిచేయు బాహుబలులు.

గీ. వసుధలోపల నరులను బాడుచేయ
స్తోత్రపాఠులమించు శత్రువులు లేరు;
లాభ మొంద ముఖస్తుతు ల్సలుపువారి
వలలఁ దగులక కను గల్గి మెలఁగ వలయు.

గీ. అన్యులను మోసపుచ్చంగ నరయువారు
తామె మోసపోవుదు రెందు ధరణిలోన;

పరులకును గీడురోసెడు వారలకును
మేలుచేయునె దైవంబు మేరమీఱి?

గీ. కష్టపడునట్టివారు లోకంబుతోడ
మొఱ్ఱపెట్టరు తమకష్టములనుగూర్చి;
వట్టివారలె యఱుతురు మిట్టిపడుచు
గొడ్డుగేదెల కఱుపులు గొప్పగావె?

గీ. పరులలోపంబులను జక్కఁబఱుతునెడు
వాఁడు తీర్చుకోవలె స్వలోపములఁ దొలుత;
తనదురోగంబునే మాన్పుకొనఁగలేని
వైద్యుఁ డొరులరోగము లెట్లు బాగుచేయు?

గీ. అనుభవంబునుబట్టియే యవనియందు
జనులకును దెల్వి యబ్బుట సహజగుణము;
కాలుగాలి శ్రమంపడుగండుఁబిల్లి
నిప్పువద్దకుఁ బోవునే యెప్పుడైన?

గీ. అన్యునకుఁ దానుఁడైయుండి యనవరతము
పాయసాన్నంబు గుడుచుచు బ్రీతుకుకంటెఁ
దాను బడివేఁడఁబోక స్వతంత్రవృత్తి
గంజిత్రాగుచు బ్రీతుకుట కరము లెస్స

గీ. దాపునఁ గరస్థమయి యున్న దాని విడిచి
దవ్వుల సందిగ్ధమగుదానిఁ దగదు కోర;
మింటిమేఘంబులను నమ్మి యింటిచెఱువు
జలముఁ బాఱజల్లించెడుజడుఁడు గలఁడె?

గీ. ప్రాజ్ఞునకు ప్రాణహానమా బ్రీతుకుకంటె
గౌరవముతోడి మరణంబె కరము మేలు;

జీవనంబునకై కీర్తి చెఱుపుకోక
యశము నెల్లరు గడనచేయంగవలయు.

గీ. పరుల మోసముచేసెడువారు కూడఁ
బొగులుదురు తమ్మునఁ బరులింత మోసపుచ్చఁ;
కడకు వంచన వ్యర్థ మెచ్చుఁగాన మనుజు
లొండొరుల మోసపుచ్చక యుండవలయు.

గీ. ప్రజలు తమదోషమునఁనె విపత్తులొంది
నిలుపుదు రదృష్టదేవతలను దప్పు;
ధరణిఁ దమకీడుమేల్లకుఁ దామె కాని
కాదు భాగ్యదేవత యెందుఁ గారణంబు

గీ. కొత్తవారికి మది భీతిఁ గొలుపుచున్నఁ
బరిచితులకు హాస్యాస్పుఁడో వదురుఁబోతు;
అఱపులనుబట్టి సింహంబులట్లయున్న
గాడిదలె చేష్టలందుఁ బెక్కండ్రి జనులు.

గీ. ప్రజల నందఱి సంతోషపఱుపఁ గోరి
యెల్లరకు నింపుగ మెలంగ నెంచువాఁడు
పిదప నెవ్వరి సంతోషపెట్టలేక
యన్నిటికిఁ జెడ్డ మతిహీనుఁడగును జుమ్ము.

1889-వ సంవత్సరమునందు స్త్రీలకత్యావశ్యకములైన శరీరా రోగ్యధర్మములను బోధించెడు "దేహారోగ్య ధర్మబోధిని" యను గ్రంథమును జేసితిని. 1896-వ సంవత్సరమునందు "పత్నీహితసూచని" యను గ్రంథమును జేసి ప్రకటించితిని. ఇందు స్త్రీలయొక్క యా ర్తవకాలమునందును, గర్భధారణస్థితియందును, శిశుపోషణసమయము నందును, నడవవలసిన మార్గములును జేయవలసిన ధర్మములును

రాఁదగిన రోగములును తన్ని వారణార్థి మాచరింపవలసిన చికిత్సలును సామాన్యముగా వివరింపఁబడినవి.

1889-వ సంవత్సరమునందు సతీహితబోధిని యను నామ ముతో తన్నామమును వహించిన స్త్రీలపత్రికలోని యుపయుక్తము లయిన ముఖ్యవ్యాసముల నేర్చి కూర్చి పుస్తకరూపమునఁ బ్రిక టించితిని. అవఱకే "స్త్రీనీతిదీపిక" యనుపేరితో నీతిబోధకమైన శతకము నొకదానిని బాలికలకై చేసితిని. అటుతరువాత 'సత్యా ద్రౌపదీసంవాదము' 'మాతృపూజ' 'పితృపూజ' అనువానిని స్త్రీలయు పయోగార్థము ద్విపదములుగాఁ జేసితిని. వీనిలోనుండి కొన్ని భాగ ముల నిం దుదాహరించుచున్నాను—

స్త్రీనీతిదీపిక

గీ. విద్యవలనను జ్ఞానంబు వెలయుఁ గాన
నవని 'నిది మంచి' 'యిది చెడ్డ' యనుచుఁ దెలియ
బాలురను బోలెఁ దప్పక బాలికలును
విద్య నేర్వంగ వలయును హృద్యముగను.

గీ. చక్కఁదనమునకును దోడు చదువుకూడఁ
గలిగియుండిన, నంధ మానలరునకును
దావికలిగిన వడువునఁ దనరుచుండు
పూవుఁబోండ్లు, విద్యాగంధమునను గరము.

గీ. పువ్వులును మంచి బట్టలు భూషణములు
సుగుణములయట్లు యెన్నఁడు సుందరులకు
శోభ తేనేర వదిగాన సుదతులార!
సుగుణసంపద గడియింపఁ జూడుఁ డెపుడు.

గీ. తానుజేసిన ధర్మంబె తన్నుఁ గాచు
నన్యులెవ్వరు లోకోత్తి చిత్తంబునందు నిలిపి,
భర్తయును బంధులును నియ్యఁబనిచినట్టి
దివ్యమున బీదసాదలఁ దనుపవలయు.

గీ. కొమ్మ! యఱకాలునను ముల్లుగుచ్చుకొన్న
నెంతనొప్పిగ నుండునో యెఱిఁగి నీవు
జీవహింస యెన్నండును జేయఁబోకు;
జంతువులకన్నిటికి బాధ సమమె గాన.

గీ. ఆపదలు వచ్చినప్పుడు నలరుఁబోండ్లు
తాము ధైర్యంబు విడువక, తక్కుగలుగు
వారి నూఱార్చి దుఃఖంబుఁ బాపవలయు;
ధైర్యమున నాపద సగంబు తగ్గిపోవు.

సత్యా ద్రౌపదీసంవాదము.

పాట.

(ఏకపాదవృత్తము)

శ్రమ యింతయును లేక చల్లఁగా నుండి మంచుల మాఁచుల మంత్రతంత్రములఁ
బతుల వశ్యులఁజేయ భ్రమపడుచెల్లఁ బెద్ద పెట్టితనంబు బింబఫలోష్ఠి!
చెలువునికావార్త చెవిసోకనేని మునుపున్న ప్రేమయు మొదలంట విడిచి
శ్రీచుపామునవలెఁ దలఁచు నాసతిని, మటియు నామంచులు మాయలఁజేసి
వికటించి మగలకు వివిధరోగములఁ బుట్టించి బాధించి ముప్పును దెచ్చు.
దాన నాయింతి నందఱును దూషింప లోకనిందయుఁ బరలోకహానియును
దలకూడి మిక్కిలి దలవంపులొదవు, కావున సాధ్వులు కొంతుల యెడలఁ
గావింపఁదగదెప్పుఁ గపటకర్మముల; కొంతుని మనసును గనిపెట్టి మెలఁగ
నన్నియౌషధములు నవియెయకొఁ జుమ్మి.....
పతినిమించెడునట్టి పరమభాంధవులు మటియెవ్వరును లేరు మహిమోద్ద సతికి.

సర్వసౌఖ్యములొంద సాధ్వీమణులకుఁ-బతియె నిదానంబు పర్వేందువదన!
పతియనుగ్రహమును బడయుకాంతలకు-సకలగౌరవములు సర్వవస్తువులు
భూషణాంబరములుఁ బుత్రసంపదయు సద్గతియును గీర్తి సకలంబుగలుగు.
కావునఁ బతియాజ్ఞ కలలోనఁజైన మీఱక మెలఁతుక మెలఁగంగవలయు.
కష్టపడినఁగాని కరము సౌఖ్యంబు కలుగ దెవ్వరికిని త్రొయ్మిమండలమున.

మా తృ పూ జ.

ద్వి. మునుమున్న దేవతా పూజలుసల్పి మననిమిత్తము చాల మహిఁ గష్ట మొంది
తొలుత గర్భంబునఁ దొమ్మిదినెలలు వలనొప్ప మనలయు వహియించి కాంచి
కన్నపిమ్మటఁగూడఁ గడుగండ్లకోర్చి చన్నులపాలిచ్చి సతతంబుఁ బ్రోచి
యుయ్యెలలోనుంచి యూఁచి లాలించి యెయ్యెడ నొక్కఁంత యేడ్చినఁగాని
పరుగెత్తుకొనివచ్చి పాటలుపాడి యురమునఁ జేరిచి యోదార్చి పిదప
ననుఁగన్నతల్లి! యో నాచిన్ని పాప! యనిపిల్చుచును జెక్కఁ లాస్యంబు సోరు
ముద్దాడి శిరమును మూర్కొని యవలఁ దద్దయుఁ బ్రేమంబు డైవారఁగాను
మునుఁ బొమ్మిమోదను బుజములమోద వెసుకత్తునను వేడ్కఁ మోయుచును
నవ్వించి యాడించి నయముచూపుచును బవ్వళించిన నట్టి పట్టునఁజైన
నేమటియుండక యెడనెడవచ్చి సేమంబుత్రోనుంటఁ జేరిచూచుచును
దనకిష్టమైనట్టిదానినిగూడఁ దనప్రాణసముగ దాఁచిపెట్టుచును
దేహమునొకింత తెవులుచూపట్ట నాహారనిద్రల నవలఁ బోఁద్రోచి
పరితాప మొందుచు బహువిధంబులను సరసఁబా సుకయుపచారములేసి
కాయము స్వస్థతఁగాంచినదాఁక హాయిగానుండక యటమటించుచును
మనబాగె యెప్పుడు మదినిగాంక్షించి చనవునబలిమిని సమయోచితముగ
మంచిబుద్ధులు నేర్పి మనవర్తనమునఁ గొంచెమేనియు నిలఁ గొదవలేకుండ
వర్తించునటుచేయ వడిఁబాటుపడుచుఁ గీర్తికెక్కఁడుమోత కేవల మిలను
మనపాలిటికివేల్పె మాటలేమిటికి? మన మా మెమాటను మటితప్పఁదగదు;
భయభక్తులనుజూపి భజియింపవలయు దయతోడఁజూచుచుఁ దల్లి నెల్లపుడు;
మనమూలమునఁనా మెమదినొచ్చెనేని మనకదిశ్రేయస్సు మహిఁగాములమ్మ.

పి తృ పూ జ.

ద్వి. కడుహర్ష మిడఁదల్లిగర్భంబునంచుఁ బడినది మొదలుగాబహుకష్టపడుచు
మనపోషణమె తన మనసులోనుంచి ధనము ధాన్యంబును దక్కవస్తువులు

మంచి గామందిరమునఁగూడఁబెట్టి మంచులుమూకులు మటి సిద్ధపటిచి
యెపుడుపుట్టుమెయిం చెదురుచూచుచును గృపమీఅఁగోరుచుఁగీడురాకుండ
మనముపుట్టినవెన్క మనకెంచులోను నణుమాత్రమానులోప మగపడకుండ
వేయికన్నులతోడవెలయఁజూచుచును హాయిగాఁబెరుగుటకొత్కఁబొంగుచును
వలువలునగలాటవస్తువు ల్మటియు వలసినవన్నియు వరుసనిచ్చుచును
తినతింటియైనను తగ్గించిమనకు దినమునుజిఱుతిండి తెచ్చియిచ్చుచును
మనదేహమునవ్యాధి మటియించుకంత కనఁబడెనేనియుఁ గళవళపడుచు
నడిరేయియైనను నడిచిపర్వ్తి వడి గృహంబునకును వైద్యునిదెచ్చి
మంచులువేయించి మాన్పించితెగులు తొందరయెల్లను దొలఁగియూమోద
నవలికిఁబనిమోద నరిగిసప్పుడును బ్రివిమలదయతోడఁ బ్రాణంబులెల్ల
మనమోద నేయుంచి మరల నింటికిని జనుదెంచుతోడనె చాలముద్దాడి
యిత్తుకొనితిరుగుచునెలమి చూపుచును విత్తంబువ్యయపెట్టి విద్యచెప్పించి
మనమెప్పుడునుమంచిమార్గంబునంచుఁ జనునట్లుబుద్ధులు చాలంగనేర్పి
తనయనంతరమునుదడవ్వుగ మనసు ఘనసుఖానందము ల్గలిగి వర్ధిల్ల
హృదయంబుననుగోరియీశ్వరువేఁడి నుదమొనతండ్రిని ముఖ్యంబుగాను
ఘనగౌరవంబునఁ గాంచిప్రేమించి మనమాతనియనుజ్ఞ మన్నించి సతము
వినయవిధేయతల్వెలయించియతని మనసునొవ్వకయుండ మంచిమార్గమున
మెలఁగుచుఁబుట్టినమెట్టినయిండ్లకెలమిఁగూర్చుఁగడెల్లు నిలలోనమనము.

స్త్రీలు వినోదకరముగాఁ జదువుకొని యానందించుటకు తగి యుండునని తలఁచి, పేక్స్పియరు మహాకవియొక్కనాటకముల నను సరించి యింగ్లీషులో ల్యామ్ బనునతఁడు వచనరూపమున రచియిం చిన కథలలో పదునాఱింటిని నేను సులభశైలిని తెలిఁగించితిని. చమత్కార రత్నావళి, సతీమణీవిజయము, సుమిత్రిచరిత్రము, రఘుదేవరాజీయము, కురంగేశ్వరవర్తక చరిత్రము, కళావతీ పరిణయము, గయ్యాళిని సాదుచేయుట, చిత్రికేతు చరిత్రము, దానకేసరివిలాసము, వైదర్భివిలాసము, భానుమతీ కళ్యాణము, సరసజన మనోభిరామము, ధర్మకవచోపాఖ్యానము, కుమారద్వయవిలాసము,

పద్మినీ పరిభాకరము, మాలతీమధుకరము, అనునవి యాకథలకు నేను పెట్టినపేరులు. ఆనాటక కథలను నేను తెలిఁగించునప్పుడు మునుపున్న పేరులకు మాఱుగా మనదేశపుపేరులు పెట్టి అం దున్న దేశములను మన భరతఖండములోని దేశములనుగా మార్చి, కథలో మన యాచారవ్యవహారములకుఁ బ్రతికూలముగానున్న భాగముల ననుకూలముగా నుండునట్లు చేసి, సాధ్యమైనంతవఱకు మనవారి కిం పుగా నుండునట్లుచేసితిని. ఈకథలు స్త్రీలకుమాత్రమే కాక పురుషు లకును జదువఁదగిన వయి హృదయాహ్లాదకరములుగా నుండును. వీనిలోఁ గొన్నిటిని సర్వకలాశాలవారు పరివేశపరీక్షకుఁ బఠనీయ గ్రంథములనుగా నిర్ణయించిరి. కొన్నిటిని పాఠశాలలలోఁ బాఠ పుస్తకములనుగాఁ బెట్టుచున్నారు. సామాన్యముగా జనులును వీనిని వినోదముకొఱకు చదువుచున్నారు. స్త్రీల కుపయోగించెడు పూర్వోక్త పుస్తకముల నన్నిటినిజేర్చి రెండు పెద్ద సంపుటములనుగా ముద్రింపించి యున్నాను.

జనులలోఁగల మూఢవిశ్వాసములు పోవుటకుఁ బ్రకృతిశాస్త్ర జ్ఞాన మావశ్యకమని తలఁచి, తెలుఁగులోఁ బ్రకృతిశాస్త్రములు లేకుండుట విచారించి, యాలోపమును సాధ్యమైనంతవఱకుఁ బోఁ గొట్టవలెనన్న యుద్దేశముతో నేను 1878-వ సంవత్సరమునకుఁ బూర్వమునందే పదార్థవివేచక శాస్త్రమును బ్రశ్నోత్తర రూపమున తెనిఁగించి ప్రకటించుచుంటిని. ఆ కాలమునందు రాజమహేంద్రి వరమునం దుండిన కులాచార సంస్కార సమాజము (The Social Reform Asscciation) వారి సభలోఁ దత్సామాజికుఁడును మన్మిత్రుఁ డును నైన యొక పట్టపరీక్షాసిద్ధుఁడు తాను పదార్థ వివేచక శాస్త్ర మును దెనిఁగింపవలెనన్న యుద్దేశముతో దానికి వలయు పరికరముల నెల్ల సమకూర్చుకొనియున్నట్లు తెలుపఁగా నాసభవారు నాయను

మతిమీఁద, పదార్థవివేచక శాస్త్రముచేయ నాయనను నియమించిరి. నన్ను శారీర శాస్త్రమునుజేయ నియమించిరి. ఈ నియామకమయి తరువాత నా మిత్రుఁడియేండ్లు జీవించినను దన పదార్థవివేచక శాస్త్రమును జేయకయే స్వర్గస్థుఁడయ్యెను. నేనును నాకు నియమించిన శారీరశాస్త్రరచనకుఁ గావలసిన సాధన సంపాదన ప్రయత్నములో నుంటిని. నా కృపివిషయమయి కొంత తెలుఫును గాన 1888-వ సంవత్సరాంతమునఁ బ్రికటింపఁబడిన నా శారీరశాస్త్రము యొక్క యుపోద్ఘాతములోని కొంతభాగము నిం దుదాహరింప ననుజ్ఞ వేఁడుచున్నాను.

"తెనుఁగుభాషయందుఁ బ్రికృతిశాస్త్రములు లేనిలోపము విస్తారముగా నున్నందున, దానిని కొంతవఱకు నివారించుటకయి యీ శారీరశాస్త్రమును మొట్టమొదట నారంభించి యొకవిధముగ ముగింపఁగలిగినాఁడను. విద్యాశాఖవారును మహాజనులును దీని నాదరించి తగిన ప్రోత్సాహమును గలిగించినయెడల, ప్రికృతిశాస్త్రసంబంధములయిన యితరశాఖలలోఁగూడ సులభశైలిని బ్రితివిమలతోఁ గ్రమక్రమముగా గ్రంథములుచేసి ప్రచురింప నుద్దేశించియున్నాను. ఆంధ్రభాషయందు జ్యోతిశ్శాస్త్రమును రచించుటకయి యీవలఁకే యారంభించియున్నాను. నేను మొట్టమొదట పదార్థవివేచక శాస్త్రమును బ్రశ్నోత్తరరూపమునఁ దెనిఁగించి ప్రచురించుచుండఁగా, ఆకాలమునందీ పట్టణములోనుండిన కులాచార సంస్కరణ సమాజమువా రాపనిని మఱియొకరికి నిర్ణయించి శారీరశాస్త్రమును దెనిఁగింపుమని నన్నుఁగోరిరి. వారికోరిక ననుసరించి యింగ్లీషుభాషలోని శారీరశాస్త్రములను బెక్కుంటిని జదివితిని. అయినను నిదర్శనపూర్వముగాఁ బరీక్షించినంగాని కొన్నియంశములను బూర్ణముగాఁదెలిసికొనుట యసాధ్యముగాఁ గానఁబడినందున, నామిత్రుఁడైన యొక

వైద్యశాలా సహాయుని సాహాయ్యమున మేకలయొక్క హృదయము శ్వాసాశయము మొదలయిన యవయవములను వానియందలి భాగములను నతఁడు ఛేదించి చూపఁగా నావఱకు దురవగాహములుగానుండిన యంశము లనేకములు గ్రహించితిని. అటుపిమ్మట హిందూ శారీరశాస్త్రమునుగూడ చదువ నుద్దేశించి గ్రంథసంపాదనము నిమిత్తమయి ప్రయత్నింపఁగా ముద్రితగ్రంథము లేవియు దొరకక విశేష ధనవ్యయముచేసి తాళపత్ర లిఖిత గ్రంథములను సంపాదింప వలసిన వాఁడ నయితిని; అవిగాక కలకత్తానుండి నాగరాక్షరములతో ముద్రింపఁబడిన శుశ్రుతాది గ్రంథములను గూడఁ గొన్నిటిని దెప్పించితిని. ఇటీవల శుశ్రుతములోని శారీరస్థానము చెన్నపురియందు ముద్రింపఁబడినది. వ్యయప్రయాసములకు లోనయి సంస్కృత గ్రంథములను తెప్పించిచదివినను, కొన్ని పారిభాషికపదములను గ్రహించుటలోఁ దప్ప నాకు వానివలన విశేషప్రయోజనము కలుగలేదు."

కొంత ధనవ్యయము చేసి సంపూర్ణ మయిన మనుష్యకంకాళము నొకదానిని సంపాదించితిని. మేకలయొక్క హృదయశ్వాసాశయాదులకంటె మనుష్యులయొక్క హృదయ శ్వాసకోశాదులను బరీక్షించి చూచుట యెక్కువ యుపయోగకరమని భావించి శవపరీక్ష నిమిత్తమయి క్రొత్తశవము వచ్చినప్పుడు నాకు వర్తమానముచేసి నాయెదుట కోసి చూపించునట్లు వైద్యశాలాధికారులతో నేర్పాటు చేసితిని. వా రొకసారి నన్ను పిలిపించి శవమును నాయెదుట కోయ నారంభింపఁగా నేను చూడలేక కన్నులు దిరిగి లోపలినుండి వికారము వచ్చి మూర్ఛపోయితిని. వా రప్పుడు నా మొగముమీఁద చల్లనీళ్లు కొట్టిన మీదటకుఁ గొనివచ్చి తెలివివచ్చిన తరువాత నింటికిఁ బంపివేసిరి. నే నటుతరువాత మనుష్య హృదయాది శోధనమున కయి మరఁ బ్రయత్నింపలేదు. ఈపుస్తకమునకయి కావలసిన చిత్రరూప

ములను విశేష ధనవ్యయముచేసి యిరువదిరెంటిని కలకత్తాలో కఱ్ఱి మీఁదఁజెక్కించి తెప్పించి యుపయోగించితిని. మొదటికూర్పంతయ నాలుగు సంవత్సరములలో వ్యయమగుటచూడఁగా నాంధ్రదేశస్థులు నాపుస్తకము నాదరించినట్లే కనఁబడుచున్నది. రెండవకూర్పునందుఁ బనిచేసినను, మూఁడవ కూర్పునందుఁ బదునాలుగును, క్రొత్తపటము లింగ్లండులోఁజేయించి తెప్పించి చేర్చి, కొన్ని క్రొత్తవిషయములను మార్పులను బుస్తకమునందుఁ బొందుపఱచితిని. ఇప్పటిది నాలవ కూర్పు. పుస్తకమును విద్యార్థులును వైద్యులును మహాజనులును గూడఁ దెప్పించుకొని చదువుచున్నారు. దీనిని జదువఁదటస్థించినవా రందఱును దీనిమీఁద మంచి యభిప్రాయముల నిచ్చియున్నారు. దీని మొదటికూర్పు పంపఁబడినప్పుడు బందరునందుఁ బ్రకటింపఁబడు చుండిన 'హిందూదేశాభిమాని' పత్రికాధిపతులు 1889-వ సంవత్సరము ఏప్రిల్ 6-వ తేది పత్రికయం దిట్లు వ్రాసిరి:—

"Mr. Kandukuri Veerasalingam Pantulu, the Senior Pundit of the Government College, Rajahmundry, has published a free Translation of Professor Huxley's Phisiology, a copy of which we have received just now. From the preface of the book we learn that the Pandit has taken great pains in going through all the books relating to the subject both English and Telugu, such as Anatomy *Susruta*, *Astanga Hrithaya* and many others, some of which have not as yet seen the light of publication. It is true that some of the techinical words and phrases which he has been obliged to use in the Translation are not colloquial and household terms and consequently rather difficult to be easily understood by the commonality, yet had he not used those terms, he would have made a mess of the Translation. And to avoid this difficulty he has added an Appendix in the terminus of the book giving the English equivalents of those techinicalities for the guidance of the reader. The book has 22 diagrams illustrative of the different parts of the body which he got made at the Art studio of Calcutta at an enormous expense.

The book also contains two representations of the author one on the bind and other on the title page which add beauty to the book.

We think it will not be uninteresting to our readars to pen a few lines about the author himself here. He is one of the greatest Telugu Pundits and poets living and lived who has been blessed with that keen foresight of observing nature in its true colors which any school boy can perceive in any of his Telugu Dramas, such as the Pleader's Drama or the Brahma Vivaha. Born a genius he has also got that moral courage and exemplary character which, the English people say, are wanting in the majority of the Hindus; and his undaunted courage and perseverance are very well exemplified in this one fact that while almost all the Natives for reform of the widow-marriage have recoiled back from the attempt, although they are convinced of the necessity and advisability of the marriages of young widows, this gentleman has taken the leading part in that reform and stood like the Monument in the midst of troublse and tumoils engendered by the weight of public opinion, like Columbus in the discovery of America. Madras Precidency may very well feel proud of having a native like Mr. Veerasalingam in her bosom and "a dose of carlyle dose no good at all to such personages."..... He is the author of scores of books of prose and poetry and it is the duty of the public and the educational authorities to give him every encouragement."

(రాజమహేంద్రవరము గవర్న మెంటుకాలేజీలో నగ్రపండితుఁ డైన కందుకూరి వీరేశలింగము పంతులుగారు ప్రొఫెసరు హక్స్లీ గారి శారీరశాస్త్రముయొక్క యనర్గళభాషాంతరమును ప్రకటించి యున్నారు; దాని ప్రతి యొకటి యిప్పుడే మాకు చేరినది. పుస్తకము యొక్క యవతారికనుబట్టి యీవిషయముతో సంబంధించిన యింగ్లీ షులోను తెలుఁగు (సంస్కృతము) లోనుగల శరీరనిర్మాణశాస్త్రము శుశ్రుతము అష్టాంగహృదయము మొదలైన కొన్నియింకను అచ్చు పడకున్న గ్రంథములను చదువుటలోఁ బండితుఁడెంతయు శ్రమపడినట్లు

స్వీయచరిత్రము

మేము తెలిసికొనుచున్నాము. ఆయనభాషాంతరములో నుపయో గింపవలసివచ్చిన పారిభాషికపదములలోను వాక్యభాగములలోన కొన్ని సామాన్యమైనవియు నింట వాడఁబడునవియు కాకపోవుటను బట్టి సామాన్యజనులు సులభముగా గ్రహించుటకుఁ గష్టమైనవగుట సత్యమే యయినను, ఆయన యాపదముల నుపయోగింపకుండిన పక్ష మున భాషాంతరమును జిక్కుచేసియుండును. ఈచిక్కును వారించుట కయి చదువువారి యుపయోగార్థముగాఁ బారిభాషిక పదముల యొక్క సమానార్థకములైన యింగ్లీషు పదముల నిచ్చుచు నొక యనుబంధమును బుస్తకముతుదను జేర్చియున్నారు. విస్తారముగా సొమ్ము వ్యయపఱిచి కలకత్తా శిల్పచిత్రశాలయందు చేయించిన శరీ రముయొక్క వివిధావయవద్యోతకములైన 22 ప్రతిరూపముల నీపు స్తకము కలిగియున్నది. పుస్తకమున కంద మెక్కువచేసెడు గ్రం కర్త ప్రతిరూపములను రెంటిని, అట్టిమోఁద నొక దానిని ముఖపత్ర ముమీఁద నొక దానిని, ఈపుస్తకము కలిగియున్నది.

ఇకఁడ గ్రంథకర్తనుగూర్చి కొన్ని పంక్తులు వ్రాయుట మాచదువరులకు హృదయరంజకముగా నుండక పోదని తలఁచు చున్నాము. జీవించియున్నట్టియు గతించినట్టియు గొప్ప తెలుఁగుక వితులలోను, కవులలోను, ఈయన యొక్కఁడు; సృష్టిని దాని నిజ మైన స్వరూపములోఁ గనిపెట్టెడి సూక్ష్మమయిన దూరదృష్టి యీయన కనుగ్రహింపఁబడినది; దానిని ప్లీడరునాటకము, బ్రాహ్మ వివాహము, మొదలయిన యీయన తెలుఁగు నాటకముల దేనిలో నైనను, ఏపాఠశాలావిద్యార్థి యైనను కనఁగలఁడు. మేధావి బుట్టినవాఁడయి, హిందువులలోని యధికసంఖ్యాకులలో లేవని యిం గ్లీషువారుచెప్పెడి నీతికార్యధైర్యమును, మార్గదర్శక వర్తనమును

గూడ, ఆయన కలిగియున్నాడు; ఆయనయొక్క నిశ్శంకమైన ధైర్యస్థైర్యమును, పట్టుదలయు, ఈయొక్క సంగతిలో మిక్కిలి చక్కగా దృష్టాంతీకరింపబడినవి—బాలవితంతువుల వివాహముయొక్క యావశ్యకతను గూర్చియు, యుక్తతనుగూర్చియు, జాతివిశ్వాసులయినవారయినప్పటికిని వితంతువివాహ సంస్కారమున కనుకూలురుగా నున్న స్వదేశీయులించుమించుగా నందఱును దత్ప్రియత్నమునుండి వెనుకతీయఁగా నీ మహాపురుషుఁడా సంస్కారములోఁ బ్రధానభాగమును వహించి జనాభిప్రియభారమువలనఁ గలిగిన కష్టములయొక్కయు, సంక్షోభములయొక్కయు, నడుమను జయస్తంభమువలె, అమెరికాను కనిపెట్టుటలో కొలంబసురీతిని నిలువఁబడెను. చెన్నపురి రాజధాని తన లోపల వీరేశలింగమువంటి స్వదేశీయుని గలిగియున్నందున కర్త్యం లేము గర్వపడవచ్చును. "కార్లైలుయొక్క మాతృ యటువంటి వారి కెంతమాత్రమును మేలుచేయదు." ఆయన యిరువదుల కొలఁది గద్యపద్యకావ్యములకుఁ గర్త; ఆయనకు సర్వవిధములఁ బ్రోత్సాహము కలిగించుట మహాజనులకును, విద్యాశాఖాధికారులకును గర్తవ్యము.

1895-వ సంవత్సరమునందు జ్యోతిశ్శాస్త్ర సంగ్రహమును బటములతోఁ బ్రకటించితిని. జ్యోతిశ్శాస్త్రము ప్రకృతిశాస్త్రములలో నుత్తమ మయినదని చెప్పవచ్చును. ఈశాస్త్రమును జదివి గ్రహణములు మొదలైనవి కలుగుటకుఁగల నిజమైనకారణములను దెలిసికొన్న పక్షమున, ఏతద్విషయమున జనులలోఁగల మూఢవిశ్వాసములును, మూఢాచారములును నశించి సుజ్ఞానము కలుగుననుటకు సందేహములేదు. ఈ శాస్త్రము మనదేశమునకు క్రొత్తది కాదు. మన పూర్వులు చిరకాలముక్రిందటనే దీని

విషయమయి కృషిచేసి బహు సత్యములను దెలిసికొనియుండిరి. ఈ భాషాంతరమునకు నేను వాడిన యుపోద్ఘాతములోనుండి కొన్ని వాక్యము లిం దుదాహరించుచున్నాను.—

"ఈశాస్త్రమున మన పూర్వులు వేదమంత్రములు రచియిం పఁబడిన కాలమునుండియుఁ గృషి చేసియున్నారు. ఆకాలమునందు ఋషులు సంవత్సరమును బండ్రెండుమాసములుగా భాగించుకొన్నట్లు

"వేదమాసోధృతవతో ద్వాదశప్రజావతఃు, వేదాయ ఉపజాయతే."

అను ఋగ్వేదము మొదటిమండలములోని యిరువదియైదవ సూక్తముయొక్క యెనిమిదవఋక్కు మొదలగువానివలనఁ దెలియ వచ్చుచున్నది. ఋగ్వేదముయొక్క యెనిమిదవపదవమండలములలోఁ జంద్రుఁడు కొన్ని నక్షత్రములయం దున్నట్లు సూచింపఁబడినందున్ వారి కాకాలమునందు చందగతినిబట్టి చంద్రనిగృహాములగు నిరువదియేడు నక్షత్రములను గూర్చియుఁ దెలిసియుండుననియే యూహింపవచ్చును. సూర్యునిగతినిబట్టి సంవత్సరమును గణించు విధమును సహేతము తెలిసికొని, కాలవ్యత్యాసము గాకుండుట కయివా రయిదేసి సఁవత్సరముల కొక్కపర్యాయ మప్పు డధిక మాసమును జేర్చుకొనుచుండెడువారు. ఆకాలమునందు గృహాముల నామములులుగాని, గృహగతులుగాని, వారికిఁ దెలియవు. ఒక్కతై త్తిరీయారణ్యకమునందుఁ దక్క వేదమునం దెక్కడను గృహాముల పేరులే లేవు. ధర్మశాస్త్రములలోనెల్లను మొదటిదయిన మనుస్మృతి యందును గ్రహాముల నామములు కానరావు. వేదములయం దెక్కడను సూర్యగతినిబట్టిన రాశిచక్రముదాహరింపఁబడలేదు. రాశిచక్రమును మనపూర్వులు మొదట యవనుల (గ్రీకుల) నుండి గ్రహించిరి. అందుచేతనే వరాహమిహిరుఁడు తన బృహజ్జాతకమునందు,

శ్లో. "కిియతాబురి జితుమ కుళీర లేయపాథోనజూక కార్ప్యాఖ్యా
తాక్షిక అకోకేరో హ్యాదోిగ శ్చాంత్యభం చేత్థమ్."

అని కిియ (మేషము,) తాబురి (వృషభము), జితుమ (విథున
ము), కుళీర (కర్కటకము), లేయ (సింహాము), పాథోన (కన్య), జూక
(తుల), కార్పి (వృశ్చికము), తాక్షిక (ధనుస్సు), అకోకేర (మకరము),
హ్యాదోిగ (కుంభము), అంత్యభం (మీానము), ద్వాదశరాసులకు
గ్రీకుభాషానామములు పెట్టియున్నాడు. ఇందు కుళీర, హ్యాదోిగ,
అంత్యభశబ్దములు తక్క మిగిలినవన్నియు గ్రీికునామములే. వరాహ
మిహిరుడు క్రీస్తుశకము శింశి-వ సంవత్సరమున బుట్టి శిూ-త్రి-వ సం
వత్సరమునమృతినొందెను. ఈయనకాలమునకుబూర్వమునందుండిన,
సిద్ధాంతగ్రంథములలో సహితము గ్రీకులు(యవనులు)జ్యోతిశ్శాస్త్రము
ంను గట్టివారయినట్లు చెప్పబడియున్నది. మిక్కిలి పురాతనమగు
గర్గసిద్ధాంతములో

శ్లో॥ మ్లేచ్ఛాహి యవనా స్తేషు సమ్యక్ శాస్త్ర మిదం స్థితమ్
ఋషివ త్తేపి పూజ్యంతే కింపున ర్దైవవ ద్విజాః."

(యవనులు మ్లేచ్ఛులయినను వారియం దీశాస్త్రము చక్కగా
నున్నది. వారును ఋషులవలె బూజింపబడునప్పుడు దైవజ్ఞులయిన
ద్విజులను జెప్పవలసినదేమి?) అని వ్రాయబడియున్నది."

దీనిని బట్టిచూడగా నిప్పటివారివలె దామే సర్వజ్ఞులమని
యు దమపూర్వులు చెప్పిన దొక్కటియే సత్యమనియు భావించుకొ
నువారుగాక యప్పటివారు తాము స్వయముగా గృషిచేసి శాస్త్ర
నమును వృద్ధిపఱిచియు దమకుదెలియనిదాని నితరదేశస్థులవలన
ాంచియు నభివృద్ధిజెందుచు వచ్చినట్లు కనబడుచున్నది. తామే
జ్ఞుల మన్న గర్వమును తా మితరులవలన నేర్చుకొన్నచో గౌరవ

ంగోపమను దురభిమానమును, గలవా రెప్పుడును వృద్ధినొందక క్రమ క్రమముగా క్షీణదశకువత్తురు. కాంబట్టి పురోవృద్ధిగోరువారు తాము సత్యమును సర్వవిధముల సంపాదింపఁ బ్రయత్నించుచు మంచి యెం దున్నను గ్రహించుచుండవలెను. పైనిచెప్పిన దురభిమానము మన దేశమునందుఁబ్రబలి సర్వమును మనశాస్త్రములలోనే యున్నదనియు మన మితరులవలన నేర్చుకోవలసిన దేదియు లేదనియు దురభిప్రాయము బలపడనారంభించినది మొదలు శాస్త్రజ్ఞానమంతకంతకు వృద్ధినొందక క్రమక్రమముగా క్షీణదశకువచ్చుచుఁ దుద కిప్పటి హీనస్థితికి వచ్చి నది. ఈ నడిమికాలములో నొక్క భాస్కరాచార్యుఁడు దక్క చక్కని సిద్ధాంతగ్రంథములను రచియించినవా రెవ్వరును గానరాము. ఈభాస్కరాచార్యుఁడు తాను రచించిన సిద్ధాంతశిరోమణియను జ్యోతిశ్శాస్త్రమునందలి గోళాధ్యాయములోఁ దాను జననమొందిన శకసంవత్సరము 1036 అనియు, గ్రంథరచనచేసినది తనముప్పది యవయేటననియుఁ జెప్పుకొని యున్నాఁడు. యూరపుఖండములో 1543-వ సంవత్సరమునందుఁ బరలోకగతుఁడయిన కోపర్నికస్సను జర్మను పండితుఁడు సయుక్తికముగా స్థాపించువఱకును భూభ్రమణ సిద్ధాంతము వ్యాపింపలేదు. ఈ భరతఖండములోఁ గ్రీస్తుశకమున నైదవశతాబ్దములోనుండిన యార్యభట్టాచార్యులవారు వరాహ మిహిరునకుఁ బూర్వమునందే భూభ్రమణ సిద్ధాంతమును బోధించిరి. కాని యది పరిబలక మధ్యగా భూమి స్థిరముగా నుండి దాని చుట్టును సూర్య చంద్ర నక్షత్రాదులు తిరుగుచున్నవన్న యప సిద్ధాంతమే నేటివఱకును వ్యాపించియున్నది. మనపూర్వులకు గ్రహోదుల గతులు తెలియునుగాని గ్రహములకును భూమికిని గల దూరములు సరిగాఁ దెలియవు. ఆకాలమునందు సహాతము నళికా యంత్రము లేవోకొన్ని యున్నను గ్రహవేధకయి యిప్పుడున్న

దూరదర్శకయంత్రాదులు లప్పుడు లేనందున నిప్పుడు తెలిసికొన్న యనేకాంశములు వారి కప్పుడు తెలియుట యసాధ్యమయ్యెను.

ఈగ్రంథమును రచించుటకయి నే నింగ్లీషుభాషలోనున్న కొన్ని జ్యోతిష గ్రంథములను జదువుటయేకాక సంస్కృతభాషలో నున్న సూర్య సిద్ధాంతము, సిద్ధాంతశిరోమణి, పంచసిద్ధాంతిక, మొదలయిన సిద్ధాంత గ్రంథములను సహాము చదివితిని. మనలోని తెలిసినవారి సాయమువలన రాత్రుల గ్రహాములు నక్షత్రములు మొదలయినవానిని జూచి వాని స్థానములను రూపములను గ్రహించితిని. నేను చెన్నపురికిఁబోయి యుండినప్పు డచ్చటి నక్షత్రశాలాధికారుల సాహాయ్యమువలన పగలు శని గ్రహాదులను శని గ్రహము యొక్క యుంగరమును దూరదర్శక యంత్రముతో నచ్చటి యుద్యోగస్థులు చూపఁగాఁ జూచితిని. ఈ పుస్తకమునందు నేను సాధ్యమైనంతవఱకు పారిభాషిక పదములను రానీయక సుగమముగా నుండునట్లు సులభశైలినే యుపయోగించినను శారీరశాస్త్రమునందు వలెనే దీనియందును ఇంగ్లీషు పర్యాయపదములతో పారిభాషిక పదములపట్టికను తుదను జేర్చితిని. పటములు లేనియెడల విషయము సుబోధముగా నుండదుగనుక విశేషవ్యయముచేసి యాయా గ్రహ నక్షత్ర ధూమకేతు సూర్య చంద్రోపరాగాదులను జూపెడు పట ముల నేఁబదింటికంటె నెక్కువగా నింగ్లండునుండి చేయించి తెప్పించి యిందు యుక్తస్థలములయందు వేయించితిని. గ్రహణ విషయమున సామాన్య జనులలో వ్యాపించియున్న పిచ్చి నమ్మకమును బోఁగొట్టవలెనన్న యుద్దేశముతో గ్రహణములకు నిజమైన కారణములను దెలుపుటకుముం దవతారికగా జ్యోతిశ్శాస్త్ర సంగ్రహమునందుఁ గొంత వ్రాయఁబడినది. చదువరుల కింపుగా నుండవచ్చునని దానినిం దుదాహరించుచున్నాను.

"సూర్యబింబముయొక్కయో చంద్రబింబముయొక్కయో కాంతి యంతయుఁగాని కొంతగాని మాయుట గ్రహణమనఁబడును. బింబముయొక్క కాంతియంతయు నడఁగిన-చోఁ బూర్ణగ్రహణమనియు, కొంతమాత్రమే యడఁగిన-చోఁ బార్శ్వగ్రహణమనియు, చెప్పఁబడును. సంపూర్ణ సూర్యగ్రహణము పట్టినప్పుడు సర్వమును వింతగాఁ గానఁబడును— పట్టపగలు మింట నక్షత్రములు కానిపించును; పక్షులు కొలకొలమని కూయుచు గూండ్లుచేరఁబొఱుతెంచును; ఘూకములు గుహలు వెలువడి నానాముఖముల సంచరించును; మూఢుల మనస్సులలో భయ మంకురించును. వేయేల? పగలే రాత్రియగుట సంభవించినప్పుడు లోకములోని వేవి తాఱుమాఱుకావు? ఈప్రకారముగా వ్యత్యస్తదశ సంభవించుటచేత నాలోచనలేని మృగపక్ష్యాదులు సహితము తమతమ స్వభావగుణములను విడిచి తేజోవిహీనములయి నిరుత్సాహములయి యుండునప్పుడు, ఆలోచన పరుఁడయిన మనుష్యుని హృదయమునందు భీతిచేత నెన్ని యూహలు పుట్టవు? మనదేశమునందలి జనులు గ్రహణసమయములయందు సూర్యచంద్రుల కేదో పెద్దపాము మ్రింగుటచేత, మహావిపత్తు సంప్రాప్తమయిన దనియు, తమ్ము మ్లేచ్ఛులసోఁకినదనియు భావించి, స్నానములు చేసియు, నుపవాసము లొనర్చియు, దోషపరిహారార్థముగా దానధర్మము లాచరించియు, నానావిధకర్మలు చేయుదురు. దేశమజ్ఞాన దశయందుండినకాలములో సాధారణముగా జనులమౌఢ్యమహిమచేత నిట్టియాచారములు మొట్ట మొదట నుద్భవమొందును; పిత్రాచార మన్న గౌరవమునుబట్టి యాలోచనమాని తెలివిగలవారు సహిత మాచరించుచు నాఁగా గొంతకాలమున కామూఢాచారములు శిష్టాచారము లగును. అటు వంటి స్థితిల్లో బుద్ధిమంతులయిన యాచార్యపురుషులు బైలుదేఱి

యంధపరంపరగా జను లాచరించెడి యాయాచారములనే తామును
సవిచారపూర్వకముగా ననుసరించుచు వానిని దమకు జీవనాధారము
లుగా మార్చుకొని లాభకరములయిన యట్టి యుత్తమాచారములను
గల్పించిన పూర్వులబుద్ధి సంపదను శ్లాఘించుచు స్వార్థపరత్వముతో
వానికి హేతుకల్పనముచేసి పుస్తకములను రచించి పామరులను మో
హింపఁజేయుదురు. దురాచారము లెప్పుడును ప్రబలేశించినంత సులభ
ముగా వదలిపోవు. ఎంత యవివేకమూలకమయినప్పైనను, దేశమునం
దొక్కసారి నెలకొన్న యాచారపిశాచము చిరకాలము పలువుర
పలుప్రయత్నములుచేసి కష్టపడి వెడలఁగొట్టఁబాటుపడినంగాని యొక
పట్టున కాలు కదల్పదు. గ్రహణములకు ధీమంతులయిన మన పౌరా
ణికులు కల్పించినకారణముల నెల్లవారు నెఱుఁగుదురుగదా! విప్రచి
త్తికిని సింహికకును జతుర్భుజుఁడయి పుట్టిన రాహు వనెడు రాక్షసుఁ
డొకఁడుండెనఁట! దేవదానవులు పాలసముద్రమును మథించి వడసిన
యమృతము నుభయపక్షములకును నిష్పక్షపాతముతోఁ బంచిపెట్టెద
నని చెప్పి విష్ణుఁడు జగన్మోహినీవేషమును ధరించి వచ్చి దేవతలకుఁ
బోయుచుండఁగా వారు త్రాగి యానందించుచున్నప్పుడు విష్ణుమా
యకు లోనయి భ్రమపడి యూరక గుటుకలు నిుంగుచుఁ జూచుచున్న
రాక్షసపంక్తిని విడిచి బుద్ధిమంతుఁడయిన రాహువు మోహినీవేష
మునకుఁ బ్రతిగాఁ దాను దేవతావేషమును ధరించి దేవతాపంక్తిలోఁ
గూర్చుండి యెల్లవారిని మాయచేసినవిష్ణువునే మాయచేసి యమృత
పానముచేయఁజొచ్చెనఁట! సూర్యచంద్రులారహస్యమును గనిపెట్టివిష్ణు
దేవునితో విన్నపింపఁగా నతఁడు చక్రధారచే నాదుష్టరాక్షసుని శిరస్సు
ఖండించె నఁట! అమృతపాన విశేషముచేత రాహువు చావక తల
యొకటియు మొండె మొకటియుఁగా రాహుకేతునామములతో రెండు
స్థిరరూపములఁదాల్చి యొక్కఁ డిద్దఱయి సూర్యచంద్రులు చేసిన

యపకారమునకయి పగపట్టివారినిబట్టి పర్వాదినములయందు పెద్దపాము వలె వారిని క్రింగి విడుచుచుండునట! ఇటువంటి మూఢవిశ్వాసములు నశించి దేశములో గ్రహణవిషయమున మంచిజ్ఞానము వ్యాపించుటకయి నిజమయిన కారణములను దెలుపుదము. నిజమయినకారణములు సర్వజనులకును దెలిసినతరువాత సహితము గ్రహణ సంబంధములయిన కగ్గని లభ్యాసవశముచేత గొంతకాలము జనులను విడువక పోవచ్చును."

ప్రకృతిశాస్త్రములలో నేను రచించిన మూడవది జంతు స్వభావచరిత్రము. దీనియందలి ప్రథమభాగమును 1896 వ సంవత్సరమునందు దాదాపుగా నలువది జంతుపటములతో బ్రకటించితిని. జంతువు లన్నిటిలోను జరాయుజము లనగా మావిలోనుండి పుట్టిన జంతువులు శ్రేష్ఠములయినవి. మనుష్యుడును జరాయువునుండి పుట్టినవాడే. ఈజంతువులు పిల్లలకు పాలిచ్చి పెంచును. మావినుండి పుట్టినపిల్లలకు స్తన్య మిచ్చెడి యాజాతి జంతువులను గూర్చియే యీ ప్రథమభాగమునందు వ్రాసియున్నాను. పుస్తకము చదువువారికి మనోహరముగా నుండుటకయి జంతువుల స్వభావాది వర్ణనము చేయుటయే కాక యక్కడక్కడ వానినిగూర్చిన కథలను మనుష్యులకు వానినిగూర్చి గల యభిప్రాయములను గూడ చేర్చియున్నాను. మనదేశమునందలి హనుమద్వానరములనుగూర్చి యిట్లు వ్రాసియున్నాను.

"చక్కగా నెదిగిన హనుమానులు ముక్కుమొదలుకొని తోక మొదటికి మూడు నాలు గడుగుల పొడుగుండును. తోక దేహమునకంటెను పొడుగుగా నుండును. ఈవానరముయొక్క వర్ణము మనము సాధారణముగా జూచెడు పండుతోటివంటి రంగుకలదిగా నేయుండును గాని వీపు పొడుగునను నల్లనిచాలు యుండును. ఈ జాతి వానరములే పూర్వకాలమునందు రామరావణయుద్ధములో రాము

నికిఁ దోడుపడి రాక్షసులతో యుద్ధము చేసెనని చెప్పుదురు. అందు చేత నీహానుమానులయందు హిందువుల కత్యంతభక్తి కలిగియున్నది. ఇవి యే యల్లరి చేసినను జనులు వాని జోలికి పోక నమస్కరించి యూరకుందురు. కాఁబట్టి యీవానరములు నిర్భయముగా గ్రామములయందు వీధులలో సంచరించుచు, గ్రామములోని తోఁటలన్ని యు తమవే యయినట్లు మనసువచ్చిన తోఁటలోఁ బ్రవేశించి పండ్లు మొదలయినవి యథేష్టముగా ననుభవించుచు, అంగళ్ళలోని ధాన్యాదులను దమ సొత్తయినట్లుగా నంగడివాండ్ర నేమఱించి భక్షించుచు, ఇండ్లనడికప్పులమీఁది కెక్కి లోపలికి గాలి పోవుటకు మార్గము లేర్పఱచునట్లుగా పెంకులు తిరుగవేసి నలగఁద్రొక్కుచు, సర్వాధికారము చెల్లించుచుండును. గ్రామస్థులు వీనిబాధపడలేక తమయిండ్లమీఁద గుండ్లకంపలు మొదలయినవి వేసికొందురు. ఇవి యేహాని చేసినను వీనిని కొట్టకపోవుటయేకాక యెవ్వఁడైన మతాంతరుఁ డీకోఁతిని హింసించినపక్షమున గ్రామస్థులందఱును వానిమీఁద దండెత్తుదురు.

కుక్కలయొక్క స్వభావలక్షణాదులనుగూర్చి వ్రాయుచో నొక చోట నీక్రిందికథ చెప్పఁబడినది.

"ఒకఁడు కొంతకాల మొకకుక్కను బెంచి తరువాత దానిని తనమిత్రున కిచ్చివేసెను. నాలుగుసంవత్సరము లైన తరువాత మొదటి యజమానుఁ డొకనాఁ డొక యడవిమార్గమునఁ బోవుచుండఁగాఁ గుక్క యెదురుపడి యానవాలు పట్టి తోఁక యూఁపించి తనసంతోషమును గనఁబఱచెను. ఇంతటిలో నతని మిత్రుఁడైన క్రొత్త యజమానుఁడును వచ్చెను. వారిద్దఱును కొంతసేపు మాటాడి విడిపోయిన తరువాత కుక్క క్రొత్తయజమానునివెంటఁ బోయెను. ప్రాఁతయజమానుఁడు కొంతదూరము నడచిన తరువాత గడియసేపటిలో కుక్క మరల వచ్చి యాతని కదుఃఖము కలుగఁజేసెను. అతఁడు కుక్క తన

యజమానునివిడిచి యేల వచ్చెనాయని యాలోచించుచుండగా బొదలోనుండి దుడ్డుకఱ్ఱలు చేతఁ బుచ్చుకొని యిద్దఱు మనుష్యులాతని వంక వచ్చిరి. అప్పుడా కుక్క యరణ్యము ప్రతిధ్వని యిచ్చునట్లుగా మొఱుగుచు వారివంక పరుగెత్తఁగా వారిద్దఱును పాఱిపోయిరి. తన ప్రాఁతయజమానుఁ డడవిఁ దాఁటి మంచిమార్గమునఁ బ్రవేశించిన తరువాత నతనిని విడిచి కుక్క తన క్రొత్తయజమానుని కలసికొనుటకయి పోయెను. కఱ్ఱలు పుచ్చుకొనివచ్చిన యిద్దఱుమనుష్యులయొక్క యుద్దేశ మేమో మీ రూహించి తెలిసికోవచ్చును. గతదినమునం దక్కడనే యొకమార్గస్థుని గొట్టి వా రాతని సొత్తు దోఁచుకొనిపోయిరి. కుక్క యాదొంగలు వచ్చుచుండుట చూచియో, అది దొంగలుకొట్టడు స్థల మని యెఱిఁగియో, పూర్వయజమానుని రక్షణము కొఱకు వచ్చియుండును. కుక్కయొక్క విశ్వాసమెంతయైన శ్లాఘ్యమే యముగదా!"

ప్రకృతి శాస్త్రవిషయకములైన గ్రంథములలోఁ బదార్థవిజ్ఞానచకశాస్త్రమును, భౌతికభూగోళశాస్త్రమును, నేను గొంతవఱకుఁ జేసితినిగాని వానిని బూర్తిచేయలేదు. సంగ్రహవ్యాకరణము, కావ్యసంగ్రహము, అలంకారసంగ్రహము, ఆంధ్రతర్కసంగ్రహము, అనెడు నేను రచించిన గ్రంథములు శాస్త్రసంబంధములైనవేకాని ప్రకృతిశాస్త్రములతో సంబంధించినవి కావు.

నేను చేసిన గ్రంథములలో నెల్ల నాంధ్రకవులచరిత్రము ప్రధానమైనదని చెప్పవచ్చును. దీనియొక్క ప్రథమభాగమును నేను 1887 వ సంవత్సరమునందుఁ బ్రకటించితిని. ఈప్రథమ భాగము పూర్వకవులను గూర్చినది. హూణశకము 1450-వ సంవత్సరమువఱకును గలకవులు పూర్వకవులనియు, 1450-వ సంవత్సరమునకుఁ దరువాతను 1650 వ సంవత్సరమువఱకును గలకవులు మధ్యకవులనిరు

1650 వ సంవత్సరమునకుఁ దరువాత నున్న వా రాధునిక కవులని
యు, నేను సంకేతమేర్పఱచుకొంటిని. రెండవభాగము మధ్యకవుల
నుగూర్చినది. మూఁడవభాగ మాధునికకవులను గూర్చినది.
ఈమూఁడుభాగములయందుఁ జెప్పఁబడిన కవులసంఖ్య యిన్నాటి
కంటె హెచ్చుగా నున్నది. పూర్వకాలమునుండియు మనదేశములోఁ
జరిత్రములను వ్రాసెడి యాచార మంతగా లేదు. అందుచేత కవుల
చరిత్రమును వ్రాయుట యెంతో కష్టసాధ్యమయ్యెను. ఎవ్వరో నలు
గురైదుగురుతప్ప కవు లెవ్వరును. వమవంశ వర్ణనములలోఁ దాము
పుట్టినకాలము లైనను దెలుపుకొనలేదు. గ్రంథరచనచేసినకాలము
నంతకు ముందె తెలుపుకొనలేదు. గ్రంథకర్తలనేకులు తమగ్రంథ
ములనురాజులు మొదలైనవారికంకితముచేసియుండుటచేత రాజులకాల
మునుగనుఁగొనిదానినిబట్టికవులకాలమునుగనుఁగొనవలసివచ్చెనురాజు
లకాలములను గనుఁగొనుటకైన మనలోచరిత్రములులేవు. వారుతాము
బ్రాహ్మణులకు భూదానాదులను జేసినప్పుడును, గుళ్లు గోపురములు
కట్టించినప్పుడును, తామ్రశాసనములను శిలాశాసనములను వ్రాయిం
చుచువచ్చిరి. ఆశాసనములలో సాధారణముగాఁ దాము దానాదులు
చేసిన కాలమును వేయించుకొనుచు వచ్చుటచేత తన్మూలమున
రాజులకాలనిర్ణయమును, వారుకృతుల నందుటచేతఁ దద్వారమునఁ
గృతికర్తల కాలనిర్ణయమును, చేయవలసివచ్చెను. కృతికర్తలలో
నధికసంఖ్యాకులు తమ గ్రంథములను రాజుల కంకిత మొనర్పక దేవ
తల కంకితము చేయుచువచ్చిరి. అట్టివారియొక్క కాలమును గనుఁ
గొనుటకయి వారు తమ గ్రంథములయందు పూర్వకవులనుగాఁ
బొగడినస్తుతించినవారి నామములు తక్క వేఱాధారములేవియు కనఁ
బడలేదు. ఆయల్పాధారమునుబట్టి సరిగా వారి కాలనిర్ణయముఁ చేయు
టకు వీలుకలుగలేదు. కొందఱు కవులు తా మాధునికు లయ్యును

స్వీయచరిత్రము

భారతకర్తలయిన కవిత్రియమును దక్క నిటీవలివారి నెవ్వరినికవిస్తు తిలోఁ బేరొక్కనకుండిరి. కవులకాలనిర్ణయమును జేయుటలో లక్షణ గ్రంథములు కొన్ని కొంతవఱకు సాయపడినవి. లక్షణ గ్రంథములను జేసినవారు కొందఱు తాము చెప్పిన లక్షణములకు లక్ష్యములుగా పూర్వకావ్యములనుండి పద్యముల నుదాహరించుచు వచ్చిరి. అప్పకవి తాను గ్రంథరచన కారంభించిన కాలమును దన పుస్తకమునందే వ్రాసికొనియున్నాఁడు. ఇట్లాతనికాలము తెలియుటచేత నప్పకవీయమునందుఁ బేరొక్కనఁబడిన కవులందఱును నాతనికిఁ బూర్వమునందుండిన వారగుట నిశ్చయమే యయిననను, వారిలో నెవ్వ రెంత పూర్వులో తెలిసికొనుట కాపుస్తకము సహితము సహకారికాలేదు. ఇట్లైనన్నియో కష్టము లున్నను నేనెంతో శ్రమపడి గాలనిర్ణయమును గొంతవఱకుఁ జేయఁగలిగినాఁడను. దీని విషయమై దొరతనము వారిచేఁ బ్రకటింపఁబడిన సూర్యాయల్లారవారి దక్షిణ హిందూదేశ శాసనపుస్తకములను మాత్రమే కాక చెన్నపురియందును నితరరాజధానులయందును మైసూరునందును ప్రకటింపఁబడుచు వచ్చిన తామ్ర శిలాశాసనాదులనుగల పత్రికలను పుస్తకములనుచరిత్రములను దెప్పించి నేను చదివితిని. చెన్నపురిచిత్రవస్తుప్రదర్శనశాలలోనున్న తామ్రశాసనములనుజదివితిని. ధనమిచ్చికొనియుమిత్రులసాహాయ్యమునఁ నెరవుపుచ్చుకొనిమాత్సకలకుఁ బ్రతులు వ్రాయించియు కట్టలుకట్టి మూలఁబడియున్న పుస్తకములను గొంద ఱూరకయియ్యఁగా వందనపూర్వకముగాఁ గైకొనియు ముద్రితములుకాని తాళపత్ర పుస్తకములను విస్తారముగా సంపాదించితిని. తంజావూరిలోని సరస్వతీభాండాగారములో తెలుఁగు పుస్తకములున్నవని విని యాకాలమునం దక్కడ మండల న్యాయాధిపతిగానుండిన హామ్మెట్టు దొరగారి సాహాయ్యమున నక్కడనున్న తెలుఁగుపుస్తకముల పట్టికను సంపాదించి నేను స్వయముగా నక్క

డకుఁబోయి పుస్తకములు చదివి వానిలోనుండి నాకుకావలసిన
ములను వ్రాసికొని వచ్చితిని. అంతేకాక యక్కడనున్న పెద్ద
పుస్తకములకుఁ బ్రతులను వ్రాయించి తెప్పించితిని. మూఁడుసంవత్స
రములు వరుసగా వేసవికాలము సెలవులలో చెన్నపట్టణమునకుఁ
బోయి యక్కడి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునకు ప్రతిదిన
మును పగలు పదిగంటలకు భోజనముచేసి పోయి సాయంకాల మైదు
గంటలవరకు నక్కడనుండి తాళపత్రలిఖితపుస్తకములనుజదివి వానిలో
నుండి కావలసిన భాగములను వ్రాసికొనుచుంటిని. ఒకనాఁడు ట్రాము
బండిలో నెక్కిపోయి సముద్రతీరమునదిగి పుస్తకభాగములను వ్రాసికో
నవలెనన్న యుద్దేశముతో నక్కడనుండి కోటకు నడిచిపోయి కావల
సిన పుస్తకమును పుస్తకభాండాగారమునుండి పైకితీయించివ్రాసికో
ఁగోఁగా నాకంచుకకోశము (చొక్కాజేబు) లోని వ్రాఁతపుస్తకము
కనఁబడలేదు. ట్రాముబండిలో దానిని విడిచి వచ్చితినని వెంటనే
మరల సముద్రతీరమునకుఁ బోయి మటియొక్క ట్రాముబండినెక్కి
విద్యుద్బలోత్పాదక స్థానమునకు వెళ్ళి యచ్చట మొదటనెక్కివచ్చిన
బండిని నడుపువానిని కనుఁగొని యడుగఁగా నతఁడేదో వ్రాఁతపుస్త
కము బల్లమీఁదనుండఁగా క్రిందపాఱవైచితినని చెప్పెను. అతనిబం
డిలో మగల నెక్కి యాతఁడు పుస్తకమును పాఱవేసితినన్న స్థలము
నకు వచ్చి దిగి యాసమీపమున వెదకి చుట్టుపట్టులవారిని విచారించి
పుస్తకమిచ్చినచో సొమ్మిచ్చెదనని యాశపెట్టితినిగాని పుస్తకము
జాడ యెక్కడను కానరాలేదు. పుస్తకము తెచ్చియిచ్చినవారి కిరు
వదియైదు రూపాయలు పారితోషకమిచ్చెదనని ప్రకటించినను కార్య
మేకపోయెను. ఇందుమూలమున నేను నెలదినములు పడిన కష్ట
మంతయు నిష్ఫలమయ్యెను. అందుచేత నేను కోటకుఁబోయి చదివిన
పుస్తకములనే మరల చదివి వ్రాసినదానినే మరల వ్రాసికోవలసి

ము. ఆకాలమునందు పాశ్చ్యలిఖిత పుస్తకభాండాగారము కోట నుండెను. ఈ ప్రకారముగా విశేష శ్రమపడి నేను కవులచరిత్ర మును వ్రాసి ముగించితిని. అప్పటికంటె నిప్పుడు కవులచరిత్రమును వ్రాయుటకెక్కువ సౌలభ్యము లేర్పడినవి. పునస్సంశోధనము చేసి కవులచరిత్రము నిప్పుడు వృద్ధిపఱిచి బాగుచేయవచ్చునుగాని వృద్ధుఁడనయి దుర్బలుఁడనయి యుండుటచేత నట్టి సంశోధమునకు వలయు శక్తియు నోపికయు నా కిప్పుడు లేకున్నవి. పైకిచూచువారికి కవుల చరిత్రవిషయమున నేను పడినపాటు తెలియకపోవచ్చును గాని యే యితర గ్రంథరచనావిషయమునను నేనింత కష్టపడలేదని నమ్మించు న్నాను. దీనిని సర్వకలాశాలవారు బహుసంవత్సరములు పరీక్షాపఠ నీయ గ్రంథమునుగా నిర్ణయించి యుండుటచేత నేనుపడిన పర్యా సము సఫలమయినదనియే సంతోషించుచున్నాను. ఈగ్రంథ ప్రకా నమునలన మనవారిలో కవుల విషయమున నావఱకుండిన యభిప్రాయ ము లనేకములు మాఱిపోయినవి. ఆవఱకు నన్నయభట్టును తిక్కన సోమయాజియు సమకాలీనులయినట్టును, నన్నయభట్టారకుని మర ణానంతరమున రాజనరేంద్రుఁ డాంధ్రభారతమును పూర్తిచేయింప వలెనన్న యుద్దేశముతో "నిండు మనంబు నవ్యనవనీతసమాన" మన్నపద్యమునో "మదమాతంగతురంగకాంచన" యన్న పద్యము నో వ్రాయించి పంపఁగా తిక్కన సోమయాజి మరల నాపద్యమునే వేఱుగా వ్రాసి వర్ణము వేసిపంపఁగా నతఁడు భారతశేషమును రచిం చుటకు తగినవాఁడని నిర్ణయించి రాజనరేంద్రుఁ డాతనిని తనయాస్థా నమునకుఁ బిలిపించినట్టును, సర్వజనులును నమ్మించుండిరి. ఈనవ్యూ కిద్దఱకును నడుమ నిన్నూఱు సంవత్సరము లంతర మున్నదని స తుకముగా నేను నిరూపించిన పిమ్మట చదువుకొన్నవారిలో పూర్వా భపక్షయము పూర్ణముగా మాఱిపోయినది. అయినను కవి జీవిత ము

లను మొదట వ్రాసిన గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారు మొద లైనవారు కొంద ఱటుతరువాత సహితము వారిరువురును సమకాలి కులని సాధించుటకయి హేత్వాభాసములను కల్పించి కొంతకాలము పెనఁగులాడిరి. కాని కడపట కార్యములేదని తమవాదము నుజ్జగించి యూరకుండవలసినవా రయిరి. లోకము సామాన్యముగా సత్యము తెలిసిన తరువాత సహితము తన తొంటి యభిప్రాయమును మార్చు కొనుట కొకపట్టున నిష్టపడదు గదా!

నన్నయభట్టీయమని సాధారణముగాఁ జెప్పఁబడెడు ప్రక్రియా కౌముది నన్నయభట్టకృతము కా దనియు, తనపుస్తకమునకు వ్యా ప్తియు గౌరవమును గలుగుటకయి బాలసరస్వతియో మఱియొకరో కల్పించి నన్నయభట్టునకు కర్తృత్వము నారోపించి రనియు, నేను హేతుపూర్వకముగా నాకవులచరిత్రమునందు వ్రాసితిని. దాని నంగీ కరింపక నాయభిప్రాయమును పూర్వపక్షము చేయుటకయి కొందఱు వృత్తాంత పత్రికలలో ఖండనములు వ్రాయఁ బ్రియత్నించిరి. వారి పూర్వపక్షములకు నేను చెప్పిన సమాధానములువిన్నపిమ్మట వారిలో ననేకులు తమయభిప్రాయములు మార్చుకొనిరి. అట్టివారిలో నొక్క రైన గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగా రొకసందర్భమున నా సిద్ధాంతము నంగీకరించుచు వ్రాసినప్పు డముద్రిత గ్రంథచింతామణి పత్రికాధిపతులైన పూండ్ల రామకృష్ణయ్యగారు; "మనవాదమును నిలువఁబెట్టవలసిన మీరే యిట్లు ప్రతిపక్షులలోఁ జేరినఁ జెప్పవలసిన దేమున్న" దని వ్రాసిరి. మనలో ననేకులకు తమవాదము గెలువ వలెనన్న యభిలాషమే కాని సత్యమును గ్రహింపవలెనన్న యభిలాష ములేదు. తానుపట్టిన కోడికి మూఁడేకా ళ్ళను వారితో వాదించి ఎవ రొప్పింపఁ గలుగుదురు? ఇప్పు డధిక సంఖ్యాకులీవిషయ

మున నాయభిప్రాయముతోనే యేకీభవించుచున్నట్లు కనఁబడు చున్నారు.

యతిప్రాసములయందు రేఫఱకారమైత్రిని గూర్చి కూడ బమ్మెర పోతరాజు చరిత్రమునందు విశేషముగా వివాదము చేయఁబడి నది. నేను నాపుస్తకములయందు రేఫఱకారమైత్రి చేసినవాఁడను కాకపోయినను, ఈభేదము భాష కనావశ్యకమనియు పూర్వమునందీ భేదము లేక నడుమ తెచ్చి పెట్టఁబడిన దనియు దానిని తొలఁగించుట కర్తవ్యమనియు నామతము. చదువరుల కీవిషయము మనోహరము గా నుండునని తలఁచి యందలి కొన్ని భాగముల నిం దుదాహరించు చున్నాను.

"రేఫఱకారములకు మైత్రి యుండఁగూడ దని నన్నయ్య భట్టారకాదుల యభిప్రాయ మగునా యనియు సంశయింప వలసి యున్నది. నన్నయభట్టు రేఫములనుగాఁ బ్రయోగించిన వానిని గొన్నిటిని శకట రేఫములనుగాను శకటరేఫములనుగాఁ బ్రయో గించిన వానిని గొన్నిటిని రేఫములనుగాను తిక్కన ప్రయోగించి యున్నాఁడు. అయినను రేఫశకటరేఫముల విషయమయి పెనఁగు లాడువారు వాని కన్నిటికిని ద్విరూపములు గలవని చెప్పుదురు. అట్లుననిపక్షమున రేఫములకును ఱాలకును మైత్రిలేదను తమవాదము పడిపోవునన్న భీతిచేత పన్నిన పన్నుగడ కాని యిది మఱియొకటి కాదు. ఒకపదమునందలి యొకక్షరము రేఫమును శకటరేఫమును నగుననుటవలనఁ దన్మైత్రి కూడదను వాదమునకే దార్ఢ్యము కలుగునని నాయభిప్రాయము. ఒక పదమునందలి రేఫము అకార ముగా మాఱినప్పుడు ప్రత్యేకముగా రేఫ అకారములకు మైత్రి కలిగియున్న నేమి బాధ కలుగునో నే నూహింపఁజాలకున్నాను. తెలుఁగుపదములం దివి ఱాలని నిర్ధారణము చేయుటకు వారి కేమి

యాధారము లున్నవో మొట్టమొదట నాకుఁ దెలియకున్నది. కవి త్రియమువారి ప్రయోగములందు సంస్కృతపదములతో యతి ప్రాసములయందుఁ జేరనివాని నన్నిటిని శకటరేఫములనుగా నిర్ణ యించియున్నారు. రేఫములను గలిగియుండియుఁ దెలుఁగుపదములు యతిప్రాసములయందు సంస్కృతపదములతోఁ జేరక యుండరాదా? "నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తునిత్యం స్యాత్" అని వాగను శాసనుఁడు చెప్పియుండుటచేత లఘ్వలఘు రేఫములకు మైత్రి కూడ దంటరేమో! ఆంధ్రశబ్దచింతామణి నన్నయభట్టు చెప్పినదయి యుండదని యాతనిచరిత్రమునందు నిదర్శనపూర్వక ముగాఁ జూపఁబడియున్నది. కాఁబట్టి రేఫ ఱకార వైరము నన్నయ భట్టుమతముకాదని సందేహింప వలసియున్నది. ఈ భేద మావశ్యక మని చెప్పిన బాలసరస్వతిసహిత మీభేదమును గనిపెట్టలేక తన చందిరికాపరిణయమునందు రేఫఱకారములకుఁ బ్రాసమైత్రి చేసి యున్నాఁడు. రేఫఱకారమైత్రి కూడ దని పూర్వకాలమునందు కొందఱి మతమైనను కూడుననియుఁ బలువురమతమై యున్నది. భారతాదుల నామూలాగ్రముగాఁ బరిశోధించి యుభయభాషల యందును సర్వతోముఖపాండిత్యము గలవారయిన బమ్మెర పోతన, పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు, పింగళి సూరన, అలసాని పెద్దన మొదలైన తొంటికవు లనేకులు రేఫఱకారమైత్రి నంగీకరించిన పక్షమువారు.....

కవిత్రియమువా రొక్కపదములోని యొక క్షరమునే యొకప్పుడు రేఫమునుగాను మఱియొకప్పుడు శకటరేఫమునుగాను ప్రయోగించుట చేతనే వారికా భేదమంత సమ్మతము కాదని స్పష్టపడుచుండ లేదా? అప్పకవి మొదలైనవారీ ద్వైరూపములను నడుమఁ దెచ్చి పెట్టినారు. మఱియొక హల్లుతోఁ జేరియున్నప్పుడు బండిఱా రేఫముతో యతి

ప్రాసములందు మైత్రి చెందుచుండఁగా, రేఫము సవర్ణములు గాని ఋకారముతోను ఌకారముతోను మహాకవి ప్రయోగములయందు యతిప్రాసల మైత్రిని బొందుచుండఁగా, సవర్ణమయిన బండిఱాతో నేల మైత్రి చెందరాదో తెలియరాదు. అనావశ్యకములైన నిర్బంధములను దీసివేసి భాషను సుసాధ్యము చేయుట పరమ ప్రయోజనకరమగుటచేతను, రేఫఱకారభేదమువలన భాషకొక ప్రయోజనము కలుగకుండుటచేతను పూర్వకవు లనేకులు వానిమైత్రి నంగీకరించియుండుటచేతను, మన పండితులు దుర్గ్రాహ్యమయిన యీభేదమును బాటింపక భాష చిక్కఁ కొంతవదల్చ సమ్మతింతురని నమ్మచున్నాను. పదములు రేఫభేదమును గలిగియున్నచో నర్థభేదముకూడఁ గలిగియుండు నందురేమో. మనలక్షణవేత్తలు చేసిన నిర్ణయమునుబట్టియో యెన్నిపదములు సమానార్థములుగలవే యుభయ రేఫములుగా నుండలేదు? అర్థభేదమును నిర్ణయించుటకుఁ బ్రకరణ సాహచర్యాదులు సాధనములుగాని వ్రాయఁబడిన రూపము గాదు."

నడుమ విడువఁబడిన భాగములో రేఫఱకారములకుఁ గవిజనాశ్రయమునందు యతిప్రాసమైత్రి చెప్పఁబడెననియు శారదాదర్పణము నందు యతిమైత్రి చెప్పఁబడినదనియు, రేఫఱకారమైత్రిని దూషించి యామత మవలంబించినవారిని గుకవు లని దూషించిన యప్పకవియే తనకా భేదము తెలియక రేఫఱకారమైత్రి చేసి తానును దానభివర్ణించిన కుకవికోటిలోనే చేరెననియు, అలసానిపెద్దన, కృష్ణదేవరాయలు, పింగళి సూరన్న, అయ్యలరాజు రామభద్రుఁడు, పిల్లలమఱ్ఱి పినవీరన్న, సంకుసాల నృసింహాకవి రేఫఱకారములకుఁ దమగ్రంథములయందు యతిప్రాస మైత్రి చేసిరనియు, పూర్వులు తద్భవమునందును దీర్ఘములమీఁదను బండిఱా లేదని చెప్పఁగా నిప్పటివా రా రెండు చోట్లను గూడ నున్నదని చెప్పుచున్నారనియు, కూచిమంచి తిమ్మ

కవి బండితో సంయుక్తమయినప్పుడు రోషముతో మైత్రి చెందునని చెప్పఁగా నిప్పటివా రట్టిచోట్ల బండితో రోషముగా మాటాడునని చెప్పుచున్నా రనియు, పద్యముల నుదాహరించుచు లక్ష్యసహితముగా వ్రాయఁబడినది.

కవిచరిత్రములను వ్రాయుటకయి తెలుఁగులోనున్న యముద్రితములును ముద్రితములును నయియున్న గ్రంథశతములను జదువుచు కొంద ఱాధునికుల గ్రంథములను జదివినప్పు డిటువంటి గ్రంథము లేల వ్రాయఁబడెనా యని మనస్సులో చింతయుఁ గోపమును గలిగి వానివిషయమునఁ గొంత కఠినముగ వ్రాయవలసినవాఁడనైతిని. ఇటువంటిగ్రంథములలో నొక్కటియైన గణపవరపు వేంకటకవియొక్క పరిబంధరాజ వేంకటేశ్వరవిలాసమునుగూర్చి వ్రాయుచు నాతని చరిత్రములో మొదట తెలుఁగుకవిత్వ మెట్లారంభ మయి కడపట నెట్టిస్థితికి వచ్చుచున్నదో నాయభిప్రాయ మిట్లు వ్రాసితిని—

"సంస్కృతములోనున్న జ్ఞానధనమును జనులకు వెదచల్లవలె నన్న పరమార్థచింతతో మొట్టమొదట నన్నయభట్టారకాది మహాకవులు పదునొకండవశతాబ్దారంభమునుండి సులభశయ్యను సంస్కృత గ్రంథములఁ దెలిఁగింపఁ దొడఁగిరి. ఈ భాషాంతరీకరణ కార్యము పదునైదవశతాబ్దారంభమువఱకును నవిచ్ఛిన్నముగా జరగుచువచ్చెనుకాని యిట్లు భాషాంతరీకరణమునకుఁ బూనుకొన్నవారిలోఁ గడపటివారగు శ్రీనాథులు దమపూర్వులకన్నఁ దాము ఘనులనిపించుకోవలెనన్న చింతచేతనో, మఱి యే హేతువుచేతనో, సంస్కృతపదభూయిష్ఠములైన దీర్ఘసమాసములతో నింపి రసమును జెఱుపకపోయినను దమగ్రంథములు బహుజనులకు దుర్గ్రాహ్యమైన కఠినశైలిని జేసిరి. ఇట్లాకాలములో భారతభాగవతరామాయణాదిముఖ్యగ్రంథములన్నియుఁ దెలిఁగింపఁబడఁగా, అటుతరువాతఁ బదునాఱవశతాబ్దా

రంభమునం దల్లసాని పెద్దనాదు లొకక్రొత్తతోర్పవను ద్రొక్కి కేవల భాషాంతరములుకాకుండఁ బురాణములలోని కథలను గైకొని స్వక పోలకల్పితములైన వర్ణనలను జేర్చి పెంచి శ్రీనాథాదుల శయ్యానవలం బించి రసవంతముగాఁ బ్రబంధములను జేయ నారంభించిరి. ఈపని నూఱునూట యేఁబది సంవత్సరములవఱకును జరగుచు రాఁగా, 1650-సంవత్సరములోపల బహుమార్గముల నూతన ప్రబంధము లనేకములు తెలుఁగునఁ జేయఁబడినవి. అంతటితో నూతనసృష్టి బహుతరముగా నంతరింపఁగా, ఈవలివారు వసుచరిత్రమును మాతృకనుగాఁ గొని దానికి పాఠాంతరములో యన్నట్లు పూర్వవర్ణనములనే తలలు మార్చి ప్రయోగించుచు వెనుకటిప్రబంధముల ననుకరించి తమ ప్రబంధము లల్లఁజొచ్చిరి. చేసినదానినే వేఱుమార్చి మరలఁజేయుచుం డుటచేత నూతనార్థ కల్పనలను జేయుట దుష్కరమయినందున నిటీవలివారిలోఁ గొందఱు మహానుభావులగు పురుషు లాయర్థలోపము నుబడాటోపముతోఁ బూరింపఁ బ్రయత్నించిరి. పూర్వపువా రక్కడక్కడ సముచితముగా శబ్దాలంకారములను జేర్చుచువచ్చినను భాషావధూటికిఁ బ్రాణమైన యర్థసారస్యమును జెడఁగొట్టకుండిరి. ఇటీవలివా రర్థసారస్యము నంతగాఁ బాటింపక నిఘంటువులను వెదకి పదము లేరి కూర్చి బంధించి తమసరస్వతిని, హృదయాకర్షకము కాక పోయినను, కర్ణరసాయనముగా నైనఁ జేయఁ బాటుపడిరి. ఇట్టివా రిలో నెన్నికగన్న కొందఱు బంధాదుల నతిమాత్రముగాఁ జేర్చి యర్థ సారస్యమును బూర్ణముగాఁ జెఱచి యవయవములు విఱిచి తమ భాషా వధూటిని వికృపినిజేసి శవపాత్రయను జేసిరి. మన యీవేంకటేశ్వరవి లాసకృతికర్తయు బలరామచరిత్ర కృతికర్తయైన గుడారు వేంకటదాస కవియుఁ గొంతవఱకీ కడపటితెగలలోఁ జేరినవారు .... నవరసరసికు లెప్పుడును హృదయాహ్లాదకరముగా నర్థకల్పనము చేసియు, కర్ణరసా

యనముగా మృదుమధురవాగ్గుంభనలతో భావములఁ గూర్చియు, మానసోద్దీపకముగా నీతిపోషణ మొనర్చియు వర్ణనలు చేయఁగలిగిన కవిని మాత్రమే మెచ్చుకొందురు కాని కావ్యదోషములకు లక్ష్యము లగునట్లుగాఁ నర్థగౌరవమును జెఱచి పదముల విఱిచి పద్యములలోఁ బద్యములను దూర్చినవారిని మెచ్చుకోరు."

పయినాయభిప్రాయములను జనులహృదయములలో నాటు నట్లుగా తేటపఱుచుటకయి నే నాకాలమునందు 'సరస్వతీనారదవి లాప' మనువేర నొక చిన్న పద్యపుస్తకమును జేసితిని. అందలి పద్య ములఁ గొన్నిటినిం దుదాహరించుచున్నాను.

మ. రమణీయోక్తులచేత నర్థగుణసారస్యంబు గల్పించుచుం
దమి నాయంగచయంబునకు సహజసౌందర్యంబు పెంపొందఁ గొం
చె మలంకారము లుంచి తొల్లిటికవుల్ చేష్టాచమత్కారభా
గ్యము హెచ్చించుచు దీర్ఘకాలము ననుంగాపాడి రర్హక్రియన్.

చ. అటు నుఖియించుచుండఁగ మదాస్యమునందు నిరర్థకంబులై
పటపటలాడు శబ్దముల బల్మిని బెట్టి, రసంబు నెట్టి, యు
క్కటికములే కలంకరణకైతవముం గొని మేను కుట్టి, యి
ప్పటిఘను లార్తిపెట్టెదరు ప్రాణము తీసి ననుం గలంచుచున్.

క. తెలియదు సుమ్మిప్పుడు నా
పలుకుల యర్థంబు నాకె భావము లేమిన్;
వెలసొమ్ములుగా కివి సం
కెల లయి కడు నాదు మేనికిన్వ్రీత నించున్.

సీ. దయ మాలి తుదముట్టఁ దలకట్లు నిగిడించి
ధీరుఁడై నన్ను బాధించు నొకఁడు;
పాదంబులోపలఁ బాదంబు లిమిడించి
వీరుఁడై నన్ను నొప్పించు నొకఁడు;

ప్రాసంబుపైఁ బెక్కు-ప్రాసంబు లడరించి
పోటుబం టయి నన్నుఁ బొడుచు నొకఁడు;
బెండుపల్కు-లు గూర్చి నిండించి నగలంచు
దిట్టయై చెవులు వేధించు నొకఁడు;
ఖడ్గచక్రాదిరూపము ల్గానిపించి
వర్ణముల్ మార్చి ననుఁ జిక్కు-పఱుచు నొకఁడు;
కుమతు లొడలెల్ల విఱిచి ప్రాణములు తీయ
నొడలి పసలేక శుష్కించి యున్నదాన.

క. సుందరబహురసపుష్టి న
మందానందంబు బుధులమది కిడదేనిఁ
ఛందోబద్ధంబగు పద
బృందాటోపంబు తాఁగవిత్వం బగునే?

క. రసములు కావే ప్రాణము
లసమానకవిత్వకాంత కవనీస్థలిలో
రసహీనమైన కవితకుఁ
బొసఁగించు నలంకృతి శవమున కిడు తొడవో.

క. విను ఛందోబద్ధంబను
ఘనకారణమునఁ బ్రతుకుఁ గననగునేనిఁ
తనువది వదలి వెసం జ
క్కనిమ్మృతినొందుటయె లెస్సు కవితా సతికిఁ.

క. కవితాసతి జీవకళన్
శ్రవణోత్సవభాషణంబు సలిపెడున ట్లుం
డవలెం గాక యొకప్పుడు
శవమువలె న్నిద్రితవలెఁ జన వుండంగఁ.

సరస్వతీ నారదవిలాపము, నారదుఁడు తనతల్లియైన సరస్వతి యొక్క యప్పటిరూపమును జూచి యూనవాలుపట్టలేక కారణమడుగఁగా నామె తనదురవస్థ చెప్పుకొని విలపించినట్లున్న యుత్తరప్రత్యుత్తరరూపమైన సంవాదగ్రంథము. ఇందలి పయి మొదటి మూఁడు పద్యములును సరస్వతిచేత నారదునితోఁ జెప్పఁ బడినవి. ఇందలి మూఁడవ పద్యమునందలి తలకట్టు, పాదములు, ప్రాసములు, బెండుపల్కులు, ఖడ్గచక్రాదులు, వర్ణములు, అనుపదములలో శ్లేషములున్నవి. తలక ట్లనఁగా శిరోబంధనములు, అకారములు; పాదములనఁగా కాళ్లు, పద్యచతుర్థభాగములు; ప్రాసము లనఁగా ఈకెలు, పద్య ద్వితీయాక్షరములు; బెండుపల్కులనఁగా, జీలుగుబెండుముక్కలు, నిస్సారపదములు; ఖడ్గచక్రాదు లనఁగా కత్తులు చక్రములు మొదలైన యాయుధములు, ఖడ్గచక్రాదిబంధములు; వర్ణము లనఁగా (మొగము) వన్నెలు, అక్షరములు.

హాస్యసంజీవనియొక్క మొదటి రెండవ మూఁడవభాగములు, వివేకవర్ధనియొక్క పరిథమద్వితీయతృతీయభాగములు, ఉపన్యాసమంజరి, అనునవి నేను పత్రికల కప్పుడప్పుడు హాస్యరస పరిధానములుగాను వివిధ విషయ వివరణములు గాను నీతిమత ధర్మబోధకములు గాను వ్రాసిన వ్యాసములెత్తి ప్రత్యేకముగా ముద్రింపఁబడిన పుస్తకములు. ఇందుఁ బ్రకటింపఁ బడినవి గాక నేను వ్రాసిన హాస్యసంభాషణములును వ్యాసములును నీతి ధర్మ విలేఖనములును బెక్కులు గలవు. అపూర్వ బ్రహ్మచర్య ప్రహసనము, విచిత్రవివాహ ప్రహసనము, మహాబధిర ప్రహసనము, పునర్మరణ పరిహసనము, బలాత్కార గానవినోద పరిహసనము, కలహప్రియాప్రహసనము, మహామహోపాధ్యాయ ప్రహసనము, యోగనిద్రా ప్రహసనము, మహావంచక ప్రహసనము, అసహాయశూర ప్రహసనము, అను పదియు నింగ్లీషుభాష

లోనున్న పరిహాసనముల ననుసరించి పేరులను కొంతకథను తెనుఁగు వారి కనుకూలముగా నుండులాగున నేను మార్చివేసిన పరిహాసనములు. కలిపురుష శనైశ్చరవిలాసము, వేశ్యాప్రియ పరిహాసనము, కౌతుకవర్ధని, వినోదతరంగిణి, నాస్యకపోల కల్పితములైన పరిహాసనములు. కలిపురుష శనైశ్చర విలాసములోని సురాపాన విషయకమైన సంభాషణములోని కొంతభాగమును వినోదార్థముగా నిందు దాహరించుచున్నాను—

"మద్యప్రియుఁడు—ఈరెండు పానాలూ చాలకపోతే సురాపానం కూడా చెయ్యవచ్చును. అదికడుపులోపడితే స్వర్గసుఖమంతా భూలోకంలోనే కలుగుతుంది. దాని తల్లికడుపు చల్లగా కల్లమ్మ్మా వారు వెయ్యేళ్ళు వర్ధిల్లవలెను. కల్లుముంతకు వెయ్యినమస్కారాలు చేస్తాను. (దాంభికునితో నేకాంతముగా) ఒరే నోటికాడి కల్లుపడగొడితే పాపంవస్తుందిసుమా. అడ్డుచెప్పబోకు.

దాంభి—(తనలో) ఈ శనిగాడిచేత సురాపానం చేయిస్తే ఆమయికంలో వేశ్యమాట మరచిపోతే యిప్పటికి నాశని వదులుతుంది. నేను ప్రోత్సాహంచేస్తాను. (బిగ్గరగా) సుర దివ్యమైనది. భూలోకంలోవున్న దివ్యమయిన వస్తువల్లా వక్కకల్లే. అందుచేతనే మాపెద్దలు దానికి దివ్యులతో సమానంగా 'సుర' అని పేరు పెట్టినారు.

శని—దానియం దంత సుగుణమున్నదా? మనుష్యులు యజ్ఞాలలో దేవతలకు సమర్పించే సోమరసం నేను పానంచేసినాను. అది అమృతముకంటెనూ బాగావుంటుంది. అంత రుచిగా వుంటుందా?

దాంభి—వెధవరసం సోమరసంయేమిటి? మధురసంతాగితే మీరు మళ్లీవదిలిపెట్టరు. మీరు వెళ్ళేటప్పుడు ముంతెడుకల్లు తీసుకొని వెళ్లి కాస్తకాస్త దేవతలకు చవిచూపిస్తే రేపటినుంచి దేవతలంతా కల్లుంగళ్ళకాడనే వుంటారు. సోమరసమే మెచ్చుకునేవారు మధురసం

రుచి మరిగితే మళ్ళీ వదిలిపెడతారా? నేను వెనుక యజ్ఞంచేసినప్పుడు సోమిదేవితోగలసి సోమరసం కొంచెం పానం చేసి చప్పగ యేడిసినట్లే వుండేటప్పటికి తుప్పుక్కున అధ్వర్యుడిమొఖం మీద వుమ్మేసినాను. తరువాత శాక్తేయంలో పరివేశించి కల్లు వక్కసారి చవిచూచిన తరువాత అప్పటినుంచీ మళ్ళీ వదలడంలేదు. దాని మహిమ మహా దొడ్డది. మీరు సేవించవలెను.

శని—అలాగయితే దేవతానివేదనకు తీసుకురండి.

మద్య—అయ్యా! నేను కృతార్థుణ్ణి అయినాను. నేను తాగగా మిగిలింది కల్లుముంతలో సగంవున్నది. అది దేవతానివేదన చేసుకుంటాను. అది యెంగిలిదని దేవరవారు సందేహపడవలసిన పని లేదు. మూడువిధాలపానాలలో దేనికీ వుచ్చిష్టంలేదు....(అని కల్లు ముంత చేతికిచ్చుచు) ఓసురాదేవీ! అమ్మవారూ! తల్లీ! నీవీ దేవుడి హృదయంలోచొచ్చి నీమహిమ చూపించి భక్తుడికి వరాలు యిచ్చే టట్టు చెయ్యవలెను. నీకు మ్రొక్కుతాను. నేను కోరేవరమల్లా నన్ను యీదేవుడు కల్లు సముద్రంకాడ పడవెయ్యవలెను. నేను యెన్ని దేశాలు తిరిగినా పురాణాలలోనేకాని కల్లు సముద్రం యెక్కడా కనపడకుండా వున్నది. నాకు కల్లుసముద్రం యెవడు చూపితే నాపాలి కతడే దేవుడు.

శని—(పుచ్చుకొని కల్లుత్రాగి) రుచి దివ్యంగా వున్నది.

మద్య—కొంచెంసేపు తాళితే తలకెక్కి మరీ దివ్యంగావుం టుంది. సురయొక్క మహిమ సురలకైనా దుర్వగాహమే. అది తాగితే వెయ్యేళ్లు తపస్సుచేసిన యోగులకైనా సాధ్యంకాని అద్వైత సిద్ధి వక్కనిమిషంలో అవుతుంది. అప్పుడు ద్వంద్వాలు యేమీవుం డవు. బ్రహ్మానందం కలుగుతుంది. మురికికాలువలు హంసతూలికా తల్పాలవుతవి. బట్ట విప్పివేసుకున్నా కట్టుకున్నా వక్కటేలాగు వుం

టుండి. బట్ట విడిచిపోయి దిగంబరినై నేను మొన్న మురికికాల్వలో పడి వీధి పక్కను సురాపాన మహిమచేత బ్రహ్మానందం అనుభవిస్తూ వుంటే ఆనందపరవశుడనైవున్న నాకు మాబంధువులు వచ్చి బ్రహ్మ రథంపట్టి యింటికి తీసుకునివెళ్ళి బిందెడునీళ్లు నెత్తిమీద అభిషేకం చేసినారు.

దాంభి—సురాపానంలో యిటువంటి సిద్ధులు యింకా యెన్నో వున్నవి. అప్పుడు సరస్వతీదేవి తనచిన్ననాటి తడబాటు పలుకులతో జిహ్వాగ్రమందు నటిస్తూవుంటుంది. కొందఱు మూఢులు సురాపానం పాపమంటారుగాని, పాపమే అయితే తాగినవాళ్ళను బ్రాహ్మలు యెందుకు కులంలో చెలివెయ్యరని ఆలోచింపరు.

శని—(నాలుక తడఁబడ) అర్రెర్రెర్రే. (బ్రోబ్రోబ్రోగంది.

మద్య—అదుగో! అదుగో! అదుగో! దేవుణ్ణి కల్లమ్మనాళ్ళ పూనింది. సురాదేవి ఆవేశించడంచేత యిప్పుడిప్పుడే వాక్కువస్తూ వున్నది. ఓయీ! దాంభికా! చుట్టతీసుకునిరా? ధూపంవేసియీదివ్య జ్ఞానంలో వుండఁగానే మనం యీదేవుణ్ణి అడిగి పురాణాలలో వుండే మన సంశయాలన్నీ తీర్చుకుందాము.

దాంభి—సందేహాలు తీర్చుకోవడానికి యిదే సమయం. స్వామీ! యిప్పటివాళ్లు భూమి తిరుగుతూ వున్నదంటారు. అది నిజమేనా!

శని—అర్రెర్రెర్రే. అంతా నిజం భూమి తిరుగుతూవున్నది. ఇల్లు తిరుగుతూ వున్నది. సమస్తమూ తిరుగుతూ వున్నది. నాదేహం కూడా తిరుగుతూవున్నది.

జన్మాంతరము, అతిబాల్య వివాహము, విగ్రహారాధనము, ఈశ్వరదత్తపుస్తకములు, ఈశ్వరోపాసనము, ప్రార్థన, మానుషధర్మము, విద్యాధికులధర్మములు, మనుష్యజీవితముయొక్క పరమార్థము

దానిని పొందు మార్గము, వైరాగ్యము, విద్యాధురీణులయర్వాక్కృత్యములు, వర్ణము, హిందూమతములు, స్వయంకృషి, సకాయకష్టకర్మలు, వేశ్యాకాంతలయుపన్యాసము, ఐకమత్యము, దానములు, స్త్రీపునర్వివాహ చరిత్రము, స్త్రీపునర్వివాహ విషయకోపన్యాసము, స్త్రీపునర్వివాహవిషయక ప్రథమ విజ్ఞాపనము, స్త్రీపునర్వివాహ విషయక ద్వితీయవిజ్ఞాపనము, స్త్రీపునర్వివాహ శాస్త్రసంగ్రహము, స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులు, దేశీయ మహాసభయు దాని యుద్దేశములును, శంకరాచార్యులు, బసవరాజు గవర్రాజుగారి జీవితచరిత్రము—— ఇవి యప్పుడప్పుడు నేను సభలలో వ్రాసికొనివచ్చి చదివిన యుపన్యాసములు. వ్రాసికొని రాక కేవలవాగ్రూపముగా సభలలో నే నిచ్చుచువచ్చిన యుపన్యాసములు వీని కంటె నాలుగు రెట్లయినను గలవు. ఆరంభదశలో నామిత్రులు నేను చక్కగా వ్రాయగలనుగాని మాటాడలేనని భావించుచుండిరి. కృష్ణామండలములోని కాకెంపూడిలో ప్రాడ్వివాకుడు (Dt. Munisiff.) గానుండిన నామిత్రులు చల్లపల్లి రంగయ్యపంతులుగారు 1877 వ సంవత్సరము అక్టోబరునెల 4-వ తేదిని నాకు వ్రాసిన యుత్తరములోని కొన్ని పంక్తుల నిచ్చట ననువదించుచున్నాను—

"Don't neglect your studies for F. A. Let me know if you like to accept a post the emoluments of which will not be less than your present salary and will not exceed Rs. 50 in the collectorate. The only defect I can find in you is that you are too mild and that your words are not at all as forcible as your writing and composition. You are like the author of "The Traveller." You cannot shine as a pleader. Of course, this is my simple opinion and I cannot say that I am right in my supposition. I would advise you to accept a post in the Revenue Department."

(ప్రథమశాస్త్ర పరీక్షకు మీరాచదువు నశ్రద్ధ చేయకుండు. వేతనము మీ యిప్పటి జీతము (రు 25—0—0) న కంటె తక్కువగాను

స్వీయచరిత్రము

ఏబదిరూపాయల కంటె ఎక్కువగాను ఉండని కర్గ్రాహికార్య స్థానములోని యొకయుద్యోగము నంగీకరించుట మీ కిష్టమేమో నాకు తెలుపుఁడు. మీలో నేను కనుఁగొనఁగలిగిన లోపమెల్లను మీ రతి శాంతులగుటయు మీమాటలు మీభ్రాతవలెను అంతవీర్యవంతము లెంతమాత్రమును గాకుండుటయు నయి యున్నది. మీరు "మార్గస్థుఁడు" (The Traveller) గ్రంథకర్తవంటివారు. న్యాయవాదిగా మీరు ప్రకాశింపఁజాలరు. ఇది నిశ్చయముగా కేవలము నాయభిప్రాయము; నాయూహ సరియైన దని నేను చెప్పఁజాలను. కర్గ్రాహక శాఖలో పని నంగీకరింపవలెనని మీకు హితము చెప్పుచున్నాను.)

తరువాత నాఱు సంవత్సరముల కనఁగా 1883-వ సంవత్సరమునందు రంగయ్యపంతులుగారు విశాఖపట్టణములో ప్లీడ్వాకుఁడుగానుండినకాలములో నే నక్కడకుపోయి యిచ్చిన యుపన్యాసములను విని యాశ్చర్యపడి తమతొంటి యభిప్రాయమును పూర్ణముగా మార్చుకొనిరి. నేను గంటలకొలఁది తడవుకొనకుండ నుపన్యాసములు చేయఁ గలిగినను, నావాగ్రూపములైన యుపన్యాసము లెప్పుడును నా లిఖితోపన్యాసము లంతశక్తిమంతములుగా నుండకపోవుట సత్యమే. మొదట నాది పెద్దగొంతుకకాదు; రెండవది చెప్పునప్పుడు నా కభినయము లేదు; మూడవది వినువారి వంకఁ జూడక తలవంచుకొని నాధోరణిని నేనే యూగక చెప్పుకొనిపోవుట. ఇవి మంచి వక్తకుండవలసిన లక్షణములు కావు. అయినను నేను చెప్పెడునది యుక్తియుక్తముగాను హృదయాంతరాళమునుండి వచ్చిన యవ్యాజమయినదిగాను వినువారికి తోఁచుచుండెను. నాయుపన్యాసధోరణిని దెలుపుటకయి 'విద్యాధికుల ధర్మముల'నుండి కొన్ని పంక్తులిచట నెత్తి వ్రాయుచున్నాను—

"ఇప్పుడు యుద్ధమారంభమయినందున భగవదాజ్ఞను శిర సావహించి మన సామాజికు లిక నెట్టి పౌరుషముతో దురాచార పిశాచములతోఁ బోరాడుదురో యెంతవఱకు విజయమునొందియీ శ్వరమతమును దేశమునందు వ్యాపింపఁ జేయుదురో చూడవలసి యున్నది. యుద్ధమే యారంభము కానిపక్షమున భక్తివిశ్వాసముల తో నీశ్వరసేవయందుఁ దమ ప్రాణముల నర్పించి పోరాడు వీరభటు లెవ్వరో, యీశ్వరద్రోహు లయి పాటిపోయి యసత్యపిశాచముల వాతఁబడు పిటికిపంద లెవ్వరో, తెలియరాదుగదా? ఇంతవఱకును మనమీఁదికి రాక యూరకున్న ప్రతిపక్షు లింతచొరవతో మనపయికి దండు వెడలుటకు వారికిప్పుడేమి బలముదొరకెనని కొందఱు సందే హపడవచ్చును. మునుపీ వంక నుండువారు సహితము భయపడి తమ్మ నుసరింపఁగా నధిక సంఖ్యతో మనమీఁద దాడి వెడలుటకు మన ప్రతిపక్షుల కిప్పు డితర బలము లేకపోలేదు. వారి కిప్పుడు మనుష్యబల ముమాత్రమే కాక తమ్మిప్పు డాశ్రయించి యున్న తమపాలిటిభాగ్య దేవతయొక్క బలముకూడ సమకూడినది. సృష్ట్యాదినుండియుఁ బ్ర పంచములోని వివిధజాతులవారిచేతను గల్పింపఁబడిన సమస్తదేవతల కంటెను బలాధికురా లయి గణనాతీతజనపరంపరచే నారాధింపఁబడు చున్న మహాదేవత యొకటి వారికిఁ బ్రాపయి నిలిచి సకలవిధములఁ దోడుపడుచున్నప్పుడు వారు మనమీఁద దండెత్త సాహసింపక యేల వెనుకతీయుదురు! వారిదేవతతో సమానమయిన చుఱుకుఁదనము గలది నా బుద్ధికి మఱేదియు గోచరముకాలేదు? దాని కెప్పుడును బడ లికయే లేదు. అటువంటి విచిత్రశక్తిగల యపూర్వదేవత మనలను నెలుచుటకయి వారి కెన్నో విద్యల ననుగ్రహించి యున్నది; ఎన్నో యద్భుతసాధనములఁ బ్రసాదించి యున్నది; ఎన్నో యపూర్వ దర్శ నములను తనంతనే కరుణించి యున్నది. తన శక్తిచేత దేవుని రాజ్య

మునే యాకర్షించుకొనఁ గలుగుదునని గర్వించుచున్న యా మహా దేవతయొక్క మహిమలను వేయినోళ్ళవాఁడును వర్ణింపఁజాలఁడు. ఆమె యేకకాలమునందే వివిధస్థలములయందున్న తనభక్తులకెల్లఁ బ్రత్యక్షమయి, యెల్లవారి మనస్సులను పూని, యెల్లవారికిని క్రొత్త క్రొత్త శక్తులను సమయమునకుఁ దగిన ట్లపరిమితముగాఁ బ్రసాదించుచున్నది. ఇంతటి భక్తసులభురా లైన పరిసిద్ధదేవతయొక్క పేరేమో తెలిసికోవలెనని మీలోఁ గొందఱికి వేఁడుక కలుగవచ్చును. అందఱినోళ్ళలో నుండెడి యా పే రెల్లవారు నెఱిఁగియుండవలసిన దే యైనను సమయమున కొకవేళ స్మరణకు రాకపోవచ్చునని నేనే చెప్పుచున్నాను. షడక్షరీ మహామంత్రిమువలె శ్రద్ధతో వినుఁడు. ఆ మహా దేవియొక్క దివ్యనామము "మూఢత్వదేవత." ఇఁక నా దేవత మన మీఁదఁ బ్రయోగించుటకయి తనభక్తుల కనుగ్రహించిన వరలాభ ములఁ బేళ్ళు కొన్ని వినుఁడు. ఆమె వారికి నేర్పినవిద్యలు, పరిహా సములు, దూషణములు, మిథ్యా దోషారోపణములు, మొదలయినవి; వారికనుగ్రహించిన విజయసాధనములు, బెదరింపులు, బహిష్కార యత్నములు, దురోపధ్ములు, మొదలయినవి; వారికిఁ బ్రసాదించిన యపూర్వదర్శనములు తెలుపు నలుపుగాను, సత్య మసత్యముగాను, పుణ్యము పాపముగాను దోఁచెడి విపరీతరూపములు మొదలయినవి. ప్రతిపక్షులు మనమీఁదఁ బ్రయోగించెడు సాధన కలాపమునొక్క స్వభావ మిప్పుడు కొంత తెలిసినది కదా? ఇఁక మనము సత్యకవచ మును దొడిగికొని, ధర్మఖడ్గమును చేత ధరించి, సత్కార్యాచరణ శూరులమయి యీశ్వరపక్షమున నిలిచి యుద్ధమునకు సంసిద్ధులము కావలెను."

1894–95 వ సంవత్సరములో నేను స్వదేశ సంస్థాన చరిత్రా దులను పుస్తకరూపమునఁ జిత్రపటములతోఁ బ్రకటించితిని. నీని

యందు అల్లాఉద్దీన్ చిత్తూరు కోటను ముట్టడించినప్పుడు పద్మిని విషయమున నడచిన యద్భుతపరాక్రమ చర్యలు మొదలయినవి వర్ణింపఁబడినవి

1894-వ సంవత్సరమున నెండకాలపు సెలవులలో నేను చెన్న పట్టణము వెళ్లినప్పుడు తెలుఁగున జీసస్ చరిత్రమును వ్రాయ నారంభించి యాఱు పరిశీలనములు చేసితిని. అది యప్పటినుండియు ముగియక యట్లే యుండఁగా ఈ 1913-వ సంవత్సరము ఏప్రిల్ నెలలో చల్లదనముకయి బెంగుళూరు పోయియుండి యచ్చట మిగిలి యున్న రెండు ప్రకరణములను వ్రాసి పుస్తకము నేదోవిధముగా ముగింపఁగలిగితిని. పుస్తక మంతయు దాదాపుగా నూట యిరువదిపుట లుండును. దీనియందుఁ గొన్ని చిత్రపటములును సలవు. 1894-వ సంవత్సరమునందలి నా శైలికిని దాదాపుగా నిరువది సంవత్సరములకు 1913-వ సంవత్సరమునందు వృద్ధ దుర్బల దశలో వ్రాసిన నా యిప్పటి శైలికిని మిక్కిలి వ్యత్యాసముండి యుండ వచ్చును.

ఉత్తమస్త్రీ చరిత్రములలోని మొదటిభాగమును క్రొత్తగాఁ బ్రకటించితిని. ఇది చిత్రపటములతోనున్న యెనుబది పుటల గ్రంథము. ఈపుస్తకమునందు గ్రేస్ డారిలింగుకన్య, ఆర్లియను కన్య యనబడు జోక్ ఆఫ్ ఆర్క్, ఎలిజబెత్ ఫ్రైదొరసాని, లేడీ జేన్ గ్రే, మేరీ కార్పెంటరు, అనునింగ్లీషుకాంతలయొక్క చరిత్రములును, ఉత్తమమాతయను నుపన్యాసమును ఉన్నవి.

రాజా రామమోహనరాయల చరిత్రమును బహుసంవత్సరముల క్రిందట నారంభించి కొంతవఱకు వ్రాసి విడిచిపెట్టితిని. ఈశ్వరానుగ్రహము వలన దానినిగూడ ముగించి ప్రకటింపఁ గలుగుదునేమో !

సత్యవాదినిలోఁ బ్రికటించిన కొన్ని యుపన్యాసములను, అద్వైతమత సంగ్రహమును, విశిష్టాద్వైత మతసంగ్రహమును, ద్వైతమత సంగ్రహమును, జేర్చి కూర్చి సత్యవాదిని యనుపేరితోఁ 64 పుటలుగల గ్రంథమును నూతనముగాఁ బ్రికటించితిని.

1892-వ సంవత్సరమునం దింగ్లీషులో గోల్డుస్మిత్తను కవీశ్వరుఁడు రచించిన "మార్గస్థుఁడు" అను పద్యకావ్యమును పథికవిలాసమను నామముతోఁ బద్యరూపమునఁ దెనిఁగించితిని. ఆచారవ్యవహారములును బేరులును దేశములును మనవారికి వింతగాఁగనఁబడును గాన కేవల మూలార్థాను సారముగా భాషాంతరీకరింపఁబడిన పాశ్చాత్య గ్రంథములు మనవారి కంతగా రుచింపకపోవచ్చును. భాషాంతరము సుగమముగాను మనోహరముగాను నున్నదని ప్రకటింపఁబడిన కాలమునందు మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులవారు మొదలయినవారు శ్లాఘించిరి గాని దానిని గొని చదువు మహాజనుల సంఖ్యనుబట్టి మనవా రంతగా నాదరించిరని నేను భావింపను. పథికవిలాసములోని కొన్ని పద్యములు నిం దుదాహరించుచున్నాను.

మ. ఘన లోభాత్మకుఁ డొంటిగాఁ దనధనాగారంబు దర్శించి, మో
లినిగూర్చిండి ధనంబుఁబల్మఱునుదా లెక్కించి, లెక్కించి, యా
ధనముల్ కుప్పలుకుప్పలై కడుఁబ్రమోదంబియ్య,నుప్పొంగుఁ; ద
ద్ధనరాసు ల్మఱిచాలవంచుఁ బిదపం దాఁబుచ్చు నిట్టూర్పుల .

మ. నడిచెఁ బెంచ్చుగ దక్షిణానలముకన్నం జంచలంబై, వడి
న్వడి వాణిజ్యము వేఱుతీరములకుఁ నౌకాళితోనంతటఁ;
కడకుం బోరులులేనియూళ్లు, భటశూన్యప్రభూత్తంసముల్,
కడవంగా సిరి తెచ్చిపెట్టినది యెల్లంబోయె నిశ్శేషమై.

చ. తనదుకుటీరనై శ్యమును దద్దయుగేలియొనర్పఁ జెంగట్ట
గనుఁగొనఁడెందు సౌధములు గర్వమునం దల యెత్తు చుండఁగా;
తనదగు శాకపాకకలితంబగు భోజన మేవగింపఁగాఁ,
గనుఁగొనఁ డెందు విందు ధనికప్రభులున్నతితోడఁ జేయఁగన్.

చ. వెలుపును గొల్పుశబ్దమున భీతిలినప్పుడు తల్లిదొమ్మునఁ దా
మతిమతి యంటి పట్టుకొను మాణవకుండునుబోలెఁ, గొండయే
ళ్లతిముతిక్రమోాయుచుఁ వెడలునప్పుడు వాత్యలు వీచునప్పుడుఁ
మతిమతి పాయకుండుఁ గడుమక్కువతోడనతండు స్వాద్రులఁ.

చ. క్షితిని స్వతంత్రతాగరిమ చేయఁగఁజాలు ప్రయత్న మంతయుఁ
హితముగ నెల్లవారలపయిఁ సమభారముఁ బూన్చుటేకదా?
అతి ఘనవృద్ధి నొక్కతెగ యందఱి మించి యతిక్రమించినఁ
హత మొనరించు దానిద్విగుణంబగు భారము క్రిందివారలన్.

తెలుఁగుభాషలో వచనకావ్యములు లేని కొఱత విశేషముగా నున్నందున దానిని కొంతవఱకైనను దీర్పవలెనన్న నిశ్చయముతో పద్యకావ్యములు వ్రాయుట మానుకొన్నను పరుల ప్రార్థనమోఁదను కొన్ని యవసరములందును పద్యములను జేయవలసినవాఁడ నగుచు వచ్చినాఁడను. 1883 వ సంవత్సరమున నప్పటి రాజప్రతినిధి యగు రిప్పఁ ప్రభువుగారు చెన్నపురికి వచ్చినప్పుడు బాలికలు చదువుటకును పాడుటకును కొన్ని పద్యములను పాటలను జేయుఁ డని మిత్రులు కోరఁగా నీక్రిందివానిని వ్రాసి సతీహితబోధినిలోఁ బ్రచురించితిని.—

ఉ. శ్రీ మహనీయ సత్కృపను జీమొదల్ ద్వీరదంబుదాఁకఁ దా
నీమహిఁ గల్గు జంతువుల నెల్ల సతంబు సమానదృష్టితోఁ
బ్రేమను బ్రోచు నీశ్వరుఁడు విశ్వగురుండు రిపఁ ప్రభూత్తమున్
క్షేమచిరాయు రున్నతులఁ జెన్ను వహింపఁగఁ జేసి ప్రోచుతఁ.!

స్వీయచరిత్రము

సీ. ఎలమితో నెవ్వండీ హిందువులకు స్థాని
కస్వపాలన మియ్యం గట్టుచేసె
నాంగ్లేయు లపరాధు లైనను శిక్షింప
నెవం డిచ్చె నధికార మిచటి ప్రజకుం
బర దేశమునను౦డి సరకులం దెప్పింప
కిచటి వృత్తు లెవండు వృద్ధిపఱిచె
నుప్పుమోద పన్ను నొక కొంత తగ్గించి
యెవండు బీదలకష్ట మింకం జేసె
నెవండు వృత్తాంతపత్రిక కిచ్చె స్వేచ్ఛ,
నెవండు యత్నించె విద్యాభివృద్ధి గూర్ప
నట్టిఘనుండు రిపక్ ప్రభు వరుగుదెంచు,
నేడు మనరాజధానికి నెలంతలార!

ఉ. కావున నిట్టిగొప్పయుపకారము లెన్నియొ చేసినట్టి యా
ధీవిభవున్ నృపప్రతినిధిక్ మనమెల్లను గాంతలార! సం
భావనచేసి మంగళముపాడి కృతజ్ఞతం జూపఁజెల్లు ము
న్నావగపాలకుక్ మనకు నంపినవారల యందుం గూరిమిక్.

నాదనామక్రియరాగము—చాపుతాళము.

పల్లవి

మంగళమ్, మహీపాలచంద్రా! మంగళమ్.

అనుపల్లవి

మంగళమ్, కరుణాంతరంగ దుర్జనభంగ
రంగదఖిలమహారాజ సంసేవితా! మంగళమ్.

చరణములు

1. శ్రీ రిపక్ ప్రభువునకు ధీరునకు నతని
దారకు విమలవిచారకు ఘనసుకు

మారున కతనికుమారునకును మిత్ర
వారమునకు బంధువర్గంబునకు నిల...మంగళమ్.

2. అవని శ్రీ విక్టోరియా మహారాజ్ఞికి
యువరాజున కతనియువతికి సుతలకు
సువివేకులగు రాణిసుతులకు సుతలకు
సవినయులగు వారిసతులకుఁ బతులకు...మంగళమ్.

3. ఈమహాప్రభువరు నిచటకుఁ బంపిన
ధీమంతులగు మంత్రితిలకుల కచ్చటి
శ్రీ మహాసభకును చెలఁగ నిదేశపు
క్షేమముచూచెడు స్థిరపుణ్యమతులకు...మంగళమ్.

1885-వ సంవత్సరమునందు నేను చెన్నపురికిఁబోయి యుండి నప్పుడు నా మిత్రులైన మన్నవ బుచ్చయ్యపంతులుగారి కోరిక పయిన బ్రహ్మోపాసనామందిర ప్రతిష్ఠాపన సమయమునం దీ క్రింది పద్యములను జేసితిని—

ఉ. శ్రీకరుఁడైనయీశ్వరుఁడు శ్రేయములం దయచేసి కూరిమిం
గైకొని ప్రోచుఁగాత గుణగణ్యులఁ బుణ్యుల సత్యశీలుర
బ్రాకటభక్తియుక్తులను బ్రాహ్మసమాజమతావలంబుల
లోకచయోపకారులఁ బ్రలోభవిదూరుల ధర్మచారులన్.

చ. మును మనహిందుదేశమున మూఢత మిక్కిలి పర్వి యెల్లెడ
జనములు విగ్రహంబులకె చాలఁగఁ బూజలుసల్పుచుండఁగాఁ
గని యది మాన్పఁగోరి బహుకష్టములంబడి తొల్త రామమో
హనుఁ డిలవిూద బ్రాహ్మమత మల్లన స్థాపనచేసె దక్షుఁడై.

చ. అటువలె నొక్కయీశ్వరునె యర్చనముఁ భువిమానసంబుగాఁ
బటుమతిఁ జేయుపద్ధతిని భాసిల నేబదియేండ్లె క్రిందటఁ

స్వీయచరిత్రము

ఘటనయొనర్చి దేశమునఁ గల్గుజనంబులకెల్లఁ జాటి యా
దట నొనరించె నాతఁడు మతగబునకెల్ల మహోపకారమున్.

మ. ఘనుఁ డాతండు దివంబుఁజేర వెనుకంగాపాడి యద్దానఁబొం
దెను సత్కీర్తి మనీషులెల్లఁబొగడఁ దేవేంద్రినాథుం డహో
వినుతిం జెందదె యాదిబ్రహ్మమతమఁ పేరఁ జనంబందు నీ
యనస్థాపించిన సత్సమాజ మిపుడొయ్య స్సర్వసమ్మాన్యమై!

ఉ. ఈయనపండితోత్తముల నేవురఁ బంచెను వారణాసికిన్
బోయి సమస్తవేదచయముంబఠియింపఁగ, వారువచ్చి యా
మ్నాయములంబరీక్షగ విమర్శనయొనర్పఁగ నందుదోషముల్
పాయకకొన్నికన్పడియెఁ బొసెను వానిప్రమాణభావమున్.

చ. వెనుకను బ్రాహ్మధర్మమనుపేరను గ్రంథ మొకండుజేసె నీ
యనఘుఁడె తాశ్రుతిస్మృతులయందలివాక్యము లేర్చికూర్చి యా
యన ఘనకీర్తిఁగాంచె ముదమారఁగఁ గేశవచంద్రసేనుఁడున్
ఘనతరభక్తిఁజేరెను ఘనంబుగ బ్రాహ్మసమాజము న్వడిన్.

చ. ఇతఁడు ప్రసంగముల్సలిపి యెల్లర రంజిలఁ జేయ దక్షుఁడై
ప్రతిభమెయిన్ జగంబునను బ్రాహ్మసమాజము వన్నెకెక్కఁ నం
చితగతిఁజేసి శ్లాఘ్యతనుజెంది సమాజముకార్యదర్శి యై
యతులితసాహసంబున సహాయులఁగూడి త్యజించెవర్ణమున్.

ఉ. కేశవచంద్రసేను లిటు కేవలధైర్యముతోడ వర్ణమున్
పాశము తెంచి యాదిమపుబ్రాహ్మసమాజమువారు తన్నుఁ గ్రూ
రాశయులై వడి న్విడువ నంతట వీడియు వారినెయ్యెపుం
బాశము హిందుదేశపుసమాజముస్థాపన చేసె వేఱుగన్.

శా. హిందూదేశపుబ్రాహ్మసంఘమును స్థాపించెంగదా యంతకున్
ముందే కేశవచంద్రసేనుఁ డెలమి న్మున్నొక్కపర్యాయ మె

ప్పండా నీపురికేగుదెంచి యిచటం బచ్చప్పవిద్యాలయం
బందుం బ్రాహ్మమతంబుఁగూరిచి యుపన్యాసంబు చేసెందగ్ద.

శా. ఈలీల మృదుమాధురీ మహిమతో నెన్నో యుపన్యాసముల్
లీలంజేసిన నాలకించి మది హళింజెంది శ్రీరాజ గో
పాలాచార్యులు లోనుగాఁగలఘనుల్ బ్రిహ్మంబు సేవింపఁగాఁ
బోల న్వేదసమాజము న్నిలిపి రీప్రోలందు సద్భక్తితోడ్ద.

ఉ. ఈతఁడె తత్త్వబోధినిని నిప్పురమందును ద్రావిడంబులో
నాతరువాతఁ బూన్కి మెయి నాంధ్రమునం బ్రిచురించి చాలఁ బ్ర
ఖ్యాతివహించె ద్రావిడులయందలి మూర్ఖతపోవునట్లు స
ద్ధీతువులిచ్చి పుస్తకములెన్నియొ తా రచియించె దక్షతన్ద.

ఉ. ఈయనకుద్ద సహాయుఁడయియెంతయు నిశ్చలభక్తితోడ సు
బ్రాయలుసెట్టి పాటుపడి వన్నెకుఁదెచ్చె సమాజమెంతయుద్ద
బోయినఁ గొంతకాలమిటు పుణ్యశరీరులు వీరలిర్వురున్
గాయములందొఅంగిరి యొకంటసమాజము పెంపుతూలఁగ్ద.

ఉ. ఈగతి వీరలిద్దఱును నీశ్వరసన్నిధిఁ జేరఁ బిమ్మటద్ద
వేగమె తాను శ్రీధరులు వేదసమాజము కార్యదర్శియై
బాగుగఁ గార్యనిర్వహణ భారముఁగైకొని బ్రాహ్మధర్మముద్ద
లోగకద్రావిడంబునఁ దెలుంగుననుద్ద రచియించెఁ దేటగ్ద.

ఉ. బ్రిహ్మమునే భజించుచును వచ్చుట దక్షిణహిందుదేశపుద్ద
బ్రాహ్మసమాజమంచు నవనామముదీనికిఁ బెట్టి యిచ్చటుద్ద
బ్రిహ్మమతంబు శ్రీధరులు వ్యాపన మించుకచేసి యింతలో
బ్రిహ్మపదంబుఁ జేరెఁ దరువాత సమాజము చెందె క్షీణతన్ద.

చ. తగిన సహాయముంగనక తద్దయుక్షీణత నొందుచుండఁగా
మగుడని భక్తితోఁగడఁగి మన్నవబుచ్చయ పంతులెంతయుద్ద

దగుపనిచేసి తానొక విధంబున నిల్పె సమాజమియ్యెడ
దెగువను దేశము ల్లిరిగి తెచ్చి ధనంబును సుస్థిరంబుగన్.

చ. నిలిపెను బ్రహ్మమందిరము నిత్యుని నిర్మలు నీశుఁ గొల్వఁగా
సలిపెను సాయ మీపనికిఁ జాలఁగఁ దా శివనాథశాస్త్రియున్
వెలయునుగాక చెన్నపురి పేరను జెన్నగు నీ పురంబునన్
సలలితభక్తి నెక్కుడగు సామినిగొల్చెడు పుణ్యమీపయిన్.

1887-వ సంవత్సరమున శ్రీవిక్టోరియా మహారాజ్ఞిగారి పంచాశద్వత్సర పరిపాలన మహోత్సవసమయమున మిత్రవాంఛానుసారముగా "శ్రీవిక్టోరియా జ్యూబిలీ నవరత్నము" లను పేరిట నీకీర్తింది పద్యములనురచించి ప్రకటించితిని—

క. శ్రీకరుఁడగుపరమేశుఁడు, ప్రాకటకరుణా ప్రపూర్ణభావముతోడన్
జేకొని ప్రోచుత గుణ ర, త్నాకర విక్టోరియా మహారాజ్ఞిమణిన్.

సీ. ఏసాధ్వి తాఁ బదునెన్మిదివండల
బందొమ్మిదవయేటఁ బ్రిభవమొందె
నేరాణిపూజ్యయై తారాజ్యమువహించెఁ
పందొమ్మిదవయేటఁ బ్రిజఁబుపొగడ
నేతల్లిగృహిణియై యేవురుకూఁతులఁ
దనయుల నలువురఁ గనియె నెలమి
నేమాత యేఁబదియేండ్లనుండియుభూమిఁ
బాలించుచున్నది ప్రౌఢలీల
నేసతిదశాబ్దములక్రింద హిందుదేశ
చక్రవర్తిని పట్టంబు సంగ్రహించె
నట్టి విక్టోరియారాజ్ఞి నాదిదేవుఁ
డాయురారోగ్యములనిచ్చి యరయుఁగాత!

సీ. బాల్యకాలమునందె బహుభాషలనునేర్చి
యతులఖ్యాతి యేయమ్మగాంచె
వృక్షశాస్త్రమునందు వివిధప్రకృతిశాస్త్ర
విహతి నేయమ్మ పరీణయయ్యె
సంగీతసాహిత్య సరసచిత్రవిలేఖి
నాదులఁ బ్రౌఢ యేయమ్మయయ్యె
దేశచరిత్రులఁ బేశలధర్మార్థ
శాస్త్రిళి నేయమ్మ జాణయయ్యె
కుట్టుపనియందు నేయమ్మ కుశలయగుచుఁ
గొడుకుబిడ్డలకిచ్చుఁ దాఁగుట్టినవియె
యిన్నివిద్యలఁ బాండిత్య మిట్లుపడసి
యున్నయీయమ్మధీబల మెన్నఁదరమె?

ఉ. ఏయమ రాణియయ్య స్వమహీస్థలి బీదలయాకుటిండ్లకున్
బోయి ధనౌషధంబులును బుట్టములు న్నిడువేదవారికిన్
గేయముగాఁగ నిచ్చి తగ క్షేమములారసి వచ్చుచుండునో
యీయమ సద్గుణాళిఁ గొనియాడఁగలండె సహస్రవక్త్రిడున్.

సీ. ఈకుటుంబిని రాజ్యమేలుచునున్నట్టి
పంచాశత్తమాబ్దములలోన
భరతఖండమునకు బహుబాధలు తొలంగి
సకల సౌఖ్యంబులు సంఘటిల్లె
భూమనౌకల కల్మిఁ దురగయానసమంబె
యయ్యె ద్వీపాంతరయాన మిపుడు
తంత్రీముఖంబున దవ్వులవార్తలు
క్షణములో శ్రవణయోగ్యంబు లయ్యె

స్వీయచరిత్రము

ధూమశకటబలంబున దూరదేశ
యాత్ర లత్యల్పకాల సాధ్యంబులయ్యె
నహహా! పొగడంగఁదరమె? రాజాధిరాజ్ఞి
యైన విక్టోరియారాజ్యయాత్రమహిమ!

సీ. నదులు కాల్వలు పాఱఁ బెదచౌటిపట్టులు
కలమధాన్యము పండు పొలములయ్యె
బెబ్బులులకుఁ జోరవితతికిఁ దావు లౌ
వనవాటములు పెద్ద బాటలయ్యె
దుష్పరిభుత్వముపోయి తుల్యమౌన్యాయంబె
యెల్లవారికిఁగల్గె నెల్లయెడల
విద్యాలవములేని వివిధజాతులవారి
కమలవిద్యాపరిభావములు గలిగెఁ
గఱువులకుఁజూడఁగాఁ బెద్దకఱవు వచ్చె,
నరబలు ల్సహగమనముల్ నాశమయ్యె
స్థానికపరిభుత్వమొకింత జనులకొదవె,
మేలు! విక్టోరియారాజ్యకాలమునను.

క. మున్నెన్నఁడు లభియింపని,సన్నుతసత్పాలనంబుసమకొనుచుండన్
మిన్నంది యెల్లయెడలను, జెన్నారదె రాజభక్తి సేతువు వఱకున్!

సీ. సత్రిము ల్మీఱేర సమకొల్ప నొకచోట
విద్యాలయములుంచ వేఱుచోట
పట్టణభవనము ల్గట్టింప నొకచోట
వృత్తిశాలలు నిల్ప వేఱుచోట
జనమహోద్యానముల్ స్థాపింపనొకచోటఁ
బెనుబావులను ద్రవ్వవేఱుచోట

నీటియంత్రంబుల నెలకొల్ప నొకచోట
బీదగృహములుంచ వేఱుచోట
పట్టణములందు మీపేరు పాదుకొల్ప,
యత్నములు సాగుచున్నవి యవనియందు
నేబదేఁడులు రాజ్యమీఁ రేలిరన్న,
సంతసమున విక్టోరియాసాధ్వి! నేఁడు.

శ్రీ. ఏమూలఁజూచిన నింపైన పందిళ్ళు
నేతట్టునను గన్నఁగేతనములు
నేపంక వీక్షింపఁ బూవులతోరణా
లేపట్టునను గన్న దీపచయము
లేకడఁదిలకింప నాకాశబాణంబు
లేనట్టునను గన్నగానములును
పట్టణంబులు మొదల్ పల్లెలవఱకును
వెల్లిగొనుచునున్న వెల్లయెడల
నఖిలజన మనోహారిణివైన నిన్ను,
స్థిరతరాయురారోగ్యసుస్థితుల నిచ్చి
యీశ్వరుం డేలుఁగావుత నెలమితోడ,
రాజ్ఞి విక్టోరియా దేవి! పరిమదమెసఁగ.

1892-వ సంవత్సరమునందెవ్వరో నవనాగరిక పంచరత్నములని కులాచార సంస్కారపరాయణులయందు లేనిదోషముల నారోపించుచు వారిని దూషించుచు నైదుపద్యముల నొక పత్రికయందుఁ బ్రచురించిరి. వానిని చదువఁగానే నాకుఁ గొంత చిత్తోద్రేకముకలుగఁగా వెంటనే కులాచారసంస్కార పూర్వనాగరిక పంచరత్నములని వానికిఁ బ్రతిగా నీక్రింది పద్యములనుజేసి సత్యసంవర్ధనిలోఁ బ్రచురించితిని—

సీ. పరుల సొమ్మ్మాహరింపఁబన్నినకర్మ్మలు
వెలయవంచును విలపించు నొకఁడు;
జనులమూఁఁలఁజేయ నొనరించుకృషియెల్లఁ
జెడిపోయెడునటంచు నడలు నొకఁడు;
నలదు విద్యయటంచుఁ బశువుఁజేయఁగ నెంచి
వనిత చదువుసంచు వగచు నొకఁడు;
తలగొఱిగించి వెతలఁ బెట్టఁగ తలంచు
నింతి సుఖించు నంచేడ్చు నొకఁడు;
పసితనంబుననే పెండ్లిపొసఁగకున్నఁ
గూఁతునెట్లమ్మ్మ కొనసంచుఁగుందు నొకఁడు;
వీరు పూర్వనాగరికులో పెద్దలిపుడు,
దుష్ట-లాచారరక్షణోద్యోగు లకట!

సీ. మగఁడుపోయిన భామ మరలఁ బెండ్లాడుచో
సొత్తు దక్క-దటంచు సోలునొకఁడు;
పతిపోయిన యువతి పరిణీత యైనచో
బనికత్తెలేదంచు వసరునొకఁడు;
ధవుఁ బాయుకాంత యుద్వాహంబునాడుచో
జారత్వమెట్లంచు సణుగునొకఁడు?
భర్తృహీనాంగన భర్తఁగైకొన్నచో
వ్రతము లడఁగునంచుఁగొతుకునొకఁడు;
మృతపతిక సాధ్వీగా శిశుమేధయాగ
మూలదక్షిణపోనంచు మూల్గు నొకఁడు;
వీరు పూర్వనాగరికులో పెద్ద లిపుడు
దుష్ట-లాచారరక్షణోద్యోగు లకట!

సీ. నీరజాక్షి చదువు నేర్చుచో నరమాంస
విక్రయం బెట్లుంచు వెఱచు నొకఁడు;
మానవతి విదుషియైనచో వెట్టినో
ములుపట్టు పెట్టుంచుఁ బొక్కునొకఁడు;
కమలాక్షి సద్వైద్యకఱచుచో నను దేవు
నిగనెంచు పెట్లుంచుఁ బొగులునొకఁడు
పికవాణి పాండితిఁబెరయుచో దెబ్బలు
పడుట యెట్లుంచును బనువునొకఁడు;
హంసయాన విద్యావతియయ్యెనేని
బ్రతివిమలనుగొల్చు పెట్లుంచుఁబదరునొకఁడు;
వీరు పూర్వనాగరికులో పెద్దలిపుడు
దుష్ట-లాచారరక్షణోద్యోగు లకట!

సీ. తరవాణి ముందుగాఁద్రాగి శ్రాద్ధముపెట్టి
నిష్టాపరులమంచు నిక్కువారు
సంధ్యావార్వక చల్దిసాపాటు గావించి
కర్మిష్ఠులమటంచుఁగవియువారు
కల్లుసంద్రిములాది పేళ్ళెన్నొవల్లించి
శాస్త్రవేత్తలమంచుఁ జాటువారు
కల్లుకంపడఁగంగఁ బెల్లు చుట్టలుత్రాగి
యాహితాగ్నులమంచు నడరువారు
న్యాయసభలందుఁ దప్పుసాక్ష్యంబులిచ్చి
శిష్టజనవరిష్ఠులమంచుఁ జెలఁగువారు
వీరు పూర్వనాగరికు లౌపెద్దలిపుడు
దుష్ట-లాచారరక్షణోద్యోగు లకట!

సీ. బాలరండల కాశపడి చెడి విధవల
పెండ్లిండ్లు వలదంచుఁ బ్రేలువారు,
రాళ్ళఁగొల్చుచుఁ దూలి బ్రహ్మంబు సేవించు
వారెభ్రష్టులటంచు వదరువారు,
కన్నకూతుల నమ్మఁగాఁగోరి బాల్యవి
వాహము ల్మేలంచు వాగువారు,
చాటునఁగలు గ్రాగి చనుదెంచి తేయాకు
నీరానువారి నిందించువారు,
స్త్రీలవంచించి మించి బాధింపనెంచి,
యబలలకు విద్య కీడంచు నఱచువారు,
వీరు పూర్వ నాగరికులా పెద్ద లిపుడు,
దుష్ట-లాచారరక్షణోద్యోగు లకట!

ఈపైని జెప్పినవి గాక నేను వ్రాసినపుస్తకము లింకను గొన్ని కలవు. కర్నల్ మక్డొనల్డు దొరగారు విద్యావిచారణాధికారిగా నున్న కాలములో దొరతనమువారి రెండవపాఠ పుస్తకమును వ్రాసితిని. దానికి దొరతనమువా రినూటయేఁబది రూపాయలను నాకిచ్చిరి. మార్సుడక్ దొరగారి కోరికమీఁద మాక్మిల్లన్ కంపినీవారికి నాలవ వాచక పుస్తకమును, అయిదవవాచకపుస్తకమును, ఆఱవ వాచక పుస్తకమును, నేను చెన్నపట్టణములో నున్నకాలములో వ్రాసి యిచ్చితిని. ఈమూఁడు పుస్తకములకును వారు నాకు వేయి రూపా యల నిచ్చిరి. ఈవాచకపుస్తకములలో నొకదానిని వారు ముద్రిం పించు చుండినప్పుడు ముద్రాశాలవారి యజాగ్రత్తవలనఁ గొంత భాగ ము పోయెను. అప్పుడు వారు నావద్దనున్న చిత్తుప్రతినిబట్టి పోయిన భాగమును వ్రాసి యియ్యవలసినదని యడిగిరి. చిత్తు వ్రాయుట నా కభ్యాసము లేదనియు, సొమ్మిచ్చినయెడల మరల వ్రాసి యిచ్చెదనని

యు, బదులు చెప్పవలసినవాఁడ నైతిని. వారాప్రకారముగా మరల పొమ్మన్మచ్చి పోయినభాగమును నాచేత క్రొత్తగా వ్రాయించుకొనిరి. ఈశ్వరుఁడు నాకు వేగముగా వ్రాసెడు శక్తినిపరిసాదించి యున్నాఁడు. పద్యమునుగాని వచనమునుగాని నేనొక్కసారియే వ్రాయుచుండును; వ్రాసినదానిని మరల దిద్ది వ్రాయుట నాకలవాటులేదు. అందుచేత నావ్రాఁత దిద్ది దిద్ది మరల మరల వ్రాయుచుండువారి దానివలె నంత మెఱుఁగుగా నుండదనుకొనెదను. నేను వ్రాసినపుస్తక మొక్కసారి పోవుట తటస్థించిన పక్షమున, అది యెప్పటికిని పోవలసినదే కాని చిత్తును బట్టి మరల వ్రాయవచ్చుచున్న యాశలేదు.

తెలుఁగుభాషను వృద్ధిచేయవలెనన్న 'యభిలాషము నాకు మొదటినుండియు విశేషముగా నుండెను. నేను నాకాలమునంతను భాషాభివృద్ధినిమిత్తమే యుపయోగించి పాటుపడిన పక్షమునఁ గొంతవఱకు నాయభిలాషము నెఱవేఱియుండునేమో! వెనుకటి పరిశీలనములను మీరు సావధానముగా చదివియుండినయెడల నేనొక్కపనితోఁ దృప్తి నొందక యేకకాలమునం దెన్నిపనులను పైని వేసుకొని నిర్వహింపఁ జూచుచుఁడెడివాఁడనో మీకు విశదమయియుండును. ఇన్నిపనుల నొక్కసారిగా పైనివేసుకొనుటచే నే నేపనిని తృప్తికరముగా నిర్వహించుటకు సమర్థుఁడను కాకపోతిని. దీనికి తోడు నేనెప్పుడును దృఢగాత్రుఁడనుగాక ప్రకృతిచేత రోగశీలమైన దుర్బలశరీరము గలవాఁడను. ఇట్లయ్యును నేను కొంచెములో కొంచెము నాయభిలాషసిద్ధిని బడసితి ననుకొనెదను. నేనారంభించినకాలమునందు తెలుఁగులో నిప్పటివలె వివిధములైన పుస్తకములు లేవు. వివిధములేమి? ఇంచుమించుగా నే సిద్ధమైనవియు వచనరూపమున లేవనియే చెప్పవచ్చును. అప్పు డన్నియు నూతనసృష్టి చేయవలెను; అందుచేత నప్పటివారికి కష్టము లెక్కువ; సౌలభ్యములు తక్కువ. అయినను తెలుఁగులో మొదటి

వచన ప్రబంధమును నేనే చేసితిని; మొదటినాటకమును నేనే తెనిఁ గించితిని; మొదటి పరికృతిశాస్త్రమును నేనే రచించితిని; మొదటి ప్రహసనమును నేనే వ్రాసితిని; మొదటి చరిత్రమును నేనే విరచించితిని; స్త్రీలకై మొదటివచన పుస్తకమును నేనే కావించితిని; అయిన నుప్రథమపర్యత్నము లెప్పుడును ప్రథమపర్యత్నములే. అవి దోష బహుళములయి యుండుట స్వాభావికము. మనము వృద్ధిపొందఁ గలు గుట చేసినతప్పులను బట్టియే కాఁబట్టి మొదట చేయఁబడిన నాపుస్త కములును తరువాతివారి గుదుతరపుస్తకరచనకుఁ గొంత తోడు పడవచ్చును.

నేనిట్లు క్రొత్తపుస్తకములను రచించుచు వచ్చుటయే కాక ప్రాఁతపుస్తకములను బ్రకటించుటకుఁ గూడ శ్రమపడితిని. శబ్ద రత్నాకర నిఘంటుకర్తలైన బహుజనపల్లి సీతారామాచార్యుల వారు తమనిఘంటువుయొక్క యవతారికలో కొన్ని పూర్వపుస్తక ముల పేరులుచెప్పి వానిపేరులు వినఁబడుటయే కాని పుస్తకము లెక్కడను గానరావని వ్రాసియున్నారు. వారట్లు పట్టికలోఁ బ్రాసిన పుస్తకములలోఁ బదింటికంటె హెచ్చుగా నేను సంపాదించి సం శోధించి ముద్రింపించి ప్రకటించితిని. అపహాపములైన పుస్తకము లను బ్రకటించుటలోఁ గల కష్టము దానిలోఁ బనిచేసినవారికే కాని యితరులకు దురవగాహముగా నుండును. రెండుమూఁడు ప్రతులున్న వానిని సరిచూచి సవరించి ప్రకటించుటలో నంతకష్టము లేదు. ఒక్కప్రతియే లభించి యదియు శుద్ధముకానిదయి యున్న యెడల దిద్ది ప్రకటించువానిపాట్లు దేవుఁడెఱుఁగును. శిథిలమయిన యొక్క ప్రాఁతప్రతితోనే పుస్తకప్రకటనము చేయు దురవస్థ కొన్ని విషయములలో నాపాలఁబడినది. వ్రాసెడివారు వ్యుత్పన్నులు కానందున ప్రాఁతపుస్తకములు తప్పులకుప్పలుగా నుండును. కొన్ని

చోట్ల నక్షరములును పదములును పాదములునుగూడ విడువఁబడి
యుండును. అట్టి భాగములను సవరించుటకయి మాఱుప్రతి దొరక
నంచన కొన్ని పుస్తకములలో లుప్తభాగములను నేనే పూరింప
వలసినవాఁడనైతిని. అముద్రితములయి యున్నవానిని సంస్కరించి
నేను ముద్రింపించి ప్రకటించినపుస్తకము లిరువదికంటె నెక్కువగా
నున్నవి. వాని నామముల నిందుఁ జెప్పుచున్నాను—కనపర్తి యబ్బ
యామాత్యవిరచిత మైన కవిరాజమనోరంజన మను పురూరవశ్చరి
త్రము, మొల్లవిరచితమైన రామాయణము, పింగళి సూరనార్య విర
చితమైన ప్రభావతీ ప్రద్యుమ్నము, కాకుసూనిమూర్తికవి విర
చితమైన పాంచాలీ పరిణయము, అయ్యలరాజు రామభద్రకవి
పరిణీతమైన రామాభ్యుదయము, కేతనార్యవిరచితమైన విజ్ఞానేశ్వ
రము, నాచన సోమనాథపరిణీతమైన యుత్తరహరివంశము, చరి
గొండ ధర్మనార్యపరిణీత మయిన చిత్రభారతము, నారాయణకవి
కృతమైన పంచతంత్రము, మాదయ్యగారి మల్లన పరిణీతమైన రాజ
శేఖరచరిత్రము, కేతనకవికృతమైన యాంధ్రిభాషా భూషణము,
అడిదము సూరకవి ప్రణీతములైన కవిసంశయవిచ్ఛేదాదిగ్రంథములు,
శంకరకవి విరచితమైన హరిశ్చంద్రోపాఖ్యానము, కోట వేంకనార్య
పరిణీతమైన యాంధ్రిభాషార్ణవము, పిల్లలమఱ్ఱి పిన వీరభద్రరచిత
మైన జైమినిభారతము, సింహాద్రి వెంకటాచార్య విరచితమైన చము
త్కారమంజరి, నంది మల్లయ్య ఘంట సింగయ్య విరచితమైన
పరిబోధచంద్రోదయ పద్యకావ్యము, కేతనార్యకృత మైన దశ
కుమార చరిత్రము, తెనాలి యన్నయార్యకృతమైన సుదక్షిణా
పరిణయము, అనంతామాత్యవిరచిత మైన భోజరాజీయము, నంది
మల్లయ్య ఘంటసింగయార్య పరిణీతమైన వరాహపురాణము.
వీనిలో హరిశ్చంద్రోపాఖ్యానమును జైమినిభారతమును పూర్వమే

ముద్రింపఁబడెను గాని యవి తప్పులతడికలుగా నుండినందున సంస్కరించి మరల ముద్రింపించితిని. నేను తాళపత్రిపుస్తకములను విస్తారముగా సంపాదించి కట్టలుగా నుంచితిని. నేను రాజమహేంద్రవరములో నుండిన కాలములోనె చెదలు పట్టి వానిలో బహు పుస్తకములు నశించెను. మిగిలినవానిని నాతో చెన్నపట్టణమునకుఁ గొనిపోఁగా నక్కడ సహితము పురుగు పట్టి యధికసంఖ్యగల పుస్తకములు చెడిపోయెను. శేషించిన వానిని కాపాడుట కష్టముగా కనఁబడినందున సగము సగము చెడియు చెడకయు నున్న మిగిలిన పుస్తకముల నొక మిత్రుని కిచ్చివేసితిని.

మూఁడవప్రకరణము

విశ్రాంతిదశ

క్రీస్తుశతకము 1900-వ సం॥రము మొదల్కొని 1910-వ సం॥రముకటకు.

ఈ కాలమును నేను విశ్రాంతిదశయని పిలుచుచున్నను నాకు నిజమైన విశ్రాంతి యెప్పుడును కలుగలేదు. దొరతనమువారి కొలువు మానుకొని తన్నిమిత్తమునఁజేసెడు పనిని లేకుండఁజేసికొనుట యొక్కటియే విశ్రాంతియనవచ్చును. ఎప్పుడును నే నేదోపని చేయుచుండవలసినవాఁడనే కాని భోగము ననుభవించుచు నూరక సుఖముగా కూరుచుండుట నాస్వభావముకాదు. తనయపారకరుణచేత పరమేశ్వరుఁడు న న్నెల్లప్పుడును కష్టజీవినిగా నుంచునట్లే తోఁచుచున్నది.

1881-వ సంవత్సరమునందు గోగులపాటి శ్రీరాములుగారు ప్రథమ వితంతు వివాహమును జేసికొన్నప్పుడు తనకు ప్రథమభార్య వలనఁ గలిగిన నాలుగు మాసములపురుషశిశువును పెంచుట కయి మావద్ద విడిచిన ట్లేవఁకే చెప్పియున్నాను. నాయందలి గౌరవముచేత శ్రీరాములుగారా శిశువున కావఁకే నాపేరునుపెట్టిరి. ఆశిశువును నేనును నాభార్యయు పుత్రప్రేమతోఁ బెంచి పెద్దవానిని జేసితిమి. అతనికి మేమే విద్యాబుద్ధులు చెప్పించుటచేత నతఁడు పట్టపరీక్షయందుఁ గృతార్థుఁడయ్యెను. 'అపుత్రస్య గతి ర్నాస్తి' యన్న నమ్మకము నాకు మొదటినుండియు లేదు. అందుచేత నేను కొడుకును పెంచుకోవలెనని యెప్పుడును దలఁచుకొనలేదు. నాకుఁగల యల్పమైన సొత్తును ధర్మకార్యమునకు వినియోగింపవలెనని నేను నిశ్చయించుకొంటిని. నాయుద్దేశమును నేనెప్పుడును మఱుఁగు పఱుపలేదు. వీరేశలింగమునకు తన

మేనకోడలనిచ్చి వివాహముచేసి యతనిని తనయొద్ద నుంచుకోవలెనని నాభార్య యుద్దేశము. ఆమె కోరికకు నే నడ్డుచెప్పలేదు గాని బాల్య వివాహములయం దిష్టము లేనివాఁడగుటచేత పదునెనిమిదేండ్లు దాఁటినమీఁదటనే వివాహమున కేర్పాటు చేయవలసిన దని మాత్రము చెప్పితిని. కొంతకాలము జరపి నాభార్యతమ్ముఁడు తన కూఁతు నిచ్చుట కిష్టపడక తుదకు మఱియొకరి కిచ్చి వివాహము చేసెను. వివాహవిషయమును వధూవరుల యిష్టమునకు విడువవలసి నదే కాని తదితరు లందులో సంబంధము కలిగించుకొని బలవంతపెట్ట రాదని నాయభిప్రాయము. అందుచేత నిరువదియొక్క సంవత్సరములు నిండువఱకును వేచియుండి తరువాత నీ యిష్టమువచ్చినవారిని వివాహము చేసుకోవచ్చునని చెప్పితిని. అతఁడు తనలో నాలోచించుకొని వితంతువును వివాహమాడ నిశ్చయించుకొన్నట్టు నాతోఁ జెప్పెను. అతని యనుమతి మీఁద నిందు నిమిత్తమయి యతని ఛాయాపటమును తీయించి, తన బాలవితంతు కుమారికకు వివాహము చేయఁదలఁచుకొన్న యొక పెద్దమనుష్యునకుఁ బంపితిని. వధువుయొక్క ఛాయాపట మావఱకే నాయొద్దకుఁబంపఁబడినది. వీరేశలింగము దానిని చూచి యనుమోదించెను. వితంతు వివాహమును చేసికొన్న యెడల చెన్నపట్టణములోనున్న యిండ్లలో నొకదాని నాతని కిమ్మని నాభార్య కోరఁగా నే నందుకు సమ్మతించితిని. అన్నియు ననుకూలముగానుండి వివాహము జరుగునట్లు కనఁబడెను. అతఁడొకపర్యాయము రాజమహేంద్రవరమునకు వెళ్ళి తనమిత్రులతో నాలోచించుకొనివచ్చి తన యభిప్రాయమును మార్చుకొని వితంతువివాహము చేసికొనుట తన కిష్టములేదనిచెప్పెను. మంచి దని నేనా పర్యాయమునుమాని మఱియొక సంబంధము చూచుకోవచ్చునని వధువృత్తాంతమును వ్రాసితిని. అతఁడు రాజమహేంద్రవరము వెళ్ళినప్పుడే మైసూరి

లోని యొక సంబంధము నచ్చటివారు కుదిర్చినట్లు కనఁబడుచున్నది. తరువాత మైసూరినివాసులైన చెఱుకుమిల్లి వేంకటరత్నముగారు నాయొద్దకువచ్చి తమ కొమారితను వీరేశలింగమున కిచ్చి వివాహము చేయ తన కిష్టమున్నదని చెప్పెను. వరుఁ డిష్టపడినయెడల నాయాక్షేపణ లేదని చెప్పితిని. వరుఁ డిష్టపడెను. నేను వేంకటరత్నముగారితో నాసొత్తు వచ్చునని వివాహము చేయవలదనియు, నేను దానిని ధర్మకార్యమునకు వినియోగింప నిశ్చయించుకొంటి ననియు స్పష్టముగాఁ జెప్పితిని. ఆయన దాని కంగీకరించి వరునిఁ దనవెంటఁ గొనిపోయెను. వీరేశలింగము బెంగుళూరిలో ప్రాయశ్చిత్తము చేయించుకొని వేంకటరత్నముగారి కొమారితను వివాహమాడెను. ఈ ప్రాయశ్చిత్తవార్త నాకుఁ గాని నాభార్యకుఁ గాని తెలియదు. వివాహానంతరమున నతఁడు మరల మావద్దకు రాక వేఱుగా నుండెను.

1902-వ సంవత్సరము నవంబరునెల 26-వ తేదిని రాజమహేంద్రవరములో తణుకు వేంకటచలపతిరావుగారి గృహమునందు భట్టిప్రోలు శరభయ్యగారి వివాహము జరిగినది. ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగా రీసంబంధమును కుదిర్చి కృష్ణామండలమునుండి రాజమహేంద్రవరమునకు వివాహము జరపునిమిత్తము పంపిరి. పెండ్లికూఁతురు పెండ్లినాఁటికి యుక్తవయస్సు వచ్చినది కాకపోయినను పునస్సంధానము చేయకపోయినయెడల పెండ్లికొడుకు పాఱిపోవునని భయపడి చిన్నదానిని మూఁడుదినములు వెలుపలఁకూర్చుండఁబెట్టి భార్యాభర్తలనొక్కటిగాఁ జేసి వెంటనే చెన్నపట్టణమునకు నావద్దకుఁ బంపివేసిరి. వధూవరులును వధువుయొక్క తల్లియు పెదతల్లియుఁ గలిసి చెన్నపట్టణమునకు రాఁగా, వారికి మాయింటనే కాపుర మురడుటకు తావిచ్చి నాచేతనైన సాయమును జేసితిని. వరుఁడు వివాహమునాటికే ప్రవేశపరీక్షయందుఁ గృతార్థుఁడయ్యెను. వరుఁడు ప్రథ

మశాస్త్రపరీక్షకును, వధూ వింగ్లీషు ప్రాథమిక పరీక్షకును, చదువుట కేర్పాటుచేసి పాఠశాలలకుఁ బంపితిని. ఈవ్యయములన్నియు వధువు తల్లియే భరించుచుండెను. కొన్ని కారణములచేత నీకుటుంబమును మాయింటఁ గాపుండనిచ్చుట యనుచితముగాఁ గనఁబడినందున మాయింటికిఁ గొంచెము దూరములో నద్దె కొక యిల్లు మాటాడి వీరి నక్కడకుఁ బంపివేసితిని. వరుఁడు ప్రథమశాస్త్ర పరీక్షయందుఁ గృతార్థుఁడుకాఁగా పచ్చయప్పగారి కళాశాలకుఁ బ్రధానాధ్యక్షుఁడు గానున్న యేట్సు దొరవారి కుత్తరము వ్రాసి సగముజీత మిచ్చు పద్ధతిమీఁద నాతనిని పట్టపరీక్షతరగతిలోఁ జేర్పించితిని. వీరు మాయిల్లు విడిచి వేఱుచోట నున్నను ప్రతిదినమును వీరి తగవులు తీర్పలేక నా కాయాసము కలుగుచు వచ్చెను. ఈకాలములో దేశిరాజు బాపయ్యగారు నాకు పరిచితులయి మాయింటికించుమించుగాఁ బ్రతిదినమును వచ్చుచుండెడివారు. వీరి తగవులను దీర్చి సమాధానము చేయుటకయి నే నాయనను నియమింపఁగాఁ 'బుణ్యమునకుఁ బోయి నఁ బాప మెదురుగా వచ్చె' నన్నట్లు హితోపదేశము చేయఁబోయి నబాపయ్యగారిమీఁదనే నోట నుచ్చరింపరాని మృషాదోషము లారోపించి శరభయ్యగా రాయనను దూషింపఁ జొచ్చిరి. నేను దక్షిణ హిందూస్థాన బ్రహ్మసమాజమునకుఁ బ్రధానాధ్యక్షుఁడను. బాపయ్యగారు బ్రహ్మసమాజాభిమానులయి చెన్నపట్టణములో విద్యార్థులలో నొకసమాజమును స్థాపించి దానికి నన్ను తఱచుగాఁ దీసికొనిపోవుచుండెడివారు. ఈసంబంధమునుబట్టి బాపయ్యగారు పలుమాఱు మాయింటికి వచ్చుచు నాయం దత్యంత గౌరవము గలవారయి నేను చెప్పినపని నత్యాదరముతోఁ జేయుచుండెడివారు. ఇటువంటి కారణములయందు వీ రిట్లు నాకు సాయపడుట నేను చెప్పితినన్న హేతువు చేతనే కాదు; సమస్త సత్కార్యములయందును స్వతంత్రముగా నీయ

నకే యత్యంత ప్రీతి యుండెను. ఈయన యుత్సాహమును సుగుణ సంపదను గార్హస్థ్యకతత్పరతను జూచి యీతఁడు ముందు నేను పూనిన సంస్కారకార్యమును సమర్థతతో నిర్వహింపఁగలవాఁడగుననితలఁచితిని. ఒకనాటిరాత్రి రెండుజాములవేళ శరభయ్య యత్తగా రేడ్చుచు మాయింటికి పరుగెత్తుకొని వచ్చి తన యల్లుఁడు తనకూఁతును చంపుచున్నాఁడని కేకలు వేసెను. నేనును నాభార్యయు నిద్రలో నులికిపడి లేచి మేడ దిగివచ్చి యామెవెంట వారి యింటికిఁ బోయితిమి. మేము పోయి చూచినప్పటికి పడకగది దీపము లేక చీఁకటిగా నుండెను. ఎన్ని పిలిచినను శరభయ్యగారు పలుకలేదు; 'రాజేశ్వరీ' యని పిలువఁగా లోపలినుండి యాచిన్నది మాత్రము పలికి మావద్దకు వచ్చినది. మే మాచిన్నదానిని మావెంటఁబెట్టుకొని మాయింటికి వచ్చితిమి మొట్టికాయలచేత నాచిన్నదాని తలయంతయు పచ్చిపుండయి బహుదినములు పరుండుట సహితము వీలులేని స్థితిలో నుండెను. మఱునాఁడతఁడు బలవంతముగా నాచిన్నదానిని మాయింటినుండి లాగుకొనిపోవఁ బ్రయత్నించెను గాని నేను యుక్తసమయములోఁ దగిన ప్రతిక్రియచేసి వారించితిని. ఈసంబంధమునఁ దరువాత నడచినచర్యలు చిత్రవిచిత్రములయినవిగా నుండెను. వాని నింపు వివరించుట యనావశ్యకము. ఈవిధముగా నాకు పెండ్లిండ్లు చేసికొన్న వారివలనను బహువిధము లయిన శ్రమలు కలుగుచుండెను.

గోపాలపురపు మహాలక్ష్మ్మయను కంసాలివితంతువును, ఆమె యొక్క వితంతుపుత్రియైన యన్నపూర్ణయు, రాజమహేంద్రవరము నుండి వచ్చి కొంతకాలమునుండి నావద్దనేయుండిరి. వారినిమిత్తమయి యొకగది కట్టించి వారిని మాయింటనే కాపుర ముంచి, అన్నవస్త్రములిచ్చి పోషించుచు చదువు నిమిత్త మిద్దఱిని పాఠశాలకుఁబంపుచుంటిని. తల్లి బిడ్డలు తఱచుగా తగవులాడుచుండెడివారు. కూఁతురు

తల్లిని బండబూతులు తిట్టుచువచ్చెను. నేను మంచిమాటలతో బుద్ధి చెప్పుటవలనఁ బ్రయోజనము లేకపోఁగా రెండుమూఁడుసారులు శరీర దండనము చేసిన తరువాత కూఁతురు తల్లిని తిట్టుట మానివేసెను. 1903-వ సంవత్సరము ఫిబ్రవరి 14-వ తేదిని గంజాముసుండల నివాసుఁడైన కొత్తూరి నమశ్శివాయ యనునతఁడు కూఁతురయిన యన్న పూర్ణను వివాహముచేసికొనెను. ఇతఁడు పెండ్లినాటికే నర్మాకలాశాలా ప్రవేశపరీక్షయందుఁ గృతార్థుఁడయి యుండెను. పెండ్లి యైనతరువాత నీతనిని ప్రథమశాస్త్ర పరీక్ష తరగతిలోఁ బ్రవేశపెట్టి కొంతకాలము చదివించితిని గాని యతఁడు చదువు చాలించి యుద్యోగములోఁ బ్రవేశించి తనభార్యను వెంటఁగొని చెన్నపట్టణము విడిచి స్వస్థలమయిన గంజాము మండలమునకుఁబోయెను. ఈతనిది స్వర్ణకారవితంతు వివాహములలో మొనటిది. ఇతఁడు సంస్కార ప్రియత్వముచేత నిట్టి యలకు తాను దారిచూపవలె నన్న పరిశుద్ధచింతచేతనే వితంతువివాహమును చేసికొనెను గాని యితరత్ర వివాహముకాకయు ధనాశకలిగియు వివాహము చేసికొన్నవాఁడు గాఁడు. ఇతఁడును చెన్నపట్టణములోనున్న కాలములో శరభయ్యగారి తగవులాటలో సమాధానము చేయఁ బోయి యాయనవలన బహుమానములు పొంది జుగుప్సతో వెనుక మరలినవాఁడే.

1904-వ సంవత్సరము మార్చినెల కడపట నుపకారవేతనము నొంది పనిచాలించుకొన్నతరువాత, చెన్నపట్టణములోనే యుండి పని చేయుమనా స్వస్థలమయిన రాజమహేంద్రవరమునకుఁ బోయి యక్కడ పని చేయుమనా' యన్న యాలోచనతోఁ దొమ్మిదిమాసములు చెన్నపురిలోనే గడపి, జన్మభూమియందలి యభిమానము బలీయమగుటచేత రాజమహేంద్రవరమునకే రావలయునని నిశ్చయించుకొని, యక్కడి ముద్రాయంత్రము మొదలయినవి వెంటఁగొని

1905-వ సంవత్సరప్రారంభముననే రాజమహేంద్రవరమునకు వచ్చిచేరితిని. ఏడెనిమిది సంవత్సరములు చెన్నపట్టణములో నుండివచ్చుటచేత రాజమహేంద్రివరము కొంతవఱకు నాకు క్రొత్తదిగా కనఁబడెను. మునుపటివలె నాకు పాఠశాలవిద్యార్థుల సాహాయ్యములేదు. నేనున్న కాలములో నుండినవిద్యార్థు లిప్పు డెవ్వరును లేరు; ఉన్నవారు నన్నెఱుంగని క్రొత్తవారు; వారు నాబోధనమును విననివా రగుటచేత వారిలో సాంఘికసంస్కారోత్సాహము లేదు. పురములోని పెద్దమనుష్యులలోఁగూడ తొంటిసంస్కారోత్సాహము తగ్గిపోయినది. విద్వాధికులలో హిందూసమాజముయొక్క ప్రాబల్యముచేత రెండుపక్షము లేర్పడి సంఘసంస్కారమునం దనాదరము గలవారిసంఖ్య యెక్కువయినది. అందుచేత సంవత్సరమునకు నాలుగైదురూపాయలచందాకు మాత్రమేరాఁదగిన హిందూసంఘసంస్కార(The Indian Social Reformer) పత్రిక పురమందిరములోని పఠనమందిరమునకు దెప్పించుటయే నిలుపుచేయఁబడినది. న్యాయవాదులు మొదలైనవారనేకులు నేనెఱుగని క్రొత్తవారు. అయినను దేశిరాజు పెదబాపయ్యగారు మొదలైన కార్యశూరులు కొందఱు నాకు కొత్తమిత్రులైరి. సంస్కారాభిమానులయి పూర్వమునుండియు నున్నవారితోను ఈ నూతనమిత్రులతోను గలసి పనికిఁ బూనితిని. రాజమహేంద్రివరము రాఁగానే నేను మొట్టమొదట చేసినపని శ్రీవిక్టోరియా బాలికాపాఠశాల యను పేరితో నొక బాలికాపాఠశాలను స్థాపించుట; రెండవపని సత్యవాదినియను పేరితో మార్చినెల మొదటితేదినుండి యింగ్లీషు తెలుఁగుభాషలలో నొక వారపత్రికను ప్రకటింపఁబూనుట. ఈ బాలికాపాఠశాల 1905-వ సంవమత్సర జనేవరు 16-వ తేదీని నెలకు ముప్పదిరూపాయల యద్దె రాఁగల వ్యాస్వగృహమునందే యుంచఁబడినది. నేను కాపురమున్న కొం

చెము భాగము తప్ప, ఇల్లంతయుఁ బాఠశాలనిమి త్తమే విడిచిపెట్టఁ బడినది. ఈ బాలికాపాఠశాలకు దేశిరాజు బాపయ్యగారు కార్య దర్శిగా నేర్పఱుపఁ బడిరి. నే నిక్కడ మొట్టమొదట ప్రూనినపని బాలికాపాఠశాలా స్థాపన మనఁగానే యీవఱకు నేను చేయుచుండిన వితంతు విద్యావివాహప్రయత్నమును మానితి నని కొంతఱు భ్రమ పడవచ్చును. ఈ పాఠశాల వితంతు శరణాలయ సంబంధముననే స్థాపింపఁ బడినది. నేను చెన్నపురిలో నుండినప్పు డప్పటి హిందూ దేశచక్రవర్తినిపేర విక్టోరియా వితంతు శరణాలయము నక్కడ స్థాపించి దానిలోని వితంతు విద్యార్థినుల నుపాధ్యాయినీ బోధ నాభ్యసన పాఠశాలకుఁ జదువు నిమి_త్తమయి పంపుచుంటినని వెనుకనే చెప్పియుంటినిగదా? అక్కడినుండి నేను కాలు గదలుపఁగానే యక్కడి వితంతు శరణాలయ మంతరించినది. అంతరించిన దననేల? నాత్రోనే బైలుదేఱి యీ రాజమహేంద్రివరమునకు వచ్చిన దని చెప్పవచ్చును. నేను రాజమహేంద్రివరము రాఁగానే యిద్దఱు ముగ్గురు బాలవితంతువులు మాయింటి కనఁగా వితంతు శరణాల యమునకు వచ్చి చేరిరి. వారికి విద్య నిమి_త్తమయి పాఠశాల కావలసి యుండెను. చెన్నపట్టణములోవలె స్త్రీలను బంపఁదగిన పాఠశాల యిక్కడ నేదియు లేదు. ముగ్గురు నలుగురు వితంతువులకై మాత్ర ముపయోగించెడు పాఠశాలకంటె వితంతువుకాని కులాంగనలకును బాలికలకును గూడ నుపయోగపడెడు విద్యాశాల నేర్పఱుచుట యుచితమని దీనిని స్థాపించితిని. ఇది ముఖ్యముగా శరణాలయము లోని వితంతువులకొఱకును సామాన్యముగా విద్యాభిరుచిగల కుల స్త్రీలకొఱకును బాలికలకొఱకును నుద్దేశింపఁ బడినది. ఈ పాఠ శాలలోఁ జదువుకొనుటకు బాలికలను మాత్రమే కాక కొందఱు గృహస్థులు తమ భార్యలను సహితము పంపిరి. శరణాలయములోని

వారు గాక పైనుఁడి యొకరిద్దఱు బాలవితంతువులు చదువవచ్చు చుండిరి. వృద్ధుఁడైన యొక యుపాధ్యాయునితోఁడను నలుగురు బాలికలతోఁడను పాఠశాల నారంభించితిమి. పక్షము దినములకనఁగా నెల కడపట బాలికలసంఖ్య 49 అయినది; సంవత్సరాంతమునకుఁ దొంబది యైనది; పయి సంవత్సరములో దాదాపుగా 150 వఱకును పెరిగినది. పరిథమ సంవత్సరాంతమున ముగ్గు రుపాధ్యాయులును ముగ్గు రుపాధ్యాయినులును బాఠశాలలోఁ బనిచేయుచుండిరి. పాఠశాల కనుకూలముగా నింటిలో కొన్నిమార్పులు చేయుటకును, బల్లలు మొదలయినవి కొనుటకును, చదువుచెప్పువారి జీతములకును, మొదటి సంవత్సరములో నేను నాచేతినుండి రు 1708-9-9 వ్యయము చేసితిని. 1905-వ సంవత్సరము మెయి నెలలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మయు, ఆమెభర్త రామచంద్రిరావుగారును మంగుళూరి నుండి నన్నుఁ జూచుటకయి వచ్చిరి. ఈ లక్ష్మీకాంతమ్మ నేను చెన్నపట్టణము వెళ్ళుఁదలఁచినప్పుడు రాజమహేంద్రివరములోని దొరతనమువారి బాలికాపాఠశాలలో నుపాధ్యాయినిగా నుండెను; ఆమె యీవఱకే ప్రాథమిక పరీక్షయందు (Primary Examination) తేఱి కృతశిక్షితురాలయి (Trained) యుండెను. ఆమె తెలివిని సత్స్వభావమును సద్వర్తనమునుజూచి యీమె నాయుద్యమములకుఁ దోడుపడఁగలదని తలఁచి, దొరతనమువారి కొలువువిడుచునట్లు చేసి యీమెను నావెంట చెన్నపట్టణమునకుఁ దీసికొనిపోయి చదివింప నారంభించితిని. ఆమె నధమము ప్రవేశపరీక్ష (Matriculation) వఱ కును చదివింపవలెనని మొదట నుద్దేశించితిని. ఆమె మాధ్యమిక (Lower Secondary) పరీక్ష తగ్గతిలోఁ జదువుచుండఁగా నామెను వివాహము చేసికొనుటకయి వరులు రాఁదొడఁగిరి. స్వప్రయోజన పరత్వము నటుండనిచ్చిన పక్షమున వివాహముచేయుటయే యీమెకు

శ్రేయస్కరమని భావించి మంగుళూరిలోని కర్ణాటకోన్నత పాఠ
శాలలో నఱువదిరూపాయల జీతముగల యుపాధ్యాయపదములో
నున్నవాఁడును, ప్రథమశాస్త్ర పరీక్షయందుఁ గృతార్థుఁడయి
పట్టపరీక్షకుఁ జదివినవాఁడును, అయిన రామచంద్రిరావుగారి కిచ్చి
బ్రహ్మసమాజ విధుల ననుసరించి యామెకు మాలోపలనే
వివాహము చేసి, 1872-వ సంవత్సరపు 3-వ శాసనపరిష్కారము
లేఖ్యారూఢము చేయించితిని. ఈమె మాయొద్దనున్న కాలములో
నెల్లవారును మాకన్నకూఁతు రనియే భావించుచుండిరి కాని యెవ్వ
రును వేఱుగాఁదలఁపలేదు. ఎవ్వ రడిగినను మమ్మామె తన తల్లియుఁ
దండ్రియు ననియే చెప్పుచుండెడిది. నాభార్యయు నితరులతో నామె
తనకూఁతురనియే చెప్పుచుండెడిది. ఆమె యిప్పటికిని నన్నుచూచుట
కయి వ్యయ పరియాసములకు లోనయి మంగుళూరినుండి వచ్చుచుఁ
డును. ఈదంపతులు నన్ను చూచుటకు రాజమహేంద్రవరము వచ్చి
నప్పు డిక్కడనుండి పనిచేయువా రెవ్వరును లేరని నేను పరిస్థావించి
తిని. ఆయన తనకు రెండువేలరూపాయల ఋణమున్నది గాని లేని
యెడలఁ దానువచ్చి యిక్కడనుండి పనిచేయుదుమని చెప్పెను. నేనా
ఋణము దీర్చెదననియు, వారిని రావలసినదనియు, చెప్పి, నే నుప
కారవేతనమును బొందుటకుముం దొకనిధిలో నిలువచేసికొన్న వేయి
రూపాయలును వడ్డితోఁగూడ రామచంద్రరావుగారి కిచ్చునట్లు వ్రాసి
తక్కిన వేయిరూపాయలును మరల రామచంద్రరావుగారు వచ్చు
నప్పు డిచ్చుటకు వాగ్దానము చేసితిని. ఆయన యందుచేత తనభార్యను
రాజమహేంద్రివరములో నావద్ద విడిచి, యాఱుమాసములలోఁ
దాను వచ్చి చేరునట్లు చెప్పిపోయెను. ఆయన మిక్కిలి మంచివాఁడే
కాని భూములు సంపాదింపవలెనన్న పిచ్చయొకటి యాయన
నాశ్రయించి విడువకుండెను. అందుచేత నేనిచ్చిన వేయి రూపాయల

తోను ఋణముతీర్చుటకు మాఱుగా మఱియొక కొత్తభూమినిగొని మునుపున్న ఋణమును ద్విగుణము చేసికొనివచ్చెను. 1906-వ సంవత్సరారంభమున నే నక్కడిపనిని మానుకొని రామచంద్రరావుగారు తిరిగివచ్చువరకును శ్రీమతిలక్ష్మీకాంతమ్మ ప్రధానోపాధ్యాయురాలు గానుండి మాపాఠశాలలో నత్యంతశ్రద్ధతో బనిచేయు చుండెను. ఆయన వచ్చినతరువాత ప్రధానోపాధ్యాయత్వమును ఆయన వహించెను. ఇరువురకును గలిపి నెలకు నలువదిరూపాయ లిచ్చుచుంటిని. ఆయన తిరిగివచ్చులోపల వారినివిత్తమై యాఱునూఱురూపాయలు వ్యయపెట్టి తోటలో నొకయిల్లు కట్టించితిని. తోట యెక్కడిదో ముందు తెలిపెదను. ఇప్పటికి నేను పాఠశాలలో నాఱుగు ఉపాధ్యాయినులను బెట్టితిని. వారిలో నిద్దఱు మాధ్యమిక పరీక్షయందుఁ గృతకృత్యలయి క్రమశిక్షనుబొందినవారు: తక్కినవారు ప్రాథమిక పరీక్షనిచ్చినవారు. ఆయన యిక్కడఁ బనిచేయ నారంభించిన కొన్ని వారములలోనే తమకియ్యవలసినసొమ్మునఁ బంపవలసినదని యాయనకు ఋణపరిదాతలవద్దనుండి యుత్తరములు రాఁజొచ్చెను. ఆయన నాకా యుత్తరములనుజూపి మొదల వాగ్దానము చేసినప్రకారముగా తక్కిన వేయిరూపాయల నిమ్మనియడిగెను. నేనాసొమ్మ ఋణములు తీర్చుకొనుటకయి యిచ్చెదనంటిని గాని కొత్తభూములను గొనుటకయి కాదనియు, ఇక్కడ స్థిరముగా నుండఁదలఁచుకొన్న యెడల నక్కడ కొత్తభూములను గొనుట కావశ్యకము లేదనియు, కొత్తభూములను కొనుట యిక్కడ స్థిరముగా నుండక లేచిపోఁదలఁచుకొన్నట్టు సూచించుచున్నదనియు, క్రొత్తగా కొన్న భూమిని మరల విక్రయింప వలసినదనియు, అట్లు విక్రయించెడు పక్షమున మొదట వాగ్దానముచేసిన వేయిరూపాయలను మాత్రమే కాక నూఱో యిమ్మాఱో దండుగవచ్చెడుచో దానినిగూడ నిచ్చెదననియు చెప్పి

తిని. ఆయన కొత్తభూమిని విక్రయింప నని చెప్పెను; విక్రయిం పక పోయినయెడల సొమ్మాయనని నేను చెప్పితిని. ఈకలహమును బట్టి యాయన భార్యాసహితముగా మరల స్వస్థలమునకుఁ బోవలసి నవాఁడయ్యెను. అందుచేత నేను మొదట నిలువచేసికొన్న వేయి రూపాయలును నష్టమయ్యెను. ఈదంపతుల నిక్కడకుఁ బిలిపించు టలో నాముఖ్యోద్దేశము నాకు సాయముగా నిక్కడ నింకొక యను ష్ఠానబ్రాహ్మకుటుంబ ముండునని.

నేను చెన్నపట్టణమునుండి వచ్చినది మొదలుకొని బ్రహ్మ సమాజములో ననుష్ఠానపరుఁడను గావలెనని తలఁచియుంటిని. కావున దానికిఁ దగిన ప్రయత్నములను ముందుగానే చేయ నారంభించితిని. నేను చిరకాలముకిందటనే యనుష్ఠానిక బ్రాహ్మఁడ నయి యుం దునుగాని యట్లుచేయుటవలన వితంతు వివాహకార్యమునకు భంగము కలుగునేమోయన్న భయముచేత నట్లు చేయసాహసింపక కష్టముల కోర్చుకొనియుంటిని. కష్టములకోర్చుకొనుట యేమని కొందఱు సం దేహపడవచ్చును. మొదటి వివాహము చేయఁగానే శంకరాచార్యుల వారు నన్ను జాతినుండి బహిష్కరించిరి. నాపక్షమునఁ జేరినవారంద ఱును వరుసగా నొక్కరొక్కరే ప్రాయశ్చిత్తములు చేయించుకొని నన్ను విడుచుచురాఁగా నేనొక్కడనే మిగిలితిని. ఈవిషమదశలో నేను హిందువుఁడనుగా నుండినను నాతో భోజన ప్రతిభోజనాదులు చేయుచు హిందువు లెవ్వరును నాకు సహాయులుగా నుండరు; వర్ణభే దమును విడువనివాఁడ నగుటచేత నేను మతాంతరులతోఁగాని బ్రాహ్మణేతరులతోఁగాని భోజనము చేయుట కయినను వలనుపడదు. ఇటువంటి స్థితిలో నొంటిగాఁడ నైన నాకు కష్టములు కాక మఱియేమి ముండును? నేను యజ్ఞోపవీతమును విసర్జించి వర్ణభేదమును విడిచి యనుష్ఠానికబ్రాహ్మఁడనయినపక్షమున, నేనప్పుడు శూద్రాదులతో

మాతల్లియే కాక క్రైస్తవ మహమ్మదీయాది మతాంతరులతోఁగూడ సుఖముగా భోజన పరితిభోజనాదులు చేయగలవాఁడనగుదును. క్రమక్రమముగా వివాహములాడినవారిసంఖ్య యధికమగుచు వచ్చి భోజనపరితిభోజనాదులు జరపఁదగిన సంఘ మేర్పడినది; మాతోఁ గలిసి భోజనములు చేయ సాహసించెడి యితరుల సంఖ్యయుఁ గాలక్రమమున హెచ్చినది. మరల నిప్పుడు వర్ణపరిత్యాగమువలననే కష్టములు పడెడుకాలము వచ్చినది. పునర్వివాహములు చేసికొన్నవారి సంఖ్య యెక్కు వగుటచేత నెవ్వరియింటనైనను వివాహములు చేయుచుండ వచ్చును. వివాహము లొకొక్కరియింట చేయుచు వారి నలవాటు పఱుపవలెనన్న యుద్దేశ్యముతో నేను రాజమహేంద్రవరము వచ్చిన తరువాత జరగిన కొతా శ్రీరామశాస్త్రిగారి వివాహమును మామూరి పురుషోత్తముగారి యింట నిన్నీసుపేటలో జరపించితిని; ఇంకొకవివాహమును తణుకు వేంకటాచలపతిరావుగారియింట జరపించితిని.

నేను వితంతుశరణాలయమునిత్తమునుపాఠశాలనిత్తమును మాయింటినంటియున్న మాపెదతండ్రిగారి భాగమునుగూడ నేడువేల రూపాయలకుఁగొని దానిలోని కొన్ని యిండ్లు పడఁగొట్టించి మాయింటితోఁ గలపవలెనని ప్రయత్నించుచుంటిని. ఇంతలోమంగుళూరినుండి రామచంద్రరావుగారును భార్యయు1905-వసంవత్సరముమెయినెలలో నన్ను చూడవచ్చిరి. అప్పు డాయనయు నేనును పరితఃకాలమునందు సంచారమునకుఁ బోవుచుంటిమి. ఒకనాటి విహారములో నొకతోఁటలోనుండి నడచుచుండినప్పు డీతోఁట వితంతు శరణాలయము కట్టుట కనుకూలముగా నుండునని యాయన నాతోఁ బ్రస్తావించెను. పట్టణములోని ప్రాఁతయింటిని గొనఁ బ్రయత్నించుటకంటె నిటువంటి తోఁటను సంపాదించి యందు వితంతుశరణాలయాదులు కట్టించుట

యే యుక్తమని నాకునుఁ దోఁచెను. ఆతోఁట నాకు క్రొత్తది కాదు. అది నామిత్రులైన చల్లపల్లి రంగయ్యపంతులుగారిది. ఆయన యిప్పు డు ప్రాడ్వివాకపదమునుండి యుపకారవేతనమును బొందివచ్చి స్వస్థల మయిన రాజమహేంద్రవరమును జేరియున్నారు. ఆయనతమ్ముఁడును నాసహపాఠియు విధవావివాహప్రయత్నములో ననున్ను బురికొల్పిన వాఁడును అయిన చల్లపల్లి బాపయ్యపంతులుగారును నేనును గలిసి యీతోఁటకుఁ బలుమాఱు వచ్చుచుండెడివారము. రంగయ్యపంతు లుగారు ధనవంతు లగుటచేత తోఁట నమ్మకోవలసిన యావశ్యకము వారి కుండదుగనుక నాకది దొరకుట దుర్లభముగాఁ గనఁబడెను. అయినను బ్రయత్నించి చూతమని తలఁచి రంగయ్యపంతులుగారి యింటికిఁ బోయి నేను వచ్చినకార్యమును జెప్పి వితంతు శరణాలయ నిర్మాణార్థముగా తోఁట నాకిండని యడిగితిని. అన్నదమ్ములభాగ ములు తెగక తోఁట యొకసారి యమ్మఁదలఁచినట్టును మూఁడువేల రూపాయల కెవ్వరో యడిగినట్టును చెప్పి సత్కార్యముకొఱకు నేన డుగుచున్నాను గనుకనాకు రెండువేలయేనూఱురూపాయలకే యిచ్చే దమని వారు చెప్పిరి. నేను వెంటనే యేనూఱు రూపాయలను గొని పోయి యాయన కిచ్చి యాయనచేతను తమ్ముని కొపగింపఁచేతను తోఁటను నాకు రెండువేల యేనూఱు రూపాయలకు విక్రయింప నిర్ణయించి క్రియధనములో నేనూఱు రూపాయలు ముందుగాఁ బుచ్చుకొన్నట్టు వ్రాయించి పుచ్చుకొంటిని. ఆర్భత్తునట్టు కంపెనీ లో నావి రెండువేల రూపాయలుండెను. పోలవరము జమీందారుగా రిచ్చిన రూపాయలు మొదలగునవి చెన్నపట్టణములోని వితంతు శరణాలయమునకును వివాహములకును అయిన వ్యయములకే చా కపోయినను నేను దానిని ముట్టుకొనక యావ్యయముల నన్నిటినినేనే భరించి వితంతు శరణాలయమునకు నిధి యేర్పఱుపవలెనన్న యద్దే

శముతో పోలవరము జమీందారుగారిచ్చిన వేయి రూపాయలును కోలాచలము వెంకటరావుపంతులుగారిచ్చిన సభాపతియంతములలోని మూఁడువేలరూపాయల భాగములవలన పచ్చినలాభమును, రంగయ్య సెట్టిగారు నెలనెలకిచ్చుచు వచ్చిన పదేశిరూపాయలును చందాలును గలిసి రు 1500-0-0 లు కాఁగా దానికి నావి రు 500-0-0 లు చేర్చి రెండువేల రూపాయలను ఆర్బత్తునట్టుకంపెనీలో వేసితిని. ఈ తోఁట కొనుటకయి యీ రెండువేలరూపాయలను తెప్పించితిని. ఇందులో నాకోశ్వరుని సాహాయ్యము స్పష్టముగాఁ గానఁబడు చున్నది. ఈసొమ్ము నేను తెప్పించుకొన్నతరువాత శీఘ్రికాలములోనే ఆర్బత్తునట్టుకంపెనీ దివాలాతీసెను. ఈ తోఁటను గొనవలెనన్న బుద్ధిపుట్టి సొమ్మును తీసి యుండకపోయిన పక్షమున నీ పెద్ద దివాలాలో నా రెండువేల రూపాయలును నష్టమయి యుండును. చెన్నపట్టణములో నున్న యిండ్లనిప్పటి కింకను విక్రయింపలేదు. వానివలన నెలకు రు 15-0-0 లు అద్దె వచ్చుచుండెను. ఆయిండ్లను విక్రయించి వచ్చినధనముతో క్రొత్తగాకొన్న తోఁటలో వితంతు శరణాలయమును గట్టింపవలె నని నేనుద్దేశించుకొంటిని.

వితంతు శరణాలయ సంబంధమున స్థాపింపఁబడిన బాలికా పాఠశాలలో నలుగురు మాత్రమే కులస్త్రీలు పెద్దవారు చదువుచుండిరి. పురుషు లనేకులు తమ స్త్రీలను బాఠశాలకుఁ బంపుటకు తమ కిష్టమున్నదికాని వారే యింట వంటమొదలయినవి చేయవలసినారగుటచేత, పాఠశాలకుఁ బోవలసినకాలము వారికి సరిపడకున్న దని నాతోఁ జెప్పిరి. అందుచేత వారి యానుకూల్యము నాలోచించి యిట్టి స్త్రీలకొఱకయి మామేడమీఁదఁ బ్రత్యేకముగా జనానాతర గతులనుబెట్టి వారికి నేనే చదువు మొదలయినవి చెప్పుచుంటిని.

రాజమహేంద్రివరము రాఁగానే నే నారంభించిన రెండవపని

సత్యవాదిని యనుపేరుతో నింగ్లీషు తెలుఁగు భాషలలో వారపత్రిక నొకచానిని బ్రికటింపించుటయని యీవఱకే తెలిపియున్నాను. చందాలమూలమున వచ్చినది పోఁగా దాని కయ్యెడు మిగిలిన వ్యయములనన్నిటిని నేనే భరింపవలసినవాఁడ నయితిని. ఈపత్రిక మాస్వీయ ముద్రాశాలయందే ముద్రింపఁబడుచువచ్చుట వాస్తవమే యయి నను, ముద్రాశాలాసేవకుల కియ్యవలసిన జీతములు మొదలయినవి విశేషమయ్యెను. ప్రథమభార్యవలన సంతానము లేదన్న హేతువు చేతనో మఱి యే హేతువుచేతనో ప్రథమభార్య జీవించియుండఁగానే పోలవరము జమీందారుగారు రెండవవివాహమును జేసికొనిరి. హిందూ ధర్మశాస్త్రానుసారముగా నిట్టి వివాహము దూష్యము కాకపోయి నను విద్యాధికులయిన యిప్పటి వివేకులదృష్టియందు దూష్యము కాకపోదు. ఈ వివాహవిషయమయి 1905-వ సంవత్సరము మార్చి నెల 21-వ తేదిని ప్రకటింపఁబడిన సత్యవాదినియొక్క యైదవ సంచికయందు నేనిట్లు వ్రాసితిని—

"పట్టపరీక్షయందుఁ గృతార్థులయి, సరస్వతియను పత్రిక కధిపతులయి, సంస్థానాధిపతులలో వివేకులని పేరొందఁదగిన శ్రీపోల వరము జమీందారుగా రీనడుమ తమవివేకమునువిడిచి విధ్యుక్తముగా వివాహమాడినభార్య విలపించుచుండఁగా విడనాడి పదేండ్లప్రమచును మరల వివాహమాడిరని వినుట కెంతయుఁ జింతనొందుచున్నారము. ఈయన యారంభదశయందు సంఘసంస్కారమునం దాదరముగల వాఁడయి, బాలవితంతువివాహములను బ్రోత్సాహపఱచుచు, వితంతుశరణాలయమునకు వేయిరూపాయలనిచ్చి యుండుటను జూచి యీయనవలన నీదేశమున కెఁతో మేలు కలుగునని తలఁచియుంటిమి గాని యీయన చదువుకొన్న చదువును వయస్సుతో వర్ధిల్లవలసిన వివేకమును నిట్లు పదఁగలిసి దేశమున కనర్థదాయకము లగునని మే

మెన్నఁడును భావించియుండలేదు. ఈమధ్యనీయన యార్యమతోద్ధారకులుగా మాఱి యార్యమతబోధినికిఁ బ్రధానపోషకులైరని వింటిమిగాని యీయార్యమతాభిమాన మింత శీఘ్రకాలములోనేయీయనను సన్మార్గవివేకునిఁ జేసి యధర్మముగా సహధర్మచారిణిని త్యజింపఁజేయునంతటి దుష్టినతికిఁ దెచ్చునని యూహింపలేక పోయితిమి. ఆర్యమతబోధిని యీవివాహము నెట్లు వర్ణించి శ్లాఘించునో చూడవలసియున్నది. ఆర్యమతబోధిని యని నేతిబీరకాయవలె పేరు పెట్టుకొని దేశాభివృద్ధికై పాటుపడెడు సంఘసంస్కర్తలను నోరికసి దీని నిష్కారణముగా నిందించు దీక్షను వహించుటకంటె నీతివృద్ధి చేయుటకయి ప్రయత్నించుట యెంత యధిక శ్రేయోదాయకముగా నుండును! నీతిమాలినచదువుచదువుకాదు;ఎంతచదివినవాఁడైనను, నీతిలేనివాఁడైనచోనట్టివాఁడుసజ్జనపరిత్యాజ్యుఁడయిసవిత్రమైన మనుష్యనామమునకే యనర్హుఁడగును. భ్రిమప్రమాదాములుమనుష్యులకుసహజములగుటచేతఁ దప్పుచేయుట వింతకాదు. చేసినతప్పుఁదెలిసికొని, మించినదాని కనుతాపపడి, ముందుఁ దనప్రవర్తనమును బాగుచేసికొనుట బుద్ధిమంతునిలక్షణము. కాఁబట్టి యుత్తమురాలైన తమ ప్రథమభార్యను మరలఁ గొనివచ్చి యింటనుంచుకొని యాపదించి చక్కఁగానేలుచుఁ గోరి తెచ్చుకొన్న యీకొత్తభార్య యెదిగి కాపురమునకువచ్చినప్పు డీయగ్నిమహిషికిఁ గలిగించిన సౌఖ్యమునె కలిగింపకయన్యస్త్రీ విముఖతతో నాయబల నర్ధాంగి యనుటకుఁ దగినట్లుగా నాదరింతురని మాజమీన్‌దారుగారికి హితబోధ చేయుచున్నారము. ఇట్లుచేసినచో నీయవమానకర వివాహమువలనఁ గలిగెడు దుష్ఫలములంతగా ననర్థదాయకములు కాకుండును. ప్రథమభార్య యిట్లు పరితాపపడుచుండఁగా నో రెఱుఁగని తనకూఁతుని మరల నిచ్చి వివాహముచేయుట కీ కొత్తమామగారికి మన సెట్లు వచ్చినదో! ధన

స్వీయచరిత్రము

మున కాశపడి లోకములో నెటువంటివారును దమ కన్న కూఁతుల నైన ధనాశాపిశాచమునకు బలియిత్తురు గదా!"

ఇందుఁ బేర్కొనఁబడిన యార్యమతబోధినీ పత్రికాధిపతులు ముఖ్యముగా నన్నును దత్సంబంధమున సామాన్యముగా సంఘసంస్కర్తలను సర్వదా దూషించుచుండుట కయి దీక్ష వహించి యవతరించిన మహాపురుషులు. మొట్టమొదట నేను వీరిప్రాతలకు మాటు ప్రాయఁ గొంత ప్రయత్నించితిని గాని తరువాత నది యవివేక మనియు నెవ్వరికిని లాభము లేని వృథాకాలక్షేప మనియుఁ దెలిసికొని వారేమి వ్రాసినను మాటుమాటాడక యూరకుండి యుపేక్షాపరుఁడనయి యాపత్రికను జదువుటయే మానుకొంటిని. వివాహవిషయమున నేను వ్రాసిన పయివాక్యములు పోలవరము జమీనుదారుగారికిని, ఆర్యమతబోధినీ పత్రికాధిపతిగారికిని, మనస్తాపమును కలిగించినవి. ఆర్యమతబోధినీ పత్రికావిలేఖకులు మహాకుపితులయి దీనితో సంబంధించినట్టియు సంబంధింప నట్టియు బహువిషయములను, నన్ను దూషించుచుఁ దమపత్రికలోఁ బ్రకటించిరి. వారు వ్రాసినదాని కెల్ల నేను త్తరము లిచ్చితిని గాని దీనితో సంబంధించిన దానిని మాత్రము కొంత యిందుదాహరించుచున్నాను—

"ఈనడుమనే వితంతు శరణాలయమునకు వేయి రూపాయల నిచ్చిన మహోపకారిని కృతఘ్నుఁడ నయి నే నేమో తిట్టితి నఁట! ఈవిమర్శనపండితుని పాండిత్య మెంత శ్లాఘనీయముగ నున్నది! ఈయనకుఁ గృతజ్ఞతకును కృతఘ్నతకును గల భేదము తెలియనట్లున్నది. ఒకరిమేలు కోరి చెప్పిన హితవాక్యములు తిట్లఁట! హితబోధచేయుట కృతఘ్నతయఁట! ఇటువంటి విపరీతబుద్ధులుగల పండితులు పత్రికాధిపతులయి లోకమునకుఁ దమనీతులను గఱపఁబూనిన చో లోకము బాగుపడకుండునా? ఒకరిపోషకత్వములోనుండి వారు

తప్పుదారిఁ దొక్కినప్పుడు చెవికిఁ జేఁదుగానుండు హితమును జెప్పు ధైర్యము లేక యిచ్చకము లాడుట కృతఘ్నత. తమకు మేలు చేసిన వా రకార్యకరణమునకుఁ బూనినప్పుడు వారి యాగ్రహమునకు భయపడక యప్రియము లయినను హితవాక్యములను నిశ్శంకముగాఁ బలుకుట కృతజ్ఞత. నాకు వారియెడలఁ గృతజ్ఞత కలిగియుండుటను బట్టియే నిర్భయముగా నేను హితము చెప్ప సాహసించితిని. ఆయనకు హితముచెప్పి సన్మార్గమునకుఁ ద్రిప్పఁ జూచుట కనేక విధముల నాకు స్వాతంత్ర్యము గలదు. ఆయన నాకు బంధుఁడు; శిష్యుఁడు; మిత్రుఁడు. ఈమూఁడు సంబంధములనుబట్టి యాయనచేసిన కార్య మకార్య మనియు మించినదానికిఁ బశ్చాత్తాపపడి పాపపరిహారప్రయత్నముచేయవలసినదనియు, తాను చేసినపనియే మంచిదని సాధించుట యపచారమనియు, వారిక్షేమమును గోరి మరల హెచ్చరించుచున్నాను. ఆర్య పత్రికా విలేఖకుఁ డయిన యీ యసంగతబ్రహ్మ తాను చేసినపనికి సిగ్గుపడనలసినదానికి మాఱుగాఁ దమ పత్రికకు జమీందారుగారు పోషకులగుట కోర్వలేక, యిట్లు వ్రాసినట్లు నాయందు నిందారోపణముఁ జేయుచున్నాఁడు.

* * *

ఈ యపూర్వపత్రికా విలేఖకుఁడు తన స్వభావమును నాకారోపించి తనబుద్ధిలక్షణమును వెల్లడి చేసుకొనుచున్నాఁడు. వేయిరూపాయలు కాదుగదా యిటువంటి మఱి పదివేల రూపాయలయినను నిచ్చకము లాడుటకును దుర్నీతిని బోషించుటకును నిచ్చినయెడల నేను తృణప్రాయముగా నిరాకరించెదను. నే నధికధనవంతుఁడను కాకపోయిన ను నాకు జమీందారీ లేకపోయినను నాభోగానుభవములను తగ్గించి కొనిల్చి యీధర్మకార్యమున కయి యింతకుఁ బదిరెట్లు నే నిచ్చియుండుట లోక మెఱుఁగును. జమీందారుగారిచ్చిన వేయిరూపాయలు నైనను వితంతు శరణాలయమున కిచ్చిరి గాని నాయుపయోగ

మున కయి కాదు. ఆయన యిచ్చిన వేయి రూపాయలను నిఖిగా నుంచి యన్ని వ్యయములను నేనే యింతవఱకు భరించుచున్నాఁడను."

నేను తోఁటను కొన్నతరువాత నేను పోయి యందు కాపుర ముండినం గాని తోఁట బాగుపడదనియు, ఫలవృక్షము లెక్కువచేసి తోఁటను లాభకరముగాఁ జేయుటకయి యింకొక నుయ్యాయుండుట యావశ్యక మనియు నేను భావించి, ఆవఱకు పడిపోయి పాడుపడి యుండిన ప్రాఁతయింటిని బాగుచేయించి, యక్కడకుఁ గాపురము నకు వెళ్లుద మని నా భార్యతోఁ జెప్పితిని. చుట్టుపట్ల నెవ్వారును గాపురములు లేని మహారణ్యమువంటి యా తోఁటలోఁ గాపుర ముండుట యపాయకర మనియు, అక్కడ దొంగలభయమనియు, శీతకాలములోఁ జలి యెక్కువగా నుండు ననియు, నా భార్య నాకు హితము చెప్పెను. పట్టణములోని మా యిల్లు మిక్కిలి విశా మయిన దయినన చుట్టుపట్ల నున్న మఱుఁగుదొడ్ల వాసనలవలనను, ముఱికి కుండ్ల దుర్గంధమువలనను, చెన్నపట్టణములో తోఁట యింటిలో వాసము చేసివచ్చిన మా కాయింట నుండుట కొంత కష్టముగా నుండెను. మనలను రక్షించువాఁ డీశ్వరుఁడుండఁగా సర్పా దులకు భయపడవలసిన పనిలేదనియు, దొంగలభయము లేకుండఁ గుక్కల నుంచుకొంద మనియు, అక్కడ ననుకూలముగా నుండని యెడల శీతకాలములో మరల మనయింటికే వత్తమనియుఁ జెప్పి యెడఁబాటిచి భార్యాసహితముగా నేను తోఁటలోనికి శ్రావణ మాసములోఁ గాపురమునకు వెళ్ళితిని. శీఘ్రికాలములోనే యక్కడి నివాసమునకు మే మలవాటు పడితిమి; రాత్రిలు కుక్కలు మాకు కావలిగా నుండెను; కొంతకాల మైన తరువాత తోఁట పనివాండ్రు వచ్చి రాత్రి లక్కడ పరుండుచుండిరి; అక్కడి నిర్మల వాయువు వలనను శుద్ధజలమువలనను నా దగ్గు కొంత తగ్గినది; నాభార్యకు

దేహారోగ్యము హెచ్చినది. శీతకాల మారంభమైనప్పుడు పట్టణము లోని మనయింటి కీనాలుగు నెలలును బోయి యుందమా యని నా భార్య నడుగగా నిక్కడనే బాగున్నది, పోవల దని యామె యుత్తరము చెప్పెను. మే మప్పటినుండియు తోటలోనే నివాస మేర్పఱుచుకొంటిమి. ఇక నుయ్యి త్రవ్వింప వలసిన పని యొకటి మిగిలియున్నది. నాయొద్ద నప్పుడు నూఱు రూపాయలు మాత్రమే యుండెను. వేయిరూపాయలకుగాని నుయ్యి యగునట్లు కనబడలేదు. నాయొద్ద నున్న నూఱు రూపాయలతోను త్రవ్వుపని నారంభించి తరువాత చూచుకొందమని యీశ్వరునిమీద భారము వేసి నూయి త్రవ్వింప నారంభించితిని. మిస్ మ్యానింగుగారు తమ మరణశాసన ములో నేబది పౌనులు నా కియ్యవలసినదని వ్రాసినట్టును, ఆసొమ్మును లౌకిమ్మని చెన్నపట్టణములోని తమ ప్రతినిధులకు వ్రాసినట్టును, లండను నగరములోని యామె మరణశాసన నిర్వాహకు లింతలో నాకు వ్రాసిరి. వ్యయము లన్నియుఁ బోఁగా మిగత సొమ్మును రు. 659-1-0 లను చెన్నపట్టణమునుండి బెన్నీ కంపెనీవారు నాకు పంపిరి. ఆ సొమ్ముతోను మఱి కొంచెము సొమ్ముతోను నూతిపని పూర్తి యయినది. నీరు నే ననుకొన్నంత లోతునఁ బడక కొంచెము పైఁగానే పడినందున రు. 800-0-0 లలోనే నూయి ముగిసెను. ఈసాయము కేవ''భగవత్ప్రేరణమువలన వచ్చినదే కాని వేఱు కాదు. లండన్ నగరమెక్కడ? రాజమహేంద్రివర మెక్కడ? ఒక వృద్ధాంగన తన మరణకాలమందు నాకు సొమ్మిండని వ్రాయు టెక్కడ? మొట్టమొదట మక్డొనల్డు దొరగారు నారాజశేఖర చరిత్రను గూర్చి యామెతో నా విషయమయి మాటాడియుండును. తరువాత నామె చెన్నపట్టణము వచ్చినప్పుడు మాయింటికి వచ్చి నా భార్యను కౌగిలించుకొని మా యింటనున్న శరణాలయము

లోని వితంతువులను జూచి సంతోషించెను. ఈమె రామమోహన రాయ లింగ్లండమునకు వెళ్ళిన కాలములో మిస్ కార్పెంటరు మొదలైనవారితోఁ గలిసి వ్యాధి సమయమునం దాయన కుప చారములు చేసినవారిలో నొకతె. మరణమునకు ముందు వైద్యుఁడు రామమోహనరాయల తల కత్తిరించినప్పు డావెండ్రుకలను సంగ్ర హించి యప్పటినుండియు దాఁచిపెట్టుకొన్నవానిని నా కీమె ప్రేమతో బహుమానము చేసెను. ఆబహుమానము నమూల్యమైన దానిని గా గ్రహించి యిప్పటికిని నాయొద్ద బదిలముగాఁ బెట్టుకొని యున్నవాఁడను.

1905-వ సంవత్సరోత్తరార్ధారంభమునందు సాధారణ బ్రహ్మ సమాజ మత ప్రచారకులైన బాబూ హేమచంద్ర సర్కారుగారు రాజమహేంద్రవరమునకు వచ్చిరి. అప్పుడు నేనాయనతో మాతండ్రి గారి శ్రాద్ధకర్మను బ్రహ్మసామాజిక విధుల ననుసరించి చేయ నుద్దే శించుకొన్నట్టును, అప్పటినుండి యనుష్ఠానపరుఁడనుగా దలఁచు కొన్నట్టును చెప్పితిని. తరువాత రెండుమూఁడు మాసములకు బాపయ్యగారు నాయొద్దకు వచ్చి తాము యజ్ఞోపవీతాదులమ విస ర్జించి యనుష్ఠాన బ్రాహ్మ మతావలంబుఁ డయి పిత్రృశ్రాద్ధమును బ్రాహ్మసిద్ధాంతపద్ధతి ననునరించి జరుపవలెనని యున్నదని నన్నాలో చన యడిగెను. నేనాయనను బ్రోత్సాహపఱిచి నేను భోజనమునకు వచ్చెదననియు శీఘ్రకాలములోనే నేనుకూడ ననుష్ఠానపరుఁడ నయ్యే దననియుఁ జెప్పి, కలకత్తా నగరమునకు నామిత్రులయిన పండిత శివ నాథశాస్త్రిగారిపేర వ్రాసి శ్రాద్ధకర్మను నేనే నడిపి యితరులతోఁ గలిసి నేనక్కడ భోజనము చేసితిని. ఈ విషయమున నా కాయన మార్గదర్శకులయినందుకు మిక్కిలి సంతోషించితిని. అత్యల్పకాలము లోనే పరలోక యాత్రకుఁ బ్రయాణము కట్టుకొనియున్న నాయను

ష్ఠానపరత్వమువలన నాయంతరాత్మతృప్తి తప్ప లోకమునకు మేలు కలుగునని భావింపలేదు గాని లేఁబ్రాయమువాఁడును, జిరకాలము బ్రతుకవలసినవాఁడును నిరుపమానసద్వర్తనుఁడును సంస్కార దీక్షాదక్షుఁడును నయిన బాపయ్యగారి యనుష్ఠానపరత్వమువలన పరిశుద్ధాస్తిక మత వ్యాపనమునకును, సంఘసంస్కారాభివృద్ధికిని విశేషప్రయోజనము కలుగునని నేను నమ్మియుంటిని.

1906-వ సంవత్సరము ఫిబ్రవరి నెల 2-వ తేదిని బాపయ్యగారియింట సంస్కార భోజన మొకటి జరిగెను. ఆవింటలో కొందఱు బ్రాహ్మణులును, వైశ్యులును, శూద్రులును, క్రైస్తవు లొకరిద్దఱును గలిసి భోజనములు చేసిరి. భోజనము చేసినవారిలో నొకఁడు విందారగించినవారి పేరుల నెంతో యుత్సాహముతో కలకత్తాలోని హిందవదూత (The Indian Messenger) యను నింగ్లీషు పత్రికకు బంపి ప్రకటించెను. ఆ పేరులే అసత్యవాదినిలోఁ దెలుఁగునఁ బ్రకటింపఁబడినప్పుఁడతఁడే బాపయ్యగారు ప్రకటించినారనుకొని యాయనను దూషింప మొదలు పెట్టెను. కోమట్లలో భోజనముచేసినవారిలో ప్రాయశ్చిత్తము చేయించుకోక నిలిచినవారొక్క కారుమూరి కామరాజుగారు.

ఈ విందు జరిగిన మూఁడు దినముల కనఁగా 1906-వ సంవత్సరము ఫిబ్రవరి నెల 15-వ తేదిని మాతండ్రిగారి యాబ్దికమును నేను బ్రాహ్మశర్మపద్ధతినిఁ బెట్టి నాఁడు మొదలుకొని నేను వర్ణభేదమును త్యజించి సార్వజన సౌభ్రాత్రమును వహించి యనుష్ఠానిక బ్రాహ్మణుఁడనగుచున్నానని ఘోషించి, నాచేత నాహ్వానము చేయఁబడియుండిన క్రైస్తవులలోనుగాఁ గలసర్వజాతులవారితోను గలిసి సహపంక్తిని భోజనము చేసితిని. అప్పుడు వితంతుశరణాలయము వేఱుగ నకపోవుటచేత నందలి యిద్దఱు ముగ్గురు వితంతువులును గలిసి మా

యింటనే యుండిరి. నేనెవ్వరితో భోజనము చేసినను సరే జండెము తీసివేయకుండినయెడల వారు మాయింటనే యుందుమని చెప్పిరి. అట్లు తీసివేయకుండుటకు వలనుపడదనియు వారినిమిత్త మయి పదు నేను దినములవఱకును జన్నిదమును తీసివేయక యుంచుకొనెద నని యు, వా రీలోపల నిష్టమున్నచో వేఱుచోటికిఁ బోవచ్చుననియు పోకుండెడువారికి వేఱుచోట వాసస్థాన మేర్పఱచెద ననియుఁ జెప్పితిని. పులవర్తి వేంకటసుబ్బారావను పదునెనిమిదేండ్లి బాలుఁడొకఁడు కూడ నాసంరక్షణలో నుండెను. వారికిఁ జెప్పినట్లే యతనికిని జెప్పితిని. అతఁడు వేఱాధారములేనివాఁ డయినందున నాయొద్దనే యుండెదనని చెప్పెను. బ్రాహ్మణవితంతువు లిద్దఱును 28-వ తేదిని మాయిల్లు విడిచి వెడలిపోయిరి. ఒక్క శూద్రవితంతువు మాత్ర మట్లె యుండెను. 13 దినము లుంచిన తరువాత నే నాదినముననే యజ్ఞోపవీతమును దీసివేసి యందఱితోను జెప్పితిని. యజ్ఞోపవీతమును గొన్ని దినము లుంచుకోవలసి వచ్చిన కారణము నెఱిఁగినవారయ్యు మాయింటిలోని వారే యొకరు నేను జన్నిదమును దీసివేయలేదని యూరిలోఁ జెప్పిరి. అయిదారు దినము లయినతరువాత బాపయ్యగారు నాయొద్దకు వచ్చి దాని సత్యమునుగూర్చి నన్నడిగిరి. నేను కారణమును జెప్పి యజ్ఞోపవీత విసర్జనముచేసిన మఱునాఁడే యీ సంగతి యీయ నకు వ్రాసి యెల్లరకును దెలుపవలసినదని కోరితిని. అందఱితోను జెప్పవలసినదని నేనితరులను గూడ వేఁడితిని. అప్పుడే యీఅందఱికిని దెలిసినది. కొందఱికిఁ బరులను దూషించునప్పుడును సత్యమో, యసత్యమో, వ్రాసి యితరుల మంచి పేరును జెడఁగొట్టఁ బ్రయత్నించినప్పుడును, కలుగు నంతసంతోషము మఱియెప్పుడును గలుగదు

* * * * కొందఱు తామూవగింజంతయయినను పని చేయనివార నను చేయువారిని దూషించుటలోను చేసినపనిలోఁ దప్పులెన్ను

లోను దమకుగల యసాధారణ పాండిత్యమును గనఁబఱుతురు. కొంద ఱీగ్రంథములను దూషించినప్పు డెంత సంతోషమును బొందుదురో యిత రుల భూషణమును విన్నప్పుడంత సంతాపము నొందుదురు. నేను చేసిన సాహసకార్యమునకయి పత్రికావిలేఖకులు శ్లాఘించినప్పుడును దుస్సహ మయిన మనోవేదన నొంది యొకానొకరొక పత్రికలో విలపించుచు వ్రాసిరి. వైవారి మాట యటుండఁగా బ్రహ్మసామాజికులుగా నున్నవారిలో సహితము కొందఱనుష్ఠాన పరులు వేగిరపాటు కలవారనియు దూరాలోచన లేనివారనియు దూషింపఁజొచ్చిరి. నేనప్పుడు వ్యాధి బాధచేత మంచము దిగలేని స్థితిలోనుండియు వారి మాటలవలన చిత్తోద్వేగికము కలవాఁడనయి సత్యవాదిని కొక పెద్ద లేఖ వ్రాసితిని. అది దీర్ఘమయినదిగా నున్నను నాయప్పటి మనోభావమును దెలుపునుగాన దానినిందుఁ బూర్ణముగాఁ బ్రకటించుచున్నాను.

"రాజమహేంద్రవరప్రార్థనసమాజము— ఈసమాజమిక్కడ దాదాపుగా 30 సంవత్సరములనుండి యుండి యున్నది. అంతకాలము నుండియుండఁగా నేటికాలమునకా సామాజికులలోఁ గొంద ఱనుష్ఠాన పరులగుట తటస్థించినది. అనుష్ఠాన పరు లగుటనఁగాఁ దాము పరమ ప్రమాణములని నమ్మిన సిద్ధాంతముల ననుసరించి ప్రవర్తించువారగు ట. అట్లయిన ననుష్ఠానపరులలో నే నొకఁడను. మొన్నపురిరాజధాని యందు బొంబాయిరాజధానియందుఁగానికాళీఘట్టరాజధానియందుఁ గానిభరతఖండము నందలి మఱి యేయితర దేశమునందుఁగాని బ్రహ్మసమాజములను నామమునను ప్రార్థనసమాజములను నామము బరగుచున్న సమస్తసమాజములయొక్కయు, ముఖ్యసిద్ధాంతము నీడని చెప్పవచ్చును. అందొకటి సర్వలోకాధిపతియైన యీశ్వ రుఁడొక్కఁడేయితఁడన్న విశ్వాసము; రెండవది జాతివర్ణ మత భేద ము లేక యీశ్వర దృష్టిలోని వారైన సర్వమానవులును సోదర

తుల్యులన్న విశ్వాసము. ఈ రెండును తాననుష్ఠాన పరుఁడు కాఁగలిగిన నుకాఁజాలకపోయినను పూర్వోక్తము లయిన సమాజములోఁ జేరిన ప్రతిసామాజికునియొక్కయు పరమభావనలు. కేవల శుష్కోపదేశమున కంటెఁ గార్యాచరణము శ్లాఘ్యతరమనుట నిర్వివాదాంశము గదా? తాను జేసిన యుపదేశము తనకే యాచరణమునకుఁ బనికిరాని పక్షమున మతి యెవ్వరికిఁ బనికివచ్చును? అట్టి వంచకుని మాటలయం దెవ్వరికి విశ్వాసము కలుగును! పరోపదేశసమయమునందెల్లవారును పండితులే యయి యనుష్ఠానసమయము వచ్చినప్పు డాపాండిత్యమును మూలఁబెట్టెడి యీకాలములోఁ జెప్పినట్లు నడుచుకొనెడు సాహసి కుఁ డొక్కఁడు కలిగినను, తదితరులు కాకపోయినప్పటికిని సామాజికు లందఱైన నాతని గౌరవించి యాదరింపపలయునుగదా! అట్లుచేయక వాక్శూరులైన కొందఱు బుద్ధిమంతులా కార్యశూరులపయి వేగిన పాటు గలవారనియు దూరాలోచన లేనివారనియు దోషారోపణము లు చేయుచు సౌభ్రాత్రమును విడువఁజూచుట శోచనీయముగదా? ఒకవేళ వృద్ధిత్వదోషమున మతితప్పి, యన్నిటికి సాహసించి పరలోక మునకుఁ బ్రయాణము కట్టుకొని యున్న ట్లూహింపఁదగిన నావంటి వానివిషయమున నట్టిదోషారోపణము లొకవేళ నంతగా నింద్యములు కాకపోయినను బుద్ధిపటుత్వము గలిగి నిండువయస్సులోనుండి విద్యాధిక్యముచే దూరాలోచన గలవా రనఁదగి యీలోకములో చిరకాలమువర్ధిల్ల నపేక్షించియున్న క్రియాపరులవిషయమునను నట్టి యా రోపణములు గర్హ్యములుకాకపోవునా? ఓసోదరులారా! మీలోనెవ్వ రైననట్టియారోపణములు చేసెడివారున్నపక్షమున, ఈశ్వరునొక్కసారి హృదయపూర్వకముగాఁ బ్రార్థించిమీపూర్వసిద్ధాంతములనుస్మరణకు దెచ్చుకొని మీసోదరులయెడలఁ బూర్ణస్నేహమును గనఁబఱుపుఁడి వ్యాధిబాధచేతఁ గదలలేనివాఁడనై కూరుచుండి వ్రాయుటకు సహా

తము శక్తుఁడనుగాక పరుండియే యీ పంక్తులనువ్రాసి మిమ్ము వేఁడుచున్నాను. మమ్మనివేకులగు వేగిరపాటు గలవారినిగా భావింపక దయాదృష్టితోఁ జూడుఁడు. సత్కార్యమునకుఁ బూనుటలోను సత్యముననుష్ఠించుటలోను వేగిరపాటున నెట్టిది? కాలముకొఱకు వేచుటయనన్నెట్టిది? ఎప్పుడు సత్కార్యము తోఁటపడునో దానికిఁ బూనుటకప్పుడే యుక్తసమయము; ఎప్పుడు సత్యము స్పష్టపడునో దానినను ష్ఠించుట కప్పుడే యుక్తకాలము. తము తప్పును కాలముపైఁద్రోయుట యీశ్వరునియందును సత్యమునందును దమకుఁగల భక్తిహీనతకును గౌరవాభావమునకును గుఱుతు. నిజమైనభక్తి పరుఁడెప్పుడు నిట్టిమాట లనఁడు. కొందఱు మహానుభావులు సమయమువచ్చువఱకును దామేమో లోకోపకార ధురీణులయినట్టును భక్తాగ్రగణ్యులయినట్టును నటించుచు లోకమును భ్రమింపఁజేయుచు శోధనవచ్చినప్పుడు తెరవెడలివచ్చి ప్రాపంచిక నాట్యరంగమునఁ దమ స్వాభావిక వికృతవేషములతోఁ గనుపట్టుదురు. పయిమాటలు కార్యభీరులయినట్టి వేషధారుల నోట వెడలవలసినవి గాని భక్తిలేశభూషితులైన నిష్కపట హృదయులనోట వెడలవలసినవికావు. భక్తలోకాభీష్టప్రదాతయైన యీశ్వరుఁడు పరిశుద్ధాస్థికులైన భక్తుల హృదయములయం దట్టితలఁపులు పొడమకుండఁజేసి మానసదార్బల్యముచేత తాము ధర్మచరులు కాలేకపోయినను ధర్మచరుల నాదరించునట్టి సద్బుద్ధి వారికందఱికిని పుట్టించునుగాక!

నేను వర్ణభేదమును పాటింపక సర్వ వర్ణ సమభావమును పూనుటచే సామాన్యముగా సంఘసంస్కారమునకును ముఖ్యముగా కొంతయు వివాహ సంస్కారమునకును నష్టము కలిగెనని కొందఱు భావించుచున్నారు. అదియెంతమాత్రమును సరికాదు. ఎప్పుడును లోకములోనేసంస్కారమును తనయొక్క న్యాయబలమునుబట్టి నిలి

స్వీయచరిత్రము

చియుండుగాని యొక్క మానవ మాత్రుని జీవితమునుబట్టి ప్రబలదు. ఈశ్వరేచ్ఛచేత నావంటి దుర్బలుఁడు సహిత మొకానొకప్పుడు సంస్కార ప్రాబల్యమున కొక పనిముట్టుగా నుండవచ్చునుగాని యాతని తోడనే యాసంస్కారము నశింపదు. ఎప్పుడును బ్రతీక్షింపని స్థలములనుండి ప్రబలులైన సంస్కారపక్షావలంబు లనేకులు బైలుదేతి సహస్రగుణములధికముగా దానిని కొనసాగింపవచ్చును. ఈశ్వరఘటనలు దురూహ్యములుగదా! ఇంతకును వర్ణవైషమ్యమును విడుచుటచేత నేను సంస్కార పరాయణత్వము నెంతమాత్రమును విడిచినవాడనుగాను. ఈశ్వర ప్రతిక్రియలయిన హిందూసుందరులను నా నూతన సంబంధమునుబట్టి నాకు మఱింత దగ్గఱివారయిన తోబుట్టువులగుటచేత వారిస్థితినిబాగుచేయుటకయి మఱింతయెక్కువ పూనికతోఁ బాటు పడుట నాకుఁ బరమ కర్తవ్యముగా నేర్పడియున్నది. సామాన్యముగా స్త్రీల స్థితిని ముఖ్యముగా వితంతువుల స్థితిని బాగుపఱుచు ప్రయత్నములో నింకముందును నాశక్తిని యుక్తిని నాకాయమును ధనాదాయమును వలసినచో నా జీవితమును ధారపోయుటకయి నేను సంసిద్ధుఁడనయి యున్నాను. వివాహమాడ నపేక్షించువారుగాని విద్యాలాభము పొందఁగోరువారుగాని యథాపూర్వముగా నేను గట్టించిన గృహమునందు వసించి స్వాభీష్టమును బడయుచుండవచ్చును. అట్టివారు నాతోఁగలిసి భోజనముచేయక వంతులవరుసను స్వయంపాకమును గావించుకొని సుఖించుచు నాయాతిథ్యసత్కారమును యథేచ్ఛముగా ననుభవింపవచ్చును. ఏకేశ్వరారాధనము నంగీకరించి విగ్రహారాధనమునుత్యజించి జాతివైషమ్యాభావమును భజించుటచే సంస్కార పక్షమునఁ బనిచేయుటకే నాకర్హత లేదనియాస్థికశిఖామణులైన యపూర్వసంఘ సంస్కారప్రియులు కొందఱు ఘోషించుచున్నారఁట! వారు ఘోషించునట్లు వారి యాదరణము

కింద బనిచేయుటకును వారి సాంగత్య భాగ్యము ననుభవించుట కును నేనర్హుఁడను కాకపోవచ్చును. ఇటువంటి పరార్థపరులు లక్షమందినన్ను త్యజించినను, నాసేవ యంగీకరించుట తమ గౌరవమున కర్హము కాదని భావించినను, ప్రభువుల కెల్లను ప్రభువైన సర్వేశ్వరుఁడు నన్ను త్యజింపక నా కభయహస్తమిచ్చి స్వదేశ క్షేమార్థముగా నాసేవ నర్పించుటకుఁ బురికొల్పుచు నాకుఁ బ్రాపయి చెంత నిలిచి యుండఁగా నాధర్మమును నిర్వహించు టకు నేనట్లర్హుఁడను గాకపోదును? ఈశ్వరబలము లేక లోకములో నేసత్కార్యమును సంపూర్ణసాఫల్యము నొందనేరదు. సర్వశక్తుఁడైన యీశ్వరుఁడే నాకు ముఖ్యబలమయి యుండఁగా నశక్తమానవుల తోడ్పాటు కొందఱిది లేకపోవుటవలన నాపని కేల భంగము వచ్చు ను? ఇప్పుడు ప్రతాపోక్తులు పలికెడి యీ యసహాయ వాక్యూరుల వంటివారియొక్క యౌదార్యమును ధైర్యమును నేను ముప్పది సంవ త్సరములనుండి చూచుచున్నాను. బూటకపు మాటల బుంగలైన మహావాక్యశూరులు పలువురు ప్రసంగములు కావలసి వచ్చినప్పుడు సభాభవనములు మ్రోయునట్లు మేఘగంభీర భాషణములతో మహాఘోషముచేసినను, కార్యములు కావలసివచ్చినప్పు డేమూలను గానఁబడకున్నారు. ఇట్టి వాక్యూరులు కార్యశూరులయి సంస్కార దీక్ష వహించి దేశమును శతాబ్దములనాటి యగాధదురాచారపంక మునుండి యుద్ధరించుచుఁ దమ వీరత్వమునుగనఁబఱుచు చున్నప్పుడు పైనుండి చూచుచు నాకంటె నెక్కువ యానందమును బొందువారిం కొక రుండరు. ఈమహనీయుల కొకవేళ నాచేసెడి యల్పసేవ కూడ నంగీకార్యమైనయెడల వృద్ధుఁడను దుర్బలుఁడను నైన నేనును నాప్ర భుఁడు ప్రసాదించిన యల్పబలమును శక్తివంచనలేక వినియోగింప సంసిద్ధుఁడనయి యున్నాను. మాటలకేమి? మూఢులముందఱను,

దురభిమానదూషితులముందఅనుపోటుమాటలెన్ని యైన ను బలుక వచ్చును. ఈశూరాలాపముల సత్యమును కార్యము వచ్చినప్పుడు కనఁబఱచినప్పుడు గదా యీవాగేకశూరుల మగతసము తేటతెల్ల మగును! మూఢజన సమ్మతముగాని యొక సంస్కారమునకుఁ బూని నచో భూషించు మిత్రులు దూషించునప్పుడును, సేవించు సేవకులు బాధలు గావించునప్పుడును, ఆహ్వానపత్రికలు పంపు మతాచార్యులు బహిష్కార పత్రికలు బంపునప్పుడును, ఈశ్వరభక్తివలనఁ గలిగెడి యసమానబల మొక్కటియే తోడుపడునుగాని యదిలేని నాస్తికత్వా దులేపయు తోడుపడవు. సంఘసంస్కరుల మయితిమని సంతోషప డెడు యోమిత్రులారా, వృథాగర్వాలాపములు పలుకక కార్యపరుల యెడల నించుక సహనము వహింపుఁడు. మతసంస్కారము లేక సం ఘసంస్కారముగాని మఱి యేయితరసంస్కారముగాని జయప్రదమ్ గాసాగదని చిరకాలానుభవమువలన నేను దృఢముగాఁ దలఁచు చున్నాను. మీరు పడుచున్న భ్రమలోనే నేనును దగులుకొనియుండి తమవిషయకములయిన నావిశ్వాసములను గొన్నిటిని గార్యములలోఁ జూపక యాత్మవంచకుఁడనయి వితంతు వివాహ సంస్కారము చెడు నని కడచిన యిరువదియైదు సంవత్సరములనుండి యీశ్వరవంచకుఁ డనయి ప్రవర్తించినాఁడను. ఇట్లు చేసినను వితంతువివాహ సంస్కార మిప్పుడింకమించుగా నారంభదశలోనున్నట్లే యున్నదిగాని యెక్కువ వృద్ధిని బొందఁగలిగినదికాదు. ఇప్పుడును పట్టపరీక్షలం గృతార్థులయిన విద్యా వివేక సంపన్నులు వితంతు వివాహములను సంస్కారకార్య పట్టికలోనుండి తీసివేయవలయునను చున్నారు; వితంతు వివాహము లాడిన వారితో భోజనముచేసినవారికి స్వాములిప్పుడును బహిష్కార పత్రికలను బంపుచున్నారు. శూరాలాపములాడు సంస్కార ప్రి లిప్పుడును వెనుకటివలెనే భయపడుచున్నారు. ఇంతకాలము నాయొ

నమును బలమును ధనమును విద్యను బుద్ధిని వితంతు వివాహపక్షమునఁ గొంతయుపయోగించి యున్నాను. ఇఁకముందును నాదేహములో నూపిరి యున్నంతకాల మీపనిని విడువను. నాకర్తవ్యదినములు సమీపించుచున్నవి. దక్షిణహిందూస్థాన బ్రహ్మసమాజమునకుఁ బ్రథానాధ్యక్షుఁడనుగా నుండి యీశ్వరునియొక్క జగదేకపితృభావమును మానవులయొక్క పరస్పర భ్రాతృభావమును ఘోషించుచు నాత్మవంచకుఁడను లోకవంచకుఁడను భగవద్వంచకుఁడను నయి దేహము త్యజించుట కిష్టములేనివాఁడనయి యీ లోకసామాన్య సౌభ్రాత్రమున కీవృద్ధదశలో సాహసించినాఁడను. ఇహలోకయాత్ర నాకు నేఁటితోనే ముగింపవలసియున్నను పరవంచకత్వము విడిచి సత్యమునమ్మించి యీశ్వరసామీప్యమును గొంతయెక్కువగాఁ బొందఁగలిగితినిగదా యన్న సంతోషముతోను తృప్తితోను దేహమును చాలించెదను. ఈశ్వరుఁడు నాకు సంపూర్ణ మనశ్శాంతిని గలిగించునుగాక! నావంటివారి నిదర్శనమువలన లోకమునకు మేలు కలుగునట్లు చేయునుగాక! నామిత్రులు నన్ను మన్నించి నాయందు తొంటిసుహృద్భావమునే చూపుచుండుగాక!

కం. వీరేశలింగము."

ఇంచుమించుగా నేను కొన్నతోఁట కంటియున్న మఱియొక తోఁటనుగూడ రు 600—0—0 లకు చల్లపల్లి రామయ్యగారివద్ద కొంటిని. ఈతోఁట కారాగృహమునకుఁబోవు రథ్యకు సమీపమునందున్నందున వితంతు శరణాలయము మొదలయినవానిని దీనిలోనే కట్టింప నుద్దేశించితిని. నేను తోఁటలోఁగాపురమున్న యారంభదశలో న్యాయవాదులయిన బ్రహ్మశ్రీ ములుకుట్ల యచ్యుతరామయ్యగారొకరుఁడు నన్ను చూచుటకయి వచ్చిరి. ఆయనకు నేనుకొన్న తోఁటలను జూపి కొత్తగా కొన్నతోఁటలో ననాథశరణాలయమును వితంతు

శరణాలయమును కట్ట నుద్దేశించియున్నట్లు చెప్పితిని. ఆయన నేను కోరకయే తామాగృహములను కట్టించి యిచ్చెదమని వాగ్దానము చేసిరి. ఈశ్వరుఁడు మంచికార్యముల కెప్పుడును తోడుపడుచుండును. పరమేశ్వరుఁ డాయనహృదయమునందుఁ జొచ్చి నేను సంకల్పించు కొన్న మహాకార్యమునకు సాయముచేయ ప్రేరణ మొనర్చుటచేతనే యచ్యుతరామయ్యగారు తమంతనే యుదారచిత్తముతో శరణా లయములను కట్టించి యిచ్చుటకు వాగ్దానముచేసిరి. అచ్యుతరామ య్యగారు రాజమహేంద్రివర కళాశాలలో నాశిష్యులు; నాయందు విశేషగౌరవము కలవారు. చెన్నపట్టణములో నున్నకాలములో నే నొకసారి రాజమహేంద్రినగరమునకు వచ్చినప్పు డచ్యుత రామ య్యగా రార్యపురములో నున్న తమయింటికి నన్ను విందుకు పిలిచి వారునన్ను మాయిటినుండి తమయింటికి వాద్యములతోఁ గొని పోవుటకయి యేర్పాటు చేయఁగా నేనాసంగతి నెఱిఁగి యట్లుచేసెదమ పక్షమున నేను రానని చెప్పితిని. ఆయన నాప్రార్థన మంగీకరించి నన్ను గుఱ్ఱపుబండిలో నెక్కించుకొని మాయింటినుండి సుమారు మైలు దూరములోనున్న తమయింటికిఁ గొనిపోయిరి. వారు నాయం దెంతో యాదరమును దయను జూపి కతిపయమిత్రసహితముగా విందు చేసిన తరువాత నభినందనవాక్యములతో నాకంఠమునందు పుష్ప హారము వేసి, తమతోఁగూడ నాచ్ఛాయావిగ్రహమును దీయించి, తమ యింటినుండు ఆకాశబాణములు మొదలైనవి కాల్పించిరి. నన్ను మరల మాయింటికిఁ గొనిపోవునప్పుడు నే నంగీకరింపనని తమయింటి సమీపమున నేనియు చేయకపోయినను నాబండి యంగళ్ళవీధికి వచ్చినప్పటికి బండిముందు వాద్యములు నడచుచున్నప్పుడు తోవపొడుగున నాకాశబాణములను విడిపించి మహాతాబులు చిచ్చుబుడ్లను కాల్పించిరి. దీనినిమిత్తమయి వారెంతోవ్యయముచే యుంచురు. ఇట్లుచేసిన యీమిత్రునియొక్క వాగ్దానమును నేను

కృతజ్ఞతా పూర్వకముగా నంగీకరించి నామీదఁగల యవ్యాజప్రేమ వానకు నేను వారికి వందనములు సమర్పించితిని. వారు శీఘ్రకాలములోనే పనియారంభించి క్రొత్తకోటలో నిప్పుడు వితంతుశరణాలయమున్న విశాలభవనమును గట్టించి యిచ్చిరి. అందు వితంతువుల వాసమునకు వయస్సు దేసిచొప్పున రెండువరుసలలో పదిగదులును నాలుగు వర్ణములవారికిని నాలుగు వంటయిండ్లును శరణాలయకార్యములను జూచువారు కాపురముండుటకయి మూడు పెద్దగదులుగల యిల్లును దానియెదుటను పాఠశాలనిమిత్తమయి విశాలమయిన మూడుగదులుగల యిల్లును ఉన్నవి. ఇది కట్టించుట కాయన కెంత వ్యయమయినదో నాకు తెలియనుగాని యైదువేల రూపాయలయి యుండునని నే ననుకొంటిని. అచ్యుతరామయ్యగారు కోరినదియెల్లను వితంతు శరణాలయము మొదలయినవి యేహేతువుచేతనైనను లేక పోవుట తటస్థించిన పక్షమున తాము కట్టించినయిండ్లను మరలఁ దమకిమ్మని వారీ శరణాలయమును నాకప్పగించిన తరువాత వారారంభించి విడిచిన నూతిని తవ్వించి కట్టించుటకును స్నానములగదిని మఱుఁగు దొడ్లను కట్టించుటకును కొన్ని యావరణపుగోడ లిటుకతో కట్టించుటకును నేను మఱి వేయిరూపాయ లాభవనముపై వ్యయపరచి నందున, వితంతు శరణాలయముగాని యనాథ శరణాలయముగాని పతితవనితారక్షణాలయము గాని యేవియు లేకుండెడు దుర్దశ యెప్పుడయినను తటస్థించెను పక్షమున నేనిచ్చిన సొమ్ములోనుండి యైదువేలరూపాయ లచ్యుతరామయ్యగారికో యుత్తరాధికారులకో యిచ్చునట్లు నేను నానిక్షేపపత్రములో నేర్పాటుచేసితిని. ఈశ్వరానుగ్రహమువలనను మాపురజనుల యావరమువలనను ముందట్టివై పరీక్ష్యమాణమును కలుగకుండునుగాక!

నేనుస్థానిక బ్రాహ్మణుడనయిన నాలుగు మాసములకును లవరము జమీందారుగారి వివాహమునుగూర్చి వ్రాయఁబడిన తరు

వాత మూడు మాసములకును నన్ను తిట్టుటకయి మాపట్టణములో "హిందూదేశాభివర్ధని" యను పేరితో నొక పక్షపత్రిక బయలు వెడలినది. ఇది పోలవరము జమీందారుగారి యాదరణముకొంద బైలు వెడలిన దని యొకరొక వృత్తాంతపత్రికకు వ్రాయఁగా వారు తమ కాపత్రికతో సంబంధము లేదని యుత్తరము వ్రాయుటచేత వారి సంబంధము లేదనియే నమ్మినదము. మొదటిపత్రిక యవతారికలో నిది హిందూసమాజము పక్షమునను మరికొన్ని యితర సమాజముల పక్షమునను పకటింపఁబడునట్లు వ్రాయఁబడెను గాని హిందూసమా జస్థాపకులును తదధ్యక్షులును నయిన న్యాపతి సుబ్బారావుపంతులు గారు తమ సమాజమున కాపత్రికతో సంబంధములేదని తెలిపిరి. ఎవ్వరో పరిముఖులు ప్రోత్సాహముండినఁగాని పత్రికాధిపతి యట్టిపత్రి కను ప్రకటింపఁజాలియుండఁడు. పత్రికాధిపతి శ్యామూకా వనునతఁడు అతఁడొకనినిని కూపాయలు సంపాదించుకొని జీవనముచేయుచుం డిన వీధిబడిపంతులు; అతఁడు దూరదేశమునుండి రాజమహేంద్రివర మునకు క్రొత్తగా వచ్చినవాఁడు; అతఁడు నన్నెఱుఁగఁడు; నే నాతని నెఱుఁగను; అతఁడు పత్రిక కచ్చుకర్చుల నిచ్చుకొనుటకైన శక్తిలేని వాఁడు. ఈ పక్షపత్రికకు చందా సంవత్సరమున కంచెకూలితో గూడ నొక్కరూపాయ. ఈపక్షపత్రికయొక్క మొదటిసంచికయం దనఁగా 1906 వ సంవత్సరము జూలై నెల 1 వ తేదీని వృత్తాంతము లను శీర్షికకింద నీ క్రిందివి వ్రాయఁబడినవి.

"బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యగారిచేఁ దమకు వ్రాయఁ బడిన యుత్తరమునకుఁ గాని, తమగ్రంథముపై చేయఁబడిన విమర్శన మునకుఁగాని శ్రీకందుకూరి వీరేశలింగము పంతులువా రింతవఱకుఁ దగిన సమాధాన మీయలేదఁట. ఇది యెంతయు వింతగదా! ఇ నిజముగానే యుండునా? ఏమో!"

"తమ్మునఁ బ్రోత్సాహపఱిచి తమకు మిగుల సహకారులుగ నున్న తమ ముఖ్యస్నేహితులే విశ్వాసభంగకరులైరని సభలలో నిందించుచున్న శ్రీ వీరేశలింగము పంతులవారే, హిందూవివాహము హింమాశాస్త్రసమ్మతముగ జరపుచున్నారని నమ్మి వితంతు శరణాలయమునుబొచ్చిన వితంతువులకు నేమార్గమును జూపక వారిని అధోగతిపాలుజేసి తా మెట్లు బ్రహ్మసామాజికులైరో మహాశ్చర్యముగ నున్నదని జను లనుకొనుచున్నారు. ఇది మిగుల శోచనీయముగదా! శ్రీ పంతులవారు బ్రహ్మమతావలంబు లై నతరువాత నంతకుముందే తమపాలఁబడ్డ వితంతువులు పాపము తాము చేయున దేమియులేక వచ్చినమార్గమునే పట్టిరని వినుచున్నాము."

"ఇల్లు విడిచి వచ్చిన స్త్రీలకొందఱు తమకు వెండియుఁ బెండ్లి చేయింపవలెనని వేఁడి యొకపుణ్యపురుషుని నాశ్రయించిరి. ఆపుణ్యపురుషుఁడా యనాథల నెల్ల నొకయింటఁ జొప్పించి వారలకు బుద్ధిజెప్పి పోషించుచు నవవరాన్వేషణము చేయుచుండునట్టియెడ నొక యజివవాఁడు విధవాలంకారము చేసికొని యాయపూర్వ స్వయంవరాంగనలలోఁ గలసి వారిలో నొకరిద్దఱఁ దద్దయు నలరించుచు నలరుచుండెనఁట. ఇట్లుండ నొకనాఁడా యజివవాఁడు మఱుగునకరుగ నత్తఱి నధవల సధవలఁ జేయఁ గంకణముకట్టుకొన్నట్టి యాపుణ్యజనుండావమఱుఁగు స్థలమునకరిగి వాని మర్మావయములఁ జూచి యేవపడి మరలుటయేకాక వాని మోసకారితనమునకు నాశ్చర్యమును, కోపమును గలిగి వానిని మందలించి తొలగించుట కెంచెను. ఇంతలో వాఁడే యంతర్ధానుఁ డాయెనట."

పయిని వ్రాసినవాఁ డెవ్వఁడయినను కడపటిదానివలన వితంశరణాలయములోని వితంతువులు వ్యభిచారిణులనియు నందులోనే వ్యభిచారము జరగుచుండుననియు లోకులనుకొనునట్లుచేయ నుద్దేశిం

చెననుట స్పష్టమగుచున్నది. ఈ దుర్వార్తలను చదివినపిమ్మట నేను న్యాయవాదిచేత పత్రికాధిపతికి పయియట్లు వ్రాసినందుకు క్షమార్పణము చేయవలసినదనియు చేయనియెడల దండవిధి ననుసరించి యభియోగము తేబడుననియు నివేదనపత్రికను బంపించితిని. అది యతడు పట్టుకొని స్వశాఖవారగుటచే న్యాపతి సుబ్బారావు పంతుల వారివద్ద కాలోచనకుబోగా, ఆయన శ్యామారావును చీవాట్లుపెట్టి తత్క్షణము క్షమార్పణము చేయవలసినదని బుద్ధిచెప్పి పంపివేసిరి. అయినను లోపల సూత్రధారులుగానుండి యాతనిచేత నాటకమాడించుచున్న మహానుభావు లా హితవచనముల నతడనుసరింపకుండజేసిరి. మేము పంపిన నివేదనపత్రిక కుత్తరముగా మూడవసంచిక యందిట్లు ప్రకటింపబడినది.

"మ. రా. రా. శ్రీ రావుబహదర్ కందుకూరి వీరేశలింగం పంతులుగారిపక్షమున మాకుబంపబడిన రిజిష్టరునోటీసుకు జవాబు.

జొన్నలగడ్డ యజ్ఞమ్మగారు, పుట్టుకేవు రత్నమ్మగారు మొదలగువారు కొందఱు, పంతులవారు జండెమును తీసివేసి బ్రాహ్మణత్వమును విడిచిపెట్టుకొనుటచేత వారియొద్దనుండి లేచివెళ్ళిరని నమ్మకస్థులగు కొందఱివలన మాకు తెలిసియుండుటం బట్టియు పంతులువారట్లు తమమతమును మార్చుకొనుటచే వితంతువులు కొందఱికి నట్టియూహా కలిగియుండవచ్చునను నమ్మికనుబట్టియు మేమాసంగతి ప్రకటించితిమి.

రెండవసమాచారము పంతులవారికి నేలాగు సంబంధించునో మాకు తెలియదు. అది మేము స్త్రైరిణులనుగూర్చి వ్రాసితిమి గాని మఱియొకవిధమైన యోగ్యస్త్రీలను గురించి వ్రాసినదికాదు. ఇట్టిస్థితిలో పరస్పర సంబంధములేని వేర్వేరు సమాచారములు రెంటిని నిష్కారణముగ నొకటిగాఁ జేర్చి యది తమ్మే యుద్దేశించి వ్రాయఁ

బడినదని పంతులవారు భావించుకొన్నందుకు మేము మిక్కిలి విచారించుచున్నాము.

ఇంచుమించుమాఁద నేనాతనిపైని సంయుక్త దండవిధాయకునియొద్ద నభియోగము తెచ్చితిని. నాపక్షమున ధార్వాడ కృష్ణారావు పంతులుగారు మొదలైన న్యాయవాదులు మిక్కిలి శ్రద్ధతో పనిచేసిరి. ప్రతివాదిపక్షమునను న్యాయవాదులు పనిచేసిరి. నాప్రతిపక్షులారంభదశలో నాప్రతివాదికి నూఱురూపాయలిచ్చిరనియు న్యాయనాదినేర్పఱిచిరనియు వింటిని. వారు తరువాత తమపే రెక్కడబైలుపడునోయనుభయముచేత శ్యామారావుగారిని చిక్కులో తగిలించి తాము తప్పించుకొని తొలఁగిరి. విమర్శ యయినమీఁదట సంయుక్తదండవిధాయకుఁడు శ్యామారావుగారికి వేయిరూపాయలు కాఁబోలును ధనదండనమును పదునెనిమిది మాసములు కారాగృహావాసమును విధించిరి. నే నాతనికి కొంతధనదండనము విధింపఁబడు ననుకొంటిని గాని యింత కఠినదండనము విధింపఁబడు ననుకోలేదు. ఆతని యెడల నాకును జాలికలిగినది. విచారణ సమయములో నతఁడప్పుడప్పుడు నాకు మంచినీళ్ళు తెచ్చియు పండ్లుమొదలయినవి తెచ్చియు నుపచారము చేయుచువచ్చెను. నిర్దోషిని ముంచుకుతోర్చి యిందులో నిజమైనదోషులు తప్పించుకొనిపోయిరి. అతఁడొ తీర్పుమీఁద మండల న్యాయాధిపతియొద్ద నుపర్యభియోగమును తేఁగా, మండల న్యాయాధిపతులైన పార్థసారథి అయ్యంగారు కరుణించి ధనదండమును మున్నూఱు రూపాయలకు తగ్గించి కారాగృహావాస మావఱకున్న దే చాలునని తీర్పుచెప్పిరి. తన్ను తాటిచెట్లెక్కించినవారు దిగువనిచ్చిన తీసివేసి యదృశ్యులుకాఁగా నతఁడొట్లో చందాలమూలమున నెంతోకష్టముమీఁద ధనదండనమును చెల్లింపఁగలిగెను. నాపక్ష

మున పనిచేసిన న్యాయవాదులకు నేనెంతయుఁ గృతజ్ఞుడనయి యున్నాను.

1906-వ సంవత్సరము డిసెంబరునెల 15-వ తేదిని నేను మిత్రులను నాపని కామోదించు వారిని సమావేశపఱిచి నేను పూనిన కార్యములను నెఱవేర్పుటకయి హితకారిణీ సమాజమునుపేర నొకసంఘమును స్థాపించితిని. దానిలో నప్పుడుచేరినవారు ముప్పదియాఱుగురు. ఈ సంఘము తరువాత 1860-వ సంవత్సరపు 21-వ రాజశాసన ప్రకారముగా రిజిస్టరీకరణము చేయఁబడినది. ఈసంఘముయొక్క ముఖ్యోద్దేశమువితంతుశరణాలయములుఅగతిక శిశు సంరక్షణశాలలు, పాఠశాలలు, శిల్పశాలలు మొదలయినవి స్థాపించి వానిని జరపుట. సభ్యులలో తొమ్మండ్రు కార్యనిర్వాహకసంఘముగా నేర్పఱుపఁబడిరి. 1907-వ సంవత్సరమునందు సమాజనిబంధనలు ప్రకటింపఁబడఁగానే, నాస్థికులు కార్యనిర్వాహక సంఘములో నుండఁగూడదన్ననిబంధనయున్నందున నిటువంటిపక్షపాతముగలసమాజమునందు తాముండమని టంగుటూరి శ్రీరాములుగారును మఱికొందఱు సభ్యత్వమును మానుకొనిరి. క్రమక్రమముగా నాస్థికులు కార్యనిర్వాహక సంఘమునంఁజేరి నేను స్థాపించినయాస్థికపాఠశాల ప్రార్థనసమాజము మొదలయినవి యెత్తివేయవలెనని కొందఱియభిప్రాయ మయియుండును. ఈ సమాజవిధులు పుస్తకాంతమున ననుబంధముగాఁ బ్రకటింపఁబడును గాన నిందు వివరించుట యనావశ్యకము. ఈసమాజ కార్యము లవిచ్ఛిన్నముగా జరుగుటకయి యల్పమయినను నాకున్న సొత్తునంతను సమాజమున కిచ్చివేసితిని. నేనిచ్చినసొత్తు లివి:—

1. రు 6500-0-0 లు వెలచేయు పట్టణములోని మాపూర్వార్జితమైన మేడయిల్లు.

2. రు 2000-0-0 లు వెలచేయు లక్ష్మీస్వారపుపేటలోని యిల్లు.

3. రు 1,500-0-0 లు వెలచేయు ప్రార్థనమందిరము.

4. రు 6,000-0-0 ల వెలచేయు రంగయ్యపంతులుగారివద్ద కొన్నతోట, అందులో కొత్తగా కట్టఁబడిన యిండ్లు రెండు.

5. రు 6,000-0-0 లు వెలచేయు రామయ్యగారివద్ద కొన్న తోట, అందులో ములుకుట్ల అచ్యుతరామయ్యగారు కట్టించి యిచ్చిన యిండ్లు.

6. రు 1000-0-0 వెలచేయు నాపుస్తకభాండారము.

7. రు 10,000-0-0 ల వెలచేయు నాపుస్తకముల ముద్రణ స్వాతంత్ర్యము.

8. రు 2,000-0-0 ల నా భీమాపత్రిము.

9. రు 2,000-0-0 లు చెరువు సోమయాజులుగారికి బదు చ్చినసొమ్ము.

10. రు 1,000-0-0 లు రాయవరపు రామమూర్తిగారికి బదులిచ్చినసొమ్ము.

11. రు 3,500-0-0 లు రొక్కము.

ఈ సొత్తుకు నిక్షేపపత్రమును వ్రాసి 1908-వ సంవత్సరము మేయినెల రెండవతేదిని లేఖ్యారూఢము చేయించితిని. ఈ సొత్తు నాజీవితకాలములో సమాజపక్షమున నాయధీనములో నుండవలెనని మాత్రము నిక్షేపపత్రములో వ్రాసితిని. అందులోనే వితంతు శరణా లయములోని వితంతువుల వివాహములు వారి యిష్టానుసారముగా 1856-వ సంవత్సరపు 15-వ సంఖ్య రాజశాసనానుసారముగా నైనను 1872-వ సంవత్సరపు 3-వ సంఖ్యరాజశాసనానుసారముగా నైనను గావచ్చుననియు, వితంతుశరణాలయములో విద్యనిమిత్తము వితం తువులు కానివారిని సహితము చేర్చుకోవచ్చుననియు, ఏర్పాటుచేసి తిని. ఈ నిక్షేపపత్రము దీని కనుబంధముగా కడపటఁ బ్రకటింపఁబడి

యున్నది. నాజీవితకాలములో పుస్తక విక్రయమువలన వచ్చెడిది తప్ప నా సొంతమునకయి నే నేమియు నుంచుకోలేదు. చెన్నపట్టణములో నున్న యిండ్లను సహిత మమ్మివేసి దానిని సహితము రొక్కముగా నిచ్చివేసితిని.

దేశిరాజు పెదబాపయ్యగారి దృష్టాంతమునుబట్టి యిద్దఱు ముగ్గురు తరుణవయస్కులనుష్టానిక బ్రాహ్మలగుట తటస్థించినది. బాపయ్యగారియింట సార్వజనీనమైన సంస్కార భోజనము జరిగిన దినమునసే భోజనమునకుముం దక్కడకు వచ్చినవారితో నేను స్థిరముగా నిలువఁగలిగిననే భోజనమునకు రావలసినదనియు లేనియెడల పోవలసినదనియు స్పష్టముగాఁ జెప్పితిని. మాకేమియు భయములేదని యప్పుడు మహాధైర్యముతో మొదటఁ జెప్పినవారే బంధువులు బాధించినప్పుడు ప్రాయశ్చిత్తము చేయించుకొనుటలోను మొదటివారైరి. బంధువులకు భయపడక ప్రాయశ్చిత్తమునకు లోనుగాక నిలిచినవారిలో నొకరు కారుమూరి కామరాజుగారు. ఆయనకు స్వగృహము లేకపోవుటచేతను కాపురమున్న యింటివారు లేచిపొమ్మని యొత్తుడుచేయుటచేతను మఱియొకయింటికి పోవలసివచ్చెను. అల్పకాల మసౌఖ్యకరమయిన యొకయింటిలోనుండి యిబ్బందిపడుచుండఁగాఁ జూచి నేనాతనికి పట్టణములోని మాయింటిలో కాపురముండుటకు తావిచ్చితిని. ఆయింటిలోనే మాబాలికా పాఠశాలలో నుపాధ్యాయినిగా నున్నయొక యామెకును కాపురమునకు తావిచ్చితిని. వారిగువురకును సరిపడనందున కామరాజుగారికి మాతోఁటలోనే వాసమున కిల్లిచ్చితిని. అనుష్టానిక బ్రాహ్మలలో నింకొకరు బాపయ్యగారి మేనమామ యైన కామరాజు హనుమంతరావుగారు: ఈయన ప్రవేశపరీక్షయందు తేఱినవారు. ఈయన బంధువుల బాధచేఁ ప్రాయశ్చిత్తమునకు లోనయి మరల జండెము వేసికొనినవారయినను

తాముచేసినపని యోగ్యమయినదని యంతరాత్మ బోధింపఁగా శీఘ్ర
కాలములోనే పరుల బలాత్కారముచేత ధరించిన యజ్ఞోపవీతమును
తన యిచ్ఛాపూర్వకముగాఁ దృజించి బోధనాభ్యసన పాఠశాలలోఁ
జేరి యుపాధ్యాయపదమునకు శిక్షితుఁడగుటకయి రాజమహేంద్ర
వరమునకు వచ్చెను. ఈయుద్దేశముతోనే ప్రథమశాస్త్రపరీక్షయందుఁ
దేటి యనుష్ఠానిక బ్రాహ్మణుఁడయిన కవికొండల సాంబశివరావు
గారును బందరునుండి రాజమహేంద్రవరమునకు వచ్చెను. వీరిరువుర
కును కూడ కాపుర ముండుటకు మాతోఁటలోనే యిల్లిచ్చితిని.
1907-వ సంవత్సరమునందు బోధనాభ్యసనశాస్త్ర పాఠశాలలోఁజేరి
చదువుకొనుచుండిరి. వీరితోఁ గలిసి కొంతకాలము బాపయ్యగారును
మాతోఁటలోనే యుండిరి. కాని తరువాత రోగగ్రస్తులయి వైద్య
ము నిమిత్తము రాజమహేంద్రవరము విడువ వలసినవారయిరి.
ఇట్లుండఁగా నాకస్మికముగా బంగాళాఖాతాంగసముద్రమునుండి దేశీ
యస్వపరిపాలన మహాతరంగ మొకటి వచ్చి యీదేశముమీఁదఁ
బడి సమస్తేతర వ్యవసాయములను ముంచివేసినది.

వంగదేశపు వక్తలలో నొక్కరయిన విపినచంద్రపాలుగారు
రాజమహేంద్రవరమునకు వచ్చి దేశీయస్వపరిపాలన విషయమునఁ
గొన్ని యుపన్యాసములు చేసి యువజనుల యొక్కయు విద్యార్థుల
యొక్కయు మనస్సులలో నొకవిధమైన యుద్రేకమును దేశాభిమా
నమును గలిగించిపోయెను. లోకానుభవము విశేషముగా లేనివార
గుటచేత యువజనులు తాత్కాలిక వీరావేశముచేత తలలు విరియఁ
బోసికొని 'వందే మాతర' మని కేకలు వేయుచు చేతులలో ధ్వజ
ములను మెడలలో స్వదేశీ పతకములను ధరించి విచ్చలవిడిగాఁ దిరు
గాడొచ్చిరి. పాఠశాలలోని బాలురు సహితమీమాయల్లకల్లోలములోఁ
బడి పాఠముల నుపేక్షించి యుపాధ్యాయులను దిరస్కరించి యనే

కులు పాఠశాలనుండి తఱిమివేయఁబడిరి. మాసమాజములోఁ జేరిన యీయభినవదేశాభిమానులవలన నాకును చిక్కులును మనస్తాపములును కలుగుచు వచ్చెను. ఏయీడువారి కాయీడువారి మాటలు రుచించును గాని పెద్దవారి హితవచనములు పథ్యములుగా నుండవు. వృద్ధులు బుద్ధులు లేని శుద్ధావివేకసమృద్ధు లని యువజనుల యభిప్రాయము. రాజ్యాంగవిషయములలో నాకును మాతోఁటలో నున్న వారికిని తఱుచుగా వివాదములు జరుగుచు వచ్చెను. ఈ వాదములలో నాతో వా రేకీభవించుట సాధారణముగా సంభవింపలేదు. వా రిప్పుడు విద్యార్థిదశలో నున్నవారు గనుక పరీక్షలోఁ గృతార్థులయి స్వతంత్రజీవనమును సంపాదించుకొనువఱకైనను రాజ్యాంగప్రక్షోభములోఁ బ్రవేశింపక పాఠములయందే శ్రద్ధ వహించి యుండవలసినదని వారికి నేను హితోపదేశమును జేసితిని. నాయుపదేశము బట్టి వారు నన్ను దేశాభిమానశూన్యునిగా పరిగణించి నామాటలను పాటింపక పాఠశాలాధికారుల యాజ్ఞలను ధిక్కరించి యిరువురును పాఠశాలనుండి తొలఁగింపఁ బడిరి. దొరతనమువారి పాఠశాలలోఁ గాని దొరతనమువారి సాహాయ్యమును బొందుచున్న పాఠశాలలోఁ గాని వా రిద్దఱికిని కొలువు లియ్యఁగూఁడదని రాజకీయవ్యవహార పత్రికయందుఁ బ్రకటింపఁబడినది. మూఁడవవా రయి స్వదేశి వస్తువుల యంగడి పెట్టిన కారుమూరి కామరాజుగారు నే నింగ్లీషువారి పరిభుత్వమువలన హిందూదేశమునకుఁ బూర్వ మెప్పుడును లేని లాభములనేకములు కలుగుచున్నవని వాదించినతప్పిదమునకయి కొంతకాలము నాతో మాటాడుటయే మానివేసెను. మాసామాజికులలో మాతోఁటలోనున్న వారియభిప్రాయమే నా విషయమయి యిట్లుండఁగా, తక్కిన యువజనుల యభిప్రాయమును గూర్చి చెప్పవలసిన పనియే లేదు. వారు నన్ను దేశాభిమాన రహితునిగాను తమవంటి

దేశాభిమానమాననీయులతోడి సాంగత్యమున కనర్హుఁడనుగాను భావించి సంఘబహిష్కృతునితోవలె నాతోఁ గలసి మెలసి యుండుట విసర్జించుచు వచ్చిరి. వితంతు వివాహములు చేసికొన్నవా రనేకులు వేఱుకారణములచేత నన్ను తమలోనివానినిగా నెన్నుకొనుట మానివేసి పరునిగాఁ బరిగణింపఁ జొచ్చిరి. ఈ విషయములనుగూర్చి ముందు వివరముగా వ్రాయఁబడును.

పైని వ్రాసినదానినిబట్టి రాజ్యాంగవిషయములలో నా కాదరము లేనట్లు భావింపవలదు. దేశాభివృద్ధి కనుకూలములగు నమస్త విషయములలోను నా కాదరము గలదు. నేను పదునాలుగేండ్లు వివేకవర్ధనికి విలేఖకుఁడనుగా నుండి దానిలో రాజ్యాంగవిషయకము లైన వ్యాసములను వ్రాసితిని. హిందవదేశీయమహాసభ యారంభ మయినప్పుడు నామిత్రులైన న్యాపతి సుబ్బారావు పంతులుగారు మొదలైనవారితోఁ గలిసి నేనును గొంతపని చేసితిని. ఆమహాసభ 1887-వ సంవత్సరమున మొదటితడవ చెన్నపట్టణములో జరగుటకు ముందు రాజమహేంద్రవరములో జరగినసభలో నేనొక యుపన్యాస కుఁడనుగా నుండి చెన్నపురి మహాసభకు నేనొక ప్రతినిధిగాఁ బంపఁ బడితిని. ఆసభలో నాకు ప్రతినిధులకిచ్చుస్థానము నిచ్చియు, నామిత్రు లైన సభాధ్యక్షులు దొరతనమువారి కొలువులో నుంటినన్న హేతువుచేత నాపేరును ప్రతినిధులపట్టికలోఁ బ్రచురింపక విడిచిపెట్టిరి. ఈపని నాయనుమతిమీఁద జరిగినది కాదు. 1885-వ సంవత్సరమున 'దేశీయమహాసభయు దానియుద్దేశములు' నని రాజమహేంద్రవరము నందొక యుపన్యాస మిచ్చి దానిని ముద్రింపించి విద్యావిచారణాధి కారి మొదలయినవారికి సహితము పంపితిని. మత నీతి కులాచారసం స్కారములు లేక యొక్క; రాజ్యాంగసంస్కారమువలననే దేశ మభి వృద్ధిపొందునని నేనెప్పుడును తలఁచినవాఁడఁగాను. దేశాభివృద్ధి కన్ని

టిలోను సమానముగా పనిజరగవలెనని నాయభిప్రాయము. దేశము యొక్క యిప్పటియభివృద్ధి కింగ్లీషువారి పరిపాలనమే మూలమనియు వారి పరిపాలనము నిరంతరముగా సాగుటచేతనే ముందును దేశమభివృద్ధిని గాంచుననియు నాకు దృఢమైన నమ్మకము. నాయభిప్రాయములు తేటపడుటకయి దేశీయ మహాసభనుగూర్చి నేనిచ్చిన యుపన్యాసములోని కొంతభాగము నిందు ప్రకటించుచున్నాను—

"రాష్ట్రీయ ప్రజలమయినందున మన కుండవలసిన స్వాతంత్ర్యములను పొందుటకయి ప్రయత్నించుటకొఅకును, దానినిబట్టి మన భరతఖండమునందలి ప్రజలస్థితిని క్రమక్రమముగా నభివృద్ధి పరచుట కొఅకును, గడచిన మూఁడుసంవత్సరములనుండియు హిందూదేశమునందలి ప్రధాన నగరములయందు మహా జనసభలు జరగుచున్నవనియు, ఆసభలకు రాజ్యాంగ విషయములను ప్రసంగించుటకు జాతి మత భేదములు లేక యెల్లజాతులవారును సమస్తమతముల వారును తమతమ ప్రతినిధులను బంపుచున్నారనియు, ఆసభలయందు సమిష్టిమీఁద హిందూదేశమునకు క్షేమకరములయిన ముఖ్య రాజ్యాంగ విషయములు చర్చింపఁబడి బహుజనాభిప్రాయమును బట్టి దృఢనిశ్చయములు చేయఁబడుచున్న వనియు, మీరెఱిఁగియున్నారు గదా? సమస్తవిషయములయందునుఅభివృద్ధి పొందుచుండుట మనుష్యునకు సహజధర్మమయి యున్నది. మృగాదులకును మనుష్యులకును గల భేదములలో నీయభివృద్ధి విషయమైన ధర్మ మొకటి. మృగాదులభివృద్ధి లేక యెప్పుడు నేకరీతిగా నుండును; ఈవిషయమున వానికి వృద్ధిక్షయము లుండవు; వేయి సంవత్సరములక్రిందట కాకు లెట్లు గూండ్లు కట్టుచుండునో యిప్పుడు నదేప్రకారముగా కట్టుచుండును; ఇఁక ముందు వేయి సంవత్సరములు దాటినతరువాతను గూటిని నిర్మించుటయం దేమియు నభివృద్ధిని బొందక యథాప్రకారముగానే

యెల్లకాలమును గూండ్లను నిర్మించుకొనుచుండును. మనుష్యుఁడట్లు
గాక కృషిచేయుచు వచ్చినయెడల నంతకంత కభివృద్ధి నొందుచుం
డును. వేయి సంవత్సరముల క్రిందట మృగపాయులై గుహాలయందు
వాసముచేయుచుండినవా రిప్పుడు పెంకుటిండ్లు కట్టుకొని యందు నివ
సించుచుండవచ్చును; ఇఁక ముందు నాగరికాగ్రగణ్యులయి దివ్యభవ
నములు నిర్మించుకొని యింద్రభోగము ననుభవింపవచ్చును. ఈవిధ
ముగా నభివృద్ధి పొందుటకయి కృషి యావశ్యకము. జ్ఞానహీనులయి
కృషిచేయక యుపేక్షించుచు వచ్చినపక్షమున మునుపున్న స్థితియం
దైన నుండక క్రమక్రమముగా హీనదశను బొందుచువచ్చి కట్టకడపట
నించుమించుగా మరల మృగపాయులగుట సంభవించును. జ్ఞానాభి
వృద్ధిని జేసికొనుచు నెడతెగక కృషిచేయుచు వచ్చిన పక్షమున,
ుతమునందును నీతియందును విద్యాలయందును కులాచార
ములయందును వస్తునిర్మాణాదులయందును సుఖసాధన కల్పనము
నందును తక్కిన సమస్తవిషయములయందును మన మంత కంత కభి
వృద్ధి నొందుచుందుము. ఇంచుమించుగా నన్ని విషయములయం
దును సమానముగా వృద్ధినొందుచుండుటయే యభివృద్ధియగును గాని
తక్కిన విషయములయం దధమదశలో నుండి యొక్క విషయము
నందుమాత్రము వృద్ధిచెందుట నిజమైన యభివృద్ధి కాదు. అట్టి యేక
దేశాభివృద్ధివలన దేశక్షేమకరములయిన ప్రయోజనములును కలుగ
వలసినంత కలుగనేరవు. మనశరీరమునందలి సమస్తావయవములును
వానివాని పరిమాణమునకుఁ దగినట్లుగా నెదుగుచుండుటయే క్షేమకర
మయిన యభివృద్ధి యగునో, అట్లన్ని యవయవములును సమాన
ముగా వృద్ధి నొందక యొక్క తలగాని కడుపు గాని కాలుగాని
లావగుటయే క్షేమకరమయిన వృద్ధి యగునో తెలిసినవారికి జన
సామాన్య క్షేమలాభములకయి వృద్ధి సమస్త విషయములయందును

సామాన్యముగా నుండవలసిన యావశ్యకమును గూర్చి పెంచి చెప్ప వలసిన యక్క_అలేదు. ఒక్క_తల మాత్ర మెదిగిన దయ్యపుతలయ నియు, ఒక్క_ బొజ్జమాత్ర మెదిగిన బొనకడుపనియు, ఒక్క_ కాలు మాత్రమెదిగిన బోదకాలనియు, పేరులుపెట్టి వాని వృద్ధికి సంతోషిం పక యనర్థదాయకముగా భావించి చికిత్సలు చేయింపఁబూనుకొనుట యెల్లవారికి ననుభవసిద్ధ మయినదే. అనేకావయవమయ మయిన దేహావిషయమున నెట్లో యనేకాంగ విశిష్టమయిన బాహ్యావిషయ మునందును వృద్ధి యట్లే యుండును. ధనమును తిన్నగా నుపయోగిం చుకోఁ గలుగుట కావశ్యకమైన తెలివిని గలిగింపక కాపులను మూర్ఖ త్వములో మునిఁగియుండునట్లు చేసి వారికి ధనము దశగుణము లధిక ముగా లభించుమార్గము లేర్పఱిచిన పక్షమున దానివలన నేమిప్ర యోజనము కలుగును? తినుటకు కడుపునిండ ఫుష్క_లముగా నన్నము ం లభించు సాధనములను గల్పింపక ధనము నుపయోగింపవలసిన మార్గ ములను వేయిటి నుపదేశించిన పక్షమున నందువలన నేమిప్రయోజ నము కలుగును? బయల రాజ్యాంగ విషయకములైన స్వాతంత్ర్య ములు లక్ష లభించినను గృహమునం దానంద భంజకములయిన దుర్మ తదురాచార పిశాచములకు దాస్యము చేయవలసి యుండినయెడల నేమి సౌఖ్యము కలుగఁబోవును? ఇంట సంతోషదాయకములైన సన్మతసత్క్_లాచార స్వాతంత్ర్యములను గలవాఁడయి యున్నను ధన ప్రారక్షణము చేయని నిరంకుశ దుష్టప్రభుత్వమునకు బయలదాస్యము చేయుచుండవలసి యుండినయెడల నేమి సుఖముకలుగును? వృద్ధిసమ స్తవిషయములయందును తగిన విధముగా నున్నప్పుడే దేశమునకు నిజమైన క్షేమలాభములు కలుగును గాని యేదో యొక విషయము నందు మాత్ర మభివృద్ధి సంభవించినందునఁ గలుగవు. కాఁబట్టి రాజ్యాంగవిషయమైన స్వాతంత్ర్యములతోడిపాటుగా జ్ఞానసీతుల

విషయమునను మతవిషయమునను కులాచారవిషయమునను గూడ
నభివృద్ధి పొందుచుండుట యత్యంతావశ్యకము. క్రూరములైన కులా
చారములకు దాసులమయి మనయింటనుండు స్త్రీలకష్టములను నివా
రింపలేనివారము రాజ్యాంగ స్వాతంత్ర్యములను పొంది దేశముయొక్క
కష్టముల నెట్లు నివారింపఁగలుగుదుము? మతవైషమ్యమును వహించి
యైకమత్యమును త్యజించి యొండొరులను ద్వేషించుచు తగవులాడు
చుండెడివారము రాచఱికపు సంబంధమయిన స్వాతంత్ర్యములను
పొందినప్పుడు జాతిమత వైషమ్యములు విడిచి యెట్లు సర్వజన క్షేమ
మునకయి యైకమత్యముతో పాటుపడఁగలుగుదుము? కాఁబట్టి జాతి
మత ద్వేషమూలములు గలిగి పెరుగుచున్న దురాచార వృక్షమును
మూలచ్ఛేదము చేయుటకయి ప్రయత్నింపక రాజ్యాంగ విషయకము
లైన స్వాతంత్ర్యములను పొందుటకై లక్ష ప్రయత్నములు చేసినను
వానివలన సంపూర్ణమైన యైకమత్యమును నిష్పాక్షిక దృష్టియుఁ
గలుగనేరవు. ఇవి రెండును గలుగకున్నఁతకాలము నిజమైన దేశ
క్షేమాభివృద్ధులు కలుగవు. ఈ విషయమున నే నింతదూరము
చెప్పుటచేత మతాచార కులాచార సంస్కరణమునందు సంపూర్ణ
దశను పొందువఱకును రాజ్యాంగ సంబంధములయిన స్వాతంత్ర్యము
లను పొందుటకయి ప్రయత్నింపఁగూడదని నా యభిప్రాయమయి
నట్లు మీరు భ్రమింపఁ బోకుఁడు. సమస్తవిషయములయందును
యుక్తరీతిని కృషిచేయుచుండవలసిన దనియే నాయభిప్రాయము.
కులాచార మతాచారములయం దందఱికిని నైకమత్యము కలుగ
నేరదు. పరస్పర విరుద్ధములయిన వివిధమతములును వివిధకులము
లును శాఖోపశాఖలుగానున్న యీ దేశమునం దెవరి మతములోను
కులములోను గల దురాచారములను తొలఁగించుటకయి యీయీ
మతములోనివారును కులములోనివారును ప్రత్యేకముగాఁ గృషి

చేయవలసినదే గాని యన్నిమతములవారును గలిసి చేయవలసినపని లేదు. ఒక్క-రాజ్యాంగవిషయమైన స్వాతంత్ర్యములు మాత్రమే సర్వజాతి మత సామాన్యాపేక్షణీయము లై యున్నవి. కాఁబట్టి యీయొక్క విషయమునందు మాత్రమే హిందూదేశములోని సకలజనులు నంక్షోభవించి జాతిమత వర్ణభేదములతో పనిలేకుండ నన్యోన్యక్షేమ సంపాదనము నిమిత్త మైకమత్యముతో పాటుపడుట సాధ్యమగును. ఇది విచారించియే మనదేశమునందలి విద్యాధికులైన బుద్ధిమంతు లనేకులాలోచించి కృషిచేసి కడచిన నాలుగు సంవత్సరములనుండియు దేశీయ మహాసభను స్థాపించి వ్యయపర్యాసములను బాటింపక సర్వజనక్షేమాభివృద్ధులనిమిత్తమయి పాటుపడుచున్నారు.

సర్వజనోపయుక్తమయిన యీ మహాసభయొక్క యుద్దేశములను గూర్చియు, దీనివలనఁ గలుగ నపేక్షించిన పర్యోజనవ్య లనుగూర్చియు, దీనివిషయమయి యెల్లనారును జేయవలసిన కృత్యములను గూర్చియు, ఈవఱకు సమావేశమయిన మూఁడుసభలలోను జేయఁబడిన నిశ్చయములను గూర్చియు, నే నిప్పుడు కొంత పరిసంగింపఁ బోవుచున్నాను. మీరందఱు సావధాన మనస్కులరయి చిత్తగింపవలయును.

ఈసభయొక్క ప్రధానోద్దేశములు ముఖ్యముగా మూఁడని చెప్పవచ్చును. అందు మొదటిది నేఁటివఱకును జాతి మత కులాచార భేదములచేత విడివడి యైకమత్యము లేక యున్న హిందూదేశములోని పలుతెగలుగా నున్న మహాజనుల నందఱి నొక్కటిగా కలిపి దేశాభిమానము పురికొల్పుట, రెండవది యీ పరికరముగాఁ జేరిన మహా జనులలో జ్ఞాన నీతి కులాచార వ్యవహారములైన సమస్తశాఖలయందును గ్రిమక్రిమముగా నభివృద్ధిని కలిగించుట. మూఁడవది హిందూదేశముయొక్క క్షేమమునకు

భంగకరముగాను న్యాయవిరుద్ధముగాను నున్న యవస్థలయందు
సవరణను కలిగించుటవలన నింగ్లాండుదేశమునకును హిందూదేశము
నకును గల యనుబంధమును మఱింత దృఢపఱుచుట ప్రభుత్వము
వారియెడల ప్రజల కనురాగాభివృద్ధిచేయుట యన్న యీ యుద్దేశ
మిందుఁ గడపటఁ జెప్పఁబడినను, ప్రాధాన్యమునుబట్టి యీ సభ
వారి యుద్దేశములలో నిదియే మొదటిదని చెప్పవలసియున్నది.
ఓర్వలేనివారు కొందఱీ సభకు ముఖ్యకారకులుగా నున్నవారి
యుద్దేశము జనులను పురికొల్పి వారికి దొరతనమువారిమీఁద
ద్వేషమును పుట్టించుట యని నిష్కారణముగా దోషారోపణముచేసి
లేని యపవాదమును వేయుచున్నను, కొంచెమాలోచించి చూచు
వారికందఱికిని వారివాక్యములు సత్యమునకు మిక్కిలి దూరము
లైనవని బోధపడకపోవు. ఇంగ్లీషువారి ప్రభుత్వమువలనఁ గలిగిన
ముఖ్య ఫలములఁ ననుభవించువారు సాధారణముగా మనదేశములో
విద్యాధికులేకదా? ఈ సభాస్థాపనమునకు ముఖ్య ప్రోత్సాహకులుగా
నున్నవారును విద్యాధికులే కదా? ఈయాంగ్లప్రభుత్వమువలని యనంత
లాభముల ననుభవించుచున్న యీ విద్యాధికు లకారణముగా కృత
ఘ్నులయి స్వలాభమునకును దేశక్షేమమునకును భంగకరముగా
దొరతనమువారిమీఁద తిరుగఁబడునట్లుగా మూఢజనులను బురికొల్పు
దురన్న వివేకులైనవా రెవ్వరైన విశ్వసింపఁ దగి యుందురునా?
కలలోను విశ్వసింపఁ దగి యుండదు. వారియుద్దేశ మెప్పుడును
మూఢులయి యింగ్లీషు ప్రభుత్వమువలని లాభములను దెలిసి
కోలేక యత్కృష్టివహించుచున్న సామాన్యజనులకు వారనుభవించు
చున్న లాభములు బోధపడునట్లుచేసి రాజభక్తిని బురికొల్పి మహా
సభలలో నైకమత్యమును కలిగించి దొరతనమువారిని ప్రార్థించి
వారి యనుగ్రహమువలన నూతన స్వాతంత్ర్యములను బొందుటకై ప్ర

యత్నించునట్లు చేయుటయు, అందువలన స్వలాభమును దేశక్షేమము
ను వృద్ధిపఱుపఁ గోరుటయు, నయి యుండునుగాని వేఱువిధముగా
నుండునా? మన దేశాభివృద్ధి నుద్దేశించి పరమదయాపరుఁడైన యీశ్వ
రుఁడు ప్రసాదించిన యీ యింగ్లీషు ప్రభుత్వమహిమనుబట్టికాని, కాక
పోయినయెడల మన మీ దినమున నిట్లు సభకూడి యిందఱ మైక
మత్యముతో రాజ్యాంగ విషయములనుగూర్చి నిర్భయముగాఁ
బ్రసంగింపఁ గలుగుదుమా? మన దేశమునం దింగ్లీషువారి ప్రభు
త్వము నెలవుకొనక ముందు నిరంకుశాధికారముగల కొందఱు గష్ట
ప్రభువులు జరిగించిన దౌర్జన్యములను దుర్నయములను దలఁచుకొన్న
దేహ మిప్పుడును గంపమొందుచున్నది. ఆకాలములో ధనమునకుఁ
గాని మానప్రాణములకుఁ గాని రక్షణములేదు; న్యాయ మంతయు
ధనము నాశ్రయించి యుండుటచే బీదల కది లభించుట కలలోని
వార్తగా నుండెను; బండవాఁడు రాజుకంటెను బలవంతుఁడు; ఈ
భరతఖండములోని చేరువ దేశములకు సహితము సరకులు మొద
లయినవి కొనిపోవుటకుఁ దగిన మంచిమార్గములు లేవు; ఉన్న
యడవిమార్గములు కొన్నియు వ్రాఘ్రాది ఘాతుక మృగములతోను
ఘాతుకమృగములకంటెను క్రూరులైన దొంగలతోను నిండియుం
డుచు వచ్చెను; అంచేత తీర్థయాత్రాపరులు సహితము తా మిల్లు
వెడలునప్పుడు మరణకాలమునం దప్పగించునట్లుగా ఋణధనాదులను
బిడ్డల కప్పగించి మృతులకై యేడ్చునట్లు బంధు మిత్రాదులు రోద
నములు చేయుచుండఁగా బయలుదేఱుచుండిరి; కాశికిఁబోయినవాఁ
డును కాటికిఁబోయినవాఁడును సమానమన్న లోకోక్తి మీరిప్పు
డును వినుచుండలేదా? ఆకాలమునందు సేవ్యముకాక సారవంతమ-
లైన భూములు సహితము అనేకములు బీడుగా విడిచిపెట్టఁబడుచు
డెను; నీటియాధారములు క్రొత్తవి నిర్మించుట లేక పోఁగాఁ బూర్వ

కాలమునందున్నవి సహితము బాగుచేయించువారు లేక యుపేక్షిం
పఁబడి పాడగుచుండెను; గ్రామములు సర్వసాధారణము లగుచుం
డెను; సామాన్యజనులు విద్యాగంధ మెఱుఁగక యజ్ఞానాంధకార
ములో గుర్డివారివలె సంచరించుచుండిరి. గాఢాంధకారములో
మెఱుపు మెఱసినట్లు దైవికముగా మంచి రాజొకానొక ఁడప్పుడప్పుడు
వచ్చుచు వచ్చినప్పుడు జనుల కల్పసౌఖ్యము కలుగుచు వచ్చినను,
ఆమేలు తడవు నిలుచునదిగాక సామాన్యముగా దేశమును విపదం
ధకారమే క్రమ్మికొని యుండెను; ఆకాలమునందొకఁడు గ్రామాంత
రము పోయినయెడల మరల వచ్చి కంటఁబడుదాఁక వాని క్షేమ
వార్త బంధువులకు తెలియకుండెను.

పురాణములయందు వర్ణింపఁబడిన చిరకాల జీవ్యులవంటివా
రవ్వారైన నుండి యీ భరతఖండమునొక్క వెనుకటి స్థితిని
గూడఁ జూడఁ గలిగినపక్షమున అప్పటి భరతఖండమునకును మన
యిప్పటి భరతఖండమునకును నరకమునకును స్వర్గమునకును ఉన్నంత
వ్యత్యాసమున్నదని చెప్పకపోరు. ఆకాలపుస్థితిని జూచియుండనందున
నిప్పటివారి కనేకుల కా స్థితి దురవగాహ మయి యున్నది. శత
సంవత్సర పరిమితమయిన యింగ్లీషువారి సత్పరిపాలనమువలన మన
మిప్పు డనుభవింపఁ గలిగిన సుఖసాధనముల ననేకములను మన
పూర్వులు స్వప్నావస్థయందును వినియు కనియు నుండరు. కాశిలోని
వారి క్షేమసమాచారమును తంత్రీముఖమున నూఱులకొలఁది
క్రోసులదూరములోనున్న యిచ్చటివారు నిమిషములోఁ దెలిసికోఁ
గలుగుదురని నూఱు సంవత్సరముల క్రిందట నెవ్వరూహింపఁగలరు?
ఆసేతు హిమాచల పర్యంత భూభాగమునం దెక్కడనున్నను బంధు
మిత్రాదుల క్షేమసమాచారములను దెలిపెడి యుత్తర ప్రత్యుత్తర
ములను కానిచీటితో కొన్ని దినములలోఁ దెప్పించుకొనుట సాధ్య

మగునని నూఱేండ్లకిందట నెవ్వ రూహింపఁగలరు? ఆవిరి సాహా
య్యముచేత నడపఁబడెడి యోడలలోను బండ్లలోను నీటిలోను
మెట్టను పందలకొలఁది క్రోశములదూరము నొక్క-దినములో ప్రయా
ణముచేయుట సంభవించునని శత సంవత్సరములక్రిందట నెవ్వ
రూహింపఁగలరు? అప్పటివారి యూహకందని సౌఖ్యములను సహా
తము మనమిప్పుడు సర్వ సాధారణముగా ననుభవించుచున్నాము.
ఇప్పు డించుమించుగా ధనప్రాణములకు సంపూర్ణ రక్షణము కలిగి
యున్నది; న్యాయము కోటీశ్వరుఁడు మొదలుకొని కూటిపేదవఱకును
సమానమయియున్నది; పరిదేశమునందును మృగచోరభయాదులు
మృగ్యములైన దారు లేర్పడుటయే కాక వాయువేగమున మనుష్యు
లను వాణిజ్య వస్తువులను గొనిపోవు ధూమశకట మార్గములు
కూడ బహుదేశములయందు వ్యాపించి యు-
న్నవి; అందుచేత కాశ్యాదిదూర తీర్థయాత్రలు చేయుట పొరుగూరికి
పోయి వచ్చుటవంటిదైనది; నదుల కడ్డ కట్టలు కట్టి కాలువలు
బహుముఖములఁ బ్రవహింపఁజేయుటవలన తొంటియూషర క్షేత్రము
లిప్పుడు వరిపండెడు దివ్యక్షేత్రములయినవి; పూర్వపురీతి క్షామముల
కిప్పుడు క్షామము వచ్చుచున్నది: క్షణకాలములో వేలకొలఁది
యోజనముల దూరమునుండి వార్తలను మనోవేగమునఁ గొని
తెచ్చెడు తంత్రీవార్తాహరణ కార్యస్థానము లన్ని గొప్పపట్టణముల
యందును స్థాపింపఁబడినవి? నిరుపేదలు సహిత మత్యల్ప ధనముతో
నచిరకాలములో బంధుమిత్రాదుల యోగక్షేమములను ప్రతీకా
ముఖమునఁ దెలిసికొనుట కనుకూలములైన పోషణ కార్యస్థానము
లల్పగ్రామములయందు సహితము నెలకొల్పఁబడినవి; వాణిజ్యాదులు
వృద్ధినొంది ద్వీపాంతరములయందలి వింత వస్తువులు సహితమ
పెరటిపంటలైనవి. ఇవి యన్నియు నిట్లుండఁగా నెల్లయెడలఁ బాత

శాలలు స్థాపింపఁబడి పూర్వకాలమునందు కొన్ని జాతులవారి
ఛందనిర్మూని పంపుగా నుండెడి విద్యాధన మిప్పు డజ్ఞా
నాంధకారములోఁ జిరకాలమునుండి యుండి యున్న వారికన్నులు
మిఱుమిట్లు కొనునట్లుగా నెల్లయెడల వెదజల్లఁబడు చున్నది. అమూ
ల్యమయిన యీవిద్యా పరిభావముచేత నేకదా కడచిన మూఁడు సం
వత్సరముల నుండియు జాతి మత వైషమ్యమును లేశమాత్రమును
వహింపక, అసేతు హిమాచల పర్యంత హిందూదేశమునంగల హిం
దువులును, మహమ్మదీయులును, క్రైస్తవులును, పారసీకులును, బౌ
ద్ధులును, జైనులును, ద్విజులును, శూద్రులును, ద్రావిడులును, గౌళులును
దేశక్షేమము నిమిత్తమయి ధనవ్యయమునకును శరీరప్రయాసమునకును
సహించి దూరదేశపర్యాణములు చేసి యేటేట నొక్కొక్క పట్ట
ణమున నొక్క మందిరమున సోదరులవలె సంభాషింపఁ గలుగుచు
న్నారు. అయస్కాంతము సూదుల నాకర్షించునట్లుగా విద్యాబుద్ధి
సంపన్నులైన మహాత్ములకొలఁది భిన్నదేశీయులను భిన్నమతస్థులను
భిన్నభాషలవారిని నిట్లొక్క స్థలమున కాకర్షించి యొక్క సభామం
డపమున నొక్కభాషతో మృదుమధుర గంభీర వాగ్గుంభనలతో
దేశలాభము నిమిత్తమయి వారిచేఁ బ్రసంగములు చేయించుచున్నది
యింగ్లీషువిద్య యను సమ్మోహనమంత్రముగాక మఱియేది? ఇంత
వఱకును జాతిమతద్వేషములచేత నొకరి నొకరు తాఁకుటకును నొక
రితోనొకరు సంభాషించుటకునుగూడ సంశయింపవలసిన స్థితియం
దుండిన నానావిధముల వారి నొక్కచోట సమావేశపఱచి, ఆప్త
బంధువులవలె నేకాసనములఁ గూర్చుండఁ బెట్టి ఏక కుటుంబములోని
వారివలె జనసామాన్య క్షేమము నిమిత్తము సంభాషింపఁ జేసి, స్వ
రాజ్యోజ్జీవన పరత్వమును పోఁద్రోలి వైకమత్యమును నేర్పుచు హిం
దూదేశమునకుఁ గ్రొత్తప్రాణము పోయుచున్నది హూణభాషాగూప

మయిన సంజీవనీ విద్యగాక మఱియేమి? ఈభాష యమృత వర్షము కురియునట్లుగా నెల్లయెడల వెదచల్లుచున్న యుత్తమజ్ఞానమును, పరిశుద్ధనీతిని, నిర్మలధర్మతత్వమును, మానుష స్వాతంత్ర్య స్వరూపమును, చవిగొన్నతరువాత నెవ్వరు తమ తొంటి యజ్ఞానజన్యమయిన యైక మత్యభావమును స్వార్థపరత్వమును దురభిమానద్వేషములను త్యజించి పరస్పర భ్రాతృవాత్సల్యముతో సంక్షోభవించి మానుష స్వభావార్హము లయిన స్వాతంత్ర్య ఫలములను పొందకుండఁగోరుదురు? ఎల్లవారల హృదయములయందు సదృశ్యముగా నడుచుచున్న యీ యద్భుతమైన మాయను జూడఁగా నిది యేమో మహేంద్రజాలమువలెఁ గానఁబడుచున్నది. ఇంగ్లీషువిద్యయొక్కయు నింగ్లీషు పరిభుత్వముయొక్కయు ఘనతను శక్తిని ఘోషించుటకయి యింతకంటె వేఱేమి కావలెను?

ఈవఱకు దేశమునకు సంప్రాప్తములయిన పరిభుత్వములలో నెల్ల నీ యింగ్లీషు దొరతనము సరోత్కృష్టమయినదని భూషించుట చేత దీనియం దేవిధమయిన లోపములును లేవని నేను చెప్పఁదలఁచినవాఁడను గాను. పరిపంచములోని దేదియు సంపూర్ణముగా నిర్దుష్టమయి యుండదు. ఇంగ్లీషుపరిభుత్వమునందును లోపము లనేకములున్నవి. పాలుగారి యుపన్యాసమువలనఁ గలిగిన దేశాభిమానము యుక్తాయుక్త వివేకము లేక యింగ్లీషువారిని వారి పరిభుత్వమును గర్వించుటయే కాక యింగ్లీషు పరిభుత్వపక్షమున మంచిమాటలు చెప్పిన వారిని దూషించువఱకును వచ్చినది. ఈ యువజనుల దృష్టియం దింగ్లీషువారిని దూషించినవాఁ డెల్లను విద్యలేనివాఁడయినను సద్వర్తనము లేనివాఁడయినను దేశాభిమానమునీయుఁడుగా కనఁబడుచుండెను; హత్యచేసినవాఁ డయినను చేసిన హత్య

యింగ్లీషువానినై నపక్షమున పూజనీయుఁడుగా నుండెను; ప్రార్థన సమా
ప్రముఖులలో నొక్కఁడైన నాళము కృష్ణారావుగారు రాజద్రోహియు
నరహంతకుఁడు నైన కుదిరాంబోసుయొక్క ఛాయాపటమును దెచ్చి
పురమందిరములో నాపేరిటనున్న పఠనమందిరములో వ్రేలాడఁదీయు
టయే కాక యెవరు చెప్పినను దానిని తీసివేయకపోయెను. ఇది యా
ధారము చేసికొని నా పరిపక్షులుగా నున్నవారు రాజద్రోహుల
సమూహమునకు నేను నాయకుఁడ నని కరగ్రాహి మొదలయిన
యధికారియనులతోఁ జెప్పఁ జొచ్చిరి. ఈపటమునుగూర్చి యది యేల
పఠనమందిరములో తగిలింపఁబడినదో తెలుపవలసినదని మండల కర
గ్రాహి నాపేర వ్రాసెను. నాళము కృష్ణారావుయొక్క యవివేకము
వలన పట మందు తగిలింపఁబడి తరువాత తీసివేయఁబడినదనియు,
ఱక నాపేరు పెట్టుటయే కాని యా పఠనమందిరమునకును
నాకును సంబంధ మేదియు లేదనియు, స్త్రీల కుపయుక్తము
లయిన పుస్తకములను వార్తాపత్రికలను వారి యిండ్లకుఁ బంపి
దేశాభివృద్ధికి పాటుపడెద మని నాకు నేను చెన్నపట్టణములో నున్న
ప్పుడు వ్రాయఁగా నమ్మి మందిరము నుపయోగించుకొనుట కంగీక
రించితిననియు, పఠనమందిరమువారు తమ తొంటి యుద్దేశములను
విడిచి రాజ్యాంగములలోఁ బ్రవేశించెడు పక్షమున పఠనమందిరము
నందుండి వేఱుచోటికి తీసికొనిపోవలసిన దని నివేదనము నంపెద
ననియు, నే నాయన కుత్తరము వ్రాసితిని. ఇట్లు వ్రాసినందుకు
నాళము కృష్ణరావుగారికి నామీఁద నెంతో యాగ్రహము వచ్చెను.
పఠనమందిరమునకు నాపేరు తీసివేయవలసిన దనియు నేను కార్య
మకి వ్రాసితిని. ఈ విషయమయి మొదట నాకు వ్రాసిన మండల
గ్రాహితోను తరువాత నాయన స్థానమున వచ్చిన యింకొక
మండలకరగ్రాహితోను ఉత్తర ప్రత్యుత్తరములు నడచినమీఁదట

ఛాయాపటోద్బంధన విషయ మప్పటికిముగిసెను. 'రాజద్రోహపక్షము వారికి మీరు నాయకులఁటకారా' యని రాజమహేంద్రవరమునందని యనుగత కరగ్రాహులైన బ్రౌడ్వోటుదొరగారు నన్నడిగిరి. ప్రార్థన సామాజికులలో కొంద అప్పుడు తా మవలంబించిన మత సిద్ధాంత ములచే పూర్ణముగా మఱచిపోయిరి. ఆసిద్ధాంతములలో నొకటి సర్వ జన సహోదరభావము. ఈ సిద్ధాంతమునుబట్టి యింగ్లీషువారును మనసహోదరతుల్యులయి యుండఁగా న్యాయముగా నైనను అన్యా యముగా నైనను వారిని పరిహసించినవాఁడును హింసించినవాఁడును దేశాభిమానియైన మహాత్ముఁడని సామాజికులు భావించుట యెంత యు శోచనీయము. 1907 వ సంవత్సరము సాంఘికసభ కధ్యక్షతను వహించుటకు నేను కుముదవల్లి యు భీమవరమును వెళ్లినప్పు డక్కడ బోడి నారాయణరావుగారును మఱికొందఱును మూఢజనుల వ ఁ దఱు నింగ్లీషువారి రక్తమును పరివాహములు కట్టించవలె నని యుప న్యసించుచుండఁగా వినుట నాకు కర్ణకఠోరముగా నుండెను. నాయుప న్యాసమునం దేదో సంబంధమును దెచ్చి యీవఱు కింగ్లీషువారు మన దేశమునకు చేసిన మహోపకారమునకు వారియెడల మనము కృత జ్ఞులమయి యుండవలయు ననియు వారిని మనము ద్వేషింపక మన స్వాతంత్ర్య సంపాదనమునిమిత్త మయి పరిభుత్వమువారికి వినయ ముతో విన్నవింపవలయుననియు నేను జెప్పితినిగాని నాహితవచనము లట్టివారి చెవుల కెక్కినవి కావు. తరువాత 1908-వ సంవత్సరము ఏప్రిల్ నెల 18-వ తేదిని నే నాంధ్ర పరిశుద్ధాస్తిక మహాసభలో నగ్రా సనాసీనత్వమును వహించుటకు బందరుపురమునకు వెళ్లినప్పు డీ నూత్తనావేశము మనస్సులో నుంచుకొని యిట్లు చెప్పితిని.—

"నిజమైన దేశాభిమానమునకు మూఁఅుగా ననేకులలో ; దేశమునం దిప్పుడొక విధమైన దురభిమానము వ్యాపించుచున్నఁ

ఈమదభిమాన బలముచేత మనదేశమునందలి దురాచారములు సహితము సదాచారములుగా పొగడఁబడుచుండుటయు నితర దేశములవారి సదాచారములుకూడ దురాచారములుగా తెగడఁబడుచుండుటయు సంభవించి నిజమైన దేశాభివృద్ధికి భంగము గలుగుచున్నది. ఈ దురభిమానము పరదూషణమునకును ద్వేషమునకును గారణ మయి మతధర్మమునకు శత్రు వయి దేశాభివృద్ధికి భంగకరమయి యనర్థదాయక మగుచున్నది. ఈ యపూర్వ దేశాభిమానులు మూఢజనుల మెప్పునకయి స్వదేశీయ మైన దానినెల్ల బట్టువలె భూషించుచు విదేశీయమైనదాని నెల్ల ద్వేషించుచు దేశాభివృద్ధికయి యాత్మశ్లాఘనలు గాక సత్యమును న్యాయమును ప్రేమమును గావలె నని పలుకువారిని దేశద్రోహులని యు సత్కార్యభీరువు లనియు దూషించుచున్నారు. ఇట్టివారు సత్య మత ధర్మమునకు విరోధులు. ఇట్టి దురభిమానులు వాగాడంబరము వలన మనదేశమభివృద్ధిపొంది స్వస్వాతంత్ర్యలాభముల నొందఁజాలదు. దేశాభివృద్ధికి నిజమైన యీశ్వరభక్తులు కావలెను. పరిశుద్ధమైన ఈశ్వరభక్తి గలవారు మాత్రమే స్వార్థ పరిత్యాగులయి కార్యశూరులయి సత్యన్యాయకారుణ్యాదులైన యమోఘ సాధనములను గొని యీశ్వరధర్మధ్వజమును దాల్చి పోరాడఁ గల్గుదురు. ఈశ్వరభక్తు లమన్న నమ్మకము లేక దురభిమానపూరితు లైన వాక్శూరులు స్వార్థత్యాగము కావలసివచ్చినప్పుడు మూలమూలల నొదుగుచు తమ పరదూషణపాండిత్యము కష్టసమయములయందు తమకు తోడు పడక పోఁగా భీరువులయి యదృశ్యు లగుదురు. ఇట్టివారి కార్యసాధ్య మంతయు పరదూషణములతోను స్వశ్లాఘనలతోను ద్వేషగానములైన పాటులతోను ధ్వజపటములతోడి యూరేగింపుల తోను నిండి యుత్సవములతోను మెత్తనులతోను పూర్ణమై చినుకు

లేని శుష్క-మేఘాడంబరమువలె క్రియాశూన్యమయి పర్యవసించును.
.....పరిశుద్ధాస్తిక మతావలంబుల మని చెప్పుకొనెడు
మన మెప్పుడును దేశాభిమానము పేరు చెప్పి కాని మఱియే సత్క్రి-
య పేరు చెప్పి గాని యన్యులను ద్వేషింప గూడదు."

పయిమాటలు చెప్పినందునకయి యనుష్ఠానిక బ్రాహ్మలలో
నొక రాసభలో నాకు "పిఱికిపంద" యను నూతన బిరుదాంకము
ననుగ్రహించిరి. అప్పు డక్కడి మండలకరగ్రాహి శాంతుఁ డయి
సాగనిచ్చినంతవఱకు వాక్మూరులు విచ్చలవిడిగా విజృంభించిరి గాని
క్రొత్తమండల కరగ్రాహి వచ్చి కొంచెము నిగ్రహపరియోగమునకు
ప్రారంభింపఁగానే మంత్రిపరియోగము చేసినట్లుగా వీ రందఱును
రాజభక్తులుగా మాఱిపోయిరి. సంస్కారాభిమానులు బృందావన
పురములో విందు చేయుటకు ప్రయత్నించిరి గాని శ్రీ భోగరాజు
పట్టాభిసీతారామయ్యగారి లోపల జరిగిన విందులో నాతిథ్యకర్త
యు, ముట్నూరి కృష్ణారావుగారును, రామాచారిగారును, పావ
కేశ్వరరావుగారును మఱియొకరును పంచపాండవులవలె నయిదుగురు
మాత్రమే నాతోఁ గలిసి సోదరప్రీతిభోజనమును గావించిరి.

అనుష్ఠానిక బ్రాహ్మల మనుకొనెడువారు కొందఱు సమాజ
మునందలి యితర సోదరులయెడఁ జూపెడు సౌభ్రాత్రమును ధనవ్యవ
హారములోని సారళ్యమును జూపుట కయి యొక చిన్నసంగతి నిం
దుదాహరించుచున్నాను. నేను చెన్నపట్టణ గృహములను విక్రయిం
చి సొమ్ము తెచ్చిన క్రొత్తలో నాళము కృష్ణారావుగారు మామిడి
దేవేంద్రుఁడుగారిని వెంటఁ బెట్టుకొని మాతోఁటకు వచ్చి యీయ
యింగ్లండునకుఁ బోనున్నాఁడు గనుక రూపాయలు కొన్ని ను
లప్పియ్యవలసిన దని యడిగిరి. మీవద్ద నేఁబది యఱువదివేల రూ

య లుండఁగా మీ రేల యియ్యరాదని నేనడిగితిని. తమ సొమ్ములో నుండి యిప్పుడు తీయుటకు వీలుపడదనియు, అతఁడు ధనవంతుఁ డైన నందున నింగ్లండు చేరఁగానే రెండు మాసములలోనే యీయన యన్నగా రిచ్చట సొ మ్మిచ్చివేయుదు రనియు, సొమ్మునకు భయ ము లేదనియు చెప్పిరి. నే నీవఱ కీయన నెప్పుడును చూచియుండక పోవుటచేత మొగ మెఱుఁగనివానికి నే నప్పియ్యఁ జాల ననియు, కావలసినయెడల మీ రడిగినప్పు డిచ్చునట్లు వాగ్దానపత్రమును నాకు వ్రాసి యిచ్చి పుచ్చుకొని సొ మ్మీయనకు మీ రే బదు లియ్యవచ్చు ననియు చెప్పితిని. అట్లు చేయుటకు సమాధానము లేక మిత్రుని వెంటఁగొని యీయన మాతోఁట విడిచి వెడలిపోయిరి. అటు తరు వాత కొన్నిదినములకు కృష్ణారావుగారు మరల మాతోఁటకు వచ్చి మిత్రుని నావల నిలిపి తాను మాత్రము నాగదిలోనికి వచ్చి, మొదట కోరినన్ని రూపాయ లిప్పు డక్కఱ లేదనియు, ఇన్నాఁట యేఁబది రూపాయలు మాత్రమిచ్చిన చాలుననియు, ఆసొమ్ము బదు లీయ వలసినదనియు, నన్ను మరలఁ గోరిరి. ఎంత మొత్త మయినను తెలి యనివారికి నేను బదు లియ్యననియు, మీరు పత్రము వ్రాసి యిచ్చి సొమ్ము గొనిపో వచ్చుననియు, నేను మొదటివలెనే చెప్పితిని. ఆయన నేను కోరిన ప్రకారముగా అడిగినప్పు డిచ్చునట్లుగా వాగ్దాన పత్రము ను వ్రాసి యిచ్చి సొమ్ముఁ గొనిపోయిరి. చెప్పిన గడువు పరికారము గా రెండు మూఁడు మాసములు మాత్రమే కాక దానికి ద్విగుణ త్రిగుణ కాలముకూడఁ గడచిపోయినది; సొమ్ము వచ్చు జాడ కానరాలేదు. ఎన్నిసారు లడుగఁ బంచినను వారిచ్చినప్పుడు సొ మ్మిచ్చెదనని యడుగఁబోయినవారితోఁ జెప్పుచు వచ్చుటయె కాని యంతఁ బొ వేఱు సదుత్తరము రాలేదు. గడువుపెట్టిన రెండు మాసములును దాదాపుగా రెండు సంవత్సరము లయినవి. అడుగుట కాయన

స్వీయచరిత్రము

నాకు దర్శన మియ్య మానివేసిరి. ఈలోపల దేవేంద్రుఁడుగా రింగ్లం డునకుఁ బోవుటయు నయినది; పోయి తిరిగివచ్చుటయు నైనది. ఒక నాఁటిరాత్రి నేను తటవర్తి నారాయణరావు నాయఁడుగారి చెల్లెలి వివాహసంబంధమున జరిగిన విందులో నాళము కృష్ణారావుగారిని కలుసుకొనుట తటస్థించెను. నే నప్పుడాయనను సొమ్మ్ని విషయమయి గట్టిగానడిగితిని. సొమ్ము తానువాడుకొనలేదనియువాడుకొన్న వారిచ్చిన ప్పుడిచ్చెదననియు వెనుకటి యుత్తరమునే చెప్పిరి. వారిని తొందరపెట్టి సొమ్ము ఫుచ్చుకోవఁబడినదనియు, వారియ్యనియెడల వాగ్దానపత్ర పరికారముగా నాకియ్యవలసిన సొమ్ము నాకిచ్చివేసి తరువాత వారి వల్ల రాఁబట్టుకోవలసిన దనియు నేను చెప్పితిని. వెనుక నొకసారి యడిగినప్పుడు వారికి కోపము వచ్చినందున నేనిఁక వారిని సొమ్ము డుగఁ దలఁపఁకోలేదనియు, తమంత వా రిచ్చిన నిచ్చెన లేకపోయిన లేదనియు, ఆయన ఖండితముగాఁ జెప్పిరి. ఈప్రకారముగా ఘర్షణ జరగినమీఁదట కొన్నిదినములకు నే నాపత్రమును న్యాయవాదివద్దికి పంపి ముందుగా కృష్ణరావుగారికి నివేదనపత్రము నంపి తరువాత న్యాయసభలో వ్యాజ్యము తేవలసినదని యుత్తరము వ్రాసితిని. న్యాయవాది కృష్ణరావుగారి బంధువులతో చెప్పఁగా వా రాయనను రెండుగడువులలో నాసొమ్ము నాకుఁ బంఫునట్లు చేసిరి.

ఇఁక వితంతు వివాహము చేసికొన్నవారి కథకు వత్తము. వారిలో రాజమహేంద్రవరమున నున్న కొందఱు నే ననుష్ఠానిక బ్రాహ్మ్ణఁడ నగుటవలని లాభమును పొంది యందువలన తాము కీర్తి ప్రతిష్ఠలను సంపాదింపవలెనన్న యుద్దేశముతో నొక మాయోపాఁ మాలోచించి నాకు స్వాస్థ్యమంత్రణమునిచ్చు మిషమీఁదను పరస్ప సమావేశములవలన ననోన్యమైత్ర్యాదులు హెచ్చు నన్న నెపము

మీఁదను వితంతువివాహము చేసికొన్నవారిని వివిధస్థలములనుండి రాజమహేంద్రివరమునకు రావించి 1907-వ సంఱకం డిసెంబరు నెల 27-వ తేదిని నాటకశాలలో నొకసభచేసి నన్నభినందించుచు నీక్రింది పత్రికను జదివిరి.

"మ-రా-రా-శ్రీ, రావుబహదూర్ కందుకూరి వీరేశలింగము పంతులువారికి—

ఆర్యా,

అనాథరక్షణమునకు ధారవోయఁబడిన మీ జీవితఫల మనందగి యున్న పునరుద్వాహ సంఘముయొక్క ప్రథమ సభాసమయమున మిముంజేరి కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నారము.

మీయెడ మాకుంగల భక్తిప్రేమా గౌరవంబులు ముప్పిరి గొనుటంజేసి మామనోగతంబగు కృతజ్ఞతావిశేషమును ప్రకాశం బుగాఁ జూపలేకున్నను మాయుద్దేశ్యమే కార్యముగా గ్రహించి మమ్ము మన్నింపఁ బ్రార్థించుచున్నారము.

ప్రాచీనకాలంబున ప్రపంచంబునకెల్ల భూషణంబైయున్న అస్మజ్జన్మదేశముయొక్క యభివృద్ధి నెల్లను మూలచ్ఛేదము సేయు చున్న దురాచారంబుల దూరీకృతంబులఁ జేసి దేశజను లందరి యొక్కయు గౌరవాద్భుతంబుల కర్హుఁడవై యున్నాఁడవు.

హరిశ్చంద్ర నాటకాది స్వతంత్ర గ్రంథంబులును, శకుంతలా ద్యాంధ్రీకృతంబులును, పద్య గద్య ప్రబంధములును, ప్రహసనంబు లును, జీవచరిత్రంబులును, ఉపన్యాసంబులును, వ్యాసంబులును, శాస్త్రగ్రంథంబులును రచియించి ఏకమార్గానుగమ్యమైన ఆంధ్ర

స్వీయచరిత్రము

భాషా ప్రవాహమును పలుమార్గంబులకుం ద్రిప్పి ఫలవంతంబుగఁ జేసినాఁడవు.

ఆత్మగౌరవము, స్వార్థత్యాగము, అంతరాత్మానుసరణము, అను త్రిగుణాత్మకంబైన మీదీర్ఘజీవితము పారతంత్ర్యము, స్వోదర పూరణము, స్తోత్రప్రియత్వము, అను త్రిదోషదూషితు లైన మానవుల కెల్లరకును ఆదర్శమై యున్నయది. మీరు, ఇప్పు డుద్యమించి యున్న వితంతుశరణాలయము, పాఠశాల, రక్షణాలయము, అనాథ బాలపోషణాలయము మున్నగున వన్నియు మీహృదయ వైశాల్య మును, మీవితరణాతిశయమును, మీ లోకశ్రేయానురక్తిని చాటు చున్నవి.

మీకార్యాచరణ దీక్షచే ననుప్రేరితులై, మి మ్మనుసరించి మీతోడ నష్టకష్టములకుం బాలికాపులై యింతవరకును మీయండ నున్న పునరుద్వాహ సంఘమువారి క్షేమము నారయుచుండుఁడని ప్రత్యేకముగా మిమ్మఁ బ్రార్థింప నావశ్యకముఁ గన్పట్టదు.

దుఃఖభాజనులకుం బ్రోపును, ధీనులకుం బ్రాపును, శరణాగతు లకుం గాపును, అసన్మార్గులకు రాపును నగు తమకును తమకు సహా ధర్మచారిణియై తమ యుద్యమములకెల్ల తోడ్పడి స్త్రీసంఘమునకు మహోపకార మొనర్చిన శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారికిని భగవంతుఁ డాయురారోగ్య ఐశ్వర్యముల నొసంగుఁ గాక అని ప్రార్థించు చున్నారము.

రాజమహేంద్రవరము,
ది 27-12-1907.

ఇట్లు భవద్విధేయులు,
పునర్వివాహసాంఘికులు.

ఇట్లుండఁగను సమావేశమైన తరువాత తిరుమేళ్ళ వెంకట సుబ్బారావుగారును పుల్లాభట్ల గవరయ్య శాస్త్రిగారును నాయకులు గానుండి యందఱితోను మాటాడి తాము నేఁటొకకొత్త సమాజమును స్థాపించుట యావశ్యకమని బోధించి యట్లు చేయ నొడఁబడిరి. నాకు స్వాగతపత్రికను జదివిన రాత్రియే బందరునుండి యిందు నిమిత్తమయివచ్చి మాయింటదిగినవారిని భోజనమునకు వెళ్ళినప్పుడు, మాయింట దిగుటచే, రాఁగూడదని మరలఁ బంపివేసిరి. అట్లు పంపివేసినవా రెవ్వారని నేను విచారింపఁగా నెవ్వరును తా మెఱుఁగమని నిందను తిరుమెళ్ళ సుబ్బారావుగారిమీఁద తోసివేసిరి. నన్ను గౌరవించుట కని వేషమువేసి పిలిపించి మాయింట దిగినవారు తమతోడి పంక్తిభోజనమున కర్హులుకారని వచ్చిన యతిథులను తిరిగి పంపివేసిన యగౌరవమునకయి నా కెంతో కోపము వచ్చినది. వారు మఱునాఁడు నన్ను తమనడుమను గూర్చుండఁబెట్టుకొని ఛాయాపటమును దీయించుకొనెదము రమ్మని యాహ్వానము చేయఁగా నేను రానని మొట్టమొదట తిరస్కారభావముతో నిరాకరించితిని గాని యొక పెద్దమనుష్యుఁడు తనమనవి చెల్లింపవలసినదని మఱిమఱి బతిమాలుకోఁగా తుదకు పోనలసినవాఁడ నయితిని. నన్ను గౌరవించునట్లు నటించుచు నట్లవమానపఱిచిన పరిబుద్ధులు నాకఁటఁబడఁగా నామనస్సు నాకు స్వాధీనముగాక కోపాతిరేకముచేత నిటువంటివారి తోఁగలిసి ఛాయాపటమును దీయించుకొనుట నేను గౌరవముగాఁ దలఁపక యవమానముగా భావించుచున్నాననియు, ఇటువంటివారి సహపంక్తిని భోజనము చేయుటకంటె చండాలుర సహపంక్తిని భుజించుట యెక్కువ గౌరవదాయకముగా పరిగణించుచున్నా ననియు, నిశ్శంకముగా నందఱి మొగములమీఁదను జెప్పితిని. ఈసమాజమునకు ముఖ్యకారకులుగా నున్నవా రిరువురును తామా

వఱకెక్కడఁబట్టిన నక్కడ భోజనము చేయువారును దేశీయ సంస్కార సభకు చెన్నపురి వచ్చినప్పుడు మతాంతరులతోఁ గూడఁ గలిసి భోజనముచేసినవారును నయి యుండిరి. పూర్వము జాతిభేదములేక యెల్లయెడలను భోజనముచేయుచుండినవాఁడను కడపట క్రైస్తవమత మును స్వీకరించినవాఁడను నయిన యింకొక నిష్ఠాపరుఁడుకూడ పైపైయిరువురతోను జేరి నాతో భోజనముచేయఁగూడదని పట్టుదలతో వాదింపఁ జొచ్చెను. వీరిలో పుల్లాభట్ల గవరయ్యశాస్త్రిగారు మంచి వారేకాని నాతో భోజనపఙ్క్తిభోజనములు మాని వేఱుసమాజము స్థాపించినఁగాని వితఁతు వివాహపక్షము నశించునని మిత్రులు భ్రమ పెట్టుటచేత వారిమాయలోఁబడి యట్లు పనిచేసెను. అతఁడా వఱకే వ్యాధి బాధితుఁడయియుండి యాకస్మికముగా రోగము హెచ్చు చేసినందునఁ దన్నుఁజూచి పొమ్మని నాకు వర్తమాన మంపెను. నే పోవునప్పటికే యాతని స్థితి యపాయకరమయినదిగా నుండెను. నేను పోఁగానే యతఁడు నమస్కారముచేసి యేమేమో చెప్పనారంభించెను గాని నాలుక తడఁబడి నోట మాట రాకపోయెను. అంతట కాగిత మును సీసపు పుడక యు భార్యచేత తెప్పించి "నేను మీయెడ నపచారముచేసితిని, క్షమింపుఁడు" అని వ్రాసి నాచేతి కిచ్చెను. నాకే విధమయిన కోపమును లేదనియు, అవిషయమును మనసులో నుంచుకోవలదనియు నేను చెప్పితిని. వితంతు వివాహసమాజము నేర్ప ఱిచినందుకు నాకు నిజముగానే కోపములేదు. ఆపని కెన్ని సమాజము లేర్పడి వివాహము లెంత యెక్కువ జరిగిన నాకంత సంతోషము. ఆవఱకు తిరుమెళ్ళ వేంకటసుబ్బారావుగారును మఱియొకరును వచ్చి నన్నడుగఁగా హితకారిణీ సమాజములో చేరవలసిన దనియు నేరిన యెడల వితంతు వివాహములు చేసికొన్నవారి నొక యుపసంఘ ముగా నేర్పఱిచి వారిచేతనే వివాహములు చేయించుట కేర్పాటు

చేసెదననియు చెప్పితిని. వారు నేనిచ్చిన సొమ్మంతయు తమచేతఁ బట్టిన నొకయాట యాడవలెననియే కాని హితకారిణీసమాజమువారి యాదరణముక్రింద వివాహములు చేయుచుకార్యముల నభివృద్ధి చేయఁ దలఁచుకో లేదు. అందుచేత హితకారిణీసమాజములో చేరకై రి. స్వతంత్రముగా సమాజమునేర్పఱిచి యేమో పనిచేసెదమని చందాలు పోగుచేసి కాగితము లచ్చువేసి రెండుసంవత్సరములు కొంతసందడి చేసిరికాని యిప్పుడాసమాజమేమైనదో చందాలేమైనవో తెలియదు. వారీవఱ కొక్క వివాహమైనను జేసియుండలేదు. మావితంతుశరణాలయములోనే వితంతువులు చేరుచున్నారు. ఏటేట నాలుగును, అయిదును, ఆఱును వివాహములు జరగుచునేయున్నవి.

ఈక్రొత్త సమాజము స్థాపింపఁబడిన యల్పకాలములోనే నే నొకసారి కాకినాడకు పోవలసివచ్చెను. కాకినాడలో నేనొక మిత్రుని యింట బస చేసితిని. ఆమిత్రుఁడు వితఁతువివాహము చేసికొన్నవాఁడు గాఁడు. జాతివివర్జనముచేసినవాఁడును గాఁడు. అటువంటి బ్రాహ్మణకుటుంబము నన్ను పంక్తినిఁ బెట్టుకొని భోజనము చేసి నా కాతిథ్య మిచ్చుచుండఁగాఁ జూచి, అక్కడ పునర్వివాహములు చేసికొని యున్నవారు సిగ్గుపడి నన్ను తమయింట భోజనము చేసి పొమ్మని నిర్బంధపఱిచిరి. వారి బలాత్కారముచేతనే నొప్పుకొని యొకరాత్రి యొకరియింటికి భోజనమునకుఁబోయితిని. తక్కినవారి నతఁడొకరాత్రి తనయింటికి విందుకు పిలిచెను. ఆదినమున రాజమహేంద్రవరములో నంతకుముందు నాతో భోజనము చేయఁగూడదని వాదించిన మూఁడవ పురుషుఁడును కాకినాడలోనే యుండుట తటస్థించెను. అతఁడు నన్ను భోజనమునకు పిలిచినవారియింటికిఁ బోయి ముందు తన కన్నము పెట్టి పంపివేయవలసిన దని యడిగెను. పంక్తిని భోజనమునకు వచ్చిన రావలసినది లేకపోయిన పోవలసినదని చెప్పి యజమానుఁడాతనిని పంపివేసెను. అతఁడే తరువాత

రాజమహేంద్రవరములో జరిగిన నూతనసమాజముయొక్క సభకుఁ బోయి యక్కడ నాతో భోజనము చేయఁగూడదని మరల వాదింపఁ దొడఁగెను. అప్పుడా సభలో నున్నవారిలో నొకరు "అయ్యా! మీరు కాకినాడలో నెక్కడ భోజనము చేసితిరి?" అని యడిగెను. "అందఱును ఆయనతోఁ గలసి భోజనము చేసినవారే యైనప్పుడు నే నెక్కడను భోజనముచేయక చావనా?" అనియతఁడు త్తరము చెప్పెను. అతఁడు తరువాత నొకనాఁడు మాయింటికి వచ్చి నాతో భోజనము చేయుటకు తన కేమియు నాక్షేపణము లేదనియు నందఱును గూడదన్నందున వివాహములకు విఘాతము వచ్చునేమో యని తానును నట్లంటినే కాని వే ఱేమియు లేదనియు చెప్పి మాయింట భోజనము చేయఁజూచెను గాని నే నంగీకరింపలేదు. రాజమహేంద్ర వరములో నాతో భోజనము చేయనివా రిద్ద ఱుండిరి గాని వారిలో నొక్క రీనడుమ కాలధర్మము నొందిరి.

చెన్నపట్టణమునుండి నే నిక్కడకు వచ్చునప్పుడు ముద్రాక్షరములు మొదలైన సమస్తపరికరములతో చింతామణీ ముద్రాయంత్రమును గొనివచ్చి దానిలో సత్యవాదినీ పత్రికను ప్రకటింపింప నారంభించితి నని యీవఱకే చెప్పితిని గదా. నేను తోఁటలోనికిఁ గాపురమునకు వచ్చినను విశాలమయిన మాయిల్లంతయు బాలికా పాఠశాల నిమిత్తమును వితంతువులకాపురము నిమిత్తమును కొంత కాలము పాఠశాలావితంతు శరణాలయ పర్యవేక్షకుని నివాసము నిమిత్తమును నొక యుపాధ్యాయుని నివాసము నిమిత్తమును ఉపయోగింపఁ బడుచుండుటచేత ముద్రాయంత్రమును పెట్టుట కందు తావు లేకపోయెను. అందుచేత ముద్రాయంత్రము నిమిత్తము కొన్ని నూఱులురూపాయలు వ్యయపఱిచి యింటిదొడ్డిలో పెద్ద పెంకుటిశాల యొకటి వేయవలసి వచ్చినది. వారపత్రికను సకాలములో ముద్రించి

ప్రకటించుటకయి పెద్ద భృత్యవర్గమును పెట్టవలసివచ్చెను. నాపుస్తక ములావఱకే కొత్తగా చెన్నపట్టణములో ముద్రింపఁ బడియుండుట చేత నాగ్రంథములను ముద్రించు పని లేకపోయెను. అప్పటికి పట్టణ ములో ననేక ముద్రాయంత్రములు స్థాపింపఁబడి యుండుటచేత నచ్చునకు పైపని యేదియు రాకుండెను. పత్రిక నిమిత్తమయి మొ త్తముగా కాగితములు తెప్పించి నిలువచేయుట కయి ముందుగా కొంతసొమ్ము పెట్టుబడి పెట్టవలసివచ్చెను. ముద్రాయంత్రములో పత్రి కను పైవారికి పంపువారికి సహితము కొంతజీతమియ్యవలసి వచ్చెను. పనియున్నను లేకపోయినను కూడ నేనే పనివాండ్రి జీతములను నెల నెలకు నియ్యవలసి యుండెను. ఇవి యన్నియు నిటుండఁగా పత్రిక యొక్క ప్రథమ ముద్రణపత్రికలను గూడ నేనే దిద్దవలసి నచ్చెను. స్నిగ్ధుఁడను దుర్బలుఁడను నయిన నే నీ పనుల నన్నిటిని జేయ సమ స్థుఁడను గాకపోవుటయే కాక యీవ్యయముల నన్నిటిని వహించుట నాకు దుర్భర మయ్యెను. అందుచేత గున్నేశ్వరరావు సోదరులకు చింతామణీ ముద్రాయంత్రమును విక్రయింప వలసినవాఁడ నైతిని. నాపుస్తకములను విక్రయించు స్వాతంత్ర్యమును గూడ వారికే పది యేండ్లవఱకు నిచ్చితిని గాని కొన్నియేం డ్లయినతరువాత కొన్నికార ణములచేత వారి యనుమతితో నేనే మరల పుచ్చుకోవలసినవాఁడ నైతిని.

పనియెక్కువగుటచేత సదారోగశీలుఁడయియుండెడి నాయారో గ్యమంతకంతకు క్షీణింపఁజొచ్చెను. భగవంతుఁ డెప్పుడును నాయందు పరిపూర్ణానుగ్రహముగలవాఁడగుటచేతనతికాయకష్టపడవలదని యుప దేశించుటకో యన నాకొక హెచ్చరిక కలుఁగజేసెను. నే నంతకంకకు లహీనుఁడ నగుచు వచ్చుచున్నను కార్యోత్సాహముచేత పనిమాన కుంటిని. ఇట్లుండఁగా నొకనాటిరాత్రి నేను వెలుపలికి వెళ్ళవలెనని లేచి మంచముమీఁదనుండి దిగి నిలుచుండి యేదోవికారముగా స్పృహ

లేక విఱుచుకొని పడిపోయితిని. ఆ పడ్డచప్పుడు విని నిద్రపోవుచున్న నాభార్య యులికిపడి లేచెను. నాకు కొంతసేపటికి మరల స్మృతివచ్చి కన్నులువిప్పి చూచునప్పటికి నాభార్య నావద్ద కూరుచుండి యేడ్చుచుండెను. తలకింద నొక్కతలగడ యుండెను. నాభార్యకు ధైర్యము చెప్పి మోదార్చి దుఃఖముడిపి 'యీదిండు తలకిందపెట్టి నన్నిట్లు పరుండఁబెట్టితివా' యని యడిగితిని. 'లేదు మీరు పడుటయే యాలాగునఁ బడితి'రని యామె యుత్తరముచెప్పెను. ఆమాట వినఁగానే భగవంతుఁడు నావిషయమయి చూపుచుండిన ప్రేమకును రక్షణమునకును నాకత్యాశ్చర్యము కలిగినది. తోఁటలో మేము వసించుచుండి యిల్లు మిక్కిలి చిన్నదగుటచేత మేము పరుండు గదిలోనే పెట్టెలు మొదలయినవన్నియు పెట్టఁబడి యుండెను. అప్పటికి నేనిప్పుడు పరుండు మేడయిల్లు కట్టఁబడియుండలేదు. నేను పరుండు గదిలోనే యొక ప్రక్క పెట్టెలును, ఇంకొకప్రక్క బిందెలును దీపస్తంభమును ఉండెను. వానిలో దేనివిూఁదపడినను తల ఒద్దలు కావలసినదే. అట్టి స్థితిలో వాని నన్నిటిని తప్పించుకొని నేనెట్లు రెండుపెట్టెలనడుమ నెవ్వరో జాగ్రత్తతో పరుండఁబెట్టినట్లు దెబ్బ తగులకుండ పడఁగలిగితినో, గోడచెంతనున్న దిండ్లెట్లు నాతలకిందకు వచ్చెనో, ఊహించుట కశక్యమయియున్నది. అది యంతయు నీశ్వరరక్షయని నిశ్చయించుకొని పరుండియే ప్రార్థనచేసి యీశ్వరునకు నాకృతజ్ఞతాభివ్యంజకమైన వందనములను సమర్పించితిని. పిమ్మట నాభార్య నన్ను లేవఁదీసి వెలుపలికిఁ దీసికొనిపోయి మరల లోపలికిఁ దీసికొనివచ్చి మంచము విూఁద పరుండఁబెట్టెను.

రామచంద్రరావుగారునుభార్యయునుమంగుళూరునుండిరాకమునుపుకొంచెముకాలముగుంటూరునుండివచ్చి ఉన్నవలక్ష్మీనారాయణగారును భార్యయు పట్టణములోని మాయింటిలోనుండి వితంతు శర

ణాలయమును జూచిరి కాని తత్కార్య నిర్వహణ విషయమున
వారి యభిప్రాయములకును నాయభిప్రాయములకును నేకీభా
వము కలుగనందున వారు మరల గుంటూరికి వెళ్ళిపోయిరి.
పాఠశాలలో నాఱుగురుపాధ్యాయినులను ఒక యుపాధ్యాయునిఁ
బెట్టి విశేషధనవ్యయము చేయుచుంటిని. అట్లయ్యును పాఠశా
లవలనఁ గలుగవలసినంత ప్రయోజనము కలుగకుండెను. నే
నేయుద్దేశముతో పాఠశాలను స్థాపించితినో యాయుద్దేశము నెఱవేఱి
నదికాదు. ఎంతో కష్టముమీఁద నిద్దఱు పిల్లలు రెండవషారమునకు
వచ్చిరి; వారిలో నొకామె కన్యక; రెండవయామె బాలవితంతువు.
వారియువురను గూడ తల్లిదండ్రులు బడి మానిపించిరి. మొదటి
యామెకు వివాహమయి మామగారు కోడలిని బడికి పంపగూడఁ
గని విధించుటచేత మానబడినది; రెండవయామె బడికి పంపుటవలన
బంధువులు నిందించు చున్నా రన్న హేతువుచేత మానఁబడినది.
వీరిని చదివించి ప్రవేశ పరీక్షకు కాకపోయినను మాధ్యమిక పరీక్ష
కయినను వీరిని బంపవలెనని యాశపెట్టుకొనియున్న నా కీవిషయమున
గొప్పయాశాభంగము కలిగెను. ఈపాఠశాలను క్రమక్రమముగా
స్త్రీల యున్నతపాఠశాలను జేయవలెనని మొదట నా సంకల్పము.
ఇట్లు నా సంకల్పమునకు ప్రతిబంధమునసే వికల్పము సంభవించెను.
దీనినిబట్టి యీపాఠశాలకయి పెట్టెడు సొమ్మంతయు వ్యర్థవ్యయ
మనియు యుక్తవయసు వచ్చిన తరువాత తమ బాలికలను పాఠశా
లకు పంపి తల్లిదండ్రులు చదివింప రనియు, ప్రాథమిక విద్యను నేర్పు
టకయి పట్టణములో రెండు దొరతనమువారి బాలికాపాఠశాలలును
కొన్ని క్రైస్తవసంఘ బాలికా పాఠశాలలు నుండఁగా దీని యావశ్యకము
లేదనియు, ఎప్పుడైనను స్త్రీల యున్నతపాఠశాల యేర్పడవలెనన్న
వితంతు శరణాలయములోని వితంతువులవలనను అగతిక రక్షణశాల
లోని బాలికలవలనను నేర్పడవలసినదే కాని వేఱు విధముగా నేర్పడ

నేరదనియు, తలఁచి యొక యగతికరక్షణశాలను గూడ స్థాపింప నిశ్చయించితిని. సాధారణముగా సద్వర్తనముగల యుపాధ్యాయినులఁ ప్రస్తుతస్థితిలోదొరకుటకష్టము. మాపాఠశాలలోనియుపాధ్యాయినులు కొందఱొండొరులతోఁతగవులాడియొకరిఱంకులొకరు బయలఁబెట్టుచు కాగితములువ్రాసి పాఠశాలలోను వీధిగోడలకును దీపస్తంభముల కును నంటింపసాగిరి. వారిని వదల్చుకొనుటకూడ కర్తవ్యమని నాకు తోఁచినది. అందుచేత మాపాఠశాలను పట్టణమునుండి రప్పించి 1908-వ సంవత్సరము వేసవికాలపు సెలవుల తరువాత మాతోఁట లోని రామచంద్రరావుగారి యింటిలోఁ బెట్టితిని. దూరమగుటచేత పట్టణములోని బాలిక లక్కడకు వచ్చుటకు మానివేసిరి. అందుచేత తగవులాడిన యుపాధ్యాయినుల నందఱిని దీసివేసితిని. వితంతు శర ణాలయములోని వితంతువులు తోఁటలోని యొక్రొత్తయింటిలోఁ యుండిరి. వారికి విద్యచెప్పుటకయి పరీక్షయందుఁ గృతార్థు లయిన వయస్సు చెల్లిన యుపాధ్యాయులను బెట్టితిని. పాఠశాలను పట్టణగృహమునుండి తొలఁగించిన తరువాత నాయింటి కించుమిం చుగా నెలకు ముప్పదిరూపాయలద్దె వచ్చుటచే నదియొక క్రొత్త యాదాయముగా నేర్పడెను. తోఁటలో నగతికశిశు సంరక్షణశాలను (Orphanage) గూడఁ బెట్ట నుద్దేశించితిని గాని దానిని శ్రీపిఠాపురపు రాజుగారు పెట్టఁబూనినందున నేనా ప్రయత్నము మానివేసితిని.

నేను చెన్నపట్టణమునకు వెళ్లకముం దా స్త్రీక పాఠశాలా స్థాపనమునకయి ప్రయత్నించి లబ్ధమనోరథుఁడను గాకపోయినట్లు చెప్పియుంటినిగదా? నేను సంకల్పించిన పనిలో నాప్రయత్నము సాగకపోయినను నేనంతటితో విడిచిపెట్టక మరల మరల ప్రయత్నము చేయుచునేయుందును. చెన్నపట్టణము పోకుండుటయే తటస్థించియుం డినయెడల మరల కృషిచేసి దాని నీవఱకే స్థాపించియుందునేమో!

నేను చెన్నపట్టణమునుండితిరిగివచ్చినతరువాత నాహృదయక్షేత్రమునం
దడఁగియుండిన యాస్తిక పాఠశాలా స్థాపనబీజము మరల నంకు
రించెను. మనస్సున్న పక్షమున మార్గ ముండకపోదు. శ్రీ చిలకమర్తి
లక్ష్మీనరసింహముగారు పట్టణములో నొకమాధ్యమిక పాఠశాలను
స్థాపించి కొన్నిసంవత్సరములనుండి జరపుచుండిరి. పరీక్షమోపాధ్యా
యులైన సత్యవోలు లక్ష్మీపతిగారు దానిలో జీతము గైకొనకయే
ధర్మార్థముగా పనిచేయుచుండినను దానివ్యయములకై లక్ష్మీనర
సింహముగారు కొంతచేతిది పెట్టవలసి వచ్చుచుండెను. నే నాపాఠశా
లను హితకారిణీ సమాజమున కిమ్మని కోరఁగా వారు సంతోష
పూర్వకముగా పాఠశాలను మాకిచ్చుట కంగీకరించి బల్లలు దేశ
పటములు మొదయిన సమస్త సామగ్రితోను 1907-వ సంవత్సరము
సెప్టెంబరునెలలో దానిని మాయధీనము చేసిరి. పాఠశాల మాయ
ధీనము కాఁగానే యావర కుచితముగా పనిచేయుచుండిన లక్ష్మీపతిగా
రక్కడ పనిచేయుట మానివేసిరి. తక్కిన మూఁడుమాసములకు
ననఁగా సంవత్సరాంతమువఱకును పాఠశాలావ్యయముల కయి
మున్నూఱు రూపాయలు మాచేతి వియ్యవలసివచ్చినను, లక్ష్మీనర
సింహముగారు మాకిచ్చిన యుపకరణములవెల యంతకంటె నెక్కు
వగానేయుండును. ఇంక దీని నున్నత పాఠశాలనుగా మార్చవలెను.
పాఠశాల క్రొత్తకార్య నిర్వాహకత్వమునకు వచ్చుటచేత పాఠశాల
నున్నది యున్నట్లుంచుటకే పూర్వాంగీకారము పనికిరాక విద్యా
శాఖవారివలన నూత్నాంగీకారమును బడయవలసివచ్చెను. నాకు
చెన్నపట్టణములోఁ బూర్వపరిచితులును ఉత్తర మండలముల పాఠ
శాలా పరీక్షకులును అయిన యేట్సుదొరగారిసాహాయ్యమువలనవిద్యా
విచారణాధికారి మాపాఠశాల నంగీకరించెను. దాని నున్నత పాఠ
శాలనుగాఁజేయు విషయమునఁ గృషిచేయ నారంభించితిని. ఈవిష

యమయై పాఠశాలా పరీక్షకులయిన యేట్సుదొరగారితోను, రాజ కీయ కళాశాలాధ్యక్షు లగు హంటరు దొరగారితోను, మాట్లాడి రాజమహేంద్రివరములో నింకొక యున్నతపాఠశాలను స్థాపించుట కావశ్యక మున్నదని వారిని సహేతుకముగాఁ జెప్పి యొప్పించితిని. పాఠశాలామందిరమును గట్టించుటకయి యించుమించుగా రెండు వేల రూపాయల కొకయింటిని, చెరువు సోమయాజులుగారివద్ద కోట సమీపమునఁ గొనుటయే కాక దాని చుట్టుపట్లనిండ్లను గొనుటకుఁ గూడ బేరమాడుచుంటిని. మాపట్టణములో నున్నతపాఠశాలలు రెండుండెను; ఒకటి క్రైస్తవమతాచార్యులది, రెండవది దొరతనము వారిది. మొదటి దంత యభివృద్ధిలో లేదు గాని రెండవదియయిన రాజకీయ బోధనాభ్యసన పాఠశాల మిక్కిలి మంచిదశయందుండి న ది. ప్రతిపక్ష పాఠశాలయొకటి బైలుదే ఁ అన్నప్పుడు మునుపున్న పాఠశాలవారికి భయమును మాత్సర్యమును గలుగుట యస్వాభావికము కాదుగదా? అందుచేత బోధనాభ్యసనపాఠశాలోపాధ్యక్షు లయిన మల్లాది వేంకటరత్నము గారు మాపాఠశాల తమ పాఠశాలకుఁ బ్రతిస్పర్ధిగా నుండునని భయపడి మాదానిని విద్యావిచారణాధికారిగా రంగీకరింపకుండఁ జేయ వలెనని హంటరు దొరగారితోఁ జెప్పిరి. రాజకీయ బోధనాభ్యసన పాఠశాలకు హంటరు దొరగా రధ్యక్షులు; వేంకటరత్నముగా రుపాధ్యక్షులు. పట్టణములోని యితరులు గూడఁ గొందఱు మాపాఠశాలకు వ్యతిరిక్తముగాఁ జెప్పిరి. అందుచేత మాపాఠశాల నున్నతపాఠశాలనుగా నంగీకరించుటకు మేము విద్యావిచారణాధికారులకు ప్రార్థనపత్రమును బంపినప్పుడు హంటరుదొరగారు వ్యతిరేకముగా వ్రాయుటనుబట్టి వా రంగీకరింపక పాఠశాలయొక్క స్థిరత్వమును గూర్చి యేవేవో వ్రాసిరి. అందుపైని నేను చెన్నపట్టణమునకుఁ

బోయి పాఠశాలాస్థాపనము నిమిత్తమయి నా యుద్దేశ్యములను నే
నవలంబింపఁ దలఁచుకొన్న మార్గములను వారికి విన్నవించితిని. నా
మాటలు విన్నపిమ్మట వారు తాము చూపిన న్యూనతలను సరిపఱు
చుకున్న పక్షమున పయి సంవత్సర మంగీకరించెదమని చెప్పి పొంటరు
దొరగారితోఁగూడ నాయుద్దేశములు చెప్పు మనిరి. నే నాపాఠశాలను
ధనము సంపాదింపవలెనన్న యుద్దేశముతోను, నామనుష్యులకందుబో
గము లియ్యవలెనన్న యాలోచనతోను స్థాపించితి ననియు, విద్యా
శాఖవా రాపాఠశాల నంగీకరించినపక్షమున విద్యార్థులు చెడిపోవు
దు రనియు, పొంటరుదొరగారితో నెవ్వ రెవ్వరో యేవేమో చెప్పిరి.
నే నాయనను కలసికొని మాటలాడి యాయనకు కలిగిన దుర్ద్దేశము
లను కొంతవఱకు తొలఁగించి, పాఠశాలాకార్యనిర్వహణమునకయి
నే నొక యుపసంఘ మేర్పఱిచెదననియు దానియం దాయననుగూడ
నుంచెద ననియుఁ జెప్పితిని. అందుపైని దొరగారు కొంతవఱకు నా
పక్షమునకు తిరిగి, ఉపసంఘములోఁ దా నొకఁడుగా నుండుట కంగీ
కరించెను. శాస్త్రిపాఠశాలాధ్యక్షుఁడును పాఠశాలా సహాయ పరీక్ష
కుఁడును పాఠశాలా ప్రధానోపాధ్యాయుఁడును నేనును మఱి యిద్దఱు
హితకారిణీ సామాజికులును కాకినాడ కాలేజీ యధ్యక్షులయిన
వేంకటరత్నమునాయుఁడుగారును గల యొక యుపసంఘము నేర్పా
టుచేసి, వేంకటరత్నము నాయుఁడుగారు శ్రమపడి చేసినవిధు లాయ
నకుఁ జూపి యాయన యంగీకారమును బడసితిమి. ఇ ట్లేర్పడిన పాఠ
శాలా కార్యనిర్వాహక సంఘముయొక్క కార్యదర్శి తనకొక భటుఁ
డు ప్రత్యేకముగా కావలెనని కోరఁగా హితకారిణీ సమాజమువా
రొ భృత్యుని కార్యదర్శియొద్ద పనిచేయుట కిచ్చిరి. అతనికి పాఠ
శాలతో సంబంధించిన పని యంతగాఁ గనఁబడలేదు. ఒక దినమున
హితకారిణీ సమాజముయొక్క యాదరణము క్రింద తోఁటలో

నొక వితంతువివాహము జరుగనున్నప్పుడు సాయము చేయుట కయి యాభృత్యుని వివాహదినమునఁ బంపవలసిన దని కార్యదర్శిగారిని కోరితిని. ఆయన వానిని బంపలేదు. ఇంకొకదినమున నేను పాఠశాల ను జూడఁబోయినప్పుడు కార్యదర్శిగారిని కలిసికొని హితకారిణీ సమాజము పేరిటఁ బ్రికటింపఁబడుచున్న సత్యవాదినితో సంబంధిం చిన యుత్తరములను పరివర్తన పత్రికలను ఆభటునిచేత పోషణ కార్యస్థానమునుండి తోఁటకు పంపుచుండుఁడని యాయనను మిత్ర భావముతో నడిగితిని. ఆయన యాభృత్యునిఁ బంపుటకు వలనుపడ దని చెప్పెను. అందుపై నే నది సమాజముపని గాన నాసొంతపని గాదని యు, సమాజాధ్యక్షుఁడ నైన నాకు విధించుట కధికార మున్నను మిత్రభావముతో వేఁడుచున్నాను గనుక పంపవలసిన దనియు చెప్పి తిని. మీరు మిత్రభావముతో వేఁడుచున్నారు గనుకనే నేను పంపి నంటి ననియు, మీరు విధించి యుండినయెడల పంపియుందు ననియు, ఆయన యుత్తర మిచ్చెను. నేసీసంగతిని సమాజముయొక్క కార్య నిర్వాహకసంఘమునకు వ్రాసితిని. ఈయన పాఠశాలోపసంఘమునకు మాత్రమేకాక సమాజకార్యనిర్వాహక సంఘమునకును కార్యదర్శిగా నుండెను. నేను వ్రాసిన యుత్తర మాలోచన నిమిత్తము కార్యనిర్వా హకసంఘముముందు పెట్టఁబడినప్పుడు తనకు భృత్యుఁడే యక్కఱ లేదనిచెప్పి, తరువాత తన కా పని యక్కఱలేదని పరిత్యాగ పత్రమును బంపెను. ఇంతకుముందే యీయన పరీశంసించిన పట్టపరీక్షాసిద్ధుఁ డయిన యొక మిత్రుని పాఠశాలాప్రధానోపాధ్యాయునిగా నియమిం చువిషయమయి యుత్తరప్రత్యుత్తరములను జరపుచుంటిని. ఇది యి ట్లుండఁగా నేను వేసవికాలములో బెంగుళూరికి వెళ్ళి మూఁడు మాసములకు తిరిగి రాజమహేంద్రవరమునకు వచ్చితిని. తరువాత రెండు మూఁడు మాసములలో వేంకటరత్నము నాయఁడు

గారిని కలిసికొనుట తటస్థించినప్పు డాయన నాతో హంటరుదొర గారు పాఠశాలోపసంఘమునుండి తాము మానుకోఁ దలఁచినట్లు తమ పాఠశాలా పరీక్షాసమయమున యేట్నుదొరగారు తమతోఁ జెప్పినట్లుచెప్పిరి. నే నాశ్చర్యపడి నేను విన్నసంగతి నిజమేమో, నిజమైనయెడల కారణమేమో, తెలుపవలసినదని హంటరుగారికి వ్రాసితిని. ఉపసంఘమువారు చేసిన నిర్ధారణములను నేను వ్యవహారములోనికిఁ దీసికొనిరానట్లును, వారి యాలోచన లేకుండ ప్రధానోపాధ్యాయుని నియమించినట్లును, ఉపాధ్యాయులకును పాఠశాలోపసంఘములోని యితరులకును గూడ నతృప్తి కలుగుటచేత కార్యభర్మి తన పనిని మానుకొన్నట్లును, ప్రధానోపాధ్యాయుఁడు తన పనికిఁ బరిత్యాగపత్రమును పంపినట్లును, చేసిన నిర్ధారణములు చెల్లని యుపసంఘములో నుండనొల్లక తాను పనిని పరిత్యజింపఁ దలఁచినట్లును, వారు నాకు పెద్దయుత్తరమును వ్రాసిరి. ప్రధమోపాధ్యాయుని పరిత్యాగపత్రమునుగూర్చి నేనడుగఁగా తానది బుద్ధిపూర్వకముగా పంపినది కాదనియు పనిని మానుకొనుట తన కిష్టములేదనియు నతఁడు చెప్పెను. ఉపసంఘమువాయచేసిన నిర్ధారణములలో నొక్కటి తప్ప వ్యవహారమునకు తేఁబడనివేనియు లేవనియు, ఆయొక్కటియు కార్యదర్శి చేయవలసిన దతఁడు చేయనందుకు నేనుత్తరవాదిని కాననియు, ప్రధమోపాధ్యాయపదము నిమిత్తము కార్యదర్శి నాకు శ్లాఘించి వ్రాసిన యతనితో నాకర్షుఁడని తోఁచినయెడల నుపసంఘమునకుఁ దెలుపుటకయి నేనుత్తరపత్యుత్తరములను జరపుచుంటినే కాని నేను ప్రధానోపాధ్యాయునిగా నాతనిని నియమింపలే దనియు, కార్యదర్శి మానుకొనుటకుఁగల కారణ మిది యనియు, ఉపాధ్యాయులలో నతృప్తి యెంతమాత్రమును లేదనియు, ప్రధమోపాధ్యాయుఁడు పంపిన పరిత్యాగపత్రి మొకరి ప్రేరణమువలనఁ బంపబడినదేకాని బుద్ధి

పూర్వకమయినది కాదనియు, నేను ప్రత్యుత్తరమునువ్రాసి హంటరు దొరగారికి పంపితిని. అప్పుడాయన సత్యమును తెలిసికొని దురుద్దేశముతో స్వార్థపరాయణులు తన్ను భ్రిమపెట్టిరని గ్రహించి తరువాత జరిగినసభలో నాపక్ష మవలంబించి కార్యదర్శి యుద్యోగపరిత్యాగమంగీకరించుటయేగాక మనలను బెదరింపఁజూచిన పద్ధతియుపాధ్యాయుని పరిత్యాగ పత్రికమునుగూడ నంగీకరింతమని పలికెను. తత్త్వమును దెలిపి దానిని నేను వారించితిని. పరిత్యక్తోద్యోగి యైన కార్యదర్శి యీపాఠశాల విద్యావిచారణాధికారిచేత నంగీకరింపఁబడినపక్షమున తాను చెవికోయించుకొనెదనని శపథముపలికినట్టు నాకొక పెద్ద మనుష్యుఁడు చెప్పెను. అయినను విద్యావిచారణాధికారి మఱునటి సంవత్సరము నాలవషారమును తరువాతి సంవత్సర మయి దాఱు షారములను నంగీకరించి మాపాఠశాలను సంపూర్ణోన్నత పాఠశాలను జేసెను.

ఇక పాఠశాలా భవనమునుగూర్చి కొంత వ్రాయవలసియున్నది. మంచిపని కెప్పుడును మంచివారిని ప్రేరేపించి దేవుఁడు సాయము చేయుచుండును. ఈశ్వరప్రేరణమువలన శ్రీపిఠాపురసంస్థానాధిపతులైన శ్రీరాజా కుమారమహీపతి సూర్యారావు బహద్దరు గారు పాఠశాలాభనన నిర్మాణార్థముగా మొదట నిరువదివేలరూపాయలు నిచ్చెదమని దయాపూర్వకముగా వాగ్దానముచేసిరి. ఏహేతువు చేతనో కాని శ్రీరాజావారికి నామీఁద నిష్కారణ జాయమానానుగ్రహము కలిగినది. ఈ యనుగ్రహముచేతనే నేను మొట్టమొదట తోఁటనుగొని యందు వసింప నారంభించినకాలములో వారు రాజమహేంద్రివరము వచ్చినప్పుడు మాతోఁటకు దయచేసి నాకు దర్శనమిచ్చిరి. వీరిసాహాయ్యముచేత నేను క్రొత్తగా కొన్నస్థలములోఁ బాఠశాలాభవనమును గట్టుట కుద్యమించితిని. కట్టఁదలఁచిన భవనము

యొక్క చిత్రపటమును వ్రాయించి పాఠశాలాపరీక్షకులైన యేట్సు దొరగారికి చూపి వారామోదించిన మీఁదట నంగీకారార్థముగా విద్యావిచారణాధికారిగారికిఁ బంపితిని. మూఁడు నెలలు దాఁటినది; వారు దాని నంగీకరించినట్లే కనఁబడినది. అయినను "శ్రేయాంసి బహువిఘ్నాని" యన్నట్లు దానికిఁ గొత్త విఘ్నములు రాఁ దొడఁగెను. ఆకాలమునందు "వందేమాతరము" కోలాహలము దేశమునం దంతటను వ్యాపించెను. ఈనూతన దేశాభిమాన ప్రకటన మితరస్థల ములకంటె మారాజమహేంద్రివరమునందు తక్కువగాఁ జూపఁబడ లేదు. అవివేకుల ప్రేరణముచేత నేమియు నెఱుఁగని బడిపిల్లల కును మూఢులకును ఆయూరపియనులు వీధిని బోవునప్పుడు వెనుక వందేమాతర మని కేకలు వేయుట యొక యాటయయ్యెను. దీని నాధారము చేసికొని గిట్టనివారు కొందఱు మాపట్టణములోని యుప కరగ్రాహియైన బ్రెడ్డుపూడ్డు దొరగారితో నామీఁద నేమేమో చెప్పి పాఠశాలాభవనము నాస్థలములోఁ గట్టనిచ్చినయెడల విద్యార్థులు గుమికూడి ఆయూరపియనులను చప్పటలను గొట్టి గేలి చేయుమ రని చెప్పి యాయనకు నమ్మకము పుట్టించిరి. ఆయూరపియనుల నివాసము నకు సమీపమున నున్న యాస్థలములో పాఠశాలా భవనము కట్టఁ గూడదని వారు నాతోఁ జెప్పిరి. అందు నిమిత్తమయి యాస్థలము కొనఁబడినందున పాఠశాల నందుఁ గట్టింపకుండుటకు వీలులేదని చెప్పి తిని. ఆదొరవారి నావఱకు మాపాఠశాలోపసంఘములో నొక్కరు గా నుండవలసినదని గోరియుంటిని. పాఠశాల నక్కడ కట్టక పోయిన పక్షమున తా ముండెదమని వారు చెప్పిరి. మీ రుండకపోయినను వచ్చే పాఠశాల నక్కడ కట్టకమానదని నేనంటిని. తరువాత దొర గారు నగరపారిశుద్ధ్య సంఘమువారిని పాఠశాలాభవనము నందుఁ గట్టుట కంగీకార మియ్యకుండు నట్లు చేయుటకయి ప్రయత్నము

చేసిరి. ఆరోగ్యావహవిధులకుఁ బ్రతికూలముగా నుండినప్పుడు నాస్థల ములోఁ బాఠశాలను గట్టనియ్యక వా రేహేతువుమీఁద నిరాక రింతురో చూతమని నేనును పట్టుపట్టితిని. అక్కడను తమ ప్రయత్న ము కొనసాగ దని తెలిసికొని దొరగారు కడపటి ప్రయత్నముగా పాఠశాల కట్టఁబోయెడు సలము ఉపాధ్యాయుల నివాసములకు చేరువగా నున్నదనియు, అందుచేత పిల్ల లల్లరిచేసి ఉపాధ్యాయులకు తొందర కలుగఁ జేయుదు రనియు, పాఠశాల నక్కడ కట్టినయెడల దానికి మీయంగీకార మియ్య వలదనియు, ప్రాసిమండలకరగ్రాహి ద్వారమున విద్యావిచారణాధికారిగారికి పంపిరి. ఇక్కడ వారి ప్రయత్నము సఫలమయినది. ఈ దొరగారు వ్రాసిన హేతువుచేతఁ గాక విద్యావిచారణాధికారులు పాఠశాలాభవనము నందుఁ గట్టి నపక్షమున బాలుర యాటలకు చాలినంత స్థలము లేదన్న వేఱు హేతువుచేత నా స్థలమున పాఠశాలను కట్టుకొనుట కంగీకరింపక వేఱుచోట విశాలమైన స్థలములో కట్టవలసినదని వ్రాసిరి. బ్రెయిసు ఫూడ్డు దొరగా రట్లు వ్రాయుటఁ బిల్ల లల్లరిచేయుదు రన్న నిజమైన విశ్వాసముచేత నే కాని నాయందలి ద్వేషము చేతఁ గాదు. నేను కొన్న రెండనతోఁటలోనికి ఫుంతలోనుండి తప్ప ప్రధానరథ్యకు వేఱు దారి లేకపోవుటచేత నా పేరుగువా రైన రివరెండు మెక్రిడీగారిని దారికయి తమ స్థలములో నుండి కొంత క్రియమున కియ్యవలసిన దని కోరియు కార్యము కానసఫ్పుడు బ్రెయిసుఫూడు దొరగారు శ్రమచేసి స్వయముగా మాతోఁటయొద్దకు వచ్చి చూచి రివరెండు మెక్రిడీగారి స్థలమును కొలత వేయించి చూచి కొంత స్థలమును వా రాక్రమించుకొన్నట్లు కనిపెట్టి యందలి బ్రహ్మజెముడు మొదలయినవి కొట్టించి నేను కోరిన స్థలములో నుండి దారి వేసికో వచ్చునని నాతోఁ జెప్పిరి. అంతే కాక దానినంటియున్న పుష్పాల చెఱువును

నాకోరికమీఁద హితకారిణీ సమాజమున కిమ్మని యీదొరవారే
ర్నండలకరగ్రాహికి వ్రాసిరి.

ఇప్పుడు పాఠశాల నిమిత్తమయి క్రొత్త స్థలమును వెదకవల
సిన చి క్కొకటి సంప్రాప్త మయినది. ప్రాఁతపట్టణములో విశాల
మయిన స్థలము మఱి యెక్కడను లేదు. ఇన్నీసుపేటలో రెండు
మూఁడు వేలగజముల స్థల మొకటి గజ మొకటికి నాలుగు రూపా
యలచొప్పున వెలకు దొరకెను గాని యదియు నాటలకుఁ జాలదు.
ఇట్లు విచారించుచుండఁగా నిన్నీసుపేటతోఁ జేటియున్న యాఱెకర
ముల హుకుముపేట పొల మొకటి యమ్మకమునకు వచ్చెను. అప్పు
డు పాఠశాలల పరీక్షనిమిత్తమయి రాజమహేంద్రివరమునకు వచ్చి
యున్న పాఠశాలా పరీక్షకు లగు యేట్సుదొరగారిని రాజకీయశాస్త్ర
పాఠశాలాధ్యక్షులయిన హాఁటరుదొరగారిని నేనాపొలమునకుఁ బిలు
చుకొనిపోయి చూపఁగా, వా రదికొనవచ్చునని చెప్పిరి. పండ్రెండు
వందల రూపాయలకు నేనాపొలమును గొంటిని. ఆపొలముయొక్క
మధ్యనుండి యినుపదారి పోయినందున దాని గట్టున కీవలనున్న
యెకరముపైచిల్లర మాత్రమే యిన్నీసుపేటలో చేరి పాఠశాలాభవ
ననిర్మాణమున కర్హమైనదిగా నుండెను. ఇనుపదారిగట్టున కావలి
వైపుననున్న నాలు గైదెకరముల భూమియు దారి లేకపోవుటచేత
వ్యాయామ భూమిగా నుపయోగించుటకైన పనికిరాక వ్యర్థ
మయ్యెను. తరువాత మొదటిపొలము నంటియున్న యింకొక
పొలములో నినుపదారిగట్టున కీవల నున్న యెకరమున్నర భూమిని
ననూన్నాటయేఁబది రూపాయలకు కొని మొదటిదానితోఁ జేర్చితిని.
ఈరెండు పొలములును మొదట నేను చెరువు సోమయాజులు
గారివద్ద కొన్నదానివంటి గట్టిభూములుకావు. ఇవి నల్లచేగటి నూనె
గడ్డ భూములగుటచేత గృహనిర్మాణమున కంతగా నర్హములైనవికావు.

అయినను పట్టణములో నింతకంటె మంచిస్థలము దొరకకపోవుట చేత పాఠశాలాభవనము నిందులోనే కట్టవలసివచ్చెను. పునాదులు మొదలైనవి వేయుటలో నెంతజాగ్రత్తపుచ్చుకొని గట్టిపని చేయించినను ముందెప్పుడయిన గోడలు బీటలువాఱు నేమో యని నాకిప్పటికిని భయముగానే యున్నది.

మా పాఠశాలలోని విద్యార్థులు యూరపియనులను గేలిచేసి పరిహసింతురని బ్రెయిడువ్రూడు దొరగారు భయపడినను మా పాఠశాలోద్దేశము విద్యార్థులలో సేశ్వరభక్తియు, పరిభుభక్తియు, సద్వర్తనమును పెంపు చెందింప వలయుననియే కాని వేఱొకటి కాదు. మా పాఠశాలలోని విద్యార్థులు ప్రతిదినమును విద్యారంభమునకు ముందు చేయవలసిన ప్రార్థనములో నంత్యభాగ మిది—

"ఓసర్వకారుణ్యా! మే మెల్లప్పుడును శ్రద్ధాభక్తులతో విద్య నభ్యసించుచు, జ్ఞానాభివృద్ధిని జేసికొనునట్లు పరిసాదింపుము. విద్య వలన మేము విసయపరులమును, నీతివంతులమును, అయి సర్వకార్యములయందును నీకుఁ బ్రీతికరముగా వర్తించునట్లు మమ్మ నడుపుము. మేము పొందిన విద్యాలాభమును ఇతరులకుఁ గూడఁ గలిగించుచు, స్వార్థపరత్వమును మాని సాధ్యమైనంతవఱకుఁ బరోపకార పరాయణత్వమును బూని, ఈశ్వరభక్తియు పరిభుభక్తియు కలవార మయి, మమ్ముఁ గన్న తల్లిదండ్రులకును, మేము చదివిన పాఠశాలకును, మేము జన్మించిన దేశమునకును ఖ్యాతి తెచ్చునట్టి సద్వర్తనమును ఒడయుటకయి సదా పరియత్నించుచుండు బుద్ధిని మాకు కరుణింపుము. ఓం తత్సత్!"

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు పాఠశాలనుంచిన పట్టణములోని గృహము, వృద్ధిపొందుచున్న నూపాఠశాలకు చాలనందు

నను, గృహస్వామలు తమ కాయిల్లు కావలెనని కోరినంచునను 1908వ
ంవత్సరమునందు ఎడ్వర్డుపాఠశాలనుగూడ మాపాఠశాలలోఁ జేర్చు
కొని యాపాఠశాలయున్న గృహమునకు నెల కిరువదిగూపాయల
యద్దె యేర్పఱుచుకొని మాపాఠశాలను పట్టణమునుండి యిన్నిను పేటు
కుఁ దీసికొని పోయితిమి. దినదినాభివృద్ధి నొందుచున్న మాపాఠశాల
కాగృహము చాలకపోవుటచేత నయిదాఱువందల రూపాయలు
వ్యయపెట్టి దొడ్డిలో మూఁడు పెద్ద పాకలను వేసికొన్నితరగతుల నం
దుంచితిమి. పిమ్మట నవియు చాలకపోఁగా నిరువదిరూపాయల కిం
కొకయి ల్లాసమీపముననే యద్దెకు పుచ్చుకొని క్రిందితరగతుల నం
దుంచితిమి. బల్లలు మొదలైనవాని నిమిత్తమును శాస్త్రోపకరణముల
నిమిత్తమును పుస్తకభాండారము నిమిత్తమును శిక్షకుల వేతనాదు
లలో సంభవించు న్యూనతను పూర్తిచేయు నిమిత్తమును గీ॥ పితాపు
రపు రాజుగా రేమువేలరూపాయ లిచ్చినంచున వాము దయచేసిన
యాసొమ్ముతో బల్లలు మొదలయినవి సమగ్రముగాఁ గొంటిమి.
ఈ యాస్తికపాఠశాలకు మా సమాజమున కర్తృత సహాయుఁడుగా
నుండిన దేశిరాజు పెదబాపయ్యగారిని పరిధానోపాధ్యాయునిగా
నియమింప నిశ్చయించుకొంటిమి. ఆయనయు హితకారిణీ సమా జ
పాఠశాలా విషయమున నెంతో యుత్సాహముతో పనిచేయఁ గృత
నిశ్చయుఁడయి యుండెను. ఆయనయే యీపాఠశాలకు పరిధానా
ధ్యాపకుఁ డైన పక్షమున పాఠశాల యత్యున్నతస్థితికి వచ్చుటయే
కాక పట్టణములోని లోకోపకారక సమాజము లన్నియు మహో
చ్చదశ నొందియుండును. అటువంటి విద్యావినయ సద్గుణసంపన్నుని
యుపదేశ లాభము పొందు భాగ్యము మాపాఠశాలకు లభించినది
కాదు. తానొకటి తలఁచిన దైవమొకటి తలఁచును. ఆయన వ్యాధి
బాధితుఁడయి యౌషధసేవ నిమిత్తము చెన్నపట్టణము పోయి

స్వీయచరిత్రము

యుండి యక్కడ 1908 వ సంవత్సరము మార్చినెల 9 వ తేదీని ఈశ్వర సాన్నిధ్యము నొందెను.

నేను కొన్న హుకుము పేట భూములలో పాఠశాలా మందిర మును కట్టించుటలో శ్రీకంచుమర్తి వేంకటసీతారామచంద్రరావు గారు నా కర్తవ్యంత సహాయులయి పని చేయించిరి. పని నేననుకొన్నంత శీఘ్రముగా జరగినదికాదు. ఎండకాలములో నేను బెంగుళూరికి వెళ్ళుటకుముందు నేను బెంగుళూరినుండి తిరిగి వచ్చులోపల పనిని విశేషభాగమును ముగించెద మని శ్రీ రామచంద్రరావుగారు సెల విచ్చిరి. అయినను పనివాండ్రు తగినంతమంది దొరకకపోవుటచే తనో యెండలలో పనిచేయుట కష్టమగుటచేతనో పని విశేషముగా సాగినది కాదు. అందుచేత నే నుదయాస్తమానములయందు పతి దినమును పోయి పనిని చూచుచు నెక్కువ చురుకుదనముతో పని చేయింప నారంభించితిని. గృహనిర్మాణ సంబంధమునఁ గొన్ని విషయములలో నేను రామచంద్రరావుగారును నేకాభిప్రాయము గలవారము కాకపోయితివి. నే నెప్పుడును నామనసు వచ్చినదారిని పోయెడివాఁడనే కాని యితరులు చూపిన దారిని పోయెడివాఁడను గాను. ఇద్దఱు యజమానుల యాజ్ఞకిందఁ కార్య మెప్పుడును సరిగా సాంతము నొందదు. అందుచేత నేను రామచంద్రరావుగారి సాహా య్యలాభము వదలుకొని స్వేచ్ఛగా నే నొక్కఁడనే కార్యభార మును పూనవలసినవాఁడ నయితిని. ఇటుకలు, రాళ్లు, సున్నము, కట్టలు మొదలయినపరికరములనన్నిటిని నేను స్వయముగానే బేర మాడి సాధ్యమైనంతచౌకగా కొని నా పర్యవేక్షణము క్రిందనే పని చేయించితిని. మాపాఠశాలలో సహాయాధ్యాపకుఁడుగా నున్న కుందూరి వేంకటరత్నముగారు పనివాండ్రకు కూలి యిచ్చుట జీతము లిచ్చుట యాదానికలు పుచ్చుకొనుట నియమపత్రములను

వ్రాయించుకొనుట మొదలయిన పనులలో నాకు మిక్కిలి సహాయులుగా నుండిరి. ఈపనిలో నాకు సహాయులుగా నున్నవారి కందఱికిని నా కృతజ్ఞతాభివందనములను చేయుచున్నాను. మొట్టమొదట నిరువదివేల రూపాయలతో గృహమును నిర్మింపవలె ననుకొంటిమి గాని నలువదివేల రూపాయలతోఁ గాని సుందరవిశాలభవన నిర్మాణము కానట్టు కనఁబడెను. మాకోరికలను సఫలముచేయుటకయి కల్పతరువువలె శ్రీ పిఠాపురపు రాజుగారు మాపెరటిచెట్టయి నిలిచిరి. అందుచేత మాయభీష్టములు నిరంతరాయముగా సిద్ధింప నారంభించినవి. వారా నలువదివేల రూపాయలు నియ్య ననుగ్రహింపఁగా నలువదివేల రూపాయలయి ల్లఱువదివేల రూపాయలయి ల్లయ్యెను. ముందువైపున మాత్రమే రెండవయంతస్తు వేయఁ దలఁచుకొన్న దన్నివైపులను రెండస్తులుగల దివ్యసౌధమయినది. ఈశ్వరానుగ్రహ మువలనను రాజుగారి దయవలనను మా యీ పాఠశాలా భవనము పట్టణమున కలంకారభూతమయిన గృహరాజ మయిన దని చెప్పవచ్చును. మంచిదాత లభించినప్పు డర్థుల యాసకు మేర యుండదు గదా? అట్లని విద్యాలయమును కట్టించుటలో వ్యయమయిన ధనమంతయు నా సొమ్మయినట్లే భావించుకొని బద్ధహస్తుఁడ నయి యుపయోగించితిని గాని పరులసొమ్మని యుదారహస్తుఁడ నయి వినియోగింపలేదు. ఈభవనమును చూడవచ్చిన యొకయనుష్ఠాన నియుక్త వాస్తువిద్యావిశారదుఁడు (Executive Engineer) దీని నిర్మాణమునకు లక్ష యిరువదియైదువేల రూపాయ లైనవా యని యడిగెను. ఈపాఠశాలా భవనములో రెండవ యంతస్తుమీఁద పేమేసిమంది పట్టఁదగిన రెండు సభా సదనము లున్నవి. ఈపాఠశాలా మందిరము నీతిధర్మ విద్యానిలయమయి సదా శ్రీ రాజావారి కీర్తిని బ్రకటించుచుండును గాక! ఈ పాఠశాలలో స్త్రీలు వేఱుగా

స్వీయచరిత్రము

విరామకాలములో వచ్చికూర్చుచుండుటకయి యొక విశాలమైనగది విద్యార్థినుల యుపయోగార్థమయి కట్టబడియున్నది.

తక్కినపాఠశాలలోకంటె హితకారిణీసమాజమువారి యీ పాఠశాలలో రెండు విశేషము లున్నవి. అందొకటి పురుషులతోడి పాటుగా విద్యాభిలాషగల స్త్రీలనుగూడ జేర్చుకొని ప్రవేశపరీక్ష వఱకును జదివించుట. బాలురపాఠశాలలో బాలికలను జేర్చుకొనుట యనర్థదాయకమని ప్రారంభములో కొందఱు భావించి సందేహ పడిరి. వారి సందేహమునకు కొంత యవకాశ మున్నను పరీక్షించి చూతమని స్త్రీలను గౌరవించెడు సద్గుణమును పురుషులకు చిన్న తనములోనే సేర్పవలెనన్న యాశతో గలిపి స్త్రీలను చదివించెడు పద్ధతికి దారి యేర్పఱిచిరి. స్త్రీలు పురుషులతో గలిసి యేకాస నము మీద గూర్చుండక వేఱు ప్రక్కను తమకయి యేర్పఱుప బడిన బల్లలమీద ప్రత్యేకముగా గూర్చుందురు. ఒకరిద్దఱు దుష్టబాలు రారంభదశలో కొంచెమల్లరి చేయ నారంభించిరి. కాని యుక్తసమయములో కనిపెట్టి వారివ్యతిక్రమమునకు దగిన దండన చేయుటచేత బుద్ధి తెచ్చుకొని తమ యవినయమును మానివేసిరి. ఇప్పుడు బాలురకు బాలికలయందు గౌరవము చూపుట యభ్యాస మైనది. బాలిక లెదురుపడినచో బాలురు ప్రక్కకు దొలగిబాలిక లకు దారి యిత్తురు. ఒకయువతి క్రమముగా నాలవ యైదవ యాఱవ ఫారములలో మూడు సంవత్సరములు చదివి పాఠశాలాంతిమ పరీ క్షలో (Schcol Final Exam'nation) కృతార్థురాలయినది. మొదటి రెండవ మూడవ నాలవ ఫారములలో బాలిక లిప్పుడు చదువుచు న్నారు. వీరిలో యుక్తవయస్సు వచ్చినవారును కొంద ఱున్నారు. ఇప్పుడు మాపాఠశాలలో నింగ్లీషువిద్య నపేక్షించిన బాలిక లిరువది ముప్పది మందిచదువుచున్నారు. బాలికలకు బాలురవలన నేవిధ

మయిన తొందరలును గలుగకుండ నుపాధ్యాయులు కనుగలిగి చూచు చుందురు. విరామసమయములో బాలికలు కూరుచుండుగది కేవల నుపాధ్యాయులగది యుండుటచేత బాలురెవ్వరును స్త్రీలగదివంక పోవుటకైనను సాహసింపకు. సాధ్యమయినయెడల నెప్పు డైనను బాలికల యున్నత పాఠశాలగాఁగూడ నుపయోగపడవలెనన్న యా లోచనతోనే నేనింత పెద్దభవనమును గట్టించుటకుఁ బ్రియత్నించి తిని. సాధారణముగా బాలికలు బాలురతోఁ కలిసియే మూఁడవ ఫారమువఱకును జదువవచ్చును. అప్పటికి బాలికలు కొంత యెదుగ వచ్చునుగాన పయి మూఁడుతరగతులలోను స్త్రీలే యుపాధ్యాయినులు గా నుండి విద్యచెప్పుట యుక్తముగా నుండును. స్త్రీలకుఁ బ్రత్యేక ముగా నయిదాఱు తరగతుల నుంచుటకుఁగూడ పాఠశాల తగియు న్నది. మాపాఠశాలలో స్త్రీల కందఱికిని ధర్మార్థముగానే చదువు చెప్పుదుము. ఇట్లు మేము చూపిన మార్గము ననుసరించి కాకినాడ కాలేజీవారును స్త్రీలను దమపాఠశాలలోఁ జేర్చుకొనుట కారంభించి యున్నారు.

మా పాఠశాలలోఁగల రెండవ విశేషము పంచమబాలురను గూడ నాయాతరగతులలోఁ జేర్చుకొని చదువు చెప్పుట. కొన్ని సంవ త్సరములనుండి యయిదాఱుగురు పంచమబాలురు మాపాఠశాల లోని యున్నతవర్గములలో చదువుచున్నారు. వారికిని తక్కినబాలు రకును భేదమేమియుఁ గనఁబడదు. వారును మంచివస్త్రములను గట్టు కొని శుచిగానుండి వినయ వినమ్రతలతో వర్తించుచుందురు. తక్కిన బాలురును వారిని దూషింపక ద్వేషింపక వారియెడల సౌభ్రాతృము నే జూపుచున్నారు. ఎఱుఁగనివారికి వారిని చూపి పంచమబాలురని చెప్పినఁగాని యితరులకును వారికిని భేదము తెలియరాదు. బాలికలకు వలెనే మొదటిఫారము మొదలు పయితరగతులలోఁ జదువు పంచమ

బాలురకును జీతములు గైకొనక ధర్మార్థముగా జదువు చెప్పఁ బడును. క్రైస్తవపాఠశాలలలోఁ గూడ క్రైస్తవులుకాని మాలబాలు రను జేర్చుకోరని నేను కొంతకాలముకిందట విన్నప్పుడు నాకత్యా శ్చర్యము కలిగినది. మా యున్నతపాఠశాల స్థాపింపఁబడిన తరు వాత మాపట్టణములోని క్రైస్తవ మతాచార్యులు తమయున్నత పాఠశాలను దీసివేసి దానిని మాధ్యమిక పాఠశాలనుగా మార్చిరి.

అన్నియు బాగుగానే యున్నవికాని మాపాఠశాల యిరుగు పొరుగులు మాత్ర మంత మంచివి కావు. దాని సమీపములోనున్న వానిలో విశేషభాగము బీదలు వసించు తాటియాకులయిండ్లు. మాపాఠశాల యిక్కడ కట్టఁబడిన తరువాత చుట్టుపట్టుల స్థలముల వెలలు హెచ్చినవి. మాపాఠశాలకు దక్షిణమునన్న నాలుగువం దలకు లోపల రాఁదగిన యైదువేల గజములస్థలమును మేము నాలు గువేలరూపాయలిచ్చి కొనవలసివచ్చినది. ఈ నాలుగువేలరూపాయ లను గూడ శ్రీ పిఠాపురపురాజుగారే దయచేసిరి. స్థలముల కయిన నేమి మందిర నిర్మాణమున కయిన నేమి యుపకరణ సంపాదనమున కయిన నేమి యీవఱకీ పాఠశాల విషయమున శ్రీపిఠాపురపురాజు గారు డెబ్బదివేలరూపాయలను వ్యయపెట్టిరి. ఇంతటి మహోపకార్య మును జూపిన శ్రీరాజావారిపేరీ పాఠశాలకుంచిన నెంతో సముచిత ముగా నుండియుండును. అట్లు జరగనందుకు నే నెంతయుఁ జింతిల్లు చున్నాఁడను.

1911వ సంవత్సరము నవంబరునెల [illegible] తేదీని పాఠశాలాగృహ ప్రవేశోత్సవము మహావైభవముతో జరపఁబడినది. కలకత్తానగరము నుండి సిటీకాలేజి యధ్యక్షులైన హేరంబచంద్ర మైత్రగారు వచ్చి గృ హప్రవేశోత్సవము నడిపి మంచి యుపన్యాసముచేసిరి. నాఁటి సాయం కాలము పట్టణములోని ప్రముఖులందఱును దయచేసి యానందించిరి.

ఆసమయమునందు నేనెప్పుడు నెమరుచూడని యొక విశేషము నడచి
ది. నాకుఁ దెలియకయే శ్రీపిఠాపురపు రాజుగారావఱి కేవిద్యావిచార
ణాధికారిగారికి వ్రాసి యాయనవద్దనుండి హితకారిణి పాఠశాలయన్న
పేరును నాపేరునకు మార్చినట్లు వచ్చిన తంత్రీవార్తను శ్రీరాజావారి
యుత్తరమును సభలోఁ జదివిరి. అదినాకిష్టములేకపోయినను కార్యము
మించినదానికి చేయునదిలేక యేమియు పలుకక సభలో నూరకుండ
వలసినవాఁడనైతిని. రాజావారు నాకట్లు చూపినగౌరవమునకు నే నెం
తయుఁ గృతజ్ఞుఁడ నయి యున్నాను గాని మార్చినపేరు కాసుకర్చు
చేయని నాటిగాక సమస్తవ్యయములను భరించినవారిదయి యుండిన
నా కెంతో సంతోషకరముగా నుండియుండును. ఇప్పుడా పాఠశాల
యందు దాదాపుగా నేనూఱుగురు విద్యార్థులు చదువుచున్నారు.
పరీక్షలలోవిద్యార్థులుతక్కినమంచి పాఠశాలలువిద్యార్థులకుఁ దీసిపోవు
చుండలేదు. ఈపాఠశాల యాస్తికోన్నతపాఠశాల యని పిలువఁబడు
చున్నది. పరిశుద్ధాస్తికమతధర్మము లందుఁ జెప్పఁబడకపోయిన పక్షు
మున నిప్పటిపేరు సార్థకమయినది గాక నేతిబీరకాయవంటిదగును.
అది పేరునమాత్రమే కాక క్రియయందుఁగూడ నిజమైనయాస్తిక
పాఠశాలయయినప్పుడు నే నాస్తికపాఠశాలను స్థాపింపవలెనని చిర
కాలమునుండి చేయుచుండిన కృషి సంపూర్ణముగా సఫలమయినదని
సంతోషించుట కవకాశము కలుగును. ఇప్పు డాలోపమునకుఁ గార
ణము తెలుఁగుభాషలో పరిశుద్ధాస్తికధర్మములను బోధించు పుస్తక
ములు లేకపోవుటయేకాని వేఱుకాదు. ఆలోపము నేపుణ్యాత్ముఁడు
పూరించునో! ఈశ్వరుఁడు దలఁచుకొన్నయెడల లోకములో నసాధ్య
మేదియు నుండదు. నాపై నీశ్వరకటాక్షము పూర్ణముగాఁ బ్రసరించిన
పక్షమున వృద్ధదశయందున్నను దుర్బలశరీరుఁడనయియున్నను వ్యాధి
బాధితుఁడనయియున్నను నేనే యాలోపమును దీర్పఁగలుగుదునేమో!
ఆస్తికప్రార్థనముతో పాఠశాలపని నారంభించుచుండుట తప్ప పాఠ

శాలలో నిప్పు డొ స్తిక ప్రబోధమేమియు జరగుచుండలేదు. ఈ పనిని సమర్థతతో నిర్వహించుట కొ స్తికు లుపాధ్యాయులలో నెక్కువ మం నుండవలెను. పాఠశాలకు చుట్టును గోడ లేకపోవుట యిప్పు డొక కొఱంతగానున్నది. ఈకొఱంత శీఘ్రముగానే తీరవచ్చును. రు 1200 లకు కొన్నపొలములో నినుపదారిగట్టున కావలనున్న భాగము రు 1250 లకు విక్రయింపఁబడి యాధనముతోను మఱికొంత ధనము తోను పాఠశాలకు త్తరపు వైపున నున్న తాటాకులయిండ్లవరుస యొకటి కొనివేయఁబడినది.

1907-వ సంవత్సరము వేసవికాలపు సెలవులకుఁ దరువాత వితంతు శరణాలయమును పట్టణములోని మాయింటినుండి తోఁట లోనికిఁ దీసికొనివచ్చితి నని యీవఱకే చెప్పియుంటినిగదా! శరణా లయములోనివారికి విద్య చెప్పుటకయి ప్రవేశపరీక్షయందుఁ గృతార్థు లయిన పురుషులనిద్దఱిని కుట్టుపని నేర్పుటకయి యొక స్త్రీనిబెట్టి పాఠ శాలను సరిగా జరపుచుండుటయేకాక నేనును పాఠశాలలో పనిచేయు చుంటిని. నాభార్య వారికి సంగీతము నేర్పుచుండుటయేకాక క్రొత్తగా తోఁటలోఁగట్టఁబడిన యానందాశ్రమములోఁ బ్రతిదినమును ప్రాత స్సాయంకాలములయందు వారిని గొనిపోయి ప్రార్థనము జరపుచుం డెను. వారికిఁ జిత్రలేఖనము నేర్పుటకయి కొంతకాల మొక యుపా ధ్యాయుని సహితము పెట్టితిని. శరణాలయములోఁ జేరినవారు సాధా రణముగా వివాహాపేక్షచేతనే వచ్చువారగుటచేత వారికిఁ జదువునం దంత శ్రద్ధ యుండదు. వారిలో నెవ్వరికైన విద్య చెప్పించి బాగుచేసి వితంతుశరణాలయకార్యములను నిర్వహించుట కాస క్తికలవారినిగాను సమర్థురాండ్రనుగాను దిద్దవలెనని నే నెంతో ప్రయత్నము చేయుచుం టిని. ఇట్లుండఁగా నాబాల్యసఖుఁడైన కనపర్తి యోగానందముగారి కొమారిత సుందరమ్మయను పదునాఱేండ్ల ప్రాయముగల బాలవితం

తుపు 1907-వ సంవత్సరమున వితంతు శరణాలయమును జేరెను. ఆ మాయింటనే యుండఁగోరినందున నామెతండ్రిగారి యెడల నాకుండిన మిత్రభావమునుబట్టి యట్లేయుంచుకొని యామెను నేనును నాభార్యయుఁ బుత్రికావ్రేమతోఁ జూచుచుంటిమి. ఆమె విద్యాయం దాసక్తికలదయి సద్వర్తనముకలదయి మాయం దాదరము గలదయి మాకుటుంబములోనిదానివలెనే యుండి, తాను మమ్మెప్పుడును విడువ ననియు వివాహమునైనను మానివేసి వితంతు శరణాలయమును జూ చుట మొదలయిన పరోపకారకార్యములయందే తనకాలము కడపె దనవియు బాల్యోత్సాహముచేత పలుకుచుండెను. ఆమెవిషయమయి నేనును విశేషశ్రద్ధవహించి యామెకు బ్రాహ్మమత సిద్ధాంతములను బోధించుచు పరోపకారమునకుఁ బురికొల్పునుపదేశములను జేయుచు పాఠశాలకుఁబోవనప్పు డింటివద్ద స్వయముగా నేనే యామె కింగ్లీషు నేర్పుచు సంవత్సరకాలములో నింగ్లీషునందు రెండవషారమునకుఁ దగి యుండునట్లు చేసితిని. ఆవఱకు శరణాలయములోనున్న వితంతువుల కొక్క రొక్కరికి భోజనముల నిమిత్తము నెల కయిదేసి రూపాయల చొప్పున నిచ్చుచు,అసొమ్ములతోవారికిఁ గావలసినభోజనపదార్థములను దెప్పించియిచ్చుచు, బట్టలు పుస్తకములు మొదలయినవి వేఱుగా నిచ్చుచు, వైద్యవ్యయములను మేమే భరించుచుంటిమి. వితంతు శరణాలయకార్యభారము నిర్వహించుట పయివారికి సులభముగానే కనఁబడినను పనిచేయువారి కంత సులభము కాదు. కేవల విద్యా దానము నిమిత్తమే యేర్పడినచోఁ గొంతసులభ మగునేమో కాని మేపువలంబించిన పద్ధతి ప్రకార మెంతమాత్రమును సులభముకాదు. దానికార్యనిర్వహణమునం దనేకకష్టము లున్నవి. వచ్చినవితంతు వులు నానాప్రదేశములవా రయి, నానా గుణములు కలవా రయి యుందురు. వారిలో కొందఱు సత్స్వభావము గలవారును కొందఱు

దుస్స్వభావముగలవారును నుందురు. వారి పూర్వావర్తన విషయమయి యేమియు తెలియదు. ఒక బాల వితంతువు నావద్దకు రాఁ గా నప్పుడు నేనీసంగతి చెప్పక వితంతువుల విషయమున సాధారణముగా ప్రసంగము తెచ్చి వా రెట్టివారు వీ రెట్టివారని యడుగుచు నొక మిత్రునితో నడుమ నీవితంతువును గూర్చి యడిగితిని. అందతనిగూర్చి యడిగినప్పు డీవితంతువువిషయ మాయన కేమియు సందేహము కలుగనందున, ఆమె దొడ్డయిల్లాలనియు పరులవంక తలయెత్తియైన చూడదనియు చెప్పెను. ఆ వితంతువు మాయింటికి వచ్చిన తరువాత నాయొద్దకు వచ్చి యామిత్రుఁడే యావితంతువు చెడ్డదనియు మంచినడతకలది కాదనియు చెప్పెను. అప్పు డట్లుచెప్పి యిప్పు డిట్లు చెప్పుచున్నా రేమని నే నడుగఁగా, అప్పు డట్లే తాను భావించితి ననియు నేనడిగినమీఁదట విచారింపఁగా నిజము తెలియనచ్చెననియు చెప్పెను. ఇట్టి విషయములలో నితరుల యభిప్రాయము లంతగాఁ బాటింపఁదగినవిగా నుండవు. ఒకయింట నిద్దఱు స్త్రీ లున్నయెడల వారిలో వారికి తగవులు రాకుండ సమర్థించుట యెంతకష్టమో కుటుంబయజమానులకు తెలియును. ఏక కుటుంబములోనివారి స్థితియే యిట్లుండునప్పు డు భిన్నభిన్నకుటుంబములలోనుండి వచ్చి యొక్కచోట చేరినవారి యవస్థ యెట్లుండునో మీ రూహించుకో వచ్చును. సాధారణముగా విద్యాగంధ మెఱుఁగనివా రగుటచేత స్వల్పాంశములలో నొండొరులతో తగవులాడుచుందురు; వివాహాపేక్షచేత వచ్చినవారగుటచేత పెండ్లిమీఁదనే సదా ధ్యాన ముంచుకొని విద్యాయం దశ్రద్ధచేయుదురు; పాఠము లేల చదువలేదని యుపాధ్యాయు లడిగినప్పు డు మేము పెగ్గిన్నిమిత్తము వచ్చితిమిగాని చదువునిమిత్తము రాలేదని చెప్పుదురు; వచ్చిన మఱునాఁడు మొదలుకొని పెండ్లిపెండ్లియని తొందపెట్టుదురు; తగవులలోఁ దమ

పక్షము మాటూటలేదని భోజనము చేయక యలిగి కూరుచుందురు; రోగమువచ్చినప్పుడు తెచ్చియిచ్చిన మందులు పుచ్చుకోక యల్లరి చేయుదురు. ఇటువంటి బాధకము లెన్నెన్ని యో యుండును. ఈ సంబంధమున జరగిన వృత్తాంత మొకటి చెప్పెదను. హనుమాయమ్మ యను వితంతు వొకతె కృష్ణామండలమునుండి వచ్చి శరణాలయము లోఁజేరెను. ఆమె కన్నులు కొంత జబ్బుగా నుండెను. రాజమహేం ద్రివరములో మందులు వేయించితిమి గాని కుదురలేదు. అందుచేత మేమా సంవత్సరము (1908-వ సం॥) బెంగుళూరి ప్రయాణమును మానుకొని యామెనిమిత్తమయి నేనును నాభార్యయు నామెను వెంటఁబెట్టుకొని చెన్నపట్టణము పోయి యామెకంటివైద్యము చేయించుచు వేసవికాలములో నక్కడ నుంటిమి. మే మెక్కడకయిన వెళ్లినప్పుడు మాబండిలో నామె నెక్కించుకొని తీసికొనిపోయి చూపఁదగిన విశేషములను జూపుచుంటిమి. ఇ ట్లుండఁగా నామెకు కంటిచికిత్స చేయుచుండిన వైద్యుఁ డామెను గాలి లోను ఎండలోను బైట తిప్పవలదని విఘించెను. అందుచేత మే మొకనాఁ డామె నింట దిగవిడిచి బయట బండిలోఁ బోయితిమి. తన్ను మావెంటఁ దీసికొని పోవనందున కాదినమున నామె యేడ్చిన యేడుపును చేపిన యల్లరియుఁ జెప్ప శక్యముకాదు. ఆయేడుపుచేత నామెకన్నులు వాచి మరల మొదటికి వచ్చెను. ధనవ్యయమును గూర్చుండఁబెట్టి యుపచారము చేయుటయు నట్లుండగాఁ గృతజ్ఞత లేక యీమె చేసినయల్లరికి మేమేల యామెను దీసికొని వచ్చితిమా యని మామనస్సుల కెంతో విచారము కలిగెను. ఇది యంతయు కూపాషత్వముయొక్క ఫలముగాని వేఱు కాదు. ఈమె కన్నులు బాగుచేయించి మేము చెన్నపట్టణమునుండి తిరిగివచ్చిన తరువాత నీమెయు మఱియిద్దఱును కలిసి యొకదినమున వంట మాని రొట్టె

చేయుటకుఁ బ్రయత్నింపఁగా వలదని వారించి యన్నమే వండుకొం
డని వితంతు శరణాలయమునపని చూచుచుండిన సుందరమ్మ విధింపఁ
గా నన్నములోని కేఁగి యు లేడని వండుకోక తగవు పెట్టిరి. ఈముగ్గు
రే యొ క నా ఁ డు నా వ ద్ద కు వ చ్చి త మ కు తత్క్షణము
పెండిచేయనియెడల లేచిపోయెద మని బెదరించిరి. నేను వీరిని వద
ల్చుకొనుటయే క్షేమకరమని తలఁచి యామె కొక సంబంధమును
గూర్చి కరగపురమునుండి దండపాణిగారు నాపేర వ్రాసియుండినం
దున హనుమాయమ్మను పొగబండిలో నెక్కించి యాయనకు తంతి
వార్తనుసంపి పంపివేసితిని. తక్కినవారిద్దఱిని మఱియిద్దఱికిచ్చివివాహ
ములు చేసి వారిని వదల్చుకొని పంపివేసితిని. వారిట్లు తొందరపడ
కుండినపక్షమున వారి కింతకంటె మంచివరులు లభించియుందురు.
తరువాత కష్టములు పడుచు వారిలో నిరువురు తాముపడిన వేగిర
పాటునకుఁ బశ్చాత్తాప పడుచు నాకు వ్రాసిరి. వంటవిషయమయి
పయియట్లు జరిగినదానికి చిలువలు పలువలు కల్పించి యాకాశవాణి
లో శ్రీమతి సుందరమ్మను నిందించుచు వ్రాసి ప్రకటించిరి.

వితఁతుశరణాలయములోనివారి కొక్క రొక్కరికి నెల కైదేసి
రూపాయలిచ్చుచు వారికిఁ గావలసినవాని నారూపాయలతోఁ గొని
యిచ్చుచుండినప్పుడు సుందరమ్మ పెత్తన మేమున్నదని యెవ్వరైన
నడుగవచ్చును. కొంతకాల మాప్రకారముగానే జరిగెనుగాని తరు
వాత నీవిషయమునఁ గొంతమార్పు కలిగెను. దానివిషయమైన చరి
త్రము నిచ్చటఁ గొంత చెప్పవలసియున్నది. వివాహము చేసికొన్న
వారిలోనే యొకరు వితంతు శరణాలయములోని కొక వితంతువును
బంపిరి. ఆవితంతువు గర్భిణియయి యుండిన ట్లల్పకాలములోనే తెలి
యవచ్చినది. అప్పుడా వితంతువు నేమి చేయుదమా యని నేనును
నాభార్యయు నాలోచించితిమి. పూర్వము మేము చెన్నపట్టణమునకు

వెళ్ళకముం దిట్టి వితంతువే యొకతె మాయింటికివచ్చెను.కొన్నిదిన ములలోనేకడుపుతోనున్నట్టు తెలియరాఁగా మేమావితంతువును మాయింటినుండిపంపివేసితిమి. ఆవితంతువుతమయూరికిపోవకరాజమహేం ద్రివరములోనే యుండి గర్భపాతమునకయి యొక యెఱుకలదాని దగ్గఱ మందు పుచ్చుకొని చచ్చిపోయెను. ఆమర్మరణవార్తను విన్న ప్పుడు మాకెంతో దుఃఖము కలిగెను. అట్లే యీ వితంతువును గూడ వెడలఁగొట్టినయెడల నీమెగతియు నట్లే యగునని మాకుఁదో చినది. ఇటువంటి వితంతువును శరణాలయములో నుంచుట నీతిగాదు. వితంతు శరణాలయములోనివా రందఱును కళంకములేని శుద్ధవర్త నము కలిగియున్నవారేయని నేను చెప్పలేను గాని యెవ్వరైన రహస్య ముగా స్వభావదౌర్బల్యమునకు లోఁబడినవారుండ వచ్చినను గర్భ వతులైనవా రెవ్వరు నుండరు. ఈమెను వెడలఁగొట్టుటకును మాకు మనసుగొలుపలేదు. అందుచేత నేమిచేయుదమా యని యాలోచిం చి యట్టివారినిమిత్తమయి పతితయువతీ రక్షణశాల(Rescue Home) యొకటి స్థాపింపవలెనని నిశ్చయించి యామెను వితంతుశరణాలయ మునుండి తొలఁగించి వేఱొకచోట నొకగదిలోనుంచి కాపాడితిమి. ఆమెకు నాభార్యయే పురుడు పోసెను. మగశిశువుగలిగి చచ్చిపోయె ను. ఆవఱకు గుంటూరులో వితంతువివాహము చేసికొని భార్య బల వన్మరణము నొందఁగా విధురుఁడై యున్న యొక బ్రాహ్మణపురో హితుఁడామెను వివాహము చేసికొనెదనని రాఁగా నాతనికిచ్చి వివా హము చేసి పంపివేసితిమి. తరువాత నీపతితయువతీ రక్షణశాలకు (Rescue Home) ఒక కోమటి వితంతువు వచ్చెను. ఈకోమటి వితం తువు గర్భవతియైనది కాదు. కాని చెడిపోయినదే. ఈబాలవితంతువు వాకినాడలో తన పుట్టినింటినుండి కొన్ని నగలెత్తుకొని యొక తూఁపువాని (శూద్రుని) వెంట లేచిపోయెను. బంధువులు

దండవిధాయకునియొద్ద నభియోగము తేఁగా, నినుపదారిబండి నెక్కుటకు పోవుదారిలో రక్షకభటు లా యిద్దఱిని నగలతో పట్టుకొనిరి. విమర్శలో నా బాలవితంతువు తానే నగల నెత్తుకొని వచ్చితినిగాని వానికేమియు సంబంధము లేదని నాయకుని తప్పింపఁ జూచెనుగాని దండవిధాయకుఁ డిద్దఱిని దోషులనుగా నిర్ణయించి వాని కాఱునెలలును కోమటి వితంతువునకు నాలుగు నెలలును కారా గృహావాస దండనమును విధించెను. వారి నిరువురను శిక్ష ననుభవించుటకయి రాజమహేంద్రివరమునకు తీసికొని వచ్చిరి. వారివెంట వైశ్యవితంతువుబంధువులు పినతండ్రి మొదలైనవారు విలపించుచు రాజమహేంద్రివరమునకు వచ్చిరి. వారు నాయకుని దండింపఁజేసి నాయికను విడిపింపఁ బాటుపడిరికాని న్యాయసభలో వారి ప్రయత్నము నెఱవేఱినదికాదు. వారు తమ యూఁడుబడుచును కారా గృహ పరివేశము చేయించివచ్చి చెఱసాలనుండి విడుదల యయి వచ్చినతరువాత తమ పిల్లను రక్షింపవలసినదని నన్నును నాభార్యను బహువిధముల దీనముగా వేఁడుకొనిరి. వారప్పుడప్పుడు మరల రెండు సారులువచ్చి మమ్మిబతిమాలుకొనుటయేకాక యా బాలవితంతువును కారాగృహ విమోచనానంతరమున మాయింటికిఁ దీసికొనివచ్చి నా భార్య కాళ్ళుమూఁదఁ బడవేసిరి. ఇఁకముందు మంచినడత గలిగి యుండెదవా యని యా వితఁతువు నడిగి, యుండెదనని చెప్పినమీఁదట మే ముభయులమును సంవత్సరకాలము పరీక్షించి చూచెదమనియు నీలోపల నెప్పుడైన మరల చెడునడతలోఁ బ్రవేశించిన పక్షమున వెంటనే వెడలఁగొట్టెద మనియుఁ జెప్పి యీ వితంతువును పతితయువతీరక్షణశాలలోఁ జేర్చుకొంటిమి. ఈ వితంతువు పే ' కనకరత్నము. ఈకనకరత్నమును నాభార్య కనిపెట్టిచూచుచు చదువు చెప్పి హితబోధలు చేయుచుండెను. రెండుమాలసము గునప్పటికి

కనకరత్నమువొక్క ప్రియుఁడు చెఱసాలనుండి విముక్తుఁడయివచ్చి తన ప్రియురాలిని తనవెంటఁ బంపుమని యడిగెను. నేను వానిని తోఁటలోనికి రాకుండఁజేసి కనకరత్నమును మఱింత జాగరూకతతోఁ గనిపెట్టుచుంటిని. వాఁ డయిదాఱుసారులు తోఁటవద్దకు వచ్చి చూచుచువచ్చెనుగాని మాసేవకులు వానిని తోఁటలోనికి వచ్చిన పక్షమున రక్షకభటుల కొప్పగింతు రని భయపెట్టినందున నిరాశచేసి కొని వాఁడు రాజమహేంద్రివరమును విడిచిపోయెను. ఇట్లు కొన్ని మాసములు జరిగినతరువాత కాకినాడనుండి సలాది కృష్ణమూర్తి కనకరత్నమును వివాహము చేసికొనెదనని వచ్చెను. ఈ కృష్ణమూర్తి పునర్వివాహము చేసికొన్న కోమటి వితంతువునకు పుట్టినవాఁడు. నేనా కోమటి వితంతువును కృష్ణమూర్తికిచ్చి వివాహముచేసి వారి నిద్దఱిని పతివ్రతయుపతీ రక్షణశాలలోనే యుంచి మే ముభయులమును బంపెట్టి చూచుచుంటిమి. ఈతనికి నగరపారిశుద్ధ్య విచారణ కార్య స్థానములో పన్నులు రాఁబట్టెడు పని దొరకినది.

వీరు తమకు వచ్చెడు జీతము తమ భోజనమునకే సరిగా చాలకున్నదనియు, తా మింట నొక యంగడిపెట్టి భోజనపదార్థముల నంగళ్ళవాడలో నిచ్చెడు వెలలకే యమ్మెదమనియు, వితంతు శరణాలయములోని వారికిఁ గావలసిన వస్తువులను తమవద్దనే కొనునట్లు చేయవలసినదనియు, న న్నడిగిరి. నేనందున కంగీకరించి తమకుఁ గావలసిన పదార్థములను వీరివద్దనే కొనవలసినదని వితంతు శరణాలయములోనివారితోఁ జెప్పితిని. వా రాపకారముగాఁ గొనుచు, తమ కిచ్చెడి యైమహాపాయలును భోజనమునకుఁ జాలకున్నని మొఱపెట్ట నారంభించిరి. వారు వీరివద్ద సరకులను రొక్కమిచ్చి కొనుచుండిరి. ఇట్లు కొన్నిమాసములు జరగినది. ఒకనాఁటి యుదయమున నే నొక మిత్రునితో మాటాడుటకయి పట్టణమునకుఁ బోవుచుండఁగా, పంచదార లేదు తెమ్మని నాభార్య నాతోఁజెప్పెను. అక్కడివెలకే యిచ్చును గనుక కృష్ణమూర్తి యంగడిలో రొక్కమిచ్చికొనుమని చెప్పి నే నూరిలోనికిఁ బోయితిని. నేను మిత్రునితో

మాటాడి వచ్చునప్పుడంగళ్ల వాడలో బండినిలిపి యైదణాలిచ్చి వీసెడు పంచదారను కొనితెచ్చితిని. మీరుకూడ తెచ్చితిరా నేనిక్కడ కనకరత్నమువద్ద పంచదారను కొంటినని నాభార్యచెప్పెను. ఎట్లుకొంటివని యడుగగగా నేడణాలిచ్చి వీసెడు పంచదార కొంటినని చెప్పెను. అప్పుడేమియు ననక కృష్ణమూర్తి యింటికి వచ్చినతరువాత పంచదార యెట్లుకొనుచున్నావని యడిగితిని. వీసె యాఱణాలకుకొని యొక యణాలాభమున కమ్మ్రుచున్నా మనియు, మీకుఁ గావలసినయెడల నాఱణాలకే యిచ్చెదమనియు నతఁడు చెప్పెను. శ్రీమతి సుందరమ్మను మాకు సహాయముగా వితంతు శరణాయములోఁ బనిచేయుచుండునట్లు నియమించితిమి. అయిదు రూపాయలును భోజనమునకు చాలకున్నవని వితంతువుల మొఱ్ఱి లెక్కవకాఁగా నొకనెల స్వయముగావస్తువులను కొని తెప్పించి ఇ ్ చూతమనియు,అయిదు రూపాయలును నిజముగానే చాలనిపక్షమున వారికిచ్చెడు మాసజీవితము లెక్కవచేయుమనియు, ఉద్దేశించి, వారికి రూపాయ లియ్యక సరకులను నేనే తెప్పించి యొకగదిలోవేసి తాళముచేసివారు కోరినపరికారముగా భోజనపదార్థముల నిచ్చుచుండవలసినదని శ్రీమతి సుందరమ్మకుఁ జెప్పి యొప్పగించితిని. ఆమె యాపరికారముగా నిచ్చి పద్దు వ్రాయఁగా మొదటినెలలో చాలక పోవుటకు మాఱుగా మొత్తముమీఁద నొక్కొక్కరి కయిదురూపాయలలో కొన్ని యణాలు మిగిలెను. మిగిలిన సొమ్ముపెట్టి వారికి రవికలగుడ్డలు కొనియిచ్చితిని. రెండవనెలలోకూడ నాపరికారముగానే చేయఁగా మఱి కొంచె మెక్కువమిగిలెను. ఆమిగిలిన సొమ్ముతో వారికానెలలో మఱియేవో వస్తువులను కొనియిచ్చితిని. అప్పటినుండి వారికి రొక్కముగానిచ్చుట మానివేసి కావలసిన భోజనపదార్థము లను మేమే కొనియిచ్చు పద్ధతిని పెట్టితిని. ఆవఱకు నేను వారికి నెల కైదేసి రూపాయలచొప్పున నిచ్చినప్పుడు చాలకపోవుటకు కారణము

వస్తువుల నెక్కువవెలల కిచ్చుటమాత్రమే కాక తప్పుతూనికలు
చూచుట తప్పుకొలతలు కొలుచుట కూడనయియున్నది. వారి
తూచెడు తూనిక రాళ్ళను కొలిచెడు కొలపాత్రములను నే నారంభము
లోనే తెప్పించి పరీక్షించి చూచితిని. వీసెరాళ్ళును కుంచములును
సరిగానే యుండినను చిన్న గుండ్లును కొలపాత్రములును పిచ్చివిగా
నుండెను. ఏబులపు రాళ్ళైదు వేసినఁగాని వీసె తూగదు; తప్పులు
తొమ్మిది పోసినఁగాని కుంచము నిండదు. ఇటువంటి కార్యముల
యందు కనకరత్నము ప్రవీణురాలు; కృష్ణమూర్తి యంత సమర్థుఁడు
కాకపోయినను భార్య నడపునట్లు నడచువాఁడు. వీరివద్ద వస్తువులు
కొనుట మానివేయఁగానే కనకరత్నము నాయం దత్యంతాగ్రహము
గలదయి తోఁటలోఁ దాము కాపురముంచుట మా కేమో మహోప
కారమయినట్లుగా మేము తోఁటవిడిచి లేచిపోయెదమని నాభా
ర్యతోఁ జెప్పెను. తోఁటలోనుండి లేచిపోయెదరా యని నేను కృష్ణ
మూర్తి నడుగఁగా లేచిపోయెదమని యతఁడును జెప్పెను. ఎప్పుడు
లేచిపోయెదరని యడిగినప్పు డానెల కడపటనని యుత్తర మిచ్చెను.
అంచేత నేను మాపట్టణగృహములోనున్న నాపుస్తకములను
తెప్పించి వారున్న గదులలో నొకదానిలో పెట్టించుటకు నిశ్చయించి
యా నెలకడపట నొకపుస్తక మంజూషను దెప్పించి గదిలో పెట్టింప
నారంభింపఁగానే 'మేమెక్కడకుఁ బోయెదము? మమ్మూర్ఖులలో నెవ్వరు
చూచెదరు?' అని వా రంగలార్పు మొదలుపెట్టిరి. నేను తరువాత
నాపుస్తకములను పెట్టించుటకై తోఁటలోని మామేడయింటిని జేర్చి
యొక పెద్దయింటిని గట్టించితిని. కృతఘ్నులయినను నాభార్యయు
నేనును నిట్టివారియందు దయచూపుచునే యుంటిమి. నేనెక్కడకు
పోయినను నాభార్య నావెంటరాక నన్నెప్పుడును విడిచియుండెడిది
కాదు. కడసారి నేను కాకినాడకు వెళ్ళినప్పు డీకనకరత్నమునకు

పురుడు పోయుటకయి యామె నావెంటరాక నిలిచినది. పైని పేర్కొనఁబడిన యిరువురునుగాక మఱి నలుగు రప్పుడీ పవిత్రయువతీ రక్షణశాలలోఁ జేరిరి. వారిలో నింకొకరికి వివాహమయ్యెను. తక్కినవారు బిడ్డలనుగని చెప్పియుఁ జెప్పకయు పాఱిపోవుచువచ్చిరి. నాభార్య యవసానకాలమునం దొక బ్రాహ్మణ వితంతువు బిడ్డనుగని విడిచి పాఱిపోఁగా నాభార్య యాబిడ్డను పెంచుచుండెను.

వితంతు శరణాలయవిధులీక్రింద నుదాహరింపఁబడుచున్నవి.—

"శ్రీరాజమహేంద్రవరపుర విక్టోరియా హిందూవితంతు శరణాలము.

అనాథయువతుల యుపయోగార్థముగా రాజమహేంద్రవరమున వితంతుశరణాలయ మొకటి పెట్టఁబడియున్నది. నిరాధారలయియున్న యనాథకాంతల కష్టములను గొంతవఱకుతొలగించి, విద్యాదానమువలన వారిని సగౌరవజీవనమున కర్హురాండ్రనుగాఁ జేయుటీ యీశరణాలయముయొక్క ముఖోద్దేశ్యము. అందు నిమిత్తమయి ఇంగ్లీషు తెలుఁగు భాషలు నేర్పెడి పాఠశాల యొకటి స్థాపింపఁబడియున్నది. అందు కుట్టుపనికూడ నేర్పఁబడును.

1. మనలో స్త్రీలు కొందఱు కొంచెము విద్య రాఁగానే గర్వము కలవారయి పనిపాటు చేయుట తమ గౌరవమున కర్హమఁకాదని భావించి సోమరులయి చెడుచున్నారు? ఈవితంతు శరణాలయమునం దిటువంటి దురభిప్రాయము లెంతమాత్రమును బ్రోత్సాహ పఱుపఁబడవు. ఇందుఁ జేరినవా రందఱును పాటుపడుట యభ్యాసము చేసికొనవలెను. వారు వంతుల వరుసను వంటచేసి తక్కినవారికి వడ్డించుచుండవలెను. ఒకరు వంట చేయునప్పు డింకొకరు పైపనులను చేయుచుండవలెను. ఈప్రకారముగా వంటచేయుట, తెచ్చినపదార్థములఁ జాగ్రత్తచేయుట, పెచ్చముల లెక్క లుంచుట, చిల్లరపనులను చక్కబెట్టుట మొదలయినవి వంతులవరుసను జేయుచుండుటవలన, నెల్ల

వారును చదువును మాత్రమే కాక గృహకృత్యముల తీర్పును గూడ నేర్చుకొందురు. ఇందుఁ జేరినవారి వర్ణభేదమునకు భంగము గలుగ కుండ కాపాడుటకయి, ఆయావర్ణములవారికిఁ దగినట్లుగా వేఱు వేఱుగా వంటలు, భోజనములు చేసికొనుటకు స్థలము లేర్పఱుపఁబడియున్నవి. ఇందుండువారు పరిదినమును ఎవరి బట్టలు వా రుతుకుకొని యాఱి వేయుచు ఎవరి పక్కలు వారు వేసికొని తెల్లవాఱి యెత్తివేయుచు ఉండవలెను.

2. ఈశరణాలయమునం దున్నవారిలో నెవ్వరికయిన వ్యాధి వచ్చుట తటస్థించిన పక్షమున మందు లిచ్చుటకయి వైద్యుఁ డేర్పఱు పఁబడును గాని యందున్న వితంతువులే యుపచారములను పథ్యపాన ములను వంతులవరుసను జేయవలెను.

3. విద్యయం దాసక్తి గల బీదబాల వితంతువుల కీశరణాల యమునందు ధర్మార్థముగా అన్న వస్త్రాదులును పుస్తకములు మొద లయినవియు నిచ్చి విద్య చెప్పింపఁబడును. ఆఱు నెలల కొక పర్యా యము రెండేసి బట్ట లియ్యఁబడును.

4. ఈ వితంతు శరణాలయమునందుఁ జేరినవారు సత్ప్రవర్త నము కలవా రయి యుండవలెను. వారి నడతవిషయమయి తగినంత శ్రద్ధ చేయఁబడును. ఇం దుండువారిలో నెవ్వరయిన కలహశీల లయి తఱుచుగా నితర తరుణులతో తగవులాడుచున్నను, శరణాలయ విధు లను మీఱి ప్రవర్తించుచున్నను సత్ప్రవర్తనము గలవారు కాకపో యినను, పాఠములను జదువక తరుచుగా నశ్రద్ధ చేయుచున్నను, అట్టి వారు వితంతు శరణాలయమునుండి పంపివేయఁబడుదురు.

5. ఎల్లవారును తెల్లవాఱు జామున నైదు గంటలకు తప్పక నిద్రనుండి లేవవలయును. ఏడు గంటలలోపల దంతధావనస్నానాదిక మును పాఠచిపనులను, ప్రార్థనమును ముగించి చదువుకొనుటకు సిద్ధ

ముగా నుండవలెను. ప్రాతఃకాలమున 6 1/2 గంటలకును సాయంకాల మున 4 1/2 గంటలకును, శరణాలయమునుండి సూపరింటెండెంటు వెంట ఆనందాశ్రమమునకు ప్రార్థనకు పోవలెను సోమవారము మొదలుకొని శుక్రివారమువఱకును ప్రతిదినమును ఏడు గంటలు మొదలుకొని యెనిమిది గంటలవఱకును పాఠములను జదువుకొనవలె ను. ఎనిమిది గంటలు మొదలుకొని పది గంటల లోపల వంట, భోజ నము, మొదలయిన పనులు చేసికొని పాఠశాలకుఁ బోవుటకు సంసిద్ధు రాండ్రయి యుండవలెను. భోజనవిషయమున నెవ్వరికిని ఆవశ్యకప దార్థములే కాని భోగములు జరుపఁబడవు. శరణాలయములోనున్నం తకాల మెవ్వరును మాంసాహారమును తినఁగూడదు. పది గంటలన్నర మొదలుకొని యొంటిగంటవఱకును శరణాలయములోనే స్థాపింపఁబడి యున్న పాఠశాలకుఁ బోయి చదువుకొనవలెను. ఒంటిగంటకును రెండు గంటలకును మధ్య మధ్యాహ్న భోజనము చేయవలెను. రెండు గంటలు మొదలుకొని నాలుగు గంటలన్నర వఱకును మరలఁ బాఠశాలకుఁ బోయి చదువుకోవలెను. నాలుగుగంటలనర మొదలుకొని యైదుగంటలవఱకును ఆనందాశ్రమములో ప్రార్థనచేసికొని, పిమ్మటపు స్తకములను వార్తాపత్రికలను జదువుటలోఁగాని బ్యాడ్ మింటను మొదలయిన యాటలాడుటలోఁగాని వ్యాయామము చేయుటలోగాని సూపరింటెండెంటు వెంటనో వేఱొకపెద్దవారివెంటనో తోఁటలో తిరిగి కాని విశ్రాంతి ననుభవించుటలోఁ గాని కాలము గడుపవచ్చును. రాత్రి యాఱుగంటలు మొదలుకొని యేడుగంటలనర లోపల వంట చేసికొని భోజనములుచేసి మఱునాటి పాఠములను జదువుకొనుటకు సంసిద్ధురాండ్రయి యుండవలెను. ఏడుగంటలనర మొదలుకొని తొమ్మిది గంటలవరకును దీపముల వెలుతురున మఱునాటిపాఠము లను జదువుకొనవలెను. రాత్రి తొమ్మిదిగంటలనరకు నిద్రకు పోవ

చ్చును శనివారమునాఁడు ప్రాతఃకాలకృత్యములను యథాపరిపాటిగా తీర్చుకొన్నతరువాత ఏడుగంటలు మొదలుకొని తొమ్మిదిగంటల లోపల తలంటిపోసికోవలెను. అటుతరువాత పదిగంటలనర లోపల వంట, భోజనము మొదలయినవి ముగింపవలెను. రెండుగంటలు మొదలుకొని నాలుగుగంటల లోపల పాఠములను ఇతరగ్రంథములను జదువుకొనవలెను. ఆదివారమునాఁడు ప్రాతఃకాలమున 7 గంటలు మొదలు 8 గంటలవఱకును ప్రార్థనకు వచ్చి, ధర్మోపదేశమును విని, తక్కినకాలములో ఇష్టమువచ్చిన రీతిని యుక్తమార్గమున విశ్రాంతి ననుభవింపవచ్చును.

6. వితంతు శరణాలయములోనివారు పయివారితో మాటలాడఁదలఁచుకొన్నను ఇతరవ్యవహారములు జరపఁ దలఁచుకొన్నను పయివారి కుత్తరములు వ్రాయఁ దలఁచుకొన్నను సూపరెంటెండెంటు సెలవునుపొంది చేయవలెను. అనవశ్యకమని తోఁచినయెడల సూపరింటెండెంటు ఇతరులతో మాటాడునప్పుడు తాను దగ్గఱ నుండవలెను. శరణాలయములోనివారు వ్రాసెడి యుత్తరములనుగాని వారికివచ్చెడు యుత్తరములనుగానిసూపరింటెండెంటు విప్పించిచదివిచూడవచ్చును. అట్టియుత్తరములలో వాని నడతనుగాని న్యాయబుద్ధిని గాని సందేహించుట కవకాశ మున్నయెడల, అట్టియుత్తరమును నెంటనే ప్రైసిడెంటుగారికి పంపి వారి యుత్తరవుప్రకారము చేయవలెను. ఆయన అట్టినడత విశేషమైనది కాదని తలఁచిన యెడల, మందలించి మొదటి తప్పిదముకింద క్షమించవచ్చును.

7. వితంతు శరణాయమందున్నవాఁడు తనుకుఁ గావలసిన వస్తువులను సూపరింటెండెంటుద్వారా తెప్పించుకొనవలయునే కాని స్వయముగాఁ గాని సేవకులవల్లఁగాని తెప్పించుకొనఁగూడదు. వాఁడు

శరణాలయముతో జేరిన సేవకులతో నే విధమైన సంబంధమును పెట్టుకొనఁగూడదు.

8. పెండ్లియైనవారిని గాని కానివారిని గాని వితంతువులను గాని వారి సంరక్షకులు బోర్డింగు స్టూడెంట్లను గా నుంచఁ గోరిన యెడల, భోజనములకును ఇతర వ్యయములకును గావలసిన సొమ్మిచ్చు పద్ధతినిఁబట్టి అట్టివారు వితంతు శరణాలయములో చేర్చుకొనఁబడుదురు. అట్టి విద్యార్థినులు వేసవికాలపు సెలవులలో తమయిండ్లకు పోవచ్చును. అట్టివారి సంరక్షకులు సూపరింటెండెంటు సెలవును పొంది యప్పుడప్పుడు వచ్చి తమ బాలికలతో మాట్లాడి పోవచ్చును. బోర్డింగు విద్యార్థినులు శరణాలయనిబంధనల కన్నిటికి లోఁబడి యుండి ఇతరులు వంట మొదలయినవి చేసికొనెడు సమయములో తమకాలమును పాఠములనో గ్రంథములనో చదువుకొనుటలో వినియోగపఱుపవలెను.

9. వితంతు శరణాలయములోనివారు తమ వ్యాయామమున కయి యేర్పాటు చేయఁబడిన స్థలమునందును వేళయందును తప్ప, తక్కిన స్థలములయందును, వేళలయందును ఆటలాడుకొనఁగూడదు.

10. వితంతు శరణాలయములో నుండువారందఱును సూపరింటెండెంటుగారి యుత్తరువులకు లోఁబడి ప్రవర్తింపవలెను. సూపరింటెండెంటుగారి యుత్తరువునకు వ్యతిరిక్తముగా ప్రవర్తించినను, వారిని తిరస్కరించినను, నిందించినను, అట్టివారు ప్రెసిడెంటుగారి యుత్తరువు మీఁద వితంతు శరణాలయమునుండి వెడలఁగొట్టఁబడుదురు. అట్టివారు వితంతు శరణాలయముతో జేరిన పాఠశాలయందుఁ జదువుకొనుటకు సహితము మఱ్ఱాంధ్రు కారు. సూపరింటెండెంటుగారిచ్చెడు యుత్తరువులలోఁగాని, వారు చేసెడి యాదరణలోఁ గాని, లోప మున్నట్లు శరణాలయములో నున్నవారికి తోచినయెడల, అట్టి

లోపములను వారితమూలముగా పెరిసిడెంటుగారికి తెలుపవలెను. పెరిసిడెంటుగారు విమర్శించి స్వయముగాఁ గాని, కమిటీవారితో ఆలోచించి గాని, తీర్మానము చేయువఱకును సూపరింటెండెంటుగారిచ్చిన యట్టి యుత్తరువునకు లోఁబడియే పరివర్తింపవలెను గాని, వ్యతిరేకించి నడుచుట గాని, మఱి యేవిధమైన యనాదరణను జూపుట గాని చేయఁగూడదు.

11. సత్పరివర్తన విషయములోను, శుచిత్వ విషయములోను తప్ప నితర విషయములలో నధికారమును జూపక సూపరింటెండెంటుగారు వితంతు శరణాలయములోనివారి స్వమతాచారములను కులాచారములను మన్నింపవలెను.

12. తమభార్యలతోఁ గలిసి చూడవచ్చెడు తగుమనుష్యులను, ఇతర స్థలములనుండి వచ్చి చూడఁ గోరెడు పెద్ద మనుష్యులను తప్ప, నితరుల నెవ్వరిని వితంతు శరణాలయములోనికి రానియ్యఁ గూడదు.

వితంతు శరణాలయమునందుఁ గొత్తగాఁ జేరఁ దలఁచుకొన్నవారు రావుబహదూరు కందుకూరి వీరేశలింగము పంతులుగారికి వ్రాసికాని, వారితో స్వయముగా మాటాడికాని చేరవచ్చును."

శ్రీముులుకుట్ల అచ్యుత రామయ్యగారు దయాపూర్వకముగాఁ గట్టించి యిచ్చిన కొత్త వితంతు శరణాలయమునందు గృహప్రవేశోత్సవము 1908-వ సంవత్సరము నవంబరునెల 15-వ తేదీని జరిగినది. అప్పుడు పట్టణములోనివా రనేకులు దయచేసిరి. ఆసమయమునందు నేను చదివినదాని నిందుకిందఁ బొందుపఱుచుచున్నాను.—

రాజమహేంద్రపుర వితంతు శరణాలయ నూతన గృహప్రవేశము.

సర్వకారుణ్యుఁడవును, సర్వశుభ ప్రదాతవును, సర్వనియామకుఁడవును, అయిన యోపరమేశ్వరా! నీకు హృదయ పూర్వకములైన నావందన సహస్రములను సమర్పించుచున్నాను. ఈదీనుని కరు

ణించి యాదరపూర్వకముగా నంగీకరింపుము. లోకములో సమస్త సత్కార్యములును సమస్త ధర్మములును నీకు ప్రీతికరము లయి నీయనుగ్రహవిశేషముచేత సదా వర్ధిల్లుచున్నవి. అట్టి సత్కార్యములకు విఘ్నములను విధూతములను గలిగించుట కయి యెంతటి బల వంతు లెంతమంది యెన్ని ప్రయత్నములు చేసినను తుదకా నరకోట కముల కృషి యంతయు విఫలమయి నీ బలముచేత సత్కార్యములే సఫలములయి లోకమున కనంతఫలదాయకము లయి సుఖాభివృద్ధి కరము లగును. నీవు సకలార్తిహారుఁడవు; ఆర్తజనరక్షణ పరాయణుఁడవు. ఈదేశమునందుఁ జిరకాలాగతమైన దురాచార బలముచేత సామాన్యముగా స్త్రీలును ముఖ్యముగా బాలవితంతువులును దుస్థితి యందుండి భయార్తరాంద్రయి యభయము ప్రసాదింప నిన్ను దీన ముగా వేఁడుచున్నారు. వారి మొఱ్ఱ లాలకించి యనేక సజ్జన హృద యములను కరఁగించి యనాథకాంతల సంతాపములను దొలఁగించుట కయి వానిని బ్రేరేచుచున్నావు. ఈ సాయంకాలము గృహ ప్రవేశ ము జరుపుచున్న యీ వితంతు శరణాలయము నీ ప్రేరణమును నీ యార్తరక్షణపరత్వమును సహస్ర ముఖముల ఘోషించు చున్నది. విద్యయందును బుద్ధియందును ధనమునందును బలముసందును దరి ద్రుఁడ నయి యున్న నావంటి యనామకుఁడు తలపెట్టిన యీకార్య మునకు వేలకొలఁది రూప్యములను వ్యయపఱచి యొక మహానుభావుఁడు గృహమును కట్టించి యిచ్చుటయు, ఇంకొక మహానుభావుఁడు సంవ త్సరమున కంతకు పట్టిన వ్యయముల నన్నిటిని భరింప నయాచితము గాఁ బూనుకొనుటయు నీనిర్హేతుక జాయమానకటాక్ష విశేషము చేతను ప్రేరణముచేతను గాక మఱి దేనివలన సంప్రాప్తము లయ్యె ను? అనాథజనార్తిహార మయిన యీ వితంతు శరణాలయము నెట్లు వృద్ధిలోనికిఁ దేవలయునో, యెట్లు నిరంతరాయముగా కొనసాగింప

వలయునో, సర్వజ్ఞుఁడ వయిన నీవే యెఱుఁగుదువు. ఓ భక్తజనాభీష్ట ప్రదాయకా! పరోపకారపారీణులను బంపి పని చేయించియు, దీనజన శోక నివారణాయత్తచిత్తులను ప్రేరేచి ధనదానము చేయించియు, ఈవితంతు శరణాలయము దినదినాభివృద్ధి నొంది శుభదాయక మగు నట్లు కరుణింతువు గాక!

ఓ సోదరీసోదర రత్నములారా! మీ రందఱును నాయాహ్వానము నంగీకరించి యీగృహప్రవేశోత్సవమునకు దయచేసి నన్ను గౌరవించినందునకు మీకు కృతజ్ఞతాపూర్వకములైన వందనములు చేయుచున్నాను. ఆహ్వానపత్రిక నా పేరిటఁ బంపఁ బడినను, దీనినిబంపు టకు నాకెంత యధికారమున్నదో యంతయధికారముమీకునుగలదు. ఈ యుత్సవము మనయంతటిదిగాని నాదిమాత్రమే కాదు. ఈ గృహ మును మన కిచ్చి యీసమావేశ సంతోషమును గలిగించినవారు బ్రిహ్మశ్రీ మహారాజశ్రీ ములుకుట్ల అచ్యుత రామయ్యగారు. కాఁబట్టి మొట్టమొదటఁ గృతజ్ఞతాసూచకములైన వందనములను మనమాయ నకు సమర్పింపవలసియున్నది. ఇట్లు వేలకొలఁది రూపాయలను గవ్వల వలె వ్యయపెట్టి పురుషుల యర్ధాంగులనఁదగిన యగతికలైన యబలల దురవస్థను నివారించుటకయి పరోపకారబుద్ధితో నీగృహములను గట్టిం చియిచ్చిన యచ్యుత రామయ్య గారికి వందనము లర్పించుటలో మీరందఱును సంతోషపూర్వకముగా నాతోఁ జేరుదు రని నమ్మి చున్నాను. సజ్జన సౌఖ్యసంధాయకుఁడైన పరమేశ్వరుఁ డీయుదార పురుషునకు దీర్ఘాయు రారోగ్యైశ్వర్యములను బ్రసాదించును గాక! భరతవర్షీయ దీనానాథ కాంతాజన దుర్దశా నివారణార్థమైన మన యీ యుద్యమములోఁ నీశ్వరుని సాహాయ్యము మొదటినుండియు స్పష్ట ముగాఁ గానవచ్చుచున్నది. 1905- వ సంవత్సరారంభమునందు నేను చెన్నపురిని విడిచి స్వస్థల మయిన యీ రాజమహేంద్రవరమునకు

మరల వచ్చి యిచ్చటి మిత్రులసాహాయ్యముచేత నొక వితంతు శర
ణాలయమును తత్సంబంధమున నొక బాలికా పాఠశాలను స్థాపింప
పనిచేయ నుద్యమించి పట్టణముఁగోని మాగృహమునందే బాలికల
కొఱకొక మధ్యమపాఠశాలను బెట్టి యం దింగ్లీషు సహితము నేర్పింప
నేర్పాటు చేసితిని. ఆ బాలికాపాఠశాల నెప్పటికైన నున్నత పాఠశా
లనుగాఁ జేయవలెనని సంకల్పించుకొని యుంటిని. ఈరీతిగా బాలికా
పాఠశాలను సంవత్సరకాలము నడుపునప్పటికిఁ గొందఱు బాలవితం
తువులు చేయుటయే కాక బాలికల సంఖ్యయు హెచ్చయ్యెను. కాని
పది పండ్రెండు సంవత్సరముల యీపు రాఁగానే పయి తరగతుల
బాలికలను తల్లిదండ్రులు పాఠశాలను మాన్పించుచు వచ్చుట తటు
స్థించినందున నున్నత పాఠశాలా విషయమైన నాసంకల్పమునకువికల్ప
ము కలుగునేమో యని నేను భయపడఁ జొచ్చితిని. వితంతు శరణా
లయములో బాలవితంతువులవలనను, అగతిక బాల రక్షణశాలను
స్థాపించినయెడల నందని బాలికలవలనను మాత్రమే స్త్రీల యున్నత
పాఠశాల సాధ్యమగు నని నాకు తోఁచినది. అంతటఁ గొందఱు
మిత్రుల ప్రేరణముచేత వితంతు శరణాలయము నిమిత్తమును స్థాపింప
నుద్దేశించుకొన్న యగతిక బాల రక్షణశాల నిమిత్తమును పట్టణ
సమీపమున నొక విశాలస్థలమును సంపాదింప వలెనని నాకీశ్వరుఁడు
బుద్ధి పుట్టించెను. అందునిమిత్తమయి కృషి చేయగా శీఘ్రకాలము
లోనే నాకీతోఁట లభించెను. అప్పటికి నేను అర్బత్తు నట్టుకంపెనీ
వారివద్ద రెండువేల రూపాయలు నిలువ చేసి యుంటిని. ఈతోఁటను
కొనుట నిమిత్తమయి యీ రెండువేల రూపాయలను దెప్పించితిని.
ఇట్లు జరిగిన యల్పకాలములోనే యీకంపెనీ దివాలా తీసినట్లు వార్తా
పత్రికలయందుఁ బ్రకటింపఁబడెను. ఈసొమ్ము పోకుండఁ గాపాడినది
యీశ్వర సాహాయ్యము గాక మఱి యేమని చెప్పవచ్చును? ఈ పని

కోశ్వరుఁడు తోడుపడుచున్నందున కింకొకచిన్ననిదర్శనమును జెప్పెదను. ఈతోఁటను గొన్నతరువాత శీఘ్రకాలములోనే యావఱకు శిథిలమై పడిపోయియున్న చిన్నయింటిని బాగుచేయించి యందు పరివేశించి తోఁటను వృద్ధిచేయు మార్గము నాలోచింప నారంభించితిని. ఇంకొక నుయ్యి యున్నఁ గాని తోఁట వృద్ధి కాఁజాలదని భావించి, కొత్త నూతి నొకదానిని ద్రవ్వింప నిశ్చయించుకొంటిని గాని వేయి రూపాయలకంటె నెక్కువగాఁ గావలసియుండు ననుకొన్న మొత్తములో నావద్ద నప్పుడు నూఱు రూపాయలకంటె నెక్కువగా లేవు. అయినను నేను వెనుకదీయక తక్కిన రూపాయ లెక్కడ నైనను బదులు చేయువచ్చునన్న ధైర్యముతో నూయి త్రవ్వింప నారంభించి మట్టిపని చేయించుచుంటిని. ఇంతలో నాకస్మికముగా నిఁగ్లండులో మిస్. మ్యానింగు గారి మరణ శాసన నిర్వాహకుల వద్దనుండి నా కొక లేఖ వచ్చెను. ఆ లేఖను విప్పి చదువఁగా నందు మృతి నొందునప్పుడు మిస్. మ్యానింగుగారు తమ మరణశాసనములో నాకేఁబది పౌను లియ్యవలసినదని వ్రాసినట్టును అక్కడి వ్యయములు మొదలైనవి పోఁగా మిగిలిన సొమ్మును నాకిచ్చునట్లు చెన్నపురిలోని తమ ప్రతినిధికి వ్రాసినట్టును వ్రాయఁబడి యుండెను. ఈలేఖ చేరిన వారము దినములలోపలనే బిస్సీ కంపెనీవారు నా కాఱువందల యెనుబది రూపాయలను బంపిరి. ఎన్నఁడో కొన్నిసంవత్సరముల క్రిందట ననొక్కసారి చెన్నపట్టణములోఁ జూడఁ దటస్థించిన వృద్ధురాలైన మిస్. మ్యానింగెక్కడ? ఇంగ్లండులో తాను మృతి నొందునప్పుడు నన్ను మఱచిపోక యేఁబది పౌనులు నాకిమ్మని మరణశాసనములో వ్రాయు టెక్కడ? ఇది యంతయు నీశ్వరప్రేరణమని గాక మఱి యేమని యూహింపశక్య మగును? ఈశ్వరానుగ్రహమువలన నూయియు నే ననుకొన్నంతలోఁతు త్రవ్వనక్కఱలేక పయినే శుద్ధమధురజలము పడి యెనిమిదివందల రూపాయలతోనే ముగిసెను.

నాశిష్యులును మిత్రులును మొదటినుండియు నాయెడల సద భిప్రాయము గలవారును నైన బ్రహ్మశ్రీ ములుకుట్ల అచ్యుత రామ య్యగారు నన్నుఁ జూచుటకై యీతోఁటకు వచ్చినప్పుడు వితంతు శరణాలయమును, అనాథబాల రక్షణశాలయుఁ గట్టించు విషయమ యి ప్రస్తావన రాఁగా వారు తత్క్షణమే తాము కట్టించి యిచ్చెద మని చెప్పి తమ వాగ్దానమును చెల్లించుకొనిరి. ఈయనమనస్సునం దుఁ జొచ్చి యీయన నీసత్కారమునఁ బురికొల్పినదియు నీశ్వరుఁడే యనుటకు సందేహము లేదు. ఇంక నెందఱిని ప్రేరించి యీశ్వరుఁ డీ సదుద్యమమును స్థిరపఱుపనున్నాఁడో యెవ్వరికిఁగాదురు? ఇప్ప టికి భగవదనుగ్రహమువలన వాసగృహ మేర్పడినది? ఇఁక వితంతు శరణాలయాదులను శాశ్వతముగా జరుపుటకు ధనమును, పనిచేయుట కు మనుష్యులను గావలసియున్నారు. ఈకొఱఁతలనుగూడ నత్యల్ప కాలములోనే యీశ్వరుఁడు తప్పక పూరించునని నాకు సంపూర్ణ విశ్వాసము గలదు. బీదవాఁడ నైన నేను పూనిన యీఘనకార్యము నెఱవేఱకపోవునేమో యన్న భయము నా కణుమాత్రమును లేదు. సర్వశక్తుఁ డయిన యీశ్వరుఁడే చేయూఁత యిచ్చి నడపుచుండఁగా నేల నెఱవేఱకపోవును? ఈ సందర్భమున నొక్క పుణ్యపురుషుని నిందుఁ బేర్కొననలసియున్నది. ఆయన శ్రీ పిఠాపురపు జమీందా రుగారు. నేను మొదటనుండియు దరిద్రుఁడనే; ఆపయిని నాకున్న చిన్నసొత్తును వితంతు శరణాలయమున కిచ్చివేయుటచేత నే నిప్పుడు మఱింత దరిద్రుఁడ నయినాను. నావద్దనున్న రొక్కము నంతను హిత కారిణీ సమాజమున కిచ్చివేసినప్పుడు కావలసినయెడల దానిలోనుండి వడ్డి యిచ్చి బదులు పుచ్చుకోవచ్చునని తలఁచి నా సొంతమున కే మియు నుంచుకొనకపోతిని. ఇచ్చినతరువాత నాపుస్తకములను సంపు టములనుగా మరల నచ్చువేయింపవలసిన యావశ్యకము తటస్థిం

చెను. అప్పుడు హితకారిణీ సమాజమున కిచ్చినసొమ్ములోనుండి వచ్చిన సొమ్ము పుచ్చుకొన చూడగా, ఇండ్లు మొదలైన స్థిరవసతిని తాకట్టు పెట్టినగాని సమాజనిధిలోనుండి బదుల్ఖియ్యగూడ దని రాజశాసనమున్నట్టు తెలియవచ్చినది. ఇప్పుడు నాదియని చెప్పు కొనదగిన స్థిరవసతి నా కేమియులేదు. నేనిట్టిదుర్దశలో నున్నట్టు విని శ్రీరాజావారు పుస్తకముద్రణము నిత్తము నాకు పండ్రెండువందల రూపాయలిచ్చి నన్ను నాకష్టములనుండి విముక్తునిఁ జేయనను గ్రహించునట్టు వారియాంతరంగిక కార్యదర్శిగారు నాచేర వ్రాసిరి. నేను శ్రీరాజావారియెడల మిక్కిలి కృతజ్ఞత గలవాడనయినను, వారు నాయెడలఁ జూపినయవ్యాజ దయకు మిక్కిలి యానం దించినవాఁడ నయినను నాసొంతముసకయి యితరుల వద్దనుండి సొమ్ము పుచ్చుకోఁగూడ దన్న దురభిమానముచేత నేనా మొత్తము నంగీకరించుటకు సంశయించు చుంటిని. శ్రీరాజావారు నాయ భిప్రాయము నెఱిఁగి యామొత్తమును వితంతు శరణాలయ వ్యయ ముల క్రిందఁ గైకొనవలసినదని వ్రాయించి యున్నారు. వితంతు శరణాలయముక్రిందను తోఁట మొదలైనవాని క్రిందను నెలకు దాదాపుగా నిన్నూఱు రూపాయలు వ్యయమగుచున్నవి. ఈప్రకా రముగాఁ దమ సహజౌదార్యముతో నయాచితముగాఁ దమంత తాము యుక్తసమయములో వితంతుశరణాలయమునకు తోడు చూపిన శ్రీ రాజావారికి మన మందఱమునుఁ గృతజ్ఞతాభి వ్యంజక వందనములను సమర్పింతము. మొదటినుండియు నాయం దవ్యాజ ప్రేమమును గౌరవమును గనఁబఱుచుచు సర్వవిధముల నాయుద్య మములకుఁ దోడుపడుచున్న శ్రీరాజావారి ఋణమును దీర్చుకొను టకు నే నెన్నఁడును శక్తుఁడనుగాను. వారి నీశ్వరుఁడు దీర్ఘా యు రారోగ్యైశ్వర్యములనుగాఁ జేయును గాక!

ధర్మము తనతో నారంభము కావలెనను న్యాయమును బట్టి మొదట నేను జేయఁగలిగినది చేసి పిదప ధర్మమునిమిత్త మితరులనఁ బ్రార్థింపవలయునని యింతవఱకు నుపేక్షచేసితిని. అత్యల్పమే యైనను నేను జేయఁగలిగినది చేసితినిగాన నే నీకమున్ము మన హితకారిణీ సమాజము పక్షమున ధన సాహాయ్యము నిమిత్తము దేశాభిమాన మానీయుల కందఱికిని శీఘ్రకాలములోనే విజ్ఞాపన పత్రికలను బంపఁ బ్రియత్నించెదను. ఈశ్వరానుగ్రహమువలన ధన సాహాయ్యమునకు లోపముండదని దృఢముగా నమ్మచున్నాను.

ఇప్పుడు ముఖ్యముగాఁ గావలసినది మనుష్యసాహాయ్యము. స్వార్థపరిత్యాగమును జూపుచు పరోపకారార్థముగా స్వజీవితమును ధారపోయఁ గంకణము గట్టుకొను మనుష్యబలము కార్యనిర్వాహణమున కవశ్యముగాఁ గావలసియున్నది. అట్టికార్యపరులనుగూడ యుక్తసమ యమునందు తప్పక ఈశ్వరుఁడు పంపుననుటకు సందేహము లేదు. ముందెప్పుడో పంపుననేల? ఇప్పుడే పంప నారంభించి యున్నాఁడు. ఇప్పుడీ వితంతు శరణాలయములోనే యుండి దానియభివృద్ధి నిమిత్తమైతమశరీరములనుధారవోయుదీక్షవహించినయొకరిద్దఱుపరోపకా రపారీణులగు యువతులనుగూర్చియించుకమ-చ్చటించెదను. వారిలోఁ బ్రథమగణ్యురాలు శ్రీమతి కనపర్తి సుందరమ్మ. ఈమె వయస్సు చేత చిన్నదే యైనను బుద్ధిచేత చిన్నదికాదు. ఈమె కీశ్వరభక్తియుఁ బరోపకారచింతయు విశేషముగాఁ గలవు. ఈమె విద్యయం దత్యం తాసక్తియుఁ దెలివితేటలునుజూచుకుఁ దనమును గలదియయియున్నది. ఇట్టి యీమె వితంతుశరణాలయములోఁ బనిచేయుచుఁ దనజీవితమును దనతోడి యనాథకాంతల యభివృద్ధి నిమిత్తము ధారపోసి పరోప కార కృత్యములయందుఁ గడప నీశ్వర సన్నిధానమునందు దీక్షవ హించియున్నది. భక్తాభీష్ట ప్రదాతయైన పరమేశ్వరుఁడీమె కాయు

రారోగ్యభాగ్యమును బ్రసాదించి సత్కార్యాచరణమునందుఁ దగి
నట్టి యుత్సాహమును ధైర్యమును బూనికను కరుణించును గాక!
ఈమె కిప్పుడు లోకానుభవ మంతగా లేకపోయినను గాలక్రమమున
ననుభవజ్ఞురా లయి కార్యనిర్వాహణమునందు సమర్థురా లగుననుటకు
సందేహ ముండదు. ఈశరణాలయమునందున్నవా రందఱును నాకుఁ
బుత్రికలే యైనను గుణసంపత్తిచేతను బరోపకారపరత్వముచేతను
నాకీమె యీశ్వరదత్తయైన ప్రియపుత్రికయైనట్లు భావించుచున్నాను.
ఈమె తండ్రియైన యోగానందముగారు నాకు బాల్యమిత్రుఁడు;
పాఠశాలయందుఁ జనువ్రుకొనుచుండి నేను "రసికజనమనోరంజనము"
ను రచించుచుండినప్పు డతఁడు దాని శుద్ధప్రతిని వ్రాసెను; మొదటి
రెండు వితంతువివాహములును జరిగినపిమ్మట శంకరాచార్య స్వాము
లవారి బహిష్కార పత్రికలు జయటుఁజేసి యెల్లవారిని భయపెట్టి
మరల వివాహములు జరుగుట దుర్ఘటమని ప్రోఁపఁజేసిన కాలములో
మూఁడవ వివాహమున కీయఁదగు నీయన మిత్రుఁడగు మనోహర
ముపంతులుగారును నాకెంతో సాయము చేసిరి. ఇట్టి నాబాల్యస్నేహి
తుని పుత్రిక యగుటచేతఁ గూడ నాకీమె మఱింత యాదరణపాత్రు
రా లగుచున్నది. ఇట్టి యీమెకు సహాయురా లయి శ్రీమతి
కారుమూరి మల్లమ్మ వితంతు శరణాలయాభివృద్ధి కయి పని చేయఁ
బ్రతిజ్ఞ చేకొనియున్నది. ప్రస్తుత మీ యిరువురను వితంతు
శరణాలయభారనిర్వాహణమున కీయీశ్వరుఁడు ప్రసాదించినట్లు
తోఁచుచున్నది. ఈ యిరువుర చిత్తవృత్తులును సదా సత్కార్య
పరాయత్తము లగునట్లు పరమపిత ప్రసాదించును గాక! సత్కార్య
నిర్వాహణమున కిప్పుడు స్త్రీలు పూనుకొనుచున్నారు గనుక కార్యము
జయప్రదముగా సాగఁగలదని నిశ్చయముగఁ జెప్పవచ్చును. స్త్రీలు
పూనుకొని తోడుపడినం గాని యేసాంఘికసంస్కారమును సంపూ

ర్ణవిజయము నొందనేరదు. స్త్రీలు పూనుకొన్న యీ మహా కార్యము సాఫల్యము నొందక మానదు. స్త్రీలప్రతిజ్ఞలయం దంత కంతకు నాకు విశ్వాస మెట్లు హెచ్చుచున్నదో యట్లే యిప్పుడిప్పుడు నా కంతకంతకు మనయాంవనపురుషుల ప్రతిజ్ఞలయందు విశ్వాసము తగ్గుచున్నది. కొందఱు జుట్లును బొట్లును తీసివేసినంతమాత్రమునన్నే తాముషులమైతిమనుకొనిసత్కార్యాచరణమును సరకుకొనకున్నారు. కొందఱు భోజవములును బోడితలలుసూత్రమే పరిధానములనుకొనిలో కోపకారచింతనుదూరముచేయుచున్నారు. ఇట్టి బుద్ధిమంతులు బాహ్య వేషములకంటె మన స్సౌందర్య మధికమైనదిగా నెఱిఁగి సత్కార్యదుల యం దధికగౌరవమును జూప నేర్చుకొందురుగాక! పరార్థపరత్వమున కయి స్వార్థపరత్వమును త్యజింప నభ్యసింతురు గాక!

నాకాల మీతయు నించుమించుగా గడచిపోయినది. నే నిం ధనార్జనపరత్వమునువీడి నాయాయుశ్శేషమును స్త్రీజనాభివృద్ధి నిమిత్త మయి వినియోగింప నిశ్చయించుకొన్నాఁడను. పితంతు శరణాలయ ములో విద్యనేర్పు పురుషులు తగిన స్త్రీలు దొరకువఱకును వృద్ధు లుగా నుంఘట యావశ్యక మగుటచేత నావృద్ధత్వయోగ్యతనుబట్టి విద్యాదాన విషయమున నాకు శక్తియున్నంతవఱకుఁ బనిచేయఁ గృత నిశ్చయుఁడనై యున్నాను. నాకృషివలన నొక్క-స్త్రీయైనను బరోప కార పారీణురాలును విద్యావతియు నైన పక్షమున నాజన్మము సార్థక మయినట్లు భావించుకొనెదను. ఈశ్వరుఁడు నాయభిమతమును సిద్ధింపఁ జేయునుగాక!

అనుష్ఠానిక బ్రాహ్మలలో నొక్కఁడయిన కారుమూరి కామరాజుగారు రోగపడి యిక్క-డనుండి గంజాము మండలములోని శ్రీకాకుళమునకుఁ బోయి దేశిరాజు పెదబాపయ్యగారివలెనే యక్కడ నకాలమరణము నొందెను. అనంతర మాయనభార్యయైన మల్లమ్మ

వితంతుశరణాలయములోఁ జేరి దాని యభివృద్ధి కయి తన జీవిత కాలము గడపవలెనన్న మహోత్సాహముతో నుండి 1909-వ సంవత్సరమున నేను బెంగుళూరిలో నుండినప్పుడు కాలధర్మము నొందెను.

1908-వ సంవత్సరమునందు దొరతనమువారు నన్ను 1873-వ సంవత్సరము 3-వ సంఖ్య రాజశాసనానుసారము గా వివాహములు జరుపుటకు గోదావరి మండలమునకు <u>వివాహలేఖ్యాధికారిగా (Registrar of Marriages)</u> నియమించిరి. ఆ సంవత్సరమునందు పూర్వోక్తశాసనానుసారముగా నాయెదుట జరగవలసిన మొదటి వివాహము శ్రీయుత కామరాజు హనుమంతరావుగారి దయి యుండవలసినది. నేను ప్రతిక్రియానుగాఁ జూచుచున్న శ్రీమతి కనపర్తి సుందరమ్మ తానుగూడ బ్రాహ్మసామాజికురాలయి నాతోఁగలసిపని చేయుటకును తా ననుష్ఠానిక బ్రాహ్మని వివాహము చేసికొనుటకును సమ్మతిపడెను. పరస్పరానుమతిపైని శ్రీమతి సుందరమ్మకును శ్రీయుత హనుమంతరావుగారికిని వివాహము నిశ్చయింపఁ బడెను. వివాహ దినముకూడ నిర్ణయింపఁ బడెను. ఈ వివాహముతోఁగలిపి నాచేఁ బోషింపఁబడి మాయింటనున్న చిరంజీవి ప్రలవర్తి వేంకటసుబ్బారావు వివాహముకూడ చేయుట కేర్పాటు చేసితిని. అన్నియు సిద్ధమయిన తరువాత హనుమంతరావుగారు వివాహదినమున స్త్రీపురుషులందఱును మాలవానితోఁగలసి భోజనముచేయవలెనని పట్టుపట్టెను. అట్లు చేయుటకు నాభార్య మొదలయినవా రొప్పుకొనలేదు. స్త్రీలను వదలిపెట్టవలసిన దనియు మఱి యొకదినమున పంచమునితోఁ గలిసి మన మందఱమును భోజనముచేయుదుమనియు నేను బహువిధములఁ జెప్పితిని గాని వారామాట లాయన యంగీకరింపలేదు. అందుచేత సిద్ధమయిన వివాహ మప్పటి కాగిపోవలసివచ్చినది. కొత్త వైష్ణవునకు నామములు మెం డన్నట్లు నూతన బ్రాహ్మధర్మస్వీకర్తకును బాహ్య

చారములయుండుఁ బట్టుదల యెక్కువగా నుండును. అంతే కాక యీ యున దేశీయస్వపరిపాలన పక్షావలంబుఁడయి బోధనాభ్యసఁ పాఠశాలనుండితీసివేయఁబడినవాఁడు; దొరతనమువారిపాఠశాలలలోఁ గాని పనియియ్యఁగూడదని నిషేధింపఁబడినవాఁడు. దొరతనమువారి ప్పుడు నిగ్రహప్రయోగమున కారంభించి స్వపరిపాలనోన్మాదులయిన వారిని కారాగారపరివిష్టులఁ జేయుచుండుటచేత దేశీయ స్వపరిపాలన వీరావేశవ్యగ్రు లయినవా రేనిమిషమునన్నైనను కారాగృహదర్శన ప్రాప్తిఁ బడయవచ్చును. ఇట్టి స్థితిలో 1908-వ సంవత్సరము అక్టో బరు నెల 18-వ తేదిని జరగవలసిన యీవివాహము తప్పిపోయి, ఆదినమున నొక్క- పులవర్తి వేంకటసుబ్బారావువివాహము మాత్రమే జరగి శ్రీపిఠాపురము రాజుగారు చెన్నపట్టణమునుండి పంపిన యుంగర ముగడియారము మొదలయిన బహుమానము లాతనికే యియ్యఁబ్డ నవి.హనుమంతరావుగారు వితంతు శరణాలయములోని తమయుపా ధ్యాయపదమును విడిచి బృందావనపురమున కరిగి యక్కడ పనిచేయ నారంభించిరి. ఈలోపల నేను శ్రీమతి సుందరమ్మకు విద్యాభివృద్ధి చేయుచు, 1909-వ సంవత్సరము వేసవికాలములో నేను బెంగుళూరు వెళ్ళినప్పుడు నావెంటఁగొనిపోయి పరిచితినమును నే నింగ్లీషు స్వయ ముగా చెప్పుచుంటిని. ఈలోపల హనుమంతరావుగారు తన పూర్వపు పట్టుదలను విడిచి, నాకోరిక పరికారముగా రాజ్యాంగోద్యమ పరిశ్రమ మును విడిచి సాంఘిక ధార్మికోద్యమములయందే పనిచేయుచునుం డుట కొప్పుకొని, మరల రాజమహేంద్రివరమునకు వచ్చిరి. ఈయిరు వురకు 1909-వ సంవత్సరము జూలై నెల 25-వ తేదిని వివాహము జరగినది. వివాహానంతరమున శ్రీమతి సుందరమ్మ వితంతు శరణాలయ పర్యవేక్షకురాలుగాను శ్రీయుత హనుమంతరావుగారు హితకారిణీ సమాజసహాయకార్యదర్శిగాను నియమింపఁబడి యుభయులును గలిసి

యిరువదిరెండు రూపాయల వేతనమును బడయుచు పనిచేయుచుండిరి. ఈరెండు వివాహములునుగాక మూఁడవశాసనానుసారముగా మఱి యిద్దు వివాహములయినవి.

1907-వ సంవత్సరమునం దొకనాఁటిరాత్రి మూర్ఛవచ్చి పడిపోయి తేఱిన తరువాత కొంతకాలము నేను దుర్బలుఁడనయి రోగపీడితుఁడనయియే యుంటిని. ఆసమయమునం దిక్కడకు పండిత శివనాథశాస్త్రిగారు వచ్చిరి. కలకత్తా చూడవలెననియున్నదని నేనా యనతో చెప్పితిని. నాదేహస్థితిని జూచి యిప్పుడు ప్రయాణము చేయుట యుక్తముకాదని యాయన నాతోఁ జెప్పిరి. తలఁచుకొన్న పని చేయుట నాస్వభావము. అందుచేత నేను నాభార్యను వెంటఁగొని శివనాథశాస్త్రిగారితోఁగలిసి ఏప్రిల్ 4 తేదిని కలకత్తాకు బైలుదేఱి, త్రోవలో భువనేశ్వరమువద్ద నిలిచి యచ్చటి దేవాలయములను వాని సమీపముననున్న బౌద్ధగుహామండపములను జూచి, కలకత్తా చేరి యక్కడనున్న దినములలో శివనాథశాస్త్రిగారి యతిథినిగా నుండితిని. నాపే రావఱకే కలకత్తాలో విశేషముగాఁ దెలిసియుండుట చేత సాధారణబ్రహ్మసమాజమువారు మాత్రమేకాక యాది బ్రహ్మ సమాజమువారును భరతవర్షీయ (నవవిధాన) సమాజమువారును గూడ నన్ను గౌరవించిరి. నా కక్కడివారు స్వాగతమిచ్చినప్పుడు మూఁడు సమాజముల ముఖ్యులునుగూడి నాయం దాదరముచూపిరి. నే నక్కడ వారముదినములుండి చూడవలసినవాని నెల్లఁ జూచికలకత్తానువిడిచి త్రోవలో కటకములో రావుబహదూరు మధుసూదనరావుగారి యతిథిగా నొకదినముండి మఱల సురక్షితముగా భార్యా సహితముగా రాజమహేంద్రివరము చేరితిని. ఈయాత్ర చెఱుపు చేయుటకు మాఱుగా నాకుఁ గొంతమేలే చేసినది. కొంచెముకాలము రాజమహేంద్రివరములో నుండి యాసంవత్సరము వేసవికాలములో

మొదటిసారి నేను బెంగుళూరునకు వెళ్ళితిని. మైసూరిలోని వార్తా పత్రిక లన్నియు న న్నభినందించుచు వ్యాసములు వ్రాసెను. బెంగళూరులోని వర్ధమాన సమాజము (Progressive Union) వారు నాకు సత్కారముచేసి తమతో గలిసి నాచ్ఛాయాపటము నెత్తించి నన్ను గౌరవించిరి. అక్కడ కొన్నిదినములుండి మైసూరునకు పోగా 'మహారాణీకాలేజి'లో నాకు స్వాగతమిచ్చి యాదరించిరి. శివసముద్రమునకు బోయి యక్కడ కావేరీ నదీపతనమును దానివలన విద్యుచ్ఛక్తిని కలిగించు రీతిని జూచితిని. కోలారునకు బోయి యక్కడి బంగారు గనులు పనిచేయు రీతిని జూచితిని. ఇట్లక్కడక్కడ జూడదగినవిశేషముల నన్నిటిని జూచి మరల బెంగుళూరును జేరితిని. అక్కడి పౌరులు సభచేసి నాలుగు భాషలలో నాకు స్వాగతపత్రికలను జరిపిరి. ఈ క్రింది దింగ్లీషులో జూన్ 15-వ తేదీని చదివిన స్వాగత పత్రిక.—

An Address

PRESENTED TO RAO BAHADUR,

K. VEERESALINGAM PANTULU GARU

BY THE CITIZENS OF BANGALORE.

Dear sir,

We citizens of Bangalore, have pleasure in availing ourselves of the opportunity offered by your temporary sojourn in this city to give expression to the sentiments of respect and admiration with which we have been inspired by your writings and your personal example.

You have created and embellished modern Telugu Literature and your works are a living source of inspiration to the vast Telugu section of the population of India.

Your labours in the cause of social reform entitle you to rank with those noble souls who are unflinchingly loyal to their sincere convictions and who dare to do where many are content with preaching.

The world is full of people who call others to work, but there are very few indeed who, like you, set the example hemselves by silent, patient, self-sacrificing performance of duty.

We trust that you will be able to pay frequent visits to Bangalore that the young men of this place may learn how quiet and unostentatious are the ways of the real Poineers of Progress.

We pray to God Almighty that you may be blessed with long l.fe and sustained health and vigour to continue your labours for the benefit of your fellow-countrymen.

We remain,

Dear Sir,

Bangalore
June, 15 191⅞.

Your Sincere well wishers and
Admirers in Beangalore.

(రావుబహదూరు. కే. వీరేశలింగముపంతులుగారికి బెంగుళూరు పురజనులచేత నియ్యఁబడిన విజ్ఞాపనము.

ప్రియమార్య!

బెంగుళూరు పురవాసులమైన మేము మీ ప్రాతలచేతను మీ స్వీయదృష్టాంతముచేతను మాలో పుట్టింపఁబడిన గౌరవము యొక్కయు సశ్లాఘాశ్చర్యము యొక్కయు భావములను వెల్లడించుట కయి యీపట్టణములోని మీ యల్పకాల నివాసము మాకు కలిగించిన యవకాశము నుపయోగించుటయందు మే మానందము నొందుచున్నాము.

మీరు నూతనాంధ్ర వాఙ్మయమును సృజించి యలంకరించి యున్నారు; మీ గ్రంథములు హిందూదేశ ప్రజలలోని పెద్ద తెలుఁగుశాఖకు జ్ఞానావేశమునకు సజీవాధారము లయి యున్నవి.

సాంఘికసంస్కారపక్షమందలి మీ పరిశ్రమములు పలువురితరుల కుపదేశకులై యుండుటతోఁ దృప్తిపడుచా రైయుండ, తమ నిర్వ్యాజ నిశ్చయములకు నిర్భయముగా దృఢానురక్తు లగునట్టియు

ననుష్ఠించుటకు సాహసించునట్టియు నుత్త మాత్మలతో పరిగణింపఁ బడుటకు మి మ్మర్థ్థించుచున్నవి.

ప్రపంచము పరులను పనిచేయఁ బిలిచెడు మనుష్యులతో నిండియున్నది. కాని మీవలె నిశ్శబ్దక్లేశక్షమ స్వసుఖ పరిత్యాగ యుక్త ధర్మనిర్వహణమువలన స్వయముగా మార్గదర్శ్ము లయ్యెడు వారు నిశ్చయముగా నత్యల్పముగా నున్నారు.

అభివృద్ధికి నిజమయిన యగ్రేసరులుగా నుండువారి మార్గము లెంతశాంతముగాను నిరాడంబరముగాను నుండునో యిక్కడి యువ జనులు నేర్చుకొనుటకయి మీరు బెంగుళూరునకు పునఃపునర్దర్శనముల నియ్య శక్తు లగుదు రని మేము నమ్మచున్నాము.

మీస్వదేశజుల లాభముకొఱకు మీ పరిశ్రమల నవిచ్ఛిన్న ముగా జరుపుటకు మీకు దీర్ఘాయుస్సును నిరంతరారోగ్యమును బల మును పరిసాదించును గాక యని మేము సర్వశక్తుఁడయిన దేవునిఁ బార్థ్థించుచున్నాము.)

బెంగుళూరినుండి రాజమహేంద్రవరమునకు వెళ్లినతరువాత నేను శీఘ్రకాలములోనే శరణాలయములోని యొక వితంతువునకు వివాహము చేయుటకయి కళత్రసహితముగా నేను బరంపురం వెళ్ళితిని. అక్కడ జరిగిన వితంతు వివాహమునకు పట్టణములోని పెద్దమనుష్యులనేకులు వచ్చిరి. అక్కడి పురజనులును 1907-వ సంవత్సరము జూలయినెల యేడవతేదీని నాకు స్వాగత మిచ్చి యీక్రింది సంబోధన పత్రికను జదివిరి.—

To Rao Bahadur,
K. Veeresalingam Pantulu Garu,
Fellow of the Madras University, etc

Respected and beloved sir.

We, the townsmen of Berhampore (Ganjam) approch you to give expression to the feelings of pride and pleasure which

your advent has given us, affording us an opportunity of welcoming you, the Pioneer of social reform movement in Southern ıdia, into our midst. Though we are not so far advanced in education and other respects as several other districts of this Presidency, we are behind none in our appreciation of the silent but practical work done by you in the cause of our Mother-land. You, Sir are the apostle of Hindu widow re-marriage movement in this Presidency. You are ever pleading for the poor, helpless Hindu widow and without possessing any of the advantages, power, position or fortune, you have been to us, what the late Pandit Eswara Chandra Vidyasagara was to Bengal or Madhava Das to Bombay. Your heroic and single minded devotion, to the cause, your unflinching courage in braving the opposition and calmny of influential sections of the community, your tremendous sacrifices, your fearless preaching and exposure of the fallacies of your adversaries and your daring practical efforts, are now matters of history. Sir, it must b great consolation to you in the evening of your life to see that all this opposition has died out and that an increasing public is veering round to your views. Not content with your work in this direction, you have earned the undying gratitude of your countrymen by your several attempts at ameliorating the condition of Hindu widows. We need only mention one such attempt, *i. e.*, the foundation of Hindu widow's Home, the first of its kind in this Presidency.

2. We are not unconscious of your energies in other fields, you always gloried in reddressing human wrong. We know you as a hater of sham and a fearless opponent of social tyranny; your trenchant pen was a terror to corrupt offlcials and evil administration.

3. We are not blind to your services in the cause of Telugu literature; you have raised it to a vehicle of expression for conveying modern science and modern thought in chaste and simple prose; as the author of Rajasekhara, your fame is not confined to this country, while as a poet, novelist, biographer, ess yist, pamphleter and humourist, you have enriched it more than any other living man. In thousands of Hindu homes, your works are now daily read, especially by ladies, and it must cheer your heart to learn that your works serve to dispel igno-

rance and are the source of enlightenment, innocent mirth and laughter.

May the Almighty, the Disposer of all things,
Give you many more years of useful activity
In the cause of our country and
May many more of our countrymen be
Animated by your spirit and walk your footsteps.
We remain,
Respected and beloved Sir,
Yours sincerely.

చెన్నపురి సర్వకళాశాలా సభ్యత్వాదులుగల రావుబహదూరు
కే. వీరేశలింగము పంతులుగారికి.

గౌరవింపఁబడి ప్రేమింపఁబడెడి యార్యా!

బరంపురము (గంజాము) పట్టణవాసులమైన మేము దక్షిణ హిందూస్థానములో సాంఘికసంస్కార వ్యాపారమునకు మార్గదర్శకులయిన మీకు మానడుమను స్వాగతమిచ్చుట కవకాశము కలిగించుచు మీయాగమనము మా కిచ్చిన గర్వముయొక్కయు సంతోషముయొక్కయు మనోవృత్తులను తెలుపుటకు మిమ్మ్ని సమీపించుచున్నాము. విద్యయందును ఇతరవిషయములయందును ఈరాజధానిలోని యనేకేతరమండలములవలె మే మంత వృద్ధిగాంచినవారము కాకపోయినను, భాగ్యహీనమైన మన మాతృభూమిపక్షమున మీచేతఁజేయఁబడిన శాంతమైనదైనను క్రియావంతమైనపనియొక్క గుణగ్రహణమునందు మే మెవ్వరికిని వెనుకఁబడినవారము కాము. అయ్యా! మీరీ రాజధానిలో వితంతు పునర్వివాహవ్యాపారమున కీశ్వరదూతలు. దీనలయి యసహాయులైన హిందూవితంతువుల పక్షమున నెల్లప్పుడును మీరు వాదించుచున్నారు; అధికారము గాని ప్రాబల్యముగాని సంపదలుగాని లాభములేవియు లేకయే కలకత్తాకు కీర్తిశేషులయిన యీశ్వర చంద్ర విద్యాసాగర పండితులుగాని బొం

బయికి మాధవదాసుగారుగాని యెట్టివారో మీరు మాకట్టినారయి
ఏమన్నారు. కార్యమునకై మీ వీర్యవంతమైన యేకాగ్ర తత్పరత్వ
మును, ప్రజాసంఘములోని ప్రబలపక్షమువారివలని ప్రాతికూల్యము
లను మిథ్యాపవాదములను ప్రతిరోధించుటలో మీనిశ్శంకమైన ధైర్య
మును, మీ యమిత స్వసుఖపరిత్యాగములును, మీప్రతిపక్షుల
యొక్క పక్షాభాసములను పరికాశపఱుచు మీనిర్భయపరివచన
మును, మీ సాహసికములైన యాచరణ ప్రయత్నములును, ఇప్పుడు
చరితార్థములుగానున్నవి. అయ్యా! మీజీవితాస్తమానదశయందు
ఈ ప్రాతికూల్య మంతయు చచ్చిపోయి యంతకంతకు వృద్ధియగు
చున్న ప్రజాసముదాయము మీ యభిప్రాయములకు చుట్టుకొను
చున్నట్లు చూచుట మీకెంతో సమాశ్వాసనముగా నుండవలయును.
ఈవిషయమైనపనితో తృప్తినొంది యుండక హిందూవితంతువుల
యవస్థను బాగుపఱుచుటకయి మీ దేశప్రజలయొక్క యెన్నఁడును
చాలనికృతజ్ఞతను మీరు సంపాదించియున్నారు. అటువంటి ప్రయ
త్నములలో నొక్కదాని ననఁగా నీరాజధానిలో నటువంటివానిలో
మొదటిదైన హిందూవితంతు శరణాలయస్థాపన మాత్రము మేము
పేర్కొనవలసియున్నది.

2. ఇతరక్షేత్రములలో మీ వ్యవసాయములను మే మెఱుఁగ
కున్నవారము కాము; మీరెల్లప్పుడును మానుషాన్యాయములను
విమోచనముచేయుటలోఁ బ్రమోదించుచుండిరి. మాయవేషమును
ద్వేషించువారినిగాను సాంఘిక పీడనమునకు నిర్భీకప్రతిపక్షినిగాను
చిమ్మ్ము మే మెఱుఁగుదుము; మీకఠినమైన కలము దుష్టోద్యోగు
లకుఁ దుష్పరిపాలనమునకును భీతిదాయకమయి యుండెను.

3. ఆంధ్రభాషావాఙ్మయ పక్షమున మీసేవకు మేము కన్ను
గానినివారము కాము; ఆధునికశాస్త్రములను, ఆధునికాభిప్రాయము

లను పరిశుద్ధమైన సులభవచనములో తెలుపుటకు నివేదనవాహనముగా మీరు దానిని పైకిలేవదీసి యున్నారు; రాజశేఖర గ్రంథకర్తగా మీకీర్తి యీదేశమునకే నిబద్ధమయినది కాదు; కవిగాను, వచన ప్రబంధకర్తగాను, చరిత్రికారుడుగాను, నిబంధలేఖకుడుగాను, లఘు పుస్తకనిర్మాతగాను, పరిహాసనపరిణేతగాను జీవించియున్న యేయితర మనుష్యునికంటెను నెక్కువగా మీరు వానిని సంపన్నముగా జేసి యున్నారు. వేలకొలది హిందూగృహములలో ముఖ్యముగా స్త్రీల చేత మీగ్రంథము లిప్పుడు చదువబడుచున్నవి; మీగ్రంథము లజ్ఞానమును దొలగదోలుట కుపయోగపడుచున్నవనియు జ్ఞానోద్దీపనము నకును నిష్కళంకమయిన కౌతుకమునకును హాసమునకును కారణ మగుచున్నవనియు తెలిసికొనుట మీయుల్లమున కుల్లాసజనకముగా నుండవలెను.

సమస్త పదార్థములకును నియంతయైన సర్వేశ్వరుడు మన దేశపక్షమున నుపయుక్తములయిన యుద్యమముగల యనేకాధికతర సంవత్సరములను మీకు దయచేయునుగాక! మనదేశస్థులలో ననేకు లధికముగా మీచిత్తోన్నతిచేఁ బ్రోత్సాహపఱుపఁబడి మీపదచిహ్నా ములలో నడుతురు గాక!)

1908-వ సంవత్సరములో నేను వెళ్ళినప్పుడు బందరు పుర జనులు నాకీ క్రిందిరీతిని ఏప్రిల్ నెల 17-వ తేదిని స్వాగత మిచ్చిరి.

"బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగముపంతులు గారికి
బృందావన పురజను లిచ్చు అభినందనము.

ఆర్యవర్యా!

భారతమాతపుత్ర వతంసులరగు తమ యాగమమున కెంతయు సంతసించుచు బృందావనపుర జనుల మగు మేము నేఁడు తమకు మనఃపూర్వక మగు స్వాగతము నిచ్చుచున్నారము.

అభినవగద్యకావ్యములకు మార్గదర్శకులును, ప్రకృతి శాస్త్ర గ్రంథరచన కగ్రేసరులును, ఆంధ్రకవి యశఃకర్పూరకరండ నిర్మాణమున కాదిపురుషులును, నగుటయే కాక వేవిధముల 'దేశభాషలయందెల్ల దెలుఁగు లెస్స' యని వన్నెకెక్కిన యాంధ్రభాషామతల్లి కవలంబనమును, అంతరాత్మచోదనల కనహితులై కార్యశూరత్వమును నెఱపి దుర్ఘటమగు సంస్కరణవల్లికిఁ బట్టుగొమ్మయు వితంతుశరణాలయ స్త్రీవిద్యాలయస్థాపనాది దేశోద్ధరణల సాధనల ననువు పఱుపఁజాలు నిస్స్వీమదయ కాలవాలమును ధర్మనిష్ఠ కలిమి నిష్కల్మషమానసముచేతను, నిష్కళంక జీవితముచేతను, నిరవధికౌదార్య సాహసములచేతను, దేశజనులకెల్ల నాదర్శమును, అగుచు ఆంధ్రదేశమునకుఁ దారొనర్చిన మహోపకారమును ఆ చంద్రార్కముగ వర్ధిల్లఁజేయుటకును, దమ కాయురారోగ్యముల నొసంగుటకును కరుణామయుఁడగు సర్వేశ్వరుఁ బ్రార్థించుచున్నారము."

ఈ ప్రకారముగానే బాపట్ల మొదలయిన స్థలములకు నేను వెళ్ళినప్పు డక్కడివారు నాకు స్వాగతమిచ్చి పత్రికలు చదివిరి. దూషించి తాళ్లపాకవారి పూర్వకాలము పోయి యిప్పుడు భూషించి పూవులు వేసెడి క్రొత్తకాలము వచ్చినది. అయిన నాకా పూర్వకాలమే మిక్కుట సంతోషకరముగా నుండెను. ప్రతిపక్షులు దూషించిన గొలఁదిని రోషమును తన్మూలమున శౌర్యోత్సాహములును నెక్కుడయి యెక్కువపట్టుదలతోను శ్రద్ధతోను పనిచేయఁగలిగితిని.

నేను చెన్నపట్టణమునుండి వచ్చినతరువాత మరల నేనొకసారి పురపారిశుద్ధ్యవిచారణసంఘములో సభ్యుఁడనుగా రెండుసంవత్సరము లుండవలసినవాఁడ నయితిని. మొట్టమొదట మాపట్టణములోని యుపకరగ్రాహిగారు పారిశుద్ధ్యవిచారణ సంఘములో సభ్యుఁడవుగా నుండుమని కోరినప్పుడు రెండుసారులు నే నంగీకరింపక నిరాకరిం

చితిని. తరువాత మండలకర్గ్రాహిగారు నేను సభ్యుఁడనుగా నుండ నంగీకరించుట తమ కనుగ్రహముచూపిన ట్లుండునని యాంతరంగిక లేఖను వ్రాసినమీఁదట మోటుతనము చేయుట యుక్తము కాదని యెప్పుకొంటిని. ఆ ప్రకారముగానే రాజమహేంద్రివరములోనున్న మధ్యస్థకారాగారమునకు (Central jail) నన్ననాధికారిక ద్రష్టనుగా (Non - offlcial vi itor) నియమించిరి కాని దానియందును నేను శ్రద్ధ వహించి పనిచేయలేదు.

చెన్నపురిరాజధానీ పరిపాలకులయిన లాలీదొరగారు 1909-వ సంవత్సరమున రాజమహేంద్రివరము వచ్చినప్పుడు నాకు దర్శన మిచ్చి చాలసేపు నాతో నత్యంతాదరముతో మాటాడిరి. మా సంభాషణములో దొరవారు తాము వచ్చి మావితంతు శరణాలయ మును చూచెదమని సెలవిచ్చిరి. అక్కడకు దారి లేదని తప్పించు కొనుటకయి చూచితిని గాని బండి రానియెడల తాము బండిదిగి నడిచియే వచ్చెదమని వారు సెలవిచ్చిరి. అందుపైని నే నింటికివచ్చి నడుమ నాదివార మొకటి వచ్చినందున తత్క్షణమే నలువండ్రి కూలి వాండ్రిను బెట్టి రాత్రియుఁ బగలును పనిచేయించి సోమవారము నాఁడు ప్రాతఃకాలమున దొరగారు వచ్చునప్పటి కొకవిధముగా బండి వచ్చుటకుఁ దగినబాటను వేయించితిని. వారా దినమున ప్రాతఃకాల మునం దేడుగంటలకు విజయంచేసి వితంతుశరణాలయమును చూచి సంతోషించి పోయిరి.

1908-వ సంవత్సరము ఏప్రిల్ నెల 14-వ తేదితో నా కఱువది సంవత్సరములు నిండినవి. నాభార్యయొక్క ప్రేరణముచేత నేను షష్టిపూర్త్యుత్సవమును తలపెట్టి మిత్రులు మొదలయినవా రి కాహ్వానపత్రికలను బంపితిని. నా యాహ్వానము నంగీకరించి దూర ప్రదేశములనుండి సహితము పలువురు మిత్రులును, వితంతు వివాహ

ములు చేసికొన్నవారును, శ్రమచేసివచ్చి నన్ను గౌరవించిరి. పట్టణము లోని పెద్దమనుష్యులును పలువురువచ్చి నన్నాదరించిరి. అందుచేతనాటి యుత్సవము మిక్కిలి జయప్రదముగానే జరగెను. నూమండలన్యాయాధి పతిగారయిన పార్థసారథిఅయ్యంగారును దయచేసి నాకానందము కలి గించిరి. అసమయమునందు నామిత్రులును శిష్యులు నయిన గోపిశెట్టి నారాయణస్వామి నాయఁడుగారు నాకొక శాలువను బహుమానము చేసిరి. ఆప్రకారముగానే విజ్ఞానచంద్రికా మండలివారిపక్షమున కొమ్మ రాజు లక్ష్మణరావుగా రొక శాలువను బహుమతిచేసిరి. ఆదిపూడి సోమనాధరావుగారు నూతనవస్త్రములను కట్టఁబెట్టిరి. పీటరుగారు నాఛాయాపటమును పెంచి పెద్దదిచేసి బహుమానముచేసిరి. శ్రీపిఠా పురము రాజుగారు మొదలయినవారనేకులు తంత్రీవార్తలను, అభినం దనలేఖలను బంపిరి. కొందఱు పద్యములను వ్రాసితెచ్చియిచ్చిరి. వితం తువివాహములాడినవారి బిడ్డలును మంగళగీతములను పాడిరి. అక్క డకు వచ్చినవారి ఛాయాపటము తీయఁబడిన తరువాత నాటిదిన మానందాశ్చర్యములో జరిగినయుత్సవము సంపూర్ణమయినది.

1909-వ సంవత్సరమునందు వేసవికాలములో నేను బెంగు ళూరు వెళ్ళవలెనన్న యుద్దేశముతో నాభార్యను చి॥ సుందరమ్మను జానికమ్మను వెంటఁగొని బైలుదేఱి దారిలో చెన్నపట్టణములోఁ గొన్ని దినములు నామిత్రులయిన సమర్థి రంగయ్యశెట్టిగారి యాదర ముచేత నిలిచితిని. ఈ రంగయ్యశెట్టిగారు నాయం దత్యంత గౌరవ మును బ్రేమయుఁ గలిగినవారు. నేనేమి చేయుఁడని కోరినను శిరసా వహించి నాకార్యమును ముందుగాఁజేసి తరువాత తమ పనిని జూచు కొనెడువారు. నేను చెన్నపట్టణములో నుండినకాలములో నేను కోర కయే వితంతుశరణాలయ పోషణార్థముగా నెలకు పదేసిరూపాయలు పంపుచువచ్చిరి. నేను చెన్నపట్టణము విడిచి రాజమహేంద్రి నివాస

మును స్థిరముగా నేర్పఱుచుకొన్న తరువాత నే నాయన నొకసారి కలిసికొన్నప్పు డిట్లు నెలనెలకు పదేసిరూపాయ లిచ్చుచుండుటకంటె శాశ్వతనిధిగా నేమైన పెట్టుట యుచితముగా నుండునని చెప్పితిని. ఆయన తాను చెన్నపురి పారిశుద్ధ్యసమాజమువారికి బదులిచ్చిన పత్రికలలోనుండి వేయిరూపాయలు విడదీసి హితకారిణీ సమాజమువారిపేర వ్రాయించి వెంటనే నాకోరికను చెల్లించిరి. నే నాయన నిట్లు చేయఁగోరినప్పుడు శీఘ్రకాలములో నామిత్రునకు మృత్యువు తటస్థించునని నేననుకోలేదు. ఆయన యావేసవికాలములో నెలదినములు బెంగుళూరిలో నాతోఁ గడపవలెనని నిశ్చయించుకొనెను. ఆయన నిమిత్తమయి నేనొకయిల్లక్కడ కుదిర్చితిని. ఇట్లుండఁగా దొరతనమువారి పక్షమున హరిసర్వోత్తమరావుగారి దేశీయస్వపరిపాలన విషయమున వ్రాతలను గూర్చి సాక్ష్యమిచ్చుటకు కృష్ణామండలమునకుఁ బోవలసినవారయిరి. అట్లు సాక్ష్యమిచ్చి తిరిగివచ్చునప్పుడు జూకానెల 19-వ తేదిని సంభవించిన యదోమూర్ఛమహావిపత్తులో నా మిత్రున కకాలమరణము సంభవించెను. కేవు రానున్న విపత్తు నేఁడు మనకుఁదెలియదు. జీవితము క్షణభంగుర మయినది. ఈమిత్రుని యాకస్మిక బలవన్మరణమువలన నాస్వాంతమున కెంతో సంతాపముకలిగి బహుదినములవఱకు నా కదేచింతగానుండెను. బెంగుళూరి యన్నదాన సమాజమువారు తమ సమాజమున కొకయిల్లమ్మనివేడఁగా నేను వ్రాసిన సన్లాఘన లేఖమీఁద శ్రీరంగయ్యశెట్టిగారు వారికి నేను వ్రాసినట్లు సాయముచేసెదనని తమ మరణమునకు ముందు కొన్నిదినములకిందటనే నాకు వ్రాసిరి. ఈశ్వరచిత్తమెట్లుండునో యెవ్వరికిని దెలియదు. ఈ సారి నాతో బెంగుళూరికి వచ్చిన వారిలో శ్రీమతి సుందరమ్మనుగూర్చి యీవఱకే కొంత వ్రాయఁబడినది. రెండవయామెయైన శ్రీమతి జానికమ్మ వితంతువివాహ

మును చేసికొన్న న్యాపతి శేషగిరిరావు పంతులుగారి ప్రథమభార్య
ఁ్ఞాతురు. తండ్రి పునర్వివాహము చేసికొన్నప్పటి కీమెకు వైధవ్యము
రాలేదు. వితంతువయిన కొంతకాలమున కీమె రాజమహేంద్రివర
ములో నున్న తన పినతండ్రియింటినుండి మాతోఁటలోనికి వచ్చెను.
అప్పటి కీమె తండ్రిగారు సజీవులయియే యుండిరి. నేను బెఁగు
ళూరికి వచ్చినప్పుడెల్ల నాతో నొకరో యిద్దఱో వితంతువులు వచ్చు
చుందురు. ఇది నేను బెంగుళూరికివచ్చుట రెండవసారి. 1907-వ సం
వత్సరమున నేను మొదటిసారి వచ్చినప్పుడు శ్రీమతి మాగంటి
వెంకటసుబ్బమ్మ నావెంట వచ్చినది. ఆమెను చెన్నపట్టణములో
నుండిన యన్-ఎచ్-శర్మ బీయేగారు వివాహము చేసికొనిరి. ఈసారి
బెంగుళూరిలో నున్నప్పుడు మా యారోగ్యము చక్కఁగా
నున్నందునఁ బ్రతిసంవత్సరమును మన మాఁటుమాసము లిక్కడనే
యుందమనియు మన నివాసమున కయి యొక యిల్లు కొనవలసిన
దనియు నాభార్య నాతోఁజెప్పెను. ఆసంవత్సరమునందే నాభార్య
యిష్టానుసారముగా చామరాజపేటలో మంచిభాగమున నొక స్థల
మునుగొని దానిలో నిల్లు కట్టుటకయి మేము రాజమహేంద్రివరము
నకు తిరిగి రాకముందే మిత్రులద్వారమున నేర్పాటుచేసి మఱి వచ్చి
తిమి. ఈయిఁటికయి నేను కొంత యప్పుచేసితిని. రాజమహేంద్రి
వరములోని వితంతు శరణాలయాదులకొఱకును నా కప్పుగుచుం
డెను. ఆవఱకే మూఁడువేల రూపాయ లందు నిమిత్తమయి ఋణ
మయ్యెను. హితకారిణీ సామాజికులవలన నెలనెలకు వచ్చెడుచందాలు,
చందాలు పోగుచేసెడు భృత్యనిజీతమునకే చాలిచాలమిగా నుం
డెను. ఇంటియద్దెలు మొదలైనవానిపలన వచ్చెడిది గాక మిగిలిన
దంతయు నేనే భరింపవలసినవాఁడనైతిని. నేనిప్పుడు బెంగుళూరిలో
నిల్లుకట్టించుచుండుటచేత రెండుపనులకును సొమ్ములెచ్చుటకు నేనస

మర్థుఁడ నైతిని. అందుచేత నెక్కడనైనను దిరిగి వితంతు శరణాల యాదుల నిమిత్తము ధనము తెచ్చుట యత్యావశ్యక మయినచో, అప్పప్పని పలుమాఱు చెప్పుచు వచ్చుటచేత నప్పిచ్చుపుణ్యాత్ముఁ డెవ్వఁడని యెవ్వరైన నడుగవచ్చును. ఈసందర్భమున నేను మున్ను విన్నకథ యొక్కటి నాకిప్పుడు స్మరణకు వచ్చుచున్నది. ఒక దేవాలయములోనున్న దేవత శుద్ధసువర్ణవిగ్రహము. ఆ దేవాలయము యొక్క యర్చకుఁడు గుడికివచ్చెడి యాదాయము తక్కువే యయిన ను సంతర్పణములు సమారాధనములు మొదలైనవి ప్రతిదినమును మహావైభవముతో జరపుచుండెను. ఇంతసొమ్ము నీ కెక్కడనుండి వచ్చుచున్నదని యితరులడుగఁగా దేవుఁ డిచ్చుచున్నాఁడని యాపూజారి సమాధానము చెప్పుచుండెను. అందఱు నవునవు నని యాతని భక్తికిని, ఔదార్యమునకును, సంతోషించుచుండిరి. అతఁడు చెప్పినది యు సత్యమే. ఈప్రకారముగాఁ గొంతకాలము జరగునప్పటికి కన్ను లొట్టపోయి కాలు సొట్టపడి దేవుఁడిచ్చుట కశక్తుఁ డయ్యెను. దేవుఁడిట్లు వికలాంగుఁ డగుటచూచి ధర్మకర్తలు దేవాలయమునకుఁ బోయి పరీక్షింపఁగాఁ బూర్వ మత్యంత భారముగానుండిన గట్టిదేవుఁ డిప్పుడు తన తొంటిభారమునఁతేను గోలుపోయి యంతస్సారము లేని వాఁడయి దేహ మంతయు తూంట్లుపడి పలుచనయి బెండువలె తేలికయయి యుండెను. దేవుఁడు తనయర్చకునకు సువర్ణమిచ్చుచు వచ్చిన మార్గ మిప్పుడు మాచదువరులకు బోధపడియుండవచ్చును. పూజారి యాకురాయి మొదలయిన సాధనములతోఁ దొలిచి ప్రతిదినము కొంతబంగారము తీసి విక్రయించి సమారాధనములు మొదలయినవి జరపుచువచ్చి కడపట దేవుని యొడలెల్ల గుల్ల చేసెను. ఈప్రకారముగానే కొంతవఱకు నా విషయములోను జరగినదని చెప్పవచ్చును. నేను హితకారిణీసమాజమున కాఱువేల యేనూఱు

రూపాయల నొక్కమిచ్చి, దాని యసలు ముట్టుకొనక వడ్డిని మాత్ర మనుపయోగించుకోవలసిన దని నియమ మేర్పఱిచితిని. ఆ సొమ్ములో నుండి రెండువేలరూపాయలు చెఱువు సోమయాజులుగారికిని, వేయి రూపాయలు రామమూర్తిగారికిని, బదు ళ్ళిచ్చితిమి. మిగిలిన మూడువేల యేనూఱు రూపాయలును నాయొద్ద నిలువయుండెను. చేతిలోనికి సొమ్మువచ్చినప్పు డియ్యవచ్చునని యప్పులో వ్రాసి యా సొమ్ములనుండి హితకారిణీ సమాజవ్యయములను జరపుచువచ్చితిని. ఇప్పటి కారూపాయలన్నియు వితఱతు శరణాలయాదుల నిమిత్తమయి హితకారిణీ సమాజముక్రిందనే వ్యయమయినవి. ఇవి హితకారిణీ సామాజికుల కందఱికిని దెలిసిన బహిరంగరహస్యము. ఇప్పుడు సమాజమువారికి చందాలు పోగుచేయవలసిన వెట్టి పుట్టినది. అందు చే వారు ధనసాహాయ్యమునిమిత్త మయి యింగ్లీషున నొకవిన్న పము వ్రాసి ముద్రింపించి నాచేతి కిచ్చిరి. దాని నింపుక్రిందఁ బ్రకటించుచున్నాను—

OM!

THE RAJAHMUNDRY HITHAKARINI SAMAJ.

THE RAJAHMUNDRY HITHAKARINI SAMAJ owes its origin to the wise desire of the venerable Rao Bahadur K. Viresalingam Pantulu Garu to give permanence to, and to enlarge the scope of the great work to which he has dedicated his heroic life. A gathering convened by him, on 15-12-06 of some of those in sympathy with his life-work having unanimously suggested the formation of a corporate body, the RAJAHMUNDRY HITHAKARINI SAMAJ was started with 36 members and was registered as a Company, under Act XXI of 1860, on 18-11-07. The affairs of the Samaj are managed by a Committee of *nine* members, with the honored Founder as the Life-President.

The Samaj has been munificently endowed by its Founder; who has, with exemplary self-sacrifice, given away with a duly registered Trust, all his property—the entire savings of a life time from a very modest income, This property estimated at Rs. 41,500, consists of 6,500 rupees in cash, some houses, and splendid gardens calculated to be the source of a handsome income before long

The institutions entrusted to the Samaj by the Founder are a Widow's Home and a school for young ladies, besides an Anglo-Telugu weekly, which last has had to be discontinued.

Mr. Ch. Lakshminarasimham, an ardent admirer and co-worker of the Founder, having kindly made over a Lower Secondary School to the Samaj, in 1907, the institution has since been worked up to a complete High School controlled by a small committee appointed by the managing body of the Samaj.

The three institutions bolonging to Samaj are in a promising condition, by the grace of God.

1. The High School, known as the Rajahmundry Hithakarini High School and worked on a Theistic basis, is flourshing. It has on its rolls over four hundred pupils, with ten girls. If only it could provide accommodation adequate to the demand nothing will be left to desire in numbers. The staff is pronounced quite efficient. The School has enviable good fortune in looking up, for its patron, to the enlightened and liberal-hearted Rajah of Pithapuram who besides already granting Rs. 7,000 for initial outlay, has provided Rs. 20,000 in the Estate budget for the current year. The Samaj is prayerfully confident that under the fostering care of this esteemed nobleman—the rising hope of many a good cause in these parts—the School has a very bright future.

2. The Widows' Home is making encouraging progress. At present there are fourteen inmates. Every one of them has to receive systematic education in English and Telugu, and is trained in household management. Due care is bestowed on suitable physical exercises and on nourishing a religious spirit. Four of the inmates attend the Hithakarini High School; the rest are educated in the school for young ladies attached to the Home. Five of the inmates were married in course of last

year. The Home is located in the beautiful Ananda gardens given by the Founder.

3. The school for young ladies, though chiefly used by the inmates of the Home, is also meant for, and has on its rolls, other young ladies as well. It has a staff of three qualified teachers, and is under the direct supervision of the esteemed President. It will shortly be converted into a recognised Lower Secondary School. It is trusted that this is the nucleus of a High School for young ladies in due course of time.

In connection with the last two institutions—the Home and the school for young ladies—the Samaj has to acknowledge, with much gratitude, the very liberal gift of Mr. M. Atchutaramayya First Grade Pleader of Cocanada who has presented the Home and the School with a fine block of buildings, consisting of ten rooms for inmates quarters, besides residence for the Superintendent of the Home and accommodation for the School:— the Samaj having had to add a fresh-water well and a compound wall the cost of which, it is hoped, will be defrayed by the same generous gentleman. Likewise the donations of Rs. 3,000, in the form of Mill Shares. from Mr. K. Venkata Rao of Bellary. and of Rs. 1,000, in Madras Municipal Debentures, by the late Mr. S. Rangiah Chetty, and a contribution, for current expenses of Rs. 1,200 from the Rajah of Pithapuram, have to be thankfully acknowledged.

The prospects are thus cheering in every way. The scope of the work open to the Samaj to do, God willing, is vast and varied. If only adequate funds should be available, there may be no limit to the good that could be done through the Samaj. But the Samaj is already burdened with a debt of about Rs. 3,000; and thus the need for financial help from the general community is pressing. Apart from the High School for boys, which is believed, under God, to be safe with the pincely patronage of the Rajah of Pithapuram, the monthly demand for the other institutions managed by the Samaj stands at Rs. 160, at least. Against this imperative charge there is an income of only Rs. 60 a month from subscriptions, rents, and investments. Thus a clear *hundred* a month—Rs. 1,200 a year —must be forthcoming regularly to make both ends meet. For

this amount the Managing Committee of HITHAKARINI SAMAJ now tenders this appeal to the generous public. It is confidently hoped that, in view of the nature—the objects and the scope—of the institutions managed by the Samaj and in grateful appreciation of the noble work and the magnificent self-sacrifice of the revered President-Founder, Rao Bahadur K. Viresalingam Pantulu Garu, this appeal will be graciously accorded a prompt and generous response in all parts of the country.

All contributions, however small, may kindly be remitted to Rao Bahadur K. Viresalingam Pantulu Garu, President, Hithakarini Samaj, or to the undersigned.

Rajahmundry, October 1909.

R. VENKATA RAMAIYA,
Secretary,
HITHAKARINI SAMAJ.

ఇంగ్లీషునందు వ్రాయఁబడిన విన్నపముయొక్క సారము నిందు తెలిఁగించుచున్నాను—

హితకారిణీ సమాజము 1906 వ సంవత్సరము డిశంబరు నెల 15 వ తేదిని వీరేశలింగముగారిచేత 36 గురు సామాజికులతో స్థాపిం పఁబడి 1907 వ సంవత్సరము నవంబరు నెల 28 వ తేదీని 1860 వ సంవత్సరము 21 వ సంఖ్య రాజ శాసనప్రకారము లేఖ్యారూఢము చేయఁబడినది. తొమ్మండుగురు కార్యనిర్వాహక సామాజికులు దీని కార్యములను నిర్వహింతురు.

సమాజస్థాపకులు రు. 41500 వెల చేయుననుకొన్న యింట్లు, తోఁటలు రు. 6500 ల రొక్కమును గల తమ సొత్తునంతను దీనికి వ్రాసియిచ్చి లేఖ్యారూఢము చేయించియున్నారు. ఆయన సమాజమున కొప్పగించినవి వితంతు శరణాలయము, బాలికాపాఠశాల, ఒక యింగ్లీషు తెలుఁగు వారపత్రిక. ఈకడపటి దిప్పుడు నిలిపివేయఁబడినది. 1907 వ సంవత్సరమునఁదు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు సమాజమున కిచ్చిన మాధ్యమిక పాఠశాల యిప్పు

డున్నత పాఠశాల యయి యొక యుపసంఘమువారి నిర్వాహణము
ఁింద వర్ధిల్లుచున్నది.

సమాజముయొక్క యీ మూఁడు ధర్మాలయములును ఈశ్వ
రానుగ్రహమువలన మంచిదశయం దున్నవి.

1. రాజమహేంద్రవర హితకారణ్యున్నత పాఠశాల యనఁ
బడెడి యున్నతపాఠశాల యాస్తికపద్ధతుల ననుసరించి నడపఁబడుచు
వర్ధిల్లుచున్నది. దానిలో ననూనాఱుగురికంటె నెక్కువమంది విద్యా
ర్థులున్నారు. ఉపాధ్యాయులును తగినవారుగా నున్నారు. పదుగురు
బాలిక లున్నారు. తగినభవన మున్నచో విద్యార్థులసంఖ్య యింకను
ఎక్కువగును. పాఠశాల పితాపురపు రాజుగారి పోషకత్వమును సం
పాదించునట్టి మహాభాగ్యమును బడసినది. వా రీవఱ కేడు వేలరూపా
యలను ప్రారంభవ్యయముల కిచ్చుటయే కాక యిరువదివేల రూపా
యల నీ సంవత్సరము మందిరనిర్మాణమున కిచ్చిన శ్లాఘ్యాటు చేసి
యున్నారు. ఈయన పోషణముక్రింద నీపాఠశాల మహోన్నతదశకు
రానున్నదని సమాజమువారు నమ్ముచున్నారు.

2. వితంతుశరణాలయము ప్రోత్సాహకరమైన యభివృద్ధిని
పొందుచున్నది. ప్రస్తుత మిందులో పదునలుగు రున్నారు. వారిలో
నందఱికిని ఇంగ్లీషు తెలుఁగు విద్యలు చెప్పించుటయే కాక గృహా
కృత్యనిర్వాహణము కూడ నేర్పఁబడును. అర్హమైన దేహపరిశ్రమము
చేయించుటకును ఈశ్వరభక్తిని కలిగించుటకును, తగిన శ్రద్ధ చేయఁ
బడుచున్నది. అక్కడివారిలో నలుగురు హితకారిణ్యున్నత పాఠశా
లకుఁ బోయి చదువుచున్నారు; తక్కినవారు శరణాలయముతోఁ జేరి
యున్న పాఠశాలలో చదువుచున్నారు. శరణాలయము సమాజస్థా
పకునిచే నియ్యఁబడిన సుందరానందారామములో నున్నది.

౩. పాఠశాల ముఖ్యముగా వితంతు శరణాలయములోని స్త్రీలకే యుపయోగింపఁ బడుచున్నను, అది యితర యువతుల కొఁ కుఁ గూడ నుద్దేశింపఁబడినందున కొంద ఱితర సుందరులును నందు చదువుచున్నారు. అది తగినయుపాధ్యాయులను ముగ్గురను గలదయి సమాజాధ్యక్షునియొక్క స్వీయవిచారణక్రిందనే యున్నది. ఇది శీఘ్ర కాలములోనే దొరతనమువారిచే నంగీకరింపఁబడిన మాధ్యమిక పాఠశాల చేయఁబడును. ఇది కాలక్రమమున నేర్పఱుపఁబోయెడు స్త్రీల యున్నతపాఠశాలకు బీజమగునని నమ్ముచున్నాము.

ఈ కడపటి రెంటి విషయములోను అనఁగా వితంతు శరణాలయ బాలికాపాఠశాలల విషయములో కాకినాడలోని మొదటి తరగతి న్యాయవాది లయిన శ్రీ ములుకుట్ల అచ్యుతరామయ్య గారు వితంతువులు కాపుర ముండుట కయి పది గదులను, వారిపర్యు విచారణచేయువారు వాసముచేయుట కయి యర్హమయిన యిల్లును, పాఠశాల నుంచుటకై తగిన విశాల మందిరమును, గల గృహపంక్తిని మహౌదార్యముతో కట్టించి యిచ్చినందునకు వారియెడ సమాజము వారు చిక్కని కృతజ్ఞులయి యున్నారు. వేయిరూపాయలు వ్యయము చేసి సమాజమువారు తర్విడించిన మంచినీళ్ళబావికిని, కట్టించిన ప్రాంగణకుడ్యమునకును అయిన వ్యయమును గూడ నాయుదార పురుషులే భరింతురని నమ్ముచున్నాము. ఈపరికారముగానే సభాపతి యంత్రములలోని భాగముల రూపమున మూఁడువేలరూపాయలను దయచేసిన బళ్ళారిలోని కోలాచలము వేంకటరావుగారి యెడలను చెన్నపురి నగరపారిశుద్ధ్య విచారణ సంఘమువారి ఋణపత్రి రూపమున వేయిరూపాయలను దయచేసిన కీర్తిశేషులయిన సమర్థి రంగయ్యశెట్టిగారి యెడలను, వర్తమాన వ్యయములకయి పంత్రీడు వందల రూపాయలను దయచేసిన శ్రీ పిఠాపురపు రాజుగారియెడలను సమాజమువా రత్యంత కృతజ్ఞతగలవా రయి యున్నారు.

అభివృద్ధిచిహ్నము లి ట్లున్నివిధములచేతను పోత్సాహకరము
గానే యున్నవి. ఈశ్వరానుగ్రహ మున్నయెడల సమాజమువారు
చేయవలసిన మంచిపనికిఁ గావలసినంత యవకాశ మున్నది. తగినంత
సొమ్ము మాత్రము సమకూరెడు పక్షమున సమాజద్వారమున జరు
పఁబడెడు సత్కార్యమునకు పరిమితి లేకపోవచ్చును. సమాజమున
కీవఱకే మూఁడువేల రూపాయల ఋణ మయినది; కాఁబట్టి మహా
జనులవలన ధనసాహాయ్య మత్యంతాభ్యర్థనీయ మయి యున్నది.
ఈశ్వరానుగ్రహమువలన శ్రీ పిఠాపురపు రాజుగారి పోషణముక్రింద
సురక్షితముగా నున్నతపాఠశాలమాట యటుండ నిచ్చినను, సమా
జమువారిచే నిర్వహింపఁబడుచున్న యితర ధర్మస్థాపనములనిమిత్తమే
నెల కథమము నూటయఱువది రూపాయలు కావలెను. దీనిలో
ఏందాలమూలమునను, వడ్డిమూలమునను, దాన ప్రతిష్ఠల మూలము
నను, నెల కఱువది రూపాయలు మాత్రి మాయము వచ్చుచున్నది.
అందుచేత సరిగా కర్చులకు సరిపోవుటకే నెలకు నూఱేసి రూపాయల
చొప్పున సంవత్సరమునకు పండ్రెండువందల రూపాయలు సరిగా
వచ్చుచుండవలెను. ఈ సొమ్ము నిమిత్త మయి హితకారిణీ సమాజ
మువా రిప్పుడు దానశీలు రయిన మహాజనులకీ విజ్ఞాపనమును జేయు
చున్నారు. సమాజమువారిచే నడుపఁబడుచున్న యీ ధర్మప్రతిష్ఠల
యొక్క యుద్దేశమును ఉపయోగమును స్వరూప స్వభావములను
విచారించి దేశమునొక్క యన్నిభాగములవారును మూవిన్నప మా
లకించి శీఘ్రముగా తగినంత సాయము చేయుదు రని వినయముతోఁ
బ్రార్థించుచున్నాము. ఎంత యల్పమయినను తమ సహాయద్రవ్యము
మ వీరేశలింగము పంతులుగారికిఁ గాని యీక్రింద వార్లిలు చేసినవారికిఁ
గని దయాపూర్వకముగాఁ బంపుమని గాక!

రాజమహేంద్రవరము,
అక్టోబరు 1909.

రా- వేంకటరామయ్య,
హితకారిణీ సమాజ కార్యదర్శి.

ఇట్లు వి_త్తము నిమి_త్తము విన్నపము వాీయఁబడి ముద్రింపఁ బడినది. ఇఁకను దేశాటనము చేసి చందాలు పోగుచేయువారు కా లెను. నావెంట నెవ్వారైనను వచ్చెడు పక్షమున నేను భార్యా సహిత ముగా బొంబాయి పోయి పని చేసెదనని చెప్పితిని. కార్యనిర్వాహక సంఘమువారు సహాయకార్యదర్శియైన హనుమంతరావుగారిని వెంటఁ గొని సకళత్రముగా నేను బొంబాయి పోయి చందాలు సమకూర్చ వలసినదని నిర్ధారణము చేసిరి. అది నాకు దగ్గు వచ్చెడి శీతకాలమ యినను నే నఱువదియేండ్లు దాటినవాఁడ నయినను నిర్వాహకసంఘ నిర్ధారణానుసారముగాఁ బోవఁ బ్రియాణ మయితిని. చి॥ సుందరమ్మ తనభ_ర్త నావెంటఁ బోవుట కిష్టపడక నేను చెప్పఁబోయినప్పుడు నాతో మాటాడకపోయెను. అయినను హనుమంతరావుగారు తన మాటను నాబండిలోఁ బెట్టి ప్రయాణమయి నావెంటను బైలుదే వచ్చిరి. మేము మఱునాఁడు సికింద్రాబాదు చేరి నాఁటి కక్కడ నిల్చి చిపోయితిమి. అక్కడ డాక్టరు. జీ. నాయుఁడుగారు నన్ను చూచి నేను పోవుచున్నపనిని దెలిసికొని మొదటి చందాను పదునేను రూపా యలు నాచేతి కిచ్చిరి. నేను వారియింటికిఁ బోయినప్పుడు కవయిత్రి యైన సరోజినీనాయఁడమ్మగారి యలు మంచముమీఁదఁ బరుండి యుండి బిడ్డలను తనవద్దకుఁ బిలిచి మీ తాతగారు వచ్చినారు చూడుఁ డని నన్ను చూపెను. వారి వివాహమును చెన్నపట్టణములో నేను చేసియుండుటచేత నామె నన్నట్లు పిలిచినది. సరోజినీదేవిగారి తండ్రి తన కొమారిత వివాహమును మాయింటనే చేయవలసినదని నన్ను కోరిరి గాని నే నట్లు చేయక సమాజమందిరములో జరిపితిని. సికింద్రాబాదులో చి॥ శ్రీమతి కొటికలపూడి సీతమ్మ తన యన్న గారియొద్ద నుండఁగా మేము వారి యింటనే బస చేసితిమి. రాజమ హేంద్రివరములో నాభార్యచేత స్థాపింపఁబడిన స్త్రీ ప్రార్థన సమాజ

మును మేము చెన్నపట్టణములో నున్న కాలములో చి॥ సీతమ్మయే
ఁ కుప్పుచువచ్చెను. ఆమె గర్భవతియై మిక్కిలి బలహీనురాలుగా నుం
డినప్పుడు భర్త యామెను చెన్నపట్టణము మాయింటికిఁ బంపెను.
నావద్ద నున్నకాలములో నే నామెకు ఛందస్సును వ్యాకరణమును
నేర్పితిని. అక్కడ నున్నప్పుడే యామె యొక శతకమును జేసెను.
ఆమెకు నాయందు పితృభావము; ఆమెయందును నాకు పుత్రికా
వాత్సల్యము. ఆమె కూఁతురు చి॥ చంద్రమతి చెన్నపట్టణములో
మాయింటఁ బుట్టినదే. ఇట్లు సికిందరాబాదులో నొకదిన మామె
యన్నగారియింటనుండి మఱునాఁటియుదయమున బైలుదేఱి భార్యా
మిత్రసహితముగా బొంబాయికిఁ బోయితిని. అక్కడ నా మిత్రులును
హైందవ సాంఘికసంస్కార పత్రికాధిపతులు నైన నటరాజయ్యరు
గా మమ్మును తమ యింటికిఁ గొనిపోయిరి. చదువుకొన్న వారిలోను
సంస్కార పక్షమువారిలోను ప్రార్థన సామాజికులలోను నాపే
రక్కడ సహితము చక్కఁగాఁ దెలిసియున్న దగుటచేత నక్కడివారు
ను నాకు స్వాగత మిచ్చి నన్ను గౌరవించిరి. న్యాయమూర్తి చంద్ర
వార్కరుగారు న న్నాసభలో నభినందించిరి. యంత్రకారశాఖియం
దున్న వారును నాశిష్యులును నయిన గంటి లక్ష్మీనరసింహాముగారును
నామిత్రులైన న్యాయమూర్తి గణేశ నారాయణ చంద్రవార్కరుగారు
ను నాకు విందులు చేసిరి. నే నక్కడకు విందుల నిమిత్తము గాక చం
దాల నిమిత్తమయి పోయియుండినవాఁడ నగుటచేత మఱికొందఱు
మిత్రులు భోజనములకుఁ బిలిచినను బోవక మిత్రిసాహాయ్యమున
చందాలు పోగుచేయ నారంభించితిని. నే నక్కడనున్న వారము దిన
ములోను తొమ్మిదివందల రూపాయల చందాలు వేయించితిని.
ఈవిషయములో నాంధ్రపత్రికాధిపతులైన కాశినాథుని నాగేశ్వర
రావు పంతులుగారును హైందవసాంఘిక సంస్కారపత్రికాధిపతు

లైన నటరాజయ్యరుగారును నాకు మిక్కిలి తోడుపడిరి. వారి యెడల నేను మిగుల కృతజ్ఞుడనయి యున్నాను. అక్కడ గేదెపాలే గాని యావుపాలు దొరకకపోవుటచేతను చలి యెక్కువగుటచేతను నాకు దగ్గుహెచ్చ నారంభించెను. అందుచేత నే నక్కడ తడవునుండక మరల వలసినవాడ నయితిని. నేనక్కడ నుండగానే యావలకు పూనా వితంతుశరణాలయములోనున్న యిద్దఱు తెలుగు బ్రాహ్మణ వితంతువులు రాజమహేంద్రివర వితంతు శరణాలయములోఁ జేరుటకయి నన్నుఁ గలిసికొనిరి. నేను బొంబాయి వీడ్కొని బైలుదేఱి పూనానుండి నామిత్రుఁడైన హనుమంతరావుగారి వెంట నిద్దఱి బ్రాహ్మణవితంతువులను రాజమహేంద్రివరమునకుఁ బంపివేసి, నేనును నాభార్యయు పూనాలో నిలిచితిమి. మే మక్కడనున్న రెండు దినములును పునావితంతు శరణాలయసంస్థాపకులును నామిత్రుఁ నయిన కర్వేపండితుని యతిథుల మయి యుంటిమి. ఒకదినమున నక్కడి వితంతుశరణాలయములోనే యుండి యక్కడ జరగుచున్న పద్ధతుల నన్నిటిని జూచితిమి. ఆవలకే నామిత్రులయిన బ్రహ్మశ్రీ కోలాచలము వేంకటరావుగారు నన్ను బళ్ళారికి రావలసినదని కోరి యుండినందున పూనానుండి బైలుదేఱి నేనును నాభార్యయు బళ్ళారికిఁబోయితిమి. వా రక్కడ మమ్ము గౌరవించి తమయింటనే యుంచుకొనిరి. ఆయన మాకుఁ బ్రయాణవ్యయములకింద నూఱు రూపాయ లిచ్చి హితకారిణీ సమాజమునకుఁ దాము మున్నిచ్చి యుండిన మూఁడువేల రూపాయల భాగములను గాక సభాపతి యంత్రములలోని మఱి రెండువేల రూపాయల భాగములను దయ చేసిరి. తరువాత నేనును నాభార్యయు వారిని వీడ్కొని బైలుదేఱి గుంటకల్లుమీఁదుగా రాజమహేంద్రివరమును జేరితిమి. తరువాత నేను కాకినాడకుఁ బోయి యక్కడ రు 1332-0-0 ల చందాలను

సమకూర్చితిని. అక్కడ బ్రిహ్మశ్రీ ములుకుట్ల అచ్యుతరామయ్య గారు రు 500-0-0 లును, దివాక బహదూరు దురిసేటి శేషగిరిరావు పంతులుగారు రు 200-0-0 లును రావుబహద్దరు కొమ్మిరెడ్డి సూర్య నారాయణ నాయఁడుగారు రు 100-0-0 లును, రావుసాహేబు పైడా వేంకటచలపతిగారు రు 1166-0-0 లును, నాళము రామలిం గయ్యగారు రు 250-0-0 లును, నాళము పద్మనాభముగారు రు 50-0-0 లును, బ్రిహ్మశ్రీ దుగ్గిరాల వేంకట సూర్య ప్రికాశరావుగారు రు 116-0-0 లును చందాలు వేసిరి. ఇట్లు సమకూర్పఁబడిన ధన ముతో హితకారిణీ సమాజముయొక్క ఋణము కొంత తీఱినది.

1910-వ సంవత్సరము వేసవికాలములో మేము మరల బెంగుళూరికిఁ బోయితిమి. ఈసారి మాతో న్యాపతి జానికమ్మను రామరాజు గడ్డి మంగమ్మను దీసికొనిపోయితిమి. మేము చెన్న పట్టణములో దిగినప్పుడు దొరతనమువారి తెలుఁగు భాషాంతరీ కర్తయయిన గోఖేటి కనకరాజుగారు రమోమార్గకార్యస్థానమునకు వచ్చి మమ్మఁగలిసికొని తమయింటికిఁ దీసికొనిపోయి యాదరించిరి. అక్కడఁ గొన్నిదినము లుండి మేము బెంగుళూరికిఁ బోయితిమి ఈ సారి మే మక్కడ మా స్వగృహములోనే ప్రివేశించితిమి. మేము పోవునప్పటికి నా మిత్రులు గృహమును గట్టించి నివాసమున కర్హ మగునట్లు చేసిరి. మేము వెళ్ళినతరువాత లోపలికి మంచినీళ్ళు వచ్చు టకు గొట్టములు పెట్టించితిమి. విద్యుద్దీపముల కేర్పాటు చేసితిమి. దొడ్డిచుట్టును గోడలను పెట్టించితిమి. ఆయి ల్లన్నివైపులనుండియు మంచిగాలి వచ్చుట కానుకూల్యములు గలదయియుండెను. ఈయన్ని సౌఖ్యములను విచారించియు ముఖ్యముగా మా కక్కడ నధికారో గ్యము కలుగుచుండుటనుబట్టియు నాభార్య సంవత్సరములో నాఱు మాసము లాయింటనుండి సుఖింపవలెనని నిశ్చయించుకొనెను. ఆమె

స్వీయచరిత్రము

కోరిక ప్రకారముగా నక్కడ నాఱునెల లుండుటకు నేనును సమ్మతించితిని. ఈసంగతి నామె మా యిరుగుపొరుగులవా రందఱితోను జెప్పి సంతోషించెను. మే మక్కడ స్థిరముగా నుండుటకయి కావలసిన పాత్రసామగ్రిని బల్లలు మంచములు తోళ్ళు రోకళ్ళు మొదలైన వానిని సమస్తమును గొంటిమి. ఈసారి మావెంట గొని వచ్చిన శ్రీమతి న్యాపతి జానికమ్మకు వివాహముచేసితిమి. ఇది బెంగుళూరిలో జరగిన మొదటివితంతువివాహము. వితంతువివాహశాసనము మైసూరు రాజ్యమునందు వ్యవహారములో లేదు. అందుచేత మేమీ వివాహమును స్వగృహమునందు చేయుటకు వీలులేక యింగ్లీషురాజ్యమయిన దండుపట్టులోనికి వధూవరులను దీసికొనిపోయి యక్కడ చేయవలసినవార మయితిమి. ఈ వివాహ మక్కడ నూతనమయిన దగుటచేత బెంగుళూరులోని పెద్దమనుష్యులు విశేషముగా వచ్చి తాంబూలాదిసత్కారములను గైకొని సంతోషించి పోయిరి. మాతో వచ్చిన శ్రీమతి మంగమ్మ వితంతు శరణాలయములో నుండినవారిలో నెల్ల నాభార్య కధికప్రియురాలు. అందుచేతనే యీసారి యామెను నాభార్య వెంట గొనివచ్చినది; నాభార్య కామెయందు పుత్రికావాత్సల్యము. ఆమెకును నాభార్యయందు మాతృస్నేహము. ఆమె వితంతు శరణాలయములోనే యుండినను తఱుచుగా మాయింటికి వచ్చి నాభార్యకు సమస్తోపచారములను జేసి పోవుచుండెడిది. కాబట్టి వీ రిరువురును తల్లిబిడ్డలవలె నుండెడివారు. నాభార్య నాతో మనమంగమ్మను వివాహముచేసి పంపివేయవలదనియు, పెండ్లిచేసిమనయొద్దనే యుంచుకొందమనియు, పలుమాఱు చెప్పుచుండెను. శ్రీమతి జానికమ్మ వివాహమయిన తరువాత బెంగుళూరు విడిచి వచ్చినవార మందఱమును సుఖముగా మరల రాజమహేంద్రవరము చేరితిమి.

నాలుగవ ప్రకరణము

అసహాయదశ

(క్రీస్తుశకము 1910 మొదలు 1913వ సంవత్సరము వఱకు)

1910వ సంవత్సరమునందీసారి నేను బెంగుళూరునుండి వచ్చి నతరువాత రెండుమాసములైనను గడవకమునుపే యాకస్మికముగా నాకొక్క ఘోరవిపత్తు సంభవించి న న్నీలోకములో నసహాయునిఁ జేసినది. బెంగుళూరినుండి నాభార్య యిక్కడకు సంపూర్ణారోగ్యము తో వచ్చినది. తరువాతనైనను రోగచిహ్నములేవియు కనఁబడలేదు. ఆగష్టు నెల 11వ తేదీని పైకి నాభార్య యారోగ్యవతి యయి సుఖ ముగా నున్నట్లే కనఁబడినది. ఆదినమునఁ బ్రాతఃకాలమునను సాయం కాలమునను తానే స్వయముగా వంటజేసి పెట్టినది. రెండుదినముల క్రిందట మాయా వొకటి యానఁగా గతదినమునందువలెనే నాఁ డును జున్నుచేసి నాకుఁ గొంచెము పెట్టి యితరులకుఁ బెట్టి తానింత తినెను. నాఁటి సాయంకాలము కనపర్తి శ్రీరాములుగారు నన్ను చూ చుటకయి మాతోఁటకు రాఁగా తా నాయనతో కొంతసేపు మా టాడి కొంచెము జున్ను పెట్టెను. నాఁటిరాత్రి మేమిద్దఱమును కలిసియే భోజనము చేసితిమి. భోజనము చేయునప్పుడు మఱునాఁడు తా నుద యమునసే చలిదియన్నమును తిని ప్రేమావతిని వైద్యశాలకుఁ దీసి కొనిపోయి మం దిప్పించి వచ్చెదనని నాతోఁ జెప్పెను. ప్రేమావతి పతితయువతీ రక్షణశాలలోని యొక బ్రాహ్మణ వితంతువు కని విడి చిపోయిన బిడ్డ. ఆబిడ్డను నాభార్య పెంచుచుండెను. నేను భోజనము చేసి మేడమీఁదికిఁ బోయినతరువాత నింట పనులన్నిటిని దీర్చుకొని పశువులకు గడ్డి వేయించి తాంబూలము వేసికొని రాత్రి పదిగంట లకు మేడమీదకు వచ్చి యీశ్వర ప్రార్థనము చేసి తాను బోయి

వసారాలోనున్న మంచముమీఁదఁ బరుండి నిద్రపోయెను. నాభార్య మేడపైకి వచ్చినప్పటికే గదిలో నేను నిద్రిపోయితిని. నేను సాధారణముగా రాత్రి యెనిమిదిగంటలకే భోజనము చేసి తొమ్మిది గంటలకు నిద్రిపోవుట వాడుక. తెల్లవాఁజామున నాభార్య నాలుగు గంటలకో నిద్రలేచి గంటసేపు నాతో మాటాడుచుఁ గూరుచుండి యైదుగంటల కీశ్వరప్రార్థనము చేసికొని కిందికి దిగిపోవుట యాచారము. నేనారాత్రి మూడుగంటలు కాకముందే లేచి తలుపుతీసి కిందికి పోయితిని. నేను తలుపుతీసిన చప్పుడు వినఁబడఁగానే "కిందికి పోవుచున్నారా? దీపమున్నదా? జాగ్రతగా చూచిపొండి" యని పలుకరించుట వాడుకయైనను నాఁడట్లు పలుకరింపలేదు. నేను దొడ్డిలోనికి వెళ్ళివచ్చి నాభార్య మంచమువద్దకు పోయి మెల్లఁగా 'నిద్రిపోవుచున్నావా' యని యడిగితిని. బదులు పలుకకపోవుటచేత నేనుపోయి నామంచమునిమీఁద మేలుకొనియే పరుంటిని. కొంతసేపటికి గడియారము నాలుగు గొట్టినది. నాభార్య లేచినచ్చి పడక కుర్చీమీఁద కూర్చుండి నాతో మాటాడ మొదలుపెట్టువేళ యయినది. ఇంకను లేచి రాలేదు. నేనప్పుడు నామంచముమీఁదనుండి దిగి నాభార్య మంచమువద్ద నిలుచుండి "ఇంకను నిద్రిమెలఁకువ రాలేదా?" యని యడిగితిని. నాపలుకునకు మాఱుపలుకలేదు. రాత్రి ప్రొద్దు పోయిన దాఁక పనిచేసి వచ్చియలసి గాఢనిద్రపోవుచున్నదని తలఁచి నిద్రాభంగమచేయుట కిష్టములేనివాఁడ నయి లేపక నేను మడత కుర్చీమీఁద గూరుచుండి యుంటిని. ఇంతలో గడియార మైదుగంటలువేసెను. నాభార్య యప్పటికిని లేచిరాలేదు. ఆమె యైదుగంటల తరువాత నెప్పుడును పరుండెడిదికాదు. అందుచేత నేనుపోయి పిలిచి లేపి పలుకక పోఁగా మీఁద చేయివేసి కదల్చితిని. దేహము చేతికి చల్లగా తగిలి లేవకపోఁగా నేమియుఁ దోఁచక యెట్లో మేడదిగి వైద్యుని (డాక్టరును)

పిలుచుకొని వచ్చుటకయి వితంతు శరణాలయమువద్దనుండి పోవుచు
నందు కాపురమున్న పులవర్తి సుబ్బారావును లేపి ''నాకు వేగముగా
నడవ కాళ్ళాడకున్నవి, నీవు పరుగెత్తుకొనిపోయి పొరుగుతోటలో
నున్న డాక్టరును లేపు'' మని పంపి నేను వెనుకపోయితిని. నేను పోవు
నప్పటికి డాక్టరులేచి యీవలకు వచ్చెను. నాభార్యకు మూర్ఛవచ్చి
నది తత్క్షణము రావలెనని నేను కోరఁగా నతఁడు లోపలికి పోయి
మందుబుడ్లు మొదలయినవి తీసికొని నావెంట వచ్చెను. అతఁడు
నాతో మేడయెక్కి నాభార్యను పరీక్షించి చూచి యేమియు చెప్పక
యూరకయుండెను. ''ఏమి? యూరకుంటిరేమి?'' యని నేనడుగఁగా
''ప్రాణముపోయిన'' దని మెల్లగా నతఁడు చెప్పెను. నే నామాట
నమ్మక చక్కఁగాఁ బరీక్షింపవలసినదని యడిగితిని. ప్రాణముపోయి
ఒకఁడు నాలుగు గంటలసేపయి యుండునని చెప్పి యాయనలేచెను.
ఆయన వెంట నేనును గది గుమ్మమువఱకును నాలుగయిదడుగులు
నడిచితిని. ఆయన గుమ్మముకడ నిలువఁబడి న న్నోదార్చి ధైర్య
ముగా నుండవలసినదని బోధించి మెట్లుదిగెను. నేనును గోడకుఁ జేర
గిలఁబడి నిలువఁబడి యుండఁగా లోపలినుండి యేదో వికార మూర
భమయి కాళ్లు తడఁబడ దడ పుట్టెను. నేను పడిపోవుదుమని తత్క్షణమే
నేలపైఁ గూలఁబడి కన్నులుమూసికొని యీశ్వరునిఁదలఁచి ప్రార్థింప
వలెనన్న చింతతో ''ఓయీశ్వరా! వృద్ధదశలో నాకిట్టి మహాపదను
దెచ్చి పెట్టితివా?'' యని మొదటివాక్యము నంటిని. అనునప్పటికి
''ఓయీ! దుఃఖపడఁబోకుము. ఇది మీయుభయుల మేలుకొఱకే
జరిగినది'' అన్నమాటలు నాకు విస్పష్టముగా వినఁబడినవి. క్రింది
నుండి యెవరో వచ్చి ననున్నాఅడించుచున్నారని తలఁచి కన్నులువిప్పి
నలుదిక్కులు చూచితిని. ఏప్రక్కను ఎవ్వరును కనఁబడలేదు. ఇది
యంతయు నాభ్రమయే యయియుండవచ్చును గాని నాకు మాత్రమది

యీశ్వరవాక్యమని దృఢముగా తోఁచినది. ఆవఱకు నాకున్న విచారమంతయు క్షణములో నదృశ్యమయి నామనస్సు నిర్మలమఁది నిర్విచారమయ్యెను. అప్పు డేమియు నాపదరానట్లుగానే నేను ధైర్యముతోలేచి నాభార్య మంచమువద్దకుఁబోయి పరీక్షించి చూడఁగా నామెమొగమునందు జీవకళయేమియుఁ దొలఁగక హాయిగా పరుండి నిద్రిపోవుచున్నట్లే నాకంటికిఁ గనఁబడెను. ముక్కు-వద్ద వ్రేలుపెట్టి చూచితినిగాని యూపిరియాడుచున్నట్టు కనఁబడలేదు. పక్క- దుప్పటి యేమియు చెదరక వేసినది వేసినట్లే యుండెను. తలలో పెట్టుకొన్న గూలాబిపువ్వు వాడక యప్పుడు పెట్టుకొన్నట్లుగానే యుండెను. పరుండఁబోవునప్పుడు నోటిలో వేసికొన్న లవంగపుమొగ్గ పండ్లసందున యథాప్రకారముగానే యుండెను. రాత్రి మేడమీఁదికి వచ్చిన తరువాత నావఱకుఁగట్టుకొనియుండినబట్టను విడిచి కట్టుకొన్నవిలువగల చీర యేమియు నలుగక తొలఁగక కట్టుకొన్నది కట్టుకొన్నట్లుగానే యుండెను. పెట్టుకొనియుండిన నగలు పెట్టుకొన్నట్లుగానే యుండెను. వీని నన్నిటినిబట్టి విచారింపఁగా నాభార్య యించుకైన నాయాసపడలేదనియు కొట్టుకొనలేదనియు మూలుగలేదనియు రాత్రి యొంటిగంటకో రెండు గంటలకో నిద్రలోనే ప్రాణముపోయెననియు స్పష్టమయినది. కొంచెమయినను మూలిగియుండినయెడల నేనుతప్పక లేచియుందును. సర్పదంశన చిహ్నములు గాని విషప్రయోగలక్షణములుగాని యణుమాత్రమును గనఁబడలేదు. పెద్దతనములో నీప్రకారముగా హృదయవ్యాపార మాకస్మికముగా నిద్రలో నిలిచి పోవుట కలదని డాక్టరుగారు చెప్పిరి. ఎందునకో వైద్యుఁడు వచ్చె ననుకొనుటయేకాని యిట్టి వైపరీత్యము జరగెనని యెవ్వరు నెఱుఁగరు. మరణమునకు సందేహములేదని నేనును నిశ్చయముచేసికొన్న తరువాత కిందికి దిగివచ్చి, యక్కడనున్నవారితో నాభార్య మరణవార్తను

దెలిపి, పట్టణమునకుఁబోయి కొందఱి మిత్రులతోఁ దెలుపవలసిన
కొన్ని మనుష్యులను బంపి, నేను మరల పైకిపోక మేడకిందనున్న పడక
కుర్చీలోనే కూరుచుంటిని. అప్పుడు వితంతు శరణాలయములోనివా
రందఱును విలపించుచువచ్చి పయికిఁ బోయి చూచి యేడువఁ
దొడఁగిరి. ఇంతలో పట్టణమునుండి పలువురు మిత్రులువచ్చి నాభా
ర్యను మేడమీఁదినుండి కిందికిదింపి మేము వాసముచేసెడి యింటి
ముందు వసారాలో పడకకుర్చీమీఁదఁ గూర్చుండఁబెట్టిరి. ఆమె
యప్పుడా కుర్చీమీఁద జీవించి కూర్చుండి యున్నట్లుగానే యుండెను.
అప్పు డామె పెంచిన పిల్లియొకటి వచ్చి పైకిదూఁకి యామెయెడిలోఁ
గూరుచుండెను. ఆమె మనుష్యుల విషయమయి మాత్రమే కాక
పశువులు కుక్కలు పిల్లులు మొదలయిన గృహ్యజంతువుల విషయ
మందు కూడ నపారదయ కలదయి వానిని బెంచి సంరక్షణము
చేయుచు వానికి రోగములు వచ్చినప్పుడు మనుష్యులకుఁ జేసినట్లే
యుపచారములు చేయుచుండెడిది; తాను బజాఱుపూర్ణమునఁ
బోవ తటస్థించినప్పు డెల్లను వాని నిమిత్తమయి యేదో కొనితెచ్చి
వానికిఁ దప్పక పెట్టుచుండెడిది. అంచేత నాభార్య బండిదిగఁగానే
తమకేదో తెచ్చిపెట్టునని యెఱిఁగి తోఁకలాడించుచు కుక్కలును
మ్యావని యఱచుచు పిల్లియు వెంటఁబడుచుండెడివి. మేము తోఁటలో
నొంటిగా నుండిన కాలములో మాకు కుక్కలే ధనప్రాణములకు
రక్షకములుగా నుండెను. మావద్ద బ్రౌనని యొకకుక్క యుండెను.
అయోమార్గయంత్రికారుఁ డొకఁడు రాజమహేంద్రివరమునుండి
స్థానాంతరమునకు మార్పఁబడినప్పు డాని నామిత్రుని కొకని
కియ్యఁగా నతఁడు నాకిచ్చెను. అది మాదగ్గఱ మచ్చికపడినను విప్పి
నప్పుడెల్లను పాఱిపోయి తన పూర్వ్యయజమానుఁడున్న యింటివద్ద
నుండుచువచ్చెను. ఇట్లు రెండుమూఁడు మాసములు గడచిన పిమ్మట

దాని పూర్వాయజమానుని స్థానమునవచ్చిన క్రొత్త యంత్రికారుఁడు మీకుకక్క మాయింటికి వచ్చిన యెడల తుపాకితోఁ గాల్చి చంపి వేసెదనని నాకు వర్తమానము పంపెను. అది నిష్కారణముగాఁ జచ్చిపోవునని జాలిపడి దానిని నాకిచ్చిన మిత్రునికడకుఁ బంపి మఱి యెవ్వరికైన నిచ్చివేయుమని కోరితిని. అతఁడు దానిని గోదావరి కావల కోవ్వూరిలోనున్న యొక యయోమార్గోద్యోగి కిచ్చివేసెను. వారముదినము లయిన తరువాత నొక నాఁటిరాత్రి నేను భోజనము చేయుచుండినప్పుడు చేయి కడుగుకొనుటకయి నాభార్య దొడ్డిలోనికిఁ బోఁగా నొక కుక్కవచ్చి నాభార్యముందు తోఁక యూఁడించుచు నిలిచెను. "మన బ్రౌని వచ్చినదండోయి" యని నాభార్య కేకవేసి ననున్నఁ బిలిచి చూపెను. నాఁటినుండియుఁ గుక్క తోఁటవిడిచిపోవక విశ్వాసము కలదయి యుండెను. ఒకనాఁటి రాత్రి నాభార్య యేదో పని నిమిత్తమయి యావలకుఁ బోఁబోవుచుండఁగా, ఈ కుక్క యడ్డమువచ్చి నిలిచి ముందుకు పోనీక వెనుక కామెను ద్రోసివేసెను. కుక్క యల్లరుల చేయుచున్నదా యని ముందుప్రక్క నిదానించి చూడఁగా దీపము వెలుతురున పెద్దపా మొకటి సమీపమునసే పాఁకుచుండెను. పాము పామని నాభార్య కేకలు వేయఁగా నేనును సేవకులును బరుగెత్తుకొనివచ్చి పామును జంపివేసితిమి. తనప్రాణము కాపాడినదని దానియందు నాభార్య యధికప్రేమ కలదయి దానికి పుండుపడి రోగము వచ్చినప్పుడు పుండు తాను స్వయముగా కడిగి మందు వేయుచు దానికి మరణము సంభవించినప్పు డెంతో సంతాపము నొందెను.

నాభార్య మరణవార్త పట్టణములో తెలియఁగానే యేడు ఘంటలు మొదలుకొని జనులు తీర్థప్రజవలె గుంపులు గుంపులుగా మా తోఁటలోనికి రాఁదొడఁగిరి. ఆవచ్చినవారిలో హిందువులును మహా

మ్మదీయులును, క్రైస్తవులును, బ్రాహ్మణులును, శూద్రులును, శుద్ధ జ్యోతీయులును, సంస్కారప్రియులును, పుణ్యస్త్రీలును, వితంతువులును, వృద్ధులును, పిన్నవయసువారును కూడ నుండిరి. వచ్చినవారిలో కొందఱు తమ కుటుంబములోనివా రెవ్వరో పోయినట్లుగా నా భార్య నిమిత్తమయి విలపింపఁజొచ్చిరి. ధైర్యము చెప్పి యేడు పుడిపి ననొన్నదార్పు వచ్చిన వారు కొందఱు నన్నుఁ జూచి యేడువ సాగఁగా నేనే వారి యేడు పుడుపనలసినవాఁడ నయితిని. నేను పైకెంత ధైర్య ముగలవాఁడనుగా నున్నను పొగలేని నిభృతాగ్నివలె హృదయాంత రాళమును దహించుచు శోకాగ్ని దుర్భరమయినప్పు డెల్లను మేడ మీఁదికి బోయి యెంటిగా నీశ్వరుని ప్రార్థించి తద్దయామృతప్రసార మువలన లోపలి దుఃఖానలమును కొంత శాంతపఱుచుకొని వచ్చుచు వచ్చితిని. పదునొకండు గంటలప్పుడు మిత్రులు మొదలయినవారు బలవంతపెట్టి భోజనమునకు విస్తరిముందు నన్నుఁ గూరుచుండఁబెట్టిరి కాని నేను భోజనము చేయలేదు. నాభార్యయెడలఁ గల గౌరవమును దెలుపుటకయి క్రైస్తవపాఠశాలయు హితకారిణీ పాఠశాలయు నా దినమున మూసివేయఁబడినవి; ఇంగ్లీషున ప్రకటింపఁబడెడియొక పత్ర పత్రిక తక్కు తక్కిన వార్తాపత్రిక లన్నియు నాభార్య మృతి విషయ మయిన యనుబంధములను బ్రకటించినవి; ఆపత్రికలు ముద్రింపఁబడె డు ముద్రాయంత్రము లన్నియు నాదినమున మూసివేయఁ బడినవి. ప్రాడ్వివాకులు సహితము తమ సభను మూసివేసి కొందఱు న్యాయ వాదులతోఁ గూడ మాతోఁటకు వచ్చిరి. ఇట్లు పురజను లెల్లరును నాయాపదకు వగచి తమ సానుభూతిని గనఁబఱిచినందునకయి నే నెంతయుఁ గృతజ్ఞుఁడనయి యున్నాను. నాభార్యకు దహన సంస్కార మును తోఁటలోనే చేయించుటకు నిశ్చయించి మూఁడుగంట లయి నతరువాత ప్రేతమును ప్రార్థనాదికమును నిర్వర్తించుటకయి యానం

దాశ్రమమునకుఁ గొనిపోయితిమి. ప్రార్థనములు మొదలైనవి జరిపిన పిమ్మట శవమును తోఁటలోనే యొక చివరను దహనము చేసితిమి. దహనము ముగియునప్పటికి రాత్రి యేఁబగఁటలయినది. అంతవఱకును జూడవచ్చినవారు తోఁటలో నేనూఱుగు రుండిరి. ప్రాతఃకాలము నుండి యప్పటివఱకును తోఁటలోనికి వచ్చుచుఁ బోవుచు వచ్చినవారి సంఖ్య రెండువేలకుఁ దక్కువ యుండదు. ఈమరణవార్త నెవ్వరో చెన్నపుర వృత్తాంత పత్రికలకుఁ దంత్రీ ముఖమునఁ దెలుపుటచేత మఱునాఁటినుండియు నాకు దుఃఖోపశమన తంత్రీవార్తలును లేఖలును రాఁదొడఁగెను.

ఈదుఃఖవార్తను కసపర్తి శ్రీరాములుగారు కాఁబోలును తంత్రీముఖమునఁ దెలుపఁగా నాభార్య ప్రేమతోఁ బెంచి పెద్దవానిని జేసిన గోగులపాటి వీరేశలింగము శీఘ్రకాలములోనే వచ్చెను. అతని భార్య కిచ్చుటకయి నాభార్య పెట్టెను దీసి బనారసుచీరను బైకిఁ దీయునప్పటి కెంత యాపుకొన్న నాగక లోపలినుండి దుఃఖము పొరలివచ్చి నాకన్నులనుండి నీరు కాలువలు గట్టెను. అతఁడును పెద్ద పెట్టున నేడ్చెను. అతనిభార్య కిమ్మని బనారసు చీర నతనిచేతి కిచ్చి, తక్కిన చీరలలో ముప్పదిరూపాయల వెలచేయు చీరయొకటి పులవర్తి సుబ్బారావు భార్యకును, ఇంకొక వెలగల పట్టుచీరను నాభార్యమఱఁదలికిని, ఇచ్చి మిగిలిన చీరలను రవికలను వితంతుశరణాలయములోని వారికందఱికిని బంచిపెట్టితిని. ఈకడసారి బెంగుళూరినుండి వచ్చిన ప్పుడు చెన్నపట్టణములో బట్టలయంగళ్లకుఁ బోయి కొన్నిచీరలు కొంటిమి. మాతో వచ్చినమంగమ్మ కామెయన్నగారు పంపిన పదిరూపాయలతో నొకచీర కొంటిని. అప్పుడు నాభార్య మంగమ్మవంక జూచి, 'నాకు బాబయ్యగారు చీరకొని యిచ్చినారని మీయన్న గారికి వ్రాయు' మనిచెప్పెను. ఆమాటల కర్థము మంగమ్మవద్ద సొమ్మి

పుచ్చుకొనక నాసామ్మతోనే యాచీరను కొని యియ్యవలసిన దన్నట్టు గ్రహించియు నప్పటి కేమియు ననక యూరుకుంటిని. చీరలను వితంతు శరణాలయములోనివారి కిచ్చునప్పుడు నాభార్య మాటలు నాకు స్మరణకు రాగా, నాభార్య బొంబాయివెళ్ళి నప్పుడు కొన్న పండ్రెండు రూపాయలచీరను మంగమ్మ కిచ్చితిని. సమాధికట్టించెడి యుద్దేశముతో నాభార్యయస్థికలను గొన్నిటిని నే నొకపెట్టిలోఁబెట్టి జాగ్రత్తచేసియుంచి, వితంతు వివాహములు చేసి కొన్నవా రడుగఁగా తక్కినవానిని వారిని దీసికొని పోనిచ్చితిని. గోగులపాటి వీరేశలింగము నాయొద్దనున్న యస్థికలలోఁ గొన్నిటిని దనకిమ్మని యడుగఁగాఁ గొన్నిటి నతని కిచ్చితిని. మేము పెంచి పెద్ద వారిని జేసినవారి గోగులపాటి వీరేశలింగ మొకఁడు, పులస్తి సుబ్బారా వొకఁడు. వీరేశలింగము తన నాలవమాసమునసే మా యింటికివచ్చి యదుపాజ్ఞలలోఁ బెరిగినవాఁడు; సుబ్బరా వెనిమిదేండ్ల వఱకును దండ్రియుంచుకొన్న శూద్రాంగనవద్ద పెరిగి చెడుమాటల కును చెడునడతకును నలవాటు పడినవాఁడు. వీరేశలింగము నాభార్యను కన్నతల్లినివలెఁ జూచి ప్రేమించుచు చెప్పినట్టు వినుచుండెడి వాఁడు; సుబ్బరావు నాభార్యను సవతితల్లివలెఁ జూచి యెరువుగాఁ దలఁచుచు చెప్పినట్టు వినక ధిక్కరించుచుండెడువాఁడు. అందుచేత నాభార్య యొకనిని తనవాఁడన్న యనురాగముతోను, రెండవవానిని దిక్కులేనివాఁడన్న జాలితోను బెంచెను. కన్న మోహమున కంటెఁ బెంచినమోహ మధికమగుటచేత వీరేశలింగమును పుత్రాధికముగాఁ బ్రేమించుచు తన మేనకోడలి నిచ్చి వివాహముచేసి తనయొద్దనే యుంచ్ఛొనవలెననియు వృద్ధదశలో తన కతఁడు ప్రాపుగా నుండుననియు తలఁచి యుండెను. తనమేనకోడలిని వివాహముచేయు ప్రయత్నము సాగక యతఁడు మైసూరులోని సంబంధమును కుదుర్చుకొన్నప్పుడు

సహితము వివాహానంతరమున నతఁడు తనయొద్దనే యుండుననుకొనె నుగాని ప్రాయశ్చిత్తము చేయించుకొని తన్ను విడిచి పోవునని యెఱుఁగదు. అతఁడు ప్రాయశ్చిత్తము చేయించుకొని వివాహమాడి తన్ను విడనాడెనన్న సంగతి తెలిసినప్పు డామె మపస్సునకు దుఃఖము కలిగి కొన్నివారములు మనస్స్వాస్థ్యము లేనిదయి యుండెను. ఆకాలము లో నామెచే రచియింపఁబడిన యీ క్రింది కీర్తనమువలన నప్పటి యామె మనస్థితి తేటపడును.

జంఝూటి రాగము—చాపుతాళము.

పల్లవి.

దేవ! నీవునాకు మనస్థిమిత మొసఁగవే
కావుమనుచు వేఁడితి కనికరము చూపవే.

చరణములు.

1. తల్లి తండ్రివనుచు నిను నమ్మి ధర్మ్ముపై బుద్ధినుంచి
తల్లితోడును విడనాడిన నీతనయ నాదరింపవే—దేవ !

2. కల్లగాదు సుతుని బాసి తల్లడిల్లుచుంటిని
ఉల్లమందునిలిచి నీవు నామనసు చల్లచేయవే—దేవ !

3. భర్తగారే దైవమనుచు పాటుపడుచుంటిని
భర్తగారికారోగ్యమొసఁగి భక్తవత్సల ! కానవే—దేవ!

4. ఇతరచింతలనువిడిచి యిఁకను నీపై భక్తినుంతు
సతము సంసారవార్ధికి సహాయముగానుండవే—దేవ !

5. జన్మమెత్తిలోకముసుఖము నెన్నఁడెఱుంగనైతిని
ఎన్నరానికష్టములకు నెన్నికగానుంటిని—దేవ!

6. కష్టసుఖము లితరులకుఁ జెప్పిన కార్యమేమిలేదుగా
కష్టములను బాపి నీపట్టి నాదరింపవే—దేవ !

7. మనసుకలఁకనొందుచుండిన మరికార్యము లేదుగా
మనసునందు కలఁతదీర్చి మన్నించికావవే—దేవ!
8. మోక్షమునకుదారిఁజూపి మోహపాశములనుగోయ
దీక్షను వహించినట్టి దీనరక్షక కావవే—దేవ!
9. నినుఁదలంప నామనంబు నెమ్మదిని బొందెఁగా
ఘనుఁడ! నాదుపరితాపము గడియలోఁబాపితివిగా—దేవ!

ఈశ్వరభక్తిచేత నామె యల్పకాలములోనే యాదుఃఖమును మఱచి స్వస్థచిత్తురా లయి సత్కార్యకరణమునందు తనకాలము నుత్సాహముతోఁ గడపఁ జొచ్చెను. ఇఁక నామె పెంచిన రెండవ వాఁడగు సుబ్బరావు మాయింట నుండెను. అతనిని తనవద్ద నుంచు కొనవలెనని కాని, యతఁడు తనయొద్దనుండి తన్ను తిన్నఁగాఁ జూచు ననికాని, యామె యెప్పుడును తలఁపను నమ్మను లేదు. అతనిని బాగు చేసి పెండ్లిచేసి పంపివేయవలె ననియే యామెకోరిక. అతఁ డామెకు తఱుచుగా మనస్తాపమును గలిగించుచునే యుండెను. వితంతుశరణాల యమునకు గణపవరమునుండి గ్రామపాచకుని తోఁబుట్టు వైన మంగమ్మయను పదునాఱేండ్లప్రాయముగల బాలవితంతువు వచ్చెను. ఆవితంతువు చదువుకొన్నదియు తెలివి గలదియు కాకపోయినను చిన్నదిగానుండుటచేత సుబ్బరావునకిచ్చి వివాహము చేయుటకు తగినయీడు కలదిగా నుండునని యెంచి యతనితోఁజెప్పఁగా నతఁ డందునకు సమ్మతించెను. తరువాత నాతోఁజెప్పి యాబాలవితంతువును మాయింటనే యుంచి పదిగంటలనుండి పాఠశాలకుఁ బంపి వదివించుచు ప్రాతస్సాయంకాలములయందు తానే వంటమొదలైన పనులయందు దిద్దుచుండెను. ఇట్లుండఁగా నొకనాఁడు సుబ్బరావు తాను చదువుచెప్పుట కవకాశము లేదన్న మిషమీఁద నెప్పుడును వంటపనియేనా యని నాభార్యపైని కోపపడి యేవోమాటలనెను.

నాభార్య యప్పటికూరకుండి జరగినవృత్తాంతమును నాతోఁ జెప్పెను. వివాహముచేసి వేగిరమే పంపివేయుద మంతవఱకును కొంచె మోపిక పెట్టుమని నేను నాభార్యతోఁజెప్పితిని. తరువాత నామె యాచిన్న దానిని వంటలోనికిఁ బిలువక తానే రెండుపూటలును వంటచేసి పెట్టుచుండెను. 1908 వ సంవత్సరమునందు వారికి వివాహముచేసి వేఱుగా కాపురముపెట్టి వాసముచేయుటకు మాతోఁటలోనే యిల్లిచ్చితిని. అతని కిన్నిసుపేటలో తండ్రి యిల్లున్నది. అయిల్లుసహితము తండ్రికి స్త్రీపునర్వివాహసమాజమువా రిచ్చినదే. అయింటివాఁడ వచ్చెడు నాలుగురూపాయల యద్దెను అతఁడు నెలనెలకు వసూలు చేసికొని యావఱకే రక్షణనిధిలో వేసికొనుచుండెను. పెండ్లి కాఁగానే యిన్నూఱు రూపాయలను రక్షణనిధిలో వేసికొనుటకిచ్చి, నా పుస్తక వికీయస్వాతంత్ర్యమును గుస్నేశ్వరరావు సోదరుల వద్దనుండి పుచ్చుకొని నెలకు పదునేను రూపాయల జీతమేర్పఱచి పుస్తకముల వికీయించుపని కీతనిని నియమించితిని. ఆవఱ కీతనిని నేను పదు మూఁడేండ్లనుండి పోషించుచు నన్నవస్త్రాదులకు కాక చదువుకొఱ కును విశేషముగా వ్యయము చేసితిని. రెండుసారులు సర్వకళాశాలా పరీవేశపరీక్షకు పోయినను పరీక్షయం దితఁడు కృతార్థుఁడు కాక పోయెను.

నాభార్య యప్పుడప్పుడు తన ప్రార్థనలయందు "భర్తగారి కంటె ముందుగా నన్ను నీసాన్నిధ్యమునకుం గొనిపొమ్ము" అని యీశ్వరునిఁబ్రార్థించుచుండుట గలదు. మరణమునకుముందు రెండు మూఁడు వారములకిందట నిట్టిప్రార్థన యొకటి పట్టీపట్టని నిదురలో నాచెవినిబడెను. నేనప్పటికూరకుండి తెల్లవాఱుజామున లేచినప్పుడు మేముచేయు సంభాషణములో నీపరిస్థావనను దీసికొనివచ్చి దైవవశ మున నా కేమైన ప్రాణాపాయము సంభవించు సూచనలు కనఁబడి

నప్పు డాత్మహత్యకుఁ బ్రియత్నింపఁ గూడదని నొక్కి చెప్పితిని. ఈ నట్టిపాపకార్యమున కెప్పుడును బ్రియత్నింప ననియు, ఈశ్వరుఁడు తనప్రార్థన నంగీకరించి తన్ను ముందుగానే తనసాన్నిధ్యమునకుఁ దీసికొనిపోవు ననియు, నాకంటెముందుగానే తనకు స్వాభావిక మరణము సంభవించునని తనకు దృఢముగాఁ దెలియు ననియు, నాభార్యచెప్పెను. అయినను నే నామాటలు నమ్మలేదు. నాభార్య యారోగ్యశీలురాలును, దృఢకాయురాలును, అయి యుండుటచేతఁ జిరకాలము జీవించుననియు, నేను సదా రోగశీలుఁడను గాను దుర్బలకాయుఁడనుగాను ఉండుచుండుటచేత నే నెప్పుడో యేనిమిషమునకో యీలోకమును విడుతుననియు, నమ్మియుంటిని. అందుచేత నేనీవిషయమును దలఁచుకొనునప్పుడెల్ల నామనస్సును రెండువిచారములు బాధించుచుండెను. అందొకటి నాభార్యకుఁగల దృఢానురాగమునుబట్టి నాకుఁబ్రాణాపాయదశ తటస్థించినప్పు డేనూతిలోనో గోతిలోనో పడి బలవన్మరణము నొందునేమో యని. రెండవది నాయనంతరమున నాభార్య జీవించియుండినపక్షమున నేనున్నప్పటివలె జరగక యేమికష్టములపా లగునో యని. ఈమరణమువలన నామనస్సులోని యీ రెండువిచారములును దొలఁగెను గాని నావిషయమున నొక్కగొప్ప విచారము పట్టుకొనెను. అది స్వప్రియోజన పరత్వముతోఁ గూడినదగుటచేత ప్రాజ్ఞునకు కలుగవలసినది కాదు. రక్షకుల కెల్లను రక్షకుఁడైన యీశ్వరుఁడే నాకు సహాయుఁడయి యుండఁగా నే నసహాయుఁడ నైతినని చింతిల్లనేల? ఆనందాశ్రమమునకు సమీపములోనే తోఁటలో రాజ్యలక్ష్మి నివాసమును నొక గృహమును కట్టించి దానిలో పాలరాతితో చేయఁబడిన సమాధిని పెట్టి యందులో నాభార్య యస్థికలను నిక్షేపించితిని. ఈపాలరాతిసమాధి కలకత్తాలో మిక్కిలి సుందరముగా చేయఁబడినది. సమాధి కిరుప్ర

క్క-లను నాభార్యయొక్క జన్మదినమును మరణదినమును దెలిపెడు వ్రాఁతలు పాలరాతి పలకలమీఁద చిత్రింపఁ బడినవి. అం దొకటి యింగ్లీషులోను, రెండవది తెలుఁగులోను ఉన్నవి. నాభార్యకు పుష్పాలయం దత్యంత ప్రీతి కలిగియుండెను. అందుచేత సమాధిచుట్టును రాజ్యలక్ష్మి ప్రమదావన మను పేరితో పుష్పవనము వేయఁబడినది. ఈ పుష్పాలతోఁటలో వివిధ స్థలములనుండి తెప్పింపఁబడిన వింత వింతలయిన పూవులచెట్లును, పూవుల దీవెలును గలవు. దీని కంతకును వేయి రూపాయ లయినవి. నాభార్య పేరితో తోఁటలో నొక నుయ్యికూడ ధర్మార్థముగాఁ ద్రవ్వింపఁబడినది. మేము కడసారి బెంగుళూరునుండి వచ్చి జూమిపేటమీఁదుగా బండిలో మా తోఁటకుఁ బోవుచుండినప్పుడు జూమిపేటలోని కొందఱు స్త్రీలు మాబండివద్దకు వచ్చి "అమ్మా! మేము నీళ్లు లేక చచ్చిపోవుచున్నాము. మహారాజు మీ రున్నప్పుడు నీళ్లు తోడుకో నిచ్చెడువారు. మీరు వెళ్ళినతరువాత మీమనుష్యులు మమ్ము తోఁటలోనికి రానియ్య లేదు." అని చెప్పుకొని దండములు పెట్టిరి. ఈదినమునుండి పూర్వమువలెనే మీరు యథేచ్ఛముగా నీళ్ళు తోడుకొనవచ్చునని వారితోఁ జెప్పి, జూమిపేటకు సమీపమున నొక మంచినీళ్ళనుయ్యి యుండిన బాగుండునని నాభార్య నాతో ననెను. ఆమాటలు మనస్సులో నుంచుకొని మఱునటి సంవత్సరమునందే మాతోఁటలో జూమిపేటకు సమీపమున నాభార్యపేరిట నొక నుయ్యి త్రవ్వించుట కేర్పాటుచేసి వేసవికాలములో నేను బెంగుళూరికిఁ బోయితిని. ఇక్కడ నేను నూతిపని నప్పగించినవారు పదియిరువది రూపాయల నిమిత్తము నూతిపనివాండ్రితోఁ దగవులాడి ముప్పాతికపనియైనతరువాత పనిని నిలుపుచేసిరి. అంతట వర్షము లారంభమయి నూయి యంతయు కూలిపోయి చేసినపని వ్యర్థమయ్యెను. 1912 వ సంవత్సరములో వేసవి

కాలములో మరల నుయ్యి త్రవ్వించుట కేర్పాటుచేసి పులవర్తి సుబ్బారావుచేతికి సొమ్మిచ్చి నేను మరలవచ్చులోపల నుయ్యిపూర్తిచేయింపవలసినదని చెప్పి నేను బెంగుళూరికిపోయితిని. నేను మరల వచ్చునప్పటికేదోవిధమున పనిపూర్తి చేయఁబడెను గాని కట్టుపని తిన్నఁగా చేయింపకపోవుటచేతను అరవడి తిన్నగా పూడ్పింపక పోవుటచేతను రెండు మూడు వర్షములు కురియఁగానే నుయ్యి మొదలంటఁ గూలి నేలమట్టమయి చేయించినపనియు వ్యయపఱిచిన ధనమును సర్వమును వ్యర్థమయి పని మొదటికి వచ్చెను. ఈ రెండు తడవలకును రు. 1350-0-0 లు వ్యయ మయినవి. నూతిపని యంతయు నేనే దగ్గఱ నుండి చేయించి యుంటనుగాని త్రిప్పునపని మండువేసవికాలములో చేసినంగాని తగినంత నీ రుండదని యితరులు చెప్పుటచేతను, వేసవికాలములో నెండవేఁడిమికి తాళి నే నుండలేక పోవుటచేతను, ఈపని నొరుల కొప్పగింపవలసివచ్చెను. ఒరుల కప్పగించుటకును తాను స్వయముగా చేయించుటకును గల భేద మీనూతిపనిలో నాకుఁ బూర్ణముగా బోధపడినది. ఇట్లు తలఁచుకొన్న ధర్మకార్యమునకు రెండుసారులు విఘ్నము వచ్చినది. నేను విఘ్నములకు వెఱచి పూనిన సత్కార్యమును నడుమ విడిచిపెట్టెడు స్వభావము కలవాఁడను గాను. అందుచేత నీసారి స్వయముగా నూతిపనిని చేయించి, ముగించి మఱి బెంగుళూరు పోవలెనని నిశ్చయించుకొని పని యారంభించి యీ 1913వ సంవత్సరము ఏప్రిల్ నెల 7వ తేది వఱకును రాజమహేంద్రివరములోనుండి పనిముగించి మఱి బెంగుళూరికి వచ్చితిని. ఈసారి పూర్వపుపని యేమియు పనికిరాక యంతయు క్రొత్తపనియే యయి పనికి రు. 900-0-0 లు పట్టినవి. వచ్చెడి వర్షముల కీసారి నూయి కూలక స్థిరముగా నుండునని నమ్మ్మచున్నాను. ఈశ్వరుఁడు నానమ్మ్మకమును

నిజము చేయునుగాక! * ఈ నూతిలో :సగము జామిపేటపర్జల యు పయోగము కయి విడిచిపెట్టఁబడినను తక్కినసగము తోఁట కుప యోగపడును. ఈ నూతితో నేను తర్విఁంచిన మూఁడు నూతు లును పూర్వమున్న దొకటియుఁ గలిసి తోఁటలో నాలుగు మంచి నీళ్ళ నూతులున్నవి. ఇట్లు మంచినీళ్లనూతు లెక్కువగుటయే కాదు. నేనుపోయి యందు కాపురముండి పనిచేయుచుండుటచేత తోఁటయంతయు నెంతయు నభివృద్ధిచెందినది. నేను కొన్నప్పుడు నూతిసమీపమున నున్న కొంచెము భాగము తప్ప విశేషభాగము చీపురు ముళ్ళయడవిగా నుండి పొదలతోను పుట్టలతోను నిండి యుండి పాములును తేళ్లును సంచరించుచుండఁగా మనుష్య సంచార మున కనర్హమయి :"వనవాసమునకుఁ బోవుచున్నాము" అని నాభార్య యన్న మాటకు సరిగానుండెను. అప్పుడు తాటిచెట్లును ర్జితమామిడి చెట్లును చింతచెట్లును కొన్ని యుసిరిక చెట్లును నారింజచెట్లును తప్ప విశేష ఫలవృక్షము లేవియు లేవు. ఈ చెట్లవలన సంవత్సరమునకు ముప్పదిరూపాయలు వచ్చుచుండెను. తాటిచెట్లవలన మఱి డెబ్బదిరూపాయలు వచ్చుచుండెను గాని యీయీయను తోఁటను నేనుగొనుటవలన పోయినది. తర్విగుఁబోతుతనము దేశములోని యనేకానర్థములకు మూలమనియు, దానిని సాధ్యమైనం తవఱకు మాన్పింపఁ జూచుట ప్రజాక్షేమమును గోరెడు దేశాభి మానులకెల్ల కర్తవ్య మనియు, నాయభిప్రాయము. అందుచేత నేను తోఁటలోని తాటిచెట్లను కల్లుగీచుట మానిపించి యందువలనవచ్చె డు ధనాగమమును బోఁగొట్టితిని. తోఁటలో నడుమగానున్న యీత చెట్లను తాటిచెట్లను కొట్టించి వేసి, చీపురుముండ్లయడవిని ఛేదించి

---

* ఈశ్వరుఁ డీసారి నాప్రార్థనమును సఫలము చేసెను. ఈసంవత్స వర్షములకది జంకక నిలిచి పుష్కలముగా నిర్మల మధురజలమును గలదై యా ష్టవారికి మహోపయుక్తముగా నున్నది.

ఫుట్టలను, పొదలను త్రవ్వించివేసి, వాని స్థానమున ఫలవృక్షములను నానాదేశములనుండి తెప్పించి వేయించితిని. అలమండ, బందరు, సేలము, చిత్తూరు, బెంగుళూరు, మద్రాసు, బొంబాయి, కలకత్తా, దుర్భాంగ మొదలయిన ప్రదేశములనుండి తెప్పించి యంటుమూమిడి చెట్లను వేయించితిని. నూఱు బత్తాయినారింజ చెట్లను వేయించితిని. ఇదియది యననేల? ఇప్పుడు మాతోఁటలో లేని ఫలవృక్షమే లేదని చెప్పవచ్చును. కొన్ని ఫల వృక్షములు కాఫునకు రావచ్చినవి; కొన్ని రానున్నవి. అవియన్నియు ఫలమునకు వచ్చినప్పుడు మంచి యాదాయము వచ్చుచు వితంతు శరణాలయము మొదలైన వాని సంరక్షణమునకు తోడుపడు ననుటకు సందేహము లేదు. ఇట్లు తోఁట వేసినవాఁడను నేను; దీని ఫలమనుభవించువా రనుమతివారు. ఈ తోఁట యిప్పుడు రాజమహేంద్రివరములోని తోఁటలలో నుత్తమమయినదిగాఁ బరిగణింపఁ బడుచున్నది. దీనిని జూచుటకయి సమీపగ్రామములనుండి సహితము జనులు వచ్చుచున్నారు. దీనివెల యిప్పుడు నేను కొన్నప్పటికంటె నాలుగయిను రెట్లయినను హెచ్చయి యుండును.

తోఁటను గూర్చి చెప్పునప్పుడు నాకు నాభార్య పొలము సంగతి యొక్కటి స్మరణమునకువచ్చుచున్నది. వివాహకాలమునందు నాభార్యకు మేనమామ యేమమునేల యరణముగా నిచ్చెను. అది వరిపండెడు పొలము. దానివలన సంవత్సరమునకు పండ్రెండు రూపాయల యాయము వచ్చుచుండెను. ఆ మాన్యము నెవ్వరికో మర్చి మొదట నేర్పడిన పండ్రెండు రూపాయలనే నాభార్య తమ్ముఁడు పట్టి యిచ్చుచుండెను. నేను చెన్నపట్టణమునుండి వచ్చినతరువాత రెండు మూఁడేండ్లకు నాభార్య యొకనాఁడు రెండేండ్లు సొమ్మి తన మాన్యమువిూఁద రావలసియున్నది రాలేదని నాతోఁ జెప్పెను.

నీకా సొమ్ములేక జరగదా నీపుట్టినింటివారికే యది యిచ్చివేయ రాదా యని నేనంటిని. నాభార్య కది యిష్టముగానే యున్నందున నట్లే చేసెదమని చెప్పెను. తరువాత వెంటనే ముద్రకాగితమును దెప్పించి దానపత్రమును వ్రాయించి యందులో నేను చేవ్రాలు చేసి సబ్ రిజిస్ట్రారును రుసు మిచ్చి మాతోటకుఁ బిలిపింపఁగా తన మేన ల్లురలో నొకని కాభూమిని నాభార్య రిజిష్టరు చేయించి యిచ్చివేసెను. ఇట్లు జరగవలసిన దంతయు నాభార్య మరణమునకు ముందే జరిగినది. నాభార్య జీవితచరిత్రము నించుక తెలుపుట యిచ్చట ననుచితము కాదని భావించి ద్వితీయ సాంవత్సరిక శ్రాద్ధదినమున నేను చదివినదాని నిందుఁ బొందుపఱుచుచున్నాను.—

"రెం డేండ్లక్రిందట కీర్తిశేషు రాలైన నాధర్మపత్ని యగు శ్రీమతి కంచుకూరి రాజ్యలక్ష్మి రాజమహేంద్రవరమున కుత్తరదిశను మూడుమైళ్ళ దూరములోనున్న కాతేరు గ్రామమునందు బ్రహ్మశ్రీ అద్దంకి పట్టాభిరామయ్యగారికిని తద్ధర్మపత్నియగు కొండమాంబగారికిని విరోధికృన్నామ సంవత్సర కార్తికశుద్ధ ద్వాదశినాఁడనఁగా 1851-వ సంవత్సరము నవంబరునెలలో జననమొందెను. ఈసాధ్వి సాధారణ సంవత్సర శ్రావణశుద్ధ సప్తమీశుక్రవారమునాఁడనఁగా 1910 వ సంవత్సరము ఆగస్టునెల పండ్రెండవతేదిని తెల్లవారుజామున పరమపదము నొందెను. అందుచేత మరణదినమునకీమెవయస్సు ఏబదియెనిమిది సంవత్సరముల యెనిమిదిమాసముల యిరువదియైదు దినములు. పట్టాభిరామయ్యగారి కీమె రెండవ కుమారిత; ఈమెతల్లి మఱియొక మగశిశువును ప్రసవించి మరణము నొందుటఁ తటస్థించెను. ఇట్లు శైశవమునందే మాతృమరణము నొందిన యీమెను మేనమామయు కాతేరుకరణమును నగు వెన్నేటి వేంకట రత్నముగారును భార్యయగు లచ్చమాంబగారును పెంచి పెద్దదానిని

జేసిరి. ఈయుత్తమదంపతులు సంతానము లేనివారగుటచేత తమ మేనగోడలిని పుత్రికాధికమైన ప్రేమతోఁ జూచుచు పెట్టుపోఁతల యందుఁ గాని మఱియేవిషయమునందుఁగాని యేవిధమైన కొఱఁత యుఁ గలుగకుండఁ గాపాడుచు వచ్చిరి. పుట్టినింటివా రీమెకు పెట్టిన పేరు బాపమ్మ; వా రీమెను మరణమువఱకును బాపాయియని పిలుచు చుండెడివారు. ఆకాలమునందు సాధారణముగా స్త్రీవిద్యయన్న దూష్యముగాను తలకంటకముగాను కనఁబడుచుండినను తా ముండి నది పల్లెయయినను మేనమామ యే హేతువుచేతనో యీమెను బడికి పంపి చదివించుచుండెను. ఈమేనమామయే యీమె నెనిమిదవయేటను పండ్రెండేండ్లు పాఠ్యముగల నాకిచ్చి వివాహము చేసెను. పెండ్లినాటికే యీమె కొంతవిద్య నేర్చి రుక్మిణీ కళ్యాణమును ముఖస్థముగా చదివిన దగుటచేత ముద్దున కయి మనిష్టదను పెండ్లిదినములలోనే యొక యరుగుమీఁద కూరు చుండఁ బెట్టి మాచేత రుక్మిణీకళ్యాణములోని పద్యములను చదివిం చుచు వచ్చిరి. ఈమె తరువాత నమకచమకములను పురుష సూక్తమును నారాయణమును ముఖస్థముగా నేర్చుకొని యింట పురుషులులేని దినములలో తానే దేవతార్చనము చేయుచుండెను. పండ్రెండేండ్లపాఠ్యమున పునస్సంధానము చేసి యీచిన్నదానిని మాయింటికిఁ బంపివేసిరి. నాతల్లి పూర్ణమాంబ నాభార్యకు పుట్టినింటి వారు పెట్టినపేరు మార్చివేసి రాజ్యలక్ష్మియని తనతల్లిపేరు పెట్టి పిలువఁ జొచ్చెను. ఈ క్రొత్తపేరే నాభార్యకును ఇష్టమయిన దయి నందున మరణమువఱకును తా నాపేరితోనే వ్యవహరింపఁ బడుచు వచ్చెను.

పదమూడవయేట కాపురమునకు వచ్చినది మొదలుకొని యంతకంతకు మాయిరువురకును పరస్పరానురాగము పరిబలి యిద్ద

ఱము నేకాభిప్రాయులము కాఁజొచ్చితిమి. ఆమెకు నాయందుఁ గుదిరిన యవ్యాజప్రేమనుబట్టి నాయెడల పరమవిశ్వాసము కలదయి నాతోడిదే లోకమని మంచికయినను చెడ్డకయినను సర్వమునందు నన్ననుసరించుచు భ్రమరకీటన్యాయమున నామె నావలె మాఱిపోయెను. అందుచేత నే నేసాహసకార్యమునం దడుగు పెట్టినను తాను వెనుకంజ వేయక నన్ను వెనుక కీడ్వక తోడునీడయై యుండి ప్రోత్సాహవాక్యములు పలుకుచు నన్ను ముందుకు నడిపించుచుండెను. నాది కొంత కోపస్వభావము; నాభార్యది శాంతస్వభావము. ఎప్పుడైన చిత్తోద్రేకము కలిగినప్పుడు నే నెవ్వరినిలక్ష్యముచేయక ముందువిచారింపక తొందరపడి మత్తగజమువలె సంచరింపఁ జూచినప్పుడు తా నంకుశమయి నన్ను మరలించి యుక్తసమయమున శాంతవాక్య సుధారసముతో నన్నప్పుడ మరల స్వస్థచిత్తునిఁ జేయుచుడును. ఆమె మాతృస్నేహముతో చేసెడి యుపచారము సదా నాశరీర సంరక్షణమున కత్యంతసహకారిగా నుండుచు వచ్చినట్లే మంత్రివలెఁ జేసెడి యుపదేశముకూడ నాయాత్మ సంరక్షణమునకు నత్యంతసహకారిగా నుండుచు వచ్చెనని చెప్పవచ్చును.

శ్లో. కార్యేషు మంత్రీ కరణేషు దాసీ
రూపేచ లక్ష్మీ ర్క్షమయా ధరిత్రీ,
స్నేహేచ మాతా శయనేచ రంభా
షట్కర్మయుక్తా ఖలు ధర్మపత్నీ.

అని మనపెద్దలు, "కార్యాలోచనమునందు మంత్రివలెను, పనులు చేయుటయందు దాసివలెను, రూపమునందు లక్ష్మివలెను, ఓర్పునందు ధాత్రివలెను, ప్రేమమునందు తల్లివలెను, పాన్పునందు రంభవలెను, ఉండెడి యీ షట్కర్మయుక్తురాలే ధర్మపత్ని" యని ధర్మపత్నిలక్షణమును నిర్వచించి యున్నారు. ఇంచుమించుగా

నీలక్షణము లన్నియు నాభార్యకు వర్తించు ననియే నాకు పరిపూర్ణమైన నమ్మిక మున్నది. నాకుఁగల యీపూర్ణవిశ్వాసమున కొకవేళ నా కామెయెడఁగల దృఢానురాగము కారణమయి యుండవచ్చును. అయినను దీనిసత్యాసత్యములను సదా యామెతో చెలిమి సలిపినసఖులే నిర్ణయింపఁ దగినవారు.

తనవారు నాకిచ్చి వివాహము చేసిన దోషముచేత నామూల మున నాభార్య యెన్నియో కష్టములకు లోఁబడ వలసిన దయ్యెను. అయినను నాభార్య మాత్రము తా నాకష్టములను కష్టములనుగా భావింపక తన్ను ధన్యురాలినిగాఁ జేయుటకయి యీశ్వరుఁడు పంపిన యనుగ్రహములనుగా నెంచి సదా సంతుష్టాంతరంగురా లయి నవ్వు చుగముతో వానిని సహించుచుండెను. నేను వితంతువివాహ ప్రయ త్నము నారంభించినప్పటినుండియు నాభార్యకు కష్టము లారంభ మయినవి. నేనుపన్యాసము లియ్య నారంభించినప్పుడే సాధారణముగా నాంధ్రదేశమునం దంతటను ముఖ్యముగా రాజమహేంద్రవరము నందును సంక్షోభ మారంభ మయ్యెను. నేను సరిగా వివాహములు చేయఁ బూనినప్పు డాసంక్షోభము శతగుణములు సహస్రగుణము లధిక మయ్యెను. నాబంధువులును, మిత్రులును, పురజనులును, పూర్వా చారపరాయణు లైన పండితులును తా మకార్యకరణ మనుకొన్న యీకార్యమునుండి నన్ను మరలింప సర్వవిధములఁ బ్రయత్నించి చూచి దారి గానక కడపటి యుపాయముగా నాభార్యను పట్టుకొ నిరి. కాని యక్కడను కార్యసాఫల్యము గలుగలేదు. తన్ను పెంచి ద్దదానిని జేసి విద్యాబుద్ధులు చెప్పించిన మేనమామయు బంధువు లున్ వచ్చి యేదో ఘోరవిపత్తు సంభవించినట్లుగా నేఁచ్చుచు నీభర్త నీకార్యమునుండి మరలింపు మని నేను లేనిసమయమున నాభార్యను దీనముగా వేఁడికొనిరి. రాతిగుండెను సహితము కరఁగించెడి యా

దీనాలాపములకు సంచలింపక పర్వతమువలె నిలిచి, "ఆయన పూని
నది మంచికార్య మని నేనును నమ్మించున్నదాన నగుటచే నే నాంస
నతో వల దని చెప్పకపోవుటయే కాక యెన్నికష్టములు వచ్చినను
నే నాయనను విడువక తోడ్పడియెద" నని దృఢముగాఁ జెప్పెను.
అప్పు డందఱును జేఁ మ మ్మందఱను విడిచిపెట్టెదవా యని యేడ్వఁ
జొచ్చిరి. నేను మి మ్మెప్పుడును విడువను. మీరే నన్ను విడిచెద
రేమో యని యామె ప్రత్యుత్తర మిచ్చెను. "నీవు భర్తను విడువ
వద్దు గాని విడిచెద నని బెదరించినఁ జాలును. అప్పు డాయన తన
పట్టును విడుచు" నని వారు చెప్పిరి. నే నాపనియుఁ జేయఁజాల ని
మొగమోటమి లేక తెలియఁజెప్పి వారిని నిరాశులఁ జేసిపంపి వేసె
ను. నేను భూనితి నన్న హేతువుచేతనే కాక యీయనాథ బాలికా
కష్టనివారణమునం చామెకును నవ్యాజ్ఞమైన యాదర ముండెను
చేర్చుకొందురో నిరాకరింతురో యన్నభీతిచేత వివాహాపేక్షతో మా
యింటికి వచ్చిన బాలవితంతువులను నే నింట నుండినను లేకుండినను
లోపలికిఁ గొనివచ్చి తనచెంతఁ గూర్చుండఁబెట్టుకొని పూర్వపరిచితి
గలదానివలె ప్రియవచనములు పలికి ధైర్యము చెప్పి భయ ముడిపి
ప్రోత్సాహపఱిచి యాదరించు చుండెను. వచ్చినవారు చదువు రాని
వా రైనయెడల వారి కక్షరాభ్యాసము చేసి వచ్చిన మఱునాటినుండి
యు ప్రతిదినమును పలకమీఁద వారిచేత నక్షరములు వ్రాయించి
తాను తప్పులు దిద్దుచు, మీరు వివాహములు చేసికొని భర్తలయిం
టికు పోవులోపల చదువు నేర్చుకొని మీకష్టసుఖముల నుత్తరముల
మూలమున మాకు తెలుపుటకు శక్తురాండ్రు కావలె నని పురికొల్పి
వారికి విద్యాబుద్ధులు చెప్పుచుండెను. వచ్చినవారిలో నెవఁడైన
నజ్ఞానముచేతను పూర్వదురభ్యాసములచేతను కొంచెము కానిమార్గ
మున సంచరించినను లోఁగొని కోపపడక వారి తప్పు పైకి తెలియ

నీయక కన్నతల్లివలె రహస్యమున మందలించి వారికి మంచిబుద్ధులు చెప్పి తమ నడతకు తామే సిగ్గుపడునట్లు చేసి వారిని నీతిమార్గమునకుం ద్రిప్పుచుండెను. క్రొత్తగా వివాహములైన దినములలో నావలి కు వివాహములు చేసికొన్నవారు వచ్చి పనిపాటులలో సాయపడక వంటచేసి వచ్చి భోజనములకు లేవవచ్చునని పిలుచువఱకును వియ్యా లవారివలె గదులలోఁ గూర్చున్నను విసుఁగుకొనక వారియెడల ననా దరము చూపక తా నొక్కతెయే పను లెల్లఁ జేసి తరువాత నెప్పు డైన సమయము వచ్చినప్పుడు మాటలధోరణిని సోమరితనము సర్వానర్థదాయక మని వారి మనస్సులకు నాటుకొనురీతిని బోధించి తమ యవివేకమునకు తామే లోపల సిగ్గుపడునట్లు చేయుచుండెను. ఇంటికి వచ్చెడు బాలవితంతువులయెడల నామె యెట్టి యౌదార్య మును జూపెడిదో తెలిపెడి యొక చిన్నసంగతిని మాత్రమిం దుదా హరించి యీవిషయము నింతటితో విరమించెదను. రాజమహేం ద్రవరమున స్త్రీపునర్వివాహములు జరుగుచున్నవన్న వార్తను విని యెంతో యాశతో దూరదేశములనుండి సహితము బాలవితంతువులు శ్రమకోర్చి బహుదినప్రయాణములుచేసి మావద్దకు వచ్చుచుండిరి. ఒక సారి యిద్దఱు బ్రాహ్మణబాలవితంతువులు గంజాము మండలములోని అస్కాపురమునుండి వివాహేచ్ఛతో బంధువుల నేమఱించి తప్పించు కొని యూరు విడిచి బైలుదేఱిరి. వారు విశాఖపట్టణ మండలములోని విజయనగరము చేరునప్పటికి వారిలో నొకరికి స్త్రీజన స్వాభావికమైన భీరుత్వముచేత ధైర్యముచెడి మనస్సు చెదిరిపోఁగా ముందు సాగుట కు సాహసము చాలక యామె యచ్చట నిలిచిపోయెను. ఎక్కువ ధైర్యశాలినియైన రెండవ వితంతువు తనపూనికను విడువక సాహా సించి యెంటిగా బైలుదేఱి తనచేతి రాగి పట్టెలలోని బంగారమును సహిత మమ్మికొని కొంతవఱకు మోటుబండ్లమీదను కొంతవఱకు

కాలినడకను ప్రయాణముచేసి యొకనాఁడు రెండు గంటలవేళ గమ్యస్థానముచేరెను. ఆసమయముననే నాభార్య తన మిత్రురాండ్రితోడఁగూడ కొత్తగా కట్టఁబడిన పురమందిరమును జూచుట కావలి కేర్పఱుచుకొన్న యేర్పాటునుబట్టి యిల్లు విడుచుటకు సంసిద్ధురా లయియుండెను. ఇట్టిసమయములో మాసినకట్టుబట్టతోను మార్గాయాసముచేత సడలి శుష్కించిన వికారరూపముతోను మాయింటికా బాల వితంతువు వచ్చెను. రాఁగానే తనకుత్సాహభంగమును మిత్రురాండ్ర కాశాభంగమును కలిగినను సరకుసేయక నాభార్య తన మిత్రురాండ్రను బ్రార్థించి కొంతసేపు ప్రయాణమును నిలిపి యాచిన్న దానిని లోపలికిఁ గొనివచ్చి యాదరించి స్నానము చేయించి కట్టుకొనుటకు మంచిబట్టనిచ్చి మాయింట నప్పు డున్నము సిద్ధముగా లేకపోఁగా పొరుగింటికి పోయి యన్నము తెచ్చిపెట్టి స్వస్థపఱచి పిమ్మట సఖీసముదాయముతోఁ గలిసి పురమందిరమును జూడఁబోయెను. ఇప్పుడు పితాపురసంస్థానములో నున్న ఆదిపూడి సోమనాథరావుగా రీచిన్న దానిని పిమ్మటఁ దాము వివాహ మాడిరి. ఈప్రకారముగానే యింటికే వితంతువు వచ్చినను నేను పాఠశాలకుఁ బోయి యుండినప్పుడు సహితము లోపలఁ జేర్చుకొని యాదరించి నే నింటికి వచ్చి బట్టలు తీయుచుండఁగానే నవ్వు మొగముతో దాపునకు వచ్చి మీ కొక శుభవార్త చెప్పెద నని చెప్పి లోపలికిఁ గొనిపోయి నా కాచిన్న దానిని జూపుచుండెను. వివాహముల నిమిత్తమయి మాయింటికి వచ్చిన వితంతుకాంతల నందఱిని ప్రతిక్రావేశ్మతోఁ జూచి యాదరించుచు వారికి విద్యాదానము చేసియు మంచిబుద్ధులు చెప్పియు మంచివారినిగాఁ జేయుటకయి పాటుపడుచు, వివాహానంతరమున వారితోను త్తరప్రత్యుత్తరములను జరిపి వారి యోగక్షేమములను విచారించుచు, అవశ్యమైనచో వారికి పురుళ్ళు పోసియు వ్యాధిసమయమునం

దుపచారములు చేసియు స్వస్థపఱిచి వారి నిండ్లకుఁ బంపుచు, సర్వవిధములచేతను వారియెడల నత్యంత సానుభూతిని గనఁబఱుచుచుండెను.

పరిణయాభిలాషతో పరతెంచెడు వితంతు యువతులయెడల నెట్టి యాదరమును దయను జూపుచు వచ్చెనో యట్టి యాదరమును జాలినే యింద్రియ దౌర్బల్యముచేతను వంచకు లైన పురుషుల మోసముచేతను మానమును గోలుపోయి పతిత లయి పశ్చాత్తప్త లైన యనాథమానినులయెడలను నాభార్య చూపుచు వచ్చెను; అట్టివారి నిమిత్త మయి "పతిత యువతీ రక్షణశాల" పతిత విధవాశ్రమము నొకదానిని మాయింటి యెదుటింటిలోనే స్థాపించి తానే తద్విచారణమును పైని వేసికొని వారిని పూర్వ దుర్వృత్తినుండి మరలించి బాగుచేయఁ బ్రయత్నించుచుండెను. నాభార్య జీవితకాలములో నట్టి వా రేవురు రక్షింపఁబడిరి. వారిలో ముగ్గురకు వివాహములు చేయ బడెను. తక్కినవా రిరువురు బిడ్డలను గని శిశుహత్యా దోషమువలన విముక్తురాం ద్రయి స్వగృహములకుఁ జేరిరి. కడపట గర్భవతి యయి వచ్చిన యొక బ్రాహ్మణవితంతువును ప్రసవము నిమిత్తము నాభార్య యిచ్చటి క్రైస్తవ ప్రసవ వైద్యశాలకుఁ బంపెను. ఆ వితంతువును తాను గన్న యాడుబిడ్డను వైద్యశాలాధికారుల కిచ్చి లేచిపోవఁ బ్రయత్నించుచున్న దన్న వర్తమానము నాభార్యచెవి సోఁకఁగానే తాను బండిచేసికొని వైద్యశాలకుఁ బోయి వెంటనే తనబిడ్డలనుమాయింటికిగొని వచ్చెను. తరువాత మాతశిశువునుమాయింటదిగవిడిచి నిర్దయురాలయి తన్నుఁ గొనిపోవచ్చిన తనవృద్ధమాతవెంట గంజాము మండలము లోని స్వగ్రామమునకుఁ బోయి బంధువులలోఁ జేరెను. ప్రేమావతి యని పేరుపెట్టి నాభార్య యాశిశువును తానే ప్రేమతోఁ బెంచుచుం డెను. ఆశిశువు మలమూత్ర విసర్జనము చేసినగుడ్డల నుతకనని మాప

నికత్తె నిరాకరించినను సంకోచింపక నాభార్య యాపనిని సహితము తానే చేయుచు బిడ్డకు సమస్తోపచారములును స్వయముగానే చేయుచువచ్చెను. ఆమె కింతలో నాకస్మికముగా పరలోకప్రాప్తి కలిగినందున సంరక్షణము చేయువారు లేక నేనాశిశువును పూర్వోక్తవైద్యశాలాధికారులకే పెంచుకొనుట కిచ్చివేయవలసినవాఁడనైతిని. ఆశిశు విప్పుడు వారియొద్ద సురక్షితమై సుఖముగా పెరుగుచున్నది.

ఒక్క విగతభర్తృకలయెడల మాత్రమే కాక స్త్రీజాతియందెల్లను ప్రేమకల దయి నాభార్య వారి కష్టనివారణముకొఱకును సుఖాభివృద్ధి ప్రసారణముకొఱకును సమయము తటస్థించినప్పు డెల్లను తన శక్తికొలఁదిని పాటుపడఁ జూచు చుండెను. మరణమునకు మూడు నాలుగు మాసములుముందు మే ముభయులమును బండిలో నెక్కి పురమందిర సమీపమునుండి ధర్మవైద్యశాలవంక బోవుచుంటిమి. మా కెదుటిపక్కను బోగమువాండ్ర సందులోనుండి యొకగుంపు మావైపునకు వచ్చుచుండెను. ఆగుంపును జూచినాభార్య బండినక్కడ నిలిపించి యాసంక్షోభకారణ మేమని విచారించెను. ఆగుంపునడుమ యౌవనవతియైన యొక వేశ్యాంగన డొడపగిలి చెంపనుండి రక్తము ప్రవాహముకట్టి కట్టుకొన్నబట్ట తడియుచుండఁగా వృద్ధవేశ్య లిద్దఱు పరివేష్టించి నడిపించుచుండఁగా బీభత్సరూపముతో కానఁబడెను. జార త్వశంకచేత విటుఁ డెవ్వఁడో దానిని డొడ పగులఁగొట్టఁగా నభియో గము తెచ్చుటకయి యారక్షక భటాగారమునకుఁ బోవుచున్నట్లు చెంతనున్నవారు చెప్పిరి. ఆమాట వినఁబడిన తక్షణమునసే నాభార్య నావంకఁ దిరిగి యిట్టివారి స్థితిని బాగుచేయుట కయి మన మేమైన తప్పక చేయవలెనని నాతో చెప్పెను. వృద్ధత్వముచేత నశక్తుల మయి యున్న మనమిప్పు డేమిచేయఁగలుగుదు మని నేను పలుకఁగా, ఆణి మాత్రమును సందేహింపక యధైర్యపడక పైని దేవుఁడు చేయించు

వాఁడు మనకు సహాయుఁ డయి యుండ మన మేల వెనుకతీయవలె నని తత్క్షణమే నాకుత్తర మిచ్చెను.

స్త్రీజాతియం దింత దయారసము కలదయి యుండినట్లు చెప్పి నప్పు డామెకు పురుషజాతియందు దయ తక్కువని మీ రెంత మాత్రమును భావింపఁగూడదు. పురుషులై నను స్త్రీలై నను దీనులయి యాపన్న లయి యున్నవారియం దెల్లను సమానముగానే యామె దయారసము పరిసరించు చుండెను. దీనికి నిదర్శనముగా చిరకాలముక్రిందట నడచిన యొక వృత్తాంతము నిం దుదాహరించు చున్నాను. వేసవికాలములో నొకనాఁడు మధ్యాహ్నమున నేను పాఠశాలకు పోయియుండినప్పు డొకపంచముఁడు మా వీధిలోని యిసుకలో స్మృతితప్పి పడిపోయెను. ఎండవేడిమిచేత కాలుచున్న యిసుకలో నొడలెఱుఁగక పడిపోయిన యా మాలవానిదీరవసకు థి జాలినొంది నా భార్య వీధిలో నిలుచుండి యిరుగుపొరుగులవారిని దారినిబట్టి పోవువారిని పిలిచి వానిని నీడను మా యరుగుమీఁద పెట్టుటకు తనకు తోడుపడుఁడని ప్రార్థించెను. కాని, వాఁడు మాల వాఁడగుటచేత శూద్రులు సహితము వానిని ముట్టుకొన నొల్లక మాట వినిపించుకోక తమదారిని పోవఁజొచ్చిరి. ఇట్లు కొంతసేపు జరిగినతరువాత బసవరాజు గవర్రాజుగారి యింటనుండి ప్రథమ శాస్త్రపరీక్షుతరగతిలో చదువుకొనుచుండిన కనపర్తి శ్రీరాములుగా రొంటిగంటకును రెండుగంటలకును మధ్య నప్పు డాదారిని ఇంటికిఁ బోవుచుండుట తటస్థించెను. నాభార్య యప్పు డితరులను జేసిన ప్రార్థననే యాయనను సహితము చేయఁగా, అతఁడు తనచేతిలోని పుస్తకములను క్రిందఁబెట్టి తోడుపడఁగా నా భార్యయు నతఁడును చెఱొకయొక వైపునను బట్టి యా మాలవానిని మా యరుగుపైని బెట్టిరి. అత డంతట తనదారిని పోయెను! గాని నా భార్య లోపలికిఁ

బోయి స్నానము చేసివచ్చి వానియొద్దనుండి కావలసిన సాయము చేయుచుండెను. ఈశ్వరుఁడు పరమపిత యనియు, ఈశ్వరుని సంతాన మనఁదగిన స్త్రీపురుషు లందఱును సోదరీ సోదరతుల్యు లనియు, అందుచేత పరోపకారమే పరమధర్మ మనియు, హృదయమునందుఁగల దృఢవిశ్వాసమే నాభార్యను పరోపకార కార్యము లందు పరమసంతోషముతో పాటుపడునట్లు చేసినది.

నాభార్య నిజమైన యీశ్వర భక్తురాలు; ఆమెకుఁగల యీశ్వరభక్తి యవ్యాజమైనది. ఈశ్వరునియందుఁ గల నిశ్చలభక్తిచేతనే యామె సమస్తకష్టములను సంతోషపూర్వకముగా సహింపఁ గలుచుగు వచ్చెను. స్త్రీపునర్వివాహ సంబంధమున పామరజనులు ఒనరు విధములఁ బాధించినప్పుడును నంటలవారు మొదలయిన పరిజనులు లొక్కసారిగా మమ్ము విడిచిపోయినప్పుడును గోదావరికిఁ బోయి యచ్చటియల్లు లాడెడి యవమానవాక్యములకు కోపింపక స్వయముగా నీళ్ళు మోచుకొనివచ్చుట మొదలైన పనులను నిశ్చింతతోను నిత్యసంతోషముతోను నిర్వహింపఁ గలుగుట యీశ్వరభక్తిచేఁ గాక మఱి దేనిచేత సాధ్యమగును? ఆమెకు విగ్రహారాధనమందలి విశ్వాసము చిరకాలముక్రిందటనేపోయినది. ఆమెచుట్టుపట్లనుండెడు స్త్రీలను వారమున కొకసారి మధ్యాహ్నము మాయింట గుమికూర్చి యేకేశ్వరోపాసనమునకు పురికొల్పి స్త్రీప్రార్థన సమాజమును స్థాపించుటయు, పరిశుద్ధాస్తిక భావమును ప్రోత్సాహపఱుచు కీర్తనలను రచియించి వానిని తమ సమాజమునందు ప్రతివారమును పాడుచుండుటయు ఆమెకు కలిగియుండిన యేకేశ్వరవిశ్వాసమును సహాసమ్ముఖముల ఘోషించుచున్నవి. స్త్రీలకు ప్రత్యేక ప్రార్థనసమాజమును ప్రత్యేక ప్రార్థనామందిరమును ఈట్టణమునందు తప్ప మన చెన్నపురి రాజధానిలో మఱి యెక్కడనులేవు. ప్రార్థన సమాజమునకు తనతోడఁ

గూడ వితంతుశరణాలయములోనివారిని కొందఱిని వెంటఁ బెట్టుకొని ప్రతిశనివారమును తప్పకపోయి ప్రార్థనలు జరుపు చుండుటయు ప్రతిదిన ముప్రాతస్సాయంకాలముల యందు వితంతుశరణాలయములో నివారి తోఁగలిసి యానందాశ్రిమములో ప్రార్థనను జరుపుచుండుటయు మా త్రమేకాక ప్రతిదినమును రాత్రి తాను శయనింపఁ బోవునప్పుడును తెల్లవాఱుజామున నిద్రనుండి లేచి పనికిపోవుటకు ముందును తప్పక యేకాంత ప్రార్థనను జేసుకొనుచుండెడిది. ఆమె యీప్రార్థన సమాజ సంబంధమున ప్రతిసంవత్సరమును సంవత్సరోత్సవమును జరపి చందాల మూలమున కుఁటివాండ్రి గుడ్డివాండ్రి వృద్ధులు మొదలయినబీదల కన్నప్రదానము చేయుటలో నెంతో పాటుపడుచుండెడిది. అంతేకాక తాను తోఁటవిడిచి యూరిలోనికి పోవునప్పుడుగాని గ్రామాంతరము కు పోవునప్పుడుగాని తప్పక డబ్బులను మూట కట్టుకొనిపోయి దారిలో కనఁబడిన వికలాంగులకు దానము చేయుచుండెడిది.

ఆమెకు సోమరితన మన్న తల కంటగించును. ఆమె సదా యేదోయుపయుక్త మయినపనిని చేయుచు కాలము నించుకేనియు వ్యర్థముగా పోనీయక సత్కాలక్షేపమున సార్థకపఱుచు చుండెను. ఆమెకు గృహకృత్య నిర్వహణమునందును పాకరచనమునందును నిరుపమానమైన సామర్థ్యముండెను. పరులకు పెట్టుట యన్న నామెకు పరమసంతోషమే యయినను రాగికానైనను వ్యర్థముగా పోవుటకు మాత్ర మిష్టము లేనిదయి యుండెను. ఆమె తెల్లవాఱు జామున లేచినది మొదలుకొని గృహకృత్యనిర్వహణాదులయందు విరామము లేక పాటుపడుచు తీఱికయైనప్పుడెల్ల నేదో వ్రాయుచుండుటలోను చదువుచుండుటలోను కాలము గడుపుచుండెను. తాను చేయవలసిన కృత్యములలో నెల్ల నాసంరక్షణము తనకు ప్రథమ కర్తవ్యముగా భావించి నన్ను పసిబిడ్డను పెంచినట్లు పెంచుచుండెడిది. నే నేమంచి

పనికిఁ బూనినను నాకు సహాయురా లయి యుండి సమస్తవిషయ
ములలోను ఛాయవలె నన్ననుసరించుచు సహధర్మచారిణీయనిపిలుపఁ
బడుటకు సర్వవిధముల నర్హురాలయి యుండెను. వితంతువివాహపు
యత్నమువలన నేను జాతిబహిష్కృతుఁడనయినను బ్రహ్మమతాను
ష్ఠానపరుఁడనయి యజ్ఞోపవీత విసర్జనము చేయుటవలన కొన్ని నూతన
కష్టములకు పాత్రుఁడ నయినను నన్ను నిరుత్సాహపఱుపక హృదయ
పూర్వకముగా నన్ననువర్తించుచుండెను. నాకుఁగల యల్పద్రవ్యము
నంతను నేను హితకారిణీ సమాజమున కిచ్చివేసినప్పుడు కొందఱసూ
యాపరులయిన కలహప్రియులు నాభార్యయొద్దకు పోయి యామె
దురవర్థకు పరితపించుచున్న వారివలె దుఃఖము నభినయించుచు దీన
ముఖములతో " అయ్యో! నీభర్త నీజీవనమునకై నను లేకుండ సమ
స్తమును పరులపాలు చేయుచున్నాఁడు. ఆయనతో నీవు చెప్పి కాపు
ముండుట కొకయి ల్లయినను నిలుపుకొమ్ము." అని యంగలార్చ
మొదలుపెట్టిరి. వారిపలుకుల కామె యెంతమాత్రమును విషాదము
నొందక ప్రసన్నముఖముతో "ఆయన యేమిచేసినను నాకు సంతో
షమే. నాతో నేమియు చెప్పక మీరుచెప్పవలసిన దాయనతోనే
చెప్పి చేయింపుడు." అని వారిని పంపివేసెను. వా రామెతో చెప్పిన
మాట లేవియు సత్యములు కావు. నాయనంతరమున నామెకు తన
మనసు వచ్చినట్లు చేసుకొనుటకయి వేయిరూపాయలు రొక్కమిచ్చు
టకును సుఖజీవనార్థమయి నెల యొకటికి ముప్పదేసి రూపాయల
చొప్పున యావజ్జీవము నిచ్చుచుండుటకును తోఁటలోఁగాని యూరి
లోఁగాని యామెకిష్టము వచ్చినచోట కాపుర ముండుట కిల్లిచ్చు
కును దానపత్రములోనే నేను, తగినయేర్పాటులను చేసితిని.

ఆమెకు పువ్వులయం దత్యంతప్రీతి. అందుచేత తాను ప్రతి
దినమును తలలో పుష్పములు ధరించుచుండుటయే కాక వితంతు

శరణాలయములోని బాలవితంతువుల కందఱికిని స్వయముగా నొక్కొక్క పువ్వు తలలో పెట్టుచుండును. అంతే కాక తగినన్ని పువ్వులున్నప్పుడెల్లను శనివారము మధ్యాహ్నమున బుట్టలో వేసుకొని కొనిపోయి సమాజములో ప్రార్థనకు వచ్చుతరుణుల కెల్లనిచ్చి చుండును. నావలెనే యామె వేషభాషలయం దంతగా కొత్త మార్పుల నవలంబింపక పూర్వకాలపు నగలను వస్త్రములను బొట్టును దాల్చి పూర్వకాలపు ముత్తయిదువవలె నుండుచుండును.

మనుష్యమాత్రికా లగుటచేత నాభార్యయందును కొన్నిలోపములున్నను గుణబాహుళ్యమునుబట్టి యామెను స్త్రీరత్నమని చెప్పవచ్చును. అట్టిస్త్రీరత్నము మందభాగ్యుఁడ నైన నాకు కడవటకును దక్కనందుకు ఖేదమునొందుచున్నాను.

మంచివారికి మరణమే సాక్షియని పెద్దలు చెప్పుచున్నారు.

శ్లో. అనాయాసేన మరణం, వినా దైన్యేనజీవనం
దేహి మే కృపయా దేవ, త్వయి భక్తి రచంచలా.

అని యనాయాసమరణమును, దైన్యహీనమైన జీవనమును, నిశ్చలమయినదేవభక్తిని, దయచేయవలెనని తొల్లిటి మహాత్ములు దేవుని ప్రార్థించియున్నారు.

ఈకోరికల నన్నిటిని కరుణాస్వరూపుఁడైన పరమేశ్వరుఁడు నాభార్యవిషయమున ప్రసాదించెను. రాత్రి పదిగంటలవటకును పని చేసివచ్చి యీశ్వరుని ప్రార్థించి పక్కమీఁద పరుండి యాయాస లేశమైనను లేకుండ నామె నిద్రలోనే యీశ్వరసాన్నిధ్యము చేరెను. క్రమె మొదట నెన్నికష్టముల నొందెనో కడపట నన్నిసుఖముల ననుభవించుచు నెక్కడకు పోయినను పోయినచోటనెల్ల గౌరవమునొందుచు దైన్యము లేని జీవనము చేసెను. మృతినొందిన దినమున నూ

ులకొలఁది జనులు సమస్తమతములవారును సమస్తజాతులవారును వచ్చి చూచి తమదుఃఖములు దెలుపుటయు పరస్థలములనుండి తంత్రీవార్తలును రాజధానీపరిపాలకులు సంస్థానాధిపతులు మొదలయిన వారి యొద్దనుండి పరామర్శలేఖలును వచ్చుటయు తెలుఁగుదేశము లోని సమస్తవార్తాపత్రికలును సమాజములును తమ సానుభూతి దెలుపుటయు నామె మంచితనమునకు సాక్ష్యములుగా నున్న వని చెప్పవచ్చును. ఈశ్వరునియందలి నిశ్చలభక్తి నామె స్థాపించినపార్థనాసమాజమును రచించిన భగవత్కీర్తనలును చాటుచున్నవి. మనుష్యజన్మ మెత్తినవారు కోరవలసిన వింతకంటె మఱి యే వుండును! ఈశ్వరుఁ డామెకు నిత్యశాంతియు శాశ్వతానందమును కలిగించును గాక!"

ఇంతవఱకును నాభార్యనుగూర్చియు తోఁటనుగూర్చియు చెప్పితిని. ఇఁక నాభార్యమణకాలమునుండియు నాకు సంభవించిన దుర్దశనుగూర్చి కొంచెము చెప్పుకొనవలసియున్నది. నాభార్యపోయిన మఱునాటినుండియు నాకు వంటచేసి పెట్టువారు లేరు; నాకు సంరక్షణముచేయువారు లేరు. పులవర్తి సుబ్బారావుగారియింట రెండు మెతుకులుతిని యెట్లోకాలక్షేపము కొన్నిదినములు చేసితిని. నాకష్టమును జూచి జాలిపడి రాచర్లరత్నమ్మ నా సంరక్షణము చేయఁబూనుకొని మాతోఁటలోనికివచ్చెను. ఈమె మిక్కిలి మంచిది; నాయందు భక్తి విశ్వాసములుకలది. ఈమె వితంతువివాహమును చేసికొన్నవారిలో రెండవవాఁడగు రాచర్ల రామచంద్రిరావుగారిభార్య. భర్త 1888-వ సంవత్సరమునందు మరణమునొందఁగాఁ గొన్నిసంవత్సరములు మాకొమారితవలె మాయింటనేయుండినది. అంటదుచేత నాకు వంటపెట్టుట్లు చేయురీతియు, నా సంరక్షణము చేయుక్రమమును, చక్కఁగా తెలిసినదయి యుండెను. ఈమె నాసంరక్షణమునకుఁ బూనుకొనుటచేత

మొలబంటి దుఃఖములో మోకాలిబంటిసంతోష మన్నట్లు నాభార్యపోయిన దుఃఖములోఁ గొంత సంతోషమును బొందఁగలిగితిని. నాభార్యపోయిన లోప మంతగాఁ గనఁబడకుండ నీమె శరణాలయములోని వితంతువులను సహితము చూచుచుండునని నమ్మితిని. అందుచేత నే నీమె సాయముతో వితంతుశరణాలయములోనే వాసముచేయఁదలచి నాపాత్రసామగ్రిని పందిరిపట్టెమంచమును నేనక్కడకే తెప్పించుకొని సుబ్బారావున్నయింటి కెదురుగా కొత్తగా హానుమంతరావుగారు విడిచిపోయిన యింటిలో పరివేశించి నాకక్కడనే వంటచేయుట కేర్పాటుచేసితిని. రత్నమ్మ నాకు వంటచేసి పెట్టుచు, వితంతు శరణాలయము పనిచూచుచు, అందలివారిని పరితిశనివారమును ప్రార్థన నిమిత్తమయి పట్టణములో నున్న స్త్రీల ప్రార్థనమందిరము నకు తీసికొనిపోయి తీసికొని వచ్చుచు, రాత్రులు వారితోడ పరుండి వారిని కనిపెట్టి చూచుచు, సర్వవిధముల నేను చేయు పనికి సాయపడుచు, ఉండెను. ఈమె నాయొద్ద నుండుట సుబ్బారావునకని ష్టముగానుండెను. రత్నమ్మ నాయొద్దనుండి నాకుసంరక్షణముచేయుట చిరకాలము సాగినదికాదు. అల్పకాలములోనే పట్టణములో నున్న యీమె తల్లి తనకు జబ్బుగా నున్నదనియు తనవద్దకు వచ్చి తనకు నిమ్మళించినతరువాత మరల పోవలసినదనియు వర్తమానములు పం పుచు వచ్చెను. ఈవర్తమానముల నీమె లక్ష్యముచేయక కొంతకాల మూరకుండెనుగాని గతదినమున తల్లి మంచముమీఁదినుండి లేవలేక పోఁగా కాచి పోయువారు లేకపోయి రని వర్తమానము రాఁగా విధిలేక వెళ్ళవలసిన దయ్యెను. ఆమెను తల్లి మరల నావద్దకు రానియ్యలేదు. తోఁటలోనేవచ్చి ప్రత్యేకముగా కాపుర ముండవలసిన దనియు అక్కడ నీకూఁతుదే నీసంరక్షణము చేయుననియు ఏలోపమును లేకుండ మాతోఁటలోని సేవకులు కావలసిన పనులను

స్వీయచరిత్రము

చేయుము రనియు, చెప్పి తల్లిని నేను బహువిధముల ప్రార్థించితిని గాని యేమియు కార్యము లేకపోయెను. అందుచేత నేను గత్యంతరము లేక సుబ్బారావుగారి యింటనే మరల చేరవలసినవాఁడ నైతిని. అక్కడ నున్నకాలములో నేను నాభోజనము నిమిత్తమయి నెలకు పదేసి రూపాయలను రొక్కముగా నిచ్చుచుంటిని. కట్టెలు కొననక్కరలేక మాతోటలోనివే పంపుచుంటిని. పాలు పెరుగులు మాపే యిచ్చుచుంటిని. తఱుచుగా కూరలు సహితము నేనే కొనితెచ్చుచుంటిని. నేను జీత మిచ్చెడు మాపనికత్తెయే యింట నూరక పనిచేయుచుండెను. ఊరుఁగాయలు మొదలైనవి మాయింట పెట్టినవే యుండెను. ఒక్క కూరచేసి వేళ కింత యన్నము పెట్టినఁ జాలును. నాకదియు సరిగా జరిగినది కాదు. పగలు పదిగంటలకు లోపల నెప్పుడును వంట కాలేదు. పదిగంట లయిన తరువాత నేను స్నానముచేసి భోజనార్థమ పోయినను కొన్ని సమయములం దప్పటికిని వంటకాక యరగంట నేపును గంటనేపును వేచియుండవలసి వచ్చుచుండెను. అన్నము మేము తినెడు మంచిబియ్యముతో వండినదిగాక ముతకబియ్యముతో వండినదిగాను, ఒకనాఁడు పలుకు గలదిగాను, ఒకనాఁడు చిముడు నదిగాను, ఉండుచువచ్చెను. కూరయు నప్పెక్కువ యయియు తక్కువయియు పెట్టినయన్నమునకు తగినదిగానే యుండుచు వచ్చెను. చేతఁగానివారితో బాగులే దని తగవులాడుట యుచితము గాదని యూరకుండి పెట్టినదానిలో: సైచినది తిని లేనిది మానివేసి లేచిపోవుచుంటిని. ఇందులో సుబ్బారావు తప్పిదము లేదు. ఒకానొకప్పుడు భార్యచేసినది బాగులేదని తాను స్వయముగానే కూరలు మొదలయినవి వండిపెట్టుచు వచ్చెను. ఒకనాఁటిరాత్రి కూర నాకు కలుపుకొనుటకు చాలకపోయెను. ఇఁక కొంచెము కూర వేయుమని నేనడుగఁగా నామె లే దనెను. నేను వట్టియన్నమే తిని లేచి పోయితిని.

సుబ్బారా విది ప్రక్కగదిలోనుండి వినెను. నేను వెళ్ళినతరువాత నత
ను భోజనమునకు వచ్చినప్పుడు కూర నడ్డింపగా, అయన యడిగినప్ప
ల లే దన్నావని భార్యను కొట్టెను. స్త్రీ స్వయముగా శ్రద్ధ యుండి
బవలెను గాని పురుషుఁడు బలవంతపెట్టి యెంతకాలము చేయింప
గలుగును? కూర వండుట నేర్పవలసిన దని శరణాలయములో నున్న
కామరాజుగడ్డ మంగమ్మతో నేను జెప్పగా నామె రెండు మూఁడు
దినములు వచ్చి తాను దగ్గఱనుండి కూర చేయించుచుండఁగా "నెంత
కాలమునేర్పుట? నీవిఁక రావల" దని సుబ్బారా వామెను పంపివేసెను.
నాకు వారింట జరిగెడు సంరక్షణ మంతయు నింతే. ఒక్కనాఁ డయి
నను నే నభ్యంగనస్నానము జేయలేదు. ఇట్టి నాదురవస్థను జూచి జాలి
నొంది యొకనాఁడు నేను స్నానముచేయుటకుఁ బోయినప్పుడు శర
ణాలయములో నుండిన దుర్గమ్మయు మంగమ్మయు తమ తలయంట్లు
కిచ్చిననూనెయు నలుగుపిండియు మిగిల్చి యుంచి యావఱకే నీళ్లు
కాచియుంచి నాకు తలంటెద మని బలవంతపెట్టిరి. మొదట వలదని
వారించితిని గాని తరువాత వారి నిర్బంధమునకు లోఁబడినవాఁడ
నయి తలయంటించుకొని నీళ్లు పోయించుకొంటిని. వారు చమురు
రాచి నాతలచిక్కఁ తీయఁజూచిరి కాని నాజుట్టంతయు నొక్కటే
యంట కట్టినందున దువ్వెనకు సాధ్యము కాకపోయెను. మఱునాఁడు
నేను నాజుట్టును మంగలివానిచేత కత్తిరింపించితిని. నాభార్యపోయిన
తరువాత నాలుగునెలల కిదియే నా మొదటి యభ్యంజన స్నానము.
ఒకానొకప్పుడు నేను వారివిూఁద కోపపడుచు వచ్చినను వితంతుశర
ణాలయములోనివారు నన్ను తండ్రివలెఁ జూచుకొని ప్రేమించు చుం
డిరి. వా రందఱు నన్ను బాబయ్యగా రని పిలుతురు. నేనును వారిని
నాపుత్రికలవలె భావించి ప్రేమించుచు వారి కేవిధ మయిన లోపము
నుకలుగకుండ సాధ్యమయినంతవఱకుఁ జూచుచుందును. ఆకస్మి

కముగా నాభార్య పోవుటచేత శరణాలయములోనివారు తమయోగ క్షేమముల నారయుతల్లి పోయినట్లుగాఁ గొంతకాలము వఱకును విచారగ్రస్తు లయి దీనముఖములతో నుండుచు వచ్చిరి. వారిలో ముఖ్యముగా నాభార్యకు ప్రియతమురా లయి యుండిన మంగవ యామె నిమిత్తము బెంగపెట్టుకొని రోగపడెను. నే నామెకు మందు లిప్పించుచు వచ్చితిని గాని మనోవ్యాధికి మందు లే దన్నట్లు చిర కాలమునకుఁ గాని యామె స్వస్థపడినది కాదు. నాకు వేళకు సరిగా భోజనము లేకపోవుటచేతను, తిన్నపదార్థములు సరిపడకపోవుటచేతను, తిన్నయన్న మజిగక విరేచనము లారంభమై నన్ను రాత్రియుఁ బగలును బాధింపఁ జొచ్చెను. నే నన్నము మానివేసి రెండుపూఁట లును జావతోనే తృప్తి నొందవలసినవాఁడనయితిని. నాపథ్యపానము లను సరిగా చేయవలసినదని తొందరచేసినప్పుడు తన భార్య యాత్మ హత్య చేసికొనెదనని బెదరించినట్లు సుబ్బరావే నాతోఁ జెప్పెను. సుబ్బ రావు స్వయముగా తానే జావచేసి రాత్రియుఁబగలును నాకుఁ దెచ్చి యిచ్చుచుండెను. ఔషధసేవచేత నా విరేచనములు కొంత తగ్గఁగా నేను పదునేనుదినములకు బెంగుళూరికి బోవుదుననఁగా మరల నొక పూఁట యన్నము తినుటకారంభించితిని. ఇది 1911-వ సంవత్సరము మార్చినెల మధ్యభాగము. విరేచనములు వెళ్లుటచేత బలహీనపడి నను మంచమెక్కక తిరుగుచునేయుండుటచేత వితంతుశరణాలయము నకుఁబోయి ప్రతిదినమును వారికి భోజనపదార్థములను పంచియిచ్చి మంచి మాటలతో వారిని బ్రోత్సాహ పఱుచుచుండుటకును కట్టఁ బడుచుండిన పాఠశాలభవనమువద్దకు బండిలో ప్రతిదినమును పోయి యుదయసాయంకాలములయందు పనివిచారించి వచ్చుచుండుటకును మానినవాఁడను గాను.

ఈ ప్రకారముగాఁ గష్టపడుచుండినకాలములో నావద్ద స్థిరము గానుండి నాకుపచారము చేయఁగలవారి నెవ్వరినైనను సంపాదించు

కొనుట యత్యావశ్యకమనియు, తడవుగా సుబ్బరావువద్ద నుండుట సముచితము కాదనియు భావించి, వివాహముచేసికొని వితంతు శరణాలయములోనివా రెవ్వరైన యావజ్జీవమును నావద్దనుండి నాసంరక్షణము చేసెడుపక్షమున నట్టివారికి వేయి రూపాయల నిచ్చెదనని చెప్పితిని. అప్పు డందుండినవారిలో దుర్గమ్మయు, మంగమ్మయు, వేంకట సుబ్బమ్మయు నాకు వంటచేసిపెట్టి నా సంరక్షణము చేసెద మని ముందుకువచ్చిరి. వీరిలో వేంకటసుబ్బమ్మ తాను వివాహమేచేసి కోననిచెప్పెను; దుర్గమ్మ తాను కులములోనుండువానినే వివాహము చేసికొనెదననెను; మంగమ్మతానిక్కడ నుండనొప్పుకొన్నవానినే బ్రహ్మ సమాజ వివాహవిధుల ననుసరించి వివాహముచేసికొని యావజ్జీవమును నాకు సంరక్షణము చేయుచుండుదు నని చెప్పెను. ఆమె హృదయ మును పరీక్షించుటకయి నా కప్పు డొక యవకాశము సహి తము తటస్థించెను. వయస్సున పెద్దవాఁడుకాక మంచిస్థితియందున్న విధురుఁడొక్కఁడు తాను నియోగివితంతువును వివాహము చేసికొనె దనని బరంపురమునుండి నాతో నుత్తర ప్రత్యుత్తరములను జరపు చుండెను. శరణాలయమునం దున్నవారిలో మంగమ్మ యొక్కతెయే నియోగివితంతువు. మంగమ్మనుగూర్చి నే నాతని కావఱకెవ్వాఁయఁగా నతఁడామెను వివాహమాడుట కంగీకరించెను. ఈ సంగతిని మంగమ్మ తోఁదెలుపఁగా, తాను నా సంరక్షణమును మాని వెళ్లిపోవలసివచ్చు నుగనుక తన కాసంబంధ మక్కఱలేదని యామె నిరాకరించెను. దీనిని బట్టి యామెమాటలు మనఃపూర్తి యైనవే కాని బూటకములు కావని నేను నమ్మి యామె సంరక్షణములోనుండవలెనని నిశ్చయించు కొంటిని. నా సంరక్షణమునకు బూనుకొనెదమని పయికి వచ్చిన వీరు ముప్పురును నే నిచ్చెదనన్న ధనమునిమిత్తము కాక నా యందలి యాదరముచేతను, నాయసహాయస్థితివలనఁ గలిగిన జాలిచేతను, నాసంరక్షణమునకుఁ బూనుకొనఁ దలఁచిరి.

అప్పటి నా దేహస్థితినిబట్టి నా యవసానకాలము సమీపించు చున్నదని నాకుఁ దోఁచెను. ఈశ్వరచిత్త మెట్లుండునో యట్లు జరగు టయే నాకుసంతోషకరమయినను, ఆరంభింపఁబడిన పాఠశాలాభవన మును బావియు ముగియువఱకును నేను జీవించియుండిన బాగుండు నని మాత్రము మనసులోఁ దలఁచుచుంటిని. నా యప్పటిదేహస్థితిని నేను బెంగుళూరు వెళ్లినతరువాత తీయించుకొన్న ఛాయాపటము తెలుపుడుచేయును. నేను బెంగుళూరు వెళ్లుటకు నెలదినములు ముందు రాజమహేంద్రవరములోని దొరతనమువారి బోధనాభ్యసన పాఠ శాలలో శిక్షితుఁడగుచుండిన తెన్నేటి వేంకటదీక్షితులుగారు మాతోఁటకు వచ్చి యాచంటలో తనమిత్రుఁడొకఁడు వితంతువివా హమును జేసికొన నభిలషించు చున్నాఁడనియు, అతఁడచ్చటి పాఠ శాలలో వ్యాయామబోధకుఁడుగా నున్నాఁడనియు, చెప్పెను. ఆస యే యిక్కడ దొరకినయెడల నతఁడిక్కడ నుండునాయని నే నడిగి తిని. సంతోషపూర్వకముగా నుండునని యతఁడుత్తరమిచ్చెను. అం దుమీఁద నేను మంగమ్మ సంగతిని దీక్షితులుగారితోఁ జెప్పి యామె వివాహముచేసికొని నాయొద్దనే యుండి యావజ్జీవమును నాసంరక్షణ మునుజేయ నిశ్చయించుకొన్నదనియు, ఆమెను వివాహముచేసికొని నాయొద్దనే యుండెడుపక్షమున నే నాతని కిక్కడనే పని చెప్పించి యిల్లు కట్టించియిచ్చి భార్యకు మున్నూఱు రూపాయల నగలును ఇన్నూఱు రూపాయల రొక్కమును ఇచ్చెదననియు, చెప్పితిని. ఆయన యుత్తరము వ్రాసి తనమిత్రుని నిక్కడకుఁ బిలిపించిరి. ఆతని పేరు పోతరాజు సూర్యప్రకాశరావుగారు. అతనిని కుందూరి వేంకట రత్నముగారి యొద్దకుఁబంపి, అతని స్థితిగతులను విచారించి తెలుప వలసినదని వ్రాసితిని. ఆయన విచారించి నాకు వ్రాసిపంపెను. అం దుమీఁద నేనొకరి నొకరికిఁ జూపి వారంగీకరించిన మీఁదట దీక్షితులు

గారితో చెప్పినమాటలనే సూర్యప్రకాశరావుగారితోఁ జెప్పి, మార్చి నెల మధ్యభాగమునందు దీక్షితులుగారియెదుటనే యిరువురను మరల మాటాడించి వివాహనిశ్చయము చేసి, నేను బెంగుళూరినుండి తిరిగి రాఁగానే వివాహము చేసెదనని చెప్పి పంపివేసితిని. ఇక నేను బెంగుళూరికి మూఁడు దినములకుఁ బోవుదు ననఁగా శ్రీమతి మంగమ్మ నాకు వంటచేసిపెట్టుట కారంభించెను.

1911-వ సంవత్సరము మార్చినెల 27-వ తేదీని మంగమ్మతోఁ గలిసి నేను బెంగుళూరికిఁబోయి స్వగృహమునఁ బ్రవేశించితిని. నాకు మంగమ్మ శక్తివంచనము లేక సంరక్షణ చేయుచుండినను నాదేహ మస్వస్థముగానేయుండెను. మాయిల్లు సమస్తసౌఖ్యములను గలదియే యైనను నాకక్కడనుండుటకు మనసు గొలుపలేదు. ఎక్కడఁజూచినను గత సంవత్సరమున నేనును నాభార్యయు విహరించిన విహారము లును, సంభాషించిన సంభాషణములును, స్మరణకు వచ్చి నాభార్య యప్పుడు మృతినొందినట్లే మనస్సునకు నొప్పికలిగింపఁ జొచ్చెను. ఆగృహమునందుండుట నాకు నరకమునందున్నట్లుగాఁ గనఁబడినందున దానిని విక్రయించివేయుటకు నిశ్చయించుకొంటిని. అందుచేత వెం టనే యింటి నమ్మివేసి బైలుదేఱి చెన్నపురిమీఁదుగా రాజమహేం ద్రవరము చేరితిని. శ్రీమతి మంగమ్మ వివాహము వెంటనే జరగవల సినదేకాని వరుఁడు తోడనేరాక జాగుచేసినందున నక్టోబరునెల 8 వ తేదీనిగాని యీలోపల జరగలేదు. నేను కొన్న రెండు బనారసుచీర లలో నొకదానిని వివాహసమయమున ధరించుటకయి మంగమ్మ కిచ్చి, దాని జతచీరను సుబ్బారావుభార్యకిచ్చితిని. వితంతు శరణా లయములోనున్నవారి కందరికిని అవికల గుడ్డలు కొని తీసికొనివచ్చి యిచ్చితిని. నేను బెంగుళూరిలోనున్న మూఁడు మాసములును వితంతు శరణాలయములో నున్నవారికి భోజనపదార్థములను పంచి

యిచ్చినందునకయి సుబ్బారావునకు నెలకాఁతేసి రూపాయలచొప్పున ప్రత్యేకముగా నిచ్చితిని. ఆకాలములో తమయెడల సుబ్బారావుచూపిన కఠినత్వమునకయి తగవులాడి వితంతుశరణాలయములోనివారందఱును లేచిపోయెదమని నాకు సంఘువిజ్ఞాపనమునుబంపిరి. విచారించిమంచిమాటలు చెప్పి వారిని శాంతిపఱుచుటకయి కుందూరి వేంకటరత్నముగారు మొదలైన వారి పేరవాళ్ళిసి, వారి మనసులు కరఁగునట్లుగా వారికి నేనొక పెద్ద యుత్తరమునువాళ్ళిసితిని. నాయుత్తరమును జదివినపిమ్మట వారు శాంతచిత్తులయి తమయుద్యమమును మానుకొనిరి. 1872 వ సంవత్సరపు మూఁడవ సంఖ్యాశాసన విధులననుసరించి శ్రీమతి మంగమ్మ వివాహమయిన తరువాత వితంతు శరణాలయ కార్యములను జూచుటకై యామెకు నెల కాఱు రూపాయలును, తోఁటపని చూచుటకయి యామె భర్తకు నెలకాఱు రూపాయలును, జీతము లేర్పఱిచి సం జమువారు నిర్ధారణము చేసిరి. డిశెంబరు నెల నుండి పాఠశాలోప సంఘమువారు పండ్రెండు రూపాయల జీతముమీఁద సూర్యప్రకాశ రావు గారికి సహాయ వ్యాయామ శిక్షకోద్యోగము నిచ్చిరి. ఇట్లు నాకు స్థిరముగా నన్నపానాదులు జరిపి సంరక్షణము చేయువా రే ర్పడి వారితోడ నేను వాసముచేయ నారంభించినను శ్రమలు నివాణమయినవి కావు. వానినెల్ల నిందు వివరించుట యనావశ్యకము.

1911- వ సంవత్సరము డిసెంబరునెల కడపటను కాకినాడ నుండి రావు బహద్దరు వేంకటరత్నమునాయుఁడుగారు నన్ను చూడ వచ్చిరి. వారి నెదుర్కొని యింటికిఁ దీసికొనివచ్చుటకయి నాఁటి ప్రాతఃకాలమున నేను రాజమండ్రి యయోమార్గస్థానమునకు బఁ మీఁద వెళ్ళితిని. వారిని కలిసికొని యింటికి మరల వచ్చునప్పుడు వారును నేనును తోవలోనున్న మా యున్నత పాఠశాలను జూడఁ బోయితిమి. మేడక్రింది భాగమునంతను వారును నేనును గలిసి తిరిగి

చూచితిమి. వారు మేడమీఁదికెక్కునప్పుడు కొంచెమాయాసముగా నుండినందున నేను మేడమె ట్లెక్కలేదు. క్రిందనేయుండి యాయన చూచివచ్చిన తరువాత బండిలోనెక్కి మే ముభయులమును మాతోఁటకు వచ్చితిమి. ఎండఁబడుటచేతను భోజనమునకు పొద్దెక్కుటచేతను బడలికగా నుండి నాకాదినమునసే కొంచెము జ్వరమువచ్చెనుగాని నే నెవ్వరికిని జెప్పలేదు. నాయుఁడుగారు భోజనముచేసి సాయంకాలము వఱకును నాతో నుండి మరల కాకినాడకువెళ్ళిరి. నాకు జ్వర మంతకం తకు హెచ్చఁజొచ్చినది. ఈజ్వరవార్తవిని 1912-వ సంవత్సరము జనవరి నెల 3-వ తేదీని మధ్యాహ్నమున ననుఁ జూచుటకయి రెబ్బాప్రెగడ పాపయ్యగారును, జయంతి గంగన్నగారును, కుందూరి వేంకటరత్నముగారును వచ్చి, నేను మేడమీఁద వసారాలో పడక చ్చమీఁదపరుండి యుండఁగా వారు నావద్ద కూరుచుండి యుండిరి. ఇంతలో వైద్యుఁడు నియమించిన ప్రకారముగా లోపలివారు నాకు కాఫీచేసి తెచ్చి యియ్యఁగా కొంచెముత్రాగితిని. తరువాత నత్యల్ప కాలములోనే నేను స్పృహతప్పి వెనుక కొరగితిని. అప్పుడు నాపెదవులు నల్లపడినవఁట! శ్వాసమాడలేదఁట! చేతిలో నాడి కనఁబడలేదఁట. హృదయము కొట్టుకొనుట మాని వేసెనఁట! అక్కడ నున్న వారంద ఱును నాపార్థివము పోయినదనియే భావించి తొందరపడఁ జొచ్చిరి. ఇట్టిస్థితిలో నేను పావుగంటసే పుంటినని గడియారము చూచినవా రొకరు చెప్పిరి. తక్కిన వారును పదినిమిషముల కాలమునకు తక్కువ లేదని చెప్పిరి. అంతట నే నీశ్వరానుగ్రహముచేత నేలాగుననో నేఱుకొని కన్నులు విప్పిచూచితిని. అప్పుడు నేనొక పక్కనుండి యొకపక్క కొత్తగిలుటకైన శక్తుఁడను గాకపోయితిని. నాయవయవ ములు నాకుస్వాధీనము కాకుండెను. నామిత్రులు నన్ను గదిలోనికి తీసు కొనిపోయి మంచముమీఁద బరుండఁబెట్టిరి. అటుతరువాత సహితము

స్వీయచరిత్రము

నే నొక ప్రక్క-నుండి। ఇంకొక ప్రక్క కొత్తగిలవలెనన్న నితరుల సాయములేక యొత్తగిల లేకపోయితిని. ఆరాత్రి గంగన్న గారును వేంకట రత్నముగారును వచ్చి మేడమీఁద నాకు సాయముగా పరుండిరి. జనేవరి నెల 24-వ తేదీ వఱకును మంగమ్మయు భర్తయు మేడమీఁద నాగదిలోనే పరుండుచువచ్చిరి. నాకు దినదిన క్రిమున కొంచెము శక్తి రాఁదొడఁగినది గాని పదునేను దినములపైని గాని నేను మంచముదిగి మేడమీఁద నైనను కొంచెము నడయాడలేకపో యితిని. ఇట్టి స్థితిలో మంగమ్మ నాకు పచారములు చేయుచు వేళకు పథ్యపానము లమర్చుచు మిక్కిలి కష్టపడెను. పరీకాశరావుగారును నానిమిత్తము మిక్కిలి శ్రమపడిరి. నేను వ్యాధి బాధితుఁడనయి యున్న కాలములో నాయందు యిదయుంచి యితర స్థలములలోనివారును రాజమహేంద్రివరములోనివారుఁ గూడ మిత్రులనేకులు మాతోఁటకు వచ్చి నాక్షేమమును విచారించి పోవుచు వచ్చినందుకు వారియెడల నే నెంతయుఁ గృతజ్ఞుఁడనయి యున్నాను. రాజమహేంద్రివరములోని వారిని మాత్రమే కాక పరస్థలములనుండి వచ్చిన భిషగ్మణి పండిత డి. గోపాలాచార్యులు మొదలైనవారిని సహితము మావారు మేడమీఁదికినచ్చి నన్ను చూచి పోనియ్యనందున కెంతయుఁ జింతిల్లుచున్నాను. ఫిబ్రవరి నెల 14 వ తేదినాటికి నాకు కొంతబలము వచ్చి తిరుగుచు నే నప్పటి నుండి కొంత పనిచేయఁగలుగుదునేమో యనుకొన్నాను. ఆదినమున నాదినచర్య పుస్తకములో నిట్లు వ్రాయఁబడియున్నది.

"The All-merciful Father has kindly given me a fresh lease of life for some use. I am sorry I have been sinning against my God by spending my time in idleness. I repent for the past and solemnly promise to try to do something useful every day however small it may be from tomorrow. May God help in my resolve" (సర్వకారుణ్యుఁడైన తండ్రియేదో యుపయోగము నిమిత్త

మనుగ్రహపూర్వకముగా నాకొక నూతనజీవ పట్టప్రదానము చేసి యున్నాఁడు. నాకాలమును సోమరితనములోఁ గడపుటవలన నాదే పునియెడల నేను పాపము చేయుచున్నవాఁడ నని చింత నొందుచు న్నాను. జరిగినదానికి పశ్చాత్తాపపడి నేపటినుండి ప్రతిదినమును నే నెంతయయినను ఉపయోగకరమైనదానిని కొంత చేయఁ బ్రయత్నిం తునని దృఢప్రతిజ్ఞ చేయుచున్నాను. నానిశ్చయములో భగవంతుఁడు నాకు సహాయుఁడగును గాక!)

మఱునాఁడు కొంచెము వ్రాయవలెనని ప్రయత్నముచేసితిని గాని చేయి వడఁకవేళ్ళుపట్టీయకపోఁగా నేమియు వ్రాయలేకపోయి తిని. తరువాత సహితము రెండుమూఁడు త్తరములు వ్రాయునప్పటికే నా కాయాసము కలుగుచు వచ్చెను. బెంగుళూరు వెళ్ళుటకుముందు మిత్రబృందమును సమావేశపఱిచి యానందాశ్రమములో నాకు రోగ శాంతి చేసినందునకు దేవునకుఁ గృతజ్ఞతా పూర్వకములైన వందన ముల సమర్పించితిని. ఈసమయమునందు నాయాహ్వానము నంగీక రించి పట్టణములోని పురుషులును స్త్రీలును పలువురు వచ్చి నాతోఁ గలిసి యీశ్వరునకు వందనముల నర్పించి ప్రార్థనముచేసిరి. ఇట్లు వితంతు శరణాయలయములోనివారును పట్టణములోనివారును స్త్రీ లెంతోమంది యీ ప్రార్థనసమయమునందును నంతకుముందు వ్యాధి దశయందును వచ్చిచూచి నన్నాదరించిపోయినను, పదుమూఁడేండ్లు నాచేత పోషింపఁబడి విద్యాబుద్ధులు పడసిన పులవర్తి సుబ్బారావు భార్య మాతల్లిము మాతోఁటలోనే యుండియు నా వ్యాధిసమయ మునఁగాని రోగశాంతియగుచున్న దినములలోఁ గాని ప్రార్థనదినమునఁ గాని యొక్కసారివచ్చి నన్ను చూచినపాపమునఁ బోయినది కాదు. బి్రపర్యాయము చూచిరమ్మని సుబ్బారావయినను పంపినవాఁడు కాఁడు. కృతజ్ఞతయనఁగా నిట్లు గదా యుండవలెను! పాఠశాలకు

సెలవులియ్యఁగానే మేమందఱమును గలిసి బెంగుళూరికి పోవలెనని నేననుకొంటినిగాని ప్రకాశరావుగారు బెఁగుళూరికిఁ బోయినఁ గాని యారోగ్యము కలుగదనియు, గర్భవతియయియున్న తన భార్యనుప చారమునకయి వెంటఁగొని ముందుగానే పోవలసినదనియు, ఎండకా లపు సెలవులియ్యఁగానే తాను వచ్చి మమ్మఁ గలసికొనెద ననియు, మార్చినెల మధ్యనుండియు నన్ను త్వరపెట్టుచు వచ్చినందున మంగ మ్మతో ఏప్రిల్ నెల 3-వ తేదిని బైలుదేఱి బెంగుళూరికి పోయితిని. ప్రకాశరావుగారా నెల 27-వ తేదిని మమ్మక్కడఁ గలిసికొనిరి.

నాభార్య మృతినొందిన సంవత్సరములోపలనే నేనామెకు సమాధిని గట్టించితిని. నామిత్రుఁడైన దేశిరాజు పెద బాపయ్యగారు నాభార్యకంటె రెండు సంవత్సరములు ముందుగానేమృతుఁడయ్యెను. అప్పుడొక సంఘముచేరి యాయనపేరు శాశ్వతపఱుచుటకయి నిధి రణములుచేసి చందాలు సమకూర్చిరి. అంతేకాని క్రియ శూన్య మయ్యెను. నాభార్య కాలధర్మము నొందినతరువాత రెండేండ్లు గడచి పోయెను. అయినను సమాధియైనను కట్టించుజాడ కానఁబడకపోయెను. మనలో నెవ్వరైన నొక్కరు పూనుకొని పనిచేసిననే పని జరగునుగాని సమాజమునకు విడిచిపెట్టినయెడల నేమియు జరగదు. అందఱును కలిసి సంక్షోభవించి కార్యము నడపుసద్గుణమును మనవారింకను నేర్చుకొన వలసియున్నది. నాలుగేండ్లు గడచియు సమాధియైనను కట్టించు ప్రయత్నము లేక పోవుటచేత నేను పూనుకొని 1912-వ సం వత్సరాంతమున సమాజముయొక్క నిర్ధారణాను సారముగా సమాధి నుంచుటకయి కావలసిన యింటిని మాతోఁటలోనే కట్టించి, చ దాలవలన వచ్చిన ధనము పోఁగా శేషించిన వ్యయమును నేను పెట్టుటకు నిశ్చయించుకొని సమాధి నిర్మాణము నిమిత్తమయి కల కత్తా కుత్తరువు చేసితిని. అది కలకత్తాలో చేయఁబడి యిచ్చటకు

చయున్నది. శీఘ్రకాలములోనే బాపయ్యగారి యస్థిక లంచుంచఁ
డి దానికొఅకయి కట్టింపఁబడిన యింటిలో సమాధి ప్రతిష్ఠింపఁ
బడును. కీర్తిశేషులయిన నామిత్రులు బసవరాజు గవరాజుగారు
తమ మరణమునకుముం దప్పుడుండిన వితంతు వివాహ సమాజము
నకు తమ సొత్తులోఁ గొంత యియ్యవలెనని తమ మరణశాసన
ములో వ్రాసిరి. పెత్తల్లి సొత్తు విషయమున గవరాజుగారు నడపిన
వ్యాజ్యములో మండల న్యాయసభలోను ఉన్నత న్యాయసభలోను
పరివాదికయిన వ్యయములనన్నిటిని గవరాజుగారే యియ్యవలసి
నట్లుగా తన్మరణానంతరమున తీర్పుగుటచేతను, ఆయన చేసియుండిన
ఋణములను తీర్పవలసి వచ్చుటచేతను, వాని క్రిందనే యాయన
కప్పుడుండినసొత్తును వినియోగింపవలసివలసివచ్చి మరణశాసనము నా
చరణమునకుఁ దెచ్చుటకవకాశము లేకపోయెను. అయినతత్స్మరణానం
రమున వేఱొక సొత్తు కొంత యాయన భార్యకు చేరుటచేతను అయో
మార్గమును వేయుటకయి స్థలమును దీసికొన్నప్పుడు ప్రతిఫల మను
కొన్నదానికంటె నెక్కువగా వచ్చుటచేతను, దానిలోనుండి వితంతు
వివాహాభివృద్ధికయి కొంత యిచ్చి భర్తగారికోరిక నెఱవేర్పవలెనని
యాయనభార్య మొదటినుండియు సంకల్పించుకొని యుండెను.
ఆమెయు నామె యల్లుఁడయిన దాసు విష్ణురావుగారును గలిసి 1910
సంవత్సరాంతమున రు 900-0-0 ల రొక్కమును రు 1100-0-0 లకు
కనపర్తి శ్రీరాములుగారు వారిపేర వ్రాసియిచ్చిన వాగ్దానపత్రము
మొత్తము రెండువేల రూపాయలు నావశమున నిచ్చిరి. శ్రీరాములు
గారియ్యవలసినది యింకను రావలసియున్నది.

హితకారిణీసమాజమున్నను వితంతు శరణాలయము మొద
లయినవానిక్రింద నయ్యెడు వ్యయములలో విశేషభాగము నేనే పెట్టు
బడి పెట్టవలసినవాఁడ నగుచున్నాను. సమాజము పక్షమున నేను

వ్యయపెట్టినది యీవఱకే యాఱువేల రూపాయలకు మించిపోఁ
నది. సమాజమువారి కది తీర్చుమార్గము లేకపోఁగా పైపెచ్చు
సమాజవ్యయములకయి మాసమాసమును నూఱేసి రూపాయలు
నేనే పెట్టవలసినవాఁడ నగుచున్నాను. నా కాయము తగ్గుచున్న ది.
ఋణము హెచ్చగుచున్న ది. సమాజ పక్షమున వ్యయపెట్టిన యాఱు
వేల రూపాయలలో మూఁడువేలరూపాయలు *ఋణములచేత వచ్చి
నవే. నెల కిరువది నాలుగు రూపాయల యుపకారవేతనమును పొం
దెడి నీవు వేలకొలదివ్యయముచేయుటకు నీకుసొమ్మెక్కఁడనుండి వచ్చు
చున్నదని యడుగవచ్చును. ధనాగమమునకు నాకు రెండుమార్గము
లుండినవి—ఒకటి మద్విరచిత పుస్తకవిక్రయము; రెండవది సర్వ
కలాశాలా పరీక్షకత్వము. అశక్తతవలన నేను క్రొత్తపుస్తములను
చేయలేనివాఁడ నగుటచేతను బుద్ధిమంతులయిన పిన్నవారు పలుపుర
బైలుదేఱి వివిధవిషయములలో క్రొత్తక్రొత్తపుస్తకములను రచియిం
చిప్రకటించు చుండుటచేతను, నాపుస్తకములయమ్మక మిప్పుడు తగ్గి
పోయినది.

1887-వ సంవత్సరమునుండి యవిచ్ఛిన్నముగా నిరువదియై
దేండ్లు నేను సర్వకలాశాలా పరీక్షకుఁడనుగానుండి దానివలనదాదాపు
గా నిరువదివేల రూపాయల నార్జించి యంతయు పరార్థముగానే యుప
యోగించి నాభార్యమరణానంతరమున 1911-వ సంవత్సరమునుండి
పరీక్షకత్వము నాకక్కఱలేదని మానివేసినందున నాకిప్పుడా యాయ

---

* సమాజముయొక్క యీధనవిషయకావస్థను విని జాలి నొంది
యుదార స్వభావులును దయాళువులును నైన శ్రీ పిఠాపురపు రాజుగారు ఋణ
విముక్తికయి యిటీవల సమాజమునకు మూఁడువేల రూపాయలను దయచేయు
టయే కాక మాసవ్యయముల కయి నెల కఱువదేసి రూపాయలను బంపు
చున్నారు.

ుసలే పోయినది. నాభార్య జీవించియుండినప్పుడే నేను రాత్రిలు మేలుకొని దగ్గుతో బాధపడుచు పరీక్షాపత్రములను దిద్దుచు కష్టపడు చుండుటచూచి యామె యాపనిని మానుకోవలసినదని ఒకసంవ త్సరములు నన్ను నిర్బంధపెట్టెను. ఇదిగో పయి సంవత్సరమునుండి మానివేసెదనని జరపుచు వచ్చితిని గాని యామె జీవితకాలములో మానిపేసినవాఁడను గాను. నేనట్లు శ్రమపడి ధనమార్జించుచువచ్చుట వితఁతు శరణాలయాదుల పోషణార్థమే కాని స్వోదరపోషణార్థము గాదు. నాభార్యపోయిన విరక్తిచేతను శరీరాశక్తతచేతను పరీక్షకపద విని విడిచిపెట్టితిని. అంతే కాక నేను ప్రతి సంవత్సరమును మృత్యు వును ప్రతీక్షించుచున్నాఁడను. ప్రతి సంవత్సరమును మృత్యుదేవత నాకత్యంత సామీప్యమునకు వచ్చుచుండియు నెందుచేతనోగాని నన్ను విడిచి మరల వెనుకకు నడుచుచున్నది. ఈశ్వరాజ్ఞ యెప్పుడగునో తెలియకున్నది. ఈ దుర్బలసేవకునిచేత నీశ్వరుఁ డింకను నేమైనఁ జేయింపఁ దలఁచుకొన్నాఁడేమో! నాయిచ్ఛ గాక సర్వవిషయముల యందును నీశ్వరేచ్ఛయే నెఱవేఱును గాక! ఒకటి రెండు పుస్తకములు వ్రాయుటలో తప్ప నేను తలపెట్టిన కార్యము లన్నియు నీశ్వరానుగ్రహమువలన నెఱవేఱినవి. ఇఁక నే నీలోకములోనుండవలసిన ప్రయోజన మంతగా నాబుద్ధికి పొడకట్టదు. పైని చెప్పినట్లు నా ధనా గమము మట్టుపడినందున వితంతుశరణాలయ వ్యయాదులకు తెచ్చు టయే నా కతిభారముగానున్నది. అందుచేతనే యస్మద్దేశీయులకును పురవాసులకును నే నీకిందివిజ్ఞాపనమును జేసికొనియున్నాను. దీనిగతి యెట్లయినను నాముక్కున నూపిరి యుండఁగా నే నీవింతతుశరణాల భూదులను విడిచి పోఁగొట్టఁజాలను. నావయఃకాలమునంతను దేశాభి వృద్ధి ప్రయత్నములోఁగడపి యసహాయుఁడ నయి యశక్తుఁడ నయి బీదపడియున్న నా సాయమునకు వచ్చి యస్మద్దేశీయులు వితంతుశర

ణాలయాదిక సంరక్షణభారమును వహింతురని నమ్మ్మచున్నాను. స్వోదరభరణార్థమయి నే నితరులను వేఁడను. దానికిఁ జాలిన యల్ప విత్తమును దేవుఁడు నా కుపకారవేతన రూపమున ననుగ్రహించి యున్నాఁడు. ఈధనాభావముచేతనే యిప్పుడయిపోయిన నాపుస్తకము లను పునర్ముద్రితములను గావింప శక్తుఁడనుగా కున్నాను. భక్తవత్సలుఁడైన పరమాత్ముఁడు నా యీశక్తిలోపమును బాపును గాక!

విజ్ఞాపనము.

అస్మద్దేశీయులైన యాంధ్రమహాజనులారా! రాజమహేంద్రపుర వాస్తవ్యులగు భ్రాతృవరులారా!

మీవాఁడనైన నేను నాకడపటిదైన చిన్నవిన్నపము నొక దానిని మీకుఁ జేయుచున్నాను. మీరింతవఱకును నాయెడలఁజూపుచువచ్చిన యాదరమునే యిప్పుడును జూపి నాప్రార్థనను సఫలముఁ చేయకమానరన్న సంపూర్ణ విశ్వాసమును గలవాఁడనయి మిమ్మిప్పుడీ విజ్ఞాపనముతో సమీపింప సాహసించుచున్నాఁడను. ఆంధ్రదేశాభివృద్ధికై యిప్పుడు పనిచేయుచున్న సమర్థతములలోఁ బరిగణింపఁబడుటకుఁ దగినవాఁడను కాకపోయినను, చెట్టు లేని దేశములో నాముదపుచెట్టే మహావృక్షమన్నట్లు విద్యాధికులంతగా లేనికాలమునం దాంధ్రదేశాభివృద్ధికై పాటుపడ నారంభించినవారిలో నేనొక్కఁడ ననిచెప్పకొనుట కేవల ప్రగల్భోక్తిగా నెన్నఁబడదనితలఁచెదను. నే నెప్పుడును ధనవంతుఁడను గాను; బలవంతుఁడను గాను; అధికారవంతుఁడను గాను; అధికవిద్యావంతుఁడను గాను; ఇట్లు మహాకార్య విజయనిర్వహణములకుఁ గావలసినవానిలో దేనినిగలవాఁడను కాకపోయినను, దేశాభిమాన మొక్కటి మాత్రము కొంచెము లకవాఁడనగుటచేతఁ దత్ప్రేరణమువలన శక్యాశక్యవిచారము చేయక శసంస్కరణోద్యమములో నడుగుపెట్ట సాహసించితిని. నేను పూనిన

మాకార్యము నెంతవఱకు నిర్వహింపఁగలిగితినో చెప్పలేనుగాని దాని నిమిత్తమయి నాకుండిన యల్పధనమును యౌవనమును బలమును విద్యను బుద్ధిని ధారపోసి మీయాదరమునకుఁ బాత్రుఁడను కాఁగలిగితి ననిమాత్రము చెప్పఁగలను. నేను చెన్నపట్టణమునకుఁ బోఁబోవునప్పుడు నాకుమీరుచేసిన గౌరవమును నాభార్య స్వర్గస్థురాలయినప్పుడు మీరుచూపిన సమదుఃఖభావమును దీనికి దృష్టాంతము లని చెప్పవచ్చును. మీవలెనే మనదేశస్థులితరులును నిష్కారణకజాయమానకటాక్షముచేత నన్ను గొప్పచేయుచు వచ్చుటచే నాయల్పసంస్కార పరిమితత్వమునుబట్టి తెలుఁగుదేశములో రాజమహేంద్రవరము సంస్కారములకు జన్మభూమియని పేరుపడినది. ఈప్రఖ్యాతికి నేనే కారణము గాదు; నేను నాటిన సంస్కారలతాంకురమును బయికి దేవఁదీసి పట్టుకొమ్మలయి నిలిచి నానాముఖముల తీఁగలు న్యాపతిప్రాఁకఁ జేసిన సుబ్బారావుపంతులుగారు మొదలైన మహనీయులు దీనికి ముఖ్యకారకు లని చెప్పవలసి యున్నది. మే రెట్లువచ్చిన నేమి యింతవఱకును ప్రతికూలజంఝామారుతాటోపముచేతను బాధకలోక సూర్యాతపతాపముచేతను వేళ్ళతోఁ బెల్లగిల్లి యెండిపోకుండ ప్రాణముతోఁ నిలువఁబెట్టఁబడిన యీసంస్కారవల్లీమతల్లిని కొనలు సాగించి సఫలము చేయవలసిన భారమిప్పుడు మీరు వహింపవలసిన యవసరము తటస్థించినది. దేశాభిమానమానసనీయులైన మీరు మీపాలఁ బడిన యీభారమును సంతోషపూర్వకముగాఁ బైని వేసికొని యధికసమర్థతతో నిర్వహించి రాజమహేంద్రివరమున కీవఱకుఁ గలిగిన కీర్తి కంటె నెక్కువకీర్తిని దెత్తురని మిమ్ము మీ వృద్ధసోదరుఁడ నైననేను వినయపూర్వకముగా వేఁడుచున్నాను. పైయట్లు పలుకుటచేత వచ్చి కీర్తి యొక్కరాజమహేంద్రివరముదే యని నేను చెప్పిన ట్లనుకొనఁగూడదు. ఈకీర్తి తెలుఁగుదేశ మంతటిది కాని రాజమహేంద్రవ

రము దొక్కదానిదే కాదు. నే నఖిలదేశమునందును కన్నడదేశమునందును సంచారము చేసినప్పు డక్కడివారు సంఘసంస్కారాది విషయములలో తమ దేశములకంటె తెలుఁగుదేశ మెక్కువ యభివృద్ధి పొందినదని చెప్పుకొనుచుండఁగా నేను పలుమాఱు విని యాంధ్రదేశమునెక్క డభ్యున్నతి కానందించి గర్వపడుచు వచ్చినాఁడను. ఓయాంధ్రమహాజనులారా! పైని చెప్పిన దొక్క రాజమహేంద్రవరమునకే వర్తించు నని తలంపఁబోకుఁడు. అది రాజమహేంద్రవరమున కెట్లు వర్తించునో యట్లే యాంధ్రదేశమున కంతకును వర్తించును. తగిన సంరక్షణము లేక శోషిల్లియున్న సంస్కారవల్లికను దయారసామృతధారతో తడిపి సాహాయ్యసంశ్రయశాఖిని జూపవలసిన భారము రాజమహేంద్రవర మెట్లో యట్లే యాంధ్రదేశమంతయు పూనవలయుననుట ధర్మమయియున్నది. ఓయాంధ్రమహాజనులారా! సంస్కారాభిలాషులారా! మీ రనంతసత్ఫల సంధాయకమైన సాంఘిక సంస్కారవల్లరీ పోషణభారమును వహింపుఁడు. నే నిప్పుడు తొంటి జవసత్త్వములను గోలుపోయి పేదపడినవాఁడ నయి దేశమాతృసేవనమున కనర్హమయిన దురవస్థలో నున్నాఁడను. ప్రస్తుతశోచనీయ దురవస్థలో నున్న తన యీపేదపుత్రునియెడల సౌభ్రాత్రమును నెఱపి, అశక్తతచే నలసి సొమ్మసిల్లి సంస్కారభారవహనమునకుఁ జాలక తడఁబడుచున్న దయనీయుఁడైన మీబీదసోదరునికి విశ్రాంతి నిచ్చి మీ రాభారమును పూర్ణముగా భరింపుఁడని యాంధ్రమాతృ తన ప్రియపుత్రులైన మిమ్ము వేవిధముల వేఁడుచున్నది. మాతృసేవాహితత్పరు లైన మీరు తదాజ్ఞను శిరసావహింతురుగాక!

అస్మద్దేశీయులారా! సహజన్ములారా! (వళిభి ర్ముఖ మాక్రాంతం పలితై ర్నాంకితం శిరః। గాత్రాణి శిథిలాయంతే తృష్ణైకా తరుణా యతే) "ముఖము ముడుతలు పడుచున్నది; తల తెల్లబడుచున్నది.

వ్వావయవములును శిథిలము లగుచున్నవి. కాని యొక్క తృష్ణ
మాత్రమే పడుచుతనము నొందుచున్నది" అని భర్తృహరి చెప్పిన
ట్లుగా నాకు వృద్ధత్వముచేత సమస్తశక్తులు నుడుగుచున్నను సంస్కా-
రాశ మాత్ర ముడుగుచుండలేదు. వయస్సు పోయినను వాంఛ
పోలేదు. ఈసంస్కారవిషయకాత్యాశయే న న్నిప్పుడు మీ కీవిన్నప
మును జేయఁ బురికొల్పుచున్నది. సావధానచిత్తతతో నావిన్నప మా
లకింపుఁడు. దేశాభివృద్ధికి సంస్కార మన్నివిషయములలోను సమా
నముగా నుండవలయును గాని యొక్కవిషయములో మాత్రమే నడ
చుచుండుట చాలదు. ఏకవిషయాభివృద్ధి యెప్పుడును నిజమయిన
యభివృద్ధి కా రదు! ఈసత్యమును మనవారి మనస్సులలో దృఢముగా
నాటింపవలె నని యీవఱ కెన్నియో సారులు నాయుపన్యాసము
లలో చెప్పుచు వచ్చినను తనివి చెందక చెప్పినదానినే కడసారి
మీకిప్పుడు మరలఁ జెప్పుచున్నాను. శరీరమందలి సమస్తాంగములును
పరస్పరానుకూలముగా నెదుగక యొక కడుపో కాలో యొక్కవగా
నెదిగినప్పుడు దానిని మహోదరశ్లీపదాది నామములతో నశుభదా
యకమైన రోగచిహ్నముగా నెట్లు భావింతుమో యట్లే ధార్మిక
సాంఘికాభివృద్ధి ప్రయత్నము నుపేక్షించి యొక్క రాజ్యాంగస్వాతం
త్ర్యాభివృద్ధినిగూర్చియే యుద్యమించుటయు సంపూర్ణసుఖసాధకము
కాఁజాల దని భావింప వలయును. బయిట సుఖదాయకము లైన
రాజ్యాంగ స్వాతంత్ర్యములను సంపూర్ణముగా పొందఁగలవార మయి
నను మనయింట కుటిలకులాచారభూతమునకు దాసులమయి కడుపునఁ
బుట్టినబిడ్డల స్వాతంత్ర్యముల నైన నియ్యఁజాలక యీయనాథబాలలు
సతత దుస్సహ వైధవ్యదుఃఖములపాలయి బాధపడు చుండఁగాఁ
జూచుచు మన మేమి సుఖ మనుభవింపఁ గలుగుదుము? ఇంట సుఖ
దాయకము లైన సత్కులాచారస్వాతంత్ర్యములను సంపూర్ణముగాఁ

బొందఁగలవార మయినను బయిట ధనప్రాణములకు రక్షణము చేఁ
క్రూరనిరంకుశ ప్రభుత్వమునకు నిరంతర దాస్యము చేయవలసినయెడ
నేమి సుఖ మనుభవింపఁగలుగుదుము? ఇంటను బయటనుగూడ హేయ
దాస్యమునుండి విముక్తుల మయి యుభయస్వాతంత్ర్యములను బొం
దఁ గలిగినప్పుడు గదా మనము నిష్కళంక సౌఖ్యము నొంది యవ్యా
జానందము నొందఁ గలుగుదుము? కాఁబట్టి నిజమైన దేశక్షేమము
నపేక్షించిన పక్షమున దేనిని నుపేక్షింపక సమస్త స్వాతంత్ర్యముల
నిమిత్తమును సమస్తాభివృద్ధుల నిమిత్తమును సమానముగా కృషి
చేయుఁడు. అప్పుడు మీరు మీ దేశమును సౌఖ్యవంతముగాను సం
తోషవంతముగాను నభ్యుదయవంతముగాను జేయఁగలుగుదురు.

ఇప్పుడు మన యాంధ్రదేశము మేలుకొని కన్నులు తెఱచి
మాంద్యమును మాని చురుకుదనమును పూని దేశాభివృద్ధికరమ
లైన నానాక్షేత్రములయందు మహోత్సాహముతో కృషి చేయు
చున్నందుకు నే నెంతయు సంతోష మొందుచున్నాను. ఇది మన
దేశముయొక్క పురోభివృద్ధికి శుభసూచకముగా నున్నది. ఇటువంటి
స్థితి మనమాతృభూమికి కలుగఁగాఁ జూడవలెనని నేను ముప్పదినలు
వది సంవత్సరముల క్రిందట నభిలషించుచుంటిని. అప్పుడాకోరిక దివా
స్వప్నసదృశముగా కనఁబడినది; ఇప్పుడది ప్రత్యక్షసిద్ధమైనది. అప్పుడు
రాజమహేంద్రివరమువంటి పట్టణములలో సహితము యువజనులు
సభలు చేయుటయే సామాన్యజనుల దృష్టికి తప్పిదముగాఁ గనఁబడు
చుండెను; ఇప్పుడు చిన్నపల్లెలయందు సహితము సభలు జరుగుచు
నందు వివిధవిషయములు వితర్కింపఁబడి జనసామాన్యముచే మెప్పొం
దుచున్నవి. అప్పుడు స్త్రీవిద్యపేరు చెప్పినంతమాత్రన తలకంటకముగా
నుండి బహుజనులచే దూషింపఁ బడుచుండెను. ఇప్పుడెల్లయెడల
బాలికాపాఠశాల లేర్పడి స్త్రీవిద్య యభివృద్ధినొంది సభలు ప్రసంగ

ములు పుస్తకములు చేయఁగల స్త్రీలచేనొప్పి భూషింపఁబడుచున్నది. ఇప్పుడు దేశభాషలో పురుషులు చదువుటకు సహితము తగిన పుస్తకములు లేకుండినవి; ఇప్పుడు పుస్తక రచనకయి సమాజము లేర్పడి పురుషులకుపయుక్తము లైనవి మాత్రమే కాక స్త్రీలు చదువఁదగిన పుస్తకములు గూడ ద్దినదినాభివృద్ధి నొందుచున్నవి. అప్పుడు విద్యాభిరుచిగల ధనవంతులకే పుస్తకసంపాదనము బహువ్యయ ప్రయాస లభ్యమగుచుండెను; ఇప్పు డూరూర పఠనమందిరములు ప్రబలి బీదలకును పుస్తకసంపాదన మత్యల్పవ్యయసాధ్య మగుచున్నది. అప్పు డాంధ్రవార్తాపత్రిక లంతగా లేకయు, ఉండిన యొకటి రెండును జదువువారు లేకయు, దివానక్షత్రములవలె తేజరిల్లకుండెను; ఇప్పుడు దేశభాషావృత్తాంత పత్రికలసంఖ్య యధిక మయి వేలకొలఁది చదువరులను గలవయి కొన్ని పట్ల పగటి సూర్యుని వలె ప్రకాశించు

ను. అప్పుడు ధూమనౌకమొదలగు విద్యాగమముకొఱకు చెన్నపట్టణమువారికే పారితోషికపత్రములు విధింపఁబడుచుండెను; ఇప్పుడు వాణిజ్య శిల్ప శాస్త్రాభ్యాసార్థ మయి ఖండాంతరములకును దేశములకును బోయి వచ్చినవారికిని బారితోషికపత్రములకఁ బడున్నవి. ఇటువంటివి చెప్పఁబూనినచో ననేకములు చెప్పవచ్చును. ఈసంవత్సరము బొంబాయి మొదలయిన స్థలములయందు జరిగిన సభలలో జనులు చూపిన యుత్సాహమును మన దేశము యొక్క వర్తమాన స్థితిని, కర్తవ్యనిర్ణయ వ్యగ్రతను, ఆనోద్యోగానురాగమును, సహసౌముఖ్యములఁ జాటుచున్నవి. అయినను సాంఘిక సంస్కారాదులయందు మనవారికి గల శూరత్వము కార్యములలో నింకను నేనభిలషించిన కనఁబడుచుండలేదు. ఈయుద్యమములలో, మాట లెక్కువ గా కార్యములు తక్కువగాను కావలసినవి కొన్ని; మాటలు

తక్కు-వగాను కార్యము లెక్కు-వగాను కావలసినవి కొన్ని. రాజ్యాంగ సంస్కా-రప్రయత్న మిందు మొదటితరగతిలోనిది; సాంఘిక సం స్కా-రప్రయత్న మిందు రెండవతరగతిలోనిది. మొదటి దానికంటె రెండవ దానిలో ప్రయాస మెక్కు-వయున్నది. ఈ రెంటిలో సంఘు సంస్కా-రము మన చేతిలో నున్నది; రాజ్యాంగ సంస్కా-రము దొర తనమువారిచేతిలో నున్నది. ప్రయత్నము చేసినయెడల స్వాధీనమ యియున్న సంఘు సంస్కా-రమునందు జయమొందుట నిశ్చయము; పరాధీనమయియున్న రాజ్యాంగ సంస్కా-రమునందు జయమొందుట సందియము. మనచేతిలోనుండి మనము చేయవలసినది నిర్భయముగా చేసినప్పుడు గదా మనము నిర్మల మనస్కు-లమనియు విశ్వాస పాత్రు లమనియు, లోకమునకుఁ దేటపడును. కాఁబట్టి రాజ్యాంగ స్వాతం త్ర్య సంపాదనోత్సాహముచేత సంఘుసంస్కా-రణ ప్రయత్నవ నుపేక్షింపకుండ వలయునని మనవారిని వినయపూర్వకముగా చున్నాను. ఓవిద్యాధికులారా! మన సంఘుస్థితి బాగుపడి ప్రభుత్వమువా రనుగ్రహించెడు రాజ్యాంగ స్వాతంత్ర్య మనము నిర్విచారముగా ననుభవింపఁజాలము. ఈసత్యమునె దృఢముగా మనస్సునం దుంచుకొని సంఘు సంస్కా-రోద్యమ మందు సమానశ్రద్ధను వహించి పనిచేయుఁడు. ఈపనిలో కష్టము లున్నవనుటకు సందేహము లేదు. ఉన్న నేమి? ఉం ఏకార్యమునందును కష్టపడినంగాని ఫలము గలుగదు. ఎక్కు-వ ననుభవింపఁగోరువా రెక్కు-వకష్టములను పడవలెను. ఈపని దిప్పుడు పామరులవలనిబాధ మునుపున్నంత లేదు. కాని పూని నిలిచి నిశ్శంకముగాఁ బనిచేయువారి కింకొకవిధమైన బాధ లిప్పు డడ్డ మగుచున్నవి. ఫలించిన వృక్షమునకే రాతిదెబ్బ లన్నట్లు పని సత్ఫలములఁ గాంచనెంచినవా రట్టి బాధలకు భయపడక వాని ని

మితో సహించుటకు సంసిద్ధులయి యుండవలెను. ఒక దేవిషయమున నైనను పనిచేసి పేరు పొందుచున్నప్పు డీర్ష్యాళువులయినవారు కొంద ఱుబైలుదేటి యోర్వలేమిచేత వారిపైని లేనిదోషముల నారోపిం చుచు వారిపేరునకు భంగము కలిగింపఁ బాటుపడుదురు. మఱి కొందఱు వారికీర్తికి మాలిన్యము కలిగించి వారి నడఁగఁ ద్రొక్కుటచేతనే తాము పైకి రావలెనని ప్రయత్నముచేయుదురు. ఈ యిరుతెగలవారివలని యుపద్రవము సంఘసంస్కార దీక్ష వహించి నాయకు లయి పనిచేయువారికెట్లో యట్లే రాజ్యాంగ సంస్కార ప్రయత్న ప్రతిజ్ఞనుబూని నాయకులై పనిచేయువారికిని గలదు. రాజ్యాంగ విషయములలోఁ బనిచేయు నాయకులను గూర్చి వారిమూలమున పరిపాలకుల యనుగ్రహమును సంపా దించి యున్నత పదములను బిరుదములను బొందవలెనన్న యపేక్షతో వేషము వేసిన స్వార్థపరులనియో, మూఢజనులను బురికొల్పి దొరత నమువారిమీఁద వారికి ద్వేషము పుట్టించి ప్రజలలో గొప్పవాఁడని మెప్పొందఁగోరు రాజద్రోహులనియో, ఱాయసూయాశీలురు సమ యమునకుఁ దగినట్లు నిష్కారణముగా దేశసేవాపరులమీఁద మిథ్యా దోషారోపణములు చేయుదురు. ఈ దేశసేవాపరులు దేశమునకుఁ జేసిన యుపకారమునకై చెన్న పట్టణము మొదలైన దూరస్థలముల యందు సహితము సభలుచేసి మహాజనులు తమకృతజ్ఞతను బ్రకటిం చుచు నభినందన పత్రికలను జదువుచుండఁగా స్వస్థలములోని యసూ యాపరులు తారొక్కరే యుచితానుచిత వివేకముగల బుద్ధిమంతు లయినట్టుగా సభలు చేసినవారిని సభలలోఁ బ్రసంగించినవారిని యుక్తా యుక్తవివేక శూన్యులైన బుద్ధిహీను లని పత్రికలలోఁ దెగడుచుం దురు. ఈదోషైక దృక్కులు జనులకుఁ జేసెడిది యుపకారలేశమయి నుఁ గానఁబడదు. రాజ్యాధికార ధూర్వహు లనేకులు తమకన్ను మెదుట లంచములు పుచ్చుకొని ధనికు లగుచుండఁగా వారియకా

ర్యమునుగూర్చి యొక్కమాట యైనను పలుకుట కీవిలేఖకులకు నోరు రాదు; వాయుటకుఁ గలము సాగదు. చేయుంబగల్లు కష్టపడి న్యాయముగాఁ బనిచేయువారిని దూషించుటకు మాత్రమే వీరికి నోరువచ్చును. సాంఘిక విషయమునఁ గాని మఱి యేయితర విషయమునఁగాని యొక్కదురాచారమును మాన్పుట కయి ప్రయత్నించుటకైనను వీరి కెప్పుడును బుద్ధి పుట్టదు. మాన్పుటకయి ప్రయత్నించువారిని నిందించుటలో మాత్రము వీరి కెక్కడలేని బుద్ధులును నుదయించును. ఇట్టి పరిబుద్ధుల దురారోపణములను దుర్దూషణములను సరకుసేయక యున్మత్తప్రలాపములను వలెఁ బరిగణించి కార్యైక సాధన పరాయత్తచిత్తముతో మీరు పనిచేయ వలెను. సంస్కార సంబంధమున వివిధ విషయములలో వివిధ మార్గముల వివిధ బుద్ధిమంతులు పనిచేయ వలసి యున్నది. మీలో ననేకులనేక శాఖలలోఁ బనిచేయవచ్చును. మన దేశాభివృద్ధి కిప్పుడు పనికావలెను గాని యదిలేని పొడిమాటలు కావలసియుండలేదు. మన యాంధ్రదేశమునందు సాంఘిక ధార్మిక విషయములలోఁ బనిచేయుటకయి యేర్పడియున్న సమాజములలో రాజమహేంద్రవరమునందు స్థాపింపఁబడియున్న హితకారిణీసమాజము ముఖ్యమైన దని చెప్పవచ్చును. అది వితంతుశరణాలయాదులను స్థాపించి యుపయుక్త కార్యములను బెక్కింటిని జరుపుచున్నదని మీరందఱు నెఱిఁగియుందురు. దానిభరణమునకయి నాకున్న యర్థము నిచ్చితిని గాని యది దాని వ్యయములలో నర్థమున కయినను చాలదు. ధనాభావముచేత హితకారిణీ సమాజము నూతనప్రారంభములకుఁ బూన లేకపోవుటయేకాక యున్న వితంతుశరణాలయాదులను సహితము ఉదారభావముతో నిర్వహించుటకు శక్తము గాక తొక్కటపడుచున్నది దానికి జనకుఁడ నని చెప్పఁదగిన నే నిప్పుడశక్తుఁడ నయి బీదపడిసమాజపుత్రికా సంరక్షణమున కసమర్థుఁడ నయి యున్నాఁడను. నూత

ప్రతిష్ఠలకంటె జీర్ణోద్ధారణ మధికాదరణీయముకదా! ఓరాజమహేం
ద్రపుర నివాసులారా! అస్మద్దేశీయు లైన యాంధ్రమహాజనులారా!
మీదేశసేవయందు కాలముపుచ్చి మీకు దయనీయుఁడనయియున్న
నేను చేతులుజోడించి వినయపూర్వకముగా మీకు నాకడపటి ప్రార్థి
నను చెల్లించి, హితకారిణీ సమాజములో సామాజికులుగాఁజేరి దాని
నుద్ధరించి నిరంతరాయముగా నెగడునట్లు చేయుఁడు. ఈసమాజము
నాచే స్థాపింపఁబడినది. దీనికి మీరు సాయము చేయుట నాకు చేసిన
దానికంటెను నాకెక్కువ ప్రీతికరము. ఈసమాజమును నిలువఁబెట్టి
తోడుచూపుట నాకు మాత్రమేకాక యాంధ్రదేశమునకంతకు నుప
కారము చేసినట్లగును. ఈవిషయమయి మీరు నూఱులును వేలును
వ్యయము చేయవలసిన పనిలేదు. సమాజసభ్యులలో నొక్కరుగాఁజేరి
మాసమాసమునకు క్రమముగా నాలుగణాలవంతున నియ్య ననుగ్రహిం
చినను జాలును. అస్మద్దేశవాసులును, పురవాసులును నాయీవిన్న
విన్నపమును మన్నింపక పోరను సంపూర్ణ విశ్వాసముతోఁ గృతజ్ఞ
తా పూర్వకములైన వందనములను ముందుగానే సమర్పించుచు
న్నాఁడను. ప్రీతిపూర్వకముగా నంగీకరింపుఁడు. ఈశ్వరుఁడు మీకు
నిరంతర శ్రేయస్సులను కలిగించునుగాక! ఓభక్తవరదా! ఓదీనరక్ష
కా! దీనుఁడనైన నేను మీయాంధ్రదేశమును సంతతాభివృద్ధినొందు
చుండుదానినిగాఁ జేయఁ బ్రార్థించుచున్నాను. నాప్రార్థనను సఫ
లము చేయుదువు గాక!

ఇట్లు విన్నవించు విధేయసేవకుఁడు,
కందుకూరి వీరేశలింగము.

ఈ చరిత్రమును ముగించుటకుముం దిప్పుడు కొన్నిపంక్తు
ను మాత్రము వ్రాయవలసియున్నది. మాతోఁటనంటి రథ్యకును
సూతోఁటకును మధ్య పుప్పాల చెఱువని దాదాపుగా మూడెకర

ముల భూమి దొరతనమువారి దుండెను. దానిని సంపాదించి మా తోఁటలోఁగలుపవలెనని నేను బహుసంవత్సరములనుండి ప్రయత్నిం చుచుంటిని. కొన్ని సంవత్సరము లుత్తర ప్రత్యుత్తరములు జరిగిన మీఁదట గతసంవత్సరమునం దనఁగా 1912 వ సంవత్సరము జూల యినెలలో దొరతనమువారు దానిని సహితము హితకారిణీ సమా జమునకియ్య ననుగ్రహించినందున కమందానందము నొందుచు న్నాను. దాని విస్తీర్ణత రెండెకరముల తొంబదితొమ్మిది సెంట్లు. ఇదిగాక మా రెండుతోఁటలకును నడుమ నడ్డముగా నెకరము ముప్ప దిసెంట్లభూమి యితరులది యుండెను. అదిమాకు వచ్చినఁగాని మా రెండుతోఁటలు నొకదానితో నొకటి కలియవు. దానిని సంపాదిం చుటకొఱకును నేను బహుసంవత్సరములనుండి ప్రయత్నముచేయు చుంటిని. తత్సంపాదనము మాకత్యావశ్యకమగుట తెలిసికొని క్షేత్ర స్వాములు బేరము తెగనీయక దానికత్యధికమైన వెలచెప్పుచు వచ్చిరి. ఇట్లు సంవత్సరములు గడచి పోవుచువచ్చుటచేతను, నాయి హలోక యాత్ర ముగింపునకు వచ్చుచున్నదని భావించుటచేతను, నాయనంతరమున నెక్కువ మూల్యమిచ్చి దానిని ధర్మకర్తలు కొం దురాయన్న సందేహముచేతను, గతసంవత్సరమునందు నేనే నూఱు రూపాయలిచ్చి యాభూమిని నాపేరఁ గొంటిని. కొత్తగా తవ్వించిన నూతికి బోదెలు కట్టించి నీరు పాఱించినచోఁ గొంతకాలమున కీభూమి సహితము మంచితోఁట కావచ్చును.

ఈశ్వరప్రార్థనము.

ఓసర్వేశ్వరా! సర్వకారుణ్యా! సత్యస్వరూపా! ఓభక్తజనా భీష్ట ప్రదాయకా! నీయనుగ్రహమువలన నేనీ స్వీయచరిత్రమునుఁ సంపూర్ణముచేయఁ గలిగినాఁడను. ఈవృద్ధదశలోను, దుర్బలస్థితిలోఁ, బహుకష్టముల మధ్య దీనిని సాంతముగా రచించు మనస్స్వాస్థ్యమున

శక్తిని నాకు పరిసాదించినందునకయి కృతజ్ఞతా పూర్వకము లైన వందన సహాసరిమలను నీకు సవినయుఁడనై సమర్పించుచున్నాను. అనన్యగతికుఁడయి యీదీనుఁడు చేయు వందనములను సమగ్రప్రీతితో నంగీకరింప ననుగ్రహింపుము. ఓదయామయా! ఈ యనర్హుఁ డైన పుత్రునియెడల మొదటినుండియు నీవు చూపుచు వచ్చిన యనుగ్రహ పరంపరకు పరిమితి లేదు. నీయనుగ్రహ బలముచేతనే కాని స్వశక్తిచేత నే నేపనిని చేయుటకును సమర్థుఁడను గాను. నేను చేసినవానిలో నేవి యైన మంచిపనులున్న యెడల నవియన్నియు భవత్ప్రేరితములేయయి నీమహిమనే ప్రకటించుచున్నవి. నేను చేసినవానిలో భవత్ప్రీతికరములు కాని వ్యతిక్రమములు మాత్రమే నావి యనిచెప్పఁదగినవి. అజ్ఞాన జనితములైన నావ్యతిక్రమము లన్నిటిని బుత్రవాత్సల్యముతో క్షమించి రక్షింపుము. నీ వింతవఱకును కష్టసమయములయందు నాకు ధైర్యమును బ్రసాదించుచు వచ్చినాఁడవు. ఇఁక ముందును నట్టి ధైర్యమును నీయందలి భక్తివిశ్వాసములును నన్ను విడువకుండునట్లు చేయుము. నాబుద్ధి యెప్పుడును దుష్కార్యమువంకకుఁ బోవక సత్కార్యాచరణ చింతయందే తగిలియుండునట్లు చేయుము. ఈ స్వీయచరిత్రమునందు నిన్ను మనస్సునందు నిలుపుకొని నేను సత్యమని నమ్మినదానిని తప్ప వేఱు దేనిని వ్రాయకుండుట కే సదా ప్రయత్నించుచువచ్చినాఁడను. అయినను మనుష్యస్వాభావికములైన భ్రమపరిమాదాదులచేతను, నేను తెలిసి కొన లేకయే నాహృదయాంతరాళమునం దడఁగియున్న రాగద్వేషాం కురపరిభావముచేతను, పొరపాటు లేదేని పడియుండినయెడల తెలిపిన వారికి వందనము లాచరించుచు దిద్దుకొను సద్బుద్ధిని నాకుఁ బరిసాదింపుము. ఈపుస్తకములో నే నాత్మశ్లాఘనను గాని పరనిందను గాని యువలెనని చేయనట్లు భావించు చున్నాను. ఇతరులదృష్టియం దెవ్వి మైన నట్టివికానఁబడిన చో వారు సదయహృదయములతో క్షమిం

తురు గాక! ఓపరమేశ్వరా! నాస్వాంతమునుండి స్వార్థపరత్వము తొలఁగునట్లు చేయుము. అశక్తిచేత వారించుకొన లేకున్న నాసోఁతనమును రూపుమాపి శక్తివంచనము లేక యేదో సత్కార్యమునందు పాటుపడెడు సద్గుణమును నాకుఁ బ్రసాదింపుము. ఓదీనజనశరణ్యా! దీనజనుఁడనైన నన్నిలోకములో నింక నుంచ ననుగ్రహించెడుపక్షమున నాకారోగ్యభాగ్యమును పరార్థమయి పాటుపడెడు బుద్ధిని దయ చేసి నాయాయుశ్శేషము వ్యర్థముగాఁ గడపకుండునట్లు చేయుము.

ఓం తత్సత్.

APPENDIX A.

MEMORANDUM OF ASSOCIATION

OF THE

Rajahmundry Hithakarini Samaj.

Name.—The name of the Association is "**Rajahmundry Hithakarini Samaj.**"

Object.—The object of the Association is to carry on educational, philanthropic and other useful work by the following ways and means:—

1. To establish or acquire, and maintain Widows' Homes, Orphanages, Asylums, Boys' and Girls' Schools, Industrial and Technical Institutions and other educational and philanthropic Institutions.

2. To raise, receive and administer funds for the above purposes.

3 To make such grants as the Samaj may think fit in furtherance of any useful social work akin to the object of the Samaj.

4. To purchase or otherwise acquire lands estates or other moveable and immoveable properties.

5. To construct, purchase or otherwise acquires maintain alter, or dispose of any buildings as necessity or convenience may require.

6. To amalgamate any two or more of the institutions, to discontinue or abolish any of the institutions under, the management of the Samaj.

. To enter into any arrangement with the Government, any Municipality, District or Local Board or any other public body, for securing grants in aid for any of the institutions of the Samaj.

8, To invest the monies of the Samaj in such securities as may from time to time be resolved upon by the Samaj and to withdraw or transfer such investment as necessity or convenience may determine.

9. To do all such other things as may be necessary for, or incidental to, the attainment of the object of the Samaj.

III. Names, addresses and occupations of the Members of the Managing Committee:—

1. *President*— Rao Bahadur K. Veeresalingam Pantulu, Retired Telugu Pandit, Government College, Rajahmundry.

2. *Vice-President*— Raghupati Venkataratnam Naidu Garu, M.A., L.T., Principal, Pittapur Raja's College, Cocanada.

3. *Secretary*— Karumoory Veerabhadraswami Garu B.A., Secretary, Municipal Council, Rajahmund

4. Messrs Dharwada V. Krishna Rao, B.A., B.L. Vakil, Rajahmundry.

5. ,, Nalam Krishna Rao, Land holder, Rajahmundry

6. ,, Kanaparty Sreeramulu, Pleader, Rajahmundry.

7. ,, Ganti Lakshmanna, B.A., B.L, Vakil, Rajahmundry.

8. ,, Chilakamarti Lakshminarasimham, Landholder, Rajahmundry.

9. ,, Desiraju Peda Bapiah, B.A., L.T., Landholder, Rajahmundry.

10. ,, Kanumuri Kamaraju, Merchant, Rajahmundry.

11. ,, M. Subbarayudu, B.A., Private Secretary to Rajah of Pittapur, Pittapur.

తయు కృతజ్ఞత గలవాఁడనయి యున్నాను, ఈగ్రంథమును నేను ప్రత్యేకముగా నాగ్రంథసంపుటములలో నొకదానినిగా పరికటింపఁద లఁచియున్నవాఁడ నగుటచేత దీనిని పునర్ముద్రణము గావించుకొను స్వాతంత్ర్యమును విజ్ఞానచంద్రికా మండలివారి కియ్యక నాకే యుంచు కొన్నాఁడను. అందుచేత నీసారి తమ చందాదారుల కియ్యవలసిన పుస్త కముల నచ్చొత్తించుకొనెడి యీకూర్పునకుఁ దక్కువారికి వేఱుస్వా తంత్ర్యమేదియులేదు. అయినను పూర్వనాగరికుల కంతగా రుచింపని నాస్వీయచరిత్రమును రెండవసారి ముద్రింపవలసిన యావశ్యకముండు నోలేదో చదువరుల యాదరణమును బట్టి ముందు చూడవలసి యున్నది.

తెలుఁగుభాషలో స్వీయచరితమును వ్రాయఁబూనుకొనుట కిదియే ప్రథమ ప్రయత్నము. ఇట్టి స్వచరిత్రమును వ్రాయుటలో నిత రగ్రంథరచనములోనున్న వానికంటె నెక్కువకష్టములు కానవచ్చు చున్నవి. తన్నుఁగూర్చి తాను వ్రాసికొనునప్పుడీశ్వర ముఖమునుజూచి సత్యమునే చెప్పఁబూనినను సమకాలపువారది యాత్మస్తుతి గానో పర నింద గానో చేకొనియన్యథా భావింపవచ్చును. ఒకానొకప్పుడు పరు లనుగూర్చి యప్రియములగు సత్యములను బయలుపఱుపవలసి వచ్చిన ప్పుడు వారికిని వారిమిత్రులకును బంధువులకును మనస్తాపము కలుగ వచ్చును. అయినను సాధ్యమైనంత వఱకన్యుల మనస్సులకు నొప్పి కలిగించెడు విషయముల ననావశ్యకముగా నిందుఁజొప్పింపమానితిని గాని కొందఱినిగూర్చి మనస్సున కింపుగాని విషయము లనివార్య ముగా వ్రాయవలసివచ్చినందున కెంతయు చింతిల్లుచున్నాఁడను. సహృదయులు నాయెడల సదయహృదయులయి యిందుపొడకట్టు భ్రమ ప్రమాదజనిత దోషములను సుహృద్భావముతో నుపేక్షించి నన్ను మన్నింతురుగాక!

రాజమహేంద్రివరము.
15-వ డిసెంబరు 1910.

కందుకూరి-వీరేశలింగము.

శ్రీపరబ్రహ్మణేనమః.

ఈశ్వరప్రార్థనము.

ఓ పరమేశ్వరా! ఓదయాసత్యధర్మస్వరూప! ఓ సుజనహృదయ ప్రమోదసంధాయకా! నీకు నమస్కారము. మిత్రులనేకుల ప్రోత్సాహముచేత నే నిప్పుడొక్క దుష్కరకార్యము బైని వేసికొని, ఏతత్కార్యసమంజస నిర్వహణశక్తిగొఱకు నిన్ను హృదయమునందు నిలుపుకొని వినయపూర్వకముగా నొక్కప్రార్థనమును జేయుచున్నాను. దీనుఁడ నైననాయెడలఁ గరుణించి నాయభీష్టసిద్ధిని గావింపుము. లోకములో నెవ్వని దైన నొకచరిత్రమును వ్రాయఁబూనుటయే యెంతోకష్టము. ఆ వ్రాయఁబూనఁగొన్న దన్యులది గాక స్వీయచరిత్రమయినచో నప్పటికష్ట మింతంత యనిచెప్పుటకు శక్యముకాదు. మొట్టమొదట నెవ్వఁడైనఁ దనచరిత్రమును జెప్పుకొనుట కుపక్రమింపఁగానే లోకు లాతనిని గర్వియనియు నాత్మశ్లాఘాప్రియుఁడనియుఁ బ్రఖ్యాతికాముఁడనియు నానావిధముల భావింతురు. ఈ చరిత్రమును వ్రాయఁ బూనుకొనుటలో నాయంతరంగముసం దిట్టి నీచోద్దేశము లేమియుఁ జొరకుండునుగాక! ఓ భక్తవరదా! ఆత్మశ్లాఘాపరత్వమును నామనస్సునుండి దూరము చేయుము. నాహృదయమునందు సదా సత్యమును వినయమును నెలకొలుపుము. భవత్ప్రీత్యర్థమయి పరమార్థచింతతోఁ దప్పఁ బ్రసిద్ధికయి నే నేపనిని జేయకుండునట్లు నా చిత్తమును శాసింపుము. దేహవిద్యాబుద్ధులయం దత్యంత దుర్బలుఁడ నైన నాజీవనచరిత్రము బహుజనాదర పాత్రమయి విశేషోపయుక్తమగునది కాకపోయినను, ఘనుల మహాకార్యప్రకటనమువలెనే సామాన్యుల యల్పకార్యప్రకాశనము కూడ నభివృద్ధికి సహకారియగు నన్న యార్యోక్తి నిజమయ్యేనేని యీ యవిఖ్యాతచరిత్రము సహితము కొందఱికిఁ గొంత ప్రయోజనకర మగును గాక!

—:o:—

స్వీయచరిత్రము

మొదటిప్రకరణము — బాల్యదశ.

క్రీస్తు శకము 1848 మొదలుకొని 1860-వ సంవత్సరము వఱకు.

భరతఖండమునందలి పురాతనము లయినపట్టణములలో నొక్కటియయి, రాజరాజనరేంద్రాది చాళుక్యచక్రవర్తులకు రాజధాని యయి ఆంధ్రకవితా కల్పలత కాలవాలమయి, నన్నయభట్టారకాది కవిబ్రహ్మణులకు వాసభూమియయి, గోదావరీతీరమందు సర్వవిధములఁ బ్రసిద్ధికెక్కియున్న రాజమహేంద్రివరమునందలి యస్మత్పితామహార్జితమైన స్వగృహమునందు కీలకనామ సంవత్సర చైత్రశుద్ధత్రియోదశీ భానువారమునాడు (అనఁగా క్రీస్తుశకము 1848-వ సంవత్సరము ఏప్రిల్ నెల 16-వ తేదీని) సూర్యోదయానంతరమున మూడుగడియలకు నేను జననమొందితిని. మాయిల్లు రాజమహేంద్రివరములో నున్న పెద్ద యిండ్లలో నొకటి. దానితో సమానమయిన యిండ్లాపట్టణములో రెంటిమూటికంటె నధికముగా లేకుండెను. నా పెదతండ్రిగారును నేనునుసమభాగములుగాఁబంచుకొన్నప్పు,నాపాలికివచ్చిన యర్థభాగమే రాజమహేంద్రివరములోని బహుగృహములకంటె మిక్కిలి పెద్దదిగా నున్నది. నేను జన్మించినగది నాపాలికి వచ్చిన మేడయింటిలోనే యుండి నాయధీనము లోనే యున్నది. ఆగదికిని మాగృహములోని యొక చాపడికిని నడుమఁ గలగోడను దీసివేసి యేకముగా నొకవిశాల భోజనశాలనుగా మార్చి మే మిప్పుడు దానిని భోజనగృహముగా వాడుకొనుచున్నాము. నారాజశేఖరచరిత్రమునందలి రాజశేఖరుఁడు గారి గృహవర్ణన మించుమించుగా మా గృహవర్ణనమే. పూర్వార్జిత

స్వీయ చరిత్రము

మైన యంత విశాలభవనమును గలిగియుండుటయే కొంతవఱకు మా పూర్వులున్నతస్థితిలో నున్నవారని తెలుపవచ్చును. ఆగృహరాజము నుగట్టించిన మాతాతగారు మహాసుప్రసిద్ధులయి కొంతకాలము సంస్థానాధిపతులయొద్ద దివానుగా నుండిరి. మాపూర్వులు సహితము సంస్థానాధిపతులును "దేశపాండ్యా" లును నయి పెక్కు కావ్యములను ముఖ్యముగా శైవగ్రంథములను గృతుల నందినవారయి యుండిరి. స్వయోగ్యతలేకయే పూర్వుల గొప్పతనమును బట్టి తమకు గౌరవము కలుగవలయునని భావించెడు మనీషికోటిలోని వాఁడనుగాకపోవుటచేత వారి యుత్కృష్టతను వర్ణించుటకు నే నిందుఁబ్రయత్నింపను. మాతాతగారగు వీరేశలింగముగారు మిగుల ధర్మాత్ములనియు, భూదానాదులు చేసికీర్తివడసినవారనియు, చెప్పుటమాత్రమి మిప్పటి కథాంశమునకుఁ జాలియుండును. అయినను నాబుద్ధిచాపల మేమోకాని మాతాత్రగారి ఖ్యాతినిగూర్చి స్వానుభవమువలన నే నెఱిఁగిన యొకచిన్నయంశము నిచ్చట సంక్షేపరూపమున నైనను జెప్పుమూనఁజాలకున్నాను. ఇరువది యైదుసంవత్సరముల పర్యంతమప్పుడు నేను ధవళేశ్వరములో నాంగ్లో దేశభాషాపాఠశాలకుఁ బ్రధానోపాధ్యాయుఁడనుగా నుండి మండువేసవికాలములో నాసహపాఠియు బాల్యసఖుఁడును నగు నొక మిత్రునిఁ జూచుటకయి కాకినాడకుఁ బోయి యచ్చటినుండి పడవలో నెక్కి మకల వచ్చుచుంటిని. అప్పుడు కాకినాడకాలవలోఁ దగినంతనీరులేదు. పడవవాండ్రెంతోప్రయాసపడి మోకాలిలోఁతు నీటిలో పడవ నీడ్చుచుండిరి. ఇట్లు పడవ మెల్లఁగా నొకగ్రామసమీపమునకు వచ్చునప్పటికి మిట్టమధ్యాహ్నమయ్యెను; దుస్సహమయిన యెండవేఁడిమిచేత నిప్పులు చెరుగుచు వడగాడ్పులు వెచ్చగా నొకచెవినుండి యొకచెవికిఁ గొట్టుచుండెను; తీక్ష్ణాతపతాపముచేతఁ బడవలోనున్న వారికి తడియాఱి నోళ్లెండుచుండెను; ఆఁకలికిఁ దాళఁజాలక మలమలమాడుచు శిశువులు

7

RULES AND REGULATIONS

OF THE

RAJAHMUNDRY HITHAKARINI SAMAJ.

. Any person fully sympathising with the object of the j may be elected member of the Samaj, provided he is proposed and seconded by any two members of the naging Committee and accepted at a meeting of the Mana- Committee by a majority of votes. Every member, unless ially exempted by the Managing Committee, shall pay a thly subscription of not less than annas 4.

2. The office of a member of the Samaj shall be vacated

i. by his death;

ii. by his resignation;

iii. by his becoming of unsound mind;

iv. by his removal by a resolution of not less than two-thirds of the members of the Samaj.

Managing Committee.

3. The Samaj shall be governed by a Managing Committe nsisting of a President, a Vice-President, a Secretary and ght other members. Not less than nine members of the ommittee shall be ordinary residents of Rajahmundry. The embers of the Managing Committee shall be ex-officio embers of the Samaj. The President, the Vice-President and e Secretary of the Managing Committee for the time being all also be the President, the Vice-President and the Secre- ry of the Samaj respectively. The President, the Vice- resident and the Secretary shall be elected by the Managing Committee from among its members and shall hold office for 3 ears from date of election subject to the provisions of Rule 4. he President and the Vice-President named in the memoran- dum of association shall hold office for life subject to the pro- isions in clauses 1, 2. 3, only of Rule 4. The following shall the present members and office-bearers of the Managing ommittee of the Samaj:—

Resident Members.

1. Messrs. Rao Bahadur K. Veeresalingam Pantalu, President.
2 ,, D. V. Krishnarao, B A., B.L.,
5. ,, Nalam Krishna Rao.
4. ,, K. Sreeramulu.
5 ,, G. Lakshmanna, B.A , B L.
6. ,, Ch. Lakshminarasimham.
7. ,, D. P. Bapiah, B.A , L.T.
8. ,, K. Kamaraju.
9. ,, K. Virabhadraswami, B.A., *Secretary*.

Non-resident Members.

10. ,, R. Venkataratnam Naidu, M.A., L. T,, of Co nada, *Vice-President*.
11. ,, M. Subbarayudu, B.A., Private Secretary of Rajah of Pittapur.

4. The office of a member of the Committee shall vacated

i. by his death;
ii. by his resignation;
iii. by his becoming of unsound mind;
iv. by his being declared an insolvent;
v. by his removal by a resolution of not less th two-thirds of the members of the Samaj : or
vi. if a resident member, by his permanent remo from Rajahmundry.

5. All acts done in accordance with any resolution of Managing Committee or by any person acting as a memb the Managing Committee shall be valid, notwithstanding th be afterwards discovered that there was some defect or irre larity in the appointment of any member of the Committee.

6. (*a*) Upon the occurrence of a vacancy in the office a Member of the Managing Committee, the remaining memb of the Managing Committee shall fill up the vacancy by elect from among the members of the Samaj. Until such election

Blank Page

Check List

Book Number	CPOHN146	Date	09/06/2020
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	C.I. IV. 4. 6. 9		
Missing Pages	361, 362, ~~10~~ 389 to 390		
Prepared	[illegible]	Scanned	Jeeva
BOOK SIZE	H 8.2 W 5.2	Pages	~~889~~ 903